# ఉచిత బైబిలు వ్యాఖ్యానము

## *నీవూ బైబిలును అర్ధము చేసికోగలవు!*

### *పౌలు నాల్గవ సువార్త ప్రయాణం:*

### *1 తిమోతి, తీతు & 2 తిమోతి*

డా. బాబ్ అట్లే, రిటైర్డ్ వ్యాఖ్యానాల ఆధ్యాపకుడు (బైబిలుపరమైన వ్యాఖ్యానము)

**విషయసూచక:**

ఈ వ్యాఖ్యానములో ఉపయోగించిన సాంకేతాక్షరాలు (అబ్రివేషన్స్)

రచయత నుండి ఒక మాట: ఈ వ్యాఖ్యానము నీకు ఎలా సహాయపడగలదు?

బైబిలును చదివి అర్ధము చేసికోడానికి మార్గదర్శకాలు: సత్యాన్ని పరిశోధించడానికి ఒక వ్యక్తిగత పరిశోధన

వ్యాఖ్యానము:

1 & 2 తిమోతి మరియు తీతుకు పరిచయం

1 తిమోతి 1

1 తిమోతి 2

1 తిమోతి 3

1 తిమోతి 4

1 తిమోతి 5

1 తిమోతి 6

తీతుకుపరిచయము

తీతు 1

తీతు 2

తీతు 3

2తిమోతి 1

2తిమోతి 2

2తిమోతి 3

2తిమోతి 4

అనుబంధాలు:

గ్రీకు వ్యాకరణ పదాలకు సంక్షిప్త నిర్వచనాలు

పాఠ్యవిమర్శ

అపూర్వపదముల నిఘంటు

సిద్ధాంతపరమైన వాజ్మ్మలము

ముద్రణ హక్కులు © 2013 Bible Lessons International. అన్ని హక్కులు భద్రపరచబడినవి. ఇందులోని ఏ పాఠ్యభాగానైనా సరఫరా చేసికోడానికి కాని లేక కాపీ చేసికోడానికి ఉచితముగా లభ్యమై ఉన్నాయి. ఇలాగ కాపీల లేక పంపకము చేసికొంటున్నాము అంటే ఆ ఖ్యాతి డా. బాబ్ అట్లేకే దక్కాలి, ఇందులో www.freebiblecommentay.org కూడా సంబంధము కలిగి ఉంది. ఈ వాఖ్యానంలో ఉపయోగింపబడిన బైబిలు పరమైన పాఠ్యము: The Lockman Foundation, P.O. Box 2279, La Habra, CA 90632-2279 ద్వారా New American Standard Bible (సవరించబడిన, 1995) ముద్రణ హక్కు ©1960, 1962, 1963, 1968, 1971, 1972, 1973, 1975, 1977, 1995.

# విషయసూచిక


ఈ వ్యాఖ్యానములో ఉపయోగించిన సాంకేతాక్షరాలు (అబ్రివేషన్స్)...................................... 6

రచియిత నుండి ఒక మాట: ఈ వ్యాఖ్యానము నీకు ఎలా సహాయపడగలదు?....................... 9

బైబిలును చదివి అర్థము చేసికోడానికి మార్గదర్శకాలు: సత్యాన్ని పరిశోధించడానికి ఒక వ్యక్తిగత పరిశోధన............................................................................................................ 12

కాపరిత్వపు లేఖల పరిచయము: 1 తిమోతి, తీతుకు మరియు 2 తిమోతి......................... 21

1 తిమోతి 1.......................................................................................................... 30

1 తిమోతి 2.......................................................................................................... 75

1 తిమోతి 3.......................................................................................................... 110

1 తిమోతి 4.......................................................................................................... 140

1 తిమోతి 5.......................................................................................................... 170

1 తిమోతి 6.......................................................................................................... 191

తీతుకు పరిచయము............................................................................................ 218

తీతు 1 ................................................................................................................ 221

తీతు 2................................................................................................................ 247

తీతు 3................................................................................................................ 278

2 తిమోతి 1 ......................................................................................................... 298

2 తిమోతి 2 ......................................................................................................... 330

2 తిమోతి 3 ......................................................................................................... 360

2 తిమోతి 4......................................................................................................... 375

గ్రీకు వ్యాకరణ పదాలకు సంక్షిప్త నిర్వచనాలు.................................................................. 396

పాఠ్య విమర్శ...................................................................................................... 407

అపూర్వపదముల నిఘంటు................................................................................... 412

సిద్ధాంతపరమైన వాఙ్మ్మలము................................................................................ 425

# ప్రత్యేక అంశముల విషయసూచిక


మెస్సయ్య........................................................................................................ 34

తిమోతి........................................................................................................ 35

తండ్రి........................................................................................................ 37

జ్ఞానవృద్ధి చేయు........................................................................................................ 41

హృదయము........................................................................................................ 43

మోషే ధర్మశాస్త్రము గూర్చి పౌలు యొక్క దృక్పథము........................................................ 45

నూ.నిలో దుర్గుణాలు మరియు సద్గుణాలు........................................................................ 47

స్వలింగ సంపర్కం........................................................................................................ 48

ధన్య వాదములు........................................................................................................ 52

పౌలు యొక్క" హుపర్ "ఉపయోగములు........................................................................ 58

పౌలు యొక్క కాస్మోస్ (*KOSMOS*) ఉపయోగం........................................................ 60

విశ్వాసము, నమ్మకము, లేక విశ్వాస్యత (పిస్టిస్ [నామవాచకం], పిస్టేవో [క్రియా], పిస్టోస్ [విశేషణం] ( (*Pistis* [NOUN], *Pisteuō,* [VERB], *Pistos* [ADJECTIVE]).............................................. 62

ఎప్పటికీ (గ్రీకు పదబంధము)........................................................................................ 67

నూతన నిబంధన ప్రవచనము........................................................................................ 68

విజ్ఞాపన ప్రార్ధన ........................................................................................................ 77

మానవ ప్రభుత్వం ........................................................................................................ 81

పౌలు రచనలలోని "సత్యము" ........................................................................................ 87

ఒక్కడే దేవుడు ఉన్నాడనే సిద్ధాంతము........................................................................ 89

క్రయధనము / విమోచన........................................................................................ 93

ప్రార్ధన, అపరిమితమైనది కానీ పరిమితి గలది................................................................ 99

బైబిలులోని స్త్రీలు........................................................................................................ 104

మద్యము మరియు మద్యపానమును గూర్చిన బైబిల్లోని అభిప్రాయములు ................................ 116

సంఘము (ఎక్లీసియా, *Ekklesia*) ................................................................................ 120

సాతాను ........................................................................................................ 121

తీర్పుతీర్చుట (క్రైస్తవులు ఒకరినొకరు తీర్పు తీర్చుకోనవచ్చా?) ........................................ 124

విమోచన కోసం దేవుని ప్రణాళిక, "మిస్టరీ" ( "MYSTERY").................................................. 127

సంఘములోని స్త్రీ పరిచారకులకు కొరకు అర్హతలు ........................................................ 131

మాంసం (సార్క్స్, (*sarx*))........................................................................................ 136

ఆరోహణము ........................................................................................................ 138

ఆలస్యము చేయబడిన రెండవరాకడ ........................................................................ 142

మత భ్రష్టుడు (*అఫిస్టేమి , APHISTĒMI*)........................................................................... 143

దెయ్యపు (అపవిత్ర ఆత్మలు) ........................................................................................ 147

మరణకరమైన పాపము................................................................................................ 150

దైవభక్తి ...................................................................................................................... 157

యెహోవా యొక్క నిత్యత్వ విమోచనా ప్రణాళిక ........................................................... 159

రూపం (*టుపోస్, TUPOS*)............................................................................................ 162

హస్త నిక్షేపణము ......................................................................................................... 164

ఓర్పు యొక్క అవసరత .................................................................................................. 167

పెద్ద ............................................................................................................................. 172

వయస్సు ...................................................................................................................... 174

పరిశుద్ధులు (*హాగియోస్, hagios*)................................................................................ 181

బానిసలకు పౌలు యొక్క సూచనలు ............................................................................. 193

సంపద ......................................................................................................................... 197

పరీక్షకు గ్రీకు పదములు మరియు వాటి వాడుకలు ........................................................ 201

నిత్యత్వం ..................................................................................................................... 202

ఎన్నిక/ముందస్తు నిర్ణయం మరియు వేదాంత పరమైన సమతుల్యము యొక్క అవశ్యకత ............ 206

ఒప్పుకోలు ................................................................................................................... 207

ఆమెన్ .......................................................................................................................... 211

ఈ కాలము మరియు రాబోవు కాలము.......................................................................... 213

నోస్టిజం ....................................................................................................................... 224

నిరీక్షణ ........................................................................................................................ 227

భూమియొక్క వయస్సు మరియు నిర్మాణం.................................................................... 228

సమర్పణ (హుపోటస్సో, *HUPOTASSŌ*)...................................................................... 252

పూర్వనిర్ణీతం (కాల్వినిజం) వర్సెస్ మానవ స్వేచ్ఛ (అర్మీనియానిజం).......................................... 258

నీతి............................................................................................................................... 264

క్రీస్తు రాకడ గూర్చి నూ.ని వచనాలు............................................................................. 269

మహిమ (*డోక్సా, DOXA*)............................................................................................... 271

అధికారం (*ఎక్షూసియా, EXOUSIA)*................................................................................. 274

*ఆర్ఖే , ARCHĒ*............................................................................................................. 281

బాప్తిస్మము.................................................................................................................. 286

త్రిత్వము...................................................................................................................... 289

దైవమునకు పేర్లు ........................................................................................................ 300

క్రైస్తవులు ఎందుకు శ్రమలు అనుభవిస్తారు ?........................................................................ 312
రక్షణకు వాడబడే గ్రేకు క్రియ పదములు ........................................................................ 313
పిలువబడ్డాము ........................................................................................................ 314
శూన్యం మరియు కాళీ (*కటార్గియో, KATARGEŌ*)........................................................ 316
హామీ / భరోసా ........................................................................................................ 320
ఆ దినము ................................................................................................................ 323
పరిశుద్ధాత్మ యొక్క యాజకత్వం ................................................................................ 325
కాపరిత్వ లేఖల యొక్క ఛాందసత్వం............................................................................. 326
నిబంధన ................................................................................................................ 332
పట్టుదల ................................................................................................................ 338
దేవుని రాజ్యములో ఏలుట ......................................................................................... 341
ఇశ్రాయేలు దేవుని గుణగణాలు ................................................................................... 347
మూలరాయి ............................................................................................................. 348
ముద్ర .................................................................................................................... 350
దేవుని నామము ....................................................................................................... 351
క్రొత్త నిబంధన పరిశుద్ధత/ పవిత్రీకరణ ....................................................................... 353
పాత నిబంధనలో పశ్చాత్తాపం ..................................................................................... 356
ఆది సంఘం యొక్క బోధన (*KERYGMA* )...................................................................... 369
మృతులు ఎక్కడ? ..................................................................................................... 377
దేవుని రాజ్యము” ...................................................................................................... 381
నూతన నిబంధనలోని ఆత్మ (*ప్న్యూమా, Pneuma*) ......................................................... 393

## ఈ వ్యాఖ్యానములో ఉపయోగించిన సాంకేతాక్షరాలు (అబ్రివేషన్స్)

| | |
|---|---|
| ఎ బి | యాంకర్ బైబిల్ కామెంటరీస్త ,ఎడ్ .విలియమ్ ఫోక్స్ వెల్ ఆల్బ్రైట్ అండ్ డేవిడ్ నోయల్ ఫ్రీడ్మెన్ |
| AB | Anchor Bible Commentaries, ed. William Foxwell Albright and David Noel Freedman |
| ఎ బి డి | యాంకర్ బైబిల్ డిక్షనరీ 6)శీర్షికలు ,(ఎడ్ ,డేవిడ్ నోయల్ ఫ్రీడ్మెన్ |
| ABD | Anchor Bible Dictionary (6 vols.), ed. David Noel Freedman |
| ఎ బి పి ఎస్ | అమెరికన్ బాప్టిస్ట్ పబ్లికేషన్ సొసైటీ |
| ABPS | American Baptist Publication Society |
| ఎ కె ఓ టి | యనలిటకల్ కీ టు ది ఓల్డ్ టెస్టమెంట్ ,జాన్ జోసెఫ్ ఓవెన్స్ |
| AKOT | Analytical Key to the Old Testament by John Joseph Owens |
| ఎ ఎన్ ఇ | ఏంషియన్ట్ నియర్ ఈస్ట్ |
| ANE | Ancient Near East |
| ఎ ఎన్ ఇ టి | ఏన్షియంట్ నీయర్ ఈస్ట్రన్ టెక్స్ట్స్ ,జేమ్స్ బి .ప్రిచర్డ్ |
| ANET | Ancient Near Eastern Texts, James B. Pritchard |
| ఎ ఎస్ వి | అమెరికన్ స్టాండర్డ వర్షెన్ |
| ASV | American Standard Version |
| ఎ వి | ఆథరైస్డ్ వర్షన్ |
| AV | Authorized Version |
| బి ఎ జి డి | ఎ గ్రీక్-ఇంగ్లీష్ లెగ్జికాన్ ఆఫ్ ది న్యూ టెస్టమెంట్ అండ్ ఎర్లీ క్రిష్టియన్ లిటరేచర్, వాల్టేర్ బాయెర్, 2న్డ్. ఎడ్. బై ఎఫ్. డబ్ల్యూ. గింగ్రిచ్ మరియు ఫెడ్రిక్ డాన్కర్ |
| BAGD | A Greek-English Lexicon of the New Testament and Early Christian Literature, Walter Bauer, 2nd ed. by F. W. Gingrich and Fredrick Danker |
| బి డి బి | ఎ హీబ్రూ అండ్ ఇంగ్లీష్ లెక్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్ ,ఎఫ్ .బ్రౌన్ ,ఎస్ .ఆర్ .డ్రైవర్ అండ్ సి .ఎ .బ్రిగ్స్ |
| BDB | A Hebrew and English Lexicon of the Old Testament by F. Brown, S. R. Driver and C. A. Briggs |
| బి హెచ్ ఎస్ | బిబ్లియా హెబ్రైకా స్టుగార్టేన్షియా, జి బి ఎస్, 1997 |
| BHS | Biblia Hebraica Stuttgartensia, GBS, 1997 |
| డి ఎస్ ఎస్ | డెడ్ సీ స్క్రోల్స్ |
| DSS | Dead Sea Scrolls |
| ఇ జె | ఎన్సైక్లోపీడియా జెడైకా |
| EJ | Encyclopedia Judaica |
| ఐ డి బి | ది ఇంటర్ప్రెటార్స్ డిక్షనరీ ఆఫ్ ది బైబిల్ 4)శీర్షికలు ,(ఎడ్ .జార్జి ఎ .బట్రిక్ |
| IDB | The Interpreter's Dictionary of the Bible (4 vols.), ed. George A. Buttrick |
| ఐ ఎస్ బి ఇ | ఇంటర్నెషనల్ స్టాండర్డ్ బైబిల్ ఎన్సైక్లోపీడియా 5)శీర్షికలు ,(ఎడ్ .జేమ్స్ ఒర్ |
| ISBE | International Standard Bible Encyclopedia (5 vols.), ed. James Orr |

| | |
|---|---|
| జె బి | జెరూషలేము బైబిల్ |
| JB | Jerusalem Bible |
| జె పి ఎస్ ఓ ఎ | ది హోలీ స్క్రిప్చర్స్ అకార్డింగ్ టు ది మెసోరెటిక్ టెక్ట్ :ఎ న్యూ ట్రాన్స్లేషన్ )ది జూయిష్ పబ్లికేషన్ సొసైటీ ఆఫ్ అమెరికా) |
| JPSOA | The Holy Scriptures According to the Masoretic Text: A New Translation (The Jewish Publication Society of America) |
| కె బి | ది హీబ్రూ అండ్ యరామిక్ లెగ్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్ ,లుడ్వింగ్ కోహ్లెర్ అండ్ వాల్టర్ బాంగార్టెర్ |
| KB | The Hebrew and Aramaic Lexicon of the Old Testament by Ludwig Koehler and Walter Baumgartner |
| కె జె వి | కింగ్ జేమ్స్ వర్షన్ |
| KJV | King James Version |
| ఎల్ ఎ ఎమ్ | ది హోలీ బైబిల్ ఫ్రమ్ ఏన్షియన్ట్ ఈస్ట్రన్ మాన్యుస్క్రిప్ట్స్ )ది పెషిట ,(జార్జి ఎమ్ .లంసా |
| LAM | The Holy Bible From Ancient Eastern Manuscripts (the Peshitta) by George M. Lamsa |
| ఎల్ ఎక్స్ ఎక్స్ | సప్ట్యూజింట్ )గ్రీక్-ఇంగ్లీష్ ,(జోన్డర్వాన్1970 , |
| LXX | Septuagint (Greek-English) by Zondervan, 1970 |
| ఎమ్ ఓ ఎఫ్ | ఎ న్యూ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది బైబిల్ ,జేమ్స్ మోఫాట్ |
| MOF | A New Translation of the Bible by James Moffatt |
| ఎమ్ టి | మెసోరిటిక్ హీబ్రూ టెక్ట్స్ |
| MT | Masoretic Hebrew Text |
| ఎన్ ఎ బి | న్యూ అమెరికన్ బైబిల్ టెక్ట్స్ |
| NAB | New American Bible Text |
| ఎన్ ఎ ఎస్ బి | న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిల్ |
| NASB | New American Standard Bible |
| ఎన్ ఇ బి | న్యూ ఇంగ్లీష్ బైబిల్ |
| NEB | New English Bible |
| ఎన్ ఇ టి | ఎన్ ఇ టి బైబిల్ :న్యూ ఇంగ్లీష్ ట్రాన్స్లేషన్ ,రెండవ బేటా ముద్రణ |
| NET | NET Bible: New English Translation, Second Beta Edition |
| ఎన్ ఐ డి ఎన్ టి టి | న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ థియోలజీ (4 వా.), కొలిన్ బ్రౌన్ చేతNew International |
| NIDNTT | Dictionary of New Testament Theology (4 vol.s), by Colin Brown |
| ఎన్ ఐ డి ఓ టి టి ఇ | న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ టెస్టమెంట్ థియోలజీ అండ్ ఎగ్జెసిస్ 5)శీర్షికలు ,(ఎడ్ .విలియమ్ ఎ . వాన్ జెమెరన్ |
| NIDOTTE | New International Dictionary of Old Testament Theology and Exegesis (5 vols.), ed. Willem VanGemeren |
| ఎన్ ఐ వి | న్యూ ఇంటర్నేషనల్ వెర్షన్ |
| NIV | New International Version |

| | |
|---|---|
| ఎన్ జె బి | న్యూ జెరూషలేమ్ బైబిల్ |
| NJB | New Jerusalem Bible |
| ఎన్ కె జె వి | న్యూ కింగ్ జేమ్స్ వర్షన్ |
| NKJV | New King James Version |
| ఎన్ ఆర్ ఎస్ వి | న్యూ రెవైజ్డ్ స్టాండర్డ్ బైబిల్ |
| NRSV | New Revised Standard Bible |
| ఓ టి పి జి | ఓల్డ్ టెస్టమెంట్ పాసింగ్ గైడ్ ,టాడ్ ఎస్ .బీల్ ,విలియం ఎ .బాంక్స్ మరియు కొలిన్ స్మిత్ |
| OTPG | Old Testament Passing Guide by Todd S. Beall, William A. Banks and Colin Smith |
| ఆర్ ఇ బి | రివైజ్డ్ ఇంగ్లీష్ బైబిల్ |
| REB | Revised English Bible |
| ఆర్ ఎస్ వి | రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్ |
| RSV | Revised Standard Version |
| ఎన్ ఇ పి టి | ది సప్త్యూజింట్ )గ్రీక్-ఇంగ్లీష్ ,(జోర్డెర్వాన్1970 , |
| SEPT | The Septuagint (Greek-English) by Zondervan, 1970 |
| టి సి ఎన్ టి | ది ట్వన్టీయత్ సెంచురీ న్యూ టెస్టమెంట్ |
| TCNT | The Twentieth Century New Testament |
| టి ఇ వి | టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ ,యునైటెడ్ బైబిల్ సొసైటీస్ వారి నుండి |
| TEV | Today's English Version from United Bible Societies |
| యు బి ఎస్[4] | యునైటెడ్ బిబిల్ సొసైటీస్ యొక్క ది గ్రీక్ న్యూ టెస్టమెంట్, ఫోర్త్ రివైజ్డ ఎడిషన్ |
| UBS[4] | United Bible Societies' The Greek New Testament, fourth revised edition |
| వై ఎల్ టి | యంగ్ లిటరెల్ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది హోలీ బైబిల్ ,రాబర్ట్ యంగ్ |
| YLT | Young's Literal Translation of the Holy Bible by Robert Young |
| జెడ్ పి ఇ బి | జోర్డెర్వాన్ పిక్టోరియల్ బైబిల్ ఎన్సైక్లోపీడియా 5)శీర్షికలు ,(ఎడ్ .మెరిల్ సి .టెన్నే |
| ZPEB | Zondervan Pictorial Encyclopedia of the Bible (5 vols.), ed. Merrill C. Tenney |

## రచియిత నుండి ఒక మాట:

# ఈ వ్యాఖ్యానము నీకు ఎలా సహాయపడగలదు?

పూర్వకాలమందు ఎప్పుడో గ్రంధకర్త ఆత్మ పూర్ణుడై వ్రాసిన వాటిని సరిగా అర్థం చేసుకోవాలంటే బైబిల్ని వ్యాఖ్యానించే ప్రక్రియలో యుక్తసిద్ధత మరియు ఆత్మసంబంధిత పద్ధతులను అనుసరించవలసి ఉంటుంది. అప్పుడు మాత్రమే దేవుడిచ్చిన సందేశాని సరిగా అర్థం చేసుకొని మన కాలానికి తగినట్లుగా అన్వయించుకోగలము.

ఆత్మసంబంధిత విధానం ఎంతో ముఖ్యమై ఉన్నప్పటికీ దీనిని సరిగ్గా నిర్వచించడం ఎంతో కష్టము. దేవునికి మనలను మనము అప్పగించుకోవడము, యదార్థతతో ఉండడము అనే అంశాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. ఇక్కడ తప్పని సరిగా దేవుని (1) తెలుసుకోవాలి (2) పరిచర్య చేయాలనే (3) తపన కలిగి ఉండాలి. ఈ కొనసాగింపులో ప్రార్ధన, ఒప్పుకోలు, జీవన శైలిని మార్చుకోవాలనే ఆశ ఉండాలి. ఈ ప్రక్రియలో ఆత్మనడిపింపు ఎంతో ప్రధానమై ఉన్నప్పటికి, నిజాయితీ, దైవభీతి కలిగిన క్రైస్తవులు బైబిలును ఎందుకు తప్పుగా అర్థం చేసికొంటున్నారనేది అంతుపట్టని రహస్యం.

యుక్తసిద్ధమైన విధానాన్ని వ్యాఖ్యానించడము చాల సులభం. నిలకడ, అంశము పట్ల నిజాయితీగా ఉండి, మనలను మనము వ్యక్తిగత లేక మతపరమైన పక్షపాతములో పడకుండా కాపాడుకోవాలి. గత అనుభవ సంఘటను బట్టి మనము అందరము కూడా వ్యవస్థీకరించబడ్డాము. ఎవరుగాని తటస్థంగా లేక మధ్యస్థంగా వ్యాఖ్యానించ లేరు. ఇలా పక్షపాత వైఖిరి లేకుండ ఉండాలంటే మూడు మూల వివిరణ సూత్రాలను ఈ వాఖ్యానము స్వాగతిస్తున్నది.

### మొదటి సూత్రము

బైబిలు లోని పుస్తకం ఎలాంటి ప్రత్యేక చారిత్రాత్మక సందర్భంలో వ్రాయబడినదో గుర్తించడమే మొదటి మూలసూత్రం. తెలియ చెప్పడానికి ఆది గ్రంథకర్తకు ఒక ప్రత్యేక ఉద్దేశము ఒకటి ఉంటుంది. ప్రాచీన, ఆదిమ, దైవావేశిత గ్రంధకర్త తెలియచేయ తలపెట్టిన భావము తప్ప మరొక ఆలోచన మనకు కలగకూడదు. తన భావమే గాని – మన సొంత చరిత్రకు సంబంధించిన, ఆవేశపూరితమైన, సాంస్కృతి పరమైన, వ్యక్తిగత లేక మత పరమైన భావమై ఉండకూడదు – ఇదే కీలకం. వ్యాఖ్యానంతో పాట, దానిని జీవితానికి వర్తింప చేసికోవడం అనేది అంతర్భాగమై ఉండాలి. కాబట్టి దీనిని తనకు తాను ముందు అన్వర్తించుకొని ఆ తరువాత వ్యాఖ్యానించడమే సరియైన పని. బైబిలు యొక్క మూల వాక్యానికి ఒకే ఒక అర్థము ఉంటుందని నొక్కిచెప్పబడింది. ఆది గ్రంథకర్త ఆత్మ నడిపింపుతో ఆ రోజులలో ఏమి తెలియ చెప్పాలకోన్నాడో అదే అసలు ఉద్దేశము. ఈ ఉన్న ఒకే ఉద్దేశాన్ని విభిన్న సంస్కృతులకు, సందర్భాలకు తగినట్లు అన్వర్తింపచేసికొనే అవకాశము ఉంది. అయితే ఈ అన్వయింపు అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేవశముతో ఆనుసంధానమై ఉండాలి. దీని కొరకే బైబిలులోని ప్రతి పుస్తకానికి ముందు పరిచయ మాటలతో ఈ వాఖ్యాన అభ్యాసశిక్షణ రూపించ బడినది.

### రెండవ సూత్రం

సాహిత్యానికి సంబంధించిన వాటిని గుర్తించడం రెండవ మూలసూత్రం. బైబిలు లోని ప్రతి పుస్తకం సమకూర్చ బడియున్న ఒక సాధనము. ఒక సత్యాని ఎంచుకొని మరొక సత్యాని విడిచిపెట్టే అధికారము వ్యాఖ్యాతలకు లేదు. అందుచేత ఒక్కొక్క సాహిత్యాన్ని విడమర్చి చెప్పేముందు మొత్తము బైబిలు పూర్తి ఉద్దేశాన్ని మనము అవగాహన చేసికోవాలి. విడి భాగాలు - అధ్యాయాలు, పంక్తులు, వాక్యాలు - పూర్తి అర్థాన్ని ఇవ్వలేవు. వ్యాఖ్యానములో ఊహించిన పూర్తి విషయమే విడి భాగాలకు ప్రేరకము కావాలి. అందుకొరకే విద్యార్థి సులభముగా విశ్లేషించు కొనుటకు వీలుగా సాహిత్య పద్దులు (పారాగ్రాఫ్లు)గా ఈ వాఖ్యన అభ్యాస శిక్షణ రూపొందించ బడింది. పద్దులు, అలాగే అధ్యాయాల విభజనలు దైవావేశముచే చేయబడినవి కదు కానీ అవి మనకున్న భావాలను విభజించుకోవడానికి సహాయ పడగలవు.

వాక్యాలు, ఉప వాక్యాలు, అసంపూర్ణ వాక్యాలు లేక పదముల వాటి వాటి స్థాయిలను బట్టి గాక – పద్దుల (పారాగ్రాఫ్లు) స్థాయిని బట్టి మాత్రమే వ్యాఖ్యానించడం ఎంతో కీలకం. అప్పుడు మాత్రమే బైబిలు గ్రంథకర్త ఉద్దేశించిన అర్థాన్ని చెప్పగలము. ఒక అంశాన్ని ఐక్య పరుచుటకు పేరాగ్రాఫ్లు ఒక ఆధారము. దీనినే ఇతివృతం లేక స్థానిక వాక్యం అని అంటారు. పేరాగ్రాఫ్ లోని ప్రతి పదము, అసంపుర్ణ వాక్యము, ఉప వాక్యము, ఏదో ఒక విధముగా ఐక్య సారాంశానికి సంబంధించి ఉంటుంది. అవి దీని యొక్క హద్దు, విస్తరణ, వివరణలను మరియు/లేక ప్రశ్నిస్తాయి. యుక్తమైన వ్యాఖ్యానానికి నిజమైన కీలకము ఏమిటంటే పేరాగ్రాఫ్ వెంబడి పేరాగ్రాఫ్ లలో గ్రంథకర్త ఎలా తన ఆలోచనను సాగించి బైబిలు గ్రంథాన్ని వ్రాసాడో అలాగే మనం కూడా అనుసరించడమే. అలా చేయడానికి విబిన్న ఆధునిక ఇంగ్లీషు తర్జుమాలను విద్యార్థి పోల్చు కోవడానికి వీలుగా ఈ పఠణ వ్యాఖ్యానం రూపొందించబడింది. ఈ తర్జుమాలు విభిన్న తర్జుమా సిద్ధాంతాలను కలిగి ఉన్నాయి గనుక ఈ క్రింది వాటిని ఎన్నుకోవడం జరిగింది.

1. నాల్గవ సారి సవరించి వ్రాయబడిన The United Bible Society's Greek text (ది యునైటెడ్ బైబిలు సొసైటిస్ గ్రీక్ టెక్స్ట్) (UBS[4]). ఈ పాఠం ఆధునిక మూల పాఠ పండితుల ద్వారా పేరాగ్రాఫ్ లు చేయబడింది.

2. The New King James Version (NKJV) (ది న్యూ కింగ్ జేమ్స్ వర్షన్) Textus Receptus (తెక్షుస్ రేసెప్తుస్) అని పిలువబడే గ్రీక్ పారంపర్య చేతివ్రాత ఆధారంగా పదానికి పదం ఉన్నదున్నట్లు తర్జుమా చేయబడింది.

3. The New Revised Standard Version (NRSV) (ది న్యూ రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్) సరిదిద్దిన పదానికి పదముగా తర్జుమా చేయబడింది. ఇది రెండు ఆధునిక తర్జుమాలకు మధ్యస్థంగా ఉంటుంది. దీని పేరాగ్రాఫ్ల విభజన కథా విషయాన్ని గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

4. The Today's English Version (TEV) (ది టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ యునైటెడ్ బైబిలు సొసైటీ) వారిచే ముద్రింపబడిన చలన శీలతకు సరిసమానమైన తర్జుమా. ఇది బైబిలును ఎలా తర్జుమా చేసిందంటే ఒక ఆధునిక ఆంగ్ల భాష మాట్లాడే లేక చదివే వ్యక్తి గ్రీక్ అర్థాలను అవగాహన చేసికొనగలిగేటట్లు చేసింది. పలుమార్లు, ప్రత్యేకించి సువార్తలలో, ఇది విషయాన్ని బట్టి కాకుండా వక్తను బట్టి పేరాగ్రాఫ్ లను విభజించింది. NIV కూడా ఇలాగే చేసింది. వ్యాఖ్యాత ఉద్దేశాలకు ఇది ఉపయోగపడదు. గుర్తించవలసిన ఆసక్తికరమైన విషయము ఏమిటంటే UBS[4] మరియు TEV రెండు కూడా ఒకే వాస్తువికత నుండి ముద్రింపబడినప్పటికి, వాటి పేరాగ్రాఫ్ ల విధానం వేరు.

5. The Jerusalem Bible (JB) (ది జరుసలేము బైబిలు) ఫ్రెంచ్ కాతోలిక్ తర్జుమాను ఆధారం చేసుకొని చేయబడిన చలనశీలతకు సరిసమానమైన తర్జుమా. యూరోపు దేశస్థుల కోణంలో పేరాగ్రాఫ్ లను సరి పోల్చుకోవడానికి ఇది చాల సహాయపడుతుంది.

6. 1995 లో ఆధునీకరించి ముద్రించిన New American Standard Bible (NASB) (న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలు), పదానికి పద వివరణ పేరాగ్రాఫ్ లను అనుసరించింది.

**మూడవ సూత్రం**

బైబిలు పదాలను లేక వాక్యాలను ఆకళింప చేసికొని, వీలైనంత విస్తృతంగా (సెమిటిక్ పరిధి) అర్థం చేసికోవడానికి విభిన్న బైబిలు తర్జుమాలను చదవడమే మూడవ మూలసూత్రం. చాలాసార్లు ఒకే గ్రీకు పదం లేక వాక్యము ఎన్నో రకాలుగా అర్థమవుతుంది. ఈ విభిన్న తర్జుమాలు గ్రీకు చేతివ్రాతలో ఉన్న తేడాలను గుర్తించి వివరించు కొనడానికి ఉపయోగపడుతాయి. ఇవి మత సిద్ధాంతాలను ప్రభావితం చేయవుగాని, దైవావేశంతో ఆసలు గ్రంథకర్త వ్రాసిన అసలు పాఠాన్ని ఉన్నది ఉన్నట్లుగా తిరిగి పొందడానికి సహాయ పడుతుంది.

ఒక విద్యార్థి తన విశ్లేషణలను సులభముగా సరి చూసుకోవడానికి ఈ వ్యాఖ్యానము ఉపకరిస్తుంది. ఇది ఉన్నది ఉన్నట్లు చెప్పడానికి ఉద్దేశింపబడలేదు గాని సమాచారాన్ని అందించడానికి అలాగే ఆలోచనలను రేకెతించడానికి ఇవ్వబడింది.  చాలాసార్లు ఇతర తర్జుమాలు మనలను మరీ సంకుచితగా, పిడివాదులుగా, మత వర్గీయులు కావడానికి దోహదపడుతుంటాయి, అలా కాకుండా ఉండటానికి ఇది సహాయపడుతుంది.  ప్రాచీన పాఠము ఎంత సందిగ్ధమై ఉందో గుర్తించడానికి వాఖ్యత అనేక తర్జుమాలను పరిగణనలోకి తీసుకోవాలి.  బైబిలు ఒక్కటే సత్యానికి మార్గము అని చెప్పుకొనే క్రైస్తవుల మధ్య కొంతైనా అంగీకారము లేకపోవడం ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది.

చరిత్రాత్మక బంధీనైన నన్ను ఆ స్థితి నుండి బయటకు తీసికొని వచ్చి, పూర్వ మూలఅంశాల కొరకు పోరాడుటకు ఈ సూత్రాలు నాలో ఒత్తిడి పెంచాయ. మీకు కూడా ఇది ఒక అశీర్వాదకరంగా ఉండగలదని నా ఆశ.

బాబ్ యుట్లే

జూన్ 27, 1996

Copyright © 2013 Bible Lessons International

# బైబిలును చదివి అర్థము చేసికోడానికి మార్గదర్శకాలు:

## సత్యాన్ని పరిశోధించడానికి ఒక వ్యక్తిగత పరిశోధన

క్రింద ఇవ్వబడినది డా. బాబ్ యుట్లే యొక్క వ్యాఖ్యానానికి సంబంధించిన మరియు తన వ్యాఖ్యానానికి ఉపయోగింపబడిన పద్ధతుల యొక్క క్లుప్త వివరణ

బైబిలును చదివి అర్థము చేసికోడానికి మార్గదర్శకాలు – 40 నిమిషాలు

మనము సత్యాని తెలిసికోగలమా? అది ఎక్కడ ఉంటుంది? తర్కానుసారముగా దీనిని మనము కనుగొనగలమా? దీనికి అంతిమ ప్రమాణం ఉందా? మన జీవితాలను, మన ప్రపంచాన్ని నడిపించగల సంపూర్ణతలు ఏవి? జీవితానికి అర్థం ఉందా? మనం ఎక్కడికి వెళ్ళుతున్నాము? ఈ ప్రశ్నలు – ఆలోచింపగల ప్రజలను వేధించే ప్రశ్నలు – ఆదికాలము నుండి ఇవి మనుష్యుల మేధస్సులను పట్టి పీడిస్తున్నాయి (ప్రసంగి 1:13-18; 3:9-11). నా జీవిత పరిపూర్ణ కేంద్రియత కొరకు నేను చేసిన నా సొంత పరిశోధన నాకింకా గుర్తుంది. యౌవ్వన వయస్సులోనే నేను క్రీస్తును అంగీకరించాను. ప్రధమంగా దీనికి కారణం మా కుటుంబనకు సంబంధించిన ప్రముఖుల ఇచ్చిన సాక్షాలు. అయితే నేను పెరిగి పెద్దయ్యే కొద్ది నా గురించిన, నా ప్రపంచాన్ని గురించిన నాకున్న ప్రశ్నలు కూడా నాతో పాటు పెద్ద వైనాయి. కేవలం స్వల్పమైన సాంస్కృతిక మతసాంప్రదాయాల కట్టుబాట్లు నేను చదివిన అనుభవాలకు లేక సంఘర్షణలకు పూర్తి అర్థాన్ని ఇవ్వలేక పోయాయి. నేను గందరగోళంతో, పరిశోధనలతో, ఆత్రుతో ఉన్న రోజులు అవి. నేను నివసించే కఠిన ప్రపంచము, మృదువైన నాకు చాలాసార్లు నిరాశనే మిగిల్చింది.

ఈ ముగింపు ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయని చాలమంది చెప్పుకొన్నారు కానీ పరిశోధించిన తరువాత నేను కనుగొన్నది ఏమిటంటే వీరిచ్చిన సమాధానాలు అన్నీ కేవలము (1) సొంత వేదాంతాలు (2) పురాతన నమ్మకాలు (3)సొంత అనుభవాలు (4) మానసిక ప్రక్రియలను ఆధారం చేసుకొన్నాయి అని. నాకు పరిశీలన, కొంత ఆధారము, కొంత విచక్షణ లాంటి ఆధారాలు నాకున్న ప్రపంచ దృక్పధానికి, సంపూర్ణ కేంద్రియతకు, నా జీవిత ఉద్దేశానికి కొంత మేరకు అవసరము.

ఇవన్ని నేను నా సొంత బైబిలు అధ్యయనంలో కనుగొన్నాను. అటు తరువాత నా నమ్మకాన్ని దృఢపరచుకోనేందుకు ఋజువుల కొరకు వెదకటం ప్రారంభించాను. అందులో భాగంగా నేను కనుగొన్నవి: (1) బైబిలుకు ఉన్న పురావస్తు శాస్త్రముచే నిర్ధారింపబడి నమ్మదగిన చరిత్ర (2) పాత నిబంధనలోని ప్రవచనాల ఖచ్చితత్వం, (3) పదహారు వందల సంవత్సరాల ఉత్పాదన అయిన ఐక్యత గలిగిన బైబిలు సందేశము, మరియు (4) బైబిలుతో నిత్యము ఉన్న సంబంధాన్ని బట్టి జీవితాలు మార్చబడ్డాయి అని చాలామంది నాకు చెప్పిన వారి సొంత సాక్షాలు. క్రైస్తవత్వము ఒక విశ్వాసము మరియు నమ్మకాల ఐక్య పద్ధతి కలిగిఉన్నట్లు ఇది మానవ జీవితం లోని అతి క్లిష్టమైన ప్రశ్నలతో వ్యవహరించగల సామర్ధ్యంము ఇది కలిగి ఉంది. ఇది నాకు విచక్షణ గల చట్రాన్ని మాత్రమేకాదు, బైబిలు విశ్వసంచడానికి నాకు కలిగిన అనుభవ ఉద్రిక్తానందాన్ని, నిలకడను కూడా ఇచ్చింది.

నేను లేఖనాల ద్వారా క్రీస్తును అర్థము చేసికొన్న ప్రకారము నా జీవితానికి పరిపూర్ణత దొరికిందనుకొన్నాను. ఇది ఒక ఉత్తేజక అనుభవము, వ్యాకులము నుండి విడుదల మాత్రమే అయింది. అయినా, ఈ గ్రంధానికి ఇన్ని విభిన్న అర్థాలున్నాయన్న వాదన, మరి ముఖ్యముగా కొన్నిసమయాలలో ఒకే రకమైన సంఘాలు, వివేకాన్ని బోధించే పాఠశాలల లోపలనే ఇవి ఉన్నాయని తెలుసికొన్న మొదట్లో నేనెంత విభ్రాంతికి, బాధకు గురైయ్యానో, నాకింకా గుర్తుంది. బైబిలు యొక్క దైవావేశాన్ని, విశ్వాస్యతను ఉద్ఘాటించుట అనేది కేవలం ప్రారంభమే గాని, ముగింపు కాదు. లేఖనము లోని అనేక కష్టమైన భాగాలను చాలామంది భిన్నముగా మరియు ఒకదానితో ఒకటి సంబంధము లేనట్లు వ్యాఖ్యానించి, మాదే న్యాయమైనదని ఆరోపించు కొనుచుండగా వీటిని నేను ఎలా పరీక్షించాలి లేక ఎలా త్రోసిపుచ్చాలి?

ఈ కార్య భారమే నా జీవితానికి ఉన్న గురి, విశ్వాస యాత్రగా మారింది. క్రీస్తులో నాకున్న విశ్వాసము నాకు తెలిసి ఈ క్రింది వాటిని నాకు కలుగజేశాయి. ఇది నాకు గొప్ప సమాధానము మరియు సంతోషము కలిగించింది. నా సాంస్కృతిక తారతమ్యాల మధ్య నా మనస్సు సత్యాల కోసం ఆరాట పడుతూ ఉండేది. పురాతన సాహిత్యాని వ్యాఖ్యానించడానికి న్యాయమైన అందుబాటు కొరకు నేను వెతుకుతున్నపుడు, చరితాత్మక, సాంస్కృతి పరమైన, మతపరమైన, అనుభవపరమైన పక్షపాతం నాలోనే ఉందని తెలిసికొని ఆశ్చర్యపడ్డాను. చాలాసార్లు కేవలము నా సొంత కోణాలను దృఢపరచుకొనేందుకు బైబిలును చదివేవాడ్ని. నా సొంత అభద్రతలను అసమగ్రత పిడివాదంతో బలపరచుకోవడానికి మాత్రమే ఇది ఉపయోగపడేది. ఇలా చేశానని నాకు తలంపుకొచ్చినప్పుడు ఎంత బాధపడ్డానో!

నేను ఎన్నటికీ నా సంపూర్ణ లక్ష్యాన్ని నెరవేర్చకోలేకపోయినా, నన్ను పక్షిపాతిని చేసే విషయాలు ఎక్కడ ఉన్నాయో వాటిని కనుగొని గుర్తించుట వలన, బైబిల్ని చదువుటలో కొంత ప్రావీణ్య తను పొందగలిగాను. నేను ఏవి చెప్పాలనుకొన్నానో వాటిని చెప్పనీయకుండా నన్ను అడ్డుకొనేవేవో గుర్తించినప్పుడు నాలోని పక్షపాత ధోరణిని తగ్గించుకోగలిగాను. వాటినుండి పూర్తిగా విడుదల పొందలేదు గాని కొంత సొంత బలహీనతలను ఎదుర్కొన గలిగాను. చాలాసార్లు వ్యాఖ్యాతే అర్థవంతంగా బైబిలు చదవడానికి అతి చెడ్డ విరోధి! నేను బైబిలు చదివేటప్పుడు నాకున్నకొన్ని పూర్వోహాలు వ్రాస్తాను, వాటిని బట్టి నీవుకూడా,ఒక పాఠకునిగా నాతో పాటు పరిశీలించి, తెలుసు కోవచ్చు:

## I. పూర్వోహాలు

1. ఒక సత్య దేవుడు స్వయంగా తన్నుతాను తెలియజేసికొన్న ఒకే ఒక దైవావేశ గ్రంధం బైబిలు అన్నది నా నమ్మకము. కాబట్టి ఒక ప్రత్యేక చారిత్రాత్మక నేపధ్యములో, ఒక మానవ గ్రంధకర్త ద్వారా చెప్పబడిన అసలు దైవ గ్రంధకర్త (ఆత్మ) యొక్క ఉద్దేశ వెలుగులో ఇది వ్యాఖ్యానించబడాలి.

2. బైబిలు ఒక సామాన్యమైన వ్యక్తికి – ప్రజలందరి కొరకు వ్రాయబడినది నా నమ్మకం. ఒక చారిత్రాత్మక మరియు సాంస్కృతిక సందర్భంలో దేవుడు తనను తానే అనుగుణ్యపరచుకొని మనతో స్పష్టంగా మాట్లాడాడు. దేవుడు సత్యాన్ని దాచుకోలేదు – మనకు విపులంగా అర్థం కావాలని ఆశించాడు. కనుక తన కాలపు కాంతిలో తప్ప మన రోజులకు తగినట్టుగా దీనిని వ్యాఖ్యానించ కూడదు. బైబిలును మొట్టమొదట వినిన లేక చదివిన వారికి కలగని భావము మనకు కలగకూడదు. మామూలు మనుష్యులు మాట్లాడుకొనే ధోరణిలో అర్థం చేసుకోనేటట్లు ఇది ఉండాలి.

3. బైబిలు మొత్తానికి ఒకే సమాచారము, ఒకే ఉద్దేశము ఉందని నా నమ్మకము. ఇందులో కష్టమైన లేక ప్రతికూలమైన వాక్యాలున్నప్పటికి, దీనిని ఇదే సంధించుకొనదు. కాబట్టే బైబిలుకు మంచి వ్యాఖ్యత ఎవరని అడిగితే అది - బైబిలే.

4. అసలైన మరియు దైవావేశిత గ్రంధకర్త ఇచ్చ ప్రకారం బైబిలు వాక్యాలన్నిటికీ ఒకే అర్థము ఉందని నా నమ్మకము. అసలు గ్రంధకర్త ఉద్దేశము ఖచ్చితంగా ఏంటో మనకు ఎప్పటికి అర్థం కానప్పటికీ, చాలా సూచికలు మనలను ఈ దశలో నడిపిస్తాయి:
    a. సందేశాన్ని వ్యక్తము చేయడానికి ఎన్నుకొనిన పద్ధతి (సాహిత్యానికి సంబంధించిన పద్ధతి)
    b. లేఖనాలను సేకరించిన చారిత్రాత్మక విధానం లేక/మరియు ప్రత్యేక సందర్భము
    c. గ్రంధము మొత్తములో ఉన్న సాహిత్య సందర్భముతో పాటు ఒక్కొక్క సాహిత్య భాగము
    d. పాఠ్యాంశ నిర్మాణం (బాహ్యరేఖ), సందేశమంతటితో ఏకీభవించునట్లుగా మూలగ్రంధ రూపకల్పన
    e. సందేశాన్ని చెప్పడానికి ఉపయోగించిన ప్రత్యేక వ్యాకరణ నిర్మాణము
    f. సందేశాన్ని తెలియపరుచుటకు ఉపయోగించిన పదజాలము

గ్రంధంలోని భాగాలను చదివేటప్పుడు పైన చదివిన విషయాలు మన గురిగా ఉండాలి. బైబిలును అర్థవంతముగా చదవడానికి నేను అనుసరించిన పద్ధతిని వివరించడానికి మునుపు, విభిన్నరకాల వ్యాఖ్యానాలకు కారణమైన యుక్తముకాని కొన్ని పద్ధతుల ఉపయోగాన్ని గురించి వివరిస్తాను. ఆ హేతుకలను కచ్చితంగా వదిలిపెట్టాలి:

## II. యుక్తముకాని పద్ధతులు

1. బైబిలు లోని సాహిత్య సందర్భానుచిత గ్రంధాలను పట్టించుకోకుండా, ప్రతి వాక్యాన్ని, అసంపూర్ణ వాక్యాలను, ఇంకాచెప్పాలంటే విడి విడి పదాలను సయితం గ్రంథకర్త తలంపులతో లేక విశాల ఉద్దేశాలతో సంబంధము లేని వివరణలను కూడా సత్యాలసే చెప్పడము. దీనినే మామూలాగా "ప్రూఫ్-టెక్స్టింగ్" అని పిలుస్తారు.


2. గ్రంధాల చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, వాటికి బదులు ఏవైతే మూల గ్రంధానికి కొద్దో గొప్పో లేక అసలు పూర్తిగా బలపరచకుండా ఉంటాయో వాటిని పొందుపరచడం.

3. గ్రంధాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, ఇదేదో ఈ దినపు ఆధునిక క్రైస్తవుల కొరకు వ్రాయబడిన పట్టణ ప్రాతఃకాల వార్తాపత్రిక లాగా చదవడం.


4. పుస్తకాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను, దృష్టాంతాల ద్వార త్రోసిపుచ్చి, ఆది గ్రంధకర్త ఉద్దేశముతోగాని, అసలు ఆదిమ శ్రోతలతో గాని సంబంధం లేని తత్వ/వేదాంత జ్ఞానముతో సందేశాన్ని ఇవ్వడము.

5. ఒకని సొంత మతపద్ధతులను, చిన్న సిద్ధాంతాలను, సమకాలీన అంశాలు ఏవైతే అసలు గ్రంధకర్త ఉద్దేశాలకు సంభందించి ఉండవో వాటిని ఉంచి, అసలు సందేశాన్ని త్రోసిపుచ్చి, మార్చి వేయడము. తరచుగా ఈ విపరీతము ఎప్పుడు జరుగుతుందంటే ఉపన్యాసకుడు బైబిలును తనకు అనుకూలముగా మార్చుకొని చదివినప్పుడు. దీనినే మామూలుగా "రీడర్ రెస్పాన్స్" ("గ్రంధం-నాకు -తోచినట్లు" వ్యాఖ్యానము) అని సూచిస్తారు.

మానవ వ్రాతమూలకాన్నిటిలో, సమాచారాలలో సంబంధమున్న కనీసపు అంతర్భాగాలను మూడు కనుగొనవచ్చు:




గతంలో ఈ మూడింట్లో ఏదో ఒక అంశాన్ని పలురకాల చదివే పద్ధతుల కొరకు వాడేవారు. అయితే దైవావేశిమైన బైబిలును ఉన్నది ఉన్నట్లు చెప్పాలంటే, సవరించిన క్రింది రేఖాచిత్రం ఎక్కువ అనుగుణమైనది:




వాస్తవానికి వివరణ ప్రక్రియలో అంతర్భాగాలైన ఈ మూడింటిని పొందు పరచాలి. అయితే పరిశీలన చేసికోవడానికి మొదటి రెండు అంతర్భాగాల పైన నా వ్యాఖ్యానము కేంద్రికరింప బడింది: మూల గ్రంథకర్త మరియు మూల వాక్యము. నాకు వచ్చిన నిందలకు నా ప్రతిస్పందన (1) మూలపాఠాన్ని దృష్టాంతముగా లేక ఆధ్యాత్మికంగా చేయడం మరియు (2) "రీడర్ రెస్పాన్స్ " వ్యాఖ్యానము (ఏమి నాకు అర్ధమైనదో అది). నిందలు ప్రతి రంగంలో వస్తాయి. మనము ఎప్పుడూ మన హేతువులను, పక్షపాత ధోరణలను, సాంకేతిక పరిజ్ఞానాలను అన్వయాలను తనిఖి చేసుకొంటూ ఉండాలి. అయితే మన వ్యాఖ్యానాలకు కొలబద్దలు, హద్దులు, సూచనలు లేనట్లయితే తనిఖీ చేసుకోవడం ఎలా? ఇక్కడే నేను వీలైనంత విలువైన వ్యాఖ్యనాన్ని ఇవ్వడానికి, గ్రంథకర్త యొక్క ఉద్దేశము మరియు మూలగ్రంధ విధానము నాకు సూచనలను అందించాయి.

చదవడానికి తగని సాంకేతిక పరిజ్ఞానం వెలుగులో స్థిరంగా కొనసాగడానికి, పరిశీలించుకోవడానికి, అర్థవంతముగా బైబిలు చదవడానికి, వ్యాఖ్యానించడానికి ఎన్నుకోవలసిన విధానాలు ఏవి?

## III. అర్థవంతముగా బైబిలు చదవడానికి వీలైన పద్ధతులు

ఈ సందర్భములో ఒకే రకమైన వాటిని వ్యాఖ్యానించడానికి అవసరమయ్యే ప్రత్యేక మెళుకువలు గురించి నేను వివరించడం లేదు గాని బైబిలులోని అన్ని వ్యాక్యాలకు ఉపయోగపడే ధృడమైన గూడార్థం నిచ్చే సహజ సూత్రాలను చెపుతాను. ప్రత్యేకమైన పుస్తకాలను అర్థం చేసికోవడానికి చదవవలసిన మంచి పుస్తకం ఏదంటే How To Read The Bible For All Its Worth, by Gordon Fee and Douglas Stuart, published by Zondervan (*హౌటు రీడ్ ది బైబిలు ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* రచయితలు: గోర్డాన్ ఫీ మరియు డగ్లాస్ స్టువర్ట్, ముద్రణ: జొన్డెర్వాన్).

మొదట నా విధానము పాఠకుడు పరిశుద్ధాత్మచే వెలిగింపబడుట పైన కేంద్రీకరించాను. ఇలా వెలిగింపబడుట నాలుగు వ్యక్తిగత పఠన వృత్తాల ద్వారా జరుగుతుంది. ఇది ఆత్మను, గ్రంధ అంశాన్ని, పాఠకుని ప్రముఖులుగా ఉంచుతుందే గాని, అధమముగా కాదు. ఇది పాఠకుని అనుచిత వ్యాఖ్యాతల ప్రేరణ నుండి కూడా రక్షిస్తుంది. నేనిలా చెప్పడం విన్నాను: "బైబిలు వ్యాఖ్యానాలకే పరిమితమైపోయింది" అని. ఇది వ్యాఖ్యానాలను తక్కువ చేయడం కాదు గాని ఉపయోగించడానికి సరియైన సందర్భము ఉండాలన్నదే నా విన్నపము. మనము గ్రంధములోని వాక్యాల ద్వారానే మన వ్యాఖ్యానాలను బలపరచుకోవాలి. కనీస పరిశీలకు ఐదు విధానాలు ఉన్నాయి:

1. చారిత్రాత్మక నేపధ్యము
2. సాహిత్య సందర్భము
3. వ్యాకరణ నిర్మాణములు (శబ్ధప్రయోగము)
4. సమకాలీన కార్య ప్రయోగం
5. రచనకు సంబంధించిన సాహిత్యము
6. సాహిత్యప్రక్రియ

మన వ్యాఖ్యానాలకు తగిన కారణాలు మరియు తార్కాణాలు మనమే అందించకలిగి ఉండాలి. మన విశ్వాసానికి, కార్యాలకు బైబిలు ఒకటే మనకున్న మూలాధారము. విచారకర విషయమేమిటంటే ఇది ఏమైతే బోధిస్తున్నదో లేక నొక్కిచెప్పుతున్నదో దానినే తరచుగా క్రైస్తవులు అంగీకరించరు. బైబిలు దైవావేశిత గ్రంధమని ఆరోపించుటకొనుట చేత స్వాపజయము, తరువాత ఇది ఏమైతే బోధిస్తుందో లేక ఏదైతే దీనికి అవసరమై ఉందో అది విశ్వాసులు అంగీకరింపకపోవడము! వ్యాఖ్యాన ప్రావీణ్యత కొరకు రూపించబడిన నాలుగు పఠనా వలయాలు:

1. మొదటి పఠనావలయం
    a. పుస్తకాన్ని ఒక్కసారిగా చదివి పూర్తి చేయి. మరొక విభిన్నతర్జుమాతో మళ్ళీ చదువు, ఈసారి వీలైతే విభిన్న సిద్ధాంతము ఉన్న తర్జుమాలో చదువు
        (1) పద పదానికి (NKJV, NASB, NRSV)
        (2) చలనశీలతతో సరిసమానమైన (TEV, JV)
        (3) వ్యాఖ్యానువాదం (లివింగ్ బైబిలు, యాంప్లిఫైడ్ బైబిలు)
    b. పుస్తకమంతటిలో ఉన్న మూల ఉద్దేశము కొరకు చూడండి. ఇతివృత్తం గుర్తించండి.

c. (వీలైతే) ఇతివృత్తాన్నిలేదా మూల ఉద్దేశాన్ని సూచించే ఒక సాహిత్య భాగాన్ని, ఒక అధ్యాయాన్ని, ఒక పేరాగ్రాఫ్ ను లేక ఒక వాక్యాన్ని వేరుచేయండి.

d. ప్రధానమైన సాహిత్యాన్ని గుర్తించు

(1) పాతనిబంధన గ్రంథం

a) హీబ్రూ వివరణాత్మకము

b) హీబ్రూ కావ్యము (జ్ఞాన సాహిత్యము, కీర్తనలు)

c) హీబ్రూ ప్రవచనాలు (గధ్యము, పధ్యము)

d) ధర్మశాస్త్ర సాంకేతికాలు

(2) క్రొత్త నిబంధన

a) వృత్తాంతాలు (సువార్తలు, అపోస్తులుల కార్యాలు)

b) ఉపమానాలు (సువార్తలు)

c) ఉత్తరాలు/పత్రికలు

d) అంత్యకాల సాహిత్యాలు

2. రెండవ పఠన వలయం

a. మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, ప్రాముఖ్యమైన అంశాలు లేక సంగతుల కొరకు వెతకండి.

b. ప్రధానమైన అంశాలను గుర్తించి, వాటిలో ఉన్న ముఖ్య విషయాలను సంగ్రహముగా వ్రాసుకోండి.

c. మీ ఉద్దేశానికి సంబంధించిన వాక్యాలను పరిశీలించి విశిద పరచుకోండి.

3. మూడవ పఠన వలయం

a. మళ్ళీ మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, వ్రాయబడిన బైబిలు గ్రంధములో నుండే చారిత్రాత్మక పరిస్థితులను, ప్రత్యేక సందర్భాలను గుర్తించండి.

b. బైబిలు గ్రంధములో ప్రస్తావించిన చారిత్రాత్మక సమాచారాల పట్టిక తయారు చేయండి.

(1) గ్రంధకర్త

(2) కాలము

(3) పొందినవారు

(4) వ్రాయడానికి గల ప్రత్యేక కారణం

(5) వ్రాయడానికి గల ఉద్దేశానికి సంబంధించిన సంస్కృతిక కోణాలు

(6) చారిత్రాత్మక ప్రజలు మరియు సంఘటనల సూచనలు

c. బైబిలులో ఏ భాగానైతే వ్యాఖ్యానిస్తున్నావో దాని రూపురేఖను పేరాగ్రాఫ్ స్థాయిలో విస్తరించుకో. సాహిత్య భాగాన్ని ఎప్పుడూ గుర్తించి రూపొందించుకో. ఇవి చాలా అధ్యాయాలు కావచ్చు లేక పేరాగ్రాఫ్ లు కావచ్చు. ఇది అసలు గ్రంథకర్త యొక్క తర్కాన్ని మరియు విషయము యొక్క నిర్మాణాన్ని అనుసరింపచేస్తుంది.

d. నీవు అధ్యయన ఉపకరణాలను ఉపయోగించుకొని చారిత్రాత్మక పరిస్థితులను పరిశీలించుకో.

4. నాల్గవ పఠన వలయం

a. ప్రత్యేకమైన సాహిత్య భాగాన్ని విభిన్న తర్జుమాలో మరొకసారి చదవండి

(1) పదానికి పదం (NKJV, NASB, NRSV)

(2) చలనశీలతకు సరిసమానమైన (TEV, JV)

(3) భావానువాదం (లివింగ్ బైబిలు, యాంప్లిఫైడ్ బైబిలు)

b. సాహిత్యము లేక వ్యాకరణ నిర్మాణాల కొరకు చూడండి

(1) మళ్ళీ మళ్ళీ వచ్చిన వచనాలు, ఎఫెసి1:6,12,13

(2) మళ్ళీ మళ్ళీ వచ్చిన వ్యాకరణ నిర్మాణాలు, రోమా 8:31

(3) విభేదించు కొనే అంశాలు

c. క్రింద ఇవ్వబడిన అంశాలను గుర్తించండి

(1) ప్రాముఖ్యమైన షరతులు

(2) అసాదారణ షరతులు

(3) ముఖ్యమైన వ్యాకరణ నిర్మాణాలు

(4) విశేషించి కష్టమైన పదాలు, ఉప వాక్యాలు, మరియు వాక్యాలు

d. పొంతన ఉన్న సమాంతర విషయాలు కొరకు చూడండి

(1) వీటిని ఉపయోగించి నీ అంశము మీద స్పష్టంగా బోధించగలిగిన విషయాలు చూడండి a) "సిస్టమాటిక్ థియాలజీ" పుస్తకాలు b) అన్వయింప బడిన బైబిళ్ళు c) పదాల పట్టికలు

(2) నీవు వ్రాసిన దానిలో ప్రతికూలమైన జతలు ఉన్నాయోమో చూడు. బైబిలు సత్యాలు చాలా తార్కిక పరమైన జతలుగా ఉంటాయి. బైబిలు యొక్క బిగువును పూర్తిగా అర్థం చేసికొనక పోవడంవలననే మత శాఖలు ఏర్పడ్డాయి. మన వ్యాఖ్యానంలో శాస్త్ర సిద్ధమైన సమతౌల్యం ఉంచుటకు బైబిలు మొత్తం దైవావేశం కనుక సందేశం యొక్క పూర్తి అర్థం కొరకు వెతకాలి.

(3) ఒకే పుస్తకం, ఒకే గ్రంథకర్త, ఒకే రకములో ఉన్న సమంతరాల కొరకు చూడంది. బైబిలు తనకుతానే మంచి వ్యాఖ్యత ఎందుకంటే దీనికి ఉన్నది ఒకే గ్రంథకర్త, ఒకే ఆత్మ.

e. చారిత్రాత్మక పరిస్థితులను మరియు సందర్భాలను గమనించడానికి మీ అధ్యయన ఉపకరణాలను ఉపయోగించండి.

(1) అధ్యయన బైబిళ్ళు

(2) బైబిలు యొక్క సర్వ విద్యాసంగ్రహమనే గ్రందాలు, చిన్ని పుస్తకాలు మరియు నిగ్గంటువులు.

(3) బైబిలు ఉపోద్ఘాతాలు

(4) బైబిలు వ్యాఖ్యానాలు (నీవు అధ్యయనం చేసే ఈ సమయంలో నీ వ్యక్తిగత అధ్యయనం సరిచేసికోనుటకు గతము మరియు వర్తమాన విశ్వసించిన సమాజాన్ని ఆహ్వానించు).

## IV. బైబిలు వ్యాఖ్యానాన్ని అన్వయించుకోవడం

ఈ సమయంలో అన్వయింపు వైపు తిరుగుదాము. ఇప్పటివరకు విషయాన్ని ఉన్నది ఉన్నట్లు ఎలా అర్థం చేసికోవాలో చూసాము. ఇప్పుడు దానిని మీ జీవితానికి, సంస్కృతికి అన్వయించుకోవాలి. నేను బైబిలు యొక్క ఆధిపత్యాన్ని ఇలా నిర్వచిస్తాను. "బైబిలు అసలు గ్రంథకర్త ఆ రోజులలో ఏమి చెప్పాడో ఆ సత్యాన్ని ఈ రోజులకు అన్వర్తించుకోవడమే"

ఆసలు గ్రంథకర్త కాలము మరియు తర్కము ప్రకారం ఏమి ఆశించాడో దాన్ని ముందు అనుసరించి తరువాత వ్యాఖ్యానించాలి. దాని కాలములో బైబిలు ఏమి చెప్పిందో తెలుసుకొనక పోతే దానిని మన రోజులకు అన్వర్తించుకోలేము. బైబిలు వాక్యాలు అర్థం కాకపోతే అవి ఎప్పటికి అర్థం కావు.

పేరాగ్రాఫ్ స్థాయిలో నీవు విశ్లేషించిన క్లుప్త అంశాలు (చదివే క్రమం #3) నీ నడిపింపు. దరఖాస్తు పేరాగ్రాఫ్ స్థాయిలో ఉండాలి గాని పదాల స్థాయిలో ఉండకూడదు. సందర్భాలను బట్టి పదాలకు అర్థం ఉంటుంది; అసంపూర్ణ వాక్యాలు సందర్భాని బట్టి అర్థము యిస్తాయి. సందర్భాన్ని బట్టి వాక్యాలు అర్థాన్నిస్తాయి. వాఖ్యాన ప్రక్రియలో సమకూడిన దైవావేశిత వ్యక్తి ఎవరంటే ఒక్క అసలు గ్రంథకర్త మాత్రమే. పరిశుద్ధాత్మ వెలుగు నడిపింపును కేవలము మనము అనుసరించే వారు మాత్రమే. అయితే వెలిగింపబడడమంటే దైవావేశితము పొందడమని కాదు. "ప్రభువు ఇలా చెప్పుతున్నాడు" అని చెప్పడానికి అసలు గ్రంధకర్త ఉద్దేశానికి మనలను మనము అప్పచెప్పుకోవాలి. ప్రాముఖ్యంగా మొత్తము రచన యొక్క సహజ ఉద్దేశానికి సంబంధించి దరఖాస్తు ఉండాలి. ప్రత్యేక సాహిత్య భాగాలు మరియు పేరాగ్రాఫ్ స్థాయిలు, ఆలోచనల యొక్క ఉత్పత్తి.

మన దైనందిక వ్యవహారములు మన బైబిలు వ్యాఖ్యానము కాకూడదు, బైబిలునే మాట్లాడనివ్వాలి. ఇలా చేయాలంటే మనము అంశము యొక్క సూత్రాల వైపునకు లాగబడాలి. అంశము సిద్ధాంతాన్ని బలపరిచినప్పుడే దీనికి విలువ. దురదృష్టవశాత్తు చాలాసార్లు మన సిద్దంతాలు కేవలం "మన" సిద్దాంతాలే - పాఠ్యము యొక్క సిద్దంతాలు కావడము లేదు.

బైబిలుని అన్వయించు కొనేటప్పుడు గుర్తించుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే (ప్రవచనాలలో తప్ప) ఒక ప్రత్యేక బైబిలు వాచనానికి ఒకే ఒక భావమే అర్థవంతమైనది. అసలు గ్రంథకర్త తన రోజులలో ఏ విపత్తు అవసరాన్ని ఉద్దేశించి వ్రాసాడో ఆదే భావమై ఉండాలి. ఈ ఒక్క భావము నుండే అవసరమైన అనేక అర్థాలు ఉత్పతి అవుతాయి. అన్వయించుకొనే వారి అవసరాలను ఆధారం చేసికొని అర్థాలు ఉన్నా అవి అసలు గ్రంథకర్త అర్థానికి సంబంధించి ఉండాలి.

### V. ఆత్మ వైపుగా వ్యాఖ్యానము

ఇప్పటివరకు నేను వాఖ్యనము మరియు అన్వర్తింపులలో చేరిక ఉండే తర్కము మరియు పాఠ్య అనుసరణలను గురించి తర్కించాను. ఇప్పుడు ఆత్మ వైపుగా ఉన్న వ్యాఖ్యానమును గురించి క్లుప్తంగా వివరిస్తాను.

1. ఆత్మ సహాయము కొరకు ప్రార్ధించండి (1 కొరింథి. 1:26-2:16).
2. వ్యక్తిగత క్షమాపణ మరియు తెలిసి మరింత ఆశ కలగాలని ప్రార్ధించండి (చూ. కీర్త. 19:7-14; 42:1; 119:1 సగము).చేసిన పాపముల పరిహారము కొరకు ప్రార్ధించండి (చూ. 1 యోహాను 1:9)
3. దేవుని గురించి తెలిసుకోవడానికి మరింత ఎక్కువ ఆసక్తి కొరకు ప్రార్ధించండి (చూ. కీర్త. 19:7-14; 42:1సగం; 119:1 సగం).
4. వెంటనే మీ సొంత జీవితానికి ఏ నూతన దృక్పధాన్నైనా అన్వయింపజేసికోండి .
5. వినయముగా ఉండి నేర్చుకోవాలనే తపన కలిగి ఉండండి.

తర్క విధానాన్ని మరియు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు విధానాన్ని రెంటిని సమతూల్యము చేయడము చాల కష్టం. ఈ రెంటిని సమతౌల్యము చేయడానికి క్రింద ఇవ్వబడిన ఉదాహరణలు నాకు సహాయపడ్డాయి:

1. James W. Sire, Scripture Twisting (జేమ్స్ డబ్ల్యు. సైర్, *స్క్రిప్చర్ ట్విస్టింగ్*), పేజీలు.17-18 నుంచి:

   "దేవుని ప్రజల మనసులకు వెలిగింపు వస్తుంది – కేవలము ఒక ఆత్మ కార్యమే కాదు. బైబిలుపరమైన క్రైస్తవ్యములో గురు తరగతులు ఉండవు, వెలిగించము గాని ఉండదు, సరియైన వ్యాఖ్యానము తీసికొని వచ్చే ప్రజలు ఉండరు. కాబట్టి ఎవరికైనా పరిశుద్ధాత్మ వ్యాఖ్యానము చేయుటకు ప్రత్యేక జ్ఞానం, తెలివి, ఆత్మ నడిపింపు కలిగి ఉంటే వారు దానిని ఒక హోదాగా ఎంచకూడదు. ప్రత్యేక సామర్థ్యాలు ఉన్నా, వ్యాఖ్యానించడానికి బైబిలే అధికారి. దాని ద్వారానే ఒకరు నేర్చుకోవాలి, తీర్మానించాలి ప్రతిపాదించాలి. సంగ్రహించి చెప్పాలంటే బైబిలంతటి మీద నాకు కలిగిన ఊహ ఏమిటంటే ఇది మానవ జాతికి దేవుడు బయలు

పరచిన సత్యము. అది మాట్లాడే విషయాలకు అదే చివరి అధికారి. ఇదేమి అర్ధము కాని ఒక అద్భుతము కాదు. ప్రతి సంస్కృతి లోని సామాన్య మానవునికి చాలినంతగా అర్ధమవుతుంది."

2. Kierkegaard, found in Bernard Ramm, Protestant Biblical Interpretation (బెర్నార్డ్ రామ్ లో కనుగొన్న కిర్కేగార్డ్, *ప్రొటెస్టంట్ బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్*) పే. 75:
కిర్కేగార్డ్ ప్రకారం నిజంగా బైబిలు చదవాలంటే అందులోని వ్యాకరణము, చరిత్ర అర్ధం చేసికోవడం చాలా అవసరము. "బైబిలును ఒక దేవుని పలుకులా చదవాలంటే తన హృదయంలో, తన నోటితో, తన బొటని వేలిపైన లేచి – ఆతృతతో, దేవునితో మాట్లాడుతూ చదవాలి. బైబిలును ఆలోచన లేకుండా లేక నిర్లక్ష్యంగా లేక ఒక పాఠ్య పుస్తకంలాగా, లేక ఒక ఆచారముగా చదివితే దేవుని వాక్యాని చదివినట్లు కాదు. ఒకడు దీనిని ప్రేమ లేఖ చదివినట్లు చదివితే దేవుని వాక్యాన్ని చదివినట్లు."

3. H. H. Rowley in The Relevance of the Bible (హెచ్. హెచ్. రోలె *ది రెలెవెన్సె ఆఫ్ ది బైబిల్*) పే. 19 లో చెప్పినట్లు:
"కేవలం జ్ఞానంతో బైబిలుని అర్ధం చేసికొన్నంత మాత్రాన అందులోని సంపదనంతా పొందినట్లు కాదు. అవి ఉపయోగపడవని కాదు గాని పూర్తి అర్ధానికి అవి మాత్రమే సరిపోవు. ఆ ఆత్మ సంబంధ అవగాహనకు మేధస్సుకు మించిన మరికొంత ఏదో అవసరమై ఉంది. ఆత్మ విషయాలను గ్రహించడానికి ఆత్మే అవసరమై ఉంది. బైబిలు విద్యార్ధులు ఆత్మ విషయాలను అంగీకరించే ప్రవర్తన కలిగి ఉండాలి. అలాగే దేవుని తెలుసుకొనే ఆతృత కలిగి వాళ్ళను వారు దేవునికి అప్ప చెప్పుకోవాలి. శాస్త్రీయమైన నేర్పుకు మించి. గ్రంధాలన్నిటిలోని అత్యున్నత సంపదను స్వాధీనపరచుకోవాలి."

## VI. ఈ వ్యాఖ్యానము యొక్క పద్ధతి

*అధ్యయన వ్యాఖ్యాన శిక్షకుడు* ఈ క్రింది పద్ధతుల ద్వారా మీ వ్యాఖ్యాన విధానాలకు సహాయ పడుటకు వీలైన విధంగా రూపొందించ బడినది:

1. ప్రతి పుస్తకానికి ముందు పరిచయ పలుకులు క్లుప్తంగా ఇవ్వబడ్డాయి. "చదివే ప్రక్రియ #3" చదివిన తరువాత ఈ సమాచారాన్ని పరిశీలించండి.
2. ప్రతి అధ్యాయ ప్రారంభంలో సందర్భ ప్రవీణతలు ఇవ్వబడ్డాయి. విద్యా విభాగాలు ఎలా నిర్మించబడ్డాయో చూడడానికి ఇవి మీకు సహాయం చేస్తాయి.
3. ప్రతి అధ్యాయం లేక విద్యా విభాగాల ప్రారంభంలో పెద్ద పేరాగ్రాఫ్ విభజనలు మరియు అనేక అధునిక తర్జుమాల నుండి వాటి వివరణ ఇవ్వబడింది:
    a. ది యునైటెడ్ బైబిలు సొసైటీ గ్రీక్ టెక్స్ట్, సవరించిన నాల్గవ ముద్రణ (UBS[4])
    b. ది న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలు, 1995 అధునిక (NASB)
    c. ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (NKJV)
    d. ది న్యూ రివైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ (NRSV)
    e. టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (TEV)
    f. ది జెరూసలెం బైబిలు (JB)

పేరాగ్రాఫ్ విభజనలు దైవవేశంతో జరిగినవి కావు. అవి సందర్భాన్ని బట్టి నిర్ధారించబడినవి. విభిన్న తర్జుమా సిద్ధాంతాల నుండి అనేక అధునిక తర్జుమాలను పోల్చి, అసలు గ్రంథకర్త ఉద్దేశాన్ని విశ్లేషించగలిగాము. ఒకొక్క పేరాగ్రాఫ్ ఒకొక్క పెద్ద సత్యాన్ని కలిగి ఉంది. దీనిని "విషయ వాక్యము" లేక "మూల వాక్యము యొక్క కేంద్రము" అని పిలుస్తారు. ఈ సమాలోచనే సరైన చారిత్రాత్మక, వ్యాకరణ వ్యాఖ్యానానికి కీలకము. ఎవరైన వ్యాఖ్యానించినా, బోధించినా, ఉపన్యసించినా ఒక పేరాగ్రాఫ్ కంటే తక్కువ చేయకూడదు! ఇంకా గుర్తించుకోవలసిన

విషయం ఏమిటంటే ఒక పేరాగ్రాఫ్, దాని చుట్టూ ఉన్న పేరాగ్రాఫ్ లతో సంబధం కలిగి ఉంటుంది. అందుకనే మొత్తం పుస్తకం లోని పేరాగ్రాఫ్ స్థాయి రూపురేఖలు చాల

ముఖ్యము. దైవావేశుడైన అసలు గ్రంథకర్త అంశము యొక్క న్యాయ పరంపరము ఏమైతే ఉందో దానిని మనం అనుసరించ వలసి ఉంది.

4. బాబ్ యొక్క వ్యాఖ్యాన నోట్స్ వాక్యము వెంబడి వాక్యాన్ని అనుసరిస్తాయి. ఇవి అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశాలను అనుసరించుటకు మనలను బలవంతం చేస్తాయి. అనేక విషయాల నుండి సమాచారాన్ని ఈ నోట్స్ అందిస్తాయి:
    a. సాహిత్య విషయాలు
    b. చారిత్రాత్మక, సాంస్కృతిక దృక్పధాలు
    c. వ్యాకరణ సమాచారము
    d. పదముల ధ్యానము
    e. సంభందించిన సమాంతర వాక్యాలు
5. కొన్ని ముఖ్య వ్యాఖ్యాన సందర్భాలలో, అనేక ఆధునిక తర్జుమాల ద్వారా న్యూ అమెరికన్ స్టాండర్డ్ వెర్షన్ (ఆధునిక1995) ముద్రణ ఇవ్వబడినది:
    a. The New King James Version (NKJV) (ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (NKJV), ఇవి “టెక్సుస్ రేసెప్తుస్” చేతివ్రాత విషయాలను అనుసరించింది.
    b. The New Revised Standard Version (NRSV) (ది న్యూ రివైస్డ్స్టాండర్డ్ వెర్షన్ (ఎన్ ఆర్ఎస్ వి), ఇది నేషనల్ కౌన్సిల్ అఫ్ చర్చెస్ వారి రేవైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ నుంచి వాక్యానికి వాక్యం పునర్విమర్శ
    c. The Today's English Version (TEV) (ది టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (TEV), ఇది అమెరికన్ బైబిలు సొసైటి నుంచి క్రియాశీలక సరియైన తర్జుమ.
    d. The Jerusalem Bible (JB) (ది జెరూసలెం బైబిలు (జె బి), ఇది ఫ్రెంచ్ కాతోలిక్ డైనమిక్ సరియైన తర్జుమా ను ఆధారము చేసికొన్న ఇంగ్లీష్ తర్జుమా.
6. ఎవరైతే గ్రీకు భాషను చదవలేరో, ఇంగ్లీష్ తర్జుమాలను పోల్చుకోవడం వలన సమస్యలను గుర్తించడానికి ఇది సహాయ పడుతుంది.
    a. చేతివ్రాతల తేడాలు
    b. పదాల అర్ధాలకు ప్రత్యామ్నాయాలు
    c. మరియు కట్టడాలు మరియు వ్యాకరణ సమస్యలు
    d. సంధిగ్ధమైన విషయాలు ఈ సమస్యలను ఇంగ్లీష్ తర్జుమాలు పరిష్కరించ నప్పటికీ, అవి మరింత లోతుగా చదవడానికి ఉంచబడ్డాయి.
    e. ప్రతి అధ్యాయ ముగింపులో చర్చించడానికి తగిన ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి ఆ యా అధ్యాయాలలో ఉన్న విషయాల ముఖ్య వ్యాఖ్యానాన్ని ఎదుర్కొనడానికి ఇవ్వబడ్డాయి.

**Copyright © 2014 Bible Lessons International**

# కాపరిత్వపు లేఖల పరిచయము

## 1 తిమోతి, తీతుకు 2 మరియు  తిమోతి

### ప్రారంభ నివేదిక

A. 1 తిమోతి, 2 తిమోతి మరియు తీతుకులోని భౌగోళ స్థానాలు, అపోస్తలుల కార్యములు మరియు పౌలు రచనలలోని కాల నిర్ణయములకు సరితూగవు.

   a. ఎఫేసీ పర్యటన  (చూ. 1 తిమోతి 1:3)
   b. త్రోయ పర్యటన  (చూ. 2 తిమోతి 4:13)
   c. మిలేతు పర్యటన (చూ. 2 తిమోతి 4:20)
   d. క్రేతుకు పరిచర్య (చూ. తీతుకు 1:5)
   e. స్పెయిన్కు పరిచర్య (క్రీ.శ. 95లో రోమీయుడైన క్లెమెంత్ నుండి మరియు క్రీ.శ. 180-200లో మురాటోరియన్ ప్రామాణిక సూత్ర పరిచయం)

అందువలన, పౌలు చెరసాల నుండి విడువబడి (60ల ప్రారంభము మొదలుకొని నడిమి వరకు ఏదైతే సుమారుగా క్రీ.శ. 95లో వ్రాయబడి I క్లెమెంత్ 5లో లిఖించబడినదో) మరియు నాల్గవ మిషనరీ యాత్రను సాగించి, తదుపరి క్రీ.శ. 68(నీరో ఆత్మహత్య)కు ముందుగా తిరిగి చెరసాలలో వేయబడి మరియు చంపబడెనని నా అభిప్రాయము.

B. ఈ లేఖల యొక్క ఉద్దేశం సాధారణంగా పరిపాలన (సంఘు నిర్మాణము)గా భావింపబడుతుంది. ఏది ఏమైనప్పటికీ, ఎఫేసులో(1 తిమోతి) మరియు క్రేతు ద్వీపములో (తీతుకు) గృహ సంఘాలలోని తప్పుడు బోధనలే ఈ లేఖలకు కారణమని *న్యూ ఇంటర్నేషనల్ బిబ్లికల్ కామెంటరీ* (*New International Biblical Commentary*), వాల్యూం 13లో, 1 మరియు 2 తిమోతి మరియు తీతుకు మీద, గోర్డోన్ ఫీ నాకు నమ్మకం కల్గిస్తున్నారు.

C. కొన్ని విధాలుగా కాపరిత్వ లేఖలు, ఎస్సీనీయుల *మాన్యువల్ ఆఫ్ డిసిప్లీన్* (*Manual of Discipline*) మాదిరిగానే పరిపాలనా నమూనాను ఏర్పాటు చేస్తాయి. ఈ మార్గదర్శకాలు అపోస్తలత్వ బోధనలు మరియు రూపం నుండి ప్రారంభ మరియు విస్తృతమైన విచలనం వెలుగులో మరింత అవసరం.

D. కాపరిత్వ లేఖలు మరియు లూకా మరియు అపోస్తలుల కార్యములలోని లూకా యొక్క పదజాలం మధ్య సారూప్యత, పౌలు అతనిని లేఖకుడిగా ఉపయోగించుట వలన అయిఉండవచ్చు (చూ. C. F. C. మౌలే, ద *ప్రాబ్లం ఆఫ్ ద పాస్టోరల్ ఎపిస్టల్స్: ఎ రిఅప్రైజల్* (*The Problem of the Pastoral Epistles: A Reappraisal*)). S. G. విల్సన్ కూడా *లూక్ అండ్ ద పాస్టోరల్ ఎపిస్టల్స్* (*Luke and the Pastoral Epistles*) లో ఈ మూడు పుస్తకములు రోమును దాటి సువార్త కదలికను వివరించే మూడవ సంపుటాన్ని వ్రాయడానికి లూకా చేసిన ప్రయత్నం కావచ్చు అని నొక్కి చెప్పాడు.

E. ఈ మూడు పుస్తకములు ఎందుకు కలిసిఉన్నాయి? వారు ప్రత్యేక సమయాలు/ప్రదేశాలు/సమస్యలతో వ్యవహరించే అవకాశం ఉందా? 1 తిమోతి మరియు తీతుకు మాత్రమే సంఘు నిర్మాణమునకు సంబంధం కల్గి ఉన్నవి. ఇది నిజంగా

(1) వాటి పదజాలం; (2) తప్పుడు బోధకులు ఈ పుస్తకములను ఏకీకృతం చేయడానికి ప్రయత్నించడం; మరియు (3) అవి వాస్తవంగా అపోస్తులుల కార్యములలోని కాలక్రమమునకు సులభంగా సరిపోవు (కలిపి తీసుకుంటే).

## రచయిత

A. ఈ లేఖలు అపోస్తులుడైన పౌలు నుండి తన అపోస్తలత్వ ప్రతినిధులైన తిమోతి మరియు తీతులకు వచ్చినవని (1 తిమోతి 1:1, 2 తిమోతి 1:1 మరియు తీతుకు 1:1) స్వయముగా పేర్కొనబడినవి.

B. ఈ కాపరిత్వ పత్రికల యొక్క గ్రంధకర్త సమస్య 19 మరియు 20 శతాబ్దాలలోచర్చించడం ప్రారంభమైనది. పౌలు యొక్క గ్రంధకర్తృత్వాన్ని తిరస్కరించడం సాధారనముగా ఆధారపడి ఉంటుంది.

1. అభివృద్ధి చెందిన సంఘ నిర్వహణకు (నాయకులకు అర్హతలు)
2. అభివృద్ధి చెందిన జ్ఞానవాదం (రెండవ శతాబ్ధంలో దస్తావేజు చేయబడింది)
3. అభివృద్ధి చెందిన వేదాంతశాస్త్రం (విశ్వాస ప్రమాణాలు)
4. పదజాలం మరియు శైలి యొక్క వైవిధ్యం (మూడవ వంతు పదాలు పౌలు యొక్క ఇతర రచనలలో ఉపయోగించబడవు)

C. ఈ భిన్నత్వాలను వివరించవచ్చు

1. ఇవి పౌలు చివరి రచనలు, బహుశా లూకాను లేఖకుడిగా ఉపయోగించియుండవచ్చు
2. పదజాలం మరియు శైలి అయ సందర్భములపై ఆధారపడి ఉండియుండవచ్చు
3. జ్ఞానపరమైన ఆలోచనలు మొదటి శతాబ్దపు యూదుల ఆలోచన (చూ. మృత సముద్ర తాళ పత్రాలు)
4. పౌలు తెలివైన వేదాంతవేత్త మరియు పెద్ద పదజాలంతో వ్రాసే సృజనాత్మక రచయిత

D. చారిత్రక పూర్వదర్శనంపై అవగాహన అంతకంతకు పెరుగుతోంది

1. వృత్తిపరమైన క్రైస్తవ లేఖరిని పౌలు ఉపయోగించడం (ఈ సందర్భంలో, బహుశా లూకా)
2. పౌలు తన సహచర రచయితలను వాడుకొనియుండవచ్చు (అనగా, తన సేవ బృంద సభ్యులు, చూ. 2 తిమోతి 4:11)
3. ప్రార్థనా క్రమమ లేదా కీర్తన వాక్యములను పౌలు ఉపయోగించుట (ఒక మంచి సారాంశం, *డిక్షనరీ ఆఫ్ పాల్ అండ్ హిస్ లెటర్స్* (*Dictionary of Paul and His Letters*)లో కనుగొనగలము, హౌథ్రోన్ మరియు మార్టిన్ సంపాదకీయం, IVP చే ప్రచురించబడింది, పేజి 664).

కాపరి పత్రికలు యొక్క కొన్ని భాగాలు ఇతర వనరుల నుండి పేర్కొనబడిన వ్యాక్యాలు అని *హాపాక్స్ లెగోమెనా* (*hapax legomena*) లోని సూచనలు చెప్పుతాయి (నూతన నిబంధనలో ఒక సారి మాత్రమే ఉపయోగించిన పదాలు), పౌలువి కానీ జాతీయములు మరియు ప్రత్యేకమైన పౌలు పదాల యొక్క వాడుక వివరించడానికి సహాయపడతాయి.

a. కీర్తులు (చూ. 1 తిమోతి 1:17; 6:15-17)
b. దుర్గుణాల జాబితా (చూ. 1 తిమోతి 1:9-10)

c. భార్యలకు తగిన ప్రవర్తన (చూ. 1 తిమోతి 2:9-3:1 ఎ)

d. కాపరులకు అర్హతలు (చూ. 1 తిమోతి 3:1 బి-13)

e. కీర్తనల ద్వారా ఒప్పుకోలు (చూ. 1 తిమోతి 2:5-6; 3:16; 2 తిమోతి 1:9-10; తీతుకు 3:3-7)

f. కీర్తనలు (చూ. 1 తిమోతి 6:11-12, 15-16; 2 తిమోతి 2:11-13; తీతుకు 2:11-14)

g. పాత నిబంధన మిద్రాష్ (చూ. 1 తిమోతి 1:9-10; 2:9 - 3:1ఎ; 5:17-18; 2 తిమోతి 2:19-21; తీతుకు 3:3-7)

h. సూత్రం

(1) "వాక్యము నమ్మకమైనది" (చూ. 1 తిమోతి 1:15; 2:9 - 3:1ఎ; 2 తిమోతి 2:11-13; తీతుకు 3:3-8)

(2) "ఇది అది తెలుసుకోవడం" (చూ. 1 తిమోతి 1:9-10; 2 తిమోతి 3:1-5)

(3) "ఈ విషయాలు" (చూ. 1 తిమోతి 4:6, 11; 2 తిమోతి 2:14; తీతుకు 1:15-16; 2:1)

i. గ్రీకు కవి నుండి పేర్కొనబడిన వ్యాక్య (చూ. తీతుకు 1:12 [ఎపిమెనిడెస్ మరియు/లేదా యూరిపిడెస్])

E. ఆశ్చర్యకరముగా రెండవ శతాబ్దం "పౌలు సానుభూతి పరులు" ఇటువంటి విషయాలను కొంతమంది ప్రజల పేర్లతో (అనగా, హుమెనైయును, 1 తిమోతి 1:20; 2 తిమోతి 2:17; అలెక్సంద్రు, 1 తిమోతి 1:20; జేనాను, తీతుకు 3:13) మరియు సంఘటనలు (మిలేతు వద్ద త్రోఫిము అనారోగ్యం, 2 తిమోతి 4:20; లేదా వితంతువు పాత్ర, 1 తిమోతి 5:9) పౌలు రచనలలో మరెక్కడా కూడా ప్రస్తావించబడలేదు. ఈ విషయాలు నకిలీ రచనల ఊహలతో సరిపోవు.

నూతన నిబంధన పత్రికలకు సంబంధించిన మారుపేరులపై మంచి వ్యాసం కోసం, కార్సన్, మూ మరియు మోరిస్ రచించిన *యాన్ ఇంట్రడక్షన్ టు ద న్యూ టెస్టమెంట్* (*An Introduction to the New Testament*) పేజీలు 367-371 చూడండి.

## తేది

A. ఒక వేళా పౌలు చెరసాల నుండి విడుదలయ్యాడనేది నిజమైతే (అపోస్తులుల కార్యములు ముగిసిన తరువాత, బహుశా క్రీ.శ. 59-61), అప్పుడు అతని చెరసాల-అనంతర కార్యకలాపాల యొక్క ప్రారంభ సంప్రదాయం ఏదైనా ఉందా (అంటే స్పెయిన్‌లో బోధించడం, చూ. రోమా 15:24,28)?

1. కాపరి పత్రికలు (చూ. 2 తిమోతి 4:10)
2. I క్లెమెంత్ 5
    a. పౌలు తూర్పు మరియు పడమరలలో బోధించాడు (అనగా, స్పెయిన్)
    b. పౌలు "నాయకుల" క్రింద చంపబడ్డాడు (అనగా, నీరో పాలన యొక్క చివరి సంవత్సరంలో పనిచేసిన టిగెల్లినస్ మరియు సాబినస్, క్రీ.శ. 68)
3. మురాటోరియన్ ఫ్రాగ్మెంట్ పరిచయం (సుమారుగా క్రీ.శ. 180-200లో రోమా నుండి క్యానానికల్ పుస్తకాల జాబితా)
4. యూసేబియస్ *హిస్టోరికల్ ఎక్లీసియాస్టికల్ హిస్టరీ* (*Historical Ecclesiastical History*)2:22:1-8, పౌలు రోమా చెరసాల శిక్ష నుండి విడుదలయ్యాడని పేర్కొంది.

B. 1 తిమోతి మరియు తీతుకు పౌలును తిరిగి ఖైదు చేయడానికి ముందు కలిపి వ్రాసినట్లు తెలుస్తోంది. 2 తిమోతి పౌలు చివరి రచన మరియు చెరసాలలో ఉన్నప్పుడు వీడ్కోలుగా వ్రాసినది.

C. ఎఫ్. ఎఫ్. బ్రూస్ మరియు ముర్రీ హారిస్ల యొక్క విషయాల్లోని చిన్న అనుసరణలతో అనుసరించి ఊహతో కూడిన పౌలు రచనల యొక్క కాలక్రమం.

| పుస్తకము | తేది | వ్రాయబడిన స్థలం | అపో.కా.లకు సంబంధం |
|---|---|---|---|
| 1. గలతీయులకు | 48 | సిరియా అంతియోకయ | అపోస్తలుల కార్యములు 14:28; 15:2 |
| 2. థెస్సలోనీకయులకు | 50 | కొరింథీ | అపోస్తలులకార్యములు 18:5 |
| 3. థెస్సలోనీకయులకు | 50 | కొరింథీ | |
| 4. 1 కొరింథీయులకు | 55 | ఎఫెసీ | అపోస్తలులకార్యములు 19:20 |
| 5. 2 కొరింథీయులకు | 56 | మాసిదోనియా | అపోస్తలులకార్యములు 20:2 |
| 6. రోమీయులకు | 57 | కొరింథీ | అపోస్తలులకార్యములు 20:3 |
| 7-10. చెర పత్రికలు | | | |
| కొలస్సీయులకు | 60ల ప్రారంభంలో | రోమ్ | |
| ఎఫెసీయులకు | 60ల ప్రారంభంలో | రోమ్ | |
| ఫిలేమోను | 60ల ప్రారంభంలో | రోమ్ | |
| ఫిలిప్పీయులకు | 62-63 చివరలో | రోమ్ | అపోస్తలులకార్యములు 28:30-31 |
| 11-13. నాల్గవ మిషనరీ యాత్ర | | | |
| 1 తిమోతి | 63 (లేదా తరువాత | మాసిదోనియా | |
| తీతుకు | 63 కానీ ముందు | ఎఫెసీ? | |
| 2 తిమోతి | క్రీ. శ. 64-68) | రోమ్ | |

## గ్రహీతలు

A. కాపరి పత్రికలు అనే పేరు డి. ఎన్. బెర్డోట్ యొక్క క్రీ.శ. 1703 కాలమునకు చెందిన వ్యాఖ్యానం నుండి వచ్చింది. ఇది వాటి యొక్క ప్రత్యేక పాత్ర మరియు విషయమును గురించి మాట్లాడుతుంది. అయితే తిమోతి మరియ తీతు కాపరులు కారు, అపోస్తలత్వ ప్రతినిధులు.

B. ఈ లేఖలు సంఘలకు వ్రాయబడ్డాయి, కాని పౌలు సహపనివరైన తిమోతి మరియు తీతుకు చెందిన సాహిత్య రూపంలో లేఖలు రాశారు. పౌలు తన నాయకత్వ బృందాన్ని ఉద్దేశిస్తునే, సంఘ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించాడు. పౌలు యొక్క విస్తృత పాఠకుల గూర్చి సూచనలు
   1. అతని అపొస్తలత్వమును ప్రస్తావిస్తు అధికారిక పరిచయాలు
   2. మూడు పత్రికల చివరి ముగింపులో బహువచనముతో కూడిన "మీరు"
   3. పౌలు తన పిలుపును సమర్థించుట (చూ. 1 తిమోతి 2:7)
   4. పౌలు తిమోతికి వ్రాస్తున్నప్పుడు తిమోతికి పౌలుతో ఉన్నప్పటినుండి అప్పటికే తెలిసివున్న విషయాల గురించి వ్రాయటం (చూ. 1 తిమోతి 3:15)

## సందర్భం/ఉద్దేశము

A. ఉద్భవిస్తున్న మత విరోధమైన సిద్ధాంతములను ఎదుర్కోవడమే ప్రధాన ఉద్దేశ్యం (చూ. 1 తిమోతి 1:3-7). నిర్దిష్ట మత విరోధమైన సిద్ధాంతములు యూదు మరియు జ్ఞానవాదం ధోరణుల కలయిక కావచ్చు (ఎఫెసీయులు మరియు కొలొస్సీయుల తప్పుడు బోధకులు మాదిరిగానే). బహుశా రెండు విభిన్న సమూహాలు ఉండి ఉండవచ్చును.

B. పాత నిబంధన విశ్వాసుల సమాజము యొక్క నిర్వహణ కొరకు నిర్దిష్ట మార్గదర్శకాలను ఇస్తుంది. క్రొత్త నిబంధన సంఘము యొక్క నిర్వహణ లేదా రాజకీయాలకు సంబంధించిన నిర్దిష్ట సూచనలను ఏమి కలిగియుండ లేదు. కాపరి పత్రికలు (1 తిమోతి, 2 తిమోతి, మరియు తీతుకు) నూతన నిబంధన యొక్క మార్గదర్శకాలు వలే దగ్గరగా ఉన్నాయి.

C. 1 తిమోతి ఎందుకు వ్రాయబడింది అనగా
   1. తిమోతిని ఎఫెసిలో ఉండాలని కోరడం కోసము (చూ. 1 తిమోతి 1:3)
   2. అబద్ధ బోధకులతో వ్యవహరించడం కోసము (చూ. 1 తిమోతి 1:19-20; 4:1-5; 6:4-5, 20-21)
   3. నాయకత్వాన్ని నిర్వహించడానికి సహాయం అందించునట్లు (చూ. 1 తిమోతి 3)

D. తీతుకు క్రేతులో ఇదే విధమైన మత విరోధమైన సిద్ధాంతములతో వ్యవహరించడం మరియు సంఘ నిర్వహణ గుర్చిన నియామకాన్ని కలిగి ఉన్నాడు (చూ. తీతుకు 1:5).

E. 2 తిమోతి పౌలు చెరలో ఉండుట మరియు అతని విడుదలకు గుర్చిన ఆశతో ఉండును (చూ. 2 తిమోతి 4:6-8, 16-18).

F. ఈ పత్రికల ద్వారా గట్టిగా ప్రతిధ్వనించే “బలమైన బోధన” (అనగా సరైన సిద్ధాంతం) యొక్క బలమైన భావము ఉన్నది (చూ. 1 తిమోతి 1:10; 4:6; 6 3; 2 తిమోతి 1:13; 4:3; తీతుకు 1:9; 2:1) లేదా “బలమైన విశ్వాసం” (చూ. తీతుకు 1:13; 2:2). దేవుడు ఈ “బలమైన బోధన”ను పౌలునకు అప్పగించెను (చూ. 1 తిమోతి 1:11); పౌలు దానిని తిమోతికి అప్పగించెను (చూ. 1 తిమోతి 6:20), తిమోతి దానిని మరికొంత నమ్మకమైన మనుష్యులకు అప్పగించాలి (చూ. 2 తిమోతి 2:2).

## అబద్ధ బోధకులు

A. మన యొద్ద సరైన మొదటి శతాబ్దపు సమాచారం లేకపోవడం వల్ల అబద్ధ బోధకులు గురించి చర్చించడం కష్టం. ఈ అబద్ధ బోధకులు గూర్చి ప్రత్యక్షంగా తెలిసిన వారికి పౌలు వ్రాస్తున్నాడు. అందువల్ల, అతను వారి వేదాంతశాస్త్రం గురించి పూర్తిగా చర్చించడు, కాని సాధారణంగా నేరుగా వారి జీవనశైలిని మరియు ఉద్దేశాలను ఖండిస్తాడు (యూదా వలె).

B. ప్రధాన వ్యాఖ్యాన పరమైన సమస్య ఏమనగా వారు దేనికి సంబంధించినది వారు అనేదే

1. యూదు
2. గ్రీకు
3. రెండింటి కలయిక

అబద్ధ బోధకులు యూదు మరియు జ్ఞానవాద అంశాముల మిశ్రమముగా అనిపిస్తారు. కానీ పూర్తిగా భిన్నమైన ఈ మత ఉద్యమాలు ఎలా ఏకమైయయి?

a. యూదా మతము ఎల్లప్పుడూ కొన్ని ద్వంద్వ అంశాలను కలిగి ఉంటుంది (చూ. మృత సముద్ర తాళపత్రాలు)
b. సమీప తూర్పులోని తాత్విక/వేదాంత సాధారణ ఇతివృత్తాలను రెండవ శతాబ్దం యొక్క జ్ఞానవాదం అభివృద్ధి చేసింది
c. ఆధునిక స్కాలర్‌షిప్ గతములో ఊహించిన దాని కంటే చెదిరిపోయిన యూద సమజము (డయాస్పోరా) చాలా పరిశీలనాత్మకమైనది
d. మొదటి శతాబ్దం యూదు-జ్ఞానవాదం మత విరోధమైన సిద్ధాంతములను కలిగియుండుటను కొలొస్సయుల పుస్తకంలో ముందుచూపుగా ఉన్నది

C. అబద్ధ బోధకుల యొక్క కొన్ని అంశాలు

1. యూదు అంశాలు
   a. అబద్ధ బోధకుల
      (1) ధర్మశాస్త్ర బోధకులు (చూ. 1 తిమోతి 1:7)
      (2) సున్నతి కోరే వర్గము (చూ. తీతుకు 1:10)
   b. అబద్ధ బోధకులు యూదు మతములోని అవాస్తవములను గురించి హెచ్చరించారు (చూ. 1 తిమోతి 3:9; తీతుకు 1:14)
   c. ఆహార నియమాలకు సంబంధించి అబద్ధ బోధకులు చింత కలిగియున్నారు (చూ. 1 తిమోతి 4:1-5)

d. వంశపారంపర్యానికి సంబంధించి అబద్ధ బోధకులు చింత కలిగియున్నారు (చూ. 1 తిమోతి 1:4; 4:7; 2 తిమోతి 4:4; తీతుకు 1:14-15; 3:9)

2. జ్ఞానవాద అంశాలు (తీతుకు 1 వద్ద ప్రత్యేక అంశం చూడండి)
   a. సన్యాసం నిషేధించడం మరియు మినహాయింపు
      (1) వివాహాన్ని నిషేధించండి (చూ. 1 తిమోతి 2:15; 4:3)
      (2) కొన్ని ఆహారాలకు మినహాయింపు ఇవ్వండి (చూ. 1 తిమోతి 4:4)
   b. లైంగిక దోపిడీ (చూ. 1 తిమోతి 4:3; 2 తిమోతి 3:6-7; తీతుకు 1:11,15)
   c. జ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వడం (చూ. 1 తిమోతి 4:1-3; 6:20)

## దైవాంశమని సమ్మతి పొందుట

A. పౌలు యొక్క పత్రికలు "అపొస్తలుడు" అని పిలిచే ఒక సంపుటిగా సేకరించి, అన్ని సంఘములలో వాటిని ప్రాచుర్యం చేశారు. 1 మరియు 2 తిమోతి మరియు తీతుకు (2 థెస్సలొనీకయులు మరియు ఫిలేమోను కూడా లేని) పౌలు పత్రికలు యొక్క ఏకైక గ్రీకు తాళపాత్రము 200ల కాలము నుండి వచ్చినది, పాపిరస్ తాళపాత్రము, దీనిని $P^{46}$ (చెస్టర్ బీటీ పాపిరి నుండి) అని పిలుస్తారు. ఈ తాళపాత్రము అనేక ముగింపు పాపిరస్ పేజీలను కలిగి లేనందున ఇది కూడా ఈ ప్రతిపాదనను ఊహించి చెప్పావచ్చు. అన్ని ఇతర గ్రీకు లిఖిత ప్రతులు "కాపరి పత్రికలుగా" పిలువబడే వాటిని కలిగియున్నాయి.

B. కాపరి పత్రికలుగా ఉటంకిస్తూ, సూచించే లేదా ప్రస్తావించే పురాతన మూలాలు

1. ఆది సంఘ నాయకులు
   a. సూడో-బర్నబాస్ (క్రీ.శ. 70-130) 2 తిమోతి మరియు తీతుకును ఉటంకించెను
   b. క్లెమెంట్ ఆఫ్ రోమ్ (క్రీ.శ. 95-97) 1 తిమోతి మరియు 2 తిమోతిలను సూచిస్తుంది మరియు తీతుకు 3:1 ను ఉటంకిస్తుంది
   c. పాలికార్ప్ (క్రీ.శ. 110-150) 1 తిమోతి, 2 తిమోతి మరియు తీతుకులను సూచిస్తుంది
   d. హెర్మాస్ (క్రీ.శ. 115-140) 1 తిమోతి మరియు 2 తిమోతిను పేర్కొనెను
   e. ఇరేనియస్ (క్రీ.శ. 130-202) 1 తిమోతి, 2 తిమోతి మరియు తీతుకు నుండి తరచుగా ఉటంకించెను
   f. డయోగ్నెటస్ (క్రీ.శ. 150) తీతుకు ఉటంకించెను
   g. టెర్టుల్లియన్ (క్రీ.శ. 150-220) 1 తిమోతి, 2 తిమోతి మరియు తీతుకును ఉటంకించెను
   h. ఆరిగెన్ (క్రీ.శ. 185-254) 1 తిమోతి, 2 తిమోతి మరియు తీతుకును ఉటంకించెను

2. కాపరి పత్రికలను కలిగి ఉన్న క్యానానికల్ పుస్తకాల జాబితా
   a. మురాటోరియన్ ఫ్రాగ్మెంట్ (రోమ్ నుండి క్రీ.శ. 200 గురించి)
   b. బరోకోసియో (క్రీ.శ. 206)
   c. అపోస్టోలిక్ జాబితా (క్రీ.శ. 300)
   d. చెల్టెన్హామ్ జాబితా (క్రీ.శ. 360)

e. అథనేసియస్ పత్రిక (క్రీ.శ. 367)

3. కాపరి పత్రికలను కలిగి ఉన్న ప్రారంభ వెర్షన్

a. పాత లాటిన్ (క్రీ.శ. 150-170)

b. పాత సిరియాక్ (క్రీ.శ. 200)

4. కాపరి పత్రికలు యొక్క ప్రేరేపిత స్థితిని ధృవీకరించిన ఆది సంఘ కౌన్సిల్స్

a. నైసియా (క్రీ.శ. 325-340)

b. హిప్పో క్రీ.శ. 393)

c. కార్తేజ్ (క్రీ.శ. 397 మరియు 419)

C. రోమన్ సామ్రాజ్యం యొక్క ప్రారంభ క్రైస్తవ సమాజాల మధ్య ఏకాభిప్రాయ ప్రక్రియ కానన్ను అభివృద్ధి చేసింది. ఈ ఏకాభిప్రాయం ఖచ్చితంగా అంతర్గత మరియు బాహ్య సామాజిక ఒత్తిళ్ల ద్వారా ప్రభావితమైంది. కానన్లో చేర్చడానికి ప్రాథమిక అవసరాలు ఉన్నట్లు అనిపిస్తుంది

1. అపోస్తలునికి సంబంధం

2. ఇతర అపోస్తలుల రచనలకు అనుగుణంగా ఉన్న సందేశం

3. ఈ రచనలను ఎదుర్కొన్న వారి జీవితాలు మారాయి

4. ఈ ప్రారంభ సంఘాలలో అంగీకరించబడిన రచనల జాబితాతో అమోదమును తెలిపిన వారి సంఖ్యా పెరుగుతుదల

D. ఈ విధముగా క్యనాన్ యొక్క అవసరం అభివృద్ధి చెందింది

1. ఆలస్యమైన రెండవ రాకడ

2. సంఘములు మరియు అపోస్తలుల మధ్య భౌగోళిక దూరం

3. అపోస్తలుల మరణం

4. ఆదిలో అబద్ధ బోధకుల పెరుగుదల

a. జుడాయిజం

b. గ్రీకు తత్వశాస్త్రం

c. యూదు మరియు జ్ఞానవాదముల అంశాల మిశ్రమం (కొలొస్సీయులు)

d. ఇతర గ్రీకో-రోమన్ రహస్య మతాలు (ఉదా. మిత్రా)

సువార్త వివిధ సంస్కృతులకు వ్యాప్తిచెందడంతో ఇది సంభవించింది.

E. దైవాంశమని సమ్మతి పొందే సమస్య చారిత్రాత్మకంగా రచయితత్వానికి సంబంధించినది. ఆది సంఘము కాపరి పత్రికలను పౌలు పత్రికలు వలెనే అంగీకరించింది. ఆత్మ యొక్క ప్రమేయం ఉన్నదాని, ఇది కేవలము పత్రికల రచనలో మాత్రమే కాదు గాని, వాటి సేకరణ మరియు సంరక్షణలో కూడా ఉన్నాదని నేను దైవాంశమని సమ్మతి పొందుట గురించి నా స్వంత ఊహల్లో భావిస్తున్నాను. పౌలు రచయితత్వము గుర్చిన ప్రశ్న (నేను ఊహిస్తుంన్నది) ప్రేరణ మరియు జాబితాలో చేర్చబడటాన్ని ప్రభావితం చేయదు.

## మొదటి పఠణ చక్రం I ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా పరిశుద్ధ గ్రంథమును అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంథమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అందువలన, బైబిల్ పుస్తకమును ఒక్కసారిగా చదవాలి. మొత్తం పుస్తకం యొక్క కేంద్ర నేపధ్యాన్ని మీ స్వంత మాటలలో పేర్కొనండి.

1. పుస్తకం యొక్క పూర్తి నేపధ్యం
2. సాహిత్య రకం (శైలి)

## రెండవ పఠణ చక్రం II ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా పరిశుద్ధ గ్రంథమును అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంథమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అందువలన, బైబిల్ పుస్తకమును ఒక్కసారిగా చదవాలి. ప్రధాన విషయాలను రూపుమాపండి మరియు ఒకే వాక్యంలో విషయాన్ని వ్యక్తపరచండి.

1. మొదటి సాహిత్య యూనిట్ యొక్క విషయం
2. రెండవ సాహిత్య యూనిట్ యొక్క విషయం
3. మూడవ సాహిత్య యూనిట్ యొక్క విషయం
4. నాల్గవ సాహిత్య యూనిట్ యొక్క విషయం
5. మొదలైనవి

# 1 తిమోతి 1

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు[1]

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| వందనం | శుభాకాంక్షలు | వందనం | పరిచయం | సంబోధన |
| 1:1-2 | 1:1 | 1:1 | 1:1 | 1:1-2 |
| | 1:2a | 1:2a | 1:2a | |
| | 1:2b | 1:2b | 1:2b | |
| తప్పుడు వేదాంతమునకు విరోధముగా హెచ్చరించుట | ఏయితర ఆత్మ రక్షణ లేదు | సత్యమును గూర్చిన ఆత్మ రక్షణ | తప్పుడు బోధనలకు వ్యతిరేఖముగా హెచ్చరించుట | తప్పుడు బోధకులను అణచివేయుట |
| 1:3-7 | 1:3-11 | 1:3-7 | 1:3-7 | 1:3-7 |
| | | | | తిమోతి పొందుకున్న బహుమతులు |
| 1:8-11 | | 1:8-11 | 1:8-11 | 1:8-11 |
| దయకు కృతజ్ఞత కల్గి ఉండుట | ఆయన కృపకు దేవునికి మహిమ | | దేవుని దయకు కృతజ్ఞత | పౌలు తన స్వంత పిలుపునకు లోబడుట |
| 1:12-17 | 1:12-17 | 1:12-17 | 1:12-17 | 1:12-17 |

---

[1]విభజన భాగములు దైవావేశం వలన కల్గినవి కానప్పటికీ అసలు గ్రంధకర్త యొక్క భావాన్ని అర్ధంచేసుకోవడానికి మరియు అనుసరించడానికి సాధనమై యున్నది. ప్రతి ఆధునిక భాషాంతరము మొదటి అధ్యాయాన్ని విభజించి మరియు సంక్షిప్తము చేసింది. ప్రతి భాగము ప్రధానమైన విషయాన్ని, సత్యము మరియు ఆలోచనను కల్గి ఉంది. ప్రతి భాషాంతరము ఆ విషయాన్ని తన స్వంత భావనముతో కప్పును. నీవు ఆ భాగాన్ని చదువుతున్నపుడు, ఏ భాషాంతరము ఆ విషయాన్ని మరియు వచన భాగముల అవగాహనకు సరిపోయేదిగా ఉండునో నీకు నీవు ప్రశ్నించుకోవాలి.

ప్రతి అధ్యాయములో మొదటగా నీవు బైబిల్ని చదవాలి మరియు పాఠ్యాంశము(భాగము)లను గుర్తించుటకు ప్రయత్నించాలి. ఆ తర్వాత నీ అవగాహనను ఆధునిక భాషాంతరముతో సరిచూసుకోవాలి. ఎప్పుడైతే గ్రంధకర్త యొక్క భావాన్ని, అతని తర్కాన్ని మరియు ప్రదర్శనను అనుసరించుట వలన అర్ధం చేసుకుంటామో అప్పుడే మనము నిజముగా బైబిల్ని అర్ధంచేసుకోగలము. అసలు గ్రంధకర్త మాత్రమే దైవావేశం కల్గినవాడు. చదువరులు ఈ సందేశమును మార్పుచేయడానికి లేక సవరించే హక్కు లేదు. బైబిల్ చదువరులు దైవ సత్యమును దినచర్యలో మరియు జీవితాలకు అన్వయించుకోవడం వారి బాధ్యత.

అన్ని సాంకేతిక పదములు మరియు నిర్వచనములు ఈ పత్రాలలో వివరించబడడం గమనించండి: బ్రీఫ్ డెఫినిషన్స్ఆఫ్ గ్రీక్ గ్రమాటికల్ స్ట్రక్చర్, టెక్స్చువల్ క్రిటిసిజం మరియు గ్లోసరి

| | | | | |
|---|---|---|---|---|
| | మంచి పోరాటము పోరాడుడి | | | తిమోతి యొక్క బాధ్యతలు |
| 1:18-20 | 1:18-20 | 1:18-20 | 1:18-20 | 1:18-20 |

### మూడవ పఠణ చక్రం I ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)

*అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి

### పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 1:1**

**[1]మన రక్షకుడైన దేవునియొక్కయు మన నిరీక్షణయైన క్రీస్తుయేసు యొక్కయు ఆజ్ఞ ప్రకారము క్రీస్తుయేసు యొక్క అపోస్తలుడైన పౌలు**

**1:1 "పౌలు"** పౌలు కాలములో చాలమంది యూదులకు రెండు పేర్లు ఉండేవి, ఒకటి యూదాది, రెండవది రోమా పేరు (చూ. అపోస్తలుల కార్యములు 13:9). సౌలు యూద పేరు .ఒక్కప్పటి ఇశ్రాయేలు రాజైన సౌలువలె ,ఇతను కూడా బెన్యామీను గోత్రికుడే (చూ. రోమా 11:1; ఫిలిప్పీ. 3:5). గ్రీకు బాషలో అతని రోమా పేరు పౌలు) *పౌలోస్,* దానికి" చిన్నగా 'అని అర్ధము వచ్చును. ఇది వీటిని సూచిస్తుంది

1. రెండవ శతాబ్దమునకు చెందిన *పౌలు యొక్క కార్యములు* (*The Acts of Paul*) అనే బైబిల్లో చేర్చబడని పుస్తకములోని, థేస్సలోనిక గూర్చి వ్రాయబడిన 'పౌలు మరియు థేక్ల" అను అధ్యయనములో పౌలు యొక్క శారీరిక రూపమును వర్ణించిన దానికి
2. సంఘమును హింసించిన విషయమై తన్ను తాను పరిశుద్ధులందరికంటే అతిఅల్పమైన వాడిగా పరిగణించుకొనే అతని వ్యక్తిత్వమును
3. అతని జన్మమున తల్లితండ్రులు ఇచ్చిన పేరు అయియుండు వచ్చును

   #3ఉత్తమముగా కనబడుతుంది.

▣ **"అపోస్తలుడైన"** గ్రేకు బాషలోని రెండు క్రియ పదములకల" పంపు "అను మూల పదమునుండి వచ్చినది .ఈ పదమునకు అనేక వేదాంతపరమైన వాడుకలుకలవు.

1. ఆంగ్ల పదమైన "రాయబారి" వలె ఒకరి పక్షమున అధికారిక ప్రతినిధిగా పిలువబడి మరియు పంపబడిన వారిని సూచిస్తూ రబ్బీయులు ఉపయోగించేవారు (చూ. 2 కొరింథీ. 5:20).
2. యేసు తండ్రి ద్వారా పంపబడెను తెలుపుటకు సువార్తలలో దీని క్రియు రూపమును తరచుగా ఉపయోగించబడింది. యోహాను సువార్తలో మెస్సయ్య సంబాషణల్లో కనబడును (చూ. యోహాను 4:34; 5:24,30,36,37,38; 6:29,38,39 ,40,57; 7:29; 8:42; 10:36; 11:42; 17:3,8,18,21, 23,25; 20:21).
3. యేసు శిష్యులను పంపినదానికి వాడబడెను
4. క్రొత్త నిబంధనలో ప్రత్యేక నాయకత్వబహుమానమునకు వాడబడెను.
   a. అంతర బృందమైన మొదటి పన్నెండు శిష్యులను (చూ. అపోస్తలుల కార్యములు 1:21-22)
   b. అపోస్తలుల మరియు జత-పనివారైన ప్రత్యేక గుంపుగా
      (1) బర్నబ (చూ. అపోస్తలుల కార్యములు 14:4,14)
      (2) అంద్రోనీకు మరియు యూనియాకు (KJV, యూనీయ, చూ. రోమా 16:7)
      (3) అపోల్లో (చూ. 1 కొరింథీ. 4:6-9)
      (4) ప్రభువు సహోదరుడైన యాకోబు (చూ. గలతి. 1:19)
      (5) సిల్వానాసు మరియు తిమోతి (చూ. 1 థెస్స. 2:6)
      (6) బహుశ తతీతు (చూ. 2 కొరింథీ. 8:23)
      (7) బహుశ ఎపఫ్రోదితు (చూ. ఫిలిప్పీ. 2:25)
   c. సంఘములో ఇప్పటికీ కొనసాగించబడుచున్న బహుమానము
5. క్రీస్తు యొక్క ప్రతినిధిగా దేవునిచే పొందిన అదికారమును రూడిపరచుటకుగాను పౌలు తను వ్రాసిన అనేక పత్రికలలో తనను పేర్కొనుచు విరివిగావాడిన బిరుదు (చూ. 1 కొరింథీ. 1:1; 2 కొరింథీ. 1:1; ఎఫెసీ. 1:1; కొలస్సీ. 1:1; 2 తిమోతి 1:1). వ్యక్తిగత పత్రికైనటువంటి 1 తిమోతిలో కూడా ఈ అధికారము ఆవశ్యకమే.
   a. తన అధికారమే తిమోతికి కూడా అధికారమును ఇచ్చెను
   b. అయన అబద్ధ బోధకులతో పోరాటము చేయుచున్నాడు
   c. అయన పత్రిక తప్పక సంఘము అంతటికి చదవి వినిపించబడును

▣ **"క్రీస్తు యేసు యొక్క"** ఈ పదములు" ప్రభువైన యేసు క్రీస్తు " అను సంపూర్ణ బిరుదులోని భాగములు .ఈ మూడు బిరుదులకు వాటివాటి వ్యక్తిగత ప్రముఖ్యతలుకలవు.

1. హెబ్రీ పదము మెస్సయ్యా, *Messiah* (అభిషేకింపబడిన వాడు)కు గ్రీకు తర్జుమా పదము "క్రీస్తు." నూతన నీతివంతమైన కాలమును స్థాపించుటకు దేవుడు పంపెదనని వాగ్ధానము చేసిన వ్యక్తి తానే అని క్రీస్తు పరపతిని రూఢీపరిచే పదము.
2. "యేసు" అనే పేరు బెత్లెహేములో బాలునికి దూత ద్వారా ఇవ్వబడిన పేరు (చూ. మత్తయి 1:21). రెండు హెబ్రీ నామవాచకములా కలగలుపు: దేవుని ఇవ్వబడిన నిబంధన పేరైన "యెహోవా" (YHWH) మరియు "రక్షణ" (చూ. నిర్గమ. 3:14). హెబ్రీ పేరైన "యెహోషువా"ను పోలినదే. ఒంటరిగా వాడినప్పుడు ఇది ఒక వ్యక్తిని సూచిస్తుంది, నజరేతువాడైన యేసు, మరియ కుమారుడు (ఉదా, మత్తయి 1:16, 25; 2:1; 3:13,15,16; అపోస్తలుల కార్యములు 13:23,33; రోమా 8:11; 1 కొరింథీ. 11:23; 12:3; ఎఫెసీ. 4:21; ఫిలిప్పీ. 2:10; 1 థెస్స. 1:10; 4:14).
3. హెబ్రీ పదమైన *అదోన్* (*adon*) యొక్క తర్జుమా పదము "ప్రభువు" (KJV లో 1 తిమోతి 1:1లో లేక 1 తిమోతి 1:12లో వాడబడెను). పది ఆజ్ఞల ప్రకారము "యెహోవా" (YHWH) అను దేవుని నామమును వ్యర్ధముగా ఉచ్చారింపకూడదు అనే భయము యూదులు కలిగియుండేవారు. అందుచేత వారు లేఖనములు చదివినప్పుడు ప్రభువును యెహోవా (YHWH) కు మారుగా వాడేవారు. అందుచేతనే మన ఆంగ్ల తర్జుమాలో యోహావా (YHWH) కు బదులు ప్రభువు అని ఉపయోగించినప్పుడల్లా దానిని పెద్ద అక్షరములతో వాడేవారు. ఈ బిరుదును గ్రీకులో *కురియోస్* (*kurios*) యేసుకు ఇచ్చుట ద్వారా, నూతన నిబంధన రచయితలు ఆయన దైవత్వమును మరియు తండ్రితో సమానత్వమును రూఢీపరచేవారు (ఇదే పద్ధతి 1 తిమోతి 1:2 వ్యాకరణలో కూడా చూడవచ్చు, అక్కడ ఒక విభక్తి తండ్రి అయిన దేవునిని మరియు కుమారుడైన యేసుని సంభోదిస్తుంది, చూ. 1 థెస్స. 1:1; 2 థెస్స. 1:1,2).

▣ **"దేవుని ఆజ్ఞ ప్రకారము "** ఇది పౌలు యొక్క అపోస్తలత్వ అధికారమును ఉద్ఘాటించే మరొక విధమైన రచనా తీరు. పౌలు యొక్క పరిచర్య" దేవుని చిత్తము "(చూ. 2 తిమోతి 1:1) మరియు" దేవుని ఆజ్ఞా "(చూ. తీతుకు 1:3). దమస్కు మార్గమున పౌలు పొందుకున్న పిలుపు మరియు అననియ ద్వారా బయలుపరచబడిన సంగతులను సూచిస్తుండవచ్చును (చూ. అపోస్తలుల కార్యములు 9:1-22; 22:3-16; 26:9-18). పౌలు స్వతంత్రముగా పరిచర్యకు రాలేదు!

▣ **"రక్షకుడైన దేవుని యొక్కయు "** ఇది యెహోవా (YHWH)యొక్క సంరక్షణ మరియు ఇశ్రాయేలీయుల విడుదలకి పాత నిబంధన కాలమునాటి బిరుదు (చూ. యెషయా 19:20; 43:3,11; 45:15,21; 49:26; 60:16; 63:8), ప్రత్యేకముగా శ్రమనొందుటకు రాబోతున్న సేవకుని సూచించునది (చూ. యెషయా 52:13-53:12). తీతుకు 1:3; 2:10 మరియు 3:4లో తండ్రియైన దేవుడు, 1:4, 2:13 మరియు 3:6లో దేవుని కుమారుడైన యేసును సూచించుటకు ఈ బిరుదు వాడబడెను. తండ్రి మరియు కుమారునికి వేదాంత పరముగా సంబంధమును ఏర్పాటు చేయడములో ఇది ఒక విధానము.

నూతన నిబంధనలో యెహోవా (YHWH)కు ఇవ్వబడిన బిరుదులలో ఒకటైయుండి కైసరుకి కూడా వాడబడిన బిరుదు. పౌలు కాలమునాటి కైసరు తనని "ప్రభువు," "రక్షకుడు " ఇంకా "దైవికమైన వ్యక్తిగా "కూడా ఆరోపించుకొనేవాడు. క్రైస్తవులు ఈ బిరుదులను

కేవలము యేసుకి మాత్రమే ఆరోపించేవారు, ఇందుకు కారణము చేతనే వీరు రోమా ప్రభుత్వము మరియు సమాజము ద్వారా రాజద్రోహులుగా చూడబడి ,మొదటి మరియు రెండవ శతాబ్దపు వేలాది క్రైస్తవులు హింసింపబడి మరియు మరణము పాలైనారు. 2 తిమోతి 1:10లో పూర్తి వివరణను చూడుము.

▣ **"క్రీస్తు"** **ప్రత్యేక అంశం: మెస్సయ్య** (SPECIAL TOPIC: MESSIAH)ను ఈ క్రింద చూడండి.

**ప్రత్యేక అంశం: మెస్సయ్య (SPECIAL TOPIC: MESSIAH)**

## ప్రత్యేక అంశము : మెస్సయ్యా (దానియేలు 9:26నుండి)

ఈ పదాన్ని అర్థం చేసుకోవడంలో ఇబ్బంది ఏమిటంటే "మెస్సీయ" లేదా "అభిషిక్తుడు" అనే పదంతో విభిన్న ఉపయోగాలు ఉన్నాయి (BDB 603, KB 645). దేవుని పిలుపును సూచించడానికి ఒక వ్యక్తిపై ప్రత్యేక నూనె ఉంచడం మరియు కేటాయించిన నాయకత్వ పని కోసం సన్నద్ధం చేయడం ఈ పదాన్ని ఉపయోగించారు.

1. యూదుల రాజుల కొరకు వాడకం (ఉదా., 1 సమూ. 2:10; 12:3; 24:6, 10; 2 సమూ. 19:21; 23:1; కీర్తన 89:51; 132:10, 17; విలాపవాక్యములు 4. : 20; హబక్కూకు 3:13; దానియేలు 9:25లో "అభిషిక్తుడైన రాకుమారుడు")
2. యూదుల పూజారులు కొరకు వాడకం (అనగా, "అభిషిక్తులైన పూజారులు," నిర్గమకాండము 29:7; ఉదా., లేవీ. 4:3,5,16; 6:15; 7:36; 8:12; బహుశా కీర్తన 84:9-10; మరియు 133:2)
3. పితృస్వామ్యం, మరియు ప్రవక్తల కొరకు వాడకం (చూ. ఆది. 26:7; 1 దిన. 16:22; కీర్తన 105:15, ఇది ఒడంబడిక ప్రజలను సమాజముగా సూచిస్తుంది; బహుశా హబక్కూకు 3:13)
4. ప్రవక్తల కొరకు వాడకం (చూ. 1 రాజులు 19:16; బహుశా 1 దిన. 29:22)
5. కోరేషు వాడతారు (చూ. యెషయా 45:1)
6. #1 మరియు # 2 రెండు కూడా కీర్తన 110 మరియు జెకర్యా 4 లో కలిసి ఉన్నాయి
7. దేవుని ప్రత్యేక రాక కొరకు వాడబడింది, అలాగే నూతన నీతి యుగమునలో తీసుకురానున్న దావీదు వంశపు రాజు కొరకు వాడబడింది
    a. యూదా వంశము (చూ. ఆది. 49:10)
    b. యెషయా యొక్క ఇంటి వారు (చూ. సమూయేలు 7)
    c. సార్వత్రిక పాలన (చూ. కీర్తన 2; యెషయా 9:6; 11:1-5; మీకా 5:1-4f)
    d. పేదవారి కొరకు పరిచర్య (చూ. యెషయా 61:1-3)

నేను వ్యక్తిగతంగా నజరేయుడైన యేసుతో "అభిషిక్తుడిని" గుర్తించటానికి ఆకర్షితుడయ్యాను (చూ. యోహాను 1:41; 4:25)

1. దానియలు 2 లో నాల్గవ సామ్రాజ్యం యందు శాశ్వతమైన రాజ్యము గూర్చిన పరిచయం
2. దానియేలు 7:13లో శాశ్వతమైన రాజ్యములో అనుగ్రహించబడే "మనుష్య కుమారుడు" యొక్క పరిచయం
3. పడిపోయిన ప్రపంచ చరిత్రకు పరాకాష్ఠను సూచించే విమోచన కార్యాలు గూర్చి దానియేలు 9:24
4. నూతన నిబంధనలోని దానియేలు గ్రంధమును యేసు ఉపయోగించడమును చూడగలము (చూ. మత్తయి 24:15; మార్కు 13:14)

ఇది పాత నిబంధనలో అరుదైన శీర్షిక అని అంగీకరించాలి, బహుశా దానియేలు 9:25లో మాత్రమే చూడగలము. మెస్సీయను గూర్చిన పాత నిబంధన వర్ణనకు యేసు సరిపోడని కూడా అంగీకరించాలి.

1. ఇశ్రాయేలులో నాయకుడు కాదు
2. అధికారికంగా యజకునిచే అభిషేకం పొందలేదు
3. ఇశ్రాయేలు యొక్క రక్షకుడు మాత్రమే కాదు
4. "మనుష్యకుమారుడు" మాత్రమే కాదు, ఆశ్చర్యకరంగా "దేవుని కుమారుడు"

Copyright © 2014 Bible Lessons International

▣ **"మన నిరీక్షణయైన"** తీతుకు 1:2లోని ప్రత్యేక అంశము: నిరీక్షణ (SPECIAL TOPIC: HOPE)ను చూడుము.

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 1:2**

**[2]విశ్వాసమును బట్టి నా నిజమైన కుమారుడగు తిమోతికి శుభమని చెప్పి వ్రాయునది: తండ్రియైన దేవునినుండియు మన ప్రభువైన క్రీస్తుయేసు నుండియు కృపయు కనికరమును సమాధానమును నీకు కలుగును గాక .**

**1:2 "తిమోతికి"** ఈ కాపరిత్వ పత్రికలు సాధారణంగా గ్రీకు పత్రికల రూపమును అనుకరిస్తాయి: (1) ఎవరి నుండి; (2) ఎవరికీ; (3) మరియు ఒక ప్రార్ధన/కోరిక.

**ప్రత్యేక అంశం: తిమోతి (SPECIAL TOPIC: TIMOTHY)**

**ప్రత్యేక అంశము : తిమోతి**

A. అతని పేరునకు "దేవుని ఘనపరచేవాడు" అని అర్ధం.
B. అతను యూదా తల్లికి మరియు గ్రీకు తండ్రికి జన్మించిన బిడ్డ మరియు లుస్త్రలో నివసించాడు (చూ. అపోస్తలుల కార్యములు 16:1). రోమా 16:21 పై లాటిన్ అనువాదమైన ఓరిగెన్ వ్యాఖ్యానములో తిమోతి దెర్బే పౌరుడు అని చెప్పబడింది. ఇది బహుశా అపోస్తలుల కార్యములు 20:4 బట్టి అయుండ వచ్చు.
C. అతని తల్లి మరియు అమ్మమ్మలు యూదుల విశ్వాసమును (లేదా క్రైస్తవ విశ్వాసం) బోధించారు (చూ. 2 తిమోతి 1:5; 3:14-15).
D. పౌలు యొక్క మొదటి మిషనరీ ప్రయాణంలో అతను క్రీస్తును విశ్వసించాడు (చూ. అపోస్తలుల కార్యములు 14:6-7).
E. రెండవ ప్రయాణంలో పౌలు మరియు సీల మిషనరీ బృందంలో చేరమని కోరాడు (చూ. అపోస్తలుల కార్యములు 16:1-5). చాలా మట్టుకు యోహాను మార్కు యొక్క విధులను చేపట్టడానికి, అతను ప్రవచనము ద్వారా ధృవీకరించబడ్డాడు (చూ. 1 తిమోతి 1:18; 4:14).
F. యూదులు మరియు గ్రీకులతో కలిసి పనిచేయడానికి పౌలు చేత సున్నతి చేయబడ్డాడు (చూ. అపోస్తలుల కార్యములు

16:3).

G. అతను పౌలు యొక్క అంకితమైన సహచరుడు మరియు అతని అపోస్తలత్వమునకు ప్రతినిధి అయ్యాడు. పౌలు సహాయకులలో ఇతరులకన్నా ఆయన పేరు ఎక్కువగా ప్రస్తావించబడింది (10 పత్రికల్లో 17 సార్లు, రోమా 16:21; 1 కొరింథీ. 4:17; 16:10; ఫిలిప్పీ. 1:1; 2:19,22; కొలస్సీ. 1:5; 1 తిమోతి 1:2; 2 తిమోతి 1:2; తీతుకు 1:4).

H. పౌలు అతన్ని "విశ్వాసంలో నా నిజమైన బిడ్డ" అని ఆప్యాయంగా పిలుస్తాడు (చూ. 1 తిమోతి 1:2); "నా ప్రియమైన కొడుకు" (చూ. 2 తిమోతి 1:2); "ఉమ్మడి విశ్వాసంలో నా నిజమైన బిడ్డ" (చూ. తీతుకు 1:4). 1 కొరింథీ. 4:17 లో "ప్రభువులో నా ప్రియమైన మరియు నమ్మకమైన బిడ్డ"ను కూడా గమనించండి.

I. పౌలు జైలు నుండి విడుదలైనప్పుడు మరియు అతనితో పాటు అతని నాలుగవ మిషనరీ ప్రయాణంలో అతను రోమాలో ఉన్నాడు (చూ. కొలస్సీ. 1:1; ఫిలేమోను 1:1).

J. సంఘులు పొందుకుంటున్న ఆధ్యాత్మిక బహుమతులు అను అర్ధములో అతన్ని 1 థెస్సలోనీక. 2:6లో "అపోస్తలుడు" అని పిలుస్తారు (చూ. ఎఫెసీ. 4:11).

K. మూడు కాపరి లేఖలలో రెండు అతనికే వ్రాయబడ్డాయి.

L. అతను చివరిగా హెబ్రీ. 13:23లో ప్రస్తావించబడ్డాడు. (2 తిమోతి 1:2 కాని కాలక్రమానుసారం).

Copyright © 2014 Bible Lessons International

▣ **"నా నిజమైన కుమారుడగు"** ఇక్కడ "నా "గ్రీకు పదము కాదు. "బిడ్డ" అనగా *టేక్నోన్* (*teknon*) దానికి న్యాయబద్ధమైన అను అర్ధము. పౌలు తనను తిమోతికి ఆత్మీయ తండ్రిగా చూసుకొనెను (చూ. 2 తిమోతి 1:2; 2:1). తీతుకు (చూ. తీతుకు 1:4) మరియు ఒనేసిముకి (చూ. ఫిలేమోను 1:10) కూడ అటువంటి పదములనే వాడెను.

▣ **"కృపయు కనికరమును సమాధానమును"** పౌలు యొక్క తొలి శుభములలో ఉన్న సాధారణత్వం మరియు భిన్నత్వము గమనించుము:

1. "మన తండ్రియైన దేవుని నుండియు, ప్రభువైన యేసు క్రీస్తునుండియు కృపా సమాధానములు మీకు కలుగునుగాక" (చూ. రోమా 1:7; 1 కొరింథీ. 1:3; 2 కొరింథీ. 1:2; గలతి. 1:3; ఎఫెసీ. 1:2; ఫిలిప్పీ. 1:2; 1 థెస్స. 1:2; ఫిలేమోను 1:3)
2. "మన తండ్రియైన దేవుని నుండి కృపయు సమాధానము మీకు కలుగును గాక" (చూ. కొలస్సీ. 1:2)
3. "కృపయు సమాధానమును మీకు కలుగును గాక" (చూ. 1 థెస్స. 1:1)
4. "తండ్రియైన దేవునినుండియు మన ప్రభువైన క్రీస్తుయేసు నుండియు కృపయు కనికరమును సమాధానమును నీకు కలుగును గాక" (చూ. 1 తిమోతి 1:2; 2 తిమోతి 1:2)
5. "తండ్రియైన దేవునినుండియు మన రక్షకుడైన క్రీస్తుయేసు నుండియు కృపయు కనికరమును సమాధానమును నీకు కలుగును గాక" (చూ. తీతుకు 1:4)

కొన్ని విషయాలు యధాలాపంగా ఉన్న, కొన్నింటిలో ఉన్న వైవిధ్యం గమనించాలి.

1. "కృప" అన్ని శుభాలను ప్రారంభించింది. దేవుని గుణాతిశయమును కేంద్రీకరిస్తూ శుభాలను తెలిపే క్రైస్తవ తీరు.
2. "సమాధానము" అనునది దేవుని విస్వాస్యత మానవుని నమ్మకము నిలుపుట చేత వచ్చే ఫలితము.
3. "కనికరము" దేవుని గుణాతిశయమును తెలిపే మరో విధానము మరియు పౌలు రచనలలోని విభిన్న శైలి, 1 మరియు 2 తిమోతిలో మాత్రమే వాడబడెను. హెబ్రీ పదమైన *హేసేద్* (*hesed*)ను (అనగా, నిబంధన నమ్మకత్వము) భాషాంతరం చేయుటకు సెప్టూజింట్లో వాడబడింది. దేవుడు కరుణామయుడు మరియు నమ్మదగినవాడు.
4. ప్రతి శుభములో తండ్రి మరియు కుమారుడు వ్రాయబడెను (1 థెస్సలోనికలులో అవి తొలి వాక్యములలో వాడబడెను). వ్యాకరణం ప్రకారము అవి ఎప్పుడూ అనుసంధానంగా ఉండును. నూతన నిబంధన రచయితలు నజరేతువాడగు యేసుని దైవత్వమును ఇట్టిరీతిగా కూడా ఉద్ఘాటించేవారు. పాత నిబంధన బిరుదులు వాడుక విషయములో కూడా ఇది వర్తిస్తుంది (అనగా, ప్రభువు మరియు రక్షకుడు).

▣ **"తండ్రి"** కాలానుగుణమైన మరియు పాపమయమైన మానవాళికి ఒక సహాయముగా దైవమును వర్ణించడానికి బైబిల్ మానవ వర్గములను (దేవునికి మానవత్వారోపణ) వాడును .బైబిల్లో చాలా సాధారణమైన రూపకములు కుటుంబ వ్యవస్థను సంబంధించి ఉండును:

1 దేవుడు తండ్రిగా, తండ్రి మరియు తల్లిగా, దగ్గర తోబుట్టువుగా (*గోఎల్, go'el*)
2 యేసు ఒక కుమారునిగా, సహోదరునిగా, అలాగే ఒక భర్తగా
3 విశ్వాసులు పిల్లలుగా, దత్తపుత్రులు, అలాగే వధువుగా

ప్రత్యేక అంశం: తండ్రి (SPECIAL TOPIC: FATHER)

## ప్రత్యేక అంశము: తండ్రి

పాత నిబంధన దేవుని ఆత్మీయ కుటుంబ రూపకాన్ని తండ్రిగా పరిచయం చేస్తుంది (ప్రత్యేక అంశం: దేవుని పితృత్వం చూడండి):

1. ఇశ్రాయేలు జనంగాము దేశాన్ని తరచుగా యెహోవా (YHWH) యొక్క "కుమారుడు" గా అభివర్ణిస్తారు (చూ. హోషేయా 11:1; మలాకి 3:17)
2. ద్వితీయోపదేశకాండములో కూడా తండ్రిగా దేవుని సారూప్యత ఉపయోగించబడుతుంది (1:31)
3. ద్వితీయోపదేశకాండంము 32లో ఇశ్రాయేలును "అతని పిల్లలు" అని పిలువబడింది మరియు దేవుడిని "మీ తండ్రి" అని పిలువబడింది
4. ఈ సారూప్యత కీర్తన 103:13లో చెప్పబడింది మరియు కీర్తన 68:5లో అభివృద్ధి చేయబడింది (అనాథల తండ్రి)
5. ప్రవక్తలలో ఇది సాధారణం (చూ. యెషయా 1:2; 63:8; ఇశ్రాయేలు కుమారుడిగా, దేవుడు తండ్రిగా, 63:16; 64:8; యిర్మీయా 3:4,19; 31:9).

యేసు అరామిక్ బాషలో మాట్లాడారు, అంటే "తండ్రి" అని కనిపించే చాలా ప్రదేశాలలో, ఇది గ్రీకు పదము *పాటేర్*

(*Pater*), మరియు అరామిక్ పదము *అబ్బా* (*Abba*)ను ప్రతిబింబిస్తుంది (చూ. మార్కు 14:36). ఈ కుటుంబ పదములు "నాన్న" లేదా "పాపా," తండ్రితో యేసు సాన్నిహిత్యాన్ని ప్రతిబింబిస్తుంది; ఆయన తన అనుచరులకు ఈ విషయాన్ని వెల్లడించడం కూడా తండ్రితో మనకున్న సాన్నిహిత్యాన్ని ప్రోత్సహిస్తుంది. "తండ్రి" అనే పదాన్ని యెహోవా )YHWH( కోసం పాత నిబంధనలో తక్కువగానే ఉపయోగించారు, కాని యేసు దీనిని తరచుగా మరియు విస్తృతంగా ఉపయోగిస్తాడు. క్రీస్తు ద్వారా విశ్వాసులు దేవునితో కొత్త సంబంధానికి ఇది ఒక ప్రధాన సాక్ష్యం (మత్తయి 6:9).

Copyright © 2014 Bible Lessons International

**NASB (సవరింపబడిన) వాక్యము: 1:3-7**

**[3]నేను మాసిదోనియాకు బయలుదేరినప్పుడు, ఎఫెసీలో ఉంటూ అసాధారణ సిద్ధాంతాల బోధింప వద్దని, [4]కల్పితకథలు మరియు మితములేని వంశావళులును గూర్చి బోధింపనీయక, అవి విశ్వాససంబంధమైన దేవుని నడిపింపుపైకాక అనేక వివాదములను రేకెత్తించ్చునట్లు ఉన్నవి గనుక అందుబట్టి వాటిపై మనస్సు పెట్టవద్దని కొందరి మనుషులను అజ్ఞాపించవలెనని నిన్ను హెచ్చరించిన ప్రకారము మరల హెచ్చరించుచున్నాను .[5]ఈ హెచ్చరిక లక్ష్యమేదనగా, పవిత్ర హృదయమునుండి, మంచి మనస్సాక్షినుండియు, నిష్కపటమైన విశ్వాసము నుండియు కలుగు ప్రేమయే. [6] కొందరు వీటిని మానుకొని తొలగిపోయి, తాము చెప్పువాటినైనను, [7]నిశ్చయమైనట్టు రూడిగా పలుకువాటినైనను గ్రహింపక పోయినను, ధర్మశాస్త్ర ఉపదేశకులై యుండగోరి నిష్ప్రయోజనమైన ముచ్చటలకు తిరిగిరి.**

**1:3 "ఎఫెసీలో"**

1. ఇది రోమా పరిధిలోని ఆసియా మైనర్ యందు ఉన్న పెద్ద పట్టణము. రోమా గవర్నర్ అక్కడ నివాసమున్నప్పటికీ, అది రాజధాని కాదు . చాలా ప్రకృతి సిద్ధమైన నౌకాశ్రయము కలిగియుండుటచే అది ఒక గొప్ప వాణిజ్యకేంద్రము.
2. అది ఒక స్వేచ్ఛా పూరిత పట్టణము ,అందునుబట్టే అక్కడ స్థానికముగా ఒక ప్రభుత్వము కలిగియుంటు అనేక రాజకీయ సంబంధమైన స్వేచ్ఛాంశాములు కలవు . అక్కడ కనీసము రోమా సైనికుల స్థావరము కూడా లేదు.
3. ఆసియా ఒలింపిక్ క్రీడలు ప్రతి రెండు సంవత్సరములకు ఒక్కసారి నిర్వహించుటకు అనుమతి కలిగిన ఏకైక పట్టణము.
4. అలనాటి ప్రపంచం ఏడు వింతల్లలోని ఒక్కటైన అర్తెమి (లాటిన్లో డయానా) దేవతకు ఆలయము ఉన్న ప్రదేశం .425' మరియు 220' వైశాల్యంతో 127 స్తంభములు కలిగి వాటిలో 86 స్తంభాలు బంగారు పూతవేయబడి (Pliny's *Hist. Nat.* 36:95ffను చూడండి) 60' అడుగులు ఎత్తుగలవి .అర్తెమి యొక్క చిత్రం ఒక ఉల్క లాగా భావింపబడినది, ఇది చాలా రొమ్ములు కల్గిన స్త్రీని పోలి ఉంటుంది. ఆ పట్టణంలో చాలా వేశ్యలు ఉండేవారని సూచిస్తుంది (చూ. అపోస్తలుల కార్యములు 19) . అనేక సంస్కృతులు మరియు చాలా అనైతిక ఆచారాలు కలిగిన పట్టణము.

5. పౌలు ఎక్కడా ఉండనంత ఎక్కువ కాలము ఇంచుమించు మూడు సంవత్సరాలు (చూ. అపోస్తులుల కార్యములు 18:1ff; 20:13) ఈ పట్టణంలో గడిపెను.
6. మరియా మరణాంతరం ఈ పట్టణము అపోస్తులుడైన యోహాను యొక్క నివాసముగా మారింది అని కొన్ని సంప్రదాయలు ఉద్ఘాటించుచున్నాయి.
7. పౌలు రోమా చెరసాల నుండి బయటకు వచ్చిన తరువాత తిమోతితో కలిసి ఇక్కడికి ప్రయాణమాయెను .పౌలు చేసిన నాల్గవ సువార్త యాత్రకు సంబంధించి పేర్కొనబడిన మొదటి స్థలము ఇది . అతడు మాసిదోనియాకు వెళ్ళుచున్నాడు అని గమనించాలి.
8. డయానా యొక్క అనుచరులతో జరిగిన వాగ్వివాదం బట్టి ఎఫేసీలో తిమోతి రాళ్లతో కొట్టబడి చంపబడెను అని యుసేబియస్ (మూడవ శతాబ్దపు సంఘ చరిత్రకారుడు) కొన్ని సంప్రదాయ కధలకు ముడివేసెను.

▣ **"అందునుబట్టి"** ఇది *హినా, hina* (ప్రయోజన నిబంధన), దానికి అర్ధము "అందువలన" (1 తిమోతి 1:10,18,20; 2:2 ; 3:15; 4:15; 5:7,16,20,21; 6:1,19).

▣ **"కొందరి మనుషులను అజ్ఞాపించవలెనని"** ఇది ఒకే సైనిక పరిబాష "కటినమైన ఆజ్ఞలు ఇవ్వడం" అని అర్ధము (చూ. 1 తిమోతి 1:5,18; 4:11; 5:7; 6:13,17) . పౌలు తిమోతిని తన అపోస్తులుల ప్రతినిధిగా మార్గనిర్దేశం ఇస్తున్నాడు.

▣ **"అసాధారణ సిద్ధాంతాలు"** మొదటి శతాబ్దపు అందరి రచయితలువలె పౌలు కూడా గ్రీకు పత్రికలలో ఉండునట్లు ప్రారంభ పలుకులు మరియు కృతజ్ఞత ప్రార్ధన ఇమిడ్చేవాడు. కానీ గలతి మరియు 1 తిమోతిలో అక్కడి పరిస్థితులు (అనగా, ఈ అబద్ధ బోధకులను వ్యతిరేకించుట) సాధారణ ఆనవాయితీలు నుండి దూరం చేసాయి. ఆధునిక వేదాంత మధ్యములో ఈ అబద్ధ బోధకులపై చాలా సందేహములు కలవు . వీరు యూదుల మరియుగ్రీకు తర్కములను ఏకపరచునట్లు) వీరు కొలస్సిలోని అబద్ధ బోధకులవలె మాట్లాడేవారు. ఈ సంధర్బంలో (1:3-4) క్రింది పేర్కొనబడిన రీతిగా అర్ధముచేసుకొనబడెను

1. అసాధారణ సిద్ధాంతాలు
2. కల్పితాలపై శ్రద్ధ చూపడం
3. అంతులేని వంశావళులుపై శ్రద్ధ చూపడం
4. అధికమైన ఊహలు

కొంతమంది వ్యాఖ్యాయణకారులు గ్నోస్టిసిజం యొక్క అయాన్స్ లేదా దేవదూతల గోళాలు (*ప్లెరోమా, plērōma*) కు అత్యుత్తమ మంచి దేవుడు మరియు దిగువస్థాయి దేవులు/దేవతలు మధ్య స్వరూప్యము చూస్తూ వీటిలో ఎవరు చెడు అనేదాని రూపించారు/సృష్టించారు అని చూసేవారు. ప్రత్యేక అంశము: తీతుకు 1:1 లోని గ్నోస్టిక్స్ చూడుము.

యూదా అంశములు వీటిలో తప్పక ఉండును:

1. "ధర్మశాస్త్ర బోధకులు" (1 తిమోతి 1:7-10)
2. "యూదా కల్పితాలు" (తీతుకు 1:14; 2 తిమోతి 4:4)
3. "ధర్మశాస్త్రమునకు సంబంధించి వాగ్వివాదములు" (తీతుకు 3:9)
4. సున్నతి చేయబడిన వారు (తీతుకు 1:10)

5. మెస్సీయా ఆవిర్భావం గూర్చిన సంగతులు తీతుకు 3:9a

| | |
|---|---|
| **NASB** | **"ఇతర సిద్ధాంతాలను గూర్చి బోధించడానికి"** |
| **NKJV** | **"విభిన్న సిద్ధాంతాన్ని బోధించడానికి"** |
| **NRSV** | **"తప్పుడు సిద్ధాంతాన్ని బోధించడం"** |
| **TEV** | **"తప్పుడు సిద్ధాంతాన్ని బోధించడం"** |
| **NJB** | **"తప్పుడు బోధన వ్యాప్తి చేయడానికి"** |

ఇది సమ్మేళన పదం *హేటేరోస్* (*heteros*) (మరొక రకమైనది) మరియు *డిడాకాలిన్* (*didakalin*) (బోధించిన విషయం).

*హేటేరోస్* (*heteros*) యొక్క విశేషణము అపోస్తలుల కార్యములు 17:21; 2 కొరింథీ. 11:4 మరియు గలతి. 1:6-7లలో అనుచితమైన బోధనను వివరించుటకు వాడబడెను. 1 తిమోతి 6:3 ఉన్నది దీనికి సమాంతరమైన ఉదాహరణ. *ద న్యూ ఇంటర్నేషనల్ బిబ్లికల్ కామెంటరీ* (*The New International Biblical Commentary*) పేజి. xivలో ,నాకు ఇష్టమైన వ్యాఖ్యాయణకర్తల్లో ఒకరు, ఇందులో ఈ వచనము 1 తిమోతి యొక్క ముఖ్య ఉద్దేశమును వ్యాఖ్యాయణము చేయుటలో కీలకమైనది అని గోర్డాన్ ఫీ ఉద్ఘాటించారు .ఆయన యొక్క ఉద్దేశంలో ఇది ప్రాథమికంగా" సంఘ క్రమముకు చెందిన నియమావళి " కాదు కానీ అబద్ధ బోధకులను/భోదనల ఖండన (మరియు నేను సమ్మతించుచున్నాను).

**1:4 "లేదా కల్పితకథలు మరియు అంతులేని వంశావళులు గూర్చి బోధింపనియక"** యూదా ధర్మశాస్త్రమునకు (1 తిమోతి 1:7-10 మరియు తీతుకు 3:9b), సున్నతి చేయబడిన వారు (తీతుకు 1:10) మరియు యూదా కల్పిత కథలకు (తీతుకు 1:14 మరియు 2 తిమోతి 4:4లో) చేయబడిన ప్రొంతనలనుబట్టి ,అక్కడి బోధకులు తప్పకుండా యూదులు వలె అగుపడుచున్నారు. ఇది మెస్సయ్య యొక్క ఆవిర్భావం గూర్చిన అనుమానలను ఉద్దేశించియుండ వచ్చును (చూ. తీతుకు 3:9a).

పౌలు ప్రవచనాత్మకముగా జ్ఞానవాదం యొక్క తదుపరి అయోన్స్ లేదా దేవదూతల స్థాయిలతో విషయమును సృజించిన పరిశుద్ధ దేవుడు లేక తక్కువ దేవుని (లేక *ఎలోహీం* (*Elohim*)/దేవదూత) గూర్చి మాట్లాడుతున్నాడు అని ఇరేనియస్ మరియు టేర్టూల్లియన్ భావించారు. రెండవ శతాబ్దం మధ్యలోని రచనలు ద్వారా ఒక ఆలోచన విధానము అని తెలిసిందే. ప్రత్యేక అంశము: తీతుకు 1:1లోని  గ్నోస్టిక్స్ చూడుము. ఈ రచనలు నుండే ఒక చాలా ఉత్తమ మంచి దేవుడు మరియు దిగువ స్థాయి ఆత్మీయ జీవులు మధ్య ఉండే దేవదూతల నడుమలోని తారతమ్యం పట్టిక గురించి తెలుసుకొనవచ్చును.

ఏదిఏమైనా, ఈ గ్నోస్టిక్ పట్టికాలు "కల్పిత కథలు " లేదా "వంశావళులు " అను పదాలతో ప్రస్తుత క్రైస్తవ, యూదా గ్నోస్టిక్ రచన సంపదలో ఎన్నడు వర్ణింపబడలేదు.

నాగ్ హమ్మాడి వంటి గ్నోస్టిక్  ప్రతులు పురావస్తుశాఖ వారి తవ్వకాల్లో బయటపడిన అనంతరం ఈ జ్ఞాన వాదం అను అంశముపై అధ్యయనం ఎక్కువ అయింది. జేమ్స్ ఎం. రాబిన్సన్ మరియు రిచర్డ్ స్మిత్ రచించిన *ది నాగ్ హమ్మాడి లైబ్రరీ* (*The Nag Hammadi Library*)లో ఈ ప్రతులు ప్రస్తుతం ఆంగ్లములో అందుబాటులో ఉన్నవి.

| | |
|---|---|
| **NASB** | **"అనేక ఊహాగానాలను రేకెత్తిస్తుంది"** |
| **NKJV** | **"ఇది వివాదాములు కలిగించునట్లు"** |
| **NRSV** | **"ఊహాగానాలను ప్రోత్సహించున్నట్లు"** |
| **TEV** | **"కేవలము వాగ్వివాదములనే కలిగించి"** |
| **NJB** | **"సందేహములను మాత్రమే రేకేత్తించును"** |

క్రైస్తవ్యమును గూర్చి విద్యాపరంగా లీనమై అధ్యయనం చేసినప్పుడు అస్సలు ఎందుకు దేవుని వాక్యమును చదువుతున్నామో మరచిపోవడం కూడా జరుగుతుంది (చూ. తీతుకు 3:8; మత్తయి 28:19-20). కేవలము ఒక వాక్యము పాలనా రీతిలో లేదా ఇలా అర్థము కలిగియుండవచ్చును అని తలంచినట్లయితే అదే ఆ వాక్యము యొక్క అర్థము కానేరదు. చారిత్రాత్మక మరియు పరిపూర్ణ సందర్భమును కూడా చూడాలి.

సంస్కరణ సాంప్రదాయం నుండి ఆచారపరత్వం అభివృద్ధి వెనుక ఇదే ఒక గొప్ప కారణము. మనస్సు మరియు ఆలోచన రెండు కూడా దేవుని ఆత్మచే ప్రేరేపింపబడి మరియు శక్తిని పొందుకోవాలి.

| | |
|---|---|
| **NASB** | **"దేవుని నడిపింపును పెంచడం కంటే"** |
| **NKJV** | **"దైవిక సవరణ కంటే"** |
| **NRSV** | **"దైవిక శిక్షణ కంటే"** |
| **TEV** | **"అవి దేవుని ప్రణాళికను నెరవేర్చవు"** |
| **NJB** | **"అవి దేవుని నడిపింపునకు కాకుండా"** |

ఇది "గృహనిర్వాహకునికి "వాడే పదము (*ఒయ్కొనోమియన్* (*oikonomian*), MSS א, A, D[2], F, Gలో కనుగొనబడినది) సువార్త సందేశం విషయమై విశ్వాసి యొక్క బాధ్యతను తెలుపుటకు వాడబడును. క్రీస్తు యేసుని యందు విశ్వాసం ద్వారా సర్వమానవాళికి దేవుని కృప ప్రణాళికను బట్టి ఉన్న రక్షణను సూచిస్తుంది (చూ. ఆది. 3:15; 2 కొరింథీ. 5:21; ఎఫెసీ. 2:8-10; 2:11-3:13). 1 తిమోతి 4:10 వద్ద ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్య విమోచనా ప్రణాళిక (YHWH's ETERNAL REDEMPTIVE PLAN)ను చూడుము.

గ్రీకు ప్రతులు వాడిన ఇరేనియస్ లాటిన్ ప్రతులు వాడిన థీయోడర్ మరియు MS D* యందు ఉన్న (*ఒయ్కొదోమేన్, oikodomēn*) NKJV ప్రక్షాళనకు మూలము .UBS[4] "గృహ నిర్వాహకుడికి" "A" రేటింగ్ (కొన్ని) ఇస్తుంది.

NET బైబిల్లోని 1 తిమోతి 2:3-6; 2 తిమోతి 1:9-10 మరియు తీతుకు 3:4-7 దేవుని నిత్య విమోచన ప్రణాళికకు (పేజి 2176) వేదాంత మూలములుగా వర్ణించును.

**[ప్రత్యేక అంశం: జ్ఞానవృద్ధి చేయు (SPECIAL TOPIC: EDIFY)]**

## ప్రత్యేక అంశము: జ్ఞానవృద్ధి చేయు

ఈ పదం *ఓయికోడోమియో* (*oikodomeō*) మరియు దాని ఇతర రూపాలను పౌలు తరచుగా ఉపయోగించెను. సాహిత్యపరంగా దీని అర్థం "ఇల్లు నిర్మించడం" (చూ. మత్తయి 7:24), అయితే దీనిని రూపకం కోసం ఉపయోగించారు:

1. క్రీస్తు శరీరం, సంఘము, 1 కొరింథీ. 3:9; ఎఫెసీ. 2:21; 4:16
2. నిర్మించడం
    a. బలహీన సోదరులు, రోమా 15:1
    b. పొరుగువారు, రోమా 15:2
    c. ఒకదానికొకటి, ఎఫెసీ.4:29; 1 థెస్స. 5:11
    d. పరిచర్య కొరకు సాధువులు, ఎఫెసీ. 4:11
3. మేము నిర్మించాము లేదా జ్ఞానవృద్ధి చేయుట
    a. ప్రేమ, 1 కొరింథీ. 8:1; ఎఫెసీ. 4:16
    b. వ్యక్తిగత స్వేచ్ఛను పరిమితం చేయడం, 1 కొరింథీ. 10:23-24
    c. ఊహాగానాలను తప్పించడం, 1 తిమోతి 1:4
    d. ఆరాధన సేవలలో మాట్లాడేవారిని పరిమితం చేయడం (గాయకులు, ఉపాధ్యాయులు, ప్రవక్తలు, బాషలు మాట్లాడేవారు మరియు వ్యాఖ్యాతలు), 1 కొరింథీ. 14:3-4,12
4. అన్ని విషయాలు జ్ఞానవృద్ధి చేయుట
    a. పౌలు యొక్క అధికారం, 2 కొరింథీ. 10:8; 12:19; 13:10
    b. రోమా పత్రికలోని ముగింపు మాటలు రోమా 14:19 మరియు 1 కొరింథీ. 14:26

Copyright © 2014 Bible Lessons International

▣ **"అవి విశ్వాస సంబంధమైన"** "కల్పిత కథలు," "వంశావళులు," "వివాదములు, " మరియు విశ్వాసమునకు మధ్య చాలా తారతమ్యం ఉన్నది. విశ్వాసము సువార్త యొక్క చారిత్రాత్మక సత్యాలుపై ఆధారపడినది కానీ సిద్ధాంతాల మీద కాదు. విశ్వాసము దేవుని వాగ్దానములు నుండి వచ్చేదే కానీ (చూ. గలతి. 3:14, 16, 17, 18, 21, 22, 29), మానవ తార్కిక సంబంధమైన జ్ఞానము నుండి కాదు (చూ. 1 కొరింథీ. 1:18-31). ఒకటి బయలు పరచడము మీద ఆనుకొనినది అయితే రెండవది మానవ ఆలోచనలు మీద ఆనుకోనినది. ఒకటి దేవునిని ఘనపరుస్తుంటే మరొకటి మానవ ఆలోచనను గొప్పచేస్తుంది.

ఇది ఏమాత్రమూ దేవుని గూర్చి ఉన్న మేధో జ్ఞానమును తక్కువ చేయుటకు కాదు కానీ, కేవలము దైవిక బయలుపాటుని మానవ ఆలోచన, అనుమానము మరియు కనుగొనగలిగే శక్తికు మధ్య వ్యత్యాసము కనుపరుస్తుంది. విశ్వాసులు దేవుని వారి మనసులతో ప్రేమించాలని పిలుపుపొందినవారు ( చూ. యేసు, ద్వితీయో. 6:5ను మత్తయి 22:36-37; మార్కు 12:28-30; లూకా 10:27లలో కోట్ చేయుట) మరియు ఈ సత్యములను వారి పిల్లలకు అందించవలసి ఉన్నది (చూ. ద్వితీయో. 6:7, 20-25).

**1:5 "పవిత్ర హృదయమునుండి కలుగు ప్రేమయే"** పౌలు 1 తిమోతి 1:5లో విశ్వాసులకు ఈ ఆజ్ఞ ఇచ్చుట వెనుక మూడంచుల ఉద్దేశము కలదు.

1. పవిత్ర హృదయము నుండి వచ్చు ప్రేమ
2. మంచి మనస్సాక్షి నుండి వచ్చు ప్రేమ
3. మంచి విశ్వాసము నుండి వచ్చు ప్రేమ

హెబ్రీ బాషలో "హృదయము" జ్ఞానము, భావోద్వేగాలు మరియు పట్టుదలకు (చూ. ద్వితియో. 6:5-6) కేంద్ర స్థానముగా వర్ణింపబడేది. పరిపూర్ణతకు సూచనగా వాడబడేది.

**ప్రత్యేక అంశం: హృదయము (SPECIAL TOPIC: HEART)**

## ప్రత్యేక అంశము: హృదయము (క్రొత్త నిబంధన)

గ్రీకు పదం *కార్డియా* (*kardia*) సెప్తూజింట్ మరియు నూ.నిలలో హిబ్రూ పదం *లెబ్*, *lēb* (BDB 523, KB 513) ను ప్రతిబింబించడానికి ఉపయోగించబడింది. ఇది అనేక విధాలుగా ఉపయోగించబడుతుంది (చూ. బావేర్, ఆర్న్డ్, గింగ్రిచ్ మరియు డాంకర్, *A Greek-English Lexicon* (*ఎ గ్రీక్-ఇంగ్లీష్ లెక్సికన్*), 2 వ ఎడిషన్. పేజీలు 403-404).

1. భౌతిక జీవిత కేంద్రం, వ్యక్తికి ఒక రూపకం (చూ. అపోస్తలుల కార్యములు 14:17; 2 కొరింథీ. 3:2-3; యాకోబు 5:5)
2. ఆధ్యాత్మిక జీవిత కేంద్రం (అనగా నైతిక)
   a. దేవుడు హృదయాన్ని తెలుసు (చూ. లూకా 16:15; రోమా 8:27; 1 కొరింథీ. 14:25; 1 థెస్స. 2:4; ప్రకటన 2:23)
   b. మానవజాతి ఆధ్యాత్మిక జీవితంలో ఉపయోగించబడింది (మత్తయి 15:18-19; 18:35; రోమా 6:17; 1 తిమోతి 1:5; 2 తిమోతి 2:22; 1 పేతురు 1:22)
3. ఆలోచన జీవితం యొక్క కేంద్రం (అనగా, తెలివి, చూ. మత్తయి 13:15; 24:48; అపోస్తలుల కార్యములు 7:23; 16:14; 28:27; రోమా 1:21; 10:6; 16:18; 2 కొరింథీ. 4:6; ఎఫెసీ. 1:18; 4:18; యాకోబు 1:26; 2 పేతురు 1:19; ప్రకటన 18:7; హృదయం 2 కొరింథీ. 3:14- లో మనస్సుతో పర్యాయపదంగా ఉంది. 15 మరియు ఫిలిప్పీ. 4:7)
4. సంకల్పం యొక్క కేంద్రం (అనగా, సంకల్పం, అపోస్తలుల కార్యములు 5:4; 11:23; 1 కొరింథీ. 4:5; 7:37; 2 కొరింథీ. 9:7)
5. భావోద్వేగాల కేంద్రం (చూ. మత్తయి 5:28; అపోస్తలుల కార్యములు 2:26,37; 7:54; 21:13; రోమా 1:24; 2 కొరింథీ. 2:4; 7:3; ఎఫెసీ. 6:22; ఫిలిప్పీ. 1:7)
6. ఆత్మ యొక్క కార్యాచరణ యొక్క ప్రత్యేకమైన ప్రదేశం (చూ. రోమా 5:5; 2 కొరింథీ. 1:22; గలతి. 4:6 [అనగా, మన హృదయాలలో క్రీస్తు, ఎఫెసీ. 3:17])
7. హృదయం మొత్తం వ్యక్తిని సూచించే ఒక రూపకం (చూ. మత్తయి 22:37, లూకా 6:5ను ఉటంకిస్తూ). హృదయానికి కారణమైన ఆలోచనలు, ఉద్దేశ్యాలు మరియు చర్యలు వ్యక్తి యొక్క రకాన్ని పూర్తిగా వెల్లడిస్తాయి. పా.ని నిబంధనల యొక్క కొన్ని అద్భుతమైన ఉపయోగాలను కలిగి ఉంది.

a. ఆది. 6:6; 8:21, "దేవుడు తన హృదయానికి దుఖపడ్డాడు" అని హోషేయా 11:8-9 కూడా గమనించండి

b. ద్వితియో. 4:29; 6:5; 10:12, "మీ హృదయంతో మరియు మీ ఆత్మతో"

c. ద్వితియో. 10:16; Jer. 9:26, "సున్నతి చేయని గుండె" మరియు రోమా 2:29

d. యెహెజ్కేలు 18:31-32, "క్రొత్త హృదయం"

e. యెహెజ్కేలు 36:26, "క్రొత్త హృదయం" వర్సెస్ "రాతి హృదయం" (చూ. యెహెజ్కేలు 11:19; జెకర్యా 7:12)

Copyright © 2014 Bible Lessons International

▣ **"మంచి మనసాక్షినందుండియు"** గ్రీకు పదమైన" మనస్సాక్షి"కి సరిభావము ఇచ్చే ఎటువంటి హెబ్రీ పదము లేదు. ఒకని స్వకీయమునకు చెందినా అవగాహనా మరియు ఆలోచనలు గూర్చి తెలిపే హెబ్రీ పదమైన *ట్సారెబ్* (*tsareb*) తప్ప మరొకటి లేదు. వాస్తవానికి ఈ గ్రీకు పదము అయిదు ఇంద్రియాలకు సూచించే మనస్సాక్షిని ఉద్ఘాటిస్తుంది. ఇది అంతరంగ ఇంద్రియాలను సూచించుటకును వాడబడెను (చూ. రోమా 2:15) . పౌలు విమర్శలలో రెండు సార్లు వాడెను (చూ. అపోస్తలుల కార్యములు 23:1 మరియు 24:16) . అతను తన హృదయపూర్వకముగా కావాలని దేవునికి సంబంధించిన ఎటువంటి కార్యాల్లో కూడా అతిక్రమించలేదు అనుదానిని ఉద్ఘాటిస్తుంన్నది (చూ. 1 కొరింథీ. 4:4).

మనస్సాక్షి అనేది అభివృద్ధి చెందుతున్న విశ్వాసులు యొక్క ఉద్దేశాలు మరియు కార్యాలు. అవి (1) బైబిల్ పై ఆధారపడిన ప్రపంచ దృష్టికోణము (2) అంతరంగమున వసియించు ఆత్మ (3) దేవుని వాక్యము గూర్చిన జ్ఞానము అను వాటిపై ఆధారపడి ఉండును. సువార్తను వ్యక్తిగతముగా స్వీకరించుటచే ఇది సాధ్యపడును.

ఈ అధ్యాయములో పౌలు ఈ పదమును రెండు సార్లు, ఒకటి దేవుని చిత్తము గూర్చిన తన సొంత ఉద్దేశము గూర్చి (చూ. 1 తిమోతి 1:5), మరొకటి స్వీయచిత్తముతో అబద్ధ బోధకులను, హిమేనేయుస్ మరియు అలెక్షాండర్ ను కలిపి తృణీకరించుట (చూ. తీతుకు 1:15)కు వాడెను (చూ. 1 తిమోతి 1:19). అబద్ధ బోధకుల యొక్క మనస్సాక్షి భ్రష్టుపట్టినది (చూ. 1 తిమోతి 4:2).

▣ **"నిష్కపటమైన విశ్వాసము"** ఇక్కడ పేర్కొన్నవాటిని వర్ణించుటకు ఈ విశేషణ పదమును మూడు సార్లు వాడెను. (1) విశ్వాసము ( చూ. 1 తిమోతి 1:5; 2 తిమోతి 1:5) మరియు (2) ప్రేమ (చూ. 2 కొరింథీ. 6:6 మరియు 1 పేతురు 1:22కూడా). అబద్ధ బోధకులను వర్ణించే పదమైన నకిలికి వ్యతిరేక పదములైన స్వచమైన ,నిజమైన ,లేదా నమకమైన అను పర్యాయ పదములు దీనికి కలవు (చూ. 1 తిమోతి 1:19-20).

**1:6-7** ఈ వచనములు అబద్ధబోధకులను యూద వారికీ అనుగునముగా ఇట్టి రీతిగా విభాగించింది

1. నైతిక బోధను అందించు లక్ష్యము నుండి వారు తొలగిపోయారు (చూ.1 తిమోతి 1:5)
2. వారు వీటినుండి పక్కకు తొలగిపోయారు
    a. "ఫలములేని సంభాషణ" (NASB)
    b. "వట్టిమాటలు" (NKJV)
    c. "అర్థములేని మాటలు" (NRSV)

d. “శూన్యమైన ఆలోచనలు” (NJB)

3. ధర్మశాస్త్ర బోధకులగా ఉండాలని వారి ఆశ
4. వారు ధర్మశాస్త్రమును అర్ధముచేసుకోనలేనివారు
5. వారికి అర్ధముకానీ విషయాలుపై చాలా రుడిగా కొలిక్కి వచ్చెదారు
6. వచనములు 9c-10 పది ఆజ్ఞలను ప్రతిబింభిస్తున్నాయి.

అబద్ధ బోధకుల యొక్క దుస్థితి ఏమిటి అనగా

1. వారి ఆత్మీయ గుడ్డితనము, ఇది వారి బట్టి వ్యక్తపరచబడుచున్నది
2. కావాలని వెలుగున తృణీకరించుట, వారి అజ్ఞానమును
3. ఇతరులను తప్పులోనికి నడిపించి వారిని నాశనము చేయడం

**NASB (సవరింపబడిన) వాక్యము: 1:8-11**

**[8]అయితే ధర్మానుకూలముగా దానిని ఉపయోగించిన యెడల ధర్మశాస్త్రము మంచిదని మనమెరుగుదము, [9]ధర్మశాస్త్రము నీతిమంతులకు నియమింపబడినది కాదు అను వాస్తవమును గుర్తెరిగి, అది ధర్మశాస్త్రమునకు విరుద్ధమైనవారికి మరియు అవిధేయులకును, భక్తీహీనులకును మరియు పాపిష్టులకును, అపరిశుద్ధులకును మరియు మతదూషకులకును, పిత్రుహంతకులకును, మాతృహంతకులకును మరియు నరహంతకులకును, [10]వ్యభిచారులకును మరియు స్వలింగ సంపర్కులకును, మనుష్యచోరులకును మరియు అబద్ధీకులకును, అప్రమాణికులకును మరియు హితబోధకునకు విరోధియైనవాడు, [11]ఇది శ్రీమంతుడగు దేవుడు మహిమకలిగిన సువార్తను ప్రకారము నాకు అప్పగింపబడెను.**

**1:8-11** ఇది గ్రీకులో ఒక పెద్ద వాక్యము. ఇది ధర్మశాస్త్రము యొక్క కొనసాగింపబడుచున్న ముఖ్య ఉద్దేశమును ప్రత్యేకముగా జీవితములోని నైతిక విలువలు సంబంధించిన దానిని తెలియపరచుచున్నది

.

**1:8 “ధర్మశాస్త్రము మంచిదని మనమెరుగుదము** ”క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశమును చూడుము.

ప్రత్యేక అంశం: మోషే ధర్మశాస్త్రము గూర్చి పౌలు యొక్క దృక్పధము (SPECIAL TOPIC: PAUL'S VIEWS OF THE MOSAIC LAW)

**ప్రత్యేక అంశం: మోషే ధర్మశాస్త్రము గూర్చి పౌలు యొక్క దృక్పధము**

ఇది మంచిది మరియు దేవుని నుండి వచ్చింది (చూ. రోమా 7:12, 16).

A. ఇది దేవుని నీతికి మరియు అంగీకారానికి సరైన మార్గం కాదు (ఇది ఒక శాపం కూడా కావచ్చు, చూ. గలతీయులు 3). ప్రత్యేక అంశం: మోషే ధర్మశాస్త్రము మరియు క్రైస్తవులు చూడండి.
B. ఇది ఇప్పటికీ విశ్వాసులకు దేవుని చిత్తం ఎందుకంటే ఇది దేవుని స్వీయ-ద్యోతకం (పౌలు తరచుగా విశ్వాసులను ఒప్పించడానికి మరియు/లేదా ప్రోత్సహించడానికి పాత నిబంధనను ఉటంకిస్తాడు)

C. పాత నిబంధన ద్వారా విశ్వాసులకు విషయం తెలియజేయడమైనది (చూ. రోమా 4:23-24; 15:4; 1 కొరింథీ. 10:6,11), కానీ పాత నిబంధన చేత రక్షించబడలేదు (చూ. అపోస్తలుల కార్యములు 15; రోమా 4; గలతీయులు 3 ; హెబ్రీయులు). ఇది పవిత్రీకరణలో పనిచేస్తుంది కాని నీతిమంతులుగా చేయడములో కాదు.

D. ఇది కొత్త ఒడంబడికలో పనిచేస్తుంది:

1. పాపమును చూపించును (చూ. గలతి. 3:15-29)
2. సమాజంలో విమోచన పొందిన మానవాళికి మార్గనిర్దేశం చేస్తుంది
3. క్రైస్తవ నైతిక నిర్ణయాలు తెలియజేస్తుంది

మోషే ధర్మశాస్త్రం గురించి పౌలు యొక్క అభిప్రాయాన్ని అర్థము చేసుకొనే క్రమములో ధర్మశాస్త్రమునకు సంబంధించి, శాపము నుండి (చూ. గలతి. 3:10-13) ఆశీర్వాదమునకు మరియు శాశ్వత స్థిరత్వం వరకు వెళ్ళటలో ఉన్న వేదాంత అంశమే సమస్యకు కారణమవుతుంది. జేమ్స్ స్టీవర్ట్ పుస్తకమైన *ఎ మ్యాన్ ఇన్ క్రైస్ట్* (*A Man in Christ*)లో, పౌలు యొక్క విరుద్ధమైన ఆలోచన మరియు రచనను చూపించాడు:

> "ఆలోచన మరియు సిద్ధాంత వ్యవస్థను నిర్మించటానికి తనను తాను ఏర్పాటు చేసుకుంటున్న వ్యక్తి, అతను ఉపయోగించిన పదాల యొక్క అర్థాలను సాధ్యమైనంత కచ్చితముగా పరిష్కరించాలని మీరు సాధారణంగా ఆశిస్తారు. అతని ప్రముఖ ఆలోచనల పదజాలంలో ఖచ్చితత్వాన్ని లక్ష్యంగా చేసుకోవాలని మీరు ఆశించవచ్చు. రచయిత ఒక పదమును ఒక నిర్దిష్టమైన అర్థము ఒకసారి వాడినట్లైయితే అంతటా అదే అర్థము రావాలి అని మీరు భావిస్తారు. అయితే పౌలు నుండి దీనిని వెతకడం నిరాశ చెందిస్తుంది. అతని పదజాలంలో తరచుగా అనిశ్చలత ఉంటుందే తప్ప నిశ్చలత కాదు. "ధర్మశాస్త్రము పవిత్రమైనది' అని ఆయన వ్రాస్తాడు, 'అంతరంగ పురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రమునందు ఆనందించుచున్నాను' (చూ. రోమా 7:12, 22) కానీ *నోమోస్* (*nomos*) యొక్క మరొక కోణం అతనిని వేరే చోట చెప్పేలా చేస్తుంది, క్రీస్తు మన కొరకు శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను (చూ. గలతి. 3:13)" (పేజి 26).

Copyright © 2014 Bible Lessons International

▣ **"అయితే "** ఇది మూడవ శ్రేణి షరతులతో కూడిన వాక్యము, దీనికి అర్థము సామర్థ్యము, అయితే ఆధారపడిన ప్రక్రియ. ధర్మశాస్త్రము సరైన రీతిలో వాడాలేగాని న్యాయపరమైన ఉద్దేశములతో కాదు ( చూ. రోమా 2:27-29; 7:6; 2 కొరింథీ. 3:6).

**1:9 "ధర్మశాస్త్ర మునకు విరుద్ధమైనవారికి మరియు అవిధేయులకును"** పౌలు తన పత్రికల్లో పాపములకు సంబంధించిన అనేక పట్టికలను ఇమిడిపరచెను (చూ. రోమా 1:29-31; 13:13; 1 కొరింథీ. 5:11; 6:9-10; ఎఫెసీ. 5:5; కొలస్సీ. 3:5; 1 తిమోతి 6:4-5; 2 తిమోతి 3:2-4; తీతుకు 3:3). అవి గ్రీకు నైతికవాదుల (విరాగుల) పాపల పట్టికకు చాల పోలి ఉంటాయి. ఈ పట్టిక ధర్మశాస్త్రము ఇంకా ఎవరికీ వర్తిస్తుందో (అనగా, పాపులు) వివరిస్తుంది. ధర్మశాస్త్రము పాపము విషయమై ముద్దాయి అయినవానికి దేవుని ప్రతినిధి అను అంశము గలతీయుల పత్రిక 3లో మాట్లాడటము జరిగినది.

**ప్రత్యేక అంశం: నూ.నిలో దుర్గుణాలు మరియు సద్గుణాలు (SPECIAL TOPIC: VICES AND VIRTUES IN THE NT)**

### ప్రత్యేక అంశం: నూ.నిలో దుర్గుణాలు మరియు సద్గుణాలు

దుర్గుణాలు మరియు సద్గుణాలు రెండింటి యొక్క జాబితాలు నూ.నిలో సాధారణం. తరచుగా అవి రాబ్బానికల్ మరియు సాంస్కృతిక (స్టోయిక్) జాబితాలను ప్రతిబింబిస్తాయి. విరుద్ధ లక్షణాలను నూ.ని జాబితాలో ఇక్కడ చూడవచ్చు.

| | దుర్గుణాలు | సద్గుణాలు |
|---|---|---|
| 1. పౌలు | రోమా 1:28-32 | ... |
| | రోమా 13:13 | రోమా 12:9-21 |
| | 1 కొరింధీ. 5:9-11 | ... |
| | 1 కొరింధీ. 6:10 | 1 కొరింధీ. 6:6-9 |
| | 2 కొరింధీ. 12:20 | 2 కొరింధీ. 6:4-10 |
| | గలతి. 5:19-21 | గలతి. 5:22-23 |
| | ఎఫెసీ. 4:25-32 | ... |
| | ఎఫెసీ. 5:3-5 | ... |
| | ... | ఫిలిప్పీ. 4:8-9 |
| | కొలస్సీ. 3:5,8 | కొలస్సీ. 3:12-14 |
| | 1 తిమోతి 1:9-10 | ... |
| | 1 తిమోతి 6:4-5 | ... |
| | 2 తిమోతి 2:22a, 23 | 2 తిమోతి 2:22b,24 |
| | తీతుకు 1:7, 3:3 | తీతుకు 1:8-9; 3:1-2 |
| 2. యాకోబు | యాకోబు 3:15-16 | యాకోబు 3:17-18 |
| 3. పేతురు | 1 పేతురు 4:3 | 1 పేతురు 4:7-11 |
| | 2 పేతురు 1:9 | 2 పేతురు 1:5-8 |
| 4. యోహాను | ప్రకటన 21:8; 22:15 | ... |

Copyright © 2014 Bible Lessons International

▣ **"ధర్మశాస్త్రవిరోధులకును"** ఇది "ఆమోదము లేని అధికారము"ను సూచిస్తుంది. ఈ అబద్ధ బోధకులు ధర్మశాస్త్రములోని నైతిక అంశములను తృణీకరించియున్నారు. వారికివారే "ధర్మము" గా ఏర్పాటుచేసుకొనియున్నారు, మనస్సాక్షి లేదు (చూ. 1 తిమోతి 4:2).

▣ **"అవిధేయులకును"** ఇది "అధికారము క్రింద లేని వారు"ను సూచిస్తుంది. వారికివారే అధికారులై యుండగోరుచున్నారు.

▣ **"భక్తిహీనులకును"** ఇది "కావాలని భక్తిలేనివారు"ను సూచిస్తుంది. వారు అజ్ఞానులు కాదు గానీ, స్వకీయముగా గుడ్డితనమును చేకూర్చుకొన్నవారు.

▣ **"పాపిష్టులకును"** దైవికమునకు ఇది వ్యతిరేక పదము. వారు దేవుడు నియమించిన మంచి చెడ్డల నియమావళిని వ్యతిరేకించేవారు.

▣ **"అపరిశుద్ధులకును"** ఇది "పరిశుద్ధతను పాడుచేయడము"ను సూచిస్తుంది. వారు ఆత్మసంబంధులమని చెప్పుకొనినను వారి జీవనశైలి పూర్తిగా లోకమును కనపరచును.

▣ **"పితృహంతకులకును, మాతృహంతకులకును"** ఒకవేళ ఈ పట్టిక సూచించినట్లయితే, అప్పుడు తల్లిదండ్రులు యెడల లోపించిన గౌరవమును/మర్యాదను ప్రతిబింభిస్తుంది (చూ. నిర్గమ. 20:12; ద్వితియో. 5:16).

▣ **"నరహంతకులకును"** పది ఆజ్ఞలలో ఇది అన్యాయము, ముందస్తు ప్రణాళికతో చేసిన హత్యను సూచిస్తుంది (చూ. నిర్గమ. 20:13; ద్వితియో. 5:17).

**1:10 "వ్యభిచారులకును"** ఇది "లైంగికంగా అనైతికము" మరియు నిర్గమ. 20:14 మరియు ద్వితియో. 5:18ను సూచిస్తుండవచ్చును. హద్దులులేని లైంగిక చర్యలు అబద్ధ బోధకుల గుణమును సూచిస్తుంది.

| | |
|---|---|
| **NASB ,NJB** | **"స్వలింగ సంపర్కులకును"** |
| **NKJ**V, **NRSV** | **"సోదోమియులు"** |
| **TEV** | **"లైంగికంగా చెడ్డవారు"** |

**ప్రత్యేక అంశము: స్వలింగ సంపర్కం (SPECIAL TOPIC: HOMOSEXUALITY)**

## ప్రత్యేక అంశం: స్వలింగ సంపర్కం

స్వలింగ సంపర్కాన్ని తగిన ప్రత్యామ్నాయ జీవనశైలిగా అంగీకరించడానికి ఆధునిక సాంస్కృతికలో చాలా ఒత్తిడి

ఉన్నది. అయన సృష్టి కొరకు అయన చిత్తముగా, పరిశుద్ధ గ్రంధములో దీనిని విధ్వంసకరమైన జీవనశైలి అని హేయమైన జాబితలో చేర్చబడింది.

1. ఇది ఫలించి, అభివృధి చేయబడాలి అనే ఆదికాండము 1 యొక్క ఆజ్ఞను ఉల్లంఘిస్తుంది
2. ఇది ఆదికాండము 19 (చూ. 2 పేతురు 2:6-8; యూదా 7) మరియు న్యాయాధిపతులు 19 ఖండించబడింది
3. ఇది అన్యమత ఆరాధన మరియు సంస్కృతిని అభివర్ణిస్తుంది (చూ. లేవీ. 18:22; 20:13; రోమా 1:18-28; మరియు యూదా 1:7)
4. ఇది దేవుని నుండి వేరుగా స్వయం-కేంద్రీకృత స్వాతంత్ర్యాన్ని తెలుపుతుంది (చూ. 1 కొరింథీ. 6:9-10; 1 తిమోతి 1:10)

ఏదిఏమైనప్పటికీ, పడిపోయిన మానవులందరికీ దేవుని ప్రేమ మరియు క్షమాపణను నేను ఉద్ఘాటించి చెబుతాను. స్వలింగసంపర్కం “క్షమించరాని పాపం” కాదు. ఈ ప్రత్యేకమైన పాపం పట్ల క్రైస్తవులకు ద్వేషపూరితంగా మరియు అహంకారంగా వ్యవహరించే హక్కు లేదు, ప్రత్యేకించి మనమందరం తప్పక పాపం చేయుదము, మరియు కొండపైన ప్రసంగములో యేసు చెప్పిన మాటలలో (మత్తయి 5:27-28) మన ఆలోచన మరియు చర్యలో పాపం ఉందని నొక్కి చెప్పెను, లైంగిక పాపాలు విపరీతంగా అధికమగుతాయి అని చెప్పెను. తీవ్రముగా ఖండించడం కన్నా ఈ విషయములో ప్రార్థన, ఆందోళన, సాక్ష్యం మరియు కరుణ చాలా ఎక్కువ పనిచేస్తాయి. దేవుని వాక్యము మరియు ఆయన ఆత్మను మనము అనుమతించినట్లయితే అవి తగిన పని చేయును. ఇది మాత్రమే కాదు, అన్ని లైంగిక పాపాలు (అనగా, వివాహేతర, అదనపు వైవాహిక, అశ్లీలత, పశుసంపర్క), దేవునికి అయిష్టము కలిగిస్తుయి మరియు తీర్పుకు దారితీస్తాయి. లైంగికత అనేది మానవజాతి శ్రేయస్సు, ఆనందం మరియు స్థిరమైన సమాజానికి దేవుడు ఇచ్చిన శక్తివంతమైన బహుమతి. కానీ ఈ విస్తృతమైన, దేవుడు ఇచ్చిన కోరిక తరచుగా తిరుగుబాటుగా, స్వయంగా- కేంద్రీకృతముగా, సుఖం కోరుకునే, “నాకు- ఎలాగైనా ఎక్కువ కావాలి” అనే జీవనముగా మారుతుంది. (చూ. రోమా 8:1-8; గలతి. 6:7-8).

తరచుగా ప్రజలు, “దేవుడు నన్ను ఈ విధంగానే చేసాడు” అని నాతో చెబుతారు. స్వలింగ సంపర్కం యొక్క మూలం (అంటే, జన్యుపరమైనదా లేదా సాంఘీకమైనదా) అనేది మనకు ఇంకా తెలియని నిజం, కాని ఏదిఏమైనా, బైబిల్ మన ఎంపికలకు మార్గనిర్దేశం చేయాలి; ఎంపికలు పరిణామాలను కలిగి ఉంటాయి. భావాలు లేదా వ్యక్తిగత ప్రాధాన్యతల కంటే లేఖనలకు ప్రాధాన్యత ఉంటుంది. మనము దైవిక ద్యోతకం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన విశ్వాస సంఘం, వ్యక్తిగత హక్కులు లేదా స్వేచ్ఛలు బట్టి కాదు.

ముగింపుగా ఒక మాట, క్రైస్తవులలో కొంత శాతం మంది ఈ సమస్యతో పోరాడుతున్నారని సంఘ నాయకునిగా నాకు తెలుసు. సమస్య సహజమైన ప్రవృత్తి కాదు గాని అ చర్య. నా విశ్వవిద్యాలయంలోని కొంతమంది వేదాంత విద్యార్థులు ఇతర లైంగిక సమస్యలతో పోరాడుతున్నారు (ఈ దశలో వారి జీవితంలో చాలా శక్తివంతమైనవి). ఈ ప్రాంతములో (అంటే లైంగిక కోరికలు) వారి కోరికలను పరిమితం (అంటే, సంయమనం) చేయడానికి ఎంచుకునే వారు తప్పనిసరిగా పరిచర్యలో అర్హులైన అభ్యర్థులు. స్వలింగ సంపర్కంతో పోరాడుతున్న వారికి కూడా ఇది వర్తిస్తుంది. ఆలోచన కాదు గాని, ఆ పనే అసలు సమస్య. కొంతమంది ఒకే లింగానికి చెందిన

ఇతరులపై ఎందుకు ఆకర్షితులవుతారు అనేది ఒక రహస్యం. ఈ విషయములో ఎంపిక అనేది ఉంది (అన్ని విషయలలో మాదిరిగా). మన ఎంపికలకు మనము బాధ్యత వహిస్తాము!

దేవుడు ప్రజలను ప్రేమిస్తాడు మరియు అయన స్వరూపం మరియు పోలికలలో తయారైన వారందరి దీర్ఘకాలిక ఆరోగ్యం, ఆనందం మరియు శక్తి కలిగియుండాలని ఆశించును (ఆది. 1:26-27; ప్రత్యేక అంశం: మానవ లైంగికత SPECIAL TOPIC: HUMAN SEXUALITY ను చూడండి). వ్యక్తిగత ఆరోగ్యానికి, ఆనందానికి, సమాజానికి విఘాతం కలిగించే విషయాలు/చర్యలు నిషేదించబడ్డాయి. దేవునికి మనలోని ఉత్తమమైనది కావలెను! మనకేమో మన కోరికలు తక్షణమే నెరవేర్చుకోవాలి! దేవా మా మీద కరుణ చూపుము.

Copyright © 2014 Bible Lessons International

▣ **"మనుష్యచోరులకును "** పది ఆజ్ఞలకు చాలా సమాంతరముగా ఉన్నది అనుటకు మరొక్క సాక్ష్యము. ఇది "నీవు దొంగలించకూడదు" అనేదాని యొక్క రబ్బీనీయుల వ్యాఖ్యాయణము (చూ. నిర్గమ. 20:15; ద్వితియో. 5:19). ఇది బానిసలను తస్కరించుటను సూచిస్తుంది అనిరబ్బీయులు ఉద్ఘాటించియున్నారు (చూ. నిర్గమ. 21:16; ద్వితియో. 24:7), అయినప్పటికీ, అక్కడి సందర్భము లైంగికంగా చెడిపోయినవారిని సూచిస్తుంది (అనగా, బానిస ఆడపిల్లను లైంగికంగా పాడుచేయడం, చూ. ఆమోసు 2:7, లేదా యవ్వన బాలలను స్వలింగ సంపర్క దుర్మార్గము కోసం వాడటం).

▣ **"అబద్ధీకులకును మరియు అప్రమాణికులకును"** "నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము చెప్పకూడదు" అనే వాగ్ధానముకు పోలినదే (చూ. నిర్గమ. 20:16; ద్వితియో. 5:20).

▣ **"మరియు మరి ఏదైనా హితబోధకునకు విరుద్ధమైనవాడు"** దీనిని కూడా మనము పది ఆజ్ఞలకు పోల్చిచూసినట్లయితే ఇది "దొంగలించడానికి "(చూ. నిర్గమ. 20:17; ద్వితియో. 5:21) సూచించవచ్చును. ఏది ఏమైనా, పౌలు ఇదే సాధారణ పద్ధతిలో పాపముల చిట్టాను రోమా 13:9 మరియు గలతి. 5:21లో ముగించెను (అనగా, దొంగతనమును ప్రత్యేకముగా చెప్పలేదు).

▣ **"హితబోధకునకు"** ఈ గ్రీకు పదములోనుండి "పరిశుభ్రత" అను ఆంగ్ల పదము వచ్చును. క్రొత్త నిబంధనలో పదకొండుసార్లు ఈ పదము వాడబడెను; తొమ్మిది సార్లు కాపరి పత్రికలలో వాడబడింది. విశ్వాసులకు ఆత్మీయ ఆరోగ్యము కలిగించే బోధలనుగూర్చి మాట్లాడుతుంది.

ఈ అంశము (విభిన్న పదజాలం అయినప్పటికీ) కాపరి పత్రికలలో తరచూ కనపడే ఒక అంశము (చూ. 1 తిమోతి 1:10; 4:6; 6:3; 2 తిమోతి 1:13; 4:3; తీతుకు 1:9,13; 2:1,2,7). ఈ సందర్భములో ఇది 1 తిమోతి 1:11 లోని "మహిమకలిగిన సువార్త" కు సమాంతరమైనది.

ఈ వాక్యముయొక్క ప్రస్తుత కాలపు అనువర్తనం ఆధునిక విశ్వాసుల "అబద్ధబోధకులను "నిర్వచించగలగాలి. ఏ విధముగా ఒకరు వ్యక్తిగత ప్రాధాన్యత మరియు సంస్కృతి మరియు కీలకమైన సిద్ధాంతపరమైన విషయాలకు మధ్య విభేదిస్తారు? దీనికి సమాధానము అపోస్తలుల సువార్త బోధనలో, ప్రత్యేకముగా క్రీస్తు యొక్క వ్యక్తి మరియు కార్యాలు, అలాగే ఏవిధముగా మానవులు

క్రీస్తుని కార్యాలు నుండి లాభము పొందెదరు, ఏ విధముగా సువార్త వెలుగులోని క్రీస్తుని పోలికలో జీవించాలో తెలియజేసే వాటిలో దొరుకును.

దేవుని సత్యమును వర్ణించే మరియు ఉన్నతిగా తెలియజేసే అనేక పదములు మరియు వాక్యాలలో " హితబోధ" ఒకటి.

1. "దేవుని వాక్కు" (చూ. 1 తిమోతి 4:5; 2 తిమోతి 4:2; తీతుకు 2:5)
2. "ప్రభువుని వాక్కు" (చూ. 1 తిమోతి 6:3; 2 తిమోతి 1:13)
3. "సత్య వాక్కు" (చూ. 2 తిమోతి 2:15)
4. "విశ్వాసపు వాక్కులు" (చూ. 1 తిమోతి 4:6)
5. "బోధన" (చూ. 1 తిమోతి 1:10; 2 తిమోతి 4:3; తీతుకు 1:9; 2:1)
6. "అప్పగిమ్పబడినది" (చూ. 1 తిమోతి 6:20)
7. "సత్యము" (చూ. 2 తిమోతి 1:14; 2:18, 25; 3:7,8; 4:4)
8. "సువార్త" (చూ. 1 తిమోతి 1:11; 2 తిమోతి 2:8, 10, 11)
9. "విశ్వాసము" (చూ. 1 తిమోతి 6:21; 2 తిమోతి 4:7)
10. "లేఖనములు" (చూ. 2 తిమోతి 2:15-16)

**1:11 "మహిమకలిగిన సువార్తను "** నిజానికి దీనికి అర్ధము "దీవింపబడిన దేవుని యొక్క మహిమ యొక్క సువారత." 1 తిమోతి 1:10 లోని "హితబోధనకు" ఇది సమాంతరమైన పదము. దేవుడు ఆయనకు ఎలా సరియగు విధముగా సువార్త మరియు సమంజసమునకానీ రీతిలో (యూదా న్యాయ వ్యవస్థ ) స్పందించాలో అయన బయలుపరచియున్నాడు. క్రీస్తులోని క్రొత్త నిబంధన ఏది విశ్వాసులకు అవసరము మరియు సరైనదో అంతిమంగా తెలియజేయునది (చూ. అపోస్తలుల కార్యములు 15).

మహిమ (*డోక్సా, doxa*) అనే పదము నిర్వచించడం చాల కష్టము. పాత నిబంధనలోని హెబ్రీ పదము *కబోడ్* (*kabod*), ఒక వాణిజ్యపదము, దీనికి అర్ధము "భారభరితము" మరియు విలువైనది మరియు గౌరవించదగినది. దేవుని సన్నిధిని సూచించే *షెకీనా* (*shekinah*) మేఘముతో యెహోవా (YHWH) (చూ. నిర్గమ. 16:7ను వాడినపుడు దీనికి ఒక ప్రత్యేక అర్ధము కలదు .ఈ మేఘము ఒక అగ్నిస్థంబము. అందువలన, *కబోడ్* (*kabod*) మహిమపూరిత, తెలివైన అర్ధభావము (చూ. నిర్గమ. 24:17) పొందుకున్నది. పాత నిబంధనలో దేవున్ని ఉద్ఘటించె మార్గము అగును (చూ. యెషయా 59:19). అందువలనే, యోహాను 1:14 చాల ప్రాముఖ్యమైనదిగా మారెను. యేసు లేదా అయన సువార్త పూర్తిగా పాత నిబంధన దేవునితో, సరిపోల్చబబడెను.

▣ **"శ్రీమంతుడగు దేవుడు"** "శ్రీమంతుడు" అను పదము ఇక్కడ దేవుని కొరకు ఇక్కడ మరియు 1 తిమోతి 6:15లో వాడబడెను. మత్తయి 5లోని ధన్యతలకు కూడా ఇదే పదము ఆంగ్లములో వాడబడెను (అనగా, "సంతోషము ","సంతృప్తి"). ఈ రూపకము వాడుటకు అర్ధము ఏమనగా యెహోవా (YHWH) స్తుతులకు అర్హుడు.

▣ **"నాకు అప్పగించిన" ఇది** *పిస్టేఓ* (*pisteuō*) యొక్క అనిశ్చిత నిష్క్రియాత్మక నిశ్చయార్ధకము. క్రొత్త నిబంధనలోని విశ్వాశము, నమ్మకము అనేవాటికి ఇది సాధారణ పదము. "ఒకరికి ఏదైనా బాధ్యత అప్పగించడం" అను అర్ధము వచ్చునట్లు ఇక్కడ వాడబడెను (చూ. లూకా 16:11; రోమా 3:2; 1 కొరింథీ. 9:17; గలతి. 2:7; 1 థెస్స. 2:4; 1 తిమోతి 1:11 ; తీతుకు 1:3; 1 పేతురు 4:10).

పౌలు తాను లెక్క చెప్పులాగున దేవుడు అతనిని సువార్తకు బానిసగా మార్చెను అని నమ్మెను (చూ. 1 కొరింథీ. 9:17; గలతి. 2:7; 1 థెస్స. 2:4; తీతుకు 1:3).

**NASB (సవరింపబడిన) వాక్యము: 1:12-17**

**[12]నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసునకు కృతజ్ఞుడను, తన పరిచర్యకు నియమించి నమ్మకమైనవానిగా ఎంచినందుకు ,[13]పూర్వము దూషకుడను, హింసకుడను హానికరుడైనను, తెలియక అవిశ్వాసమువలన చేసితిని గనుక కనికరముపొందితిని. [14]మరియు మన ప్రభువు యొక్క కృపయు ,క్రీస్తు యేసునందున్న విశ్వాసము, ప్రేమయు, అధికముగా విస్తరించెను. [15]పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారనమునకు యోగ్యమైనదియునైయున్నది. అట్టి వారిలో నేను ప్రధముడను. [16]అయినను నిత్యజీవితము నిమిత్తము తనను విశ్వసింపబోవువారికి నేను మాదిరిగా ఉండులాగున యేసు క్రీస్తు తన పూర్ణమైన దీర్ఘశాంతమును ఆ ప్రధానపాపినైన నాయందు కనపర్చునట్లు నేను కనికరముపొందితిని. [17]సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును, అద్రుశ్యుడు అయిన అద్వితీయదేవునికి ఘనతయుమహిమయు యుగాయుగాములకు కలుగునుగాక.**

**1:12 "ప్రభువైన క్రీస్తు యేసునకు కృతజ్ఞుడను "**ఇది పౌలు తండ్రికి కాకుండా తన ప్రార్థనను క్రీస్తునకు సంబోధించిన ఒక అరుదైన సందర్భము. ఇక్కడ అలా కావాలని చేయుడానికి గల కారణము అతడు దమస్కు మార్గమున విన్నది యేసుని స్వరము (చూ. అపోస్తలుల కార్యములు 9:4-5; 22:7-8; 26:15). పౌలు యేసుని ఈ క్రింది విషయాల్లో నమ్మెను.

1. బలపరచెను/శక్తినిచ్చెను (చూ. ఫిలిప్పీ. 4:13; 2 తిమోతి 4:17)
2. తనని నమ్మదగిన/విశ్వాసముగల వానిగా యెంచెను
3. పరిచర్యలో పెట్టెను (చూ. అపోస్తలుల కార్యములు 9:15).

ఈ మిగతా పేరాగ్రాఫు అంత కూడా దేవుని ప్రేమ ,క్షమాపణ మరియు పాపి అయిన తనను వాడుకొనుటయందు పౌలుకు ఉన్న ఆశ్చర్యమును గూర్చి ఉన్నది. ఒకవేళ దేవుడు ఇది పౌలుకు చేసినట్లయితే ఆయన ఎవరికైనను అబద్ధబోధకులకునైనను మరియు వారిచేత ప్రభవితమునకు లోనైన వారినైనను కూడా చేస్తాడు. ఇలా సందర్భము మధ్యలో కీర్తిని ప్రస్తావించడము పౌలు యొక్క రచనతీరులోని భాగము. తన వేదాంతమును వివరించే ప్రక్రియలో తరచూ కృతజ్ఞతలు మరియు స్తోత్రములు చెల్లిస్తాడు. పౌలు తన కృతజ్ఞతలు తెలియజేయడానికి తరచూ గ్రీకు పదములైన *యుఖారిస్టేయో* (*eucharisteō*) లేక *యుఖారిస్టియా* (*eucharistia*) ఉపయెగిస్తాడు, కానీ ఇక్కడ వాడిన పదము, "కృప "(ఖారిస్, *charis*) యొక్క మూలపదము నుండి ఇది రూపింపడమైనది. ఈ పదమును పౌలు యొక్క రచనల్లో చూడటము అరుదు (చూ. 1 తిమోతి 1:12; 2 తిమోతి 1:3). ఏదిఏమైన, కొరింథీయులకు వ్రాసిన పత్రికలలో ఈ రెండు పదములు మార్చిమార్చి వాడబడెను. అందువలన, పౌలుకి ఈ రెండు ఎంటువంటి ప్రత్యేకతలు లేకుండానే పర్యాయపదములై యుండవచ్చును.

[ప్రత్యేక అంశము: ధన్య వాదములు (SPECIAL TOPIC: THANKSGIVING)](#)

**ప్రత్యేక అంశం: ధన్య వాదములు**

I. పరిచయము

A. ఇది దేవుని పట్ల విశ్వాసులకు తగిన వైఖరి:

1. క్రీస్తు ద్వారా దేవునికి మన స్తుతి యొక్క మూలం ఇది

a. 2 కొరింథీయులు 2:14

b. 2 కొరింథీయులు 9:15

c. కొలొస్సీయులు 3:17

2. పరిచర్యకు ఇది సరైన ఉద్దేశ్యం, 1 కొరింథీ. 1:4

3. ఇది పరలోకముయొక్క నిరంతర నేపధ్యము:

a. ప్రకటన 4:9

b. ప్రకటన 7:12

c. ప్రకటన 11:17

4. ఇది విశ్వాసుల నిరంతర నేపధ్యము

a. కొలస్సీయులు 2:7

b. కొలస్సీయులు 3:17

c. కొలస్సీయులు 4:2

II. బైబిల్ మెటీరియల్

A. పాత నిబంధన

1. రెండు ప్రాథమిక పదాలు

a. *యదహ్, yadah* (BDB 392, KB 398), అంటే స్తుతించుట

b. *తోడా, todah* (BDB 392, KB 1695), అంటే కృతజ్ఞత. ఇది సాధారణంగా అర్పించే అర్పణలకు ఉపయోగించబడుతుంది (చూ. 2 దిన. 29:31; 33:16)

2. దేవుణ్ణి స్తుతించడానికి మరియు కృతజ్ఞతాస్తుతులులు చెప్పడానికి దావీదు ప్రత్యేక లేవీయులను నియమించాడు. దీనిని సొలొమోను, హిజ్కియా మరియు నెహెమ్యా కొనసాగించారు.

a. 1 దినవృత్తాంతములు 16:4,7,41

b. 1 దినవృత్తాంతములు 23:30

c. 1 దినవృత్తాంతములు 25:3

d. 2 దినవృత్తాంతములు 5:13

e. 2 దినవృత్తాంతములు 7:6

f. 2 దినవృత్తాంతములు 31:2

g. నెహెమ్యా 11:12

h. నెహెమ్యా 12:24,27,31,38,46

3. కీర్తనలు ఇశ్రాయేలీయుల యొక్క స్తుతులు మరియు కృతజ్ఞతాస్తుతులుల సమాహారం.

a. ఒడంబడికకు విధేయత చూపినందుకు యెహోవా దేవునికి ధన్యవాదాలు

1) కీర్తన 107:8

2) కీర్తన 103:1 ఎఫ్

3) కీర్తన 138:2

b. ఆలయానికి వెళ్ళే ఊరేగింపులో కృతజ్ఞతాస్తుతులు ఒక భాగం

1) కీర్తన 95:2

2) కీర్తన 100:4

c. అర్పణలతో కూడిన కృతజ్ఞతాస్తుతులులు

1) కీర్తన 26:7

2) కీర్తన 122:4

d. యెహోవా(YHWH) యొక్క కార్యలకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట

(1) శత్రువుల నుండి విమోచన

(a) కీర్తన 7:17

(b) కీర్తన 18:49

(c) కీర్తన 28:7

(d) కీర్తన 35:18

(e) కీర్తన 44:8

(f) కీర్తన 54:6

(g) కీర్తన 79:13

(h) కీర్తన 118:1,21,29

(i) కీర్తన 138:1

(2) చెర నుండి విమోచన (రూపకం), కీర్తన 142:7

(3) మరణం నుండి విమోచన

(a) కీర్తన 30:4,12

(b) కీర్తన 86:12-13

(c) యెషయా 38:18-19

(4) ఆయన దుర్మార్గులను అణచివేసి నీతిమంతులను ఉద్ధరించును

(a) కీర్తన 52:9

(b) కీర్తన 75:1

(c) కీర్తన 92:1

(d) కీర్తన 140:13

(5) ఆయన క్షమించును

(a) కీర్తన 30:4

(b) యెషయా 12:1

(6) ఆయన తన ప్రజలకు సమకూర్చును

(a) కీర్తన 106:1 ఎఫ్

(b) కీర్తన 111:1

(c) కీర్తన 136:1,26

(d) కీర్తన 145:10

(e) యిర్మీయా 33:11

B. క్రొత్త నిబంధన

1. స్తుతులు మరియు కృతజ్ఞతాస్తుతులులు కోసం ఉపయోగించే ప్రధాన పదము (కొన్ని సూచనలు)

a. *యూఖరిస్టో, eucharisteō* (చూ. 1 కొరింధీ. 1:4,14; 10:30; 11:24; 14:17,18; కొలొస్సీ. 1:3,12; 3:17)

b. *యూఖరిస్టోస్, eucharistos* (చూ. కొలొస్సీ. 3:15)

c. *యూఖరిస్టియా, eucharistia* (చూ. 1 కొరింధీ. 14:16; 2 కొరింధీ. 4:15; 9:11,12; కొలొస్సీ. 2:7; 4:2)

d. *ఖారిస్, charis* (చూ. 1 కొరింధీ. 15:57; 2 కొరింధీ. 2:14; 8:16; 9:15; 1 పేతురు 2:19)

2. యేసు యొక్క ఉదాహరణ

a. ఆయన ఆహారం కోసం కృతజ్ఞతాస్తుతులు తెలిపెను:

(1) లూకా 22:17,19 (1 కొరింధీ. 11:24)

(2) యోహాను 6:11,23

b. జవాబువచ్చిన ప్రార్ధనకు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు తెలిపెను, యోహాను 11:41

3. కృతజ్ఞతాస్తుతులకు ఇతర ఉదాహరణలు

a. దేవుని బహుమతైన క్రీస్తు కొరకు, 2 కొరింధీ. 9:15

b. ఆహారం కోసం

(1) అపోస్తలుల కార్యములు 27:35

(2) రోమా 14:6

(3) 1 కొరింధీయులకు 10:30; 11:24

(4) 1 తిమోతి 4:3-4

c. స్వస్థత కోసం, లూకా 17:16

d. శాంతి కోసం, అపొస్తలుల కార్యములు 24:2-3

e. ప్రమాదం నుండి విడుదల కోసం

(1) అపొస్తలుల కార్యములు 27:35

(2) అపొస్తలుల కార్యములు 28:15

f. అన్ని పరిస్థితులకు, ఫిలిప్పీయులకు 4:6

g. మానవులందరికీ, ముఖ్యంగా నాయకుల కొరకు, 1 తిమోతి 2:1-2

4. కృతజ్ఞతాస్తుతులు యొక్క ఇతర అంశాములు

a. ఇది విశ్వాసులందరికీ దేవుని చిత్తం, 1 థెస్సలొనీకయులు 5:18

b. ఇది ఆత్మతో నిండిన జీవితానికి నిదర్శనం, ఎఫెసీయులకు 5:20

c. దానిని నిర్లక్ష్యం చేయడం పాపము

(1) లూకా 17:16-17

(2) రోమా 1:21

d. ఇది పాపానికి విరుగుడు, ఎఫెసీయులకు 5:4

5. పౌలు యొక్క కృతజ్ఞతాస్తుతులు

a. సంఘము పై ఆయన ఆశీర్వాదము

(1) సువార్తను ప్రకటించినందుకు

(a) రోమా 1:8

(b) కొలస్సీయులకు 1:3-4

(c) ఎఫెసీయులకు 1:15-16

(d) 1 థెస్సలొనీకయులు 1:2

(2) అనుగ్రహింపబడిన కృప కోసం

(a) 1 కొరింథీయులకు 1:4

(b) 2 కొరింథీయులు 1:11; 4:15

(3) సువార్తను అంగీకరించినందుకు, 1 థెస్సలొనీకయులు 2:13

(4) సువార్త వ్యాప్తిలో సహవాసము కోసం, ఫిలిప్పీయులకు 1:3-5

(5) కృపాభివృధి, 2 థెస్సలొనీకయులు 1:3

(6) ఎన్నిక గూర్చిన జ్ఞానం కోసం, 2 థెస్సలొనీకయులు 2:13

(7) ఆధ్యాత్మిక ఆశీర్వాదాల కోసం, కొలస్సీయులకు 1:12; 3:15

(8) ఇవ్వడంలో ఉదారత కోసం, 2 కొరింథీయులకు 9:11-12

(9) నూతన విశ్వాసుల గుర్చిన ఆనందం కోసం, 1 థెస్సలొనీకయులు 3:9

b. ఆయన వ్యక్తిగత కృతజ్ఞతాస్తుతులు

(1) విశ్వాసముంచినందుకు, కొలస్సీయులకు 1:12

(2) పాప బానిసత్వం నుండి విమోచన కోసం, రోమా 7:25; 2 కొరింథీ. 2:14

(3) ఇతర విశ్వాసుల త్యాగపూరిత సేవ కోసం, రోమా 16:4; 2 కొరింథీ. 8:16

(4) కొన్ని కార్యాలు జరగనందుకు, 1 కొరింథీయులకు 1:14

(5) వ్యక్తిగత ఆధ్యాత్మిక వరములు కోసం, 1 కొరింథీయులకు 14:18

(6) స్నేహితుల ఆధ్యాత్మిక వృద్ధికి, ఫిలేమోను 4-5

(7) పరిచర్యకు శారీరక బలం కోసం, 1 తిమోతి 1:12

III. ముగింపు

A. మనము ఒకసారి రక్షింపబడిన తర్వాత దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించడం మన కేంద్ర ప్రతిస్పందన. ఇది కేవలము మాటలతో కూడిన సమ్మతిగా కాదు గాని, కృతజ్ఞతాస్తుతులుతో కూడిన జీవనశైలిగా ఉండాలి.

B. అన్ని విషయాలలో కృతజ్ఞతాస్తుతులు అనేది దేవుని సంరక్షణలో ఉన్న పరిణతి చెందిన జీవితం యొక్క లక్ష్యం (చూ. 1 థెస్స. 5:13-18).

C. కృతజ్ఞతాస్తుతులు అనేది పాత మరియు క్రొత్త నిబంధనల యొక్క పునరావృత అంశము. మీ యొక్క అంశము కూడా ఇదేనా?

Copyright © 2014 Bible Lessons International

**1:13 "దూషకుడను"** ఇది పౌలు మారుమనస్సు పొందకమునుపు యేసును గూర్చి కలిగి ఉన్న నమ్మకము మరియు అవగాహనను సూచిస్తుంది.

▣ **"హింసకుడు మరియు హానికరుడైన వాడు"** (చూ. అపోస్తలుల కార్యములు 8:1-3; 9:1,13,21; 22:4,19; 26:10-11; 1 కొరింథీ. 15:8-9; గలతి. 1:13; ఫిలిప్పీ. 3:6)

▣ **"కనికరముపొందితిని"** ఇది అనిశ్చిత నిష్క్రియాత్మక నిశ్చయార్థకము. హింసించే సౌలుపై దేవునికి/క్రీస్తుకి ఉన్న కనికరము. ఒకవేళ తాను కనికరము పొందుకున్నట్లయితే ,ఎవ్వరైన పొందుకోనవచ్చును. ఇది దేవుని మనస్సుని మరియు అయన పాపులను ఎంత ప్రేమిస్తున్నాడో మరియు కనికరము విస్తరించుచున్నాడో బయలుపరచుచున్నది.

▣ **"తెలియక అవిశ్వాసమువలన చేసితిని"** పాతనిబంధనలో, దహనబలి ద్వారా తెలియక చేసిన పాపములకు ప్రాయశ్చిత్తం పొందవచ్చును (చూ. లేవియఖాండము 16), కానీ స్వచిత్తముగా చేసిన పాపములకు బలియాగము లేదు, ప్రాయశ్చిత్త దినము కూడా లేదు. మనుషులు వారు కలిగియున్న వెలుగు విషయములో దేవుడు వారిని బాధ్యులుగా చేయును అని పౌలు రోమా పత్రికలో ఉద్ఘాటించెను. ఈ సత్యమునకు ఒక మంచి ఉదాహరణ,మోషే ధర్మశాస్త్రకాలములో ధర్మశాస్త్రముని ఉద్దేశించి మానవులు చేసిన ఉల్లంఘునకు దేవుడు వారిని బాధ్యులుగా చేయలేదు (చూ. అపోస్తలుల కార్యములు 17:30; రోమా 3:20,25; 4:15; 5:13,20 ;

7:5,7-8; 1 కొరింథీ. 15:56). ఈ సత్యము దేవుని సువార్త ఎరుగని వారి విషయములో కూడా చూడగలము (చూ. రోమా 1:18-2:29) .వారు కలిగియున్న వెలుగు గూర్చి వారే బాధ్యులు (సృష్టి ఆరంభమునుండి, రోమా 1:18-23 మరియు అంతరంగ నైతిక సాక్ష్యము, రోమా 2:14-15). ఇదే "ప్రత్యేక ప్రత్యక్షత" (అనగా, బైబిల్) వ్యతిరేకమైన "సహజ ప్రత్యక్షత."

**1:14 "మన ప్రభువు యొక్క కృపయు"** రక్షణ విషయములో పౌలు యొక్క వేదాంతములో ముఖ్యమైనది దేవుని స్వభావమే కానీ మానవ క్రియలు గూర్చి కాదు. పడిపోయిన మనుష్యుల యొక్క ఏకైక నిరీక్షణ క్రీస్తునందు వ్యక్తమైన ఏర్పాటుచేయబడిన, కనికరపూర్ణమైన, కృపగల దేవుని స్వభావము (చూ. ఎఫెసీ. 1:3-14; 2:4,8-9).

◙ **"అధికముగా విస్తరించెను"** దీనికి అసలైన అర్ధము ఏమనగా "అధిక సమృద్ధి" (*హుపర్ ప్లేయోనజో*, *huperpleonazō*). పౌలు ద్వారా రూపొందించబడిన *హుపర్* (*huper*) తో ఒక లక్షణం *హపాక్స్ లేగొమేనోన్* (*hapax legomenon*) సమ్మేళనం. పాపము ఎక్కడ అధికమైనదో అక్కడ కృప అధికముగా సమృద్ధి చేయబడెను "(రోమా 5:2).

**ప్రత్యేక అంశము: పౌలు యొక్క "హుపర్" ఉపయోగములు (SPECIAL TOPIC: PAUL'S USE OF "*HUPER*" COMPOUNDS)**

## ప్రత్యేక అంశము :పౌలు యొక్క "హుపర్" ఉపయోగములు

"పైన" లేదా "ఎగువ" అను అర్ధము వచ్చే, గ్రీకు విభక్తి *హుపర్* (*huper*)ను ఉపయోగించి కొత్త పదాలను రూపొందించడానికి పౌలుకి ప్రత్యేకమైన అభిమానం ఉంది. షష్టి విభక్తి (అపాదానం)తో ఉపయోగించినప్పుడు దీని అర్ధం "తరపున." ఇది *పెరి* (*Peri*) వలె, "గురించి" లేదా "సంబంధించినది" అని కూడా అర్ధం వచ్చును (చూ. 2 కొరింథీ. 8:23; 2 థెస్స. 2:18). ద్వితీయా విభక్తితో ఉపయోగించినప్పుడు దీని అర్ధం "పైన," "మించి" లేదా "దాటి" (చూ. A. T. రాబర్ట్‌సన్, *ఎ గ్రామర్ ఆఫ్ ది గ్రీక్ న్యూ టెస్టమెంట్ ఇన్ ది లైట్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ (A Grammar of the Greek New Testament in the Light of Historical Research)*, పేజీలు 625-633). పౌలు ఒక భావనను ఉద్ఘాటించాలనుకున్నప్పుడు, అయన ఈ విభక్తిని సమ్మేళనంలో ఉపయోగించెను. సమ్మేళనాలలో ఈ విభక్తితో పౌలు చేసిన ప్రత్యేక ఉపయోగములు యొక్క జాబితా క్రింది ఉన్నది.

A. *హపాక్స్ లెగోమెనన్*, *Hapax legomenon* (నూతన నిబంధనలో ఒకసారి మాత్రమే ఉపయోగించబడింది)

1. *హుపెరాక్మోస్* (*Huperakmos*), జీవితం యొక్క ప్రధానమైనది దాటి, 1 కొరింథీ. 7:36
2. *హుపెరాక్సానా* (*Huperauxanō*), అధికంగా పెంచడానికి, 2 థెస్స. 1:3
3. *హుపెర్బైనో* (*Huperbainō*), అతిగా లేదా అతిక్రమించడానికి, 1 థెస్స. 4:6
4. *హుపెర్కీనా* (*Huperkeina*), దాటి, 2 కొరింథీ. 10:16
5. *హుపెరెక్టీనా* (*Huperekteina*), అతిగా విస్తరించడం, 2 కొరింథీ. 10:14
6. *హుపెరెంటుగ్చా* (*Huperentugchanō*), మధ్యవర్తిత్వం, రోమా. 8:26
7. *హుపెర్నికా* (*Hupernikaō*), సమృద్ధిగా విజయం సాధించడానికి, రోమా 8:37

8. *హుపెర్ప్లోనాజా* (*Huperpleonazō*), సమృద్ధిగా ఉండటానికి, 1 తిమోతి 1:14

9. *హుపెరుప్సో* (*Huperupsoō*), అత్యున్నత స్థాయికి, ఫిలిప్పీ. 2:9

10. *హుపెర్ఫ్రోన్* (*Huperphroneō*), గంభీరమైన ఆలోచనలు కలిగి, రోమా 12:3

B. పౌలు రచనలలో మాత్రమే ఉపయోగించిన పదాలు.

1. *హుపెరైరోమై* (*Huperairomai*), తనను తాను ఉద్ధరించుకోవటానికి, 2 కొరింథీ. 12:7; 2 థెస్స. 2:4
2. *హుపెర్బాలోంటస్* (*Huperballontōs*), కొలతకు పైన, 2 కొరింథీ. 11:23; (ఇక్కడ మాత్రమే క్రియ విశ్లేషణము, కానీ 2 కొరింథీ. 3:10; 9:14; ఎఫెసీ. 1:19; 2:7; 3:19 లో క్రియా పదము)
3. *హుపెర్బోలే* (*Huperbolē*), గురిని మించి కొట్టడం, అసాధారణమైన కవచం, రోమా 7:13; 1 కొరింథీ. 12:31; 2 కొరింథీ. 1:8; 4:7,17; 12:7; గలతి. 1:13
4. *హుపెరెక్పెరిస్సో* (*Huperekperissou*), అన్ని కొలతలకు మించి, ఎఫెసీ. 3:20; 1 థెస్స. 3:10; 5:13
5. *హుపెర్లియన్* (*Huperlian*), అత్యధిక ప్రమాణము లేదా ప్రధానంగా, 2 కొరింథీ. 11:5; 12:11
6. *హుపెరోచ్* (*Huperochē*), ప్రాముఖ్యత, శ్రేష్ఠత, 1 కొరింథీ. 2:1; 1 తిమోతి. 2:2
7. *హుపెరిరిస్యూ* (*Huperperisseuō*), పుష్కలంగా, రోమా 5:20 (మిడిల్ వాయిస్, సమృద్ధిగా నింపడానికి, పొంగిపొర్లుతూ, 2 కొరింథీ. 7:4)

C. పౌలు ఉపయోగించిన పదాలు మరియు ఇతర నూతన నిబంధన రచయితలలో చాలా అరుదుగా

1. *హుపెరానా* (*Huperanō*), చాలా పైన, ఎఫెసీ. 1:21; 4:10; మరియు హెబ్రీ. 9:5
2. *హుపెరెచ్* (*Huperechō*), శ్రేష్టత, అత్యధికత, రోమా 13:1; ఫిలిప్పీ. 2:3; 3:8; 4:7; 1 పేతురు 2:13
3. *హుపెరాఫానోస్* (*Huperēphanos*), ఊహిస్తూ లేదా అహంకారంతో, రోమా 1:30; 2 తిమోతి 3:2 మరియు లూకా 1:51; యాకోబు 4:6; 1 పేతురు 5:5.

పౌలు గొప్ప పట్టుదల గల వ్యక్తి; విషయాలు లేదా వ్యక్తులు మంచిగా ఉన్నప్పుడు, వారు చాలా మంచివారు మరియు వారు చెడ్డవారుగా అయినప్పుడు, వారు చాలా చెడ్డవారు. ఈ విభక్తి పాపం, స్వయం మరియు క్రీస్తు మరియు సువార్త గురించి తన అతిశయోక్తి భావాలను వ్యక్తపరచటానికి అనుమతించింది.

Copyright © 2014 Bible Lessons International

▣ **"క్రీస్తు యేసునందున్న విశ్వాసము, ప్రేమయు "** ఈ వచనములో చాలా వ్యాఖ్యాయణ పరమైన సమస్యలు ఇమిడి ఉన్నాయి.

1. ఈ సందర్భములోని "ప్రభువు" (1 తిమోతి 1:14) యెహోవా, YHWH (చూ. 1 తిమోతి 1:17) లేదా క్రీస్తును సంబోధిస్తున్నదా? ఈ సందర్భములో యెహోవా (YHWH )అయితేనే సరిపడును.

2. దేవుని కృప బహుమను విశ్వాసము మరియు ప్రేమకు ముడిపెట్టి చూడాలా, ఎందుకనగా అవి క్రీస్తుని బహుమానముల్లో భాగమేగా (చూ. TEV, NJB)?

పౌలు యొక్క మార్పు దేవుని కృప కార్యము (చూ. అపోస్తలుల కార్యములు 9). పౌలు ఎన్నుకొనబడెను మరియు చక్కగా దానికితగినట్టు నడుచుకొనెను. పౌలు యొక్క ప్రతిస్పందనచేత అయన యొక్క స్వచిత్తము భంగము కాలేదు! క్రీస్తు కార్యములు మరియు దేవుని కృప ద్వారా పౌలు యొక్క అవసరతలు తిర్చబడెను. పౌలు పరలోక బహుమానములను పొందుకొన్ని వాటిని ఇతరులకు అందించుటకు జీవించెను.

రక్షణకు దేవుడు అనుగ్రహించు వనరులు క్రీస్తు ద్వారానే వచ్చును అను సంగతిని గమనించవలెను. పడిపోయిన మానవాళికి జీవితములోని ప్రతి భాగములో అవసరమునకు అయన సరిపోయే దేవుని సమాధానము (చూ. 1 తిమోతి 1:15-17).

**1:15 "లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారనమునకు యోగ్యమైనదియునై యున్నది** "కాపరి పత్రికల్లో ఈ వాక్యము ఐదు సార్లు ఉపయోగించబడింది (చూ. 1 తిమోతి 1:15; 3:1, 4:9; 2 తిమోతి 2:11; తీతుకు 3:8). ఇది యేసు "ఆమెన్, ఆమెన్" ("నిజముగా, నిజముగా" లేక "నిశ్చయముగా, నిశ్చయముగా" అని తర్జుమా చేయబడినది) అని వాడినట్లు కొన్ని ప్రాముఖ్యమైన వాక్యలు చెప్పునప్పుడు ఉపయోగించడమైనది.

చాలా మంది పండితులు ఈ వాక్యము ,లేదా ఒక సంకీర్తన, దైవారాధన విషయము లేదా విశ్వాస సంబంధ పరమైన ప్రమనమును పేర్కొనుట సాహిత్య పరముగా పౌలు యొక్క ప్రత్యేక శైలికి నిదర్శనం అని అభిప్రాయపడతారు. మరికొన్ని ప్రదేశాలు 1:17; 3:16; 6:15-16; 2 తిమోతి 2:11-13లలో అది విశ్వాస ప్రమాణములలోని వాక్యములను పేర్కొనెను.

▣ **"మన ప్రభువు యొక్క కృపయు** " ఇది క్రీస్తు పూర్వఉనికిని ఉద్ఘాటిస్తుంది (చూ. యోహాను 1:1,15, 8:57-58, 16:28, 17:5; 1 కొరింథీ. 8:9; ఫిలిప్పీ. 2:6-7; కొలొస్సీ. 1:17; హెబ్రీ. 1:3; 10:5-8), ఆయన దైవత్వముకు సంబంధించిన ఒక సిద్ధాంతపరమైన అంశము (అయన సృజింపబడలేదు కానీ అవతరించియున్నాడు, చూ. సామెతలు 8:22). అబద్ధ బోధకుల యొక్క గ్నోస్టిక్ కోణమునకు ఇది జవాబు ఇస్తుంద. తీతుకు 1:1 వద్ద ప్రత్యేక అంశము: గ్నోస్టిసిజంను చూడుము.

<u>ప్రత్యేక అంశము: పౌలు యొక్క కాస్మోస్ ఉపయోగం (SPECIAL TOPIC: PAUL'S USE OF *KOSMOS*)</u>

**ప్రత్యేక అంశం: పౌలు యొక్క కాస్మోస్ ఉపయోగం (ప్రపంచం)**

పౌలు కాస్మోస్ (*kosmos*) అనే పదాన్ని అనేక విధాలుగా ఉపయోగించెను.

1. సృష్టించబడిన అన్ని క్రమం (చూ. రోమా 1:20; ఎఫెసీ. 1:4; 1 కొరింథీ. 3:22; 8:4,5)
2. ఈ గ్రహం (చూ. 2 కొరింథీ. 1:12; ఎఫెసీ. 1:10; కొలస్సీ. 1:20; 1 తిమోతి 1:15; 3:16; 6:7)
3. మానవులు (చూ. రోమా 3:6,19; 11:15; 1 కొరింథీ. 1:27-28; 4:9,13; 2 కొరింథీ. 5:19; కొలస్సీ. 1:6)
4. మానవులు సంఘటితమై మరియు దేవునికి వేరుగా వ్యవస్థీకృతమై పనిచేయుట (చూ. 1 కొరింథీ. 1:20-21; 2:12; 3:19; 11:32; గలతి. 4:3; ఎఫెసీ. 2:2,12; ఫిలిప్పీ. 2:15; కొలస్సీ. 2:8,20-23).

ఇది యోహాను వాడకాకి చాలా పోలి ఉంటుంది (అనగా, 1 యోహాను 2:15-17)

5. ప్రస్తుత ప్రపంచ రూపురేఖలు (చూ. 1 కొరింథీ. 7:29-31; గలతి. 6:14; ఫిలిప్పీ. 3:4-9 మాదిరిగానే, పౌలు యూదుల రూపురేఖలను వివరించెను)

కొన్ని విధములుగా ఇవి అతివ్యాప్తి చెందుతాయి మరియు ప్రతి వినియోగాన్ని వర్గీకరించడం కష్టం. ఈ పదం, పౌలు ఆలోచనలో కూడా చాలా మందిలాగా, తక్షణ సందర్భం ద్వారా నిర్వచించబడాలి మరియు ముందుగా నిర్ణయించిన నిర్వచనం బట్టి కాదు. పౌలు యొక్క పరిభాష కూడా మార్పుచెందుతు ఉంటుంది (చూ. జేమ్స్ స్టీవర్ట్ యొక్క *ఎ మ్యాన్ ఇన్ క్రైస్ట్, A Man in Christ*). ఆయన వేదాంత నిఘంటువును స్థాపించడానికి ప్రయత్నించలేదు గానీ, క్రీస్తును ప్రకటించడానికే ప్రయత్నించెను.

Copyright © 2014 Bible Lessons International

▣ **"పాపులను రక్షించుటకు"** క్రీస్తు రాకడకు కారణము (చూ. మార్కు 10:45; లూకా 19:10; 1 యోహాను 2:2). ఇదే మరియు సువార్త యొక్క ప్రాధమిక కారణమైన పడిపోయిన మానవాళిక కృప యొక్క ఆవశ్యకత ఇది సూచిస్తుంది (చూ. రోమా 3:9-18,23; 6:23).

▣ **"అట్టి వారిలో నేను ప్రధముడను "** వెలుగు ఎంత గొప్పగా ఉండునో పాపమును గుర్చిన అవగాహనా అంతే గొప్పగా ఉండును (చూ. 1 తిమోతి 1:16; 1 కొరింథీ. 15:9; ఎఫెసీ. 3:8). పౌలు తాను సంఘమును హింసించిన విషయమై అపరాధ భావమును కలిగి యున్నాడు (చూ. అపోస్తలుల కార్యములు 7:58; 8:1; 9:1-2 ; 22:4,19-20; 26:10-11), కాని క్రీస్తు సంపూర్ణము చేసిన పనిని బట్టి పాపులకు అనుగ్రహింపబడిన వసతి ,దేవుని కృప మరియు ప్రేమను బట్టి బలోపేతము చెందినట్లు బావిస్తున్నాడు (చూ. 1 తిమోతి 1:16).

**1:16**

| | |
|---|---|
| **NASB** | **"పూర్ణమైన దీర్ఘశాంతమును"** |
| **NKJV** | **"అన్ని విధాలుగా భరించడం"** |
| **NRSV** | **"అంత్యంత దీర్ఘశాంతం"** |
| **TEV** | **"సంపూర్ణ దీర్ఘశాంతమును"** |
| **NJB** | **"అంతములేని దీర్ఘశాంతమును"** |

"అణచబడిన ఉగ్రతకు "అనే సమ్మేళన పదమైన *మాక్రోస్* (*macros*) మరియు *తుమోస్* (*thumos*))నకు ఇది గ్రీకు పదము. దేవుని గూర్చి మాట్లాడేటప్పుడు సెప్టూజింటుగా పిలువబడే, గ్రీకు పాత నిబంధనలో ఈ పదము వాడబడేది (చూ. సంఖ్యా. 14:18; కీర్తన 86:15; 103:8; యోవేలు 2:13 ; నహూము 1:3). నూతన నిబంధనలోని దేవుని కూడా అభివర్ణిస్తాది (చూ. రోమా 2:4; 9:22; 1 పేతురు 3:20; 2 పేతురు 3:15). ఆయన పిల్లలను అభివర్ణించడానికి కూడా

వినియోగిస్తారు (చూ. 2 కొరింథీ. 6:6; గలతి. 5:22; ఎఫెసీ. 4:2; కొలస్సీ. 1:11; 3:12 ; 2 తిమోతి 3:10; 4:2).

▣ **"నేను మాదిరిగా ఉండులాగున"** క్రైస్తవ్యనికి గొప్ప శత్రువుగా ఉండే వాడు అన్యులకు నమ్మిన అపోస్తలుగా మార్పుచెందిన పౌలు యొక్క రక్షణ చరిత్ర అనంతమైన మరియు సువిశాలమైన దేవుని కృపకు నిదర్శనం. మరొక మాటలో చెప్పాలంటే, పౌలు ఒక్కపుడు దేవుని కనికరము పొందుకొన్న ఒక ఖచ్చితమైన అబద్ధ బోధకుడు!

▣ **"నిత్యజీవితము నిమిత్తము తనను విశ్వసింపబోవువారికి "**యోహాను 17:20-26లో యేసు ఆయన యందు నమ్మకము ఉంచిన వారి కొరకు ప్రార్థించుచుండెను. అయినను యోహాను సువార్త *ఈస్* (*eis*) అనే పదమును మానవాళి విశ్వాసము గూర్చి వాడినప్పటికినీ, పౌలు తరచుగా (చూ. రోమా 4:5,24; 9:33; 10:11; 1 తిమోతి 1:16; అలాగే గమనించండి అపోస్తలుల కార్యములు 9:42; 11:17; 16:31) లేదా కేవలము చతుర్థీ విభక్తి (చూ. గలతి. 3:6; అపోస్తలుల కార్యములు 18:8; 27:25). వీటి మధ్య ఎటువంటి వేదాంత పరమైన వ్యత్యాసము కూడా లేదు (1) లోనికి విశ్వసించడం (*ఈస్, eis*); లో విశ్వసించడం (*ఎన్, en*); యందు విశ్వసించడం (*ఎపి, epi*); లేక విభక్తి లేకుండా చతుర్థీ విభక్తి వాడటం (చూ. 1 యోహాను 5:10).

పౌలు, యోహాను వలెనే *హోటి* (*hoti*) (అనగా, విశ్వసింపబోవువారికి) అని వినియోగిస్తాడు, ఇది విశ్వాసము యొక్క సారాంశమును ఉద్ఘాటిస్తుంది (చూ. రోమా 6:8; 1 థెస్స. 4:14). సువార్త ఏదనగా (1) ఒక వ్యక్తిని స్వాగతించడం (2) విశ్వసించుటకు సత్యములు మరియు (3) జీవించడానికి ఒక జీవితము.

**ప్రత్యేక అంశము: విశ్వాసము, నమ్మకము, లేక విశ్వాస్యత (పిస్టిస్ [నామవాచకం], పిస్టియో [క్రియా], పిస్టోస్ [విశేషణం] (SPECIAL TOPIC: FAITH, BELIEVE, OR TRUST (*Pistis* [NOUN], *Pisteuō,* [VERB], *Pistos* [ADJECTIVE])**

## ప్రత్యేక అంశం: విశ్వాసం, నమ్మకం లేదా విశ్వాస్యత

A. పరిశుద్ధ గ్రంథములో ఇది చాలా ముఖ్యమైన పదం (చూ. హెబ్రీ. 11:1,6). ఇది యేసు ప్రారంభ ప్రసంగము యొక్క విషయం (చూ. మార్కు 1:15). కొత్త నిబంధనకు కనీసం కనీసం రెండు అవసరాలు ఉన్నాయి: పశ్చాత్తాపం మరియు విశ్వాసం (మార్కు 1:15; అపోస్తలుల కార్యములు 3:16,19; 20:21).

B. దీని శబ్దవ్యుత్పత్తి శాస్త్రం

1. పాత నిబంధనలో "విశ్వాసం" అనే పదం అనగా విధేయత, విశ్వసనీయత లేదా నమ్మకత్వం మరియు ఇది దేవుని స్వభావం యొక్క వర్ణన, మనది కాదు.
2. ఇది ఒక హీబ్రూ పదం *(ఎమున్* (*emun*), ఎమునా (*emunah*), BDB 53, అనగా హబక్కూకు 2:4) నుండి వచ్చింది, దీని అర్థం మొదట "ఖచ్చితంగా లేదా స్థిరంగా ఉండాలి." విశ్వాసాన్ని సంరక్షించడం అనగా
   a. ఆహ్వానించే వ్యక్తి (అనగా, వ్యక్తిగత నమ్మకం, విశ్వాసం, చూ. E. 1. క్రింద)
   b. ఆ వ్యక్తి గురించి సత్యాలను నమ్మడం (అనగా, లేఖనములు, చూ. E. 5. క్రింద)

c. ఆ వ్యక్తి లాంటి జీవితాన్ని గడపడం (అనగా, క్రీస్తునుపోలి)

C. దీని పాత నిబంధన వాడకం

అబ్రాహాము యొక్క విశ్వాసం భవిష్యత్ మెస్సీయలో లేదని నొక్కి చెప్పాలి, కాని అయన విశ్వాసము సంతానం మరియు వారసులు పుడతారనే దేవుని వాగ్దానంలో ఉన్నది (చూ. ఆదికాండము 12:2; 15:2-5; 17:4-8; 18:14; రోమా. 4:1-5). అబ్రాహాము ఈ వాగ్దానానికి దేవుణ్ణి విశ్వసించడం ద్వారా మరియు అతని వాక్కు ద్వారా. స్పందించాడు (ప్రత్యేక అంశం చూడండి: నమ్మకం, విశ్వాస్యత, మరియు విశ్వాసము పాత నిబంధనలో వాడుక SPECIAL TOPIC: Believe, Trust, Faith and Faithfulness in the OT). ఈ వాగ్దానం గురించి అతనికి ఇంకా సందేహాలు మరియు ఆందోళనలు ఉన్నాయి, ఇది నెరవేరడానికి పదమూడు సంవత్సరాలు పట్టింది. అతని అసంపూర్ణ విశ్వాసం దేవుడు అంగీకరించాడు. ఆవగింజ పరిమాణం (చూ. మత్తయి 17:20) లేదా మిశ్రమ విశ్వాసం (చూ. మార్కు 9:22-24) అయినప్పటికీ, విశ్వాసంతో ఆయన ఇచ్చిన వాగ్ధానాలకు ప్రతిస్పందించే లోపభూయిష్ట మానవులతో పనిచేయడానికి దేవుడు సిద్ధంగా ఉన్నాడు.

D. దీని నూతన నిబంధన వాడకం

"నమ్మకం" అనే పదం గ్రీకు క్రియ పదము *పిస్టేయో* (*pisteuō* ) లేదా నామవాచకము *పిస్టిస్* (*pistis*) నుండి వచ్చింది, దీనిని ఆంగ్లంలోకి "నమ్మకం," "విశ్వాసం" లేదా "విశ్వాస్యత" అని అనువదించారు. ఉదాహరణకు, యోహాను సువార్తలో నామవాచకము కనబడదు, కానీ క్రియ తరచుగా ఉపయోగించబడుతుంది. యోహాను 2:23-25లో, జనసంద్రము నజరేయుడైన యేసు పట్ల మెస్సీయగా చూపిన నిబద్ధత యొక్క యధార్థత గురించి అనిశ్చితి ఉంది. "నమ్మకం" అనే పదం యొక్క ఈ మిదిమిడి వాడకానికి ఇతర ఉదాహరణలు యోహాను 8:31-59 మరియు అపోస్తలుల కార్యములు 8:13, 18-24లో ఉన్నాయి. నిజమైన బైబిల్ విశ్వాసం ప్రారంభ ప్రతిస్పందన కంటే ఎక్కువ. ఇది శిష్యత్వ ప్రక్రియను అనుసరించాలి (మత్తయి 13:20-23, 31-32; 28:19-20).

E. విభక్తులతో దీని ఉపయోగం

1. *ఈస్ (eis)* అంటే "లోకి." ఈ ప్రత్యేకమైన నిర్మాణం విశ్వాసులు యేసుపై నమ్మకం/విశ్వాసం ఉంచడాన్ని నొక్కి చెబుతుంది

    a. అతని పేరులోకి (యోహాను 1:12; 2:23; 3:18; 1 యోహాను 5:13)

    b. ఆయనలోకి (యోహాను 2:11; 3:15,18; 4:39; 6:40; 7:5,31,39,48; 8:30; 9:36; 10:42; 11:45,48; 12:37,42; మత్తయి 18:6; అపోస్తలుల కార్యములు 10:43; ఫిలిప్పీ. 1:29; 1 పేతురు 1:8)

    c. నాలోకి (యోహాను 6:35; 7:38; 11:25,26; 12:44,46; 14:1,12; 16:9;

17:20)

d. కుమారుని లోనికి (యోహాను 3:36; 9:35; 1 యోహాను 5:10)

e. యేసులోకి (యోహాను 12:11; అపోస్తలుల కార్యములు 19:4; గల. 2:16)

f. వెలుగులోకి (యోహాను 12:36)

g. దేవునిలోకి (యోహాను 14:1)

2. *ఇవ్* (*ev*) అంటే యోహాను 3:15లో ఉన్నట్లుగా "లో"; మార్కు 1:15; అపోస్తలుల కార్యములు 5:14

3. *ఎపి* (*epi*) అంటే "లోపల" లేదా "పైన" అని అర్థం. మత్తయి 27:42; అపోస్తలుల కార్యములు 9:42; 11:17; 16:31; 22:19; రోమా 4:5,24; 9:33; 10:11; 1 తిమోతి 1:16; 1 పేతురు. 2:6లో ఉన్నట్లుగా

4. యోహాను 4:50లో ఉన్నట్లుగా విభక్తి లేకుండా చతుర్థీ విభక్తి  గలతి. 3:6; అపోస్తలుల కార్యములు 18:8; 27:25; 1 యోహాను 3:23; 5:10

5. *హోటి (hoti*), అంటే "నమ్మకం" అంటే ఏ విషయమును నమ్మాలో తెలియజేస్తుంది

a. యేసు దేవుని పరిశుద్ధుడు (యోహాను 6:69)

b. యేసు నేనే (యోహాను 8:24)

c. యేసు తండ్రిలో ఉన్నాడు మరియు తండ్రి ఆయనలో ఉన్నాడు (యోహాను 10:38)

d. యేసు మెస్సీయ (యోహాను 11:27; 20:31)

e. యేసు దేవుని కుమారుడు (యోహాను 11:27; 20:31)

f. యేసును తండ్రి పంపెను (యోహాను 11:42; 17:8,21)

g. యేసు తండ్రితో ఒకడు (యోహాను 14:10-11)

h. యేసు తండ్రి నుండి వచ్చెను (యోహాను 16:27,30)

i. "నేను" అని తండ్రి ఒడంబడిక పేరులో యేసు తనను తాను గుర్తించుకొన్నెను (యోహాను 8:24; 13:19)

j. మనము ఆయనతో జీవిస్తాము (రోమా 6:8)

k. యేసు చనిపోయి మరలా లేచెను (1 థెస్స. 4:14)

Copyright © 2014 Bible Lessons International

▣ **"నిత్యజీవితము "** యోహాను యొక్క వేదాంతములో తరచూ కనబడదే ముఖ్యంశము నిత్య జీవితము (*జోఏన్ అయోనియోన్, zōen aiōnion*) .ఇది ప్రస్తుతకాల వాస్తవము అదే సమయమున కుమారుని ద్వారా తండ్రియందు (ఉదా.  యోహాను 17:2-3) విశ్వసించే వారి భవిష్యత్తు నిరీక్షణ అయియున్నది (ఉదా. యోహాను 3:16,36; 5:24; 6:47,54).

పౌలు ఈ పదము ఇటువంటి జీవితమును ఉద్ఘాటించుచున్నాడు (1) నూతన శకము (2) ;దేవుని రాజ్యము ;లేదా (3) పునరుద్ధణ జీవితము (చూ. రోమా 2:7; 5:21; 6:22,23; గలతి. 6:8; 1 తిమోతి 1:16; తీతుకు 1:2; 3:7) .దేవుడు మాత్రమే నిత్యజీవి ,దేవుడు మాత్రమే జీవము ఇవ్వగలడు. ఆయన కుమారుని విశ్వసించు వారికిఆ నిత్యజీవమును అనుగ్రహించును.

**1:17 "రాజైయుండి"** ఈ కీర్తి 6:15-16కు సమాంతరంగా ఉంటుంది. ఇది తదుపరి సమాజమందిరముల యొక్క బాషను ("విశ్వానికి రాజు") మరియు చెదిరిపోయిన యూదుల ("నిత్యజీవము "అనే పదము దేవుని గూర్చి చెప్పడానికి ఫిలోకి చెందినా అలెక్జాండర్ వాడేవాడు)ను ప్రతిబింభిస్తుంది

పౌలు తాను 1 తిమోతి 3:16; 6:15-16 మరియు 2 తిమోతి 2:11-13లో చేసినట్లుగా ఆది సంఘము వాడే ఒక విశ్వాస ప్రమాణము లేదా కీర్తనలో భాగమును ఉటంకిస్తూ చేసే ఆస్కారము ఎక్కువ ఉన్నది.

▣ **"నిత్యజీవితము** "శక్తివంతమైన నాలుగు విశేషణ పదములలో ఇది మొదటి పదము, 1 తిమోతి 1:16లో వాడిన" నిత్య జీవితము" విశేషణ పదములకు పోలినద. ఇది కూడా కాకపోతే ఇక్కడ దేవుని వర్ణించుటకు వాడబడినది .నిజానికి "యుగాములకు " (*అయోనియన్, aiōnion*) సూచిస్తుంది, నిత్యజీవం లేదా అక్షయత లేదా రెండు యుగాములు అను యూదుల ఆలోచనైయున్న దానిని ఉద్ఘాటించే రుపకమై యుండవచ్చు.

1. స్వతంత్రత లేదా తిరుగుబాటు (దేవదూత మరియు మానవుడు) గల ప్రస్తుత చెడ్డ కాలము
2. మెస్సయ్య ద్వారా అమలుచేయబడనైయున్న మరియు రానున్న కాలములో ఆత్మ ద్వారా అనుగ్రహింపబడునున్న వాగ్ధానము చేయబడిన నీతియుగము

1తిమోతి 6:17వద్ద ప్రత్యేక అంశమును చూడుము.

యేసుని రెండు రాకడలు, మొదటిది రక్షకుడు మరియు తరువాతది రాజు, ప్రభువు మరియు న్యాయాధిపతిగా అను రెండు యుగాములు గూర్చిన యూదుల నిరీక్షణ ఒకదానితో మరొక్కటి ఎదురు అవ్వడమచే ప్రస్తుత కాలములో నిత్యజీవం గూర్చి "వచ్చినది మరియు ఇంకా రాలేదు" అనే స్తంభన ఏర్పడింది.

▣ **"అక్షయుడును** "ఎట్టిరీతిలో కూడా ఇది" చెడిపోనిది." ఇది నిత్యజీవి మరియు ఏకైక నిత్యవాసిని (హెబ్రీ క్రియా పదము" ఉండువాడు " నుండి వచ్చు యెహోవా, చూ. నిర్గమ. 3:14, 2 తిమోతి 1:2 వద్ద ప్రత్యేక అంశము: దైవత్వమునకు పేర్లును చూడుము) రూపకముగా సూచిస్తుంది. దేవునిలో మాత్రమే జీవము ఉన్నది (చూ. రోమా 1:23; 1 తిమోతి 1:17; 6:16). ప్రతి జీవితము కూడా దేవుని నుండి బయలువచ్చి మరియు పరిచారమునకు కట్టుబడి ఉన్నది. ఇది కేవలము తండ్రి యొక్క కృప మరియు క్రీస్తుని కార్యమై (చూ. 2 తిమోతి 1:10), మరియు ఆత్మ యొక్క పరిచర్యగా ఉన్నది.

▣ **"అద్రుశ్యుడను "** ఆత్మీయ సంబంధముగా లేదా అద్రుశ్య దేవుడైన యెహోవాను (దృశ్యాములు లేని, చూ. నిర్గమ . 33:20; ద్వితీయో. 4:15; 1 తిమోతి 6:16). సూచిస్తూ వాడబడియుండవచ్చు. దేవుడు సర్వ సృష్టిలో ఉన్న నిత్యఆత్మయైన వాడు!

▣ **"అద్వితీయదేవునికి** "యూదుల ఒక్కడే దేవుడు అనే నమ్మకమును ఉద్ఘాటించుచున్నది. ఈ అంశము బైబిల్లోని ప్రత్యేకమైన ప్రపంచ దృష్టికోణమైయున్నది. బైబిల్ మానవాళికి పంచేంద్రియాలకు మించిన విశ్వాస దృక్పధమును అందిస్తుంది.

1. ఒక్కడే దేవుడు (చూ. ఆది. 1:1; నిర్గమ. 8:10; 9:14; ద్వితియో. 4:35-39; 1 సమూ. 2:2; 2 సమూ. 7:22; 22:32; 1 రాజులు 8:23; కీర్తన 86:8,10; యెషయా 43:11; 44:6,8; 45:6-7,14,18,21-22; 46:5,9; యిర్మియా 2:11; 5:7; 10:6; 16:20).
2. ఆయన వ్యక్తిగత, సృష్టికర్త మరియు విమోచన దేవుడు (చూ. ఆదికాండము 1-2; 3:15; కీర్తన 103-104).
3. ఆయన మెస్సయ్యా ద్వారా నిరీక్షణ మరియు పునరుద్ధరణ వాగ్దానము ఇచ్చువాడు (చూ. యెషయా 53).
4. మెస్సయ్యా యందు విశ్వాసము తిరుగుబాటు ద్వారా ఏర్పడిన అగదమును పుడ్చును (సువార్త).
5. మెస్సయ్యా యందు విశ్వాసముంచువారు నిత్యజీవితమును పొందెదరు (సువార్త).

ది టెక్టాస్రెసెప్టుస్, గ్రీకు అశాస్త్రీయ తాళపత్రాలను అనుకరిస్తూ א[c], D[c], K, L, మరియు P, "తెలివైన" (NKJV, "జ్ఞానవంతుడు దేవుడే") అని జత చేస్తుంది. ఈ అదనంగా గ్రీకు తాళపత్రాలైన א *, A, D*, F, G, మరియు H*లో కనుగొనలేము. ఇది రోమా 16:27 నుండి బహుశా పత్రములను వ్రాసిన వారి సవరనైయుండవచ్చు. The UBS[4] చిన్న వచనానికి "A" రేటింగ్ (కొన్ని) ఇస్తుంది.

▣ **"ఘనతయుమహిమయు యుగాయుగాములకు కలుగునుగాక"** ప్రాధమికముగా పాత నిబంధన పదమైన *కబోద్* (*kabod*)కు ఇది అర్ధముగా ఉన్నది (చూ. 1 తిమోతి 1:11). ఇతర స్తుతులతో అనేక సందర్భములలో ప్రకటన గ్రంధముయందు వాడబడింది (చూ. 1 తిమోతి 4:9,11; 5:12,13; 7:12).

పాత నిబంధన కాలములో ఇది" మహిమ "(*కబోద్, kabod*) సర్వసాధారణముగా వాడబడిన హెబ్రీ పదము, వాస్తవానికి ఇది ఒక వాణిజ్య పదము, "అతి బరువైన" అని అర్ధము వచ్చే ఒక జంట కొలమానమును సూచిస్తుంది .తరచుగా దేవుని మహిమను వ్యక్తపరచడానికి ఈ పదమునకు కాంతివంతమైన అనే భావము కూడా చేర్చబడుతుంది (చూ. నిర్గమ. 15:16; 24:17; యెషయా 60:1-2). ఆయన మాత్రమే ఘనతకు మరియు మహిమకు అర్హుడు. ఆయనను అర్ధము చేసుకోవడము పడిపోయిన మానవాళికి కష్టతరమైనది (చూ. నిర్గమ. 33:17-23; యెషయా 6:5). కేవలము క్రీస్తు ద్వారానే దేవున్ని మనము గ్రహించగలము (చూ. యిర్మియా 1:14; మత్తయి 17:2; హెబ్రీ. 1:3; యాకోబు 2:1).

ఈ" మహిమ "అను పదము అర్ధము చేసుకోవడానికి కొంచె కష్టతరమైనది.

1. "దేవుని నీతివంతమునకు" సమాంతరమైన పదమైయుండవచ్చు
2. దేవుని "పరిశుద్ధత" లేదా "పరిపూర్ణత"ను సూచిస్తుండవచ్చు
3. మానవాళి రూపింపబడిన దేవుని స్వరూపమును సూచిస్తుండవచ్చు (చూ. ఆది. 1:26-27; 5:1; 9:6), కానీ ఇది తరువాతి కాలములో మానవాళి తిరుగుబాటు ద్వారా కనుమరుగైయింది (చూ. ఆది. 3:1-22)

అయన ప్రజలతో ఉన్న యెహోవా దేవుని సన్నిధిని సూచించడానికి మొదట వాడబడింది (చూ. నిర్గమ. 16:7,10; లేవి. 9:23; సంఖ్యా. 14:10).

▣ **"యుగయుగములకు కలుగునుగాక "** ఇది నిత్యజీవితమును సూచించే "యుగయుగములు "అనే రూపకము. ఇదే పదము 1 తిమోతి 1:16లో "నిత్య జీవితము" మరియు 1 తిమోతి 1:17లో "నిత్య రాజు"నకు వాడబడింది.

**ప్రత్యేక అంశం: ఎప్పటికీ (గ్రీకు పదబంధము ) (SPECIAL TOPIC: FOREVER (GREEK IDIOM))**

### ప్రత్యేక అంశం: ఎప్పటికీ (గ్రీకు జాతీయము)

"యుగాలకు" ఒక గ్రీకు పదబంధముతో కూడిన వాక్యము (చూ. లూకా 1:33; రోమా 1:25; 11:36; 16:27; గలతి. 1:5; 1 తిమోతి 1:17), ఇది హెబ్రూ *ఓలం* (*olam*)ను ప్రతిబింభించవచ్చును. రాబర్ట్ బి. గిర్డ్‌ల్‌స్టోన్, *సినోనిమ్స్ ఆఫ్ ద ఓల్డ్ టెస్మెంట్* (*Synonyms of the Old Testament*) పేజీలు 319-321, మరియు ప్రత్యేక అంశం: ఎప్పటికీ (*ఓలం, 'olam*) ను చూడండి.

ఇతర సంబంధిత పదబంధాలు "యుగములకు" (చూ. మత్తయి 21:19; మార్కు 11:14; లూకా 1:55; యోహాను 6:58; 8:35; 12:34; 13:8; 14:16; 2. కొరింథీ. 9:9) మరియు "యుగాల యుగం" (చూ. ఎఫెసీ. 3:21). ఈ గ్రీకు భాషలో "ఎప్పటికీ" అనే జాతీయముల తేడా లేదు. "యుగాలు" అనే పదం రాబ్బానికల్ వ్యాకరణ నిర్మాణం యొక్క అలంకారిక అర్థంలో "ఘనతకు బహువచనము" కావచ్చు లేదా ఇది యూదుల అర్థంలో "దుష్ట యుగం", "రాన్నున యుగము", "నీతిమంతుల యుగము" అనే భావనను సూచిస్తుండ వచ్చును. (ప్రత్యేక అంశం: ఈ యుగం మరియు రాబోయే యుగంను చూడండి).

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఆమెన్** "ప్రత్యేక అంశము 1 తిమోతి 6:16లో చూడుము

### NASB (సవరింపబడిన) వాక్యము: 1:18-20

**18నా కుమారుడువైన తిమోతీ, నీవు విశ్వాసమును మంచి మనస్సాక్షియు కలిగినవాడవై, నిన్నుగూర్చి ముందుగా చెప్పబడిన ప్రవచనముల చొప్పున ఈ మంచి పోరాటము పోరాడవలెనని వాటినిబట్టి యీ ఆజ్ఞను నీకు అప్పగించుచున్నాను. 19అట్టి మనస్సాక్షిని కొందరు త్రోసివేసి, విశ్వాసవిషయమై ఓడ బద్దలై పోయినవారివలె చెడియున్నారు. 20వారిలో హుమెనైయును అలెక్సంద్రును ఉన్నారు; వీరు దూషింపకుండ శిక్షింపబడుటకై వీరిని సాతానునకు అప్పగించితిని.**

**1:18 "ఆజ్ఞను"** పౌలు ఈ అధ్యాయములో రెండు సైనిక పదములను వాడెను: (1) "ఆజ్ఞ" (1 తిమోతి 1:3,5,18) మరియు (2) "మంచి పోరాటమును పోరాడు" (1 తిమోతి 1:18; చూ. 2 కొరింథీ. 10:3-6; ఎఫెసీ. 6:10-17). ఈ భాగము (అనగా, 1 తిమోతి 1:18-20), 1 తిమోతి 1:3-7లో ఉన్న అబద్ధ బోధకులను గూర్చిన వేదాంత అంశమునకు మరల తీసుకుని వెళ్తుంది.

| | |
|---|---|
| **NASB ,TEV** | **"అప్పగించుచున్నాను"** |
| **NKJV** | **"సమర్పణ"** |

**NRSV ,NJB** **“ఇచ్చుచున్నాను”**

ఇది *పారాటితేమి* (*paratithēmi*) యొక్క వర్తమాన మధ్య నిశ్చయార్ధకము. యేసు ఏరీతిగా అయితే సువార్త పనిని పౌలుకి అప్పజెప్పియున్నారో, అదే విధముగా పౌలు సువార్త పనిని నమ్మకమైన వారికి ఇవ్వవలసియుండగా (చూ. 1 తిమోతి 6:20; 2 తిమోతి 1:14, యేసు దానిని అతనికి అప్పగించినట్లే , చూ. 2 తిమోతి 1:12) తిమోతికి అప్పచెప్పెను (చూ. 2 తిమోతి 2:2).

ఈ పదము ఈ విధముగా ఉపయోగింపబడిందంటే

1. లూకా 23:46లో యేసు తనను తాను తండ్రికి అప్పచెప్పుకొనుట
2. అపోస్తలుల కార్యములు 14:23 లో విశ్వాసులను దేవునికి అప్పచెప్పుట
3. అపోస్తలుల కార్యములు 20:32 లో పౌలు విశ్వాసులను దేవునికి అప్పచెప్పుట
4. 2 తిమోతి 2:2లో కొత్త తరమును విశ్వాసులకు అప్పచెప్పుట

▣ **“నిన్నుగూర్చి ముందుగా చెప్పబడిన ప్రవచనముల చొప్పున”** తిమోతి ఆత్మీయ బహుమతి మరియు లిస్త్రాలోని సంఘం ద్వారా హస్త నిక్షేపణ సమయమున ప్రవచన ఉద్ఘటమును పొందెను (చూ. 1 తిమోతి 4:14). ఈ వాక్యము (1) “నిన్ను గూర్చి” (చూ. NRSV) లేదా (2) “నీ యొద్దకు నడిపింపబడి” (చూ. RSV) ని కూడా సూచిస్తుండవచ్చు.

**ప్రత్యేక అంశము: నూతన నిబంధన ప్రవచనము (SPECIAL TOPIC: NEW TESTAMENT PROPHECY)**

## ప్రత్యేక అంశము: నూతన నిబంధన ప్రవచనము

I. ఇది ఏమాత్రము పాత నిబంధన ప్రవచనము వంటిది కాదు (BDB 611, KB 661; ప్రత్యేక అంశము: ప్రవచనం [పా.ని]ను చూడండి), ఎందుకనగా అందులో యెహోవా (YHWH) దేవుని నుండి బయలుపరచబడి మరియు ప్రేరేపింపబడి రబ్బీనికల్ భాష విధానముతో వ్రాసి యున్నారు (చూ. అపోస్తలుల కార్యములు 3:18,21; రోమా 16:26). ప్రవక్తలు మాత్రమే లేఖనములను వ్రాయగలరు.
   A. మోషే ప్రవక్తగా పిలువబడ్డాడు (చూ. ద్వితీయో. 18:15-21).
   B. చరిత్ర పుస్తకములు (యెహోషువా- రాజులు [రూతు తప్పించి] “మునుపటి ప్రవక్తలు” గా పిలువబడేవారు (చూ. అపోస్తలుల కార్యములు 3:24)
   C. ప్రవక్తలు దేవుని నుండి సమాచారము అందించే ప్రక్రియలో ప్రధాన యాజకుల స్థానము కూడా పొందేవారు (చూ. యెషయా - మలాకి).
   D. హెబ్రూ బైబిల్ విభాగములో “ప్రవక్తలు” రెండవ భాగములో ఉంటారు (చూ. మత్తయి 5:17; 22:40; లూకా 16:16; 24:25,27; రోమా 3:21).

II. నూతన నిబంధనలో ఈ అంశము అనేక రీతులుగా వాడబడింది.
   A. పాత నిబంధన ప్రవక్తలు మరియు వారి ప్రేరేపింపబడిన సందేశమును సూచిస్తూ (చూ. మత్తయి

2:23; 5:12; 11:13; 13:14; రోమా 1:2)

B. ఒక సమూహపు గుంపు లేదా ఒకరు వ్యక్తిగతముగా పొందిన సందేశము (అనగా, ప్రాథమికముగా పాత నిబంధన ప్రవక్తలు ఇశ్రాయేలీయులతో మాట్లాడేవారు).

C. దేవుని రాజ్యముని ప్రకటించిన బాప్తీస్మము ఇచ్చు యోహాను (చూ. మత్తయి 11:9; 14:5; 21:26; లూకా 1:76) మరియు యేసును సూచిస్తుండవచ్చు (చూ. మత్తయి 13:57; 21:11,46; లూకా 4:24; 7:16; 13:33; 24:19). యేసు తాను ప్రవక్తలకంటే గొప్పవాడు అని చెప్పెను (చూ. మత్తయి 11:9; 12:41; లూకా 7:26).

D. నూతన నిబంధనలోని ఇతర ప్రవక్తలు

1. లూకా సువార్తలో నమోదు చేయబడిన యేసుని జీవితములోని ప్రారంభ విషయాలు (అనగా, మరియా యొక్క జ్ఞాపకాలు)
   a. ఎలీసబెతు (చూ. లూకా 1:41-42)
   b. జెకర్యా (చూ. లూకా 1:67-79)
   c. సుమెయోను (చూ. లూకా 2:25-35)
   d. అన్న (చూ. లూకా 2:36)
2. విరుద్ధ ప్రవచనములు (చూ. కయప, యోహాను 11:51)

E. సువార్త ప్రకటించు వారిని సూచిస్తూ (1 కొరింథీ. 12:28-29; ఎఫెసీ. 4:11లలో వరములను గుర్చిన పట్టికలో కూడా ఇవ్వబడింది)

F. సంఘములో కొనసాగుతున్న ఏదైనా వరమును సూచిస్తుండవచ్చు (చూ. మత్తయి 23:34; అపోస్తలుల కార్యములు 13:1; 15:32; రోమా 12:6; 1 కొరింథీ. 12:10,28-29; 13:2; ఎఫెసీ. 4:11). కొన్ని సార్లు ఇది స్త్రీలను కూడా సూచిస్తుండవచ్చు (చూ. లూకా 2:36; అపోస్తలుల కార్యములు 2:17; 21:9; 1 కొరింథీ. 11:4-5).

G. ప్రకటన గ్రంధము అంతమునుగూర్చిన పుస్తకములలోని భాగమును సూచిస్తుండవచ్చు (చూ. ప్రకటన 1:3; 22:7,10,18,19).

III. నూతన నిబంధన ప్రవక్తలు

A. ఇవి పాత నిబంధన ప్రవక్తలవలె ప్రేరేపింపబడిన విషయాలు బయలుపరచవు (అనగా, లేఖనము). ఈ వాక్యము వాస్తవము అవడానికి కారణము, ఇందులో కనబడే "విశ్వాసము" (అనగా, పరిపూర్ణ సువార్త యొక్క భావము) అపోస్తలుల కార్యములు 6:7; 13:8; 14:22; గలతి. 1:23; 3:23; 6:10; ఫిలిప్పీ. 1:27; యూదా 3,20లో వాడిన పదమును బట్టియే.

యూదా 3లో వాడిన వాక్యము "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచ్చు"ను బట్టి ఈ భావమును మనం అర్థం చేసుకోవచ్చు. "ఒక్కసారే "అనునది క్రైస్తవ సత్యములు, సిద్ధాంతములు, అంశములు, ప్రపంచ దృష్టికోణములను సూచిస్తుంది. ఈ ఒక్కసారే అనే ఉద్ఘాటన నూతన నిబంధనలో బయలుపరచబడిన రచనలు తప్ప

మరేదియు అ తరువాత లేదా ఆ ముందు వచ్చినవాటిని ప్రేరేపింపబడిన రచనలుగా అంగికరించవోవడానికి బైబిల్ ఆధారితమైన వేదాంతమునకు కారణము (ప్రత్యేక అంశము: ప్రేరేపణ చూడుము). అనేక కష్టతరమైన, అనిశ్చిత మరియు అర్థముకాని విషయాలు నూతన నిబంధనలో ఉన్నపటికిని (ప్రత్యేక అంశము: తూర్పు సాహిత్యం [బిబ్లికల్ వైరుధ్యాలు]ను చూడండి. విశ్వాసులు విశ్వాసము ద్వారా నూతన నిబంధనలో "తప్పకుండ" విశ్వాసము కొరకు మరియు ఆచరణ నిమిత్తము కొన్ని అంశములు ఇవ్వబడినవి అనుటకుఆధారములు కలవు. ఈ అంశము మనము "ప్రత్యక్ష పరచు త్రిభుజ కోణము" గా పిలుచుకొనే దానిలో చూడవచ్చు.

1. దేవుడు తనను తాను కాలము-అంతరిక్ష చరిత్రలో బయలుపరచాడు (ప్రత్యక్షత)
2. ఆయన తన కార్యములను వివరించడానికి కొంతమంది మానవ రచయితలను ఎంపికచేసుకొనెను (ప్రేరేపణ)
3. రక్షణ మరియు ప్రభావంతమైన క్రైస్తవ జీవితమునకు అవసరమైనంతవరకు, దేవుడు మానవుల మనసులను మరియు ఆలోచనలను విశాలపరచునట్లు ఈ రచనలను అర్థంచేసుకోవడానికి తన ఆత్మను అనుగ్రహించెను (ప్రకాశము, ప్రత్యేక అంశము: ప్రకాశమును చూడండి). ఇక్కడ గమనించవలసిన విషయమేదనగా ప్రేరేపణ లేఖన రచయితలకు మాత్రమే పరిమితం చేయబడినది. ఇప్పుడు లేఖనముల ప్రామాణికత ముగించబడింది. ఇంతకు మించి ఎటువంటి అధికారికపూరితమైన రచనలు, దర్శనాలు లేదా బయలపరచబడటం అనేవి లేవు. దేవునికి సరియగు రీతిలో స్పందించుటకు అవసరమైన సత్యమును మనము కలిగియున్నాము. బైబిల్ రచయితలు మధ్యగల అంగీకారమునకు మరియు ఖచ్చితమైన విశ్వాసుల మధ్యగల భేదాభిప్రాయాలను బట్టి మనము ఈ సత్యమును గ్రహించగలము. బైబిల్ రచయితలకు గల దైవికాధికారమును ప్రస్తుత ఆధునిక కాలములోని రచయితలు మరియు భోధకులలో ఎవరు కలిగియుండలేరు.

B. కొన్ని విధములుగా క్రొత్త నిబంధన ప్రవక్తలు పాత నిబంధన ప్రవక్తలకు సామరస్యము కలిగియున్నారు
   1. భవిష్యత్ కార్యాలు చెప్పుటలో (చూ. పౌలు, అపోస్తలుల కార్యములు 27:22; అగబు, అపోస్తలుల కార్యములు 11:27-28; 21:10-11; పేరులేని ఇతర ప్రవక్తలు, అపోస్తలుల కార్యములు 20:23)
   2. తీర్పు ప్రకటించుటలో (చూ. పౌలు, అపోస్తలుల కార్యములు 13:11; 28:25-28)
   3. కొన్ని సంఘటనలను వ్యక్తపరిచే గుర్తులు (చూ. అగబు, అపోస్తలుల కార్యములు 21:11)

C. వీరు కూడా సువార్త సత్యములను, కొన్నిసార్లు సూచనరూపములో ప్రకటించినవారే, కాకపోతే ఇదే ప్రాధమిక ధృక్పధము కాదు. 1 కొరింథీ పత్రికలో చెప్పబడిన ప్రవచనము ప్రాధమికముగా సువార్త చాటించుట కొరకు (చూ. 1 కొరింథీ. 14:24, 39).

D. ప్రతి నూతన సందర్భమునకు, సంస్కృతికి లేదా కాలమునకు ఇవి సమకాలిక పరిస్థితులను గూర్చి

ఆత్మ బయలు పరచే సమకాలిక మరియు ఆచరణాత్మక దేవుని సత్యములు (చూ. I కొరింథీ. 14:3).

E. పౌలు ఆది సంఘములలో ఇవి ఎంతో పాత్ర కలిగినవి మరియు *డిడాఖే* (*Didache*)లో కూడా (మొదటి శతాబ్ధము చివరలో లేదా రెండవ శతాబ్ధములో వ్రాయబడినవి, తేదిలో అనిశ్చిత) మరియు ఉత్తర ఆఫ్రికాలోని రెండవ మరియు మూడవ శతాబ్ధమూల మోంటానిజంలో ప్రస్తావించబడినవి.

IV. నూతన నిబంధన వరములు అంతరించిపోయాయా?

A. ఈ ప్రశ్నకు జవాబు కష్టమే. వరముల ఉద్దేశమును నిర్వచించడము ద్వారా ఈ అంశమును అర్ధం చేసుకోగలము. ఒకవేళా అవి కేవలము ప్రారంభములో సువార్త బోధకొరకు మాత్రమేన లేదా సంఘము దినదిన వ్యవహారంలో తనకు తాను పరచారము చేసుకోవడానికి మరియు తప్పిపోయిన ప్రపంచము కొరకా?

B. ఎవరైనా ఈ ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి సంఘ చరిత్రను చూస్తారా లేదా నూతన నిబంధన మాత్రమేన? నూతన నిబంధనలో ఎక్కడ కూడా ఈ వారములు తాత్కాలికం అనే వ్రాయబడలేదు. ఈ అంశముకు జవాబు చెప్పాడనికి ఎవరైనా 1 కొరింథీ. 13:8-13 ఆసరాగా తీసుకుని అన్ని అంతరించిపోతాయి, ప్రేమ మాత్రమే శాశ్వతము అని ఉద్ఘాటించినట్లయితే వారు రచయిత యొక్క ఉద్దేశములను భంగపరచినట్లే.

C. సంఘ చరిత్ర కాదు గాని, నూతన నిబంధన మాత్రమే అధికారికపూరితమైనది గనుక, విశ్వాసులు వారములు కొనసాగించాలి అని నమ్మాలి. ఏదిఏమైన, సంస్కృతి వ్యఖ్యాయనించే తీరును ప్రభావితం చేస్తుంది. కొన్ని వాక్యములు చాల స్పష్టముగా ఉన్నప్పటికిని అవి నేటి కాలమునకు ఏమాత్రము వర్తించవు (అనగా, పరిశుద్ధ ముద్దు, స్త్రీలు ముసుగుపేసుకోవడము, సంఘములు గృహములలో కూడుకోవడము మొదలగునవి). ఒకవేళ సంస్కృతి వాక్యములను ప్రభావితం చేయగలిగినప్పుడు, సంఘ చరిత్రను చేయలేదా?

D. ఇది కచ్చితంగా జవాబు చెప్పలేని ఒక ప్రశ్న. కొంతమంది విశ్వాసులు అవి అంతరించిపోయాయి అని మరికొందరు అంతరించలేదు అని ప్రభోధిస్తారు. అనేకమైన వాటిని అర్ధం చేసుకోనే విషయములో చెప్పునట్లుగానే, ఈ విషయములో కూడా విశ్వాసుల యొక్క హృదయమే కీలకము అనే చెబుతారు. క్రొత్త నిబంధన సంస్కృతితో ముడిపడినది మరియు అర్ధంచేసుకోవడానికి కష్టమైనది. ఏయే వాక్యభాగములు సంస్కృతి/చరిత్ర వలన ప్రభావితం చెందాయి మరియు ఏవి ఎల్లకాలములకు మరియు అన్ని సంస్కృతులకు చెందినవో విభాగించడం అసలైన సమస్య (చూ. ఫీ మరితు స్టువర్ట్ యొక్క *హౌ టు రీడ్ ద బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* (*How to Read the Bible for All Its Worth*), పేజీలు 14-19 మరియు 69-77). ఇలాంటి విషయములోని స్వేచ్ఛా మరియు బాధ్యతలను వాటిని గూర్చిన చర్చలు రోమా 14:1-15:13 మరియు 1 కొరింథీ. 8-10 చూడగలిగిన విషయములు ప్రాముఖ్యమైనవి. ఏవిధముగా మనము జవాబు చెప్పేదము అనేది రెండు విధములగా ప్రాముఖ్యమైనది.

1. ప్రతి విశ్వాసి వారు కలిగియున్న వెలుగులో నడుచుకోవాలి. దేవుడు మన హృదయమును మరియు ఉద్దేశములను చూస్తుంటాడు.
2. ప్రతి విశ్వాసి కూడా తాను కలిగియున్న విశ్వాస అవగహనలో ఇతరులు కూడా నడుచునట్లు అనుమతించాలి. బైబిల్ పరమైన హద్దులతో సహనము ఉండాలి. దేవుడు ఆయన మనలను ప్రేమించిన రీతిగానే మనం ఒకరిని ఒకరం ప్రేమించుకొనుటయే.

E. ఈ అంశమును ముగించడానికి, క్రైస్తవ్యం విశ్వాసము మరియు ప్రేమ కలిగిన జీవితమే కానీ, కచ్చితమైన వేదాంతముపై కేంద్రమైనది కాదు. కచ్చితమైన సమాచారము మరియు సంపూర్ణ విశ్వాస ప్రమాణములు కాదు, ఆయనతోగల మన సంబంధము మనము ఇతరులతో కలిగియుండే సంబంధములను ప్రభావితం చేయటమే ప్రాముఖ్యమైనది.

Copyright © 2014 Bible Lessons International

▣ **"మంచి పోరాటము పోరాడవలెనని"** ఇక్కడ చెప్పబడినట్లుగానే, తరచుగా క్రైస్తవ జీవితము ఒక క్రీడ లేదా యుద్ధముగా రంగముగా అభివర్ణించబడింది. తనను గూర్చి తెలుపబడిన ప్రవచనములే తిమోతిని పౌలువలె మంచి పోరాటం పోరాడుటకు మరియు ధైర్యముగా ముందుకు వెళ్ళుటకు తోడ్పడింది (వర్తమాన మధ్య సంభావనార్థకము , చూ. 1 తిమోతి 6:12; 2 తిమోతి 2:3-4; 4:7; 2 కొరింథీ. 10:3-6; ఎఫెసీ. 6:10-17).

**1:19 "విశ్వాసమును మరియు మంచి మనస్సాక్షియు కలిగినవాడవై "** మంచి పోరాటము అనుదానికి కలిగియుందటం మరియు కలిగి ఉండుటను కొనసాగించడంతో కూడినది (పరిపూర్ణ క్రియాశీల అసమాపకము)

1. విశ్వాసము
2. మంచి మనస్సాక్షి

ఇవి రెండు కూడా 1 తిమోతి1:5 లో ప్రస్తావించబడినవి. వీటిని ప్రస్తావించడానికి కారణము అనేక మంది సంఘ సభ్యులు వారి విశ్వాసములో ఓడ బద్దలైపోవడానికి ఇవి పోగొట్టుకోవడమే కారణము. విశ్వాసము (1) క్రైస్తవ సిద్ధాంతము లేదా (2) క్రైస్తవ జీవితమును సూచిస్తుండవచ్చును. రెండూ ప్రాముఖ్యమైనవే.

మనము 2 తిమోతి 2:17 నుండి హుమెనైయు ఏ రీతిగా సిద్ధాంతము మరియు భయభక్తుల (చూ. 2 తిమోతి 2:16) నుండి వేరైపోయెనో నేర్చుకున్నాము (పునరుత్థానము అప్పటికే జరిగింది అని నిక్కి చెప్పడం). పేర్కొనబడిన మరో వ్యక్తి, అలేక్సందు, యితడు 2 తిమోతి 4:14 మరియు అపోస్తలుల కార్యములు 19లో పేర్కొనబడిన కంచరివాడై యుండక పోవచ్చును, ఎందుకనగా అతడు సువార్తకు విరోధి.

వారు సత్యమును మరియు భయభక్తులను తృణీకరించడానికి మోసము కాదు గానీ, స్వచిత్తముగా తిరస్కరించాడు (*అపోతెయో* (*apōtheō*) యొక్క అనిశ్చిత మధ్య [ఈ తరహా రూపము] అసమాపకము , చూ. అపోస్తలుల కార్యములు 7:39; 13:46; రోమా 11:1). మనస్సాక్షి అను ప్రత్యేక అంశమును 1 తిమోతి 1:5 వద్ద చూడుము.

▣ **"అట్టి మనస్సాక్షిని కొందరు త్రోసివేసి, విశ్వాసవిషయమై ఓడ బద్దలై పోయినవారివలె చెడియున్నారు"** ఇది చాల కష్టతరమైనది మరియు వివాదాస్పద విషయము 1 తిమోతి 4:1వద్ద ప్రత్యేక అంశము: విశ్వాసమును త్యజించుట (అఫిస్టేమి) (SPECIAL TOPIC: APOSTASY (APHISTĒMI)) ను చూడుము. విశ్వాసమును త్యజించుటను గూర్చి చాల ఉదాహరణలు

1 తిమోతిలో (చూ. 1 తిమోతి 1:19; 4:1-2; 5:14-15; 6:9-10,21; 2 తిమోతి 2:16-18; 3:1-8,13; 2 పేతురు 2:1,20-21; యూదా 4లో కూడా ) ఉన్నాయి. 1 తిమోతి 4:1వద్ద ప్రత్యేక అంశము: విశ్వాసమును త్యజించుట (అఫిస్టేమి) (SPECIAL TOPIC: APOSTASY (APHISTĒMI)) ను చూడుము.

**1:20 "వీరిని సాతానునకు అప్పగించితిని"** ఇది చాలా కష్టతరమైన భాగము. బైబిల్లోని కొన్ని ముందు జరిగిన సంఘటనలు

1. యోబును శోధించడానికి దేవుడు సాతాన్ని వాడటం (యోబు 2:6)
2. దురాత్మ యేసుని సాతాను శోదనలకు ప్రేరేపించడం (మార్కు 1:12)
3. పౌలు ఒక విశ్వాసి మారి పవిత్రుడై పునరుద్ధికరించబడునట్లు సాతాను చేతికి అప్పచెప్పడం (1 కొరింథీ. 5:5)

1 తిమోతి 1:20లో ఈ విషయములు చెప్పుటకు ఉద్దేశము వారికి దైవదూషణ చేయకూడదు అని నేర్పుటకే అని గమనించాలి. విశ్వాసుల సమూహమునుండి బహిష్కరణను సూచిస్తుంది అని గ్రహించాలి. దేవుడు విధించే తాత్కాలిక శిక్షణ ఎప్పుడు కూడా విమోచనకరమైనది. దేవుడు మానవాళిని పరీక్షించుటకు సాతాన్ని వినియోగిస్తారు (చూ. ఆదికాండము 3; యోబు 1-2; జెకర్యా 3). ఒక రీతిగా, సాతాను దేవుని చేతిలో ఒక పనిముట్టు .సాతాను యొక్క దేవునిపై తిరుగుబాటు గుణము, స్వాతంత్ర్యమునకు దాని కాంక్ష, దానిని చెడుగా మరచిందేగానీ, శోధించే పనులు కాదు. 1 తిమోతి 3:6వద్ద ప్రత్యేక అంశము: సాతాను(SPECIAL TOPIC: SATAN) ను చూడండి.

ఈ వాక్యము వినియోగించుట, అబద్ధ బోధకులు మరియు వారి అనుచరులకు నిరీక్షణ ఉంది అని ఉద్ఘటన తెలియజేస్తుంది. ఏదిఏమైన 1 తిమోతి 4:2లో వాడిన ఇటువంటి రూపకము అబద్ధ బోధకులకు నిరీక్షణ లేదు అని కూడా ఉద్ఘాటిస్తుంది .

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. పౌలు తన అపోస్తులత్వము గూర్చి ఎందుకు తిమోతికి వ్రాసిన వ్యక్తిగత పత్రికలో ఉద్ఘటించాడు?
2. ఎఫెసీలో ఉన్న అబద్ధ బోధ యొక్క తత్వము ఏమిటి?
3. క్రైస్తవులు ఏవిధంగా మోషే ధర్మశాస్త్రమునకు సంబంధము కలిగియున్నారు?
4. పౌలు తన పరిచర్యను ఏ రీతిగా భావించెను? (వ. 12)

5. ఎందుకు ఆయన తరచుగా తన సాక్ష్యమును ప్రస్తావించెను? (1 తిమోతి 1:16)
6. తిమోతికి ఇవ్వబడిన ఆజ్ఞలు ఏమిటి? (1 తిమోతి 1:18)
7. హుమెనైయు మరియు అలెక్సంద్రు ఇరువురూ కృపను పోగుట్టుకున్నారా? (1 తిమోతి 1:19)
8. "మంచి మనస్సాక్షి" అంటే ఏమిటి? (1 తిమోతి 1:19)
9. ఒకరిని సాతాను చేతికి అప్పచెప్పడం అంటే ఏమిటి? (1 తిమోతి 1:19)

# 1 తిమోతి 2

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ప్రార్థనకు సంబంధించిన సూచనలు (2:1-3:1a) | మనుష్యులందరి కొరకు ప్రార్థించండి | ఆరాధనకు నిబంధనలు | సంఘ ఆరాధన | క్రమమైన ప్రార్థన |
| 2:1-7 | 2:1-7 | 2:1-7 | 2:1-7 | 2:1-7 |
| | సంఘములో పురుషులు మరియు స్త్రీలు | | | |
| 2:8-3:1 | 2:8-15 | 2:8-15 | 2:8-15 | 2:8 |
| | | | | సమావేశములలో స్త్రీలు |
| | | | | 2:9-15 |

### మూడవ పఠణ చక్రం I (“ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్” నుండి)

*అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్థమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి

## సందర్భానుసారమైన పరిచయములు

A. ఈ మొత్తం విభాగం, 1 తిమోతి 2:1-3:13, ఆరాధన మరియు సంఘ ఏర్పాటు
   1. ఆరాధన (1 తిమోతి 2:1-15)
      a. పురుషుల పాత్ర (1 తిమోతి 2:1-8)
      b. మహిళల పాత్ర (1 తిమోతి 2:9-15)
   2. సంఘ ఏర్పాటు (1 తిమోతి 3:1-13)
      a. యాజకుడు (1 తిమోతి 3:1-7)
      b. పరిచారకులు (1 తిమోతి 3:8-10,12-13)
      c. మహిళా సహాయకులు (1 తిమోతి 3:11)

B. విశ్వాసుల ప్రార్థనల యొక్క ముఖ్య ఉద్దేశ్యం "మానవాళి" యొక్క విమోచన (చూ. 1 తిమోతి 2:1). దేవుని కోరిక కూడా "మానవాళి" యొక్క విమోచన (చూ. యోహాను 3:16; 1 తిమోతి 2:4; తీతుకు 2:11; 2 పేతురు 3:9). ప్రభువు మన పాపాల కొరకు తన ప్రాణాన్ని విడుచుట ద్వారా ప్రాయశ్చిత్తము అయినది (రోమా 5:18-19). ఎంత అద్భుతమైన చేరిక!

C. ఈ విభాగం సంఘములు వారి కార్యకలాపాలను నిర్వహించడానికి మరియు నిర్దేశించడానికి సహాయపడటానికి రూపొందించిన మొదటి సంఘ చేతి పుస్తకము కావచ్చు (చూ. 1 తిమోతి 3:14-15).

D. ఈ గ్రంథంలో చాలా కష్టమైన భాగం 1 తిమోతి 2:8-15, అర్థం చేసుకోవడం కష్టం కాదు, కానీ మన సాంస్కృతిక పరిస్థితులకు దీన్ని ఎలా అన్వయించుకోవాలో తెలుసుకోవడం కష్టం. మనము ఏకీభవించని కొన్ని నూతన నిబంధన భాగములను "సంస్కృతీ"పరమైనవి మరియు మనకు వర్తించనవి అని చెప్పడము సులువే. అనేక కారణములు బట్టి చాల స్పష్టముగా ప్రేరేపణ పొందిన వాక్యభాగములను సంస్కృతీ సంబంధమైనవి అని చెప్పడము నాకు ఏ మాత్రము ఇష్టమైనది కాదు.
   1. వాక్యమును నిరాకరించుటకు నేను ఎవరుని ?
   2. నా సొంత సంస్కృతి ద్వారా నేను ప్రభావితం అయ్యానా లేదా అని నాకు ఎలా తెలుసు? (వ్యక్తిగత పక్షపాతం చారిత్రక పరిస్థితులు ముడిపడి ఉన్నదా?)
   3. కొన్ని సంస్కృతీ పరమైన వచనములు అన్ని యుగములకు చెందిన సంఘములకు దేవుని చిత్తము అని చెప్పునట్లు ఏమైనా వాక్యపరమైన సూచనలు, జాతీయములు లేదా గుర్తులు వంటివి ఉన్నాయా?

మొదట వచన గుర్తులు లేవు! రెండవది, నిర్దిష్ట సమస్యను పరిష్కరించడానికి నేను అన్ని గ్రంథాలను అనుమతించాలి. ఈ అంశముపై ప్రవచనం ఏకీకృతమైతే అది సార్వత్రిక సత్యం అయిఉండాలి. ప్రవచనం అనేక ఎంపికలు లేదా పరిస్థితులను ఇచ్చినట్లు అనిపిస్తే, నేను వ్యాఖ్యానంలో కొంత స్వేచ్ఛను అనుమతించాలి (చూ. ఫీ మరియు స్టువర్ట్, *హౌ టు రీడ్ ద బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* (*How to Read the Bible For All Its Worth*, పేజీలు 70-76).

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 2:1-7**

[1]మొదటిగా మనము సంపూర్ణభక్తియు మాన్యతయు కలిగి, నెమ్మది గాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము,
అన్నిటికంటె ముఖ్యముగా మనుష్యులందరికొరకును. [2]రాజులకొరకును అధికారులందరికొరకును విజ్ఞాపనములును
ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను. [3]ఇది మంచిదియు మన
రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది. [4]ఆయన, మనుష్యులందరు రక్షణపొంది
సత్యమునుగూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించు చున్నాడు. [5]దేవుడొక్కడే, దేవునికిని
నరులకును మధ్య వర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు. [6]ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా
తన్నుతానే సమర్పించుకొనెను. దీనినిగూర్చిన సాక్ష్యము యుక్త కాలములయందు ఇయ్యబడును. [7]ఈ సాక్ష్యమిచ్చుటకై
నేను ప్రకటించువాడుగాను, అపోస్తలుడుగాను, విశ్వాస సత్యముల విషయములో అన్యజనులకు బోధకుడను గాను
నియమింపబడితిని (నేను సత్యమే చెప్పుచున్నాను, అబద్ధమాడుటలేదు).

**2:1 "మొదటిగా"** "మొదటి ప్రముఖ్యాత" అని ఈ గ్రేకు జాతియమునకి అర్థము. అబద్ధ బోధకుల ప్రభావమును తగ్గించాలి మరియు అదుపుచేయబడాలి అని ఈ సందర్భము ఉద్ఘాటించుచున్నాది.

▣ **"విజ్ఞాపనములును ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని"** ఇది ప్రార్థన కోసం నాలుగు పదాల వరుస క్రమం (ఫిలిప్పీ. 4:6లో వీటిలో మూడు ఉన్నాయి; ఎఫెసీయులకు 6:18లో వివీటిలో రెండు ఉన్నాయి). అన్ని రకాల ప్రార్థనలు అందరి మనుష్యులకు, ప్రత్యేకించి అధికారం ఉన్నవారికి అని పౌలు నొక్కిచెప్పాడు  ఇది. ఎఫెసీ. 6:18లో అందరి కోసం ప్రార్థించడంలో ఇదే ప్రాముఖ్యత, ప్రార్థన విశ్వాసులకే పరిమితం కాని ఇక్కడ అది విశ్వవ్యాప్తం చేయబడింది.

"విజ్ఞాపణలు" (*ఎంటియోక్షిస్, enteuxis*) అనే పదం ఇక్కడ మరియు 1 తిమోతి 4:5లో మాత్రమే కనిపిస్తుంది.

▣ **"మనుష్యులందరికొరకును"** అనే వాక్యంలో  "అన్నీ" అనే పదం ఐదుసార్లు కనిపిస్తుంది, ఇది మన ప్రార్థనలు మరియు దేవుని ప్రేమ రెండింటినీ చూపిస్తుంది. కొంత మంది మనుష్యులందరి కొరకు అని నొక్కిచెప్పడమును అబద్ధ బోధకులు యొక్క విశేషమును చెబుతున్నది అని గమనిస్తారు.

[ప్రత్యేక అంశం: విజ్ఞాపన ప్రార్థన (SPECIAL TOPIC: INTERCESSORY PRAYER)]

### ప్రత్యేక అంశము: విజ్ఞాపన ప్రార్థన

I. పరిచయము

   A. ప్రార్థన ప్రాముఖ్యమైనది ఎందుకంటే యేసుని అనుకరణ వలన

      1. వ్యక్తిగత ప్రార్థన, మార్కు 1:35; లూకా 3:21; 6:12; 9:29; 22:31-46

2. దేవాలయమును పవిత్ర పరచుట, మత్తయి 21:13; మార్కు 11:17; లూకా 19:46

3. మాదిరి ప్రార్థన, మత్తయి 6:5-13; లూకా 11:2-4

B. ప్రార్థన అనేది వ్యక్తిగతమైన, శ్రద్ధ గల దేవుని ఎవరైతే మన ప్రార్థనల ద్వారా మన తరపున మరియు ఇతరులపై ఉన్నవాడును, ఇష్టపడువాడును మరియు చేయుటకు సమర్థుడైన వానిపై మన నమ్మకమును స్పష్టమైన చర్యలోనికి తీసుకువెళ్తుంది

C. అనేక సందర్భాలలో దేవుడు తన బిడ్డల ప్రార్థనల మీద పనిచేయడానికి తనను తాను పరిమితం చేసుకున్నాడు (చూ. యాకోబు 4:2)

D. ప్రార్థన యొక్క ముఖ్య ఉద్దేశం త్రియేక దేవునితో మనము సహవాసం మరియు సమయం కల్గి ఉండుటయే.

E. ప్రార్థన యొక్క పరిధి ఏదైనా లేక విశ్వాసులకు సంబంధించినది. మనము ఒకసారి లేక పదే పదే ఆలోచన మరియు ఆందోళన తిరిగి వస్తున్నపుడు ప్రార్థిస్తాము, నమ్ముతాము.

F. ప్రార్థన అనేక అంశములను కల్గి ఉంటుంది

1. త్రియేక దేవుని స్తుతించడం లేక పూజించడం

2. తన సన్నిధి, సహవాసము మరియు నియమములకు దేవునికి కృతజ్ఞతలు

3. మన గతకాల మరియు ప్రస్తుత పాపములను ఒప్పుకోవడం

4. మనము గ్రహించిన అవసరతలు లేక కోరికల కొరకు అభ్యర్థించడం

5. మనము ఇతరుల అవసరతలను గూర్చి తండ్రి ముందర మధ్యవర్తిత్వం చేయడం

G. మధ్యవర్తిత్వ ప్రార్థన ఒక రహస్యం. మనకంటే మనం ఎక్కువగా ప్రార్థించేవారిని దేవుడు ప్రేమిస్తాడు. అయినప్పటికీ, మన ప్రార్థనలు మనలోనే కాదు, వారిలో కూడా మార్పు, ప్రతిస్పందన లేదా అవసరాన్ని ప్రభావితం చేస్తాయి.

II. బిబ్లికల్ మెటీరియల్స్

A. పాత నిబంధన

1. మధ్యవర్తిత్వ ప్రార్థనకు కొన్ని ఉదాహరణలు:

a. అబ్రహాము సొదొమ కొరకు ప్రాధేయపడుట, ఆది. 18:22ff

b. ఇశ్రాయేలీయుల కొరకు మోషే ప్రార్థన

(1) నిర్గమకాండము 5:22-23

(2) నిర్గమకాండము 32:9-14,31-35

(3) నిర్గమకాండము 33:12-16

(4) నిర్గమకాండము 34:9

(5) ద్వితీయోపదేశ కాండము 9:18,25-29

c. ఇశ్రాయేలీయుల కొరకు సమూయేలు ప్రార్థన

(1) సమూయేలు 7:5-6,8-9

(2) సమూయేలు 12:16-23

(3) సమూయేలు 15:11

d. దావీదు తన బిడ్డ కొరకు, 2 సమూయేలు 12:16-18

2. దేవుడు మధ్యవర్తుల కొరకు చూచుచున్నాడు, యెషయా 59:16

3. తెలిసిన, అంగీకరించని పాపము లేదా పశ్చాత్తాప పడని వైఖరి మన ప్రార్థనలను ప్రభావితం చేస్తుంది

a. కీర్తన 66:18

b. సామెతలు 28:9

c. యెషయా59:1-2; 64:7

B. నూతన నిబంధన

1. కుమారుడు మరియు ఆత్మ యొక్క మధ్యవర్తిత్వ పరిచర్య

a. యేసు

(1) రోమీయులకు 8:34

(2) హెబ్రీయులకు 7:25

(3) 1 యోహాను 2:1

b. పరిశుద్ధ ఆత్మ, రోమీయులకు 8:26-27

2. పౌలు యొక్క మధ్యవర్తిత్వ పరిచర్య

a. యూదుల కొరకు ప్రార్ధించుట

(1) రోమీయులకు 9:1ff

(2) రోమీయులకు 10:1

b. సంఘముల కొరకు ప్రార్ధించుట

(1) రోమీయులకు 1:9

(2) ఎఫెసీయులకు 1:16

(3) ఫిలిప్పీయులకు 1:3-4,9

(4) కొలస్సీయులకు 1:3,9

(5) 1 థెస్సలోనీకయులకు 1:2-3

(6) 2 థెస్సలోనీకయులకు 1:11

(7) 2 తిమోతి 1:3

(8) ఫిలేమోను, వ.4

c. పౌలు తన కొరకు ప్రార్ధించమని సంఘములను అడిగెను

(1) రోమీయులకు15:30

(2) 2 కొరింథీయులకు 1:11

(3) ఎఫెసీయులకు 6:19

(4) కొలస్సీయులకు 4:3

(5) 1 థెస్సలొనీకయులకు 5:25

(6) 2 థెస్సలొనీకయులకు 3:1

3. సంఘము యొక్క మధ్యవర్తిత్వ పరిచర్య

a. ఒకరికొకరు ప్రార్థించుట

(1) ఎఫెసీయులకు 6:18

(2) 1 తిమోతి 2:1

(3) యాకోబు 5:16

b. ప్రత్యేక గ్రూపుల కొరకు ప్రార్థన అభ్యర్థించబడింది

(1) మన శత్రువులు, మత్తయి 5:44

(2) క్రైస్తవ పనివారు, హెబ్రీయులకు 13:18

(3) అధికారులు, 1 తిమోతి 2:2

(4) వ్యాదిగ్రస్తులు, యాకోబు 5:13-16

(5) భక్తి నుండి వెనుదిరిగిన వారు, 1 యోహాను 5:16

III. ప్రార్థనకు జవాబు రావడానికి షరతులు

A. క్రీస్తు మరియు ఆత్మతో మనకున్న సంబంధము

1. ఆయనలో నిలిచి ఉండడం, యోహాను 15:7

2. ఆయన నామములో, యోహాను 14:13,14; 15:16; 16:23-24

3. ఆత్మలో, ఎఫెసీయులకు 6:18; యూదా 20

4. దేవుని చిత్త ప్రకారం, మత్తయి 6:10; 1 యోహాను 3:22; 5:14-15

B. ప్రేరణలు

1. సందిగ్ధము లేని, మత్తయి 21:22; యాకోబు 1:6-7

2. వినయము మరియు పశ్చాత్తాపం, లూకా 18:9-14

3. తప్పుగా అడగడం, యాకోబు 4:3

4. స్వార్థం, యాకోబు 4:2-3

C. ఇతర అంశములు

1. ఓర్పు

a. లూకా 18:1-8

b. కొలస్సీయులకు 4:2

2. అడుగుతూనే ఉండడం

a. మత్తయి 7:7-8

b. లూకా 11:5-13

c. యాకోబు 1:5

3. ఇంట్లో అసమ్మతి, 1 పేతురు 3:7

4. తెలిసిన పాపం నుండి విముక్తి

a. కీర్తన 66:18

b. సామెతలు 28:9

c. యెషయా 59:1-2

d. యెషయా 64:7

IV. వేదాంతపరమైన ముగింపు

A. ఎంత ఆధిక్యము. ఎంత అవకాశం. ఎంత విధి మరియు బాధ్యత.

B. యేసు మన మాదిరి. ఆత్మ మన మార్గదర్శి. తండ్రి ఉత్సాహంగా ఎదురుచూచుచున్నాడు.

C. ఇది నిన్ను, నీ కుటుంబాన్ని, నీ స్నేహితులను మరియు లోకాన్ని మారుస్తుంది.

Copyright © 2014 Bible Lessons International

**2:2 "రాజులకు మరియు అధికారులు అందరికొరకును"** రాజుల దైవిక హక్కును బైబిల్ బోధించదు, కాని అది వ్యవస్థీకృత ప్రభుత్వానికి దైవిక చిత్తాన్ని బోధిస్తుంది (చూ. రోమా 13:1, 2). ఇక్కడ సమస్య మన ప్రభుత్వంతో అంగీకరిస్తున్నామా లేదా మనతో ప్రభుత్వం న్యాయంగా ఉందా అనేది కాదు. పాడైపోయిన ప్రపంచంలో దేవుని చిత్తంలో ఉన్నంత వరకు విశ్వాసులు ప్రభుత్వ అధికారుల కోసం ప్రార్థించాలి. రోమా 13:1,2 నుండి విశ్వాసులకు తెలుసు, అన్ని అధికారం దేవునిచే ఇవ్వబడింది, కాబట్టి, క్రీస్తు అనుచరులుగా మనం దానిని గౌరవిస్తాము. నీరో వంటి ప్రభుత్వ నాయకుల కోసం ప్రార్థన చేయమని పౌలు విశ్వాసులను అడుగుతున్నాడని తెలుసుకున్నప్పుడు ఈ ప్రకటన మరింత శక్తివంతమైనది!

▣ "అధికారంలో" ఈ పదం *హుపెరోఖె* (*huperochē*). 1 తిమోతి. 1:14లోని ప్రత్యేక అంశం: పౌలు *హుపర్* సమ్మేళనముల వాడకంను చూడుము.

[ప్రత్యేక అంశం: మానవ ప్రభుత్వం (SPECIAL TOPIC: HUMAN GOVERNMENT)]

## ప్రత్యేక అంశం: మానవ ప్రభుత్వం

I. పరిచయము

A. నిర్వచనం – అవసరమైన వాటిని అందిస్తూ మరియు భద్రము చేయడానికి మానవాళి తనని తాను క్రమబద్ధీకరించు కోవడమే ప్రభుత్వం (అనగా, ఆదికాండము 4 మరియు 11). పతనానికి ముందే

మానవులు సామాజిక జీవులు (చూ. ఆది 2:18). కుటుంబాలు, తెగలు, దేశాలు మనకు సమాజాన్ని ఇస్తాయి.

B. ఉద్దేశము- ప్రజాందోళనకు క్రమమే ఉత్తమం అని దేవుడు కోరుకున్నాడు.

1. మోషే ధర్మశాస్త్రము, ముఖ్యంగా పది అజ్ఞాలు, సమాజంలో మానవాళికి దేవుని చిత్తం. ఇది ఆరాధన మరియు జీవితాన్ని సమతుల్యం చేస్తుంది.
2. పురాతన ఇస్రాయేలు యొక్క దైవపరిపాలన మనము ఎదురుచూచే పరలోకములోని దేవుని రాజ్యము రూపం అయినప్పటికీ, ప్రభుత్వ రూపం లేదా నిర్మాణం లేఖనంలో సూచించబడలేదు. ప్రజాస్వామ్యం లేదా పెట్టుబడిదారీ విధానం బైబిల్ సత్యం కాదు. క్రైస్తవులు తమను తాము కనుగొన్న ఏ ప్రభుత్వ వ్యవస్థలోనైనా తగిన విధంగా వ్యవహరించాలి. క్రైస్తవుని ఉద్దేశ్యం సువార్త మరియు పరిచర్య, విప్లవం కాదు. అన్ని ప్రభుత్వాలు తాత్కాలికమైనవి!

C. మానవ ప్రభుత్వ మూలం

1. రోమన్ కథోలికులు పతనానికి ముందే మానవ ప్రభుత్వం తప్పక అవసరమని ఉద్ఘాటించి చెప్పింది. అరిస్టాటిల్ మొదట ఈ భావనను  ఉద్ఘాటించి చెప్పినట్లు తెలుస్తోంది. “మనిషి రాజకీయ జంతువు” అని ఆయన అన్నారు మరియు దీని ద్వారా ప్రభుత్వం “మంచి జీవితమును ఇచ్చుటకు ఉనికిలో ఉన్నది” అని అర్థం వచ్చునట్లు చెప్పారు.
2.  ప్రొటెస్టాంటిజములో, ముఖ్యంగా మార్టిన్ లూథర్, పతనంలో మానవ ప్రభుత్వం స్వాభావికమైనదని ఉద్ఘాటించి చెప్పారు. అయన దానిని “దేవుని ఎడమ చేతి రాజ్యం” అని పిలుస్తారు. “చెడ్డవారిని నియంత్రించడానికి దేవుని మార్గం చెడ్డవారిని అదుపులో ఉంచడం” అని ఆయన అన్నారు.
3. కార్ల్ మార్క్స్ అయితే కొంతమంది ఉన్నత వర్గాలు ప్రజలను అదుపులో ఉంచుకునే మార్గమే ప్రభుత్వం అని ఉద్ఘాటించి చెప్పారు. అతని దృష్టిలో, ప్రభుత్వం మరియు మతం ఒకే పాత్ర పోషిస్తాయి.

II. బైబిల్ మెటీరియల్

A. పాత నిబంధన

1. ఇశ్రాయేలు పరలోకములో ఉపయోగించబడే ఒక నమూనా. పురాతన ఇశ్రాయేలులో యెహోవాయే రాజు. దైవపరిపాలన అనేది దేవుని ప్రత్యక్ష నియమాన్ని వివరించడానికి ఉపయోగించే పదం (చూ. 1 సమూ. 8:4-9).
2. మానవ ప్రభుత్వంలో దేవుని సార్వభౌమత్వాన్ని ఆయన నియామకంలో స్పష్టంగా చూడవచ్చు
   a. రాజులు, దానియేలు. 2:21; 4:17, 24-25
   b. మెస్సీయ పాలన, దానియేలు. 2:44-45
   c. నేబుకద్నేజరు (నియో-బబులోను), యిర్మియా 27:6; దానియేలు 5:28

d. కోరెషు II (పారసీ), 2 దిన. 36:22; ఎజ్రా 1:1; యెషయా 44:28; 45:1

3. దండయాత్ర మరియు ఆక్రమించుకోవటానికి కూడా ప్రయత్నించే ప్రభుత్వములకు దేవుని ప్రజలు విధేయత మరియు గౌరవము కలిగి యుండాలి:
   a. దానియేలు 1-4, నెబుకద్నేజరు (నియో-బబులోను)
   b. దానియేలు 5, బెల్షస్సరు (నియో-బాబిలోన్)
   c. దానియేలు 6, దర్యావేషు (పారసీ)
   d. ఎజ్రా మరియు నెహెమ్యా (పారసీ)
4. పునరుద్ధరించబడిన యూదా కోరెషు మరియు అతని వారసుల పాలన కోసం ప్రార్థించాలి
   a. ఎజ్రా 6:10; 7:23
   b. యూదులు పౌర అధికారం కోసం ప్రార్థించవలసి ఉంది. మిష్నా, అవోట్. 3:2

B. క్రొత్త నిబంధన
1. యేసు మానవ ప్రభుత్వాలకు గౌరవం చూపించాడు
   a. ఆయన ఆలయ పన్ను చెల్లించాడు, మత్తయి 17:24-27 (మత మరియు పౌర అధికారులు రెండు ఒక్కటిగా ఉండాలి, చూ. 1 పేతురు 2:17)
   b. మత్తయి 22:15-22; మార్కు 12:13-17; లూకా 20:20-26, ఆయన రోమా పన్నుకు మరియు తద్వారా రోమా పౌర అధికారం కోసం ఒక ప్రాముఖ్యతను సూచించాడు
   c. యోహాను 19:11, పౌర అధికారం పనిచేయడానికి దేవుడు అనుమతించును

2. మానవ ప్రభుత్వాలకు సంబంధించి పౌలు మాటలు
   a. రోమా 13:1-5, విశ్వాసులు పౌర అధికారులకు లోబడియుండాలి, ఎందుకంటే అవి దేవునిచే స్థాపించబడ్డాయి.
   b. రోమా 13:6-7, విశ్వాసులు పన్నులు చెల్లించాలి మరియు పౌర అధికారులను గౌరవించాలి.
   c. 1 తిమోతి 2:1-3, విశ్వాసులు పౌర అధికారుల కోసం ప్రార్థించాలి
   d. తీతుకు 3:1, విశ్వాసులు పౌర అధికారులకు లోబడి ఉండాలి

3. మానవ ప్రభుత్వాలకు సంబంధించి పేతురు మాటలు
   a. అపొస్తలుల కార్యములు 4:1-31; 5:29, సమాజమందిరం ముందు పేతురు మరియు యోహాను (ఇది శాసనోల్లంఘనకు బైబిల్ పూర్వదర్శనాన్ని చూపిస్తుంది)
   b. I పేతురు 2:13-17, విశ్వాసులు సమాజ మంచి కోసం మరియు సువార్త ప్రచారం కోసం పౌర అధికారులకు లోబడి సహకరించాలి

4. మానవ ప్రభుత్వాలకు సంబంధించి యోహాను మాటలు

a. ప్రకటన 17, బబులోను యందుండే వేశ్య మానవ ప్రభుత్వాన్ని సూచిస్తుంది

b. ప్రకటన 18, బబులోను యందుండే వేశ్య నాశనం చేయబడింది

III. ముగింపు

A. మానవ ప్రభుత్వం (పడిపోయిన ప్రపంచంలో) దేవుడు నియమిస్తాడు. ఇది "రాజుల దైవిక హక్కు" కాదు, కానీ "ప్రభుత్వమునకు ఇవ్వబడిన దైవిక పని (అనగా, గందరగోళం కాదు). ఒక రూపం మరొకదానికి పైన సూచించబడదు.

B. విశ్వాసులు పౌర అధికారులకు లోబడియుండటం మరియు వారి కోసం ప్రార్థించడం మతపరమైన విధి.

C. విశ్వాసులు సరైన భక్తి పైఖరితో పన్నుల ద్వారా మానవ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సరైనది.

D. మానవ ప్రభుత్వం పౌర క్రమబద్ధికరణ ప్రయోజనం కోసం. ఈ పని విషయమై వారు దేవుని సేవకులు.

E. మానవ ప్రభుత్వం అంతిమమైనది కాదు. ఇది దాని అధికారంలో పరిమితం. దైవికంగా నియమించబడిన హద్దులను అధిగమించినప్పుడు పౌర అధికారాన్ని తిరస్కరించడంలో విశ్వాసులు తమ మనస్సాక్షి కొరకు పనిచేయాలి. అగస్టీన్ *ది సిటీ ఆఫ్ గాడ్* (*The City of God*)లో ఉద్ఘాటించి చెప్పినట్లుగా, మేము రెండు రాజ్యాల పౌరులు, ఒకటి తాత్కాలిక మరియు ఒక శాశ్వతమైనది (చూ. ఫిలిప్పీ. 3:20). రెండింటిలో మనకు బాధ్యత ఉంది, కాని దేవుని రాజ్యం అంతిమమైనది! దేవుని యెడల మన బాధ్యతలో వ్యక్తిగత మరియు సామజిక దృష్టి రెండూ ఉన్నాయి.

F. ప్రజాస్వామ్య వ్యవస్థలోని విశ్వాసులను ప్రభుత్వ ప్రక్రియలో చురుకుగా పాల్గొనడానికి మరియు సాధ్యమైనప్పుడు, లేఖన బోధనలను అమలు చేయడానికి మనము ప్రోత్సహించాలి.

G. సామాజిక మార్పునకు వ్యక్తిగత మార్పు అనేది ముందు జరగాలి. ప్రభుత్వంలో నిజమైన శాశ్వత రెండవ రాకడ యొక్క నిరీక్షణ లేదు. అన్ని మానవ ప్రభుత్వాలు, దేవుని చిత్తము మరియు అయన ద్వారా వాడబడినప్పటికీ, దేవునికి వేరుగా మానవ ప్రభుత్వములు పాపాత్మకమైన వ్యక్తీకరణలు. యోహాను రచనల్లో ఈ భావన "ప్రపంచం" అనే పదం ద్వారా వ్యక్తీకరించబడింది (అనగా, 1 యోహాను 2:15-17).

Copyright © 2014 Bible Lessons International

▣ **"నెమ్మది గాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము"** దీని అర్థం "ప్రశాంతమైన జీవితం" అంటే "బాహ్య పరీక్షల నుండి విముక్తి" మరియు "అంతర్గత గందరగోళాల నుండి విముక్తి." విశ్వాసులు ప్రశాంతంగా జీవించడం ద్వారా తమ విశ్వాసాన్ని పాటించాలి, కానీ బాధ మరియు గందరగోళ సమయాల్లో ఇది పాటించడం చాలా కష్టం. ఈ తప్పుడు బోధకులు ఎఫెసులోని ఇంటి సంఘములో శాంతి మరియు ఆనందానికి భంగం కలిగించారు. పౌలు ఇదే విధమైన సలహాలు థెస్సలోనికాలోని సంఘాలకి ఇచ్చాడు, కానీ అతి ఉత్సాహవంతులు మరియు, మరణానంతర జీవచరిత్రపరమైన కక్ష్య ద్వారా భాగం కలిగింది (చూ. 1 థెస్సలోనీకయులు 4:11; 2 థెస్స. 3:12). సంఘం గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో ప్రార్థన చేసి, సున్నితమైన, దైవిక జీవితాలను గడపండి!

▣ **"మనము సంపూర్ణభక్తియు మాన్యతయు"** క్రైస్తవులు అన్యమత సమాజము ద్వారా హింసించబడి మరియు తప్పుగా అర్థం చేసుకొనబడినది. ఈ సమస్యను ఎదుర్కోవటానికి ఒక మార్గం విశ్వాసుల జీవన విధానం.

"దైవభక్తి" అనే పదాన్ని కాపరి పత్రికల్లో పదిసార్లు ఉపయోగించారు (చూ. 1 తిమోతి 2:2; 3:16; 4:7,8; 6:3,5,6,11; 2 తిమోతి 3:5; తీతుకు 1:1). దేవుని పట్ల భక్తి అనేది మన యొక్క నైతిక జీవనశైలి ద్వారా వ్యక్తీకరించబడుతుంది. 1 తిమోతి 4:7వద్ద ప్రత్యేక అంశంను చూడండి.

"మాన్యత" అనే పదాన్ని కాపరి పత్రికల్లో చాల సార్లు ఉపయోగించారు (చూ. 1 తిమోతి 2:2; 3:4,8, 11; తీతుకు 2:2,7). ఇది బావేర్, ఆర్న్ట్, గింగ్రిచ్ మరియు డాన్కర్ల నిఘంటువు (పేజి 47)లో "భయ భక్తులతో, గౌరవం, గంభీరత, పవిత్రత, సంభావ్యత" గా నిర్వచించబడింది.

క్రైస్తవులు తమ పట్ల అనుకూల దృష్టిని ఆకర్షించాలి (అనగా, "గౌరవానికి అర్హమైనది"), కానీ ప్రతికూలంగా కాదు (చూ. 1 తిమోతి 2:3; 1 పేతురు 4:12-16).

**2:3 "ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది"** దైవభక్తి అనేది మానవాళి అందరికీ దేవుని చిత్తం. ఇది ఆది. 1:26-27మానవాళిలో వినాశనమైన "దేవుడు తన స్వరూపం చెప్పిన" యొక్క పునరుద్ధరణను సూచించే మార్గం. దేవుడు ప్రజలలో తన స్వభావము ప్రతిబింభించాలని ఎప్పుడూ కోరుకుంటాడు. కానీ ప్రశ్న ఎల్లప్పుడూ "ఎలా?" మనుషులు వారి స్వంత ప్రయత్నాల ద్వారా విధేయత లేదా ధర్మాన్ని అలవాటు చేసుకోలేదు అని పాత నిభంధన చూపించింది. అందువలన, నూతన నిబంధన అనేది మానవజాతిపై కాదు దేవుని చర్యలు మరియు విశ్వాసం మీద ఆధారపడి ఉంటుంది (చూ. యిర్మియా 31:31-34; యెహెజ్కేలు 36:22-38). దేవుడు తన గ్రంధాలు ద్యారాను, అతని కుమారుడు మరియు అతని ఆత్మ ద్వారా అనుచరులను పునరుద్ధరిస్తాడు మరియు ప్రేరేపిస్తాడు. మన ప్రదర్శనను బట్టి మనము దేవునితో మంచి స్థితిలో లేము గాని, ఒకసారి మనము రక్షణ ద్వారా ఆయనను ఎరిగి యున్నాము, పరిశుద్ధతే మన జీవితములకు గురి (మత్తయి 5:20, 48; రోమా 8:29; గలతి. 4:19; ఎఫెసీ. 1:4; 2:10). 2 తిమోతి 2:2లోని ప్రత్యేక అంశము: పరిశుద్ధత/పవిత్రత (SPECIAL TOPIC: NEW TESTAMENT HOLINESS/SANCTIFICATION) ను చూడుము.

▣ **"మన రక్షకుడగు దేవుని"** పూర్తి అధ్యాయము కొరకు 2 తిమోతి 1:10ను చూడుము.

**2:4 "మనుష్యులందరు రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని ఇచ్ఛయించుచున్నాడు"**

విశ్వాసులు ప్రజలందరి కోసం ప్రార్థించవలసి ఉంటుంది, ఎందుకంటే ప్రజలందరూ రక్షింపబడాలని దేవుడు కోరుకుంటాడు. ప్రత్యేకమైన అబద్ధ భోధకులకు, జ్ఞాన వాదులు లేదా యూదులు కానీ, లేదా కాపరి పత్రికల్లో వీరి ఇద్దరి కలయిక ఉన్న వారికి ఇది ద్రిగ్భాంధికరమైన వాక్యము. మానవాళి పట్ల దేవుని ప్రేమ ఎంత గొప్పదో చెప్పే గొప్ప సత్యం ఇది (చూ. 1 తిమోతి 4:10; యెహెజ్కేలు 18:23,32; యోహాను 3:16; 4:42; తీతుకు 2:11; 2 పేతురు 3:9; 1 యోహాను 2:1; 4:14). మానవ స్పందనతో పని లేని దేవుని సార్వభౌమత్యమును ఉద్ఘాటిస్తూ ఈ వచనము సమతుల్యం లేని సిద్ధాంతము, అధిక తడబాటు, రెండంచుల ముందుగానే నిర్ణయింపబడిన గమ్యమును సూచిస్తుంది. కాల్వినిజంలో చెప్పబడిన "ఐదు అంశముల" సత్యము, ప్రత్యేకముగా "ఎదురించలేని కృప" మరియు "పరిమిత పాపపరిహార్ధము" అనేవి బైబిల్ విశ్వాసములోని నిబంధన అంశములను ఉల్లంఘించుచున్నాయి. మానవాళిని దైవిక చిత్తమునకు కుదించి తోలుబొమ్మను చేయడం, అలాగే దేవుణ్ణి మానవ ఉచిత చిత్తమునకు కుదించి చూడడము ఎంతమాత్రమూ సబబు కాదు. దేవుడు తన సార్వభౌమాధికారంలో ఒడంబడిక ద్వారా క్రీస్తు యేసును మానవాళిని ఎదుర్కోవడానికి ఎంచుకున్నాడు. అతనే ఎల్లప్పుడూ ఒడంబడికను ప్రారంభిస్తాడు మరియు నిర్మిస్తాడు (చూ. యోహాను 6:44;65), మీకొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి అని ఆదేశించారు (చూ. మార్కు 1:15; అపోస్తలుల కార్యములు 3:16,19; 20:21).

దేవుని సార్వభౌమాధికారం (ముందస్తు నిర్ణయం) మరియు మానవ స్వేచ్ఛా సంకల్పం యొక్క వేదాంత చర్చ రుజువు. బైబిల్ స్పష్టంగా యెహోవా (YHWH) యొక్క సార్వభౌమత్వాన్ని స్పష్టంగా వెల్లడిస్తుంది. ఏది ఏమయినప్పటికీ, ఆయన అత్యున్నత సృష్టి, తన స్వరూపమున మానవుని సృష్టి అనేది ఆయన అద్భుతమైన వ్యక్తిగత , నైతిక నిర్ణయం చూపుతుంది. మానవుని జీవితంలోని ప్రతి విషయములలో దేవునితో సహకరించాలి.

"చాలా మంది" అనే పదాన్ని దేవుడు కొంతమందిని (ఎన్నుకోబడినవారిని) ఎన్నుకున్నాడని నొక్కిచెప్పడానికి ఉపయోగించబడ్డాడు; యేసు కొంతమంది కోసం చనిపోయాడు, అందరి కోసం కాదు. క్రింది గ్రంథాలను జాగ్రత్తగా చదివితే ఇవి సమాంతర కోణంలో ఉపయోగించబడుతున్నాయని తెలుస్తుంది!

| యెషయా 53 | రోమా 5 |
|---|---|
| 1. "అందరి కోసం" (1 తిమోతి 2:6) | 1. "అందరి కోసం" (1 తిమోతి 2:18) |
| 2. "చాలా" (1 తిమోతి 2:11-12) | 2. "చాలా" (1 తిమోతి 2:19) |

▣ **"రక్షించబడుట"** ఇది ఒక అనిశ్చిత నిష్క్రియాత్మక్ తుమార్ధము (2 తిమోతి 1:9లోని ప్రత్యేక అంశమును చూడుము). మానవులు తమను తాము రక్షించుకోలేరని ఇది సూచిస్తుంది, (కర్మణ్యర్ధకం) కానీ దేవుడు క్రీస్తు యేసు ద్వారా సిద్ధముగా, ఇష్టపూర్వకముగా ఉన్నాడు మరియు అలా చేయగలడు.

▣ **"అనుభవజ్ఞానముగలవారై"** ఈ పదబంధాన్ని కాపరి పత్రికల్లో చాలాసార్లు ఉపయోగించారు (చూ. 2 తిమోతి 2:25; 3:7; తీతుకు 1:1). సువార్త సందేశాన్ని అర్థం చేసుకోవడం మరియు ప్రతిస్పందించడం దీని అర్థం (చూ. ఎఫెసీ. 4:13).

ఇది గ్రీకు పద రూపము ఎపి (*epi*) + గ్నోసిస్ (*gnōsis*), దీనికి "పూర్తి మరియు అనుభవజ్ఞాన జ్ఞానం" అని అర్థం. ఈ పదాల చేరిక అనేది శ్రేష్ఠత్యము మరియు ప్రత్యేక జ్ఞానం మీద తప్పుడు భోదలు చేసేవారికి ఒక కుదుపు. తప్పుడు బోధకుల మధ్య యూదు

మరియు గ్రీకు అంశాల మధ్య ఖచ్చితమైన సంబంధం అనిశ్చితమై ఉన్నది. వారు స్పష్టంగా యూదు మూలాల్ని కలిగి ఉన్నారు, ఇది "పురాణాలు," "వంశవృక్షాలు" మరియు "చట్టం" (1 తిమోతి 1:6-7 వద్ద గమనిక చూడండి). గ్రీకు మూలలకి సంబంధించిన చాలా ఊహాగానాలు ఉన్నాయి. జుడాయిజం కంటే గ్రీకు తప్పుడు భోదకులలో అనైతికత ఎక్కువ ఉన్నది. మత విశ్వాసాలలో దేవదూతల స్థాయిల తరువాత జ్ఞాన వ్యవస్థ ఎంతవరకు పాల్గొంటుందో కాపరి పత్రికల్లో అనిశ్చితంగా ఉంది. *వర్డ్ పిక్చర్స్ ఇన్ ద న్యూ టెస్టమెంట్* (*Word Pictures in the New Testament*), వాల్యూమ్ 4, పేజి 567లో, ఎ. టి. రాబర్ట్సన్ తప్పుడు భోదకులను "గ్నోస్టిక్స్"గా గుర్తిస్తాడు.

ఈజిప్టులోని నాగ్ హమ్మడి వద్ద పురావస్తు ఆవిష్కరణతో మనకు గ్నోస్టిక్ ఊహాగానాలు మరియు వేదాంతశాస్త్రం గురించి చాలా ఎక్కువ తెలుస్తుంది. జేమ్స్ ఎం. రాబిన్సన్\ మరియు రిచర్డ్ స్మిత్ సంపాదకీయం చేసిన *నాగ్ హమ్మడి లైబ్రరీ* (*The Nag Hammadi Library*) పేరుతో ఈ గ్రంథాల ఆంగ్ల అనువాదం ఉంది. హన్స్ జోనాస్ పుస్తకం ది *గ్నోస్టిక్ రిలీజియన్* (*The Gnostic Religion*) లో ఈ గ్రంథాల యొక్క ఆసక్తికరమైన వివరణ కూడా ఉంది.

▣ **"సత్యం యొక్క"** నూతన నిబంధనలో "సత్యం" అనే పదాన్ని అనేక విధాలుగా ఉపయోగిస్తారు:

1. యేసు అను వ్యక్తికి (చూ. యోహాను 8:31,32, 14:6)
2. ఆత్మను వివరించడానికి (చూ. యోహాను 16:13)
3. "వాక్యమును" వివరించడానికి (చూ. యోహాను 17:17)

దేవుని సత్యము అంతిమంగా యేసుక్రీస్తులో కనిపిస్తుంది, సజీవం అనే పదం బైబిల్లో వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన పదం; ఇవి రెండూ పరిశుద్ధాత్మ యొక్క మార్గమున మనకు వెలుగులోకి వస్తాయి. ఇక్కడ ప్రస్తావించబడిన సత్యము 1 తిమో.1:9లోని "బలమైన బోధన"కు మరియు 1 తిమోతి 1:10 యొక్క "ఆశీర్వదించబడిన దేవుని మహిమగల సువార్త" నకు సమాంతరముగా ఉన్నది. ఇది యేసుక్రీస్తు సువార్తను సూచిస్తుంది (చూ. 1 తిమోతి 4:3; 2 తిమోతి 2:25; 3:7; తీతుకు 1:1).

**ప్రత్యేక అంశం: పౌలు రచనలలోని "సత్యము" (SPECIAL TOPIC: "TRUTH" IN PAUL'S WRITINGS)**

## ప్రత్యేక అంశం: పౌలు రచనలలో "సత్యం"

పౌలు వాడే ఈ పదం మరియు దాని సంబంధిత రూపాలను పాత నిబంధనలోని దీనికి సమానమైన పదము, *ఎమెట్* (*emet*) నుండి వచ్చింది, అంటే నమ్మదగిన లేదా నమ్మకమైనది (BDB 53; ప్రత్యేక అంశం: నమ్మండి, నమ్మండి, విశ్వాసం మరియు పాత నిబంధన లో విశ్వాసంను చూడండి). నిశబ్దకాలములో యూదా రచనలలో ఇది అబద్ధానికి భిన్నంగా చెప్పే సందర్భములో సత్యముగా ఉపయోగించ బడింది. దీనికి దగ్గరగా మరియు సమాంతర పదము మృత సముద్ర ప్రతులు యొక్క "కృతజ్ఞత స్తోత్రాలు"లో ఉండవచ్చు, ఇక్కడ ఇది బహిర్గతం చేసిన సిద్ధాంతాలను ఉపయోగిస్తుంది. ఎస్సేనీయుల సమాజ సభ్యులు "సత్యానికి సాక్షులు"గా అయ్యారు.

పౌలు ఈ పదాన్ని యేసుక్రీస్తు సువార్తను సూచించే మార్గంగా ఉపయోగించారు.

1. రోమా 1:18, 25; 2:8, 20; 3:7; 15:8
2. 1 కొరింథీయులు 13:6
3. 2 కొరింథీయులు 4:2; 6:7; 11:10; 13:8

4. గలతీయులు 2:5, 14; 5:7

5. ఎఫెసీయులకు 1:13; 6:14

6. కొలస్సీయులు 1:5,6

7. 2 థెస్సలొనీకయులు 2:10, 12, 13

8. 1 తిమోతి 2:4; 3:15; 4:3; 6:5

9. 2 తిమోతి 2:15, 18, 25; 3:7, 8; 4:4

10. తీతుకు 1:1,14

పౌలు తన మాటను ఖచ్చితంగా/నిజాయితీగా వ్యక్తీకరించే మార్గంగా కూడా ఈ పదాన్ని ఉపయోగించెను

1. అపోస్తలుల కార్యములు 26:25
2. రోమా 9:1
3. 2 కొరింథీయులు 7:14; 12:6
4. ఎఫెసీయులు 4:25
5. ఫిలిప్పీయులు 1:18
6. 1 తిమోతి 2:7

1 కొరింథీ. 5:8లో తన ఉద్దేశాలను వివరించడానికి కూడా అయన దానిని ఉపయోగించెను మరియు జీవనశైలి (క్రైస్తవులందరికీ) ఎఫెసీ. 4:24; 5:9; ఫిలిప్పీ. 4:8. అయన కొన్నిసార్లు ప్రజల కోసం ఉపయోగించెను.

1. దేవుడు, రోమా. 3 4 (చూ. యోహాను 3:33; 17:17)
2. యేసు, ఎఫెసీ. 4:21 (యోహాను 14:6 మాదిరిగానే)
3. అపోస్తలత్వ సాక్షులు, తీతుకు 1:13
4. పౌలు, 2 కొరింథీ. 6:8

పౌలు సువార్త అను అర్ధము వచ్చునట్లుగా దీని యొక్క క్రియ రూపాన్ని (అనగా, అల్తేయు) గలతి. 4:16 మరియు ఎఫెసీ. 4:15లో మాత్రమే వాడెను. దీనిపై మరింత అధ్యయనం కోసం కోలిన్ బ్రౌన్ (ఎడిటర్), *ది న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ థియాలజీ* (*The New International Dictionary of New Testament Theology*), వాల్యూమ్. 3, పేజీలు 784-902 సంప్రదించండి.

Copyright © 2014 Bible Lessons International

**2:5 "దేవుడొక్కడే"** ఇది ఏక దైవారాధనను ఉటంకించే మనము (చూ. రోమా 3:30; 1 కొరింథీ. 8:6; ఎఫెసీ. 4:6) ద్వితీయో. 6:4-6ను ప్రతిబింబించే 1 తిమోతి 1:17లో చూడవచ్చును. యేసు కుమారుడు మరియు తండ్రి దేవుడు ఇక్కడ వేరుగా ఉన్నట్లు అనిపిస్తుంది. యేసు దైవమని నూతన నిబంధన వాదనను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం (చూ. యోహాను 1:1; కొలస్సీ.1:14-16; హెబ్రీ. 1:2,3)

కానీ తండ్రి నుండి ప్రత్యేక వ్యక్తిత్వం కూడా. త్రిత్వము యొక్క సిద్ధాంతం (తీతుకు 3:6లోని ప్రత్యేక అంశం) దైవిక సారాంశం యొక్క ఐక్యతను మరియు ఇంకా, ముగ్గురు వ్యక్తుల యొక్క శాశ్వతమైన విలక్షణతను గుర్తిస్తుంది. ఈ బైబిల్ పారడాక్స్ చూపించడానికి యోహాను సువార్తలోని భాగాలను పోల్చడం ఒక మార్గం.

1. యేసు తండ్రిలో ఒకడు (యోహాను 1:1; 5:18; 10:30,34-38; 14:9-10; 20:28).
2. యేసు తండ్రి వేరు వేరు (యోహాను 1:2,14,18; 5:19-23; 8:28; 10:25,29; 14:10,11,12,13,16; 17:1-2).
3. యేసు తండ్రికి కూడా లోబడి ఉంటాడు (యోహాను 5:20,30; 8:28; 12:49; 14:28; 15:10,19-24; 17:8).

కుమారుని దైవత్వం మరియు పరిశుద్ధాత్మ వ్యక్తిత్వం భిన్నమైన అనే భావన నూతన నిబంధనలో స్పష్టంగా వేరుగా ఉంది, కానీ మూడవ మరియు నాల్గవ శతాబ్దాల వరకు సనాతన వేదాంతములో పూర్తిగా ఇది పని చేయలేదు. "త్రిత్వము" అనే పదం బైబిల్లో లేదు, కానీ దాని గూర్చిన భావన మాత్రం ఖచ్చితంగా బైబిల్లో ఉంది (మత్తయి 3:16-17; 28:19; యోహాను 14:26; అపోస్తలుల కార్యములు 2:32-33,38-39; రోమా 1:4 -5; 5:1-5; 8:1-4,8-10; 1 కొరింథీ. 12:4-6; 2 కొరింథీ. 1:21-22; 13:14; 4:4-6; 1 థెస్స. 1:2-5; 2 థెస్స. 2:13; తీతుకు 3:4-6; 1 పేతురు 1:2; యూదా 20-21).

1 తిమోతి 2:5-6లోని వ్యాకరణము దేవుని రక్షణకు ముడిపడి ఉన్న వేదాంత కారణములను ఇచ్చుచున్నది.

1. ఒకే దేవుడు ఉన్నాడు. ఆది 1:26-27 నుండి దేవుడు తన స్వరూపంలో మనలను రూపొందించాడు అని మనకు తెలుసు.
2. క్రీస్తు యేసు (మెస్సీయ) ద్వారా మాత్రమే దేవుని చేరగలము (చూ. యోహాను 14:6), ఇది ఆది 3:15 లో లికించబడినది.
3. రక్షణకి మార్గం ఒకే ఒకటి ఉంది, లోకపాపములను మోసుకొని పోవు దేవుని గొర్రెపిల్లగా యేసయ్య పూర్తి చేసిన బలి అర్పణ (చూ. యోహాను 1:29; 2 కొరింథీ.5:21).

దేవుడు తనతో సహవాసంలో ఉండటానికి ఒకే ఒక మార్గాన్ని అందించాడు (చూ. ఆది 3:15). ఎవరైతే ఆయనను నమ్ముతారో , వారు ఆయన మార్గంలోకి రావాలి, ఆయన సదుపాయం ద్వారా, ఆయన కుమారుని ద్వారనే ఆయనను చేరగలమని విశ్వసించాలి.

<u>ప్రత్యేక అంశం: ఒక్కడే దేవుడు ఉన్నాడనే సిద్ధాంతము (SPECIAL TOPIC: MONOTHEISM)</u>

## ప్రత్యేక అంశం: ఒక్కడే దేవుడు ఉన్నాడనే సిద్ధాంతము

మానవాళి ఎప్పుడు కూడా కనబడే భౌతిక విషయము కన్నా ఇంకా ఎక్కువ ఉందని భావించేది (అనగా, తుఫానులు, గ్రహణాలు, వాతావరణం, సంఘటనలు, మరణం మొదలైన నియంత్రణలోలేని వంటివి). మానవ శాస్త్రవేత్తలు వారు ఆదిమ హోమినాయిడ్ల సమాధులలో వస్తువులను కనుగొన్నప్పుడు, అవి కచ్చితముగా తరువాతి జీవితమునకు, అనగా ఈ జీవితమునకు కొనసాగింపుగా భావించేవారు.

లిఖితముగా ఉన్న మొట్టమొదటి సంస్కృతి, సుమారు క్రీ.పూ. 10,000 - 8,000లోని సుమెర్ (దక్షిణ హిద్దేకెలు, యూఫ్రటీసు నదులు). దేవతల పట్ల వారి అభిప్రాయాన్ని, వారి పరస్పర చర్యను వ్యక్తీకరించడానికి వారు కవితలు రాశారు. అంతేగాక, వాటిని గూర్చి తెలియజేస్తూ, మానవుల వలె వాటికీ ఉన్న అన్ని

బలహీనతలతో చెప్పారు. వారి సంప్రదాయాలు లిఖితపూర్వకముగా మారక మునుపే చాలా కాలం ముందు మౌఖిక రూపంలో ఉన్నాయి.

వీటి నుండి వేదాంత అభివృద్ధి జరిగింది

1. జీవశాస్త్రం
2. బహుదేవతావాదం
3. ఉన్నత దేవుడు (లేదా ద్వంద్వవాదం)

బహుదైవములు యొక్క "ఉన్నత దేవుడు" లేదా ఇరానియన్ ద్వంద్వవాదం (జొరాస్ట్రియనిజం) యొక్క మంచి దేవుడు మాత్రమే కాకుండా, "ఏకధర్మవాదం" (ఆడ భాగస్వామి లేకుండా ఒకే ఒక్క వ్యక్తిగత, నైతిక దేవుడు) అనే భావన ఇశ్రాయేలీయులకు ప్రత్యేకమైనది (అబ్రహాము మరియు యోబు, క్రీ.పూ. 2000). ఈజిప్టులో మాత్రమే ఒక అరుదైన మినహాయింపు చూడగలము (అమెన్‌హోటెప్ IV, అఖేనాటెన్ అని కూడా పిలువబడును, వారు సూర్య దేవుడైన అటెన్‌ను ఏకైక దేవుడిగా ఆరాధించారు, క్రీ.పూ. 1367-1350 లేదా 1386-1361). జె. అస్మాన్, *ది మైండ్ ఆఫ్ ఈజిప్ట్* (*The Mind of Egypt*) , పేజీలు 216-217 చూడండి.

ఈ భావన పాత నిబంధనలోని అనేక పదబంధాలలో వ్యక్తీకరించబడింది.

1. "యెహోవా వంటి వారు ఎవరు," నిర్గమ. 8:10; 9:14; ద్వితియో. 33:26; 1 రాజుల. 8:23
2. "ఆయన తప్ప మరెవడు లేడనియు," ద్వితియో. 4:35, 39; 32:39; 1 సమూ. 2:2; 2 సమూ. 22:32; యెషయా 45:21; 44:6, 8; 45:6, 21
3. "అద్వితీయుడగు యెహోవా," ద్వితియో. 6:4; రోమా 3:30; 1 కొరింథీ. 8:4, 6; 1 తిమోతి 2:5; యాకోబు 2:19
4. "నీవంటివారు ఎవరూ లేరు," 2 సమూ. 7:22; యిర్మియా 10:6
5. "నీవు మాత్రమే దేవుడు," కీర్తన 86:10; యెషయా 37:16
6. "నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు, నా తరువాత ఏ దేవుడు ఉండడు" యెషయా 43:10
7. "మరి ఏ దేవుడును లేడు; నేను తప్ప … లేడు," యెషయా 45:5,6,22
8. "నేనే వీటాన్నిటికీ కలుగజేయువాడను," యెషయా 45:7 (చూ. ఆమోసు 3:6)
9. "మరే దేవుడును లేడు, అయన తప్ప ఏ దేవుడును లేడు," యెషయా 45:14, 18
10. "నేను తప్ప వేరొక దేవుడు లేరు," యెషయా 45:21
11. "మరి ఏ దేవుడును లేడు, … నన్ను పోలిన వాడేవాడును లేడు" యెషయా 46:9

ఈ కీలకమైన సిద్ధాంతం కొంచెము కొంచెముగా వెల్లడైందని అంగీకరించాలి. ప్రారంభ ప్రకటనలు "హేనోతిజం" లేదా ఆచరణాత్మక ఏకధర్మవాదమై యుండవచ్చు (ఇతర దేవుళ్ళు ఉన్నారు, అనగా, యెషయా 24:15; 1 రాజులు 18:21), కానీ మనకు ఒకే దేవుడు మాత్రమే (చూ. నిర్గమ. 15:11; 20:2-5; ద్వితియో. 5:7; 6:4, 14; 10:17; 32:12; 1 రాజులు 8:23; కీర్తన 83:18; 86:8; 136:1-9).

ఏకవచనాన్ని (తాత్విక ఏకధర్మశాస్త్రం) సూచించడానికి ప్రారంభమయిన మొదటి లేఖనములు

అనాదికాలమునకు చెందినవి (చూ. నిర్గమకాండము 8:10; 9:14; 20:2-3; ద్వితియో. 4:35, 39; 33:26). పూర్తి మరియు సంపూర్ణ వాదనలు యెషయా 43-46 (చూ. 43:10-11; 44:6, 8; 45:7, 14, 18, 22; 46:5,9) లో ఉన్నాయి.

ఈ రీతిగా పాత నిబంధన దేశముల దేవుళ్ళను క్షీణింపజేస్తుంది

1. మానవ సృష్టి- ద్వితియో. 4:28; 2 రాజులు 19:18; కీర్తన 115:4-8; 135:15-18; యెషయా 2:8; 17:8; 37:19; 40:19; 41:7, 24, 29; 44:10, 12; 46:6-7; యిర్మీయా 10:3-5; ప్రకటన 9:10
2. రాక్షసులు - ద్వితియో .32:17; కీర్తన 106:37; యెషయా 8:19; 19:c; 1 కొరింథీ .10:20; ప్రకటన 9:20
3. శూన్యం- ద్వితియో. 32:21; 2 రాజులు 17:15; కీర్తన 31:6; యెషయా 2:18; 41:29; యిర్మీయా 2:5; 10:8; 14:22; ఇర్మీయా 2:5; 8:19
4. దేవతలు లేరు- ద్వితియో. 32:21; 2 దిన. 13:9; యెషయా 37:19; యిర్మీయా 2:11; 5:7; 1 కొరింథీ. 8:4-5; 10:20; ప్రకటన 9:20

ద్వితియో. 6:4; 3:30ను నూతన నిబంధన రోమా 6:4, 1 కొరింథీ. 8:4, 6; ఎఫెసీ. 4:6; 1 తిమోతి 2:5; మరియు యాకోబు 2:19లో సూచిస్తుంది. యేసు దానిని మొదటి ఆజ్ఞగా మత్తయి 22:36-37; మార్కు 12:29-30; లూకా 10:27లో పేర్కొన్నాడు. పాత నిబంధన, అలాగే నూతన నిబంధన, ఇతర ఆధ్యాత్మిక జీవుల (రాక్షసులు, దేవదూతలు) యొక్క వాస్తవికతను నొక్కి చెబుతున్నాయి, అయితే ఒకే సృష్టికర్త/విమోచకుడు దేవుడును ఉద్ఘాటించుచున్నాడు (యెహోవా, ఆది. 1:1).

బైబిల్ ఏకధర్మశాస్త్రం వీటి ద్వారా వర్గీకరించబడుతుంది

1. దేవుడు ఒక్కడు మరియు ప్రత్యేకమైన వాడు (ప్రత్యక్ష్యముగా తెలుసుకొనబడుట ఊహించబడినది, పేర్కొనబడలేదు)
2. దేవుడు వ్యక్తిగతం గలవాడు (చూ. ఆది. 1:26-27; 3:8)
3. దేవుడు నీతిమంతుడు (చూ. నిర్గమ. 34:6; నెహెమ్యా 9:17; కీర్తన 103 :8-10
4. దేవుడు సహవాసం కోసం (అనగా, #2), తన స్వరూపములో మానవుని సృష్టించాడు (ఆది. 1:26-27). ఆయన అసూయపడే దేవుడు (చూ. నిర్గమ. 20:5-6)

నూతన నిబంధన నుండి

1. దేవునికి మూడు శాశ్వతమైన, వ్యక్తిగత వ్యక్తీకరణలు ఉన్నాయి (ప్రత్యేక అంశము: త్రిత్వము చూడండి)
2. దేవుడు యేసులో సంపూర్ణముగా మరియు పూర్తిగా బయలుపరచబడ్డాడు (చూ. యోహాను 1:1-14; కొలస్సీ. 1:15-19; హెబ్రీ. 1:2-3)
3. పడిపోయిన మానవాళి యొక్క విముక్తి కోసం దేవుని శాశ్వతమైన ప్రణాళిక అతని ఏకైక కుమారుని బలి అర్పణగా ఇవ్వడము (యెషయా 53; మార్కు 10:45; 2 కొరింథీ. 5:21; ఫిలిప్పీ. 2:6-11; హెబ్రీయులు)

Copyright © 2014 Bible Lessons International

▣ **"దేవుడు మరియు మనుష్యుల మధ్య మధ్యవర్తి కూడా ఒక్కడే"** క్రీస్తు యేసు మీద మరియు అయన చేయు పనిపై విశ్వాసం ఉంచితేనే మనము తండ్రి దగ్గరకు చేరగలము అని నూతన నిబంధన ధృవీకరిస్తుంది అని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ (చూ. యోహాను 10:1-18;14:6). దీనిని తరచుగా "సువార్తకు వేరొక దానిని జోడించుట నిషిద్ధము" అని పిలుస్తారు. ఈ రోజులలో సత్యం అనేది మనకు (సంపూర్ణమైనది లేకుండా) చాలా దూరంగా ఉన్నట్లు అనిపిస్తుంది, కాని బైబిల్ దేవుని స్వీయ-ద్యోతకం అయితే, విశ్వాసులు ఈ ప్రత్యేకతను ధృవీకరించాలి. మేము ఒక వర్గంవారు మాత్రమే మార్గం అని చెప్పడం లేదు, కాని యేసుపై విశ్వాసం మాత్రమే దేవునికి మార్గం అని మేము చెప్తున్నాము.

"మధ్యవర్తి" అనే పదాన్ని వాడడంలో యాజకుడు అని అర్థం కూడా వస్తుంది (చూ. హెబ్రీ. 8:6; 9:15; 12:24). ఒక యాజకుడు ప్రజలకు మరియు పరిశుద్ధుడైన దేవుడి మధ్య వారధిగా నిలబడ్డాడు. యేసు మన ప్రధాన యాజకుడు (చూ. హెబ్రీ. 7-9). యేసు మన

1. రక్షకుడు
2. ప్రత్యామ్నాయం
3. మధ్యవర్తి
4. మధ్యవర్తిత్యము జరుపువాడు

▣ **"యేసుక్రీస్తను నరుడు"** ఈ వాక్యం యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే, యేసు పూర్తిగా మానవస్వరూపముగా భూమి మీదకు వచ్చెను మరియు దేవునికి మరియు మానవాళికి మధ్య మధ్యవర్తిగా ఉన్నాడు (చూ. యోహాను 14:6). తప్పుడు బోధకులు యేసు మానవస్వరూపాన్ని ఖండించారు (చూ. యోహాను 1:14; 1 యోహాను 1:1-3).

బహుశ ఇక్కడ ఈ మాటకు కారణమూ జ్ఞాన వాదన కాదు గాని పౌలు ఆదామును-క్రీస్తును పోల్చడం (చూ. రోమా 5:12-21; 1 కొరింథీ. 15:21-22, 45-49; ఫిలిప్పీ. 2:6). యేసు రెండవ ఆదాముగా, క్రొత్త శకానికి లేదా జాతికి మూలపురుషుడు, యీతడు యూదుడు కాదు, గ్రీకువాడు కాదు, పురుషుడు కాదు, స్త్రీ కాదు, బానిస కాదు, స్వేచ్ఛాయుతమైనవాడు కాదు, కానీ క్రైస్తవుడు (చూ. 1 కొరింథీ. 12:13; గలతి. 3:28; ఎఫెసీ. 2:11-3:13; కొలస్సీ. 3:11).

బహుశ 1 తిమోతి 2:4లో కనబడే "సత్యము" అనే పదానికి 1 తిమోతి 2:5 మరియు 6 వేదాంతపరమైన నిర్వచనమై యుండవచ్చును.

▣ **2:6 "తన్నుతానే సమర్పించుకొనెను"** తండ్రి వలన పంపబడినప్పటికిని యేసు ఇష్టపూర్వకంగానే వచ్చి తన ప్రాణాలను అర్పించాడు (చూ. మత్తయి 20:28; మార్కు 10:45; యోహాను 10:17,18).

▣ **“అందరికొరకు విమోచన క్రయధనముగా”** ఇది యెషయా 53లో సూచించు గొప్ప సత్యాన్ని ప్రతిబింబిస్తుంది (ప్రత్యేకముగా 1 తిమోతి 2:6). “విమోచన” అనే పదం బానిస సంత నుండి వచ్చింది మరియు బానిసత్వం లేదా సైనిక బందిఖానా నుండి ఒక స్నేహితుడు లేదా బంధువును కొనుగోలు చేయడానికి ఉపయోగించబడింది. ఈ పదం యొక్క వ్యాకరణం చాలా ముఖ్యమైనది: (1) “విమోచన క్రయధనం” అనే పదానికి అసాధారణమైన ప్రాముఖ్యత ఉంది, దీనికి ఉపయోగించిన విభక్తి “వ్యతిరేక” (బదులుగా), (2) “కోసము” అనే విభక్తికి గ్రీకు విభక్తి *హూపర్,* అంటే “తరపున” (చూ. తీతుకు 2:14). మన పాపముల కొరకు ప్రాయశ్చిత్తంగ పాపమెరుగని అయన మన తరపున చేసిన ప్రాణము విడిచెను (చూ. 2 కొరింథీ. 5:21).

**ప్రత్యేక అంశం: క్రయధనము / విమోచన (SPECIAL TOPIC: RANSOM/REDEEM)**

## ప్రత్యేక అంశం: క్రయధనము/విమోచన

I. పాత నిబంధన

A. భావనను తెలియజేసేందుకు ప్రధానంగా రెండు హీబ్రూ న్యాయసంబంధమైన పదాలు కలవు.

1. *గాల్* (*Ga'al,* BDB 145 I, KB 169 I), దీని అర్థం ప్రాథమికంగా “ధర చెల్లించుట ద్వారా విముక్తి పొందడం.” *గోయెల్* (*go'el*) అనే మరో పదం యొక్క ఒక రూపం వ్యక్తిగత మధ్యవర్తి, సాధారణంగా కుటుంబ సభ్యుడు (అనగా, బంధువు విమోచకుడు) అనే భావనకు జతచేస్తుంది. వస్తువులు, జంతువులు, భూమి (చూ. లేవీయకాండము 25, 27), లేదా బంధువులు (చూ. రూతు 4:14; యెషయా 29:22) తిరిగి కొనుగోలు చేసే హక్కు వంటి ఈ సాంస్కృతిక అంశం వేదాంతపరంగా యెహోవా ఇశ్రాయేలును ఈజిప్టు నుండి విమోచించుటకు అన్వయించి వాడబడింది (చూ. నిర్గమ. 6:6; 15:13; కీర్తన 74:2; 77:15; యిర్మియా 31:11). అతను “విమోచకుడు” అవుతాడు (చూ. యోబు 19:25; కీర్తన 19:14; 78:35; సామెతలు 23:11; యెషయా 41:14; 43:14; 44:6, 24; 47:4; 48:17; 49:7,26; 54:5,8; 59:20; 60:16; 63:16; యిర్మియా 50:34).

2. *పాదా:* (*Padah*, BDB 804, KB 911), దీని అర్థం ప్రాథమికంగా “విమోచించడం” లేదా “రక్షించడం.”

   a. మొదటి సంతానం యొక్క విమోచన (నిర్గమ. 13:13-15 మరియు సంఖ్యా. 18:15-17)

   b. భౌతిక విమోచన ఆధ్యాత్మిక విమోచనకి భిన్నంగా ఉంటుంది (కీర్తన 49:7,8,15)

   c. యెహోవా ఇశ్రాయేలును వారి పాపం మరియు తిరుగుబాటు నుండి విమోచించును (కీర్తన 130:7-8)

B. దీని వేదాంత భావార్థము అనేక సంబంధిత అంశాలను కలిగి ఉంటుంది

1. ఒక అవసరం ఉండుట, బంధకము, ఓడిపోవడము, ఖైదు చేయబడుట.

   a. భౌతిక

   b. సామాజిక

c. ఆధ్యాత్మికం (చూ. కీర్తన 130:8)

2. స్వేచ్ఛ, విడుదల మరియు పునరుద్ధరణ కోసం ఒక క్రయ ధనము చెల్లించాలి.

a. ఇశ్రాయేలు దేశము కొరకు (చూ. ద్వితియో. 7:8)

b. వ్యక్తి కొరకు (చూ. యోబు 19:25-27; 33:28; యెషయా 53)

3. ఎవరైనా మధ్యవర్తిగా మరియు లబ్ధిదారుడిగా పనిచేయాలి. *గాల్‌లో* (*ga'al*) ఇది సాధారణంగా కుటుంబ సభ్యుడు లేదా దగ్గరి బంధువుగా ఉండును (అనగా *గోయెల్*, *go'el*, BDB 145).

4. యెహోవా దేవుడు తరచుగా తనను తాను కుటుంబ పరంగా పరిగనిస్తాడు.

a. తండ్రి

b. భర్త

c. దగ్గర విమోచన బంధువు/శాస్తి చేసువాని ద్వారా విమోచన, యెహోవా యొక్క వ్యక్తిగత కార్యము ద్వారా సురక్షితం చేయబడింది; ఒక ధర చెల్లించబడింది మరియు విమోచన సాధించబడింది!

II. నూతన నిబంధన

A. వేదాంతపరమైన భావనను తెలియజేయడానికి అనేక పదాలు ఉన్నాయి.

1. *అగోరాజో*, *Agorazō* (చూ. 1 కొరింథీ. 6:20; 7:23; 2 పేతురు 2:1; ప్రకటన 5:9; 14:3-4). ఇది వాణిజ్యపరమైన పదం, ఇది ఏదైనా చెల్లించిన ధరను ప్రతిబింబిస్తుంది. మనము రక్తము ద్వారా కొనబడిన వారము, మన జీవితాలను మనము నియంత్రించజాలము. మనము క్రీస్తుకు చెందిన వారము.

2. *ఎక్సాగోరాజో*, *Exagorazō* (చూ. గలతి. 3:13; 4:5; ఎఫెసీ. 5:16; కొలస్సీ. 4:5). ఇది కూడా వాణిజ్య పదమే . ఇది మనకు బదులుగా యేసు పొందిన ప్రత్యామ్నాయ మరణాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది పాపాత్మకమైన మానవులు సాధించలేకపోవుట చేత, క్రియలు-ఆధారిత ధర్మశాస్త్రము (అనగా, మోషే ధర్మశాస్త్రం, చూ. ఎఫెసీ. 2:14-16; కొలొ. 2:14) యొక్క "శాపం" యేసు భరించెను. ఆయన మనందరి నిమిత్తము శాపమును (చూ. ద్వితియో. 21:23) భరించెను (చూ. మార్కు 10:45; 2 కొరింథీ. 5:21)! దేవుని న్యాయం మరియు ప్రేమ యేసులోని  పరిపూర్ణ క్షమ, అంగీకారం మరియు ప్రాప్యతలో విలీనం అవుతాయి!

3. *లువో* (*Luō*), "విడిపించుటకు"

a. *లుట్రోన్* (*Lutron*), "ధర చెల్లించుడానికి" (చూ. మత్తయి  20:28; మార్కు 10:45). పాపము యొక్క క్రయధానము చెల్లించుట ద్వారా లోకమును రక్షించుట అనేది, యేసు తన రాక యొక్క ఉద్దేశ్యానికి సంబంధించిన చెప్పిన శక్తివంతమైన మాటలు (చూ. యోహాను 1:29).

b. *లుట్రో* (*Lutroō*), "విడుదల చేయడానికి"

(1) ఇశ్రాయేలును విమోచించుటకు (లూకా 24:21)

(2) ప్రజలను విమోచించడానికి మరియు శుద్ధి చేయడానికి తనను తాను సమర్పించుకోవడం (తీతుకు 2:14)

(3) పాపము చేయని ప్రత్యామ్నాయముగా (1 పేతురు 1:18-19)

c. *లుట్రోసిస్* (*Lutrōsis*), "విమోచన," "విడులదల," లేదా "విముక్తి"

(1) యేసు గురించి జెకర్య ప్రవచనం, లూకా 1:68

(2) యేసు కొరకు అన్నా దేవుని స్తుతించుట, లూకా 2:38

(3) యేసు ఒకసారి అర్పించిన బలి, శ్రేష్ఠమైనది, హెబ్రీ. 9:12

4. *అపోలిట్రోసిస్* (*Apolytrōsis*)

a. రెండవ రాకడలో విమోచన (చూ. అపోస్తలుల కార్యములు 3:19-21)

(1) లూకా 21:28

(2) రోమా 8:23

(3) ఎఫెసీయులు 1:14; 4:30

(4) హెబ్రీయులు 9:15

b. క్రీస్తు మరణంలో విమోచన

(1) రోమా 3:24

(2) 1 కొరింథీయులు 1:30

(3) ఎఫెసీయులు 1:7

(4) కొలస్సీయులు 1:14

5. *యాంటిలిట్రాన్, Antilytron* (చూ. 1 తిమోతి 2:6). ఇది సిలువపై యేసు ప్రత్యామ్నాయ మరణానికి విడుదలను అనుసంధానించే కీలకమైన వచనం (తీతుకు 2:14లో ఉన్నట్లుగా). అయన "అందరి కోసం" చనిపోయే ఏకైక ఆమోదయోగ్యమైన త్యాగం (చూ. యోహాను 1:29; 3:16-17; 4:42; 1 తిమోతి 2:4; 4:10; తీతుకు 2:11; 2 పేతురు 3:9; 1 యోహాను 2:2; 4:14).

B. నూతన నిబంధనలోని వేదాంత భావన.

1. మానవజాతి పాపానికి బానిసలుగా ఉంది (చూ. యోహాను 8:34; రోమా 3:10-18, 23; 6:23).

2. పాపమునకు మానవాళి యొక్క బంధం పాత నిబంధన మోషే ధర్మశాస్త్రము ద్వారా (చూ. గలతీయులు 3) మరియు యేసు కొండపై చేసిన ఉపన్యాసం (చూ. మత్తయి 5-7) ద్వారా వెల్లడైంది. మానవ పనితీరు మరణశిక్షగా మారింది (చూ. కొలస్సీ. 2:14).

3. యేసు, పాపము చేయని దేవుని గొర్రెపిల్ల మన స్థానంలో వచ్చి మరణించెను (చూ. మార్కు

10:45; యోహాను 1:29; 2 కొరింథీ. 5:21). మనము దేవుని సేవ చేయటానికి పాపం నుండి కొనుగోలు చేయబడ్డాము (చూ. రోమా 6).

4. యెహోవా మరియు యేసు ఇద్దరూ కూడా మన తరపున కార్యము చేసే "సమీప బంధువులుగా" ఉన్నారు. ఇది కుటుంబ రూపకాలను కొనసాగిస్తుంది (అనగా, తండ్రి, భర్త, కొడుకు, సోదరుడు, సమీప బంధువు).
5. విమోచన అనేది సాతానుకు చెల్లించిన ధర కాదు (అనగా, అది మధ్యయుగ వేదాంతశాస్త్రం), కానీ దేవుని వాక్యము మరియు దేవుని న్యాయం దేవుని ప్రేమతో మరియు క్రీస్తులో ఉన్న పూర్తి సదుపాయంతో జరిగిన సయోధ్యన బట్టే. సిలువలో సమాధానము పునరుద్ధరించబడింది, మానవ తిరుగుబాటు క్షమించబడింది, మానవజాతిలో దేవుని స్వరూపం ఇప్పుడు ఆత్మీయ సహవాసము మళ్ళీ పూర్తిగా క్రియరూపము వహించింది!
6. విమోచనలో భవిష్యత్తు అంశం ఇంకా ఉంది (చూ. రోమా 8:23; ఎఫెసీ. 1:14; 4:30), ఇందులో మన పునరుత్థాన శరీరాలు మరియు త్రిత్వమైన దేవుడితో వ్యక్తిగత సాన్నిహిత్యం కలిగియుంటాయి (ప్రత్యేక అంశం: త్రిత్వమును చూడండి). మన పునరుత్థానం చేయబడిన శరీరాలు ఆయనలాగే ఉంటాయి (చూ. 1 యోహాను 3:2). ఆయన భౌతిక శరీరాన్ని కలిగి ఉన్నాడు, కానీ మరో అద్వితీయ రూపమును కూడా కలిగయుండెను. 1 కొరింథీ. 15:12-19లోని రూపకాలంకారమును 1 కొరింథీ. 15:35-58తో నిర్వచించడము కష్టము. సహజంగానే భౌతిక, భూసంబంధమైన శరీరం ఉంది మరియు పరలోకపు, ఆత్మీయ శరీరం కూడా ఉంటుంది. యేసు రెండింటినీ కలిగి ఉన్నారు!

Copyright © 2014 Bible Lessons International

▣ **"అందరి కొరకు"** 1 తిమోతి 2:1-7లో "అందరి కొరకు" అనే పదం ఐదు సార్లు వాడుటను బట్టి దేవునికి స్తుతి! క్రీస్తు యేసు మరణం సమస్త ప్రపంచ మానవాళి పాపమును కప్పెను అని మనం గ్రహించడం చాలా ముఖ్యం (చూ. యోహాను 1:29; 3:16,17; 1 తిమోతి 4:10; తీతుకు 2:11; హెబ్రీ. 2:9; 2 పేతురు 3:9; 1 యోహాను 2:2; 4:14). మనుషులను రక్షించకుండా ఉంచే ఏకైక విషయం వారి పాపం కాదు, క్రీస్తు యేసుపై వారికున్న అవిశ్వాసం (చూ. యోహాను 1:12; అపోస్తలుల కార్యములు 17:30; 1 తిమోతి 4:10; 1 యోహాను 5:10-13). ఈ సత్యమును ముందుగా గమ్యము కొరకు సిద్ధపరచబడటంను సమతాలము చేయాలి (తీతుకు 2:11 ).

| | |
|---|---|
| **NASB** | **"సరైన సమయంలో ఇచ్చిన సాక్ష్యం"** |
| **NKJV** | **"నిర్ణీత సమయంలో సాక్ష్యము"** |
| **NRSV** | **"ఇది సరైన సమయంలో ధృవీకరించబడింది"** |
| **TEV** | **"సరైన సమయంలో రుజువు చేయబడినది"** |

NJB "ఇది నిర్ణీత సమయంలో ఇచ్చిన సాక్ష్యం"

ఈ భాగము 1 తిమోతి 6:15 మరియు తీతుకు 1:3కు సమాంతరము గలది. దేవుడు చరిత్ర సంఘటనలపై ఆధిపత్యము గలవాడు. క్రీస్తు సమస్త మానవాళిని విమోచించుటకు నిర్ణీత కాలమున వచ్చెను (చూ. రోమా 5:18). లేదంటే ఇది రోమా 5:6; గలతి. 4:4 ఎఫెసి. 1:10 సంబంధించినదై ఉండే అవకాశం ఉండవచ్చు . దీని ద్వారా మొదటి శతాబ్దం గ్రీకో-రోమన్ ప్రాతంలోని కొన్ని చారిత్రక పరిస్థితులు అనువైన సమాచారాన్ని అందించాయి:

1. పాక్స్ *రోమనా* (*Pax Romana*), లేదా రోమ్ యొక్క శాంతి, ప్రజలు స్వేచ్ఛగా ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్ళడానికి అనుమతించారు.
2. ఒకే సామాన్య బాష (కొయినే గ్రీకు, *Koinē* Greek) అనే సాధారణ భాషలో మధ్యధరా ప్రాతంలోని మనుషులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి అనుమతించింది.
3. ప్రజలు జీవిత అర్థం కోసం వెతకడానికి గ్రీకు మరియు రోమన్ మతాల యొక్క భిన్న అభిప్రాయాలే కారణమయ్యాయి. వారు వారి ఆధ్యాత్మికతలో మరింత వ్యక్తిగత కోణాన్ని కోరుకున్నారు (ఇది విచిత్ర లేదా భిన్న మతాల పెరుగుదలకు కూడా కారణం).

▣ **2:7 "గాను నియమింపబడితిని"** క్రీస్తు యేసు యొక్క ఆజ్ఞ ప్రకారము దేవుని చేత పౌలు ఎన్నుకోబడుట మరియు పిలుపును, మరింత 1:1లో చెప్పబడినట్లుగా ఉద్ఘాటించుచున్నది (దమస్కు మార్గములో పౌలుకు దేవుని ప్రత్యక్షమాగుంట). అన్యజనులు కూడా సువార్తను అర్థం చేసుకోవాలని దేవుడు కోరుకుంటాడు.

▣ **"ప్రకటించువాడనుగాను, అపోస్తలుడనుగాను, ...బోధకుడను"** కొన్నిసార్లు ఇవి ఆత్మ యొక్క వేరు వేరు ప్రత్యేక బహుమతులుగా చేయబడతాయి 1 కొరింథీ. 12:28 లేదా ఎఫెసీ. 4:11. ఈ జాబితాలలో "ప్రవక్త" అనే పదం బోధకుడిని సూచిస్తుంది (ముఖ్యంగా 1 కొరింథీయులలో "ప్రవచనం" వాడటం, చూ. 1 కొరింథీ. 11:4,5; 13:9; 14:1,3,4,5,24, 31,39). ఒక కోణంలో, ఈ నాయకత్వ బహుమతులు అందుకొన ప్రతి ఒకరు సువార్తనే ప్రకటిస్తారు కాని విభిన్నమైన ప్రాముఖ్యతలతో. పౌలు తన పరిచర్యవిషయమై వివరించడానికి ఈ మూడు ఖచ్చితమైన పదాలను 2 తిమోతి 1:11లో మరల వాడెను.

▣ **"(నేను సత్యమే చెప్పుచున్నాను, అబద్ధమాడుటలేదు)"** చాలా మంది వ్యాఖ్యాతలు పౌలు తాను తిమోతికి రాసిన వ్యక్తిగత లేఖలో ఈలా రాయడం సరికాదని అభిప్రాయపడ్డారు . కానీ ఈ లేఖలు అనేవి సంఘములలో బహిరంగంగా చదవడానికి ఉద్దేశించినవి అని మనం గుర్తుంచుకోవాలి (చూ. 1 తిమోతి 6:21 బి; 2 తిమోతి 4:22 బి; తీతుకు 3:15 బి). ఈ లేఖ పౌలు తన అధికారాముతో ఒక యువ అపోస్తుడును ప్రతినిధిగా సిఫారసు చేస్తూ తప్పుడు బోధనలతో పోరాడుతున్న ఎఫెసులోని ఇంటి సంఘానికి పంపారు.

▣ **"అన్యజనులకు భోధకుడిగా"** యేసు క్రీస్తు సువార్తను అన్యజనులకు ప్రకటించడానికి దేవుడు తనను ప్రత్యేకంగా ఎనుకొన్నాడని పౌలు గ్రహించాడు (చూ. అపోస్తలుల కార్యములు 9:15; 22:21; 26:17; రోమా 1:5; 11:13; 15:16; గలతి. 1:16; 2:7; ఎఫెసీ. 3:1-2, 8; 2 తిమోతి 4:17). ఇది లోకముపై దేవునికి ఉన్న ప్రేమ మరియు క్రీస్తు విమోచగూర్చి చూపు ఒక గొప్ప ఉదాహరణ.

▣ **"విశ్వాస సత్యముల విషయములో"** ఇది (1) ప్రకటనదారు యొక్క వైఖరిని లేదా (2) సందేశం యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది. 1 తిమోతి 1:14లో "విశ్వాసం" అనేది "ప్రేమ"తో ముడిపడి ఉంది. ఈ రెండు పదాలు యేసును గూర్చి వివరిస్తాయి మరియు అయన అనుచరులు ఇవి అనుసరించాలి అని చెబుతుంది .

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 2:8-15**

**8కావున ప్రతిస్థలమందును పురుషులు కోపమును సంశయమును లేనివారై, పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను. 9మరియు స్త్రీలును అణుకువయు స్వస్థబుద్ధియు గలవారై యుండి, తగుమాత్రపు వస్త్రముల చేతనేగాని జడలతోనైనను బంగారముతోనైనను ముత్య ములతోనైనను మిగుల వెలగల వస్త్రములతోనైనను అలం కరించుకొనక, 10దైవభక్తిగలవారమని చెప్పుకొను స్త్రీలకు తగినట్టుగా సత్క్రియలచేత తమ్మును తాము అలంకరించు కొనవలెను. 11స్త్రీలు మౌనముగా ఉండి, సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. 12స్త్రీ మౌనముగా ఉండవలసినదేగాని, ఉపదేశించుటకైనను, పురుషునిమీద అధి కారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను. 13మొదట ఆదామును తరువాత హవ్వయును నిర్మింపబడిరి కారా? 14మరియు ఆదాము మోసపరచబడలేదు గాని, స్త్రీ మోస పరచబడి అపరాధములో పడెను. 15అయినను వారు స్వస్థబుద్ధికలిగి, విశ్వాసప్రేమ పరిశుద్ధతలయందు నిలుకడగా ఉండినయెడల శిశుప్రసూతిద్వారా ఆమె రక్షింప బడును.**

**2:8 "కావున ప్రతిస్థలమందును పురుషులు ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను"** దీనివల్ల పౌలు ప్రజల జీవితంలో గౌరవం మరియు సముచితతను కోరుకుంటున్నాడు (చూ. 1 తిమోతి 2:1-7), అలాగే, ఆరాధనలో కూడా (చూ. 1 కొరింథీయులు 11-14). "ప్రతి స్థలంలోనూ" అనే పదం బహుశా ఎఫెసులో లేదా సమీపంలో ఉన్న ఇంటి సమజములను సూచిస్తుంది. ప్రార్థన గూర్చి 8వ వచనంలో మూడు విధాలుగా నిర్వచించబడింది.

1. పవిత్రమైన చేతులెత్తి
2. కోపమును లేనివారై
3. సంశయమును లేనివారై

ఈ మాటలుపౌలు నమ్మకమైన విశ్వాసులతో మాత్రమే మాట్లాడుతున్నాడని మరియు తప్పుడు బోధకులు మరియు , వారిని సమర్ధించి మాట్లాడేవారిని (బహుశా యువ వితంతువులు) మరియు వారి అనుచరులను మినహాయించారని స్పష్టంగా తెలుస్తుంది.

పౌలు ఈ పదబంధాన్ని "ప్రతి స్థలంలోనూ" తరచుగా ఉపయోగిస్తాడు (చూ. 1 కొరింథీ. 1:2; 2 కొరింథీ. 2:14; 1 థెస్స. 1:8; 1 తిమోతి 2:8). దీనికి ఉదాహరణగా పాత నిభంధనలోని మలాకి 1:11 చెప్పబడిన ప్రవచనం - మెస్సీయ యొక్క సువార్త ప్రపంచనలుమూలల వ్యాప్తి చెందుతుంది. దీనికి 1 తిమోతి 2:1-7 వాడిన "అన్ని" అని పదానికి సరిగ్గా సరిపోతుంది.

▣ **"పవిత్రమైన చేతులెత్తి"** సాధారణముగా యూదుల ప్రార్థన ఇలాగే చేస్తారు. దీనికి అర్థము విశ్వాసుల మాటలు మరియు జీవితాలు దేవునికి అంగీకారముగా ఉండాలని సూచిస్తుంది (చూ. యాకోబు 4:8).

▣ **"కోపమును లేనివారై"** దీనికి గ్రీకు పదం *ఓర్గే* (*orge*), దీని అర్థం "ప్రతివాదితో సమాధానపడుము" (చూ. మత్తయి 5:23-24; 6:15). ఇతరులపై మనకున్న కోపం దేవునితో మన సంబంధాన్ని ప్రభావితం చేస్తుంది (మత్తయి 5:21-24; మార్కు 11:25; 1 యోహాను 2:9, 11; 4:20-21).

| | |
|---|---|
| **NASB** | **"అసమ్మతిని"** |
| **NKJV** | **"అనుమానించడం"** |
| **NRSV, TEV, NJB** | **"వాదన"** |

గ్రీకు తత్వవేత్తలు ఈ పదాన్ని బోధనా లేదా సంభాషణ గూర్చి చెప్పడానికి కోసం ఉపయోగించారు. నూతన నిబంధనలో దీనికి ప్రతికూల అర్థాన్ని కలిగి ఉంది (చూ. మత్తయి 15:19; మార్కు 7:21). కానీ ఇక్కడ ఇది సందర్భం బట్టి లేదా తప్పుడుబోధకుల అనుచితమైన కోపంగా మరియు విఘాత వైఖరిని సూచిస్తుంది.

**ప్రత్యేక అంశం: ప్రార్థన, అపరిమితమైనది కానీ పరిమితి గలది (SPECIAL TOPIC: PRAYER, UNLIMITED YET LIMITED)**

## ప్రత్యేక అంశం: ప్రార్థన, అపరిమితమైనది కానీ పరిమితి గలది

A. సినాప్టిక్ సువార్తలు

1. విశ్వాసులను ప్రార్థనలో పట్టుదలతో కొనసాగాలి అని ప్రోత్సహింపబడేదరు మరియు దేవుడు "మంచి విషయాలు" (మత్తయి, మత్తయి 7:7-11) లేదా "అతని ఆత్మ" అనుగ్రహించును (లూకా, లూకా 11:5-13)
2. సంఘ క్రమశిక్షణ సందర్భంలో విశ్వాసులు (ఇద్దరు) ప్రార్థనలో ఏకం కావాలని ప్రోత్సహింపబడేదరు (మత్తయి 18:19)
3. యూదా విశ్వాసులకు తీర్పు సందర్భంలో విశ్వాసులు సందేహించకుండా విశ్వాసంతో అడగాలి (మత్తయి 21:22; మార్కు 11:23-24)
4. రెండు ఉపమానాల సందర్భంలో (అన్యాయమైన న్యాయమూర్తి మరియు పరిసయ్యుడు, లూకా 18:1-8 మరియు సుంకరి, లూకా 18:9-14) విశ్వాసులు దైవభక్తి లేని న్యాయమూర్తి మరియు స్వీయ ధర్మబద్ధమైన పరిసయ్యుడి నుండి భిన్నంగా వ్యవహరించమని ప్రోత్సహింపబడ్డారు. దేవుడు వినయపూర్వకమైన మరియు పశ్చాత్తాపపడే వారి ప్రార్థన ఆలకించును (లూకా 18:1-14)

B. యోహాను రచనలు

1. జన్మతః గుడ్డివానిగా జన్మించిన వానిని స్వస్థపరిచే సందర్భంలో, పరిసయ్యుల నిజమైన అంధత్వం

బయలపరచబడెను. యేసుని ప్రార్ధనలకు (ఎవరికైనా) జవాబు దొరికెను, ఎందుకంటే ఆయన దేవుణ్ణి తెలుసుకొని తదనుగుణంగా జీవించాడు (యోహాను 9:31).

2. యోహానులో గల మెడ గది ప్రసంగం (యోహాను 13-17)
   a. యోహాను 14:12-14 – నమ్మకము గల ప్రార్ధన ఇరితిగా ఉండును
      1) విశ్వాసుల నుండి వచ్చునది
      2) యేసుని నామంలో అడిగినది
      3) తండ్రి మహిమపరచాలని కోరుకుంనప్పుడు
      4) ఆజ్ఞలను పాటించడం ద్వారా (వ. 15)
   b. యోహాను 15:7-10 - విశ్వాసుల ప్రార్ధన లక్షణాలు
      1) యేసులో నిలిచియుండటం
      2) ఆయన వాక్కు వారిలో నిలిచియుండాలి
      3) తండ్రి మహిమపరచాలని కోరుకోవడం ద్వారా
      4) ఎక్కువ ఫలాలను ఫలించుట ద్వారా
      5) ఆజ్ఞలను పాటించడం (v. 10)
   c. యోహాను 15:15-17 - విశ్వాసుల ప్రార్ధన లక్షణాలు
      1) వారి ఎన్నిక
      2) వారు కలిగియున్న ఫలాలు
      3) యేసుని నామంలో అడగడం
      4) ఒకరినొకరు ప్రేమించుకోవాలని అనే ఆజ్ఞాను అనుసరించడం
   d. యోహాను 16:23-24 - విశ్వాసుల ప్రార్ధన లక్షణాలు
      1) యేసుని నామంలో అడగడం
      2) ఆనందం సంపూర్ణం కావాలని కోరుకొనుట ద్వారా
3. యోహాను మొదటి పత్రిక (1 యోహాను)
   a. 1 యోహాను 3:22-24 - విశ్వాసుల ప్రార్ధన లక్షణాలు
      1) ఆయన ఆజ్ఞలను పాటించడం (vv. 22, 24)
      2) తగిన విధంగా జీవించడం
      3) యేసును నమ్మడం
      4) ఒకరినొకరు ప్రేమించడం
      5) ఆయనలో మరియు ఆయన మనలో నివసించడం
      6) ఆత్మ బహుమతి కలిగి
   b. 1 యోహాను 5:14-16 - విశ్వాసుల ప్రార్ధన లక్షణాలు
      1) దేవునిపై విశ్వాసం

2) ఆయన ఇష్టానికి అనుగుణంగా

3) విశ్వాసులు ఒకరికొకరు ప్రార్థించుట

C. యాకోబు

1. యాకోబు 1:5-7 - వివిధ శోధనలను ఎదుర్కొన్న విశ్వాసులను సందేహం లేకుండా జ్ఞానం కోరమని పిలుపునిచ్చెను.
2. యాకోబు 4:2-3 - విశ్వాసులు సరైన ఉద్దేశ్యాలతో అడగాలి.
3. యాకోబు 5:13-18 - ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న విశ్వాసులను ప్రోత్సహించెను.
   a. పెద్దలను ప్రార్థించమని అడగాలి
   b. విశ్వాసంతో ప్రార్థన చేయాలి
   c. వారి పాపాలు క్షమించబడాలని అడగాలి
   d. ఒకరికొకరు పాపాన్ని ఒప్పుకోవడం మరియు ఒకరికొకరు ప్రార్థించడం (1 యోహాను 5:16 మాదిరిగానే)

సమర్థవంతమైన ప్రార్థనకు క్రీస్తుపోలక కీలకం. యేసు నామంలో ప్రార్థన అంటే ఇదే. చాలామంది క్రైస్తవులకు దేవుడు చేయగలిగిన అనుచితమైన కార్యము వారి స్వార్థపూరిత ప్రార్థనలకు జవాబు ఇవ్వడం! ఒక రీతిగా అన్ని ప్రార్థనలకు జవాబు లభిస్తుయి. ప్రార్థన యొక్క అత్యంత విలువైన అంశం ఏమిటంటే, విశ్వాసి దేవునితో సమయము గడపడం మరియు దేవునిపై నమ్మకం ఉంచడం.

Copyright © 2014 Bible Lessons International

**2:9**

| | |
|---|---|
| **NASB** | **"తగినట్టుగా"** |
| **NKJV** | **"పద్ధతిలో"** |
| **NRSV, TEV** | **"కూడా"** |
| **NJB** | **"పోలినటువంటి"** |

ఈ సందర్భం "పురుషులు మరియు మహిళలు ఆరాధనలో ఎలా పాల్గొనాలి" అని సూచిస్తుంది. (అనగా, గృహ సంఘాలలో, చూ. 1 కొరింథీ. 11-14). ఈ పదంపై ఎఫ్. ఎఫ్. బ్రూస్, *ప్రశ్నలకు సమాధానాలు* (*Answers to Questions*), పుస్తకం, పేజీ 114-115లో చక్కగా వివరించబడినది.

▣ **"స్త్రీలు తమను తాము సరైన దుస్తులతో అలంకరించాలని నేను కోరుకుంటున్నాను"** మన బట్టలు మన హృదయాన్ని మరియు మనస్సును బహిర్గతం చేస్తాయి. విశ్వాసులు సంఘములోనే కాదు, అన్ని ప్రదేశాలలో మరియు అన్ని సమయాల్లో తగిన దుస్తులు

ధరించాలి ఎందుకంటే వారు క్రైస్తవులు. ఈ ప్రకరణం యొక్క ప్రాముఖ్యత బాహ్య రూపంపై మాత్రమే కాదు, దైవభక్తిపై కూడా ఉంది (చూ. 1 తిమోతి 2:10; 1 పేతురు 3:3,4). జీవితంలోని ప్రతి సందర్భంలోను విశ్వాసులు లోకానికి వెలుగుగాను మరియు ఉప్పుగాను ఉన్నారు (చూ. మత్తయి 5:13-16). మేము ఎవరిని సూచిస్తామో గుర్తుంచుకోవాలి!

ఏదిఏమైన, విశ్వాసులు మందపాటి దుస్తులు ధరించాలని సూచనా కాదు. విశ్వాసి దుస్తులు సమాజంలో ఎదుటివారు వేలు ఎత్తి చూపే విధముగా ఉండకూడదు. చక్కగా ఉండండి, శుభ్రంగా ఉండండి, ఫ్యాషన్‌లో ఉండండి, కానీ క్రైస్తవులు అని సూచించే విధముగ ఉండండి.

▣ **"స్వస్థబుద్ధియు"** 1 తిమోతి 3:2 వద్ద పూర్తి గమనిక చూడండి.

▣ **"తగుమాత్రపు వస్త్రముల చేతనేగాని జడలతోనైనను బంగారముతోనైనను ముత్య ములతోనైనను మిగుల వెలగల వస్త్రములతోనైనను అలం కరించుకొనక"** ఇది ధనవంతులో ఉన్న విశ్వాసులను సూచిస్తుంది. ఆనాటి యూదా మరియు రోమన్ శిరోజా అలంకార శైలులు మిగుల శ్రమపని (సుదీర్ఘమైన చిక్కులుగల), విపరీతమైనవి మరియు ఖరీదైనవి. స్పష్టంగా క్రైస్తవ స్త్రీలు ప్రాపంచికత లేదా వ్యక్తిగత స్వేచ్ఛ వైపు బోధించబడ్డారు (రోమన్ సంస్కృతిలో ప్రారంభమైన మహిళల స్వేచ్ఛా ఉద్యమం, చూ. 1 కొరింథీ. 11:2-16). ఇది బహుశ ధనవంతులు, ప్రభావంతులు మరియు తెలివైనవారి వైపు చూచిన అబద్ధ భోధకులను సూచిస్తుండ వచ్చు.

**2:10 "సత్ క్రియలు ద్వారా"** విశ్వాసులు మంచి పనుల ద్వారా రక్షింపబడలేదు గాని, మంచి పనులు కొరకు అని గుర్తుంచుకోవాలి (చూ. ఎఫెసీ. 2:8-10; తీతుకు 3:8; యాకోబు 2:14-26). మన విశ్వాసము యొక్క గొప్పతనము మన జీవితములు ఇస్తుంది అనునదే యాకోబు మరియు 1 యోహాను యొక్క మొత్తం పుస్తకాల యొక్క వాదన.

ఈ సందర్భంలో "సత్ క్రియలు" సాధారణ దేశీయ సాంస్కృతిక ఆచారాలకు సంబంధించినవి (చూ. 1 తిమోతి 5:10; తీతుకు 2:5).

▣ **"దైవభక్తిగలవారమని చెప్పుకొను స్త్రీలకు తగినట్టుగా"** ఈ సందర్భము రక్షింపబడిన స్త్రీలకు పరిమితం చేయబడింది. ఇది సామజమునకు సాధారణ నియమము వంటిది కాదు. దేవుని పిల్లలకు సరియగు వస్త్రధారణ దైవికత్వము.అందము అంటే ఒక నిర్ణిత అలంకరణ కాదు గాని, మరీనా మనసే. నిజముగా అందమైన మరియు ఆకర్షితమైన స్త్రీలు దైవిక స్త్రీలే (జీవితములో అన్ని భాగములలో).

**2:11 "ఒక స్త్రీ"** ఇది క్రైస్తవ స్త్రీలు లేదా భార్యలందరినీ సూచిస్తుంది (చూ. చార్లెస్ బి. విలియమ్స్ అనువాదం, 1 తిమోతి 2:11 మరియు "వివాహిత మహిళ"). ఈ వాక్యం రచయిత ఉద్దేశించిన అర్థాన్ని స్పష్టం చేసింది .

▣ **"నేర్చుకొనవలెను"** ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము. మొదట ఇది చాలా ప్రతికూల అర్ధంగా అనిపిస్తుంది, కాని (1) జుడాయిజంలో మరియు గ్రీకు – రోమను ప్రాంతములలో మహిళలు న్యాయ అధ్యయనం కానీ లేదా పాఠశాలకు వెళదాం కానీ లేదు . కాబట్టి, ఒక కోణంలో ఇది దేవుని వాక్యంలో శిక్షణ పొందుతున్న మహిళల పట్ల సానుకూల విషయం, (2) మహిళలను లక్ష్యంగా చేసుకున్న

తప్పుడు బోధకుల గూర్చి చెప్పు కోణములో ఈ వచనాన్ని చూడాలి (చూ. 1 తిమోతి 5:13; అపోస్తలుల కార్యములు 20:30; 2 తిమోతి 3:5-9; తీతుకు 1:11). కొంతమంది మహిళలు ఇంటి సంఘంలలో బహిరంగ ఆరాధనలో అబద్ధ బోధకులు తరుపున సానుకూలంగా మాట్లాడేవారు (గోర్డాన్ ఫీజు, *న్యూ ఇంటర్నే షనల్ బైబిల్ కామెంటరీ* (*New International Biblical Commentary)*, వాల్యూమ్ 13).

▣ **"సంపూర్ణ విధేయతతో"** ఇది ఈ రోజులో మనకు ప్రతికూలంగా అనిపిస్తుంది, కానీ మనము దీనిని జ్ఞాపకము చేసుకోవాలి

1. "సమర్పణ" అనే పదాన్ని యేసు ఉపయోగించారు. అయన తండ్రికి లోబడెను (చూ. 1 కొరింథీ.15:28); అయన తన భూసంబంధమైన తల్లిదండ్రులకు లోబడెను (చూ. 1 థెస్స. 5:21). మరో మాటలో చెప్పాలంటే, అయన సామాజిక మరియు మతపరమైన విధులను సరైన విధానములో నెరవేర్చెను.
2. "లోబడుట" అనేది విశ్వాసులందరికీ దేవుని చిత్తం (చూ. ఎఫెసీ. 5:21). ఇది (చూ. ఎఫెసీ. 5:18) చెప్పే 5 వర్తమాన అసమాపకముల లో మొదటిది దేనికి అర్థం "ఆత్మ పూర్ణులై ఉండుడి"
3. ఎఫెసీయులలోని ఇదే భాగంలో పౌలు ఇంటిలో పరస్పర సమర్పణను చూపించడానికి మూడు దేశీయ ఉదాహరణలను ఉపయోగిస్తాడు (1) భార్యాభర్తలకు భార్యలు; (2) తల్లిదండ్రులకు పిల్లలు; మరియు (3) యజమానులకు ఇంటవుండు బానిసలు.
   ఇది సానుకూలమైన విషయమే అని చెప్పుకోవాలి ( ఎఫెసీ. 5:18-6:9) పౌలు ఆ సమాజంలో అన్ని శక్తిని కలిగి ఉన్నవారి శక్తిని పరిమితం చేస్తాడు (అనగా భర్త, తల్లిదండ్రులు మరియు యజమానులు). పౌలు రాసిన రచనలు అన్నిటిలోను మహిళలు, పిల్లలు మరియు బానిసల గురించి సానుకూలంగానే ఉన్నాయి
4. పౌలు బానిసత్వాన్ని ఒక సమస్యగా చూడలేదు ఎందుకంటే ఇది సంఘం మీద మరియు ఆ కాలము నాటి చరిత్ర మీద ప్రభావాన్నిచూపుతుంది అని అతనికి తెలుసు. స్త్రీ యొక్క సామాజిక స్థితి విషయంలో కూడా ఇదే నిజమని నా అభిప్రాయం. పౌలు వారి ఆధ్యాత్మిక సమానత్వం (చూ. గలతి. 3:28; కొలస్సీ. 3:11), వారి ఆత్మ ప్రత్యక్షత (చూ. 1 కొరింథీ. 12:7-13) మరియు సువార్తను వ్యాప్తి చేయడంలో వారి పాత్ర (చూ. రోమన్లు 16). నాయకత్వ పాత్రల్లోని (1) సంతానము కొరకు వారు చేయు ఆరధనలు బట్టి వారిని తప్పుగా అర్థము చేసుకోవడము జరుగును, (2) పురుష ఆధిపత్య సమాజం తిరస్కరిస్తుందని ఆయనకు తెలుసు.

**2:12 "పురుషునిమీద అధి కారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను"** ఈ క్రియా, *అతేంటో* (*authenteō*) ఇక్కడ NT లో మాత్రమే ఉపయోగించబడుతుంది. ఇది "తన స్వంత అధికారం మీద పనిచేసేవాడు" (*అత్నేస్* (*authentēs*), మాస్టర్) లేదా "ఆధిపత్యం వహించేవాడు"గా నిర్వచించబడింది. మౌల్టన్ మరియు మిల్లిగాన్, గ్రీకు నిబంధన యొక్క పదజాలం, పే. 91. మహిళలు నాయకత్వం వహించవచ్చు కానీ ఆధిపత్యం చెలాయించకూడదు అని దీని అర్థం? కానీ దీని తరువాత సందర్భం "మౌనంగా ఉండవలెను" జోడించిన పదబంధంతో దీనికి మద్దతు ఇవ్వదు (చూ. 1 కొరింథీ. 14:34). పౌలు మహిళలు లోబడి ఉండుట గూర్చి హపక్స్ *లేగోమేనన్* (*hapax legomenon*) వివరించలేము. ఇది సామజిక కోణం నుండి పరిష్కరించబడాలి. దేవుడు తనను తాను ఒక నిర్దిష్ట సామజిక నేపధ్యంలోకి ప్రత్యక్ష పరచుకుంటాడు. అంతేకాని (గోర్డాన్ ఫీజు, *గాస్పెల్ అండ్ స్పిరిట్* (*Gospel and Spirit*) మరియు *హౌ టు రీడ్ బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* (*How to Read the Bible For All Its Worth*), పేజీలు 83-86 చూడండి). సువార్త యొక్క సత్యం మరియు శక్తి మానవ సంస్కృతిని సమూలంగా మారుస్తుంది (అనగా బానిసత్వం, పురుష ఆధిపత్యం). అహంకారం, దోపిడీ ఆధిపత్యం

పురుషులు లేదా మహిళల నుండి చెడు. నివారించడానికి రెండు తీవ్రతలు ఉన్నాయి: (1) మహిళలు ఏమీ చేయలేరు (ప్రాచీన సమీప తూర్పు సంస్కృతి) మరియు (2) మహిళలు ఏదైనా చేయగలరు (ఆధునిక వాదం) విశ్వాసులు (స్త్రీ, పురుష), వారి స్వప్రయోజను కాకుండా  వారి సంస్కృతిలో సువార్త మరియు శిష్యత్వాన్ని పెంచాలి.

**ప్రత్యేక అంశం: బైబిల్లో స్త్రీలు (SPECIAL TOPIC: WOMEN IN THE BIBLE)**

## ప్రత్యేక అంశం: బైబిల్లో స్త్రీలు

I. పాత నిబంధన

A. సాంస్కృతికంగా మహిళలను ఆస్తిగా భావించారు

1. ఆస్తిగ భావించేవారు (నిర్గమకాండము 20:17)
2. బానిస మహిళల చూసే విధానము (నిర్గమకాండము 21:7-11)
3. సామాజిక బాధ్యతాయుతమైన పురుషుడు మహిళల ప్రమాణాలను రద్దు చేయవచ్చు (సంఖ్యాకాండము 30)
4. స్త్రీలు యుద్ధంలో కొల్ల సొమ్ము పోల్చబడినది (ద్వితియోపదేశకాండము 20:10-14; 21:10-14)

B. ఆచరణాత్మకంగా ఒక పరస్పర సంబంధం ఉంది

1. దేవుని స్వరూపంలో తయారైన పురుషుడు, స్త్రీ (ఆదికాండము 1:26-27)
2. నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము (నిర్గమకాండము 20:12 [ద్వితియో. 5:16])
3. తన తల్లికి తన తండ్రికి భయపడవలెను (లేవీయకాండము 19:3; 20:9)
4. స్త్రీ పురుషులు నజీరులు కావచ్చు (సంఖ్యాకాండము 6:1-2)
5. కుమార్తెలకు వారసత్వ హక్కు ఉంది (సంఖ్యాకాండము 27:1-11)
6. ఒడంబడిక ప్రజలలో భాగం (ద్వితీయోపదేశకాండము 29:10-12)
7. నీ తల్లి బోధను త్రోసిపేయకుము (సామెతలు 1:8; 6:20)
8. హేమాను కుమారులు మరియు కుమార్తెలు (లేవీ కుటుంబం) ఆలయంలో సంగీతాన్ని ఆలపించేవారు (1 దినవృత్తాంతములు 25:5-6)
9. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచన ములు చెప్పుదురు (యోవేలు 2:28-29)

C. మహిళలు నాయకత్వము

1. మోషే సోదరి, మిర్యాము, ఆమెను ప్రవక్త అని పిలిచారు (నిర్గమకాండము 15:20-21 మీకా 6:4)
2. గుడారానికి అవసరమైన పదార్థాలను నేయడానికి దేవుడు బహుమతిగా ఇచ్చిన స్త్రీలు (నిర్గమకాండము 35:25-26)
3. వివాహితురాలు, దెబోరా, ఒక ప్రవక్త (చూ.  న్యాయాధిపతులు 4:4), అన్ని తెగలను నడిపించారు (న్యాయా. 4:4-5; 5:7)
4. హుల్దా ప్రవక్త, జోషియా రాజు కొత్తగా దొరికిన "ధర్మశాస్త్ర గ్రంథం" చదవడానికి మరియు అర్థం చేసుకోవడానికి పిలిచాడు (2 రాజులు 22:14; 2 దిన. 34:22-27)

5. ఎస్తేరు రాణి, దైవభక్తిగల మహిళ పర్షియాలో యూదులను రక్షించింది

II. క్రొత్త నిబంధన

A. జుడాయిజం మరియు గ్రీకో-రోమన్ ప్రపంచంలో సాంస్కృతికంగా స్త్రీలు తక్కువ హక్కులు లేదా హక్కులతో రెండవ తరగతి పౌరులు (మినహాయింపు మాసిదోనియా).

B. నాయకత్వ పాత్రల్లో మహిళలు

1. ఎలిజబెత్ మరియు మరియా, దైవభక్తిగల స్త్రీలు దేవునికి అందుబాటులో ఉన్నారు (లూకా 1-2)
2. అన్నా, దేవాలయంలో సేవ చేస్తున్న ప్రవక్త (లూకా 2:36)
3. లిదియా, నమ్మిన మరియు ఇంటి సంఘములో నాయకుడు (అపోస్తలుల కార్యములు 16:14,40)
4. ఫిలిప్పు యొక్క నలుగురు కన్యక కుమార్తెలు ప్రవక్తలు (అపోస్తలుల కార్యములు 21:8-9)
5. ఫీబే, కెంక్రేయ వద్ద సంఘం యొక్క పరిచారకులు (రోమా 16:1)
6. ప్రిస్కా (ప్రిస్సిల్లా), పౌలు తోటి సహాయకురాలు మరియు అపోల్లో గురువు (అపోస్తలుల కార్యములు 18:26; రోమా 16:3)
7. మరియా, త్రుఫైనా, త్రుఫోసా, పెర్సి, యూలియా, నేరియకు సహూదరి, అనేకమంది పౌలు యొక్క సహాయకులు (రోమా 16:6-16)
8. నీయ (KJV), బహుశా స్త్రీ అపోస్తలురాలు (రోమా 16:7)
9. యువోదియా మరియు సుంటికేను, పౌలు సహాయము చేయువారు (ఫిలిప్పీ. 4:2-3)

III. ఆధునిక విశ్వాసి భిన్నమైన బైబిల్ ఉదాహరణలను ఎలా సమతుల్యం చేస్తాడు?

A. అన్ని సంఘములకు చెల్లుబాటు అయ్యే శాశ్వత సత్యాల నుండి, అన్ని వయసుల విశ్వాసులందరికీ, అసలు సందర్భానికి మాత్రమే వర్తించే చారిత్రక లేదా సాంస్కృతిక సత్యాలను ఎలా నిర్ణయిస్తారు?

1. అసలు ప్రేరేపిత రచయిత ఉద్దేశాన్ని మనం చాలా తీవ్రంగా తీసుకోవాలి. బైబిల్ దేవుని వాక్యం మరియు విశ్వాసం మరియు అభ్యాసానికి ఏకైక మూలం.
2. స్పష్టంగా చారిత్రాత్మకంగా కండిషన్ చేయబడిన ప్రేరేపిత గ్రంథాలతో మనం వ్యవహరించాలి.
   a. ఒక ఇశ్రాయేలు యొక్క సంస్కృతి (అనగా, కర్మ మరియు ప్రార్థన) (చూ. చట్టాలు 15; గలతీయులు 3)
   b. మొదటి శతాబ్దపు జుడాయిజం
   c. 1 కొరింథీయులలో పౌలు చారిత్రాత్మకంగా షరతులతో కూడిన ప్రకటనలు
      (1) అన్యమత రోమ్ యొక్క న్యాయ వ్యవస్థ (1 కొరింథీయులు 6)
      (2) బానిసగా మిగిలిపోయాడు (1 కొరింథీ. 7:20-24)
      (3) బ్రహ్మచర్యం (1 కొరింథీ. 7:1-35)

(4) కన్యలు (1 కొరింథీ. 7:36-38)

(5) విగ్రహానికి బలి అర్పించిన ఆహారం (1 కొరింథీ. 8; 10:23-33)

(6) ప్రభువు బల్ల వద్ద అనర్హమైన చర్యలు (1 కొరింథీయులు 11)

3. దేవుడు తనను తాను సంపూర్ణముగా మరియు స్పష్టముగా ఒక నిర్దిష్ట సంస్కృతికి మరియు ప్రత్యేక రోజున ప్రత్యక్ష పరచుకొనెను. మనము ఈ ప్రత్యక్షతను తప్పకుండా స్వీకరించాలి కానీ అందులో ఉన్న ప్రతి చారిత్రాత్మక అంశములను కాదు. దేవుని వాక్యము మానవ పదములలో వ్రాయబడింది, ప్రత్యేక సమయములో నిర్దిష్ట జనముకు వ్రాయబడింది.

B. బైబిల్ని అర్ధముచేసుకొనేటప్పుడు రచయిత యొక్క ఉద్దేశములను కూడా పరిగణించాలి. అయన దినములో ఉన్న వారికి అయన చెప్పుతున్నాడు? సరియైన విధములో వ్యఖ్యాయనించడానికి ఇది ప్రాధమికము మరియు ప్రాముఖ్యము. అప్పుడు మాత్రమే మనము దీనిని మన ప్రస్తుత దినముకి అన్వయించుకోవాలి. అ తరువాత పదములు యొక్క అర్ధము తెలుసుకోవడము వ్యాఖ్యనపరమైన సమస్య. నాయకులుగా చూడబడిన కాపరుల పరిచర్య కాకుండా ఇంకా మరిన్ని పరిచర్యలు ఉన్నాయా? పెద్దలు లేదా ప్రవక్తలు నాయకులుగా చూడబడ్డారా? 1 కొరింథీ. 14:34-35 మరియు 1 తిమోతి 2:9-15లో పౌలు చాల స్పష్టముగా సమాజ ఆరాధనలలో స్త్రీలు నడిపించకూడదు అని ఉద్ఘాటించుచున్నాడు! కానీ ప్రస్తుత దినముకి ఎలా వర్తించాలి?దేవుని చిత్తమును మరియు వాక్యమును నా సంస్కృతి లేదా పౌలు సంస్కృతి నిశబ్దము చేయడము నాకు ఇష్టము లేదు. బహుశ పౌలు కాలము మరీ హద్దులతో మరియు నా కాలము మరింత స్వేచ్చాయుతంగా ఉంది యుండ వచ్చు. అలాగే పౌలు యొక్క మాటలు భోధనలు చాలా షరతులు, మొదటి శతాబ్దపు మరియు స్థానిక పరిస్థితి సత్యములతో కూడినది అని చెప్పుట నాకు ఇబ్బందిగా ఉన్నది. ఒక ప్రేరేపణ పొందిన రచయిత యొక్క భావములను తక్కువ చేయడానికి నా మనస్సును లేదా నా సంస్కృతిని అనుమతించడానికి నేను ఎవరిని?!

ఏదిఏమైన, బైబిల్ పరముగా స్త్రీ నాయకులు గూర్చి ఉదాహరణలు ఉన్నప్పుడు నేను ఏమి చేయాలి (పౌలు రచనలు కూడా, రోమా 16)? 1 కొరింథీ. 11-14లో ఉన్న సమాజ ఆరాధన గుర్చిన పౌలు చర్చ ఒక మంచి ఉదహరణ. 1 కొరింథీ. 11:5లో అయితే అక్కడ స్త్రీల వాక్యపరిచర్య మరియు ఆరాధనలో ప్రార్ధనను అనుమతిస్తూ, తలలపై ముసుగు గూర్చి చెబుతూనే, 14:34-35లో వారిని మోనముగా ఉండమని గట్టిగ కూడా చెబుతున్నాడు! వారిలో పెద్దలు (చూ. రోమా 16:1) మరియు ప్రవక్తినిలు (చూ. అపోస్తులు 21:9) కూడా ఉన్నారు. ఈ భిన్నత్వము పౌలు యొక్క మాటలు (స్త్రీలకు చెప్పబడిన షరతులను ఉద్దేశించి) మొదటి శతాబ్దపు కోరింధి మరియు ఎఫెస్సి సంఘములకు మాత్రమే పరిమితము అన్ని భావించడానికి నాకు స్వాతంత్రము ఇవ్వబడుచున్నది. ఈ రెండు సంఘముల్లో స్త్రీలకు ఇవ్వబడిన స్వాతంత్రము వినియోగించుటలో సమస్యలు ఎదుర్కొనుట (చూ. బ్రూస్ వింటర్, *ఆఫ్టర్ పౌల్ లెఫ్ట్ కొరింత్* (*After Paul Left Corinth*)), సామజమును క్రీస్తుకొరకు చేరుకోవడానికి సంఘము ఎదుర్కొంటున్న కష్టమునకు

కారణమైయుండ వచ్చు. సువార్త ప్రభావంతముగా ఉండునట్లు వారికి ఇవ్వబడిన స్వాతంత్రము పరిమితం చేయబడెను.

నా కాలము పౌలు కాలమునకు భిన్నమైనది. నా కాలములో, శిక్షణ పొందిన, సిద్ధపడిన స్త్రీలను సువార్తను పంచుకోవడానికి అనుమతించక పోయినట్లయితే, సువార్త వ్యాప్తిచెందకపోవును! సమాజ ఆరాధన యొక్క అంతిమ లక్షము ఏమిటి? సువార్త మరియు శిష్యరికము కాదా? దేవుడు స్త్రీల నాయకులు ద్వారా ఘనత నోందట మరియు ఇష్టపడడా? బైబిల్ అంతటిని ఒక భాగముగా చూచినట్లయితే "అవును" అనే చూడగలము!

నాకైతే పౌలు సానుభూతిపరుడిగా ఉండాలని ఉన్నది; నా వేదాంతము కూడా ప్రాధమికముగా పౌలు విధానమే. ఆధునిక స్త్రీవాదము ద్వారా మోసపర్చబడుట లేదా అధికముగా ప్రేరేపింపబడుట నాకు ఇష్టము లేదు! ఏదిఏమైనా, సంఘము బైబిల్ సత్యములకు, అనగా జాతివివక్ష, లింగవివక్ష, బహుభార్యత్వం మరియు బానిసత్వము వంటి విషయములలో స్పంధించుటపై మందాక్రాంతముగా ఉన్నది అని భావించుచున్నాను. అలాగే ఆధునిక కాలములో స్త్రీలపై హింస విషయములలో కూడా సరైన స్పందన అందించుటలో మందకొడిగా ఉన్నది. క్రీస్తు యందు దేవుడు బానిసలకు మరియు స్త్రీలకు విమోచన ఇచ్చెను.

మరొక్క విషయము: ఒక వ్యాఖ్యనకర్తగా నేను కోరింధీ సంఘము చాల వివాదాస్పద సంఘము అని గ్రహించగలను. ఆత్మ సంబంధ వరములు గొప్పవి మరియు ఘనత నొంద తగినవి. స్త్రీలు ఇందులో చిక్కి యుండ వచ్చు. అలాగే ఎఫెస్సి సంఘములో స్త్రీలను అలుసుగా తీసుకున్న అబద్ధ భోధకులు మరియు గృహ సంఘములలో వారి భోధనలు ద్వారా చాలా దెబ్బతిన్నది.

C. మరింత పఠణమునకు సూచించనలు

1. *హౌ టు రీడ్ ద బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* (*How to Read the Bible For All Its Worth*) by Gordon Fee and Doug Stuart (పేజీలు 61-77)
2. *గాస్పెల్ అండ్ స్పిరిట్* (*Gospel and Spirit: Issues in New Testament Hermeneutics*) by Gordon Fee
3. *హార్డ్ సేయింగ్స్ ఆఫ్ ద బైబిల్* (*Hard Sayings of the Bible*) by Walter C. Kaiser, Peter H. Davids, F. F. Bruce, and Manfred T. Branch (పేజీలు 613-616; 665-667)

Copyright © 2014 Bible Lessons International

**2:13-15** ఈ సందర్భములోని పౌలు యొక్క వాదన ఆదికాండము 3వ అధ్యయమునకు వేదాంతపరముగా ముడిపడియున్నది. అలాగే ఇది అధికమవుతున్న అబద్ధ భోధకులను గూర్చి సంబంధించినది (చూ. 1 తిమోతి 1:3-11; 4:1-5; 5:11-13). పౌలు, హవ్వ

పాము ద్వారా పాపమునకు తిరుగుబాటునకు మరియు స్వేచ్ఛాకు ఎలా పురికోల్పబడినదో అలాగే అబద్ధ భోధకులు ద్వారా కొందరు స్త్రీలు మోసపరచబడ్డారు అని  చెప్పుటకు ఆదికాండము 3లోని వృత్తాంతమును పోలికగా వినియోగించెను.

పడిపోయిన స్థితి యొక్క పరిణామాలు నేరుగా భర్తకు లోబడుట మరియు తన మీదా ఆశకలుగుటకు సంబంధము కలిగియుండెను (చూ. అది. 3:16). తన యొక్క స్వేచ్ఛాయుత పనులే వేదాంత సమస్యకు కారణమై మరియు కారణముగా ఉన్నది. ఇది ఈ రోజుకు కూడా ఉన్నదా? సువార్త ఆదికాండము 3లోని పడిపోయిన మానవాళి పరిస్థితికి సంబంధించిన అంశములను పూర్తిగా మరిచిందా? ప్రస్తుత ఆధునిక సంస్కృతి శిక్షణపొందిన, రూపించగల సామర్ధ్యము గల స్త్రీ నాయకుల బట్టి పౌలు యొక్క వ్యాక్యలను త్రోసిపుచ్చుచున్నదా? 1 తిమోతి 2:12లోని ప్రత్యేక అంశమును చూడుము.

**2:14 "అపరాధములో పడెను"** తన తప్పిదము బట్టి హవ్వకు రెండు పరిణామాలు ముడి పడియున్నాయి: (1) ప్రసవ వేదన మరియు (2) భర్తకు లోబడుట. ఇక్కడ క్రియా కాలము సమగ్రమైనది, ఇవి ఇంకా మనుగడలో ఉన్నాయి అని ఉద్ఘాటించుచున్నది. యేసు నూతన యుగమును ఆవిష్కరించెను,కానీ విశ్వాసులు ఇంకా ముందు కాలములోనే ఉన్నారు.

**2:15 "నిలుకడగా ఉండినయెడల శిశుప్రసూతిద్వారా ఆమె రక్షింప బడును"** ఇది చాల క్లిష్టమైనది మరియు అన్నిక అంశములు ఇమిడియున్న భాగము. పౌలు యొక్క రచనలు అన్నిటిలోకల్ల చాల క్లిష్టమైనది. మనము వీటిని గుర్తించుకోవాలి

1. ఆది. 3:13,16నకు దిని సంబంధము
2. అబద్ధ భోధకుల బోధనలు
3. ఆ వ్యత్యాసము (అనగా "ఉండిన యెడల"), అబద్ధ బోధకుల మోసమును సూచిస్తుంది

"నిలకడగా" లేదా "రక్షింపబడును" అను పదము ప్రసూతి అనుభవము నుండి భౌతిక విమోచనకు అనుబంధము కలిగియుండ వచ్చు (చూ. New American Standard Version), 1 తిమోతి 4:16లో అబద్ధ భోధకుల గూర్చి మాట్లాడబడినప్పుడు వాడబడిన పదముతో గాని (వారిలో కొందరు బ్రహ్మచర్యమును ఆత్మీయముగా ఉన్నతస్థితిగా ప్రభోదించారు, చూ. 1 తిమోతి 4:13), లేదా నూతన నిబంధనలో అధికముగా వాడబడే ఆత్మీయ రాకడకు సంబంధించిన అర్ధముతో కూడినదై ఈ పదము యుండవచ్చును. "శిశుప్రసూతి"లోని నిర్దిష్ట ఉపపదంనుబట్టి  గ్రీకు వ్యాకరణను ఆధారము చేసుకున్నట్లయితే దీని అత్యంత అర్ధవంతమైన వ్యఖ్యాయణముగ ఉండును. బహుశ ఇది యేసు క్రీస్తు మనవా అవతారము చెందుటను సూచిస్తుండవచ్చును:

1. ఈ సందర్భము ఆది. 3:15కు సంబంధించిన
2. "దాని ద్వారా" అని విభక్తి *డియా* (*dia*)ను తర్జుమా చేయవచ్చు
3. "శిశుప్రసూతి" నిర్దిష్ట ఉపపదంకి ఉన్నది
4. "స్త్రీ...వారు" అని అక్కడ ఏకవచనం మరియు బహువచనము రెండు వాడబడెను.

అందుబట్టి, ప్రత్యేక జననము కలిగిన దేవుని వాగ్ధానము బట్టి రక్షించబడే స్త్రీలకు హవ్వ ప్రతినిధిగా ఉన్నది (అనగా, యేసు, వేదాంతపరముగా ఆదాము-క్రీస్తు పోలికగలిగిన వారుగా ఉన్నారు రోమా 5:12-21; 1 కొరింథీ. 15:21-22, 44-48; ఫిలిప్పీ. 2:6-7).

పౌలు దినములలో, అలాగే అనేక సమాజములలో, ప్రాచిన మరియు ఆధునిక కాలములో స్త్రీలు గృహిణిలుగా ఉండటం అనేది సమాజ యొక్క నియమముగా ఈ తక్షణ సందర్భము సూచిస్తుంది. స్త్రీల యొక్క రక్షణ అనేది ఊహించలేని సంస్కృతిక స్వేచ్ఛా లేదా సాముహిక ఆరాధనలలో నాయకత్వమును బట్టి వచ్చునదికాదు.

సత్యము ప్రకారము ఆశించే సామజిక పాత్రల బట్టి కూడా కాక, కేవలము విశ్వాసము మరియు దాని ఫలములు బట్టి మాత్రమే (చూ. 1 తిమోతి 2:15b). క్రీస్తులో మరియు ఆయన ద్వారానే రక్షణ. దైవిక స్త్రీలు అయన యందు విశ్వాసము ఉంచెదరు, అంతేగాని వారివైపు ఇతరుల శ్రద్ధను ఆకర్షించరు. ఏదిఏమైనా, మన సంస్కృతీలో "అనవసరమైన శ్రద్ధ" అనేది స్త్రీలు తక్కువగా ఉన్నప్పుడు జరుగును. మొదటి శతాబ్దములో అధిక క్రియశీలికముగా ఉండే కొందరు స్త్రీలు బట్టి తప్పిపోయిన వారు ఆశక్తికోల్పోయి వెనుతిరిగితిరో, అలగే నేటి దినములో తప్పిపోయిన వారు క్రైస్తవ లింగ వివక్ష మరియు న్యాయప్రమాణాలు బట్టి వెనుతిరిగిపోవుచున్నరేమో. వ్యక్తిగత స్వేచ లేదా వ్యక్తిగత ప్రాధాన్యత గురి కాదు గాని, సువార్త మరియు శిష్యత్వమే గురిగా ఉన్నది (చూ. 1 కొరింథీ. 9:19-23).

▣ **"అయినను వారు స్వస్థబుద్ధికలిగి, విశ్వాసప్రేమ పరిశుద్ధతలయందు స్వీయ నిగ్రహంతో కొనసాగిస్తే"** ఇది మూడవ శ్రేణి నిబంధనల వాక్యము, అనగా సంభవించే అవకాశము ఉన్న ముందుగా ఊహించన క్రియ. ఇక్కడ ఊహించని క్రియ ఏమిటి అనగా విశ్వసించే స్త్రీల కొనసాగే విశ్వాసము, ప్రేమ, పరిశుద్ధత మరియు స్వకియ-నియంత్రణ. 2 తిమోతి 2:11లోని ప్రత్యేక అంశము: ఓర్పును చూడుము.

"స్వీయ నిగ్రహం" కోసం 1 తిమోతి 3:2వద్ద పూర్తి గమనికను చూడండి.

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. ఈ భాగములోని సత్యము ఏ విధముగా అబద్ధ భోధకులకు సంబంధము ఉన్నది?
2. దైవిక మార్గములలో కాక మరియు యదార్ధముగా ప్రవర్తించని, క్రైస్తవులు కానీ ప్రభుత్వ అధికారులు కొరకు మనము ప్రార్థించ బద్ధులమై యున్నాము?
3. దేవుడు మానవులు అందరు రక్షించబడాలి అని నిజముగా కోరుకుంటున్నాడా? యేసు నిజముగా అందరి పాపములు కొరకు మరణించారా?
4. "క్రయధనము" అను పదమును అభివర్ణించండి.
5. ప్రస్తుత ఆధునిక ప్రపంచములో ఎందుకు క్రైస్తవ వస్త్రధారణ అనేది చర్చకు సముచిత అంశము?
6. రక్షించే విశ్వాసమునకు ఏరితిగా మంచి పనులు అనేవి సంబంధము గలిగియున్నవి?
7. 11-14 వచనముల వెలుగులో ఆధునిక సంఘములో స్త్రీ యొక్క స్థానము ఏమిటి?
8. నూతన నిబంధన భోదనలు ప్రకారము 15వ వచనము యొక్క అర్థము ఏమిటి?

# 1 తిమోతి 3

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| బిషప్స్ యొక్క అర్హతలు | పర్యవేక్షకుని యొక్క అర్హతలు | పరిపాలన సమస్యలు | సంఘములోని నాయకులు | సంఘపెద్ద బాధ్యతలు |
| 3:1b-7 | 3:1-7 | 3:1-7 | 3:1-7 | 3:1-7 |
| పరిచారకుల యొక్క అర్హతలు | పరిచారకుల యొక్క అర్హతలు | | సంఘములోని సహకారులు | పరిచారకులు |
| 3:8- 13 | 3:8- 13 | 3:8- 13 | 3:8- 13 | 3:8- 13 |
| మన భక్తి యొక్క విశ్వాసము | గొప్ప మర్మము | | గొప్ప రహస్యము | సంఘము మరియు ఆత్మీయ జీవితపు మర్మము |
| 3:14-16 | 3:14-16 | 3:14-16 | 3:14-16 | 3:14-16 |

### మూడవ పఠణ చక్రం I ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)

*అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి

## సందర్భ పరిచయములు

A. ఈ అధ్యాయము మూడు రకాల పరిచర్యల జాబితాను పొందుపరచినది.

1. సంఘ కాపరులు ( 1 తిమోతి 3:1-7)
2. పరిచారకులు (1 తిమోతి 3:8-10, 12-13)
3. విధవరాలి యొక్క పాత్ర ( 1 తిమోతి 3:11; 5:9-16) లేక పరిచారకురాలు (చూ. రోమా. 16:1)

B. బహుశా ఈ అర్హతలు అబద్ధ బోధకుల జీవనశైలికి మరియు బోధనలకు విరుద్ధమైనవిగాఉండవచ్చును.

C. 16వ వచనము ఆది సంఘ సిద్ధాంతము లేక కీర్తన అయి ఉండవచ్చును. పౌలు తరచుగా ఇలాంటి విషయమును పొందుపరచెను (చూ. ఎఫెసి. 5:19; ఫిలిప్పీ. 2:6-11; కొలస్సీ. 1:15-16; 3:15-20; 2 తిమోతి 2:11-13 ). ఇటువంటి లయ పద్ధతి ఆరు అనిశ్చిత నిష్క్రియాత్మక సూచకపు క్రియలు, ఉనికిని తెలిపే లేక సాధనముగా ఉన్న వ్యాఖరణ మాటలు కలయికతో స్పష్టంగా చూడవచ్చును.

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: 3:1-7**

**[1]ఎవడైనను అధ్యక్ష పదవిని ఆశించిన యెడల అట్టి వాడు శ్రేష్టమైనపనిని కోరుకుంటున్నాడనే మాట నమ్మదగినది. [2] అధ్యక్షుడగు వాడు నిందారహితుడను, ఏకపత్నీ పురుషుడను, మితానుభవుడును, స్వస్తబుద్ధి గలవాడును, మర్యాదస్తుడను, అతిథి ప్రియుడును, బోధింపతగినవాడును, [3]మద్యపానమును మరియు తగాదాలును అలవర్చుకొనక, సాత్వికుడను, శాంతిపరుడుగాను, ధనాపేక్ష లేనివాడుగా ఉండవలెను. [4]అతను సంపూర్ణ మాన్యత కలిగి తన పిల్లలను స్వాధీన పరచుకొనుచు, తన సొంత ఇంటి వారిని బాగుగా ఏలినవాడుగా ఉండవలెను. [5](ఎవడైనను తన ఇంటివారిని ఏలనేరక పోయిన యెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును?) [6]అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడుకుండనట్లు క్రొత్తగా మారుమనుస్సు పొందినవాడై ఉండకూడదు. [7]మరియు అతడు నిందలపాలై అపవాది వలలో పడకుండా సంఘమునకు వెలుపటి వారిచేత మంచి పేరు పొందినవాడై ఉండవలెను.**

**3:1"ఇది నమ్మదగిన మాట"** ఈ పద బంధము, ముగింపు మాట మరియు ప్రారంభ మాటగా రెండింటిలో పనిచేయలేదు (చూ. 1 తిమోతి 1:15; 3:1; 4:9; 2 తిమోతి 2:11; తీతుకు 3:8). ఇది కాపరి పత్రికలలో, ఐదు "నమ్మదగిన" మాటలలో రెండవది. అవి వాక్యనిర్మాణలో యేసు యొక్క పరిచయ మాటల "ఆమెన్" లేక "ఆమెన్, ఆమెన్" ("నిజంగా, నిజంగా" లేక "నిశ్చయముగా, నిశ్చయముగా" అని అనువదింపబడిన) వలె పనిచేయును.

▣ **"ఎవడైనను"** ఇది ఏదైతే రచయిత దృష్టిలో లేక అతని సాహిత్య అవసరాలకు నిజమని భావింపబడిన మొదటి తరగతి నిబంధనా వాక్యము.

▣ **"ఆశపడు...కోరుకొను"** ఇవి రెండు బలమైన గ్రీకు పదములు: (1) "చేరుకొనుట కోసం" (చూ. 1 తిమోతి 6:10; హెబ్రీ. 11:16) మరియు (2) "తన హృదయాన్ని దాని వైపు ఉంచడం" (చూ. మత్తయి 13:17; లూకా 15:16). ఇది మన ఆధునిక పరిచర్య కొరకు పా.ని రకపు దేవుని పిలుపు యొక్క ఆవశ్యకత చాలా పరిమితమైనదిగా నాకు చెబుతుంది. సంఘ నాయకత్వములో ఉండాలనే కోరిక సరిపోయినదే. విశ్వాసుల యొక్కహృదయ వాంఛలు ప్రభువు నుండే వచ్చును (చూ. కీర్తన 37:4).

| | |
|---|---|
| **NASB** | **"పర్యవేక్షకుని పని"** |
| **NKJV** | **"బిషప్ యొక్క స్థానము"** |
| **NRSV** | **"బిషప్ యొక్క పని"** |
| **TEV** | **"ఒక సంఘ నాయకుడు"** |
| **NJB** | **"అగ్ర నాయకుడు"** |

ఇది ఎపిస్కోపోస్ (*episcopos*) అను పదము, మరియు ఇది సాధారణముగా ఇంగ్లీషులో "బిషప్" లేక "పర్యవేక్షకుడు" అని అనువాదం చేయబడినది. ఇది స్థానిక సంఘములో నాయకుని యొక్క పనిని సూచించే వేరే రెండు క్రొ.ని పదములకు పర్యాయపదముగా కనిపిస్తుంది. "కాపరి," "పర్యవేక్షకుడు," మరియు "నాయకుడు" అను పదములన్నీ ఒకే బాధ్యతను సూచిస్తున్నాయి (చూ. 1 తిమోతి 5:17; అపోస్తలుల కార్యములు 20:17, 28; తీతుకు 1:5, 7; 1 పేతురు 5:1-2). క్రొ.ని సంఘము రెండు బాధ్యతలను కల్గిఉన్నది: కాపరి మరియు పరిచారకుడు (చూ. ఫిలిప్పీ. 1:1). "నాయకుడు" అనేది యూదుల నేపధ్యాన్ని, "పర్యవేక్షకుడు" అనేది గ్రీకు నగర స్థితి నేపధ్యాన్ని సూచిస్తుండవచ్చును.

**3:2 "నిందారహితుడు"** ఇది స్థానిక సంఘములో నాయకత్వపు సందర్భములో కీలక అర్థమై ఉండవచ్చు. ఈ పదము విశ్వాసుల సమాజములో (1 తిమోతి 3:2-6) మరియు అవిశ్వాసుల సమాజములో (1 తిమోతి 3:7) రెండింటిలో ఎటువంటి విమర్శలేదని సూచిస్తుంది. నిందారహితుడు అనే విషయము 7,10 వచనాలలో, 5:7; మరియు 6:14 లో కూడా ప్రస్తావించబడెను.

| | |
|---|---|
| **NASB, NKJV, NJB** | **"ఒక భార్యనే కల్గిన భర్త"** |
| **NRSV** | **"ఒక్కసారి మాత్రమే వివాహమాడబడి"** |
| **TEV** | **"అతను ఒక భార్యను మాత్రమే కల్గి ఉండవలెను"** |

ఈ పదము ఎక్కువ వాదమును కల్గిస్తుంది. ఇది సహజంగానే మొదటి శతాబ్దపు ఎఫేసీ సంఘములో ఉన్న ఒక సమస్య (చూ. 1 తిమోతి 3:1, 12; 5:7; మరియు క్రేతులో, తీతుకు 1:6). ఇక్కడ కొన్ని ప్రధానమైన వ్యాఖరణ సిద్ధాంతములు.

1. ఇది బహుభార్యత్వాన్ని సూచిస్తుంది.
2. ఇది విడాకులు తీసుకున్నాక తిరిగి పెళ్లి చేసుకోవడాన్ని సూచిస్తుంది.
3. ఇది మొదటి భార్య మరణించాక రెండవ పెళ్లి చేసుకోవడాన్ని సూచిస్తుంది.

4. ఇది తన భార్యకు నమ్మకమైన మరియు శ్రద్ధగల ఒక పురుషుని సూచిస్తుంది (వేరొక విధముగా మంచి కుటుంబ సంబంధాలను వక్కాణించడం, చూ. NEB)

ఇది సహజంగానే కుటుంబ సంబంధాలను సూచిస్తుంది, మరియు కుటుంబ విషయములలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే అది ఒకనిని స్థానిక సంఘ నాయకత్వమునకు అనర్హుని చేస్తుంది. #1 రోమా సామ్రాజ్యములో సమస్య కాదుగానీ, యూదామతములో సంభావ్య సమస్య (మొదటి శతాబ్దములో అరుదుగా ఉన్నప్పటికీ); #2 ఇది రోమా సామ్రాజ్యములో పెద్ద సమస్య మరియు యూదామతములో కూడా సమస్య (హిల్లెల్ వర్సెస్ షమ్మాయ్); #3 ఇది ఆది సంఘములో ఆందోళనకరమైన విషయము, మరిముఖ్యముగా టెర్తుల్లియన్, మరియు ఇప్పటికీ ఇది యూరప్ బాప్టిస్ట్ సంఘాలలో సమస్యగా ఉన్నది. ఏదిఏమైనప్పటికీ, 1 తిమోతి 5:14, ఎక్కడైతే యౌవనస్థులైన విధవరాల్లను నిందారహితునితో పునర్వివాహమునకు మద్దతునిస్తుందో దానికి సమాంతర భాగము (చూ. రోమా 7:2-3; 1 కొరింథీయులకు 7).

అక్కడ మరొక అవకాశం ఉన్నది, ఆ అవసరత వివాహము వర్సెస్ ఒంటరితనమును సూచిస్తుంది. అబద్ధ బోధకులు వివాహమును నిషేధించారు (చూ. 1 తిమోతి 4:3). ఒకవేళ ఇది బ్రహ్మచర్యానికి మరియు మునివృత్తి వైపు వారి ధోరణిని ప్రత్యక్షముగా ఖండించడం. ఇది అవివాహితుడు సంఘ పెద్ద కాలేడని చెప్పడం కాదుగాని, ఒంటరితనము ఒక అర్హత కాదు అనిచెప్పడం. ఇది మంచి ఎంపిక అని మరియు ఇది ఇతర వివరణాత్మక సమస్యలు (1) “మద్యపానమునకు బానిస కాకుండా” మరియు (2) 1 తిమోతి 2:8-15లో స్త్రీల సమస్యలకు సమాధానముగా ఉన్నవని నేను అనుకొంటున్నాను. ఇవి తప్పుడు బోధకుల వెలుగులో అర్ధం చేసుకోవాలి.

ఒకవేళ సమస్య తీవ్రమైనదై, భక్తికల్గిన కుటుంబమైతే అప్పుడు విడాకులు అనేది మాత్రమే క్లిష్టమైన సమస్య కాదు. పా.ని లో కూడా కొన్ని సందర్భాలలో విడాకులు ఒక సరైన ఎంపికే: (1) యెహోవా అవిధేయ ఇశ్రాయేలీయులను విడనాడాడో మరియు (2) యాజకులు తమ అవిధేయ భార్యలను విడనాడమని ఆజ్ఞాపించబడెను (“*ఓల్డ్ టెస్టమెంట్ పర్స్పెక్టివ్ ఆన్ డివోర్స్ అండ్ రీమ్యారేజ్* (*Old Testament Perpective on Divorce and Remrriage*)” ఇన్ *జర్నల్ అఫ్ ద ఎవాంజెలికల్ థియోలాజికల్ సొసైటీ* వాల్యూం 40 #4, డిసెంబర్ 1997 చూడండి). మనుష్యులందరూ తమ కుటుంబ జీవితాలలో కొన్ని విషయాలలో అంతర్యాన్ని అనుభవిస్తారు. ఈ అర్హతను ఖచ్చితంగా శబ్దార్ధ భావనలో పరిగపరిగణించడం ఇతరులు అందరినీ అక్షరాల ఈ సందర్భంలో తీసుకోవడంలో స్థిరత్వం లేకపోవడం అనేది నా ప్రధాన ఆందోళన. విడాకులు అనర్హులుగా ఉంటే, అప్పుడు అలా చేయండి (a) మద్యపానమునకు బానిస కాకుండా (చూ. 1 తిమోతి 3:8లో “ఎక్కువ మద్యపానమునకు బానిస కాకుండా,” ఇది తప్పనిసరిగా సంపూర్ణ సంయమనానికి ఆదేశం కాదు) మరియు (b) 1 తిమోతి 3:4లో “తన పిల్లలను నియంత్రించడం,” అనేది ఆధునిక పాస్టర్లు మరియు పరిచారకులలో అనేకమందిని నిర్మూలిస్తుంది.

నిజంగా, క్రైస్తవ నాయకులు తమ జీవితాల్లో ఇలాంటి అర్హతలన్నిటినీ నెరవేర్చగలరు అనేది నాకు తెలియదు. నాయకత్వపు లోపాలకు మనము చాలా క్లిష్టంగా అయ్యే ముందు దేవుని పిల్లలకు ఈ అర్హతలన్నీ ఆయన చిత్తమని గుర్తుంచుకోండి. నేను ప్రమాణాలను తగ్గించడంలేదు గానీ, చట్టబద్ధమైన, విచక్షణారహిత ధోరణిలో వాటిని ఉపయోగించడం లేదు. సంఘమునకు దైవికంగా, సామాజికంగా ఆమోదయోగ్యమైన నాయకత్వం అవసరం. అయితే మనం ఎంచుకోవాల్సినవన్నీ పాపాత్ముల జాబితా నుండే! ఆధునిక సంఘాలు తమని తాము లోపములేని వారిగా చుపించుకొనే వారిని కాకుండా నిజాయితీని నిరూపిస్తున్న నాయకులను వెతకాలి.

మరో విషయం ఏంటంటే, ఈ జాబితాను శబ్దార్ధంగా తీసుకున్నట్లయితే, అప్పుడు యేసు (అతను ఒంటరిగా ఉన్నాడు) మరియు పౌలు (బహుశా విడాకులు తీసుకొని ఉన్నాడు) సంఘ నాయకులు కాలేరు. ఇది ఒకరిని అది కాదు అని ఆలోచింపచేస్తుంది. కాదా?

▣ **"మితమైన"** ఇది అక్షరాల "స్థిరబుద్ధి కల్గి ఉండండి" అని అర్థం. ఎందుకనగా మద్యపానాన్ని దుర్వినియోగాపర్చడం గూర్చి ప్రత్యేకంగా 1 తిమోతి 3:3లో ప్రస్తావించబడినది, బహుశా ఇది "సున్నిత మైనది" అనే అర్థమిచ్చు పదముయొక్క ఉపమానముగా సూచించవచ్చును (చూ. 1 తిమోతి 3:11; తీతుకు 2:2).

| | |
|---|---|
| **NASB** | **"వివేకముగల"** |
| **NKJV** | **"స్థిరబుద్ధిగల"** |
| **NRSV** | **"సున్నితమైన"** |
| **TEV** | **"స్వయం-నియంత్రిత"** |
| **NJB** | **"విచక్షణ గల"** |

ఈ *సోఫ్రోన్* (*sōphrōn*) పదము గ్రీకు తత్వవేత్తలలో "సమతుల్యత" అని అర్థం. ఇది చాలా ప్రసిద్ధ గ్రీకు పదం అతిక్రమణలను నివారించడాన్ని సూచించేదిగా ఉండేది (అనగా, తద్వారా "మితవాద సూత్రంగా" వాదించడం). ఇది ఒకరి స్వస్థచిత్తమును గూర్చి వాడబడినది (చూ. 1 తిమోతి 3:2; తీతుకు 1:8; 2:2,5). సంబంధిత పదాలు 1 తిమోతి 2:9, 15; 2 తిమోతి 1:7; తీతుకు 2:4,6,9, 12, 15. దీని ప్రాథమిక మూలము (BAGD, పేజి. 802) కాపరి పత్రికలలోని అనేక రూపాలలో కనబడుతుంది.

1. క్రియ, *సోఫ్రోనియో* (*sōphroneō*) – "గోచరముగల," తీతుకు 2:6
2. క్రియ, *సోఫ్రోనిజో* (*sōphronizō*)– "ప్రోత్సాహించు," (అనగా, ఒకరి భావనలలోనికి తీసుకురావడం), తీతుకు 2:4
3. నామవాచకం, *సోఫ్రోనిస్మోస్* (*sōphronismos*)- "శిష్యుడు," (స్వయం-నియంత్రిత), 2 తిమోతి 1:7
4. నామవాచకం, *సోఫ్రోసునే* (*sōphrosunē*)– "విచక్షణగల," 1 తిమోతి 2:9, 15
5. క్రియావిశేషణం, *సోఫ్రోనోస్* (*sōphronōs*) - "గోచరముగల," (అనగా, మితముగా), తీతుకు 2:12
6. విశేషణం, సోఫ్రోన్ (*sōphrōn*) - "గోచరముగల," "వివేకముగల," "శ్రద్ధగల," 1 తిమోతి 3:2; తీతుకు 1:8; 2:2, 5

| | |
|---|---|
| **NASB, NRSV** | **"గౌరవనీయమైన"** |
| **NKJV** | **"మంచి ప్రవర్తన గల"** |
| **TEV** | **"సక్రమమమైన"** |
| **NJB** | **"మర్యాదపూర్వకమైన"** |

ఇది *కోస్మికోస్* (*kosmikos*) అనే గ్రీకుపదం యొక్క రూపము. ఇది తీతుకులో రెండు వేర్వేరు భావాలలో ఉపయోగింపబడెను: (1) ప్రతికూలముగా లౌకిక వాంఛలను తప్పించడం (2:12) మరియు (2) అనుకూలముగా, సరైన క్రమములో (2:10). 1 తిమోతిలో సందర్భము సరైన క్రమము లేక అలంకరణను సూచిస్తుంది. ఇది స్థానిక సమాజానికి సరైనది, గౌరవనీయమైనది మరియు

ఆశించబడినది. అందువలన, ఇది 1 తిమోతి 3:7a, "*సంఘమునకు వెలుపటి వారిచేత మంచి పేరు పొందినవాడై ఉండవలెను,*" లో ఒక అంశము.

▣ **"ఆతిధ్యము చేయువాడు"** పౌలు కాలములో ఇళ్ళమధ్యలో వ్యభిచారంచేసే క్రూరమైన ఇళ్ళు ఉన్నాయి. అందువలన, క్రైస్తవులు, ముఖ్యముగా క్రైస్తవ నాయకత్వం వారు గృహాలను దేశస్థులైన సువార్తీకులకు మరియు సమాజానికి అవసరమైన వారికి తెరచి ఉంచాలి. (చూ. 1 తిమోతి 5:10; తీతుకు 1:8; రోమా 12:13; హెబ్రీ. 13:2; 1 పేతురు 4:9; 2 యోహాను 5; 3 యోహాను).

▣ **"బోధింప తగిన వాడై"** నాయకులు బోధింప బడే వారిగా ఉండాలి (చూ. 2 తిమోతి 2:24). "బోదించడం" అనేది 1 కొరింథీ. 12:28లో ప్రత్యేకమైన బహుమతుల జాబితాలో చేర్చబడడం ఆశక్తికరమైనది. కానీ, ఇది ఎఫెసీ. 4:11లో కాపరి యొక్క తలాంతులతో బంధించబడినది. ఇక్కడ బోధకులు స్పష్టంగా కనిపిస్తున్నారు కానీ, కాపరులు బోధన ప్రాంతంలో కూడా తగిన వారై ఉండాలి. ఎఫెసీయులకు 4లో తలాంతులు కల్గిన వారందరు సువార్త ప్రచారకులు అనేది ఒకే భావన కానీ, అవి వేర్వేరు భావనలు మరియు వేర్వేరు ప్రాధాన్యతలు.

కొంతమంది బైబిల్ పండితులు ఈ శిక్షణను బాగా శిక్షణ పొందిన లేదా చదువుకున్న వ్యక్తుల గురించి, లేదా "నేర్పించే వారు" అని సూచించేవారు!

చివరిగా, బోధించే ఈ సామర్ధ్యం తప్పుడు బోధకులు తాము ధర్మశాస్త్ర బోధకులని భావించేవారికి సంబంధించినది (చూ. 1 తిమోతి 1:7) కానీ వారు స్వయంగా మోసగింపబడ్డారు.

**3:3**

| | |
|---|---|
| **NASB** | **"మద్యపానమునకు బానిస కాకుండా"** |
| **NKJV** | **"మద్యపానీయుడు కాదు"** |
| **NRSV** | **"తాగుబోతు కాదు"** |
| **TEV** | **"అతను తాగుబోతు కాకూడదు"** |
| **NJB** | **"ఎక్కువ మద్యపానమును సేవించే వాడు కాదు"** |

ఇది సెప్టుగింట్ నుండి సామెతలు 23:29-35 వరకు ఒక ప్రస్తావనగాఉంది. ఇది బైబిల్ త్రాగుడుకు వ్యతిరేకం అని పునరుద్ఘాటించడం అయిఉండును కానీ మొత్తం సంయమనాన్ని బోధించదు (చూ. 1 తిమోతి 3:8; 5:23; తీతుకు 1:7; 2:3). ఈ మొత్తం సంయమనం వారు ఏ సంస్కృతిలో పరిచర్య చేస్తున్నారో అక్కడ వారి వ్యక్తిగత స్వేచ్చలను పరిమితం చేయడం ద్వారా విశ్వాసులకు ప్రభువైన యేసు మీద వ్యక్తిగత నిబద్ధత నుండి వస్తుంది (చూ. రోమా 14:1-15:13 మరియు 1 కొరింథీ. 8-10). ఒక మంచి ఆర్టికల్ కొరకు కైసర్, డేవిడ్స్, బ్రూస్ అండ్ బ్రాంచ్, *హార్డ్ సేయింగ్స్ అఫ్ ద బైబిల్* (*Hard Sayings of the Bible*), పేజి 673-674 ను చూడండి.

**ప్రత్యేక అంశము: మద్యము మరియు మద్యపానమును గూర్చిన బైబిల్ అభిప్రాయములు (SPECIAL TOPIC: BIBLICAL ATTITUDES TOWARD ALCOHOL AND ALCOHOLISM**

## ప్రత్యేక విషయం: మద్యము మరియు మద్యపాన దుర్వినియోగము గూర్చి బైబిల్ అభిప్రాయములు

I. బైబిల్ పదములు

A. పాత నిబంధన

1. *యాయిన్* (*Yayin*) – ఇది ద్రాక్షారసమునకు 141 సార్లు ఉపయోగింపబడిన సాధారణ పదం (BDB 406, KB409). ఈ శబ్ద లక్షణము అస్పష్టమైనది ఎందుకంటే ఇది హెబ్రీ మూలము కాదు. ఇది ఎల్లప్పుడూ పులియబెట్టిన పండ్లు సాదారణంగా ద్రాక్షా రసము. ఆది. 9:21; నిర్గమ. 29:40; సంఖ్యా. 15:5, 10 లు కొన్ని ఉదాహరణ భాగములు.
2. *తిరోష్* (*Tirosh*) – ఇది "నూతన ద్రాక్షా రసం" (BDB 440, KB 1727). నియర్ ఈస్ట్ యొక్క వాతావరణ పరిస్థితుల కారణంగా, రసంను సేకరించిన వెంటనే ఆరు నెలల వరకు పులియబెట్టు ప్రక్రియ ప్రారంభమౌతుంది. ఈ పదము పులియబెట్టు ప్రక్రియలో ద్రాక్షారసంను సూచిస్తుంది. మరిన్ని ఉదాహరణల కొరకు ద్వితియో. 12:17, 18:4; యెషయా 62:8-9; హోషేయా 4:11 భాగములు చూడండి.
3. *ఆసిస్* (*Asis*)– ఇది స్పష్టంగా మద్య పానీయములు ( "తియ్యని ద్రాక్షారసం," BDB 779, KB 860, ఉదా. యోవేలు 1:5; యెషయా 49:26).
4. *సేకార్* (*Sekar*) - ఈ పదము "బలమైన పానీయం" (BDB 1016, KB 1500). హెబ్రీ మూలము "త్రాగి" లేదా "త్రాగుబోతు"లో ఉపయోగిస్తారు. ఇది మరింత మత్తు కల్గించే దానికి జోడించబడింది. ఇది *యాయిన్* (*yayin*)కు సమాంతరంగా ఉంది. (చూ. సామెతలు 20:1; 31:6; యెషయా 28:7).

B. నూతన నిబంధన

1. *ఓయినోస్* (*Oinos*) – *యాయిన్* (*yayin*) యొక్క గ్రీకు సమాంతరము.
2. *నియోస్ ఓయినోస్* , *Neos oinos* (క్రొత్త ద్రాక్షారసం) – *తిరోష్* (*Tirosh*) అనుదానికి గ్రీకు సమాంతరము (చూ. మార్కు 2:22).
3. *గ్లేయోకోస్ వైనోస్*, *Gleuchos vinos* (తియ్యని ద్రాక్షారసం, ఆసిస్) – పులియబెట్టిన ప్రక్రియ ప్రారంభ దశలోని ద్రాక్షారసం (చూ. అపోస్తలుల కార్యములు 2:13).

II. బైబిల్లోని వినియోగం

A. పాత నిబంధన

1. ద్రాక్షరసం దేవుని వరం (ఆది. 27:28; కీర్తన 104:14-15; ప్రసంగి 9:7; హోషేయా 2:8-9; యోవేలు 2:19,24; ఆమోసు 9:13; జెకర్యా 10:7).
2. బలి అర్పణలో ద్రాక్షరసం ఒక భాగం (నిర్గమ. 29:40; లేవీ. 23:13; సంఖ్యా. 15:7, 10; 28:14; ద్వితియో.

14:26; న్యాయాధి.  9:13).

3. ద్రాక్షరసం ఔషధంగా ఉపయోగించబడుతుంది (2 సమూ. 16:2; సామెతలు 31:6-7).
4. వాస్తవానికి ద్రాక్షరసం సమస్య కావచ్చు (నోవహు - ఆది 9:21; లోతు – ఆది. 19:33,35; సమ్సోను – న్యాయాధి. 16; నాబాలు - 1 సమూ. 25:36; ఊరియా - 2 సమూ. 11:13; అమ్నోను - 2 సమూ. 13:28; ఏలా - 1 రాజులు 16:9; బెన్హదదు - 1 రాజులు 20:12; పాలకులు - ఆమోసు 6:6; మరియు స్త్రీలు - ఆమోసు 4).
5. ద్రాక్షరసం దుర్వినియోగం అవచ్చు (సామెతలు  20:1; 23:29-35; 31:4-5; యెషయా 5:11, 22; 19:14; 28:7-8; హోషేయా 4:11).
6. కొన్ని సమూహాలకు  ద్రాక్షరసం  నిషేధించబడింది (విధుల్లో ఉన్న పూజారులు, లేవీ. 10:9; యెహెజ్కేలు 44:21; నాజిరులు, సంఖ్యా.  6; మరియు పాలకులు, సామెతలు 31:4-5; యెషయా 56:11-12; హోషేయా 7:5).
7. ద్రాక్షరసం రాకడ నేపధ్యంలో ఉపయోగించబడుతుంది (ఆమోసు 9:13; యోవేలు 3:18; జెకర్యా 9:17).

B. బైబిల్లో అంతర్గతంగా

1. తగిన పాళ్ళలో తీసుకొనే ద్రాక్షరసం చాలా సహాయపడుతుంది (ప్రసంగి 31:27-33).
2. "అన్ని ఔషధాలలో ద్రాక్షరసం గొప్పది, ఎక్కడ  ద్రాక్షరసం  కొదువ ఉండునో, అప్పుడు మందులు అవసరం." అని యూదుల రబ్బీలు అనేవారు (BB 58బి).

C. క్రొత్త నిబంధన

1. యేసు పెద్ద మొత్తంలో నీటిని ద్రాక్షారసంగా మార్చెను (యోహాను 2:1-11).
2. యేసు ద్రాక్షారసం త్రాగెను (మత్తయి 11:18-19; లూకా 7:33-34; 22:17f).
3. పెంతేకొస్తు వద్ద "క్రొత్త ద్రాక్షారసం" తాగినట్లు పేతురుపై ఆరోపణలు వచ్చాయి (అపోస్తలుల కార్యములు 2:13).
4. ద్రాక్షారసమును ఔషధంగా ఉపయోగించవచ్చు (మార్కు 15:23; లూకా 10:34; 1 తిమోతి 5:23).
5. నాయకులు ద్రాక్షరసమును దుర్వినియోగం చేయకూడదు. అంతేగాని పూర్తిగా దూరం పాటించమని కాదు (1 తిమోతి 3:3,8; తీతుకు 1:7; 2:3; 1 పేతురు 4:3).
6. ద్రాక్షరసం రాకడ సందర్భముల్లో వాడబడెను (మత్తయి 22:1ఎఫ్; ప్రకటన 19:9).
7. మద్యపానము ప్రోత్సహింపబడలేదు (మత్తయి  24:49; లూకా 12:45; 21:34; 1 కొరింథీ. 5:11-13; 6:10; గలతి. 5:21; 1 పేతురు 4:3; రోమా 13:13-14).

III. వేదాంత అంతర్దృష్టి

A. మాండలిక ఉద్రిక్తత

1. ద్రాక్షరసం దేవుని వరం.
2. మద్యపానం ఒక పెద్ద సమస్య.

3. సువార్త నిమిత్తము కొన్ని సంస్కృతులలోని విశ్వాసులు తమ స్వేచ్ఛను పరిమితం చేసుకోవాలి (మత్తయి 15:1-20; మార్కు 7:1-23; 1 కొరింథీయులు 8-10; రోమా 14).

B. నియమించిన హద్దులు దాటి వెళ్ళే ధోరణి

1. అన్ని మంచి విషయాలకు దేవుడే మూలం.

a. ఆహారము - మార్కు 7:19; లూకా 11:44; 1 కొరింథీ. 10:25-26

b. అన్నియు శుద్ధమైనది - రోమా 14:14, 20; 1 తిమోతి 4:4

c. అన్నియు చట్టబద్ధమైనవి - 1 కొరింథీ. 6:12; 10:23

d. అన్నియు పవిత్రమైనవి – తీతుకు 1:15

2. పడిపోయిన మానవజాతి దేవుని బహుమతులన్నింటినీ దేవుడు ఇచ్చిన హద్దులు దాటి దుర్వినియోగం చేసెను.

C. దుర్వినియోగం అనేది మనలో ఉంది, బయటి వాటిలో కాదు. భౌతిక సృష్టిలో చెడు ఏమీయు లేదు (పైన B. 1. చూడండి).

IV. మొదటి శతాబ్దపు యూదు సంస్కృతి మరియు కిణ్వ ప్రక్రియ

A. ద్రాక్షను చూర్ణం చేసిన సుమారు 6 గంటల తర్వాత కిణ్వ ప్రక్రియ చాలా త్వరగా ప్రారంభమవుతుంది.

B. యూదు సాంప్రదాయం ప్రకారం, ఉపరితలంపై కొంచెం నురుగు కనిపించినప్పుడు (కిణ్వ ప్రక్రియ యొక్క సంకేతం), ఇది ద్రాక్షరసం – పదియవంతుకి సిద్ధముగా చూడబడుతుంది (మా ఆసేరోత్ 1:7). దీనిని "కొత్త ద్రాక్షరసం" లేదా "స్వీట్ ద్రాక్షరసం" అని పిలిచేదరు.

C. ప్రాథమిక విస్తృత కిణ్వ ప్రక్రియ ఒక వారం తరువాత పూర్తవుతుంది.

D. ద్వితీయర్ధ కిణ్వ ప్రక్రియ 40 రోజులు పట్టింది. ఈ స్థితిలో దీనిని "పాత ద్రాక్షారసం" గా పరిగణిస్తారు మరియు బలిపీఠం మీద అర్పించవచ్చు (ఎదుయ్యోత్ 6:1).

E. దాని వ్యర్ధముపై (పాత ద్రాక్షరసం) నిలకడగా నిలిచే ద్రాక్షరసం మంచిదిగా భావించబడుతుంది, కాని దానిని వినియోగించే ముందు బాగా వడకట్టవలసి ఉంటుంది.

F. ద్రాక్షరసం సాధారణంగా ఒక సంవత్సరం కిణ్వ ప్రక్రియ తర్వాత సరైన పాతబడినదగా భావిస్తారు. మూడు సంవత్సరాలు వరకు ద్రాక్షరసమును సురక్షితంగా నిల్వ చేయగలిగే కాలం. దీనిని "పాత ద్రాక్షరసం" అని పిలుస్తారు మరియు దీనిని నీటితో మిశ్రమము చేయాలి.

G. శుభ్రమైన వాతావరణం మరియు రసాయన సంకలితాలతో గత 100 సంవత్సరాల నుండి మాత్రమే కిణ్వ ప్రక్రియ కొనసాగనివ్వకుండ వాయిదా వేయబడుతుంది. పులియబెట్టడం యొక్క సహజ ప్రక్రియను ప్రాచీన ప్రపంచం నియంత్రించ లేకపోయేది.

V. ముగింపు వ్యాక్యలు

A. మీ అనుభవం, వేదాంతశాస్త్రం మరియు బైబిల్ వ్యాఖ్యానం యేసును మరియు మొదటి శతాబ్దపు యూదు/క్రైస్తవ సంస్కృతిని తగ్గించవని నిర్ధారించుకోండి! అవి పూర్తిగా తులనాడవలసినవి కావు.

B. నేను మద్యం యొక్క సామాజిక వాడకాన్ని సమర్థించడం లేదు. ఏదేమైనా, చాలామంది ఈ విషయంపై బైబిల్ యొక్క స్థానాన్ని ఎక్కువగా పేర్కొన్ని మరియు దానిని ఇప్పుడు సాంస్కృతిక/శాఖ పరమైన పక్షపాతముతో గొప్పనీతిని కనపరచుచున్నారు.

C. నాకైతే, రోమా 14 మరియు 1 కొరింథీయులు 8-10 సహా విశ్వాసుల పట్ల వ్యక్తిగత స్వేచ్ఛ లేదా తీర్పు విమర్శ కాదు గాని ప్రేమ మరియు గౌరవం - మన సంస్కృతిలో సువార్త వ్యాప్తి ఆధారంగా అంతర్దృష్టి మరియు మార్గదర్శకాలను ఉన్నాయి. విశ్వాసం మరియు అభ్యాసానికి బైబిల్ మాత్రమే మూలం అయితే, మనమందరం ఈ సమస్యను పునరాలోచించాలి.

D. మనం సంపూర్ణ నియంత్రణనే దేవుని చిత్తంగా తీసుకుంటే, యేసు గురించి, అలాగే క్రమం తప్పకుండా ద్రాక్షరసం ఉపయోగించే ఆధునిక సంస్కృతుల గురించి మనం ఏమి సూచిస్తాము (ఉదా., ఐరోపా, ఇశ్రాయేలు, అర్జెంటీనా).

Copyright © 2014 Bible Lessons International

▣ "**తగువు పడుతూ**" ఇది అక్షరాలా "కొట్టువాడు అని కాదు" (చూ. తీతుకు 1:7). ఇది మద్యం దుర్వినియోగానికి సంబంధించినది కావచ్చు, ఎందుకంటే ఇది వ్యక్తుల మధ్య అన్ని సంబంధాలను ప్రభావితం చేస్తుంది (అనగా, కుటుంబం, గృహ సంఘము, అబద్ధ బోధకులు).

▣ "**సాత్వికుడును**" ఇది ప్రేమపూర్వక సహేతుకతను సూచిస్తుంది, ఇది ఇతరులకు ఫలితం ఇవ్వడానికి సిద్ధంగా ఉంటుంది (చూ. ఎఫెసీ. 5:21). ఇది దయగల, సున్నితమైన వ్యక్తిని వివరిస్తుంది (చూ. తీతుకు 3:2; యాకోబు 3:17; 1 పేతురు 2:18).

▣ "**శాంతియుత**" ఇది పోరాటం, యుద్ధం, సంఘర్షణకు వాడబడే గ్రీకు పదం, కానీ ఆల్ఫా ప్రివేటివ్తో వాడటం చేత, ఇది అర్థాన్ని నిరాకరిస్తుంది. అందుచేత, వివాదమును రేకేతించని లేదా పోరాడని వ్యక్తి అని అర్థం (చూ. తీతుకు 3:2). 3వ అధ్యాయములో (మరియు అన్ని కాపరి పత్రికల్లో) అబద్ధ బోధకులు సాహిత్యములో ఎలా ఇమిడి ఉన్నారో చాల సులభముగా చూడగలము.

| | |
|---|---|
| **NASB** | **"ధనాపేక్ష లేనివాడుగా"** |
| **NKJV** | **"దురాశ కాదు"** |
| **NRSV** | **"డబ్బు ప్రేమికుడు కాదు"** |
| **TEV** | **"అతను డబ్బును ప్రేమించకూడదు"** |
| **NJB** | **"డబ్బు మీద అత్యాశగలవాడు కాదు"** |

ఇది "వెండి" అనే పదం నుండి వచ్చిన సమ్మేళన పదము మరియు ఆల్ఫా ప్రైవటివ్‌తో ఉండే "సోదర ప్రేమ" అనే పదం "డబ్బుకి ప్రేమికుడు కాదు" అనే సమాన భావము వచ్చే పదము (చూ. 1 తిమోతి 6:6-10; తీతుకు 1:7; హెబ్రీ. 13:5; 1 పేతురు 5:2). ఇది అబద్ధ బోధకులు యొక్క మరొక లక్షణం. 1 తిమోతి 6:8 వద్ద ప్రత్యేక అంశము: సంపద (SPECIAL TOPIC: WEALTH) చూడండి.

**3:4-5 "తన సొంత ఇంటి వారిని బాగుగా ఏలినవాడుగా ఉండవలెను"** నాయకత్వం ఇంట్లో చూడవచ్చు. ఆది సంఘ నేపథ్యంలో అనర్హతకు భర్త మరియు భార్య లేదా పిల్లలు లేదా తాతలు లేదా అత్తమామల మధ్య ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో అది కూడా ఒక ఆధారముగా పరిగణించబడేది. "విమర్శలకు తావులేదు" అనేది ప్రధాన ఆలోచన. ఒకరు తన ఇంటిని ఎలా నియంత్రిస్తారో సంఘమును నడిపించడంలో ఒకరి ధోరణులను తెలుపుతుంది (చూ. 1 తిమోతి 3:5, ఇది "కాదు" అనే సమాధానం ఆశించే నిక్షిప్త ప్రశ్న). అయ్యో, ఈ మాటలను ఉన్నది ఉన్నట్లుగా మరియు పత్రికను తీసుకుంటే ఇది ఆధునిక కాలమునకు చెందినా చాలా మంది పరిచర్య చేసే వారిని అనర్హులుగా చేస్తుంది. 1 తిమోతి 3:2-3లో పేర్కొన్న అనేక సానుకూల మరియు ప్రతికూల లక్షణాలు ఇంటి వాతావరణంలో తెలియజేయబడినవి. "మొదట ఇంటిని పరిశీలన చేసుకో" అనేది సంఘ పెద్దల కమిటీలకు వ్యక్తిగతముగా మంచి సలహా!

**3:5 "పోయిన యెడల"** ఇది మొదటి తరగతి నిబంధనా వాక్యము, ఇది రచయిత దృక్పథం నుండి లేదా అతని సాహిత్య ప్రయోజనాల కోసం నిజమని భావించబడుతుంది.

▣ **"సంఘము"**

**ప్రత్యేక అంశం: సంఘము (*ఎక్లీసియా*) (SPECIAL TOPIC: CHURCH (*EKKLESIA*))**

## ప్రత్యేక అంశం: సంఘము (*ఎక్లీసియా, ekklesia*)

ఈ గ్రీకు పదం, *ఎక్లీసియా* (*ekklesia*), "బయటికి" మరియు "పిలువబడిన," అను రెండు పదాల నుండి వచ్చినది. ఈ పదానికి ఒక రీతిగా లౌకిక ఉపయోగం ఉంది (అనగా సమావేశానికి పిలువబడిన పౌరులు, చూ. అపోస్తలుల కార్యములు 19:32,39,41) మరియు సెప్టువాజింట్లో ఈ పదాన్ని ఇశ్రాయేలు యొక్క "సమాజం" కోసం ఉపయోగించినందున (*ఖాహల్* (*Qahal*), BDB 874, KB 1078, చూ. సంఖ్యా. 16:3; 20:4; ద్వితియో. 31:30), మరోరీతిగా దీనికి మతపరమైన ఉపయోగం ఉన్నది. ప్రారంభ సంఘము తమను దేవుని పాత నిబంధన ప్రజల కొనసాగింపుగా భావించేది. వారు క్రొత్త ఇశ్రాయేలు (చూ. రోమా 2:28-29; గలతి. 3:29; 6:16; 1 పేతురు 2:5,9; ప్రకటన 1:6), దేవుని ప్రపంచవ్యాప్త సువార్తకు సంపూర్ణగా ఉన్నారు (cf ఆది. 3:15; 12:3; నిర్గమకాండము 19:5-6; మత్తయి 28:18-20; లూకా 24:47; అపోస్తలుల కార్యములు 1:8; ప్రత్యేక అంశం: యోహావా యొక్క శాశ్వత విమోచన ప్రణాళిక (SPECIAL TOPIC: YHWH'S ETERNAL REDEMPTIVE PLAN) చూడండి.

ఈ పదం సువార్తలలో మరియు అపోస్తలుల కార్యములలో అనేక భావాలలో ఉపయోగించబడింది.

1. లౌకిక పట్టణ సమావేశం, అపోస్తలుల కార్యములు 19:32,39,41

2. క్రీస్తులోని దేవుని సార్వత్రిక ప్రజలు, మత్తయి 16:18 మరియు ఎఫెసీయులు
3. క్రీస్తులోని విశ్వాసుల స్థానిక సమాజం, మత్తయి 18:17; అపోస్తలుల కార్యములు 5:11 (ఈ వచనలలో, యెరూషలేములోని సంఘము); అపోస్తలుల కార్యములు 13:1; రోమా 16:5; 1 కొరింథీ. 16:19; కొలస్సీ. 4:15; ఫిలేమోను 2 వచనము
4. ఇశ్రాయేలు ప్రజలు సమిష్టిముగా, అపోస్తలుల కార్యములు 7:38, స్తెఫను ప్రసంగములో
5. ఒక ప్రాంతంలోని దేవుని ప్రజలు, అపోస్తలుల కార్యములు 8:3; గలతి. 1:2 (యూదా లేదా పాలస్తీనా)

సంఘము అనగా సమకుడిన ప్రజలు, భవనం కాదు. వందల సంవత్సరాలు సంఘమునకు భవనాలు లేవు. యాకోబు (తొలి క్రైస్తవ పుస్తకాల్లో ఒకటి)లో సంఘమునకు "*సినగోగే* (*synagōgē*)" (అసెంబ్లీ) అనే పదం సూచించబడింది. సంఘమునకు ఈ పదం యాకోబులో మాత్రమే కనబడుతుంది (చూ. యాకోబు 2:2; 5:14).

Copyright © 2014 Bible Lessons International

**3:6 "క్రొత్తగా మారుమనుస్సు పొందినవాడై ఉండకూడదు"** ఇది తీతుకులో విడిచివేయబడింది. 1 తిమోతి ఎఫెసీకు వ్రాయబడింది, ఇది బాగా స్థిరపరచబడిన సంఘము, తీతుకు Creteకు వ్రాయబడింది, ఇది కొత్తగా స్థాపించబడినది, వారంతా కొత్త మారుమనస్సు పొందిన వారు. ఇక్కడ ఉపయోగించిన మూల పదం "లేత మొక్క" అని అర్థం. అయితే, ఖచ్చితమైన సమయ కారకం అనిశ్చితం.

▣ "**క్రొత్తగా మారుమనుస్సు పొందినవాడై ఉండకూడదు**" దేవదూతలకు మరియు మానవులకు అహంకారం అనేది ఒక ప్రధాన సమస్య (చూ. 1 తిమోతి 6:4; 2 తిమోతి 3:4). ఇక్కడి క్రియా పదము (అనిశ్చిత నిష్క్రియాత్మక అసమాపకము) అంటే "పొగ చేత అంధత్వముగా మారడం." "దెయ్యం"నకు షష్టి విభక్తిలా సూచిస్తుంది

1. దెయ్యం వల్ల కలిగే తీర్పు (చూ. 1 తిమోతి 3:7)
2. దెయ్యం అందుకున్న అదే రకమైన తీర్పు (చూ. NKJV, TEV, NJB)

పౌలు 1 తిమోతిలో (కానీ 2 తిమోతి లేదా తీతుకులో కాదు) మానవజాతి యొక్క ఆధ్యాత్మిక శత్రువు గురించి చాలాసార్లు ప్రస్తావించాడు:

1. దెయ్యం (*డయాబోలోస్*, *diabolos*, 1 తిమోతి 3:6,7)
2. సాతాను (*సంతానస్*, *Santanas*, 1 తిమోతి 1:20; 5:20)
3. దెయ్యాల (*డైమోనియన్*, *daimonion*, 1 తిమోతి 4:1)

పాత మరియు క్రొత్త నిబంధన రెండింటిలోను బైబిల్ ప్రపంచ దృక్పథం మానవాళికి ఆధ్యాత్మిక ప్రత్యర్థి ఉన్నది అని బయలుపరచి యున్నది (చూ. ఎఫెసీ. 2:2; 6:10-19)

**ప్రత్యేక అంశం: సాతాను (SPECIAL TOPIC: SATAN)**

## ప్రత్యేక అంశం: సాతాను

అనేక కారణాల వల్ల ఇది చాలా కష్టమైన విషయం.

1. పాత నిబంధన మంచి యొక్క శత్రువును వెల్లడించలేదు, కానీ యెహోవా దేవుని యొక్క సేవకునిగా బయలుపరచింది (A. B. డేవిడ్సన్, *పా.ని థియాలజీ* (*OT Theology*), పేజీలు 300-306 చూడండి), అతను మానవాళికి ప్రత్యామ్నాయాన్ని అందిస్తాడు మరియు మానవాళిని నీతిలేనివారిగా నింద తీసుకోనివస్తాడు. ఒక్కడే  దేవుడు ఉన్నాడు (ప్రత్యేక అంశం: దేవుడు ఒక్కడే ఉన్నాడనే సిద్ధాంతము (Special Topic: Monotheism)), ఒకే శక్తి, ఒకే కారణము ఉన్నది – అదే పాత నిబంధనలోని - యెహోవా (చూ. యెషయా 45:7; ఆమోసు 3:6).
2. పారసీ ద్వంద్వ మతాల (జొరాస్ట్రియనిజం) ప్రభావంతో ఇంటర్ బైబిల్ (కృనానికల్ కాని) సాహిత్యంలో దేవుని వ్యక్తిగత బద్ధశత్రువు అనే భావన అభివృద్ధి చెందింది. ఇది రబ్బీనీయుల యూద మతము మరియు ఎస్సీనీయుల సమాజమును (అనగా, మృత సముద్ర తాళప్రతులు) బాగా ప్రభావితం చేసింది.
3. పాత నిబంధనలోని ఇతివృత్తాలను ఆశ్చర్యకరంగా నూతన నిబంధన పూర్తిగా ఉన్నది ఉన్నట్లుగా అభివృద్ధి చేసింది, కానీ కొన్ని ఎంపిక చేసినవి మాత్రమే.

ఒకరు పరిశుద్ధ గ్రంధ వేదాంతశాస్త్రం కోణము (ప్రతి పుస్తకం లేదా రచయిత లేదా శైలిని అధ్యయనం చేసి విడిగా పరిశీలించినట్లయితే) నుండి చెడుని అధ్యయనాన్ని చేసినట్లయితే, చెడు గురించి చాలా భిన్నమైన అభిప్రాయాలు తెలుస్తాయి.

అయితే, ప్రపంచ మతాలు లేదా తూర్పు మతాల యొక్క బైబిలేతర లేదా బైబిల్-సంబంధము కాని పద్ధతి నుండి చెడుని అధ్యయనము చేసినట్లయితే, నూతన నిబంధన అభివృద్ధిలో ఎక్కువ భాగం పారసీ ద్వంద్వవాదం మరియు గ్రీకో-రోమన్ ఆధ్యాత్మికతలో ముందే కనబడుతుంది.

ఒకరు దైవిక అధికారం (నేను ఉన్నవాడను!)కు ముందుగానే కట్టుబడి ఉంటే, అప్పుడు నూతన నిబంధన అభివృద్ధిని ప్రగతిశీల ద్యోతకం వలె చూడాలి. క్రైస్తవులు యూదు జానపద లేదా పాశ్చాత్య సాహిత్యాన్ని (డాంటే, మిల్టన్) ఈ భావనను మరింత ప్రభావితం చేయడానికి అనుమతించకుండా జాగ్రత్త వహించాలి. ఈ ద్యోతకం విషయములో ఖచ్చితంగా రహస్యం మరియు అస్పష్టత ఉంది. చెడు యొక్క అన్ని అంశాలను, దాని మూలాన్ని (ప్రత్యేక అంశం: లూసీఫర్ (Special Topic: Lucifer) చూడండి), దాని అభివృద్ధి, దాని ఉద్దేశ్యం గురించి బహిర్గతం చేయకూడదని దేవుడు ఎంచుకున్నాడు, కాని అయన దాని ఓటమిని వెల్లడిపరచెను!

పాత నిబంధనలో "సాతాను" లేదా "నింది మోపువాడు" (BDB 966, KB 1317) అనే పదం మూడు వేర్వేరు సమూహాలతో సంబంధం కలిగి ఉంటుంది.

1. నిందలు మోపే మానవ (చూ. 1 సమూ. 29:4; 2 సమూ. 19:22; 1 రాజులు 11:14, 23, 25; కీర్తన 109:6)
2. నిందలు మోపే దేవదూతలు (చూ. సంఖ్యా. 22:22-23; యోబు 1-2; జెకర్యా 3:1)
3. నిందలు మోపే దెయ్యాలు (చూ. 1 దిన. 21:1; 1 రాజులు 22:21; జెకర్యా 13:2)

ఇంటర్‌స్టెమెంటల్ కాలంలో మాత్రమే ఆదికాండము 3లోని పాము సాతానుతో గుర్తించబడింది (చూ. బుక్ ఆఫ్ విజ్డమ్ 2.23-24; II హనోకు 31:3), తరువాత కూడా ఇది రబ్బినికల్ ఎంపికగా మారుతుంది (చూ. సోట్ 9 బి మరియు సాన్. 29 ఎ). ఆదికాండము 6 లోని “దేవుని కుమారులు” I హనోకు 54:6 లో దేవదూతలు అవుతారు. నేను దీనిని ప్రస్తావించాను, దాని వేదాంత ఖచ్చితత్వాన్ని నొక్కి చెప్పడానికి కాదు, దాని అభివృద్ధిని చూపించడానికి. నూతన నిబంధనలో ఈ పాత నిబంధన కార్యకలాపాలు దేవదూతల, వ్యక్తిగతీకరించిన చెడుకు కారణమని చెప్పవచ్చు (చూ. 2 కొరింథీ. 11:3; ప్రకటన 12:9).

వ్యక్తిగతీకరించిన చెడు యొక్క మూలం పాత నిబంధన నుండి నిర్ణయించడం కష్టం లేదా అసాధ్యం (మీ దృష్టికోణాన్ని బట్టి). దీనికి ఒక కారణం ఇశ్రాయేలు యొక్క బలమైన ఏకధర్మవాదం (ప్రత్యేక అంశం :దేవుడు ఒక్కడే ఉన్నాడనే సిద్ధాంతము (Special Topic: Monotheism) మరియు 1 రాజులు 22:20-22; ప్రసంగి 7:14; యెషయా 45:7; ఆమోసు 3:6 వద్ద గమనికను కూడా చూడండి). యెహోవా తన ప్రత్యేకతను మరియు ప్రాముఖ్యతను ప్రదర్శించడానికి అన్ని కారణాలు (చూ. యెషయా 45:7; ఆమోసు 3:6) ఆపాదించబడ్డాయి (చూ. యెషయా 43:11; 44:6,8,24; 45:5-6,14 , 18,21,22).

సాధ్యమయ్యే సమాచారం యొక్క మూలాలు (1) యోబు 1-2, ఇక్కడ సాతాను “దేవుని కుమారులు”లలో ఒకడు (అనగా దేవదూతలు) లేదా (2) యెషయా 14 మరియు యెహెజ్కేలు 28, ఇక్కడ అహంకారులైన తూర్పు రాజులు (బాబులోను మరియు తూరు) సాతాను అహంకారాన్ని వివరించడానికి బహుశా వాడబడి యుండవచ్చు (చూ. 1 తిమోతి 3:6). ఈ పద్ధతి గురించి నాకు మిశ్రమ భావోద్వేగాలు ఉన్నాయి. యెహెజ్కేలు ఏదేను తోట రూపకాలను, తూరు రాజును సాతానుగా వ్యక్తపరచడానికి మాత్రమే కాదు గాని (చూ. యెహెజ్కేలు 28:12-16), ఇగుప్తు రాజునకు మంచి మరియు చెడు యొక్క జ్ఞానం ఇచ్చు చెట్టుగా (యెహెజ్కేలు 31) కూడా వాడెను. అయితే, యెషయా 14, ముఖ్యంగా వచనములు 12-14, అహంకారం ద్వారా దేవదూతల తిరుగుబాటును వివరిస్తుంది. సాతాను యొక్క నిర్దిష్ట స్వభావం మరియు మూలాన్ని దేవుడు మనకు వెల్లడించాలనుకుంటే, ఇది చాలా వీలు ఉన్న మార్గం మరియు అలా చేయటానికి అనువైన స్థలం. వేర్వేరు నిబంధనలు, రచయితలు, పుస్తకాలు మరియు శైలుల యొక్క చిన్న, అస్పష్టమైన భాగాలను తీసుకొని వాటిని ఒక దైవిక క్లిష్టసమస్యతో కూడిన ముక్కలుగా మిళితం చేసే క్రమబద్ధమైన వేదాంతశాస్త్రం యొక్క ధోరణికి వ్యతిరేకంగా మనం జాగ్రత్త వహించాలి.

పారసీ ద్వంద్వవాదం మరియు దెయ్యాలను గూర్చిన ఊహాగానాలు ద్వారా రబ్బీనీయుల యూదా మతము ఎక్కువగా ప్రభావితమైందని ఆల్ఫ్రెడ్ ఎడర్‌షీమ్ (*ది లైఫ్ అండ్ టైమ్స్ ఆఫ్ జీసస్ ది మెస్సీయ* (*The Life and Times of Jesus the Messiah*), వాల్యూమ్ 2, అనుబంధాలు XIII [పేజీలు 748-763] మరియు XVI [పేజీలు 770-776]) తో నేను అంగీకరిస్తున్నాను. రబ్బీలు ఈ అంశములో సత్యానికి మంచి మూలధారం కాదు. యేసు ఈ అంశములో యూదుల సునాగోగు బోధనల నుండి తీవ్రంగా విభేదించుట చూడగలము. యెహోవా

దేవుని యొక్క ప్రధానదూత శత్రువు సాతాను అనే అంశము ఇరానియన్ ద్వంద్వవాదం యొక్క రెండు ఉన్నత దేవుళ్ళైన *అహ్రిమాన్* మరియు *ఒర్మాజా* నుండి అభివృద్ధి చెందిందని, తరువాత రబ్బీలు దానిని యెహోవా దేవునికి మరియు సాతానుల మధ్య బైబిల్ ద్వంద్వవాదంగా అభివృద్ధి చేశారని నేను భావిస్తున్నాను.

చెడు యొక్క ముర్తిమత్వమునకు సంబంధించి నూతన నిబంధనలో ఖచ్చితంగా ప్రగతిశీల ద్యోతకం ఉంది, కానీ రబ్బీల తెలియజేసినంత విస్తృతంగా అయితే కాదు. ఈ వ్యత్యాసానికి మంచి ఉదాహరణ "పరలోకములో యుద్ధం". సాతాను పతనం ఒక తార్కిక అవసరం, కానీ మరిన్ని వివరములు ఇవ్వబడలేదు (ప్రత్యేక అంశం: సాతాను మరియు అతని దేవదూతల పతనం (Special Topic: The Fall of Satan and His Angels) చూడండి). అందచేయబడినవి కూడా అపోకలిప్టిక్ శైలిలో ముసుగు వేయబడి ఉన్నాయి (చూ. ప్రకటన 12:4,7,12-13). సాతాను యేసులో ఓడిపోయి భూమికి బహిష్కరించబడినప్పటికీ, అది ఇప్పటికీ యెహోవా సేవకుడిగా పనిచేస్తుఉన్నది (మత్తయి 4:1; లూకా 22:31-32; 1 కొరింధీ. 5:5; 1 తిమోతి 1:20).

ఈ విషయములో మన అత్యుత్సాహమును అరికట్టాలి. శోధన మరియు చెడు యొక్క వ్యక్తిగత శక్తులు ఉన్నవి, కానీ ఇప్పటికీ ఒక్క దేవుడు మాత్రమే ఉన్నాడు మరియు మన ఎంపికలకు మనము ఇంకా బాధ్యత వహిస్తాము. రకక్షనికి ముందు మరియు తరువాత కూడా ఒక ఆధ్యాత్మిక యుద్ధం ఉంది. విజయం కేవలము త్రిత్వమైన దేవుని ద్వారా మరియు దాని ద్వారా మాత్రమే రాగలదు. చెడు ఓడిపోయింది మరియు తొలగించబడుతుంది చూ. ప్రకటన 20:10)!

Copyright © 2014 Bible Lessons International

▣ **3:7 "వెలుపటి వారిచేత మంచి పేరు పొందినవాడై ఉండవలెను"** క్రీస్తుపై విశ్వాసం కలిగించడానికి సంఘము ఏ అవిశ్వాస సమాజం కొరకు ప్రయత్నిస్తున్నతో వారు నాయకత్వాన్ని నిజాయితీగా మరియు నిజమైనదిగా చూడాగలగాలి (5:14; 6:1; తీతుకు 2:5, 6,10; 1 కొరింధీ. 10:32; కొలస్సీ. 4:5; 1 థెస్స. 4:12).

**ప్రత్యేక అంశం: తీర్పుతీర్చుట (క్రైస్తవులు ఒకరినొకరు తీర్పు తీర్చుకోనవచ్చా?) (SPECIAL TOPIC: JUDGING (SHOULD CHRISTIANS JUDGE ONE ANOTHER?)**

## ప్రత్యేక అంశం: నూతన నిబంధనలో తీర్పు

తీర్పు నిశ్చయం (చూ. మత్తయి 12:36; హెబ్రీ. 9:27; 10:27; 2 పేతురు 2:4,9; 3:7).

A. తీర్పు చెప్పేవారు ఎవరు అనగా

1. దేవుడు (చూ. రోమా 2:2-3; 14:10, 12; 1 పేతురు 1:17; 2:23; ప్రకటన 20:11-15)
2. క్రీస్తు (చూ. యోహాను 9:39; మత్తయి 16:27; 25:31-46; అపోస్తలుల కార్యములు 10:42;

17:31; 2 కొరింథీ. 5:10; 2 తిమోతి 4:1)

3. కుమారుని ద్వారా తండ్రి (చూ. యోహాను 5:22-27; అపోస్తలుల కార్యములు 17:31; రోమా 2:16)

తీర్పు అనేది ఆహ్లాదకరమైన విషయము కాదు, కానీ బైబిల్లో పునరావృతమయ్యే అంశము. ఇది అనేక బైబిల్ సత్యాలపై కచ్చితంగా ఆధారపడింది.

1. ఇది నైతిక దేవుడు సృష్టించిన నైతిక విశ్వం (మనం విత్తేదాన్ని మనం పొందుతాము, చూ. గలతి. 6:7).
2. మానవత్వం పడిపోయింది; మనము తిరుగుబాటు చేసాము.
3. దేవుడు ఉద్దేశించిన ప్రపంచం ఇది కాదు.
4. వాటి సృష్టికర్త మూలమున జీవమును వరముగా పొందిన అన్ని జీవులు (మనుషులు మరియు దేవాదూతలు) కూడా లెక్క చెబుతాయి. మనము పనివారము.
5. ఈ జీవితంలో మన చర్యలు మరియు ఎంపికల ద్వారా నిత్యత్వం శాశ్వతంగా నిర్ణయించబడుతుంది.

B. క్రైస్తవులు ఒకరినొకరు తీర్పు తీర్చుకోవాలి? ఈ సమస్యను రెండు విధాలుగా పరిష్కరించాలి.

1. ఒకరినొకరు తీర్పు తీర్చవద్దని విశ్వాసులకు ఉపదేశించబడ్డారు (మత్తయి 7:1-5; లూకా 6:37,42; రోమా 2:1-11; యాకోబు 4:11-12)
2. విశ్వాసులు నాయకులను అంచనా వేయాలని అని ఉపదేశించబడ్డారు (మత్తయి 7:6, 15-16; 1 కొరింథీ. 14:29; 1 థెస్స. 5:21; 1 తిమోతి 3:1-13; మరియు 1 యోహాను 4:1 -6)

సరైన మూల్యాంకనం కోసం కొన్ని ప్రమాణాలు సహాయపడతాయి.

1. మూల్యాంకనం ధృవీకరణ ప్రయోజనం కోసం ఉండాలి (చూ. 1 యోహాను 4:1 - "పరీక్ష" ఆమోదించే దృష్టితో చూడాలి; ప్రత్యేక అంశం: పరీక్ష [*పెరిరజో*, *peirazō* మరియు *డోకిమజో*, *dokimazō*]) చూడండి.
2. వినయం మరియు సౌమ్యతతో మూల్యాంకనం చేయాలి (చూ. గలతి. 6:1)
3. మూల్యాంకనం వ్యక్తిగత ప్రాధాన్యత సమస్యలపై దృష్టి పెట్టకూడదు (చూ. రోమా 14:1-23; 1 కొరింథీ. 8:1-13; 10:23-33)
4. మూల్యాంకనం చేసేటప్పుడు సంఘము లేదా సమాజం నుండి "విమర్శలు లేని వారిని" నాయకులుగా గుర్తించాలి (చూ. 1 తిమోతి 3).

Copyright © 2014 Bible Lessons International

▣ **"మరియు అతడు నిందలపాలై అపవాది వలలో పడకుండా సంఘమునకు వెలుపటి వారిచేత మంచి పేరు పొందినవాడై ఉండవలెను"** పౌలు ఆధ్యాత్మిక యుద్ధం గురించి ఆందోళన కలిగియున్నాడు (చూ. 1 తిమోతి 6:9-10; ఎఫెసీ. 2:1-3; 4:14; 6:10-19). దైవభక్తి ఒక కవచం, కానీ స్వార్థం చెడును దోపిడీ చేయడానికి ఒక బహిరంగ తలుపు!

## NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 3:8-13

**[8]ఆలాగుననే పరిచారకులు మాన్యులై యుండి, ద్విమనస్కులును, మిగుల మద్యపానాసక్తులును, దుర్లాభమున పేక్షించువారునైయుండక.[9]విశ్వాసమర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను. [10]మరియు వారు మొదట పరీక్షింపబడవలెను; తరువాత వారు అనింద్యులు అయితే పరిచారకులుగా ఉండవచ్చును. [11]అటువలె పరిచర్యచేయు స్త్రీలును మాన్యులై కొండెములు చెప్పనివారును, మితాను భవముగలవారును, అన్ని విషయ ములలో నమ్మకమైనవారునై యుండవలెను. [12]పరిచారకులు ఏకపత్నీ పురుషులును, తమ పిల్లలను తమ యింటివారిని బాగుగా ఏలువారునై యుండవలెను. [13]పరిచారకులైయుండి ఆ పనిని బాగుగా నెరవేర్చినవారు మంచి పదవిని సంపాదించుకొని క్రీస్తుయేసునందలి విశ్వాసమందు బహు ధైర్యము గలవారగుదురు.**

▣ **3:8 "పరిచారకులు"** పరిచారకులు 2 తిమోతి మరియు తీతుకులలో అస్సలు ప్రస్తావించబడలేదు. పరిచారకులు యొక్క కార్యాలయం మరియు పనితీరు నూతన నిబంధనలో నిర్వచించబడలేదు. ఈ ప్రత్యేకమైన పని-ఆధారిత కార్యాలయానికి అపోస్తులు 6 ఒక ప్రారంభమని చాలా మంది అనుకుంటారు, కాని ఇది అసంభవం. ఇక్కడ వారు కాపరులతో పాటు స్థానిక సంఘములోని రెండు విధులు/కార్యాలయాలు (చూ. ఫిలిప్పీ. 1:1) గా ప్రస్తావించబడ్డారు. "పరిచారకులు" అనే పదానికి "ధూళిని రేపడం" అని అర్ధం, ఇది అల్పమైన సేవకు రూపకం. ఇది నూతన నిబంధనలో "పరిచర్య" యొక్క సాధారణ పదంగా మారింది (చూ. 1 తిమోతి 1:12; 4:6; 2 తిమోతి 1:18; 4:5,11). పరిచారకులు సేవకులు, నిర్వాహకులు కాదు!

▣ **"అలాగుననే"** సంఘ నాయకుల అర్హతలు క్రొత్త సమూహానికి కూడా విస్తరించబడ్డాయి, ఎందుకంటే వారు 1 తిమోతి 3:11లో "మహిళలకు" ఉన్నారు.

▣ "**మాన్యులై యుండి**" 1 తిమోతి 2:2 వద్ద గమనిక చూడండి.

▣ "**ద్విమనస్కులును**" దీని అర్థం వేర్వేరు సమూహాలకు వేర్వేరు విషయాలను చెప్పి తప్పుడు ప్రవర్తనతో అంగీకరింప జేయడం. ఇది అబద్ధం చేప్పడం మరియు అబద్ధం యొక్క ఒక రూపం.

| | |
|---|---|
| **NASB** | **"మిగుల మద్యపానాసక్తులును"** |
| **NKJV** | **"ఎక్కువ మద్యపానమునకు లోనవ్వక"** |
| **NRSV** | **"ఎక్కువ మద్యపానములో పాల్గొనడం లేదు"** |
| **TEV** | **"వారు త్రాగే మద్య పరిమాణంలో మితంగా"** |
| **NJB** | **"వారు ఎక్కువగా మద్యమును త్రాగకూడదు"** |

ఇది *ప్రోస్* (*pros*) మరియు *ఎకో* (*echo*) యొక్క సమ్మేళనం, దీని అర్థం "అదనంగా కలిగి ఉండటం" లేదా "పట్టుకోవడం". ఈ సందర్భంలో "తనను తాను ఇచ్చుకోవడం" అని అర్థము కూడా వచ్చును (హెరాల్డ్ కె. మౌల్టన్, *ది ఎనలిటికల్ గ్రీక్ లెక్సికాన్ రివైజ్డ్* (*The Analytical Greek Lexicon Revised*), పేజి 349). ఈ పదం 1 తిమోతి 3:3లాగా, సంపూర్ణ సంయమనాన్ని సూచించదు, కానీ దుర్వినియోగం. కొన్ని సంస్కృతులలో, మన రోజుల్లో కూడా, క్రైస్తవులకు ఈ వ్యాక్యతో సమస్య లేదు. అమెరికాలో మద్యం దుర్వినియోగం అధికమైన కాలములో బైబిల్ విషయాలను ఎక్కువగా ఉద్ఘటిస్తూ నిగ్రహ ఉద్యమానికి దారితీసింది. మనం, ఏ కారణం చేతనైనా, ఉద్దేశపూర్వకంగా బైబిల్ స్థానాన్ని మించిపోతే, మనం బైబిల్ కాకుండా మనలనే ప్రామాణికమగా చేసుకొనువారమవుతాము. బైబిల్ నుండి తీసివేయడం (స్వచ్ఛమైన ఉద్దేశ్యాలతో మరియు హృదయపూర్వక కారణాల వల్ల కూడా) బైబిలుకు జోడించడం చాలా సమస్యాత్మకం. విశ్వాసం మరియు అభ్యాసానికి బైబిల్ మాత్రమే మూలమా? అలా అయితే, ఇది అన్ని సంస్కృతులను తీర్పు తీర్చాలి! 1 తిమోతి 3:3 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

▣ **"దుర్లాభమున పేక్షించువారునైయుండక"** ఇది రెండు-వృత్తులను కలిగియున్న నాయకుల వ్యాపార నిజాయితీని సూచిస్తుంది. డబ్బుకు ప్రాధాన్యత ఉంటే (చూ. 1 తిమోతి 6:9-10) అప్పుడు యేసు ఉండకూడదు! అబద్ధ బోధకులు తరచూ నూతన నిబంధనలో అత్యాశ మరియు లైంగిక దోపిడీదారులుగా వర్గీకరించబడతారు. గుర్తుంచుకోండి, ఈ మొత్తం సందర్భం మతవిశ్వాసుల దుర్వినియోగాన్ని ప్రతిబింబిస్తుంది.

**3:9 "విశ్వాసమర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను"** ఈ మర్మం యూదు మరియు గ్రీకు రెండింటినీ దేవుని కుటుంబంలో చేర్చడాన్ని సూచిస్తుంది (చూ. ఎఫెసీ. 2:11-3:13; కొలస్సీ. 1:26,27 ). "విశ్వాసం" అనే పదానికి నిర్వచనాత్మక కథనం ఉంది, అంటే ఇది క్రైస్తవ సిద్ధాంతం యొక్క శరీరాన్ని సూచిస్తుంది.

**ప్రత్యేక అంశం: విమోచన కోసం దేవుని ప్రణాళిక, "మిస్టరీ" (SPECIAL TOPIC: GOD'S PLAN FOR REDEMPTION, "MYSTERY")**

## ప్రత్యేక అంశం: రహస్యం

I. పా.నిలో

అరామిక్ పదమైన (BDB 1112, KB 1980), *రాజ్* (*raz*), అంటే "దాచడం", "రహస్యంగా ఉంచడం." ఇది దానియేలులో చాలాసార్లు ఉపయోగించబడింది (చూ. దానియేలు 2:18,19,27,28,29,30,47; 4:9). ఇది అపోకలిప్టిక్ సాహిత్యంలో కేంద్ర ఇతివృత్తంగా మారుతుంది మరియు మృత సముద్ర తాళపత్రాలలో తరచుగా ప్రస్తావించబడుతుంది. దేవుడు తన ప్రవక్తలకు తను దాచిన విషయాలను వెల్లడిస్తాడు (చూ. ఆది. 18:17; యిర్మీయా 23:18; దానియేలు 9:22; ఆమోసు 3:7).

మృత సముద్ర తాళపత్రాల్ల సమాజములో దేవుని ద్యోతకం (1) పాత నిబంధన ప్రవక్తల సందేశం (*రాజ్*, *raz*) ద్వారా కానీ (2) "నీతి బోధకుడు" యొక్క వ్యాఖ్యానం (*పెషర్*, *pesher*) ద్వారా మధ్యవర్తిత్వం చేయబడింది. ద్యోతకం మరియు వ్యాఖ్యానం ఉండే ఈ రెండు అపోకలిప్టిక్ సాహిత్యాన్ని వర్ణిస్తాయి.

II. సినోప్టిక్ సువార్తలలోని "రహస్యం" యేసు ఉపమానాల నుండి సేకరించిన ఆధ్యాత్మిక అంతర్దృష్టుల నుండి వచ్చినది.

1. మార్కు 4:11
2. మత్తయి 13:11
3. లూకా 8:10

III. పౌలు దానిని అనేక రకాలుగా ఉపయోగించెను.

1. అన్యజనులను చేర్చడానికి ఇశ్రాయేలు పాక్షికముగా కటినమవ్వడం. యూదులు యేసును ప్రవచన చెప్పబడిన క్రీస్తుగా అంగీకరించడానికి ఒక మూలముగా అన్యజనుల ప్రవాహం పనిచేస్తుంది (చూ. రోమా 11:25-32).
2. సువార్త అన్ని దేశాలకు తెలియపరచబడింది, క్రీస్తులో మరియు క్రీస్తు ద్వారా వారందరూ అయనలోనికి చేర్చబడ్డారని చెప్పబడుతుంది (చూ. రోమా 16:25-27; కొలస్సీ. 2:2).
3. రెండవ రాకడలో విశ్వాసుల కొత్త శరీరాలు (చూ. 1 కొరింథీ. 15:5-57; 1 థెస్స. 4:13-18).
4. క్రీస్తులోని అన్ని విషయాలను సంగ్రహించడం (చూ. ఎఫెసీ. 1:8-11).
5. అన్యజనులు మరియు యూదులు తోటి వారసులుగా (చూ. ఎఫెసీ. 2:11-3:13).
6. క్రీస్తు మరియు సంఘము మధ్య సంబంధమును సాన్నిహిత్యముగా వివాహ పరంగా వివరించడం (చూ. ఎఫెసీ. 5:22-33).
7. అన్యజనులను ఒడంబడిక ప్రజలలో చేర్చబడేదారు మరియు వారిలో క్రీస్తు ఆత్మ నివసించడం ద్వారా క్రీస్తులాంటి పరిపక్వతను ప్రదర్శించడానికి, అనగా, దేవుని ప్రతిబింబాన్ని మనిషిలో పునరుద్ధరించడానికి (చూ. ఆది. 1:26-27; 5:1; 6:5, 11-13; 8:21; 9:6; కొలస్సీ. 1:26-28).
8. చివరి సమయంలో వచ్చు అంత్యక్రీస్తు (చూ. 2 థెస్స. 2:1-11).

IV. సువార్త యొక్క రహస్యం గురించి ఆది సంఘము యొక్క కీర్తన లేదా ప్రశ్నావళి 1 తిమోతి 3:16లో కనుగొనబడును.

V. యోహాను యొక్క ప్రకటన గ్రంధములో ఇది యోహాను యొక్క అపోకలిప్టిక్ చిహ్నాల అర్థాములు తెలియజేయడానికి ఉపయోగించబడెను.

1. ప్రకటన 1:20
2. ప్రకటన 10:7
3. ప్రకటన 17:5, 6

VI. ఈ రహస్యాలు మానవులు కనుగొనలేని సత్యాలు; అవి దేవుని ద్వారా బయలుపరచబడాలి.

VII. ప్రత్యేక అంశం: యెహోవా యొక్క శాశ్వత విమోచనా ప్రణాళికను చూడండి.

Copyright © 2014 Bible Lessons International

▣ "**పవిత్రమైన మనస్సాక్షితో**" "మనస్సాక్షి" అనే పదం ఈ నాయకుల నడక మరియు మాటలు సువార్త యొక్క సత్యాలతో సమానంగా ఉండాలని సూచిస్తుంది. 1 తిమోతి 1:5 వద్ద పూర్తి గమనికను చూడండి.

**3:10 "మరియు వారు మొదట పరీక్షింపబడవలెను**" ఇది వర్తమాన నిష్క్రియాత్మక ఆదేశము. ఇది *డోకిమాజో* (*dokimazō*) అనే గ్రీకు పదం, దీనిని "ఆమోదించే దృష్టితో పరీక్షించుట" అనే అర్థంతో వాడతారు (చూ. రోమా 2:18; 12:2; 14:22; 1 కొరింథీ. 3:13; 16:3 ; 2 కొరింథీ. 8:22; 1 థెస్స. 2:4). ఇది *పీరాజో* (*peirazō*)తో విభేదిస్తుంది, ఇది "విధ్వంసము కలిగించే దృష్టితో పరీక్షించుట" అని సూచిస్తుంది (చూ. 1 కొరింథీ. 2:5; 10:9,13; గలతి. 6:1; ఫిలిప్పీ. 1:10; 1 థెస్స. 3:5; 1 తిమోతి 6:9). ప్రత్యేక అంశం: 1 తిమోతి 6:9వద్ద పరీక్ష కోసం గ్రీకు పదాలు మరియు వాటి అర్థాలు చూడండి.

▣ "**తరువాత వారు అనింద్యులు అయితే పరిచారకులుగా ఉండవచ్చును**" ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము.

▣ "**అయితే**" ఇది 1 తిమోతి 3:5 వంటి మరొక మొదటి శ్రేణి నిబంధనా వాక్యము.

▣ "**తరువాత వారు అనింద్యులు**" 1 తిమోతి 3:2 వద్ద గమనిక చూడండి.

**3:11 "అటువలె పరిచర్యచేయు స్త్రీలును మాన్యులై**" ఇది పరిచారకుల భార్యలను (చూ. KJV మరియు NIV) సూచించదు, కానీ ఇంటి సంఘాల్లో సేవక పాత్రల్లో ఉన్న మహిళలను సూచిస్తుంది. గ్రీకు వాక్యనిర్మాణం మరొక సంఘ సేవకులను సమూహాన్ని కూడా పేరు చేస్తుంది (అనగా 1 తిమోతి 3:8లోని "అటువలె" లాగా). రోమా 16:1లో పరిచారకురాలు ప్రస్తావించబడింది. (చూ. చార్లెస్ B. విలియమ్స్ అనువాదం) మరియు బహుశా ఫిలిప్పీ. 4:3 కూడా. ఈ మహిళా పరిచారకులకు అర్హతలు పురుష నాయకులకు సమానమైనవి. పురుష పరిచారకులు పనిచేయుట తగని పరిస్థితులలో వారు పరిచారకులకు-సహాయకులు అని అర్థం (అనారోగ్య మహిళలను చూసుకోవడం, బాప్తీస్మం ముందు మరియు తరువాత మహిళలను సిద్ధం చేయడంలో సహాయపడటం, వృద్ధ మహిళలను క్రమం తప్పకుండా సందర్శించడం మొదలైనవి). ఆది సంఘ పితరుల రచనల నుండి, పరిచారకుల కార్యాలయం చాలా త్వరగా అభివృద్ధి చెందిందని మరియు ప్రారంభ శతాబ్దాలలో ఉపయోగించబడిందని మనకు తెలియును. మన రోజులోని సమస్య ఏమిటంటే, మనము పరిచారకులను ఎగ్జిక్యూటివ్ బోర్డుగా చేసాము, తిమోతిలోని ఇతర భాగాల కారణంగా, మహిళలను తోసిపుచ్చాము. ఏదేమైనా, పరిచారకులు సేవకులుగా ఉంటారు మరియు అందువల్ల మహిళలకు తగిన పాత్ర ఉంటుంది. పరిచారకురాలు "వితంతువుల రోల్" (చూ. 1 తిమోతి 5:9ఎఫ్)కు పర్యాయపదంగా ఉండవచ్చు, వీరు అరవై ఏళ్లు పైబడిన కుటుంబమము లేని వితంతువులును,

ఆది సంఘ పరిచర్య కోసం నియమించుకుని యుండవచ్చు. ఇక్కడ సహాయపడవచ్చు అని రోమా 16:1 నుండి నా వివరణాత్మకమైన నోట్స్ తిరిగి ముద్రించాలని అనుకుంటున్నాను:

| | |
|---|---|
| **NASB, NKJV** | **"సంఘము యొక్క పరిచారకుడు ఎవరనగా"** |
| **NRSV** | **"సంఘము యొక్క పరిచారకుడు"** |
| **TEV** | **"ఎవరు సంఘమునకు పరిచర్య చేస్తారు"** |
| **NJB** | **"సంఘము యొక్క పరిచారకుడు"** |

ఇది *డయాకోనోస్* (*diakonos*)అనే పదం. ఇది ద్వితీయా విభక్తి స్త్రీలింగ ఏకవచన రూపం. ఇది పరిచారకుడు/సేవకుడికి గ్రీకు పదం. ఇది (1) క్రీస్తు గూర్చి రోమా 15:8; మార్కు 10:45లో; (2) పౌలు ఎఫెసీ. 3:7; కొలస్సీ. 1:23,25లో; మరియు (3) ఫిలిప్పీ. 1:1; 1 తిమోతి 3:11లో పరిచారకులకు ఉపయోగించబడింది.

పరిచారకుల కార్యాలయామును గూర్చి నూతన మరియు ఆది సంఘ బైబిల్ రచనలలో ఆధారాలు ఉన్నాయి. నూతన నిబంధనలోని స్థానిక సంఘ పరిచర్యలో మహిళలకు మరొక ఉదాహరణ కాపరి పరిచర్యలో "వితంతువుల పాత్ర" (చూ. 1 తిమోతి 3:11; 5:3-16). RSV, యాంప్లిఫైడ్ మరియు ఫిలిప్స్ అనువాదాలు రోమా 16:1లో "పరిచారకులకు" కలిగి ఉన్నాయి. NASB మరియు NIV ఫుట్‌నోట్స్‌లో ఉన్నాయి. NEBలో "ఎవరు పదవిలో ఉన్నారు" అని ఉండును. విశ్వాసులందరు పిలువబడిన వారు, బహుమతి పొందినవారు, పూర్తికాల పరిచారకులకు (చూ. ఎఫెస్సీ. 4:12). కొంతమంది నాయకత్వ పరిచర్య పాత్రలకు పిలువబడినవారు. మన సంప్రదాయాలు లేఖనానికి దారి తీయాలి! ఈ ఆది కాలములోని పరిచారకులు మరియు పరిచారకురాలులు కార్యనిర్వాహక బోర్డు సభ్యులు కాదు గాని , సేవకులే.

M. R. విన్సెంట్, *వర్డ్ స్టడీస్* (*Word Studies*), వాల్యూమ్. 2, పేజీలు 752 మరియు 1196, రెండవ శతాబ్దం చివరి నుండి లేదా మూడవ శతాబ్దం ప్రారంభంలో ఉన్న *అపోస్టోలికల్ రాజ్యాంగాలు* (*Apostolical Constitutions)*, మహిళా సంఘ సహాయకుల విధులు మరియు క్రమబద్ధీకరణల మధ్య వ్యత్యాసాన్ని చూపుతాయని చెప్పారు.

1. పరిచారకురాలు
2. వితంతువులు (చూ. 1 తిమోతి 3:11; 5:9-10)
3. కన్యలు (చూ. అపోస్తలుల కార్యములు 21:9 మరియు బహుశా 1 కొరింథీ. 7:34)

ఈ విధులు ఉన్నాయి

1. జబ్బుపడినవారిని చూసుకోవడం
2. శారీరకంగా హింసించబడిన వారిని చూసుకోవడం
3. విశ్వాసం పెంపొందించుట కోసం జైలులో ఉన్నవారిని సందర్శించడం
4. కొత్త విశ్వాసులకు బోధించడం
5. మహిళల బాప్తిస్మములో సహాయం
6. మహిళా సంఘ సభ్యుల పర్యవేక్షణ

▣ **"కొండెములు చెప్పనివారును"** ఇది అబద్ధ బోధకులు వల్ల కలిగే సమస్యలకు చక్కటి ఉదాహరణ (చూ. 1 తిమోతి 5:13-15; 2 తిమోతి 3:1-7). ఇది అబద్ధ బోధకులు బోధనల గురించి సంభాషణలను సూచిస్తుంది. "కొండెములు" అని అనువదించబడిన పదాన్ని తరచుగా దెయ్యం ఉపయోగించారు (చూ. యోహాను 6:70). ఇది "అపవాదు" అని అర్థం వచ్చును (NKJV, NRSV, NIV, చూ. 1 తిమోతి 3:11; 2 తిమోతి 3:3; తీతుకు 2:3), "పుకారులు" కాదు (NASB, TEV, NJB).

▣ **"మితాను భవముగలవారును"** 1 తిమోతి 3:3 వద్ద గమనిక చూడండి.

▣ **"అన్ని విషయ ములలో నమ్మకమైనవారునై యుండవలెను"** ఇది మళ్ళీ ఇంటి చర్చిలలో మహిళలను అబద్ధ బోధకులు ఉపయోగించడం వైపు చూపుతుంది. ఈ నాయకులు/సేవకులు విశ్వాసంతో విశ్వాసపాత్రంగా ఉండాలి (1 తిమోతి 3:13లో కూడా ఆర్టికల్ లేదు) మరియు వారి జీవనశైలి ఎంపికలలో.

**3:12** చాలా ఆధునిక అనువాదాలు 1 తిమోతి 3:8-13 ఒక పేరాలోకి చేరుస్తాయి. పరిచారకులు గూర్చి చర్చను ప్రారంభించి (చూ. 1 తిమోతి 3:8) మరియు చర్చను ముగగించబడుతుంది (చూ. 1 తిమోతి 3:13), ఇంకా 1 తిమోతి 3:11లో పరిచారకరండ్రులు గూర్చి చర్చించబడ్డాయి. అందుకే కొన్ని అనువాదాలు వారిని "పరిచారకుల భార్యలుగా" అని పిలుస్తాయి. ఏదేమైనా, పరిచర్య సహాయకులు లేదా పరిచారకరండ్రు సాంస్కృతికంగా సముచితంగా ఉండవచ్చని నేను భావిస్తున్నాను. మహిళా సేవకులు (అనగా, "వితంతువులు") 1 తిమోతి 5:9-10లో ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డారు.
12వ వచనం 1 తిమోతి 3:2-5లోని పర్యవేక్షకుడు లేదా బిషప్ (అనగా పాస్టర్) యొక్క అర్హతలతో చాలా పోలి ఉంటుంది.

<u>ప్రత్యేక అంశము: సంఘములోని స్త్రీ పరిచారకుల కొరకు అర్హతలు (SPECIAL TOPIC: QUALIFICATIONS FOR FEMALE CHURCH WORKERS)</u>

**ప్రత్యేక అంశము: 1 తిమోతిలో సంఘము యందు పని చేసే స్త్రీల కొరకు అర్హతలు**

A. గౌరవప్రదముగా ఉండాలి (1 తిమోతి 3:11)
B. హానికరమైన పుకార్లు మాట్లాడకూడదు (1 తిమోతి 3:11)
C. సమశీతోష్ణ (1 తిమోతి 3:11)
D. అన్ని విషయాలలో విశ్వాసపాత్రులుగా ఉండాలి (1 తిమోతి 3:11)
E. బంధువుల సహాయము పొందకూడదు (1 తిమోతి 3:11)
F. దేవునిపై స్థిరమైన నిరీక్షణ (1 తిమోతి 5:5)
G. ప్రార్థనలో కొనసాగాలి (1 తిమోతి 5:5)
H. నింద లేకుండ (1 తిమోతి 5:7)
I. అరవై ఏళ్ళకు పైబడి (1 తిమోతి 5:9)
J. ఒక్కరికే భార్య (1 తిమోతి 5:9)

K. మంచి పనుల చేయు ఖ్యాతి (1 తిమోతి 5:10)

1. పిల్లలను బాగా పెంచేవారు (1 తిమోతి 5:10)
2. తెలియనివారికి ఆతిథ్యం చూపించేవారు (1 తిమోతి 5:10)
3. సాధువుల పాదాలను కడిగియుండాలి (1 తిమోతి 5:10)
4. బాధలో ఉన్నవారికి సహాయం (1 తిమోతి 5:10)
5. ప్రతి మంచి పనులకు అంకితం అయ్యుండాలి (1 తిమోతి 5:10)

ఎం. ఆర్. విన్సెంట్, *వర్డ్ స్టడీస్* (*Word Studies*), వాల్యూమ్. 2, పేజీలు 752 మరియు 1196లలో, రెండవ శతాబ్దం చివరలో లేదా మూడవ శతాబ్దం ప్రారంభంలో ఉన్న అపోస్టోలికత్వ రాజ్యాంగాలు, సంఘములో సహకారులగ ఉండే స్త్రీల విధులు మరియు అభిషేకమునకు మధ్య వ్యత్యాసాన్ని తెలియజేస్తాయి.

A. సహకురాలు

B. వితంతువులు (చూ. 1 తిమోతి 3:11; 5:9-10)

C. కన్యలు (చూ. అపోస్తలుల కార్యములు 21:9 మరియు బహుశా 1 కొరింథీ. 7:34)

ఈ విధులు ఇమిడియున్నాయి

A. రోగులను సంరక్షించడం

B. శారీరకంగా హింసించబడిన వారిని సంరక్షించడం

C. విశ్వాసములో బలపరచడానికి జైలులో ఉన్నవారిని సందర్శించడం

D. కొత్త విశ్వాసులకు బోధించడం

E. మహిళల బాప్తిస్మము కొరకు సహాయం

F. సంఘములో ఉన్న మహిళా సభ్యులను పర్యవేక్షణ

Copyright © 2014 Bible Lessons International

**3:13 "ఆ పనిని బాగుగా"** ఇది "పరిచారకులకు" యొక్క క్రియ రూపం. ఇది "పరిచారకుడు/సేవకుడు" అనే పదానికి నూతన నిబంధనలోని సాధారణ పదం. "పరిచారకుడు" అనే పదం గ్రీకు భాషలో ఈ భాగములో లేదు.

▣ **"మంచి పదవిని సంపాదించుకొని"** ఇది తప్పనిసరిగా ఉన్నత నాయకత్వ స్థానాన్ని (అనగా కాపరి) సూచించదు, కానీ ఇది సువార్తను ధైర్యంగా పంచుకోవడానికి వీలు కల్పించునట్లు వారి సమాజంలో గౌరవం గూర్చి అయియుండవచ్చు.

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 3:14-16**

**[14]శీఘ్రముగా నీయొద్దకు వత్తునని నిరీక్షించుచున్నాను; [15]అయినను నేను ఆలస్యముచేసినయెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో, జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను¸ సంఘము సత్యమునకు స్థంభమును అధరమునును అయియున్నది. [16]దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నదని సహజముగానే ఒప్పుకొనునది; ఆయన మాంసములో బయలపరచబడెను. ఆత్మవిషయమున నీతిపరుడని తీర్పునొందెను దేవదూతలకు కనబడెను రక్షకుడని జనములలో ప్రకటింపబడెను లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను.**

**3:14-15** పౌలు ఎఫెసులోని తిమోతిని సందర్శించాలని యోచిస్తున్నాడు. 1 తిమోతిలో దేవుని చిత్తం వ్యక్తపరచబడటానికి ఆయన వ్రాయమని ఆత్మ పౌలును నిర్దేశించింది.

ఈ వచనాలు 1-3 అధ్యాయాల యొక్క వివరణాత్మక సందర్భాన్ని ప్రజా ఆరాధనకు సంబంధించినవిగా నిర్ధారించాయి (1 కొరింథీయులకు 11-14 చేసినట్లు). ఈ అధ్యాయాలు అబద్ధ బోధకులు ఉనికిని బట్టి ప్రతిచర్యలు మరియు అర్హతలు అని నేను కూడా అనుకుంటున్నాను. ఇది తటస్థ అమరిక కాదు!

ఇదే వేదాంత పరిస్థితి లేవియకాండములో కనిపిస్తుంది. ఈ పుస్తకం కనాను సంస్కృతికి ప్రతిస్పందనగా పరిశుభ్రమైన చట్టాలు లేదా ఆచారాల సమాహారం కాదు. కనానీయులను మరియు ఇశ్రాయేలీయులను సామాజికంగా మరియు మతపరంగా సాధ్యమైనంత దూరంగా ఉంచడానికి అనేక నిర్దిష్ట చట్టాలు వ్రాసినట్లే, ఈ భాగాలు కాపరి పత్రికలను మరియు యూదు/జ్ఞానవాదం అబద్ధ బోధకులును పేరు చేస్తాయి.

**3:15 "అయినను నేను ఆలస్యముచేసినయెడల"** ఇది మూడవ శ్రేణి నిబంధనా వాక్యం, అంటే సంభావ్య చర్య.

▣ **"దేవుని మందిరములో"** సంఘమును వర్ణించడానికి అనేక శక్తివంతమైన సమాజ రూపకాలను పౌలు ఉపయోగించెను, "శరీరం" వంటి రుపకలను వాడెను కాని కుటుంబం/గృహం చాలా తెలిపైన వాటిలో ఒకటి (దేవుడు తండ్రిగా, యేసు కుమారుడిగా, విశ్వాసులు పిల్లలుగా).

▣ **"సంఘములో"** *ఎక్లేసియా* (*Ekklesia*) అనేది "బయటికి" మరియు "పిలువబడిన" అను సమ్మేళన గ్రీకు పదము నుండి వచ్చినది. పట్టణ సమావేశము (చూ. అపోస్తలుల కార్యములు 19:32) వంటి ఏ విధమైన సమావేశముని వివరించడానికి కొయినే గ్రీకులో ఇది ఉపయోగించబడింది. ఆది యూదు సంఘము ఈ పదాన్ని ఎన్నుకుంది, ఎందుకంటే ఇది క్రీ.పూ. 250లో పాత నిబంధన యొక్క గ్రీకు అనువాదం అయిన సెప్టూజింట్లో వాడబడెను. ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలోని లైబ్రరీ కోసం వాడబడింది. ఈ పదం *ఖహాల్* (*qahal*) అనే హీబ్రూ పదాన్ని అనువదించి, దీనిని ఇశ్రాయేలు యొక్క సమావేశం" అనే పదబంధంలో ఉపయోగించారు (నిర్గమకాండం; సంఖ్యా. 20:4). నూతన నిబంధన రచయితలు వారును "దైవకముగా పిలవబడిన వారు" అని ఉద్ఘటించేవారు. ఆది కాలములోని యూదు విశ్వాసులు అప్పుడు ఉండే పాత నిబంధనలోని దేవుని ప్రజలకును మరియు తమకు మధ్య, నూతన నిబంధనలో దేవుని ప్రజలుగా పిలువబడే వారి మధ్య ఎటువంటి తీవ్రమైన విచ్ఛిన్నం కనుగొనలేదు. కాబట్టి, ఆధునిక రబ్బీనీయుల యూదామతము కాదు గాని,

యేసు క్రీస్తు సంఘము పాత నిబంధన లేఖనాలకు నిజమైన వారసులని విశ్వసించిన వారు నొక్కి చెప్పేవారు. 1 తిమోతి 3:5 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

▣ "**జీవముగల దేవుని సంఘములో**" ఒకే దేవుడు ఉన్నాడని పాత నిబంధన నొక్కి చెబుతుంది (ప్రత్యేక అంశము చూడండి: 1 తిమోతి 2:5 వద్ద ప్రత్యేక అంశము: ఒక్కడే దేవుడున్నాడనే సిద్ధాంతము (SPECIAL TOPIC: MONOTHEISM), చూ. నిర్గమ. 8:10; 9:14; ద్వితియో. 4:35, 39; 6:4; 32:39; 1 సమూ. 2:2; యెషయా 40:10-13; 44:6-8; 45:5-7). విశ్లేష పదము "జీవనము" అనేది దేవుని యొక్క ఒడంబడిక పేరు (చూ. 1 తిమోతి 4:10) నుండి వచ్చినది, ఇది యెహోవా హీబ్రూ క్రియ పదము నుండి "జీవము" వచ్చినది (చూ. నిర్గమ. 3:14; 2 తిమోతి 1:2 వద్ద ప్రత్యేక అంశం: దైవత్వమునకు పేర్లు (SPECIAL TOPIC: NAMES FOR DEITY ) చూడండి)

▣ "**సత్యమునకు స్థంభమును అధరమునును అయియున్నది**" ఇది యెషయా 28:16కి సూచన కావచ్చు. దేవుని పునాది మూల రాయి అయిన యేసు ఇది 2 తిమోతి 2:19లో కూడా సూచించబడింది. దేవునిని మరియు సంఘముని కలిపే వివరణాత్మక పదబంధాల వరుసలో ఇది మూడవది.

1. "దేవుని కుటుంబం" (1 తిమోతి 3:15)
2. "జీవము గల దేవుని సంఘము" (1 తిమోతి 3:15)
3. "సత్యమునకు స్థంభమును అధరమునును" (1 తిమోతి 3:15)

పౌలు రచనలలో (మరియు యోహాను) సత్యం (*అలీథియా, alētheia*) అనే పదం చాలా సాధారణం. ఇది సాధారణంగా సువార్త విషయాన్ని సూచిస్తుంది (చూ. రోమా 1:18,25; 2:2,8; 3:7; 15:8; 1 కొరింథీ. 13:6; 2 కొరింథీ. 4:2; 6:7; 7:14; 13:8; గలతి. 2:5,14; 5:7; ఎఫెసీ. 1:13; 4:21; 5:9; ఫిలిప్పీ. 1:18; కొలస్సీ. 1:5,6; 2 థెస్స. 2:10,12,13; 1 తిమోతి 3:15; 4:3; 6:5; 2 తిమోతి 2:15,18,25; 3:7,8; 4:4; తీతుకు 1:1,14 ). 1 తిమోతి 2:4 వద్ద ప్రత్యేక అంశము: పౌలు రచనలలో సత్యమును చూడండి.

**3:16**

| | |
|---|---|
| **NASB** | **"సహజముగానే ఒప్పుకోనునది"** |
| **NKJV** | **"వివాదం లేకుండా"** |
| **NRSV, NJB** | **"ఎటువంటి సందేహం లేకుండా"** |
| **TEV** | **"ఎవరూ తిరస్కరించలేరు"** |

ఇది సాధారణంగా ఒకరి వృత్తి లేదా విశ్వాసం యొక్క ఒప్పుకోలు కోసం ఉపయోగించే గ్రీకు పదం (1 తిమోతి 6:12 వద్ద ప్రత్యేక అంశము: ఒప్పుకోలును (SPECIAL TOPIC: CONFESSION) చూడండి). ఈ క్రింది పంక్తులు ఆదిలో విశ్వాస ధృవీకరణ అని తెలిపే సాహిత్య గుర్తు ఇది.

▣ **“దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది”** పౌలు యొక్క రచనలలోని “మర్మం” తరచుగా అన్యజనులకు సువార్తను సూచిస్తుంది (చూ. ఎఫెసీ. 2:11-3:13), ఇది 1 తిమోతి 3:16కు కీలకం కావచ్చు. 1 తిమోతి 3:9 వద్ద ప్రత్యేక అంశం చూడండి. “దైవభక్తి” కోసం 1 తిమోతి 4:7 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

ఇది ప్రారంభ ఒప్పుకోలు ప్రకటన లేదా క్రైస్తవ కీర్తనను పరిచయం చేస్తుంది. వీటిలో మరొకటి 2 తిమోతి 2:11-13లో కనుగొనలము. ఏర్పాటు నమూనా ఇలా కావచ్చు

1. A B C D E F (క్రీస్తు గురించిన సత్యాలను వెల్లడించింది)
2. AB, BA, AB (భూమి మరియు పరలోకము మధ్య వ్యత్యాసం లేదా అవమానం మరియు ఘనతకు)
3. ABC, ABC (క్రీస్తు మరియు అతని సంఘము గురించి సత్యాలను వెల్లడించింది)

ఆధునిక పాండిత్యముకు బైబిల్‌లోని చియాస్టిక్ పద్ధతులు మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి. 1990లో క్రెగెల్ ప్రచురించిన కంపానియన్ బైబిల్ మరియు కెన్నెత్ ఇ. బెయిలీ యొక్క *పోయేట్ అండ్ పీసంట్* (*Poet and Peasant*) ఈ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించినారు.

పౌలు ఆది సంఘములోని కీర్తన లేదా ప్రార్ధనలోని ఒక పద్యమును  పేర్కొనట్లు తెలుస్తోంది. ఈ పద్యం యేసు మానవత్వాన్ని మరియు అతని ప్రపంచవ్యాప్త పరిచర్యను నొక్కి చెబుతుంది. ఇందులో పౌలు యొక్క మూడు ప్రధాన వేదాంత ప్రాముఖ్యతలు ఉండవు: (1) సిలువ; (2) పునరుత్థానం; మరియు (3) రెండవ రాకడ. పౌలు I, 2 తిమోతి మరియు తీతుకు లోని అనేక మూలాలను ఉటంకిస్తూ, పౌలు వ్రాసిన రచనలో భిన్నంగా ఉపయోగించిన వేదాంత పదాల యొక్క ప్రత్యేకమైన పదజాలం మరియు ప్రత్యేకమైన ఉపయోగాన్ని వివరిస్తుంది.

| | |
|---|---|
| **NASB** | **“మాంసములో బయలపరచబడెను”** |
| **NKJV** | **“దేవుడు మాంసంలో వ్యక్తమయ్యాడు”** |
| **NRSV** | **“ఆయన మాంసంలో వెల్లడయేను”** |
| **TEV** | **“ఆయన మానవ రూపంలో కనిపించాడు”** |
| **NJB** | **“అయన మాంసంలో కనిపించెడు”** |

ఇది బెత్లెహేములో యేసుక్రీస్తు అవతారం (జననం) గురించి మాట్లాడుతుంది: ఆయన జీవితం, బోధనలు, మరణం మరియు పునరుత్థానం, ఇది తండ్రిని పూర్తిగా వెల్లడిస్తుంది (చూ. యోహాను 1:14-18). అయన పూర్వ జాడను యొక్క బలమైన అనుమితం కూడా ఉంది (చూ. యోహాను 1:1-5; 8:57-58; 2 కొరింథీ. 8:4; ఫిలిప్పీ. 2:6; కొలస్సీ. 1:17). యేసుక్రీస్తు గురించిన సువార్తలలో ఇది కేంద్ర సత్యం, అయన పూర్తిగా దేవుడు మరియు పూర్తిగా మానవుడు (చూ. యోహాను 1:14; ఫిలిప్పీ. 2:6-8; కొలస్సీ. 1:14-16; 1 యోహాను 4:1-6).

తరువాతి గ్రీకు తాళపత్రల్లో భిన్నమైనది కూడా ఉంది, దీనిలో సాపేక్ష సర్వనామం *హోస్ hos* (MSS א, A, C, F, G; UBS[4] దీనికి “A” రేటింగ్ ఇస్తుంది [కొన్ని]) *థియోస్*గా (*theos*)మార్చబడుతుంది. ఈ తరువాత మార్పు సంభవించి ఉండవచ్చు

1. OC పై గందరగోళంతో (ఎవరికి అన్‌సియల్ గ్రీకులో సంక్షిప్తాలు) H C (“దేవుడు” కోసం అన్‌సియల్ గ్రీకులో సంక్షిప్తీకరణ) గా చదవబడుతుంది లేదా

2. దత్తతవాద మత విశ్వాస విరోధులకు వ్యతిరేకంగా వచనాన్ని మరింత నిర్దిష్టంగా చెప్పాలనుకునే తరువాతి లేఖరులు (చూ. MSS א[c], A[c], C[2], మరియు D[2]) ఉద్దేశపూర్వక వేదాంతపరమైన మార్పు చేయుట (చూ. బార్ట్ D. ఎహర్మాన్, *ది ఆర్థోడాక్స్ కరప్షన్ ఆఫ్ స్క్రిప్చర్* (*The Orthodox Corruption of Scripture*), పేజీలు. 77-78)

**ప్రత్యేక అంశం: మాంసం (సార్క్స్) (SPECIAL TOPIC: FLESH (*sarx*))**

### ప్రత్యేక అంశం: మాంసం (సార్క్స్, SARX)

ఈ పదాన్ని గలతీయులలో మరియు రోమా పత్రికలో దాని వేదాంత వికాసమును తెలియజేయడానికి పౌలు చాలా తరచుగా ఉపయోగించను. ఈ పదం యొక్క విభిన్న అర్థాలను ఎలా వర్ణించాలో అని పండితులు విభేదిస్తారు. ఈ అర్థాలలో కొన్ని తడబట్లు ఖచ్చితంగా ఉంటాయి. ఈ పదం యొక్క విస్తృత అర్ధ క్షేత్రాన్ని గమనించడానికి ఒక ప్రయత్నం.

A. మానవ మాంసం, యోహాను 1:14; రోమా 2:28; 1 కొరింథీ. 5:5; 7:28; 2 కొరింథీ. 4:11; 7:5; 12:7; గలతి. 1:16; 2:16,20; 4:13; ఫిలిప్పీ. 1:22; కొలస్సీ. 1:22, 24; 2:5; 1 తిమోతి 3:16
B. మానవ సంతతి, యోహాను 3:6; రోమా 1:3; 4:1; 9:3, 5, 8; 11:14; 1 కొరింథీ. 10:18; గలతి. 4:23, 29
C. మానవ వ్యక్తి, రోమా 3:20; 7:5; 8:7-8; 1 కొరింథీ. 1:29; 2 కొరింథీ. 10:3; గలతి. 2:16; 5:24
D. మానవీయంగా మాట్లాడాలంటే, యోహాను 8:15; 1 కొరింథీ. 1:26; 2 కొరింథీ. 1:12; 5:16; 10:2; గలతి. 6:12
E. మానవ బలహీనత, రోమా 6:19; 7:18; 8:5-6, 9; 2 కొరింథీ. 10:4; గలతి. 3:3; 5:13, 16, 19-21; కొలస్సీ. 2:18
F. దేవుని పట్ల మానవుల శత్రుత్వం, పతనం యొక్క పరిణామాలకు సంబంధించినది. రోమా 7:14; 13:14; 1 కొరింథీ. 3:1,3; ఎఫెసీ. 2:3; కొలస్సీ. 2:18; 1 పేతురు 2:11; 1 యోహాను 2:16

గ్రీకు సాంప్రదాయ ఆలోచనలో ఉన్నట్లుగా, నిజానికి “మాంసము” నూతన నిబంధనలో అంత చెడుగా చూడలేదని ఉద్ఘాటించవచ్చు. గ్రీకు తత్వవేత్తలకు, “మాంసం” మానవ సమస్యలకు మూలం; మరణం దాని ప్రభావం నుండి ఒకరిని విడిపించును. కానీ నూతన నిబంధనలో, “మాంసం” అనేది ఆధ్యాత్మిక సంఘర్షణ యొక్క యుద్ధభూమి (చూ. ఎఫెసీ. 6:10-18), ఇంకా తటస్థంగా ఉంది. భౌతిక శరీరాన్ని మంచి లేదా చెడు కోసం ఉపయోగించవచ్చు.

Copyright © 2014 Bible Lessons International

**NASB** **“ఆత్మవిషయమున నీతిపరుడని తీర్పునొందెను”**

**NKJV, NJB** **“ఆత్మలో నీతిమంతునిగా తీర్చబడి”**

**NRSV** **"ఆత్మలో నిరూపించబడింది"**

**TEV** **"ఆత్మ చేత సరైనదని చూపబడింది"**

ఈ పదబంధాన్ని అనేక విధాలుగా అర్థం చేసుకునబడుతుంది.

1. ఇది నిరూపించబడినది లేదా సమర్థించబడుతుందా (అంటే, యదార్ధముగా చూపబడినదా)?
2. యేసు పరిచర్యలో (NASB) పరిశుద్ధాత్మ చురుకుగా ఉందని దీని అర్థమా?]
3. యేసు మానవుడిగా (NRSV) జీవించినప్పుడు యేసు ఆత్మను తండ్రి ధృవీకరించాడని అర్థమా (మత్తయి 3:17; 17:5)?

కొంతమంది వేదాంతవేత్తలు "ఆత్మ"ను యేసు దైవత్వాన్ని సూచిస్తున్నట్లు చూస్తారు, ఇది ఆయన పునరుత్థానం ద్వారా నిరూపించబడింది (చూ. రోమా 1 4; 1 పేతురు 3:18).

▣ **"దేవదూతలకు కనబడెను"** పతనమైపోయిన మానవాళితో దేవుడు ఏమి చేయుచున్నాడో తెలుసుకోవాలని దేవదూతలు ఎంతో ఆశపడ్డారు (చూ. 1 కొరింథీ. 4:9; ఎఫెసీ. 2:7; 3:10; 1 పేతురు 1:12). ఏది ఏమయినప్పటికీ, గెత్సేమనే తోటలో శోధింపబడునప్పుడు (చూ. మత్తయి 4:11; మార్కు 1:13), దేవదూతలు యేసుకు పరిచర్య చేయడాన్ని (చూ. లూకా 22:43, ఇది ప్రశ్నార్థకం వచనం), లేదా పునరుత్థానం జరిగిన వెంటనే (చూ. లూకా 24:4, 23; యోహాను 20:12) ఇది సూచిస్తుంది.
ఈ పదబంధం చాలా చిన్నది మరియు అస్పష్టంగా ఉండును, వ్యాఖ్యాతలు అనేక సిద్ధాంతాలను అందించి యున్నారు మరియు అన్నీ కేవలము ఊహాగానాలు మాత్రమే:

1. దేవదూతలు యేసుకు సేవ చేయుట (పైన)
2. ఆయన ఆరోహణను చూసే దేవదూతలు (దైవభక్తిగల దేవదూతలు మరియు/లేదా పడిపోయిన దేవదూతలు చూ. 1 పేతురు 3:19-20, 22)
3. దేవదూతలు ఆయన ఉన్నతమైన పరలోకపు సింహాసనము ఎదుట ఎదురుచూచుట

▣ "**జనములలో ప్రకటింపబడెను**" ఇది ప్రపంచ వ్యాప్తముగా సువార్త ప్రకటించడం గుర్చినది (చూ. లూకా 24:46-47), ఇది మొదటి శతాబ్దపు యూదులకు చాలా దిగ్భ్రాంతి కలిగించేది, అయినప్పటికీని ఇది పూర్తిగా వాస్తవ విషయము (చూ. మత్తయి 28:18-20). ఇది దైవభక్తి యొక్క రహస్యం (చూ. ఎఫెసీ. 2:11-3:13).

**NASB, NKJV** **"లోకమందు నమ్మబడెను"**

**NRSV, TEV, NJB** **"ప్రపంచవ్యాప్తంగా నమ్మెమును"**

ఇది సార్వత్రిక సందేశం మాత్రమే కాదు, విశ్వవ్యాప్త ప్రతిస్పందన అయినున్నది, మరియు ఇప్పుడు సంఘము యూదు మరియు అన్యజనులతో రూపొందించబడింది (చూ. ఎఫెసీ. 2:11-3:13). ఇది ఎల్లప్పుడూ దేవుని ప్రణాళికే యున్నది. ఒక సత్యవంతమైన దేవుడు ఆది. 3:15 తన యొక్క వాగ్దానాన్ని నెరవేర్చెను. వ్యక్తిగత పశ్చాత్తాపం మరియు విశ్వాసం (1 తిమోతి 1:16

వద్ద ప్రత్యేక అంశం చూడండి) ఇప్పుడు, ఈ జీవితంలో, "ఎవరికైనా" పరలోకమును తెరుస్తుంది (చూ. యోహాను 1:12; 3:16; రోమా 10:9-13). ప్రత్యేక అంశం: పౌలు యొక్క కాస్మోస్ (*Kosmos*)వాడుకను 1 తిమోతి 1:16లో చూడండి.

▣ **"ఆరోహణుడై తేజోమయుడయ్యెను"** ఇది ఆయన ఆరోహణనమును సూచిస్తుంది. ఆశ్చర్యకరం యేసుని మరణం, పునరుత్థానం మరియు తిరిగి రావడం విడువబడ్డాయి, కానీ ఇది క్రైస్తవ కీర్తన మాత్రమే అయితే, కొంత భాగాన్ని మాత్రమే ఉటంకిస్తే, అది అర్ధమవుతుంది. అలాగే, ఏ లయబద్ధమైన (చియాస్టిక్) నమూనాను అనుసరిస్తారో ఒకరి వ్యాఖ్యానాన్ని నిర్ణయిస్తుంది (చూ. 1 తిమోతి 3:16). ప్రారంభ వ్యాఖ్యతో అనుసంధానించబడిన ఈ కీర్తన/విశ్వాస ప్రమాణం జ్ఞానవాదాన్ని తీవ్రంగా ఖండిస్తుంది. మనిషైన యేసు మహిమపరచబడ్డాడు (చూ. చియాస్టిక్ నమూనా # 2)! ఏదేమైనా, NRSVను అనుసరించి చివరి మూడు పంక్తులు సంఘముని సూచించవచ్చును (చూ. చియాస్టిక్ నమూనా # 3). "మహిమ" పై పూర్తి వివరణ కొరకు 1:17 చూడండి.

[ప్రత్యేక అంశం: ఆరోహణము (SPECIAL TOPIC: THE ASCENSION)]

## ప్రత్యేక అంశం: ఆరోహణము

యేసు పరలోకము నుండి దిగి వచ్చెను (చూ. ఫిలిప్పీ. 2:6-7; 2 కొరింథీ. 8:9). ఇప్పుడు ఆయన పూర్వం ఉన్న మహిమకు పునరుద్ధరించబడ్డెను (చూ. యోహాను 1:1-3; 17:5; ఎఫెసీ. 4:10; 1 తిమోతి 3:16; I యోహాను 1:2). అతను ఇప్పుడు దేవుని కుడి వైపున కూర్చుండియుండెను (చూ. కీర్తన 110:1; లూకా 22:69; అపోస్తలుల కార్యములు 2:33; రోమా 8:34; ఎఫెసీ. 1:20; కొలస్సీ. 3:1; హెబ్రీ. 1:3; 8:1; 10:12; 12:2; 1 పేతురు 3:22). ఇది తండ్రి తన జీవితం మరియు మరణానికి ఆమోదం తెలిపిన విషయం! యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళడాన్ని వివరిస్తూ అనేక విభిన్న గ్రీకు పదాలు ఉన్నాయి:

1. అపోస్తలుల కార్యములు 1:2,11,22; *అనాలంబానో* (*analambanō*) తీసుకోవటానికి (చూ. 1 తిమోతి 3:16)
2. అపోస్తలుల కార్యములు 1:9, *ఎపైరో* (*epairō*), పైకి ఎత్తబడటం, పైకి లేవడం, అధిరోహణ
3. లూకా 9:51, *అనాలాప్సిస్* (*analēpsis*)(# 1 దాని రూపం)
4. లూకా 24:51, *డీస్టేమి* (*diistēmi*), బయలుదేరడానికి

   యోహాను సువార్తలో యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళడానికి అనేక సూచనలు ఉన్నాయి (చూ. యోహాను 7:33; 8:14,21; 12:33-34; 13:3,33,36; 14:4,5,12,28 ; 16:5,10,17,28; 26:7)
5. యోహాను 3:13; 20:17, *అనా బెబకెన్* (*ana BeBēken*), పెరిగింది
6. యోహాను 6:62, *అనాబైనో* (*anabainō*), అధిరోహణ

   ఈ సంఘటన మత్తయి లేదా మార్కు సువార్తలో నమోదు చేయబడలేదు. మార్కు సువార్త 16:8 వద్ద ముగుస్తుంది, కాని తరువాత వచ్చిన మూడు లేఖనాల్లో ఒకటి మార్కు 16:19లోని సంఘటనను వివరించింది (అనగా *అనాలంబానో* (*analambanō*)).

అపోస్తలుల కార్యములలో పరలోకములోని యేసునకు అనేక సూచనలు ఉన్నాయి.

1. పేతురు - అపోస్తలుల కార్యములు 2:33; 3:21
2. స్తేఫను - అపోస్తలుల కార్యములు 7:55-56
3. పౌలు - అపోస్తలుల కార్యములు 9:3,5; 22:6-8; 26:13-15

Copyright © 2014 Bible Lessons International

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. ఎన్ని రకాల పరిచారకులు ఉన్నారు?
2. నూతన నిబంధనలో కాపరి, బిషప్ మరియు పెద్దలను వేర్వేరు పేర్లు ఎందుకు పిలుస్తారు?
3. నూతన నిబంధనలో పరిచారకరండ్రులు ఉన్నారా? అలా అయితే, వారి పని ఏమిటి?
4. 16వ వచనం ఎందులకు క్రీస్తు గురించి క్రైస్తవ కీర్తన అని భావిస్తారు?
5. చియాస్మ్ అంటే ఏమిటి? ఇది ఎందుకు ముఖ్యం?

# I తిమోతి 4

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| మతభ్రష్టుల గురించి ముందుగా చెప్పడం | గొప్ప మతభ్రష్టుత్వం | తప్పుడు బోధకులు | తప్పుడు బోధకులు | తప్పుడు బోధకులు |
| 4:1-5 | 4:1-5 | 4:1-5 | 4:1-5 | 4:1-11 |
| యేసుక్రీస్తుకు మంచి పరిచారకుడు | యేసుక్రీస్తుకు మంచి సేవకుడు | | యేసుకు మంచి పరిచారకుడు | |
| 4:6-10 | 4:6-10 | 4:6-10 | 4:6-10 | |
| | నీ పరిచర్యకు శ్రద్ధ వహించుడి | | | |
| 4:11-16 | 4:11-16 | 4:11-16 | 4:11-16 | |
| | | | | 4:12-16 |

### మూడవ పఠణ చక్రం I (“ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్” నుండి)

*అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్థమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి

## 4:1-16 వచనాలకు సందర్భానుసారమైన పరిచయములు

A. 1-3 అధ్యాయాల మాదిరిగా, 4-6 అధ్యాయాలు తప్పక అబద్ధ బోధకుల వెలుగులో అర్థం చేసుకోవాలి.

B. 4వ అధ్యాయం ప్రతికూల నాయకత్వాన్ని (1 తిమోతి 4:1-5) మరియు సానుకూలనాయకత్వాన్ని ప్రతిబింబిస్తుంది (1 తిమోతి 4:6-10).

C. 11-16 వచనాలు పౌలు తిమోతికి ఇచ్చే వ్యక్తిగత సందేశం, ఇది 1 తిమోతి 6:2 వరకూ కొనసాగుతుంది.

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

### NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 4:1-5

**[1]అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషదారణవలన మోసపరచు ఆత్మలయందును [2]దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. [3]ఆ అబద్ధికులు, వాతవెయ్యబడిన మనస్సాక్షిగలవారై, వివాహము నిషేధించుచు సత్యవిషయమై అనుభవజ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నింటిని తినుట మానవలెనని చెప్పుచుందురు. [4]దేవుడు సృజించిన ప్రతివస్తువును మంచిది. కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనిన యెడల ఏదియు నిషేదింపదగినది కాదు. [5]ఏలయనగా అది దేవుని వాక్యము వలనను ప్రార్థనవలనను పవిత్రపరచబడుచున్నది.**

**4:1 "ఆత్మ తేటగా చెప్పుచున్నాడు"** ఇది ఈ క్రింది వాటిని సూచించవచ్చు

1. పా.ని ప్రవచనాలు
2. పౌలు ఆత్మ నుండి ప్రత్యక్ష ప్రేరణ పొందినవాడు (చూ. అపోస్తలుల కార్యములు 20:33)
3. ఇతర ప్రతిభావంతులైన, సమకాలీన నాయకుల నుండి ప్రేరేపించబడిన సందేశాలు (చూ. అపోస్తలుల కార్యములు 21:11)

| | |
|---|---|
| **NASB, NRSV, TEV** | **"తరువాతి దినములు"** |
| **NKJV** | **"వెనుకటి దినములు"** |
| **NJB** | **"కడవరి దినములు"** |

పౌలు, పా.ని యొక్క ప్రవక్తల మాదిరిగా, తన స్వంత సమయాన్ని గురించి మాట్లాడుతూ, రెండవ రాకడకు ముందు చివరి రోజులకు సంబంధం కలుపుతున్నాడు. పౌలు 2 థెస్సలొనీకయులు 2 లో ఆలస్యమైన *పరోసియా* (*Parousia*) గురించి బోధించాడు. అందువల్ల, తిరుగుబాటు లక్షణం మరియు అబద్ధ బోధన యొక్క ఈ లక్షణాలు అతని దినాలనూ (చూ. 2 తిమోతి 3:1) అలాగే క్రీస్తు మొదటి రాకడకు మరియు రెండవ రాకడకు మధ్య ఉన్న సమయాన్ని వివరిస్తుంది (చూ. 2 పేతురు 3:3; యూదా 1:18).

నూ.ని తరచూ కడవరి దినములు లేదా అంత్య దినములను పా.ని ప్రవక్తల మాదిరిగానే వారి దినముల యొక్క సంక్షోభాన్ని తీసుకొని దానిని ఎస్కాటోలాజికల్ నేపధ్యంగా అంచనా వేసింది (చూ. మత్తయి 24:10-12; అపోస్తలుల కార్యములు 20:29-30; 2 థెస్స . 2:3-12; 2 తిమోతి 3:1-9; 4:3-4.; 1 యోహాను 2:18-19; 4:1-3).

ప్రతేక అంశం: ఆలస్యము చేయబడిన రెండవరాకడ (SPECIAL TOPIC: A DELAYED SECOND COMING)

## ప్రత్యేక అంశము: ఆలస్యము చేయబడిన రెండవ రాకడ (ఆలస్యమవ్వని క్రీస్తు రాకడ vs ఆలస్యమగు *పరోసియా* (*Parousia*))

యేసు త్వరలో, అకస్మాత్తుగా మరియు ఊహించని విధంగా రానైయున్నాడు అని చాలా మంది విశ్వాసులకు బోధించబడింది (మత్తయి 10:23; 24:34; మార్కు 9:1; 13:30; ప్రకటన 1:1,3; 2:16; 3:11; 22:7,10,12,20; ప్రత్యేక అంశం: త్వరలో తిరిగిరావడం(SPECIAL TOPIC: SOON RETURN) చూడండి). కానీ ఇప్పటివరకు నమ్మిన ప్రతి తరము కూడా తప్పు! యేసు తిరిగి తొందరగా రావడం (తక్షణం) అనేది ప్రతి తరము వారు పొందుకున్న శక్తివంతమైన నిరీక్షణ వాగ్దానం, కానీ ఒకరికి మాత్రమే (మరియు ఆది హింసను ఎదుర్కొనే వారికి) వాస్తవిక రూపము దాలుస్తుంది.

విశ్వాసులు ఆయన రేపే వస్తున్నట్లుగా జీవించాలి, కాని ఆయన రాక ఆలస్యము అయితే మాత్రం మహా ఆజ్ఞా (చూ. మత్తయి 28:19-20) కొరకు ప్రణాళిక వేసుకొని అమలు చేయాలి. సువార్తలలోని కొన్ని భాగాలు (మత్తయి 24:45-51; 25:5,19; మార్కు 13:10; లూకా 17:2; 18:8; 19:11-27) మరియు 1 & 2 థెస్సలొనీకయులు ఆలస్యమైన రెండవ రాకడ (*పరోసియా*, *Parousia*) పై ఆధారపడి యున్నాయి. మొదట జరగవలసిన కొన్ని చారిత్రక సంఘటనలు ఉన్నాయి:

1. ప్రపంచవ్యాప్త సువార్తీకరణ (చూ. మత్తయి 24:14; మార్కు 13:10)
2. గొప్ప మతభ్రష్టుడు (చూ. 2 థెస్స. 2:3)
3. "పాప పురుషుడు" యొక్క ద్యోతకం (చూ. మత్తయి 24:15; 2 థెస్స. 2:3,8-12; ప్రకటన 13)
4. గొప్ప హింస (చూ. మత్తయి 24:21,24; ప్రకటన 13)

ఉద్దేశపూర్వకమైన అస్పష్టత ఉంది (మత్తయి 24:42-51; మార్కు 13:32-36)! ప్రతిరోజు మీ చివరి దినము వలె జీవించండి కాని భవిష్యత్ పరిచర్య కోసం ప్రణాళిక మరియు శిక్షణ కలిగియుండాలి!

Copyright © 2014 Bible Lessons International

**NASB** **"దూరంగా పోవటం"**

**NKJV** **"తొలగిపోవటం"**

**NRSV** **"ఎడబాయటం"**

**TEV** **"విడిచి పెట్టడం"**

**NJB** **"వదిలివేయ్యడం"**

ఇది *అపో, apo* (నుండి) మరియు *ఇస్టేమి, istēmi* (నిలవడం) యొక్క సమ్మేళనం. ఇది ఇక్కడ లూకా 8:13 మరియు హెబ్రీ 3:12 లలో ఫిరాయింపుల అర్థంలో ఉపయోగించబడింది. 2 తిమోతి. 2:19 లో "మానుకోండి" అని దీని అర్థం. ఇది భవిష్యత్ మధ్య నిశ్చయార్థకము రూపంలో ఉంది. సంఘములో ఉండటం నిజమైన రక్షణకు ఒక సాక్ష్యం (చూ. 1 యోహాను 2:18). 1 తిమోతి 4:16 వద్ద ప్రత్యేక అంశం: నిరంతరాయం యొక్క అవసరం (SPECIAL TOPIC: THE NEED TO PRESERVE) ను చూడండి.

**ప్రత్యేక అంశం: మత భ్రష్టుడు (*అఫిస్టేమి*) (SPECIAL TOPIC: APOSTASY (*APHISTĒMI*)**

### ప్రత్యేక అంశం: మత భ్రష్టుడు (*అఫిస్టేమి APHISTĒMI*)

గ్రీకు పదం *అఫిస్టేమి* (*APHISTĒMI*) విస్తృత అర్థ క్షేత్రాన్ని కలిగి ఉంది. ఏదేమైనా, "మతభ్రష్టుడు" అనే ఆంగ్ల పదం ఈ పదము నుండి ఉద్భవించింది మరియు ఆధునిక పాఠకులకు దాని వాడకం విషయములో పక్షపాత ధోరణి ఉన్నది. సందర్భం, ఎప్పటిలాగే, కీలకమైనదే, కానీ ముందుగానే అమర్చబడిన నిర్వచనం మాత్రం కాదు.

ఇది విభక్తి *అపో* (*apo*)నుండి వచ్చిన ఒక సమ్మేళనం పదం, దీని అర్థం "నుండి" లేదా "దూరంగా" మరియు *హిస్టేమి* (*histēmi*), "కూర్చోవడం," "నిలబడటం" లేదా "పరిష్కరించడం". కింది (వేదాంతేతర) ఉపయోగాలను గమనించండి:

1. భౌతికంగా తొలగించడానికి
    a. ఆలయం నుండి, లూకా 2:37
    b. ఒక ఇంటి నుండి, మార్కు 13:34
    c. ఒక వ్యక్తి నుండి, మార్కు 12:12; 14:50; అపోస్తలుల కార్యములు 5:38
    d. అన్ని విషయాల నుండి, మత్త. 19:27,29
2. రాజకీయంగా తొలగించడానికి, అపోస్తలుల కార్యములు 5:37
3. సాపేక్షంగా తొలగించడానికి, అపోస్తలుల కార్యములు 5:38; 15:38; 19:9; 22:29
4. చట్టబద్ధంగా తొలగించడానికి (విడాకులు), ద్వితియో. 24:1,3 (LXX) మరియు నూతన నిబంధన, మత్తయి 5:31; 19:7; మార్కు 10:4; 1 కొరింథీ. 7:11

5. ఋణమును తొలగించడానికి, మత్తయి 18:24

6. బయలుదేరడం ద్వారా అనాలోచితంగా చూపించడానికి, మత్తయి 4:20; యోహాను 4:28; 16:32

7. విడిచిపెట్టకుండా అక్కర చూపించడానికి, యోహాను 8:29; 14:18

8. అనుమతించుటకు లేదా అనుమతించటానికి, మత్తయి 13:30; 19:14; మార్కు 14:6; లూకా 13:8

వేదాంతపరమైన కోణంలో క్రియాపదమునకు కూడా విస్తృత వినియోగం కలిగి ఉంది:

1. రద్దు చెయడం, క్షమించడం, పాపపు అపరాధమును వదిలించడం, నిర్గమకాండము 32:32 (LXX); సంఖ్యా. 14:19; యోబు 42:10 మరియు నూతన నిబంధన, మత్తయి 6:12,14-15; మార్కు 11:25-26
2. పాపం నుండి దూరంగా ఉండటానికి, 2 తిమోతి 2:19
3. దూరంగా వెళ్ళడం ద్వారా నిర్లక్ష్యం చేయడం
    a. ధర్మశాస్త్రము, మత్తయి 23:23; అపోస్తలుల కార్యములు 21:21
    b. విశ్వాసం,యెహెజ్కేలు. 20:8 (LXX); లూకా 8:13; 2 థెస్స. 2:3; 1 తిమోతి 4:1; హెబ్రీ. 3:12

ఆధునిక విశ్వాసులు నూతన నిబంధన రచయితలు ఎన్నడూ ఆలోచించని అనేక వేదాంత ప్రశ్నలను అడుగుతారు. వీటిలో విశ్వాసమును (నీతిమంతులుగా మార్చటాని) విస్వాస్యత (పవిత్రీకరణ) నుండి వేరు చేసి చూడటం ఆధునిక ధోరణిలో ఒకటి.

పరిశుద్ధ గ్రంధములో దేవుని ప్రజలతో పాలుపంచుకున్న వ్యక్తులు ఉన్నారు మరియు వారిని విడిచిపెట్టడానికి ఏదో జరిగిన సందర్భములు ఉన్నాయి.

I. పాత నిబంధన

A. పన్నెండు (పది) గూడాచారుల నివేదిక విన్నవారు, సంఖ్యా. 14 (చూ. హెబ్రీ. 3:16-19)

B. కోరహు, సంఖ్యాకాండము 16

C. ఏలి కుమారులు, 1 సమూయేలు 2, 4

D. సౌలు, 1 సమూయేలు 11-31

E. అబద్ధ ప్రవక్తలు (ఉదాహరణలు)

1. ద్వితియో. 13:1-5 18:19-22 (అబద్ధా ప్రవక్తను తెలుసుకునే మార్గములు)
2. యిర్మీయా 28
3. యెహెజ్కేలు 13:1-7

F. అబద్ధ ప్రవక్తలు

1. యెహెజ్కేలు 13:17
2. నెహెమ్యా 6:14

G. ఇశ్రాయేలు యొక్క చెడ్డ నాయకులు (ఉదాహరణలు)

1. యిర్మీయా 5:30-31; 8:1-2; 23:1-4
2. యెహెజ్కేలు 22:23-31
3. మీకా 3:5-12

II. కొత్త నిబంధన

A. ఈ గ్రీకు పదం అక్షరాలా "మత భ్రష్టుడు చేయబడడానికి" అని అర్ధము. పాత మరియు క్రొత్త నిబంధనలు రెండూ రెండవ రాకముందే చెడు మరియు తప్పుడు బోధన యొక్క తీవ్రతను నిర్ధనించాయి (చూ. మత్తయి 24:24; మార్కు 13:22; అపోస్తలుల కార్యములు 20:29,30; 2 థెస్స. 2:9-12; 2 తిమోతి 4:4). ఈ గ్రీకు పదం మత్తయి 13, మార్కు 4; మరియు లూకా 8లో యేసు చెప్పిన ఉపమానములో కనిపించే మంచి నేలను ప్రతిబింబిస్తుంది;. ఈ అబద్ధ బోధకులు స్పష్టంగా క్రైస్తవులు కాదు, కాని వారు లోపలినుండి వచ్చిన వారే (చూ. అపోస్తలుల కార్యములు 20:29-30; 1 యోహాను 2:19); అయినప్పటికీ, వారు పరిపక్వము లేని విశ్వాసులను రమ్మని పిలచి వారిని బంధించుకోగలుగుతారు (చూ. హెబ్రీ. 3:12).

ఒక వేదాంత ప్రశ్న అబద్ధ బోధకులైన వారు ఎన్నడైనా విశ్వాసులా? దీనికి సమాధానం చెప్పడం కష్టం ఎందుకనగా స్థానిక సంఘులలో కొందరు అబద్ధ ఉపాధ్యాయులు ఉన్నారు (చూ. 1 యోహాను 2:18-19). తరచుగా మన వేదాంత లేదా శాఖపరమైన సాంప్రదాయలు ఈ ప్రశ్నకు నిర్దిష్ట బైబిల్ వాక్యాలను సూచించకుండా సమాధానం ఇస్తాయి (ఒకరి పక్షపాతాన్ని రుజువు చేయడానికి సందర్భం నుండి ఒక వచనాన్ని ఉటంకించే ప్రూఫ్-టెక్ట్స్ పద్ధతి కాకుండా).

B. స్పష్టమైన విశ్వాసం

1. యూదా, యోహాను 17:12
2. గారడి వాడైన సిమోను, అపోస్తలుల కార్యములు 8
3. మత్తయిలో ప్రస్తావించబడినవారు,7:13-23
4. మత్తయి 13లో ప్రస్తావించబడినవారు; మార్కు 4; లూకా 8
5. యోహాను 8:31-59లోని యూదులు
6. అలెక్సంధ్రు మరియు హుమెనైయు 1 తిమోతి 1:19-20
7. 1 తిమోతి 6:21
8. హుమెనైయు మరియు ఫిలేతు, 2 తిమోతి 2:16-18
9. దేమాయి, 2 తిమోతి 4:10
10. అబద్ధ బోధకులు, 2 పేతురు 2:19-22; యూదా 1:12-19
11. అంత్య క్రీస్తు, 1 యోహాను 2:18-19

C. ఫలించని విశ్వాసం

1. కొరింథీయులకు 3:10-15
2. 2 పేతురు 1:8-11

మన క్రమబద్ధమైన వేదాంతశాస్త్రం (కాల్వినిజం, అర్మినియనిజం, మొదలైనవి) తప్పనిసరి ప్రతిస్పందనను నిర్దేశిస్తాయి కాబట్టి మనము ఈ గ్రంథాల గురించి చాలా అరుదుగా ఆలోచిస్తాము. నేను ఈ విషయాన్ని తీసుకువచ్చినందున దయచేసి నన్ను ముందే తీర్పు చెప్పవద్దు. నా ఆందోళన సరైన వ్యాక్యాయణ శాస్త్ర విధానం పాటించాలి అని. బైబిల్ మనతో మాట్లాడటానికి అనుమతించాలి మరియు దానిని ముందుగా అమర్చిన వేదాంతశాస్త్రంలో రూపొందించడానికి ప్రయత్నించకూడదు. ఇది తరచూ బాధాకరమైనది మరియు ఆశ్చర్యకరమైనది, ఎందుకంటే మన వేదాంతశాస్త్రం చాలావరకు మతపరమైన, సాంస్కృతిక లేదా బంధుత్వము (తల్లిదండ్రులు, స్నేహితుడు, కాపరి) కలిగినది, బైబిల్ పరమైనది కాదు (ప్రత్యేక అంశం: "స్వీకరించడం," "నమ్మడం," "ఒప్పుకోవడం/ప్రకటించడం," "పిలవండి " అంటే ఏమిటి? Special Topic: What Does It Mean to "receive," "believe," "confess/profess," "call upon"? ను చూడండి ). దేవుని ప్రజలలో ఉన్న కొందరు దేవుని ప్రజలలో లేకుండనట్లు మారిపోయేదరు (ఉదా., రోమా 9:6).

Copyright © 2014 Bible Lessons International

▣ **"విశ్వాసము"** ఈ పదాన్ని (సాధారణంగా ఉపపదముతో) కాపరిత్వ లేఖలలో బహిర్గతం చేయబడిన క్రైస్తవ సత్యం గూర్చి ఉపయోగించబడింది (చూ. 1 తిమోతి 3:9; 4:6; 5:8; 6:10,12,21; 2 తిమోతి 2:18; 3:8,10; 4:7; తీతుకు 1:5,13; 2:2). ఇక్కడ ఇది అబద్ధ బోధకులను సంబోధించినంతగా రక్షణను సంబోదించటం లేదు.

▣ **"లక్ష్యముంచి"** ఇది వర్తమాన క్రియాశీల అసమాపకము, నిరంతర చర్యకు ప్రాధాన్యతనిస్తుంది. ఈ మతభ్రష్టులు దెయ్యాల బోధలను నమ్మి, విశ్వసిస్తున్నారు.

**4:2**

| | |
|---|---|
| **NASB** | **"అబద్ధీకుల వేషదారణ వలన"** |
| **NKJV** | **"వేషదారణలో అబద్ధాలు మాట్లాడుతారు"** |
| **NRSV** | **"అబద్ధీకుల వేషదారణ ద్వారా"** |
| **TEV** | **"మోసపూరిత అబద్ధాలచే వ్యాపించిన"** |
| **NJB** | **"అబద్ధాల వేషదారణకు లోనవుతూ"** |

వీరు "ధర్మశాస్త్ర బోధకులు" అని చెప్పుకుంటారు (చూ. 1 తిమోతి 1:7). ఇందులో జుడాయిజం యొక్క అంశం స్పష్టంగా ఉంది. 1 తిమోతి 1:3-7; 4:2-3,7 మరియు 6:3-10,20-21 లో స్పష్టంగా వివరించబడ్డారు.

1. వారు వింత సిద్ధాంతాలను బోధిస్తారు (1 తిమోతి 1:3; 6:3)
2. వారు పురాణాలు మరియు వంశావళికి శ్రద్ధ చూపుతారు (1 తిమోతి 1:4)
3. వారు నిష్ఫల చర్చల వైపు తిరిగారు (1 తిమోతి 1:6)
4. వారికి అర్థం కాలేని విషయాలను గూర్చి ధైర్యంగా మాట్లాడుతారు (1 తిమోతి 1:7; 6:4)
5. వారు అబద్దిక వేషదారులు (1 తిమోతి 4:2)
6. వారు మనస్సాక్షిని చంపిన వారు (1 తిమోతి 4:2)
7. వారు వివాహాన్ని నిషేధిస్తారు (1 తిమోతి 4:3)
8. వారు ఆహారాలకు దూరంగా ఉండాలని సూచించారు (1 తిమోతి 4:3)
9. వారు కల్పితకథలను ముందు ఉంచారు (1 తిమోతి 4:7)
10. వారు అహంకారంతో ఉన్నారు (1 తిమోతి 6:4)
11. వివాదాస్పద ప్రశ్నలు మరియు పదాల గురించి వివాదాలపై వారికి తీవ్రమైన ఆసక్తి ఉంది (1 తిమోతి 6:4)
12. అవి స్థిరమైన ఘర్షణకు కారణమవుతాయి (1 తిమోతి 6:5)
13. వారికి తప్పుడు జ్ఞానం ఉంది (1 తిమోతి 6:20-21)
14. వారు విశ్వాసం నుండి తప్పుకున్నారు (1 తిమోతి 4:1; 6:21)

**NASB** **"మోసపూరిత ఆత్మలు మరియు దెయ్యముల సిద్ధాంతాలు"**

**NKJV** **"మోసపూరిత ఆత్మలు మరియు దెయ్యముల సిద్ధాంతాలు"**

**NRSV** **"మోసపూరిత ఆత్మలు మరియు దెయ్యముల బోధనలు"**

**TEV** **"అబద్ధాల ఆత్మలు .. దెయ్యముల బోధనలు"**

**NJB** **"మోసపూరిత ఆత్మలు మరియు దెయ్యముల నుండి వచ్చిన సిద్ధాంతాలు"**

ఈ అబద్ధ బోధకుల పట్ల పౌలు అభిప్రాయం చాలా ప్రతికూలంగా ఉంది. అతను వారి బోధనలు సాతాను మరియు దెయ్యాల పనిగా ఆపాదించాడు (1 తిమోతి 3:6 వద్ద ప్రత్యేక అంశం: సాతాను చూడండి, చూ. 1 తిమోతి 2:14; 3:6-7). కనానీయుల సంతానోత్పత్తి ఆరాధన పట్ల పా.ని దృక్పథంతో సమానంగా ఉంది మతవిశ్వాసుల గురించి పౌలు అభిప్రాయం. ఈ ప్రజలను పూర్తిగా నాశనం చేయమని చెప్పాడు ఎందుకంటే వారు విశ్వాసాన్ని భ్రష్టుపట్టిస్తారు. ఇదే హెచ్చరికలు ఇక్కడ కూడా కనిపిస్తాయి (చూ. 2 థెస్స. 2:9-10; యాకోబు 3:15; 1 యోహాను 2:18-19).

[ప్రత్యేక అంశం: దెయ్యపు (అపవిత్ర ఆత్మలు) (SPECIAL TOPIC: THE DEMONIC (UNCLEAN SPIRITS))]

**ప్రత్యేక అంశం: దేవదూతలు మరియు రాక్షసులు**

A. ప్రాచీన ప్రజలు ప్రకృతిని ఆరాధించినవారు. ప్రకృతి శక్తులు, జంతువులు మరియు సహజ వస్తువులకు

మానవ వ్యక్తిత్వ లక్షణాలను వారు ఆపాదించారు. మానవజాతితో ఈ ఆధ్యాత్మిక సంస్థల పరస్పర చర్య ద్వారా జీవితం వివరించబడింది.

B. కాలక్రమేణా ఈ వ్యక్తిత్వం బహుదేవత ఆరాధనగా (చాలా దేవుళ్ళు) మారింది. సాధారణంగా దెయ్యాలు (*జెని, genii*) కొంచెము తక్కువ స్థాయి దేవుళ్ళు లేదా చిన్న దేవుళ్ళు (మంచి లేదా చెడు) వ్యక్తిగత మానవ జీవితాలను ప్రభావితం చేస్తాయి.

1. మెసొపొటేమియా, గందరగోళం మరియు సంఘర్షణ
2. ఈజిప్ట్, క్రమము మరియు నిర్వహణ
3. కనాను, W. F. *ఆల్బ్రైట్ యొక్క పురావస్తు శాస్త్రం మరియు ఇజ్రాయెల్ యొక్క మతం* (*Archaeology and the Religion of Israel*), ఐదవ ఎడిషన్, పేజీలు 67-92 చూడండి.

C. బహుశా పాత నిబంధనలోని కఠినమైన ఏకధర్మ వాదం నియమము వల్ల దిగువ స్థాయి దేవతలు, దేవదూతలు లేదా రాక్షసుల విషయంపై ఆలోచన లేద అభివృద్ధి లేకపోయుండవచ్చు (ప్రత్యేక అంశం: ఏకధర్మ వాదం (SPECIAL TOPIC: MONOTHEISM)ను చూడండి, చూ. నిర్గమ. 8:10; 9:14; 15:11; ద్వితీయో. 4:35, 39; 6:4; 33:26; కీర్తన 35:10; 71:19; 86:8; యెషయా 46:9; యిర్మీయా 10:6-7; మీకా 7:18). ఇది అన్యమత దేశాల అబద్ధ దేవుళ్ళను ప్రస్తావించింది (*షెడీమ్* (*Shedim*), BDB 993, చూ. ద్వితియో. 32:17; కీర్తన 106:37) మరియు అది వాటిలో కొన్నింటిని పేరు లేదా వ్యక్తిత్వం ప్రస్తావిస్తుంది.

1. *సీయిమ్, Se'im* (బొచ్చుకలు గల రాక్షసులు, BDB 972 III, KB 1341 III, చూ. లేవీ. 17:7; 2 దిన. 11:15; యెషయా 13:21; 34:14)
2. *లిలిత్, Lilith* (ఆడ, సమ్మోహన రాత్రి రాక్షసుడు, BDB 539, KB 528, చూ. యెషయా 34:14)
3. *మావెట్, Mavet* (మరణానికి హీబ్రూ పదం క్రింద భూలోకము యొక్క కనాను దేవుడుగా వాడబడెను, *మోట్* (*Mot*), బిడిబి 560, కెబి 560, చూ. యెషయా 28:15,18; యిర్మియా 9:21; మరియు బహుశా ద్వితియో. 28:22)
4. *రేషెఫ్, Resheph* (తెగుళ్ళు, అగ్ని లేదా వడగళ్ళు, BDB 958, KB 958, చూ. ద్వితియో. 32:24; కీర్తన 78:48; హబక్కూకు 3:5)
5. *డేవర్, Dever* (తెగులు, BDB 184, చూ. కీర్తన 91:5-6; హబక్కూకు 3:5)
6. *అజాజెల్, Az'azel* (పేరు అనిశ్చితం, కానీ బహుశా ఎడారి భూతం లేదా స్థలం పేరు, BDB 736, KB 736, చూ. లేవి. 16:8,10,26)

(ఈ ఉదాహరణలు *ఎన్సైక్లోపీడియా జుడైకా* ( *Encyclopaedia Judaica*), వాల్యూమ్ 5, పేజి 1523 నుండి తీసుకోబడ్డాయి).

ఏదేమైనా, పాత నిబంధన లో యెహోవా (YHWH) దేవుని నుండి ద్వంద్వవాదం లేదా దేవదూతల స్వాతంత్ర్యం లేదు. సాతాను యెహోవా (YHWH) దేవుని యొక్క సేవకుడు (చూ. యోబు 1-2; జెకర్యా 3), స్వతంత్ర, స్వీయ-నిర్దేశణ కలిగిన శత్రువు కాదు (చూ. A. B. డేవిడ్సన్, *ఎ థియాలజీ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్* (*A Theology of the OL Testament*), పేజీలు 300-306).

D. బబులోను చెర (క్రీ.పూ. 586-538) సమయంలో యుదామతము అభివృద్ధి చెందింది. ఇది జొరాస్ట్రియనిజంను పర్షియా వారు మానవీకరింపజేసిన ద్వంద్వవాదం, *మాజ్దా లేదా ఓర్మాజ్డ్* (*Mazda* or *Ormazd*)`అని పిలువబడే మంచి ఉన్నత దేవుడు మరియు *అహ్రిమాన్* (*Ahriman*) అనే దుష్ట ప్రత్యర్థి చేత వేదాంతపరంగా ప్రభావితమైనది. ఇది చెర తరువాతి యూదా మతములో యెహోవా (YHWH) దేవున్ని మరియు అతని దేవదూతలు మరియు సాతాను మరియు అతని దేవదూతలు లేదా రాక్షసుల మధ్య వ్యక్తిగతీకరించిన ద్వంద్వ వాదాన్ని అనుమతించింది.

యూదా మతములోని మూర్తివబించిన చెడు యొక్క వేదాంతశాస్త్రం ఆల్ఫ్రెడ్ ఎడర్‌షీమ్ యొక్క *ది లైఫ్ అండ్ టైమ్స్ ఆఫ్ జీసస్ ది మెస్సీయ* (*The Life and Times of Jesus the Messiah*), 2, అనుబంధం XIII (పేజీలు, 749-863) మరియు XVI (పేజీలు, 770-776)లో వివరించబడింది మరియు చక్కగా నమోదు చేయబడింది. చెర తరువాతి యూదా మతము చెడును మూడు విధాలుగా వ్యక్తీకరించింది.

1. సాతాను లేదా *సమ్మయేలు* (*Sammael*)
2. మానవజాతిలోని చెడు ఉద్దేశం (*యెట్జెర్* హరా, *yetzer hara*)
3. మరణ దూత

ఎడర్‌షీమ్ వీటిని ఇలా వర్గీకరించెను

1. నిందమోపువాడు
2. శోధించువాడు
3. శిక్షకుడు (వాల్యూమ్ 2, పేజి 756)

చెడు గూర్చి నూతన నిబంధనలోని దృశ్యమునకు మరియు వివరణకు చెర తరువాతి కాలములోని యూదా మతమునకు మధ్య గుర్తించదగిన వేదాంత వ్యత్యాసం ఉంది.

E. నూతన నిబంధన, ముఖ్యంగా సువార్తలు, మానవాళికి మరియు యెహోవా (YHWH) దేవునికి చెడు ఆధ్యాత్మిక జీవుల ఉనికి మరియు వ్యతిరేకతను ఉద్ఘాటించి చెబుతాయి (యూదా మతములో, సాతాను మానవాళికి శత్రువు, కానీ దేవునికి కాదు). వారు దేవుని చిత్తాన్ని, పాలనను, రాజ్యాన్ని వ్యతిరేకిస్తారు.

యేసు మనుష్యుల మధ్య దురాత్మలను ఎదురుకొన్నపుడు వాటిని వెలివేసెను మరియు వాటిని (1) అపవిత్ర ఆత్మలు (చూ. లూకా 4:36; 6:18) లేదా (2) దుష్టశక్తులు (చూ. లూకా 7:21; 8:2) అని పిలిచేవాడు. అనారోగ్యం (శారీరక మరియు మానసిక) మరియు దెయ్యాల మధ్య యేసు స్పష్టంగా వ్యత్యాసం కనుగొనేవారు. ఈ దుష్టశక్తులను గుర్తించి, వాటిని తోలివేయడము చేయడం ద్వారా ఆయన తన శక్తిని, ఆధ్యాత్మిక అంతర్దృష్టిని ప్రదర్శించారు. అవి తరచూ ఆయనను గుర్తించి, ఆయనను సంబోధించడానికి ప్రయత్నించేవి, కాని యేసు వారి సాక్ష్యాలను తిరస్కరించి, వాటిని మౌనముగా ఉండమని చెప్పి, వాటిని బహిష్కరించేవారు. దురాత్మాలను పారద్రోలడం సాతాను రాజ్యం ఓటమికి సంకేతం.

ఈ విషయంపై నూతన నిబంధన అపోస్తులుల లేఖలలో ఆశ్చర్యకరముగా సమాచార లోపము ఉన్నది. దయ్యములను పారద్రోలడం ఎన్నడు కూడా ఆధ్యాత్మిక బహుమతిగా జాబితా చూపబడలేదు, లేదా భవిష్యత్ తరాల కాపరులకు లేదా విశ్వాసులకు ఇవ్వబడిన శక్తి లేదా విధానం అని కూడా కాదు.

F. చెడు అనేది నిజము; చెడు వ్యక్తిగతమైనది; చెడు ఉంది. దాని మూలం లేదా ఉద్దేశం వెల్లడిపరచబడలేదు. బైబిల్ దాని వాస్తవికతను నొక్కి చెబుతుంది మరియు దాని ప్రభావాన్ని ఖండితముగా వ్యతిరేకిస్తుంది. వాస్తవానికి అంతిమ ద్వంద్వవాదం అనేది లేదు. దేవుడు పూర్తి నియంత్రణలో ఉన్నాడు; చెడు ఓడిపోతుంది మరియు తీర్పు ఇవ్వబడుతుంది మరియు సృష్టి నుండి తొలగించబడుతుంది.

G. దేవుని ప్రజలు చెడును ఎదిరించాలి (చూ. యాకోబు 4:7). వారు దాని చేత నియంత్రించబడకూడదు (చూ. 1 యోహాను 5:18), కాని వారు శోదింపబడవచ్చు మరియు దానిని బట్టి వారి సాక్ష్యం మరియు ప్రభావం దెబ్బతినవచ్చు (చూ. ఎఫెసీ. 6:10-18). చెడు అనేది క్రైస్తవ ప్రపంచ దృష్టికోణంలో బయలుపరచబడిన భాగం. ఆధునిక క్రైస్తవులకు చెడును పునర్నిర్వచించే హక్కు లేదు (రుడాల్ఫ్ బుల్ట్మన్ యొక్క అపౌరాణికము ); చెడును (పౌలు టిల్లిచ్ యొక్క సామాజిక నిర్మాణాలు) వ్యక్తిత్వాన్ని కోల్పోవడం లేదా మానసిక పరంగా పూర్తిగా వివరించడానికి ప్రయత్నించడానికి (సిగ్మండ్ ఫ్రాయిడ్) కూడా హక్కు లేదు. దాని ప్రభావం విస్తృతంగా ఉంది, కానీ ఓడిపోయింది. క్రీస్తు విజయంలో విశ్వాసులు నడవాలి!

Copyright © 2014 Bible Lessons International

| | |
|---|---|
| **NASB** | **"వారి మనస్సాక్షికి వాతవేయ్యబడింది"** |
| **NKJV** | **"ముద్ర వేసే ఇనుముతో వారి మనస్సాక్షి వాతవేయ్యబడింది"** |
| **NRSV** | **"వేడి ఇనుముతో వారి మనస్సాక్షి వాతవేయ్యబడింది"** |
| **TEV** | **"వేడి ఇనుముతో కాల్చినట్లు, వారి మనస్సాక్షి చచ్చింది"** |
| **NJB** | **"ఎర్ర వేడి ఇనుముతో ముద్రింపబడినట్లు ఉంది వారి మనస్సాక్షి"** |

ఇది ఈ రెండింటిలో ఒక దానిని సూచించవచ్చు.

1. ఈ అబద్ధ బోధకులు పశ్చాత్తాప స్థితిని దాటిపోయారు (చూ. ఎఫెసీ. 4:19; తీతుకు 1:15). ఈ గ్రీకు పదం నుండి మనకు "కాటేరైజ్" అనే ఆంగ్ల పదం లభిస్తుంది.
2. ఈ పదం సాతాను తన యాజమాన్యాన్ని చూపించే బ్రాండ్‌ను సూచిస్తుంది (ఉదా., ప్రకటన 13:16,17; 14:11; 16:2; 19:20; 20:4).

ఈ మనుష్యులు సత్యాన్ని చూడటానికి నిరాకరించినందున, వారు ఇప్పుడు సత్యాన్ని చూడలేకపోతున్నారు (చూ. 2 కొరింథీ. 4:4). ఇది సువార్త యొక్క క్షమించరాని పాపం మరియు 1 యోహాను 5 యొక్క మరణకరమైన పాపం.

1 తిమోతి 1:5 వద్ద "మనస్సాక్షి" గమనికను చూడండి.

**ప్రత్యేక అంశం: మరణకరమైన పాపము (SPECIAL TOPIC: SIN UNTO DEATH)**

## ప్రత్యేక అంశం: మరణకరమైన పాపం ( I యోహాను)

A. అర్ధ ప్రకాశణముల పరిగణనలు

1. 1 యోహాను యొక్క చారిత్రక అమరికకు సరైన గుర్తింపులతో సంబంధం కలపాలి.

   a. సంఘాలలో గ్నోస్టిక్ అబద్ధ బోధకుల ఉనికి ఉంది (చూ. 1 యోహాను 2:19,26; 3:7; 2 యోహాను 7; ప్రత్యేక అంశం: జ్ఞానవాదం చూడండి)

      (1) "సెరింథీయన్" జ్ఞానపేత్తలు యేసు అనే మనిషి తన బాప్తిస్మము వద్ద క్రీస్తు ఆత్మను పొందాడు మరియు అదే ఆత్మ సిలువపై ఆయన చనిపోయే ముందు ఆయనను వదిలిపేసిందని బోధించారు (చూ. 1 యోహాను 5:6-8)

      (2) "డోసెటిక్" జ్ఞానపేత్తలు యేసు దైవిక ఆత్మయే కాని, నిజమైన మానవుడు కాదు అని బోధించారు (చూ. 1 యోహాను 1:1-3)

      (3) రెండవ శతాబ్దపు రచనలలో వెల్లడైన జ్ఞానవాదం మానవ శరీరం గురించి రెండు విభిన్న అభిప్రాయాలను ప్రతిబింబిస్తుంది

         (a) రక్షణ మనస్సుకు వెల్లడైన సత్యం కాబట్టి, మానవ శరీరానికి ఆధ్యాత్మికతకు సంబంధం లేదు. అందువలన, అది కోరుకున్నది అది చెయ్యవచ్చు. వీటిని తరచుగా పాషండ లేదా అనాచారవంత గ్నోస్టిక్స్ అని పిలుస్తారు.

         (b) శరీరము సహజంగా చెడ్డది (గ్రీకుల ఆలోచన) కాబట్టి అది ఏది కోరినా దానిని చెయ్యకూడదు అని మరొక గుంపువారు తేల్చిచెప్పారు. వీరిని "సన్యాస" గ్నోస్టిక్స్ అని పిలుస్తారు.

   b. అబద్ధ బోధకులు సంఘాన్ని విడిచిపెట్టారు (చూ. 1 యోహాను 2:19), కానీ వారి ప్రభావం విడిచిపెట్టలేదు!

2. మొత్తం పుస్తకం యొక్క సాహిత్య సందర్భాలకి సరైన గుర్తింపుతో సంబంధించాలి.

   a. 1 యోహాను అబద్ధబోధను ఎదుర్కోవటానికి మరియు నిజమైన విశ్వాసులకు భరోసా ఇవ్వడానికి వ్రాయబడింది

   b. ఈ రెండు ప్రయోజనాలను నిజమైన విశ్వాసుల పరీక్షలలో చూడవచ్చు

      (1) సిద్ధాంతపరంగా

         (a) యేసు నిజంగా మానవుడు (చూ. 1 యోహాను 1:1-3; 4:14)

         (b) యేసు నిజంగా దేవుడు (చూ. 1 యోహాను 1:2; 5:20)

         (c) మానవులు పాపభరితులు, పరిశుద్ధుడైన దేవునికి లెక్క అప్పచెప్పవలసినవారు (చూ. 1 యోహాను 1:6, 10)

         (d) మానవులు క్షమింపబడి దేవునితో సరిచేయబడ్డారు

            i. యేసుని మరణం (చూ. 1 యోహాను 1:7; 2:1-2; 3:16; 4:9-10,

14; 5:6-8)

ii. యేసుపై విశ్వాసం (చూ. 1 యోహాను 1:9; 3:23; 4:15; 5:1, 4-5,10-12,13)

(2) ఆచరణాత్మక (సానుకూలత)

(a) విధేయత జీవనశైలి (చూ. 1 యోహాను 2:3-5; 3:22,24; 5:2-3)

(b) ప్రేమ జీవనశైలి (1 యోహాను 2:10; 3:11,14,18,23; 4:7,11-12,16-18,21)

(c) క్రీస్తు పోలిక జీవనశైలి (పాపం చేయదు, చూ. 1 యోహాను 1:7; 2:6,29; 3:6-9; 5:18)

(d) చెడుపై విజయ జీవనశైలి (చూ. 1 యోహాను 2:13,14; 4:4; 5:4)

(e) ఆయన వాక్కు వారిలో ఉన్నది (చూ. 1 యోహాను 1:10; 2:14)

(f) వారు ఆత్మను కలిగి ఉన్నారు (చూ. 1 యోహాను 3:24; 4:4-6,13)

(g) ప్రార్థనలకు సమాధానం (చూ.1 యోహాను 5:14-15)

(3) ఆచరణాత్మక (ప్రతికూలత)

(a) పాపపు జీవనశైలి (చూ. 1 యోహాను 3:8-10)

(b) ద్వేష జీవనశైలి (చూ. 1 యోహాను 2:9,11; 3:15; 4:20)

(c) అవిధేయ జీవనశైలి (చూ. 1 యోహాను 2:4; 3:4)

(d) లోకాన్ని ప్రేమించండి (చూ. 1 యోహాను 2:15-16)

(e) క్రీస్తును తిరస్కరించండి (తండ్రి మరియు కుమారుడిని నిర్లక్ష్యము చెయ్యడం, చూ. 1 యోహాను 2:22-23; 4:2-3; 5:10-12)

3. సరైన గుర్తింపును సంబంధిత వచనంలోని నిర్దిష్ట వస్తువులతో అనుసంధానించాలి (చూ. 1 యోహాను 5:16-17)

a. 1 యోహాను 5:16 లోని “సోదరుడు” అనే పదం మరణానికి దారితీయని పాపానికి పాల్పడేవారికి మరియు మరణానికి దారితీసే పాపానికి పాల్పడేవారికి ఈ ఇద్దరికీ సంబంధించినదా?

b. నేరస్థులు ఒకప్పుడు సంఘ సభ్యులుగా ఉన్నారా (చూ. 1 యోహాను 2:19)?

c. ఈ వచన ప్రాముఖ్యత ఏమిటి:

(1) “పాపం” తో ఉపపదము లేదు?

(2) అనిశ్చిత తధర్మ క్రియాశీల సంభావనార్ధకముతో క్రియ “చూస్తుంది” అనేది మూడవ శ్రేణి షరతులతో కూడినదా?

d. పాపికి వ్యక్తిగత పశ్చాత్తాపం లేకుండా శాశ్వతమైన జీవితాన్ని, *zōē* ,ఒక క్రైస్తవుని ప్రార్థనలు (చూ. యాకోబు 5:15-16) మరొకరికి ఎలా పునరుద్ధరించగలవు?

e. 1 యోహాను 5:17 పాపపు రకాలను(మరణకరమైన పాపము, మరణానికి దారి తియ్యని పాపము) ఎలా సంభోధించాడు?

B. వేదాంత సమస్యలు

1. ఒక వ్యాఖ్యాత ఈ వచనాన్ని లింక్ చేయడానికి ప్రయత్నించాలా

   a. సువార్త యొక్క "క్షమించరాని" పాపం (ప్రత్యేక అంశం: క్షమించరాని పాపంను చూడండి)

   b. హెబ్రీయులకు 6 మరియు 10 యొక్క "ఒకసారి ముగిసిన" పాపం

   యేసు రోజులలో పరిసయ్యుల క్షమించరాని పాపానికి సమాంతరంగా 1యోహాను యొక్క సందర్భం కనిపిస్తుంది (మత్తయి 12:22-37; మార్కు 3:22-29) అలాగే హెబ్రీయులకు 6 మరియు 10 యొక్క అవిశ్వాసులైన యూదులు. ఈ మూడు సమూహాలు (పరిసయ్యులు, అవిశ్వాసులైన యూదులు మరియు జ్ఞానవంతులైన అబద్ధ బోధకులు) సువార్తను స్పష్టంగా విన్నారు, కాని యేసుక్రీస్తును విశ్వసించడానికి నిరాకరించారు.

2. ఈ వచనాన్ని చూడటానికి ఆధునిక డినోమినేషన్ల ప్రశ్నలు వేదాంత గ్రిడ్ అయి ఉండాలా?

   ఇవాంజెలికలిజం క్రైస్తవ అనుభవం యొక్క ప్రారంభాన్ని అతిగా అంచనా వేసింది మరియు నిజమైన విశ్వాసం యొక్క కొనసాగుతున్న జీవనశైలి సాక్ష్యాలను విస్మరించింది. మన ఆధునిక వేదాంత ప్రశ్నలు మొదటి శతాబ్దపు క్రైస్తవులను దిగ్భ్రాంతికి గురిచేస్తాయి. ఎంచుకున్న బైబిల్ "నిరూపణ భాగములు" మరియు మా స్వంత తార్కిక తగ్గింపులు లేదా డినోమినేషన్ల పక్షపాతాల ఆధారంగా "నిశ్చయత" కావాలి.

   మన వేదాంత ప్రశ్నలు, గ్రిడ్లు మరియు విలక్షణతలు మన స్వంత అభద్రతా భావాలను ప్రతిబింబిస్తున్నాయి. బైబిల్ అందించిన దానికంటే ఎక్కువ సమాచారం మరియు స్పష్టత మనకు కావాలి, కాబట్టి మన క్రమబద్ధమైన వేదాంతశాస్త్రాలు కొన్ని చిన్న గ్రంథాలను తీసుకుంటూ తార్కిక, పాశ్చాత్య, నిర్దిష్ట సిద్ధాంతాలతో భారీ గూళ్ళను నేస్తున్నారు!

   మత్తయి 7 మరియు మార్కు 7 లోని యేసు మాటలు ప్రారంభ సంఘానికి తగినవి! యేసు శిష్యుల కోసం చూసాడు కాని నిర్ణయాలు కోసం కాదు, దీర్ఘకాలిక జీవనశైలి విశ్వాసం కోసం చూసాడు, స్వల్పకాలిక భావోద్వేగ విశ్వాసం కాదు (మత్తయి 13:10-23; 28:18-20; యోహాను 8:31-59). క్రైస్తవత్వం అనేది గతంలో జరిగిన చర్య కాదు, కానీ కొనసాగుతున్న పశ్చాత్తాపం, విశ్వాసం, విధేయత మరియు పట్టుదల. క్రైస్తవత్వం అనేది గతంలో స్వర్గానికి కొన్న టికెట్ కాదు, స్వార్థపూరిత, దైవభక్తి లేని జీవనశైలి నుండి ఒకరిని రక్షించడానికి తీసుకున్న అగ్నిమాపక పాలసీ కాదు! ప్రత్యేక అంశం: అపోస్తలత్వం చూడండి.

3. మరణకారక పాపం భౌతిక మరణమును సూచిస్తుందా లేదా శాశ్వతమైన మరణాన్ని సూచిస్తుందా? ఈ సందర్భంలో యోహాను *జోయె* (*zōē*) ఉపయోగం విరుద్ధంగా శాశ్వతమైన మరణాన్ని సూచిస్తుంది. పాపం చేసే పిల్లలను దేవుడు (శారీరక మరణం) ఇంటికి తీసుకెళ్లే అవకాశం ఉందా? ఈ సందర్భం యొక్క సూత్రం ఏమిటంటే (1) తోటి విశ్వాసుల ప్రార్థనలు మరియు (2) అపరాధి యొక్క వ్యక్తిగత పశ్చాత్తాపం విశ్వాసులను పునరుద్ధరించడానికి మిళితం చేస్తుంది, కాని వారు నమ్మిన సమాజంపై నిందలు తెచ్చే జీవనశైలిలో కొనసాగితే, ఫలితం ఈ జీవితం నుండి "అకాల మరణం" లేదా "ప్రారంభ దశలో మరణం

కావచ్చు" (చూ. నార్మన్ జైస్లర్ మరియు థామస్ హోవే, *వెన్ క్రిటిక్స్ అస్క్* (*When Critics Ask*), పేజి. 541).

Copyright © 2014 Bible Lessons International

**4:3 "వివాహము నిషేదించుచు...దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నింటిని తినుట మానువాలెనని చెప్పుచుందురు"** ఇక్కడ అబద్ధ బోధకుల సన్యాసి బోధనలలో రెండు ఉన్నాయి. మొదటిది, వివాహాన్ని నిషేధించడం, గ్రీకు నేపథ్యం (గ్నోస్టిక్) లేదా బహుశా యూదా ఎస్సీనీయుల (మృత సముద్ర ప్రతుల కమ్యూనిటి) ప్రభావానికి సంబంధించినది. వివాహం అనేది దేవుని నుండి వచ్చిన బహుమతి (చూ. ఆది. 2:24) మరియు దేవుని చిత్తం (చూ. ఆది. 1:28; 9:1, 7). వివాహం ప్రమాణం; బ్రహ్మచర్యం అనేది ఒక ప్రత్యేక పిలుపు మరియు బహుమతి (చూ. మత్తయి 19:11-12; 1 కొరింథీయులు 7).

రెండవది, కొన్ని ఆహారాలకు దూరంగా ఉండటం, యూదుల నేపథ్యం (చూ. లేవీయఖాండము 11)కు సంబంధించినది అనిపిస్తుంది, కాని గ్నోస్టిక్ నిషేధాలను సూచిస్తుంది. రెండు భావనలు ఆదికాండము 1:28-31లో వేదాంతపరంగా వ్యవహరించబడ్డాయి. భౌతిక ప్రపంచాన్ని క్షీణింపజేయడం, బ్రహ్మచర్యాన్ని మరింత ఆధ్యాత్మిక స్థితిగా భావించడం మరియు ఆహారం, పానీయం మరియు సన్యాసం రెండింటి నుండి సంయమనాన్ని సాధారణంగా ఉన్నతమైన ఆధ్యాత్మిక స్థితిగా చూడటం మత ప్రజలలో ఎప్పుడూ ఉంది (చూ. మత్తయి 15:11 ; మార్కు 7:17-23; రోమా 14:1-15:1 కొరింథీ. 8:8; 10:23-33; కొలస్సీ. 2:8-23). 3వ అధ్యాయంలో నాయకత్వం యొక్క అర్హతల జాబితా బహుశా ఈ తప్పుడు బోధనలకు సంబంధించినది. వివాహం మరియు ద్రాక్షా రసం రెండూ అనుమతించబడతాయని గమనించండి (చూ. 1 తిమోతి 3:2,12; 5:9 మరియు 3:3,8; 5:23).

▣ **"సత్యవిషయమై అనుభవజ్ఞానము"** ఇది అసాధారణమైన వ్యాకరణ నిర్మాణం (అనగా, ఒక విశేషణము మరియు అసమాపక క్రియ, చూ. మైఖేల్ మాగిల్, *ఎన్ టి ట్రాన్స్లైన్* (*NT TransLine*), పేజి. 785) ఇదే రూపం తీతుకు 1:15 లో కనిపిస్తుంది. ఈ విశ్వాసులను ఈ క్రింది విధముగా వర్ణించవచ్చు

1. విశ్వాసులు- సర్వనామ సంబంధమైన, చతుర్థీ విభక్తి, బహువచనం, పుంలింగం, విశేషణము
2. తెలిసినవారు- పరిపూర్ణ, క్రియాశీల, బహువచనం, పుంలింగం, అసమాపక క్రియ

ఇక్కడ సత్యం ఏమిటంటే (1 తిమోతి 2:4 లోని ప్రత్యేక అంశం చూడండి) సృష్టి అంతా దేవుని నుండి వచ్చినది మరియు దానికి ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి. సన్యాసం ఈ సత్యాన్ని ఉల్లంఘిస్తుంది.

**4:4 "దేవుడు సృజించిన ప్రతీవస్తువును మంచిది... దేనిని నిషేధించకూడదు"** అన్నియూ మంచివి అనే ఈ అద్భుతమైన సత్యం కోసం ఆది. 1:31; రోమా 14:14,20; 1 కొరింథీ. 6:12; 10:26; తీతుకు 1:15ను చూడండి. ఏది ఏమయినప్పటికీ, దేవునిలో వారి మూలం కలిగినవారికి అన్నియును మంచివి మరియు పవిత్రమైనప్పటికీ, అన్నియును సంఘాన్ని పరిశుద్ధపరచవు (చూ. 1 కొరింథీ. 6:12 మరియు 10:23) అనే ఈ సత్యముతో మనము సమతుల్యం చేసుకోవాలి. అందువలన, క్రైస్తవులైన మనం క్రీస్తు పట్ల గౌరవాన్ని బట్టి ఇతరుల కోసమే మన స్వేచ్ఛను పరిమితం చేస్తాము (చూ. రోమా 14:1-15:13; 1 కొరింథీయులు 8-10).

"తిరస్కరించబడింది" అనే పదం అక్షరాలా "విసిరేయడం." మోఫ్ఫాట్ దీనిని "నిషిద్ధం"అని అనువదించాడు. సాంస్కృతిక మరియు/లేదా డినామినేషన్ సంప్రదాయాల గురించి జాగ్రత్తగా ఉండండి (చూ. యెషయా 29:13; కొలస్సీ. 2:8-23).

**4:5** సృష్టి దేవుడు పలికిన మాట (చూ. ఆది. 1:3,6,7,14,20,24) మరియు అన్ని విషయాలు మంచివి అని ధృవీకరిస్తుంది (చూ. ఆది. 1:31). విశ్వాసి దేవుడుచేసిన సృష్టికి మరియు సదుపాయానికి దేవునికి కృతజ్ఞతలు చెప్పాలి (చూ. 1 తిమోతి 4:4 బి) (చూ. రోమా 14:6; 1 కొరింథీ. 10:30-31).

▣ **"ప్రార్థన"**ఈ పదం (ఎన్టువోక్జిస్, *enteuxis*) నూ.నిలో రెండుసార్లు మాత్రమే ఉపయోగించబడింది, ఆ రెండు సార్లు 1 తిమోతి లోనే(చూ. 1 తిమోతి 2:1 మరియు 4:5). ఒకరిని సందర్శించడం కోసం, ఒకరితో కలవడాన్ని ఇది సూచిస్తుంది. ఇది తరచూ "మధ్యవర్తిత్వం" అని అనువదించబడుతుంది (చూ. 1 తిమోతి 2:1); ఈ సందర్భంలో, "కృతజ్ఞత" మరింత సముచితంగా అనిపిస్తుంది!

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 4:6-10**

**[6]ఈ సంగతులను సహోదరులకు వివరించినయెడల, నీవు అనుసరించుచు వచ్చిన విశ్వాస సుభోద సంబంధమైన వాక్యముచేత పెంపారుచు క్రీస్తుయేసునకు మంచి పరిచారకుడవై యుందువు. [7]అపవిత్రమైన ముసలమ్మ ముచ్చట్లను విసర్జించి, దైవభక్తి విషయములో నీకునీవే సాధకము చేసుకొనుము. [8]శరీర సంబంధమైన సాధకము కొంచెము మట్టుకే ప్రయోజనకరమగును గాని దైవభక్తి ఇప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను వాగ్ధానముతో కూడినదైనందున అది అన్ని విషయములలో ప్రయోజనకరమగును. [9]ఈ వాక్యము నమ్మదగినదియు పూర్ణ అంగీకారమునకు యోగ్యమునై యున్నది. [10]మనుష్యులందరికి రక్షకుడును మరివిశేషముగా విశ్వాసులకు రక్షకుడునైన జీవముగల దేవునియందు మనము నిరీక్షణనుంచియున్నాము గనుక ఇందు నిమిత్తము ప్రయాసముతో పాటుపడుచున్నాము.**

**4:6 "ఈ సంగతులను సహోదరులకు వివరించినయెడల"** మధ్య స్వరం అయిన *హుపోటిటేమి* (*Hupotitēmi*)కు అర్థం "సూచించు." సంఘ సభ్యులను సరిచేయమని పౌలు తిమోతిని సౌమ్యముగా కోరిన విధానం గమనించండి (చూ. 5 వ అధ్యాయం). 1 తిమోతి 4:11లో విరుద్ధతను గమనించండి, అక్కడ ఆ సహవాసములోని సమస్యలను పరిష్కరించమని కఠినమైన ఆదేశాలు ఇచ్చాడు. రెండూ వాటి స్థానంలో తగినవి.

▣ **"విశ్వాస సుభోద సంబంధమైన వాక్యముచేత పెంపారుచు"** ఇది వర్తమాన నిష్క్రియాత్మక అసమాపకము (రూపంలో ఇది మధ్య స్వరం కావచ్చు, ఇది విశ్వాసులను తమకు తాముగా విశ్వాసము యొక్క సత్యాలను అధ్యయనం చేయమని ప్రోత్సహిస్తుంది). పరిచారకులు క్రైస్తవత్వం యొక్క నిజమైన సిద్ధాంతాలపై పోషించబడ్డారు (నేను ఈ రెండు వివరణాత్మక పదబంధాలను పర్యాయపదంగా తీసుకుంటాను). ఇది నిజమైన గ్నోసిస్, అబద్ధ బోధకుల దెయ్యాల గ్నోసిస్ కాదు! 2 తిమోతి 2:15 లో ప్రతి విశ్వాసి యొక్క బాధ్యత మరియు 2 తిమోతి 3:15-17లో లేఖనాల ఉద్దేశాలు స్పష్టంగా ముఖ్యంగా అబద్ధబోధన వెలుగులో చెప్పబడ్డాయి (చూ. 2 తిమోతి 2:14-18).

◾ **"నీవు అనుసరించుచు వచ్చిన"** ఇది పరిపూర్ణ క్రియాశీల నిశ్చయార్ధకము. తిమోతి నమ్మకమైన వ్యక్తి అనే పేరు ఉంది. ఈ పదానికి క్రిందివి అర్ధం కావచ్చు

1. అనుసరించడానికి (చూ. 2 తిమోతి 3:10)
2. నిశితంగా దర్యాప్తు చేయటం (చూ. లూకా 1:3)

**4:7 "అపవిత్రమైన ముసలమ్మముచ్చట్లను విసర్జించి"** కాపరిత్వ లేఖలు కఠినమైన తప్పుడు బోధకులతో ఊహాజనిత చర్చలను నిరుత్సాహపరుస్తుంది (వర్తమాన మధ్య [వాఙ్మూలము ఇచ్చేవాని] ఆదేశము) (చూ. 1 తిమోతి 1:4; 4:7; 2 తిమోతి 2:14-18,23; తీతుకు 1:14; 3:9). ఈ క్రియా (*పరైటెయోమై, paraiteomai*) 1 తిమోతి 4:7; 5:11; 2 తిమోతి 2:23, మరియు తీతుకు 3:10 లో ఉపయోగించబడింది.

"వృద్ధ మహిళలు" (*గ్రఒడెస్, graōdēs*) అనే పదబంధాన్ని నూ.నిలో ఇక్కడ మాత్రమే ఉపయోగించారు. హెరోల్డ్ కె. మౌల్టాన్, *ది అనాలిటికల్గ్రీక్ లేక్షికన్ రివైజ్డ్* (*The Analytical Greek Lexicon Revised*), పేజి. 82, "వెర్రి"మరియు "అసంబద్ధం" అనే అర్ధాలను ఇస్తుంది అని అన్నారు. దీనిని NRSV, NJB లో "వృద్ధ భార్యల కథలు" గాను మరియు NKJV లో "వృద్ధ భార్యల కట్టు కథలు" అని అనువదించారు.

మహిళలు అబద్ధ బోధకులచే ప్రభావితం చేయబడి, గృహ సంఘాలలో తరువాత వారి అభిప్రాయాలకు ప్రతినిధులుగా ఉపయోగించబడుతున్నారని నేను గోర్డాన్ ఫీతో కూడా నమ్ముతున్నాను. అప్పుడు, ఒకడు ఆశ్చర్యముగా

1. అబద్ధ బోధకులు వృద్ధ మహిళలా? (చూ. 1 తిమోతి 5:6)?
2. మహిళలకు సంబంధించిన సమస్యకు ప్రాముఖ్యతను పెంచడానికి ఇది ఒక మార్గమా?
3. ఇది కేవలం పితృస్వామ్య సాంస్కృతిక ఇడియమ్ మాత్రమేనా?

◾ 1 తిమోతి 4:7లో "కల్పితం" (NRSV, NJB) అనే పదం. తప్పుగా అర్ధం చేసుకోబడింది. G. B. కైర్డ్, *ది లాంగ్వేజ్ అండ్ ఇమేజరీ ఆఫ్ ది బైబిల్* (*The Language and Imagery of the Bible*), అధ్యాయం 13, పేజీలు 219-242లో ఒక మంచి వ్యాసం ఉంది. పురాణానికి అనేక అర్ధాలు ఉన్నాయి.

◾ **"దైవభక్తి విషయములో నీకునీవే సాధకము చేసుకొనుము"** ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము. "క్రమశిక్షణ" లేదా "శిక్షణలో" అనేది ఒక అథ్లెటిక్ రూపకం, దీని నుండి మనకు "వ్యాయామశాల" అనే ఆంగ్ల పదం లభిస్తుంది. ఆధ్యాత్మిక రంగంలో క్రైస్తవులుగా అనుకరించడానికి మనకు చాలా కఠినమైన, అంకితభావంతో, ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నానికి అథ్లెటిక్ శిక్షణ మంచి ఉదాహరణ (చూ. 1 కొరింథీ. 9:24-27; 2 తిమోతి 2:5; 4:7; హెబ్రీ. 12:1-3).

▣ "దైవభక్తి"

[ప్రత్యేక అంశం: దైవభక్తి (SPECIAL TOPIC: GODLINESS)]

### ప్రత్యేక అంశం: దైవభక్తి

ఇది కాపరి పత్రికల్లో (అంటే 1 తిమోతి; 2 తిమోతి; తీతుకు)లోని కీలక పదం. ఇది సువార్త యొక్క సిద్ధాంతపరమైన మరియు రోజువారీ జీవనశైలి చిక్కులను సూచిస్తుంది. ఇది అసాధారణమైనది కాదు, కానీ ఊహించినది. ఇది "మంచి" (*యూ, eu*) మరియు "ఆరాధన" (*సెబోమై, sebomai*) నుండి సమ్మేళనం పదం. నిజమైన ఆరాధన అనేది సరైన ఆలోచన ద్వారా రోజువారీ జీవనం కొనసాగించడం (చూ. 1 తిమోతి 4:16 ఎ). కాపరి పత్రికలలో ఈ పదాన్ని ఎన్నిసార్లు ఉపయోగించారో గమనించండి:

1. నామవాచకం (*యూసేబియా, eusebeia*), 1 తిమోతి 2:2; 3:16; 4:7,8; 6:3,5,6,11; 2 తిమోతి 3:5; తీతుకు 1:1
2. క్రియా విశేషణం (*యూసేబెస్, eusebēs*), 2 తిమోతి 3:12; తీతుకు 2:12
3. క్రియ (*యూసేబియో, eusebeō*), 1 తిమోతి 5:4
4. సంబంధిత పదం (*థియోస్బీయా, theosebeia*), 1 తిమోతి 2:10
5. నిరాకరించిన పదం (ఆల్ఫా ప్రైవేట్, అనగా *అసేబియా, asebeia*), 2 తిమోతి 2:16; తీతుకు 2:12

Copyright © 2014 Bible Lessons International

**4:8** భౌతిక శరీరం మన జీవిత నాయకత్వంలో భాగం, కానీ ప్రాధాన్యత కాదు. దైవభక్తియే ప్రాధాన్యత! ఇది ఈ క్రింది వాటిని సూచించవచ్చు

1. శారీరక వ్యాయామం
2. శారీరక క్రమశిక్షణ
3. సన్యాసం

శరీరాన్ని ప్రభావితం చేసేది ముఖ్యమైనది, కానీ ఆత్మను ప్రభావితం చేసేది శాశ్వతమైనది! 1 తిమోతి 4:10 యొక్క "శ్రమ" మరియు "కృషి" నిజమైన వ్యాయామం! పరిచర్య సువార్త ఫలితాన్ని ప్రభావితం చేస్తుంది, కాని సన్యాసం వ్యక్తిని ప్రభావితం చేస్తుంది.

**4:9 "ఈ వాక్యము నమ్మదగినది"** ఈ పదబంధం 8 లేదా 10వ వచనాలతో వెళ్ళవచ్చు. కాపరిత్వ లేఖలలోని ముఖ్యమైన ప్రకటనలను హైలైట్ చేయడానికి పౌలు ఈ పదబంధాన్ని తరచుగా ఉపయోగిస్తాడు (చూ. 1 తిమోతి 1:15; 3:1; 4:9; 2 తిమోతి 2:11; తీతుకు 3:8), యేసు "ఆమేన్, ఆమేన్" ని ఉపయోగించినట్టు పౌలు "మీరు అజ్ఞానులుగా ఉండాలని నేను కోరుకోవడం లేదు, సహోదరులారా" అని తన పూర్వపు రచనలలో ఉపయోగించాడు (చూ. రోమా 1:13; 11:25; 1 కొరింథీ. 10. : 1; 12:11; 2 కొరింథీ. 1:8; 1 థెస్స. 4:13).

**4:10 "మేము ప్రయాసముతో పాటుపడుచున్నాము"** ఇవి రెండూ అథ్లెటిక్ రూపకాలు. రెండవది, దాని నుండి మనకు "వేదన" లేదా "వేదించబడటం," అనే ఆంగ్ల పదం కనిపిస్తుంది, ఇదే ఫిలిప్పీ. 2:16; 1 తిమోతి 6:12; మరియు 2 తిమోతి 4:7 లో కూడా కనిపిస్తుంది.

ఈ పదబంధంలో గ్రీకు వ్రాతప్రతుల వ్యత్యాసం ఉంది:

1. MSS א[c], D, L, P, అలాగే ది వల్గేట్, పెషిట్ట,మరియు కోప్టిక్ అనువాదాలు "నిందను అనుభవిస్తున్నాము" అని అనువదించాయి (NKJV).
2. א*, A, C, F, G, K, మరియు 075 లో "పాటుపడుచున్నాము" అని ఉంది (NASB, NRSV, TEV, NJB, NIV).

UBS[4], "పాటుపడుచున్నాము" కి "C" రేటింగ్ ఇచ్చింది, అంటే వ్యత్యాసాల మధ్య నిర్ణయం తీసుకోవడంలో కమిటీకి ఇబ్బంది ఉంది అని అర్ధం.

| | |
|---|---|
| **NASB** | **"మేము మా నిరీక్షణను నిలుపుకున్నాము"** |
| **NKJV** | **"మేము నమ్ముతున్నాము కనుక"** |
| **NRSV** | **"మా నిరీక్షణను నిలుపుకున్నాము కనుక"** |
| **TEV** | **"మా నిరీక్షణను ఉంచి ఉన్నాము కనుక"** |
| **NJB** | **"మేము మా నమ్మకాన్ని ఉంచాము"** |

ఇది పరిపూర్ణ క్రియాశీల నిశ్చయార్ధకము. విశ్వాసులు మార్పులేని, స్థిరమైన మరియు ఖచితమైన దేవుని స్వభావము పైన నమ్మకము ఉంచుతారు, అదే వారి నిరీక్షణ (చూ. కీర్తన 102:26-27; మలాకి 3:6; హెబ్రీ. 1:11-12; 13:8; యాకోబు 1:17). మన రక్షణ నిశ్చయత యెహోవా (YHWH) యొక్క స్వభావం మీద ఆధారపడి ఉంది (చూ. 1 తిమోతి 6:17; రోమా 15:12; 2 కొరింథీ. 1:10).

▣ **"జీవముగల దేవుని యందు"** ఈ గ్రీకు పదబంధం పా.ని నిబంధన చేసే దేవుని పేరును ప్రతిబింబిస్తుందని నేను అనుకుంటున్నాను. ఇది "యెహోవా (YHWH)" అనే పదానికి మూల అర్ధం, ఇది హీబ్రూ క్రియా అయిఉండాలి (to be)" నుండి వచ్చింది (చూ. నిర్గమ. 3:14; 2 తిమోతి 1:2 వద్ద ప్రత్యేక అంశం: దైవత్వం యొక్క పేర్లు(NAMES FOR DEITY) చూడండి). యెహోవా (YHWH)యే జీవించేవాడు, ఎప్పటికీ జీవించేవాడు.

▣ **"మనుష్యులందరికి రక్షకుడును, మరి విశేషముగా విశ్వాసులకు"** కాపరిత్వ లేఖలలో "రక్షకుడు" అనే శీర్షిక చాలా తరచుగా ఉపయోగించబడింది (చూ. 1 తిమోతి 1:1; 2:3; 2 తిమోతి 1:10; తీతుకు 1:3-4; 2:10-13; 3:4 , 6). 1 తిమోతి యొక్క మునుపటి అధ్యాయాలలో, ఇది మానవాళి విమోచకుడును, శక్తిగలవాడును దేవుడని సూచిస్తూ వాడబడింది (చూ. 1 తిమోతి. 2:4,6; లూకా 2:11; యోహాను 1:29; 4:42; రోమా 5:18-19; 2 పేతురు 3:9). 2 తిమోతి 1:10 వద్ద పూర్తి గమనిక చూడండి. "ముఖ్యంగా విశ్వాసులు" అనే చిన్న పదబంధం వల్ల (ఇక్కడ ఎవరైనా "మాత్రమే" అని వేదాంతపరంగా ఆశించవచ్చు) దీనిని భూమిపై ఉన్న అన్ని

జీవులకు "రక్షకుడు" లేదా "సమకూర్చువాడు" అయిన *ఎలోహిం* (*Elohim*) అనే పా.ని అర్థంలో ఉపయోగించవచ్చు (చూ. మత్తయి 5:45; అపోస్తలుల కార్యములు 17:28).

**ప్రత్యేక అంశం : యెహోవా యొక్క నిత్యత్వ విమోచనా ప్రణాళిక (SPECIAL TOPIC: YHWH's ETERNAL REDEMPTIVE PLAN)**

## ప్రత్యేక అంశం: యెహోవా యొక్క నిత్యత్వ విమోచనా ప్రణాళిక

ఈ సమయంలో నేను పక్షపాతంతో ఉన్నానని ఇది చదివే మీతో నేను చెప్తున్నాను. నా క్రమబద్ధమైన వేదాంతశాస్త్రం కాల్వినిజంమో లేదా డిస్పెన్సేషనలిజమో కాదు కాని అది గొప్ప ఆదేశ ఇవాంజిలకలిజం (చూ. మత్తయి 28:18-20; లూకా 24:46-47; అపోస్తలుల కార్యములు 1:8). ఆయన స్వరూపం మరియు పోలికలతో సృష్టించబడినవారు (చూ. ఆది. 1:26 -27), మానవులు వారందరి విముక్తి కోసం దేవుడు శాశ్వతమైన ప్రణాళికను కలిగి ఉన్నాడని నేను నమ్ముతున్నాను (ఉదా., ఆది. 3:15; 12:3; నిర్గమకాండము 19:5-6; యిర్మియా 31:31-34; యెహెజ్కేలు 18; 36:22-39; అపోస్తలుల కార్యములు 2:23; 3:18; 4:28; 13:29; రోమా 3:9-18, 19, 20, 21-31). నిబంధనలు క్రీస్తులో ఐక్యమై ఉన్నాయి (చూ. గలతి. 3:28-29; కొలస్సీ. 3:11). యేసు దేవుని రహస్యం, దాచబడినది కాని ఇప్పుడు వెల్లడైంది (చూ. ఎఫెసీ. 2:11-3:13)! ఇస్రాయేలు కాదు, నూ.ని సువార్త, లేఖనానికి కీలకం.

ఈ ముందస్తు అవగాహన లేఖనాల యొక్క నా అన్ని వివరణలకు రంగులు వేస్తుంది. నేను దాని ద్వారా అన్ని లేఖన భాగాలను చదివాను! ఇది ఖచ్చితంగా ఒక పక్షపాతం (అందరు వ్యాఖ్యాతలు వాటిని కలిగి ఉన్నారు!), కానీ ఇది లేఖనాత్మకంగా సమాచారం ఇవ్వబడిన ముందస్తు ఊహాగానాలు.

ఆదికాండము 1-2 అధ్యాయాల యొక్క దృష్టి యెహోవా (YHWH) మరియు అయన అత్యున్నత సృష్టి, మానవజాతి, సహవాసం చేయగల స్థలాన్ని సృష్టించడమే (చూ. ఆది. 1:26,27; 3:8). భౌతిక సృష్టి ఈ పరస్పర దైవిక ఎజెండాకు ఒక దశ.

1. సెయింట్ అగస్టిన్ దీనిని ప్రతి వ్యక్తిలో దైవిక ఆకారపు రంధ్రంగా వర్ణించాడు, అది దేవుడు మాత్రమే నింపగలడు.
2. సి.ఎస్. లూయిస్ ఈ గ్రహాన్ని "తాకబడిన గ్రహం" అని పిలిచారు (అనగా, మానవుల కోసం దేవుడు తయారుచేసినది).

పా.ని లో ఈ దైవిక ఎజెండా యొక్క అనేక సూచనలు ఉన్నాయి.

1. పాపం మరియు తిరుగుబాటును బట్టి మానవాళిని విడిచిపెట్టనని యెహోవా (YHWH) మొదటిగా ఆదికాండము 3:15 లో వాగ్ధానం చేసాడు. ఇది ఇశ్రాయేలీయుల గురించి ప్రస్తావించలేదు ఎందుకంటే ఆదికాండము 12 లో అబ్రహామును పిలిచినంత వరకు ఇశ్రాయేలు లేదా నిబంధనా ప్రజలు లేరు.
2. ఆదికాండము 12:1-3 అనేది అబ్రహాముకు యెహోవా (YHWH) యొక్క ప్రారంభ పిలుపు మరియు ప్రత్యక్షత, ఇది నిబంధనా ప్రజలు, ఇశ్రాయేలు అవుతుంది. కానీ ఈ ప్రారంభ పిలుపులో కూడా, ప్రపంచం మొత్తం పట్ల దేవుడు ఒక దృష్టిని కలిగి ఉన్నాడు. ఆది. 12:3 ను గమనించండి!

3. నిర్గమకాండము 20 (ద్వితీయోపదేశకాండము 5) లో, యెహోవా (YHWH) ప్రత్యేకించబడిన తన ప్రజలకు మార్గనిర్దేశం చేయడానికి మోషేకు తన కట్టడలను ఇచ్చాడు. నిర్గమ. 19:5-6, గమనించండి. ఇశ్రాయేలుకు కలుగబోతున్న ప్రత్యేకమైన సంబంధాన్ని మోషేకు యెహోవా (YHWH) దేవుడు వెల్లడించాడు. కాని ప్రపంచాన్ని ఆశీర్వదించడానికి వారు అబ్రహాము మాదిరిగా ఎన్నుకోబడ్డారని కూడా గమనించండి (చూ. నిర్గమకాండము 19:5, "భూమి అంతా నాది"). ఇశ్రాయేలీయుల ద్వారా దేశాలు యెహోవా (YHWH) ను తెలుసుకోవటానికి మరియు ఆయన వైపు ఆకర్షించబడాలని ఆయన కోరుకున్నాడు. విషాదకరంగా వారు విఫలమయ్యారు (చూ. యెహెజ్కేలు 36:22-38).
4. కీర్తనలలో - 22:27-28; 66:4; 86:9 (ప్రకటన 15:4)
5. ప్రవక్తల ద్వారా యెహోవా (YHWH) తన విశ్వ విమోచన ప్రణాళికలను బహిర్గతం చేస్తూనే ఉన్నాడు.
    a. యెషయా - 2:2-4; 12:4-5; 25:6-9; 42:6,10-12; 45:22; 49:5-6; 51:4-5; 56:6-8; 60:1-3; 66:18,23
    b. యిర్మీయా - 3:17; 4:2; 16:19
    c. మీకా 4:1-3
    d. మలాకీ 1:11

ఈ సార్వత్రిక ప్రాముఖ్యత "క్రొత్త నిబంధన" (చూ. యిర్మీయా 31:31-34; యెహెజ్కేలు 36:22-38) ఆవిర్భావం ద్వారా సులభతరం అవుతుంది, ఇది యెహోవా (YHWH) యొక్క దయపై దృష్టి పెడుతుంది, కాని పడిపోయిన మానవుల పనితీరుపై కాదు. "క్రొత్త హృదయం," "క్రొత్త మనస్సు" మరియు "క్రొత్త ఆత్మ" ఉన్నాయి. విధేయత చాలా ముఖ్యమైనది కాని ఇది అంతర్గతమే, బాహ్య ఆర్భాటము కాదు (చూ. రోమా 3:21-31).

సార్వత్రిక విముక్తి ప్రణాళికను నూ.ని స్పష్టంగా అనేక విధాలుగా బలోపేతం చేస్తుంది.

1. గొప్ప ఆదేశము - మత్తయి 28:18-20; లూకా 24:46-47; అపొస్తలుల కార్యములు 1:8
2. దేవుని శాశ్వతమైన ప్రణాళిక (అనగా, ముందుగా నిర్ణయించినది) - లూకా 22:22; అపొస్తలుల కార్యములు 2:23; 3:18; 4:28; 13:29
3. మానవులందరూ రక్షింపబడాలని దేవుడు కోరుకుంటున్నాడు - యోహాను 3:16; 4:42; అపొస్తలుల కార్యములు 10:34-35; 1 తిమోతి 2:4-6; తీతుకు 2:11; 2 పేతురు. 3:9; 1 యోహాను 2:2; 4:14
4. క్రీస్తు పా.ని మరియు నూ.నిలను ఏకం చేసాడు – గలతి. 3:28-29; ఎఫెసీ. 2:11-3:13; కొలస్సీ. 3:11. మానవ అడ్డంకులు మరియు వ్యత్యాసాలన్నీ క్రీస్తులో తొలగించబడ్డాయి. యేసు దాచబడిన "దేవుని రహస్యం," కాని ఇప్పుడు బయటపడింది (ఎఫెసీ. 2:11-3:13).

నూ.ని ఇశ్రాయేలు మీద కాకుండా యేసుపై దృష్టి పెడుతుంది. సువార్త, జాతీయత లేదా భౌగోళిక ప్రాంతానికి సబంధించినది కాదు, కేంద్రమైనది. ఇశ్రాయేలు మొదట ప్రత్యక్ష పరచబడింది కాని యేసు అంతిమ ప్రత్యక్షత (మత్తయి 5:17-48).

ప్రత్యేక అంశము: ఎందువలన పా.ని నిబంధనా వాగ్దానములు నూ.ని నిబంధనా వాగ్దానములకు భిన్నముగా ఉండుట(Special Topic: Why Do OT Covenant Promises Seem So Different from NT Covenant

Promises)ను చదవడానికి మీరు కొంత సమయం తీసుకుంటారని ఆశిస్తున్నాను. మీరు దీనిని ఆన్ లైన్లో www.freebiblecommentary.org వద్ద చూడవచ్చు.

Copyright © 2014 Bible Lessons International

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 4:11-16**

**[11]ఈ సంగతులను ఆజ్ఞాపించి బోధించుము. [12]నీ యవ్వనమునుబట్టి ఎవడును నిన్ను తృనీకరింపనియ్యకుము గాని మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను విశ్వాసులకు మాదిరిగా ఉండుము. [13]నేను వచ్చు వరకు చదువుటయందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము. [14]పెద్దలు హస్తనిక్షేపణము చేయగా ప్రవచన మూలమున నీకు అనుగ్రహింపబడిన నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము. [15]నీ అభివృద్ధి అందరికీ తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరించుము, వీటియందే సాధకము చేసికొనుము. [16] నిన్ను గూర్చియు నీ బోధన గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలుకడగా ఉండుము; నీవీలాగున చేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు.**

**4:11 "సూచించు"** ఇది "కఠినమైన సైనిక ఆదేశాలు" (చూ. 1 తిమోతి 1:3,18) అనే పదం యొక్క వర్తమాన క్రియాశీల ఆదేశము.

▣ **"మరియు ఈ విషయాలను బోధించు"** ఇది మరొక వర్తమాన క్రియాశీల ఆదేశము. పౌలు తిమోతిని బాధ్యతలు స్వీకరించమని ప్రోత్సహిస్తున్నాడు. ఈ సంఘము అబద్ధ బోధకులు మరియు వారి న్యాయాధిపతులు (అంటే చిన్న వితంతువులు, చూ. 2 తిమోతి 3:6-7, లేదా వృద్ధ మహిళలు, చూ. 1 తిమోతి 4:7) భంగపరుస్తున్నారు.

**4:12 "నీ యవ్వనమునుబట్టి ఎవడును నిన్ను తృనీకరింపనియ్యకుము"** ఇది ప్రతికూల భాగముతో కూడిన వర్తమాన క్రియాశీల ఆదేశము, ఇది సాధారణంగా ఇప్పటికే ప్రక్రియలో ఉన్న చర్యను ఆపడం. రోమన్ మరియు గ్రీకు సంస్కృతిలో "యువ/యవ్వన" అనే పదం 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిని సూచిస్తుంది. బహుశా అబద్ధ బోధకులు తిమోతి వయస్సును అతని బోధనలపై దాడి చేయడానికి లేదా విలువ తగ్గించడానికి ఒక మార్గంగా ఎంచుకుని యుండవచ్చు (చూ. 1 కొరింథీ. 16:11). తిమోతి పౌలు యొక్క అపోస్తలత్వ న్యాయాధిపత్యాన్ని  పౌలు తీతుకు 2:15 లో తీతుకును అదే విధంగా ప్రోత్సహించాడు.

▣ **"మాటలోను , ప్రవర్తనలోను, ప్రేమలోను, విస్వసములోను, పవిత్రతలోను విశ్వాసులకు"** తిమోతి తన జీవనశైలి ద్వారా నాయకత్వానికి తగిన తన పరికరాలను చూపించాలి (వర్తమాన మధ్య [వాఙ్మూలము ఇచ్చే] ఆదేశము) (చూ. 1 తిమోతి 4:6సి మరియు 7b). అతను అబద్ధ బోధకులకు సరిగ్గా వ్యతిరేకంగా జీవించవలసి ఉంది!

ఈ పదబంధంలో గ్రీకు వ్రాతప్రతులలో భిన్నముగా ఉంది. టెక్స్ట్ రిసెప్టస్ తర్వాత "ప్రేమలో," "ఆత్మలో" అని జతచేస్తుంది. ఇది K, L, మరియు P అనే అశాస్త్రీయ వ్రాతప్రతులలో మరియు చాలా తదుపరి  చిన్న వ్రాతప్రతులలో కనుగొనబడింది. అయినప్పటికీ, ఇది MSS א, A, C, D, F, G, మరియు వల్గేట్, సిరియన్ మరియు కాప్టిక్ అనువాదాలలో లేదు, ఇది తరువాతి లేఖకుడు చేత జోడించబడిందని సూచిస్తుంది.

▣ “ఉదాహరణ”

[ప్రత్యేక అంశం: రూపం(టుపోస్) (SPECIAL TOPIC: FORM (*TUPOS*))]

### ప్రత్యేక అంశం: రూపం (*టుపోస్*, *tupos*)

*టుపోస్* (*tupos*) అనే పదానికి విస్తృత అర్థ క్షేత్రం ఉంది.

1. మౌల్టన్ మరియు మిల్లిగాన్, *ది వోకాబులరి ఆఫ్ ది గ్రీక్ న్యూ టెస్టమెంట్* (*The Vocabulary of the Greek New Testament*), పేజి 645.
    a. నమూనా
    b. ప్రణాళిక
    c. రూపం లేదా రచనా విధానం
    d. ఆజ్ఞ లేదా కధనము
    e. వాక్యం లేదా నిర్ణయం
    f. వైద్యం చేసే దేవునికి ప్రమాణ సమర్పణలుగా మానవ శరీరం ఇవ్వడం యొక్క నమూనా
    g. ధర్మశాస్త్రము యొక్క సూత్రాలను అమలు చేసే అర్థంలో ఉపయోగించబడిన క్రియ పదము
2. లౌ మరియు నిడా, *గ్రీక్-ఇంగ్లీష్ లెక్సికాన్* (*Greek-English Lexicon*), వాల్యూమ్. 2, పేజి. 249
    a. మచ్చ (చూ. యోహాను 20:25)
    b. చిత్రం (చూ. అపోస్తలుల కార్యములు 7:43)
    c. నమున (చూ. హెబ్రీ. 8:5)
    d. ఉదాహరణ (చూ. 1 కొరింథీ. 10:6; ఫిలిప్పీ. 3:17)
    e. మూల రూపం (చూ. రోమా 5:14)
    f. రకమైన (చూ. అపోస్తలుల కార్యములు 23:25)
    g. విషయాలు (చూ. అపోస్తలుల కార్యములు 23:25)
3. హెరాల్డ్ కె. మౌల్టన్, *ది ఎనలిటికల్ గ్రీక్ లెక్సికాన్ రివైజ్డ్* (*The Analytical Greek Lexicon Revised*), పేజి. 411
    a. ఒక దెబ్బ, ఒక ముద్ర, ఒక గుర్తు (చూ. యోహాను 20:25)
    b. ఒక వర్ణన
    c. ఒక చిత్రం (చూ. అపోస్తలుల కార్యములు 7:43)
    d. ఒక సూత్రం, పథకం (చూ. రోమా 6:17)
    e. రూపం, భావం (చూ. అపోస్తలుల కార్యములు 23:25)
    f. ఆకృతి, నఖలు (చూ. 1 కొరింథీ. 10:6)
    g. ఉహా చిత్రం, రకము (చూ. రోమా 5:14; 1 కొరింథీ. 10:11)

h. ఒక నమూనా నమూనా (చూ. అపొస్తలుల కార్యములు 7:44; హెబ్రీ. 8:5)

i. నైతిక నమూనా (చూ. ఫిలిప్పీ. 3:17; 1 థెస్స. 1:7; 2 థెస్స. 3:9; 1 తిమోతి. 4:12; 1 పేతురు 5:3)

జ్ఞాపకము చేసుకోనుడి, నిఘంటువులు అర్థాన్ని నియమించవు; వాక్యాలలో/పేరాగ్రాఫ్లలో పదాల వాడకం మాత్రమే అర్థాన్ని నియమిస్తాయి (అనగా సందర్భం). ఒక పదానికి సమితి నిర్వచనాన్ని కేటాయించడంలో జాగ్రత్తగా ఉండండి మరియు బైబిల్, పూర్తీ సందర్భం, సందర్భం, సందర్భం అర్థాన్ని నిర్ణయిస్తుంది!

Copyright © 2014 Bible Lessons International

**4:13 "నేను వచ్చువరకు"** (చూ. 1 తిమోతి 3:14)

▣ **"జాగ్రత్తగా ఉండుము"** ఇది మరొక వర్తమాన క్రియాశీల ఆదేశము. తిమోతి అధికారిక నాయకుడిగా ఉండటం కోసం పౌలు మూడు బహిరంగ కార్యక్రమాలను నొక్కి చెప్పాడు.

1. లేఖనాలను బహిరంగంగా చదవటం
2. బోధించడం
3. ప్రసంగించటం

ప్రారంభ సంఘము సమాజ మందిరము నుండి ప్రాధమిక ఆరాధన క్రమమును తీసుకుంది (చూ. అపొస్తలుల కార్యములు 13:15; 15:21).

**4:14 "అలక్ష్యము చేయకుము"** ఇది ప్రతికూల భాగముతో ఉన్న వర్తమాన ఆదేశము. అంటే సాధారణంగా ఇప్పటికే ప్రక్రియలో ఉన్న చర్యను ఆపడం. ఈ పదం తిమోతి తన వరమును నిర్లక్ష్యం చేసాడని సూచిస్తుందా? లేదా అతను తన బహుమతిని విస్మరించకూడదని సూచిస్తుందా? రెండవది అని నేను అనుకుంటున్నాను.

▣ **"నీలో ఉన్న ఆత్మీయ వరము"** దేవునిని నమ్ముకొనినప్పుడు ప్రతీ విశ్వాసికి ఒక ఆధ్యాత్మిక వరము ఇవ్వబడుతుంది (చూ. 1 కొరింథీ. 12:7,11,18). ఈ సందర్భంలో, తిమోతి యొక్క ఆధ్యాత్మిక బహుమతిని స్థానిక సంఘ నాయకులు గుర్తించారు (చూ. అపొస్తలుల కార్యములు 16:2) మరియు ప్రత్యేక నిబద్ధత సేవలో ధృవీకరించబడ్డాడు (చూ. 1 తిమోతి 1:18). క్రీస్తు శరీరం యొక్క మంచి కోసం వ్యక్తిగత విశ్వాసులకు (చూ. 1 కొరింథీ. 12:7,11) ఆధ్యాత్మిక వరాలను త్రియేక దేవుడు ఇస్తాడు (చూ. 1 కొరింథీ. 12:4-6). బహుమతి యొక్క ఖచ్చితమైన సమయం స్పష్టంగా చెప్పబడలేదు, బహుమతుల యొక్క ఖచ్చితమైన సంఖ్య వివరించబడలేదు మరియు ఖచ్చితమైన విధానం వెల్లడించబడలేదు. స్పష్టమైన విషయం ఏమిటంటే, విశ్వాసులందరూ పరిచర్య కోసం వరాలను పొందుతారు (చూ. ఎఫెసీ. 4:12).

▣ **"హస్తనిక్షేపణము చేయగా"** నూ.ని సంఘము ప్రతిష్టించేటప్పుడు చేసే పద్ధతి (చూ. అపొస్తలుల కార్యములు 6:6; 13:3; 2 తిమో. 1:6), వారు పా.ని నుండి దీనిని తీసుకొని ఉండవచ్చు (చూ. సంఖ్యా. 8:10; ద్వితియో. 34:9).

[ప్రత్యేక అంశం: హస్త నిక్షేపణము (SPECIAL TOPIC: LAYING ON OF HANDS)]

## ప్రత్యేక అంశం: బైబిల్లో హస్త నిక్షేపణము

వ్యక్తిగత ప్రమేయం యొక్క ఈ సంజ్ఞ బైబిల్లో అనేక రకాలుగా ఉపయోగించబడింది.

1. ప్రమాణం చేయడం (అనగా, తొడ కింద చేయి [చూ. ఆది. 24:2,9; 47:29])
2. కుటుంబ నాయకత్వమును అందించడం (చూ. ఆది. 48:14,17,18)
3. బలిగా ఉన్న జంతువు మరణంతో ప్రత్యామ్నాయంగా గుర్తించడం
   a. యాజకులు (చూ. నిర్గమకాండము 29:10,15,19; లేవీ. 16:21; సంఖ్యా. 8:12)
   b. యాజకులుకాని వారు (చూ. లేవి. 1:4; 3:2,8; 4:4,15,24; 2 దిన. 29:23)
4. ఒక ప్రత్యేకమైన పనిలో లేదా పరిచర్యలో దేవుని సేవ చేయడానికి వ్యక్తులను పక్కన పెట్టడం (చూ. సంఖ్యా. 8:10; 27:18,23; ద్వితియో. 34:9; అపోస్తలుల కార్యములు 6:6; 13:3; 1 తిమోతి 4:14 ; 5:22; 2 తిమోతి 1:6)
5. పాపిని ధర్మశాస్త్ర ప్రకారము రాళ్ళతో కొట్టడం (చూ. లేవి. 24:14)
6. ఒకరి నోటిపై చేయి నిశ్శబ్దం లేదా అంగీకారాన్ని సూచిస్తుంది (చూ. న్యాయాధిపతులు 18:19; యోబు 21:5; 29:9; 40:4; మీకా 7:16)
7. ఒకరి తలపై చేయి అంటే దుఃఖము/బాధను సూచిస్తుంది (2 సమూ. 13:19)
8. ఆరోగ్యం, ఆనందం మరియు దైవభక్తి కోసం ఆశీర్వాదం పొందడం (మత్తయి 19:13,15; మార్కు 10:16)
9. శారీరక వైద్యం గురించి (చూ. మత్తయి 8:3; 9:18,20; మార్కు 5:23; 6:5; 7:32; 8:23; 16:18; లూకా 4:40; 13:13 ; అపోస్తలుల కార్యములు 9:17; 28:8)
10. పరిశుద్ధాత్మను స్వీకరించడం (చూ. అపోస్తలుల కార్యములు 8:17-19; 9:17; 19:6, ద్వితియో. 34:9)

నాయకులకి సంఘపరమైన సంస్థాపనకు మద్దతు ఇవ్వడానికి చారిత్రాత్మకంగా ఉపయోగించిన భాగాలలో ఏకరూపత లేకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది (అనగా, అభిషేకము, ప్రత్యేక అంశం: అభిషేకము చూడండి).

1. అపోస్తలుల కార్యములు 6:6లో స్థానిక సంఘ పరిచర్య కొరకు ఏడుగురిపై చేయి వేసినది అపోస్తలులే
2. అపోస్తలుల కార్యములు 13:3లో సువార్త సేవ కోసం బర్నబాసు మరియు పౌలుపై చేయి వేసినది ప్రవక్తలు మరియు బోధకులే
3. 1 తిమోతి 4:14లో తిమోతి యొక్క పిలుపు మరియు సంస్థాపనలో పాల్గొన్నది స్థానిక పెద్దలే.
4. 2 తిమోతి 1:6లో తిమోతిపై చేయి వేసినది పౌలే

ఈ వైవిధ్యం మరియు అస్పష్టత మొదటి శతాబ్దపు సంఘములో నిర్దిష్ట సంస్థ లేకపోవడాన్ని వివరిస్తుంది. ప్రారంభ సంఘములో చాలా శక్తివంతమైనది మరియు క్రమం తప్పకుండా విశ్వాసుల ఆధ్యాత్మిక బహుమతులను వినియోగించుకున్నది (చూ. 1 కొరింథీయులు 12; 14). నూతన నిబంధన కేవలం ప్రభుత్వము వంటి నమూనాను

సమర్థించడానికి లేదా వివరించడానికి వ్రాయబడలేదు (అపోస్తలులకార్యములు 15లోని విషయాన్ని చూడండి) లేదా అభిషేక విధానం కొరకు వ్రాయబడలేదు. సంఘము సంస్థాగత సంప్రదాయాలు అవసరం కాని బైబిల్లో పరమైనవి కాదు. నాయకత్వం యొక్క రూపం (అనగా, రాజకీయాలు) కన్నా దైవిక నాయకత్వము చాలా ముఖ్యమైనది.

Copyright © 2014 Bible Lessons International

▣ **"ప్రవచన మూలమున నీకు అనుగ్రహింపబడిన"** తిమోతి యొక్క ఆధ్యాత్మిక వరము అతనికి ఇవ్వబడిందని ఇది సూచిస్తుందా?

1. అతను సేవ కోసం వేరు చేయబడిన సమయంలో ఇవ్వబడిందా? (చూ. 1 తిమోతి 1:14)
2. ప్రవచనం ద్వారా మరియు చేతుల మీద వేయడం ద్వారా ఇవ్వబడిందా? (చూ. 2 తిమోతి 1:6)
3. ప్రవక్తలు అతని వారాలని గుర్తించారు, పెద్దలు అతన్ని సేవ కోసం వేరు చేశారు (చూ. 1 తిమోతి 1:18)

నేను #3వది సరైన ఎంపిక అని అనుకుంటున్నాను.

| | |
|---|---|
| **NASB, NKJV** | **"ప్రెస్బటరీచే"** |
| **NRSV** | **"పెద్దల కౌన్సిల్ చేత"** |
| **TEV** | **"పెద్దలు"** |
| **NJB, NIV** | **"పెద్దల గుంపు"** |

నేను ఈ వచనానికి కొంత నిరాశను తెచ్చానని అంగీకరించాలి. క్రైస్తవత్వం లో అభివృద్ధి చెందిన "మతాధికారులు / లౌకికులు" డైకోటోమికి వ్యతిరేకంగా నాకు వేదాంత పక్షపాతం ఉంది. విశ్వాసులందరూ పరిపక్వత మరియు పరిచర్య కొరకు పిలువబడ్డారు మరియు వరాలు ఇవ్వబడ్డారు అని నేను నమ్ముతున్నాను (చూ. 1 కొరింథీ. 12; ఎఫెసీ. 4:11-12). విశ్వాసులు పరిశుద్ధులు మరియు పరిచారకులు!

మార్టిన్ లూథర్ చే మొదట వ్యక్తీకరించబడిన "విశ్వాసి యొక్క యాజకత్వం" యొక్క సంస్కరణ భావన బైబిల్ ఉద్దేశాన్ని కోల్పోయింది. విశ్వాసులందరూ యాజకులుగా పనిచేయాలి (చూ. నిర్గమకాండము 19:5-6; సంఖ్యా. 16:3). బైబిల్ ప్రకారం అది "విశ్వాసుల యాజకత్వం" అయి ఉండాలి!

ఇప్పుడు ఈ మాట చెప్పేటప్పుడు దేవుడు విశ్వాసులను నడిపించుటకు విశ్వాసులను పిలుస్తున్నాడని నేను గ్రహించాను. కొంతమందిని పిలిచి, దేవుని ప్రజలను నడిపించటానికి, మార్గనిర్దేశం చేయడానికి, ప్రోత్సాహించటానికి, ఉపదేశించడానికి మరియు నిర్వహించడానికి వారిని సిద్ధం చేసారనుటకు ఎటువంటి సందేహం లేదు.

అయితే, ఈ నాయకులు ప్రత్యేక విశ్వాసులు లేదా విశేష విశ్వాసులు కాదు, సేవక నాయకులు (మత్తయి 18:1-4; 20:20-28; 23:11). ఆధునిక ఆర్డినేషన్ అనేక బైబిల్ సత్యాలను క్షీణింపజేస్తుంది:

1. విశ్వాసులందరూ పరిచర్యా సేవకులు
2. పరిచర్య కొరకు విశ్వాసులందరికి వరాలు ఇవ్వబడ్డాయి

ప్రతిష్టత, అనధికారిక ధృవీకరణ ద్వారా  మరియు ఒక నిర్దిష్ట పరిచర్య పనికి ప్రార్ధనా పూర్వకముగా అభివృద్ధి చెందింది! ఈ భావనను మార్చాలి; ఈ ఉదాహరణను పునఃపరిశీలన చెయ్యాలి; ఈ బైబిలుపేతర అభివృద్ధిని సవాలు చేయాలి. ఆధునిక క్రైస్తవత్వం చాలా సంప్రదాయాన్ని ఆధారంగా చేసుకుంది మరియు ఎలిటిజం అటువంటి చిన్న బైబిల్ ఆధారాలపై ఉంది. కాబట్టి అధికారం ఎక్కడ ఉంది?, స్పష్టమైన NT లేఖన భాగాలలోనా లేదా డినోమినేషణ్ సంప్రదాయాలలోనా?

**4:15**

| | |
|---|---|
| **NASB** | **"వీటి విషయములో నొప్పిని కలిగియుండు"** |
| **NKJV** | **"వీటిమీద ధ్యానము చేయుము"** |
| **NRSV** | **"వీటిని ఆచరణలో పెట్టుము"** |
| **TEV** | **"వీటిని ఆచరించుము"** |
| **NJB** | **"వీటిలో జాగ్రత్తగా ఉండుము"** |

ఇది మరొక వర్తమాన క్రియాశీల ఆదేశము. సెప్తూజింట్లో "ధ్యానం" కొరకు ఈ పదాన్ని ఉపయోగించారు (చూ. యెషయా 33:18; అపోస్తలుల కార్యములు 4:25). నూ.నిలో కఠినమైన వ్యాయామం యొక్క చురుకైన భావం ఉన్నట్లు అనిపిస్తుంది.

| | |
|---|---|
| **NASB** | **"వారిలో కలిసిపోతుంది"** |
| **NKJV** | **"వారికి నిన్ను నీవు పూర్తిగా ఇచ్చుకో"** |
| **NRSV, TEV** | **"నిన్ను నీవు వారికి అంకితం చేసుకో"** |
| **NJB** | **"నీ వృత్తి"** |

ఇది మరొక వర్తమాన ఆదేశము. "నిన్ను నీవే ఈ బోధనలలో ఉంచుకో." నీ జీవితంలో మరియు పరిచర్యలో వీటికే ప్రాధాన్యత ఇవ్వు. ఇతరులు మనలో క్రీస్తును స్పష్టంగా చూడగలిగే విధంగా దేవుని సత్యంతో మన జీవితాలను స్పష్టంగా రూపొందించుకోవాలి!

▣ **"అందరికీ తేటగా కనబడు నిమిత్తము"** తిమోతి విశ్వాసులు మరియు అవిశ్వాసుల మధ్య జీవించాలని గుర్తుంచుకోండి, తద్వారా సువార్తను లేదా ఆయన పరిచర్యను విమర్శించటానికి వారికి అవకాశం ఉండదు (చూ. 1 తిమోతి 3:2,7,10; 5:7,8,14; 6:14). దైవభక్తిలో ఈ పురోగతికి ఖచ్చితమైన వ్యతిరేకత అబద్ధ బోధకులలో కనిపిస్తుంది (చూ. 2 తిమోతి 2:16 మరియు 3:9).

**4:16 “నీ బోధన గూర్చియు జాగ్రత్త కలిగియుండుము”** ఇక్కడ మరొక వర్తమాన క్రియాశీల ఆదేశము. తిమోతి తన ఆధ్యాత్మిక పరిపక్వత మరియు ఎదుగుదల కోసం సమయం తీసుకోవాలి. ఇది నేటి పాస్టర్లకు మంచి మాట (చూ. 1 తిమోతి 4:6 c; 7 b; 12 b).

▣ **“వీటిలో నిలుకడగా ఉండుము”** ఇది ఇంకొక వర్తమాన క్రియాశీల ఆదేశము. తిమోతి నిలకడకు ఒక ఉదాహరణగా ఉండాలి, ఎందుకంటే అబద్ధ బోధకులు మరియు వారి అనుచరులు నిలకడగా లేరు. రక్షణ పశ్చాత్తాపం, విశ్వాసం మరియు దైవభక్తి యొక్క ప్రారంభ ఒప్పుకోలుతో మాత్రమే కాకుండా, ఈ విషయాలలో కొనసాగింపుతో ముడిపడి ఉంది. ఓర్పు నిజమైన మోక్షానికి నిదర్శనం! బైబిలు ప్రకారమైన నిజమైన క్రైస్తవ్యంలో, ఒకరు ప్రారంభమయ్యే విధానం, జీవించే విధానం మరియు ఒకరు ముగించే విధానం అన్నీ చాలా ముఖ్యమైనవి!

[ప్రత్యేక అంశం: ఓర్పు యొక్క అవసరత (SPECIAL TOPIC: THE NEED TO PERSEVERE)]

### ప్రత్యేక అంశం: ఓర్పు

క్రైస్తవ జీవితానికి సంబంధించిన బైబిల్ సిద్ధాంతాలను వివరించడం చాలా కష్టం, ఎందుకంటే అవి సాధారణంగా తూర్పు మాండలిక జతలలో ప్రదర్శించబడతాయి (ప్రత్యేక అంశం: తూర్పు సాహిత్యం [బైబిల్ పారడాక్స్] చూడండి). ఈ జతలు విరుద్ధంగా కనిపిస్తాయి, అయినప్పటికీ రెండూ బైబిల్. పాశ్చాత్య క్రైస్తవులు ఒక సత్యాన్ని ఎన్నుకోవటానికి మరియు వ్యతిరేక సత్యాన్ని విస్మరించడానికి లేదా తగ్గించడానికి మొగ్గు చూపారు. నన్ను వివరించనివ్వండి.

A. రక్షణ క్రీస్తును విశ్వసించడానికి మొదటి నిర్ణయమా లేదా శిష్యత్వానికి జీవితకాల నిబద్ధత?

B. రక్షణ అనేది సార్వభౌమ దేవుడి నుండి దయ ద్వారా ఎన్నికా లేదా దైవిక ప్రతిపాదనకు మానవాళి నమ్మకముతో మరియు పశ్చాత్తాపముతో కలిగిన ప్రతిస్పందన?

C. రక్షణ, ఒకసారి స్వీకరించబడి, కోల్పోవడానికి అసాధ్యమైనదా, లేదా నిరంతరం శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందా?

ఈ ఓర్పు సంఘము యొక్క చరిత్ర అంతటిలో నిత్యము వివాదాస్పదమైనది. ఈ సమస్య నూతన నిబంధన యొక్క విరుద్ధమైన వాక్య భాగాలతో ప్రారంభమవుతుంది:

A. అభయములపై ఉన్న వాక్యభాగములు
   1. యేసుని వ్యాక్యాలు (యోహాను 6:37; 10:28-29)
   2. పౌలు చేసిన వ్యాక్యాలు (రోమా 8:5-39; ఎఫెసీ. 1:13; 2:5,8-9; ఫిలిప్పీ. 1:6; 2:13; 2 థెస్స. 3:3; 2 తిమోతి 1:12; 4:18)
   3. పేతురు చేసిన వ్యాక్యాలు (1 పేతురు 1:4-5)

B. పట్టుదల అవసరము అని తెలిపే పై వాక్యభాగములు
   1. యేసు యొక్క వ్యాక్యాలు (మత్తయి 10:22; 13:1-9,24-30; 24:13; మార్కు 13:13; యోహాను 8:31; 15:4-10; ప్రకటన 2:7,17, 26; 3:5,12,21)
   2. పౌలు చేసిన వ్యాక్యాలు (రోమా 11:22; 1 కొరింథీ. 15:2; 2 కొరింథీ. 13:5; గలతి. 1:6; 3:4;

5:4; 6:9; ఫిలిప్పీ. 2:12; 3:18-20; కొలస్సీ. 1:23; 2 తిమోతి 3:2)

3. హెబ్రీయుల రచయిత వ్యాక్యాలు (2:1; 3:6,14; 4:14; 6:11)
4. యోహాను యొక్క వ్యాక్యాలు (1 యోహాను 2:6; 2 యోహాను 9)
5. తండ్రి యొక్క వ్యాక్య (ప్రకటన 21:7)

పరిశుద్ధ గ్రంథములోని రక్షణ సమస్య సార్వభౌమ త్రిత్వమైన దేవుని ప్రేమ, దయ మరియు కరుణ నుండి వచ్చును. ఆత్మ యొక్క ప్రేరేపణ లేకుండా ఏ మానవుడును రక్షింప బడలేడు (చూ. యోహాను 6:44,65). దైవము మొదట వచ్చి కార్యమునును నిర్దేశిస్తుంది, కాని మానవులు విశ్వాసం మరియు పశ్చాత్తాపంతో ప్రారంభములో మరియు నిరంతరం స్పందించాలని కోరును. దేవుడు మానవజాతితో ఒడంబడిక సంబంధంలో పనిచేస్తాడు. అధిక్యములు మరియు బాధ్యతలు ఉన్నాయి!

రక్షణ మానషులందరికీ అనుగ్రహింపబడుతుంది. యేసుని మరణం పడిపోయిన సృష్టి యొక్క పాప సమస్యతో వ్యవహరించింది. దేవుడు ఒక మార్గాన్ని అందించాడు మరియు తన స్వరూపంలో తయారైన వారందరూను యేసులోని తన ప్రేమకు మరియు సదుపాయానికి ప్రతిస్పందించాలని కోరుచుండును.

మీరు కాల్వినిస్టిక్ కాని కోణం నుండి ఈ విషయంపై మరింత చదవాలనుకుంటే, చూడండి

A. డేల్ మూడీ, *ది వర్డ్ ఆఫ్ ట్రూత్, ఎర్డ్‌మన్స్* (*The Word of Truth*), 1981 (పేజీలు 348-365)
B. హోవార్డ్ మార్షల్, *కెప్ట్ బై ది పవర్ ఆఫ్ గాడ్* (*Kept By The Power of God*), బేతనీ ఫెలోషిప్, 1969
C. రాబర్ట్ షాంక్, *లైఫ్ ఇన్ ది సన్* (*Life in the Son*), వెస్ట్‌కాట్, 1961

ఈ విషయములోని బైబిల్ రెండు పేర్వేరు సమస్యలను ఇది పరిష్కరిస్తోంది: (1) అభయమును ఫలములేని, స్వార్థపూరిత జీవితాలను గడపడానికి అనుమతిగా పరిగణించడం మరియు (2) పరిచర్య మరియు వ్యక్తిగత పాపంతో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడం. సమస్య ఏమిటంటే, తప్పుడు సమూహాలు తప్పు సందేశాన్ని తీసుకొని కొన్ని బైబిల్ భాగాలపై వేదాంత వ్యవస్థలను నిర్మిస్తున్నాయి. కొంతమంది క్రైస్తవులకు భరోసా యొక్క సందేశం చాలా అవసరం, మరికొందరికి కఠినమైన హెచ్చరికలు అవసరం! మీరు ఏ గుంపులో ఉన్నారు?

Copyright © 2014 Bible Lessons International

◼ **"నీవీలాగున చేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు"** ఇది 10వ వచనం లేదా అబద్ధ బోధకులను సూచిస్తుంది (చూ. 1 తిమోతి 2:15). పౌలు తాను అనర్హుడవుతాడు ఏమోనని తన్నుతాను కాచుకొనుట యందు జాగ్రత్త కలిగి ఉన్ననాడు (చూ. 1 కొరింథీ. 9:27).

2 తిమోతి1:9 వద్ద ప్రత్యేక అంశము: రక్షణ (గ్రీకు క్రియా కాలములు) SPECIAL TOPIC: SALVATION (GREEK VERB TENSES)ను చూడండి.

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. అబద్ధ బోధకులు క్రైస్తవులేనా? వారు ఎప్పుడైనా క్రైస్తవులా?
2. సంయమనం మరియు సన్యాసం ఎందుకు సంఘానికి ప్రమాదకరం?
3. 10వ వచనానికి అర్థం ఏమిటి? చివరిలో అందరూ రక్షింపబడతారా?
4. తిమోతి తన యవ్వనాన్ని ఎలా అధిగమించాలి?

# 1 తిమోతి 5

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇతరులపట్ల విధులు | సంఘ సభ్యులను చూచుకొనుట | సంఘ కాపరి మరియు మంద | విశ్వాసులపట్ల బాధ్యతలు | తప్పుడు బోధకులు |
| 5:1-2 | 5:1-2 | 5:1-2 | 5:1-2 | 5:1-2 |
| | నిజమైన విధవరాండ్రను గౌరవించండి | | | వితంతువులు |
| 5:3-16 | 5:3-16 | 5:3-8 | 5:3-8 | 5:3-8 |
| | | 5:9-16 | 5:9-10 | 5:9-16 |
| | | | 5:11-16 | |
| | పెద్దలను గౌరవించండి | | | పెద్దలు |
| 5:17-23 | 5:17-25 | 5:17-22 | 5:17-22 | 5:17-22 |
| | | 5:23 | 5:23 | 5:23 |
| 5:24-6:2a | | 5:24-6:2a | 5:24-25 | 5:24-25 |

### మూడవ పఠణ చక్రం I ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)

*అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవాపేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కలిగి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి

## సందర్భానుసారమైన అంతర్దృష్టి

A. ఈ పుస్తకం యొక్క పెద్ద చారిత్రక నేపథ్య వెలుగులో, కాపరిత్వ సలహాలు, అబద్ధబోధకుల పనుల ద్వారా కూడా రంగులు దిద్దబడ్డాయి.
   1. వితంతువులతో సమస్యలు (1 తిమోతి 5:3-16)
   2. పెద్దలతో సమస్యలు (1 తిమోతి 5:17-25)
   3. బానిసలతో సమస్యలు (1 తిమోతి 6:1-2 a)
   4. అబద్ధ బోధకులతో సమస్యలు (1 తిమోతి 6:2b -10)
      a. సిద్ధాంతము
      b. సంపద

B. ఈ విభాగంలో మూడు విభిన్న పదాలను రెండు విభిన్న భావాలలో ఉపయోగించటం జరిగింది
   1. "పెద్ద"
      a. వృద్ధుడు (1 తిమోతి 5:1)
      b. గృహ సంఘ నాయకుడు (1 తిమోతి 5:17)
   2. "వితంతువు"
      a. వివాహం నుండి బయటపడి, సంఘము సహాయం చేసిన స్త్రీ (1 తిమోతి 5:3-8)
      b. సంఘముచే నియమించబడిన సంఘ మహిళా కార్మికుల ప్రత్యేక వర్గం (1 తిమోతి 5:9-16)
   3. "గౌరవం"
      a. మర్యాద (1 తిమోతి 5:3,17)
      b. జీతం (1 తిమోతి 5:3,17)
      c. లేదా రెండూ

C. కొన్ని విధాల్లో 5 వ అధ్యాయం 3 వ అధ్యాయంతో సంబంధం కలిగి ఉంది. 1 తిమోతి 5:17 యొక్క "పెద్దలు" 1 తిమోతి 3:1 యొక్క "పర్యవేక్షకులను" సూచిస్తుంది మరియు 1 తిమోతి 5:9 యొక్క వితంతువు యొక్క "జాబితా" (పట్టిక) 1 తిమోతి 3:11 యొక్క "స్త్రీలను" సూచిస్తుంది.
   సంఘము సహాయం చేసిన వితంతువులు (1 తిమోతి 5:3-8) మరియు సంఘ సేవ చేసిన వితంతువులు మధ్య ఈ వ్యత్యాసం కొంచెం నొక్కిచెప్పినట్లు ఉందని నేను గ్రహించాను, కాని నేను ఈ అభిప్రాయాన్ని ఇక్కడే ఆపుతున్నాను.

1. వితంతువు యొక్క అర్హతలు కఠినమైనవి (చూ. 1 తిమోతి 5:5, 9-10). ఇది సంఘము చాలా కొద్ది ప్రత్యేకమైన వితంతువులకు మాత్రమే సహాయపడిందని సూచిస్తుందా?
2. 1 తిమోతి. 5:9 యొక్క "పట్టిక" వితంతువుల ప్రత్యేక జాబితా అయి ఉండవచ్చు.
3. "జాబితా" (చూ. 1 తిమోతి 5:9) లేదా 1 తిమోతి 5:12 లోని ప్రతిజ్ఞ (వాచ్యంగా "మొదటి విశ్వాసం") వాగ్దానం కంటే ఎక్కువగా తిరిగి వివహము చేసుకొనవద్దని ఎక్కువ సూచిస్తుంది. పునర్ వివాహం చేయడం ఎందుకు సమస్య అవుతుంది? ఇది అవసరమైన సంఘము మద్దతు జాబితా నుండి వితంతువులను తొలగిస్తుంది, అయితే ఇది సంఘము ఇచ్చు ఉపాధి కోసం ఒక ఒప్పందం అయితే? ఈ విధంగా సంఘము నిరుపేదలకు (అనగా జీతం) సహాయపడింది, అయినప్పటికీ వారి సేవలను కూడా పొందింది (అనగా, ఇతర మహిళలకు సేవ చేయడం).
4. "పెద్దల" చర్చ 1 తిమోతి 5:17 నుండి మొదలవుతుంది, ఇందులో సంఘము చెల్లింపు చేసే సహాయం గూర్చి ఉంటుంది.

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 5:1-2**

**[1]వృద్ధుని గద్దింపక తండ్రిగా భావించి అతని హెచ్చరించుము. అన్నదమ్ములని యౌవ్వనులలను, [2]తల్లులని వృద్ధ స్త్రీలను, అక్కచేల్లెండ్రని పూర్ణపవిత్రతతో యౌవన స్త్రీలను హెచ్చరించుము.**

**5:1 "గద్దింపక"** ఇది ప్రతికూల భాగముతో ఉన్న అనిశ్చిత క్రియాశీల సంభావనార్ధకము. సాధారణంగా ఒక చర్యను ప్రారంభించవద్దు అని దీని అర్ధం. ఇది బలమైన గ్రీకు పదం (ఇక్కడ మాత్రమే ఉపయోగించబడింది), దీని అర్ధం "దెబ్బలు కొట్టడం" (చూ. 1 తిమోతి 3:13). క్రైస్తవులు భిన్నంగా వ్యవహరించాలి, వారు ఎల్లప్పుడూ సయోధ్య వైపు దృష్టితో ప్రేమతో వ్యవహరించాలి. ఈ సలహా లేవీకాండము 19:32 లోని వృద్ధులను గౌరవించాలన్న పాత నిబంధన ఉపదేశాన్ని ప్రతిబింబిస్తుంది.

▣ **"వృద్ధుని"** ఇది అక్షరాలా "పెద్ద" (ప్రెస్బుటేరోస్, *presbuteros*) అనే పదం. ఈ సందర్భంలో ఈ పదాన్ని ఉపయోగించి నందుకు ఇది రెండు భావాలను ఇస్తుంది:

1. ఒక వృద్ధునికి కోసం (1 తిమోతి 5:1)
2. స్థానిక గృహ సంఘులలో నాయకత్వ స్థానం కోసం (1 తిమోతి 5:17 చూ. 1 పేతురు 5:1,5)

[ప్రత్యేక అంశం : పెద్ద (SPECIAL TOPIC: ELDER )]

### ప్రత్యేక అంశం: పెద్ద

I. పాత నిబంధన వాడుక

A. దేవదూతల సమూహముగా ఉండే దేవుని దూతల గూర్చి ఉపయోగిస్తారు (చూ. యెషయా 24:23, BDB 278, KB 278). ఇదే పరిభాషను ప్రకటనలోని దేవదూతల జీవులకు ఉపయోగిస్తారు (చూ. ప్రకటన.4:4, 10; 5:5,6,8,11,14; 7:11,13; 11:16; 14:3; 19:4).

B. పాత నిబంధన లో గోత్రముల నాయకులుకు ఉపయోగిస్తారు (చూ. నిర్గమకాండము 3:16; సంఖ్యాకాండము. 11:16.). తరువాత నూతన నిబంధనలో ఈ పదాన్ని జెరూసలేం నుండి వచ్చిన నాయకుల బృందానికి అనగా యూదుల పెద్దల సభాగా పిలువాబడే సంహేద్రిన్ (చూ. మత్తయి 21:23; 26:57)నకు వర్తింపజేయబడింది. యేసు దినములో ఈ డెబ్బై మంది సభ్యుల బృందము అవినీతిపూరితమైన యజకత్వముతో నియంత్రించబడింది (అనగా, ఆహారోను యొక్క క్రమమ ద్వారా కాదు, రోమా అధిపతుల నుండి కొనుగోలు చేయబడింది).

II. నూతన నిబంధన వాడుక

A. నూతన నిబంధన సంఘము యొక్క స్థానిక నాయకుల నిమిత్తము వాడబడింది. ఇది మూడు పర్యాయపద పదాలలో ఒకటి (కాపరి, పర్యవేక్షకుడు మరియు పెద్దవాడు, చూ. తీతుకు 1:5,7; అపొస్తలుల కార్యములు 20:17,28). పేతురును యోహానును నాయకత్వం సమూహములో (చూ., 2 యోహాను 1; 3 యోహాను 1 మరియు 1 పేతురు 5) తామును ఉండునట్లు దీన్ని ఉపయోగగించెను.

B. 1 పేతురు 1:1 మరియు 5లో ఈ పెద్ద (*ప్రెస్బుటెరోస్, presbuteros*) అనే పదముపై ఒక ఆట ఉంది. ఈ పదాన్ని నాయకత్వ శీర్షికగా (చూ. v.1) మరియు వయస్సు యొక్క హోదా (చూ. v.5) గా ఉపయోగిస్తారు. ఈ పదాన్ని ఉపయోగించడం ఆశ్చర్యకరంగా ఉంది, ఇది ప్రాథమికంగా యూదుల గోత్రముల నాయకత్వం, "బిషప్" లేదా "పర్యవేక్షకుడు" (*ఎపిస్కోపోస్, episcopos*) గ్రేకు నగర-రాష్ట్ర నాయకత్వానికి హోదా. 1 పేతురురులో అన్యజనుల యందు విశ్వాసులను ఉద్దేశించి యూదు పదాలను ఉపయోగించెను.

పేతురు తనని తాను ఒక "సహ పెద్ద"గా పిలుచుకొనేవాడు, అనే పదం *ప్రెస్బుటెరోస్,* (*presbuteros*)*మరియు* విభక్తి సిన్, "ఉమ్మడి భాగస్వామ్యం"ను సూచించును. పేతురు తన అపొస్తులత్వ అధికారాన్ని ఉద్ఘటించ లేదు (చూ. 2 యోహాను 1, ఇక్కడ మరొక అపొస్తలుడు తనను "పెద్దవాడు" అని పిలుచుకొనుచున్నాడు), కానీ స్థానిక నాయకులు వెలుగులో తగిన విధంగా కార్యములు చేయాలి మరియు జీవించాలని సలహా (అనగా, "నేను ప్రోత్సహిస్తున్నాను," ఒక వర్తమాన క్రియాశీల నిశ్చయార్ధకము) ఇచ్చుచున్నాడు.

1. క్రీస్తు ఉదాహరణ
2. ఆయన తిరిగి రావడానికి సమీపముగా

ప్రారంభ సంఘముల్లో నాయకత్వ పదవులుకు దృష్టిఇవ్వబడలేదు, కానీ ప్రతి స్థానిక సంఘములో దేవుడు ఇచ్చిన పరిచర్య మరియు నాయకత్వ బహుమతులను గుర్తించారు. బహుమతి యొక్క ఈ ధృవీకరణ అనేది సాంస్కృతిక పరమైన గౌరవముతో వచ్చే "వృద్ధాప్య-జ్ఞానం" పట్ల సమతుల్యం పొందవలసి ఉంది, ముఖ్యంగా యూదు నమ్మికం కలిగిన సమాజంలో. అందువల్ల, పేతురురు రెండు రకాల నాయకత్వాన్ని ప్రస్తావిస్తాడు.

"పెద్దలు" బహువచనము అని కూడా గమనించండి. ఇది (1) అనేక మంది గృహ సంఘ నాయకులను (చూ. అపొస్తలుల కార్యములు 20:17) లేదా (2) నాయకుల సమూహములో విభిన్న

ఆధ్యాత్మిక బహుమతులు (చూ. ఎఫెసీ. 4:11) ను సూచిస్తుంది, ఇది పరిచర్య విశ్వాసులందరికీ చెందినదని స్పష్టంగా పేర్కొంది. ఇది “యాజకుల రాజ్యం” అనే భావనకు సమాంతరంగా ఉంటుంది (చూ. 1 పేతురు 2:5,9).

C. సంఘములోని వృద్ధులను ఉద్దేశించి ఉపయోగించడం జరుగును, అంతేకాని నాయకత్వం అనే అవసరం లేదు (చూ. 1 తిమోతి 5:1; తీతుకు 2:2).

Copyright © 2014 Bible Lessons International

ప్రత్యేక అంశం: వయస్సు (SPECIAL TOPIC: AGE )

## ప్రత్యేక అంశం: మానవుల్లో వృద్ధాప్యం

I. పరిచయము

A. “*ఎ ఫ్యూచర్ ఫర్ ది ఫ్యామిలీ*” (*A Future for the Family*)పై క్రిస్టియన్ లైఫ్ కమిషన్ మ్యాగజైన్ నుండి ఒక వాక్యము, 1973, పే. 16, ఎల్. డి. జాన్సన్, “హెబ్రూ-క్రిస్టియన్ జెరియాట్రిక్స్” పేరుతో ఇలా ఉన్నది:

> “వృద్ధాప్యం పట్ల మన వైఖరి, మన మనోభావము మన మాటలకు విరుద్ధంగా మన ప్రవర్తనలో ప్రతిబింబిస్తుంది, బైబిలును పాటించడం కంటే చాలా గట్టిగా దానిని సిఫారసు చేయాలని మేము సూచిస్తున్నాము. బహుశా నాగరిక ప్రజలలో ఏ సమాజమూ మనకంటే వృద్ధుల పట్ల తక్కువ శ్రద్ధ చూపదు. మనము యువ ఆరాధికులము. మనము చిన్నపిల్లలను తీర్చిదిద్దడం, వారిని గరభము చేయడం, వారిని రక్షించటాము, వారిని అసూయపరుస్తాము మరియు వారిని అనుకరించటానికి ప్రయత్నిస్తు వారిని మూర్ఖులను చేస్తాము. మన అత్యధిక ప్రాధాన్యత యువత, మనలోని అత్యల్ప వయస్సు వారు.
>
> అయినప్పటికీ, అటువంటి తలక్రిందులుగా మరీన విలువ వ్యవస్థ యొక్క అసంబద్ధత స్పష్టంగా కనబడుతుంది. పాశ్చాత్య ప్రపంచంలో మనలో ఆరుగురిలో ఒకరు అరవైకి పై బడినవారు ఉన్నారు, ఈ నిష్పత్తి పెరుగుతోంది.”

B. సంస్కృతులు తమ వృద్ధాప్యంతో ఎలా వ్యవహరించారో చాలా భిన్నంగా ఉన్నాయి:

1. తూర్పునకు చెందిన సంస్కృతులు వారి వృద్ధులకు ఎంతో గౌరవం మరియు శ్రద్ధ చూపించాయి.
2. అమెరికన్ భారతీయ సంస్కృతి వయస్సు పైబడిన వారిని మరణమునకు వదిలివేసింది.

C. ఈ ప్రాంతంలో మాకు సహాయపడటానికి కొన్ని బైబిల్ మార్గదర్శకాలు ఉన్నాయి.

II. బైబిల్ సామాగ్రి

A. పాత నిబంధన

1. ఒడంబడిక నడకకు వయస్సు ఒక దైవిక ఆశీర్వాదం.

a. సామెతలు 16:31

b. ఆదికాండము 15:15

c. నిర్గమకాండము 20:12; ద్వితీయోపదేశకాండము 6:2; 22:6-7; 25:15

d. యోబు 5:17-26 (ముఖ్యంగా 26వచనం)

e. కీర్తన 91:14-16

f. కీర్తన 92:1-15 (ముఖ్యంగా వచనములు 14-15)

2. ఆశీర్వదించబడిన వయస్సునకు కూడా ప్రత్యేక సమస్యలను కలిగి ఉన్నది

a. వృద్ధాప్యం ఛాయాచిత్రము ప్రసంగి 12:1-5లో కనుగొనగలము.

b. ఇస్సాకు కంటి చూపు సరిగా లేదు, ఆదికాండము 27:1

c. యాకోబుకు కంటి చూపు సరిగా లేదు, ఆదికాండము 48:10

d. ఏలీకి కంటి చూపు సరిగా లేదు, 1 సమూయేలు 3:2

e. బర్జిల్లయి వినికిడి మరియు రుచి చూసే శక్తి సరిగా లేదు, 2  సమూయేలు 19:31-35

f. దావీదుకు తక్కువ రక్తప్రసరణ ఉంది, 1 రాజులు 1:1-4

g. అహీజాకు కంటి చూపు తక్కువగా ఉంది, 1 రాజులు 14:1

3. వృద్ధాప్యంలో కూడా దేవుడు మనలను విడిచిపెట్టడు.

a. కీర్తన 37:23-26

b. కీర్తన 71:9,18

c. కీర్తన 73:24

4. వయస్సు, ఇది దేవుని ఆశీర్వాదానికి సంకేతము గనుక, దీనిని గౌరవించబడాలి.

a. లేవీయకాండము 19:32

b. రూతు 4:15

c. సామెతలు 23:22

d. గౌరవం లేకపోవడం మరియు తీర్పు ఇవ్వబడుట.

(1) ద్వితీయోపదేశకాండము 28:50

(2) 1 సమూయేలు 2:31-32

(3) యెషయా 3:5

(4) విలాపవాక్యములు 4:16; 5:12

e. సొలొమోను జ్ఞానం, 2:10

f. బెన్ సిరాక్ యొక్క జ్ఞానం (ప్రసంగి) 8:6

5. ఆశీర్వదించబడిన వయస్సు జ్ఞానమును మరియు వివేచనను అనుగ్రహిస్తుంది

a. 1 రాజులు 12:8

b. యోబు 12:12,20

c. యోబు 15:10

d. (సీరా పుత్రుడైన యేసు జ్ఞాన గ్రంథము 25:6)

e. మినహాయింపులు ఉన్నాయి

(1) యోబు 32:6 ఎఫ్

(2) ప్రసంగి 4:13

6. వృద్ధాప్యంగా పరిగణించబడేది ఏమిటి?

a. లేవియఖాండము 27:1-8, 60 సంవత్సరములు

b. కీర్తన 90:10, 70- సాధారణం, 80- మంచిది

c. యెషయా  65:20, 100 సంవత్సరములు

d. సీరా పుత్రుడైన యేసు జ్ఞాన గ్రంథము 18:9 - 100 సంవత్సరములు

B. క్రొత్త నిబంధన - 1 తిమోతి

1. వితంతువుల పాత్ర, 5:3 ఎఫ్ (అనగా, 60కి పైబడిన వయసు వితంతువులు సంఘములో చేత నియమించబడ్డారు)

2. వృద్ధుల పట్ల వైఖరి, 3:1-2

3. విశ్వాసులు వారి కుటుంబాలకు బాధ్యతకలిగి వహిస్తారు, 3:8

III. కొన్ని ఆచరణాత్మక సూచనలు

A. వృద్ధులను గౌరవించమని మీ పిల్లలకు నేర్పండి (ఒక రోజు ఇది మీకే కావాల్సివస్తుంది!).

B. మీ కుటుంబంలోని వృద్ధులను సంప్రదించడం కుటుంబ లక్ష్యముగా ఏర్పరచుకోండి. వీలైతే, వ్యక్తిగతంగా, కాకపోతే, పెద్ద వాలకి లేఖలు వ్రాయండి, సెలవుదినాల్లో ప్రత్యేకముగా.

C. నర్సింగ్ హోమ్‌కు లేదా పొరుగున ఉన్న వృద్ధుల యొద్దకి వెళ్లండి. మీ సంఘమును ఒక ఆశ్రమమును దత్తత తీసుకోవడానికి ప్రోత్సహించండి మరియు దానిని క్రమం తప్పకుండా సందర్శించండి.

D. మనం చిన్న పిల్లల తాతామామలతో లేదా “దత్తత తీసుకున్న” వారితో ఉండటానికి సమయాన్ని కేటాయించండి.

E. సీనియర్ వయోజన పరిచర్యను అభివృద్ధి చేయడానికి మన సంఘాలనులను ప్రోత్సహించాలి. సమన్వయం చేయడానికి సిబ్బందిని కేటాయించండి.

F. వ్యక్తిగతంగా పదవీ విరమణ కోసం ప్రణాళిక వేసుకొంటు మరియు సిద్ధం అవ్వటం ఇప్పుడే ప్రారంభించండి.

Copyright © 2014 Bible Lessons International

▣ **"తండ్రిగా భావించి అతని హెచ్చరించుము"** ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము. గృహ సంఘు సభ్యులను తన దగ్గరి కుటుంబ సభ్యులుగా చూసుకోవాలని తిమోతకి పౌలు నొక్కిచెప్తున్నాడు (చూ. మార్కు 3:31-35). "తల్లితండ్రులను" గౌరవించటం అనేది పది ఆజ్ఞలను ప్రతిబింబిస్తున్నాది (చూ. 1 తిమోతి 5:4).

**5:2 "అక్కచెల్లెండ్రని పుర్ణపవిత్రతతో యౌవన స్త్రీలను హెచ్చరించుము"** ఎందుకంటే (1) తిమోతి వయస్సు మరియు (2) అబద్ద బోధకుల లైంగిక దోపిడీ కారణంగా (చూ. 2 తిమోతి 3:6), పౌలు, యౌవన స్త్రీలతో సంబధం పవిత్రముగా ఉండాలని పౌలు హెచ్చరించాడు.

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 5:3-8**

**[3]నిజముగా అనాథలైన విధవరాండ్రను సన్మానింపుము. [4]అయితే ఏ విధవరాలికైనను పిల్లలు గాని మనుమలు గాని యుండిన యెడల, వీరు మొదట తమ ఇంటివారి యెడల భక్తి కనుపరచుటకును, తమ తల్లిదండ్రులకు ప్రత్యుపకారము చేయుటకును నేర్చుకోనవలెను, ఇది దేవుని దృష్టికనుకూలమైయున్నది. [5]అయితే నిజముగా అనాథయైన విధవరాలు ఏకాకియై యుండి, దేవుని మీదనే తన నిరీక్షణనుంచుకొని, విజ్ఞాపనలయందును ప్రార్థనలయందును రేయింబగలును నిలకడగా ఉండును. [6]సుఖభోగములయందు ప్రవర్తించునది బ్రతుకుచుండియు చచ్చినది యుండును. [7]వారు నిందారహితులై యుండునట్లు ఈలాగు అజ్ఞాపించుము. [8]ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన ఇంటి వారిని, సంరక్షింపక పోయినయెడల వాడు విస్వాసత్యాముగా చేసినవాడై అవిశ్వాసికన్నా చెడ్డవాడై యుండును.**

**5:3 "విధవరాండ్రను సన్మానింపుము"** 1 తిమోతి 5:3 మరియు 17లో "గౌరవం" అనే పదం సంఘుము ఇచ్చే జీతం లేదా ఆర్థిక సహాయమును సూచించవచ్చు.

1. అవసరమైన వితంతువులకు (చూ. 1 తిమోతి 5:3-8)
2. ప్రత్యేక మహిళా సహాయకులకు (చూ. 1 తిమోతి 5:9-16)
3. పెద్దలకు (చూ. 1 తిమోతి 5:17-22)

విధవరాండ్రను పట్టించుకునే విషయంలో సంఘుము పాత నిబంధనను మరియు సినగోగును అనుసరిస్తున్నట్టుంది (చూ. ద్వితీయోపదేశకాండము 24:17-22; నిర్గమకాండము 22:22-24; యెషయా 1:17; అపోస్తులుల కార్యములు 6:1 ఎఫెసీయూలకు; 9:39,41). నిజముగా అవసరతలో ఉన్నవారు మరియు సహాయము చేయుటకు స్వకీయులు ఎవరును లేనివారైన వితంతువులకు సంఘుము సహాయము చేయాలని పౌలు ఆందోళన చెందుతున్నాడు (చూ. 1 తిమోతి 5:4,16). అబద్ద బోధకులు వితంతువులను దోపిడీ చేస్తున్నారు (చూ. 1 తిమోతి 5:6,15). నిజమైన వితంతువులకు సహాయం చేయమని పౌలు చర్చికి ఉపదేశిస్తున్నాడు.

**5:4 "అయిన యెడల"** ఇది ఒక మొదటి శ్రేణి షరతులతో కూడిన వాక్యము (1 తిమోతి 5:8 వలె). వారి స్వంత కుటుంబాలచే నిర్లక్ష్యం చేయబడిన వితంతువులు ఉన్నారు (చూ. 1 తిమోతి 5:8, 16).

▣ **"ఇది దేవుని దృష్టికనుకూలమైయున్నది"** తల్లితండ్రులను సన్మానింపుము అనే పది ఆజ్ఞలను ఇది సూచిస్తుంది (చూ. నిర్గమకాండము 20:12), ఈ సందర్భంలో ఒక వితంతువు తల్లి. పాత నిబంధన లో దేవుడు బలహీనులను, సామాజికంగా

అణగదొక్కబడిన, మరియు శక్తిలేనివారిని గూర్చి చెప్పాడు. “వితంతువు, అనాధ మరియు క్రొత్త వ్యక్తులను” రక్షించాలన్న మోర ఇక్కడ ద్వితీయోపదేశకాండ పదబంధం (యిర్మీయాలో పునరావృతమైంది) వలె లక్షణంగా మారుతుంది.

విశ్వాసులు యెహోవాపట్ల తమ ప్రేమను, గౌరవాన్ని ఆయన మాటను గౌరవించడం ద్వారా మరియు బలమైన కుటుంబ సంబంధాలను మరియు బాధ్యతలను కొనసాగించడం ద్వారా చూపిస్తారు.

**5:5 “నిజముగా అనాధయైన విధవరాలు ఏకాకియై యుండి”** ఇది 4:3 (అంటే, ఒక విశేషణం మరియు అసమాపకము, చూ. తీతుకు 1:15) వలె అరుదైన వ్యాకరణ నిర్మాణం. ఇది కాపరిత్వ లేఖలలో పౌలు ఉపయోగించిన ఒక లేఖకుడి సాహిత్య గుర్తు కదా అని ఆశ్చర్యపోతారు ఎవరైనా. చర్చి నుండి సహాయం పొందే అర్హతపై పౌలు తన నాటి నిర్దిష్ట మార్గదర్శకాలను ఇచ్చాడు (కాని 1 తిమోతి 5:9 యొక్క “జాబితాలో” కాదు):

1. పరిపూర్ణ కాలం – ఒంటరిగా జీవించడం మరియు దానిని కొనసాగించటం
2. పరిపూర్ణ కాలం – దైవభక్తిగల మహిళగా కొనసాగుతోంది
3. పరిపూర్ణ కాలం – నిరంతర ప్రార్థన ద్వారా భూసంబంధమైన ఆనందాల నుండి పారిపోతూనే ఉంటుంది.

అన్నా (లూకా 2:37) మరియు దోర్కా (అపోస్తలుల కార్యములు 9:36) (ఆమె వితంతువు అని ప్రత్యేకంగా చెప్పనప్పటికీ), ఈ అర్హతలకు సరిపోతారు.

**5:6**

| | |
|---|---|
| **NASB** | **“సుఖభోగములయందు ప్రవర్తించునది బ్రతుకుచుండియు”** |
| **NKJV** | **“కానీ ఆమె ఎవరైతే సుఖములలో నివసించేదో”** |
| **NRSV** | **“సుఖాలకోసం జీవించేది”** |
| **TEV** | **“సుఖాలకి తనుతాను ఇచ్చుకుంటాది”** |
| **NJB** | **“సుఖాలకోరకు మాత్రమే అలోచిస్తాది”** |

సాంస్కృతిక పరిస్థితి కారణంగా ఇది ఈ క్రింది వాటిని సూచించవచ్చు

1. జీవనోపాధి కొరకు వితంతువులు వ్యభిచారం వైపు తిరిగేవారు
2. అబద్ధ బోధకుల లైంగిక దోపిడీ (చూ. 2 తిమోతి 3:5-7)

ఇది చాలా కఠినమైన హెచ్చరిక అనిపిస్తుంది (చూ. 1 తిమోతి 5:15).

ఇదే పదం యాకోబు 5:5లో కూడా ఉపయోగించబడింది.

▣ **“బ్రతుకుచుండియు చచ్చినది యుండును”** ఇది ఆధ్యాత్మిక మరణం యొక్క స్థితిని సూచిస్తుంది (పరిపూర్ణ క్రియాశీల నిశ్చయార్థకము). ఇది ఎఫెస్సులో ఉన్న గృహ సంఘలలో ఉన్న విధవరాండ్రను సూచిస్తుంది. అబద్ధ బోధకులు తమ సొంత “మరణాలకు” మాత్రమే కాదు, కానీ ఇప్పుడు వారు ఇతరుల “మరణాలకు” తీసుకువచ్చి ఆధ్యాత్మికంగా బాధ్యత వహిస్తున్నారు.

**5:7**

| | |
|---|---|
| NASB | **"ఈ విషయాలను సూచించు"** |
| NKJV | **"ఈ విషయాలు ఆదేశించు"** |
| NRSV | **"ఈ ఆదేశాలను యిమ్ము"** |
| TEV | **"వారికి ఈ సూచనలు ఇవ్వు"** |
| NJB | **"ఈ విషయంలో వారిని సూచించు"** |

ఈ పదం "కఠినమైన సైనిక ఆదేశాలను" సూచిస్తుంది (చూ. 1 తిమోతి 1:3,18; 4:11). ఇవి సూచనలు కాదు! ఇవి వ్యక్తిగత ప్రాధాన్యత కలిగిన అంశాలు కాదు.

▣ **"తమ ఇంటి వారి యెడల భక్తి కనుపరచుటకును"** "వారు" జీవన కుటుంబాలతో ఉన్న వితంతువుల బంధువులను సూచిస్తుంది. ఇది అప్పుడు మరియు ఇప్పుడు విశ్వాసులందరికీ తగిన పిలుపు. ఎవరైతే తన సొంత బంధువుల కోసం, ముఖ్యంగా అతని కుటుంబం కోసం నిలబడని యెడల, వారు తమ విశ్వాసాన్ని నిరాకరించినట్టు మరియు సమాజ దృష్టిలో అవిశ్వాసి కంటే ఘోరంగా ఉన్నారు (1 తిమోతి 5:7,8). ఇది మార్కు 7:9-13లోని యేసు బోధలను ప్రతిబింబిస్తుంది. విశ్వాసులకు మరియు అవిశ్వాసులకు విమర్శలను చెయ్యటానికి ఎటువంటి అవకాశము ఇవ్వవద్దు అని నొక్కిచెప్పటాన్ని ఇది సూచిస్తుంది. (చూ. 1 తిమోతి 3:2,7,10; 5:7; 6:14). క్రీస్తుపై విశ్వాసముంచటానికి ఇతరులు ఆకర్షించబడే విధముగా క్రైస్తవులు ఎల్లప్పుడూ జీవించాలి. 4వ వచనంలో దీని యొక్క సానుకూలత కనిపిస్తుంది, ఇది ప్రతికూలంగా ఉంటుంది. 1 తిమోతి 3:12 వద్ద ప్రత్యేక అంశం: మహిళా సంఘ కార్మికుల యొక్క అర్హతలు (SPECIAL TOPIC: QUALIFICATIONS FOR FEMALE CHURCH WORKERS) ను చూడండి.

**5:8 "యెడల"** ఇది ఒక మొదటి శ్రేణి షరతులతో కూడిన వాక్యం, అంటే కొంతమంది విశ్వాసులు తమ కుటుంబాలను నిర్లక్ష్యం చేశారు అని అర్థం (చూ. 1 తిమోతి 5:4,16).

▣ **"వాడు విస్వాసత్యాముగా చేసినవాడై అవిశ్వాసికన్నా చెడ్డవాడై యుండును"** ఇది ఒక వ్యక్తి యొక్క రక్షణను కాదు కానీ ఇది సమాజంలోని వ్యక్తి యొక్క సాక్ష్యాన్ని సూచిస్తుందని నేను నమ్ముతున్నాను (చూ. 1 తిమోతి 5:7; 3:4-5), "తిరస్కరించు" అనే ఈ పదాన్ని వాడిన ఇతర లేఖన భాగాలు ఉన్నాయి అవి దేవుణ్ణి పూర్తిగా తిరస్కరించడాన్ని సూచిస్తున్నాయి (చూ. 2 తిమోతి 2:12; తీతుకు 1:16; 2 పేతురు. 2:1; యూదా 4). సందర్భానుసారంగా ఇది "విశ్వాసం నుండి తప్పుకున్న" అబద్ద బోధకుల చర్యలకు లేదా బోధనలకు (చూ. 1 తిమోతి 1:19-20; 4:1-2; 6:9-10, 20-21) లేదా వారి అనుచరులు సంబంధించినది కావచ్చు (చూ. 1 తిమోతి 5:6,15). 1తిమోతి 4:1 వద్ద ప్రత్యేక అంశం: అపోస్తలత్వం (అఫిస్టేమి) SPECIAL TOPIC: APOSTASY *(APHISTĒMI)* ను చూడండి.

## NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 5:9-16

**9అరువది ఏండ్లకంటే తక్కువ వయస్సు లేక, ఒక్క పురుషునికే భార్యయై, 10సత్ క్రియలకు పేరుపొందిన విధవరాలు పిల్లలను పెంచి, పరదేషులకు ఆతిథ్యము ఇచ్చి, పరిశుద్ధుల పాదములు కడిగి, శ్రమపడువారికి**

సహాయముచేసి, ప్రతీ సత్ కార్యము చేయ బూనుకొనినదైతే ఆమెను విధవరాండ్రు లెక్కలో చేర్చవచ్చును. [11]యౌవనస్థులైన విధవరాండ్రను లెక్కలో చేర్చవద్దు. [12]వారు క్రీస్తునకు విరోధముగా నిరంకుశులైనప్పుడు తమ మొదటి విశ్వాసమును వదులుకొనిరను తీర్పుపొందినవారై పెండ్లాడగోరుదురు. [13]మరియు వారు ఇంటింటా తిరుగులాడుచు, బద్దకురాండ్రులాగుటకు మాత్రమే గాక, వదరుబోతులను పరులజోలికి పోవు వారునగుటకును నేర్చుకొందురు. [14]కాబట్టి యౌవన స్త్రీలు వివాహము చేసుకొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశము ఇయ్యకుండవలెనని కోరుచున్నాను. [15]ఇంతకుముందే కొందరు త్రోవనుండి తొలగిపోయి సాతానును వెంబడించినవారైరి. [16]విశ్వాసురలైన యే స్త్రీ ఇంటనైనను విధవరాండ్రు యుండిన యెడల, సంఘము నిజముగా అనాధలైన విధవరాండ్రకు సహాయము చేయుటకై దానిమీద భారము లేకుండా ఆమెయే వీరికి సహాయము చేయవలెను.

**5:9 "అరువది ఏండ్లకంటే తక్కువ వయస్సు లేక, ఉన్న విధవరాండ్రను లెక్కలో చేర్చవచ్చును"** ఇది ప్రతికూల వాక్యముతో ఉన్న వర్తమాన నిష్క్రియాత్మక ఆదేశము. ఇది సాధారణంగా ఒక ప్రక్రియలో ఉన్న చర్యను ఆపమని సూచిస్తుంది. పరిచర్య బృందంలో భాగమైన వితంతువులకు మరో అర్హత ఇక్కడ ఉంది. "చట్టపరమైన నమోదు పట్టిక"కు గ్రీకులో "జాబితా" అనే పదం వాడతారు. "పరిచారకరాండ్రు" అనే భావనకు వితంతువుల జాబితా పర్యాయపదంగా ఉండవచ్చు (చూ. 1 తిమోతి 3:11; రోమా 16:1). ఏదేమైనా, రెండవ శతాబ్దం ప్రారంభంలో వ్రాయబడిన "అపోస్టోలిక్ రాజ్యాంగాలు" మూడు వర్గాల మహిళా పరిచారకుల జాబితాను చేసింది: కన్యలు, పరిచారకరాండ్రులు మరియు వితంతువులు.

| | |
|---|---|
| **NASB** | **"ఒక్క పురుషునికే భార్యయై"** |
| **NKJV** | **"మరియు ఆమె ఒక మనిషికి భార్యగా ఉంటే తప్ప"** |
| **NRSV** | **"మరియు ఒకసారి మాత్రమే వివాహం జరిగి"** |
| **TEV** | **"అదనంగా ఆమెకు వివాహం ఒక్కసారి మాత్రమే అయి ఉండాలి"** |
| **NJB** | **"ఒకే భర్తను మాత్రమే కలిగియుండి"** |

ఈ పదానికి అర్థం ఏమిటనే దానిపై చాలా చర్చ జరిగింది (చూ. 1 తిమోతి 3:1,12). కానీ దాని అర్థం ఏమైనప్పటికీ, ఎఫెస్సు మరియు క్రేతు యొక్క గృహ సంఘలకు ఇది చాలా తీవ్రమైన సమస్య అని స్పష్టంగా తెలుస్తుంది (చూ. 1 తిమోతి 3:1,12; 5:9; తీతుకు 1:6). బలమైన, దైవభక్తిగల కుటుంబాలే కోల్పోయిన మరియు అగమ్యముగా ఉన్న ఈ ప్రపంచానికి శక్తివంతమైన సాక్ష్యం.

మరింత పూర్తి చర్చ కోసం 3:2 చూడండి. 1 తిమోతి 5:14లో యువ వితంతువులు తిరిగి వివాహం చేసుకోవాలని హెచ్చరించబడ్డారు. రెండవ వివాహం పాపాత్మకమైనదిగా చూడ బడలేదని ఇది సూచిస్తుంది (చూ. రోమా 7:2-3; 1 కొరింథీ. 7). ఐరోపాలోని బాప్టిస్ట సహవాసములలో, ఈ "భార్యకు ఒక భర్త" లేదా "ఒక వ్యక్తికి ఒక భార్య" అనే దీనిని రెండవ వివాహాలను బైబిల్

తిరస్కరించినట్టు, ముఖ్యంగా పాస్టర్లకు వివరించబడింది. అయితే, మధ్యప్రాచ్య సంస్కృతిలోఇది జరగలేదు. ఈ సిద్ధాంతం ఆది సంఘములో పెరుగుతున్న సన్యాసాన్ని ప్రతిబింబిస్తుంది, కాని క్రొత్త నిబంధని కాదు. గ్రీకు ఆలోచన (అనగా, శరీరం చెడ్డది) ఆది అన్యజనుల సంఘాలను ప్రతికూలంగా ప్రభావితం చేసింది.

**5:10 "సత్ క్రియలకు పేరుపొందినది"** 1 తిమోతి 5:10 లో ఉన్నట్టు ఐదు నిర్దిష్ట మంచి పనులు జాబితా చేయబడ్డాయి (మొదటి శ్రేణి షరతులతో కూడిన వాక్యములన్నియు). 1 తిమోతి 3:12 వద్ద ప్రత్యేక అంశం: మహిళా సంఘ కార్మికులకు అర్హతలు చూడండి. ఈ మంచి పనులు స్థానిక సమాజంలో స్త్రీ నుంచి ఆశించిన పాత్రను ప్రతిబింబిస్తున్నాయి.

▣ **"యెడల"** 1 తిమోతి 5:10లో ఇది మొదటి శ్రేణి షరతులతో కూడిన 5 వాక్యముల వరుసలోనిది. వీటిలో ప్రతి ఒక్కటి సంఘము చేత నియమించబడే ఒక వితంతువు యొక్క అర్హతను సూచిస్తుంది.

▣ **"పిల్లలను పెంచిన"** ఇది సంతానం లేని స్త్రీని పరిగణించకూడదని కాదు, కానీ ఆమెకు పిల్లలు ఉంటే, వారు దైవభక్తితో ఉండాలి. బలమైన, దైవభక్తిగల, నమ్మకమైన కుటుంబ జీవితంపై ఇది పలుమార్లు చేసే ప్రాముఖ్య ఒత్తిడి (చూ. అధ్యాయం 3).

▣ **"పరదేశులకు ఆతిధ్యము ఇచ్చిన యెడల"** ఇది ప్రతి ఒక్కరినీ ఇంటికి స్వాగతించడాన్ని సూచించదు, కానీ ప్రయాణించే క్రైస్తవ నాయకులకు ఆతిధ్యము ఇవ్వటాన్ని సూచిస్తుంది.

▣ **"పరిశుద్ధుల పాదములు కడిగియెడల"** ఇది అతిథిని ఆహ్వానించే ఇంటి సేవకుడి చర్య. యేసు తన శిష్యులకు సాత్వీకం నేర్పడానికి ఇలా చేశాడు (చూ. యోహాను 13). ఇక్కడ ఇది సాత్వీకమైన సేవ యొక్క రూపకం (మరియు సాంస్కృతికంగా ఆశించిన ఆతిథ్యం) అనిపిస్తుంది.

ప్రత్యేక అంశం: పరిశుద్ధులు (*హాగియోస్*) (SPECIAL TOPIC: SAINTS (*hagios*))

## ప్రత్యేక అంశం: పరిశుద్ధులు (*హాగియోస్, hagios*)

ఇది హీబ్రూ పదమైన *కడోష్* (*kadosh*) సమానార్ధము ఇచ్చునది (నామవాచకం, BDB 871; క్రియ, BDB 872, KB 1066-1067; ప్రత్యేక అంశం: పరిశుద్ధం చూడండి), ఎవరినసైన, దేనినైనలేదా లేదా ఏ స్థలమునైన యెహోవా దేవుని ప్రత్యేకమైన ఉపయోగం ప్రతిష్ట చేయడం అనే ప్రాథమిక అర్థాన్ని కలిగి ఉంది. ఇది "పవిత్రమైనది" అనే ఆంగ్ల భావనను సూచిస్తుంది. ఇశ్రాయేలు యెహోవా దేవుని యొక్క "పవిత్ర దేశం" (చూ. 1 పేతురు. 2:9, ఇది నిర్గమకాండము 19:6ను ఉటంకిస్తుంది). యెహోవా దేవుడు ఆయన యొక్క స్వభావం (శాశ్వతమైన, సృష్టించని పవిత్రత) మరియు అతని గుణగణాలు (నైతిక పరిపూర్ణత) ద్వారా మానవాళి నుండి వేరుగా చూడబడును. ఆయనే మిగతావన్నీ కొలుచుటకు మరియు తీర్పు ఇచ్చుటకు ప్రమాణముగా ఉన్నాడు. అతడు అతిలోకుడు, పవిత్రుడు, పరిశుద్ధుడు.

దేవుడు సహవాసం కోసం మానవులను సృష్టించెను, కాని పతనం (ఆదికాండము 3) పరిశుద్ధ దేవునికి మరియు పాపాత్మకమైన మానవాళికి మధ్య సాపేక్ష మరియు నైతిక అవరోధాన్ని కలిగించింది. దేవుడు తన చేతన సృష్టిని పునరుద్ధరించడానికి ఎంచుకున్నాడు; అందువల్ల, అయన తన ప్రజలను "పవిత్రులాగుటకు" పిలిచెను

(చూ. లేవీకాండము 11:44; 19:2; 20:7,26; 21:8). యెహోవా దేవునితో విశ్వాస సంబంధం ద్వారా అయన ప్రజలు ఆయనలో ఉన్న ఒడంబడిక స్థానం ద్వారా పరిశుద్ధులు అవుతారు, అలాగే వారిని పవిత్ర జీవితాలను గడపాలని కూడా పిలిచెను (ప్రత్యేక అంశం: పవిత్రీకరణ చూడండి, చూ. మత్తయి 5:48; ఎఫెసీ. 4:1,17; 5:2-3,15; 1 పేతురు 1:15).

(1) యేసుని జీవితం మరియు (2) వారి హృదయాలలో మరియు మనస్సులో పరిశుద్ధాత్మ యొక్క కార్యము మరియు ఉనికి ద్వారా విశ్వాసులు పూర్తిగా అంగీకరించబడ్డారు మరియు క్షమించబడతారు కాబట్టి ఈ పవిత్ర జీవనము అనేది సాధ్యమవుతుంది. ఇది విశ్వాసుల యొక్క విరుద్ధమైన స్థితిని కనపరచుచున్నది:

1. క్రీస్తు ఆపాదించిన నీటిని బట్టి పవిత్రంగా ఉండటం (అనగా రోమా 4)
2. ఆత్మ ఉన్నందున పవిత్రంగా జీవించడానికి పిలువబడటం (ప్రత్యేక అంశం చూడండి: పవిత్రీకరణ)

ఎందుకంటే విశ్వాసులు "పరిశుద్ధులు" (*హాగియోయి, hagioi*)

1. పరిశుద్ధుని చిత్తం (తండ్రి, చూ. యోహాను 6:29, 40; 1 పేతురు 1:15-16)
2. పరిశుద్ధ కుమారుని కార్యము (యేసు, చూ. 2 కొరింథీ. 5:21; 1 పేతురు 1:18-21)
3. పరిశుద్ధాత్మ యొక్క ఉనికితో నివాసము (చూ. రోమా 8:9-11, 27)

నూతన నిబంధన ఎల్లప్పుడూ సాధువులను/పరిశుద్ధులను బహు వచనము లోనే సూచిస్తుంది (ఫిలిప్పీ. 4:21లో ఒక సారి తప్ప, దాని సందర్భం కూడా దానిని బహువచనముగా చేస్తుంది). రక్షింపబడటం అంటే ఒక కుటుంబం, శరీరం, భవనములో భాగముగా ఉండటం! బైబిల్ విశ్వాసం వ్యక్తిగత అంగీకారముతో మొదలవుతుంది, కాని తరువాత సాముహిక సహవాసములోనికి నడిపిస్తుంది. మనము క్రీస్తు శరీరమైన సంఘము యొక్క శ్రేయస్సు కోసము, ఆరోగ్యం, మరియు పెరుగుదల కోసం (చూ. 1 కొరింథీ. 12:7) మనలో ప్రతి ఒక్కరూ బహుమతిగా ఉన్నాము (చూ. 1 కొరింథీ. 12:11). మేము పరిచారము చేయడానికి రక్షించబడ్డాము! పవిత్రత అనేది కుటుంబ లక్షణం!

ఇది విశ్వాసులకు బిరుదుగా మారింది (చూ. అపోస్తలుల కార్యములు 9:13,32,41; 26:10; రోమా 1:7; 1 కొరింథీ. 1:2; 2 కొరింథీ. 1:1; ఎఫెసీ. 1:1; ఫిలిప్పీ. 1:1; కొలస్సీ.1:2) మరియు ఇతరులకు సేవను అందజేసే మార్గం (చూ. రోమా 12:13; 16:2; ఎఫెసీ. 1:15; కొలస్సీ.1:4; 1 తిమోతి 5:10; హెబ్రీ. 6:10). యెరూషలేములో ఉన్న తల్లి సంఘములోని పేదల కోసం పౌలు అన్యజనుల సంఘము నుండి ఒక ప్రత్యేకమైన కానుకను సేకరించెను (రోమా 15:25-26; 1 కొరింథీ. 16:1; 2 కొరింథీ. 8:4; 9:1).

Copyright © 2014 Bible Lessons International

▣ **"శ్రమపడువారికి సహాయముచేసి"** మళ్ళీ ఇక్కడ ఇది బహుశా విశ్వాసుల పట్ల ఓదార్పునిచ్చే పరిచర్యను సూచిస్తుంది, కాని ఇందులో నిరుపేదలు, బాధపడుతున్నవారు, కోల్పోయిన పొరుగువారు ఉండవచ్చు. ప్రతి అర్హత ఈ పెద్ద లేదా వృధులైన వితంతువుల సేవా హృదయాన్ని తెలుపుతుంది.

**5:11 "యౌవనస్తులైన విధవరాండ్రను *లెక్కలో చేర్చవద్దు*. వారు క్రీస్తునకు విరోధముగా నిరంకుశులైనప్పుడు తమ మొదటి విశ్వాసమును వదులుకొనిరను తీర్పుపొందినవారై పెండ్లాడగోరుదురు"** బైబిల్లో తెలియబడిన వివాహం యొక్క సానుకూల వేదశాస్త్రాన్ని మనం గుర్తుంచుకోవాలి (చూ. ఆదికాండము 1 మరియు 2). ఈ పదబంధం వారు గృహ సంఘ సహాయకులుగా చేరినప్పుడు చేసిన ప్రతిజ్ఞకు సంబంధించినది (చూ. 1 తిమోతి 5:12). ఇది వివాహం గురించి అవమానకరమైన ప్రకటన కాదు, క్రీస్తు నామంలో ప్రతిజ్ఞ చేయడం మరియు దానిని పాటించకపోవడం గురించిన అవమానకరమైన వ్యాఖ్య (అనగా, విడాకులు కూడా).

**5:12 "తీర్పుపొందినవారై"** కింగ్ జేమ్స్ వెర్షన్లో "హేయము" (న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్లో "తీర్పుపొందినవారై" ) అని ఉంది (ఎన్కేజేవిలో "ఖండించడం" [ "తీర్పుపొందినవారై"] అని ఉంది). ). గ్రీకు పదం *క్రినో* (*krino*)కు ఇది అనువాదం చాలా తీవ్రంగా ఉంది. దేవునికి చేసిన ప్రమాణాలు తీవ్రమైన వాగ్దానం (చూ. లేవియకాండము 27 మరియు సంఖ్యాకాండము 30), కానీ రక్షణకు సంబంధించిన సమస్య కాదు.

| | |
|---|---|
| NASB | **"వారు తమ మునుపటి ప్రతిజ్ఞను పక్కన పెట్టారు"** |
| NKJV | **"వారు తమ మొదటి విశ్వాసాన్ని త్రోసివేసారు"** |
| NRSV | **"వారి మొదటి ప్రతిజ్ఞను ఉల్లంఘించినందుకు"** |
| TEV | **"అయనకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని విచ్ఛిన్నం చేసినందుకు"** |
| NJB | **"వారి అసలు వాగ్దానానికి నమ్మకద్రోహం చేసినందుకు"** |

పిస్టిస్ (*pistis*) అనే గ్రీకు పదం సాధారణంగా "విశ్వాసం," "నమ్మకం" లేదా "దృఢనమ్మకం" అని అనువదించబడింది, ఇది విశ్వసనీయత  అనే పాత నిబంధన అర్థాన్ని కలిగి ఉంది. వారు సేవించే క్రీస్తుకు సంబంధించిన వాగ్దాన ప్రాధాన్యత యొక్క అర్థంలో (అక్షరాలా, "మొదటి విశ్వాసం") ఇక్కడ ఇది ఉపయోగించబడింది.

**5:13 "వారు ఇంటింటా తిరుగులాడుచు"** వితంతువులు రోజువారీ సంరక్షణలో మరియు వేర్వేరు చర్చిల సభ్యులకు వారపు ఆహారాన్ని పంపిణీ చేయడానికి (సమాజమందిరములలో చేసినట్లు) సహాయపడి ఉండవచ్చు. విశ్వాసులను పరామర్శించటానికి వారు ఇంటింటికి వెళ్లి ఉండవచ్చు.

▣ **"పుకారులు మరియు బద్ధకురాండ్రులు"** మొదటి పదాన్ని 3 యోహాను 10 లో చర్చి నాయకుడిపై తప్పుడు ఆరోపణలలో ఉపయోగించబడినది. తీతుకు 1:11లో సమస్య స్పష్టంగా నిర్వచించబడింది. సమస్య వట్టి గాసిప్ కాదు, విరోధమైన సిద్ధాంతము!

రెండవ పదాన్ని అపోస్తలుల కార్యములు 19:19లోని మాయాజాలం లేదా వశీకరణం(చేతబడి)లో ఉపయోగించబడింది. ఏదేమైనా, ఈ సందర్భంలో ఇది పరులజోలికిపోవు (NJB "జోక్యం చేసుకొనేవారు") మహిళలకు వర్తిస్తుంది.

▣ **"చెప్పడానికి సరైనవి కాని విషయాల గురించి మాట్లాడడం"** కాపరిత్వ లేఖల ఉద్దేశంలో, యువతులు అబద్ధ బోధకులచే మోసగించాబడ్డారు (చూ. 2 తిమోతి 3:5-7), వారు ఇంటింటా గృహ కూడికలలో లేదా ఒక క్రైస్తవ గృహిణి నుండి క్రైస్తవ గృహిణికి

తప్పుడు బోధలను వ్యాప్తి చేసి ఉండవచ్చు (చూ. తీతుకు 1:11). అందువల్ల పౌలు వారిని గృహ సంఘాల్లో (గృహ కూడికలలో) బహిరంగంగా మాట్లాడటానికి అనుమతించలేదు (చూ. 1 తిమోతి 2:9-15) మరియు వారిని చర్చి సహాయకులుగా కూడా అనుమతించలేదు.

**5:14 "కాబట్టి యౌవన స్త్రీలు వివాహము చేసుకొవలెనని నేను కోరుచున్నాను"** వివాహం (వీరికి రెండవ వివాహం) చెడుకాదు లేదా తక్కువ ఆధ్యాత్మికం కాదు (చూ. 1 కొరింథీ. 7:8, 39-40). గృహనిర్మాణం అనేది దైవిక పిలుపు (చూ. 1 తిమోతి 2:15).

▣ **"నిందించుటకు విరోధికి అవకాశము ఇయ్యకుండవలెను"** ఇక్కడ "విరోధి" ఏకవచనంలో ఉంది; ఇది ఈ క్రింది వాటిని సూచించవచ్చు

1. సాతాను (చూ. 1 తిమోతి 5:15)
2. క్రైస్తవ వ్యతిరేక అన్యమత పౌరుగువారు(NJB, ఫుట్నోట్, *జెరోం బిబ్లికల్ కామెంటరీ* (*Jerome Biblical Commentary*), పేజి. 356)
3. అబద్ధ బోధకులు (చూ. 2 తిమోతి 3:6-7)

లైంగికంగా చురుకుగా ఉండే ఈ వితంతువులు సాతాను దాడికి మరియు మొత్తం సమాజం నుండి విమర్శలకు (విశ్వాసులు మరియు అవిశ్వాసులు) రెండింటికీ తలుపు తెరిచారు.

సందర్భం అనే పదం "యుద్ధభూమి" లేక "ముఖ్య స్థావరం" (చూ. రోమా 7:8,11) అనే పదాల సైనిక పదములు. భౌతిక శరీరం చెడ్డది కాదు, కానీ శోధనల యొక్క యుద్ధభూమి చెడ్డది. మానవ లైంగికత సమస్య కాదు. దేవుడు ఇచ్చిన హద్దులు దాటి దేవుడు ఇచ్చిన మంచి వస్తువులను పడిపోయిన మానవులు తీసుకోవటం సమస్య.

**5:15 "ఇంతకుముందే కొందరు త్రోవనుండి తొలగిపోయి సాతానును వెంబడించినవారైరి"** 6 లేదా 13వచనాలలో పేర్కొన్న వితంతువు వంటి ఒక నిర్దిష్ట సంఘటనకు సంబంధించినది. అబద్ధ బోధకులు ఈ యువ వితంతువులను సర్రోగేట్ స్పీకర్లుగా లక్ష్యంగా చేసుకున్నారు (వారికి కొంతమంది మగ నాయకులు ఉన్నారు, చూ. 1 తిమోతి 1:20). అబద్ధ బోధకుల వెనుక దుష్టుని చర్య ఉంది. 1 తిమోతి 3:6 వద్ద ప్రత్యేక అంశం: సాతాను చూడండి.

**5:16 "అయితే"** ఇది మొదటి శ్రేణి షరతులతో కూడిన వాక్యము. క్రైస్తవ కుటుంబాలు తమ కర్తవ్యాన్ని చేయాలని పౌలు కోరుకుంటున్నాడు (వర్తమాన క్రియాశీల ఆదేశము). కుటుంబం లేనివారికి అతను అందించాలనుకుంటున్నాడు (చూ. 1 తిమోతి 5:4,8). ప్రత్యేక అంశము: సాతాను (SPECIAL TOPIC: SATAN)ను చూడండి.

| | |
|---|---|
| **NASB** | **"విశ్వాసురలైన యే స్త్రీ ఇంటనైనను"** |
| **NKJV** | **"విశ్వాసియైన ఏ స్త్రీ లేక పురుషుడైన"** |
| **NRSV** | **"విశ్వాసియైన ఏ స్త్రీ అయిన"** |
| **REV, REB** | **"ఏ క్రైస్తవ స్త్రీ అయిన"** |
| **NJB** | **"విశ్వాసి అయిన స్త్రీ"** |

లేఖన భాగ వేరియంట్ స్పష్టంగా ఉంది.

1. *పిస్టే, pistē* – విశ్వాసియైన మహిళ MSS א, A, C, F, G, P
2. *పిస్టొస్, pistos* – విశ్వాసియైన పురుషుడు, కొన్ని పాత లాటిన్ మరియు వల్గేట్ MSS మరియు అగస్టిన్ వాడిన గ్రీకు లేఖన భాగములు
3. *పిస్టొస్ ఇ పిస్టే, pistos ē pistē* – విశ్వాసులైన స్త్రీ పురుషులు, MS D మరియు ఇంకా అనేక చిన్నపాటివి
4. *పిస్టాస్, pistas* – విశ్వాసులైన మహిళలు , కొన్ని పాత లాటిన్ మరియు వల్గేట్ MSS

UBS4 #1 కి "B" rating (సుమారుగా ఖచ్చితం అని) ఇచ్చింది.

▣ **"సంఘం"** 1 తిమోతి 3:15 వద్ద గమనికను 1 తిమోతి. 3:5 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

## NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 5:17-22

**[17]బాగుగా పాలనచేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు సన్మానమునకు పాత్రులముగా ఎంచవలెను. [18]ఇందుకు నూర్చెడి ఎద్దు మూతికి చిక్కము వెయ్యవద్దు అని లేఖనము చెప్పుచున్నది. మరియు పనివాడు తన జీతమునకు పాత్రుడు. [19]ఇద్దరు ముగ్గురు సాక్షులు ఉంటేగాని పెద్దమీద దోషారోపణ అంగీకరింపకుము. [20]ఇతరులు భయ-పడునిమిత్తము పాపము చేయువారిని అందరి ఎదుట గద్దింపుము. [21]విరోధబుద్ధితో నైనను పక్షపాతముతోనైనను ఏమియు చేయక, నేను చెప్పిన ఈ సంగతులను గైకొనవలెనని దేవుని యెదుటను, క్రీస్తు యేసు యెదుటను, ఏర్పరచబడిన దేవదూతల యెదుటను నీకు ఆనబెట్టుచున్నాను. [22]త్వరపడి ఎవనిమీదనైను హస్తసనిక్షేపణము చేయకుము. పరుల పాపములలో పాలివాడవై యుండకుము. నీవు పవిత్రుడవుగా ఉండునట్లు చూచుకొనుము.**

**5:17 "పెద్దలను"** (*ప్రేస్బుటేరోస్, presbuteros*) అనే పదం పాత నిబంధన లో నాయకత్వం యొక్క హోదాకు వాడబడింది మరియు "పర్యవేక్షకుడు" (*ఎపిస్కోపోస్, episkopos,* చూ. 1 తిమోతి 3:1) అనేది గ్రీకు నగర-రాష్ట్ర నాయకత్వంలో వాడబడే పదం. ఈ రెండు పదాలు నూతన నిబంధనలో పర్యాయపదాలుగా ఉపయోగించబడ్డాయి (చూ. అపోస్తలుల కార్యములు 20:17, 28 మరియు 1 పేతురు 5:1-2, ఇక్కడ "పెద్ద" అనే పదం పాస్టర్లు గురించి ఉపయోగించబడింది మరియు తీతుకు 1:5,7 లో పెద్ద మరియు పర్యవేక్షకుడు అనే పదాలు అదే నాయకుడు కొరకు ఉపయోగించబడ్డాయి).

దైవిక సంఘ రాజకీయాలను స్థాపించడానికి నూతన నిబంధన ఉపయోగించబడదు. ఇది మూడు అభివృద్ధి చెందిన రూపాలను నమోదు చేస్తుంది.

1. ఎపిస్కోపాలియాన్ (యాకోబు అధీకృత నాయకుడిగా ఉన్నాడు)
2. ప్రేస్బిటేరియన్ (కొంతమంది పెద్దల గుంపు సమీక్షించువారు)
3. కాంగ్రిగేషనల్ (సమాజం వోటు వేసి  ఎన్నిక చేసుకొన్నా వారు)

ఇక్కడ మరియు అపోస్తలుల కార్యములు 20:17 మరియు తీతుకు 1:5 లోని ఉన్న బహువచ్చును బహుశా ఇంటి సంఘుల గూర్చి అయి ఉండవచ్చు. ఆది సంఘముకి మూడవ శతాబ్దం వరకు ప్రత్యేక భవనాలు లేవు. విశ్వాసులందరికీ వసతి కల్పించేంత పెద్ద ఇల్లు ఏదీ లేదు, అందువల్ల, పెద్ద నగరాల చుట్టూ ఉన్న వివిధ క్రైస్తవ గృహాలవారు క్రైస్తవ సమాజం యొక్క సాధారణ సమావేశాలకు తలుపులు తెరిచారు.

అనేక గృహ సంఘులతో కూడిన నగరం యొక్క నాయకత్వం ఎలా నిర్వహించబడిందో ఖచ్చితంగా తెలియదు. చర్చి పెరిగేకొద్దీ సంస్థ అవసరం ఏర్పడింది. ఆ సంస్థ యొక్క రూపం నాయకుల దైవభక్తి వలె కీలకమైనది కాదు.

▣ **"రెట్టింపు సన్మానమునకు పాత్రులము"** ఇది వర్తమాన నిష్క్రియాత్మక ఆదేశము. ఇది జీతం (చూ. గలతి. 6:6) లేదా గౌరవాన్ని సూచిస్తుంది (చూ. 1 థెస్సలొనీక. 5:12-13). 1 తిమోతి 5:18 యొక్క సందర్భం జీతాన్ని సూచిస్తుంది.

▣ **"విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని"** పెద్దలు కొత్త నిబంధనలోని ఎల్లప్పుడూ బహువచనములో ప్రస్తావించబడ్డారు, ఇది ఎఫెసీ. వంటి పెద్ద నగరాల్లోని అనేక స్థానిక గృహ చర్చిలను సూచిస్తుంది (చూ. అపోస్తలుల కార్యములు 20:17ff). కాపరి ప్రసంగించడంతో పాటు బోధించగలిగి ఉండాలి (చూ. 1 తిమోతి 3:2; 2 తిమోతి 2:24; ఎఫెసీ. 4:11).

కొంతమంది నాయకులకు ఒక ఆధ్యాత్మిక వరము, మరొకరికి మరొక ఆధ్యాత్మిక వరాలు ఉంటాయి. నాయకులు వారి బహుమతిపై దృష్టి పెట్టాలి మరియు మందగించకుండా ఇతర ప్రతిభావంతులైన క్రైస్తవులను అనుమతించాలి. కొంతమంది విశ్వాసులు నాయకత్వం గూర్చి తరచూ అనేక విధాలుగా అద్భుతమైన వరాలు ఇవ్వబడ్డారు. అనేక రంగాలలో పనిచేసే వారికి వారి ప్రయత్నాలకు ప్రతిఫలమివ్వాలి మరియ వారి అసమర్థత ప్రాంతాలలో సంఘముచే రక్షించబడాలి. మన సభ్యుల వరాలను బట్టి క్రీస్తు శరీరముగా మనము సంతోషించాలి, కాని మనము ఒకరికొకరం ఎంతో అవసరమని గుర్తుంచుకోవాలి (చూ. 1 కొరింథీ. 12:7)!

**5:18 "లేఖనము చెప్పుచున్నది"** ఈ వ్యాక్యము ద్వితియోపదేశకాండము 25:4లోనిది, ఇది 1 కొరింథీ. 9:6-7,14లో కూడా పేర్కొనబడింది. 1 తిమోతి 5:18 యొక్క ప్రత్యేకత ఏమిటంటే, లూకా 10:7 ("పనివాడు జీతానికి పాత్రుడు") లో క్రోడీకరించబడిన నూతన నిబంధన వ్యాక్య వలె పాత నిబంధన వ్యాక్య కూడా చేయబడింది. ఇది పాత నిబంధన యొక్క ప్రేరణ గురించి మాత్రమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న నూతన నిబంధన యొక్క సమానత్వం గురించి కూడా పౌలు అభిప్రాయాన్ని చూపిస్తుంది (పౌలు రచనలకు పేతురు ఇదే పనిని ఎలా చేసాడో గమనించండి, చూ. 2 పేతురు 3:15-16).

చెల్లింపు నాయకత్వం యొక్క భావనను పౌలు ధృవీకరించడం చాలా ఆసక్తికరంగా ఉంది.

1. తన యూదు వారసత్వాన్ని అనుసరించి, సాధారణంగా అతను బోధించిన వారి నుండి డబ్బు తీసుకోలేదు (ఫిలిప్పీ మరియు థెస్సలోనికా మినహాయింపులు).
2. పౌలుపై దాడి చేయడానికి అబద్ధ బోధకులు ఈ విషయాన్ని ఉపయోగించారు (కొరింథులో ఉన్నట్లుగా, చూ. 2 కొరింథీ. 11:7-9; 12:13).
3. ఈ సంక్షిప్త ప్రకటన మరియు అబద్ధ బోధకుల బోధనతో కొంత సంబంధం ఉంది, కానీ ఖచ్చితంగా చెప్పబడలేదు.

**5:19 "ఇద్దరు ముగ్గురు సాక్షులు ఉంటేగాని పెద్దమీద దోషారోపణ అంగీకరింపకుము"** ప్రతికూల వాక్యముతో, ఇది ఒక వర్తమాన మధ్య ఆదేశము. సాధారణంగా "ప్రక్రియలో ఉన్న ఒక చర్యను ఆపండి" అని దీని అర్థం. ఇది అబద్ద బోధకుల వల్ల కలిగే గందరగోళం మరియు ఆరోపణలను ప్రతిబింబిస్తుంది.

ఈ భావన మోషే రచనల నుండి వచ్చింది (చూ. సంఖ్యాకాండము 35:30; ద్వితీయోపదేశకాండము 17:6; 19:15).

**5:20 "పాపము చేయుచూ ఉన్న వారిని"** వర్తమాన క్రియాశీల అసమాపకమును గమనించండి. ఈ సందర్భంలో ఇది పాపంను కొనసాగించే నాయకులను సూచిస్తుంది (చూ. 1 కొరింథీ. 3:10-15). ఇది తప్పనిసరిగా ఒక్కసారితో అయ్యే పని కాదు. పాపంను కొనసాగించే విశ్వాసులతో వ్యవహరించడానికి సరైన విధానాలను పౌలు సూచించాడు. రోమా 16:17-18; 1 కొరింథీ. 5; గలతీ. 6:1-5; 1 థెస్సలొనీక. 5:14; 2 థెస్సలొనీక. 3:6-15; 1 తిమోతి 1:20; 5:19-20; మరియు తీతుకు 3:10-11.

▣ **"ఇతరులు భయపడునిమిత్తము పాపము చేయువారిని అందరి ఎదుట గద్దింపుము"** ఇది బహిరంగంగా మాట్లాడటం గూర్చి చెప్తుంది (అంటే, ఇతర పెద్దల ముందు లేదా మొత్తం చర్చి ముందు) క్రమశిక్షణా చర్యలు (చూ. గలతి. 2:14; యాకోబు 5:16) కొంతమంది పెద్దలు ఈ క్రింది పనులు చేసిన పెద్దలపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు

1. వారి అధికారాన్ని మితిమీరారు
2. అబద్దబోధను ప్రోత్సహించారు
3. ఇతర అనుచిత చర్యలకు పాల్పడ్డారు

కాపరత్వ లేఖలలో "మందలింపు" అనేది ఒక సాధారణ పదం (చూ. 2 తిమోతి 4:2; తీతుకు 1:9,13; 2:15).

"మిగిలినవి" ఈ క్రింది వాటిని సూచించవచ్చు

1. ఇతర ఇంటి సంఘులను
2. ఇతర స్థానిక పెద్దలు
3. ఇతర విశ్వాసులు

**5:21 "ఈ సంగతులను గైకొనవలెనని దేవుని యెదుటను, క్రీస్తు యేసు యెదుటను, ఏర్పరచబడిన దేవదూతల యెదుటను నీకు ఆనబెట్టుచున్నాను"** ఈ బలమైన ప్రమాణం కాపరిత్వ లేఖలలో చాలాసార్లు కనుగొనబడింది (చూ. 1 తిమోతి 5:21; 6:13; 2 తిమోతి 4:1; మరియు 2 తిమోతి 2:14 లో సంబంధిత అర్థంలో). పౌలు తన బోధల యొక్క అధికారం మరియు మూలం పట్ల ఖచ్చితముగా ఉన్నాడు.

▣ **"ఏర్పరచబడిన దేవదూతల"** పరిశుద్ధాత్మకు బదులుగా "ఎంచుకున్న దేవదూతలు" ప్రస్తావించటం కొంత ఆశ్చర్యకరం. ఇది ఈ క్రింది అర్థంలో ఉపయోగించబడుతుంది

1. దేవుడు ఎన్నుకున్న ప్రజలకు సేవ చేసేవారు మరియు వారితో ఉన్నవారు (చూ. కీర్తన 138:1; 1 కొరింథీ. 4:9; మత్తయి 18:10; లూకా 9:26; మరియు హెబ్రీ. 1:14)
2. దేవుని సింహాసనం దగ్గర ఉన్న ప్రత్యేక దేవదూతలు ఆయన ఉనికితో ప్రత్యేకంగా సంబంధం కలిగి ఉన్నారు (రబ్బినికల్ సాహిత్యంలో, అయన సన్నిధిలోని ఏడు దేవదూతలు)

ఈ పదబంధం సాతానుకు ప్రత్యక్ష విరుద్ధంగా ఉంది (చూ. 1 తిమోతి 5:15).

▣ **"విరోధ బుద్ధితోనైనను పక్షపాతముతోనైనను ఏమియు చేయక, నేను చెప్పిన ఈ సంగతులను గైకొనవలెనని"** తిమోతికి ఇష్టమైనవారు అంటూ ఉండకూడదు లేదా ఎవరిమీదా పగను పెంచుకోకూడదు! "నిర్వహించు" అనేది పదం "కాపాడుట" అనే గ్రీకు పదం. దేవుడు మనలను (చూ. 2 థెస్సలొనీక. 3:2; యూదా 1:24) మరియు మన వారసత్వాన్ని కాపాడుతున్నట్టుగా (చూ. 1 పేతురు 1:4-5), మనం ఆయన సత్యాన్ని కాపాడుకోవాలి! అబద్ధ బోధన నుండి కూడా మనల్ని మనం కాపాడుకోవాలి (చూ. 2 తిమోతి 4:15; 2 పేతురు 3:17; 1 యోహాను 5:21).

ఒడంబడిక పరస్పరతను గమనించండి: దేవుడు మనలను కాపాడుతాడు/సంరక్షిస్తాడు; విశ్వాసులు ఆయన సత్యాన్ని మరియు తమను తాము కాపాడుకోవాలి/సంరక్షించాలి! తిమోతికి ఇవ్వబడిన ఈ ఆజ్ఞ ఒక ఉన్నత సమూహం లేదా ప్రత్యేక జ్ఞానం లేదా ప్రత్యేక స్వేచ్ఛ అని చెప్పుకునే అబద్ధ బోధకులు చూపిన అభిమానవాదం మరియు పక్షపాతానికి సంబంధించినది అయి ఉండవచ్చు.

**5:22 త్వరపడి ఎవనిమీదనైను హస్తసనిక్షేపణము చేయకుము"** ఈ వాక్యానికి మరో మూడు వర్తమాన క్రియాశీల ఆదేశాలుగా ఉన్నాయి. ఇది రెండు విధాలుగా వివరించబడింది: (1) అభిషేకమును సూచిస్తుంది (చూ. 1 తిమోతి 3:10; 4:14) లేదా (2) పశ్చాత్తాప పడిన పెద్దలను అంగీకరించడం మరియు తిరిగి స్థాపించడాన్ని సూచిస్తుంది (చూ. 1 తిమోతి 5:20). రెండవది 24 మరియు 25 వ వచనాల సందర్భానికి మరియు అబద్ధ బోధకుల చారిత్రక సందర్భానికి ఉత్తమంగా సరిపోతుంది. 1 తిమోతి 4:14 వద్ద ప్రత్యేక అంశం: హస్తనిక్షేపణ (SPECIAL TOPIC: LAYING ON OF HANDS)ను చూడండి.

▣ **"పరుల పాపములలో పాలివాడవై యుండకుము"** ఇది (1) చాలా త్వరగా ఆజ్ఞాపించడాన్ని సూచిస్తుంది (చూ. 1 తిమోతి 3:6) లేదా (2) పెద్దలను నాయకత్వానికి చాలా త్వరగా పునరుద్ధరించడం. సంఘములోకి చొరబడిన అబద్ధ బోధకుల కార్యకలాపాలు ఈ సందర్భంలో ఉన్నాయి అని గుర్తుంచుకోండి. మన చర్యలను కొందరు ఇతరుల లోపాలను ధృవీకరించడం లేదా ఆమోదించడం అని అర్థం చేసుకోవచ్చు (చూ. 2 యోహాను 11).

▣ **"నీవు పవిత్రుడవుగా ఉండునట్లు చూచుకొనుము"** ఇది అక్షరాలా "మిమ్మల్ని మీరు స్వచ్ఛంగా ఉంచుకోండి" అని అర్థం (వర్తమాన క్రియాశీల ఆదేశము, చూ. 1 తిమోతి 4:12; 5:2). పాపం అనేది

1. ఒక వైఖరి
2. ఒక చర్య
3. ఒక సాంగత్యం

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 5:23**

**[23]ఇక మీదట నీళ్ళేత్రాగక నీ కడుపు జబ్బు నిమిత్తమును తరచుగా వచ్చు బలహీనతల కోసరమును ద్రాక్షారసము కొంచెముగా పుచ్చుకోనుము.**

**5:23 "ఇక మీదట నీళ్ళేత్రాగక"** తిమోతికి ఇది తల్లితండ్రులు ఇచ్చే సందేశం వంటిది ఇది (NET బైబిల్, పేజి. 2182, #14). మె వాక్యముతో ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము. "ప్రక్రియలో ఉన్న ఒక చర్యను ఆపండి" అని దీని అర్ధం. దినచర్యలను మార్చుకొమ్మని పౌలు తిమోతికి ఒత్తిడి చేస్తున్నాడు. 1 తిమోతి 5:22లో "నిన్ను పవిత్రంగా ఉంచుకో" అనే ఆజ్ఞను మద్యపానాన్ని తీసుకోవటం ద్వారా ప్రభావితం కాదు! లేఖనాలకు అతీతముగా ఉన్న మతశాఖాపరమైన ఆచారాలతో జాగ్రతగా ఉండండి.

తిమోతి పూర్తిగా ద్రాక్షరసం నుండి దూరంగా ఉన్నాడు. సంఘ నాయకుడు తక్కువ మోతాదులో ద్రాక్షరసం తీసుకోవటం సమస్య కాదని పౌలు పేర్కొన్నాడు. ప్రారంభ మధ్యధరా ప్రపంచం ప్రజలు ప్రతిరోజు ద్రాక్షరసం తాగుతారని మనం గుర్తుంచుకోవాలి. దీని అర్ధం (1) నీటిని శుద్ధి చేయడానికి కొద్దిగా పులియబెట్టిన ద్రాక్షరసం కలుపుతారు లేదా (2) మీ కడుపు పనిచేయటానికి ఎప్పటికప్పుడు కొద్దిగా ద్రాక్షరసం త్రాగాలి. ద్రాక్షరసం సమస్య కాదు; పడిపోయిన మానవజాతి దుర్వినియోగమే సమస్య. బైబిల్ మత్తుకు వ్యతిరేకంగా పరుగెత్తుతుంది (చూ. సామెతలు 23:29-35; యెషయా 5:11,22; 28:1-8), కానీ పూర్తిగా సంయమనం(నిషేధం) పాటించదు (చూ. 1 తిమోతి 3:3,8). నేడు మన దినాల్లో మరియు సమాజంలో సంపూర్ణ సంయమనం ఆధ్యాత్మిక భావనలకు సంబంధించినది ఇది రోమా 14:1-15:13; 1 కొరింథీ. 8 మరియు 10:23-33 లో కనిపిస్తుంది). ఏదేమైనా, విశ్వాసులు అన్ని రకాల సన్యాసాలను ఎదిరించాలి (చూ. కొలస్సీ. 2:20-23)!. 1 తిమోతి 3:3 వద్ద ప్రత్యేక అంశం: మద్యపానం మరియు మద్యపాన దుర్వినియోగం యెడల బైబిల్ వైఖరిని చూడండి.

▣ **"నీ కడుపు జబ్బు నిమిత్తమును తరచుగా వచ్చు బలహీనతల కోసరమును"** ఈ రెండు వేర్వేరు వివరణాత్మక పదబంధాలా లేదా అవి ఒక సమస్యను సూచిస్తున్నాయా? ఈ వచనం తిమోతి శారీరకంగా బలహీనమైన వ్యక్తి అని సూచిస్తుందా? తిమోతి పని సవాలుతో కూడినది మరియు కష్టంగా ఉంటుంది. అతను శారీరకంగా కూడా బలహీనంగా ఉంటే, అది అతన్ని మరింత అద్భుతమైన రోల్ మోడల్ గా మరియు గొప్ప వ్యక్తిగా చేస్తుంది.

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 5:24-25**

**24కొందరి పాపములు తేటగా బయలుపడి న్యాయపు తీర్పునకు ముందుగా నడుచుచున్నవి, మరికొందరి పాపములు వారి వెంట వెళ్లుచున్నవి. 25అటువలె మంచి కార్యములు తేటగా బయలుపడుచున్నవి, బయలుపడనివి దాచబడనేరావు.**

**5:24-25** ఈ వచనాలు 1 తిమోతి. 5:22లో హెచ్చరికతో సంబంధం కలిగి ఉండవచ్చు. వారి ఫలాల బట్టి మీరు వారిని తెలుసుకుంటారు (మత్తయి 7). ఈ సందర్భంలో పౌలు తప్పుడు ఉపాధ్యాయులను మరియు నిజమైన ఉపాధ్యాయులను ఉద్దేశించాడు. వారి బోధనలు మరియు జీవనశైలి (అవి స్పష్టంగా కనిపించే పాపాలు) బట్టి తెలుస్తారు మరియు ఇతర పాపాలు (అనగా, దాచిన పాపాలు లేదా వైఖరులు / ఉద్దేశ్యాలు) తీర్పు రోజున తెలియపరచబడతాయి.

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. 5వ అధ్యాయంలో చెప్పబడిన స్థానిక సంఘాలలో జీతము తీసుకునే పనివారి స్థానాలను జాబితా చెయ్యండి?
2. సంఘము నుండి సహాయము పొందే నిజమైన విధవరాండ్ర అర్హతలను లిస్టు చెయ్యండి?
3. 1 తిమోతి 3 కి, 7,8 మరియు 14 వచనాలు ఎలా సంబంధం కలిగి ఉన్నాయి?
4. 24 మరియు 25వ వచనాలకు 20వ వచనం ఎలా సంబంధం కలిగి ఉంది?
5. బైబిలు మందును పూర్తిగా నిరాకరించిందా?

# I తిమోతి 6

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇతరులపట్ల విధులు | సంఘు సభ్యులను చూచుకొనుట | | విశ్వాసులపట్ల బాధ్యతలు | బానిసలు |
| (5:1-6:2a) | 6:1-2 | (5:1-6:2a) | (5:1-6:2a) | 6:1-2a |
| తప్పుడు బోధ మరియు నిజమైన సంపద | లోపము మరియు దురాశ | తుది సూచనలు | తప్పుడు బోధన మరియు నిజమైన ధనికత్వం | నిజమైన బోధకుడు మరియు తప్పుడు బోధకుడు |
| 6:2b-10 | | 6:2b-10 | 6:2b-5 | 6:2b-10 |
| | 6:3-10 | | | |
| విశ్వాసం యొక్క మంచి పోరాటము | మంచి ఒప్పుకోలు | | వ్యక్తిగత సూచనలు | తిమోతి యొక్క పిలుపును గుర్తుచేయుట |
| 6:11-16 | 6:11-16 | 6:11-16 | 6:11-16 | 6:11-16 |
| | ధనికులకు సూచనలు | | | ధనిక క్రైస్తవులు |
| 6:17-19 | 6:17-19 | 6:17-19 | 6:17-19 | 6:17-19 |
| | విశ్వాసమును కాచుకొనుట | | | తుది హెచ్చరిక మరియు ముగింపు |
| 6:20-21a | 6:20-21 | 6:20-21a | 6:20-21a | 6:20-21 |
| 6:21b | | 6:21b | 6:20b | |

### మూడవ పఠణ చక్రం I ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)

*అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి

## సందార్భానుసారమైన అంతర్దృష్టి

A. అబద్ధ బోధకుల అంశం తిరిగి వస్తుంది (చూ. 1 తిమోతి 1:3-11,19-20; 4:1-5; 6:3-11,17-19). ఈ మొత్తం లేఖ మతవిశ్వాసులు లేవనెత్తిన సిద్ధాంతపరమైన మరియు నైతిక సమస్యల వల్ల కలిగే సమస్యలను పరిష్కరిస్తుంది.

B. 1-2 వచనాలు సరైన స్థలంలో లేవని అనిపిస్తుంది, కాని అవి బహుశా క్రైస్తవ బానిసల గురించి వారి కొత్త హక్కులు మరియు స్వేచ్ఛలకు మరియు అబద్ధ బోధకుల సందేశాలకు సంబంధించినవి. UBS[4] మరియు TEV రెండూ పుస్తకంలోని ఈ విభాగం యొక్క నిర్మాణాన్ని చర్చిలోని వివిధ సమూహాలతో ఎలా వ్యవహరించాలో పౌలు తిమోతికి ప్రోత్సహిస్తున్నట్లు చూస్తున్నాయి.

   1. వృద్ధులు మరియు స్త్రీలు (1 తిమోతి 5:1-2)
   2. వితంతువులు (1 తిమోతి 5:3-11)
   3. పెద్దలు (1 తిమోతి 5:17-25)
   4. బానిసలు (1 తిమోతి 6:1-2)

C. ఆశ్చర్యకరంగా 1 తిమోతి వ్యక్తిగత శుభాకాంక్షలతో ముగియదు. పౌలు ఇతర నగరాలన్నిటి కంటే ఎఫెసులో ఎక్కువ కాలం ఉన్నాడు, మంచి సువార్త ఫలితాలను పొందాడు. ఈ నగరంలో అనేకమైన నమ్మకమైన విశ్వాసులు ఆయనకు తెలుసు. తిమోతిని మాత్రమే ఎందుకు పలకరించాలి?

లేఖ స్పష్టంగా సమావేశమైన చర్చికి లేదా ఇంటి చర్చిలలో చదవడానికి ఉద్దేశించబడింది ("మీరు" 1 తిమోతి 6:21లో బహువచనం). అయినప్పటికీ, ఇది అతని అపోస్తలత్వ సర్రోగేట్ (ఆత్మీయ పుత్రుడు) అయిన తిమోతికి ప్రత్యేకంగా సలహాలు మరియు సూచనలతో కూడిన వ్యక్తిగత లేఖ.

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 6:1-2**

**[1]దేవుని నామమును ఆయన బోధయు దూషింపబడకుండునట్లు దాసత్వమను కాడిక్రింద ఉన్నవారందరును, తమ యజమానుడు పూర్ణమైన ఘనతకు పాత్రులని ఎంచవలెను. [2]విశ్వాసులైన యజమానులుగల దాసులు తమ యజమానులు సహోదరులని వారిని తృణీకరింపక, తమ సేవాఫలము పొందువారు విశ్వాసులను ప్రియులై యున్నారని మరి యెక్కువగా వారికి సేవచెయవలెను; ఈ సంగతులు బోధించుచు వారిని హెచ్చరించుము.**

**6:1 "దాసత్వమను కాడిక్రింద ఉన్నవారందరును"** క్రైస్తవత్వం బానిసత్వానికి సంబంధించి తన నాటి సంస్కృతికి అనుగుణంగా ఉంది. రోమన్ ప్రపంచంలో మూడింట రెండొంతుల మంది బానిసలు. సువార్తలోని సత్యం, న్యాయం మరియు దేవుని ప్రేమ కాలక్రమేనా బానిసత్వాన్ని అంతం చేశాయి. ఆ సాంస్కృతిక పరిస్థితిని హింసాత్మకంగా పడగొట్టడానికి బదులుగా వారి సాంస్కృతిక పరిస్థితులను మానవ వైఖరితో ఎదుర్కోవటానికి పౌలు ఎంచుకున్నాడు (అతను మహిళల సామాజిక పాత్రను చేసినట్లే).

**ప్రత్యేక అంశం: బానిసలకు పౌలు యొక్క సూచనలు (SPECIAL TOPIC: PAUL'S ADMONITIONS TO SLAVES )**

## ప్రత్యేక అంశం: బానిసలకు పౌలు యొక్క సూచనలు

1. సంతృప్తిగా ఉండండి, కానీ స్వేచ్ఛ కోసం అవకాశం లభిస్తే, దానిని అందిపుచ్చుకొండి (1 కొరింథీ. 7:21-24).
2. క్రీస్తులో దాసుడని లేదా స్వతంత్రుడని లేదు (గలతి. 3:28; కొలస్సీ.3:11; చూ. 1 కొరింథీ. 12:13).
3. యెహోవా కొరకు పని చేయండి; అతను తిరిగి ప్రతిఫలమిచ్చును (ఎఫెసీ. 6:5-9; కొలస్సీ.3:22-25; చూ. 1 పేతురు 2:18-20).
4. క్రీస్తులో దాసులు సోదరులుగా మరెదరు (1 తిమోతి 6:2; ఫిలేమోను 1:16-17).
5. దైవిక దాసులు దేవునికి గౌరవం తెచ్చెదరు (1 తిమోతి 6:1; తీతుకు 2:9).

బానిసల యజమానులకు పౌలు చేసిన ఉపదేశము:

క్రైస్తవ బానిసలు మరియు బానిస యజమానులు ఒకే యజమానుని కలిగి ఉన్నారు; అందువల్ల, వారు ఒకరినొకరు గౌరవంగా పరిగణించుకోవాలి (ఎఫెసీ. 6:9; కొలస్సీ. 4:1).

మొదటి శతాబ్దపు ప్రపంచానికి మూలస్థంభంగా ఉన్న సాంస్కృతిక విషయలలో (పితృస్వామ్య సంస్కృతి వంటివి) బానిసత్వం ఒకటి. నూతన నిబంధన ఈ రెండు అంశములను సవాలు చేయలేదు. ఏదేమైనా, సువార్త యొక్క సత్యాలు, కాలక్రమేణా సంస్కృతి యొక్క ఈ అంశాలలో మార్పును చూపించాయి.

Copyright © 2014 Bible Lessons International

▣ **"తమ యజమానుడు పూర్ణమైన ఘనతకు పాత్రులని ఎంచవలెను"** స్పష్టంగా 1వ వచనం క్రైస్తవేతర యజమానులకు సేవ చేస్తున్న క్రైస్తవ బానిసలను సూచిస్తుంది, 2వ వచనం క్రైస్తవ యజమానులకు సేవ చేస్తున్న క్రైస్తవ బానిసలను సూచిస్తుంది. క్రైస్తవ బానిస విశ్వాసుల పట్ల, అవిశ్వాసుల పట్ల దేవునికి, యేసుక్రీస్తు సువార్తకు గౌరవం కలిగించే విధంగా వ్యవహరించాలి (చూ. ఎఫెసీ. 6:6-7). 1వ వచనం 3:2; 7; 10; 5:7,8,14; మరియు తీతుకు 2:5, అంటే "విమర్శలకు అవకాశం లేదు." ఇదే అధ్యాయంలో 1 తిమోతి 6:14 కూడా చూడండి.

**6:2 "విశ్వాసులైన యజమానులుగల దాసులు తమ యజమానులు సహోదరులని వారిని తృనీకరింపక"** ఇది అక్షరాలా ఇది "క్రిందికి/తక్కువగా చూడండి", ప్రతికూల వాక్యముతో వర్తమాన క్రియాశీల ఆదేశము. ఇది ఇప్పటికే ప్రక్రియలో ఉన్న చర్యను ఆపమని సూచిస్తుంది. ఈ వాక్యం విశ్వాసులైన మనం చేసే ప్రతీదీ క్రీస్తు నిమిత్తం అత్యున్నత నాణ్యత కలిగి ఉండాలి అనే సిద్ధాంత భావనకు సంబంధించినది (చూ. 1 కొరింథీ. 10:31; ఎఫెసీ. 6:6-7; కొలస్సీ. 3:17; 1 పేతురు 4 :11).

"యజమానులు" అనే పదం బానిస యొక్క యజమానికి సాధారణముగా వాడే పదము *కురియోస్* (*kurios*) కాదు, (చూ. ఎఫెసీ. 6:5, 9, 8; కొలస్సీ. 3:22; 4:1), కానీ *డేస్పోటేస్* (*despotēs*). ఇది సాధారణంగా తండ్రియైన దేవుడు మరియు కుమారుడైన దేవుని గురించి ఉపయోగించబడుతుంది, కాని కాపరిత్వ లేఖలలో ఇది తరచూ భూసంబంధమైన బానిస యజమానుల కోసం ఉపయోగించబడింది (చూ. 1 తిమోతి 6:1, 2; 2 తిమోతి 2:21; తీతుకు 2:9). బహుశా పౌలు వేరే లేఖకుడిని ఉపయోగించుకొని ఉండవచ్చు.

▣ **"ఈ సంగతులు బోధించుచు వారిని హెచ్చరించుము"** ఇవి రెండు వర్తమాన క్రియాశీల ఆదేశములు, ఇది నిరంతర బాధ్యతను సూచిస్తుంది (చూ. 1 తిమోతి 4:11). ఈ పదబంధం మునుపటి ఉపదేశాన్ని (చూ. NASB, NKJV) ముగించవచ్చు లేదా ఈ క్రింది వాటిని పరిచయం చేయవచ్చు (చూ. NRSV, TEV, NJB).

## NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 6:3-10

**3ఎవడైనను మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క హితవాక్యములను దైవభక్తికి అనుగుణ్యమైన బోధను అంగీకరింపక,**
**భిన్నమైన బోధను ఉపదేశించినయెడల 4వాడేమియు ఎరుగక తర్కములను గూర్చియు వాగ్వాదములను**
**గూర్చియు వ్యర్థముగా ప్రయాసపడుచు గర్వాంధుడగును. వీటి మూలముగా అసూయ కలహము దూషణలు**
**దురానుమానములును, 5చెడిపోయిన మనస్సు కలిగి సత్యహీనులై దైవభక్తి లాభాసాధనమనుకోను మనుష్యుల**
**వ్యర్థవివాదములను కలుగుచున్నవి. 6సతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనమై యున్నది.**
**7మనమీలోకములోనికి ఏమియు తేలేదు, దీనిలోనుండి ఏమియు తీసుకొని పోలేము. 8కాగా అన్నవస్త్రములు**
**గలవారమైన యుండి వాటితో తృప్తిపొందియుందము. 9ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలోను, ఉరిలోను,**
**అవివేక యుక్తములను హానికరములనైన అనేక దురాశాలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను**
**నాశనములోను ముంచివేయును. 10ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి**
**విశ్వాసమునుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తామే పొడుచుకోనిరి.**

**6:3 "అయితే"** ఇది  మొదటి శ్రేణి షరతులతో కూడిన వాక్యము (ఇది నిజమని భావించబడుతుంది) 1 తిమోతి 6:3 నుండి 1 తిమోతి 6:5 వరకు సాహిత్య సందర్భాన్ని కొనసాగించబడింది. పౌలు బోధలను తిరస్కరించిన అబద్ధ  బోధకులుఉన్నారు (చూ. 1 తిమోతి 1:3-7; 4:1-3).

▣ **"భిన్నమైన బోధను ఉపదేశించినయెడల"** *హెటేరోస్* (*heteros*) అనే గ్రీకు పదం ఇది, దీని అర్థం "మరొక రకమైన మరొకటి." యూదా చట్టబద్ధత మరియు గ్రీకు తత్వశాస్త్రం యొక్క కలయికయే అబద్ధ బోధన ఈ మాదిరిగానే కొలొస్సీయులు మరియు ఎఫెసీయులలో కనిపిస్తుంది.

▣ **"హితవాక్యములను అనుగుణ్యమైన బోధను అంగీకరింపక"** 1 తిమోతి 1:10 వద్ద గమనిక చూడండి.

▣ **"ఎవడైనను మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క"** హితవాక్యముల మూలం క్రీస్తు బోధనలు, అవి పౌలుకు ఇవ్వబడ్డాయని అని పౌలు నొక్కిచెప్పాడు. ఈ అబద్ధ బోధకులు క్రీస్తు మరియు ఆయన అపోస్తులుల బోధలను తిరస్కరించారు.

▣ **"దైవభక్తికి అనుగుణ్యమైన బోధను అంగీకరింపక"** 1 తిమోతి 2:2 వద్ద గమనిక చూడండి. క్రీస్తు బోధలు ఎల్లప్పుడూ దైవభక్తిని లక్ష్యంగా కలిగి ఉన్నాయి (చూ. 1 తిమోతి 3:16). ఈ అబద్ధ బోధకులు సత్యాన్ని జీవితం నుండి, పవిత్రీకరణ నుండి సమర్థతను, ఆదేశము (సువార్త దైవభక్తి, 1 తిమోతి 4:7 వద్ద ప్రత్యేక అంశం చూడండి) నుండి lనిశ్చయార్ధకమును (సువార్త సత్యం) వేరుచేయడానికి ప్రయత్నించారు. 2 తిమోతి 2:21 వద్ద ప్రత్యేక అంశం: నూతన నిబంధన పరిశుద్ధత/పవిత్రత చూడండి.  SPECIAL TOPIC: NEW TESTAMENT HOLINESS/SANCTIFICATION  చూడండి.

**6:4**

| | |
|---|---|
| **NASB, NRSV** | **"వ్యర్థముగా ప్రయాసపడుచు గర్వాంధుడగును"** |
| **NKJV, NJB** | **"అతను గర్వంతో ఉన్నాడు"** |
| **TEV** | **"అహంకారంతో ఉబ్బి ఉన్నాడు"** |

ఇది పరిపూర్ణ నిష్క్రియాత్మక నిశ్చయార్ధకము. ఈ పదం అహంకారం ద్వారా అక్షరాలా "పొగ చేత అంధత్వము" (చూ. 1 తిమోతి 3:6; 6:4; 2 తిమోతి 3:4). నూతన నిబంధనలో 1 తిమోతి 1:9 వద్ద **ప్రత్యేక అంశం: నూ.నిలో దుర్గుణాలు మరియు సద్గుణాలు (SPECIAL TOPIC: VICES AND VIRTUES IN THE NT)** చూడండి.

▣ **"తర్కములను గూర్చియు వాగ్వాదములను గూర్చియు వ్యర్థముగా ప్రయాసపడుచు గర్వాంధుడగును"** అబద్ధ  బోధకుల ఈ వ్యర్థమైన చర్చలలో తిమోతి పాల్గొనకూడదని తరచూ హెచ్చరించబడ్డాడు (చూ. 1 తిమోతి 1:3, 4; 4:7; 2 తిమోతి 2:14; 4:4; తీతుకు  1:14 ). నేడు ఇది ఎలా వర్తిస్తుందో అని నేను ఆశ్చర్యపోతున్నాను?

"వ్యాధిగ్రస్తమైన" అనే పదం అక్షరాలా "అనారోగ్యంతో ఉండటాన్ని" సూచిస్తుంది. ఇది ఏదో ఒక దానికోసం తీవ్రమైన కోరిక యొక్క రూపకంగా ఉపయోగించబడింది. ఈ తప్పుడు ఉపాధ్యాయులు దైవభక్తిని కోరుటలేదు, కాని ప్రత్యక్ష పరచబడని విషయాలు లేదా సత్యం

యొక్క పరిధిలో ఉన్న విషయాల గురించి రహస్యమైన జ్ఞానాన్ని కోరుకుంటున్నారు. వారు వాదనలు మరియు గర్వించదగిన విభజనలకు కారణమయ్యే వాలుగా ఉన్న సిద్ధాంతపరమైన సమస్యలపై వాదించాలనుకున్నారు.

నేను పెద్ద అవుతున్న కొద్దీ నాకు తెలియదు అని నేను తేసుకోనప్పుడు, నాకు తెలిసిన అవగాహనతో నేను సంతోషంగా ఉన్నాను! క్రైస్తవత్వం యొక్క ప్రధాన సత్యాలు స్పష్టమై ఉన్నాయి మరియు పునరావృతం చెయ్యబడ్డాయి! అయినప్పటికీ, మనం "అన్ని" వివరాలను మరియు చిక్కులను తెలుసుకోవటానికి ప్రయత్నించి  కష్టమైన, వాలుగాఉన్న, అపోకలిప్టిక్ మరియు ప్రవచనాత్మక భాగాల యొక్క అన్ని అనుమానాలతో వేదాంత గూడెను అల్లుతాము. క్రీస్తుతో మన సంబంధానికి బదులుగా మన వివరణాత్మక వ్యవస్థలలో ఉప్పొంగుతున్నాము. సూది బెజ్జము గుండా వెళ్ళడం ధనవంతుడి కంటే పిడివాద, క్రమమైన వేదాంతవేత్తకే కష్టం కావచ్చు !!

స్పష్టమైన సత్యాలను బోధించండి! ప్రేమలో క్రమాంతములను గురించి చర్చించండి! అందరి యెడల దయగలిగి ఉండండి! పరిపక్వత మనలను తక్కువ తీర్పుతీర్చు వారుగాను మరియు మరింత క్రీస్తులా చేస్తుంది.

**6:5 "చెడిపోయిన మనస్సు కలిగి"** వీటిలో (1) మొత్తం సందర్భం అబద్ధ బోధకులను సూచిస్తుంది లేదా (2) మొదటి కొన్ని వచనాలు వారిని సూచిస్తున్నాయి మరియు మిగిలినవి స్థానిక గృహ చర్చిలలో వారి బోధనల వల్ల కలిగే పరిణామాలను సూచిస్తున్నాయి (చూ. అరికియా మరియు హట్టన్, *ఏ హ్యాండ్ బుక్ ఆన్ పౌలస్ లెటర్స్ తు తిమోతి అండ్ టైటస్* (*A Handbook on Paul's Letters to Timothy and Titus*), UBS). యువ వితంతువులు మరియు కొంతమంది బానిసలు కూడా  (చూ. 1 తిమోతి 6:1-2), అబద్ధ బోధకుల నోరుగా ఉన్నారని నేను అనుకుంటున్నాను (చూ. గోర్డాన్ ఫిస్' ఫస్ట్ *అండ్ సెకండ్ తిమోతి అండ్ టైటస్ యిన్ న్యూ ఇంటర్ నేషనల్ కామెంటరీ* (*First and Second Timothy and Titus in the New International Biblical Commentary*), వాల్యుం. 13).

▣ **"సత్యహీనులై"** ఈ చివరి పదబంధాలు రెండూ పరిపూర్ణ నిష్క్రియాత్మక అసమాపకము. బయట వారిచే స్థిరమైన మనస్సు మరియు హృదయ స్థితిని సూచిస్తుంది, బహుశా దుష్టునిచే అయ్యి ఉండవచ్చు (1 తిమోతి 3:6 వద్ద ప్రత్యేక అంశం చూడండి). అతను అబద్ధాలకు మాత్రమే తండ్రి కాదు, మతపరమైన ఊహాగానాలు మరియు వేదాంత ఎలిటిజం కూడా తండ్రి. 1 తిమోతి 2:4 వద్ద ప్రత్యేక అంశం: సత్యం చూడండి.

| | |
|---|---|
| **NASB** | **"దైవభక్తి గొప్ప లాభసాధనమై యున్నది"** |
| **NKJV** | **"దైవభక్తి లాభదాయక మార్గమని అనుకునేవారు"** |
| **NRSV** | **"దైవభక్తి లాభదాయక మార్గమని ఊహించుకోవడం"** |
| **TEV** | **"మతం అనేది ధనవంతులు కావడానికి ఒక మార్గం అని వారు భావిస్తారు"** |
| **NJB** | **"మతం లాభం పొందే మార్గం అని అనుకుంటారు"** |

ఈ రెండు విషయాలలో ఒకదానిని కలిగి ఉన్నట్లు అనిపిస్తుంది: (1) అబద్ధ బోధకులు విజయం మరియు ఆస్తుల యొక్క వేదాంత శాస్త్రాన్ని బోధించి ఉంటారు లేదా (2) వారి బోధనకు వెల కట్టి ఉంటారు (చూ. తీతుకు 1:11; 2 పేతురు. 2:3). 2వది ఎక్కువ అయ్యే అవకాశం ఉంది.

కింగ్ జేమ్స్ వెర్షన్ 1 తిమోతి 6:5 చివరిలో ఒక పదబంధాన్ని జతచేస్తుంది, "అలాంటి వాటినుండి నిన్ను నీవు వేరుచేసుకో" అయితే ఇది ఐదవ శతాబ్దపు గ్రీకు యునికాల్ మాన్యుస్క్రిప్ట్ యొక్క దిద్దుబాటుదారుడిలో మాత్రమే కనపడుతాది. ఇది మరింత పురాతన మాన్యుస్క్రిప్టులో కనపడదు א, A, D*, F, or G. UBS[4] చిన్న వచనానికి "A" రేటింగ్ ఇస్తుంది (ఖచ్చితం).

"దైవభక్తి" కోసం 1 తిమోతి 4:7 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

**6:6 "సతుష్టి సహితమైన"** ఈ పదం ప్రాథమికంగా గర్వించదగిన స్వయం సమృద్ధి కాక పరిశుద్ధాత్మ ప్రోత్సహించిన సమృద్ధి, క్రీస్తులో దేవునిపై ఆధారపడటం (చూ. ఫిలిప్పీ. 4:11-13) బట్టియే కాని పరిస్థితి బట్టో లేదా వ్యక్తిగత వనరుల బట్టి కాదు.

**6:7 "మనమీలోకములోనికి ఏమియు తేలేదు"** ఇది అనేక పాత నిబంధన భాగాలకు సూచన కావచ్చు (చూ. యోబు 1:21; కీర్తన 49:17; ప్రసంగి 5:15). ఇది 1 తిమోతి 6:6లోని ప్రకటనకు హేతుబద్ధతను ఇస్తుంది. 6 మరియు 8వ వచనాలు గ్రీకు స్టోయిక్ తత్వవేత్తలలోకనిపించే ప్రకటనలతో సమానంగా ఉంటాయి. పౌలు ఈ నైతికవాదులతో సుపరిచితుడు. ఆయన వ్రాసిన అనేక పాపాలు మరియు గుణగణాల జాబితాలు కూడా ఈ గ్రీకు రచయితలతో సమానంగా ఉంటాయి. 1 తిమోతి 1:15 వద్ద ప్రత్యేక అంశం: పౌలు యొక్క కాస్మోస్ వాడకం చూడండి.

KJV "ఎందుకనగా"ను "మరియు నిశ్చయము" ని జతచేస్తుంది. ఈ జత మనకు MSS אi[2] మరియు D[2] లో మరియు అలాగే కొన్ని పాత లాటిన్, వల్గేట్ మరియు సిరియన్ వెర్షన్లలో కనిపిస్తుంది మరియు సిరియాక్ సంస్కరణలలో "ఎందుకనగా"కి ముందు "సత్యం" ఉంటాది. UBS[4] చిన్న వచనానికి "A" రేటింగ్ ఇస్తుంది (ఖచ్చితం).

**6:8** దేవుడు రోజువారీ అవసరాలను తీర్చడం బట్టి విశ్వాసులు సంతృప్తి చెందాలి (చూ. సామెతలు 30:8; మత్తయి 6:11). 1 తిమోతి 6:5లో పౌలు "లాభం" అనే పదాన్ని ఉపయోగించాడు అది, అబద్ధ బోధకుల దురాశ గురించి వివరించడానికి కారణమైంది (చూ. 1 తిమోతి 6:6-10 మరియు 17-19).

**ప్రత్యేక అంశం: సంపద (SPECIAL TOPIC: WEALTH)**

## ప్రత్యేక అంశం: సంపద

I. పాత నిబంధన యొక్క దృక్పథం
   A. దేవుడు అన్నిటికీ యజమాని
      1. ఆదికాండము 1-2
      2. 1 దినవృత్తాంతములు 29:11
      3. కీర్తన 24:1; 50:12; 89:11
      4. యెషయా 66:2
   B. మానవులు దేవుని ప్రయోజనాల కోసం సంపద యొక్క సంరక్షకులు
      1. ద్వితియోపదేశకాండము 8:11-20
      2. లేవీయకాండము 19:9-18
      3. యోబు 31:16-33

4. యెషయా 58:6-10

C. సంపద ఆరాధనలో ఒక భాగం

1. రెండు పదియవ భాగములు

a. సంఖ్యాకాండము 18:21-29; ద్వితియోపదేశకాండము 12:6-7; 14:22-27

b. ద్వితియోపదేశకాండము 14:28-29; 26:12-15

2. సామెతలు 3:9

D. సంపదను ఒడంబడిక విశ్వసనీయత కొరకు దేవుడు ఇచ్చిన బహుమతిగా చూస్తారు

1. ద్వితియోపదేశకాండము 27-28

2. సామెతలు 3:10; 8:20-21; 10:22; 15:6

E. ఇతరులకు హాని కలిగించు సంపదకు వ్యతిరేకంగా హెచ్చరిక

1. సామెతలు 21:6

2. యిర్మీయా 5:26-29

3. హోషేయ 12:6-8

4. మీకా 6:9-12

F. సంపదే ప్రాధాన్యతగా మారనంతవరకు అది పాపం కాదు

1. కీర్తన 52:7; 62:10; 73:3-9

2. సామెతలు 11:28; 23:4-5; 27:24; 28:20-22

3. యోబు 31:24-28

II. సామెతలలోని ప్రత్యేక దృక్పథం

A. సంపద వ్యక్తిగత ప్రయాస అను రంగంలో ఉంచబడింది

1. బద్ధకం మరియు సోమరితనం ఖండించబడింది - సామెతలు 6:6-11; 10:4-5,26; 12:24,27; 13:4; 15:19; 18:9; 19:15,24; 20:4, 13; 21:25; 22:13; 24:30-34; 26:13-16

2. కష్టపడడము ప్రోత్సహించబడింది- సామెతలు 12:11,14; 13:11

B. పేదరికం మరియు ధనవంతులు ధర్మానికి వ్యతిరేకంగా మరియు దుష్టత్వాన్ని వివరించడానికి ఉపయోగించబడెను - సామెతలు 10:1f; 11:27-28; 13:7; 15:16-17; 28:6,19-20

C. జ్ఞానం (దేవుణ్ణి, ఆయన వాక్యాన్ని తెలుసుకోవడం మరియు ఈ జ్ఞానము కలిగి జీవించడం) ధనముకన్నా మంచిది - సామెతలు 3:13-15; 8:9-11,18-21; 13:18

D. హెచ్చరికలు మరియు ఉపదేశాలు

1. హెచ్చరికలు

a. పొరుగువారి రుణానికి హామీ ఇవ్వడంలో జాగ్రత్త వహించండి (హామీ) - సామెతలు 6:1-5; 11:15; 17:18; 20:16; 22:26-27; 27:13

b. చెడు మార్గాల ద్వారా ధనవంతులు కావడంలో జాగ్రత్త వహించండి - సామెతలు 1:19; 10:2,15; 11:1; 13:11; 16:11; 20:10,23; 21 6; 22:16,22; 28:8

c. రుణాలు తీసుకోవడంలో జాగ్రత్త వహించండి - సామెతలు 22:7

d. సంపదలో నిలకడ లేదని జాగ్రత్త వహించండి - సామెతలు 23:4-5

e. తీర్పు రోజున సంపద సహాయం చేయదు - సామెతలు 11:4

f. సంపదకు చాలా మంది "స్నేహితులు" ఉన్నారు - సామెతలు 14:20; 19:4

2. ఉపదేశాలు

a. ఔదార్యం సమర్థించబడింది - సామెతలు 11:24-26; 14:31; 17:5; 19:17; 22:9,22-23; 23:10-11; 28:27

b. సంపద కంటే నీతి గొప్పది - సామెతలు 16:8; 28:6,8,20-22

c. అవసరం కోసం ప్రార్థన, సమృద్ధి కొరకు కాదు - సామెతలు 30:7-9

d. పేదలకు ఇవ్వడం దేవునికి ఇవ్వడం - సామెతలు 14:31

III. క్రొత్త నిబంధన యొక్క దృక్పథం

A. యేసు

1. సంపద దేవుని పై కాకుండా మనపై మరియు మన మనము కలిగి యున్న వనరులపై నమ్మకం ఏర్పాటు చేసుకోనునట్లు ప్రలోభకు చేయును,

a. మత్తయి 6:24; 13:22; 19:23

b. మార్కు 10:23-31

c. లూకా 12:15-21,33-34

d. ప్రకటన 3:17-19

2. దేవుడు మన శారీరక అవసరాలను సమకూరుస్తాడు

a. మత్తయి 6:19-34

b. లూకా 12:29-32

3. విత్తనాలు కోయడం (ఆధ్యాత్మిక మరియు శారీరక) కు సంబంధించినవి

a. మార్కు 4:24

b. లూకా 6:36-38

c. మత్తయి 6:14; 18:35

4. పశ్చాత్తాపం సంపదను ప్రభావితం చేస్తుంది

a. లూకా 19:2-10

b. లేవీయకాండము 5:16

5. ఆర్థిక దోపిడీని ఖండించబడింది

a. మత్తయి 23:25

b. మార్కు 12:38-40

6. ముగింపు సమయ తీర్పు మన సంపద వినియోగానికి సంబంధించినది - మత్తయి 25:31-46

B. పౌలు

1. సామెతలు (పని) వంటి ఆచరణాత్మక వీక్షణ

a. ఎఫెసీయులు 4:28

b. 1 థెస్సలొనీకయులు 4:11-12

c. 2 థెస్సలొనీకయులు 3:8,11-12

d. 1 తిమోతి 5:8

2. యేసు వంటి ఆధ్యాత్మిక దృక్పథం (నశ్వరము, సంతృప్తికరంగా ఉండండి వంటివి)

a. 1 తిమోతి 6:6-10 (సంతృప్తి)

b. ఫిలిప్పీయులు 4:11-12 (సంతృప్తి)

c. హెబ్రీయులు 13:5 (సంతృప్తి)

d. 1 తిమోతి 6:17-19 (ఔదార్యం మరియు దేవునిపై నమ్మకం, ధనవంతులు కాదు)

e. 1 కొరింథీయులు 7:30-31 (కొన్ని విషయములల్లో రూపాంతరము)

IV. ముగింపు మాటలు

A. సంపదకు సంబంధించి క్రమబద్ధమైన బైబిల్ వేదాంతశాస్త్రం లేదు.

B. ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకరణం లేదు, అందువల్ల, అంతర్దృష్టులు వేర్వేరు భాగాల నుండి సేకరించాలి. ఈ వివిక్త గ్రంథాలలో మీ అభిప్రాయాలను జోపించి చదవకుండా జాగ్రత్త వహించండి.

C. సామెతలు, జ్ఞానులు (ఋషులు) రాసినవి, ఇతర రకాల బైబిల్ సాహిత్యములు కంటే భిన్నమైన దృక్పథాన్ని కలిగి ఉన్నాయి. సామెతలు ఆచరణాత్మకంగా మరియు వ్యక్తిగతంగా దృష్టి సారించినవి. ఇది సమతుల్యం కలిగి యున్నది మరియు ఇతర గ్రంథాలటో సమతుల్యతను కలిగి ఉండాలి (చూ. యిర్మియా 18:18).

D. నేటి దినములలో బైబిల్ వెలుగులో సంపదకు సంబంధించిన అభిప్రాయాలను మరియు అభ్యాసాలను విశ్లేషించాల్సిన అవసరం ఉంది. పెట్టుబడిదారీ విధానం లేదా కమ్యూనిజం మనలను నడిపించే ఏకైక మార్గదర్శి అయితే మన ప్రాధాన్యతలు తప్పుగా ఉంటాయి. ఒకరు ఎంత కూడబెట్టినరు అనే దాని కన్నా, ఎందుకు మరియు ఎలా ఒకరు విజయవంతులు అవుతున్నారు అనేవి ముఖ్యమైన ప్రశ్నలు.

E. సంపద పోగుపడటం అనునది నిజమైన ఆరాధన మరియు బాధ్యతాయుతమైన నాయకత్వంతో సమతుల్యతను కలిగి ఉండాలి (చూ. 2 కొరింథీ. 8-9).

Copyright © 2014 Bible Lessons International

**6:9 "ధనవంతులగుటకు అపేక్షించువారు అనేక దురాశాలలోను పడుదురు"** భూసంబంధమైన విషయాలు, అధికారం మరియు ప్రజాదరణ వీటివిషయంలో దురాశ కారణంగా విశ్వాసులు తమపైకి చాలా విషయాలు తెచ్చుకుంటారు (చూ. సామెతలు 23:4; 28:20; మత్తయి 6:19-34).

"శోధనలకు" గ్రీకు పదం *పెయిరాస్మోస్* (*peirasmos*)

**ప్రత్యేక అంశం: పరీక్షకు గ్రీకు పదములు మరియు వాటి వాడుకలు (SPECIAL TOPIC: GREEK TERMS FOR TESTING AND THEIR CONNOTATIONS)**

## ప్రత్యేక అంశం: పరీక్షకు గ్రీకు పదములు మరియు వాటి వాడుకలు

ఒక ఉద్దేశము కోసం ఒకరిని పరీక్షించే అర్థాన్ని కలిగి ఉన్న రెండు గ్రీకు పదాలు ఉన్నాయి.

1. *డోకిమాజో* (*Dokimazō*), *డోకిమియోన్* (*Dokimion*), *డోకిమాసియా* (*Dokimasia*)

ఈ పదం ఏదో ఒక వస్తువు యొక్క యథార్థతను (అనగా, రూపకం ద్వారా ఎవరైనా) అగ్ని ద్వారా పరీక్షించడానికి వాడే ఒక కనిజశాస్త్ర పదం (ప్రత్యేక అంశము: అగ్ని ( Special Topic: Fire) ను చూడండి). అగ్ని నిజమైన లోహాన్ని వెల్లడిస్తుంది మరియు వ్యర్థ బిందువును కాల్చివేస్తుంది (అనగా, శుద్ధి చేస్తుంది). ఈ భౌతిక ప్రక్రియ దేవుడు మరియు/లేదా సాతాను మరియు/లేదా మానవులను ఇతరులను పరీక్షించే శక్తివంతమైన ప్రక్రియకు జాతీయముగాగా మారింది. ఈ పదాము అంగీకార దృష్టితో పరీక్ష యొక్క సానుకూల కోణంలో మాత్రమే ఉపయోగించబడును (ప్రత్యేక అంశం: దేవుడు తన ప్రజలను పరీక్షించును [పాత నిబంధన]) (Special Topic: God Tests His People [OT] )ను చూడండి.

పరీక్ష గూర్చి ఇలా నూతన నిబంధనలో ఉపయోగించబడుతుంది

a. ఎద్దులు - లూకా 14:19
b. మనమే - 1 కొరింథీ. 11:28
c. మన విశ్వాసం – యాకోబు 1:3
d. దేవుడు కూడా - హెబ్రీ. 3:9

ఈ పరీక్షల ఫలితాలు సానుకూలంగా ఉండునని భావించబడును (చూ. రోమా 2:18; 14:22; 16:10; 2 కొరింథీ. 10:18; 13:3,7; ఫిలిప్పీ. 2:27; 1 పేతురు 1:7), కాబట్టి, ఈ పదం ఒకరు పరిశీలించి మరియు ఆమోదించిరి అనే ఆలోచనను తెలియజేస్తుంది.

a. విలువైనదే
b. మంచిగా ఉండటానికి
c. నిజమైనదిగా ఉండాలి
d. విలువైనదిగా ఉండాలి
e. గౌరవించబడాలి

2. *పీరాజో* (*Peirazō*), *పీరాస్మస్* (*Peirasmus*)

ఈ పదం తరచుగా తప్పును కనుగొనుటకు చేసే పరీక్ష లేదా తిరస్కరించడం కోసం చేసే పరీక్ష యొక్క అర్థాన్ని కలిగి ఉంటుంది. అరణ్యంలో యేసు శోధింపబడిన సందర్భములో ఇది ఉపయోగించబడింది.

a. ఇది యేసును వలలో వేసే ప్రయత్నాన్ని తెలియజేస్తుంది (మత్తయి 4:1; 16:1; 19:3; 22:18, 35; మార్కు 1:13; లూకా 4:2; హెబ్రీ. 2:18).

b. ఈ పదాన్ని *పీరాజోన్* (*peirazōn*) సాతానుకు ఒక శీర్షికగా ఉపయోగిస్తారు. మత్తయి 4:3; 1 థెస్సలొనీక. 3:5 (అనగా, "శోధకుడు").

c. పదము యొక్క వాడుక

(1) దేవుణ్ణి శోధించ వద్దని యేసు మానవులను హెచ్చరించునప్పుడు వాడబడెను (మత్తయి 4:7; లూకా 4:12, [లేదా క్రీస్తు చూ. 1 కొరింథీ. 10:9]).

(2) ఇది ఒక పనికి ప్రయత్నానము చేసి విఫలమైనప్పుడు సూచిస్తుంది (చూ. హెబ్రీ. 11:29).

(3) ఇది విశ్వాసుల ప్రలోభాలకు మరియు పరీక్షలకు సంబంధించి ఉపయోగించబడుతుంది (చూ. 1 కొరింథీ. 7:5; 10:9, 13; గలతి. 6:1; 1 థెస్సలొనీక. 3:5; హెబ్రీ. 2:18; యాకోబు 1:2, 13, 14; 1 పేతురు 4:12; 2 పేతురు 2:9).

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఉరిలోను"** ఇందులో మూడు రకాలు ఉన్నాయి.

1. ఉరి– MSS א, A, D[2], H
2. ఉరులు– మినుస్కులుస్ 33, 1175, మరియు పెషిట్ట మరియు కాప్టిక్ వెర్షన్లు
3. అపవాది యొక్క ఉరి– MSS D*, F, G, మరియు పాత లాటిన్ వెర్షన్

UBS[4] #1 కి "A" రేటింగ్ ఇస్తుంది (ఖచ్చితం)

▣ **"నష్టములోను నాశనములోను"** ఈ భావన నూ.నిలో చాలాసార్లు ఉపయోగించబడింది (మత్తయి 7:13; రోమా 9:22; ఫిలిప్పీ. 1:28; 3:19; 2 థెస్సలొనీక. 2:3; 2 పేతురు 2:1; 3:7; ప్రకటన 17:8-11). భౌతిక జీవితాన్ని హింసాత్మకంగా నిలిపివేయడానికి ఇది రూపకం. ఈ పదానికి వినాశనం యొక్క వేదాంత భావనతో సంబంధం లేదు (ఎడ్వర్డ్ ఫుడ్జ, *ది ఫైర్ దట్ కన్స్యూమ్స్* (*The Fire That Consumes*) వినాశనం కోసం ఒక వాదన, చూడండి), ఇది ఆధ్యాత్మికత కోల్పోయిన వారు శాశ్వత విభజనకు గురికారాని నొక్కి చెబుతుంది, కానీ ఏదో ఒక సమయంలో సన్నిధిని కోల్పోతారు. వినాశనవాదులు దీనిని అక్షరాలా అర్థం చేసుకుంటారు. ఇది శాశ్వతమైన నరకం కంటే దేవుని "మానవత్వం" అని ఎక్కువగా నొక్కి చెప్పబడింది. ఏదేమైనా, మత్తయి 25:46లో శాశ్వతమైన పరలోకమును వివరించే అదే పదం (*అయోనియోన్, aiōnion*), శాశ్వతమైన నరకాన్ని వివరిస్తుంది.

**ప్రత్యేక అంశం: నిత్యత్వం (SPECIAL TOPIC: ETERNAL)**

**ప్రత్యేక అంశం: నిత్యత్వము (*ఐనియోస్, aiōnios*)**

రాబర్ట్ బి. గిర్డ్‌స్టోన్, తన సైనోనిమ్స్ *ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్* (*Synonyms of the Old Testament*) అనే పుస్తకంలో, "నిత్యత్వం" అనే పదంపై ఆసక్తికరమైన వ్యాఖ్యను వ్రాసెను:

"నూతన నిబంధనలో *ఐనియోస్* (*aiōnios*) అనే విశేషణం నిత్యజీవానికి సంబంధించి నలభై కన్నా ఎక్కువ సార్లు ఉపయోగించబడింది, ఇది కొంతవరకు ప్రస్తుత బహుమతిగా, కొంతవరకు భవిష్యత్తుకు వాగ్దానంగా పరిగణించబడుతుంది. ఇది రోమా 16.26లో దేవుని అంతులేని ఉనికికి కూడా వర్తించబడుతుంది; హెబ్రీ. 9.12; 13.20లో క్రీస్తు ప్రాయశ్చిత్తం యొక్క అంతులేని సమర్థత; మరియు రోమా 16:25; 2 తిమోతి 1:9; తీతుకు 1:2. గత యుగాలకు కూడా వర్తించబడుతుంది.

ఈ పదం నిత్యమైన అగ్ని, మత్తయి 18.8; 25, 41; యూదా 1:7; నిత్య శిక్ష, మత్తయి 25:46; శాశ్వతమైన తీర్పు లేదా ఖండించడం, మార్కు 3.29; హెబ్రీ. 6.2; శాశ్వతమైన విధ్వంసం, 2 థెస్సలొనీక. 1:9 నకు వాడబడింది. ఈ భాగాలలోని పదం అంతిమతను సూచిస్తుంది మరియు ఈ తీర్పులు జరిగినప్పుడు, పరిశీలన, మార్పు లేదా ఒకరి దీవెన తిరిగి పొందే సమయం ఖచ్చితంగా వస్తుంది మరియు ఎప్పటికీ రాకుండా పోతుందని సూచిస్తుంది. భవిష్యత్ గురించి, మానవ జీవితానికి మిగిలిన ఉనికి గురించి, మరియు అవిశ్వాసం యొక్క నైతిక బరువు గురించి, నిత్యత్వం యొక్క వెలుగులో చూస్తే మనకు చాలా తక్కువ అర్థం అవుతుంది. ఒకవైపు, దేవుని వాక్యానికి జోడించడం తప్పు అయితే, మరోవైపు మనం దాని నుండి దూరంగా ఉండకూడదు; మరియు మనం నిత్య శిక్ష సిద్ధాంతం ప్రకారం గ్రంథంలో పేర్కొన్నట్లుగా ఉంటే, క్రీస్తులో దేవుని ప్రేమ సువార్తకు కట్టుబడి ఉండటానికి మనం వేచి ఉండాలి, అదే సమయంలో మనం గ్రహించలేని చీకటి నేపథ్యం ఉందని అంగీకరిస్తున్నాము" (పేజీలు 318-319).

Copyright © 2014 Bible Lessons International

**6:10 "ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము"** ఇది సుప్రసిద్ధ సామెత అయి ఉండవచ్చు. డబ్బు సమస్య కాదు; ఇది డబ్బుపట్ల ప్రేమే సమస్య! గ్రీకులో "వేరు" తో నిశ్చితమైన ఉపపదము లేదు, అంటే చాలా సమస్యలలో ఇది ఒకటి (చూ. 2 తిమోతి 2:25-26; 3:2-5,7-9). డబ్బు ఒక సాధనమే కాని, లక్ష్యం కాదు. ఇది దేవుడిగా మారవచ్చు (సెను బూతం, మత్తయి 6:24; లూకా 16:9-13).

NASB అనువాదం, NKJV మరియు NRSV అనువాదాల లాగే, "రకాలు" (NKJV, NRSV "రకాలు") జోడించడం ద్వారా గ్రీకు (అన్ని చెడులకు వేరు) వర్ణను మృదువుగా చేయడానికి ప్రయత్నించాయి. డబ్బు మాత్రమే శోధన కాదు (చూ. కొలస్సీ .3:5), కానీ ఇది ముఖ్యమైన శోధన (చూ. 1 తిమోతి 3:3).

▣ **"కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగిపోయిరి"** ఇక్కడ "విశ్వాసం" రక్షణ కొరకు మాట్లాడుతుందా లేదా దైవిక జీవనం గురించి మాట్లాడుతుందా? ఈ సందర్భంలో అబద్ధ బోధకులు విశ్వాసాన్ని విడిచిపెట్టి, ఇతరులను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు (చూ. మార్కు 13:22). దురాశ మరియు ఆర్థిక దోపిడీ (లైంగిక దోపిడీతో పాటు, ప్రత్యేక జ్ఞానం లేదా అంతర్దృష్టి ఉందని చెప్పుకోవటం) అబద్ధ బోధకులలో పునరావృతమయ్యే లక్షణం. డబ్బు అంతిమమైతే, అది దేవుడిగా మారుతుంది. మత్తయి 6:24 లో "సెను బూతం", NASBలో పెద్ద అక్షరాలతో వ్రాయబడింది ఎందుకంటే ఇది సిరియా, డబ్బు దేవుడి బిరుదును

ప్రతిబింబిస్తుందని భావించబడుతుంది. డబ్బుపై ప్రేమ విగ్రహారాధన అవుతుంది. ఇది ఈ జీవితంలో మరియు తరువాతి కాలంలో ఘోరమైన ఫలితాలను కలిగిస్తుంది (చూ. 1 తిమోతి 4:1; 5:8; 2 తిమోతి 2:25-26; తీతుకు 1:16).

తప్పిపోయిన అబద్ధ బోధకులు మరియు మోసపూరిత విశ్వాసుల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించడం చాలా కష్టం. తరచుగా వారు ఒకేలా కనిపిస్తారు, ఆలోచిస్తారు మరియు వ్యవహరిస్తారు. హృదయం దేవునికి మాత్రమే తెలుసు. ఆయనే తుది నిర్ణయం తీసుకుంటాడు. మత్తయి 7 లోని యేసు మాటలు ("వాటి ఫలాలను బట్టి మీరు వాటిని తెలుసుకుంటారు") మరియు 13 (నేలల యొక్క ఉపమానం) మన ప్రతిష్టాత్మకమైన క్రమబద్ధమైన వేదాంతశాస్త్రాలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయి. 1 తిమోతి 4:1 వద్ద ప్రత్యేక అంశం: స్వధర్మ త్యాగము (అఫిస్టేమి) (SPECIAL TOPIC: APOSTASY *(APHISTĒMI)*) చూడండి.

## NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 6:11-16

**[11]దైవజనుడా, నీవైతే వీటివి విసర్జించి, నీతిని భక్తిని విశ్వాసమును ప్రేమను ఓర్పును సాత్వీకమును
సంపాదించుకోనుటకు ప్రయాసపడుము. [12]విశ్వాససంబంధమైన మంచి పోరాటము పోరాడుము, నిత్యజీవమును
చేపట్టుము. దాని పొందుటకు నీవు పిలువబడి అనేక సాక్షులయెదుట మంచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి.
[13]సమస్తమునకు జీవాదారకుడైన దేవుని యెదుటను, పొంతి పిలాతునొద్ద ధైర్యముగా ఒప్పుకొని సాక్ష్యమిచ్చిన
క్రీస్తుయేసు యెదుటను, [14]మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షమగు వరకు నీవు నిష్కళంకముగా అనింధ్యముగాను ఈ
ఆజ్ఞను గైకొనవలెనని నీకు ఆజ్ఞాపించుచున్నాను. [15]శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి
యుక్తకాలములయందు ఆ ప్రత్యక్షతను కనుపరచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువునై
యున్నాడు. [16]సమీపింపరానీ తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వముగలవాడైయున్నాడు.
మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడనేరడు; ఆయనకు ఘనతయు శాశ్వతమైన
ప్రభావమును కలిగియుండును గాక. ఆమెన్.**

**6:11 "నీవైతే వీటివి విసర్జించి"** 1 తిమోతి 6:3-10 లో చర్చించిన విషయాల నుండి పారిపోవాలని (అనగా, అంతులేని వివాదాలు మరియు / లేదా డబ్బు ప్రేమ) తిమోతి ఆజ్ఞాపించబడ్డాడు (వర్తమాన క్రియాశీల ఆదేశము, చూ. 2 తిమోతి 2:22). అతను బోధించవలసిన మరియు ప్రసంగించవలసిన (చూ. 1 తిమోతి 6:2 బి) విషయాలకు ఇది విరుద్ధం, 1 తిమోతి 5:1-6:2aలో జాబితా చేయబడినవి. క్రైస్తవత్వం ఎంపికలతో మొదలై ఎంపికలతో కొనసాగుతూనే ఉంటుంది!

| | |
|---|---|
| **NASB, NRSV, TEV** | **"దైవజనుడా"** |
| **NKJV** | **"ఓ దైవజనుడా"** |
| **NJB** | **"దేవునికి అంకితమైన వ్యక్తిగా"** |

ఇది మోషేకి (అంటే, ద్వితియోపదేశకాండము 33:1; యెహోషువా 14:6), ఏలియా, ఎలీషా, సమూయేలు, దావీదు మరియు పేరులేని ప్రవక్తలకు (అనగా 1 సమూయేలు 2:27; 1 రాజులు 12:22; 13:1) వాడబడిన పాత నిబంధన భయపూరితమైన శీర్షిక. 2 తిమోతి

3:16,17లో ఇది దేవుని వాక్యంతో సిద్ధపడిన విశ్వాసులందరికీ ఉపయోగించబడింది. అబద్ధ బోధకులు దేవుని ప్రజలు కాదు, వారు దేవుని వాక్యమును కలిగి లేరు.

▣ **"సంపాదించుకోనుము"** ఇది మరొక వర్తమాన క్రియాశీల ఆదేశము, కొనసాగుతున్న ఆదేశం. మొదటిది ("పారిపో") ప్రతికూలంగా ఉంటుంది, రెండవ ఆదేశము (సంపాదించుకో) సానుకూలంగా ఉంటుంది. వ్యక్తిగత నీతికి మరియు మంచి బోధకు రెండూ కీలకం.

▣ **"నీతిని"** ఇది పవిత్ర జీవనాన్ని (చూ. యాకోబు 3:13-18) సూచిస్తుంది, రోమా 4లో ఉన్నట్లుగా (వ్యవహారిక సంబంధ పరిశోధన) ధర్మాన్ని సూచించదు. రోమా. 1-8లో (ఒక సిద్ధాంత సారాంశం) క్రీస్తులో మన స్థానం గురించి మాట్లాడుతుంది (అనగా, సమర్థన). కాపరిత్వలేఖలలో (అబద్ధ బోధనకు వ్యతిరేకంగా లేఖలు) మన స్వాధీనంచేసుకోవలసినమన సొత్తుకోసం మాట్లాడుతాయి (అనగా, పవిత్రీకరణ, 2 తిమోతి 2:21 వద్ద ప్రత్యేక అంశం చూడండి).

"నీతి" కోసం, తీతుకు 2:12 వద్ద ప్రత్యేక అంశము: నీతి (SPECIAL TOPIC: RIGHTEOUSNESS) ని చూడండి.

క్రీస్తులాంటి లక్షణాల జాబితా అబద్ధ బోధకుల జీవనశైలికి సరిగ్గా వ్యతిరేకం. వారి ఫలాల ద్వారా మీరు వారిని తెలుసుకోవాలి (మత్తయి 7).

▣ **"భక్తి"** ఇది పునరావృతమయ్యే అంశం (చూ. 1 తిమోతి 3:10; 4:7-8; 6:3, 5-6; 2 తిమోతి 3:5, 1 తిమోతి 4:7 వద్ద ప్రత్యేక అంశం చూడండి). శాశ్వతమైన (1 తిమోతి 4:7 వద్ద ప్రత్యేక అంశం చూడండి) జీవితం గమనించదగ్గ లక్షణాలను కలిగి ఉంది. దేవుడిని తెలుసుకోవడం అంటే దేవునిలాగ మారటం (మారాలనే ఆశ కలిగి ఉండటం) (చూ. మత్తయి 5:48).

| | |
|---|---|
| **NASB, NJB** | **"ఓర్పు"** |
| **NKJV** | **"సహనం"** |
| **NRSV, TEV** | **"పట్టుదల"** |

గ్రీకు పదం హుపోమోనే (*hupomonē*) అనేక ఆంగ్ల అనువాదాలను కలిగి ఉంది. బవేర్, ఆర్న్ట్, జింగ్రిచ్ మరియు డాన్కర్ యొక్క *ఏ గ్రీక్-ఇంగ్లీష్ లేక్సికన్ అఫ్ న్యూ టెస్టమెంట్* (*A Greek-English Lexicon of the New Testament*)లో, ఈ పదం శ్రమ మరియు బాధలను కొనసాగించడాన్ని సూచిస్తుందని చెప్పారు (పేజి 846). తిమోతి (1) సమస్యలను ఎదుర్కోవలసి ఉంది; (2) సమస్యలకు కారణమైన వారు; మరియు (3) స్థిరమైన ఓర్పుతో సమస్యలతో బాధపడుతున్నవారు. 1 తిమోతి 4:16 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

▣ **"సాత్వీకమును"** తిమోతి సహనం మరియు పట్టుదలతో మాత్రమే కాదు, నమ్మకము, ప్రేమగల, సున్నితమైన ఆత్మతో చేయవలసి ఉంది (చూ. 1 తిమోతి 3:3; 2 తిమోతి 2:25; తీతుకు 3:3; గలతి. 6:1; యాకోబు 1:21; 3:13,17; 1 పేతురు 2:18; 3:4).

**6:12 "పోరాటము పోరాడుము"** ఇది వర్తమాన మధ్య (వాఙ్మూలము ఇచ్చే) ఆదేశము. క్రీడాకారుడు (చూ. 1 తిమోతి 1:18; హెబ్రీ. 12:1-3) లేదా సైనిక (చూ. ఎఫెసీ. 6:10-18) రూపకం నొక్కి చెప్పటానికి సహజత క్రియ మరియు నామవాచకము (పౌలు కూడా "మంచి పోరాటం, పోరాడారు" చూ. 2 తిమోతి 4:7) వాడబడింది. ఈ రూపకం నుండి మనకు "వేదన" అనే ఆంగ్ల పదం లభిస్తుంది.

▣ **"నిత్యజీవమును చేపట్టుము"** ఇది అనిశ్చిత మధ్య ఆదేశము (చూ. 1 తిమోతి 6:19). పురస్కారం లేదా కిరీటాన్ని అందుకున్న విజయం పొందిన క్రీడాకారుడు యొక్క రూపకం ఇది. ప్రారంభంలో మానవాళి స్పందించాల్సిన అవసరాన్ని (చూ. 1 తిమోతి 6:12బి) మరియు విశ్వాసంతో ప్రతిస్పందించడం కొనసాగించడాన్ని ఇది చూపిస్తుంది. తరువాతి పదబంధం దేవుని కలిగిఉన్న శక్తిని చూపిస్తుంది (చూ. 1 తిమోతి 6:12సి). రక్షణ కొరకైన నిజమైన నిబంధన అంశాలు. అవి విరుద్ధమైనవి, కానీ నిజం! నిత్యజీవము సువార్త ఆశ యొక్క సంపూర్ణతను సూచించే ఒక మార్గం (అనగా మహిమ, చూ. రోమా 8:30).

▣ **"నీవు పిలువబడిన దాని పొందుటకు"** ఇది దేవుని ఎన్నుకోవడం మరియు ఉంచే శక్తిపై ప్రాముఖ్యత చూపిస్తుంది (చూ. 1 కొరింథీ. 1:9). మన రోజువారీ విశ్వాస సహకారంతో మిళితం కావాలి. ముందస్తు నిర్ధారణ మరియు పట్టుదల ఒక నాణెం యొక్క రెండు వైపులా కలిసి ఉండాలి.

<u>ప్రత్యేక అంశం: ఎన్నిక/ముందస్తు నిర్ణయం మరియు వేదాంత పరమైన సమతుల్యము యొక్క అవశ్యకత (SPECIAL TOPIC: ELECTION/PREDESTINATION AND THE NEED FOR A THEOLOGICAL BALANCE)</u>

## ప్రత్యేక అంశం: ఎన్నిక/ముందస్తు నిర్ణయం మరియు వేదాంత పరమైన సమతుల్యము యొక్క అవశ్యకత

ఎన్నికలు అద్భుతమైన సిద్ధాంతం. అయితే, ఇది అభిమానవాదానికి పిలుపు కాదు, కానీ ఇతరుల విముక్తికి ఒక మార్గముగా లేదా సాధనంగా పిలుపు! పాత నిబంధనలో ఈ పదాన్ని ప్రధానంగా సేవ కోసం ఉపయోగించారు; క్రొత్త నిబంధనలో ఇది ప్రధానంగా సేవద్వారా ఇవ్వబడే రక్షణకు ఉపయోగించబడుతుంది. దేవుని సార్వభౌమత్వానికి మరియు మానవజాతి యొక్క స్వేచ్ఛా సంకల్పానికి మధ్య ఉన్న వైరుధ్యాన్ని బైబిల్ ఎప్పుడూ పునరుద్దరించదు, కానీ రెండింటినీ ధృవీకరిస్తుంది! బైబిల్ ఉద్రిక్తతకు మంచి ఉదాహరణ రోమా 9లో దేవుని సార్వభౌమ ఎంపిక మరియు రోమా 10లో మానవజాతికి అవసరమైన ప్రతిస్పందన (చూ. రోమా 10:11,13).

ఈ వేదాంత ఉద్రిక్తతకు తాళం ఎఫెసీ. 1:4 లో చూడవచ్చు. యేసు దేవునిచే ఎన్నుకోబడిన వ్యక్తి మరియు అందరూ ఆయనలో ఎన్నుకోబడ్డాము (కార్ల్ బాత్). పడిపోయిన మానవజాతి అవసరానికి యేసు దేవుని "అవును" (కార్ల్ బాత్). ముందస్తు నిర్ణయం యొక్క లక్ష్యం స్వర్గం మాత్రమే కాదు, పవిత్రత (క్రీస్తులత్వం) అని ఎఫెసీ. 1:4 లో నొక్కి చెప్పడం ద్వారా సమస్యను స్పష్టం చేయడానికి సహాయపడుతుంది. మనం తరచూ సువార్త యొక్క ప్రయోజనాలకు ఆకర్షితులవుతాము మరియు బాధ్యతలను విస్మరిస్తాము! దేవుని పిలుపు (ఎన్నికలు) నేటితో పాటు శాశ్వతత్వానికి!

సిద్ధాంతాలు ఇతర సత్యాలతో సంబంధంకలిగి ఉంటాయి, ఒంటరిగా కాని, ఇతర సత్యాలతో సంబంధం లేకుండా ఉండవు. మంచి సారూప్యత ఒకే నక్షతరం వర్సెస్ ఒక రాశి అవుతుంది. దేవుడు సత్యాన్ని తూర్పునే కాని , పాశ్చాత్య, కళా ప్రక్రియలలో ప్రదర్శించడు సిద్ధాంత సత్యాల యొక్క మాండలిక (విరుద్ధమైన) జతల వల్ల కలిగే ఉద్రిక్తతను మనం తొలగించకూడదు:

1. ముందస్తు నిర్ణయం వర్సెస్ మానవ స్వేచ
2. విశ్వాసుల భద్రత వర్సెస్ పట్టుదల అవసరత
3. అసలు పాపం వర్సెస్ వాలిషనల్ పాపం
4. పాపము చేయనిది (పరిపూర్ణత) వర్సెస్ తక్కువ పాపం చేయునది
5. ప్రారంభ తక్షణ సమర్ధన మరియు పవిత్రీకరణ వర్సెస్ ప్రగతిశీల పవిత్రీకరణ
6. క్రైస్తవ స్వేచ్ఛ వర్సెస్ క్రైస్తవ బాధ్యత
7. దేవుని అధిగమనం వర్సెస్ దేవుని ఇమ్మానెన్స్
8. దేవుడు చివరికి తెలియబడేవాడు వర్సెస్ దేవుడు గ్రంథంలో తెలిసినవాడు
9. నేటి దేవుని రాజ్యం వర్సెస్  భవిష్యత్ సంపూర్ణత
10. పశ్చాత్తాపం దేవుని బహుమతిగా వర్సెస్ పశ్చాత్తాపం అవసరమైన మానవ ఒడంబడిక ప్రతిస్పందనగా
11. యేసు దైవంగా వర్సెస్ యేసు మానవుడిగా
12. యేసు తండ్రికి సమానము వర్సెస్ యేసు తండ్రికి లోబడి ఉంటాడు

"నిబంధన" దేవుని సార్వభౌమత్వాన్ని (ఎల్లప్పుడూ చొరవ తీసుకొని ఎజెండాను నిర్దేశిస్తుంది) మానవజాతి నుండి తప్పనిసరి ప్రారంభ మరియు నిరంతర పశ్చాత్తాప విశ్వాస ప్రతిస్పందనతో ఏకం చేస్తుంది వేదాంత యొక్క భావన (చూ. మార్కు 1:15; అపోస్తలుల కార్యములు 3:16,19; 20:21). విరుధ స్వభావము గలవాటిని ఒక వైపు  మరియు మరొకదానిని తక్కువ చేయకుండ వాక్య పరిశీలన విషయంలో జాగ్రత్తగా ఉండండి! మీకు ఇష్టమైన వాటిని మాత్రమే నొక్కి చెప్పడంలో జాగ్రత్తగా ఉండండి.

Copyright © 2014 Bible Lessons International

▣ **"మంచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి"** ఇది *హోమోలోగే* (*homologeō*) ఒక గ్రీకు పదం, ఇది బహిరంగ ఒప్పుకోలు లేదా ఒప్పుకోలు గురించి మాట్లాడుతుంది (చూ. 1 యోహాను 1:9). ఇది తిమోతి బాప్తిస్మము తన ప్రజల యెదుట విశ్వాస ఒప్పుకోలుగా సూచిస్తుంది. ప్రారంభ విశ్వాసులు "యేసు ప్రభువు" (చూ. రోమా 10:9-13) అనే సూత్రాన్ని, యేసుపై తమ వ్యక్తిగత మరియు బహిరంగ ఒప్పుకోలును పునరావృతం చేశారు. ఈ సంక్షిప్త పదబంధం అతని మానవత్వం, దైవత్వం, ప్రాయశ్చిత్తం మరియు ఉన్నతత్వాన్ని సూచిస్తుంది (చూ. ఫిలిప్పీ. 2:6-11). ప్రత్యేక అంశం: "స్వీకరించడం," "నమ్మకం," "ఒప్పుకోలు/అంగీకరించడం, మరియు "పిలవడం" అంటే ఏమిటి? What Does It Mean To "Receive," "Believe," "Confess/Profess," And "Call Upon?" ను చూడండి.

**ప్రత్యేక అంశం: ఒప్పుకోలు (SPECIAL TOPIC: CONFESSION)**

## ప్రత్యేక అంశం: ప్రత్యేక అంశం: ఒప్పుకోలు/అంగీకారం

A. "ఒప్పుకోలు" లేదా "అంగీకారం," *హోమోలోజ్/ఎక్సోమోలాజి* (*homologeō/exomologō*) కోసం ఒకే గ్రీకు

మూలం యొక్క రెండు రూపాలు ఉన్నాయి. *లెగో* (*legō*), మాట్లాడటానికి; లేదా పూర్వపు, బయటకు రాబడిన వంటి సమ్మేళన పదమే హోమో (*homo*) అనేది సమ్మేళనం పదము కూడా. దీని ప్రాథమిక అర్థం అదే చెప్పడం, అంగీకరించడం. గ్రీకు విభక్తి, *ex*, మరింత బహిరంగ ప్రకటనను సూచిస్తుంది.

B. ఈ పద సమూహం యొక్క ఆంగ్ల అనువాదాలు
   1. ప్రశంస
   2. అంగీకరించుట
   3. ప్రకటించడం (చూ. మత్తయి 7:23)
   4. ప్రకటించడం
   5. ఒప్పుకోలు (చూ. హెబ్రీ. 4:14; 10:23)

C. ఈ పద సమూహానికి రెండు వ్యతిరేక ఉపయోగాలు ఉన్నాయి
   1. స్తుతించుట (దేవున్ని)
   2. పాపాన్ని అంగీకరించడం

దేవుని పవిత్రత మరియు వారి సొంత పాపము గుర్చిన భావం నుండి మానవాళిలో ఇవి అభివృద్ధి చెందవచ్చు. ఒక సత్యాన్ని అంగీకరించడం అంటే రెండింటినీ అంగీకరించడం.

D. సమూహం అనే పదం యొక్క నూతన నిబంధన ఉపయోగాలు
   1. వాగ్దానం చేయడానికి (చూ. మత్తయి 14:7; అపోస్తలుల కార్యములు 7:17)
   2. దేనినైనా అంగీకరించడం లేదా ఒప్పుకోవడం (చూ. యోహాను 1:20; లూకా 22:6; అపోస్తలుల కార్యములు 24:14; హెబ్రీ. 11:13)
   3. స్తుతించటానికి (చూ. మత్తయి 11:25; లూకా 10:21; రోమా 14:11; 15:9; హెబ్రీ. 13:15)
   4. సమ్మతించుట
      a. ఒక వ్యక్తిని (మత్తయి 10:32; లూకా 12:8; యోహాను 9:22; 12:42; రోమా 10:9; ఫిలిప్పీ. 2:11; 1 యోహాను 2:23; ప్రకటన 3:5)
      b. ఒక సత్యమును (చూ. అపోస్తలుల కార్యములు 23:8; 1 యోహాను 4:2)
   5. బహిరంగంగా ప్రకటించడం (మతపరమైన ధృవీకరణగా అభివృద్ధి చెందిన చట్టపరమైన భావము, చూ. అపోస్తలుల కార్యములు 24:14; 1 తిమోతి 6:13)
      a. అపరాధం లేకుండా (చూ. 1 తిమోతి 6:12; హెబ్రీ. 10:23)
      b. అపరాధ భావనతో (చూ. మత్తయి 3:6; అపోస్తలుల కార్యములు 19:18; హెబ్రీ. 4:14; యాకోబు 5:16; 1 యోహాను 1:9)

Copyright © 2014 Bible Lessons International

▣ **"అనేక సాక్షులయెదుట"** ఇది ఈ క్రింది వాటిని సూచించవచ్చు

1. తిమోతి అభిషేకము (చూ. 1 తిమోతి 5:14; 2 తిమోతి 1:6)
2. స్థానిక సంఘము ముందు అతని బహిరంగ ఒప్పుకోలు (చూ. అపోస్తులుల కార్యములు 16:1-2)
3. మరింత బహుశా, అతని బాప్తీస్మం.

**6:13 "క్రీస్తుయేసు యెదుటను నీకు ఆజ్ఞాపించుచున్నాను"** 13-16 వచనాలు గ్రీకులో ఒకే వాక్యం. తిమోతి యేసును బహిరంగంగా అంగీకరించినట్లుగా (మత్తయి 10:32-33), ఇప్పుడు పౌలు దేవుని సన్నిధిలో కూడా అతనిని ఆజ్ఞాపించాడు (చూ. 1 తిమోతి 5:21; 2 తిమోతి 4:1).

కాపరిత్వ లేఖలలో పౌలు తిమోతికి తరచూ "ఆజ్ఞలు" ఇస్తాడు. కొన్నిసార్లు ఇవి తిమోతి చేయవలసిన పనులను సూచిస్తాయి (చూ. 1 తిమోతి 1:3,18; 4:11; 5:21; 6:13; 2 తిమోతి 4:1) మరియు కొన్నిసార్లు అతను ఇతరులకు ఏమి చెప్పాలో వాటిని సూచిస్తాయి (చూ. 1 తిమోతి 5:7,21; 6:17; 2 తిమోతి 2:14).

1 తిమోతి 6:14 లో "గైకొనవలెను"కి సర్వనామం "నీవు" అనేది తుమర్థంలో ఉన్నది. 1 తిమోతి 6:13 "ఆజ్ఞాపించుచున్నాను" అనే క్రియ పదము తరువాత కొంతమంది MSSలో దీన్ని చేర్చారు (MSS א[2], A, D, H). ఇది MSS א*, F, G. UBS[4] లో తొలగించబడింది, ఏది అసలుది అనేది నిర్ణయించలేము. సహజంగానే, చాలా గ్రీకు వైవిధ్యాల మాదిరిగా, ఇది 13వ పద్యం నుండి 16వ వచనం వరకు ఉన్న దీర్ఘ వాక్యం యొక్క అర్థాన్ని ప్రభావితం చేయదు.

▣ **"సమస్తమునకు జీవాదారకుడైన"** దేవుడు అన్ని జీవులకు మూలం (చూ. 1 తిమోతి 6:16; 1:17; 2 తిమోతి 1:10). ఆయన తప్ప వేరే జీవం లేదు. హీబ్రు క్రియ పదము "జీవాదారకుడైన" (చూ. నిర్గమకాండము 3:14) నుండి వచ్చిన పాత నిబంధన శీర్షిక యెహోవాయే, ఈ సందర్బములో ముఖ్య పదం. దేవుడు మాత్రమే భౌతిక మరియు శాశ్వతమైన జీవితాన్ని ఇవ్వగలడు మరియు నిలబెట్టగలడు.

ఈ పదానికి రెండు అర్థాలు ఉన్నాయి (1) జీవితాన్ని ఇవ్వడం (చూ. 1 సమూయేలు 2:6; 1 తిమోతి 6:13) మరియు (2) జీవితాన్ని కాపాడటం (చూ. న్యాయాధిపతులు. 8:19; 1 సమూయేలు 27:9, 11; 1 రాజులు. 21:31; లూకా 17:33; అపోస్తులుల కార్యములు 7:19). యెహోవా క్రీస్తు ద్వారా రెండింటినీ చేస్తున్నాడు.

▣ **"పొంతి పిలాతునొద్ద ధైర్యముగా ఒప్పుకొని సాక్ష్యమిచ్చిన క్రీస్తుయేసు యెదుటను"** యేసు "నమ్మకమైన సాక్షి" అని పిలువబడ్డాడు (చూ. ప్రకటన 1:5; 3:14). "ముందు" (*ఎనోపియోన్, enōpion*) అనే పదానికి (1) "ఎదుట" లేదా (2) "సమయంలో" అని అర్థం. అందువల్ల, ఇది యేసు జీవితమంతాటికీ సాక్ష్యం లేదా ప్రత్యేకంగా ఆయన శోధనలను సూచిస్తుంది (మత్తయి 27:2; యోహాను 18:33-37).

**6:14 "మన ప్రభువైన యేసుక్రీస్తు నీవు నిష్కళంకముగా అనింధ్యముగాను ఈ ఆజ్ఞను గైకొనవలెను"** ఇది 1 తిమోతి 6:11 మరియు 12ను సూచిస్తుంది. తిమోతి అబద్ధ బోధకులవలె కాకుండా విధేయత మరియు పవిత్రతతో జీవించాలి. 1 తిమోతి 3:2 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

▣ **"ప్రత్యక్షమగు వరకు"** 2 తిమోతి 1:10 మరియు తీతుకు 2:11లో ఈ పదం (ఏపిఫానియ *epiphaneia*) యేసు మొదటి రాకడకు ఉపయోగించబడింది, కానీ ఇక్కడ మరియు 2 థెస్సలోనీక. 2:8; 2 తిమోతి 4:1,8; తీతుకు 2:13లో ఇది అతని రెండవ రాకడలో ఉపయోగించబడింది. రెండవ రాకడ ఎప్పుడూ క్రైస్తవ జీవితాన్ని జీవించటానికి బలమైన ప్రోత్సాహకంగా ఉంది. తీతుకు 2:13 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

**6:15 "యుక్తకాలములయందు ఆ ప్రత్యక్షతను కనుపరచును"** ఇదే పదబంధాన్ని 1 తిమోతి 2:6 మరియు తీతుకు 1:3 లో యేసు మొదటి రాకడలో వాడబడింది.ఇక్కడ "అతడు" మెస్సీయ యొక్క మొదటి మరియు రెండవ రాకడలపై తండ్రి జ్ఞానం మరియు నియంత్రణను వివరిస్తుంది (మత్తయి 24:36; అపోస్తలుల కార్యములు 1:7). ది జెరోం బిబ్లికల్ కామెంటరీ (పేజి. 357), 1 తిమోతి 6:15-16 ఒక క్రైస్తవ శ్లోకం నుండి వ్యాక్యము చెయ్యబడింది అని చెప్తుంది (చూ. 1 తిమోతి 1:17; 3:16; 2 తిమోతి 2:11-13).

▣ **"శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి"** ఈ ప్రార్థన 1 తిమోతి 1:17తో సమానంగా ఉంటుంది. ఈ వివరణాత్మక పదబంధాలు ప్రారంభంలో మరియు సందర్భోచితంగా తండ్రిని సూచిస్తాయి:

1. "శ్రీమంతుడు" (1 తిమోతి 1:1)
2. "ఏకైక సార్వభౌముడు" (1 తిమోతి 1:17; చూ. ప్రసంగి 46:5)
3. "ప్రభువుల ప్రభువు" (ద్వితియోపదేశకాండము 10:17; కీర్తన 136:3)

"రాజుల రాజు" అనే శీర్షిక "ప్రభువుల ప్రభువు"కు సమాంతరంగా ఉంది మరియు దీనిని ప్రకటన 17:14,19:16లో యేసు ఉపయోగించారు; ఇది మొదట మెసొపొటేమియా రాజులను సూచిస్తుంది, కాని యూదులు ఇంటర్ బైబిల్ కాలంలో యెహోవాను సూచించడానికి ఉపయోగించారు.

**6:16 "ఆయన మాత్రమే వసించుచు అమరత్వముగలవాడైయున్నాడు"** ఇది ఆల్ఫా ప్రివెటివ్తో (చూ. 1 కొరింథీ. 15:53-54) "మరణం" అనే పదం. ఇది పాత నిబంధన శీర్షిక "యెహోవా" యొక్క నిత్యజీవమైన, ఏకైక-జీవించే ప్రాధమిక అర్థం (చూ. నిర్గమకాండము 3:14-16). ఏకధర్మశాస్త్రం యొక్క అనుమానాన్ని గమనించండి (1 తిమోతి 2:5 లోని ప్రత్యేక అంశం చూడండి), "ఆయన మాత్రమే కలిగి ఉన్నవాడు"! "యెహోవా" అనేది జీవం యొక్క మూలం మరియు మరొకటి లేదు!

▣ **"సమీపింపరానీ తేజస్సులో** "రబ్బీలు షెకీనాని "మహిమ మేఘముగా" పిలుస్తారు. ఇది హీబ్రూ పదం "నివసించుట" నుంచి వచ్చింది("శాశ్వతంగా నివసించుట," చూ. నిర్గమకాండము 24:17; 23:20).

▣ **"మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడనేరడు"** పాత నిబంధన లో దేవుని పవిత్రత ఎంత అద్భుతంగా ఉందంటే, పాపపు మానవుడు దేవుణ్ణి చూడలేడు, చూసినా జీవించలేడు (చూ. ఆదికాండము. 16:13; 32:30; నిర్గమకాండము 20:19; 33:18-20; న్యాయాధిపతులు 6:22-23; 13:22; యెషయా 6:5; యోహాను 6:46; 1 యోహాను 4:12). నూతన నిబంధనలో విశ్వాసులు యేసులో నిజంగా ప్రత్యక్షపరచబడిన ఆయనను చూశారు (చూ. 1 యోహాను 1:18; 6:46) మరియు ఒక రోజు ఆయనను వ్యక్తిగతంగా చూస్తారు (మత్తయి 5:8; హెబ్రీ. 12:14; ప్రకటన 22:40).

▣ **"ఆయనకు ఘనతయు శాశ్వతమైన ప్రభావమును కలిగియుండును గాక"** పౌలు తరచూ తండ్రి అయిన దేవుణ్ణి స్తుతించే ధ్యానములోకి ప్రవేశిస్తాడు (చూ. 1 తిమోతి 1:17). కుమారుడే సృష్టి, ద్యోతకం, విముక్తి మరియు తీర్పుకి యొక్క తండ్రి పరికరం. ఏదేమైనా, శాశ్వతమైన రాజ్యం కుమారుని ద్వారా తండ్రికి చెందుతుంది (చూ. దానియేలు 7:13; 1 కొరింథీ. 15:25-28).

▣ **"ఆమెన్"** ఇది హెబ్రీ ధృవీకరణ యొక్క జాతీయం.

[ప్రత్యేక అంశం: ఆమెన్ (SPECIAL TOPIC: AMEN)]

## ప్రత్యేక అంశం: అమెన్

**I.** పాత నిబంధన

A. "ఆమేన్" అనే పదం హీబ్రూ పదము నుండి వచ్చింది

1. "నిజం" (*ఎమెత్* (*emeth*), BDB 49)
2. "నిజాయితీ" (*ఈమున్* (*emun*), *ఎమునా* (*emunah*), BDB 53)
3. "విశ్వాసం" లేదా "విశ్వసనీయత"
4. "నమ్మకం" (*dmn*, BDB 52)

B. దీని శబ్దవ్యుత్పత్తి ఒక వ్యక్తి యొక్క స్థిరమైన శారీరక వైఖరిని సూచిస్తుంది. దీనికి వ్యతిరేఖ భావము అస్థిరము, జారడము (చూ. కీర్తన 35:6; 40:2; 73:18; యిర్మీయా 23:12) లేదా పొరపాట్లు చేసే వ్యక్తిని సూచిస్తుంది (చూ. కీర్తన 73:2). ఈ సాహిత్య ఉపయోగం నుండి నమ్మకమైన, నమ్మదగిన, నమ్మకమైన మరియు నమ్మదగిన యొక్క రూపక పొడిగింపును అభివృద్ధి చేయబడింది (చూ. హబక్కుకు. 2:4).

C. ప్రత్యేక ఉపయోగాలు [(ప్రత్యేక అంశం: నమ్మండి, నమ్మండి, విశ్వాసం మరియు పాత నిబంధన లో విశ్వాసం(SPECIAL TOPIC: Believe, Trust, Faith, and Faithfulness in the OT))]ను చూడండి.

1. ఒక స్తంభం, 2 రాజులు 18:16 (1 తిమోతి 3:15)
2. అభయం, నిర్గమకాండము 17:12
3. స్థిరత్వం, నిర్గమకాండము 17:12
4. స్థిరత్వం, యెషయా 33:6
5. సత్యం, 1 రాజులు 10:6; 17:24; 22:16; సామెతలు 12:22
6. నిలకడ, 2 దిన. 20:20; యెషయా 7:9
7. నమ్మదగిన (తోరా), కీర్తన 119:43,142,151,160

D. పాత నిబంధనలో క్రియాశీలకమైన విశ్వాసం కోసం మరో రెండు హీబ్రూ పదాలు ఉపయోగించబడినవి.

1. *బాతఖ్, bathach* (BDB 105), నమ్మకం
2. *ఇరా, yra* (BDB 431), భయం, గౌరవం, ఆరాధన (చూ. ఆదికాండము 22:12)

E. నమ్మకం లేదా విశ్వసనీయత అనే భావన నుండి ఒక ప్రార్థన ప్రకరణ వాడకాన్ని అభివృద్ధి చేశారు,

ఇది మరొకరి యొక్క నిజమైన లేదా నమ్మదగిన ప్రకటనను ధృవీకరించడానికి ఉపయోగించబడింది (చూ. సంఖ్యా. 5:22; ద్వితియోపదేశకాండము 27:15-26; 1 రాజులు 1:36; 1 దినవృతాంతములు 16:36; నెహెమ్యా 5:13; 8:6; కీర్తన 41:13; 72:19; 89:52; 106:48; యిర్మీయా 11:5; 28:6).

F. ఈ పదానికి వేదాంతపరమైన కీలక అంశము మానవజాతి విశ్వాసం కాదు, కానీ యెహోవా దేవుడే (చూ. నిర్గమకాండముకాండము 34:6; ద్వితియోపదేశకాండము 32:4; కీర్తన 108:4; 115:1; 117:2; 138:2). పడిపోయిన మానవత్వం యొక్క ఏకైక ఆశ యెహోవా దేవుని యొక్క దయగల, నమ్మకమైన, ఒడంబడిక విధేయత మరియు ఆయన వాగ్దానాలు. యెహోవా దేవుని తెలుసుకున్న వారు ఆయనలాగే ఉండాలి (చూ. హబక్కూకు 2:4). పరిశుద్ధ గ్రంధము ఒక చరిత్ర మరియు దేవుడు మానవాళిలో తన స్వరూపాన్ని పునరుద్ధరించిన విధానము యొక్క పొందుపరచ బడిన గ్రంధము (చూ. ఆదికాండము 1:26-27). రక్షణ దేవునితో సన్నిహిత సహవాసం కలిగివున్న మానవజాతి సామర్థ్యాన్ని పునరుద్ధరిస్తుంది. అందుకే మనం సృష్టించబడితిమి.

II. నూతన నిబంధన

A. ప్రకటన యొక్క విశ్వసనీయతను ముగింపు ప్రార్థన ద్వారా ధృవీకరణను తెలియజేయటానికి నూతన నిబంధనలో "ఆమెన్" అనే పదమును ఉపయోగించడం సాధారణం (చూ. 1 కొరింథీ. 14:16; ప్రకటన 1:7; 5:14; 7:12).

B. నూతన నిబంధనలో ఈ పదాన్ని ప్రార్థనను ముగించడానికి ఉపయోగించడం సాధారణం (చూ. రోమా 1:25; 9:5; 11:36; 16:27; గలతి. 1:5; 6:18; ఎఫెసీ. 3:21; ఫిలిప్పీ. 4:20; 2 థెస్సలొనీక. 3:18; 1 తిమోతి 1:17; 6:16; 2 తిమోతి 4:18).

C. కొన్ని ముఖ్యమైన ప్రకటనలను ప్రవేశపెట్టడానికి యేసు మాత్రమే (చూ. లూకా 4:24; 12:37; 18:17,29; 21:32; 23:43. ఈ పదాన్ని ఉపయోగించెను (యోహానులో 25 రెట్లు, అంటే యోహాను 1:51; 3:3,5,11; మొదలైనవి).

D. ఇది ప్రకటన 3:14 లో యేసునకు ఒక శీర్షికగా ఉపయోగించబడింది (2 కొరింథీ. 1:20 కూడా గమనించండి, బహుశా యెషయా 65:16 నుండి వచ్చిన యహోవా యొక్క శీర్షిక).

E. విశ్వసనీయత లేదా విశ్వాసం, విశ్వసనీయత లేదా నమ్మకం అనే భావన గ్రీకు పదం పిస్టోస్ లేదా పిస్టిస్‌లో (*pistos* or *pistis*) వ్యక్తీకరించబడింది, దీనిని ఆంగ్లములోనికి "విశ్వాసం," "నమ్మకం"గా అనువదించారు (ప్రత్యేక అంశం: విశ్వాసం, నమ్మకం లేదా నమ్మిక (SPECIAL TOPIC: Faith, Believe, or Trust))ను చూడండి.

Copyright © 2014 Bible Lessons International

**NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 6:17-19**

**[17]ఇహమందు ధనవంతులైనవారు గర్విష్ఠులు కాక అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవునియందే నమ్మిక యుంచుడని ఆజ్ఞాపించుము. [18]వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము, [19]రాబోవు కాలమునకు మంచి పునాది తమకొరకు వేసుకొనుచు, మేలుచేయువారును , సత్క్రియలు అను ధనముగలవారును, ఔదార్యముగలవారును, తమా ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము.**

**6:17-19**,1 తిమోతి 6:17-19 పౌలు ఎఫెసులోని గృహ సంఘములు గురించి మరింత సమాచారం అందుకున్న తరువాత వచ్చిన ఆలోచన అని చాలా మంది అనుకుంటారు.ఎప్పటిలాసే లేఖల ముగింపు స్వయంగా తాను వాసినట్లే (చూ. 2 థెస్సలొనీక. 3:17-18), 1 తిమోతి 6:17-21 కూడా స్వయంగా పౌలే వ్రాసాడనుకుంటా.

**6:17 "ఇహమందు ధనవంతులైనవారు గర్విష్టులు కాకుండా ఆజ్ఞాపించుము"** 9వ వచనం డబ్బు పట్ల దురాశను హెచ్చరించినట్లుగా, 17వ వచనం డబ్బు ఉన్నవారిని క్రీస్తుపై కాకుండా దానిపై విశ్వాసం ఉంచకూడదని హెచ్చరిస్తుంది (మత్తయి 6:19-21; 13:22; 19:23-30; యాకోబు 1:9-11; 5:1-6).

ప్రత్యేక అంశం: ఈ కాలము మరియు రాబోవు కాలము (SPECIAL TOPIC: THIS AGE AND THE AGE TO COME)

## ప్రత్యేక అంశం: ఈ కాలము మరియు రాబోవు కాలము

పాత నిబంధన ప్రవక్తలు భవిష్యత్తును వర్తమానం యొక్క పొడిగింపుగా చూశారు. వారికి భవిష్యత్తు భౌగోళిక ఇశ్రాయెల్ యొక్క పునరుద్ధరణ అవుతుంది. అయినప్పటికీ, వారు దానిని నూతన దినముగా చూశారు (చూ. యెషయా 65:17; 66:22). అబ్రాహాము వారసులు (ప్రవాసం తరువాత కూడా) యెహోవాను ఉద్దేశపూర్వకంగా తిరస్కరించడంతో, యూదుల మధ్యంతర కడపటి గ్రంధ సాహిత్యంలో (అనగా, I హనోకు , IV ఎజ్రా, II బారుఖ్) ఒక కొత్త ఉదాహరణ (మాదిరి) అభివృద్ధి చెందింది. ఈ రచనలు రెండు యుగాల మధ్య వ్యత్యాసాన్ని చూపుతున్నాయి: సాతాను ఆధిపత్యంలో ఉన్న ప్రస్తుత దుష్ట యుగం మరియు మెస్సీయతో (తరచూ ప్రభావంతమైన యోదుడు) ప్రారంభించబడి ఆత్మ ఆధిపత్యంలో రాబోయే నీతి యుగం.

ఈ రాకడ కాల వేదాంతశాస్త్రం యొక్క భాగంలో స్పష్టమైన అభివృద్ధి ఉంది. వేదాంతవేత్తలు దీనిని "ప్రగతిశీల ద్వైతకం" అని పిలుస్తారు. రెండు యుగాల (అంటే తాత్కాలిక ద్వంద్వవాదం) ఈ కొత్త విశ్వ వాస్తవికతను నూతన నిబంధన ధృవీకరిస్తుంది.

| యేసు | పౌలు | హెబ్రీ(పౌలు) |
|---|---|---|
| మత్తయి 12:32; 13:22,39 | రోమా 12:2 | హెబ్రీ.1:2; 6:5; 11:3 |

| | | |
|---|---|---|
| మార్కు 10:30 | 1 కొరింథీ. 1:20; 2:6,8; 3:18 | |
| లూకా 16:8; 18:30; 20:34-35 | 2 కొరింథీ. 4:4 | |
| | గలతి 1:4 | |
| | ఎఫెసీ. 1:21; 2:2,7; 6:12 | |
| | 1 తిమోతి 6:17 | |
| | 2 తిమోతి 4:10 | |
| | తీతుకు 2:12 | |

నూతన నిబంధన వేదాంతశాస్త్రంలో, మెస్సీయ యొక్క రెండు రాకడల యొక్క ఊహించని మరియు పట్టించుకోని అంచనాల కారణంగా ఈ రెండు యూదా యుగాలు అతివ్యాప్తి చెందాయి. యేసు అవతారం క్రొత్త యుగం ప్రారంభం యొక్క పాత నిబంధన ప్రవచనాలను చాలావరకు నెరవేర్చింది (దానియేలు 2:44-45). ఏది ఏమయినప్పటికీ, అతను న్యాయమూర్తిగా మరియు జయశాలిగా రావడాన్ని పాత నిబంధన కూడా చూసింది, అయినప్పటికీ అతను మొదట బాధింపబడిన (చూ. యెషయా 53; జెకర్యా 12:10), వినయపూర్వకమైన మరియు సాత్వీకమైన సేవకుడిగా వచ్చాడు (చూ. జెకర్యా 9:9). పాత నిబంధన లో చెప్పబడినట్లే అతను తిరిగి అధికారంతో వస్తాడు (చూ. ప్రకటన 19). ఈ రెండు-దశల నెరవేర్పు రాజ్యాన్ని ప్రస్తుతంలో (ప్రారంభమైంది), మరియు భవిష్యత్తులో (పూర్తిగా పూర్తి కాలేదు) ఉంచుతుంది. ఇది ఇప్పటికే నూతన నిబంధనలో ఉద్రిక్తమే, కానీ ఇంకా లేదు!

Copyright © 2014 Bible Lessons International

▣ **"అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచక"** ఇది పరిపూర్ణ క్రియాశీల ద్వాతర్థము. మానవులు దేవుని వనరులపై కాకుండా, తమ వనరులపై ఆధారపడతారు, (చూ. 1 తిమోతి 4:10; 5:5). యేసు యొక్క కొన్ని బలమైన మాటలు ధనవంతుల వైపుకు మళ్ళించబడ్డాయి (చూ. లూకా 18:18-30).

▣ **"దేవునియందే"** ఇందులో అనేక రకాలు ఉన్నాయి.

1. దేవునియందే – א, F, G
2. (అ) దేవునియందే – MSS A, I, P
3. సజీవుడైన దేవునియందే – MS D*
4. (అ) సజీవుడైన (అ) దేవునియందే – MS $D^2$

UBS[4] #1 వ ఎంపికకు "A" రేటింగు ఇస్తుంది. 4:10 నుండి వివరణ తీసుకోబడింది.

**6:18 "వారికి ఆజ్ఞాపించుము"** ఇహలోక వస్తువులు(ఆస్తులు) ఉన్నవారికి పౌలు యొక్క మూడు రెట్ల మార్గదర్శకాలు ఇక్కడ ఉన్నాయి.

1. మంచి చేయడం కొనసాగించు (చూ. 1 తిమోతి 5:10; 2 తిమోతి 2:21; 3:17; తీతుకు 3:1,8,14)
2. మంచి చేయడానికి సిద్ధంగా ఉండు
3. ఉదారంగా ఉండు (చూ. 2 కొరింథీ. 8-9)

**6:19,** ఈ వచనం యేసు కొండమీద ప్రసంగాలలో ఒకదాన్ని గుర్తుచేస్తుంది, ముఖ్యంగా 6 వ అధ్యాయం (చూ. లూకా 12:15). ఇది రెండు రూపకాలను ఉపయోగిస్తుంది: (1) నిజమైన సంపదను నిల్వ చేయడం మరియు (2) ఖచ్చితమైన మరియు బలమైన పునాదిని నిర్మించడం. తెలివైనవారు రెండూ చేస్తారు! వారి ద్వారా విశ్వాసులు నిజ జీవితాన్ని పట్టుకుంటారు (అనగా, నిత్యజీవం, చూ. 1 తిమోతి 6:12).

| | |
|---|---|
| **NASB** | **"నిజమైన జీవితం"** |
| **NKJV** | **"శాశ్వతమైన జీవితం"** |
| **NRSV** | **"నిజముగా జీవితమైన జీవితం"** |
| **TEV** | **"సత్యమైన జీవితం"** |
| **NJB** | **"అలాంటిది మాత్రమే నిజం"** |

ఆంగ్ల అనువాదాల యొక్క వైవిధ్యత ఈ క్రింది ఎంపికను కలిగి ఉన్నాయి

a. *ఒంటోస్, ontōs* – MSS א, A, D*, F, G
b. *అయునియోవ్, aiōniou* – MS $D^2$
c. రెండు- వ్రాత ప్రతులు69, 296, 467, మరియు 1175 (ఈ ప్రతులు వ్రాయువారికి గ్రీకు లిఖిత ప్రతులు ఉండాలి, అవి రెండు ఎంపికలను కలిగి ఉంటాయి).

UBS[4] #1కి "A" రేటింగు ఇస్తుంది.

## NASB (సవరింపబడిన) వాక్యము: 1 తిమోతి 6:20-21

**[20]ఓ తిమోతి, నీకప్పగింపబడిన దానిని కాపాడి, అపవిత్రమైన వట్టిమాటలకును, జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీతవాదములకును దూరముగా ఉండుము. [21]ఆ విషయములో ప్రవీణులమని కొందరనుకొని విశ్వాసవిషయము తప్పిపోయిరి. కృప మీకు తోడైయుండును గాక.**

**6:20-21** ఈ ముగింపు మాటలు (బహుశా 1 తిమోతి 6:17-19) లేఖను ప్రామాణీకరించడానికి పౌలు స్వయంగా వ్రాసి ఉండవచ్చు (చూ. 2 థెస్సలొనీక. 3:17-18)

**6:20 "నీకప్పగింపబడిన దానిని కాపాడుము"** ఇక్కడ క్రియ పదము, అనిశ్చిత క్రియాశీల ఆదేశము. "అప్పగించినది" అనే పదం "ఖాతాలో జమ చేసిన" అనే బ్యాంకింగ్ పదానికి సంబంధించినది. ఇది "సువార్త" కొరకు కాపరిత్వ లేఖలలో మూడుసార్లు (చూ. 1 తిమోతి 1:11, 1 తిమోతి 1:18 వద్ద పూర్తి గమనిక చూడండి. ) లేదా క్రైస్తవ సత్యం యొక్క శరీరం కొరకు ఉపయోగించబడింది (చూ. అపోస్తులుల కార్యములు 6:7; 13:8; 14:22; గలతి. 1:23; 3:23; 6:10; ఫిలిప్పీ. 1:27; యూదా 1:3, 20) . విశ్వాసులు సువార్త యొక్క కార్యనిర్వాహకులు (చూ. 1 కొరింథీ. 4:1-2; 2 తిమోతి 1:12,14).

▣ **"అపవిత్రమైన వట్టిమాటలకును, జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీతవాదములకును దూరముగా ఉండుము"** "దూరముగా" అనేది వర్తమాన మధ్య అసమాపకము, ఆదేశముగా వాడబడుతుంది. 1 తిమోతి లేఖ ప్రధానంగా మతవిశ్వాసం గురించే కాని, సంఘము అనే సంస్థ గురించి కాదు. పుస్తకంలోని మార్గదర్శకాలు అబద్ద బోధకుల వల్ల కలిగే సమస్యలతో నేరుగా సంబంధం కలిగి ఉంటాయి, అన్ని ప్రదేశాలలోని అన్ని సంఘాలకు సార్వత్రిక మార్గదర్శకాలుగా ఉండవలసిన అవసరం లేదు.

▣ **"జ్ఞానము"** కాపరిత్వ లేఖలలో అబద్ధ బోధకులు "యూదు ధర్మశాస్త్ర విషయాలు ప్రభోదించేవారు" మరియు గ్రీకు జ్ఞాన వాదులు (కొలొస్సయులు మరియు ఎఫెసీయుల మాదిరిగానే) కలయిక. "జ్ఞానం," సాధారణంగా రహస్యంగా లేదా ప్రత్యేకంగా ప్రత్యక్షపరచబడిన జ్ఞానం అని, ఈ బోధకుల వాదన. ఈ తప్పుడు ఉపాధ్యాయులు సత్యాన్ని జీవితం నుండి, పవిత్రీకరణ నుండి సమర్థించడాన్ని వేరు చేసి మరియు మోక్షాన్ని రహస్యంగా మార్చారు, ప్రత్యేక జ్ఞానం, దైవభక్తి నుండి పూర్తిగా వేరుచేయ్యబడింది.

**6:21**

| | |
|---|---|
| **NASB** | **"ఇది కొందరు ప్రకటించి , విశ్వాసం నుండి తప్పుకున్నారు"** |
| **NKJV** | **"దీనిని ప్రకటించడం ద్వారా, కొందరు విశ్వాసం నుండి తప్పుకున్నారు"** |
| **NRSV** | **"దీనిని ప్రకటించడం ద్వారా, విశ్వాసానికి సంబంధించి గుర్తును కొందరు కోల్పోయారు"** |
| **TEV** | **"కొంతమంది దానిని కలిగి ఉన్నారని పేర్కొన్నారు, ఫలితంగా వారు విశ్వాసం యొక్క మార్గాన్ని కోల్పోయారు"** |
| **NJB** | **"దీనిని అవలంబించడం ద్వారా, కొందరు విశ్వాసం యొక్క లక్ష్యాన్ని కోల్పోయారు"** |

ఇదే పదాన్ని 1 తిమోతి 1:6లో అబద్ధ బోధకులను వివరించడానికి వాడబడింది; 1 తిమోతి 1:19; 4:1-2; 5:15; 6:10 కూడా గమనించండి. ఈ పుస్తకంలో చాలా బలమైన హెచ్చరికలు ఉన్నాయి!

క్రైస్తవ మతం (1) స్వాగతించాల్సిన వ్యక్తి; (2) నమ్మవలసిన సిద్ధాంతం; మరియు (3) జీవించాల్సిన సంబంధిత జీవితం అని గుర్తుంచుకోండి! వీటిలో దేనినైనా నొక్కిచెప్పినా లేదా వదిలివేసినా, అప్పుడు విపరీతమైన సమస్యలు వస్తాయి (మత్తయి 7:21-27).

▣ **"కృప మీకు తోడైయుండును గాక"** "మీరు" అనేది బహువచనం (MS D). ఈ లేఖ ఒక వ్యక్తికి (MSS א, A, F, G లలో "నీవు" ఏక వచనముతో) వ్రాయబడినప్పటికీ, బహిరంగంగా చదవవలసి ఉంటుందని ఇది చూపిస్తుంది. పౌలు వారికి దేవుని దయ మరియు

నిజమైన జ్ఞానాన్ని ఇవ్వమని ప్రార్థిస్తున్నట్లు గమనించండి (చూ. 1 తిమోతి6:20)! ఇదే ఏక వచనముతో ముగింపు అన్ని కాపరిత్వ లేఖలలో ఉంది (చూ. 2 తిమోతి 4:22; తీతుకు 3:15).

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక <u>అధ్యాయణ</u> వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. బానిసత్వ సమస్యపై క్రైస్తవ సంఘము ఎందుకు దాడి చేయలేదు? (బానిసలతో ఎలా వ్యవహరించాలో పౌలు చెప్పిన ఇతర భాగాలు చూడండి 1 కొరింథీ. 7:21-24; గలతి. 3:28; ఎఫెసీ. 6:5-9; కొలస్సీ.3:22-25; ఫిలేమోను 1:16, 17; తీతుకు 2:9; 1 పేతురు 2:18).
2. 1 మరియు 2 వచనాలు మన ఆధునిక యజమాని / ఉద్యోగుల సంబంధాల గురించి ఏమి చెబుతున్నాయి?
3. మత విరోధ విశ్వాసం అంటే ఏమిటి?
4. అబద్ధ బోధకులు మరియు వ్యాఖ్యానంలో తేడాల మధ్య తేడా ఏమిటి?
5. డబ్బు చెడ్డదా?
6. అబద్ధ బోధకుల వేదాంతశాస్త్రం మీకు సాధ్యమైనంతవరకు వివరించండి.

# తీతుకు పరిచయం

I. క్లుప్త నేపధ్యం

A. పౌలు వ్రాసిన కాపరిత్వము లేఖల సాముహికములో ఒక భాగము తీతు. ఎందుకంటే I తిమోతి, తీతుకు మరియు 2 తిమోతి పత్రికలలో పౌలు తన తోటి పనివారిని ఈ క్రింది విషయాలలో హెచ్చరించి, మందలించారు.

1. తప్పుడు బోధకులతో ఎలా వ్యవహరించాలి
2. స్థానిక సంఘాలలో నాయకత్వము ఎలా స్థాపించాలి
3. దైవత్వమును ఎలా ప్రోత్సహించాలి

కాలక్రమము ప్రకారం ఈ పత్రికల వరుస క్రమము, మొదట 1 తిమోతి లేక తీతుకు తరువాత 2 తిమోతి. 1 తిమోతి ఎటువంటి విషయాలతో వ్యవహరిస్తున్నాడో తీతు కూడా వాటితోనే వ్యవహరిస్తున్నాడు. తీతుకు మొదట వ్రాసియుండవచ్చు ఎందుకంటే, రోమా పత్రికలో ఉన్నట్టు పరిచయం సుదీర్ఘంగాను మరియు వేదాంతపరంగాను ఉన్నది.

B. పౌలు మరియు ఈ తోటిపనివారి భౌగోళిక కదలికలు, అపోస్తులుల కార్యములలో ఉన్నటువంటి పౌలు యొక్క భౌగోళిక కదలికలు వేరువేరు. దీనినిబట్టి పౌలు జైలు నుండి విడుదల అయి నాలుగవ మిషనరీ యాత్రను ప్రారంభించాడు అనుటకు ఇది ఒక ఆధారంగా చాలామంది భావిస్తున్నారు.

C. ఈ నాల్గవ మిషనరీ యాత్ర క్రీ.శ. 60 ప్రారంభం నుండి క్రీ.శ. 68 మధ్య జరిగి ఉండవచ్చు. ఎందుకంటే నీరోచే పౌలు శిరచ్ఛేదనం మరియు నీరో యొక్క ఆత్మహత్య క్రీ.శ. 68 లో జరిగింది (చాలా మంది క్రీ.శ. 65 హింసలలో ఈ నాలుగవ యాత్ర జరిగినట్టు భావిస్తారు).

II. ఒక వ్యక్తిగా తీతు

A. తీతు పౌలు యొక్క తోటి పనివారిలో నమ్మకమైనవాడు. పౌలు కొరింథీ మరియు క్రేతు సంఘములలో ఇబ్బందులు ఉన్నప్పుడు తీతుకును పంపాడు. ఇది అతని నమ్మకత్వానికి గురుతు.

B. తీతు ఒక అన్యుడు (తిమోతి సగం గ్రీకుడు), పౌలు బోధలతో మార్చబడ్డాడు. పౌలు అతనికి సున్నతి చెయ్యటానికి నిరాకరించాడు (చూ. గలతీ. 2:3).

C. తరచుగా పౌలు పత్రికలలో తీతును ప్రస్తావించాడు (చూ. 2 కొరింథి. 2:13, 7:6-15, 8:6-24, 12:18, గలతి. 2:1-3, 2 తిమోతి 4:10). ఆశ్చర్యకరమైన సంగతి ఏంటి అంటే లూకా అపోస్తులులకార్యములలో తీతుని అస్సలు ప్రస్తావించలేదు. కొన్ని కామెంట్రీలు ఏమి చెప్తున్నాయి అంటే,

1. లూకాకి అతను బంధువుడు అయి ఉండవచ్చు(బహుశా తమ్ముడు). అతని పేరుని ప్రస్తావించటం లూకా పట్ల సాంస్కృతిక అక్రమముగా పరిగణించబడేది ఏమో.
2. లూకా, పౌలు యొక్క జీవితం మరియు పరిచర్య సమాచారాన్ని ఎక్కువగా తీతుకు నుండి సేకరించాడు, కాని అతని పేరు ప్రస్తావించలేదు.

D. పౌలు మరియు బర్నబాలతో యెరూషలేము యొక్క ప్రాముఖ్య పాలకసంస్థలకు అపోస్తలుల కార్యములు 15లో, దేవునివైపు తిరిగిన అన్యజనులకు, మోషే నియమము అయిన సున్నతి ఎంతవరకు వర్తిస్తాది అనే దానిమీద తర్కము జరిగి స్థిరపడిన సందర్భములో తీతు కూడా వెళ్ళాడని నమోదు చెయ్యబడింది.

E. ఈ పత్రిక , క్రేతులో ఉన్న తీతు పరిచర్యకు పౌలు ఇచ్చే సలహాల మీద కేంద్రీకరిస్తుంది. తీతుకు పౌలు యొక్క అధికారిక కుమారునిగా ఉన్నాడు.

F. క్రొత్త నిబంధనలో తీతును గూర్చి ఉన్న చివరి సమాచారం (చూ. 2 తిమోతి 4:10). అతను దల్మతీయకు పంపబడ్డాడు.

III. తప్పుడు బోధకులు

A. పౌలు సువార్తను వ్యతిరేకించే ఒక అబద్ధ బోధకుల గుంపు క్రేతులో ఉన్నది.

B. వారి వేదాంత బోధలు, విశ్వాసుల అనుసరించవలసిన దైవీకమైన జీవనశైలికి విభేధనలు తీసుకు వచ్చాయి.
1. దైవీకమైన జీవనశైలి ప్రస్తావనలు: తీతుకు 1:1, 16, 2:7, 14, 3:1, 8, 14
2. వ్యక్తిత్వ లక్షణాల సారాంశాలు: తీతుకు 2:11-14, 3:4-7

C. ఈ తప్పుడు బోధలకు యుదా ఆచారాల ప్రభావం ఉన్నది ( చూ. తీతుకు 1:10,14,3:8-9). ఈ విరోధ బోధనలు యూదుల న్యాయం మరియు గ్రీకుల ఊహాజనిత ఆలోచనల కలయిక (నోస్టిసిజం, తీతుకు 1:1వద్ద ప్రత్యేక అంశాన్ని చూడండి). 1 తిమోతి, కొలస్సి, మరియు ఎఫేస్సి పత్రికలలో సంబోధించిన అబద్ధ బోధకులను పోలినవారు. ఈ కాపరిత్వ లేఖలు కేవలం సంఘ వ్యవస్థ మీద మాత్రమే కాకుండ విరోధ బోధనల మీద కూడా కేంద్రీకరించబడింది.

## మొదటి పఠణ చక్రం ("ఎ గైడ్ టు గుడ్ బైబిల్ రీడింగ్" నుండి)

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అందువలన పుస్తకము నంతటినీ ఒకేసారిగా చదవండి. దాని యొక్క ముఖ్యమైన తాత్పర్యము మీ సొంత మాటలలో కూర్చండి.

1. పుస్తకము యొక్క ముఖ్య తాత్పర్యం

2. సాహిత్య పరమైన రకము (విశ్లేషణ)

## రెండవ పఠణ చక్రము ("ఎ గైడ్ టు గుడ్ బైబిల్ రీడింగ్" నుండి)

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అందువలన పుస్తకము నంతటినీ  రెండవసారి సంపూర్తిగా చదవండి. ముఖ్యమైన విషయములను వ్రాసి ఏక  వాక్యములో వాటిని వర్ణించండి.

1. మొదటి సాహిత్య భాగము యొక్క విషయము

2. రెండోవ సాహిత్య భాగము యొక్క విషయము

3. మూడోవ సాహిత్య భాగము యొక్క విషయము

4. నాలుగోవ సాహిత్య భాగము యొక్క విషయము

5. మొదలగునవి

# తీతుకు 1

## ఆధునిక భాషాంతరపు అనువాద విభజన భాగములు[2]

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| అభివందనము | శుభములు | అభివందనము | ప్రారంభ శుభములు | సంబోధనము |
| 1:1-4 | 1:1-3 | 1:1-3 | 1:1-3 | 1:1-4 |
| | 1:4a | 1:4a | 1:4a | |
| | 1:4b | 1:4b | 1:4b | |
| క్రేతులో తీతు యొక్క పరిచర్య | అర్హులైన సంఘపెద్దలు | పరిపాలన | క్రేతులో తీతు యొక్క పరిచర్య | సంఘపెద్దలను నియమించుట |
| 1:5-9 | 1:5-9 | 1:5-9 | 1:5-9 | 1:5-9 |
| | పెద్దల కార్యభారము | | | అబద్ధ బోధకులను వ్యతిరేకించుట |
| 1:10-12a | 1:10-16 | 1:10-16 | 1:10-16 | 1:10-14 |
| 1:12b-16 | | | | |
| | | | | 1:15-16 |

*విభజన భాగములు దైవావేశం వలన కల్గినవి కానప్పటికీ అసలు గ్రంధకర్త యొక్క భావాన్ని అర్థంచేసుకోవడానికి మరియు అనుసరించడానికి సాధనమై యున్నది. ప్రతి ఆధునిక భాషాంతరము మొదటి అధ్యాయాన్ని విభజించి మరియు సంక్షిప్తము చేసింది. ప్రతి భాగము ప్రధానమైన విషయాన్ని, సత్యము మరియు ఆలోచనను కల్గి ఉంది. ప్రతి భాషాంతరము ఆ విషయాన్ని తన స్వంత భావనముతో కప్పును. నీవు ఆ భాగాన్ని చదువుతున్నపుడు, ఏ భాషాంతరము ఆ విషయాన్ని మరియు వచన భాగముల అవగాహనకు సరిపోయేదిగా ఉండునో నీకు నీవు ప్రశ్నించుకోవాలి.

ప్రతి అధ్యాయములో మొదటగా నీవు బైబిల్ని చదవాలి మరియు పార్యాంశము(భాగము)లను గుర్తించుటకు ప్రయత్నించాలి. ఆ తర్వాత నీ అవగాహనను ఆధునిక భాషాంతరముతో సరిచూసుకోవాలి. ఒకడు ఎప్పుడైతే గ్రంధకర్త యొక్క భావాన్ని, అతని తర్కాన్ని మరియు ప్రదర్శనను అనుసరించుట వలన అర్థం చేసుకుంటాడో అప్పుడే అతను నిజముగా బైబిల్ని అర్థంచేసుకోగలడు. అసలు గ్రంధకర్త మాత్రమే దైవావేశం కల్గినవాడు. చదువరులు ఈ సందేశమును మార్పుచేయడానికి లేక సవరించే హక్కు లేదు. బైబిల్ చదువరులు దైవ సత్యమును దినచర్యలో మరియు జీవితాలకు అన్వయించుకోవడం వారి బాధ్యత.

అన్ని సాంకేతిక పదములు మరియు నిర్వచనములు ఈ పత్రాలలో వివరించబడడం గమనించండి: బ్రీఫ్ డెఫినిషన్స్ఆఫ్ గ్రీక్ గ్రమాటికల్ స్ట్రక్చర్, టెక్స్ట్వల్ క్రిటిసిజం మరియు గ్లోసరి

### మూడవ పఠణ చక్రము ("ఎ గైడ్ టు గుడ్ బైబిల్ రీడింగ్" నుండి)

*అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరాములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి.

### పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 1:1-3**

**[1]దేవుని దాసుడును యేసుక్రీస్తు అపోస్తలుడునైన పౌలు దేవుడు ఏర్పరచుకోనినవారి విశ్వాసము నిమిత్తమును, మరియు భక్తికి ఆధారమగు సత్యవిషయమైన అనుభవజ్ఞానము నిమిత్తమును, [2]అబద్ధమాడనేరని దేవుడు ఆనాదికాలమందే వాగ్ధానము చేసిన నిత్యజీవమునుగూర్చిన నిరీక్షణను [3]ఇప్పుడు ఏదైతే మన రక్షకుడైన దేవుని ఆజ్ఞ ప్రకారము నాకు అప్పగింపబడిన సువార్త ప్రకటన తన వాక్యమును యుక్తకాలములయందు బయలుపరచెను.**

**1:1 "పౌలు"** పౌలు కాలంలో ఉన్న యూదులకు రెండు మొదటి పేర్లు ఉండేవి, ఒకటి యూదుల పేరు ఇంకొకటి రోమీయుల పేరు (చూ. అపోస్తలుల కార్యములు 13:9). పౌలు యొక్క యూదుల పేరు సౌలు. పౌలు ఇశ్రాయేలు రాజైన సౌలులా, బెన్యామీను గోత్రమునకు చెందినవాడు (చూ. రోమా 11:1, ఫిలిప్పి. 3:5). గ్రీకులో అతని రోమా పేరు పౌలు (Paulos) కు "చిన్నవాడు" అని అర్ధం. ఇది

1. ఆయన శారీరకంగా పొట్టివాడని, బైబిలులో చేర్చబడని *The Acts of Paul* (ది యాక్ట్స్ ఆఫ్ పాల్), అనే పుస్తకములో థేస్సలోనికను గూర్చి "పౌలు మరియు తెల్క" అనే ఒక అధ్యాయములో పేర్కొనబడింది.

2. ఆయన గతంలో చేసిన హింసను బట్టి పరిశుద్ధులందరి కంటే అల్పునిగా తనని తాను వ్యక్తిగతంగా ఎంచుకున్నాడు (చూ. 1 కొరింథీ. 15:9; ఎఫెసీ. 3:8; 1 తిమోతి. 1:15).
3. కేవలం అతని తల్లితండ్రులు పెట్టిన పేరు.

#3వ ఆప్షన్ సరైనదిగా ఉంది.

◘ **"కట్టుబడిన దేవుని దాసుడను"** ఈ గౌరవప్రదమైన బిరుదు పాత నిబంధన నాయకులకు వాడబడినది (చూ. ద్వితీ. 34:5, యెహోషువా 1:1-2, 14:7, 24:29, 2 సమూయేలు 7:5, 8, 2 రాజులు 10:10, కీర్తనలు 89:3, 105:42, యెషయా 20:3, దానియేలు 6:20, 9:11). పౌలు తరచూ "క్రీస్తు దాసుడను" అనే పదాన్ని వాడుతూ ఉంటాడు (రోమా 1:1, గలతీ. 1:10, ఫిలిప్పీ. 1:1). ఏమైనప్పటికి ఇక్కడ తను "కట్టుబడిన దేవుని సేవకుడు." దీనిని బట్టి ఈ అబద్ద బోధకులు యూదా మతమునకు సంబంధించినవారు అని అర్ధం చేసుకోవచ్చు.

1. ఈ పత్రిక ప్రారంభములో దేవుడు అని ఐదు సార్లు ప్రస్తావించాడు (చూ. తీతుకు 1:1-4).
2. "రక్షకుడు" అని తండ్రియైన దేవునిని సంబోధిస్తూ మూడు సార్లు ప్రస్తావించాడు, అదే విధముగా క్రీస్తును కూడా రక్షకుడిగా మూడు సార్లు ఎందుకు సంబోధించాడో ఇది మనకు చెప్పవచ్చును.
3. 2 తిమోతి 1:10, 14, 3:8-9 ప్రకారం క్రేతు విషయంలో యూదులకు సంబంధించినవారిని బట్టి వివాదం ఉన్నది అని స్పష్టం అవుతుంది.

◘ **"ఒక అపోస్తలుడు"** అక్షరాల "పంపబడినవాడు," ఇది సూత్రప్రాయంగా రబ్బానికల్ జుడాయిజంలో అధికారికంగా అధికారం అప్పగింపబడింది అని దీని అర్ధం. 1 తిమోతి 1:1 లో ఉన్న ప్రత్యేక అంశాన్ని చూడండి. ఇది రాయబారి అనే మన ఉద్దేశాన్ని పోలి ఉన్నది (చూ. 2 కొరింథీ. 5:20 ). ఇది "దేవుని దాసుడను" అని ముందు చెప్పినట్టు పౌలు క్రీస్తులో తనకు ఉన్న అధికారాన్ని నొక్కి వక్కాణించి చెప్పే శైలిగా ఉన్నది. తన అధికార ఆధారాలతో తీతును సిద్దపరుస్తున్నాడు. 1 తిమోతి 6:21, 2 తిమోతి 4:22 మరియు తీతుకు 3:15లలో ఉన్న బహువచనాలు ఈ పత్రిక సంఘమంతటి ముందు చదువబడి ఉండవచ్చు అనే దానిని స్పష్టం చేస్తుంది.

◘ **"విశ్వాసము నిమిత్తము"** నామవాచకానికి ఖచ్చితమైన వ్యాసం లేదు. కాబట్టి అది వీటిని ఉద్దేశించి ఉండవచ్చు,

1. క్రీస్తు పట్ల ఒకరికి ఉన్న వ్యక్తిగత నమ్మకము
2. విశ్వాసముగా జీవించటం (పాతనిబంధన ఉద్దేశంలో)
3. క్రైస్తవ సంఘ సిద్ధాంతము (చూ. అపోస్తలుల కార్యములు 6:7, 18:8, 14:22, గలతి. 1:23,3:23,6:10, ఫిలిప్పీ. 1:27, యూదా 3:20)

పౌలు మిషను కూడా అదే,

1. రక్షింపబడినవారి విశ్వాసమును ఉత్తేజపరచటం
2. ఏర్పరచబడినవారిని నిత్యత్వము నుండి వ్యక్తిగత విశ్వాసములోనికి నడిపించుట ("పిలువబడిన వారిని పిలవడం" రెండూ అవసరమే, కాని ఇక్కడ దేనిని కేంద్రీకరిస్తున్నారో స్పష్టంగా లేదు.

పౌలు అనేకసార్లు *kata* (కాటా) అని మొదటి అధ్యాయంలో వాడాడు.

1. విశ్వాసం నిమిత్తము, తీతుకు 1:1
2. భక్తి ప్రకారము, తీతుకు 1:1
3. ఆజ్ఞ ప్రకారము, తీతుకు 1:3
4. అందరి విశ్వాసము ప్రకారము, తీతుకు 1:4
5. ఏర్పరచబడిన ప్రకారము, తీతుకు 1:5 (సమ్మేళన పదం)
6. హితబోధ విషయమై, తీతుకు 1:9

సత్యం మరియు మంచి ప్రవర్తనతో కూడిన ప్రమాణం తప్పకుండా ఉంటుంది (చూ. తీతుకు 3:5,7).

▣ **"దేవుడు ఏర్పరచుకొనినవారి"** దీనికి అర్థం "ఏర్పరచబడినవారి విశ్వాసము నిమిత్తము." పాత నిబంధనలో దేవుని పరిచర్య కొరకు మాత్రమే ఏర్పరచుకొనినవారు అనే పదాన్ని వాడేవారు, కాని క్రొత్త నిబంధనలో దేవుడు ఇచ్చే రక్షణకొరకై వాడబడింది (చూ. రోమా 8:29-30, 9:1ff, ఎఫెసీ. 1:4-11, 2 తిమోతి 1:9). ఈ ఎన్నికా విధానం అపోస్తలుల కార్యములు 13:48లో చూడవచ్చు, సంఘము దేవునిచే ఏన్నిక చెయ్యబడింది (చూ. రోమా 8:32, కొలస్సి. 3:12, 2 తిమోతి 2:10 ). సంఘము ఒక క్రొత్త సంస్థ కాదు, ఇది పా.ని దేవుని ప్రజల పొడగింపు. 1 తిమోతి 6:12 వద్ద ప్రత్యేక అంశము ఎన్నుకొనుట (పూర్వ నిర్ణీతం)ను చూడండి.

▣ **"అనుభవజ్ఞానము"** ఇది గ్రీకులో సమైక్యమైన *epiginōskō (ఎపిగినోస్కో)* అనే పదం, దీనికి సంపూర్ణ అనుభవజ్ఞానం అని అర్థం. నిజమైన మార్పిడికి ఇది ఒక విధానం (cf యోహాను 8:32, 1 తిమోతి 4:3, 2 తిమోతి 2:25, 1 యోహాను 2:21, 3 యోహాను 1). పవిత్ర జీవితానికి సంబంధంలేని రహస్యజ్ఞానముపై కేంద్రీకరిస్తున్న అబద్ద బోధకులకు విరోధం ఈ అనుభవజ్ఞానము. ఈ పదము 1 తిమోతి 2:4లో కూడా వాడబడింది, కాని అక్కడ మనుష్యులందరి నిమిత్తమైన దేవుని యిచ్చను ఉద్ఘాటిస్తుంది!

[ప్రత్యేక అంశము: నోస్టిజం (SPECIAL TOPIC: GNOSTICISM)]

## ప్రత్యేక అంశము : నాస్టిసిజం (*gnosis* (గ్నోసిస్) అనే గ్రీకు పదం నుండి, దీనికి అర్థం "జ్ఞానం," చూ. 1 తిమోతి 6:20)

I. మొదటి శతాబ్ధపు స్థితి

రోమీయులకు మొదటి శతాబ్ధం ఈశాన్య మరియు పశ్చిమ మతాల పరిశీలన సమయం. గ్రీకు దేవుళ్ళు మరియు రోమా ప్రార్ధన మందిరాలు మంచి కాదు అని ప్రజలు భావిస్తున్న సమయం. దైవముతో వ్యక్తిగత సంబంధం మరియు రహస్య జ్ఞానాన్ని భోదించే మర్మమైన రహస్య మతాలు ప్రసిద్ధిచెందుతున్నాయి. లౌకిక గ్రీకు తత్వశాస్త్రం ప్రజాధరణపొందింది మరియు ఇతర లోక దృక్పధాలతో విలీనం అయ్యింది. ఇలా అన్ని మతాలు వేదాంతాలు అంగీకరించే ప్రపంచంలోనికి క్రైస్తవ్యం ప్రత్యేకతను కలిగిన విశ్వాసాన్ని పరిచయం చేసింది (దేవుని యొద్దకు యేసుక్రీస్తు మాత్రమే మార్గం చూ. యోహాను 14:6). మతవిశ్వాసాల ఖచ్చిత నేపథ్యం ఏమైనప్పటికీ ఇది క్రైస్తవ మతం ప్రత్యేకతను కలిగించే ప్రయత్నం (యోహాను 14:6, 1 యోహాను 5:12) అనేక గ్రీకు-రోమియులకు ఆమోదయోగ్యమైన మరియు మేధోపరంగా

అమోదించబడింది. ఈ నాస్టిస్తిజం యూదుల విభాగం అంచుల మూలం నుండి ఆవిర్భవించిఉండవచ్చు (అంటే, ఒక ఉదా: DSS Sect.). ఇది నాస్టిసిజానికి సంబంధిచిన క్రొత్త నిబంధనా పుస్తకాలలో కొన్ని యూదుల అంశాలను ఇది వివరించవచ్చు.

II. 1 యోహానులో నాస్తికత్వం యొక్క ప్రాధమిక సిద్దాంతాలు అంతర్గత ఆధారాలతో ఉన్నాయి

A. యేసుక్రీస్తు యొక్క అవతరణను నిరాకరించుట

B. రక్షణలో యేసుక్రీస్తు ప్రాధాన్యతను నిరాకరించుట

C. సరియైన క్రైస్తవ జీవనశైలి లేకపోవుట

D. జ్ఞానంను ఎక్కువగా కేంద్రీకరించుట (తరచుగా రహస్యమైన )

E. విశిష్ఠ వాదం  మరియు శ్రేష్టత్వ వాదం వైపు ధోరణి

III. మొదటి శతాబ్దంలో ప్రారంభ దశలో ఉన్న నాస్టిసిజం

A. ప్రారంభ దశలో ఉన్న మొదటి శతాబ్దపు నోస్టిసిజం యొక్క ప్రాధమిక బోధ ఆత్మ మరియు శరీరం అనే మధ్య శాస్త్రీయ (శాశ్వతమైన) ద్వంద్వ వాదంపై కేంద్రీకరిస్తుంది. ఆత్మ (దైవం) మంచిదిగా  పరిగణించబడితే, శరీరం స్వభావికంగా చెడ్డది. ఈ వైరుధ్యం క్రిందివాటిని సూచిస్తుంది.

1. ప్లాటోనిజం చెప్పే ఆదర్శ , భౌతిక  భిన్నత్వం
2. స్వర్గం మరియు భూమి భిన్నత్వం
3. అదృశ్యం మరియు దృశ్యం యొక్క భిన్నత్వం. రహస్య జ్ఞానము (పాస్వర్డ్లు మరియు రహస్య సంకేతాలు ఒక ఆత్మ దేవదూతల గోళాల గుండా  తదుపరి దేవుని [*aeons*] (*అయోన్స్*) వరకు వెళ్ళడానికి అనుమతిస్తుంది) రక్షణ పొందుటకు ఆవశ్యమని అధిక ప్రాధాన్యతను ఇచ్చేవారు.
4. జోరాస్ట్రియానిజం యొక్క ప్రభావం అయి ఉండవచ్చు

B. ప్రారంభ నోస్టిసిజంకు రెండు రూపాలు ఉన్నాయి, అవి 1యోహాను నేపధ్యంలో స్పష్టముగా కనబడుతున్నాయి.

1. డోసిటిక్ నోస్టిసిజం, యేసు మానవత్వాన్ని నిరాకరిస్తుంది ఎందుకంటే శరీరము చెడ్డది.
2. సెరిన్తియన్ నోస్టిసిజం, క్రీస్తును అనేకమంది *aeons* (*అయోన్స్*) లేక దేవదూతలలో ఒకరిగా/ క్రమములో దేవదూతలకి మరియు మంచి గొప్ప దేవునికి, చెడుకి మధ్యవానిగా గుర్తించారు. ఈ "క్రీస్తు ఆత్మ" బాప్తిస్మమప్పుడు యేసు అనే మనిషిలో ప్రవేశించి, సిలువవేయబడినప్పుడు వదిలి వెళ్లిపోయింది.
3. ఈ రెండు వర్గాలలో కొందరు మునివృత్తి (శరీరం కోరితే అది తప్పు), ఇంకొందరు యాంటినోమియానిజం (శరీరం కోరితే, అదే చేయును).

C. మొదటి శతాబ్దంలో నాస్టిసిజం యొక్క అభివృద్ధి చెందిన వ్యవస్థకు ఎటువంటి వ్రాతపూర్వక ఆధారాలు లేవు. రెండవ శతాబ్దం మధ్యలో వ్రాత్రపూర్వక ఆధారాలు ఉనికిలోనికి వచ్చాయి (నాగ్ హమ్మడి టెక్ట్సను చూడండి). నాస్టిసిజంను గూర్చిన మరి ఎక్కువ సమాచారం కోసం ఈ క్రింది వాటిని పరిశీలించండి,

1. హన్స్  జోన్స్ చే రచించబడిన *నోస్టిక్ మతం*, బీకన్ ప్రెస్ ద్వారా ప్రచురించబడింది (*The Gnostic Religion*

by Hans Jonas, published by Beacon Press).

2. ఎలైని పెగేల్స్ చే రచించబడిన *నోస్టిక్ సువార్తలు*, ర్యాండం హౌస్ ద్వారా ప్రచురించబడింది (*The Gnostic Gospels* by Elaine Pagels, published by Random House).

3. *ది నాగ్ హమ్మడి నోస్టిక్ పాఠాలు మరియు బైబిలు* , ఆండ్రూ హెల్మ్బోల్డ్ చే రచించబడింది (*The Nag Hammadi Gnostic Texts and the Bible* by Andrew Helmbold).

IV. ఈనాటి తప్పుడు సిద్ధాంతాలు

A. ప్రజలు క్రైస్తవత్వంలో ఉన్న సత్యాలను ఇతర వ్యవస్థల ఆలోచనలతో కలిపినప్పుడు, తప్పుడు సిద్ధాంతం అనే ఈ ఆత్మ నేడు మనతోనే ఉంది.

B. విశ్వాస జీవనశైలిని మరియు వ్యక్తిగత సంబంధాన్ని మినహాయించటానికి ప్రజలు "సరైన" సిద్ధతాన్ని నొక్కిచెప్పినప్పుడు, తప్పుడు సిద్ధాంతం అనే ఈ ఆత్మ నేడు మనతోనే ఉంది.

C. క్రైస్తవ్యాన్ని ప్రజలు ప్రత్యేక మేధో శ్రేష్టతగా మార్చినప్పుడు, తప్పుడు సిద్ధాంతం అనే ఈ ఆత్మ నేడు మనతోనే ఉంది.

D. శరీరం కోరితే అది చెడ్డది లేక శరీరం కోరితే చేస్తే అనే వాటిని దేవుని కనికరం పొందటానికి మార్గాలుగా మత విశ్వాస ప్రజలు చేసినప్పుడు, తప్పుడు సిద్ధాంతం అనే ఈ ఆత్మ నేడు మనతోనే ఉంది.

Copyright © 2014 Bible Lessons International

▣ **"సత్యవిషయమైన దైవభక్తి ప్రకారం"** అబద్ధ బోధకుల ప్రత్యేకతకు ఇది ఒక బలమైన వ్యతిరేకం. ఉన్నత గుంపు జ్ఞానాన్ని స్వాధీనం చేసుకుంటాది అనే దానిమీద వారు కేంద్రీకరించారు. సత్యం మన దినచర్యకు సంబంధించినదిగా ఉండాలి (చూ. 1 తిమోతి 2:2). దైవత్వము మరియు భక్తి (*eusebeia,యుసేబియా*) కాపరితత్వ లేఖలలో సాధారణ అంశము (చూ. 1 తిమోతి 2:2, 3:16, 4:7,8, 6:3,5,6,11, 2 తిమోతి 3:5, తీతుకు 1:1, 1 తిమోతి 2:10 లో సమ్మేళన రూపం, *theosebeia (థియోసేబియ)* ; మరియు 2 తిమోతి 3:10 లో విశేషణం *eusebōs (యుసేబోస్)* తీతుకు 2:12). 1 తిమోతి 4:7వద్ద ప్రత్యేక అంశాన్ని చూడండి.

ఇవి అబద్ధ బోధకుల లోపాలను ప్రతిబింబిస్తున్నాయి. విశ్వాసులు మరణించిన తరువాత పరలోకము కొరకు మాత్రమే పిలువబడలేదు కాని నేడు క్రీస్తు స్వారూప్యం కలిగియుండుటకు కూడా పిలువబడ్డారు (చూ. రోమా 8:28, 29, 2 కొరింథీ. 3:18, గలతి. 4:19, ఎఫెసీ. 1:4, 1 థేస్సలోనికలు 3:13, 4:3 ). అందరూ రక్షకుడిని ఎరిగి మరియు ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే వరకూ సువార్త యొక్క ఉద్దేశం అంతం కాదు. పౌలు రచనలలో ఉన్న సత్యం అనే ప్రత్యేక అంశాన్నిI తిమోతి 2:4 వద్ద చూడండి.

▣ **1:2 "నిత్యజీవమును గూర్చిన నిరీక్షణ"** *epi (ఎపి)* అనేవిభక్తి " పై ఆనుకొనుట"ను సూచిస్తుంది. RSV మరియు TEVలలో "ఆధారంగా" అని ఉంది. "నిరీక్షణ" అనే ఈ పదంలో, విముక్తి యొక్క దేవుని శాశ్వతమైన ప్రణాళిక యొక్క సంపూర్ణత గూర్చిన సందిగ్ధత ఉన్నది.

పౌలు రచనలలో నిత్యజీవం అంటే నూతన యుగములో ఉండే జీవితం, చివరి గమ్యం (చూ. రోమా 2:7, 6:22,23, గలతి. 6:8; 1 తిమోతి 1:16; తీతుకు 1:2; 3:7). యోహాను రచనలలో ఈ ప్రస్తుత వాస్తవికత క్రీస్తుని రక్షకునిగా అంగీకరిచడంపై ఆధారపడి ఉండడాన్ని సూచిస్తుంది (చూ. యోహాను 3:15; 10:28; 12:25; 17:2-3; 1 యోహాను 1:2; 2:25; 3:15; 5:11,13,20). రెండూ సత్యమే. యేసు మొదటి రాకతో క్రొత్త యుగం ప్రారంభమయ్యింది. విశ్వాసులు ఇప్పటికే ఈ క్రొత్త యుగములో భాగస్తులు. రెండవ రాకడలో క్రొత్త యుగం పూర్తవుతుంది. **శాశ్వతమైన అనే ప్రత్యేక అంశం** SPECIAL TOPIC: ETERNAL **ను** 1 తిమోతి 6:8వద్ద చూడండి.

**ప్రత్యేక అంశము : నిరీక్షణ (SPECIAL TOPIC: HOPE)**

## ప్రత్యేక అంశము : నిరీక్షణ (*elpis ఎల్పిస్, పౌలు రచనలలో*)

పౌలు ఈ పదాన్ని చాలా భిన్నమైన కానీ సంబంధిత బావాలలో తరచుగా ఉపయోగించాడు. ఇది తరచుగా విశ్వాసి యొక్క విశ్వాస సంపూర్ణతతో ముడిపడి ఉంటుంది (ఉదా, I తిమోతి 1:1). దీనిని కీర్తి, శాశ్వతమైన జీవితం, అంతిమ మోక్షం, రెండవ రాకడ మొదలైన వాటితో వ్యక్తపరుస్తుంది. ఈ సంపూర్ణత ఖచ్చితంగా ఉంది కానీ దీని భవిష్యత్ సమయము తెలియదు. నిరీక్షణ తరచుగా "విశ్వాసం" మరియు "ప్రేమ"తో ముడిపడి ఉంది (చూ. 1 కొరింథీ. 13:13, 1 థెస్సలోనికలు 1:3, 2 థెస్సలోనికలు 2:16 ). పౌలు యొక్క కొన్ని ఉపయోగాల పాక్షిక జాబిత:

1. రెండవ రాకడ, గలతీ 5:5, ఎఫెసీ. 1:18, 4:4, తీతుకు 2:13
2. యేసే మన నిరీక్షణ, 1 తిమోతి 1:1 (దేవుడే మన నిరీక్షణ 1 తిమోతి 5:5, 1 పేతురు 3:5)
3. విశ్వాసి దేవుని యెదుట నిలువబడుటకు, కొలస్సీ. 1:22-23, 1 థెస్సలోనికలు 2:19
4. నిరీక్షణ పరలోకములో ఉంచబడింది, కొలస్సీ. 1:5
5. సువార్తపై నమ్మిక యుంచటం , కొలస్సీ. 1:23, 1 థెస్సలోనికలు 2:19
6. అంతిమ రక్షణ , కొలస్సీ. 1:5, 1 థెస్సలోనికలు 4:13, 5:8
7. దేవుని మహిమ, రోమా 5:2, 2 కొరింథీ. 3:12, కొలస్సీ. 1:27
8. క్రీస్తును బట్టి అన్యుల రక్షణ, కొలస్సీ. 1:27
9. రక్షణ యొక్క హామీ, 1 థెస్సలోనికలు 5:8
10. నిత్యజీవం , తీతుకు 1:2, 3:7
11. క్రైస్తవ పరిపక్వత యొక్క ఫలితాలు, రోమా 5:2-5
12. యావత్తు సృష్టి విడుదల, రోమా 8:20-22
13. దత్తత యొక్క సంపూర్ణత, రోమా 8:23-25
14. దేవునికి బిరుదు, రోమా 15:13
15. విస్వాసుల పట్ల పౌలు ఆశక్తి , 2 కొరింథీ. 1:7
16. క్రొ.ని విశ్వాసులకు, పా.ని ఒక మార్గ నిర్దేశము లాంటిది, రోమా 15:4

Copyright © 2014 Bible Lessons International

▣ **"అబద్ధమాడనేరని దేవుడు"** మన విశ్వాసము దేవుని వాగ్దానం పట్ల అయన విశ్వాస్యత మరియు నమ్మదగిన తత్వం మీద ఉంది (చూ. సంఖ్యా. 23:19, 1 సమూయేలు 15:29, రోమా 3:4, 2 తిమోతి 2:13, హెబ్రీ. 6:18). మార్పులేని దేవుని స్వభావంపై మనం నిరీక్షణ కలిగియున్నాం (చూ. కీర్తనలు 102:27, మలాకి 3:6, హెబ్రీ .13:8, యాకోబు 1:17).

▣ **"అనాదికాలమందే వాగ్దానము చేసెను"** గ్రీకులో ఇది అనిశ్చితి మధ్య నిశ్చయార్ధకము. ఇందులో మధ్య స్వరం కర్త అయిన దేవుడు అని నొక్కి చెప్తుంది (చూ. రోమా 4:21, 2 తిమోతి 1:9). "చాలా కాలం క్రితం" అనే పదము అక్షరాల "అనాదికాలము" అని అర్ధం (1 తిమోతి 4:10వద్ద ప్రత్యేక అంశాన్ని చూడండి). ఈ మాట దేవుడు సృష్టి ఆరంభానికి ముందే చేసిన విమోచన వాగ్దానం మరియు నిబంధనలను సూచిస్తుంది (చూ. మత్తయి 25:34, యోహాను 17:24, ఎఫెసీ. 1:4, 1 పేతురు 1:19-20, ప్రకటన 13:8).

**ప్రత్యేక అంశము : భూమియొక్క వయస్సు మరియు నిర్మాణం (SPECIAL TOPIC: THE AGE AND FORMATION OF THE EARTH)**

## ప్రత్యేక అంశము : భూమియొక్క వయస్సు మరియు నిర్మాణం (ఆది. 1-11 నుండి)

I. ఈ అధ్యయనంపై పక్షపాతం చూపించబడింది ఎందుకంటే ఎంచుకున్న దానిని హేతుబద్ధంగా ఆలోచించటానికి కూడా ఊహించవలసిన అవసరత ఉంది. ఊహలు లేక అంచనాలు, విభిన్న అభిప్రాయాలు వ్యక్తీకరించిన భూవిజ్ఞాన శాస్త్రజ్ఞులు, విశ్వ శాస్త్రజ్ఞులు మరియు సంబంధిత శాస్త్రాలను, వేదాంత అవగాహన మరియు వివరణలతో పోల్చిన విశ్లేషణకు కేంద్రముగా ఉండాలి. జాన్ హెచ్ వాల్టన్, *జెనిసిస్ వన్ యాజ్ యెన్షంట్ కాస్మోలజి* (John H. Walton, *Genesis One As Ancient Cosmology*) ని చూడండి.

II. సైన్సుకి స్పష్టమైన అంచనాలు ఏవనగా,

A. ఈనాడు నమోదు చేయబడిన మరియు కొలవబడిన (భౌతిక, రసాయన మరియు జీవన సంబంధమైనవి) భూమి యొక్క మార్పు శాతం గతంలో స్థిరంగా ఉన్నాయి (అదేమనగా ఏకరీతివాదం "వర్తమానం గతానికి కీలకం").

B. రేడియోమెట్రిక్ డేటింగ్ (సంపూర్ణ కాలనిర్ణయముగా పిలువబడుతుంది), కాలక్రమానుసారం భూమి మరియు విశ్వ సంఘటనలతో రోజులు లెక్కించుటకు కీలకం అని అనేక అంచనాలను బట్టి నమ్మబడినది:

1. రాళ్ళు ఆరంబ కూర్పు (అస్థిర అణు మూలకాల యొక్క తల్లి మరియు పిల్ల మూలకాల సంబంధం)
2. ఈ మూలకాల యొక్క ఖచ్చితమైన సగం జీవితం
3. నమూనాలో తల్లి మరియు పిల్ల శాతాన్ని ఉష్ణోగ్రత ప్రభావితం చేస్తుంది (ఏర్పడే సమయం, అగ్నిపర్వత శిలాద్రవం/ లావా)
4. రెడియో ధార్మిక మూలకాల సృష్టియొక్క మూలం మరియు సమయం ఖచ్చితంగా లేదు; ప్రస్తుత

సిద్ధాంతాల ప్రకారం బరువైన మూలకాలు నక్షత్రాలు మరియు సూపర్నోవాలో జరిగే థర్మోన్యూక్లియర్ ప్రతిచర్యల ద్వారా సృష్టింపబడ్డాయి.

C. భూగర్భ శాస్త్రంచే భావించబడిన క్రమములో ఉన్న ఆరు సూత్రాలు (సాపేక్ష కాలనిర్ణయము అని పిలువబడుతుంది) పురాజీవంపై ప్రభావం చూపుతున్నాయి :

1. సుపర్పోజిషన్ సూత్రం ప్రకారం- అవక్షేపన శిలల యొక్క తెలియని క్రమంలో , ఉపరితలాన్ని తాజాగా ఏర్పడిందిగా మరియు క్రింది పొర పాతది.
2. అసలు క్షిషిత సమాంతర సూత్రం ప్రకారం - మూలాధారరాతి యొక్క పొరలు సహజముగా సుమారు సమమట్టముగా పేరుకున్నాయి.
3. క్రాస్స్ కట్టింగ్ సంబంధాల సూత్రం- రాళ్ళను కోసినప్పుడు లేక సరిచెయ్యాలి అనే ప్రయత్నంలో తప్పుజరిగినా, అవి ఆ తప్పు కన్నా పురాతనమైనవి.
4. చేరికల సూత్రం- రాతి ద్రవ్యరాశి ఒకదానికిఒకటిగా అమర్చబడి ఉంటాయి, సాధారణముగా పైపొరలో క్రిందదాని భాగములు పొందుపరచబడి ఉంటాయి. #1 యొక్క అంచనాలను నిర్ధారిస్తున్నాయి.
5. సహసంబంధాల సూత్రం - వేరువేరు స్థలాలకు చెందిన రాళ్ళు ఒకే రకమైన అలంకరణ కలిగిన రాళ్ళు సరితూగాలి, ఇది జరగని పక్షంలో ఒకే రకమైన శిలాజాలను ఒకేరకమైన తేదీల ఏర్పాటు కొరకు వినియోగిస్తారు.
6. శిలాజ వారసత్వ సూత్రం- శిలాజ జీవులు ఒకదానికిఒకటి ఖచ్చితమైన మరియు నిర్ణయించదగిన క్రమములో కొనసాగుతున్నాయి:
    a. విస్తృతమైన శిలాజాలు
    b. తక్కువ భౌగోళిక సమయ వ్యవధికి పరిమితం చేయబడింది.

III. శాత్రవేత్తల యొక్క కొన్ని వ్యాఖ్యలు

A. నిజమైన శాస్త్రము అనగా ఒక పరిశోధనా పద్ధతికి అన్ని తెలిసిన వాస్తవాలతో మరియు క్రమరాహిత్యాలతో పరస్పసంబంధం కలిగిఉండి పరీక్షింపదగిన సిద్ధంతముగా మరియు కొన్ని విషయాలు వాటి స్వభావం బట్టి పరీక్షింపతగినవి కావని శాస్త్రవేత్తలు గ్రహించారు.

B. శాస్త్రీయ అంచనాల గురించి శాస్త్రవేత్తల వ్యాఖ్యలు

1. "సిద్ధాంతం (అనగా, ఏకరీతి వాదం) అక్షరాల తీసుకోకూడదు. అలా చెప్పటానికి గతంలో జరిగిన భౌగోళిక ప్రక్రియలు ఈనాడు జరుగుతున్న ప్రక్రియలకు ఒకే సాపేక్ష ప్రాముఖ్యతను ఒకే రీతిని కలిగినవికావు"(Tarbuck and Lutgens, *Earth Science*, 6th ed. p. 262).
2. "ఖనిజాలు ఏర్పడేకాలంలో మూసివేయబడిన పరిస్థితుల్లో మాత్రమే ఖచ్చితమైన రేడియోమెట్రిక్ తేదీని పొందగలము. తల్లి మరియు పిల్ల ఏకస్థాని ఐసోటోపులకు ఎటువంటి కూర్పులు, తీసివేతలు జరుగకుండా ఖచ్చితమైన తేది కనిపెట్టడం అసాధ్యం"(*Earth Science*, 6th ed., p. 276).

3. “ఈ ఏకరూపత అనేది ప్రకృతిని గురించి మనం చేసే ఒక అంచనా, ఒక సిద్ధాంతమే కాని నిరూపించబడిన చట్టముకాదని నొక్కి చెప్తున్నాము” (Dott and Balten, *Evolution of the Earth*, 4th ed., p. 44).
4. స్థిరమైన క్షయత రేడియోధార్మిక క్షయతను సూచిస్తూ మరియు ఏకస్థాని సమాచారమునకు మరియు దానికి సంబంధించిన రేడియో ఏకస్థాని కాలములకు మధ్య సంబంధమును పార్శికముగా తెలియజేస్తుంది. దానికి పర్యవసానముగా ఖచ్చితమైన మరియు విలువైన సమాచారమును తెలుసుకొను పద్ధతులు, అనగా 40Ar/39Ar వంటి పద్ధతులు క్రమమైన పరిమాణమును ఖచ్చితంగా లేదా అంతకంటే ఘోరంగా తెలియజేయవచ్చును. (“Progress and challenges in geochronology” by Renne, Ludwig and Karner in Science Progress [2000], 83 [1], 107).
5. శాస్త్ర శిక్షణలేని ప్రజలు రేడియోధార్మిక సమాచార పద్ధతిని అనగా మూలకము యొక్క జీవనానికి దగ్గరగా నమూనాల కోసం మాత్రమేవాడే పద్ధతని విశ్వసింపబడుతుందని అర్థం చేసుకోలేరు (Hugh Ross, Reasons to Believe Newsletter).

IV. అంచనాలు శాస్త్రీయ సమాజానికి మాత్రమే ప్రత్యేకమైనవికావు, కాని మతసమాజములో కూడా ఉన్నాయి.

A. మానవులు తమ స్థిరమైన భావాలు కొరకు ఏకీకృత సూత్రం వైపు లేదా అనుభవ భావాలతో పరస్పర సంబంధం కలిగిఉన్న నమూనాల వైపు ఆకర్షితులవుతారు. విజ్ఞానశాస్త్రంలో ఈ ఏకీకృత సూత్రం “పరిణామముగా “ మార్చబడింది.
   a. థియోడోసియాస్ డొబ్జన్స్కి, “మారుతున్న మనిషి,” సైన్స్, 155, 409-415, పరిణామము ఒక జీవములేని స్థితి నుంచి జీవాన్ని ఉత్పత్తి చేసే ఒక ప్రక్రియ, ఇది మనిషిని జంతువులనుండి వేరుచేస్తూ మరియు భవిషత్తులో చెప్పుకొనదగిన పనులను చేయుటకు ముందుకు తెస్తుంది.
   b. బ్రెయిన్ J. అల్టేర్స్ మరియు సాన్డ్రా M. అల్టేర్స్, *పరిణామం నిర్వచనం*, (Brian J. Alters and Sandra M. Alters, *Defining Evolution*), పేజి. 104, “పరిణామం అన్ని జీవ శాస్త్రాల యొక్క ప్రాధమిక సందర్భం.... పరిణామం వివిరముగా తెలిపే పని,ఏకీకృత సిద్ధాంతం. రసాయన శాస్త్ర అధ్యయనానికి పరమాణు సిద్ధాంతం ఎంత అవసరమో, జీవశాస్త్ర అధ్యాయనానికి ఇది అంత అవసరం.”

B. చాలా మంది సాంప్రదాయ క్రైస్తవులకు ఏకీకృత సిద్ధాంతము (వ్యాఖ్యానం) ఆదికాండము 1-3 ని ఉన్నది ఉన్నట్టుగా వ్యాఖ్యానించడంగా మారింది. చాలా మంది యవ్వన భూమి సాహిత్యవేత్తలకు(క్రియేషన్ రీసెర్చ్ సొసైటి, భూమిని సుమారు పదివేల సంవత్సరాల కాలముగా పరిగణిస్తారు) మరియు పాత భూమి సాహిత్యవేత్తలకు (నమ్మడానికి కారణాలు భూమిని ఆదునిక భూగర్భ శాస్త్రం 4.6 బిలియన్ సంవత్సరాల కాలంగా పరిగణించడం) ఇది నిజం. లేఖనాలను గూర్చిన ఒకరి వ్యాఖ్యానం వారికి అన్నిటిని చూడటానికి లెక్కించటానికి మార్గదర్శికం అవుతుంది. ఏఒక్కరూ కూడా తప్పుడు వ్యక్తిగత అంచనాలను కలిగిఉండరు. ఎందుకంటే, మనుష్య జ్ఞానమంతా కొంత స్థాయి వరకూ పూర్వ ఊహగానమే. ఏదేమైనప్పటికీ, ఒకరి పూర్వఊహగానాలు వారిని సత్యం వైపు నడిపింపటానికి ముఖ్యమైనవి.

C. ప్రాథమిక క్రైస్తవ్యం ప్రాముఖ్యమైన హీర్మేనిటికల్ పద్ధతిని విడిచి "శాస్త్రీయమైన" వాదనలతో తన్నుతాను కప్పుకోటానికి ప్రయత్నిస్తుంది. ఇది "ఆధునిక పరిణామ శాస్త్రం" పూర్వ ఊహాగానాలు కాదని మరియు వాటి శేషము ప్రపంచ దృష్టి కోణం యొక్క దత్తాంశం ద్వారా రూపింపబడినవికాదని చెప్పుటకు వ్రాయలేదు. మనము జాగ్రతగా మరియు విశ్లేషనాత్మకముగా ఉండాలి. రెండువైపులా సాక్షం ఉన్నట్టు కనిపించును. మానసికంగా, సహజంగా మరియు విద్యాపరంగా ఎటువైపు నేను ఆకర్షింపబడుతున్నాను అని మిమ్మల్ని మ్మేరు ప్రశ్నించుకోవాలి (అదే స్వీయసంతృప్త అంచన)?

V . వ్యక్తిగత ముగింపు

A. నేను ఒక వేదాంతవెత్తని, శాస్త్రవేత్తనుకాను. కాబట్టి, ఆధునిక ఏకరీతిశాస్త్రమును చదవటం మరియు సమ్మతించటం నాకు చాలా ప్రముఖ్యమైననవి. నేను వ్యక్తిగతంగా "పరిణామము" వల్లకాదు కాని "సహజత్వము" వలన ఆందోళన చెందితిని. (కార్ల్ సగాన్ యొక్క ప్రాముఖ్యమైన నిర్వచనం "విశ్వం అనగా మునుపు ఉన్నది, ఇప్పుడు ఉన్నది మరియు రాబోతున్నవి"). ఇది నాకు పక్షపాతంగా అనిపించింది, కాని నా ఏకరీతి సిద్ధాంతం అతీతసహజత్వం మరియు ప్రత్యేక సృష్టి వాదం. ఏదిఏమైనప్పటికి నేను దీనిని తిరస్కరించటంలేదు లేదా ఈ పరిణామమునకు భయపడటం లేదు. నా ప్రాదమిక దృక్పదం ఏమనగా, ప్రతి దానిని ఒక ఉద్దేశముతో ప్రారంబించి మరియు కొనసాగించు వ్యక్తిగత దేవుడు ఉన్నాడు! నాకైతే, "తెలివైన రూపకల్పన" సహేతుకమైన సిద్ధాంతంగా మారుతుంది. (చూ. M. J. Behe, *Darwin's Black Box and William A. Demski,* ed. *Mere Creation: Science, Faith and Intelligent Design*). ఇది ఒక పరిణామం యొక్క "యాదృచ్ఛికత" మరియు సహజత్వంలో "మధ్యవర్తిత్వం లేకపోవడం" ఇవేనన్ను వ్యక్తిగతమైన బాధకు మరియు గందరగోళంకు గురిచేస్తున్నాయి. ప్రక్రియ జీవితంలో ఒక ప్రముక్యమైన భాగము. నేను సౌకర్యంగా ఉన్నదానికంటే కచ్చితమైన విలువలు కలిగిన దాని వైపు ఉండాలి. నేను నా ఉహగానలును గుర్తించడానికి ప్రయత్నించాను.

1. ఆదికాండము 1-3(ప్రకటన గ్రంధంలో కూడా ఈ విషయానికి వస్తే) ఇది అసలు ప్రేరేపిత రచయితచే అక్షరాలా తీసుకొనుటకు ఉద్దేశించునదికాదు. "ఎలా ప్రారంభం అయ్యింది" మరియు "ఎలా అంతమౌతుంది" అనేవి సాహిత్యశైలిలో కప్పబడి ఉన్నవి.
2. ఈ గ్రహం మీద జీవనానికి ఏకీకృత అంశం, విశ్వం యొక్క అభివృద్ధి మాత్రమే కాదు పరిణామమును కొన్ని స్థాయిలలో స్పష్టముగా కనిపిస్తుంది ("క్షితిజసమాంతర పరిణామం", "సూక్ష్మపరినామం" "జాతులలో పరిణామం"). కాని ఇక్కడ ఒక రహస్యం ఉంది! "ఎవరు" మరియు "ఎందుకు" మరియు సృష్టిని (సృష్టి ప్రత్యక్షత) గూర్చి బైబిలు చెప్తుంది, నేను వ్యక్తిగతంగా పరిశుద్ధ గ్రంధముతో (అనగా , ప్రత్యేకమైన ప్రత్యక్షత ) సౌకర్యముగా ఉన్నాను. మోడరన్ సైంటిఫిక్ రీసెర్చ్, అభివృధి చెందుతున్న నమూనాలు మరియు సిద్ధాంతాల ఆధారంగా "ఎలా" ,"ఎప్పుడు" జరిగిందో చెప్తుంది.
3. "ఆస్తిక పరిణామం" యొక్క అంతిమ వాస్తవికత కూడా నా విశ్వాస అంచనాలలో దేనినీ తిరస్కరించనివ్వదు. Darrel R. Falk*, Coming to Peace with Science: Bridging the Worlds Between Faith and Biology*ను చూడండి. నాకు(మీలాగే) విశ్వాస అంచనాలు ఉన్నాయి! నాప్రపంచ దృక్పథం బైబిల్

అనుసారమైన క్రైస్తవ్యం. నా ప్రపంచ చిత్రం పెరుగుతున్న మరియు మారుతున్న అవగాహన.

B. భూమి యొక్క “నిజమైన” వయస్సు నా వేదాంతశాస్త్రంలో ఒక సమస్య కాదు, ఇవి తప్ప:

1. విశ్వం యొక్క సార్వత్రిక సంస్థ, “బిగ్ బ్యాంగ్” యొక్క స్పష్టమైన ఉద్దేశ్యం, విశ్వం ప్రారంభాన్ని తెలుసుకోవటానికి తోడ్పడుతుంది కాని పరిణామ అభివృద్ధి (అనగా, సహజత్వం) యొక్క అపరిమిత సమయం యొక్క అవకాశాలను పరిమితం చేస్తుంది.
2. శిలాజ రికార్డులలోని ప్రారంభాలు మరియు ముగింపులు “విరామ సమతుల్యత”ను సూచిస్తాయి, పరిణామ అవకాశం పుంజుకుంటుంది (బహుశా దేవుని కొనసాగుతున్న సృజనాత్మకత చర్యలు) మరియు కాలక్రమేణా ఒకదానికొకటి మార్పు చేయడం లేదా అనుసరణ ద్వారా క్రమంగా మార్పు చెందవలసిన అవసరంలేదు.
3. ఆధునిక శాస్త్రం మరియు పురావస్తు శాస్త్రంను  నా బైబిల్ అధ్యయనం నుండి మరింత అర్థం చేసుకునే వరకు, పాత భూమి మరియు మానవత్వం యొక్క ఇటీవలి ప్రత్యేక సృష్టి ఒక పూర్వ-నమూనా మోడల్ ను హత్తుకొని ఉంటాను. వీటి క్రమం నా పక్షపాతాన్ని చూపిస్తుంది (కాని మనమందరం వాటిని కలిగి ఉన్నాము)!
4. సైన్స్ నాకు శత్రువు కాదు, రక్షకుడూ కాదు! ఈ యుగంలో జీవించడం చాలా ఉత్సాహంగా ఉంది! పెరుగుతున్న జ్ఞానం! హెర్మెనిటికల్ గా సమాచారం పొంది నమ్మి ఉండటం చాలా ఓదార్పుగా ఉంది! విశ్వాసం మరియు కారణం యొక్క అనుసంధానం, లేదా బైబిల్ మరియు సైన్స్ విశ్వసనీయతతో ఒక అద్భుతమైన అవకాశం! John H. Walton, *The Lost World of Genesis One: Ancient Cosmology and the Origins Debate* ఈ క్రొత్త పుస్తకం ఈ అన్వేషణలో నన్ను ప్రోత్సాహించింది.

VI. భూమి యొక్క వయస్సు గురించి ప్రస్తుత అంచనాలు

A. చంద్రుడి రాళ్ళు మరియు ఉల్కల రేడియోమెట్రిక్ కాలనిర్ణయము 4.6 బిలియన్ల సంవత్సరాల వద్ద ఉంది. ఇవి ఈ సౌర వ్యవస్థ యొక్క గ్రహాల మాదిరిగానే ఉన్నాయి. మన సూర్యుడు మరియు దాని అనుబంధ గ్రహాలు, తోకచుక్కలు మరియు గ్రహశకలాలు కూడా ఈ సమయంలోనే ఏర్పడ్డాయి. భూమి యొక్క పురాతన శిలలు రేడియోమెట్రిక్ 3.8 బిలియన్ సంవత్సరాల నాటివి.

B. మొదటి మానవ జత (హోమో సేపియన్స్) యొక్క అతీంద్రియ సృష్టి యొక్క తేదీ మరింత కష్టమైన సమస్య కానీ ఇది పదివేల డిగ్రీల పరిధిలో ఉంది, బహుశా 40,000. కాలక్రమానుసారం కాలపరిమితిలో సృష్టించబడిన మనకు మాత్రమే సమయం సమస్య. గడిచే సమయం బట్టి దేవుడు ప్రభావితం కాడు. దేవుని ప్రతిరూపంలో ఆయనచే సృష్టించబడిన అతని అత్యున్నత సృష్టితో సహవాసం కలిగియుండటానికి భూమి మరియు దాని వాతావరణం దేవునికి “స్థలాన్ని” అందించే నిర్దిష్ట ప్రయోజనం కోసం కాలక్రమేణా సృష్టించబడ్డాయని నేను నమ్ముతున్నాను. ఈ నమ్మకాలకు ఒకేఒక్క మూలం ప్రేరేపిత బైబిల్. నేను దానికి అతుక్కుని దేవుని సృజనాత్మక కార్యాచరణ యొక్క భౌతిక అంశాలపై నా అవగాహన పెంచుకోటానికి ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని అనుమతిస్తాను!

VII. ఆదికాండము 1-11ని అర్థం చేసుకోవడానికి నాకు సహాయపడిన పుస్తకాలు:

A. డెరెక్ కిడ్నేర్, జెనిసిస్, టిన్డేల్ పా.ని కామెంటరీస్ (Genesis, *Tyndale OT Commentaries*), వాల్యూం 1

B. హాగ్ రోస్ బుక్స్

C. జాన్ హెచ్ వాల్టన్ బుక్స్

D. ఫిలిప్ ఇ జాన్సన్స్ బుక్స్

E. ఆర్ కే హారిసన్స్ బుక్స్

F. బెమార్డ్ రామ్స్బుక్స్

ఈ రచయితలు వెదకుతున్న నా మనస్సు యొక్క ప్రార్ధనల ప్రతిఫలం. వారి అంతర్దృష్టులు మరియు వివరణములలో నేను అలాంటి శాంతిని కనుగొన్నాను. నేను వీరిలో ఒక రచయితను ఎన్నుకోవలసి వస్తే, నేను ఒకరిని ఎన్నుకోలేను. సోదరులారా, మూలాలు లేదా విశ్వోద్భవ శాస్త్రం లేదా ఆదికాండము మీకు ఆసక్తికరంగా ఉంటే, నేను మిమ్మల్ని చదవమని వేడుకుంటున్నాను!

Copyright © 2014 Bible Lessons International

**1:3**

| | |
|---|---|
| **NASB, NKJV, NRSV** | **"సరైన సమయంలో"** |
| **NJB** | **"నిర్ణీత సమయములో"** |
| **TEV** | **"సరైన సమయంలో"** |

ఈ పదం బహువచనంలో ఉన్నది (అనగా, "శాశ్వతమైన కాలానికి ముందు") మరియు ఇది మొత్తం క్రీస్తు సంఘటనను ప్రతిబింబిస్తుంది (చూ. 1 తిమోతి 2:6, 6:14-15, గలతీ. 4:4). ఇది ఈ క్రింది వాటిని కూడా సూచించవచ్చు,

1. కోయినే గ్రీకు భాష యొక్క విస్తృత
2. రోమ్ యొక్క రాజకీయ ప్రశాంతత
3. హోమెరిక్ దేవతలు మీద గౌరవం మరియు నమ్మకం కోల్పోయిన తరువాత ప్రపంచం యొక్క మతపరమైన నిరీక్షణ

▣ **"బయలుపరచబడెను"** దీని అర్థం "వెలుగులోనికి స్పష్టముగా తేబడింది" లేదా "స్పష్టంగా వెల్లడైంది." యేసు సువార్తలలో మరియు అపోస్తలుల బోధనలలో స్పష్టంగా వెల్లడైంది (చూ. 2 తిమోతి 1:10).

▣ **"ఆయన వాక్కు"** (1) క్రీస్తును గూర్చిన సువార్తను, (2) క్రీస్తును ఇది సూచిస్తుంది (చూ. యోహాను 1:1, ప్రకటన 19:13).

▣ **"నాకు అప్పగింపబడిన"** పౌలు సువార్త విషయంలో తన నాయకత్వాన్ని (చూ.  1 కొరింథి. 9:17, గలతీ. 2:7, 1 థేస్సలోనిక 2:4, 1 తిమోతి 1:11) మరియు విశ్వాసులందరి విషయంలో తన నాయకత్వాన్ని లోతుగా గ్రహించాడు (1 కొరింథీ. 4:1-2, 1 పేతురు 4:10).

▣ **"రక్షకుడైన మన దేవుడు"** కాపరితత్వ లేఖలన్నిటిలో దేవునికి ఈ బిరుదు తరచూ ఇచ్చాడు (చూ.  తీతుకు 1:3, 2:10, 3:4). 2 తిమోతి 1:10లో గమనికను పూర్తిగా చూడండి. అయితే, ప్రతీ సందర్భంలోనూ ఇది యేసు నిమిత్తము ఉపయోగించబడింది (చూ.  1:4, 2:13, 3:6 ) . ఇది రోమన్ చక్రవర్తులచే  పేర్కొనబడిన ("Lord" "ప్రభువు" వంటి) శీర్షిక.

| NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 1:4 |
|---|
| **4 అందరి విశ్వాస విషయములో నా నిజమైన కుమారుడగు తీతుకు, తండ్రియైన దేవుని నుండియు మన రక్షకుడైన క్రీస్తుయేసు నుండియు కృపయు సమాధానమును నీకు కలుగును గాక.** |

**1:4 " తీతునకు"** ఈ పత్రిక తీతును సంబోధించి వ్రాసినా, సంఘము అంతటి ముందు చదవవలసింది (చూ. "నువ్వు"బహువచనంలో తీతుకు 3:15). తీతు అన్యులలో పౌలు యొక్క నమ్మకమైన అపోస్తలత్వ రాయబారి. అపోస్తులులకార్యములలో తీతును పేర్కొనకపోవటం వింతగా ఉంది (పరిచయం II. C. ను చూడండి).

▣ **"నా నిజమైన కుమారుడు"** పౌలు 1 తిమోతి 1:2 లో తిమోతికి ఇదే పరిభాషను ఉపయోగించాడు మరియు "నా కుమారుడా" అని 2 తిమోతి 1:2లో మరియు ఫిలేమోను 1:10 లో ఒనేసిమును గూర్చి ఉపయోగించారు. పౌలు ద్వారా మారుమనస్సు పొందినవారికి మరియు స్నేహితులకు ఇది కుటుంబ రూపకం.

▣ **"అందరి విశ్వాసంలో"** అపోస్తులుల కార్యములు 10:14 మరియు 11:8లో ఉన్నట్లు "అందరి" అనేది అపరిశుభ్రమైన అర్థంతో ఇక్కడ ఉపయోగించబడలేదు, కానీ దాని సార్వత్రిక లేదా సాధారణ అర్థంలో వాడబడింది. ఇలాంటి పదబంధం యూదా 1:3 లో వాడబడింది. ఇది మానవులందరికీ మరియు మానవులందరికీ అందుబాటులో అనే సాధారణ అర్థంలో ఉంది. ఇది తప్పుడు బోధకుల శ్రేష్టత్వానికి  మరియు ప్రత్యేకతకు ప్రత్యక్ష విరుద్ధం కావచ్చు.

▣ **"తండ్రియైన దేవుని నుండి కృప మరియు సమాధానము"** ఈ రెండు పదాలు తరచుగా పౌలు ప్రారంభ ప్రార్థనలలో ఉంటాయి. లేఖల ప్రారంభంలో "పలకరింపుల"లో "కృప" (*ఖారిస్, charis*) మాటల కూర్పు అయ్యే అవకాశం ఉంది. (*ఖారైన్, charein* చూ. యాకోబు 1:1; అపోస్తులుల కార్యములు 15:23). ఇదే విధమైన గ్రీకు పదం, గ్రీకు భాషలలో ఉన్న చాలా లేఖల ప్రారంభంలో ఉన్నది. పౌలు సాధారణమైన సాంస్కృతికతో (*ఖారైన్, charein)* ప్రారంభం తీసుకొని దానిని ప్రత్యేకమైన క్రైస్తవ *ఖారిస్* (*charis*)గా మారుస్తాడు.

"సమాధానము" అనే పదం సాధారణ హీబ్రూ గ్రీటింగ్ "షాలోమ్" (*Shalom*) ను ప్రతిబింబిస్తుంది. అలా అయితే, పౌలు గ్రీకు మరియు హిబ్రూ శుభాకాంక్షలను ఒక క్రైస్తవ గ్రీటింగ్‌గా మిళితం చేస్తున్నాడు.

టెక్స్టస్ రిసెప్టస్ (చూ. KJV) మరియు గ్రీకు రాతపత్రాలు A, $C^2$, మరియు K, కృపకు మరియు సమాధానమునకు "దయ" ను కూర్చాయి. ఇది బహుశా 1 తిమోతి 1:2 మరియు 2 తిమోతి 1:2 లో ఉండే సమానత్వం. చిన్న రూపము లాటిన్ వల్గేట్లో మరియు א, C*, D, F, G, మరియు P రాతపత్రులలో కనుగోనబడింది. $UBS^4$ తక్కువ పఠనానికి "A" రేటింగ్ ఇచ్చాయి.

"తండ్రి" నిమిత్తము 1 తిమోతి 1:2 లో ఉన్న ప్రత్యేక అంశాన్ని చూడండి.

▣ **"మన రక్షకుడైన యేసు క్రీస్తు"** "రక్షకుడు" (చూ. తీతుకు 1:3-4; 2:10,13; 3:4,6)అనే ఈ పదం తండ్రియైన దేవుడైన , పాతనిబంధనపు YHWH ని మరియు మేస్సయా అనబడే యేసు క్రీస్తుకును వాడబడి, వారిని కలుపుతోంది. ఇది దేవుని గూర్చి తీతుకు 1:3లో మరియు యేసు క్రీస్తును గూర్చి 1:4లో వాడబడింది. పాత నిబంధనలో దేవుని శీర్షికలను క్రీస్తుకు వర్తించి ఉపయోగించడం, క్రొత్త నిబంధన రచయితలు యేసు దైవత్వాన్ని నొక్కి చెప్పే ఒక సాధారణ మార్గం.

## NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 1:5 - 9

**[5]నేను నీకు ఆజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని. [6]ఎవడైనను నిందారహితుడును, ఏకపత్నీపురుషుడును, దుర్వ్యాపారవిషయము నేరము మోపబడనివారై అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలుగలవాడునై యున్న యెడల అట్టివానిని పెద్దగా నియమింపవచ్చును. [7]ఎందుకనగా అధ్యక్షుడు దేవుని గృహనిర్వాహకునివాలె నిందారహితుడై ఉండవలెను. అతడు స్వేచ్ఛాపరుడును, ముక్కోపియు, మద్యపానియు, కొట్టువాడును, దుర్లాభామును ఆపేక్షించువాడును కాక [8]అతిధిప్రియుడును, సజ్జనప్రియుడును, స్వస్థబుద్ధి గలవాడును, నీతిమంతుడును, పవిత్రుడును, ఆశనిగ్రహముగలవాడునై యుండి [9]తాను హితభోదవిషయమై జనులను హెచ్చరించుటకును ఎదురడువారి మాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లు, ఉపదేశమును అనుసరించి నమ్మదగిన భోదను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను.**

**1:5 "ఇందు నిమిత్తము"** తీతుకు అప్పగించబడిన పని (1) లోపముగా ఉన్నవాటిని లేక ముగింపు లేకుండా ఉన్నవాటిని క్రమబద్ధీకరించడం మరియు (2) పెద్దలను నియమించడం (చూ. అపోస్తలుల కార్యములు 14:23). ఇప్పటికే ఉన్నపెద్దలను నియమించే పద్దతి సరిపోదని నిరూపించబడిన దానిని మెరుగుపరచటం ఇక్కడ సమస్య కాదు, కాని ఒక పద్ధతిని స్థాపించాలి. 1 తిమోతి 3లో, ఎఫేసులో సంఘాన్ని స్థాపించినపుడు చెప్పినవాటికి భిన్నముగా వ్యవస్థీక్రుతమైనదిగా ఉన్నది. తీతు నియామకాలను గమనించండి, సంఘము యొక్క ఆమోదముతో నియమింపబడలేదు. "ప్రతీ పట్టణములోను" ఈ పదాన్ని గమనించండి. తిమోతి మరియు తీతు అపోస్తలత్వ ప్రతినిధులే కాని స్థానిక కాపరులు మరియు ప్రాంతీయ నాయకులు లేక పెద్దలు కాదని గుర్తుంచుకోండి.

▣ **"క్రేతు"** ఇది ఫిలిష్తీయుల అసలు స్వస్థలము మరియు గ్రీకు పూర్వపు మినోవన్ సంస్కృతి. అపోస్తలుల కార్యములు 27:7-13, పౌలు రోమాకు వెళ్ళు మార్గమున ఈ దీవిని దర్శించాడు, కాని అక్కడ బోధించినట్టు లిఖించబడలేదు. పౌలు క్రీ.శ 60 ప్రారంభములో రోమా చెరసాల నుండి విడుదల అయిన తరువాత వ్రాయబడిన ఈ కాపరితత్వ లేఖలు తన నాల్గవ మిషనరీ యాత్రను ప్రతిబింబిస్తునట్టు చాలామంది వ్యాఖ్యాతలు(ఈ రచయిత కూడా) భావిస్తున్నారు.

▣ **"అది"** ఇది ఒక హినా (*hina*) (ప్రయోజన నిబంధన) కాబట్టి పౌలు లేఖల యొక్క లక్షణం (చూ. తీతుకు 1:9,13; 2:4,5,8,10,12,14; 3:7,8,13,14).

పౌలు తీతును క్రింది విధముగా ఉండాలని భావిస్తున్నాడు,

1. ఏదైతే విడువబడి ఉన్నదో దానిని క్రమములో (అనిశ్చితి మధ్య సంభావనార్ధకము) పెట్టుము
2. పెద్దలను ఎంపిక (అనిశ్చితి క్రియాశీల సంభావనార్ధకము) చేయుము

▣ **"నియమించు"** "నియమించు" అనే క్రియ అనగా "అధికారం అప్పగించు." అపోస్తలుల కార్యములు 6:3లో వ్రాయబడిన విధముగా ఏడుగురు అపోస్తలులను ఏర్పరచుకొనిన సందర్భములో కూడా ఇదే "క్రియ" అపోస్తలులకు వాడబడింది. ఇది ఒక అధికార ప్రతినిధి బృందం. అపోస్తలుల కార్యములు 14:23 లో వ్రాయబడిన విధముగా పౌలు మరియు బర్నబా పెద్దలను నియమించిన విధముగా తీతు కూడా నియమించవలసినదిగా నిర్దేశిస్తున్నాడు. పౌలు తిమోతిని కూడా అలానే చెయ్యాలని నిర్దేశించటం లేదు ఎందుకంటే ఎఫేసులో గృహ సంఘములు స్థాపించబడిన పని (చూ. 1 తిమోతి 3).

▣ **"పెద్దలు"** "*ప్రెస్బూటెరోయి*" (*presbuteroi*) అనే పదం "పర్యావేక్షకులు" (చూ. తీతుకు 1:7) మరియు కాపరులకు (చూ. అపోస్తలుల కార్యములు 20:17, 28; తీతుకు 1:5, 7) ఒక పర్యాయపదం. "కాపరులు" అనే పదం యూదా నేపథ్యంలో ఉన్నది, "పర్యావేక్షకులు" అనే పదం గ్రీకు నగర-రాష్ట్ర రాజకీయ-పరిపాలనా నేపథ్యంలో ఉంది. I తిమోతి 3:6లో అర్హతను గమనించండి, క్రొత్తగా మారుమనస్సు పొంది ఉండకూడదు. దీనిని బట్టి ఇవి క్రొత్తగా ఏర్పడిన సంఘాలు అని అర్థమవుతుంది. 1 తిమోతి 5:1లో ప్రత్యేక అంశం: పెద్దలు (SPECIAL TOPIC: ELDER), గమనించండి.

▣ **"నేను నీకు ఆజ్ఞాపించిన ప్రకారం"** ఇది అనిశ్చితి మధ్య ఆదేశము. గ్రీకు వ్యాకరణం. తీతు పౌలు యొక్క అపోస్తలత్వ కుమారుడిగా పనిచేస్తున్నాడు.

**1:6 "ఎవడైనను"** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యం. ప్రతి నగరంలో అర్హతగల పురుషులు ఉంటారని పౌలు భావించాడు.

| | |
|---|---|
| **NASB** | **"నిందించటానికి పైగా ఉన్నది"** |
| **NKJV, NRSV** | **"నిందారహితుడు"** |
| **TEV** | **"నిందలేని వాడు"** |
| **NJB** | **"నిందవేయరాని గుణం"** |

1 తిమోతి మరియు తీతుకు (చూ. తీతుకు 1:6,7; 1 తిమోతి. 3:2,7,10; 5:7; 6:14) లో సానుకూల మరియు ప్రతికూలమైన అన్ని అర్హతలకు ఇది కీలకం. 1 తిమోతి 3 లో ఇదే గ్రీకు పదం వాడలేదు, కాని సరిగ్గా అదే విధంగా ఉపయోగించబడిన పర్యాయపదం ఉన్నది. పరిచారం చేసేవారు విస్వాసుల సమాజంలో మరియు సమాజంలో అన్యులకు మంచి

సాక్షిగా ఉండాలి అవిశ్వాసులు (చూ. తీతుకు 2:5,8,10; అపోస్తలుల కార్యములు 2:47; 4:4,31; 5:13,42). 1 తిమోతి 3:2లో ప్రత్యేక అంశాన్ని చూడండి.

ఈ అర్హతలను రెండు ఉద్దేశాల వెలుగులో అర్థం చేసుకోవాలి: (1) నాయకులు/పెద్దలు విశ్వాసులకు మరియు అవిశ్వాసులకు ఆమోదయోగ్యంగా ఉండాలి. సువార్తీకరణ అనేది అంతిమ లక్ష్యం మరియు (2) పెద్దలు/నాయకులు తప్పుడు బోధకుల నుండి భిన్నంగా ఉండాలి ఈ అర్హతలను వేర్వేరు సంస్కృతులకు మరియు కాల వ్యవధులకు ఎలా ఉపయోగించాలో తెలుసుకోవటం కష్టం. విశ్వాసులు చారిత్రాత్మకంగా షరతులతో కూడిన నియమాలపట్ల వివేచన కలిగి ఉండాలి, అయినప్పటికీ దేవుడు ఇచ్చిన సూత్రాలను అంగీకరించే వారిగా ఉండాలి. ఆధునిక పాశ్చాత్య సంఘాలతో నా అనుభవం ఇది:

1. వారు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అర్హతలను రుజువు చేస్తారు, కాని ఇతరులను విస్మరిస్తారు లేదా తక్కువగా చూస్తారు.
2. వారు ఈ మార్గదర్శకాలను చూపించి, బైబిలు అధికారాన్ని పొందారని చెప్పుకుంటుంటారు.
3. వారు ఈ నియమాలను మొదటి శతాబ్దపు సంస్కృతికి బదులుగా మన నేటి దినం వెలుగులో అర్థం చేసుకుంటారు, అబద్దబోధకులచే అంతరాయం కలిగించబడింది.
4. వారు అస్పష్టమైన పదబంధాలను తీసుకొని వాటిని విశ్వవ్యాప్తంగా వర్తించే పిడివాద నియమాలుగా మారుస్తారు.

దయచేసి 1 తిమోతి 3 పై నా పూర్తి చర్చను www.freebiblecommentary.org లో చదవండి.

▣ **"ఏకపత్నీ పురుషుడు"** ఈ పదబంధం చాలా చర్చకు కారణమైంది, ఇది ఎఫెసులోని సంఘములో కూడా ఒక ముఖ్యమైన సమస్య (చూ. 1 తిమోతి 3:1, 12; 5:7). ఇది క్రింది వాటిని సూచించవచ్చు :

1. బహుభార్యత్వం
2. విడాకులు తరువాత పునర్వివాహం
3. జీవిత భాగస్వామి మరణించిన తరువాత రెండవ వివాహం
4. తన భార్య మరియు కుటుంబానికి నమ్మకంగా మరియు శ్రద్ధగల వ్యక్తి

ప్రారంభ సంఘము కుటుంబ సంబంధాలపై అధిక విలువను కలిగి ఉంది, మరియు ఈ విషయంలో(కుటుంబం) ఏదైనా సమస్య వస్తే సంఘములో నాయకత్వ స్థానం నుండి ఒకరిని అనర్హులుగా చేస్తుంది.

1. రోమన్ సామ్రాజ్యంలో మొదటిది సమస్య కాదు, కాని యూదుల సమాజంలో (యాకోబు, ఎల్కానా, దావీదు, సలోమోను) ఒక సమస్యగా ఉండవచ్చు.
2. రెండవది సామ్రాజ్యంలో గొప్ప సమస్య, సాంప్రదాయిక పాఠశాల షమ్మాయి మరియు హిల్లెల్ యొక్క ఉదార పాఠశాలల మధ్య రబ్బినికల్ చర్చల ఆధారంగా యూదామతములో కూడా ఇది సమస్యే.
3. మూడవది ప్రారంభ సంఘము యొక్క ప్రధాన ఆందోళన, ముఖ్యంగా టెర్టుల్లియన్ కి మరియు ఇప్పటికీ ఐరోపాలో ఇది ఒక సమస్య. అయితే I తిమోతి 5:9 (చూ. రోమా 7:1-2, 1 కొరింథీ. 7) లో విధవరాండ్రు పునర్వివాహం చేసుకోవటానికి ఎటువంటి ఆటంకములేదు.

4. నాల్గవది, వివాహమును నిషేదించే తప్పుడు బోధకులకు సంబందించినది (1 తిమోతి 4:3). బ్రహ్మచారిగా ఉండాలని నిర్ణయించుకున్నవారు తప్ప(యేసు క్రీస్తు మరియు పౌలు ఒంటరిగా ఉన్నారని గుర్తుంచుకోండి) బలమైన కుటుంబ జీవితం యొక్క అవసరతను మరో విధానములో చెప్పబడుతుంది.

▣ **"అవిధేయులుకాక విస్వాసులైన పిల్లలు గలవాడై"** 1 తిమోతి 3:4-5 లో దీనిని గూర్చి చర్చించబడింది. నాయకత్వపు లక్షణాలు ఒకరి కుటుంబ జీవితంలో చూడవచ్చు. ఈ ప్రారంభ సంఘములలో, భార్యభర్తల మధ్య విబేధాలు లేక పిల్లలు లేక ముసలివారి వలన విబేధాలు లేక సమస్యలు ఉన్నా అనర్హతకు వారిని గురిచేస్తుంది. "విమర్శలను వ్యవహరించ పనిలేదు" అనేది ప్రధానమైన ఆందోళన. ఒకరు తన ఇంటిని ఎలా నియమిస్తారో, అది సంఘాన్ని ఎలా నడిపిస్తుందో చూపిస్తుంది. ఈ అర్హత గురించి అప్పుడప్పుడు పరిచర్య చేసే మనం తెగ ఆందోళన చెందుతుంటాం! తరచుగా బోధకుల పిల్లలు దైవభక్తిగల ఇంటిలో మరియు దైవిక తల్లిదండ్రుల సమక్షంలో కూడా తిరుగుబాటు చేస్తారు. ఈ అంశంపై పిడివాదం లేకపోవటం ఇతరుల అర్హతల పట్ల కూడా ప్రతిబింబించాలి.

▣ తీతుకు 1:6 పాస్టర్ గారి పిల్లలు కూడా వర్తిస్తుందా? లేక పాస్టర్ గారికి ఇంకో రెండు మూడు ఎక్కువ అర్హతలు ఉంటాయా? ఎలాగైనా అది కుటుంబం యొక్క జీవనశైలి మరియు అధికారం పట్ల ఉన్న వైఖరిపై దృష్టి పెడుతుంది. అర్హతల యొక్క విస్తృత జాబితాలో కాబోయే నాయకుడిని/ పెద్దని సూచిస్తుంది అని భావిస్తున్నాను.

**1:7 "పర్యవేక్షకుడు"***ఎపిస్కోపాన్ (episkopon)* అనే ఈ పదం సాధారణంగా "పర్యవేక్షకుడు" లేదా "బిషప్" అని అనువదించబడుతుంది. సందర్భం వారు ఒకే వ్యక్తిని సూచిస్తారని చూపిస్తుంది (చూ. తీతుకు 1:5,7 మరియు అపోస్తలుల కార్యములు 20:17, 28). ఈ పదానికి గ్రీకు నగర-రాష్ట్ర, రాజకీయ-పరిపాలనా నేపథ్యం ఉంది. I తిమోతి 3:2 లో గమనికను చూడండి.

▣ **"దేవుని గృహనిర్వాహాకుని వలె"** ఇది గృహనిర్వాహకత్వం గూర్చి సూచిస్తుంది (చూ. 1 కొరింథీ. 4:1; 9:17 ). గృహాము గూర్చి పదం తీతుకు 1:6లో అర్హతలను గూర్చి చెప్పబడింది. పాస్టర్ ఒక కుటుంబ వ్యక్తిగా కుటుంబాన్ని నడిపించే విధానం, సంఘాన్ని నడిపించడంలో ప్రతిబింబిస్తుంది. తీతుకు 1:7లో ఐదు చెడు లక్షణాలు ఉన్నాయి మరియు 1:8లో ఆరు మంచి లక్షణాలు ఉన్నాయి. ప్రత్యేక అంశము: దుర్గుణాలు మరియు సద్గుణాలు (SPECIAL TOPIC: VICES AND VIRTUES ) అనే అంశాన్ని 1 తిమోతి 1:9లో చూడండి.

**NASB, NKJV** **"స్వంత ఇష్టానుసారుడు కాడు"**

**NRSV, TEV** **"అహంకారుడు కాడు"**

**NJB** **"ఎప్పుడూ అహంకారం చూపనివాడు"**

ఇది *ఆటస్,* *autus* (ఒకరి స్వీయ) మరియు *ఎదోమై, edomai* (ఆనందం) అనే సమ్మేళన పదం. ఇది స్వచిత్తుడు, మూర్ఖపు పట్టుదలగలవాడు, ఆహంకారుడు, సొంత ఆనందాలు చూసుకునేవాడు (2 పేతురు 2:10) అని ఒక వ్యక్తి లక్షణాలను చెప్పేది.

▣ **"త్వరగా కోపపడువారు కాక"** "ఓర్గే" (*orgē*) అనే ఈ పదం, కోపం కట్టలు తెంచుకోవటాన్ని సూచిస్తుంది. ఈ పదం 1 తిమోతి 3:3 లో చెప్పబడిన అర్హతల జాబితాలో ఉన్న "సాత్వీకం" మరియు "సమాధానం" అనువాటికి పూర్తి విరుద్ధం. ఇది ఒక వ్యక్తి కోపపడుటకు త్వరపడటం మరియు తీవ్రమైన మానసిక స్థితిని సూచిస్తుంది.

**NASB, NRSV** **"మత్తకు బానిస"**

**NKJV** **"మత్తుకు ఇవ్వబడలేదు"**

**TEV** **"తాగుబోతు"**

**NJB** **"పెద్ద తాగుబోతు"**

ఇది సెప్టూజింట్, సామెతలు 23:29-35 నుంచి ఒక సూచనగా ఉంది. ఇక్కడ కేంద్రీకరించవలసింది, బైబిలు త్రాగుడును/మత్తును వ్యతిరేకిస్తుంది కాని పూర్తిగా ఉండకూడదు అని బోధించటం లేదు (చూ. ఆదికాండము 27:28; కీర్తనలు 104:14,15; ప్రసంగి 9:7; సామెతలు 31:6-7). వారు పరిచర్య (చూ. రోమా 14:1-15:13; 1 కొరింథీ. 8-9; 10:23-33) చేస్తున్న సంస్కృతిలో ఇతరులపై వారికి ఉన్న ప్రేమ కారణంగా ఒకరి వ్యక్తిగత స్వేచ్ఛను పరిమితి చేయడం ద్వారా పూర్తిగా/ అసలు త్రాగకపోవటం అనేది విశ్వాసులు వ్యక్తిగతంగా క్రీస్తు యేసుకు ఇచ్చిన నిబద్ధత. I తిమోతి 3:3లో ప్రత్యేక అంశం: మద్యంపైపు బైబిల్ వైఖరులు (కిణ్వ పక్రియ) మరియు మద్యప్రభావం (వ్యసనం)ను చూడండి.

**NASB, NRSV, NKJV** **"పోట్లాడువాడు కాడు"**

**TEV, NJB** **"హింసాత్మకుడు కాడు"**

అక్షరాల"కొట్టేవాడు" అని కాదు. ఇది మత్తు ఎక్కువ వాడకాన్ని గూర్చినది లేకకొన్ని వ్యక్తిత్వ రకాలు గూర్చినది అయియుండవచ్చు (చూ. 1 తిమోతి 3:3).

**NASB** **"దుర్మార్గపు లాభం మీద ఆశక్తులు కాక"**

**NKJV** **"ధనమునకై అత్యాశోక్తులు కాక"**

**NRSV** **"లాభాములకై అత్యాశోక్తులు కాక"**

**TEV** **"ధనముకై ఆశక్తి గలవారు"**

**NJB** **"రూకలమీద అత్యాశ"**

ఇదే విధమైన సమస్య తీతుకు 1:11లో తప్పుడు బోధకులలో ప్రతిబింభిస్తుంది. 1 తిమోతి 3:8లో గమనికను పూర్తిగా చూడండి.

**1:8 "అతిధి ప్రియుడు"** ఇది అక్షరాల "అపరిచితుల ప్రేమికుడు." పౌలు కాలంలో పేరుబడ్డ వ్యభిచార గృహాలే సత్రాలు కాబట్టి క్రైస్తవులు మరి ముఖ్యంగా క్రైస్తవ నాయకులు/పెద్దలు, ఒక చోటు నుండి మరొక చోటుకు పోవు మిషనరీలకు మరియు సమాజంలో అవసరతలో ఉన్న వారికి వారి గృహాలను తెరచి ఉంచాలి (చూ. 1 తిమోతి 5:10; రోమా 12:13; హెబ్రీ. 13:2; 1 పేతురు 4:9; 3యోహాను 1:5).

▣ **"సజ్జన ప్రియుడును"** తీతుకు 1:8లో మొదటి రెండు పదాలు *ఫిలియోస్ (phileos)* మరియు *అగాతోస్* (*agathos*) యొక్క సమ్మేళనం. గ్రీకో-రోమన్ సంస్కృతిలో అంగీకారానికి సాధారణంగా వాడే మాటలు. ఇది వారి శాసనాలలో తరచూ కనబడుతుంది. దీనికి పూర్తి విరుద్దం 2 తిమోతి 3:3లో, అబద్ధ బోధకుల లక్షణాలను చెప్పే విధానంలో కన్పిస్తుంది.

**NASB, NJB** **"తెలివిగల మనస్సు"**

**NKJV,** **"తెలివైన"**

**NRSV** **"వివేకం"**

**TEV** **"క్రమశిక్షణ"**

కాపరిత్వ లేఖలలో ఈ పదం వివిధ రూపాల్లో తరచూ వాడబడుతుంది (చూ. 1 తిమోతి 2:9,15; 3:2; 2 తిమోతి 1:7; తీతుకు 1:8; 2:2,4,5,6,9,12,15). ఈ పదం తీవ్రతలు నివారించడాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది సమతుల్య జీవితాన్ని సూచిస్తుంది.

1 తిమోతి 3:2లో గమనికను పూర్తిగా చూడండి.

**NASB** **"సరియైన భక్తి"**

**NKJV** **"సరియైన పరిశుద్ధత"**

**NRSV, NJB** **"నిజమైన భక్తి"**

**TEV** **"నిజమైన పరిశుద్ధత"**

ఈ గుణాలు 1తిమోతి 3 జాబితాలో పేర్కొనబడలేదు. ఇవి గ్రీకు సంస్కృతి తరచూ కలిసి ఉంటాయి. ఈ పదాలు దేవుని పట్ల మరియు మనిషి పట్ల నిర్వహించ వలసిన విధి మధ్య సంబంధాన్ని ప్రతిబింబిస్థాయి.

▣ **"స్వీయ నియంత్రణ"** అపొస్తలుల కార్యములు 24:24ff లో ఫేలిక్సు మరియు ద్రుసిల్ల ఎదుట పౌలు చేసిన బోధను వివరిస్తుంది. 1 కొరింథీ. 9:25 లో పౌలు యొక్క క్రీడా సంబంధ రూపకాలంకారంలో భాగంగా వాడబడింది. తీతుకు 2:2 మరియు 2 పేతురు 1:6 లో క్రైస్తవ పరిపక్వత యొక్క నాణ్యతను గూర్చి కూడా ఉపయోగించబడింది. గలతీ. 5:23 లో ఆత్మ ఫలాల యొక్క జాబితాలో "నామవాచకం" కనిపిస్తుంది. దిగాజారిని లోక వ్యవస్థ, ఇహలోక కోరికలు, సాతాను యొక్క ప్రలోభాలు మరియు పడిపోయిన పాప స్వభావమును ఆత్మ ద్వారా నియంత్రించగలిగేవారిని ఇది ప్రతిభింబిస్తుంది. క్రీస్తు నియంత్రణలో ఉన్న విశ్వాసిని వివరిస్తుంది.

**1:9**

**NASB, NKJV "నమ్మకమైన వాక్యమును గట్టిగా పట్టుకొనుట"**

**NRSV ""నమ్మదగిన వాక్యముపై దృఢమైన పట్టు కలిగి ఉండాలి"**

**TEV "విశ్వసనీయమైన సందేశమును గట్టిగా పట్టుకోవాలి"**

**NJB "మార్పులేని సందేశముపై దృఢమైన పట్టు కలిగి ఉండాలి"**

ఇది వర్తమాన మధ్య అసమాపకం. అపోస్తలకత్వం, చారిత్రక క్రైస్తవత్వం అనే గొలుసులో విశ్వాసులు బంధముగాఉండాలి. ఒకే ఒక్క నిజమైన దేవుని స్వీయ-ప్రత్యక్షత అయిన పాత మరియు క్రొత్త నిబంధనలను వారు అందుకొని గట్టిగా పట్టుకోవాలి. ఇదే వారి మరియు మన, విశ్వాసం మరియు అభ్యాసం యొక్క ఒకేఒక్క మార్గదర్శి!

**NASB, NRSV "బోధింపబడినదానికి అనుగుణంగా"**

**NKJV "అతను బోధింపబడిన ప్రకారం"**

**TEV "సిద్ధాంతంతో అంగీకరించేది"**

**NJB "సాంప్రదాయం యొక్క"**

సంఘ నాయకులు తాము బోధించిబడిన అపోస్తలికత్వ సత్యాలను ఎటువంటి మార్పు లేకుండా అందించాలి.

▣ **"తద్వారా అతను ఇరువురినీ మంచి సిద్ధాంతంలో ఉపదేశించగలడు"** పరిచారకుడు వ్యక్తిగత సిద్ధపాటు, ఆధ్యాత్మిక వరాలు మరియు ప్రేమతో విశ్వాసులు మరియు అవిశ్వాసులతో పనిచేయగలగాలి. బోధించటం, ప్రకటించటం మరియు సువార్తలో బ్రతకడం మరియు తప్పుడు బోధనలను సరిదిద్దడం అతని పని (చూ. 2 తిమోతి 4:2).

"మంచి సిద్ధాంతం" కోసం 1 తిమోతి 1:10 వద్ద గమనికలను చూడండి.

▣ **“విరుద్ధమైన వారి మాట ఖండించుటకును”** తరువాతి కొన్ని వచనాలు (చూ. తీతుకు 1:10-16) ఈ తప్పుడు బోధకుల వైఖరులు మరియు చర్యలను వివరిస్తుంది. ఒక స్పష్టమైన యూదుల మూలకం ఉన్నది (చూ. తీతుకు 1:10, 14).

**NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 1:10-16**

**[10]అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును, వదరబోతులును, మోసపుచ్చువారునైయున్నారు. [11]వారి నోళ్ళు మూయింపవలెను ఎందుకంటే అట్టివారు ఉపదేశింపకూడనివాటిని దుర్లాభముకొరకు ఉపదేశించుచు, కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుచున్నారు. [12]వారిలో ఒకడు, అనగా వారి సొంత ప్రవక్తలలో ఒకడు ఇట్లనెను, “క్రేతీయులు ఎల్లప్పుడు అబద్ధికులును, దుష్టమృగములును, సోమరులగు తిండిబోతులునై యున్నారు.” [13-14]ఈ సాక్ష్యము నిజమే. ఈ హేతువుచేత వారు యూదుల కల్పనాకథలను, సత్యమునుండి తొలగిపోవునట్టి మనుష్యుల కట్టడలను లక్ష్యపెట్టక, విశ్వాసవిషయమున ధైర్యముగా ఉండు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము. [15]పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు. వారి మనస్సును వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడి యున్నవి. [16]దేవుని ఎరుగుదమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతీ సత్కార్యము విషయము భ్రష్టులునైయుండి తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు.**

**1:10**

| | |
|---|---|
| **NASB** | **తిరుగుబాటు చేయువారు”** |
| **NKJV, NJB** | **“అణుకువ లేనివారు”** |
| **NRSV** | **“అవిధేయులైన ప్రజలు”** |
| **TEV** | **“తిరుగుబాటుదారుడు”** |

ఈ పదం ఆల్ఫా ప్రైవేట్ (చూ. తీతుకు 1:6) తో “విషయం” (హుపోటస్సో, *hupotassō*). దీని అర్థం “అధికారం కింద కాదు/లేడు.” తీతుకు 1:9లో ఇది సందర్భానుసారంగా “విరుద్ధంగా ఉన్న వారికి” సంబంధించినది. అవి తీతుకు 3:9-11లో వివరించబడ్డాయి.

| | |
|---|---|
| **NASB** | **“వట్టి మాటలు చెప్పేవారు మరియు మోసపుచ్చేవారు”** |
| **NKJV, NRSV** | **“పసలేని మాటలు ఆడేవారు మరియు మోసపుచ్చేవారు”** |
| **TEV** | **“వారి అర్థంలేని మాటలతో మోసపుచ్చుతారు”** |

ఈ రెండు పదాలు క్రొత్త నిబంధనలో మాత్రమే కనిపిస్తాయి. కాపరిత్వ లేఖల యొక్క ప్రాధమిక సమస్య అబద్ధ/తప్పుడు బోధకులు (తీతుకు 1:10 లో ఈ పదాల ద్వారా వర్గీకరించబడ్డాయి) మరియు వారిని బట్టి మారినవారు. మనము ఎలా జీవిస్తాము మరియు ఏది నమ్ముతాము అనేది క్రైస్తవత్వానికి కీలకమైన అంశం.

▣ **"సున్నతి సంబంధులు"** ఎరూషలేము పాలక కౌన్సిల్లో (అపోస్తలుల కార్యములు 15) మరియు గలతీ సంఘములలో (గలతీ. 2:12ff) పౌలు యొక్క వేదాంత విరోధులలో ఒకరిని ఈ పదం గుర్తుచేస్తుంది. యేసును నమ్మి క్రైస్తవులుగా మారటానికి ముందు ప్రజలు తప్పనిసరిగా యూదునిగా మారి మోషే నిబంధనను పాటించాలని వక్కాణించి చెప్పిన ప్రారంభ యూదుల న్యాయవాదులు కొలస్సి, ఎఫెసీ మరియు కాపరిత్వ లేఖలలో ఉన్న అబద్ధ బోధకులకు ఎలా సంబంధించినవారు అనేది సందేహకరమైనది. తరువాత ఈ విరోధమైన సిద్ధాంతాలు, యూదా  చట్టపరమునకు మరియు గ్రీకు తాత్విక ఆలోచనలకు కలయిక అయినట్లు ఉన్నాయి. 1 తిమోతి యొక్క పరిచయము, C. అబద్ధ బోధకులు మరియు 1 తిమోతి 1:8లో ప్రత్యేక అంశాన్ని చూడండి.

అపోస్తలుల మరణం మరియు క్రైస్తవ మతం వేగంగా వ్యాపించడంతో, అనేక విలక్షణమైన సమూహాలు పురాతన తూర్పు దగ్గర మరియు మధ్యధరా ప్రపంచం అంతా అభివృద్ధి చెందాయి. ఈ అబద్ధ బోధకులను ఎలా గుర్తించాలో నూతన నిబంధనలో మార్గదర్శకాలు ఇవ్వబడ్డాయి. తగిన జీవనశైలి మరియు నిజమైన సిద్ధాంతం అనువాటిపై మత్తయి 7 మరియు 1 యోహాను దృష్టి సారిస్తున్నాయి.

**1:11 "వారి నోళ్ళు మూయింపబడవలెను"** ఇది వర్తమాన క్రియాశీల ద్వ్యాతర్థపదము "నోటిపై పెట్టడం" (అనగా మూతికి పెట్టడానికి, మోసగించడానికి లేదా నిశ్శబ్దం చేయడానికి) యొక్క సమ్మేళనం.  సంఘాలలో మాటలాడేవారిని, సంఘ నాయకులు/పెద్దలు నియంత్రించాలి. ఈ రోజు కూడా ఇదే సూత్రం నిజం. మతపరమైన మరియు విద్యా స్వేచ్ఛలు ఎవరికీ మరియు ప్రతి ఒక్కరికీ దేవుని నామము బట్టి కూడిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడే హక్కును ఇవ్వవు!

▣ **"వారు మొత్తం కుటుంబాలను కలవరపెడుతున్నారు"** ఇది గృహ  సంఘాలను (చూ.  రోమా 16:5; 1 కొరింథీ. 16:19; కొలస్సి. 4:15; 1 తిమోతి 3:15) లేక వారు ఎవరితో మాటలాడితే వారిని మరియు వితంతువులను దోపిడీ (చూ.  2 తిమోతి 3:6) చెయ్యటాన్ని సూచిస్తుంది.

▣ **"దుర్లాభము కొరకు"** ఇది అబద్ధ బోధకుల నిజమైన స్వభావాన్ని చూపుతుంది (చూ.  1 తిమోతి 1:7; 6:5,10; 2 పేతురు 2:3,14; యూదా 1:16). 1 తిమోతి 3 యొక్క సంఘ నాయకులు/పెద్దలు ఈ ప్రలోభం నుండి తప్పక విముక్తి పొందాలి (చూ.  1 తిమోతి 3:3,8; 6:9-10).

తప్పుడు/అబద్ధ బోధకులను మరియు మతారాధ సమూహాలను మూడు లక్షణాల ద్వారా త్వరగా గుర్తించవచ్చు.

1. ఆర్థిక దోపిడీ

2. లైంగిక స్వేచ్ఛను దోపిడీ చేయడం
3. ప్రత్యేకమైన మరియు సరైన ప్రత్యక్షత

మీ సంఘ పెద్దలు/నాయకులు దేవుడు వారికి చెప్పాడు అని చెప్పి మీ డబ్బు, మీ భార్య కావాలి అని అన్నారా- పరుగెత్తండి!

**1:12 "వారిలో ఒకడు ప్రవక్త"** ఎపిమెనిడెస్ క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో నివసించారు మరియు క్రేతు అను ప్రాంతానికి చెందినవారు. ఈ ద్వీపంపై గ్రీకు మరియు నాస్తికత్వం ప్రభావాన్ని చూపిస్తుందని పౌలు వారి కవులలో ఒకరిని పేర్కొనడంలో ఉన్న సత్యం. గ్రీకు తత్వవేత్తలనుంచి మరియు కవులనుంచి తన రచనలలో కనీసం మూడుసార్లు పౌలు ప్రస్తావించాడు (చూ. అపోస్తలుల కార్యములు 17:28; 1 కొరింథీ. 15:13; తీతుకు 1:12). తన సొంత పట్టణమైన తార్సు విద్యా సంస్థలకు ప్రసిద్ధి చెందింది. పౌలు గ్రీకు మరియు హెబ్రీ సంస్కృతిలో అధిక విద్యాభ్యాసం చేసినవాడు.

పౌలు ఎపిమెనిడెస్ను, క్రేతు నివాసులు గురించి నిజంగా వ్రాశాడు లేదంటే క్రేతీయులు అతన్ని గ్రీకు దేవతలచే ప్రేరేపిత వక్తిగా భావించినందున ప్రవక్త అని అతనిని పిలిచి ఉండవచ్చు. అతను క్రేతు యొక్క తెలివైన వ్యక్తులలో ఒకరిగా పిలువబడ్డాడు.

▣ **"క్రేతీయులు ఎల్లప్పుడూ అబద్ధికులు"** ఇది హెక్సామీటర్ కవితా రూపంలో ఉంది. జుఎస్ వారి ద్వీపంలోనే సమాధి చెయ్యబడ్డాడని క్రేతీయులు నమ్ముతారు మరియు గొప్పగా చెప్పుతారు. "క్రేటినొస్" అను పదానికి అర్థం "అబద్ధికుడు." ఈ సందర్భంలో ఈ పాత్ర అబద్ధ బోధకులకు సంబంధించినది కాని సంఘాలకు లేదా సాధారణ ప్రజలు కాదు.

▣ **"సోమరులగు తిండిపోతులు"** ఈ పదబంధానికి ప్రాథమిక అర్థం దురాశ (చూ. ఫిలిప్పీ. 3:19).

**1:13 "వారిని కఠినంగా గద్దింపుము"** దీని అర్థం అక్షరాల "కత్తితో కత్తిరించు." ఇది వర్తమాన క్రియాశీల ఆదేశమ. ఈ బలమైన పదం నూతన నిబంధనలో మాత్రమే ఉపయోగించబడింది. గట్టిగా తిట్టడానికి అదనపు ఉపదేశాలు 1 తిమోతి 5:25; 2 తిమోతి 4:2; తీతుకు 2:15 లో చూడవచ్చు.

▣ **"విశ్వాసవిషయమున మంచిగా అవు నిమిత్తము"** క్రమశిక్షణ విమోచనగా ఉండాలి కాని శిక్షార్థంగా ఉండకూడదని ఇది చూపిస్తుంది (చూ. 1 కొరింథీ. 5:5; హెబ్రీ. 12:5-13). తీతుకు 1:13లో ఉన్న సర్వనామం అబద్ధ బోధకులను సూచిస్తుంది (చూ. 2 తిమోతి 2:25-26).

"మంచిగా" అనే పదం కాపరిత్వ లేఖలలో పునరావృతమయ్యే అంశం, ఏదో ఆరోగ్యంగా ఉండటం గూర్చి ఇది సూచిస్తుంది.(చూ. 1 తిమోతి 1:10; 2 తిమోతి 1:13; 4:3; తీతుకు 1:9, 13; 2:1, 2, 8).

**1:14 "యూదుల కల్పనా కథలు"** మెస్సీయ వంశవృక్షం గూర్చి యూదుల ఊహగానాలకు, ఈ యూదుల పురాణాలు సబంధితమై యుండవచ్చు(చూ. తీతుకు 3:9; 1 తిమోతి 1:4; 2 తిమోతి 4:4). "కల్పిత కథ" యొక్క ఒక మంచి విభిన్న అర్థాల చర్చ కోసం జి. బి. కైర్డ్ , *ద లాంగ్వేజ్ అండ్ ఇమాజరి అఫ్ ద బైబిల్* (G. B. Caird, *The Language and Imagery of the Bible*), పేజి. 219-242 ను చూడండి.

▣ **"మనుష్యుల కట్టడలను"** ఇది సందర్భోచితంగా యూదుల మౌళిక సాంప్రదాయాన్ని సూచిస్తుంది, తరువాత బబిలోనీయులు మరియు పాలస్తీనా తాల్ముడ్స్ లో క్రోడీకరించబడింది. (చూ. యెషయా 29:13; మార్కు 7:7-8;ల. 2:16-23).

▣ **"సత్యము నుండి తొలగిపోవునట్టి"** ఇది వర్తమాన మధ్య అసమాపకము. ఈ అబద్ద బోధకులు సత్యమునుండి తప్పిపోతుంటారు. 1 తిమోతి 2:4 లో ప్రత్యేక అంశం: సత్యంను చూడండి.

**1:15 "పవిత్రులకు అన్నియు పవిత్రములే"** "అన్నియు" అని గ్రీకు భాషలో నొక్కి చెప్పటం కోసం వాక్యములో మొదటి స్థానంలో ఉంచబడుతుంది. ఈ నిజాన్ని అర్థం చేసుకోవడానికి కొంతమంది విశ్వాసులకు కష్టంగా ఉండవచ్చు (చూ. 1 తిమోతి 4:4; మార్కు 7:15-23; లూకా 11:41; రోమా 14:14,20; 1 కొరింథీ. 10:23-33)! ఇది బహుశా గ్రీకు మత తాత్విక సాంప్రదాయాలలో సర్వసాధారణమైన సన్యాసానికి సంబంధించినదై యుండవచ్చు (చూ. 1 తిమోతి 4:3; కొలస్సి. 2:20-22). చట్టబద్ధమైన క్రైస్తవులు తరచుగా ఈ అంశం దగ్గర బైబిల్ సమతుల్యతను కోల్పోతారు (చూ. రోమా 14:1-15:13)!

▣ **"అపవిత్రులకును అవిస్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు"** మొదటిది ఒకే జాతికి చెందిన శబ్దము ఒక పరిపూర్ణ నిష్క్రియాత్మక అసమాపకము మరియు రెండవది పరిపూర్ణ నిష్క్రియాత్మక నిశ్చయార్ధకము. ఇది బయటి వారిచే ఉత్పత్తి చేయబడిన స్థిర స్థితి గురించి మాట్లాడుతుంది. ఇక్కడ బహుశా చెడు గూర్చి అయ్యియుండవచ్చు. ఈ రకమైన వ్యక్తి ప్రతిదానిని మరియు ప్రతిఒక్కరికీ వ్యక్తిగత ఆసక్తి కొరకు వక్రీకరిస్తాడు (ఉదా. అపొస్తలుల కార్యములు 20:29).

**1:16 "దేవుని ఎరుగుదమని వారు చెప్పుకొందురు"**

గ్రీకు వాక్యములలో నొక్కి చెప్పటం కోసం "దేవుడు" మొదటి స్థానంలో ఉంచబడుతుంది. అబద్ద బోధకులు వారు మతపరమైన వారని చెప్పుకుంటారు! వారు దైవభక్తిని మానవ నిబంధనల ఆధారంగా పేర్కొన్నారు (చూ. యెషయా 29:13; కొలస్సి. 2:16-23). కానీ వాస్తవానికి, వారు అపవిత్రులు. కొందరు దీనిని క్రీస్తు కంటే "దేవుడు" అనే పదం కారణంగా యూదుల యొక్క మూలకానికి మరొక మత విరోధమైన సిద్దాంత సాక్ష్యంగా చూస్తారు. "ఆధారాల" కోసం 1 తిమోతి 6:12 లో ప్రత్యేక అంశం: ఒప్పుకోలు (SPECIAL TOPIC: CONFESSION)ను చూడండి.

▣ **"తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు"** ఇది వర్తమాన మధ్య నిశ్చయార్ధకము. విశ్వాసుల జీవనశైలి ఎంపికలు వారి నిజమైన మార్పిడికి ఋజువులుగా ఉన్నాయి (మత్తయి 7:16,20; 1 యోహాను మరియు యాకోబు).

▣ **"అసహ్యులు "** ఈ పదం ఎక్కువగా సెప్టూజింట్లో వాడబడి "హేయమైనది" గా అనువదించబడింది (చూ. ప్రకటన 17:4) మరియు ఇది తరచుగా విగ్రహారాధనతో ముడిపడి ఉంటుంది. దీని అర్థం అక్షరాల "తీవ్రమైన మరియు అసహ్యకరమైన వాసన" (చూ. ప్రకటన 21:8).

▣ **"అవిధేయులును ప్రతీ సత్కార్యము విషయము బ్రష్టులునైయుండి"** ఎంత ఆశ్చర్యకరమైన పదబంధము (చూ. ; 1 కొరింథీ. 3:10-15; 2 పేతురు 1:8-11)!

"అవిధేయత" అనే పదాన్ని తీతుకు 3:3 లో కూడా విశ్వాసులు దేవుని కృపను పొందక ముందు/ క్రీస్తు వారిని మార్చక ముందు ఎలా జీవించారో వివరించడానికి ఉపయోగించబడింది (3:4)!

"భ్రష్టులునైయుండి/ పనికిరానివారు" అనే పదానికి అక్షరాల "పరీక్షలో వైఫల్యం చెందటం" (ఆల్ఫా ప్రైవేటివ్తో డోకిమోస్ *(dokimos)*, చూ. 1 కొరింథీ. 9:27; 2 తిమోతి 3:8). 1 తిమోతి 6:9 లో ప్రత్యేక అంశం: "చర్చించుటకు" అను దానికి గ్రీకు పదంను చూడండి.

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా బైబిల్ని అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. 1 తిమోతి 3-13లో ఉన్న నాయకుల/పెద్దల అర్హతల జాబితా, తీతుకు 1 లో ఉన్న జాబితా నుండి భిన్నంగా ఎందుకు ఉంటుంది?
2. మొదటి శతాబ్దం గ్రీకో-రోమన్ సంస్కృతిని ప్రతిబింబించే ఈ జాబితాలు ఈ నాటికి , నాకు, నా సంఘానికి ఎలా సంబంధం కలిగి ఉంటుంది?
3. అబద్ధ బోధకుల బోధనలు మరియు జీవనశైలిని బట్టి ఈ జాబితా ఎలా ప్రభావితమవుతుంది?
4. మొత్తం జాబితాను క్రైస్తవ నాయకుడిని వివరించే ఒకే వాక్యంలో సంగ్రహించండి?
5. ఈ భాగం 1 తిమోతి కంటే భిన్నమైన సంఘ రాజకీయాలను ప్రతిబింబిస్తుందా?
6. క్రేతులో ఏ రకమైన అబద్ధ బోధకులు ఉన్నారు? వారు క్రైస్తవులా కాదా?
7. అబద్ధ బోధకులలో యూదుల కోణాన్ని ప్రతిబింబించే వచనాలను పేర్కొనండి?
8. అబద్ధ బోధకులలో గ్రీకు తాత్విక కోణాన్ని ప్రతిబింబించే వచనాలను పేర్కొనండి?
9. తీతుకు 1:15 లో సార్వత్రిక సూత్రాన్ని వివరించండి?

# తీతుకు 2

## ఆధునిక భాషాంతరపు అనువాద విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| మంచి సిద్ధాంతము యొక్క బోధన | మంచి సంఘము యొక్క గుణాలు | కాపరి మరియు మంద | మంచి సిద్ధాంతము | కొన్ని నిర్దిష్ట నైతిక సూచనలు |
| | | (2:1-3:11) | | |
| 2:1-10 | 2:1-10 | 2:1-2 | 2:1-5 | 2:1-10 |
| | | 2:3-5 | | |
| | | 2:6-8 | 2:6-8 | |
| | | 2:9-10 | 2:9-10 | |
| | రక్షణ అనుగ్రహము ద్వారా తర్పీదు పొందారు | | | క్రైస్తవ నైతిక జీవితం యొక్క ఆధారం |
| 2:11-15 | 2:11-15 | 2:11-14 | 2:11-14 | 2:11-14 |
| | | 2:15-3:8(a) | 2:15 | 2:15 |

### మూడవ పఠణ చక్రము I ("ఎ గైడ్ టు గుడ్ బైబిల్ రీడింగ్" నుండి)

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరాములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్థమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము
2. రెండవ వాక్యముల సముదాయము
3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి.

## 1-10 వచనములకు సందర్భానుసారమైన పరిచయములు

A. పౌలు వివిధ వర్గాల ప్రజలకు ఉపదేశిస్తునాడు

1. వృద్ధ పురుషులు (తీతుకు 2:1-2)
2. వృద్ధ మహిళలు (తీతుకు 2:3 (చూ. 1 తిమోతి 2:9-15)
3. యవ్వన మహిళలు (తీతుకు 2:4-5)
4. యువకులు (తీతుకు 2:6)
5. తీతు, తీతుకు 2:7-8, 15 (చూ. 1 తిమోతి 4:12-13)
6. బానిసలు (తీతుకు 2:9-10)

B. తీతుకు 1:5-9 మరియు 1 తిమోతి 3 లో కనుగొనబడ్డ సంఘ నాయకుల అర్హతలు సంఘస్థులకు, అన్ని వయస్సులవారికి, స్త్రీ, పురుషులకు తీతుకు 2లో విస్తరించబడ్డాయి.

C. క్రైస్తవులు దైవిక జీవితం జీవించటానికి గల ఉద్దేశ్యం తీతుకు 2:11-14లో స్పష్టంగా వ్యక్తపరచబడింది, ఇది గ్రీకులో ఒకే వాక్యం.

D. తీతుకు 1:10-16 లో ఉన్న అబద్ద బోధకుల జీవనశైలికి తీతుకు 2 గమనించదగిన సరైన బేధం.

### పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 2:1-3**

**[1]కానీ నీవు హితబోధకనుకులమైన సంగతులను బోధించుము. [2]ఎలాగనగా వృద్ధులు మితానుభవముగలవారును, మాన్యులును, స్వస్థబుద్ధిగలవారును, విశ్వాస ప్రేమ సహనములయందు లోపములేనివారునై యుండవలెను.**

**2:1 "నీ వైతే"** ఇక్కడ ఏక సర్వనామం "నీవు" నొక్కి చెప్పబడుతుంది. ఇది అబద్దబోధకులకి మరియు తీతుకు, నిజమైన నాయకునికి గల విశాల వ్యత్యాసాన్ని చూపిస్తుంది. (చూ. 1 తిమోతి 6:11; 2 తిమోతి 3:1, 14).

▣ **"బోధించుము"** ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము (చూ. 1 తిమోతి 4:13; 2 తిమోతి 4:2). సువార్త మరియు దాని చిక్కులు స్పష్టంగా చెప్పాలి.

▣ **"హితబోధకనుకూలమైన సంగతులను"** మంచి బోధ (ఆరోగ్యకరమైన బోధ) అనేది పునరావృత అంశం (చూ. తీతుకు 1:9,13; 2:1,2,8; 1 తిమోతి 1:10; 2 తిమోతి 1:13;4:3). ఈ సందర్భంలో ఆరోగ్యకరమైన బోధన సిద్ధాంతపరమైనది కాదని, ఆచరణాత్మకమైన జీవనశైలి, ప్రజల కేంద్రీకృత క్రీస్తు పోలిక అని గమనించండి. మనం సమర్ధనను, పవిత్రీకరణ నుండి వేరు చేయకూడదు!

**2:2 "వృద్ధులు"** తీతుకు 1:5 మరియు 1 తిమోతి 5:1, 17లో ఇదే పదం "పెద్దలు" అని అనువదించబడినది, కానీ ఈ సందర్భం వేరే అనువాదాన్ని కోరుతుంది (చూ. ఫిలేమోను 9). ఈ సంస్కృతి ఇది 60 ఏళ్లు పైబడిన పురుషులను సూచిస్తుంది. 1 తిమోతి 5:1 లో ప్రత్యేక అంశం: సంఘ పెద్ద (SPECIAL TOPIC: ELDER)ను చూడండి.

| | |
|---|---|
| **NASB, NRSV** | **"సమశీతోష్ణంగా ఉండాలి"** |
| **NKJV, TEV** | **"తెలివిగా"** |
| **NJB** | **"మితముగా"** |

ఇది అక్షరాల "తెలివిగా ఉండు" అని, ఇది మత్తును సూచిస్తుంది (చూ. తీతుకు 1:6,7). ఈ పదాన్ని మానసిక అప్రమత్తత యొక్క రూపకంగా కూడా ఉపయోగించబడింది (చూ. 1 తిమోతి 3:2, 11).

◘ **"మాన్యులు"** ఈ పదాన్ని తీతుకు 2:2,4,5,6 మరియు 12 లలో ఉపయోగింబడింది.1 తిమోతి 3:2 వద్ద "వివేకం" పై గమనికను చూడండి.

| | |
|---|---|
| **NASB, NJB** | **"భక్తి"** |
| **NKJV** | **"తీవ్రమైన"** |
| **NRSV** | **"తెలివైన"** |
| **TEV** | **"గౌరవప్రదంగా"** |

ఈ పదం కాపరిత్వ లేఖలలో చాలాసార్లు ఉపయోగించబడింది (చూ. తీతుకు 2:2,7; 1 తిమోతి 2:2; 3:4,8, 11; మరియు ఈ పదం యొక్క రూపం 2 తిమోతి 2:2; 3:4లో). బావర్, అర్న్డట్, జింగ్రిచ్ మరియు డాన్కర్ లచే రచించబడిన అకారాది నిఘంటువు ప్రకారం "గౌరవం, గంభీరం, తీవ్రత, గౌరవం, పవిత్రత లేదా సంభావ్యత"(చూ. పేజి 47) గా అనువదించవచ్చు.

ఈ పదం లాటిన్ "అగస్టస్" కు సంబంధించినది (చూ. అపోస్తలుల కార్యములు 25:21,25; 27:11). ఇది ఎవరినైనా పూజించటం లేక ఆరాధించటం, ఒక చక్రవర్తిని మరియు అతని సమక్షంలో ఎలా పనిచేయాలి లేదా ఎలా అనుభూతి చెందాలో చెప్పటాన్ని సూచిస్తుంది.

◘ **"మంచి"** ఇది తీతుకు 2:1 నుండి "ఆరోగ్యకరమైన" అనే ఈ పదం యొక్క పునరావృత రూపక ఉపయోగం. క్రైస్తవులు తమ విశ్వాసంలో, వారి సిద్ధాంతంలో, వారి ప్రేమలో, మరియు పట్టుదలలో స్థిరంగా మరియు ఆరోగ్యంగా ఉండాలి (చూ. 1 తిమోతి 6:11; 2 తిమోతి 3:10). పౌలుకు నమ్మడం మరియు జీవించడం విడదీయరానివి-అబద్ధ బోధకులకు సరిగ్గా విరుద్ధం.

◘ **"పట్టుదల"** 1 తిమోతి 4:16 ప్రత్యేక అంశాన్ని చూడండి, 2 తిమోతి 2:11లో వేరే రూపంలో ఉంది.

**NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 2:3-5**

**[3]అలాగుననే వృద్ధ స్త్రీలు కొండెకత్తెలును, మిగుల మద్యపానాసక్తులునై యుండక, ప్రవర్తన యందు భయబక్తులు కలవారై యుండవలెననియు [4]దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు, యవ్వన స్త్రీలు తమ భర్తలకు లోబడి యుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును [5]స్వస్థబుద్ధిగలవారును పవిత్రులును ఇంట ఉండి పనిచేసుకోనువారును మంచి వారునై యుండవలెనని బుద్ధిచెప్పుచు, మంచి ఉపదేశము చేయువారునై యుండవలేననియు బోధించుము.**

**2:3 "ప్రవర్తన యందు భయబక్తులు కలవారై యుండవలెను"** ఇది *హైరోస్ (hieros)* పరిశుద్ధమైన లేదా పవిత్రమైన (*హైరౌ (hierou)*నుండి, దేవాలయం కోసం) మరియు *ప్రేపే* (*prepei)* తగినవి లేదా సరైనవి యొక్క సమ్మేళనం పదం. వృద్ధులైన క్రైస్తవ స్త్రీలు దైవభక్తిగల, పవిత్రమైన మార్గాల్లో ప్రవర్తించాలి (చూ. 1 తిమోతి 2:10).

| | |
|---|---|
| **NASB** | **"హానికరమైన పుకారులు కాదు"** |
| **NKJV, NRSV, TEV** | **"అపవాదులు కాదు"** |
| **NJB** | **"అపవాదు వర్తకులు"** |

ఇక్కడ వాడబడిన (*డయాబోలోస్, diabolos* ) అనే పదం, అపవాది కోసం కూడా వాడబడింది, "అపవాదు" (చూ. యోహాను 6:20; 1 తిమోతి 3:6. 1 తిమోతి 3:6వద్ద ప్రత్యేక అంశం: సాతాను (SPECIAL TOPIC: SATAN) ను చూడండి). ఏమైనప్పటికీ అది బహువచనం మరియు దానికి అధికరణం లేదు (చూ. 1 తిమోతి 3:11; 2 తిమోతి 3:3). "మాట్లాడేది మహిళల వ్యాధి, మరియు ఇది వయస్సుతో పెరుగుతుంది" అని జాన్ కాల్విన్ అన్నారు.

ఇక్కడ సమస్య కధలను మోయడం మాత్రమే కాదు బహుశా తప్పుడు సమాచారాన్ని పంచుకోవటం కూడా (చూ. 1 తిమోతి 5:13). యువ వితంతువులు వారి ఇళ్ళలో మరియు ఎఫెస్సు యొక్క సంఘాలలో అబద్ద బోధకులకు బదులుగా మాట్లాడేవారు (చూ. 2 తిమోతి 3:5-7). ఈ పదబంధం (చూ. 1 తిమోతి 3:11; 2 తిమోతి 3:3) అదే సమస్యను సూచిస్తుందా అనేది అనిశ్చిత.

▣ **"మిగుల మద్యపానాసక్తులునై యుండక"** ఇది పరిపూర్ణ నిష్క్రియాత్మక అసంమాపకం. తీతుకు 1:7 లేక 1 తిమోతి 3:3, 8 కంటే ఇది బలమైన నివేదిక. క్రేతులో మద్య వ్యసనం ఒక సమస్య అయి ఉండాలి (1 తిమోతి 3:3 వద్ద ప్రత్యేక అంశం చూడండి). క్రొత్త నిబంధన మార్గదర్శకాలు కొన్ని సంస్కృతులలో తీవ్రతను పెంచవచ్చు లేక సడలించవచ్చు.

▣ **"మంచి ఉపదేశము చేయువారై"** 1 తిమోతి 2:12 బట్టి ఇంటి వద్ద ఉండే యవ్వన మహిళలకు బోధకులు లేక సలహాదారులు అని స్పష్టమవుతుంది. 4-5 వచనాలలో బోధన యొక్క విషయాలు ఉన్నాయి. 1 తిమోతి 3:3 ప్రత్యేక అంశాన్ని చూడండి.

**2:4 "యవ్వన స్త్రీలను ప్రోత్సహించండి"** *సొఫ్రోన్ (sōphrōn)* అనే మూల పదం తీతుకు 2:4,5,6, మరియు 12లో కనబడుతుంది. దీని ప్రాథమిక అర్థం "మంచి మనస్సు కలిగి ఉండటం." ఇది స్వీయ నియంత్రణను,సమతుల్య జీవితాన్ని సమర్ధిస్తుంది.

◙ **"తమ భర్తలను శిశువులను ప్రేమించువారు"** ఈ రెండు గ్రీకు పదాలు క్రొత్త నిబంధనలో కేవలం ఇక్కడే వాడబడ్డాయి. వివాహితులైన స్త్రీల పట్ల దేవుని చిత్తం ఏమిటంటే వారు భర్తను మరియు పిల్లలను ప్రేమించువారుగా ఉండాలి. అబద్ధ బోధకులు కుటుంబాలను పాడుచేయువారుగా ఉన్నారు(చూ. తీతుకు 1:11; 2 తిమోతి 3:6).

**2:5** యువతులను విధేయులైన గృహిణులుగా వర్గీకరించడం మొదటి శతాబ్దం మధ్యధరా సంస్కృతి యొక్క సామాజిక ప్రమాణం (చూ. 1 తిమోతి 2:10). ఈ సందేశం అన్ని సంస్కృతులలోని వివాహిత మహిళలకు అన్ని సమయాల్లో వర్తిస్తుందా? ఇది అంత సులభం కాదు! ఆధునిక క్రైస్తవులు ఇక్కడ వితండవాదం లేకుండా వ్యాఖ్యాన స్వేచ్ఛను అనుమతించాలి. ఫీ మరియు స్టువర్ట్ వ్రాసిన *హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వోర్త్* (*How to Read the Bible For All Its Worth* by Fee and Stuart) మరియు గోర్డాన్ ఫీ వ్రాసిన *ద గాస్పెల్ అండ్ స్పిరిట్* (*The Gospel and Spirit* by Gordon Fee)లను దయచేసి చదవండి.

◙ **"సరైన"** 1 తిమోతి 3:2 లో గమనికను చూడండి.

◙ **"పవిత్రులును"** ఈ పదం కేవలం కాపరిత్వ లేఖలలోనే కనబడుతుంది. పౌలు 2 కొరింధీ. 11:2 లో "పరిశుద్ధ వధువు" అంటే సంఘము నిమిత్తము ఈ పదం ఉపయోగించాడు.

**NASB** **"ఇంట్లో పనిచేసేవారు"**

**NKJV** **"ఇల్లాలు"**

**NRSV** **"కుటుంబం యొక్క మంచి నిర్వాహకులు"**

**TEV** **"మంచి గృహిణులు"**

**NJB** **"వారి ఇళ్లలో ఎలా పని చేయాలి"**

ఈ పదబంధములో గ్రీకు చేతి వ్రాతలో సమస్య ఉంది (BAGD, పేజి. 561 చూడండి). అశాస్త్రీయ రాతప్రతులు (א*, A, C, D*, F, G, I), చాలా ప్రారంభ సంఘ కాపరులు మరియు తరువాత వచ్చిన మైనస్క్యూల్ రాతప్రతులలో సాధారణ పదం, ఇంటి పనికత్తె (*ఓయ్కొర్గోస్ (oikourgos)*, "గృహం" + "పనివాడు"), కానీ కొన్ని పురాతన గ్రంథాలలో (א^c, D^c, H, L, P) హౌస్ కీపర్ (*ఓయ్కొరోస్ (oikouros)*,, "గృహం" + "కాపలాదారు") కల్గి ఉన్నవి. ఇది 1 తిమోతి 5:14 వద్ద *ఓయ్ కొదేస్మోటేవ్* , *oikodesmoteu* (గృహ నిర్వాహకుడు , "గృహం "+ "పెత్తనదారు")కు మాదిరిగా ఉన్నది,

*ఓయ్కొర్గోస్ (oikourgos)* అనుపదం చాలా అరుదైన పదం (Bruce M. Metzger, *Commentary on the Greek New Testament*, పేజి 654). వచన విమర్శ యొక్క ప్రాథమిక సిద్ధాంతాలలో ఒకటి, చాలా అసాధారణమైన పదం లేదా పదబంధం బహుశా అసలైనది ఎందుకంటే లేఖరులు వాటిని దగ్గర అర్థానికి మార్చడానికి ఎక్కువ అవకాశం ఉంది.

▣ **"వారి సొంత భర్తలకు లోబడి యుండి"** "సమర్పించు" అనే పదం సైనిక పదం నుండి వచ్చింది ఇది ఆజ్ఞల వరసను సూచిస్తుంది. ఇది వర్తమాన మధ్య అసమాపకం (చూ. ఎఫెస్సి. 5:21ff ; కొలస్సి. 3:18; 1 తిమోతి 2;11-12; 1 పేతురు 3:1). ఏదిఏమైనప్పటికీ పౌలు, ఆత్మతో నిండి యుండటానికి, సమర్పణకు బంధం చూపించడం (చూ. ఎఫెసి. 5:18). మరియు అది క్రైస్తవులందరి పరస్పర బాధ్యతగా చేయడాన్ని గమనించండి. 1 తిమోతి 2:11-12 వద్ద గమనికలను చదవండి.

ప్రత్యేక అంశము : సమర్పణ , SPECIAL TOPIC: SUBMISSION *(HUPOTASSŌ)*

## ప్రత్యేక అంశము : సమర్పణ (హుపోటస్సో, *hupotassō*)

సమర్పణ అనే పదానికి పది వేర్వేరు హీబ్రూ పదాలను ఉపయోగించారు. దీని ప్రాథమిక హీబ్రూ అర్థం "ఆజ్ఞాపించుట" లేదా "ఆజ్ఞ యొక్క హక్కు." ఇది సెప్తూజింట్ (LXX) నుంచి తీసుకోబడింది.

1. దేవుడు ఆజ్ఞాపిస్తాడు (చూ. లేవీ. 10:1; యోనా 2:1; 4:6-8)
2. మోషే ఆజ్ఞలు (చూ. నిర్గమకాండము 36:6; ద్వితీయో. 27:1)
3. రాజుల ఆదేశం (చూ. 2 దిన. 31:13)

క్రొత్త నిభంధనలో ఈ భావం కొనసాగింపబడింది, అపోస్తలుల కార్యములు 10:48లో అపోస్తలుడు "సమర్పనని" ఆజ్ఞాపించాడు. ఏమైనప్పటికీ, క్రొత్త నిభంధనలో క్రొత్త శబ్దార్థాలు అభివృద్ధిచెందాయి.

1. స్వచ్ఛంద అంశం అభివృద్ధి చెందుతుంది (తరచుగా మధ్య శబ్దము)
2. ఈ స్వీయ-పరిమితి చర్య యేసు సమర్పించడంలో చూడవచ్చు
   a. తండ్రికి (చూ. 1 కొరింథీ. 15:25)
   b. అతని భూసంబంధమైన తల్లిదండ్రులకు (చూ. లూకా 2:51)
3. సువార్త ప్రతికూలంగా ప్రభావితం కాకూడదు అని విశ్వాసులు సంస్కృతి యొక్క అంశాలకు లొంగిపోతారు.
   a. ఇతర విశ్వాసులు (చూ. ఎఫెసి. 5:21)
   b. విశ్వాసులైన భార్యలు (చూ. కొలస్సి 3:18; ఎఫెసీ. 5:22-24; తీతుకు 2:5; 1 పేతురు 3:1)
   c. అన్యమత ప్రభుత్వాలకు విశ్వాసులు (చూ. రోమా. 13:1-7; 1 పేతురు 2:13)

విశ్వాసులు దేవుని కొరకు, క్రీస్తు కొరకు, రాజ్యం కొరకు, ఇతరుల మంచి కొరకు, ప్రేమ అనే ఉద్దేశ్యాలతో పని చేస్తారు.

*అగాపవో, agapaō* (ప్రేమ) వలె సంఘం ఈ పదాన్ని రాజ్య అవసరాలు మరియు ఇతరుల అవసరాల ఆధారంగా కొత్త అర్థంతో నింపింది. ఈ పదం నిస్వార్థం యొక్క క్రొత్త ప్రభువులను తీసుకుంటుంది, ఇది ఒక ఆదేశం ఆధారంగా కాకుండా, స్వయం ఇచ్చే దేవునికి మరియు అతని మెస్సీయకు కొత్త సంబంధం మీద ఆధారపడి ఉంటుంది. విశ్వాసులు, మొత్తం మంచి జరగాలని మరియు కుటుంబం పై దేవుని ఆశీర్వాదం కోసం లోబడి, సమర్పించుకుని ఉంటారు.

Copyright © 2014 Bible Lessons International

◘ **"దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు"** విశ్వాసుల జీవనశైలి ముఖ్యమైనది. ఇది కాపరిత్వ లేఖలలో పునరావృతమయ్యే అంశం, "విమర్శలను వ్యవహరించవలసిన అవసరం లేదు" (చూ. తీతుకు 2:8,10; 1తిమోతి 3:2,7,10;5:8,14; 6:1; తీతుకు 1:6-7,8,10). విశ్వాసుల జీవితాలు మరియు మాటలు ఇతరులను క్రీస్తు వద్దకు తీసుకురావాలి. నిజమైన, మంచిదైన మరియు ఆరోగ్యకరమైన బోధన ఎప్పుడూ పవిత్రీకరణ నుండి సమర్ధనను వేరు చేయదు!

**NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 2:6-8**

**6అటువలెనే స్వస్థబుద్ధిగలవారై యుండవలెనని యవ్వనపురుషులను హెచ్చరించుము. 7పరపక్షమందుండువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గుపడునట్లు అన్నిటియందు నిన్ను నీవే సత్కార్యాముల విషయమై మాదిరిగా కనుపరచుకోనుము. 8నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనదిగాను నిరాక్షేపమైన హితవాక్యముతో కూడినదిగాను ఉండవలెను.**

**2:6**

| | |
|---|---|
| **NASB** | "సరైన" |
| **NKJV** | **"తెలివైన మనస్సు"** |
| **NRSV, TEV** | **"స్వీయ నియంత్రణ"** |
| **NJB** | **"ఒక హద్దుకు లోబడి"** |

యువకులకు ఒకే మార్గదర్శకం ఇవ్వబడింది ("తెలివిగా ఉండండి," చూ. తీతుకు 2:2,4,5). తీతుకు 2:2-6 లో ఇదే ఏకైక తప్పింపరాని ఆదేశము. ఈ సాధారణ గ్రీకు పదంపై 1 తిమోతి 3:1 లో పూర్తి గమనికను చూడండి. ఇది గ్రీకు తత్వవేత్తల జీవితానికి ప్రాథమిక మార్గదర్శిని (అంటే, "బంగారు అర్థం").

**2:7 "అన్ని విషయాలలో"** తీతుకు 2:7 యొక్క "అన్ని విషయాలలో" అనేది కేవలం ఈ వచనానికే సంబంధించినది అనటం వ్యాకరణపరంగా అనిశ్చితంగా ఉంది కాబట్టి యువకులకు మరొక మార్గదర్శకం అయ్యి ఉండవచ్చు, లేదా తీతుకు 2:7లో "నీ మట్టుకు" అని నొక్కి చెప్పబడిన దానికి సంబంధించినది, ఇది తీతును సూచిస్తుంది.

◘ **"నిన్ను నివే మాదిరిగా కనుపరచుకోనుము"** ఇది వర్తమాన మధ్య అసమాపకం, ఆదేశంగా వాడబడింది (చూ. 1 తిమోతి 4:12).

"మాదిరిగా" (*టుపోస్, tupos*) కొరకు 1తిమోతి 4:12 ప్రత్యేక అంశం: రూపం ను చూడండి.

◘ **"మంచి కార్యముల నిమిత్తము"** ఇది పునరావృత ప్రాముఖ్యత (చూ. తీతుకు 1:16; 2:7, 14; 3:1, 8, 14). జీవనశైలి మార్పు క్రైస్తవ సందేశానికి సాక్ష్యం మరియు ఆకర్షణ.

| | |
|---|---|
| **NASB** | **"సిద్ధాంతంలో స్వచ్ఛతతో"** |
| **NKJV** | **"సిద్ధాంతంలో సమగ్రతను చూపించటం"** |
| **NRSV** | **"మీ బోధనలో సమగ్రతను చూపండి"** |
| **TEV** | **"మీ బోధనలో ....హృదయపూర్వకంగా ఉండండి"** |
| **NJB** | **"నిజాయితీతో .... మీరు బోధించేటప్పుడు"** |

తీతుకు బోధన మరియు బోధన యొక్క అంశాన్ని మాత్రమే కాదు అతను బోధించే విధానాన్ని కూడా ఇది వివరిస్తుంది(అబద్ద బోధకుల అశుద్ధ జీవితాలు మరియు ఉద్దేశ్యాలకు భిన్నంగా). తీతుకు పౌలు నుండి పొందిన అపోస్తులత్వ సత్యాలను తెలియజేయాలి. అది అంశాన్ని సూచిస్తే, అప్పుడు అది పునరుత్థానానికి ప్రాధాన్యత ఇవ్వవచ్చు (చూ. రోమా. 2:7; 1 కొరింథి. 15:42,53,54).

ఈ పదానికి సంబంధించి గ్రీకు రాతప్రతుల సమస్యలు చాలా ఉన్నాయి. బ్రూస్ ఎం. మెట్జర్ యొక్క *ఎ టెక్స్చువల్ కామెంటరీ ఆన్ తే గ్రీక్ న్యూ టెస్టమెంట్* (*A Textual Commentary on the Greek New Testament* Bruce M. Metzger)లో అప్తోరియన్ (*aphthorian*)అనే పదం (అక్షయత)

1. మంచి రాతప్రతుల మద్దతు ఉంది (అనగా, א*, A, C, D*)
2. సందర్భానికి సరిపోతుంది
3. ఇతర రకాలను వివరిస్తుంది
4. ఎంపికలలో చాలా అసాధారణమైనది

అత్యంత సాధారణ ఎంపిక (అనగా, $א^c$, $D^c$, L, మరియు తదుపరి మైనుస్క్యూల్ రాతప్రతులు) *అడియఫ్తోరియన్, adiaphthorian* (విధేయత ) (పేజి. 654).

**2:8 "హితవాక్యము"** తీతుకు 2:1 మరియు 2 లలో ఇదే పునరావృత పదం,దీనికి అర్ధం "ఆరోగ్యకరమైనది" (అబద్ద బోధకుల అనారోగ్య సందేశానికి బిన్నంగా ఈ రూపకం వాడబడింది).

| | |
|---|---|
| **NASB** | **"హుందాగా"** |
| **NKJV** | **"గౌరవం"** |
| **NRSV** | **"గాంభీర్యం"** |
| **TEV** | **"తీవ్రమైన"** |
| **NJB** | **"ఆవశ్యకమైన"** |

తీతుకు 2:2లో పూర్తి గమనికను  చూడండి.

▣ **"చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గుపడునట్లు"** ఇది క్రైస్తవ పెద్దలకు మరియు విశ్వాసులకు అందరికీ ఒకే మార్గదర్శకం (చూ.  తీతుకు 1:6-7,8,10; 1 తిమోతి 3:2,7,10; 5:8,14; 6:1). 1 తిమోతి 3:2 వద్ద ప్రత్యేక అంశాన్ని చూడండి.

▣ **"పరపక్షమందుండువాడు"** ఈ సందర్భంలో ఇది (1) తీతుకు 1:10-16 అబద్ద బోధకులను (2) సమాజంలో అన్యమత అజ్ఞానం బట్టి క్రైస్తవ మతాన్ని విమర్శించే అవిశ్వాసులు. విశ్వాసుల జీవితాలు రెండు వర్గాలను నిశ్శబ్దం చేసి సువార్త వైపు ఆకర్షించాలి.

## NASB  (సవరింపబడిన) వాక్యము: తీతుకు 2:9-10

**[9]దాసులైనవారు అన్నీ విషయములయందు మన రక్షకుడగు దేవుని ఉపదేశమును అలంకరించునట్లు, తమ యజమానులకు ఎదురుమాట చెప్పక, [10]ఏమియు అపహరింపక, సంపూర్ణమైన మంచి నమ్మకమును కనుపరచుచు, అన్నీ కార్యములయందు వారిని సంతోషపెట్టుచు, వారికి లోబడియుండవలెనని వారిని హెచ్చరించుము.**

**2:9"దాసులైనవారు తమ యజమానులకు లోబడియుండవలెనని వారిని హెచ్చరించుము"** "లోబడియుండవలెను" అనేది వర్తమాన మధ్య ద్వాతర్థపదము (చూ.  ఎఫేసి. 6:5-9; కొలస్సి. 3:22-24:1తిమోతి 6:1-2). "పురిగొల్పుము" అనే క్రియ తీతుకు 2:6 నుండి సూచించబడింది. మహిళల మాదిరిగానే బానిసలు, క్రీస్తు కొరకు సాంస్కృతిక అధికారం నిర్మాణాల పట్ల దైవిక వైఖరి కలిగి ఉండాలని పురిగొల్పబడ్డారు. ఇక్కడ సమస్య వ్యక్తిగత స్వేచ్ఛ కాదుకానీ సువార్త! ప్రత్యేక అంశం: 1 తిమోతి 6:1వద్ద బానిసలకు పౌలు యొక్క సూచనలు చూడండి.

▣ **"ప్రతీ విషయమందు"** 10వ వచనం చివరిలో ఈ పదబంధం పునరావృతమవుతుంది. విశ్వాసులు తమ జీవితాలు, అన్ని రంగాలలో, దేవునిని ప్రతిబింబిస్తాయని గ్రహించటం ప్రాముఖ్యం. ఎఫేసి. 5:21 లో లో కనిపించే పరస్పర సమర్పణకు మరియు తీతుకు 5:22-6:9 లోని దైవభక్తి భార్యల సమర్పణకు వేదాంతపరంగా ఈ భావన సమాంతరంగా ఉంటుంది ( చూ.  H. E. Butt's *The Velvet Covered Brick*).

▣ **"సంతోషపెట్టుచు"** అస్థిరమైన, కానీ సూచించిన, అర్థం బానిస యజమానులకు మాత్రమే కాదు, అత్యున్నత దేవునికి కూడా (చూ.  రోమా 12:1-2; ఎఫేసి. 6:7-8).

**NASB** **"తర్కించే వారు కాదు"**

**NKJV** **"తిరిగి సమాధానం ఇవ్వడం లేదు"**

**NRSV, TEV** **"తిరిగి మాట్లాడకూడదు"**

**NJB** **"వాదన లేకుండా"**

విశ్వాసులు క్రీస్తుపై వారికి ఉన్న విశ్వాసానికి బలమైన సాక్షులుగా ఉండటం వలన (చూ. ఎఫెసి. 6:5-9), ఎటువంటి క్లిష్ట పరిస్థితులు మరియు స్థితులలోనైనా నిర్వహించ గలుగుతున్నారు.

**2:10 "ఏమియు అపహరింపకయు"** ఇది బానిసలకు ఒక సాధారణ సమస్య అయి ఉండాలి (చూ. ఎఫెసీ. 4:28).

▣ **"కనుపరచుచు"**ఈ పదం ఏదో బాహ్య మరియు స్పష్టమైన రుజువు ఇవ్వడానికి ఉద్దేశించబడింది. బానిసల జీవితాలను నమ్మటం బట్టి దేవునికి మహిమ తీసుకు రావాలి మరియు జీవితాలను మార్చే శక్తిగల సువార్తకు సాక్ష్యం!

▣ **"మన రక్షకుడగు దేవుని"** ఇది కైసరు కొరకు మరియు కైసరుచే ఉపయోగించబడే సాధారణ శీర్షిక. దేవతల కోసమైనా కాపరిత్వ లేఖలకు ఇది ఒక లక్షణం (చూ. తీతుకు 1:3-2:10; 3:4). ఇదే శీర్షిక యేసును గూర్చి కూడా పదేపదే ఉపయోగించబడింది (చూ. తీతుకు 1:4; 2:13; 3:6). 2 తిమోతి 1:10 వద్ద పూర్తి గమనికను చూడండి.

## 2:11-14 వచనాలకు సందర్భానుసారమైన పరిచయములు

A. ఈ సంక్షిప్త భాగం (తీతుకు 2:11-14) క్రైస్తవులు దైవిక జీవితాలు జీవించడానికి వేదాంత కారణాలను ఇస్తుంది. ఈ చర్చ తీతుకు 3:4-7 మరియు 2 తిమోతి 1:8-10 లకు చాలా దగ్గరగా ఉంది.

B. తీతుకు 2:11 మెస్సయ మొదటి రాకడ,అవతారం గూర్చి సూచిస్తుంది (చూ. తీతుకు 3:4; 2 తిమోతి 1:10). తీతుకు 2:13 లో క్రీస్తు రెండవ రాకడను సూచించటానికి "కనిపించే" ఇదే పదం వాడబడింది (చూ. 1 తిమోతి 6:14; 2 తిమోతి 4:1,8). మొదటి రాకడ దేవుని కృపను బట్టి; రెండవది దేవుని న్యాయం బట్టి వర్గీకరించబడుతుంది!

C. తీతుకు 2:1-10 లో క్రైస్తవులందరూ మరియు 1:5-9 లో నాయకులకు అవసరమైన దైవిక లక్షణాల సారాంశమే తీతుకు 2:1-10.

D. తీతుకు 2:13 సువార్తను సహజముగా పౌలురీత్యా వర్గీకరణ అయిన "ఇప్పటికే" (దేవుని రాజ్యం ఉంది) మరియు "ఇంకా లేదు" (భవిష్యత్తులో దేవుని రాజ్యం)లో ఉంచుతుంది. క్రైస్తవ జీవితం గురించి పౌలు చర్చించిన చాలా విషయాలలో ఈ ఉద్రిక్తత నిజం.

E. తీతుకు 2:13 (చూ. NASB, RSV, NEB, NIV) లో ఇది క్రీస్తును మాత్రమే సూచిస్తుందా లేదా తండ్రియైన దేవునిని మరియు కుమారుడైన యేసును ఇద్దరినీ (చూ. KJV, ASV, Moffatt అనువాదం మరియు 2 పేతురు 1:1) సూచిస్తుందా? రోమన్ సీజర్ కు వాడబడిన శీర్షికలతో అలంకరించబడి, క్రీస్తు దైవత్వాన్ని గూర్చి చెప్తుంది అనటానికి చాలా కారణాలు ఉన్నాయి:

   1. రెండు నామవాచకములతో ఒకేఒక్క ఆర్టికల్

2. 14 వ వచనం క్రీస్తుకు సంబంధించినది
3. "గొప్ప" మరియు "కనుపరచు" అనే పదాలు తండ్రియైన దేవునిని సూచిస్తూ క్రొత్త నిబంధనలో ఎక్కడా వాడబడలేదు.
4. ఇతర క్రొత్త నిబంధన రచయితలు మరియు పౌలు యొక్క ఇతర రచన భాగాలలో పూర్తి దైవత్వం యేసుకు ఆపాదించబడింది.
5. ఎక్కువమంది ప్రారంభ సంఘ కాపరులు కూడా ఇది యేసును సూచిస్తున్నట్లుగా చూశారు. అయితే మనం గమనించ వలసినది ఏంటంటే, ప్రారంభ సంస్కరణలు ఇది యెహోవాను మరియు యేసును సూచిస్తున్నట్లుగా చూసారు.

F. 14వ వచనం సంఘాన్ని ఇశ్రాయేలీయులు పా.నిలో వాడే పదాలలో వివరిస్తుంది. మరొక భావంలో సంఘం అనేది ఇశ్రాయేలీయుల పట్ల దేవుని కోరిక యొక్క ఫలప్రదం (చూ. రోమా 2:28-29; గలతి. 6:16; 1 పేతురు 2:5,9; ప్రకటన 1:6). అయినప్పటికీ ఇశ్రాయేలు దేవుని ప్రత్యేకమైన ప్రేమ మరియు సంరక్షణ యొక్క గురుతుగా మిగిలిపోయింది (చూ. రోమా 11).

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 2:11-14**

**[11]ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై [12]మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి, శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము, [13]అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచు, ఈ లోకములో స్వస్థబుద్ధితోను నీతితోను, భక్తితోను బ్రతుకుచుండవలెనని మనకు బోధించుచున్నది. [14]ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి, సత్ క్రియలయందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్ను తానే మనకొరకు అర్పించుకొనెను.**

**2:11 "కొరకు"** 11-14 వచనాలు 1-10వచనాలతో ముడిపడి ఉన్నాయి, మరియు దైవిక జీవనశైలికి వేదాంత ప్రాతిపదికను ఇస్తుంది.

▣ **"దేవుని కృప ప్రత్యక్షమై"** ఇది యేసు అవతారాన్ని సూచిస్తుంది (చూ. 2 తిమోతి 1:10; తీతుకు 3:4-7). యేసు జీవితం, బోధన మరియు మరణం పూర్తిగా తండ్రి ప్రేమ, దయ మరియు కృపను వెల్లడిపరుస్తుంది. మనం యేసును చూసినప్పుడు, దేవుణ్ణి చూస్తాము (చూ. యోహాను 1:1-14;14:8-11; కొలొస్సి. 1:15-19; హెబ్రీ. 1:1-3).

క్రీస్తు రెండవ రాకడ నిమిత్తం (చూ. తీతుకు 2:11, 13; 3:4; 2 థేస్సలోనీక. 2:8; 1తిమోతి 6:14; 2 తిమోతి 1:10; 4:1,8), ఎపిఫనీ, *epiphany* (కనుపరచు) అనే పదం తీతుకు 2:13లో వాడబడింది. ప్రత్యేక అంశం: తీతుకు 2:13లో క్రీస్తు రెండవ రాకడ గూర్చిన నూ.ని పదాలు చూడండి.

▣ **"సమస్త మనుష్యులకు రక్షణ"** క్రీస్తు సమస్త మానవాళి పాపములకోరకు మరనించటానికి దేవుడు పంపించాడు (1 తిమోతి 4:10లో ప్రత్యేక అంశాన్ని చూడండి), కాని వారు వ్యక్తిగతంగా పశ్చాత్తాపం, విశ్వాసం, విధేయత మరియు పట్టుదలతో స్పందించాలి. కింది భాగాలు క్రీస్తు పని యొక్క సార్వత్రిక పరిధిని ప్రతిబింబిస్తున్నాయి.

1. "లోకము కొరకు" (చూ. యోహాను 1:29; 3:16; 6:33,51; 2 కొరింథీ. 5:19; 1 యోహాను 2:2; 4:14)
2. "సమస్త మనుష్యుల కొరకు"( చూ. రోమా 5:18; 1 కొరింథీ. 15:22; 1 తిమోతి 2:4-6; హెబ్రీ. 2:9; 2 పేతురు 3:9)

1 తిమోతి 2:4లో పూర్తి గమనికను చూడండి మరియు 1 తిమోతి 4:10లో ప్రత్యేక అంశాన్ని చూడండి.

దేవుడు మనుష్యులను తన పోలికలో చేసాడు (చూ. ఆదికాండము 1:26-27). మానవులందరినీ విమోచిస్తానని ఆది. 3:15 లో ఆయన వాగ్దానం చేశాడు. అబ్రాహామును (చూ. ఆది. 12:3) మరియు ఇశ్రాయేలును (చూ. నిర్గమకాండము 19:5) పిలుచుకోవటంలో కూడా తన ప్రపంచవ్యాప్త ఎజెండాను ప్రత్యేకంగా పేర్కొన్నాడు. పాత నిబంధనలో ఇశ్రాయేలీయులకు చేసిన వాగ్దానాలు (యూదులు వర్సెస్ అన్యులు) ఇప్పుడు విశ్వాసులకు మరియు అవిస్వాసులకు అందరికీ వర్తించబడుతున్నాయి (చూ. ఎఫెసీ. 2:11-3:13). రక్షణకు దేవుని ఆహ్వానం ప్రపంచవ్యాప్తంగా, వ్యక్తిగతంగా కేంద్రీకృతమై మరియు ఆత్మచే శక్తివంతంమైనదిగా ఉంది.

ప్రత్యేక అంశము : పూర్వనిర్ణీతం (కాల్వినిజం) వర్సెస్ మానవ స్వేచ్ఛ (అర్మీనియానిజం)- SPECIAL TOPIC: PREDESTINATION (CALVINISM) VERSUS HUMAN FREE WILL (ARMINIANISM)

## ప్రత్యేక అంశము : పూర్వనిర్ణీతం (కాల్వినిజం, CALVINISM) వర్సెస్ మానవ స్వేచ్ఛ (అర్మీనియానిజం, ARMINIANISM)

ఎన్నికలమీద,ఇతర క్రొత్త నిబంధన భాగాలకు తీతుకు 2:11 సమతుల్యం. రోమా 8:29, రోమా 9వ అధ్యాయం మరియు ఎఫెసీయులకు 1 నుంచి వేదాంతపరంగా నా వ్యాఖ్యాన గమనికలను అందించడానికి సహాయపడుతుంది అని అనుకుంటున్నాను.

I. రోమా 8:29- పౌలు "ముందుగా ఎరిగి" (*proginōskō ప్రోగినోస్కో*) అనే పదాన్ని రెండుసార్లు, ఒకటి ఇక్కడ మరియు 11:2లో వాడారు. ఇది సమయం ప్రారంభం అవ్వకముందు ఇశ్రాయేలు పట్ల దేవుని నిబంధనా ప్రేమను సూచిస్తుంది. హీబ్రూలో "తెలుసు" అనే పదం సన్నిహిత, వ్యక్తిగత సంబంధాలకు సంబంధించినది, ఒక వ్యక్తిని గూర్చిన వాస్తవాలను కాదు అని గుర్తుంచుకోవాలి (చూ. ఆది 4:1; యిర్మీయా 1:5).ఇక్కడ ఇది శాశ్వతమైన సంఘటనల క్రమములో చేర్చబడింది (చూ. రోమా. 8:29-30). ఈ పదం పూర్వనిర్ణీతంతో జతపడి ఉంది. ఏదేమైనా, దేవుని ముందస్తు జ్ఞానం ఎన్నికలకు ఆధారం కాదని చెప్పాలి ఎందుకంటే అది అలా ఉంటే, అప్పుడు ఎన్నికలు పడిపోయిన మానవత్వం యొక్క

భవిష్యత్తు ప్రతిస్పందనపై ఆధారపడి ఉంటాయి, ఇది మానవ పనితీరు. ఈ పదం అపోస్తలుల కార్యములు 26:5; 1 పేతురు. 1:2,20 మరియు 2 పేతురు 3:17లో కనిపిస్తుంది.

A. "ముందుగా ఎరిగి" (*ప్రోగినోస్కో (proginōskō), "ముందుగా తెలుసుకోవడానికి"*)

"ముందుగా ఎరిగి" మరియు "ముందుగా నిర్ణయింపబడిన" అనే రెండు పదాలు, "ముందు" అనే విభక్తితో సమ్మేళనాలు, కాబట్టి వాటిని "ముందు తెలుసుకోవడం," "ముందుగా హద్దులు నిర్ణయించడం," లేదా "ముందుగా గుర్తించండి" గా అనువదించవచ్చు. క్రొత్త నిబంధనలో ముందస్తు నిర్ణయానికి సంబంధించిన ఖచ్చితమైన భాగాలు రోమా 8:28-30; ఎఫెసీ. 1:13-14; మరియు రోమా 9. ఈ లేఖనాలు దేవుడు సార్వభౌముడు అని స్పష్టంగా నొక్కి చెబుతున్నాయి. అతను అన్ని విషయాలపై పూర్తి నియంత్రణ కలిగి ఉన్నాడు. దాని సమయంలో పనిచేసే దైవిక ప్రణాళిక ముందుగానే అమర్చబడి ఉంది. అయితే, ఈ ప్రణాళిక ఏకపక్షంకాదు లేదా ఎంపిక కాదు. ఇది దేవుని సార్వభౌమాధికారం మరియు ముందస్తు జ్ఞానం మీద మాత్రమే ఆధారపడి లేదు, కానీ అతని మార్పులేని ప్రేమ, దయ మరియు కృప మీద ఆధారపడి ఉంటుంది. ప్రత్యేక అంశం: యెహోవా నిత్యత్వ విమోచనా ప్రణాళిక SPECIAL TOPIC: YHWH'S ETERNAL REDEMPTIVE PLAN ను చూడండి.

ఈ అద్భుతమైన సత్యానికి రంగులు వేస్తున్న మన పాశ్చాత్య (అమెరికన్) వ్యక్తివాదం లేదా మన సువార్తికరణ ఉత్సాహంతో జాగ్రత్తగా ఉండాలి. అగస్టిన్ వర్సెస్ పెలేజియస్ లేదా కాల్వినిజం వర్సెస్ అర్మినియనిజం మధ్య చారిత్రక, వేదాంత విభేదాల ధ్రువణానికి గురికాకుండా మనం జాగ్రత్త వహించాలి.

B. విధి కంటే ముందు నిర్ణయింపబడిన (*ప్రోఒరిజో (proorizō),* "ముందుగా హద్దులు నిర్ణయించడం")

ముందస్తు నిర్ణయం అనేది దేవుని ప్రేమ, దయ మరియు దయను పరిమితం చేయడానికి లేదా కొంతమందిని సువార్త నుండి మినహాయించటానికి ఉద్దేశించిన సిద్ధాంతం కాదు. విశ్వాసులను వారి ప్రపంచ దృష్టికోణాన్ని రూపొందించడం ద్వారా వారిని బలోపేతం చేయడం దీని ఉద్దేశ్యం. దేవుడు సమస్త మానవాళి కొరకు ఉన్నాడు (చూ. యోహాను 1:12; 3:16; 1 తిమోతి 2:4; 2 పేతురు 3:9; 1 యోహాను 2:2; 4:14). దేవుడు అన్నిటినీ అదుపులో ఉంచుతాడు. ఆయన నుండి మనలను ఎవరైనా లేక ఏదైనా వేరు చెయ్యగలరా (రోమా 8:31-39)? దేవుడు చరిత్ర అంతటినీ వర్తమానంగా చూస్తాడు; మానవులకి సమయం యొక్క సరిహద్దులు ఉంటాయి. మన దృక్పథం మరియు మానసిక సామర్థ్యాలు పరిమితం. దేవుని సార్వభౌమాధికారానికి మరియు మానవజాతి స్వేచ్ఛా సంకల్పానికి మధ్య వైరుధ్యం లేదు. ఇది నిబంధనా వ్యవస్థ. మాండలిక ఉద్రిక్తతలో ఇచ్చిన సత్యానికి ఇది మరొక ఉదాహరణ. బైబిల్ సిద్ధాంతాలు వేర్వేరు కోణాల నుండి ప్రదర్శించబడ్డాయి.అవి తరచూ విరుద్ధంగా కనిపిస్తాయి. నిజం అనేది వ్యతిరేక జంటల మధ్య సమతుల్యత. సత్యాలలో ఒకదాన్ని ఎంచుకోవడం బట్టి మనం ఉద్రిక్తతను తొలగించకూడదు. మనం బైబిల్లో ఏ ఒక్క సత్యాన్ని వివక్త చేసి వేరుచేయకూడదు.

మనం చనిపోయేటప్పుడు ఎన్నికల లక్ష్యం స్వర్గం మాత్రమే కాదు, ఇప్పుడు క్రీస్తుపోలిక కూడా (చూ. రోమా 8:29-30; 2 కొరింథి. 3:18; గలతి. 4:19; ఎఫెసీ. 1:4; 2:10; 4:13;1 థెస్సలోనీక. 3:13;4:3;5:23; 2

థెస్సలోనీక. 2:13; తీతుకు 2:14; 1 పేతురు 1:15). "పవిత్రులు మరియు నిర్దోషులు" గా ఉండుటకు మనం ఎన్నుకొనబడ్డాము. ఇతరులు మనలో మార్పును చూసి క్రీస్తులో దేవుని పట్ల విశ్వాసంతో ప్రతిస్పందించాలని దేవుడు మనలను మార్చడానికి ఎంచుకొన్నాడు. ముందస్తు నిర్ధారణ అనేది వ్యక్తిగత హక్కు కాదు, కానీ ఇది ఒక నిబంధనా బాధ్యత. ఈ వ్యాసభాగం యొక్క ప్రధాన సత్యం ఇది. ఇది క్రైస్తవ మతం యొక్క లక్ష్యం. పరిశుద్ధత అనేది ప్రతీ విస్వాసులపట్ల దేవుని చిత్తం. దేవుడు క్రీస్తు పోలిక కలిగి ఉండాలి అని ఎన్నుకున్నాడు (చూ. ఎఫెసీ. 1:4), కాని ప్రత్యేకమైన స్థితి కాదు. సృష్టిలో మనిషికి ఇవ్వబడిన దేవుని స్వరూపం (చూ. ఆది. 1:26; 5:1,3; 9:6), పునరుద్ధరించబడాలి.

C. "అతని కుమారుని ప్రతిరూపానికి అనుగుణంగా" - మానవులు పతనంలో కోల్పోయిన ఆయన స్వరూపాన్ని, పునరుద్ధరణ చెయ్యటమే దేవుని అంతిమ లక్ష్యం. విశ్వాసులు క్రీస్తుపోలికలో ఉండటానికి ముందుగానే నిర్ణయించబడ్డారు (చూ. ఎఫెసీ. 1:4).

II. రోమా 9

A. రోమా 9 దేవుని సార్వభౌమాధికారం గూర్చి క్రొత్త నిబంధనలో బలముగా చెప్పిన భాగాలలో ఒకటి, మరొకటి ఎఫెసీ. 3:1-14, 10 వ అధ్యాయం మానవుల స్వేచ్ఛా సంకల్పం గూర్చి స్పష్టంగా మరియు పదేపదే చెబుతుంది (చూ. "అందరూ" రోమా 9:4; "ఎవరైతే" 9:11,13; "అన్నీ" 9:12 [రెండుసార్లు]). ఈ వేదాంత ఉద్రిక్తతను పునరుద్దరించటానికి పౌలు ఎప్పుడూ ప్రయత్నించలేదు. ఆ రెండూ నిజం! చాలా బైబిల్ సిద్ధాంతాలు విరుద్ధమైన లేదా మాండలిక జతలలో ప్రదర్శించబడ్డాయి. వేదాంతశాస్త్రం యొక్క చాలా వ్యవస్థలు తార్కికంగా అర్ధ సత్యాలు. అగస్టీనియనిజం మరియు కాల్వినిజం వర్సెస్ సెమీ-పెలేజియనిజం మరియు అర్మినియనిజం సత్యం మరియు లోపం యొక్క అంశాలను కలిగి ఉన్నాయి. సిద్ధాంతాల మధ్య బైబిల్ ఉద్రిక్తత రుజువు-వచన, పిడివాద, హేతుబద్ధమైన, వేదాంత వ్యవస్థకు ఉత్తమం. ఇది బైబిల్‌ను ముందస్తుగా వివరించిన వ్యాఖ్యాన చట్రంలోకి నెట్టివేస్తుంది.

B. ఇదే సత్యం (రోమా 9:23 లో కనుగొనబడింది), రోమా 8:29-30 మరియు ఎఫెసీ. 1:4,11 లలో చెప్పబడింది. ఈ అధ్యాయం క్రొత్త నిబంధనలో దేవుని సార్వభౌమాధికారం యొక్క బలమైన వ్యక్తీకరణ. సృష్టికి మరియు విముక్తికి దేవుడు పూర్తిగా బాధ్యత వహిస్తున్నాడని అనటంలో వివాదం లేదు. ఈ గొప్ప సత్యాన్ని ఎప్పుడూ మృదువుగా లేదా తగ్గించి చూడకూడదు. ఏది ఏమయినప్పటికీ ఆయన స్వరూపములో చేసుకున్న మానవ సృష్టి, మానవ సృష్టి సంబంధిచి దేవుడు ఎంచుకున్న నిబంధనకు సమతుల్యతను కలిగి ఉండాలి. ఆదికాండము 15 వంటి కొన్ని పా.ని ఒడంబడికలు షరతులు లేనివి మరియు మానవ ప్రతిస్పందనతో సంబంధం కలిగి ఉండవు అనేది ఖచ్చితంగా నిజం, కానీ ఇతర ఒడంబడికలు మానవ ప్రతిస్పందనపై ఆధారపడి ఉంటాయి (ఉదా., ఏదేను వనం, నోవాహు, మోషె, దావీదు). దేవుడు తన సృష్టి కోసం విడుదల ప్రణాళికను కలిగి ఉన్నాడు; ఈ ప్రణాళికను ఏ మానవుడు ప్రభావితం చేయలేడు. దేవుడు తన ప్రణాళికలలో పాల్గొనడానికి వ్యక్తులను అనుమతించాడు. పాల్గొనడానికి ఇవ్వబడిన ఈ అవకాశమే సార్వభౌమాధికారం (రోమా 9) మరియు

మానవ స్వేచ్ఛా సంకల్పం (రోమా 10) మధ్య వేదాంత ఉద్రిక్తత.

ఒక బిబిలికల్ ప్రాముఖ్యతను ఎన్నుకోని, మరొకదాన్ని విస్మరించడం సముచితం కాదు. సిద్ధాంతాల మధ్య ఉద్రిక్తత ఉంది ఎందుకంటే తూర్పు ప్రజలు మాండలిక లేదా ఉద్రిక్తతతో నిండిన జతలలో సత్యాన్ని ప్రదర్శిస్తారు. సిద్ధాంతాలు ఇతర సిద్ధాంతాలతో సంబంధం కలిగి ఉండాలి. సత్యాలను కలిపి ఏర్పరచిందే సత్యం.

III. ఎఫెసీయులకు 1

A. ఎన్నికలు అద్భుతమైన సిద్ధాంతం. అయితే, ఇది అభిమానవాదానికి పిలుపు కాదు, కానీ ఇతరుల విముక్తికి ,దారిగా ఉండటానికి , సాధనంగా ఉండటానికి ఇవ్వబడిన పిలుపు! పా.ని లో ఈ పదాన్ని ప్రధానంగా సేవ కోసం ఉపయోగించారు; నూ.నిలో సేవ ద్వారా ఇవ్వబడే రక్షణ కొరకు ప్రధానంగా వాడబడింది. దేవుని సార్వభౌమత్వానికి మరియు మానవజాతి యొక్క స్వేచ్ఛా సంకల్పానికి మధ్య ఉన్న వైరుధ్యాన్ని బైబిల్ ఎప్పుడూ పునరుద్దరించలేదు, కానీ రెండింటినీ ధృవీకరిస్తుంది! బిబిలికల్ ఉద్రిక్తతకు మంచి ఉదాహరణ రోమా 9 లో దేవుని సార్వభౌమ ఎంపిక మరియు రోమా 10లో మానవజాతికి అవసరమైన ప్రతిస్పందన (చూ. 10:11,13).

ఈ వేదాంత ఉద్రిక్తతకు సమాధానం 1:4 లో చూడవచ్చు. యేసు దేవునిచే ఎన్నుకోబడిన వ్యక్తి మరియు అందరూ ఆయనలో ఎన్నుకోబడ్డారు (కార్ల్ బార్త్). పడిపోయిన మానవజాతి అవసరానికి యేసు దేవుని "జవాబు" (కార్ల్ బార్త్). ముందస్తు నిర్ణయం యొక్క లక్ష్యం స్వర్గం మాత్రమే కాదు, పవిత్రత (క్రీస్తు స్వారూప్యం) అని ఎఫెసీయులకు 1:4లో నొక్కి చెప్పడం ద్వారా సమస్యను స్పష్టం చేయడానికి సహాయపడుతుంది. మనం తరచూ సువార్త యొక్క ప్రయోజనాలకు ఆకర్షితులవుతాము కాని బాధ్యతలను విస్మరిస్తాము! నేటికి మరియు శాశ్వతత్వానికి దేవుని పిలుపు (ఎన్నికలు)!

ఇతర సత్యాలతో సంబంధంలోనికి వస్తాయి సిద్ధాంతాలు, సంబంధం లేని సత్యాలతో కాదు. ఒక మంచి సారూప్యత ఒకే నక్షత్రానికి వ్యతిరేకంగా ఒక రాశి అవుతుంది. దేవుడు సత్యాన్ని తూర్పు కళా ప్రక్రియలలో ప్రదర్శిస్తాడు, పాశ్చాత్య కళా ప్రక్రియలలో కాదు. మాండలిక (విరుద్ధమైన) జత సిద్ధాంత సత్యాలు (దేవుడు అతీతమైనవాడు వర్సెస్ దేవుడు అంతర్గాతంగా ఉన్నవాడు; భద్రత వర్సెస్ పట్టుదల; యేసు తండ్రితో సమానము వర్సెస్ తండ్రికి లోబడిన యేసు; క్రైస్తవ స్వేచ్ఛ మరియు నిబంధనా భాగస్వామి పట్ల క్రైస్తవ బాధ్యత) మొదలైనవి)వల్ల కలిగే ఉద్రిక్తతను మనం తొలగించకూడదు.

"నిబంధన" యొక్క వేదాంత భావన దేవుని సార్వభౌమత్వాన్ని (ఎల్లప్పుడూ చొరవ తీసుకొని ఎజెండాను నిర్దేశిస్తూ) మనిషి నుండి తప్పనిసరి ప్రారంభ మరియు నిరంతర పశ్చాత్తాప విశ్వాస ప్రతిస్పందనతో ఏకం చేస్తుంది. ఒక వైపు విరుద్ధ స్వభావముతో, మరోవైపు తక్కువ చూపుతో ఉండే ప్రూఫ్-టెక్స్టింగ్ తో జాగ్రత్తగా ఉండండి! మీకు ఇష్టమైన సిద్ధాంతం లేదా వేదాంతశాస్త్రం యొక్క వ్యవస్థను మాత్రమే రూఢీపరచటంలో జాగ్రత్తగా ఉండండి.

B. "ఆయనే మనలను ఎన్నుకున్నాడు" ఎఫెసీ. 1:4 లో ఉన్నాది, ఇది తద్ధర్మ మధ్య నిశ్చయార్ధకము, సబ్జెక్ట్ ని

నొక్కి చెప్తుంది. ఇది సమయానికి ముందు తండ్రి ఎంపికపై దృష్టి పెడుతుంది. దేవుని ఎంపిక ఇస్లామిక్ నిర్ణయాత్మక భావనలోనో లేదా కొంతమంది కొందరిని వ్యతిరేకించే అల్ట్రా-కాల్వినిస్టిక్ భావంలో కాని అర్థంచేసుకోకూడదు. దేవునిని నిబంధనా కోణంలో అర్థం చేసుకోవాలి. పడిపోయిన మానవాళిని విమోచిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు (చూ. ఆది 3:15). మానవులందరినీ ఎన్నుకోవటానికి దేవుడు అబ్రాహామును పిలిచి ఎన్నుకున్నాడు (చూ. ఆది. 12:3; నిర్గమ. 19:5-6). క్రీస్తుపై విశ్వాసముంచిన వారందరినీ దేవుడే ఎన్నుకున్నాడు. రక్షణ ఇవ్వటానికి దేవుడు ఎల్లప్పుడూ చొరవ తీసుకుంటాడు (చూ. యోహాను 6:44,65). ఈ వచనాలు మరియు రోమా 9వ అధ్యాయం, ముందస్తు సిద్ధాంతానికి బిబిలికల్ ఆధారంగా అగస్టీన్ మరియు కాల్విన్ చేత నొక్కిచెప్పబడినది.

దేవుడు విశ్వాసులను రక్షణ కొరకు(సమర్థన) మాత్రమే కాదు, పవిత్రీకరణకు కూడా ఎంచుకున్నాడు (చూ. కొలస్సి 1:10-12). ఇది (1) క్రీస్తులో మన స్థానాన్ని (చూ. 2 కొరింథీ. 5:21) లేదా (2) తన పిల్లలలో తన రూపాన్ని పునరుత్పత్తి చేయాలనే దేవుని కోరికతో సంబంధం కలిగి ఉంది (చూ. ఎఫెసీ. 2:10; రోమా 8:28-29; గలతి. 4:19). ఒక నాటికి పరలోకము మరియు ఈ నాటికి  క్రీస్తు స్వారుప్యమే తన పిల్లల పట్ల దేవుని చిత్తం!

"ఆయనలో" అనేది ఎఫెసీ. 1:4లో ప్రధాన అంశం. తండ్రి ఆశీర్వాదాలు, కృప మరియు రక్షణ క్రీస్తు ద్వారా ప్రవహిస్తున్నాయి (చూ. యోహాను 14:6). ఎఫెసి. 1:3, "క్రీస్తులో"; 1:4, "ఆయనలో"; 1:7, "ఆయనలో"; 1:9, "ఆయనలో"; 1:10, "క్రీస్తులో," "ఆయనలో"; 1:12, "క్రీస్తులో" మరియు 1:13, "ఆయనలో" (రెండుసార్లు) వీటిలో ఈ వ్యాకరణ రూపం పునరావృతం కావడాన్ని గమనించండి. పడిపోయిన మానవాళికి యేసు దేవుని "సమాధానం" (కార్ల్ బార్త్). యేసు ఎన్నుకోబడిన వ్యక్తి మరియు అందరూ ఆయనలో ఎన్నుకోబడ్డాము. తండ్రియైన దేవుని ఆశీర్వాదాలన్నీ క్రీస్తు ద్వారా ప్రవహిస్తాయి.

"భూమి పునాదులు వెయ్యబడకముందు" అనే పదం మత్తయి 25:34, యోహాను 17:24; 1 పేతురు 1:19-20 మరియు ప్రకటన 13:8 లో వాడబడింది. ఇది ఆది.1:1 కి ముందే త్రియేక దేవుని విమోచన కార్యాన్ని చూపిస్తుంది. మానవులు వారి సమయ భావనతో పరిమితం చేయబడ్డారు; మనకు ప్రతిదీ గతం, వర్తమానం మరియు భవిష్యత్తు, కానీ దేవునికి కాదు.

ముందస్తు నిర్ణయం యొక్క లక్ష్యం ప్రత్యేక హక్కు కాదు, పవిత్రత. దేవుని పిలుపు ఆదాము పిల్లలలో కొంతమందికి మాత్రమే కాదు, అందరికీ! దేవుడు తన ప్రతిరూపంలో (చూ. ఆది. 1:26-27), తనలాగే మానవాళిని ఉండాలని అనుకున్నాడు (చూ. 1 థెస్సలోనీక. 5:23; 2 థెస్సలోనీక. 2:13). పవిత్ర జీవితానికి బదులుగా ముందస్తు నిర్ణయాన్ని వేదాంత సిద్ధాంతంగా మార్చడం ఒక విషాదం. తరచుగా మన సిద్ధాంతాలు బైబిల్ వచనాల కంటే బిగ్గరగా మాట్లాడతాయి.

"నిష్కళంకమైన" (*అమోమోస్, amōmos*)  "నిర్దోషమైన" అనే పదం క్రింది వాటి కొరకు వాడబడింది,

1. యేసు (చూ. హెబ్రీ. 9:14, 1 పేతురు 1:19)
2. జేకర్యా మరియు ఎలిజబేతు (చూ. లూకా 1:6)

3. పౌలు (చూ. ఫిలిప్పీ. 3:6)

4. నిజమైన క్రైస్తవులందరు (చూ. ఫిలిప్పీ. 2:15, 1 థెస్సలోనీక. 3:13,5:23)

ప్రతి క్రైస్తవుని పట్ల దేవుని మార్పులేని సంకల్పం తరువాత వచ్చే స్వర్గం మాత్రమే కాదు, ఇప్పుడు క్రీస్తుస్వారుప్యం కూడా (చూ. రోమా. 8:29-30; గలతి. 4:19; 1 పేతురు 1:2). విశ్వాసులు సువార్తీకరణ కోసం కోల్పోయిన ప్రపంచానికి దేవుని లక్షణాలను ప్రతిబింబించాలి.

తీతుకు 2:2 లోని "ప్రేమలో" అనే పదం వ్యాకరణపరంగా తీతుకు 2:4 లేదా 5 తో వెళ్ళవచ్చు. అయినప్పటికీ, ఈ పదబంధాన్ని ఎఫెసీలో ఇతర ప్రదేశాలలో ఉపయోగించినప్పుడు అది ఎల్లప్పుడూ దేవుని పట్ల మానవ ప్రేమను సూచిస్తుంది (చూ. ఎఫెసీ . 3:17; 4:2,15,16).

C. ఎఫెసీ. 1:5లో "మనలను ముందుగా తనకోసము నిర్ణయించుకొనిన" అనే పదం తద్ధర్మ క్రియాశీల అసమాపకం. ఈ గ్రీకు పదం "ముందు" మరియు "గిరిగీయు" పదాల సమ్మేళనం. ఇది దేవుడు ముందుగా నిర్ణయించిన విమోచన ప్రణాళికను సూచిస్తుంది (చూ. లూకా 22:22; అపోస్తలుల కార్యములు 2:23; 4:28; 17:31; రోమా 8:29-30). మానవజాతి మోక్షానికి సంబంధించిన అనేక సత్యాలలో ఒకటి ముందస్తు నిర్ధారణ. ఇది వేదాంత నమూనా లేదా సంబంధిత సత్యాల శ్రేణిలో భాగం. దీనిని ఎప్పుడూ ఒంటరిగా కేంద్రీకరించకూడదు! బిబిలికల్ సత్యాలు ఉద్రిక్తతతో నిండిన విరుద్ధమైన జంటల వరుసలో ఇవ్వబడ్డాయి. మాండలిక సత్యాలలో ఒకదాన్ని మాత్రమే (ముందస్తు నిర్ణయం వర్సెస్ మానవ స్వేచ్ఛా సంకల్పం; విశ్వాసుల యొక్క భద్రత వర్సెస్ సాధువుల పట్టుదల; అసలు పాపం వర్సెస్ స్వచిత్తముగా చేసిన పాపం; పాపం లేనిది మరియు తక్కువ పాపం; ప్రగతిశీల పవిత్రీకరణ వర్సెస్ తక్షణమే ప్రకటించిన పవిత్రీకరణ; విశ్వాసం వర్సెస్ క్రియలు; క్రైస్తవ స్వేచ్ఛ మరియు క్రైస్తవ బాధ్యత; దేవుడు అతీతమైనవాడు వర్సెస్ దేవుడు అంతర్గాతంగా ఉన్నవాడు) నొక్కి చెప్పడం ద్వారా బిబిలికల్ ఉద్రిక్తతను తొలగించడానికి డినామినేషన్ వాదం ఉంది.

దేవుని ఎంపిక మానవ పనితీరు యొక్క ముందస్తు జ్ఞానం మీద ఆధారపడి లేదు, కానీ అయన కృప మీద ఆధారపడి ఉంటుంది (చూ. ఎఫెసీ. 1:7, 9, 11). అందరూ (జ్ఞానవాదులు లేదా ఆధునిక కాలపు అల్ట్రా-కాల్వినిస్టులు వంటివారు మాత్రమే కాదు) రక్షింపబడాలని ఆయన కోరుకుంటున్నాడు (చూ. యెహేజ్కేలు18:21-23,32; యోహాను 3:16-17; 1 తిమోతి 2:4 ; 4:10; తీతు 2:11; 2 పేతురు 3:9; 1 యోహాను 2:2; 4:14). రోమా 9-11, ముందస్తు నిర్ణయానికి సంబంధించిన ఇతర భాగాలకు దేవుని దయ ఎలా కీలకమో అలాగే ఈ భాగానికి దేవుని కృప వేదాంతపరముగా అంత కీలకం (చూ. ఎఫెసీ. 1:6ఎ, 7 సి, 9 బి).

పడిపోయిన మానవజాతి యొక్క ఏకైక నిరీక్షణ దేవుని దయ మరియు కృప (చూ. యెషయ 53:6 మరియు రోమా 3:9-18లో ఇతర పాత నిబంధన వచనాలు ప్రస్తావించబడ్డాయి). మానవ పనితీరుతో పూర్తిగా సంబంధం లేని విషయాలను పౌలు ఎందుకు నొక్కిచెప్పాడో గ్రహించడానికి ఈ మొదటి వేదాంత అధ్యాయాలను వివరించడం చాలా ముఖ్యం: ముందస్తు నిర్ణయం (ఎఫెసీ. 1), కృప (ఎఫెసీ. 2) మరియు దేవుని నిత్యత్వ విమోచనా ప్రణాళిక (తెలియనిది, ఎఫెసీ. 2:11-3:13). ఇది మానవ యోగ్యత మరియు అహంకారంపై అబద్ధ బోధకుల ప్రాముఖ్యతకు ప్రతికూల సమతుల్యత.

Copyright © 2014 Bible Lessons International

**2:12 "మనకు బోధించుచున్నది"** దీని అర్థం పిల్లల క్రమశిక్షణ లేదా శిక్షణ (చూ. 1 తిమోతి 1:20; 2 తిమోతి 2:25; 3:16). కృప ప్రేమగల తల్లిదండ్రులుగా వ్యక్తీకరించబడింది (చూ. హెబ్రీ. 12:5ff).

▣ **"భక్తిహీనత"** *అసేబియ, asebeia* (భక్తిహీనత, ఆల్ఫా ప్రివేటివ్) మరియు *యూసేబియ, eusebia* (దైవత్వం) అనే పదాలు వాడబడ్డాయి (1 తిమోతి 4:7 ప్రత్యేక అంశం చూడండి). ఇవి పా.నిలో వివేక సాహిత్యం యొక్క "రెండు మార్గాలను" ప్రతిబింబిస్తున్నాయి (చూ. యెహోషువ 24:14-15; కీర్తన 1; సామెతలు 4:10-19; మత్తయి 7:13-14). పాపము/చెడు నుండి మనలను విడిపించడానికి క్రీస్తు తనను తాను అప్పగించుకున్నాడు, మనం చెడు నుండి మరలాలి; క్రీస్తు మనకు మాదిరి ఉంచాడు కనుక మనం మంచి వైపు తిరగాలి. కృప మనకు సానుకూల మరియు ప్రతికూల పాఠం నేర్పుతుంది!

▣ **"ఇహలోక సంబంధమైన దురాశలు"** (చూ. తీతుకు 3:3, 1 తిమోతి 6:9, 2 తిమోతి 2:22, 3:6, 4:3)

▣ **"సరైన"** 1 తిమోతి 3:2 లో పూర్తి గమనికను చూడండి.

▣ **"నీతితో"** 2,4,5,6 వచనాలు మరియు క్రింది ప్రత్యేక అంశాన్ని చూడండి.

**ప్రత్యేక అంశము: నీతి (SPECIAL TOPIC: RIGHTEOUSNESS)**

## ప్రత్యేక అంశము: నీతి

"నీతి" అనేది చాలా కీలకమైన అంశం, బైబిల్ విద్యార్థి ఈ భావనపై వ్యక్తిగతంగా విస్తృతమైన అధ్యయనం చేయాలి.

పాత నిబంధనలో దేవునిని "న్యాయవంతుడు" లేక "నీతిమంతుడు"గా వివరించటం జరిగింది (క్రియ, BDB 842, KB 1003; పురుష నామవాచకం, BDB 841, KB 1004; స్త్రీ నామవాచకం, BDB 842, KB 1006). మెసొపొటేమియన్ పదం "రివర్ రీడ్" నుండి వచ్చింది, ఇది గోడలు మరియు కంచెల యొక్క క్షితిజ సమాంతర సరళతను నిర్ధారించడానికి నిర్మాణ సాధనంగా ఉపయోగించబడేది. దేవుడు తన స్వభావానికి రూపకంగా ఉపయోగించాల్సిన పదంగా దీనిని ఎంచుకున్నాడు. ఆయన సరళ అంచు (పాలకుడు), దీని ద్వారా అన్ని విషయాలు మూల్యాంకనం చేయబడతాయి. ఈ భావన దేవుని నీతిని అలాగే తీర్పు చెప్పే హక్కును నొక్కి చెబుతుంది.

దేవుని స్వరూపంలో మనిషి సృష్టించబడ్డాడు (చూ. ఆది 1:26-27; 5:1,3; 9:6). దేవునితో సహవాసం కోసం మానవజాతి సృష్టించబడింది (అనగా, ఆది 3:8). సృష్టి అంతా దేవుడు మరియు మానవజాతి పరస్పర చర్యకు ఒక వేదిక లేదా నేపథ్యం. దేవుడు తన అత్యున్నత సృష్టియైన మానవజాతి, తనను తెలుసుకోవాలి, ఆయనను ప్రేమించాలి, ఆయనను సేవించాలి,

ఆయనలాగే ఉండాలి అని ఆయన కోరుకున్నాడు! మానవజాతి విధేయత పరీక్షించబడింది (చూ. ఆదికాండము 3) మరియు ఆది జంట పరీక్షలో విఫలమైంది. ఇది దేవునికి మరియు మానవాళికి మధ్య సంబంధానికి అంతరాయం కలిగించింది (చూ. రోమా. 5:12-21).

సహవాసాన్ని బాగు చేసి పునరుద్ధరిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు (చూ. ఆది. 3:15లో ప్రత్యేక అంశం: యెహోవా యొక్క నిత్యత్వ విమోచనా ప్రణాళిక చూడండి). ఆయన తన స్వంత సంకల్పంతో, తన సొంత కుమారుని ద్వారా దీన్ని చేసాడు. అతిక్రమణను పునరుద్ధరించడానికి మానవులు అసమర్థులు (చూ. రోమా 1:18-3:20; ప్రకటన 5).

పతనం తరువాత, పునరుద్ధరణ వైపు దేవుడు వేసిన మొదటి అడుగు, అతని ఆహ్వానం మరియు మానవజాతి పశ్చాత్తాపం, నమ్మకమైన, విధేయత గల ప్రతిస్పందన ఆధారంగా నిబంధన (చూ. యిర్మీయా 31:31-34; యెహెజ్కేలు 36:22-38). పతనం కారణంగా, మానవులు తగిన చర్య తీసుకోటానికి అసమర్థులు అయ్యారు (చూ. రోమా. 3:21-31; గలతీయులు 3). ఒడంబడికను విచ్ఛిన్నం చేసే మనుషులను పునరుద్ధరించడానికి స్వయంగా దేవుడే చొరవ తీసుకోవలసి వచ్చింది. ఆయన ఈ క్రింది వాటిని చేసాడు

1. క్రీస్తు పని ద్వారా మానవజాతిని నీతిమంతులుగా ప్రకటించాడు(అనగా న్యాయసభా సంబంధమైన నీతి)
2. క్రీస్తు పని ద్వారా మానవాళిని ఉచితముగా నీతిమంతులుగా తీర్చాడు(అనగా ఆపాదింపబడిన నీతి)
3. మనలో నివసిస్తూ నీతిని పుట్టించే ఆత్మను అందించాడు(అనగా క్రీస్తు స్వరూపం, దేవుని స్వరూపం యొక్క పునరుద్ధరణ)
4. ఏదేను వనములో ఉన్న సహవాసాన్ని పునరుద్ధరించడం (ఆదికాండము 1-2 ని ప్రకటన 21-22 తో పోల్చండి)

అయితే, దేవుని నిబంధనకు ప్రతిస్పందన అవసరం. దేవుడు నిర్దేశిస్తాడు (అనగా, ఉచితంగా ఇస్తాడు, రోమా 5:8; 6:23) మరియు అందిస్తాడు, కానీ మానవులు ప్రతిస్పందించి, ప్రతిస్పందనను ఈ క్రింది విషయాలలో కొనసాగించాలి

1. పశ్చాత్తాపం
2. విశ్వాసం
3. విధేయతా జీవనశైలి
4. పట్టుదల

కాబట్టి, నీతి అనేది దేవునికి మరియు ఆయన ఉన్నత సృష్టికి మధ్య నిబంధనా, ప్రతిస్పందనా చర్య, దేవుని స్వభావము, క్రీస్తు పని మరియు పరిశుద్ధ ఆత్మ యొక్క సహాయమునకు వ్యక్తిగతంగా, సరిగా ప్రతిస్పందనను కొనసాగించాలి. ఈ ఉద్దేశాన్ని "విశ్వాసము ద్వారా కృపచేత రక్షింపబడుట" అని పిలుస్తారు (ఎఫెసీ. 2:8-9). ఈ ఉద్దేశము సువార్తలలో చెప్పబడింది కాని ఈ పదాలలో కాదు. ఇది ప్రధానంగా పౌలుచే నిర్వచించబడింది, "నీతి" అనే ఈ గ్రీకు పదాన్ని దాని వివిధ రూపాల్లో సుమారు 100 సార్లు ఉపయోగించాడు.

పౌలు శిక్షణ పొందిన రబ్బీ కావడంతో, గ్రీకు సాహిత్యంతో సెప్టూజింట్లో వాడబడిన *త్సాదిక్* అనే పదానికి, హెబ్రీ అర్థం *డికాఇయోసునే* అనే పదం ఉపయోగించాడు. గ్రీకు రచనలలోఈ పదం దైవం మరియు సమాజం యొక్క అంచనాలకు

అనుగుణంగా ఉన్న వ్యక్తితో అనుసంధానించబడి ఉంది (అనగా, నోవాహు, యోబు). హీబ్రూ కోణంలో ఇది ఎల్లప్పుడూ నిబంధనా పరంగా నిర్మించబడింది (ప్రత్యేక అంశం: నిబంధన చూడండి). యెహోవా న్యాయమైన, నైతిక మరియు మంచి దేవుడు. ఆయన గుణగణాలను ఆయన ప్రజలు ప్రతిబింబించాలని కోరుకుంటున్నాడు. విమోచింపబడిన వారు నూతన సృష్టి (చూ. 2 కొరింథీ. 5:17; గలతి. 6:15). . ఈ క్రొత్తదనం దైవభక్తితో కూడిన కొత్త జీవనశైలికి దారితీస్తుంది (చూ. మత్తయి 5-7; గలతి. 5:22-24; యాకోబు:1 యోహాను). ఇశ్రాయేలు ఒక దైవపరిపాలన కనుక లౌకిక (సమాజ నిబంధనలు) మరియు పవిత్రమైన(దేవుని చిత్తం) అను వీటి గూర్చి స్పష్టమైన వివరణ లేదు. ఈ వ్యత్యాసం హీబ్రూ మరియు గ్రీకు పదాలలో వ్యక్తపరచబడి, ఆంగ్లములో “న్యాయం” (సమాజమునకు సంబందించినది) మరియు “నీతి”గా(మతానికి సంబంధించినది) అనువదించబడ్డాయి.

యేసు సువార్త (శుభవార్త) ఏమిటంటే, పడిపోయిన మానవాళి దేవునితో సహవాసానికి పునరుద్ధరించబడాలి. ఇది తండ్రి ప్రేమ, దయ మరియు కృపను బట్టి మాత్రమే సాధించబడింది; కుమారుడి జీవితం, మరణం మరియు పునరుత్థానం; మరియు ఆత్మ సువార్తకు దగ్గరగా ఆకర్షించడం. సమర్ధన అనేది దేవుని ఉచిత చర్య, కానీ అది దైవభక్తితో జారీ చేయాలి(అగస్టిన్ యొక్క స్థానం, ఇది సువార్త యొక్క స్వేచ్ఛపై సంస్కరణ ప్రాముఖ్యత మరియు ప్రేమ, విశ్వాసం యొక్క మారిన జీవితంపై రోమన్ కాథలిక్ ఉద్ఘాటన ఈ రెండింటినీ ప్రతిబింబిస్తుంది). సంస్కర్తలకు “దేవుని నీతి” అనే పదం కర్మను తెలిపే షష్ఠీ విభక్తి (అనగా, పాపాత్మకమైన మానవాళిని దేవునికి అంగీకారంగా చేసే చర్య [స్థాన పవిత్రీకరణ], కాథలిక్కులకు ఇది కర్తను తెలిపే షష్ఠీ విభక్తి, ఇది దేవుని పోలికలోనికి మారే ప్రక్రియ [అనుభవపూర్వక ప్రగతిశీల పవిత్రీకరణ]. వాస్తవంలో ఈ రెండూ జరుగుతాయి, జరగాలి!!)

నా దృష్టిలో ఆదికాండము 4 నుండి ప్రకటన 20 వరకూ బైబిల్ అంతా దేవుడు ఏదేను వన సహవాసాన్ని పునరుద్ధరించిన ముద్రిత సమాచారము. బైబిలు, భూమి మీద దేవుడు మరియు మనుషులు సహవాసంతో మొదలైంది (చూ. ఆదికాండము 1-2) మరియు అదే అమరికతో బైబిలు ముగుస్తుంది (చూ. ప్రకటన 21-22). దేవుని స్వరూపం మరియు ఉద్దేశ్యం పునరుద్ధరించబడతాయి!

పై చర్చలను డాక్యుమెంట్ చేయడానికి గ్రీకు పద సమూహాన్ని వివరించే NT భాగాలను కింది గమనించండి.

1. దేవుడు నీతిమంతుడు (తరచూ దేవునిని న్యాయమూర్తిగా సంబోధించటం జరిగింది)
    a. రోమా 3:26
    b. 2 థెస్సలోనికలు 1:5-6
    c. 2 తిమోతి 4:8
    d. ప్రకటన 16:5
2. యేసు నీతిమంతుడు
    a. అపోస్తలుల కార్యములు 3:14,7:52, 22:14 (మెస్సయ్య అనే శీర్షిక )
    b. మత్తయి 27:19
    c. 1 యోహాను 2:1, 29.3:7

3. సృష్టి పట్ల దేవుని చిత్తము నీతి

    a. లేవీకాండము 19:2

    b. మత్తయి 5:48 (చూ.  5:17-20)

4. నీతిని అందించటం మరియు ఉత్పత్తి చేసే దేవుని సాధనాలు

    a. రోమా 3:21-31

    b. రోమా 4

    c. రోమా 5:6-11

    d. గలతీ. 3:6-14

5. దేవునిచే ఇవ్వబడింది

    a. రోమా 3:24, 6:23

    b. 1 కొరింథీ. 1:30

    c. ఎఫెసీ. 2:8-9

6. విశ్వాసం ద్వారా పొందుకొనుట

    a. రోమా 1:17; 3:22,26; 4:3,5,13; 9:30; 10:4,6,10

    b. 2 కొరింథీ. 5:7,21

7. కుమారుని క్రియల ద్వారా

    a. రోమా 5:21

    b. 2 కొరింథీ. 5:21

    c. ఫిలిప్పీ. 2:6-11

8. దేవుని చిత్తమేమిటంటే, ఆయనను వెంబడించేవారు నీతిమంతులుగా ఉండాలి

    a. మత్తయి 5:3-48; 7:24-27

    b. రోమా 2:13; 5:1-5; 6:1-23

    c. ఎఫెసీ. 1:4; 2:10

    d. 1 తిమోతి 6:11

    e. 2 తిమోతి 2:22; 3:16

    f. 1 యోహాను 3:7

    g. 1 పేతురు 2:24

9. దేవుడు నీతిని బట్టి ప్రపంచాన్ని తీర్పు తీరుస్తాడు

    a. అపోస్తలుల కార్యములు 17:31

    b. 2 తిమోతి 4:8

నీతి అనేది దేవుని లక్షణం, పాపులమైన మనకు ఉచితముగా ఇవ్వబడింది. ఇది

1. దేవుని ఆదేశం
2. దేవుని బహుమానం
3. క్రీస్తు యొక్క క్రియ
4. జీవించవలసిన జీవితం

కాని ఇది నీతిమంతులుగా మారే ప్రక్రియ, దీనిని తీవ్రముగా తీసుకొని పట్టుదలతో చేయాలి. ఒక నాడు రెండవరాకడలో ఇది పూర్తవుతుంది. దేవునితో సహవాసము రక్షణ ద్వారా పునరుద్ధరించబడింది, కాని మరణం లేదా *పరోసియా* వద్ద అయన్ని ముఖాముఖిగా కలుసుకునే వరకూ జీవితాంతం అభివృద్ధి చెందుతుంది (చూ. 1 యోహాను 3:2)!

ఈ చర్చను ముగించడానికి ఇక్కడ మంచి కోట్ ఉంది. ఇది *డిక్షనరీ ఆఫ్ పాల్ అండ్ హిజ్ లెటర్స్ ఫ్రం ఐవిపి* నుండి తీసుకోబడింది.

> "కాల్విన్, లూథర్ కంటే, దేవుని నీతి యొక్క బాంధవ్య కోణాన్ని నొక్కిచెప్పాడు. దేవుని నీతి గురించి లూథర్ యొక్క దృక్పథం నిర్దోషి అనే అంశాన్ని కలిగి ఉంది. కాల్విన్ సమాచారం యొక్క అద్భుతమైన స్వభావం లేదా దేవుని నీతి మనలో కుమ్మరించబడటం గూర్చి నొక్కిచెప్పాడు" (పేజి 834).

నాకు తెలిసి విశ్వాసులు దేవునితో సంబంధం కలిగి ఉండటానికి 3 అంశాలు ఉన్నాయి

1. సువార్త ఒక వ్యక్తి (తూర్పు సంఘము మరియు కాల్విన్ యొక్క ప్రాముఖ్యత)
2. సువార్త సత్యం (అగస్టిన్ మరియు లూథర్ యొక్క ప్రాముఖ్యత)
3. సువార్త అనేది మారిన జీవితం (కాథలిక్ ప్రాముఖ్యత)

ఇవన్నీ నిజం మరియు ఆరోగ్యకరమైన, మంచి, బిబిలికల్ క్రైస్తవత్వం కోసం వీటిని కలిసి పట్టుకోవాలి. ఎవరైనా ఎక్కువ నొక్కిచెప్పినా లేదా తగ్గించినా, సమస్యలు వస్తాయి.

మనం యేసును ఆహ్వానించాలి!

మనం సువార్తను నమ్మాలి!

మనం క్రీస్తును అనుసరించాలి!

Copyright © 2014 Bible Lessons International

▣ **"ప్రస్తుత యుగంలో"** 1 6:17 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

**2:13 "కొరకు ఎదురుచూచుచు"** ఇది వర్తమాన కేంద్రీయం, క్రీస్తు రాకడ కొరకు వ్యక్తిగత నిరంతర ఎదురు చూపును సూచిస్తుంది.

▣ **"శుభప్రదమైన నిరీక్షణ"** ఇది క్రీస్తు రెండవ రాకడకు మరొక సూచన.

▣ **"ప్రత్యక్షత"** క్రింద పేర్కొన్న ప్రత్యేక అంశాన్ని చూడండి.

## ప్రత్యేక అంశము : క్రీస్తు రాకడ గూర్చి నూ.ని వచనాలు

మానవులు యేసును (రక్షకుని మరియు న్యాయమూర్తిగా) కలుసుకునే ప్రత్యేకమైన రాబోయే రోజు యొక్క మరణానంతర జీవన ప్రాముఖ్యత అనేక స్థాయిలలో ఉన్నది.

1. "మన ప్రభువైన యేసుక్రీస్తు దినం" (చూ. 1 కొరింథీ. 1:8)
2. "ప్రభువు దినం" (చూ. కొరింథీ. 5:5; 1 థెస్సలోనీక. 5:2; 2 థెస్సలోనీక. 2:2)
3. "ప్రభువైన యేసు దినం" (చూ. 2 కొరింథీ. 1:14; MS א దానిని 1 కొరింథీ. 5:5 లో కలిగి ఉంది)
4. "యేసుక్రీస్తు దినం" (చూ. ఫిలిప్పీ. 1:6)
5. "క్రీస్తు దినం" (చూ. ఫిలిప్పీ. 1:10; 2:16)
6. "తన దినము (మనుష్యకుమారుడు)" (చూ. లూకా 17:24)
7. "మనుష్యకుమారుడు ప్రత్యక్షమగు దినము" (చూ. లూకా 17:30)
8. "మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత" (చూ. 1 కొరింథీ. 1:7)
9. "ప్రభువైన యేసు పరలోకము నుండి ప్రత్యక్షమై" (చూ. 2 థెస్సలోనీక. 1:7)
10. "మన ప్రభువైన యేసు యొక్క రాకడ సమయమున ఆయన ఎదుట" (చూ. 1 థెస్సలోనీక. 2:19)

యేసు రెండవ రాకడ ఈ నాలుగు విధాలుగా జరగవచ్చని నూ.ని రచయితలు సూచిస్తున్నారు.

1. *ఎపిఫనేఇయ (epiphaneia)* ఇది అద్భుతమైన ప్రకాశాన్ని సూచిస్తుంది (శబ్దవ్యుత్పత్తి కాదు) వేదాంతపరంగా "మహిమకు" సంబంధించినది. 2 తిమోతి 1:10; తీతు 2:11 మరియు 3:4 ఇది యేసుమొదటి రాకడను (అనగా అవతారం) మరియు రెండవ రాకడను సూచిస్తుంది. ఇది 2 థెస్సలోనీక. 2:8 లో వాడబడింది, ఇందులో రెండవ రాకడ గూర్చిన ప్రధాన పదాలు : 1 తిమోతి 6:14; 2 తిమోతి 4:1,8; తీతుకు 2:13 మిళితమై ఉన్నాయి.
2. *పరౌసియా (parousia)* ఇది ఆయన ఉనికిని మరియు వాస్తవానికి ఒక రాజ సందర్శనను సూచిస్తుంది. ఇది చాలా ఎక్కువగా ఉపయోగించబడిన పదం (చూ. మత్తయి 24:3,27,37,39; 1 కొరింథీ. 15:23; 1 థెస్సలోనీక. 2:19; 3:13; 4:15; 5:23; 2 థెస్సలోనీక. 2:1,8; యాకోబు 5:7,8; 2 పేతురు 1:16; 3:4,12; 1 యోహాను 2:28).
3. *అపోకలుప్సిస్, apokalupsis (లేక అపోకాలిప్సిస్, apocalypsis)* అంటే ప్రత్యక్ష పరచాలి అనే ఉద్దేశ్యంతో తెరతీయటం. ఇది నూ.ని లో చివరి పుస్తకం పేరు (చూ. లూకా 17:30; 1 కొరింథీ. 1:7; 2 థెస్సలోనీక. 1:7; 1 పేతురు 1:7; 4:13).
4. *ఫనేరో (phanerō)* అంటే వెలుగులోకి తీసుకురావడం లేదా స్పష్టంగా ప్రత్యక్ష పరచటం. నూ.నిలో దేవుని చాలా ప్రత్యక్షతలలో ఈ పదం తరచూ వాడబడింది. ఇది *ఎపిఫనేఇయ (epiphaneia)* వంటిది,

ఇది క్రీస్తు మొదటి రాకడను (చూ. 1 పేతురు 1:20; 1 యోహాను 1:2; 3:5,8; 4:9) మరియు అతని రెండవ రాకడను సూచించవచ్చు (చూ. మత్తయి 24:30; కొలస్సి. 3:4; 1 పేతురు 5:4; 1 యోహాను 2:28; 3:2).

5. "రాకడ" కొరకు వాడబడిన సాధారణమైన పదం *ఎర్ఖోమై ( erchomai),* అప్పుడప్పుడు క్రీస్తు రెండవ రాకడ నిమిత్తం వాడబడింది (చూ. మత్తయి 16:27-28; 23:39; 24:30; 25:31; అపోస్తలుల కార్యములు 1:10-11; 1 కొరింథీ. 11:26; ప్రకటన 1:7,8).
6. ఇది "ప్రభువు దినం" (చూ. 1 థెస్సలోనీక. 5:2) అనే పదబంధంతో కూడా ఉపయోగించబడుతుంది, ఇది దేవుని తీర్పు మరియు ఆశీర్వాద దినంగా (పునరుత్థానం) పా.నిలో శీర్షికరించబడింది.

నూ.ని మొత్తంగా పా.ని యొక్క ప్రపంచ దృష్టి కోణంలోనే వ్రాయబడింది. ఇది ఈ క్రింది వాటిని నొక్కిచెప్తుంది,

a. ప్రస్తుత చెడు, తిరుగుబాటు యుగం
b. నీతికి రాబోయే కొత్త యుగం
c. మెస్సీయ (అభిషిక్తుని) పని ద్వారా ఆత్మను బట్టి ఒక యుగం వచ్చింది

ప్రగతిశీల ప్రత్యక్షత యొక్క వేదాంతపరమైన అవగాహన అవసరం ఎందుకంటే నూ.ని రచయితలు ఇశ్రాయేలుల యొక్క నిరీక్షణను కొద్దిగా సవరించారు. మెస్సీయ రావడానికి సైనిక, జాతీయవాదానికి (ఇశ్రాయేలు) బదులు, రెండు రాకడలు ఉన్నాయి. మొదటి రాకడ దైవ అవతారం నజరేయుడైన యేసు పుట్టుక. అయన సైనిక రహిత, న్యాయేతర "బాధింపబడే సేవకుడు" గా వచ్చాడు. యెషయా 53; గాడిద పిల్లపై (ఒక యుద్ధ గుర్రం లేదా రాజుల మ్యూల్ కాదు) తక్కువ పాటి దూరం ప్రయాణం చేసినవాడు, జెకర్యా 9:9; మొదటి రాకడ క్రొత్త మెస్సీయా యుగాన్ని మరియు భూమిపై దేవుని రాజ్యాన్ని (ప్రత్యేక అంశం: దేవుని రాజ్యం ) ప్రారంభించింది. ఒక అర్థంలో దేవుని రాజ్యం ఇక్కడ ఉంది, మరొక అర్థంలో చాలా దూరంగా ఉంది. మెస్సయ యొక్క రెండు రాకడలమధ్య ఉద్రిక్తత ఇదే (ప్రత్యేక అంశం:మెస్సయ చూడండి).ఇది మరొక భావంలో రెండు యూదుల యుగాలను అతివ్యాప్తి చేస్తుంది (ప్రత్యేక అంశం: ఈ యుగం మరియు రాబోయే యుగం); ఇది పా.నిలో ఎక్కడా కనపడదు మరియు స్పష్టముగా ఉండదు. వాస్తవానికి ఈ రెండు రాకడలు, మానవులనందరినీ విడిపించటానికి యెహోవా (YHWH) దేవుని నిబద్ధతను కేంద్రీకరిస్తుంది (చూ. ఆది. 3:15; 12:3; నిర్గమకాండము 19:5 మరియు ప్రవక్తల బోధ, ముఖ్యంగా యెషయా మరియు యోనా).

ఇప్పుడు సంఘము పా.ని ప్రవచనాలు నేరవేరాలని ఎదురు చూడటం లేదు, ఎందుకంటే వాటిలో చాలా మట్టుకు మొదటి రాకడను సూచిస్తున్నాయి (చూ. *How to Read the Bible For All Its Worth*, పేజి. 165-166). విశ్వాసులు ఊహించినది ఏమిటంటే, పునరుత్థానం చేయబడిన రాజుల రాజు మరియు ప్రభువుల ప్రభువు యొక్క అద్భుతమైన రాకడ, నిరీక్షింప బడుతున్ననీతి యొక్క కొత్త యుగం యొక్క చారిత్రక నెరవేర్పు పరలోకములో ఉన్నట్టే భూమి మీద (చూ. మత్తయి 6:10). పా.ని ప్రెజెంటేషన్లు సరికానివి కావు, కానీ అసంపూర్ణంగా ఉన్నాయి.

యెహోవా (YHWH) యొక్క శక్తి మరియు అధికారంతో ప్రవక్తలు ఎలా ప్రవచించారో అలా మళ్ళీ వస్తాడు.

రెండవ రాకడ అనేది బిబిలికల్ పదం కాదు కానీ, భావన ప్రపంచ దృష్టికోణం మరియు మొత్తం క్రొత్త నిబంధనది. దేవుడు వీటినన్నిటినీ తిన్నముగా చేస్తాడు.ఆయన స్వరూపంలో చేసుకున్న మానవాళికి మరియు ఆయనకి మధ్య సహవాసము పునరుద్ధరించబడుతుంది. చెడు తీర్పు తీర్చబడి, తొలగించబడుతుంది. దేవుని చిత్తము విఫలము కాదు, కాలేదు!

ఆదిమ సంఘము సబ్బాతు దినమునందు మరియు వారములో మొదటి రోజున (అంటే ఆదివారము, పునరుత్థాన దినం)ను ఆరాధించేవారు. సమాజమందిరాలలో పెరుగుతున్న క్రైస్తవ ఉద్యమాన్ని ఉద్దేశించి యేసును మెస్సీయగా తిరస్కరించాలని ప్రసంగించారు(అనగా, పద్దెనిమిది బెనెడిక్షన్స్). ఇలాంటి పరిస్థితిలో (అంటే క్రీ.శ. 70) క్రైస్తవులు ఆదివారం మాత్రమే కలుసుకునేవారు.

Copyright © 2014 Bible Lessons International

◙ **"మహిమ యొక్క"** "మహిమ యొక్క అనే ఈ పదం రెండు విధాలుగా అర్థం చేసుకోవచ్చు: (1) "మహిమాన్వితమైన ప్రదర్శన" (చూ. NKJV) లేదా (2) "మహిమ కనిపించడం" (చూ. NASB, NRSV, TEV మరియు NJB). పా.నిలో మహిమ తరచుగా దేవుని ఉనికితో సంబంధం కలిగి ఉంటుంది (ముఖ్యంగా అరణ్యంలో సంచరించే కాలంలో *షెకీనా* (*Shekinah)* మహిమ మేఘం). మహిమ *కబోడ్ (kabod)* అనే హీబ్రూ పదం ఇది ఒక ప్రకాశవంతమైన వైభవాన్ని సూచిస్తుంది. రెండవ రాకడతో సంబంధం ఉన్న రెండు గ్రీకు పదాలు కూడా ప్రకాశం లేదా ప్రకాశాన్ని సూచిస్తున్నాయి: *ఎపిఫనేఇయ, epiphanei* (చూ. మత్తయి 25:31) మరియు *ఫనేరో, phanerōō* (చూ. మత్తయి 24:30). యేసు, యోహాను 17:1-5,22,24 లో తన మరియు తన తండ్రి మహిమ గురించి మాట్లాడాడు.

**ప్రత్యేక అంశము : మహిమ (డోక్జా) - SPECIAL TOPIC: GLORY *(DOXA)***

## ప్రత్యేక అంశము : మహిమ (డోక్జా, *DOXA*)

"కీర్తి" యొక్క బిబిలికల్ భావనను నిర్వచించడం కష్టం. LXX, *డోక్జా (doxa)*ను ఇరవైకి పైగా హీబ్రూ పదాలను అనువదించడానికి ఉపయోగించింది. ఇది నూ.ని అంతటా అనేక రకాలుగా ఉపయోగించబడింది. ఇది దేవునికి, యేసుకి, మానవులకి మరియు మెస్సీయా రాజ్యానికి వర్తింపబడుతుంది.

పాత నిబంధనలో "మహిమ"కు వాడే సాధారణ హీబ్రూ పదం (*కబోడ్(kabod)* , BDB 458, KB 455-458). ఒక జత ప్రమాణాలకు సంబంధించిన వాణిజ్య పదం ("భారీగా ఉండటానికి," KB 455). భారీగా ఉన్నది విలువైనది లేదా అంతర్గత విలువను కలిగి ఉంది. దేవుని మహిమను వ్యక్తీకరించడానికి తరచుగా ప్రకాశం అనే భావన పదానికి జోడించబడింది (చూ. నిర్గమ. 19:16-18; 24:17; 33:18; యెషయా 60:1-2). ఆయన మాత్రమే అర్హుడు, గౌరవప్రదుడు (చూ. కీర్తనలు 24:7-10;

66:2;79:9). పడిపోయిన మానవాళి అందుకోలేనంత తెలివైనవాడు, కాబట్టి అతను మేఘం, చేతి లేదా పొగతో తనను తాను ధరించుకుంటాడు (చూ. నిర్గమకాండము 16:7,10; 33:17-23; యెష. 6:5). యెహోవా (YHWH)ను క్రీస్తు ద్వారా మాత్రమే తెలుసుకోగలం (చూ. యోహాను 1:18; 6:46; 12:45; 14:8-11; కొలస్సి. 1:15; 1 తిమోతి 6:16; హెబ్రీ. 1:3; 1. యోహాను 4:12).

*కబోడ్ (kabod)* ను గూర్చిన పూర్తి చర్చ కోసం, ప్రత్యేక అంశం: మహిమ (నూ.ని) (SPECIAL TOPIC: GLORY (NT) ను చూడండి. మహిమ దేవునిలోనే కాని, వారిలో కాదని మరియు సువార్తను అర్ధం చేసుకోవటమే విశ్వాసులకు మహిమ(చూ. 1 కొరింథీ. 1:29-31; యిర్మీయా 9:23-24). వివరణాత్మక చర్చ కోసం NIDOTTE, vol. 2, pp. 577-587 చూడండి.

Copyright © 2014 Bible Lessons International

▣ **"మహా దేవుడును రక్షకుడునైన యేసుక్రీస్తు"** యేసు ఇక్కడ నిస్సందేహంగా దేవుని బిరుదు ఇవ్వబడ్డాడు! సీజర్లు ఇలాంటి శీర్షికలను పేర్కొన్నారు (అనగా, ప్టోలమి I). "కనిపించే" (ఇది సందర్భోచితంగా క్రీస్తు రెండవ రాకడకు సంబంధించినది) మరియు "గొప్ప" అనే పదాలు యెహోవా కొరకు ఎప్పుడూ ఉపయోగించబడలేదు. అలాగే, "రక్షకుని" తో ఆర్టికల్ లేదు. కొయిన్ గ్రీకు యొక్క వాక్యనిర్మాణం ఈ బిరుదు క్రీస్తును గూర్చినదిగా చెప్తుంది ఎందుకంటే రెండు నామవాచకములతో ఒక ఆర్టికల్ ఉన్నది, కాబట్టి ఆ రెండింటిని కలపాలి (NET బైబిల్ చూడండి). యేసు దైవికుడు (చూ. యోహాను 1:1; 8:57-58; 20:28; రోమా. 9:5; ఫిలిప్పి. 2:6; 2 థెస్సలొనీక. 1:12; హెబ్రీ. 1:8; 2 పేతురు1 : 1,11; 1 యోహాను 5:20). పా.నిలో మెస్సీయా (1 తిమోతి 1:1 వద్ద ప్రత్యేక అంశం చూడండి), న్యాయమూర్తుల మాదిరిగా దైవిక శక్తిగల వ్యక్తిగా భావించబడ్డాడు. అతని దైవత్వం అందరినీ ఆశ్చర్యపరిచింది (1 తిమోతి 2:5 వద్ద ప్రత్యేక అంశం: ఒక్కడే దేవుడు (SPECIAL TOPIC: RANSOM/REDEEM)ను చూడండి)!

**2:14 "తన్ను తానే మనకొరకు అర్పించుకొనెను"** ఇది మార్కు 10:45; 2 కొరింథీ. 5:21; మరియు హెబ్రీ. 9:14 యొక్కవేదాంతశాస్త్రాన్ని అనుసరిస్తుంది ఇది ప్రమాదకరమైన, ప్రత్యామ్నాయ ప్రాయశ్చిత్తాన్ని సూచిస్తుంది (చూ. యెషయా 53; గలతి. 1:4; 1 తిమోతి 2:5-6; హెబ్రీ. 9:12-15; 1 పేతురు 1:18-19). తండ్రి అయిన దేవుడు "పంపాడు" కాని కుమారుడు "తనను తాను ఇచ్చుకున్నాడు"!

▣ **"మనలను విమోచించుటకు"** "విమోచన" మరియు "మరల తీసుకొను" అను పదాలకు పా.ని మూలాలు ఉన్నాయి (NASB, తీతుకు 2:14ను పా.ని కోట్‌గా ముద్రిస్తుంది). ఇశ్రాయేలు ఐగుప్తు నుండి విమోచించబడినట్టు, ఒకరు బానిసత్వం నుండి తిరిగి కొనుగోలు చేసినప్పుడు ఈ రెండు పదాలు వాడుతారు. దీని అర్థం విశ్వాసులు క్రీస్తు ద్వారా పాపం యొక్క శక్తి నుండి విడిపింపబడ్డారు (రోమా 6). 1 తిమోతి. 2:6 వద్ద ప్రత్యేక అంశం: విమోచన/తిరిగి తీసుకొను, (SPECIAL TOPIC: RANSOM/REDEEM) ను చూడండి.

▣ **"పవిత్రపరచుకొని"** తీతుకు 2:13 లోని "నీతి" పై ప్రత్యేక అంశాన్ని చూడండి. అతను ప్రజలను ఎలా శుద్ధి చేస్తాడు? అనేది వేదాంత ప్రశ్న. ఇది క్రీస్తు ద్వారా ఉచిత బహుమతి, దైవిక ఉత్తర్వు ద్వారా ఇవ్వబడిందా లేదా అది తప్పనిసరి, పశ్చాత్తాపం, విధేయత, నిరంతర విశ్వాసంతో కూడినదా? ఇదంతా భగవంతుడా లేక మానవ స్పందన తప్పనిసరి కాదా?

నా మట్టుకు అయితే, నేను బైబిలును విరుద్ధమైన జతలలో సత్యాన్ని ముందు పెట్టేటట్టు చూస్తున్నందున, ఇది పవిత్రమైన దేవుని ఉచిత చర్య మరియు పడిపోయిన వ్యక్తి యొక్క అవసరమైన ప్రారంభ మరియు నిరంతర చర్య (తీతుకు 2:11 వద్ద ప్రత్యేక అంశం చూడండి)! ఇవి "నిబంధన" అనే భావనలో ఏకీకృతం చేయబడ్డాయి (2 తిమోతి 2:1 వద్ద ప్రత్యేక అంశం చూడండి).

▣ **"ప్రజలను తన కోసరము"** ఇది పా.ని నిబంధనా పరిభాష (చూ.. నిర్గమకాండము 19:5; ద్వితీయో. 14:2; 1 పేతురు 2:5,9,10; ప్రకటన 1:6). సంఘము ఆధ్యాత్మిక ఇశ్రాయేలు (చూ. గలతి. 6:16; రోమా. 2:29). సువార్తను పంచుకోవటం మరియు జీవించటం ద్వారా మానవులందరికీ సువార్త ప్రకటించాలి అనే ఆదేశం సంఘానికి ఉంది (చూ. మత్తయి 28:19-20; లూకా 24:47; అపోస్తలుల కార్యములు 1:8)!

▣ **"సత్క్రియలయందు ఆసక్తి"** క్రైస్తవత్వం యొక్క లక్ష్యం మరణించాక స్వర్గం మాత్రమే కాదు, నేడు క్రైస్తవ స్వభావం కూడా (చూ.. గలతి. 4:19; ఎఫెసీ. 1:4 2:10). దేవుని ప్రజలు మంచి పనుల పట్ల ఆసక్తి కలిగి ఉంటారు అని గుర్తించబడాలి (చూ. యాకోబు మరియు 1 యోహాను).

**NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 2:15**

**15వీటినిగూర్చి బోధించుచు, హెచ్చరించుచు సంపుర్ణాధికారముతో దుర్భోధను ఖండించుచునుండుము. నిన్నెవనిని తృణికరింపనియ్యకుము.**

**2:15 "బోధించుచు, హెచ్చరించుచు మరియు ఖండించుచునుండుము"** ఇక్కడ మూడు వర్తమాన క్రియాశీలమైన ఆదేశాలు ఉన్నాయి: బోధించుచు నుండుము (చూ. తీతుకు 2:1), హెచ్చరించుచు మరియు ఖండించుచు నుండుము (చూ. f. 2 తిమోతి 3:16). సంఘ పెద్దలు పరిశుద్ధులను ప్రోత్సాహించి, అబద్ద బోధకులను గుర్తించాలి.

▣ **"సంపుర్ణాధికారముతో"** యేసు తనకు పరలోకంలో మరియు భూమి మీద సర్వాధికారం (*ఎక్షూసియా, exousia*) ఉన్నదని చెప్పాడు (మత్తయి 28:18). అయన ఈ అధికారాన్ని తన అపొస్తలులకు అప్పగించాడు (పౌలు చివరివాడు, నిర్ణీత సమయం నుండి పుట్టినవాడు). పౌలు తన అధికారాన్ని (*ఎపిటే, epitaē*) తిమోతి మరియు తీతుకు ఇద్దరికీ తన వ్యక్తిగత ప్రతినిధులుగా అప్పగించాడు.

ఈ కంటి-సాక్షుల మరణం తరువాత, వ్రాతపూర్వక క్రొత్త నిబంధనయే (అలాగే పా.ని) "తరువాతి తరాల విశ్వాసులకు" అధికారం అయింది (చూ.. 2 తిమోతి 3:15-17).

## ప్రత్యేక అంశము : అధికారం (ఎక్షూసియా, *EXOUSIA*)

I. లూకా యొక్క ఉపయోగం - లూకా యొక్క ఎక్షూసియ, *exousia* (అధికారం, శక్తి లేదా చట్టపరమైన హక్కు) ఉపయోగం ఆసక్తికరంగా ఉంటుంది.

1. లూకా 4:6 లో సాతాను యేసుకు అధికారం ఇవ్వగలడని పేర్కొన్నాడు.
2. లూకా 4:32, 36 లో యూదా ప్రజలు యేసు వ్యక్తిగత అధికారం చేసిన బోధను చూసి ఆశ్చర్యపోయారు.
3. లూకా 9:1 లో ఆయన తన శక్తిని మరియు అధికారాన్ని తన అపొస్తలులకు ఇచ్చాడు.
4. లూకా 10:19 లో ఆయన తన అధికారాన్ని డెబ్బై మిషనరీలకు ఇచ్చాడు.
5. లూకా 20:2, 8 లో యేసు ఎ అధికారంతో బోధిస్తున్నాడు అని ప్రశ్నించబడ్డాడు.
6. లూకా 22:53 లో యేసును ఖండించడానికి మరియు చంపడానికి చెడుకుఅధికారం అనుమతించబడింది.

లూకాలో కాకపోయినా, గొప్ప నియమము (మత్తయి 28:18)కు మత్తయి పరిచయంలో, "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది" అనేది యేసు అధికారంతో చేసిన ఒక అద్భుతమైన ప్రకటన.

యేసు తనకు అధికారం ఈ విషయాలను బట్టి ఉందని నొక్కి చెప్పాడు

1. ఈ క్రింది వాటివద్ద, ఆయనతో మాట్లాడిన దేవుని మాట
   a. బాప్తిస్మం (లూకా 3:21-22)
   b. రూపాంతరము (లూకా 9:35)
2. పాత నిబంధన ప్రవచన నెరవేర్పు
   a. యూదా గోత్రం (చూ. ఆది. 49:10)
   b. యెష్షయి కుటుంబం (చూ. 2 సమూయేలు 7)
   c. బెత్లేహేములో జన్మించెను (చూ. మీకా 5:2)
   d. రోమ్ యొక్క నాల్గవ సామ్రాజ్యం సమయంలో జన్మించాడు దానియేలు 2
   e. పేదలకు, గ్రుడ్డి వారికి మరియు అవసరతలో ఉన్న వారికీ సహాయం చేసాడు (యెషయ)
3. ఆయన దెయ్యములను వెళ్ళగొట్టటం, సాతాను మరియు అతని రాజ్యముపైన ఆయన అధికారాన్ని మరియు శక్తిని చూపించింది.
4. చనిపోయినవారిని ఆయన పునరుజ్జీవింపజేయడం భౌతిక జీవితం మరియు మరణంపై అతని శక్తిని చూపించింది.
5. అయన అద్భుతాలు అన్నీ తాత్కాలిక, విశాలమైన, మరియు భౌతికమైన వాటి మీద ఆయన శక్తిని చూపిస్తున్నాయి.
   a. ప్రకృతి
   b. ఆహారం పెట్టడంతో

c. అద్భుతాలు

d. మనస్సున ఉన్నది ఎరుగటం

e. చేపలను పట్టుకోవడం

II. క్రైస్తవ మహిళలకు సంబంధించి పౌలు ఉపయోగించిన “అధికారం”

అధికారం విషయం 1 కొరింథీ. 11 లో స్త్రీ తల కప్పుకోవటాన్ని సంబంధించి చర్చించబడింది. ఈ క్రింద పేర్కొనబడినవి నేను గమనించినవి:

**1 కొరింథీ . 11:10 “అధికార సూచన స్త్రీకి తలమీద ఉండవలెను”** 1 కొరింథీలో వాడబడిన అధికారం అనేక విధాలుగా అర్థం చేసుకోవచ్చు. ఈ లేఖన భాగంలో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఏ “అధికారము” (*ఎక్షూసియా, exousia*) సూచిస్తుంది.

మొదట మనం గమనించవలసినది ఏంటంటే *ఎక్షూసియ* (*exousia*), ఎక్కువగా *డునామిస్, dunamis* (శక్తి)కి సంబంధించినది. *ఎక్షూసియ* (*exousia*) మీద *New International Dictionary of New Testament Theology*, vol. 2, పేజి. 606-611 లో ఒట్టో బెట్జ్ ఆసక్తికరమైన ఆర్టికల్ వ్రాసెను. ఇక్కడ ఐదు ఉదాహరణలు ఇవ్వబడ్డాయి.

“*ఎక్షూసియా* (*exousia*) మరియు *డునామిస్ (dunamis)* రెండూ క్రీస్తు పనికి సంబంధించినవి, పర్యవసానంగా విశ్వ శక్తి-నిర్మాణాల యొక్క క్రొత్త క్రమం మరియు విశ్వాసుల సాధికారత అనేది నూ.ని కి లక్షణం” (పేజి. 609).

“విశ్వాసుల యొక్క *ఎక్షూసియా* (*exousia*). ఒక క్రైస్తవ విశ్వాసి యొక్క అధికారం క్రీస్తు పాలనపై మరియు అన్ని శక్తుల నిరాయుధీకరణపై స్థాపించబడింది. ఇది స్వేచ్ఛ మరియు సేవ రెండింటినీ సూచిస్తుంది” (పేజి . 611).

“ఏదైనా చేయటానికి స్వేచ్ఛ కలిగి ఉన్నాడు (1 కొరింథీ. 6:12; 10:23 *ఎక్సెస్టీన్ (exestin)*); కొరింథులోని మత ఔత్సాహికులు మొదట్లో చేసిన ఈ వాదనను పౌలు తీసుకున్నాడు, అది సరైనదని అంగీకరించాడు” (పేజి. 611).

“అయితే, ఆచరణలో, ఈ సైద్ధాంతికంగా అనియంత్రిత స్వేచ్ఛ పూర్తి విముక్తి ఇంకా రాబోతుందనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని ఇతర వ్యక్తిగత క్రైస్తవులకు మరియు మొత్తం సమాజానికి ఏది ఉపయోగపడుతుందో పరిగణనలోకి తీసుకుంటుంది (1 కొరింథీ. 6:12; 10:23)” (పేజి 611).

“'అన్ని విషయములు నాకు చట్టబద్ధమైనవి' కానీ, అన్ని విషయములు సహాయపడవు. 'అన్ని విషయములు నాకు చట్టబద్ధమైనవి' కానీ, అన్ని విషయములు నిర్మించబడవు. ఎవరునూ తన మంచిని కోరుకోనక, పొరుగువారి మంచినే కోరుకొనుము (1 కొరింథీ. 10:23ff). బహుశా ఈ కొటేషన్లోని కొటేషన్ కొరింథీలోని స్వేచ్ఛావాదుల నినాదాలు. పౌలు వారి సత్యాన్ని అంగీకరించడం ద్వారా కానీ, అది మొత్తం నిజం కాదని తెలియజేయడం ద్వారా వాటిని ఎదుర్కొంటాడు” (పేజి 611).

పౌలు కొరింథీలోని సంఘానికి రాసిన లేఖలలో ఈ రెండు పదాలను తరచుగా ఉపయోగించాడు.

1. *ఎక్షూసియా* (*exousia*) 1 కొరింథీ. 7:37; 9:4,5,6,12 (రెండుసార్లు), 18; 11:10; 2 కొరింథీ. 13:10

2. డునామిస్ *(dunamis)*,1 కొరింథీ. 1:18; 2:4,5; 4:19,20; 5:4; 15:24,43; 2 కొరింథీ. 4:7; 6:7; 8:3 (రెండుసార్లు); 12:9; 13:4 (రెండుసార్లు)

హక్కులు మరియు అధికారం న్యాయవాదులు మరియు స్వేచ్ఛావాదులకు ప్రధాన సమస్యలు. పౌలు రెండు విపరీతాల మధ్య చక్కటి రేఖలో నడవడానికి ప్రయత్నించాడు. ఈ సందర్భంలో రాజ్యం యొక్క అభివృద్ధి కొరకు, క్రైస్తవ స్త్రీలు దేవుడు ఇచ్చిన సృష్టి క్రమాన్ని అంగీకరించమని ప్రోత్సహించబడ్డారు (అనగా, క్రీస్తు-పురుషుడు-స్త్రీ). పౌలు అసలు పరస్పరతను నొక్కి చెప్పాడు (చూ. ఆది. 1:26-27; 2:18) 1 కొరింథి. 11:11-12. ఇది వేదాంతపరంగా ప్రమాదకరం

1. ఈ సందర్భంలో ఒక వచనాన్ని వేరుచేయండి
2. మొదటి శతాబ్దపు పురుషులు మరియు మహిళలు / భర్తలు మరియు భార్యలు మధ్య సంబంధాలను కఠినమైన క్రమబద్ధమైన డినామినేషనల్ గ్రిడ్ ప్రతి శతాబ్దంలో ప్రతి సంస్కృతికి వర్తించండి.
3. క్రైస్తవుల స్వతంత్రత మరియు క్రైస్తవుల ఏకికృత నిబంధనలో బాధ్యత పౌలు గారి సమతుల్యత కోల్పోవడం.

కూడుకున్న ఆరాధన(గృహ సంఘము) లో క్రైస్తవ స్త్రీలు నాయకులుగా ఎక్కడ స్వతంత్రత పొందుకున్నారు? తప్పకుండ సమాజమందిరంలో నుండి మాత్రం కాదు. ఇది మొదటి శతాబ్దపు రోమన్ ప్రభుత్వ అచారమా? ఇది ఖచ్చితంగా సాధ్యమే మరియు ఈ అధ్యాయం యొక్క అనేక అంశాలను వివరించడానికి ఇది సహాయపడుతుంది అని నా అభిప్రాయం. ఏదేమైనా, సువార్త యొక్క శక్తి, పతనంలో కోల్పోయిన "దేవుని ప్రతిరూపం" యొక్క పునరుద్ధరణకు, మూలం. మానవజీవితంలో మరియు సమాజంలో అన్ని రంగాలలో నూతన సమానత్వం ఏర్పడటం ఆశ్చర్యం. కాని ఈ సమానత్వం వ్యక్తిగత దుర్వినియోగంకు లైసెన్సుగా మారింది. ఈ అక్రమమైన సాగుదల గురించే పౌలు గారు చెప్పింది.

ఆధునిక పాశ్చాత్య క్రైస్తవత్వం యొక్క సంఘ సంప్రదాయాలకు సంబంధించిన అనేక వివాదాస్పద విషయాలను గూర్చి ఆలోచించడానికి F. F. Bruce, *Answers to Questions,* నిజంగా నాకు సహాయపడ్డాయి. మహిళలు ముసుగు వేసుకోవడం దేవుని యొక్క బహుమానం (లేదా ఆదికాండం 1:26, 27 యొక్క సహ-సమానత్వం) కానీ, భర్త అధికారం చూపించడానికి కాదు అని నా అవగాహన. బైబిల్ వనరులలో ఈ వ్యాఖ్యానాన్ని నేను కనుగొనలేకపోయాను, అందువల్ల, దానిని వ్యాఖ్యానాలలో ఉంచడానికి లేదా ప్రసంగించడానికి / బోధించడానికి నేను ఇష్టపడలేదు. ఎఫ్. ఎఫ్. బ్రూస్ అదే ఆలోచన చేసినప్పుడు నేను అనుభవించిన ఉత్సాహం మరియు స్వేచ్ఛ నాకు ఇప్పటికీ గుర్తుంది (ప్రశ్నలకు సమాధానాలు చూడండి, పేజి 95). విశ్వాసులందరినీ, పూర్తి సమయం, క్రీస్తు పరిచర్య చేసే సేవకులుగా అని పిలుస్తారు (చూ. ఎఫెసీ. 4:11-12)!

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఎవరిని నిన్ను తృణీకరించనీయకు"** ఇది ఒక వర్తమాన కాలములో క్రియాశీలముగా నిరాకరించిన ఆదేశము (చూ. 1 తిమోతి 4:12). ఇది ఒకవేళ

1. సంఘంలో తీతు వయసులో ఉన్నవారు లేదా అధికారంలో ఉన్నవారు.
2. అబద్దబోధకులకు మరియు ముఖ్య ప్రతినిధిలకు అను వాటిని సూచిస్తుంది.

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. ఈ అధ్యాయం క్రీస్తు మొదటి లేక రెండవ రాకడ గూర్చి మాట్లాడుతుందా?
2. 13 వ వచనం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
3. బోధకుని యొక్క మూడు పనులను తీతుకు 2:15 నుండి తెలియచేయండి.
    a.
    b.
    c.
4. 2:15 వచనం ఈ అధ్యాయం యూక్క ముగింపా లేక 3వ అధ్యాయం యొక్క ఆరంభమా?

# తీతుకు 3

**ఆధునిక భాషాంతరపు అనువాద విభజన భాగములు**

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| మంచి పనులు నిర్వహించు | కృప వారసుల యొక్క కృపలు | కాపరి మరియు మంద (2:1-3:11) | క్రైస్తవుని ప్రవర్తన | విశ్వాసులకు సాధారణ సూచనలు |
| 3:1-7 | 3:1-8 | 2:15-3:8a | 3:1-8a | 3:1-3 |
| | | | | 3:4-8a |
| 3:8-11 | విభేదాలను నివారించండి | | | తీతుకు వ్యక్తిగత సలహా |
| | 3:9-11 | 3:8b-11 | 3:8b-11 | 3:8b-11 |
| వ్యక్తిగత సూచనలు మరియు శుభాకాంక్షలు | తుది సందేశాలు | తుది సూచనలు | తుది సూచనలు | ఆచరణాత్మక సిఫార్సులు, వీడ్కోలు మరియు శుభాకాంక్షలు |
| 3:12-14 | 3:12-14 | 3:12-14 | 3:12-14 | 3:12-14 |
| | వీడ్కోలు | | | |
| 3:15 | 3:15 | 3:15a | 3:15a | 3:15 |
| | | 3:15b | 3:15b | |

## మూడవ పఠణ చక్రము I ("ఎ గైడ్ టు గుడ్ బైబిల్ రీడింగ్" నుండి)

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరాములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవాపేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త

యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము
2. రెండవ వాక్యముల సముదాయము
3. మూడవ వాక్యముల సముదాయము
4. మొదలైనవి.

## తీతుకు 3వ. అధ్యాయానికి సందర్భానుసారమైన పరిచయములు

A. ఈ అధ్యాయము పూర్తి పుస్తకము యొక్క నేపధ్యాన్ని వర్గీకరిస్తుంది.
   1. తీతుకు 1:16, 2:7,14, 3:1-2,8 నందు క్రైస్తవుని పాత్ర గురుంచి వక్కానించబడింది
   2. తీతుకు 2:11-14 & 3:4-7 నందు క్రైస్తవ సిద్ధాంతం గూర్చి సంగ్రహించబడింది
   3. విశ్వాసులైనవారు సరైనజీవితాన్ని జీవించాలి. ఎందుకంటె వారు దేవునిచేత సరైన రీతిలో చేయబడ్డారు కాబట్టి.మనం మన తండ్రి యొక్క వారసత్వలక్షణాలను కలిగివుండాలి.క్రైస్తత్వం యొక్క గమ్యంపరలోకం చేరడం మాత్రమే కాదు గాని ఈ లోకంలో క్రీస్తువలె జీవించాలి కూడ. (చూ. రోమా 8:28-29, 2 కొరింథీ. 3:18, గలతి. 4:19, ఎఫెసీ. 1:4, 1 థెస్సలోనీక. 3:13,4:3). మన నూతనమైనజీవితానికి కారణం ఏమిటంటే సువార్త ద్వారా నశించినవారిని చేరుకోవడమే(cf మత్తయి 28:18-20; లూకా 24:46-47, అపో.కా.1:8) కానీ పౌలు “మంచి జీవితం” మరియు “సత్క్రియలు” ఈ రెండింటిని గూర్చి తత్తరపడవద్దని నిర్ధారిస్తున్నాడు.

B. త్రిత్వము గురుంచి పూర్తిగా మానవాళి రక్షణలో కనబడుతుంది.(తీతుకు 3:6వద్ద ప్రత్యేక అంశాన్ని చూడండి)
   1. తండ్రి యొక్క ప్రేమ కనబడుతుంది (తీతుకు 3:4)
   2. ఆత్మపునరుద్దరణ మరియు బాప్తీస్మము (తీతుకు 3:5)
   3. కుమారుని యొక్క మధ్యవర్తిత్వము (తీతుకు 3:6)

C. తీతుకు 3:9-11 లో పౌలు అబద్దబోధకులను హెచ్చరించుట మరియి మతసంబందమైన ఉపదేశాలలో ముఖ్యలక్షణం “సత్క్రియలను” గూర్చి ప్రభోదించుట (చూ. తీతుకు 1:10-16; 1 తిమోతి 1:3-7).

D. తీతుకు 3:12-15 లో తీతుకు వ్యక్తిగత సూచనలు ద్వారా ముగింపు.

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 3:1-11**

**1అధిపతులకును అధికారులకును లోబడి విధేయులుగా వుండవలేననియు, 2ప్రతి సత్కార్యముచేయుటకు సిద్ధపడి
వుండవలెననియు,మనుష్యులందరి యెడల సంపూర్ణమైనసాత్వికమునుకనపరచుచు, ఎవనిని దూషింపక
జగదమాడనివారును శాంతులునై యుండవలేననియు వారికి జ్ఞాపకము చేయుము. 3ఎందుకనగా మనముకూడ
మునుపు అవివేకులమును అవిదేయులును మోసపోయినవరమును నానావిధములైన దురాశలకును భోగములకును
దాసులమునైయుండి, దుష్టత్వమునందును అసూయ యందును కాలము గడుపుచు, అసహ్యులమైయొకని నొకడు
ద్వేషించుచూ ఉంటిమిగాని 4మన రక్షకుడైన దేవుని యొక్క దయయు, మానవులయెడల ఆయనకున్న ప్రేమయు
ప్రత్యక్షమైనప్పుడు 5మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ
సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను
రక్షించెను. 6మనమాయిన కృపవలన నీతిమంతులమని తీర్చబడి, 7నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి
వారసులమగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయిన మన మీద సమృద్ధిగా కుమ్మరించెను.
8ఈ మాట నమ్మదగినది కనుక దేవునియందు విశ్వాసమునుంచినవారు సత్క్రియలును శ్రద్ధగా చేయుటయందు
మనసుంచునట్లు నీవీ సంగతులను గూర్చి దృఢముగా చెప్పుచుండవలెనని కోరుచున్నాను. ఇవి మంచివియు
మనుషులకు ప్రయోజనకరమునై యున్నవి గాని, 9అవివేక తర్కములును వంశావలులును కలహములును
దర్మశాస్త్రమును గూర్చిన వివాదములును నిష్ప్రయోజనమును వ్యర్థమునైయున్నవి గనుక వాటికి దూరముగా
వుండుము. 10మతబేధములు కలిగించు మనుషునికి ఒకటి రెండుమారులు బుద్ధిచెప్పిన తరవాత వానిని విసర్జించుము.
11అట్టివాడు మార్గము తప్పి తనకు తానే శిక్ష విధించు కొనినవాడై పాపము చేయుచున్నాడని నీవెరుగుదువు.**

**3:1"వారికి జ్ఞాపకము చేయుము"** ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము, "ప్రతిసారి జ్ఞాపకం చేయుము" అని అర్థం. సహజంగా ఇది 2:15కు అనుసంధానం చేయబడింది. ఇప్పటికే వారికి తెలిసినదానిని గుర్తు చేయడమే తీతు యొక్క పని (చూ. 2 తిమోతి 2:14; 2 పేతురు 1:12; 3:1-2, యూదా 1:5). నూ.నిలోని 1 తిమోతి 1:9వద్ద ఉన్న ప్రత్యేక అంశము: నూ.నిలో దుర్గుణాలు మరియు సద్గుణాలు (SPECIAL TOPIC: VICES AND VIRTUES )లను చూడండి.

▣ **"విధేయులుగా ఉండుట"** ఇది వర్తమాన కేంద్ర ఆదేశము, అంటే "మిమ్మును మీరే అధికారమునకు లోబడి ఉండుటకు సమర్పించుకోవాలి" అని అర్థం. ఈ మాట సైన్యములో వాడే "ఆజ్ఞలపరంపర"కు సబంధించినది. ఇదే మాట తీతుకు 2:5 లో క్రైస్తవ స్త్రీల గురించి మరియు తీతుకు 2:5లో క్రైస్తవ బానిసల గురించి వాడబడింది. ఎఫెసీ. 5:20లో ప్రతీక్రైస్తవుని గూర్చి వాడబడింది. ఇది ప్రాధమికంగా అన్ని విషయాలలో క్రైస్తవుల వైఖరి. తీతుకు 2:5 వద్ద ప్రత్యేకాంశము: "సమర్పణ" (హుపోటస్సో, *hupotassō*)ను చూడండి.

▣ **"పాలకులకు, అధికారకులకు"** *ఎక్సొసియ, exousia* (తీతుకు 2:15వద్ద ప్రత్యేక అంశంను చూడండి) మరియు ఆర్ఖే, *archē* (క్రింద పేర్కొనబడిన ప్రత్యేక అంశంను చూడండి) అను ఈ రెండు పదాలకు ఒక విస్తారమైన అర్థం మధ్యధరా ప్రపంచంలోవుంది. ఏదేమైనా, అధికారం లేక శక్తి అనే భావంలో చూస్తే ఇవి ఒకదానికొకటి సంబందించినట్లుండును.

1. రోమా 13:1 మరియు తీతుకు 3:1 లో *ఎక్సొసియా* (*exousia* )ని పౌర అధికారం కొరకు వాడారు. 1 తిమోతి 2:2 మరియు 1 పేతురు 2:13-17 వేదాంతపరంగా సమాంతరంగ ఉన్నప్పటికీ ఈ నిర్దిష్టమైన గ్రీకు పదాలు ఉపయోగించపబడలేదు.
2. ఎఫెసీ. 2:2 మరియు కొలస్సి. 2:15 లో *ఎక్సొసియా* (*exousia* ) మరియు *ఆర్ఖే* (*archē* ) పదాల్ని ఆధ్యాత్మిక అధికారం మరియు శక్తిని గూర్చి వాడబడినవి. ఎఫెసీ. 3:10 మరియు 6:12 ఈ రెండు పదాలు "పరలోకపు భావన" తో అనుసందానం చేయబడినవి; ఇది ఎఫేసీసియులకు ప్రత్యేకం మరియు మానవాళి చరిత్రలో ఆద్యాత్మిక రాజ్యమును సూచిస్తుంది.
3. పౌరహక్కు మరియు ఆధ్యాత్మిక అధికారాలను ఒకటిగా చూపించినవి కొన్నింటిని పౌలు లేఖనములలో చూడవచ్చు (అవేవనగా, 1 కొరింథీ. 15:24; ఎఫెసీ. 1:21 మరియు కొలస్సి. 1:16 ).

1 తిమోతి 2:2వద్ద ప్రత్యేక అంశము : మానవ ప్రభుత్యము, SPECIAL TOPIC: HUMAN GOVERNMENT ను చూడండి.

**ప్రత్యేక అంశము : *ఆర్ఖే* (SPECIAL TOPIC: *ARCHĒ*)**

## ప్రత్యేక అంశము : ఆర్ఖే (*archē*)

*ఆర్ఖే* (*archē*) అనబడిన గ్రీకు పదానికి , "దేనికైనా ప్రారంబం" లేదా "మూలం" అని అర్థం .

1. సృష్టి క్రమం యొక్క ప్రారంభం (చూ. యోహాను 1:1; హెబ్రీయులకు 1:10)
2. సువార్త యొక్క ప్రారంభం (చూ. మార్కు 1:1; ఫిలిప్పీ. 4:15; 2 థెస్సలోనీక. 2:13; హెబ్రీయులకు 2:3; 1 యోహాను 1:1)
3. ప్రారంభంలో మొదటి ప్రత్యక్ష సాక్ష్యము (చూ. లూకా 1:2)
4. ప్రారంభంలో సూచనలు (అద్భుతాలు, చూ. యోహాను 2:11)
5. ప్రారంభ సూత్రాలు (చూ. హెబ్రీయులకు 5:12)
6. సువార్తను గూర్చిన సత్యాలు ఆధారంగా ప్రారంభంలో అభయము (చూ. హెబ్రీయులకు 3:14)
7. ప్రారంబం కొలస్సి. 1:18; ప్రకటన 3:14

"పాలించుట" లేక "అధికారం" అనడానికి వాడుకలోకి వచ్చినది.

1. మానవ పాలిక ప్రభుత్వ అధికారములు
    a. లూకా 12:11

b. లూకా 20:20

c. రోమా 13:3, తీతుకు 3:1

2. దేవదూతల అధికారములు

a. రోమా 8:38

b. 1 కొరింథీ. 15:24

c. ఎఫెసీ. 1:21; 3:10; 6:12

d. కొలస్సి. 1:16; 2:10,15

e. యూదా 1:6

Copyright © 2014 Bible Lessons International

▣ **"విధేయునిగా ఉండుట"** ఇది వర్తమాన క్రియాశీల తుమర్థము. ఇది "లోబడు" (*పీథోమై, peithomai*) మరియు మరియు "పాలకులు " (*ఆర్ఖే, archē*) పై సమ్మేళన పదం మరియు పద నాటకం. ఇది కేవలం ఇక్కడ మరియు నూ.నిలో అపోస్తలుల కార్యములు 27:21 లో మాత్రమే కనబడుతుంది. సమర్పణ మరియు లోబడుట అనే భావన పౌలు ఉపదేశాలలో క్రైస్తవ స్త్రీలను, పిల్లలను మరియు బానిసలను గూర్చిన ఎఫెసీ. 5:21,6:9 మరియు కొలస్సీ. 3:18-25 లో పదే పదే కనబడుతుంది.

▣ **"ప్రతిసత్కార్యమునకై సిద్ధపడుట"** ఈ సందర్భంగా ఉపయోగించిన వాక్యం విశ్వాసులు పౌర అదికార సేవ మరియు/లేక తన తోటి మనష్యుల యెడల సంఘ సేవను సూచిస్తుంది. ఏది ఏమైనా ఇలాంటి పద సంబంధాలు 2 తిమోతి 2:21 మరియు 3:17 లో కన్పిస్తాయి. ఇక్కడ సందర్భం సాధారణంగా దైవికమైన జీవనాన్ని సూచిస్తుంది (చూ.. తీతుకు 2:14, 2 కొరింథీ. 9:8, ఎఫేసి. 2:10). తీతుకు 1:16 లో చెప్పబడిన అబద్ధ బోధకులు, లౌకికమైన లేక పవిత్రమైన ఏ మంచి పనికైనా అర్హత లేనివారు.

**3:2** ఈ వాక్యం క్రైస్తవులు తమ తోటి సహోదరుల విషయంలో చేయవలసిన నాలుగు విషయాలను తెలియజేస్తుంది. క్రైస్తవుల సంఖ్య పరిసరాలలో చాల తక్కువ. కానీ వారు కీలకమైన సాక్షులుగా వ్యవహరించారు. అలాగే ఇవ్వబడిన జాబితా అబద్ధ బోధకులు ఏమి చేస్తారో మరియు నిజమైన విశ్వాసులు ఏమి చేయకూడదో ప్రతిబింబిస్తుంది.

ఇది రాజకీయాలలో ఉన్న ఆదునిక విశ్వాసులకు ఒక మంచి సూచన, మనం ఏం మాటలాడుతామో అనేది ఎంత ప్రాముఖ్యమో ఎలా ప్రవర్తిస్తామో అనేది కూడా అంతే ప్రాముఖ్యం! సువార్తీకరణను ఏకారణం కూడా అధిగమించలేదు!

| | |
|---|---|
| **NASB** | **"ఎవరినీ దూషించకూడదు"** |
| **NKJV, NRSV** | **"ఎవరిని గూర్చి చెడు మాట్లాడకూడదు"** |
| **TEV** | **"ఎవరినైన చెడుగా మాట్లడాకూడదు"** |
| **NJB** | **"ఇతరులను నిందింపకుడదు"** |

ఇది అక్షరాల "దైవదుషణ" (చూ. 1 తిమోతి 1:13, 20; 2 తిమోతి 3:2; 1 పేతురు 4:4; 2 పేతురు 2:2,10,11,12). ఇది దేవుని గూర్చి చెడుమాట్లాడుట అని అర్థంలో వాడబడుతుంది (చూ. మత్తయి 26:65). పౌలు సువార్త ప్రకటన అనేది క్రైస్తవుని ప్రవర్తనను బట్టి చెడును ప్రకటించేధిగా ఉండకూడదనే బావనలో ఉపయోగించాడు (చూ. f. రోమా 14:16; 1 కొరింథీ. 10:30 మరియు ఇక్కడ). సంఘం క్రీస్తు సువార్తకు తగిన సాక్షులుగా ఉండటానికి క్రైస్తవులు ఎలా జీవిస్తారో అనేదే చాల కీలకం.

▣ **"శాంతి పూర్వకముగా ఉండుట"** ఈ వాక్యం మిగిలిన మూడింటి లాగే క్రైస్తవులు, క్రైస్తవేతరులు ఎలా వ్యవహరించాలి అనేది తెలుపుతుంది. 1 తిమోతి 3:3వద్ద గమనికను చూడండి.

▣ **"సాధువైన"** 1 తిమోతి 3:3వద్ద గమనికను చూడండి.

| | |
|---|---|
| **NASB** | **"ప్రతి మనుష్యుని గురించి పరిశీలన"** |
| **NKJV, NRSV** | **"ప్రతి ఒక్కరి యెడల మర్యాదగా ఉండుట"** |
| **TEV** | **"ప్రతి ఒక్కరి యెడల సాధువైన ప్రవర్తన కలిగిఉండుట"** |
| **NJB** | **"ప్రతి జాతి మనష్యుల యెడల మర్యాదగా నడుచుకొనుట"** |

అవిశ్వాసుల యెడల విశ్వాసుల క్రియలు ఎలా ఉండాలో ఈ వాక్యం మరల తెలియచేస్తుంది. 2 తిమోతి 2:25లో విశ్వాసుల యెడల మన క్రియలను గూర్చి తెలియచేస్తుంది (చూ. 1 తిమోతి 6:11).

"ప్రతిఒక్కరు" బోధకుల ఉత్తరాలలో "ప్రతిఒక్కరు" అనేది ప్రధానమైన లక్షణం. దేవుడు ప్రతి మనిషిని ప్రేమిస్తాడు, యేసు అందరికొరకు చనిపోయాడు, క్రైస్తవులు అందరియెడల అనుకూలంగా ప్రవర్తించాలి (చూ. 1 తిమోతి 2:1,4,6; 4:10; తీతుకు 2:11).

**3:3 "ఎందుకనగా మనము కూడా మునుపు"** ఈ వాక్యంలోని క్రియలు, పడిపోయిన మానవ జాతి యొక్క లక్షణాన్ని తెలియజేస్తుంది. రక్షణ పొందక మునుపు క్రైస్తవులు కుడా ఇలాగే వుంటారు (చూ. రోమా 1:29-31; 2 కొరింథీ. 6:9-11; ఎఫెసీ. 2:3;4:17-21; గలతి. 5:19-21).

▣ **"అవివేకము"** "ఆలోచన నిరాకరించేది" అని అర్థము (చూ. లూకా 6:11; 24:25; రోమా 1:14, 21; గలతి. 3:1,3; 1 తిమోతి 6:9; 2 తిమోతి 3:9). ఇది సరికాని ఆలోచన లేదా తప్పుడు ఆలోచనకు వాడే బలమైన పదం.

▣ **"అవిధేయత"** ఈ పదం నమ్మకత్యమును నిరాకరించుట. దీనిని ఈ విదంగా వాడుతారు

1. రాజైన అగ్రిప్ప - అపో.కా. 26:19
2. అన్యమతస్థులు - రోమా 1:30; ఎఫెసీ. 2:2; 5:6,
3. యూదులు - లూకా1:17; రోమా 11:30,32; హెబ్రీయులకు 4:6,

4. అబద్ధ బోధకులు - తీతుకు 1:16; 2 తిమోతి 3:2

▣ **"మోసపోయిన"** ఇది వర్తమాన క్రియాశీల అసమాపకం. అక్షరాల దీని అర్థం మోసపోయిన లేదా ఆకర్షించబడిన. ఇది మొదట "సంచరించేవారిని" (అంటే, ఆకాశంలో నక్షత్ర రాశి సూచించే దారిని వెంబడించలేని గ్రహాలు) సూచించేది. ఇంగ్లీష్ లో "గ్రహం" గా పిలవబడింది. దీని రూపకల్పనలో ఈ పదం వాడబడింది కానీ అది పూర్తిగా సరైనది కాదు. రోమా 1:27; 2 థెస్సలోనీక. 2:11లలో ఈ పదం ముందు చెప్పబడ్డ రెండింటిలాగే మానవ జాతి పాపం గురించి పౌలు వ్రాసిన వాటిని సూచిస్తుంది. అలాగే దీని ప్రయోగం 1 తిమోతి 4:12; 2 తిమోతి 3:13; 1 పేతురు 2:25, 2 పేతురు 2:18; 3:17; యూదా 11 లలో కూడా గమనించగలరు.

సకర్మక ప్రయోగం బయటి వాని క్రియను సూచిస్తుంది, ఇక్కడ ఇది సాతాను లేక దయ్యాలను సూచిస్తున్నది.

▣ **"బానిసలుగా"** వర్తమాన క్రియాశీల అసమాపకం. అక్షరాల మనషుల కోరికలకు "బానిసలాగా సేవ చేయుట" (చూ. రోమా 6:6,12)

▣ **"వివిధ"** "అనేక రంగుల" విశేషణం ఇంద్రధనస్సుకు ఉపయోగిస్తారు, ఇది నానావిదములైన పనులకు ఉపయోగిస్తారు (అనగా, [1] 1 పేతురు 1:6 మరియు యాకోబు 1:2 ప్రకారము విశ్వాసులు ఎదుర్కొనే నానావిధములైన శోదనలు మరియు [2] 1 పేతురు 4:10 ప్రకారము దేవుని నానావిధమైన కృప).

▣ **"మోహించడం"** ఇది "మీద" (*ఎపి, epi*) మరియు "మనస్సు" లేదా "ఆత్మ" (*థుమోస్, thumos*) పదాల సమ్మేళనం. ఇది ఏదో ఒక బలమైన కోరిక కలిగి ఉండటాన్ని సూచిస్తుంది. ఇది రోమా 1:24 లో పడిపోయిన మానవాళిని గూర్చి, తరచుగా ఒక ప్రతికూల భావనలో వాడబడింది.

▣ **"భోగములు"** దీని యొక్క గ్రీకు పదం నుండి మనకు "హెదోనిజం" అనే ఇంగ్లీష్ పదం వస్తుంది. అంటే "సుఖ ప్రియుడు" అని అర్థం (చూ. లూకా 8:14; యాకోబు 4:1-3). వ్యక్తిగత సంతృప్తి అనేది కొన్ని సార్లు క్రూరంగా మారవచ్చు!

▣ **"దుష్టత్వమునందును, అసూయయందును కాలము గడుపుచు"** ఇది రోమా1:29లో వివరణ ప్రకారము దిగజారిన లేక పడిపోయిన మానవాళి లక్షణం.

| | |
|---|---|
| **NASB, NKJV** | **"ద్వేషము" ఒకరినొకరు ద్వేషించుట** |
| **NRSV** | **"తుచ్ఛమైన" ఒకరినోకరు ద్వేషించుట** |
| **TEV** | **"ఇతరులు మనలను ద్వేషించెను & మనము వారిని ద్వేషించితిమి"** |
| **NJB** | **"ప్రతి ఒక్కరిని ద్వేషించుట మరియు తమ్మును తామే ద్వేషించుకొనుట"** |

"ద్వేషము" అనే పదానికి 2 గ్రీకు పర్యాయ పదాలను వాడారు (విశేషణం, *స్టుగేటోస్* (*stugētos*) మరియు అసమాపకం, *మిసేయో* (*miseō*)). ఈ జాబితాలోనీ సమస్యలు మత్తయి 7:20ను గుర్తుచేస్తుంది, "మీరు వారి ఫలము వలన వారిని తెలుసుకొందురు" ఈ సందర్భం విశ్వాసులు మారక ముందు విషయాన్ని తెలుపుతుంది కానీ మారిన తరువాత గురించి కాదు, ఇంకా అబద్ధ బోధకులు మరియు వారి అనుచరులను గూర్చి వర్ణిస్తుంది.

**3:4-7** ఇది గ్రీకులో సువార్తను తెలియచేసే ఒక పెద్ద వాక్యం (2:11-14కు సమానం). ఒక శ్లోకం, మతం లేక ఒక పాట నుండి కూడా కాచ్చు(నేస్లీ- ఆలాండ్ గ్రీకు నూ.ని, 26 మరియు 27 సంచికలను చూడండి).

**3:4 "కాని మన రక్షకుడైన దేవుని యొక్క దయయు"** ఓహ్, కృప ఎంత వ్యత్యాసాన్ని కలిగిస్తుంది! మనకు ఇంగ్లీషు "ఫిలాన్త్రోఫి" అనే పదం దీని నుండి వస్తుంది (రెండు గ్రీకు పదాలు). "సహోదర ప్రేమ" (*ఫిలియో*, *phileō*) మరియు "మానవజాతి" (*అన్త్రోపోస్, anthropos*), నూ.నిలో ఈ పదం అపో.కా. 28:2 లో మాత్రమే కనిపిస్తుంది. దేవుడు ఆయన రూపంలో చేసుకున్న ప్రజలను (అనగా, ఆది. 1:26, 27) మరియు పడిపోయిన (అనగా, రోమా 5:8) వారిని కూడా ప్రేమించాడు.

▣ **"మన రక్షకుడైన దేవుని యొక్క"** ఇది యావే యొక్క వివరణ (చూ. 2 రాజులు 13:5; కీర్తనలు 106:21; యెషయా 19:20; 43:3, 11; 45:15, 21; 49:26; 60:16; లూకా 1:47). ఇది సమకాలిన చక్రవర్తుల బిరుదులను ప్రతిబింబిస్తుంది (చూ. 1 తిమోతి 1:1). మత సంబంధమైన పుస్తకాలలో ఇది సాదృశ్యపదం. యేసు కూడా తీతుకు 3:6లో అదే బిరుదుతో పిలవబడడాన్ని గమనించండి (చూ. 1 తిమోతి 1:1,2,3; 4:10; లూకా 2:11; యోహాను 4:42; అపో.కా. 5:31;13:23; 2 తిమోతి 1:10. తీతుకు 1:3,4; 2:10-13; 3:4-6తో పోల్చండి. తండ్రిని, కుమారుని ఏకం చేసే ప్రయత్నంలో ఒకే బిరుదు వాడుతున్నారు! తిరుగుబాటు చేసినవారిని రక్షించి, విడిపించి, క్షమించి, పునరుద్దరించి మరలా కలుపుటయే సృష్టికర్తయైన దేవుని మనస్సు (చూ. యోహాను 3:16; రోమా 5:8.). 2 తిమోతి 1:10 వద్ద పూర్తి గమనికను చూడండి.

▣ **"ప్రత్యక్షమైనప్పుడు"** ఇది యేసు మొదట రాకడను సూచిస్తుంది. ఇదే పదాన్ని తీతుకు 2:13 లో యేసు రెండవ రాకడలో వాడారు (చూ. 1 తిమోతి 6:14). **ప్రత్యేక అంశము: నూ.ని** క్రీస్తు రాకడ నిబంధనలు తీతుకు 2:13 వద్ద చూడండి. దేవుని రక్షణ వాగ్ధానము (అనగా , మెస్సీయా 1తిమోతి1:1 వద్ద ప్రత్యేకించి చూడండి) బెత్లెహేములో జన్మించెను (చూ. తీతుకు 2:11).

**3:5 "ఆయన మనలను రక్షించెను"** ఇది ఒక అనిశ్చితి క్రియాశీల నిశ్చయార్ధకము. అంటే గతంలో జరిగిపోయినది అని అర్ధం. ఇది తీతుకు 3:4-7; ఉన్న పొడవైన గ్రీకు వాక్యములో ప్రాముఖ్యమైన క్రియ. 2 తిమోతి 1:9 వద్ద రక్షణ కొరకు వాడబడిన గ్రీకు క్రియా కాలములు అను ప్రత్యేక అంశంను చూడండి.

▣ **"మనము నీతిని అనుసరించి చేసిన క్రియలములముగా కాక"** ఈ వచనం ఉద్ఘాటన కొరకు గ్రీకు వాక్యంలో మొదటిగా పెట్టబడింది. రక్షణ అనేది మానవజాతి ప్రయత్నాల పైన ఆధారపడలేదు గాని దేవుని వలననే కలుగును (చూ. తీతుకు 3:20; 2:28; 4:4,5; రోమా 9:11; గలతి. 2:16; ఎఫెసీ. 2:8,9; ఫిలిప్పీ. 5:9; 2 తిమోతి 1:9). ఇది, "క్రియలకు అతీతమైన విశ్వాసము" మరియు "క్రియలలో కనబడు విశ్వాసము" రెండిటి మధ్య ఒక తాత్వికమైన ఒత్తిడిని కనబరుస్తుంది (చూ. ఎఫెసీ. 2:8-10; యాకోబు 2:14-26).

▣ **"నీతిని అనుసరించి"** రక్షణ పొందిన అనంతరం విశ్వాసులు (అనగా, క్రీస్తు పోలికలో) నీతిని అనుసరించాలి (1తిమోతి 6-11). కాని పాపం చేసిన మనుష్యుడు (లేక) పడిపోయిన మానవుడు తన స్వనీతివలనైన క్రియలను బట్టి దేవుణ్ణి చేరలేడు (యెషయా 64:6; రోమా 3:10-18). తీతుకు 2:12వద్ద ప్రత్యేక అంశము: నీతి, (SPECIAL TOPIC: RIGHTEOUSNESS) ను చూడండి.

▣ **"కాక తన కనికరం చొప్పున"** పడిపోయిన మానవజాతికి ఉన్న ఏకైక నిరీక్షణ ఏదంటే ప్రేమా, కనికరంగల దేవుని కృప. మనకు క్షమాపణ, పునరుద్ధరణ అనే అవకాశం ఆయన మంచి స్వబావము వలన కలుగుననుదియే (చూ. ఆది. 3:15; 12:3; నిర్గమ. 19:5,6; మత్తయి 3:6; ఎఫెసీ. 2:4-7; 1 పేతురు1:3). 1 తిమోతి 4:10 వద్ద ప్రత్యేక అంశంను చూడండి.

▣ **"పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను"** ఇది అక్షరాల "పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను" అని అర్థం. స్నానము (*లుట్రోన్, loutron*) అనే పదము నూ.నిలో కేవలం రెండు సార్లు మాత్రమే వాడబడింది (ఎఫెసీ. 5:26 మరియు ఇక్కడ). బైబిలు ప్రాచీన భాషాంతరం సెప్టూజింట్లో చాలా అరుదుగా వాడారు. ఇది ఈ విదంగా కూడా సూచించబడింది.

1. స్నానం చేసే స్థలం
2. స్నానం చేసే నీరు
3. స్నానం చేసే ప్రక్రియ

లేవియకాండములో "స్నానము" అనేది మనుషులను (లేక) వస్తువులను శుబ్రపరుచుట (లేక) పవిత్రపరుచుటకు సాదృశ్యం (చూ. మృతసముద్రము చుట్ట). ఎఫేసి. 5:26 లో స్నానము వివాహమునకు ముందు జరిగే ఆచారబద్ధమైన స్నానము.

"పునర్జన్మ" (*పాలింజేనేసియా, palingenesia*) అనునది అరుదైన పదం, కేవలం మత్తయి19:28 మరియు ఇక్కడ మాత్రమే కనబడుతుంది. ఇది "మళ్ళీ"(*పాలిన్, palin*) మరియు "జననం" (*జెనిసిస్, genesis*) ల సమ్మేళన రూపం. కాబట్టి ఇది క్రీస్తు సంపూర్తి చేసిన కార్యము ద్వారా మరియు పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా వచ్చిన క్రొత్త జన్మను సూచిస్తుంది. క్రొత్తజన్మకు సంధర్బం నీటి బాప్తిస్మం. మధ్యవర్తి పరిశుధాత్మ (చూ.. తీతుకు 3:5,6) అంటే క్రీస్తు మరణము మరియు పునరుత్థానము (చూ. తీతుకు 3:6), మరియు దీనంతటికి ఆధారం తండ్రి యొక్క ప్రేమ మరియు కనికరం (చూ. తీతుకు 3:4). ఈ వాక్యం కేవలం పునర్జన్మ సంబంధమైన స్నానమును బలపరిచే వాక్యముకాదు. బాప్తిస్మం అనేది ప్రజలు బహిరంగ ఒప్పుకోలు /వృత్తిపరంగా ఒక సందర్బం (అపో.కా. 2:38) మరియు (చూ. రోమా 6:3-9; కొలస్సి. 2:12) ప్రకారం బాప్తిస్మం అనేది విశ్వాసులైనవారు క్రీస్తుతో కూడా మరణమందును, పాతిపెట్టుటయందును మరియు పురుత్థానమందును పాలిబాగస్తులై ఉండుటకు సాదృశ్యం. ఆది సంఘములో బాప్తిస్మము అనేది ఒక వ్యక్తి బాహాటంగా తన విశ్వాసమును ఒప్పుకొనుటకు ఒక అవకాశం ("యేసు ప్రభువని చూ. రోమా 10:13). పరిశుద్ధాత్మ క్రియ అనేది కేంద్రము (అనగా, పుట్టుట మరియు నూతన పరచబడుట).

**ప్రత్యేక అంశము : "బాప్తిస్మము", SPECIAL TOPIC: BAPTISM**

## ప్రత్యేక అంశము : “బాప్తిస్మము”

I. యూదుల జీవితంలో బాప్తిస్మము

A. మొదటి మరియు రెండవ శతాబ్దములో బాప్తిస్మం అనేది ఒక సాధారణ ఆచారము.

1. మందిరంలో ఆరాధన కొరకు సిద్ధపాటు (అనగా, పవిత్రపరిచే ఆచారం).

2. అన్యమతము నుండి వచ్చిన వారి స్వీయ బాప్తిస్మము.

ఒకవేళ ఎవరైనా సాదారణమైన కుటుంబ నేపద్యము నుండి వచ్చినవారు పూర్తిగా ఇశ్రాయేలు బిడ్డగా మారాలంటే అతడు మూడు పనులను సాదించాలి.

a. పురుషుడైతే సున్నతి

b. ముగ్గురు సాక్షుల సమక్షములో నీటిలో మునుగుట ద్వారా స్వీయ బాప్తిస్మము

c. మందిరంలో బలి అర్పణ.

3. శుద్ధీకరణాచారము (చూ. లేవి. 15)

మొదటి శతాబ్దపు పాలస్తీనాలో ఎస్సీనీయ అను మతసంబందమైన కూడికలలో బాప్తిస్మము అనేది సాదారణంగా స్పష్టమైన, తరచుగా జరిగే అనుభవం. అయితే ప్రధానంగా యూదా మతంలో పాపక్షమాపణ నిమ్మిత్తమైన యోహాను బాప్తిస్మమును సహజంగా అబ్రహాము సంతానము యూదాయేతర దేశస్థుల ఆచారాన్ని అంగీకరించుట అవమానకరం.

B. పాతనిబంధన నుండి కొన్ని పూర్వ సంగతులను శుద్ధీకరణ గురించి ఉపన్యాసం కొరకు ఉపయోగించవచ్చు.

1. ఆత్మీయ శుద్ధీకరణకు గుర్తు (చూ. యెషయా 1:16)

2. సాదారణంగా యాజకులు ద్వారా జరిగే ఆచారం (చూ. నిర్గమ. 19:10; లేవి. 16) గమనించండి.

మొదటి శతాబ్దపు యూదుల సంస్కృతిలో అన్ని బాప్తిస్మములు కుడా స్వీయ పరిపాలనలో ఉండేవి. కేవలం బాప్తిస్మము కొరకు బాప్తిస్మము ఇచ్చు యోహాను యొక్క పిలుపు ఆయనను ఒక పరిక్షకుడుగా చేసింది (చూ. మత్తయి 3:7-12) మరియు పశ్చాత్తాపమునకు ఒక ప్రేరేపకుడుగా చేసింది (చూ. మత్తయి 3:6).

C. సంఘములో బాప్తిస్మము

A. వేదాంత ప్రయోజనాలు

1. పాపక్షమాపణ – అపో.కా. 2:38; 22:16.

2. పరిశుదాత్మను స్వీకరించుట – అపో.కా. 2:38 (అపో.కా. 10:44-48).

3. క్రీస్తుతో ఐక్యపరచబడుట – గలతి. 3:21-27

4. సంఘములో సభ్యత్వం – 1 కొరింథీ. 12:13

5. ఆత్మీయంగా తిరగడానికి గుర్తు- 1 పేతురు 3:20-21

6. ఆత్మీయంగా చనిపోడానికి గుర్తు మరియు పునరుత్థానము – రోమా 6:1-5.

B. ఆది సంఘములో బాప్తిస్మము అనేది ఒక వ్యక్తి బాహాటముగా పశ్చాతాపం కలిగి ఉండటనికి ఒక అవకాశం. అది రక్షణ విదానం కాదుకాని విశ్వాసమును నోటితో అంగీకరించే ఒక సందర్బం.(అనగా, బహుశా "యేసు ప్రభువు అని"). అప్పుడు మందిరాలు లేవు, సంఘములో హింసలు కారణంగా గృహాలలో, ఎక్కువసార్లు రహస్య స్థలాలో కూడుకునేవారని గుర్తించుకోండి.

C. చాలామంది వ్యాఖ్యాతలు 1 పేతురు బాప్తిస్మం ఉపన్యాసం అని అంగీకరించారు, అయితే ఇది కుదిరినప్పటికీ ఇదొక్కటే ఎంపిక కాదు. విశ్వసమునకు ప్రముక్యమైన క్రియ బాప్తిస్మము అని పేతురు వాడినప్పటికీ (అపో.కా. 2:38; 41:10-47) అయితే అది ఒక మతసంబందమైన సంఘటన కాదుగాని విశ్వాస సంఘటన. ఇది విశ్వాసి మరణం,పాతిపెత్తబడుట,పునరుద్ధానము అను వాటికి గుర్తు. ఈ విశ్వాసం విశ్వాసి క్రీస్తుతో నడుచుటలో పొందే సొంత అనుభవమే (చూ. రోమా 6:7-9; కొలస్సీ. 2:12) ఈ క్రియ సాదృశ్య రూపం కానీ మతసంబందమైనది కాదు ఈ క్రియ వ్రుతిపరమైన సందర్బంగని రక్షణ విదానం కాదు.

D. అపో.కా. 2:38లో "బాప్తిస్మము మరియు పశ్చాతాపం"

అపో.కా. 2:38 కు సంబంధించి కర్టిస్ వాంఘాన్ (Curtis Vaughan) , అపోస్తలుల కార్యములలో ఆశక్తికర ఫుట్నోట్ పేజి 28 లో ఉంది.

"గ్రీకులో "బాప్తిస్మము" అను పదము మూడవ పురుష అజ్ఞార్ధకం; పశ్చాత్తాపం అను పదము మధ్యమ పురుష అజ్ఞార్ధకం. ఈ మరింత మధ్యమ పురుష ఆదేశము నుండి తక్కువైన మూడవ పురుష ఆదేశముగా "బాప్తిస్మము" వచ్చిన ప్రత్యక్ష మార్పును బట్టి పేతురు కోరే ప్రాధమిక హక్కు పశ్చాత్తాపం."

బాప్తిస్మము ఇచ్చు యోహాను మరియు యేసు (మత్తయి 4:17) యొక్క ప్రసంగమును క్రింద చూపబడిన (చూ. మత్తయి 3:2) మరియు (మత్తయి 4:7). ఈ ఆత్మీయ మార్పుకు "పశ్చాత్తాపం" అనేది ఒక ఆధ్యాత్మిక మూలం మరియు బాప్తిస్మము అనేది బాహ్య వ్యక్తీకరణ. నూ.నికు బాప్తిస్మము పొందలేని విశ్వాసుల విషయం తెలియదు! ఆది సంఘములో బాప్తిస్మము అనేది క్రీస్తులో విశ్వాసముంచుటకు ఒక బాహ్య ఒప్పుకోలు, కాని రక్షణ విదానం కాదు! పేతురు తన రెండవ ప్రసంగములో పశ్చాత్తాపం ద్వారానే అని (చూ. అపో.కా. 3:19; లూకా 24:17) పేర్కొన్నాడు గానీ, బాప్తిస్మము గురించి పేర్కొనలేదని జ్ఞాపకము చేసుకోవలెను. బాప్తిస్మము యేసు చేత ఏర్పరచబడిన ఒక నిదర్శణం (చూ. మత్తయి 3:13-18) బాప్తిస్మము యేసయ్య ఆజ్ఞాపించింది (చూ. మత్తయి 28:19). మోక్షానికి బాప్తీస్మము యొక్క ఆధునిక ప్రశ్న నూ. నిలో పరిష్కరింపబడలేదు, విశ్వాసులందరూ బాప్తిస్మము పొందాలని అంచనా. ఏది ఏమైనా మనం మతకర్మ విధానంకు కాపలా ఉండాలి! రక్షణ అనేది విశ్వాసమునకు సంబందించినది కానీ మంచి-స్థలం, మంచి-మాటలు, మంచి ఆచారాలు అని వాటికీ సంబంధించిన విషయం కాదు.

Copyright © 2014 Bible Lessons International

▣ **“నూతనపరుచు”** ఇది కూడా అరుదైన పదం. నూ.నిలో కేవలం రెండు సార్లు మాత్రమే వాడారు,ఇక్కడ మరియు రోమా 12:2. దీని అర్థం ఎవరైనా ఏదైనా కొత్తగ మార్చబడుటకు కారణం. కొలస్సీ. 3:10 లో దీనికి సంబందిచిన పదం కనబడుతుంది. వ్యాకరణం పరంగా చూస్తే “తిరిగి జన్మించుట” అనే పదానికి పర్యాయపదం రెండింటికి ఒకేఒక విభక్తి *(డియా, dia)*. అందువలన ఇది కృప కార్యాలలో రెండు పనులు కాదు కానీ ఒక పనిలో రెండు విషయాలు. ఇది పరిశుద్ధాత్మ నిర్వహించు ఒక ప్రక్రియను సూచిస్తుంది. ఇది యోహాను 3:5-8 మరియు 1 పేతురు 1:23తో సమానంగా ఉంటుంది.

**3:6 “కుమ్మరించెను”** ఇది తండ్రిని (చూ. తీతుకు 3:4) లేక పరిశుద్ధాత్మను (చూ. తీతుకు 3:5) సూచిస్తుంది. అపో.కా. 2:17-18; 33; 10:45 లో కూడా ఇదే క్రియను సందిగ్ధంలో వాడారు. యోవేలు 2:28-30 నుండి తీయబడింది

▣ “**మన రక్షకుడైన యేసు క్రీస్తు ద్వార**” తీతుకు 3:4లో “రక్షకుడు” అనే బిరుదు తండ్రిపైన దేవునికి ఇవ్వబడింది మరియు కుమారుడైన దేవునికి వర్తింపచేయబడినది. తీతుకు 1:3 మరియు 4; మరియు 2:10 మరియు 13 లో ఇదే శీర్షికల మార్పిడి కన్పిస్తుంది.

**<u>ప్రత్యేక అంశము : “త్రిత్వము,” SPECIAL TOPIC: THE TRINITY</u>**

## ప్రత్యేక అంశము : “త్రిత్వము”

త్రిత్వములో ఉన్న ముగ్గురు వ్యక్తుల క్రియను ఒక ఏకీకృత సందర్భంగా గమనించాలి. “త్రిత్వము” అనే మాటను మొదట వాడుకలోకి తెచ్చింది టేర్తుల్లియన్. ఇది బైబిల్ పదం కాదు కానీ భావన వ్యాప్తి చెందింది.

A. “సువార్తలు”
   1. మత్తయి 3:16; 28:19(మరియు సమాంతరములు)
   2. యోహాను 14:26

B. అపోస్తలుల కార్యములు – అపో.కా. 2:32-33; 38-39

C. పౌలు
   1. రోమా 1:4-5;5:1,5; 8:1-4;8-10
   2. 1 కొరింథీ. 2:8-10; 12:4-6
   3. 2 కొరింథీ. 1:21-22; 13:14
   4. గలతి. 4:4-6
   5. ఎఫెసీ. 7:3-14,17; 2:18; 3:14-17; 4:4-6
   6. థెస్సలోనీక. 1:2-5
   7. 2 థెస్సలోనీక. 2:13

8. తీతుకు 3:4-6

D. పేతురు - 1పేతురు 1:2

E. యూదా - 20-21 వచనాలు

దేవునిలో బహులత్వం పాతనిబంధన గ్రంథంలో సూచనప్రాయంగా వ్రాయబడింది.

A. దేవుడు అను మాట యొక్క బహువచనాల ఉపయోగాలు

1. *ఎలోహీమ్* (*Elohim*) నామము బహువచనం (ప్రత్యేక అంశం :- దేవుని పేర్లు కొరకు చూడండి) కాని దేవుని కొరకు ఉపయోగించినప్పుడు అది ఎప్పుడు ఏకవచన క్రియ.
2. ఆదికాండములో "మేము" (ఆదికాండము 1:26-27; 3:22;11-7)

B. "ప్రభువు యొక్క దూత" (ప్రత్యేక అంశం :- ప్రభువు యొక్క దూత) అనేది దేవునికి కనిపించే ప్రతినిధి.

1. ఆదికాండము 16:7-13; 22:11-15; 31:11,13; 48:15-16.
2. నిర్గమ. 3:2,4; 13:21; 14:19.
3. న్యాయాధిపతులు 2:1; 6-22-23; 13:3-22.
4. జెకర్యా 3:1-2.

C. దేవుడు మరియు ఆయన ఆత్మ వేరు వేరు, ఆది. 1:1-2; కీర్తనలు 104:30; యెషయా 63:9-11; యెహెజ్కేలు 37:13-14;

D. దేవుడు (YHWH) మరియు మెస్సయ్యా (*అడోన్, Adon*) రెండు వేరు, కీర్తనలు 45:6-7; 110:1; జెకర్యా 2:8-11; 10:9-12.

E. మెస్సయ్య మరియు ఆత్మ రెండు వేరు, జెకర్యా 12:10.

F. మూడు కూడా యెషయా 48:16, 61:1 లో పేర్కొనబడింది.

యేసు అనే దైవము మరియు పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిత్వం రెండూ కటినమైన ఆది విశ్వాసులు ఏకతత్వంలో వాదన (దేవుడు ఒక్కడే ఉన్నాడనే సిద్ధాంతము అనే ప్రత్యేక అంశమును చూడండి ).

1. టేర్తుల్లియన్ - తండ్రి అధికారం క్రింద కుమారుడు.
2. ఒరిగన్ - కుమారుడు మరియు పరిశుద్దాత్మ యొక్క దైవిక సారాంశమును తక్కువ చేసెను.
3. ఏరియస్ - కుమారుడు మరియు పరిశుధాత్మ దైవం కాదని ఖండించెను.
4. ఏకత్వము – వరుసకాలక్రమానుసరంగా ఒకే దేవుడు తండ్రిగా, తరువాత కుమారుడిగా, ఆ తరువాత పరిశుద్దత్మగా అవిర్భవించుటను నమ్ముతుంది, బైబిలు సారం ప్రకారం త్రిత్యము అనేది ఒక చరిత్రాత్మకంగా అబివృద్ధి చెందిన సూత్రీకరణ.

త్రిత్వము అనునది బైబిల్ ద్వారా తెలియచేయబడిన చారిత్రాత్మకంగా అభివృద్ధి చెందిన సూత్రీకరణ.

1. యేసయ్య యొక్క పూర్తి దైవత్యము, తండ్రి కి సమానం అని క్రీ.శ. 325 లోని నైసియా పాలక సంస్థ

ధ్రువీకరించింది (చూ. యోహాను1:1 ఫిలిప్పీ. 2:6; తీతుకు 2:13).

2. పూర్ణ వ్యక్తిత్వము మరియు ఆత్మ యొక్క దైవత్వము అనేది తండ్రికి, కుమారునికి సమానం అని క్రీ.శ. 381 లో కాన్స్టాంటినోపుల్ పాలకసంస్థ ధ్రువికరించింది.
3. త్రిత్వ సిద్ధాంతం పూర్తిగా వ్యక్త పరచబడింది అగస్టిన్ యొక్క *De Trinitate* పనిలోనే.

ఇక్కడ నిజంగా ఒక మర్మం ఉంది కానీ నూ.ని ఒకే దైవిక సారం (దేవుడు ఒక్కడే ఉన్నాడనే సిద్ధాంతము)ను మూడు శాశ్వతమైన వ్యకిగత అభివ్యక్తీకరణములు (తండ్రి, కుమారుడు మరియు ఆత్మ )గా ధ్రువీకరిస్తుంది.

Copyright © 2014 Bible Lessons International

**3:7** "కాబట్టి" ఇది 3:8, 13 మరియు 14 వంటి ప్రయోజనకరమైన ప్రతిపాదన.

| | |
|---|---|
| **NASB** | **"అతని కృప ద్వారా సమర్ధించబడింది"** |
| **NKJV, NRSV** | **"అతని కృప ద్వారా సమర్ధించబడ్డాడు"** |
| **TEV** | **"అతని కృప ద్వారా మనము దవునితో సరైన రీతిలో ఉండగలం"** |
| **NJB** | **"అతని కృప సమర్ధించింది"** |

ఇది "నీతికి" అనే పదానికి అనుసంధానించ బడిన అనిశ్చిత నిష్క్రియాత్మక అసమాపకము (చూ. రోమా 1:16-17; 3:24). పూర్తి గమనికను తీతుకు 2:12వద్ద చూడండి. కర్మణి ప్రయోగము ఆత్మ యొక్క పనితనమును సూచిస్తుంది, కృప ద్వారా సమర్ధన అనేది న్యాయమైన (చట్టబద్ధమైన) రూపకం పౌలు ద్వారా తరచుగా కృపనుద్దేషించి చెప్పడంలో వాడబడెను (చూ. 1 తిమోతి 1:2,14; 2 తిమోతి 1:2, తీతుకు 1:4). "సమర్ధన" మరియు "న్యాయంచేయుట" ,ఇది గలతీయులలో మరియు రోమీయులలో చాల సాదారణం, పౌలు యొక్క ఇతర ఉత్తరాలలో రెండు సార్లు కనబడింది (1 కొరింథీ. 6:11 మరియు ఇక్కడ). విశ్వాసులు క్షమించబడి మరియు అంగీకరించబడుతున్నారు అంటే ఆయన ఎవరై ఉన్నాడో మరియు ఆయన ఏమి చేస్తాడో అన్నదాన్ని బట్టేగాని వారు ఎవరై ఉన్నారో లేక వారు ఏమిచేస్తారో అన్నదాన్ని బట్టికాదు!

▣ **"వారసులగుటకై"** ఇదే విశ్వాసుల గురించి వివరించటానికి సరిపడా అంతిమ కుటుంబ రూపకం (చూ. రోమా 4:13; 8:14-17; గలతి. 3:29; 4:7; హెబ్రీయులకు 6:7; యాకోబు 2:5).

▣ **"నిత్యజీవము"** "నిత్యజీవము"తీతుకు 1:2 లో గమనిక చూడండి.

**3:8 "ఈ మాట నమ్మదగినది"** ఈమాటను సాధారణంగా ఒక వచన సంబంధమైన గుర్తుగా పౌలు తన మతసంబంధమైన ఐదు ఉత్తరాలలో వేదాంతపరంగా ధ్రువీకరంచాడు (చూ. 1 తిమోతి 1:15, 3:1, 4:9, 2 తిమోతి 2:11). ఖచ్చితంగా ఏ వచనాన్ని ఇది సూచిస్తుందో వ్యాక్యాతల మధ్య చర్చ జరిగింది. చాలా మంది తీతుకు 3:4 -7 అని అనుకుంటారు.

▣ **"ధృఢముగా చెప్పుచుండవలెను"** 1 తిమోతి 1:7వద్ద గమనికను చూడండి.

▣ **"గనుక"** ఇది తీతుకు 3:7,13,14 లాగామరొక *హినా, hina* ( ప్రయోజన నిబంధన).

▣ **"దేవునియందు విశ్వాసముంచిన వారు"** ఇది పరిపూన క్రియాశీల అసమాపకం. ఇది జరిగిపోయిన క్రియను బట్టి, కొనసాగుతున్న ఫలితాల వల్ల కలిగిన స్థిర స్థితిని వివరిస్తుంది. పాతనిబంధనలో సాదారణంగా విశ్వాసమునకు ఆధారం యేసు, కాని తరచుగా దైవత్వానికి వాడే సర్వనామము (అతనికి) అనేది అస్పష్టత కలిగిస్తుంది. ఇది తండ్రి లేక కుమారుని సూచించవచ్చు. ప్రత్యేక అంశము: విశ్వసించు, నమ్మకము, విశ్వాసము, మరియు పాత నిబంధనలో విశ్వాస్యత, SPECIAL TOPIC: BELIEVE, TRUST, FAITH, AND FAITHFULNESS IN THE OLD TESTAMENT (אמן), 1తిమోతి 1:16వద్ద విశ్వసించు మరియు నమ్మకమును చూడండి.

▣ **"సత్క్రియలును శ్రద్ధగా చేయుటయందు మనుస్సు ఉంచునట్లు"** " జాగ్రతగా" అనే పదం "కారణంగా" లేక "జాగ్రతగా పరిగణించుట" అనేది క్రియా యొక్క రూపం. ఇది ఇక్కడ (నూ.ని)లో మాత్రమే కనబడుతుంది. ఈ దాత్వర్ధపదము "నిమగ్నం అవ్వటానికి" అనేది సాదారణంగా "నిర్వహించు" నుండి తర్జుమా చేయబడింది (చూ. 1 తిమోతి 3:4,5,12). విశ్వాసులు సువార్త నిమిత్తం దైవికమైన జీవితం జీవించాలని నిరంతరం ఆలోచించాలి. జనులు నీతిని అనుసరించి చేసిన క్రియలు లేకపోయినా దేవుని దృష్టికి మంచివారు కాగలరిని పౌలు ధ్రువీకరిస్తున్నారు, కాని పౌలు ప్రతి విశ్వాసి పట్ల దేవుని లక్ష్యం, సత్క్రియలు కలిగి వుండాలని (చూ. ఎఫెసీ. 2:8-10 మరియు యాకోబు 2:4-23) కూడా తెలియజేస్తున్నాడు. అనర్హమైనవారికి, యోగ్యత లేని వారికి చూపబడిన దేవుని కృపకు కృతజ్ఞత కలిగి వుండాలని ప్రేరేపిస్తున్నాడు ; ప్రభావం క్రీస్తు వలె ఉండుటకు; లక్ష్యం సువార్తీకరణ.

▣ **"మనుష్యులకు"** మరల సార్వత్రిక ప్రాముఖ్యత ఏమిటంటే దేవుడు మానవజాతి మొత్తాన్ని ప్రేమిస్తున్నాడు మరియు అందరు రక్షణ పొందాలని కోరుతున్నాడు (యోహాను 3:16; 1 తిమోతి 2:4; 2 పేతురు 3:9). అవిశ్వాసులను దేవుని చెంతకు నడిపించుటకు ముఖ్య మార్గం మార్పుచెందిన విశ్వాసుల జీవితాలే (చూ. మత్తయి 5:16; 1 పేతురు 2:12).

**3:9 "గనుక వాటికి దూరంగాఉండుము"** ఇది వర్తమాన కేంద్ర ఆదేశము. నిరంతరం వాటినుండి "వేరుగావుండు" లేక "తప్పించుకో" అని దీని అర్ధం (చూ. 2 తిమోతి 2:16).

▣ "**అవివేక తర్కములను**" ఈ పదం మొదట ప్రాధాన్యత కొరకు గ్రీకు పదాలలో వాడబడినది (చూ. 1 తిమోతి 6:4-5; 2 తిమోతి 2:14-23). తిమోతి పౌలు యొక్క అపోస్తలుల ప్రతినిధి. అతడు చర్చలకు వాదనలకు ముందుకు వెళ్ళకూడదు గని అపోస్తలుల సత్యాన్ని అధికారంతో ముందుకు తీసుకువెళ్ళాలి .

▣ **"వంశావళులు ను"** ఎఫేసులో ఉన్న అబద్ధ బోధకులలాంటివారే క్రేతుతో కూడా ఉన్నారు (చూ. 1 తిమోతి 1:4). ఈ వంశావళులు బహుశా యూదులే, మేస్సీయాను గూర్చి ఊహించినివి గాని ఆధ్యాత్మికంగా అర్హత కలిగినవి కావు (*ఈఒన్స్, eons*).

▣ తీతుకు 3:9 లో మరియు (*కాయ్, kai*) తో అనుసంధానించబడిన నామవాచకాల శ్రేణి ఉన్నది. ఇది ప్రత్యేక అంశాలను పేరు చెయ్యుటకు లేదా ఒక సాదారణ ధోరణిని సూచిస్తుంది (అనగా, "వివాదాలు," "వంశావళులు," "తర్కములు," మరియు "కలహములు").

▣ **"ధర్మశాస్త్రమును గూర్చిన" ఇది** అభద్ద బోదకులలో ఉన్న ముందు మూలకాన్ని చూపిస్తుంది (చూ. తీతుకు 1:10, 14; 1 తిమోతి 1:3-7). 1తిమోతి 1:8 వద్ద పౌలు దృష్టిలో మోషే ధర్మశాస్త్రం అనే ప్రత్యేక అంశంను చూడండి.

▣ **"అవి నిష్ ప్రయోజనమును, వ్యర్ధమునైయున్నది"** వేదంతాపరంగా విమర్శలు మరియు ఊహగానాలు ప్రతిసారి క్రీస్తు శరీరముకు (సంఘమునకు) ఉపయోగపడవు. తీతుకు, తిమోతి వలె పౌలు అపోస్తలుల అధికారంతో మాట్లాడుతాడు.

**3:10 "విసర్జించు"** ఇది తీతుకు 3:9 లో మాదిరిగా వర్తమాన కేంద్ర ఆదేశము. అదే పదం "తిరస్కరించు"; విసర్జించు లేక "తగ్గించు" అని 1తిమోతి 4:7, 5:11 మరియు 2 తిమోతి 2:23 లో వాడబడింది. అదే బావం రోమా 16:17; గలతి. 1:8-9; 2 థేస్సలోనీక. 3:6-14 లో వాడబడినది.

మనము వ్యక్తులతో సంభాసించే విషయంలో మనం ఏ రకంగా కూడా శుభమని గాని పలకరించుట గాని చేయకూడదు అది **అంగీ**కరంగా లేక దృవీకరణ సంజ్ఞగా కనబడవచ్చు(చూ. 2 యోహాను10)!

**NASB** **"ఒక ద్రోహిమైన (కుట్రలు చేసే) మనిషి"**

**NKJV** **"విభజన కలుగచేసే మనిషి"**

**NRSV** **"విభజనలకు కారణమైన వారెవరైనా"**

**TEV** **"విభజనలకు కరనమైనవారికి"**

**NJB** **"మీరు బోధించినదాన్ని ఎవరైనా వివాదం కలుగచేస్తే"**

ఇది *హేరేటికోస్, hairetikos* (నూ.నిలో మాత్రమే కన్పిస్తుంది) అనే గ్రీసు పదం దీనిలోనుండి "హెరెటిక్" అనే ఇంగ్లీష్ పదం వచ్చింది. ఈ పదం నిజ అర్థం "ఒకని పక్షం వహించుట" లేక "ఒకనిని ఎన్నుకొనుట" (నూ.నిలో వాడబడింది)

1. "శాఖలు యొక్క" - అపో.కా. 5:17; 24:14;
2. "వర్గలు యొక్క" - 1 కొరింథీ. 11:19; గలతి. 5:20;
3. "బోదనలు యొక్క" -2 పేతురు 2:1;

▣ **"ఒకటి రెండు మార్లు బుద్ధిచెప్పిన తరువాత"** సంఘ క్రమశిక్షణలో బాగంగా (నూ.ని రచనలు)లో ఉన్నట్టు ఇది స్థిరమైన కట్టడ (చూ. మత్తయి18:15-17; గలతి. 6:1-2; 2థెస్సలోనీక. 3:15; యాకోబు5:19) ఇది లేవి. 19:17ను ప్రతిబింబిస్తుంది.

**3:11 "అట్టివాడిని తెలుసుకోవడం"** ఇది పరిపూర్ణ క్రియాశీల అసమాపకం. వారి క్రియలు తేటగా, నిరంతరం వారు ఎలాంటివారో తెలియజేస్తుంది (చూ. మత్తయి 7).

▣ **"మార్గము తప్పి"** ఇది పరిపూర్ణ కర్మణి నిశ్చితార్ధ ప్రయోగము. ఈ రూపం నూ.నిలో ఇక్కడ మాత్రమే కనబడుతుంది. ఇది *ఎక్, ek* (నుండి) మరియు *స్త్రేఫో, strephō* (తిరుగుట) నుండి సమ్మేళన పదం. అందువలన, దానీ నుండి తిరుగుట అని అర్ధం. ఇది క్రీస్తువైపునకు తిరగటానికి వాడె పదజాలం (మార్పుచేయుట) మత్తయి 18:3లో *ఎపిస్త్రేఫో* (*epistrephō*) ఇది పా.ని దేవుని వైపు తిరుగుట (*షబ్, shub*) అను పదమును ప్రతిబింబిస్తుంది (మత్తయి 13:15; మార్కు 4:12; లూకా 22:32; యోహాను 12:40; అపో.కా. 3:19; 25:27; యాకోబు 5:19-20). ఈ ఆబద్ద బోధకులు దేవుని నుండి (చూ. తీతుకు 1:14; *అపోస్త్రేఫో* (*apostrephō*)) విరోధమైన సిద్ధాంతముల వైపు తిరిగిపోతున్నారు.

ఇది కర్మణి ప్రయోగము బయటనున్న కర్తను గూర్చి వివరిస్తుంది. ఈ సందర్భములో అది సాతాను లేక దయ్యమును సూచిస్తుంది. "సాతాను" కోసము 1 తిమోతి 3:6వద్ద ప్రత్యేక అంశం చూడండి మరియు "దయ్యము" కోసము 1తిమోతి 4:2 వద్ద ప్రత్యేక అంశంను చూడండి.

▣ **"మరియు పాపం చేయుచున్నాడు"** ఇది వర్తమాన కేంద్ర నిశ్చయార్ధకము. ఇది అలవాటు, కొనసాగుతున్న జీవనశైలి లక్షణాలను సూచిస్తుంది (చూ. 1 తిమోతి 5:20, 1 యోహాను 3:6, 9లో వర్తమాన కాలాన్ని గమనించండి).

▣ **"స్వీయ ఖండన"** ఇది వర్తమాన కేంద్ర అసమాపకము. ఈ రూపం నూ.నిలో ఇక్కడ మాత్రమే కనబడుతుంది. మన క్రియలు మరియు మాటలు, మన మనసులను బహిర్గతం చేస్తాయి (చూ. 1 తిమోతి 5:24; మత్తయి 7).

## NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 3:12-14

**[12]నికోపోలిలో శీతకాలము గడపవలెనని నేను నిర్ణయించు కొన్నను గనుక అర్తేమానైనను తుకికునైనాను నీ యొద్దకు పంపినప్పుడు అక్కడికి నాయొద్దకు వచ్చుటకై ప్రయత్నమూ చేయుము; [13]ధర్మశాస్త్రవేదియైన జేనాను అపోల్లోనును శీఘ్రముగా సగానంపుము; వరికేమియు తక్కువ లేకుండా చూడుము; [14] మనవారును నిష్ఫలులు కాకుండు నిమిత్తము అవసరమును బట్టి సమయోచితముగా సత్రియలను శ్రద్ధగ చేయుటకు నేర్చుకోనవలెను.**

**3:12 "అర్తేమ"** ఈ మనుష్యుడు మనకు తెలియని వ్యక్తి అయినప్పటికీ దేవునికి తెలియని వాడు కాదు.

▣ **"తుకికు"** ఇతనిని గురించి అపో.కా. 20:4; ఎఫెసీ. 6:21-22; కొలస్సీ. 4:7-8 మరియు 2 తిమోతి 4:12 లో ప్రస్తావించబడింది.ఇతడు పౌలు జైల్లో నుండి వ్రాసిన ఉత్తరాలను చేరవేసేవాడు, వీరిరువురు క్రేతులో తీతు నాయకత్వస్థానాన్ని భర్తీచేయవలెను; తద్వారా తీతు శీతకాలము పౌలు యొద్దకు వచ్చి గడపవచ్చును.

ఈ ఉత్తరం తీతుకు వ్రాయబడినప్పటికి, ఈ లేఖ ఉద్దేశం క్రేతులో ఉన్న సంఘం అంతటికి బోధించుటకు, ఆదేశించుటకు మరియు ప్రోత్సహించుటకు వ్రాయబడింది. ఇది నిజంగా తీతును ఉద్దేశించినట్లు అయితే అతడు ఈ ఉత్తరం అందినవెంటనే తిరిగి రావాలి, ఇది స్పష్టంగా పౌలు క్రైస్తవుల కొరకు తీతుకు ప్రసంగిస్తూ వ్రాస్తేనే తప్ప అంత అర్థవంతంగా ఉండదు.

▣ **"నాయొద్దకు వచ్చుటకు ప్రయత్నమూ చేయుము"** ఇది అనిశ్చిత క్రియాశీల ఆదేశము. పౌలుకు ఒంటరిగా ఉండుటకు ఇష్టంలేదు (చూ. 2 తిమోతి 4:9, 21). నేను అనుకుంటున్న ప్రకారం, అతడు మునుపు దమస్కు మార్గములో మార్పు పొందినపుడు బహుగా తీవ్రమైన కంటిసమస్య కలిగి ఉండవచ్చు (చూ. అపో.కా. 9:3-9,12,17,18). అతని "శరీరంలో ముల్లు" (చూ. 2 కొరింథీ. 12:7) ఉండడం బహుశా అతనికి కంటి సమస్య అని నేను నమ్ముతాను. గలతి. 4:15 లో అసాధారణమైన వాక్యం గమనిచండి, గలతి. 6:11 కూడా పౌలు తన సొంత చేతిరాతను చాలా పెద్దదిగా వ్యాఖ్యానించుకుంటున్నాడు. అతడు రాసిన చివరి కొద్ది వాక్యాలు వాటిని రుజువు పరుచుటకు వ్రాసెను (చూ. 2 థేస్సలోనీక. 2:2;3:17; 1 కొరింథీ. 16:21; కొలస్సి. 4:18; ఫిలేమోను 19).

▣ **"నికోపోలిలో"** అతని పేరుమిద చాలా పట్టణాలు ఉన్నాయి. దాని అర్థం "విజయవంతమైన పట్టణము" బహుశా ఇది ఆక్టియం యుద్ధరంగంకు దగ్గరలో ఉన్న తీర పట్టణం అయిఉండవచ్చు.

**3:13**

| | |
|---|---|
| **NASB** | **"శ్రద్ధగా సహాయం చేయండి ....వారి మార్గములో"** |
| **NKJV** | **"పంపించు.....త్వరితంగా వారి ప్రయోజనంలో"** |
| **NRSV** | **"మీవంతు కృషిచేయండి....వారి మార్గాలను ప్రారంభించడానికి"** |
| **TEV** | **"మీవంతు కృషిచేయండి....వారి ప్రయోజనాలు ప్రారంభించడానికి"** |
| **NJB** | **"వారి మార్గములో ఆసక్తిగా సహాయం చేయండి"** |

ఇది *స్పౌడయోస్* (*spoudaiōs*) అను క్రియా విశేషణం, అనగా "దృడంగా" లేక "ఆత్రంగా" లేక "శ్రద్ధగా" అని దీని అర్థం (చూ. లూకా 7:4 మరియు అనుసంభంధమైన పదం ఫిలిప్పీ. 2:28). ఇది అనిశ్చిత క్రియాశీల ఆదేశము, *ప్రోపెంపో* (*propempō*)తో జతపరచబడింది. ప్రయాణం కొరకు సమస్తమును సమకూర్చుకోవలెనని దీని అర్థం (చూ. 3 యోహాను 6 మరియు అపో.కా. 15:3). స్పష్టంగా జేనాను,అపోలోను ఒక మిషణ్ కార్యకలాపాలను చేపడుతున్నారు, పౌలు అలాంటి సహాయమును రోమా సంఘములో నుండి రావాలని కోరుచున్నాడు (రోమా 15:24).

▣ **"ధర్మశాస్త్రవేదిపైన జేనా"** అతడు యూదు లేక గ్రీకు ధర్మశాస్త్రమేదో తెలియదు.

▣ **"అపోల్లో"** ఇతడు చాల అనర్గలమైన బోధకుడు, అలేగ్జెండ్రియాకు చెందినవాడు. ఇతడు ప్రిస్కిల్ల మరియు ఆకుల ద్వారా సువార్తను పూర్తిగా అర్ధం చేసుకొనెను(చూ. అపో.కా. 18:24,28;19:1; 1 కొరింథీ. 1:12; 3:5; 6:22; 4:6; 16:12). ఈ ఇద్దరు బహుశా పౌలు ఉత్తరాలను తీతుకు చేరవేసేవారు.

**3:14 "మనవారును సత్ క్రియలను శ్రద్ధగా చేయుటకు నేర్చుకోనవలెను" ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము** (చూ. తీతుకు 1:16; 2:7,14; 3:18). మిషనరీలను ప్రోత్సహించుట అనేది సువార్త పరిచర్య (చూ. తీతుకు 2:7,14; 3:8).

▣ **"మనవారును నిష్ఫలులుకాకుండు నిమిత్తము"** "నిష్ఫలం" అనేది సందిగ్ధం. ఇది పౌలు యొక్క "ఫలింపకుండుట" అను దానికి సమాంతరం అనుకుంటాను (చూ. 1 కొరింథీ. 15:2; గలతి. 3:4; 4:11 లో *ఏయ్కే* (*eikē* ) లేక 1 కొరింథీ. 15:10, 58; 2 కొరింథీ. 6:1; గలతి. 2:2; ఫిలేమోను 2:16; 1 థేస్సలోనీక. 2:1; 3:5లో *కేనోస్* (*kenos*)). ఇది సమర్ధవంతమైన సువార్త మరియు మిషన్ కేంద్రిత సంఘాల స్థాపన, పౌలు కొన్ని ప్రాంతాలలో సువార్తను చాటుటకు సంఘాలను స్థాపించెను. ఏదో ఒక కారణంచేత ఈ ప్రారంభ సమాజం ఒకవేళ ఈ "గొప్ప ఉద్దేశం" యొక్క కారణం పోగొట్టుకొంటే, అప్పుడు వారు విత్తుట అనేది వ్యర్ధమైపోతుంది.

## NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 3:15a

[15]నాయొద్ద ఉన్నవారందరూ నీకు వందనములు చెప్పుచున్నారు, విశ్వాసమును బట్టి మమ్మును ప్రేమించువారికి మా వందనములు చెప్పుము

**3:15 "నాయొద్ద ఉన్నవారందరూ నీకు వందనములు చెప్పుచున్నారు"** పౌలు అసాధారణముగా (చూ. 1తిమోతి) తన ఉత్తరాలను వందనముతో ముగిస్తాడు కానీ ప్రతిసారి కాదు. (1) తన సేవా బృందములో తనతో జత పనివారికి మరియు (2) సంఘము లేదా ఆ ప్రాంతములోని విశ్వాసులైనవారికి ఆయన వ్రాస్తున్నారు.

▣ **"విశ్వాసములో"** విశ్వాసము అనే పదము (అపో. కా. 6:7; 13:8; 14:22; గలతి. 1:23; 3:23; ఫిలేమోను1:27; యూదా 3:20) వలె సిద్ధాంతరమునకు వాడబడును లేక ఒక రకంగా క్రీస్తు ద్వారా దేవునితో వ్యక్తిగత సంబంధం కలిగి ఉండటాన్ని వ్యక్తపరుస్తుంది (చూ. యోహాను 1:12, 3:16). ఇది విశ్వసనీయుత అనే బావనలో పా.నిలో కూడా వాడబడెను. ప్రత్యేక అంశము: విశ్వసించు, నమ్మకము, విశ్వాసము, మరియు పాత నిబంధనలో విశ్వాస్యత, SPECIAL TOPIC: BELIEVE, TRUST, FAITH, AND FAITHFULNESS IN THE OLD TESTAMENT (אמן), 1తిమోతి 1:16వద్ద విశ్వసించు మరియు నమ్మకమును చూడండి. ఈ వాక్యం క్రేతులో ఉన్న అబద్ద బోధకులు, పౌలు అపోస్తులుల అధికారమును మరియు బోధనలను తిరస్కరించెను అనే వాస్తవాన్ని సూచిస్తుంది.

## NASB (సవరింపబడిన) వాక్యము: తీతుకు 3:15b

**"కృప మీ అందరికి తోడైయుండును గాక"**

▣ **"కృప మీ అందరికి తోడైయుండును గాక"** "మీ" అనేది బహువచనము. ఈ ఉత్తరమ క్రేతులో ఉన్న గృహ సంఘాలలో కాపరి పత్రికల వలె చదువవలెను (చూ. 1 తిమోతి 6:21; 2 తిమోతి 4:22).

▣ కింగ్ జేమ్స్ వెర్షన్ "ఆమేన్" తో ముగించబడింది. కానీ, ఇది ప్రారంభ గ్రీకు రాత ప్రతులు P[61], ℵ*, A, C లేక D*లలో లేదు. బహుశా తరువాత లేఖికులు దానిని (రోమా 16:27; గలతి. 6:18; ఫిలిప్పీ. 4:20; 2 థేస్సలోనీక. 3:18; 1 తిమోతి 6:16 మరియు 2 తిమోతి 4:18)లో గుర్తించి దానిని రోమా15:33; 16:20, 24; 1 కొరింథీ. 16:24; 2 కొరింథీ. 13:14; ఎఫేసి. 6:24; ఫిలేమోను 4:23; 1థేస్సలోనీక. 5:28; 1 తిమోతి 6:21; తిమోతి 4:22 మరియు తీతుకు 3:15 లలో జతపరచెను. UBS[4] ఈ అధికార వర్గములను "ఏ" (కొన్నిగా) క్రమపరిచారు.

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. క్రైస్తవులు ఎందుకు పౌర అధికారమునకు లోబడవలెను? ఒకవేళ పాలక అధికారులు క్రైస్తవులు కానీ యెడల ఏమ్మను?
2. తీతుకు 3:4-7 లో ప్రధాన అంశం ఏమిటి?
3. రక్షణ కొరకు బాప్తిస్మము అవసరమా? ఎందుకు? ఎందుకు కాదు?
4. విశ్వాసులు పౌర అధికారమునకు ఎందుకు లోబడవలెను?
5. సాంప్రదాయ వ్యతిరేకి అంటే ఏమిటి?
6. తీతుకు 3:5-7 యొక్క వేదాంత నివేదికను క్లుప్తంగా తెలపండి?
7. తీతుకు 3:8 మరియు 14 లో "సత్ క్రియలు" ఏమిటి?
8. అబద్ధ బోధకులు యూదులా లేక ఆధ్యాత్మిక జ్ఞానులా? ఎందుకు?

# 2 తిమోతి 1

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| వందనం | శుభాకాంక్షలు | వందనం | పరిచయం | శుభాకాంక్షలు మరియు ధన్యవాదములు తెలియజేయుట |
| 1:1-2 | 1:1 | 1:1 | 1:1 | 1:1-2 |
| | 1:2a | 1:2a | 1:2a | |
| | 1:2b | 1:2b | 1:2b | |
| సువార్తకు విధేయత | తిమోతి యొక్క విశ్వాసము మరియు వారసత్వం | వందనములు తెలియజేయుట మరియు ప్రబోధన | వందనములు తెలియజేయుట మరియు ప్రోత్సాహించుట | 1:3-5 |
| 1:3-14 | 1:3-7 | 1:3-7 | 1:3-7 | |
| | | | | తిమోతి పొందుకున్న బహుమతులు |
| | | | | 1:6-11 |
| | సువార్తను గూర్చి సిగ్గుపడక పోవడం | ధైర్యం చూపించడానికి విజ్ఞప్తి (1:8-2:13) | | |
| | 1:8-12 | 1:8-14 | 1:8-10 | |
| | విశ్వాసమునకు విధేయునిగా ఉండుట | | 1:11-14 | |
| | 1:13-18 | | | 1:12 |
| 1:15-18 | | 1:15-18 | 1:15-18 | 1:13-14 |
| | | | | 1:15-18 |

**మూడవ పఠణ చక్రం I ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)**

## *అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవాపేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము
2. రెండవ వాక్యముల సముదాయము
3. మూడవ వాక్యముల సముదాయము
4. మొదలైనవి

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 1:1-2**

**1క్రీస్తు యేసునందున్న జీవమునుగూర్చిన వాగ్దానమును బట్టి దేవుని చిత్తమువలన క్రీస్తు యేసు అపోస్తలుడైన పౌలు ప్రియ కుమారుడగు తిమోతికి శుభమని చెప్పి వ్రాయునది. 2తండ్రియైన దేవుని నుండియు మన ప్రభువైన యేసుక్రీస్తునుండియు కృపయు కనికరమును సమాధానమును కలుగును గాక.**

**1:1 "పౌలు"** తార్సువాడైన సౌలు మొట్ట మొదటి సారిగా అపోస్తలుల కార్యములు 13:9 లో పౌలుగా పిలవబడ్డాడు. ఇది చాలావరకు సంభావ్యమైనది. చాలా మంది ప్రవాసుల యూదులకు హీబ్రూ పేరు (సౌలు) మరియు గ్రీకు పేరు (పౌలు) ఉన్నాయి. అలా అయితే, అప్పుడు సౌలు తల్లిదండ్రులు అతనికి ఈ పేరు పెట్టిఉండవచ్చు. అయితే, అప్పుడు " పౌలు" అకస్మాత్తుగా అపోస్తలుల కార్యములు 13లో ఎందుకు కనిపించాడు? బహుశా (1) ఇతరులు అతన్ని ఈ పేరుతో పిలవడం ప్రారంభించారు లేదా (2) "చిన్న" లేదా "కనీసం" అనే పదం ద్వారా తన్ను తాను సూచించుకోవడం ప్రారంభించాడు. గ్రీకు పేరు *పౌలోస్* (*Paulos*) అంటే అర్ధం "చిన్నది." అతని గ్రీకు పేరు యొక్క మూలం గురించి అనేక సిద్ధాంతాలు ముందుకు వచ్చాయి: బైబిలులో జతపచబడని *పౌల్ అండ్ తెక్ల* (*Paul* మరియు *Thekla*) అని పిలవబడే థెస్సలోనికా పుస్తకంలో, పౌలు పొట్టిగా, లావుగా, బట్టతల, విల్లు-కాళ్ళు మరియు మందమైన కనుబొమ్మలు కలవాడుగా వర్ణించబడ్డాడు, ఇవే ఆ పేరుకి మూలం కావచ్చు; (2) సంఘాన్ని హింసించినందున పౌలు తనను తాను "పరిశుద్ధులలో అల్పునునిగా" పిలుచుకున్నాడు (చూ.

అపోస్తలుల కార్యములు 9:1-2; 1 కొరింథీ. 15:9; ఎఫెసీ. 3:8; 1 తిమోతి 1:15). కొందరు ఈ "కనిష్టతను" తనకు తాను ఎంచుకున్న శీర్షిక యొక్క మూలంగా చూశారు. ఏదేమైనా, గలతీయుల పుస్తకంలో అతను తన స్వాతంత్ర్యాన్ని మరియు యెరూషలేము పన్నెండుతో సమానత్వాన్ని నొక్కిచెప్పినప్పుడు, ఇది కొంతవరకు అసంభవంగా కనిపిస్తుంది (చూ. 2 కొరింథీ. 11:5; 12:11; 15:10).

▣ **"ఒక అపోస్తులుడు"** ఇది గ్రీకు పదం "పంపండి" (*అపోస్టేల్లో, apostellō*) నుండి వచ్చింది. 1 తిమోతి 1:1 వద్ద ప్రత్యేక అంశం చూడండి. యేసు తనతో ఉండటానికి ఒక ప్రత్యేక ఉద్దేశంతో పన్నెండు మందిని ఎన్నుకున్నాడు మరియు వారిని "అపోస్తలులు" అని పిలిచాడు (చూ. లూకా 6:13). యేసు తండ్రి నుండి పంపినందుకు ఈ పదం తరచుగా ఉపయోగించబడింది (మత్తయి 10:40; 15:24; మార్కు 9:37; లూకా 9:48; యోహాను 4:34; 5:24,30,36,37, 38; 6:29,38,39,40,57; 7:29; 8:42; 10:36; 11:42; 17:3, 8,18,21,23,25; 20:21). యూదు మూలాల్లో, అపోస్తలుడు "రాయబారి" మాదిరిగానే మరొకరి యొక్క అధికారిక ప్రతినిధిగా పంపబడినవాడు (చూ. 2 కొరింథీ. 5:20).

▣ **"క్రీస్తు"** ఇది మెస్సీయ (*messiah*) అనే హీబ్రూ పదానికి గ్రీకు సమానం, దీని అర్థం "అభిషిక్తుడు." ఇది "ఒక నిర్దిష్ట పని కోసం దేవునిచే పిలువబడి మరియు సిద్ధపరచబడిన వ్యక్తి" అని సూచిస్తుంది. పా.నిలో నాయకుల మూడు సమూహాలు- యాజకులు, రాజులు మరియు ప్రవక్తలు- అభిషేకించబడ్డారు. యేసు ఈ మూడు అభిషక్త కార్యాలయాలన్నింటినీ నెరవేర్చాడు (చూ. హెబ్రీ. 1:2-3). ఆయన నీతి యొక్క నూతన యుగాన్ని ప్రారంభించిన వాగ్దానం చేయబడినవాడు. 1 తిమోతి 1:1 వద్ద ప్రత్యేక అంశం: మెస్సీయా, SPECIAL TOPIC: MESSIAH ను చూడండి.

▣ **"యేసు"** ఈ హీబ్రూ పదం "యెహోవా (YHWH) రక్షిస్తాడు", "యెహోవా (YHWH)యే రక్షణ", "యెహోవా (YHWH) రక్షణ తీసుకువస్తాడు" అనే అర్థాలను ఇస్తుంది. ఇది పా.నిలో "యెహోషువా" అనే పేరుకు సమానం. రక్షణ కొరకు వాడబడే హోసీయా (*hosea*) అనే హీబ్రూ పదం నుండి "యేసు" (Jesus) అనే పదం ఉద్భవించింది. "యెహోవా," దేవుని ఒడంబడిక పేరుకు ప్రత్యయము. ఇది ఒక దేవదూత ద్వారా దేవుడు మరియకు తెలియజేసిన పేరు (చూ. మత్తయి. 1:21).

**ప్రత్యేక అంశం: దైవమునకు పేర్లు (SPECIAL TOPIC: NAMES FOR DEITY)**

## ప్రత్యేక అంశము : దైవమునకు పేర్లు

A. *ఎల్*, *El* (BDB 42, KB 48)

1. దైవమునకు సాధారణముగా వాడబడే పురాతన పదం యొక్క అసలైన మూలార్థం అనిశ్చితం, అయితే ఇది చాలా మంది పండితులు అక్కాడియన్ బాష మూలం నుండి వచ్చినదని నమ్ముతారు, "బలంగా ఉండటానికి" లేదా "శక్తివంతంగా ఉండటానికి" అని అర్థము వచ్చును (చూ. ఆది. 17:1; సంఖ్యా. 23:19; ద్వితీయో. 7:21; కీర్తన 50:1).
2. కనాను పాంథియోన్లో ఉన్నతమైన దేవుడు *ఎల్, El* (రాస్ షమ్రా గ్రంథాలు), దీనిని "దేవ్వులకు తండ్రి" మరియు "స్వర్గమునకు ప్రభువు" అని పిలుస్తారు.
3. బైబిల్లో *ఎల్* (*El*) తరచుగా ఇతర పదాలతో కలిపి ఉంటుంది. ఈ కలయికలు భగవంతుని గుణగణాలు చూడడానికి ఒక

మార్గంగా మారాయి.

a. *ఎల్-ఎలియాన్, El-Elyon* ("సర్వోన్నతమైన దేవుడు," BDB 42 & 751 II), ఆది. 14:18-22; ద్వితీయో. 32:8; యెషయా 14:14

b. *ఎల్-రోయి, El-Roi* ("చూసే దేవుడు" లేదా "తనను తాను వెల్లడించే దేవుడు," BDB 42 & 909), ఆది. 16:13

c. *ఎల్-షద్దై, El-Shaddai* ("సర్వశక్తిమంతుడైన దేవుడు" లేదా "కరుణ గల దేవుడు" లేదా "పర్వతముల యందు దేవుడు," BDB 42 & 994), ఆది 17:1; 35:11; 43:14; 49:25; నిర్గమ. 6:3

d. *ఎల్-ఓలం, El-Olam* ("నిత్య దేవుడు," BDB 42 & 761), ఆది. 21:33. ఈ పదం వేదాంతపరంగా దావీదుకు దేవుని వాగ్దానంతో ముడిపడి ఉంది, 2 సమూ. 7:13,16

e. *ఎల్-బెరిట్* , *El-Berit* ("నిబంధన దేవుడు," BDB 42 & 136), న్యాయా. 9:46

4. *ఎల్, El* - వీటితో సమానం

   a. యెహోవా - సంఖ్యా. 23:8; కీర్తన 16:1-2; 85:8; యెషయా 42:5

   b. *ఎలోహీమ్* , *Elohim* - ఆది. 46:3; యోబు 5:8, "నేను ఎల్, మీ తండ్రి ఎలోహీమ్"

   c. షద్దై (*Shaddai* )- ఆది. 49:25; సంఖ్యా. 24:4,16

   d. "రోషము" - నిర్గమ. 34:14; ద్వితీయో. 4:24; 5:9; 6:15

   e. "దయ" – ద్వితీయో. 4:31; నెహెమ్యా 9:31

   f. "గొప్ప మరియు అద్భుతం" - 7:21; 10:17; నెహెమ్యా 1:5; 9:32; దానియేలు 9:4

   g. "జ్ఞానం" 1 సమూ. 2:3

   h. "నా బలమైన ఆశ్రయం" 2 సమూ. 22:33

   i. "నా తరుపున ప్రతి దండన చేయువాడు" 2 సమూ. 22:48

   j. "పవిత్రమైన వాడు" యెషయా 5:16

   k. "బలము" యెషయా 10:21

   l. "నా మోక్షం" యెషయా 12:2

   m. "గొప్ప మరియు శక్తివంతమైన" యిర్మియా 32:18

   n. "ప్రతీకారం" యిర్మియా 51:56

5. యెహోషువాలో దేవుని గుర్చిన అన్ని ప్రధాన పేర్ల కలయికను చూడగలము యెహోషువా 22:22 (*ఎల్* (*El*), *ఎలోహీమ్* (*Elohim*), యెహోవా (*YHWH*), ఇదే మరలా తిరిగి వ్రాయబడింది)

B. *ఎలియాన్* , *Elyon* (BDB 751, KB 832)

1. దీని ప్రాథమిక అర్ధము "ఉన్నతమైన," "ఘనత చెందినది" లేదా "పైకి ఎత్తబడునది" (చూ. ఆది. 40:17; 1 రాజులు 9:8; 2 రాజులు 18:17; నెహెమ్యా 3:25; యిర్మియా 20:2; 36:10; కీర్తన 18:13).

2. ఇది దైవము యొక్క అనేకమైన ఇతర పేర్లు/శీర్షికలకు సమాంతరమైన అర్థముతో వాడబడుతుంది.

   a. *ఎలోహీమ్* (*Elohim*) – కీర్తన 47:1-2; 73:11; 107:11

   b. యెహోవా (*YHWH*) – ఆది. 14:22; 2 సమూ. 22:14

   c. *ఎల్-షడ్డై* (*El-Shaddai*) – కీర్తన 91:1,9

   d. *ఎల్* (*El*) - సంఖ్యా. 24:16

   e. *ఎలాహ్* (*Elah*) - దానియేలు 2-6 మరియు ఎజ్రా 4-7 లలో తరచుగా ఉపయోగించబడింది, ఇల్లైర్ (అరామిక్ బాషలో "సర్వోన్నత దేవుడు) అను పదము దానియేలు 3:26; 4:2; 5:18,21టో అనుసంధానించబడింది.

3. దీనిని తరచుగా ఇశ్రాయేలీయులు ఉపయోగించరు.

   a. మెల్కీసెదుకు, ఆది. 14:18-22

   b. బిలాము, సంఖ్యా. 24:15

   c. మోషే, దేశాల గురించి మాట్లాడుతున్నాడు. ద్వితీయో. 32:8

   d. నూతన నిబంధనలోని లూకా సువార్త, అన్యజనులకు వ్రాస్తూ, గ్రీకు సమానమైన హుప్సిస్టోస్ (*Hupsistos*)ను కూడా ఉపయోగిస్తుంది (చూ. 1:32,35,76; 6:35; 8:28; అపోస్తలుల కార్యములు 7:48; 16:17)

C. *ఎలోహీమ్, Elohim* (బహువచనం), *ఎలోహ్, Eloah* (ఏకవచనం), ప్రధానంగా కవిత్వంలో ఉపయోగిస్తారు (BDB 43, KB 52)

1. ఈ పదం పాత నిబంధన వెలుపల ఎక్కడ కనుగొనబడలేదు.

2. ఈ పదం ఇశ్రాయేలు దేవుడిని లేదా దేశాల దేవుళ్ళను సూచిస్తుండ వచ్చును (చూ. నిర్గమ. 3:6; 20:3). అబ్రాహాము కుటుంబం అనేక దేవుళ్ళను ఆరాధించేవారు (చూ. యెహోషువా 24:2).

3. ఇది ఇశ్రాయేలు న్యాయాధిపతులను సూచిస్తుండవచ్చు (చూ. నిర్గమ. 21:6; కీర్తన 82:6).

4. *ఎలోహీమ్* (*Elohim*) అనే పదము వేరే ఆత్మీయ జీవులను (దేవదూతలు, దెయ్యాలు) సూచించడానికి కూడా ఉపయోగిస్తారు. ద్వితీయో. 32:8 (LXX); కీర్తన 8:5; యోబు 1:6; 38:7.

5. బైబిల్లో ఇది దేవమునకు మొదటి పేరు/శీర్షిక (చూ. ఆది. 1:1). ఇది యెహోవా (YHWH) అను పేరునకు తోడుగా వాడబడుతూ, అది 2:4 వరకు ప్రత్యేకంగా ఉపయోగించబడింది. ఇది ప్రాథమికంగా (వేదాంతపరంగా) దేవముని సృష్టికర్త, నిలువబెట్టేవాడు మరియు అన్ని జీవుల మనుగడకు ఈ భూలోకములో ఆధారమైనవాడు అని (చూ. కీర్తన 104) సూచిస్తుంది.

   ఇది *ఎల్* (*El*) కు పర్యాయపదము (చూ. ద్వితియో. 32:15-19). అలాగే కీర్తన 14తో యెహోవా అను ఈ పదము సమాంతరంగా చూడవచ్చు (*ఎలోహీమ్* (*Elohim*), 1,2,5 వచనాలు; యెహోవా (YHWH), 2,6 వచనాలు; *అడోన్* (*Adon*), 4 వచనం).

6. ఒకవేళ ఇది బహువచనము మరియు ఇతర దేవత దేవుళ్ళను సూచిస్తుంనప్పటికిని, ఈ పదం తరచుగా ఇశ్రాయేలు యొక్క దేవుడిని సూచిస్తుంది, కాని సాధారణంగా ఇది ఏకధర్మ వాడకాన్ని సూచించడానికి అవసరమైన ఏకైక క్రియ

పదము కలిగి ఉంటుంది (ప్రత్యేక అంశం: ఏకధర్మవాదం చూడండి).

7. ఆశ్చర్యకరముగా ఇశ్రాయేలు యొక్క ఏకైక దేవునికి నామము బహువచనములో ఉంటుంది (ఆది. 1:26; 3:22; 11:7 లోని "మనము" కూడా గమనించండి)! సరైన నిశ్చయత లేనప్పటికీ, ఇక్కడ కొన్ని ఉహాగానములతో కూడిన సిద్ధాంతాలు ఉన్నాయి.
    a. హెబ్రీ బాషలో అనేకమైన బహువచనములు ఉన్నావి, వీటిని తరచుగా ఉద్ఘటించడానికి వినియోగిస్తారు. హెబ్రీ వ్యాకరణలక్షణమైన బహువచనము యొక్క దర్పణము దీనికి దగ్గరి సంబంధం ఉంది. ఇక్కడ బహువచనము ఒక భావనను విశాదికరించడానికి వాడుతారు.
    b. ఇది దేవుడు పరలోకంలో కలుసుకుంటు మరియు అయన మాటకు లోబడ్డేటు ఎవరు చేస్తారో, అ దేవదూతల మండలిని సూచిస్తుంది, (చూ. 1 రాజులు 22:19-23; యోబు 1:6; కీర్తన 82:1; 89:5,7).
    c. ఇది ముగ్గురు వ్యక్తులలో ఒకే దేవుడి యొక్క నూతన నిబంధన ద్యేతకాన్ని ప్రతిబింబిస్తుంది. ఆది. 1:1లో దేవుడు సృష్టిస్తాడు; ఆది. 1:2 ఆత్మ సంతానోత్పత్తి ఇస్తుంది, మరియు క్రొత్త నిబంధన నుండి యేసు దేవుడు సృష్టిలో తండ్రి దేవుని యొక్క సారధై యున్నాడు (చూ. యోహాను 1:3,10; రోమా 11:36; 1 కొరింథీ. 8:6; కొలస్సీ. 1:16; హెబ్రీ. 1:2; 2:10).

D. యెహోవా (YHWH) (BDB 217, KB 394)

1. దైవమును ఒడంబడిక చేసే దేవునిగా ప్రతిబింబించే పేరు ఇది; దేవుడు రక్షకుడు, విమోచకుడు! మానవులు ఒడంబడికలను విచ్ఛిన్నం చేస్తారు, కాని దేవుడు తన మాట, వాగ్దానం, ఒడంబడికకు కట్టుబడి యుంటాడు (చూ. కీర్తన 103).

ఈ పేరు ప్రప్రధమంగా ఆది. 2:4 లోని *ఎలోహీమ్* (*Elohim*) తో కలిపి ప్రస్తావించబడింది. ఆదికాండము 1-2 లో రెండు వ్యతసకరమైన సృష్టి వృతాంతములు లేవు గాని రెండు ఉద్ఘాటనలు ఉన్నవి:

a. విశ్వం యొక్క సృష్టికర్తగా దేవుడు (భౌతికమైనది; కీర్తన 104)

b. మానవాళి యొక్క ప్రత్యేక సృష్టికర్తగా దేవుడు (కీర్తన 103)

ఆదికాండము 2:4-3:24 మానవజాతి యొక్క విశేష స్థానం మరియు ఉద్దేశ్యం గురించి ప్రత్యేక దృష్టికోనముతో ప్రారంభమవుతుంది, అలాగే పాపము మరియు తిరుగుబాటు అను సమస్యలు ఈ ప్రత్యేకమైన అంశముతో సంబంధం కలిగియున్నవి.

2. ఆది. 4:26 "మనుష్యులు ప్రభువు నామాన్ని పిలవడం ప్రారంభించారు" (యెహోవా, YHWH) అని చెప్పుచున్నది. అయితే, నిర్గమ. 6:3, ప్రారంభ నిబంధనలో ప్రజలు (పితృస్వామ్యము మరియు వారి కుటుంబాలు) *ఎల్ షడ్డై* (*El-Shaddai*)గా మాత్రమే దేవుణ్ణి తెలుసుకున్నారని సూచిస్తుంది. దేవుడైన యెహోవా (YHWH) పేరు ఒక్కసారి మాత్రమే నిర్గమకాండము 3:13-16, ప్రత్యేకముగా 14లో వివరించబడింది. అయితే, మోషే రచనలు పదాలను శబ్దవ్యుత్పత్తి శాస్త్రాలు కాకుండా ప్రసిద్ధ పద నాటకాల ద్వారా అర్థం చేసుకుంటాయి (చూ. ఆది. 17:5; 27:36; 29:13-35). ఈ పేరు యొక్క అర్ధానికి సంబంధించి అనేక సిద్ధాంతాలు ఉన్నాయి (IDB, సంపుటి 2, పేజీలు 409-11

నుండి తీసుకోబడింది).

a. అరబిక్ బాష మూలం నుండి, “తీవ్రమైన ప్రేమను చూపించడానికి”

b. అరబిక్ బాష మూలం నుండి “ఉదగా” (యెహోవా (YHWH) ఒక తుఫాను దేవునిగా)

c. ఉగార్టిక్ (కనాను) బాష మూలం నుండి “మాట్లాడటానికి”

d. ఒక ఫీనిషియన్ శాసనాన్ని ప్రకారము, “నిలకడగా ఉన్నవాడు” లేదా “స్థాపించేవాడు” అని అర్ధం

e. హెబ్రీ బాష క్వాల్ (*Qal*) రూపం నుండి “ఉన్నవాడు” లేదా “ఉండేవాడు” (భవిష్యత్తు కాలములో, “ఉన్నవాడు”)

f. హెబ్రీ బాష హిఫిల్ (*Hiphil*) రూపం నుండి “కారణమయ్యేవాడు”

g. హెబ్రీ బాష మూలం నుండి “జీవించడం” (ఉదా., ఆది. 3:21), దీని అర్ధం “నిత్యజీవమైన, జీవించేవాడు”

h. నిర్గమ. 3:13-16 సందర్భము నుండి పరిపూర్ణకాలములో ఉపయోగించిన ఇంపెర్ఫెక్ట్ ఫారమ్‌పై ఒక బాష ప్రయోగము, “నేను ఉన్న రీతిగానే కొనసాగుతాను” లేదా “నేను ఎప్పటిలాగే కొనసాగుతాను” (చూ. J. Wash Watts, *ఎ సర్వే ఆఫ్ సింటాక్స్ ఇన్ ద ఓల్డ్ టెస్ట్మెంట్* (*A Survey of Syntax in the Old Testament*), పేజి 67). యెహోవా (YHWH) దేవుని యొక్క పూర్తి పేరు తరచుగా సంక్షిప్తీకరణలో లేదా అసలు రూపంలో తెలియజేయబడుతుంది.

(1) *యాహ్* , *Yah* (ఉదా., హల్లెలూ - యాహ్, BDB 219, చూ. నిర్గమ. 15:2; 17:16; కీర్తన 89:8; 104:35)

(2) *యాహు, Yahu* (“ఇయా” పేర్ల ముగింపు, ఉదా., యెషయా)

(3) *యో, Yo* (“యె” పేర్ల ప్రారంభం, ఉదా., యెహోషువా లేదా యోవేలు)

3. తరువాత యూదా మతంలో ఈ నిబంధన పేరు చాలా పవిత్రమైంది (the tetragrammaton), యూదులు నిర్గమ. 20:7; ద్వితీయో.5:11; 6:13లోని ఆజ్ఞను విచ్ఛిన్నం చేయకుండా చెప్పడానికి కూడా భయపడ్డారు. కాబట్టి వారు హెబ్రీ పదాన్ని “యజమాని,” “యజమానుడ,” “భర్త,” “ప్రభువు” - *ఆడాన్* లేదా అడోనై (నా ప్రభువు) గా మార్చారు. పాత నిబంధన గ్రంథాలను చదివేటప్పుడు వారు యెహోవా (YHWH) పదము దగ్గరికి వచ్చినప్పుడు వారు “ప్రభువు” అని ఉచ్చరించేవారు. ఈ కారణంగానే యెహోవా (YHWH) అను పదము ఆంగ్ల అనువాదాలలో ప్రభువు అని లిఖిస్తారు.

4. *ఎల్* (*El*) మాదిరిగా, ఇశ్రాయెల్ యొక్క నిబంధన దేవుని యొక్క కొన్ని లక్షణాలను నొక్కి చెప్పడానికి యెహోవా (YHWH) అను పదమును తరచుగా వేరే పదాలతో కలుపుతారు. అనేక కలయికలతో కూడిన నిబంధనలోని పదము ఉన్నప్పటికీ, ఇక్కడ కొన్ని కొన్ని ఇవ్వబడ్డాయి.

a. యెహోవా (YHWH)– *యీరే, Yireh* (యెహోవా (YHWH) అనుగ్రహించువాడు, BDB 217 & 906), ఆది. 22:14

b. యెహోవా (YHWH)– *రోఫేఖా, Rophekha* (యెహోవా (YHWH)యే నా స్వస్థపరచువాడు, BDB 217 &

950, QAL అసమాపకము), నిర్గమ. 15:26

c. యెహోవా (YHWH) – నిస్సీ, *Nissi* (యెహోవా (YHWH) నా ధ్వజము, BDB 217 & 651), నిర్గమ. 17:15

d. యెహోవా (YHWH) –*మేక్కదేష్కెం, Meqaddishkem* (యెహోవా (YHWH) మిమ్మల్ని పవిత్రం చేసేవాడు, BDB 217 & 872, Piel అసమాపకము), నిర్గమ. 31:13

e. యెహోవా (YHWH) – *షాలోమ్, Shalom* (యెహోవా (YHWH) మాకు శాంతి, BDB 217 & 1022), న్యాయాధి. 6:24

f. యెహోవా - *సబ్బోత్* , *Sabbaoth* (అతిధేయల యెహోవా (YHWH), BDB 217 & 878), 1 సము. 1:3,11; 4:4; 15:2; తరచుగా ప్రవక్తలలో కూడా వాడబడింది

g. యెహోవా (YHWH) – *రోయి, Ro'I* (యెహోవా(YHWH) నా గొర్రెల కాపరి, BDB 217 & 944, QAL అసమాపకం), కీర్తన. 23:1

h. యెహోవా (YHWH) – *సిడ్కేను, Sidqenu* (యెహోవా (YHWH) మా ధర్మం, BDB 217 & 841), యిర్మియా 23:6

i. యెహోవా (YHWH) – *షమ్మ, Shammah* (యెహోవా (YHWH) ఇక్కడ ఉన్నవాడు, BDB 217 & 1027), యెహెజ్కేలు 48:35

Copyright © 2014 Bible Lessons International

▣ "**దేవుని చిత్తము వలన**" ఇదే పరిచయ పదబంధం 1 కొరింథీ. 1:1; 2 కొరింథీ. 1:1; ఎఫెసీ. 1:1; మరియు కొలస్సీ. 1:1 లలో వాడబడింది. దేవుడు తనను అపోస్తులుడిగా ఎన్నుకున్నాడని పౌలు నమ్మాడు. ఈ ప్రత్యేకమైన పిలుపు దమస్కుకు దారిలో ప్రారంభమైంది (చూ. అపోస్తులుల కార్యములు 9:1-22; 23:3-16; 26:9-18). పౌలు తన రచనలు దేవుని నుండి ప్రత్యేకంగా ఉన్నట్లు పునరుద్ఘాటించటానికి తరచూ దేవుడు ఇచ్చిన అధికారాన్ని మరియు పిలుపును నొక్కిచెప్పాడు (అనగా, ప్రేరేపితమైనది, చూ. 2 తిమోతి 3:16; 1 కొరింథీ. 2:9-13; 1 థెస్స. 2:13).

**NASB, NKJV** **"జీవిత వాగ్దానం ప్రకారం"**

**NRSV** **"జీవిత వాగ్దానం కొరకు"**

**TEV** **"వాగ్దానం చేసిన జీవితాన్ని ప్రకటించడానికి పంపబడింది"**

**NJB** **"తన జీవిత వాగ్ధానానికి అనుగుణంగా"**

పౌలు తన రక్షణ, పిలుపు మరియు పరిచర్య కొరకైన సిద్ధపాటు, దేవుడు క్రీస్తు ద్వారా నిత్యజీవము మరియు నిజజీవమును గూర్చి చేసిన వాగ్దానము మీద ఆధారపడి ఉన్నాయని రూఢిగా చెప్పాడు. (చూ. 2 తిమోతి 1:1, 2, 9, 13). కాపరిత్వ లేఖలలో

దేవుడు కలిగి ఉన్న మరియు ఇచ్చే జీవితం గూర్చిన భావనను పౌలు చాలా సార్లు ప్రస్తావించాడు (చూ. 2 తిమోతి 1:1; 1 తిమోతి 6:15-16, 19; తీతుకు 1:2).

**1:2 "ప్రియ కుమారుడగు తిమోతికి"** సువార్తలో పౌలు తిమోతి యొక్క ఆధ్యాత్మిక తండ్రిగా ఇది రూపకం (చూ. 2 తిమోతి 2:1; తిమోతి 1:2; తీతుకు 1:4). ఈ ప్రారంభ పేరాగ్రాఫ్ వారి పరస్పర ప్రేమను చూపిస్తుంది. 1 తిమోతి 1:1 వద్ద ప్రత్యేక అంశం: తిమోతి, SPECIAL TOPIC: TIMOTHY ను చూడండి.

▣ **"కృపయు కనికరమును సమాధానమును"** పౌలు ప్రారంభ శుభములలోని సామాన్యతలను మరియు తేడాలను గమనించండి

1. "మన తండ్రియైన దేవునినుండియు, ప్రభువైన యేసుక్రీస్తునుండియు, కృపాసమాధానములు మీకు కలుగును గాక!" (రోమా.1:7; 1 కొరింథీ. 1:3; 2 కొరింథీ. 1:2; గలతి. 1:3; ఎఫెసి. 1:2; ఫిలిప్పీ.1:2; 1 థెస్స. 1:2; ఫిలేమోను 1:3)
2. "మన తండ్రియైన దేవునినుండి కృపయు సమాధానమును మీకు కలుగును గాక" (కొలస్సీ. 1:2)
3. "కృపయు సమాధానమును మీకు కలుగును గాక" (1 థెస్స. 1:1)
4. "తండ్రియైన దేవునినుండియు మన ప్రభువైన యేసుక్రీస్తునుండియు కృపయు కనికరమును సమాధానమును నీకు కలుగును గాక" (1 తిమోతి 1:2 మరియు 2 తిమోతి1:2)
5. "తండ్రియైన దేవునినుండియు మన రక్షకుడైన క్రీస్తు యేసు నుండియు కృపయు కనికరమును సమాధానమును మీకు కలుగును గాక" (తీతుకు 1:4)

వైవిధ్యం ఉందని గమనించండి, కానీ కొన్ని అంశాలు ప్రామాణికమైనవి.

1. అన్ని శుభాకాంక్షలు "కృప"తో ప్రారంభమవుతాయి. గ్రీకులో క్రైస్తవ్యం యొక్క ప్రామాణిక శుభాకాంక్షల ప్రారంభం. ఇది దేవుని లక్షణాలపై దృష్టి పెడుతుంది.
2. "సమాధానం" అనేది మానవులు నమ్మదగిన దేవుణ్ణి నమ్మటం మరియు అతని విశ్వసనీయతను విశ్వసించినందుకు ఫలితం.
3. "కనికరము" అనేది దేవుని లక్షణాలను వర్ణించే మరో పద్ధతి, 1 మరియు 2 తిమోతిలో ప్రత్యేకముగా ఉన్నాది. హెసేద్ (*hesed*) అనే హీబ్రు పదాన్ని అనువదించటానికి సెప్టూజింట్లో ఈ పదం వాడబడింది (అనగా నిబంధనా పూర్వకమైన ప్రేమ మరియు నమ్మకత్వం). దేవుడు కనికరముగలవాడు మరియు నమ్మదగినవాడు.
4. ప్రతి శుభాకాంక్షలలో తండ్రి మరియు కుమారుడు ప్రస్తావించబడ్డారు (1 థెస్సలొనీకయులలో వారు మునుపటి పదబంధంలో ప్రస్తావించబడ్డారు). వారు ఎల్లప్పుడూ వ్యాకరణపరంగా అనుసంధానించబడి ఉంటారు. నూ.ని రచయితలు నజరేయుడైన యేసు యొక్క పూర్తి దైవాన్ని నొక్కిచెప్పడానికి ఇది ఒక మార్గం. పా.ని లో యెహోవాను వర్ణింపజేసిన శీర్షికలు యేసు కొరకు వాడబడినవి (అనగా, ప్రభువు మరియు రక్షకుడు).

▣ **"తండియైన దేవుని నుండియు మన ప్రభువైన యేసుక్రీస్తునుండియు"** "కృప, కనికరము మరియు సమాధానము" ను అనుసరించే ప్రారంభ పదబంధానికి తండ్రి మరియు కుమారుడిని సమాన వ్యాకరణ సంబంధంలో అనుసంధానించే ఒక విభక్తి

(*అపో*, *apo*) ఉంది (చూ.  1 తిమోతి 1:2; తీతుకు1:4 మరియు 2 తిమోతి 1:2). ఇది యేసు దైవత్వాన్ని నొక్కి చెప్పడానికి పౌలు ఉపయోగించి ఒక పద్ధతి.

"తండ్రి" ఇక్కడ శారీరిక సంబంధమునుబట్టో లేక కాలక్రమానుసారమో ఉపయోగించబడదులేదు కానీ సన్నిహిత కుటుంబ సంబంధంగా ఉపయోగించబడింది. దేవుడు తనను తాను మానవాళికి వెల్లడిపరచుకోటానికి కుటుంబ నిబంధనలను ఎంచుకున్నాడు (చూ.  హోషేయా 2-3, ఇక్కడ దేవుడు తృష్ణ కలిగిన, నమ్మకమైన ప్రేమికుడిగా చూపించబడ్డాడు మరియు హోషేయా 11 లో ప్రేమగల తండ్రి మరియు తల్లిగా చూపించబడ్డాడు).

ప్రజలను కదిలించిన ప్రధాన అంశమో లేక గ్రీకు తత్వశాస్త్రం యొక్క మొదటి కారణమో కాదు, దైవత్వం యొక్క ప్రత్యక్షత క్రీస్తు యేసు తండ్రియే. దైవ ద్యోతకము ప్రధానముగా కదిలింపబడే శక్తి లేదా గ్రీకు తర్క శాస్త్రం యొక్క ప్రధమ నిబంధన కాదు గానీ, యేసు క్రీస్తు యొక్క తండ్రి. బైబిల్ మానవ-తార్కిక తత్వశాస్త్రం కాదు, కానీ దైవిక స్వీయ-బహిర్గతం, ఇది మానవ విశ్లేషణ ద్వారా కనుగొనలేని ద్యోతకం. 1 తిమోతి 1:2 వద్ద ప్రత్యేక అంశం: తండ్రి, SPECIAL TOPIC: FATHER ను చూడండి.

▣ **"ప్రభువు"** దేవుడు తన నిబంధనా నామమైన యెహోవాను మోషేకు నిర్గమ. 3:14లో తెలియజేశాడు. ఇది "ఉండాలి" అనే హిబ్రూ క్రియా నుండి వచ్చింది. దీనిని అలుసుగా తీసుకుని, పది ఆజ్ఞలలో ఒకదాని ఆచరణలో తప్పు జరుగకుండా ఉండాలని యూదులు లేఖనాలను చదివినప్పుడు, ఈ పవిత్ర నామాన్ని ఉచ్చరించడానికి భయపడేవారు (చూ.  నిర్గమ. 20:7; ద్వితీయో. 5:11). అందువలన వారు "భర్త, యజమాని, పతి, ప్రభువు" అని అర్థం వచ్చే *అడోన్* (*adon*)తో ప్రత్యామ్నాయం చేసారు. ఇది ప్రభువుగా యెహోవా యొక్క ఆంగ్ల అనువాదానికి మూలం. 2 తిమోతి 1:1 వద్ద ప్రత్యేక అంశం: దైవత్వమునకు ఉన్న పేర్లు, SPECIAL TOPIC: NAMES FOR DEITY ను చూడండి.

క్రొత్త నిబంధన రచయితలు యేసును "ప్రభువు" (*కురియోస్*, *kurios*) అని పిలిచినప్పుడు, వారు యేసు యొక్క దైవత్వాన్ని నొక్కిచెప్తున్నారు. ఈ ధృవీకరణ ప్రారంభ సంఘము యొక్క బాప్టిస్మల్ ఫార్ములా "యేసు ప్రభువు" గా మారింది, (చూ.  రోమా 10:9-13; ఫిలిప్పీ. 2:6-11).

## NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 1:3-14

**[3-5]నా ప్రార్థనలయందు యెడతెగక నిన్ను జ్ఞాపకము చేసుకొనుచు నీ కన్నీళ్లను తలచుకొని నాకు సంపూర్ణానందము కలుగుటకై నిన్ను చూడవలెనని రేయింబగలు అపేక్షించుచు నీయందున్న నిష్కపటమైన విశ్వాసమును జ్ఞాపకము చేసుకొని నా పితురాచారప్రకారము నిర్మలమైన మనస్సాక్షితో నేను సేవించుచున్న దేవుని యెడల కృతజ్ఞుడనై యున్నాను. ఆ విశ్వాసము మొదట నీ అవ్వయైన లోయిలోను నీ తల్లియైన యునికేలోను వసించెను. అది నీ దండు సహవసించుచున్నదని నేను రూఢియగా నమ్ముచున్నాను. [6]ఆ హేతువుచేత నా హస్త నిక్షేపణము వలన నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింప చేయవలెనని నీకు జ్ఞాపకము చేయుచున్నాను. [7]దేవుడు మనకు శక్తియు, ప్రేమయు, ఇంద్రియనిగ్రహమును గల ఆత్మను ఇచ్చెను కానీ పిరికితనము గల ఆత్మను నియ్యలేదు. [8]కాబట్టి నీవు మన ప్రభువు విషయమైన సాక్ష్యమును గూర్చి యైనను, ఆయన ఖైదీనైన నన్ను గూర్చియైనను సిగ్గుపడక, దేవుని శక్తిని బట్టి సువార్తనిమిత్తమైన శ్రమానుభవములో పాలివాడవై యుండుము. [9-10]మన క్రియలను బట్టి కాక తన స్వకీయసంకల్పమును బట్టియు, అనాదికాలముననే క్రీస్తు యేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసు**

మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలుపరచబడినదియునైన తన కృపను బట్టియు మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను.ఆ క్రీస్తుయేసు మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను. [11]ఆ సువార్త విషయమై నేను ప్రకటించువాడిగాను అపోస్తలుడుగాను బోధకుడనుగాను నియమింపబడితిని. [12]ఆ హేతువుచేత ఈ శ్రమలను అనుభవించుచున్నానుకాని నేను నమ్మినవాని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించినదానిని రాబోవుచున్న ఆ దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముచున్నాను. [13]క్రీస్తుయేసునందు ఉంచవలసిన విశ్వాస ప్రేమలు కలిగినవాడవై, నీయవు నావలన వినిన హితవాక్య ప్రమాణమును గైకొనుము. [14]నీకు అప్పగింపబడిన ఆ మంచి పదార్థములు మనలో నివసించు పరిశుద్ధాత్మవలన కాపాడుము.

**1:3 "దేవుని యెడల కృతజ్ఞుడనై యున్నాను"** లేఖ ప్రారంభంలో కృతజ్ఞతా ప్రార్థనను చేర్చడం పురాతన మధ్యధరా లేఖల యొక్క విలక్షణం. పౌలు సాధారణంగా ఈ పద్ధతిని అనుసరించాడు (చూ. రోమా 1:8; 1 కొరింథీ. 1:4; ఎఫెసీ. 1:15-16; ఫిలిప్పీ. 1:3-4; కొలస్సీ. 1:3-4; 1 థెస్స. 1:2; 2 థెస్స. 1:3; ఫిలేమోను 4).

▣ **"నా పితురాచారప్రకారము..... నేను సేవించుచున్న"** క్రైస్తవత్వం అనేది ప్రత్యేకమైనది మరియు పాత నిబంధనకు క్రొత్త విశ్వాసమని పౌలు గుర్తించుకున్నట్లు లేదు (చూ. అపోస్తలుల కార్యములు 24:14; 26:5-6,22; రోమా 4; 2 కొరింథీ. 11:22; మరియు ఫిలిప్పీ. 3:5). గలతి. 6:15-16 లో సంఘాన్ని వివరించడానికి అతను "దేవుని ఇశ్రాయేలునకు" అనే పా.ని శీర్షికను ఉపయోగించాడు. రోమా 2:28-29 లో అబ్రహాము యొక్క నిజమైన పిల్లలు విశ్వాసం ద్వారా నే కానీ జాతి సంతతికి చెందినవారు కాదని ఆయన నొక్కిచెప్పారు (రోమా 9:6). యూదుడు లేదు గ్రీకువాడు లేదు(చూ. రోమా 3:22; 1 కొరింథీ. 12:13; గలతి. 3:28; కొలస్సీ. 3:11)!

▣ **"నిర్మలమైన మనస్సాక్షితో"** 1 తిమోతి 1:5 వద్ద గమనికను చూడండి.

▣ **"జ్ఞాపకము"** పౌలు, తిమోతి జీవితాన్ని, కుటుంబమును మరియు పరిచర్యకొరకైన పిలుపును జ్ఞాపకముంచుకున్నాడు. 2 తిమోతి 1:3-6లో మ్నేయ (*mneia*) అనే పదాన్ని ఆయన నాలుగు విధాలుగా ఉపయోగించాడు.

1. 2 తిమోతి1:3 లో పౌలు తన ప్రార్థనలలో ఎడతెగక జ్ఞాపకము చేసుకొనుచున్నాడు.
2. 2 తిమోతి 1:4 లో కన్నీళ్లతో కూడిన ఎడబాటును తిమోతికి గుర్తు చేస్తూ నిర్దిష్ట రూపమును వాడాడు.
3. 2 తిమోతి 1:5 లో తిమోతికి తన కుటుంబం యొక్క హృదయపూర్వక విశ్వాసం గురించి గుర్తు చేయడానికి అతను ఒక సమ్మేళన రూపాన్ని (*హుపో, hupo* + *మ్నేయ, mneia*) ఉపయోగించాడు.
4. 2 తిమోతి 1:6 లో తిమోతికి తన పిలుపు మరియు పరిచర్యకు సన్నద్ధమైన విషయాన్ని గుర్తుచేసేందుకు (*అనా, ana* + *మ్నేయ, mneia*) అనే పదం యొక్క సమ్మేళన శబ్ద రూపాన్ని ఉపయోగించాడు.

మన జీవితాలను వెనక్కి తిరిగి చూసినప్పుడు దేవుని హస్తానాన్ని ప్రతి దశలో(కుటుంబ విశ్వాసం,వ్యక్తిగత విశ్వాసం, పిలుపు,పరిచర్య కొరకైన సిద్ధపాటు మరియు దైవికమైన స్నేహితులు మరియు గురువులు) చూడటానికి వేదాంతపరంగా సహాయంగాను మరియు ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**1:4** క్రీస్తు పరిచర్యలో పౌలుకు మరియు తిమోతికి అద్భుతమైన బంధం ఉంది. వారి స్నేహం పరిచర్య కోసం వారిని ప్రోత్సహించింది మరియు బలపరిచింది (చూ. 2 తిమోతి 4:9, 21).

**1:5 "నిష్కపటమైన విశ్వాసమును"** అక్షరాలా ఇది "వేషధారణ లేనిది." ఇది "స్వచ్ఛమైన విశ్వాసం" అనే అర్థంలో ఉపయోగించబడింది (చూ. 1 తిమోతి 1:5).

◙ **"నీ యందు"** ఇది జుడాయిజం (తిమోతి అమ్మమ్మను మరియు బహుశా తల్లిని) లేదా క్రైస్తవ మతం (తిమోతి మార్పిడిని) సూచిస్తుందా అనేది సందర్భం (3:15 అలాగే అపోస్తలుల కార్యములు 16:1) నుండి అనిశ్చితం. ఇది స్పష్టంగా యెహోవా (YHWH) మరియు అతని రక్షణ ప్రణాళికపై విశ్వాసాన్ని సూచిస్తుంది (1 తిమోతి 4:10 వద్ద ప్రత్యేక అంశం చూడండి).

| | |
|---|---|
| **NASB** | **"ఇది నీలో కూడా ఉందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను"** |
| **NKJV** | **"నీలో కూడా ఉందని నేను ఒప్పించబడ్డాను"** |
| **NRSV** | **"నాకు ఖచ్చితంగా తెలుసు, నీలో నివసిస్తుంది"** |
| **TEV** | **"నీకు కూడా ఇది ఉందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను"** |
| **NJB** | **"నీలో కూడా నివసిస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను"** |

ఇది ఖచ్చితమైన నిశ్చయాత్మక సూచిక. గ్రీకులో ఈ పదబంధం తిమోతి జీవితం మరియు పరిచర్యలో ఆత్మ పనిపై నిరంతర విశ్వాసం యొక్క బలమైన నిశ్చిత (చూ. ఫిలిప్పి. 1:6).

**1:6 "ప్రజ్వలింప చేయవలెనని"** ఇది ప్రస్తుత క్రియాశీల సూచిక. మంట ఆరిపోకుండా, గాలి విసిరి తిరిగి పుంజుకోవటానికి చేసే ప్రయత్నాలు కొనసాగవలసిన అవసరాన్ని సూచిస్తుంది (2 తిమోతి 2:1 వద్ద ప్రత్యేక అంశం: నిబంధన, SPECIAL TOPIC: COVENANT ను చూడండి). తిమోతి దేవుని పిలుపు మరియు బహుమతి యొక్క మంటను తక్కువగా మండిస్తున్నాడని కాదు కానీ అతని ప్రస్తుత నియామకం వంటి క్లిష్ట పరిస్థితులలో, అతను దేవుని మునుపటి పిలుపు మరియు సన్నద్ధత నుండి బలం తీసుకోవాలని దీని అర్థం.

◙ **"దేవుని బహుమానం"** "బహుమానం" అనే పదానికి వేర్లు (*ఖరిస్మా*, *charisma*), ఇది "కృప" (*ఖారిస్*, *charis*) నుండి తీయబడింది. ఇది పరిశుద్ధాత్మను సూచిస్తుండవచ్చు లేక ఈ సందర్భము ప్రకారం పరిచర్య వరాలను సూచించవచ్చు. ప్రతి విశ్వాసికి మానవాతీత బహుమతి లేదా పరిచర్యకు బహుమతులు ఉంటాయి (1 కొరింథీ. 12:7, 11, 18). తిమోతి బహుమతిని పౌలు మరియు అతని సొంత సంఘము గుర్తించింది (చూ. 1 తిమోతి 4:14).

◙ **"నా హస్త నిక్షేపణము"** ఇది "అపోస్తలికత్వ వారసత్వం" కు రుజువు వచనం కాదు ఇది. 1 తిమోతి 4:14 వద్ద పూర్తి గమనిక చూడండి. చేతుల మీద వేయడం అనేది అనేక కారణాల వలన బైబిల్లో ఉపయోగించబడింది. 1 తిమోతి 4:14 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

**1:7 "గల ఆత్మను నియ్యలేదు"** నూ.ని యొక్క పురాతన గ్రీకు గ్రంథాలు అన్ని పెద్ద అక్షరాలలో (అన్సియల్స్) వ్రాయబడ్డాయి, కాబట్టి ఆధునిక అనువాదాలలో క్యాపిటలైజేషన్ అనేది వ్యాఖ్యానం. గ్రీకు వచనంలో నిశ్చితమైన అధికరణం లేదు. చిన్న "s" కొరకు నూ.ని సమాంతరాలు ఉన్నాయి (చూ. రోమా 8:15; 1 కొరింథీ. 2:12) కానీ ఈ రెండు సందర్భాలలో పరిశుద్ధాత్మ గూర్చి ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. చాలా ఆధునిక అనువాదాలలో (అవేవనగా, KJV, ASV, NKJV, NASB, RSV, NRSV, NEB, REB మరియు NIV) "ఒక ఆత్మ…"అని ఉంది. అయినప్పటికీ, ఇతరులు పరిశుద్ధాత్మను ఇక్కడ సూచిస్తున్నారని అనుకుంటారు (చూ. TEV, NJB మరియు విలియం యొక్క నూ.ని అనువాదం). వాస్తవానికి ఇది ఉద్దేశపూర్వక అస్పష్టత కావచ్చు (చూ. NEB మరియు NJB).

దేవుడు ప్రతి విశ్వాసికి గొప్ప బహుమతి, ఆత్మను ఇచ్చాడు, అలాగే పరిచర్య కోసం ఆధ్యాత్మిక బహుమతి (లు) ఇచ్చాడు, కానీ సేవ చేయడానికి, పంచుకోవడానికి, వెళ్ళడానికి, క్రీస్తులాగ ఉండటానికి ధైర్యమైన మరియు శక్తివంతమైన కోరికను కూడా ఇచ్చాడు.

Robert Girdlestone, *సినోనిమ్స్ ఆఫ్ ద ఓల్డ్ టెస్మెంట్* (*Synonyms of the Old Testament*)లో నూ.ని లో "ఆత్మ" అనే పదం యొక్క ఉపయోగాల గురించి ఆశక్తికరమైన చర్చను కలిగి ఉన్నారు (పేజీలు 61-63).

1. అపవిత్ర ఆత్మ
2. మనుష్య ఆత్మ
3. పరిశుద్ధ ఆత్మ
4. మానవ ఆత్మలలో మరియు ఆత్మ ద్వారా ఉత్పత్తి చేసే విషయాలు
   a. "దాస్యపు ఆత్మ" వర్సెస్ "దత్తపుత్రాత్మ," రోమా 8:15
   b. "సాత్వీకమైన ఆత్మ," 1 కొరింథీ. 4:21
   c. "విశ్వాసం యొక్క ఆత్మ," 2 కొరింథీ. 4:13
   d. "తన్ను తెలుసుకొనుటకు జ్ఞానమును ప్రత్యక్షతగల ఆత్మ," ఎఫెసీ. 1:17
   e. "పిరికితనం గల ఆత్మ కాదు" వర్సెస్ "శక్తియు, ప్రేమయు, ఇంద్రియనిగ్రహమును గల ఆత్మ," 2 తిమోతి 1:17
   f. "సత్య స్వరూపమైన ఆత్మ" వర్సెస్ "భ్రమపరచు ఆత్మ," 1 యోహాను 4:6

**NASB, NJB** **"ధైర్యము లేని ఆత్మ"**

**NKJV** **"భయముగల ఆత్మ"**

**NRSV** **"పిరికితనంగల ఆత్మ"**

**TEV** **"ఆత్మ.....మనలను పిరికివారిగా చెయ్యదు"**

దేవుని బహుమతికి ఒక ప్రతికూల మరియు మూడు సానుకూల అంశాలు ఉన్నాయి.

**NASB** **"క్రమశిక్షణ"**

**NKJV** **“మంచి మనస్సు”**

**NRSV** **“స్వీయ క్రమశిక్షణ”**

**TEV, NJB** **“స్వీయ నియంత్రణ”**

1 తిమోతి 3:2లో పూర్తి గమనికను చూడండి.

**1:8-14** ఇది గ్రీకులో ఒకే వాక్యం.

**1:8 “సిగ్గుపడక”** ఈ మొదటి అధ్యాయంలో ఇది ఒక ముఖ్య పదబంధం (చూ. 2 తిమోతి 1:8, 12, 16 మార్కు 8:38; రోమా 1:16 కూడా గమనించండి). ఇక్కడ దాని వ్యాకరణ రూపం అనిశ్చిత నిష్క్రియాత్మకము (డిపోనెంట్) సంభావనార్ధకము; తిమోతి సిగ్గుపడ్డాడని ఇది సూచించటం లేదు కానీ సిగ్గుపడటం ప్రారంభించవద్దని ఒక ఉపదేశము.

పాపం సమస్యలను, నీతి ఆశీర్వాదాలను తెచ్చే పా.ని భావనను పౌలు సూచిస్తూ ఉండవచ్చు(చూ. ద్వితీయోపదేశకాండము 27-28; యోబు, కీర్తన 73). పౌలు పాపం కోసం కాదు, క్రీస్తు కోసం శ్రమపడ్డాడు.

▣ **“సాక్ష్యమును గూర్చి యైనను, ఆయన ఖైదీనైన నన్ను గూర్చియైనను”** క్రీస్తు శ్రమలను బోధించటం కొనసాగించమని పౌలు తిమోతికి ఉపదేశించాడు (చూ. ఆది. 3:15; యెషయా 53; అపోస్తలుల కార్యములు 3:18; 26:23) మరియు పౌలును సువార్త యొక్క ఆధ్యాత్మిక ఖైదీగా మరియు సువార్త కారణంగా భౌతిక ఖైదీగా గుర్తించడం! ఎంత వెల చెల్లించవలసి వచ్చినా లేదా పరిణామాలు ఎలా ఉన్నా వాటితో సంబంధం లేకుండా సువార్తను ప్రకటించండి (చూ. గలతి. 4:17; 2 కొరింథీ. 4:7-12; 6:3-10; 11:23-29)!

▣ **“పాలివాడవై యుండుము”** క్రీస్తు మరణంలో (చూ. రోమా. 6; గలతి. 2:20) మరియు శ్రమలలో (చూ. రోమా 8:17; 2 కొరింథీ. 1:5; ఫిలిప్పీ. 3:10; 1 పేతురు 4:13 లో కూడా) విశ్వాసులు సన్నిహితంగా గుర్తించబడటం అనే పౌలు వేదాంతశాస్త్రం కారణంగా పౌలు తరచుగా విభక్తి సిన్ (*syn*) ఉపయోగించి కొత్త గ్రీకు పదాలను రూపొందించాడు, దీని అర్థం “ఉమ్మడిగా పాల్గొనడం.”

1. నాతో కూడా శ్రమలో (1:8 మరియు 2:3)
2. ఆయనతోకూడా చనిపోయినవారమై (2:11)
3. ఆయనతోకూడా బ్రతుకుదుము (2:11)
4. ఆయనతోకూడా ఏలుదుము (2:11)

▣ **“సువార్తనిమిత్తమైన శ్రమానుభవము”** ఇది అనిశ్చిత క్రియాశీల ఆదేశము (చూ. 2 తిమోతి 2:3, 9; 4:5; రోమా. 8:17; 1 పేతురు 3:14; 4:12-19). ఈ పదబంధానికి కీలకం “సువార్త కోసం,” మన స్వంత చెడు కాదు (చూ. 1 పేతురు 2:15-16). ఆధునిక క్రైస్తవులు సువార్త కోసం శ్రమపడటం కట్టుబాటు అని గుర్తించాలి, మినహాయింపుగా కాదు (మత్త. 5:10-12; యోహాను

15:18-21; 16:1-2; 17:14; అపోస్తలుల కార్యములు 14:22; రోమా 5:3-4; 2 కొరింథీ. 4:16-18; 6:4-10; 11:23-28; ఫిలిప్పీ. 1:29; 1 థెస్స. 3:3; 2 తిమోతి 3:12; యాకోబు 1:2-4).

**ప్రత్యేక అంశం: క్రైస్తవులు ఎందుకు శ్రమలు అనుభవిస్తారు (SPECIAL TOPIC: WHY DO CHRISTIANS SUFFER?)**

## ప్రత్యేక అంశము : క్రైస్తవులు ఎందుకు శ్రమపడతారు?

1. వ్యక్తిగత పాపము వలన (తాత్కాలిక తీర్పు). అలాగని ప్రతి సమస్య మరియు పరిస్థితులు పాపము యొక్క ఫలము అని భావించలేము (చూ. యోబు ; కీర్తన 73; లూకా 14:1-5; నెహెమ్యా 9; యోహాను 9; అపోస్తలుల కార్యములు 5:1-11; 1 కొరింథీ. 11:29-30; గలతి. 6:7).
2. క్రీస్తు పోలిక అభివృధి కొరకు. మానవ రీతిలో చెప్పాలి అంటే, యేసు కూడా పరిపక్వం చెందవలసి వచ్చింది, అలగే అయన శిష్యులు కూడా (చూ. రోమా 5:3-4, 8:28-29; 2 కొరింథీ. 12:7-10; ఫిలిప్పీ. 3:10; హెబ్రీ. 12:5-12; యాకోబు 1:2-4; 1 పేతురు 1:7).
3. శక్తివంతం మరియు ప్రభావంతమైన సాక్ష్యమును అభివృద్ధి చేయుటకు (చూ. మత్తయి 5:10-12; యోహాను 15:18-22; 1 పేతురు 2:18-21, 3:13-17).
4. ఈ క్రొత్త యుగము యొక్క పురిటినొప్పులకు సూచనగా (చూ. మత్తయి 24:6; మార్కు 13:8).

ఈ పడిపోయిన ప్రపంచము యొక్క పక్షపతము మరియు చెడుతనమును అదిగమించుటకు నాకు సహాయపడిన రెండు పుస్తకములు ఏమనగా Hannah Whithall Smith, *ద క్రిష్టియన్స్ సీక్రెట్ ఆఫ్ ఎ హ్యాప్పీలైఫ్* (*The Christian's Secret of a Happy Life* ) మరియు John W. Wenham, *ద గుడ్నెస్ ఆఫ్ గాడ్* (*The Goodness of God*).

ప్రతిసారి సమస్యలు మరియు శ్రమలు దేవుని కోపమునకు లేదా త్రునికరణకు సూచనా కాదు అని విశ్వాసులు గ్రహించాలి. పడిపోయిన లోకములో చెడు సంఘటనలు విశ్వాసులకు కూడా సంభవిస్తాయి (చూ. 1 పేతురు 4:12-19). దేవుని వాగ్దానములు మరియు తననితాను మరణమునకు సమర్పించుకున్న క్రీస్తుని కార్యము దేవుని ప్రేమకు నిదర్శనం (చూ. రోమా 5:8). స్వల్పకాలిక సంఘటనలుపై లేఖనములు పై చేయి కలిగియుండాలి!

Copyright © 2014 Bible Lessons International

**1:9 "మనలను రక్షించి, మనలను పిలిచినవాడు" ఇవి రెండూ** అనిశ్చిత క్రియాశీల అసమాపకములు "మరియు" (*ఖాయ్, kai*) తో కలపబడ్డాయి. దేవుని సార్వభౌమత్వాన్ని (ఎన్నిక) సూచిస్తూ, రోమా 8:29:30 లో "పిలుపు" అనునది "రక్షణ" కు ముందు వచ్చింది, కానీ ఇక్కడ పిలుపు పరిచర్యను సూచిస్తుంది (పిలుపుతో పిలవబడ్డారు, చూ. 2 తిమోతి 1:6-8 మరియు 2 తిమోతి 1:9 వద్ద ప్రత్యేక అంశం).

ఇశ్రాయేలుకు ఉపయోగించిన పా.ని యొక్క ఒడంబడిక భాషకు సమానమైన నూ.ని ఇది. యేసును నమ్మినవారు దేవుని నిబంధనా ప్రజలు.

**ప్రత్యేక అంశము: రక్షణకు వాడబడే గ్రేకు క్రియా పదములు (SPECIAL TOPIC: GREEK VERB TENSES USED FOR SALVATION)**

## ప్రత్యేక అంశము : రక్షణకు వాడబడే గ్రేకు క్రియా పదములు

రక్షణ అనేది ఉత్పత్తి ఫలితం కాదు గాని, క్రీస్తులో దేవునితో అనుదినం కలిగియుండే అనుబంధము. ఒకడు క్రీస్తుని నమ్ముటతో ఇది సంపూర్ణం కాదు గాని, ప్రారంభించబడుతుంది మాత్రమే (ఒక ద్వారం మరియు ఆ తరువాత మార్గము, చూ. మత్తయి 7:13-14)! ఇది ఒక అగ్నిప్రమాద భీమా లేదా పరలోకమునకు ప్రవేశము కాదు గాని, క్రీస్తు పోలికలోనికి మారుతూ అభివృద్ధిచెందే జీవితము (చూ. రోమా 8:28-29; 2 కొరింథీ. 3:18; 7:1; గలతి. 4:19; ఎఫేసీ. 1:4; 4:13; 1 థెస్స. 3:13; 4:3,7; 5:23; 1 పేతురు 1:15). మాకు అమెరికాలో ఒక సామెత ఉంది, ఒక జంట వారు కలిసి జీవించేకొలది, వారు మరింత ఒకేరీతిగా మారడము చెందుతారు. ఇది రక్షణ యొక్క గురి!

రక్షణ ఒక ముగించబడిన పని (అనిశ్చిత తధర్మము)

- అపోస్తలుల కార్యములు 15:11
- రోమా 8:24
- 2 తిమోతి 1:9
- తీతుకు 3:5
- రోమా 13:11 (ముగించబడిన దానిని జరగబోవు దని దృష్టికోణంలో కలుపుతుంది)

రక్షణ ఇంక ప్రస్తుతం ఉన్నదిగా (పరిపూర్ణముగా)

- ఎఫెసీయులకు 2:5,8

రక్షణ ఇంక కొనసాగే ప్రక్రియగా (వర్తమానములో)

- 1 కొరింథీయులకు 1:18; 15:2
- 2 కొరింథీయులకు 2:15
- 1 పేతురు 3:21

రక్షణ భవిష్యత్తులో సంగ్రహించే కార్యం (క్రియా కాలముగా లేక సంర్భముగా భవిష్యత్తులో)

- రోమా 5:9,10; 10:9,13
- 1 కొరింథీయులకు 3:15; 5:5
- ఫిలిప్పీయులకు 1:28
- 1 థెస్సలోనీయులకు 5:8-9
- హెబ్రీయులకు 1:14; 9:28

- 1 పేతురు 1:5

అందునుబట్టి, రక్షణ మొదటిగా తీసుకుని విశ్వాస నిర్ణయముతో ప్రారంభము అవుతుంది (చూ. యోహాను1:12; 3:16; రోమా 10:9-13), కానీ ఇది జీవనశైలి విశ్వాసముతో ప్రారంభము కావాలి (చూ. రోమా 8:29; గలతి. 2:19-20; ఎఫెసీ. 1:4; 2:10), అది ఒకరోజు కన్నులుముందు ప్రత్యక్షమవుతుంది (చూ. 1 యోహాను 3:2). ఈ చివరి దశనే మహిమపొందుకోవడముగా పిలువబడుతుంది (చూ. రోమా 8:28-30). ఈ రీతిగా దీనిని వివరించవచ్చు

1. తొలిదశ రక్షణ – నీతిమంతులుగా మారడం (పాపపు శిక్షనుండి రక్షణ పొందడము)
2. అభివృధిచెందే రక్షణ (పాపము యొక్క శక్తి నుండి రక్షణ పొందడము)
3. చివరి రక్షణ (పాపము యొక్క ఉనికి నుండి రక్షణ పొందడము)

Copyright © 2014 Bible Lessons International

▣ "**పరిశుద్ధమైన పిలుపుతో**" ఇది దేవుడు పరిశుద్ధుడు అని సూచిస్తుంది, బహుశా ఈ సందర్భములో ఇది పరిశుద్ధ నిబంధనా ప్రజల పట్ల దేవుని చిత్తాన్ని సూచిస్తుంది. "ఆయన రూపంలో చేసుకున్న" (చూ. ఆది. 1:26-27) ప్రజల పట్ల అయన చిత్తం, ఈ ప్రపంచానికి తన రుపాన్ని ప్రతిబింబించాలని (చూ. ఆది. 12:3; నిర్గమ. 19:5-6)! ఆదికాండము 3లో ఆదాము మరియు అవ్వ తిరుగుబాటు చేసి కోల్పోయిన దేవుని రూపాన్ని మెస్సీయ పని పునరుద్ధరించింది. క్రైస్తవ్యం యొక్క లక్ష్యం క్రీస్తుస్వారూప్యం (చూ. రోమా 8:29; గలతి. 4:19; ఎఫెసీ. 1:4).

ప్రత్యేక అంశం: పిలువబడ్డాము (SPECIAL TOPIC: CALLED)

## ప్రత్యేక అంశము : పిలువబడ్డాము

విశ్వాసుల పిలుపు, ఎన్నిక మరియు వారిని ఆకర్షించుటలో ప్రతిసారి దేవుడు చొరవ తీసుకుంటారు (చూ. యోహాను 6:44,65; 15:16; 1 కొరింథీ. 1:1-2; ఎఫెసీ. 1:4-5,11). "పిలుపు" అనేక వేదాంతపరమైన కోణముల్లో వాడబడింది.

A. పాతనిబంధనలో "దేవుని నామమను పిలవడము" అనేది ఎప్పుడు ఆరాధన సందర్భంగా వాడబడేది (చూ. ఆది. 4:26; 12:8; 21:33; 26:25; నిర్గమ. 34:5).

B. ఆత్మ యొక్క ఒప్పుకోలు మరియు క్రీస్తు సంపూర్ణం చేసిన కార్యము బట్టి దేవుడు పాపులను కృప ద్వారా (అనగా, నిర్గమ. 34:6-7) రక్షణ కొరకు పిలచియున్నాడు (అనగా, *క్లేటోస్* (*klētos*), చూ. రోమా 1:6-7; 9:24, ఇది వేదాంతపరమముగా 1 కొరింథీ. 1:1-2 మరియు 2 తిమోతి 1:9; 2 పేతురు 1:10నకు సామరస్యము కలిగియున్నది).

C. పాపులు రక్షణ పొందుటకు ప్రభువుని నామముని పిలిచెదరు (అనగా, *ఎపికాలియో (epikaleō)*, చూ. అపోస్తలుల కార్యములు 2:21; 22:16; రోమా 10:9-13). ఈ వాక్యము యూదుల ఆరాధనలో ఒక జాతీయముగా వాడబడేది.

D. ఆపద మరియు కష్ట కాలములో విశ్వాసులు అయన పేరును పిలిచేదరు (అనగా, అపోస్తలుల కార్యములు 7:59).

E. క్రీస్తును పోలిన జీవితములను జీవించుట కొరకు విశ్వాసులు పిలువాబడ్డారు (అనగా, *క్లెసిస్* (*klēsis*), చూ. 1 కొరింథీ. 1:26; 7:20; ఎఫెసీ. 4:1; ఫిలిప్పీ. 3:14; 2 థెస్స. 1:11; 2 తిమోతి 1:9).

F. విశ్వాసులు పరిచర్య బాధ్యతులు కొరకు పిలువబడ్డారు (చూ. అపోస్తలుల కార్యములు 13:2; 1 కొరింథీ. 12:4-7; ఎఫెసీ. 4:1).

Copyright © 2014 Bible Lessons International

▣ **"మన క్రియలను బట్టి కాక"** అపోస్తలుల కార్యములు 15 మరియు గలతీయుల పుస్తకానికి పౌలు ఇచ్చిన ప్రధాన ఉపన్యాసం ఇది. కాపరిత్వ లేఖలలో అబద్ద బోధకులకు యూదుల నీతి క్రియా మనస్తత్వం ఉంది. నీతి క్రియలను తిరస్కరించడం పౌలు రచనలలో పునరావృతమయ్యే అంశం (చూ. రోమా 3:20; 27-28; 4:4-5; 8; 9:11; గలతి. 2:16; 3:11; ఎఫెసీ. 2:8-9; ఫిలిప్పీ. 3:9; 2 తిమోతి 1:9; తీతుకు 3:5).

▣ **"స్వకీయసంకల్పమును మరియు కృపను బట్టియు"** దేవుని చిత్తాన్ని మరియు స్వభావాన్ని వేరు చేయలేము. ఆయన తను ఎవరో దాని ఆధారంగా పడిపోయిన మానవజాతి తరపున పనిచేశాడు (చూ. ఎఫెసీ. 1:4-5, 11). సువార్త తండ్రి హృదయాన్ని, కుమారుడి ప్రేమపూర్వక క్రియలను మరియు ఆత్మ యొక్క శక్తిని ప్రతిబింబిస్తుంది. రక్షణ అనేది దేవుని ఆలోచన, దేవుని దీక్ష మరియు దేవుని సదుపాయం!

▣ **"అనాదికాలముననే క్రీస్తు యేసునందు మనకు అనుగ్రహింపబడినది"** సువార్త "ప్రణాళిక బి" కాదు. ఆయన రూపంలో ఆయనతో సహవాసం కొరకు చేయబడి, పడిపోయిన మానవాళిని రక్షించటం అనేది దేవుని నిత్య ప్రణాళిక. ఆదికాండము 3 మానవజాతి తిరుగుబాటును నమోదు చేసినట్లుగా, దేవుని వాగ్దానం మరియు ప్రణాళికను కూడా నమోదు చేస్తుంది (చూ. ఆది. 3:15; రోమా 16:25-26; ఎఫెసీ. 2:11-3:13, 1 తిమోతి 4:10 వద్ద ప్రత్యేక అంశం చూడండి).

క్రీస్తు ద్వారా నిశ్చయించిన ఈ సంకల్పమును అపొస్తలుల ఉపన్యాసాలలో తరచుగా సూచిస్తారు (చూ. అపోస్తలుల కార్యములు 2:23; 3:18; 4:28; 13:29 అలాగే లూకా 22:20, మార్కు 10:45 లోని యేసు మాటలలో). ఇది బహుశా తీతుకు 1:2 (తీతుకు 1:2 వద్ద ప్రత్యేక అంశం: నిత్యత్వం చూడండి) మరియు ప్రకటన 13:8లో సూచించబడింది. ప్రపంచ విముక్తి యొక్క దేవుని ప్రణాళికలో ఇశ్రాయేలు మొదటి దశ మాత్రమే (చూ. ఆది. 12:3; నిర్గమ.19:5-6). పాపాత్మకమైన మానవత్వానికి ఎల్లప్పుడూ మెస్సీయ మాత్రమే ఆశ!

**1:10 "ప్రత్యక్షతవలన"** *ఎపిఫనీ* (*epiphany*) అనే ఈ పదం క్రీస్తు మొదటి రాకడను సూచిస్తుంది (చూ. 1 తిమోతి 6:14; తీతుకు 2:11), కానీ తిమోతి 4:1 మరియు తీతుకు 2:13లో అదే పదం రెండవ రాకడను సూచిస్తుంది. తీతుకు 2:13 వద్ద ప్రత్యేక అంశం: క్రీస్తు రెండవ రాకడ యొక్క నూ.ని పదాలు చూడండి.

▣ **"క్రీస్తు యేసను మన రక్షకుని"** రక్షకుడు అనేది పా.నిలో యెహోవా (YHWH) కొరకు వాడబడిన శీర్షిక (చూ. కీర్తనలు 106:21; యెషయ 43:3,11,15,21; 49:26; 60:16; 63:8; హోషేయా 13:4; లూకా 1:47). NT లో ఇది యేసుకు దేవుని మెస్సీయగా ఆపాదించబడింది (చూ. లూకా 2:11; యోహాను 4:42; 13:23; ఎఫెసీ. 5:23; ఫిలిప్పీ.3:20; 1 యోహాను 4:14).

కాపరిత్వ లేఖలలో మాత్రమే తండ్రియైన దేవునికి మరియు దేవుని కుమారునికి, ఇద్దరికీ దగ్గరగా ఉన్న రెండు శీర్షికలను ఉపయోగించారు

A. దేవుడు
   1. మన రక్షకుడైన దేవుడు (1 తిమోతి 1:1)
   2. మన రక్షకుడైన దేవుడు (1 తిమోతి 2:3)
   3. మనుష్యులందరికి దేవుడు (1 తిమోతి 4:10)
   4. మన రక్షకుడైన దేవుడు (తీతుకు 1:3)
   5. మన రక్షకుడైన దేవుడు (తీతుకు 2:10)
   6. మన రక్షకుడైన దేవుడు (తీతుకు 3:4)

B. క్రీస్తు
   1. క్రీస్తు యేసును మన రక్షకుని (2 తిమోతి 1:10)
   2. మన రక్షకుడైన క్రీస్తు యేసు (తీతుకు 1:4)
   3. మహా దేవుడును, మన రక్షకుడునైన యేసు క్రీస్తు (తీతుకు 2:13)
   4. మన రక్షకుడైన యేసు క్రీస్తు (తీతుకు 3:6)
   5. మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు (1 పేతురు 1:11)
   6. మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు (2 పేతురు 2:20)
   7. మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు (2 పేతురు 3:18)

అరవైల మధ్య వ్రాయబడిన కాపరిత్వ లేఖలలో, దేవుడు మరియు రక్షకుడని రోమన్ చక్రవర్తి చేసిన వాదనలకు వ్యతిరేకంగా స్పందించారు (అలాగే రహస్య మతాలలో ఈ శీర్షికల ఉపయోగం జరిగింది). క్రైస్తవులకు ఈ బిరుదులు యెహోవాకు మరియు అతని మెస్సీయ కోసం కేటాయించబడ్డాయి.

▣ **"మరణమును నిరర్థకము చేసినవాడు"**క్రింద ఉన్న ప్రత్యేక అంశం చూడండి.

ప్రత్యేక అంశం: శూన్యం మరియు కాళీ (*కటార్గియో*), SPECIAL TOPIC: NULL AND VOID (*KATARGEŌ*)

## ప్రత్యేక అంశము :శూన్యం మరియు కాళీ (*కటార్గియో*, *KATARGEŌ*)

ఇది (*కటార్గియో*, *katargeō*) పౌలు యొక్క ఇష్టమైన పదము. కనీసం ఇరవైఐయుదు సార్లు వాడబడింది మరియు దీనికి అనేక విధములైన భాష అర్థములు కలవు.

A. దీని ప్రాధమిక మూలపదము *అర్గోస్* (*argos*) , దానికి అర్ధము

1. క్రియరహితము
2. పనిలేకుండ
3. వాడబడని
4. ఉపయోగములేని
5. పనిచేయని

B. *కాటా* (*kata*) తో కూడిన సమ్మేళన పదము ఈ విధముగా సంబోధించుటలో ఉపయోగించారు

1. క్రియరహితము
2. పనికిరానితనము
3. రద్దు చేయబడినది
4. ఇంక విడువబడినది
5. ఇంక పూర్తిగా పనిచేయనిది

C. ఇది ఒకసారి లూకాలో ఫలములేకపోవుటకు వాడబడింది, అనగా నిరూపయోగము (చూ. లూకా 13:7)

D. పౌలు దీనిని అలంకరణ రూపములో రెండు ప్రాధమికముగా వాడెను

1. దేవుడు మానవాళికి ప్రతికూలమైన వాటిని నాశనం చేస్తున్నాడు
    a. మానవాళి పాపపు తత్వము – రోమా 6:6
    b. "విత్తనము" గూర్చి దేవుని వాగ్దానముతో మోషే ధర్మశాస్త్రము యొక్క బంధము – రోమా 4:14; గలతి. 3:17; 5:4, 11; ఎఫెసీ. 2:15
    c. ఆత్మీయ శక్తులు – 1 కొరింథీ. 15:24
    d. "ధర్మము లేని మనిషి" – 2 థెస్స. 2:8
    e. శారీరిక మరణము – 1 కొరింథీ. 15:26; 2 తిమోతి 1:10 (హెబ్రీ. 2:14)
2. దేవుడు పాత (నిబంధన)ను క్రొత్త నిబంధనతో స్థానము పూరించుట
    a. మోషే ధర్మశాస్త్రమునకు సంభందించిన విషయలు – రోమా 3:3,31; 4:14; 2 కొరింథీ. 3:7,11,13,14
    b. ధర్మశాస్త్రమునకు వాడబడిన వివాహము అనే పోలిక – రోమా 7:2,6
    c. ఈ యుగమునకు సంబంధించిన విషయములు – 1 కొరింథీ. 13:8,10,11
    d. ఈ శరీరము – 1 కొరింథీ. 6:13
    e. ఈ యుగ నాయకులు – 1 కొరింథీ. 1:28; 2:6

ఈ పదము అనేక రితులుగా తర్జుమాచేయబడింది, కానీ ఏదిఏమైన దాని ప్రధాన అర్ధము పనికిరాని, ఉపయోగము లేని, శూన్యము మరియు శూన్యం, వాడుకలేని, శక్తిలేని, కచితముగా ఉనికిలో లేని, పాడుచేయబడి లేదా అంతమొందించడం.

Copyright © 2014 Bible Lessons International

▣ **“జీవమును అక్షయతను వెలుగులోనికి తెచ్చెను”** కాపరిత్వ లేఖలలో చాలాసార్లు ఉపయోగించబడిన “జీవం” అనే పదం మరియు అది ఇచ్చే అర్థాలు

1. నిత్యజీవం (1 తిమోతి 1:16; 6:12; తీతుకు 1:2; 3:7)
2. వాస్తవమైన జీవం (1 తిమోతి 6:19)
3. యిప్పటి జీవము మరియు రాబోవు జీవము (1 తిమోతి 4:8)
4. క్రీస్తు యేసునందున్న జీవమునుగూర్చిన వాగ్దానము (2 తిమోతి 1:1)
5. క్రీస్తు ద్వారా అక్షయత మరియు జీవము (2 తిమోతి 1:10)

ఎప్పటికీ అంతం లేని, కొత్త యుగ జీవితాన్ని వ్యక్తీకరించడానికి కాపరిత్వ లేఖలలో రెండు సంబంధిత పదాలు ఉపయోగించబడ్డాయి

1. “చెడు” ఆల్ఫా ప్రివేటివ్ తో (2 తిమోతి 1:10; తీతుకు 2:7; రోమా 2:7; 1 కొరింథీ. 15:52-54)
2. “మరణం” ఆల్ఫా ప్రివేటివ్ తో (1 తిమోతి 6:16 మరియు 1 కొరింథీ. 15:53-54)

ప్రతి మానవుడు అక్షయ “ఆత్మ”ను కలిగి ఉన్నాడు అనే గ్రీకు భావన ఇది కాదు. విశ్వాసుల అక్షత క్రీస్తుపై వారి వ్యక్తిగత పశ్చాత్తాప విశ్వాసంతో ప్రారంభమవుతుంది. దేవుడు మాత్రమే అక్షతకి మూలం (చూ. 1 తిమోతి 1:17; 6:16). అయన దానిని క్రీస్తు ద్వారా ఉచితంగా ఇస్తున్నాడు (మరియు క్రీస్తు మాత్రమే).

▣ **“సువార్త వలన”** ఈ గ్రీకు పదం “శుభవార్త తెచ్చినందుకు ప్రతిఫలం” అని అర్థం. ఇది యేసు జీవితం, బోధనలు, మరణం మరియు పునరుత్థానం ద్వారా క్షమాపణ మరియు అంగీకారం అనే దేవుని అద్భుతమైన సందేశాన్ని క్రైస్తవ మతంలో ప్రత్యేకంగా సూచించడానికి వచ్చింది. తరువాత యేసు జీవితం గురించి రచించిన పుస్తకాలను వివరించడానికి ఉపయోగించే పదంగా మారింది (అనగా నాలుగు సువార్తలు). పాపులకొరకు దేవుని ప్రేమ మరియు సహాయంయొక్క శుభవార్త యేసు.

**1:11 “నియమింపబడితిని”** ఇది అనిశ్చిత నిష్క్రియాత్మక నిశ్చయార్థకము. ఈ వచనంలో పౌలు దేవుడు ఇచ్చిన బహుమతులు మరియు సువార్తకు సంబంధించిన పనులను నొక్కి చెబుతున్నాడు (చూ. 1 తిమోతి 2:7).

▣ **“ఒక బోధకుడు”** ఇది ఒక పని (చూ. TEV) కానీ వరం కాదు, బోధన ఎప్పుడూ వరాల జాబితాలో చేర్చబడలేదు, కానీ ఒక కోణంలో అన్ని నాయకత్వ వరాలలో కీలకమైన అంశం (చూ. ఎఫెసీ. 4:11). ఈ నామవాచకము, *కెరుస్సో* (*kērussō*) అనే క్రియ నుండి వచ్చింది, బహిరంగంగా చాటించడం లేక ప్రకటించడం అని దీని అర్థం. అపోస్తలుల కార్యముల పుస్తకములో నమోదుచేయబడిన పౌలు మరియు పేతురు బోధనలలో అపోస్తలికత్వ బోధనా (*కెరిగ్మా*, *kērygma*) భావనను సూచిస్తుంది. 2 తిమోతి 3:15 వద్ద ప్రత్యేక అంశం: ప్రారంభ సంఘము యొక్క *కెరిగ్మా* (*kērygma*)ను చూడండి.

▣ **“అపోస్తలుడుగాను”** “అపోస్తలుడు” అనునది *ఆపేస్టేల్లో* (*apestello*) అనే ఒక గ్రీకు పదం నుండి వచ్చింది, దీని అర్థం “పంపబడెను.” యేసు తన శిష్యులలో పన్నెండు మందిని తనతో ఉండటానికి ఒక ప్రత్యేక ఉద్దేశ్యముతో ఎన్నుకుని వారిని “అపోస్తలులు” అని పిలిచాడు (చూ. లూకా 6:13). క్రియా రూపం యేసు తండ్రి నుండి పంపబడినందుకు తరచుగా ఉపయోగించబడింది (చూ. మత్తయి. 10:40; 15:24; మార్కు 9:37; లూకా 9:48; యోహాను 4:34; 5:24,30,36,37,38;

6:29,38,39,40,57; 7:29; 8:42; 10:36; 11:42; 17:3,3,18,21,23,25; 20:21). యూదా వర్గాలలో, ఈ పదం "రాయబారి" మాదిరిగా మరొకరి అధికారిక ప్రతినిధిగా పంపబడ్డారు అనుటకు ఉపయోగించబడింది.

ఈ పదానికి ప్రత్యేక అధికారిక అర్థం ఉంది. ఇది క్రీస్తు తన భౌతిక జీవితం మరియు పరిచర్యలో తెలిసినవారి కొరకు ఉపయోగించబడింది (చూ. అపోస్తలుల కార్యములు 1:21-26). పౌలు తను కూడా యేసును దమస్కుకు వెళ్లే మార్గదర్శనములో మరియు పిలుపులో చూశానని నొక్కి చెప్పాడు (చూ. అపోస్తలుల కార్యములు 9). యేసు భౌతికజీవితంలో జరిగిన సంఘటనలు, బోధనలు మరియు అద్భుతాలను నమోదు చేయడానికి మరియు వివరించడానికి ఈ మనుష్యులను ప్రత్యేకంగా పిలువబడి మరియు ఆత్మ చేత సిద్ధపరచబడ్డారు.

సంఘంలో కొనసాగుతున్న వరాల వినియోగాన్ని సూచిస్తూ ఈ పదం వాడబడింది (చూ. 1 కొరింథీ. 12: 28; అపోస్తలుల కార్యములు 9). వారి ఖచ్చితమైన పనితీరు ఎప్పుడూ పేర్కొనబడలేదు; ఇది క్రొత్త ప్రాంతాలలో లేదా ప్రాంతీయ నాయకత్వంలో సంఘం కట్టబడటం అయిఉండవచ్చు (చూ. అపోస్తలుల కార్యములు 14:4,14; 18:5; 1 కొరింథీ. 4:9; గలతి. 1:19; ఫిలిప్పీ. 2:25; 1 థెస్స. 2:6).

▣ "**బోధకుడుగాను**" ఇది అపోస్తలుల కార్యములు 13:1, రోమా 12:6-7; 1 కొరింథీ.12:28; మరియు యాకోబు 3లో ఆధ్యాత్మిక వరాల జాబితాలో చేర్చబడింది. ఎఫెస్సీ. 4:11 మరియు 1తిమోతి 3:2; 2 తిమోతి 2:24 లో కాపరి అనే బహుమానముతో జతపరచబడింది. ఈ బహుమానం ఒంటరిగా వాడబడినప్పుడు, క్రొత్తగా దేవునిని నమ్ముకొనిన వారి శిక్షణను సూచిస్తుంది, కాని కాపారితో అనుసంధానించబడినప్పుడు అది సిద్ధాంతంలో విశ్వాసుల శిక్షణను సూచిస్తుంది (చూ. 2 తిమోతి 2:15; 3:16-17).

KJV మరియు NKJV "అన్యజనులకు" అనే అదనపు పదాన్ని కలిగి ఉన్నాయి. ఇది గ్రీకు అన్సియల్ మాన్యుస్క్రిప్ట్స్ א* మరియు A లలో సంభవించదు, కాని ఇది MSS $א^2$, C, D, F, G మరియు ఇతర పురాతన గ్రంథాలలో సంభవిస్తుంది. ఇది 1 తిమోతి 2:7లో సంభవించింది, బహుశా ఇది ప్రారంభ లేఖరుల చేరిక. UBS[4] దాని మినహాయింపుకు "B" రేటింగ్ ఇచ్చింది (దాదాపుగా ఖచ్చితం).

**1:12 "ఈ హేతువుచేత ఈ శ్రమలను అనుభవించుచున్నాను"** ఇది 2 తిమోతి 1:8తో సంబంధం కలిగి ఉంది.ఆధ్యాత్మిక నాయకత్వ వెల ఎంతో పౌలుకు వ్యక్తిగతంగా తెలుసు (చూ. 2 కొరింథీ. 4:7-12; 6:3-10; 11:24-28).

▣ **"గనుక సిగ్గుపడను"** ఇది 2 తిమోతి 1:8 మరియు 16వచనంలో తిమోతికి పౌలు ఇచ్చిన ఉపదేశాన్ని సూచిస్తుంది. ఒక కోణంలో సువార్త ప్రకటనలో పౌలు సాధించిన విజయానికి ఆయన సమస్యలు సాక్ష్యంగా ఉన్నాయి (చూ. గలతి. 6:17)!

▣ **"ఎరుగుదును గనుక"** ఇక్కడ పరిస్థితులకు కాకుండా వ్యక్తిగత సంబంధాలకు ఇస్తున్న ప్రాధాన్యతను గమనించండి.

▣ **"నేను నమ్మినవానిని"** ఇది పరిపూర్ణ క్రియాశీల నిశ్చయార్ధకము, ఇది అక్షరాలా "నేను నమ్మాను మరియు నమ్ముతూనే ఉంటాను." ఇది దమస్కుకు వెళ్లే మార్గంలో పౌలు రక్షణ అనుభవాన్ని సూచిస్తుంది (చూ. అపోస్తలుల కార్యములు 9).

1 తిమోతి 1:16 వద్ద ప్రత్యేక అంశం: "నమ్మాను" చూడండి.

▣ **"నేను ఒప్పించబడ్డాను"** ఇది పరిపూర్ణ నిష్క్రియాత్మక నిశ్చయార్థకము. పౌలు అనుభవిస్తున్న హింస మరియు జైలు శిక్షల మధ్య కూడా దేవునిబట్టి మరియు దేవునిపై ఉన్న విశ్వాసాన్ని ఇది సూచిస్తుంది.

<u>ప్రత్యేక అంశం: హామీ/భరోసా (SPECIAL TOPIC: ASSURANCE)</u>

## ప్రత్యేక అంశము : హామీ/భరోసా

A. క్రైస్తవులు వారు రక్షించబడ్డారు అని తెలుసుకోగలరా (చూ. 1 యోహాను 5:13)? యోహానులో మూడు పరీక్షలు లేదా ఆధారములు కలవు.

1. సిద్ధాంతపరమైన (నమ్మకం, 1 యోహాను 1:1,5,10; 2:18-25; 4:1-6,14-16; 5:11-12)
2. జీవనశైలి (విధేయత, 1 యోహాను 2:2-3; 2:3-6; 3:1-10; 5:18)
3. సామజిక (యోహాను, 1 యోహాను 1:2-3; 2:7-11; 3:11-18; 4:7-12, 16-21)

B. అభయము అనేది మతశకపరమైన అంశముగా మారిపోయింది

1. జాన్ కాల్విన్ దేవుని ఎన్నికపై అభయమును ఆధారము చేసుకొన్నాడు. మనము ఈ జీవితములో దీని విషయమై నిశ్చయత కలిగియుండలేము అని చెప్పాడు.
2. జాన్ వెస్లీ అభయమును మతపరమైన అనుభవాలపై ఆధారము చేసుకున్నాడు. మనకు తెలిసిన పాపము విషయములో దానితో సంబంధము లేకుండా జీవించగలము అని నమ్మేవాడు.
3. రోమా కథోలికులు మరియు క్రీస్తు సంఘము, సంఘము యొక్క అధికారముపై అభయమును ఆధారమును చేసుకున్నారు. ఒకరు ఏ సంఘమునకు చెందినవారు అనేదే అభయమునకు కీలకము.
4. విశ్వాసి జీవితములో (అనగా, క్రీస్తుపోలిక) ఆత్మ ఫలమునకు (చూ. గలతీ. 5:22-23) ముడిపడియున్న, బైబిల్ వాగ్దానముల బట్టి అభయమును అనేక సువార్తికులు ఆధారము చేసుకొంటారు.

C. ప్రాధమికముగా విశ్వాసుల అభయము త్రిత్వదేవుని వ్యక్తిత్వంపై ఆధారపడియుంటుంది.

1. దేవుడగు తండ్రి ప్రేమ
   a. యోహాను 3:16; 10:28-29
   b. రోమా 8:31-39
   c. ఎఫెసీ. 2:5,8-9
   d. ఫిలిప్పీ. 1:6
   e. 1 పేతురు 1:3-5
   f. 1 యోహాను 4:7-21
2. దేవుడగు కుమారుని క్రియలు

a. మన తరుపున మరణము

1) అపోస్తలుల కార్యములు 2:23

2) రోమా 5:6-11

3) 2 కొరింథీ 5:21

4) 1 యోహాను 2:2; 4:9-10

b. ప్రధాన యాజకుని ప్రార్థన (యోహాను 17:12)

c. నిత్య విజ్ఞాపన

1) రోమా 8:34

2) హెబ్రీ. 7:25

3) 1 యోహాను 2:1

3. దేవుడగు ఆత్మ పరిచర్య

a. పిలుపు (యోహాను 6:44,65)

b. ముద్ర

1) 2 కొరింథీ. 1:22; 5:5

2) ఎఫెసీ. 1:13-14; 4:3

c. అభయము

1) రోమా 8:16-17

2) 1 యోహాను 5:7-13

D. మానవులు దేవుని నిబంధన పిలుపునకు స్పందించాలి

1. యేసు క్రీస్తు ద్వారా దేవుని వైపు మరియు పాపము నుండి విశ్వాసులు వెనుకకు (మరుమనస్సు) తిరుగాలి

a. మార్కు 1:15

b. అపోస్తలుల కార్యములు 3:16,19; 20:21

2. క్రీస్తులో దేవుడు ఇచ్చిన అవకాశమును విశ్వాసులు వినియోగించుకోవాలి (ప్రత్యేక అంశము: "స్వీకరించడం," "నమ్మడం," "ఒప్పుకోవడం/ప్రకటించడం," "పిలువడం" అంటే ఏమిటి?, SPECIAL TOPIC: What Does It Mean to "receive," "believe," "confess/profess," "call upon"?)ను చూడండి.

a. యోహాను 1:12; 3:16

b. రోమా 5:1 (మరియు సారూప్యత ద్వారా 10:9-13)

c. ఎఫెసీ. 2:5,8-9

3. విశ్వాసులు విశ్వాసములో కొనసాగాలి (ప్రత్యేక అంశము: నిలకడ, SPECIAL TOPIC: Perseverance)ను

చూడండి.

a. మార్కు 13:13

b. 1 కొరింథీ. 15:2

c. గలతి. 6:9

d. హెబ్రీ. 3:14

e. 2 పేతురు 1:10

f. యూదా 20-21

g. ప్రకటన 2:2-3,7,10,17,19,25-26; 3:5,10,11,21

E. అభయము ఎందుకు కష్టమనగా

1. తరచూ విశ్వాసులు బైబిల్లో వాగ్దానము చేయబడని అనుభవాలు కొరకు చూస్తుంటారు.
2. తరచూ విశ్వాసులు సువార్తను సంపూర్ణముగా అర్థంచేసుకోరు.
3. తరచూ విశ్వాసులు స్వచిత్తముతోనే పాపము చేసెదరు (చూ. 1 కొరింథీ. 3:10-15; 9:27; 1 తిమోతి 1:19-20; 2 తిమోతి 4:10; 2 పేతురు 1:8-11).
4. కొన్ని రకములైన వ్యక్తిత్వములుగల విశ్వాసులు (అనగా, సంపూర్ణత కోరే వారు) దేవుని షరతులు లేని అంగీకారము మరియు ప్రేమను ఎన్నడు గమనించుకోలేరు.
5. బైబిల్లో కొన్ని అసత్య వాదనలు మరియు కార్యాలు చేసేవారు ఉన్నారు (చూ. మత్తయి 13:3-23; 7:21-23; మార్కు 4:14-20; 2 పేతురు 2:19-20; 1 యోహాను 2:18-19, ప్రత్యేక అంశము: నమ్మకమును త్యజించుట, SPECIAL TOPIC: Apostasy) ను చూడండి.

ఈ సిద్ధాంతము యొక్క భిన్నమైన రూపురేఖల కోసం ప్రత్యేక అంశము: క్రైస్తవుని భరోసా, (SPECIAL TOPIC: Christian Assurance) ను చూడండి.

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఆయన కాపాడగలడని"** "ఆయన సమర్థుడు" అనే పదం దేవునికి అద్భుతమైన వివరణాత్మక హోదా (చూ. రోమా 16:25; ఎఫెసీ. 3:20 మరియు యూదా 1:24). దేవుడు సమర్థుడు మాత్రమే కాదు, మన విశ్వాసపు ఒప్పుకోలును (పేతురు) మరియు విశ్వాస జీవనశైలిని కాపాడటానికి సిద్ధముగా ఉన్నాడు! రక్షణ దేవునిచే ప్రారంభించిన, దేవునిచే ఉత్పత్తి చేసిన మరియు దేవునిచే సంపూర్తి చేయబడిన సంఘటన మాత్రమే కాదు, అది క్రైస్తవ జీవితం కూడా.

▣ **"నేను ఆయనకు అప్పగించినదానిని"** దేవుడు విశ్వాసుల ఒప్పుకోలును కాపాడును (చూ. 1 పేతురు1:4-5). ఏదేమైనా, విశ్వాసులు వారి సువార్త యొక్క నాయకత్వాన్ని కాపాడుకోవాలి (1 తిమోతి 1:18, చూ. 1 తిమోతి 6:20; 2 తిమోతి 1:14 వద్ద

పూర్తి గమనిక చూడండి). క్రైస్తవ మతం ప్రయోజనాలు మరియు ఆధిక్యతలుతో కూడిన ఒడంబడిక మాత్రమే కాదు, కానీ అవసరతలు మరియు బాధ్యతలతో కూడినది!

▣ **"ఆ దినము"** చివరి దినాన్ని సూచించే పా.ని విధానం ఇది (చూ. 2 తిమోతి 1:18). మానవ చరిత్రలో దేవుని యొక్క వాతావరణ జోక్యాన్ని పా.ని స్పష్టంగా వెల్లడించింది. ఏదేమైనా, నూ.ని విశ్వాసుల ప్రగతిశీల ద్యోతకం నుండి ఇప్పుడు రెండు రాకపోకలు ఉన్నాయని తెలుసు, అవతారం (దేవుని రాజ్యం ప్రారంభం) మరియు రెండవ రాకడ (దేవుని రాజ్యం యొక్క సంపూర్ణత).

**ప్రత్యేక అంశం: ఆ దినము (SPECIAL TOPIC: THAT DAY)**

## ప్రత్యేక అంశము : ఆ దినము

దేవుని దర్శనము (సన్నిధి), తీర్పు మరియు పునరుద్ధరణ రెడింటిని గూర్చి కూడా తెలియజేసే సందర్భముల్లో ఎనిమిదవ శతాబ్ధపు ప్రవక్తలు "ఆ దినములో" లేదా "ఆ దినము యందు" అనే వాక్యమును వాడేవారు.

| హోషేయ | | ఆమోసు | | మీకా | |
|---|---|---|---|---|---|
| సానుకూలం | ప్రతికూలం | సానుకూలం | ప్రతికూలం | సానుకూలం | ప్రతికూలం |
| 1:11 | 1:5 | | 1:14(2) | | 2:4 |
| | 2:3 | | 2:16 | | 3:6 |
| 2:15 | | | 3:14 | 4:6 | |
| 2:16 | 4:5 | | 5:18 (2) | | 5:10 |
| 2:18 | 5: | | 5:20 | | 7:4 |
| 2:21 | 6:2 | | 6:3 | 7:11(2) | |
| | 7:5 | | 8:3 | 7:12 | |
| | 9:5 | 9:11 | 8:9 (2) | | |
| | 10:14 | | 8:10 | | |
| | | | 8:13 | | |

ఇది ప్రవక్తలు తరచుగా వాడే విధానం. దేవుడు పాపమునకు విరోధముగా స్పందించనైయున్నాడు, కానీ ఎవరైతే వారి హృదయములను మరియు వారి క్రియలను మార్చుకోవడానికి సిద్ధం కలిగియుంటారో దేవుడు వారిని మన్నించుటకు మరియు మారుమనస్సుకు ఒక దినమును అనుగ్రహించును (అనగా, నూతన మనసును, నూతన ఆలోచన మరియు నూతన అత్మను పొందుకోవాలి, చూ. యెహెజ్కేలు 36:22-27)! దేవుని విమోచన మరియు పునరుద్ధరణ ఉద్దేశములు నెరవేరును. ఆయన వ్యక్తిత్వమును ప్రతిబింబించే వారును ఆయనకు కలరు. సృష్టి యొక్క ఉద్దేశము (మానవాళి మరియు దేవుని మధ్య

సహవాసం) కూడా నేరవేరును.

Copyright © 2014 Bible Lessons International

**1:13**

| | |
|---|---|
| **NASB** | **"నిలుపుకున్న"** |
| **NKJV** | **"గట్టిగా పట్టుకోండి"** |
| **NRSV** | **"పట్టుకోండి"** |
| **TEV** | **"గట్టిగా పట్టుకోండి"** |
| **NJB** | **"ఉంచండి"** |

"నా దగ్గర ఉంది" (*ఎఖో, echo*) ఇది చాలా సాధారణముగా వాడబడుతుంది, కానీ అనువాదాలు చూపినట్లుగా ఇది విస్తృత అర్ధ శ్రేణిని కలిగి ఉంది. ఇది వర్తమాన క్రియాశీల ఆదేశ రూపం. తిమోతి, పౌలు ద్వారా పొందిన అపోస్తలికత్వ సత్యాన్ని గట్టిగా పట్టుకొని కొనసాగించాలి (చూ. 2 తిమోతి 1:14; తీతుకు 1:9).

▣ **"ప్రమాణము"** "ప్రమాణము" అను పదము గ్రీకులో "నమూనా చేయడం" అని అర్థంమరియు వాస్తుశిల్పరూపకల్పనలలో ఉపయోగింపబడెను (అనగా, ఒక నమూనా పటం). పౌలు తిమోతికి పూర్తి వేదాంత ప్రణాళికను ఇచ్చాడు.

▣ **"హితవాక్యము యొక్క"** కాపరిత్వ లేఖలలో మంచి/ఆరోగ్యకమైన బోధను సూచిస్తూ పునరావృతమైయ్యే అంశం (చూ. 1 తిమోతి 1:10; 4:6; 6:3; 2 తిమోతి 1:13; 4:3, 4; తీతుకు 1:9, 13; 2:1, 2). ఇది అబద్ధ బోధకులను మరియు వారివలన కలిగిన సమస్యలను ప్రతిభింబిస్తుంది.

▣ **"ప్రేమలోను, విస్వాసములోను"** నాయకులు సువార్త యొక్క సత్యములో ఉండి, దానిని ఇతరులకు అందించి మరియు దానిని సమర్ధించే విధానాన్నిసూచిస్తుంది (చూ. 1 కోరింథి. 13).

**1:14 "పరిశుద్ధాత్మ వలన కాపాడుము"** ఇది అనిశ్చిత క్రియాశీల ఆదేశము. విశ్వాసులు కాపలాగా ఉండాలి, ఇది చేసే సాధనం మరియు శక్తి పరిశుద్ధాత్మయే అని గమనించండి!

▣ **"మనలో నివసించువాడు"** ఇది వర్తమాన క్రియాశీల అసమాపకము. ఆత్మ మరియు కుమారుని పనికి మధ్య సౌకర్యం ఉంది. "మరియొక యేసు" అనేది పరిశుద్ధాత్మకు సరైన పేరు అని జి. కాంప్బెల్ మోర్గాన్ అన్నారు. ఈ క్రింద కుమారుడు మరియు ఆత్మ యొక్క పని మరియు శీర్షికల యొక్క సరిహద్దు పోలికను చూడండి:

1. ఆత్మను "యేసు ఆత్మ" లేక దీనికి దగ్గరగా వ్యక్తీకరణ చేయబడింది (చూ. రోమా 8:9; 1 కొరింథీ. 15:45; 2 కొరింథీ. 3:17; గలతి. 4:6; 1 పేతురు. 1:11).

2. ఇరువురిని ఒకే లాంటి పదాలతో పిలిచారు

a. “సత్యం”

(1) యేసు (యోహాను 14:6)

(2) ఆత్మ (యోహాను 14:17,16:13)

b. న్యాయవాది

(1) యేసు (1 యోహాను 2:1)

(2) ఆత్మ (యోహాను 14:16; 16:7)

3. ఇరువురు విస్వసులలో నివసిస్తారు

a. యేసు (మత్తయి 28:20; యోహాను 14:20,23; 15:4-5; రోమా 8:10; 2 కొరింధీ. 13:5; గలతి. 2:20; ఎఫెసీ. 3:17; కొలస్సీ. 1:27)

b. ఆత్మ (యోహాను 14:16-17; రోమా 8:9,11; 1 కొరింధీ. 3:16; 6:19; 2 తిమోతి 1:14)

c. తండ్రి (యోహాను 14:23; 2 కొరింధీ. 6:16)

ప్రత్యేక అంశం: పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిత్వం (SPECIAL TOPIC: THE PERSONHOOD OF THE SPIRIT)

## ప్రత్యేక అంశము : పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిత్వం

పాత నిబంధనలో “దేవుని ఆత్మ” (అనగా, *రువాఖ్* (*ruach*)) యెహోవ యొక్క చిత్తమును నేరవేర్చే ఒక శక్తి అయినప్పటికి దానికి ఒక మూర్తిమత్వం ఉన్నది (అనగా, పాత నిబంధన ప్రత్యేక అంశము: ఒక్క దేవుడే ఉన్నాడనే సిద్ధాంతము). ఏదిఏమైన, నూతన నిబంధనలో ఆత్మ యొక్క వ్యక్తిత్వం మరియు ముర్తిమత్వము గురించి ఉన్నది.

1. ఆయన దూషింపబడెను (చూ. మత్తయి 12:31; మార్కు 3:29)
2. ఆయన బోధించును (చూ. లూకా 12:12; యోహాను 14:26)
3. ఆయన సాక్ష్యము వహిస్తాడు (చూ. యోహాను 15:26)
4. ఆయన ఒప్పోకులు ఇచ్చి, నడిపిస్తాడు (చూ. యోహాను 16:7-15)
5. ఆయన “ఎవరు”గా పిలువబడ్డారు (అనగా, *హోస్* (*hos)*, చూ. ఎఫెసీ. 1:14)
6. ఆయన దుఖించగలడు (చూ. ఎఫెసీ. 4:30)
7. ఆయన దాహము పుచ్చుకొనగలరు (చూ. 1 థెస్స. 5:19)
8. ఆయన ఓర్చుకొనగలరు (చూ. అపోస్తులుల కార్యములు 7:51)
9. ఆయన విశ్వాసులు కొరకు విజ్ఞాపణలు చేయును (చూ. యోహాను 14:26; 15:26; 16:7)
10. ఆయన తన కుమారుని ఘనపరచగలరు (చూ. యోహాను 16:14)

త్రిత్వ భాగముల పత్రములు కూడా ముగ్గురు మనుషులు గూర్చి చేసెను.

1. మత్తయి 28:19

2. 2 కొరింథీ. 13:14

3. 1 పేతురు 1:2

"ఆత్మ" (ప్న్యూమా, *pneuma*) కు గ్రీకు పదమైన (ఉన్నప్పటికినీ), ఆత్మ విషయములో నూతన నిబంధన పుంలింగ ప్రత్యక్ష నిరూపణాత్మక విశేషణము వాడును (చూ. యోహాను 16:8,13-14).

ఆత్మ మానవ క్రియలతో అనుబంధముగలది.

1. అపోస్తలుల కార్యములు 15:28
2. రోమా 8:26
3. 1 కొరింథీ. 12:11
4. ఎఫెసీ. 4:30

అపోస్తలుల కార్యములు ప్రారభములోనే, ఆత్మ యొక్క పాత్ర తెలియజేయడమైయున్నది (యోహాను సువార్తలో ఉన్నట్లు). పెంతుకోస్తు ఆత్మకు నూతనమైన ప్రారభము కాదు గాని, క్రొత్త అధ్యయము మాత్రమే . ప్రతి మానవాళిలో దేవుని రూపములో చేయబడి, వారి పునరుద్దరణ జరుగుటవలన తండ్రి ఉద్దేశములు జరుగులగున అయన బాగున్నారు (ప్రత్యేక అంశము: యెహోవ దేవుని విమోచన నిత్య నిబంధన చూడుము)

Copyright © 2014 Bible Lessons International

**NASB** **"నీకు అప్పగించిన నిధి"**

**NKJV** **"నికు కట్టుబడి ఉన్న మంచి విషయం"**

**NRSV** **"మీకు అప్పగించిన మంచి నిధి"**

**TEV** **"మీకు అప్పగించిన మంచి విషయాలు"**

**NJB** **"నమ్మకంతో ఇచ్చిన విలువైన విషయం"**

ఇది సురక్షితంగా ఉంచడానికి మరొకరికి అప్పగించిన దాన్ని సూచిస్తుంది. ఇది బహుశా పిస్టిస్ (*pistis)* అనే పదం మీద ఒక పదం నాటకం, ఇది ఆంగ్లంలోకి నమ్మకం, దృఢ నమ్మకం లేదా విశ్వాసం అని అనువదించబడింది. విశ్వాసులు వారి విశ్వాసం (1 తిమోతి 1:18 వద్ద పూర్తి గమనిక చూడండి) దేవునికి అప్పగించారు (చూ. 2 తిమో. 1:12). దానికి బదులుగా దేవుడు వారికి సువార్త సందేశాన్ని అప్పగించాడు (చూ. 1 తిమోతి 6:20). విశ్వాసులు సువార్త సందేశానికి సేవకులు. ఒక రోజున ఈ సత్య నిక్షేపాన్ని మనం ఎలా నిర్వహించామో దానిపై మనం ఆయనకు లెక్క అప్పచెప్పాలి (చూ. 2 కొరింథీ. 5:10)!

**ప్రత్యేక అంశం: కాపరిత్వ లేఖల యొక్క ఛాందసత్వం (SPECIAL TOPIC: THE ORTHODOXY OF THE PASTORALS)**

## ప్రత్యేక అంశము : కాపరిత్వ లేఖల యొక్క ఛాందసత్వం

క్రీ.శ. 60ల మధ్యలో కాపరిత్వ లేఖలు (అనగా, 1 తిమోతి, 2 తిమోతి మరియు తీతుకు) వ్రాసే సమయానికి (క్రీ.శ. 67లో పౌలు శిరచ్ఛేధనం చేయబడ్డాడు), అప్పటికే సువార్త యొక్క సత్యాల భావన సిద్ధాంతపరమైన భావనగా అభివృద్ధి చెందుతోంది. ఈ "అభివృద్ధి చెందిన *కెరిగ్మా* (*kerygma*)"ను ఏదైతే తప్పుడు బోధకులకు వ్యతిరేఖంగా సంఘం యొక్క రక్షణను పౌలు సూచించే విధానాన్ని గమనించండి (ప్రత్యేక అంశం: ఆది సంఘం యొక్క *కెరిగ్మా* (*kerygma*)ను చూడండి).

1. "సత్యమైన వాక్యమును"
    a. 1 తిమోతి 1:10
    b. 2 తిమోతి 4:3
    c. తీతుకు 1:9; 2:1
2. "విశ్వాస మాటలు"
    a. 1 తిమోతి 1:15; 3:1; 4:8-9
    b. 2 తిమోతి 2:11-13
    c. తీతుకు 1:9; 3:5-8
3. "బోధ"
    a. 1 తిమోతి 4:16; 6:1
    b. 2 తిమోతి 3:10
    c. తీతుకు 2:7
4. "మంచి బోధన"
    a. 1 తిమోతి 4:6
5. "దైవిక ఆచారములు నేర్పడము"
    a. 1 తిమోతి 6:3
    b. తీతుకు 1:1
6. "బలమైన మాటలు"
    a. 1 తిమోతి 6:3
    b. 2 తిమోతి 1:13
7. "అప్పగింపబడినది"
    a. 1 తిమోతి 6:20
    b. 2 తిమోతి 1:12, 14 (అనగా, "మంచిగా డిపాజిట్ చేయబడిన")
8. "విశ్వాసము"
    a. 1 తిమోతి 1:5,19; 3:9,13; 4:1,6; 5:8; 6:10,12,21
    b. 2 తిమోతి 3:10; 4:7
    c. తీతుకు 1:13; 2:2

సువార్త సిద్ధాంతపరముగా కూర్చబడుటకు కారణము

1. కాపాడబడిన – 1 తిమోతి 6:20; 2 తిమోతి 1:14
2. కాపాడుకొనుట – 2 తిమోతి 4:7
3. గట్టిగా చేపట్టుకొనువాడనై– తీతుకు 1:9
4. నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము 2 తిమోతి 2:2

విశ్వాసులు అందరు కూడా సువార్తను ప్రకటించుటకు బాధ్యత పొందినవారు (*కెరిగ్మా*, *kerygma*). మనము దానిని భద్రము చేసుకొని, కాపాడి మరియు అది పాడవ్వకుండా తరువాత వారికి అందించవలెను!

Copyright © 2014 Bible Lessons International

**NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 1:15-18**

**[15]ఆసియాలోని వారందరూ నన్ను విడిచిపోయారు అను సంగతి నీవెరుగుదువు. వారిలో పుగెల్లు, హెర్మొగెనే అనువారు**
**ఉన్నారు. [16]ప్రభువు ఒనేసిఫోరు ఇంటివారియందు కనికరము చూపునుగాక. [17]అతడు రోమాకు వచ్చినప్పుడు నా**
**సంకెళ్లను గూర్చి సిగ్గుపడక శ్రద్ధగా నన్ను వెదకి, కనుగొని, అనేక పర్యాయములు ఆదరించెను [18]మరియు అతడు**
**ఎఫెసులో ఎంతగా ఉపచారము చేసెనో అది నీవు బాగుగా ఎరుగుదువు. ఆ దినమునందు అతడు ప్రభువువలన కనికరము పొందునట్లు ప్రభువు అనుగ్రహించునుగాక.**

**1:15 "ఆసియాలో ఉన్న వారందరూ"** ఇది అతిశయోక్తి. చాలా మంది/అనేక మంది భయపడి, అతనితో అనుబంధాన్ని ఆపివేసారని పౌలు నొక్కి చెప్తున్నాడు.

▣ **"నన్ను విడిచిపోయారు"** పౌలు సహాయకులలో కొందరు (చూ. 2 తిమోతి 4:10,16) అతన్ని జైలు శిక్షలో విడిచిపెట్టారు (చూ. 2 తిమోతి 1:8,16) కాని క్రీస్తుపై వారి విశ్వాసాన్ని విడిచిపెట్టలేదు. ఇది బహుశా పౌలు యొక్క రోమన్ విచారణకు సంబంధించినది.

▣ **"వారిలో పుగెల్లు, హెర్మొగెనే అనువారు"** పుగెల్లు, హెర్మొగెనే అనువారి గురించి ఏమీ తెలియలేదు.

**1:16-18** 16-18 వచనాలు కొనసాగించిన ప్రార్థనలు (అనిశ్చిత క్రియాశీల ఆశీరార్ధకము).

**1:16 "ఒనేసిఫోరు** "పౌలును విడిచిపెట్టని ఒక విశ్వాసి మరియు అతని కుటుంబం (లేదా ఇంటి చర్చి) (చూ. 2 తిమోతి 4:19). మరో విధంగా చెప్పాలంటే (మానసికంగా, ఆర్థికంగా) ఈ వ్యక్తి పౌలు జైలులో ఉన్నప్పుడుఆయన్ని ప్రోత్సహించాడు, అలాగే ఎఫెసులో అవసరమైన పరిచర్యను అందించాడు (చూ. 2 తిమోతి 1:18) .

**1:18 "ప్రభువు.... ప్రభువు"** హీబ్రూలో యెహోవా (ప్రభువు) మరియు *అడోన్*, *adon* (ప్రభువు, చూ. కీర్తన 110:1) మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉంది. గ్రీకులో రెండూ *కురియోస్* (*kurios*)గా అనువదించబడ్డాయి. ఈ ప్రార్థన మెస్సీయను, "యెహోవా

యొక్క దినము" ను సూచిస్తుంది, ఇది ముగిసే సమయం పా.ని సామెత (ఆశీర్వాదం లేదా తీర్పు దినం). 2 తిమోతి 1:2 వద్ద ప్రత్యేక అంశం: దేవతల పేర్లు (SPECIAL TOPIC: NAMES FOR DEITY) ను చూడండి.

ఇది మనకు ఒక వింత ప్రార్ధనలా ఉండవచ్చు. కొంతమంది వ్యాఖ్యాతలు ఒనేసిఫోరు మరణించాడని భావించారు, అలా అయితే చనిపోయినవారి తరపున బైబిల్లో ఉన్న ఏకైక ప్రార్థన ఇదే. తన నమ్మకమైన పరిచర్యను బట్టి దేవుడు తన "ఇంటిని" (అనగా కుటుంబం లేదా గృహ సంఘము) ఆశీర్వదించమని పౌలు అడుగుతున్నాడు (*చూ.* ద్వితీయో. 7:9; 5:10 మరియు 1 కొరింథీ. 7:14 లోని అదే భావన).

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. పౌలు క్రైస్తవత్వాన్ని పా.ని విశ్వాసం నుండి వేరుగా చుసాడా లేదా దాని పొడిగింపుగా చూశాడా?
2. హస్తనిక్షేపణ యొక్క ఉద్దేశమేమిటి?
3. 2 తిమోతి 1:9 లో వేదాంతపరంగా ముఖ్యమైన అంశాలను జాబితా చేయండి.
4. మరణమునకు యేసు ఎటువంటి ముగింపును ఇచ్చాడు?
5. "కాయుము" అనే పదాన్ని 2 తిమోతి 1:12 మరియు 2 తిమోతి 1:14 లో ఎలా భిన్నంగా ఉపయోగించారు?
6. పౌలు తోటి పనివారు అతన్ని ఎందుకు విడిచిపెట్టారు? వారు ఇకపై విశ్వాసులు కాదని ఇది సూచిస్తుందా?

# 2 తిమోతి 2

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| క్రీస్తుయేసు మంచి సైనికుడు | కృపలో బలంగా ఉండడం | ధైర్యం చూపించడానికి ఒక విజ్ఞప్తి (1:8-2:13) | క్రీస్తుయేసు యొక్క నమ్మకమైన సైనికుడు | తిమోతి ఏవిధంగా కష్టాలను ఎదుర్కోవాలి |
| 2:1-7 | 2:1-13 | 2:1-7 | 2:1-7 | 2:1-2 |
| | | | | 2:3-7 |
| 2:8-13 | | 2:8-13 | 2:8-13 | 2:8-13 |
| ఆమోదించబడిన పనివాడు | ఆమోదించబడిన మరియు ఆమోదింపబడని పనివారు | పాస్టర్ మరియు మంద (2:14-4:5) | అమోదించబడిన పనివాడు | తప్పుడు బోధకుల నుండి తక్షణ ప్రమాదానికి వ్యతిరేఖంగా పోరాడటం |
| 2:14-26 | 2:14-26 | 2:14-19 | 2:14-19 | 2:14-18 |
| | | | | 2:19 |
| | | 2:20-3:9 | 2:20-26 | 2:20-21 |
| | | | | 2:22-26 |

### మూడవ పఠణ చక్రం I ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)

*అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి.

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 2:1-7**

**[1]నా కుమారుడా క్రీస్తుయేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము. [2]నీవు అనేక సాక్షులయెదుట నావలన వినిన సంగతులను ఇతరులకు భోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము. [3]క్రీస్తుయేసుయొక్క మంచి సైనికునివలె నాతోకూడ శ్రమను అనుభవించుము. [4]సైనికుడేవడును యుద్ధమునకు పోవునపుడు, తన్ను దండులో చేర్చుకొనినవానిని సంతోషపెట్టవలెనని యీ జీవన వ్యాపారములలో చిక్కుకొనడు. [5]మరియు జెట్టియైనవాడు పోరాడునపుడు నియమ ప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు. [6]పాటుపడిన వ్యవసయకుడే మొదట ఫలములలో పాలు పుచ్చుకోనవలసినవాడు. [7]నేను చెప్పు మాటలు ఆలోచించుకొనుము; అన్ని విషయములయందు ప్రభువు నీకు వివేకమనుగ్రహించును.**

**2:1 "కాబట్టి నువ్వు"** ఈ మాట 2 తిమోతి 1:15-18 లో పౌలు తనను విడిచిపెట్టిన వారిని మరియు నమ్మకంగా ఉన్నవారి వ్యత్యాసం మాట్లాడిన సందర్భాన్ని సూచించవచ్చు.

▣ **"నా కుమారుడా":** ఈ మాట పౌలు సువార్తయందు తిమోతికి తండ్రియున్నాడు అని అర్థం. (చూ. 2తిమోతి 1:2; 1 తిమోతి 1:2; తీతుకు 1:4).

▣ **"బలవంతుడవు కమ్ము"** ఈ మాట ఆంగ్ల వ్యాకరణం లో

1. ఒక వర్తమాన నిష్క్రియాత్మక ఆదేశములో "బలంగా ఉండుటను కొనసాగించు" అని అర్థం. (*వర్డ్ పిక్చర్స్ ఇన్ ద గ్రీక్ న్యూ టెస్ట్మెంట్* (*Word Pictures in the Greek New Testament*) by A. T. Robertson; *ఎ గ్రమ్మాటికల్ ఎనాలిసిస్ ఆఫ్ ద గ్రీక్ NT* (*A Grammatical Analysis of the Greek NT*) by Zerwick and Grosvenor; and *ఎనాలిటికల్ గ్రీక్ న్యూ టెస్ట్మెంట్* (*Analytical Greek New Testament*) by Barbara and Timothy Friberg)
2. ఒక వర్తమాన మధ్య ఆదేశములో బలంగా ఉండు అని అర్థం. (*ది ఎనాలిటికల్ గ్రీక్ లెక్సికన్ రివైస్డ్* (*The Analytical Greek Lexicon Revised*) by Harold K. Moulton మరియు the Charles B. Williams అనువాదము).

విశ్వాసి సాధికారతలో పాల్గొంటాడ లేక దేవుడు సాధికరత చేస్తాడా? ఇది దేవుని సార్వభౌమాధికారం మరియు మానవుని స్వేచ్ఛా సంకల్పం మధ్య సంఘర్షణ. క్రొత్త నిభందనలో రక్షణ మరియు క్రైస్తవ జీవితంలో ఇద్దరూ పాల్గొంటారు. పడిపోయిన మానవాలితో దేవుడు నిభందనా సంభంధంతో వ్యవహరిస్తాడు, నిభందనలో హక్కులు మరియు భాద్యతలు, అవసరతలు మరియు అనుకూలతలు ఉంటాయి! కృప (దైవిక చొరవ) ఎప్పుడూ ప్రధానమైనది, కానీ మనుష్యుని స్పందన తప్పనిసరి!

[ప్రత్యేక అంశము: నిబంధన  (SPECIAL TOPIC: COVENANT)]

## ప్రత్యేక అంశము : నిబంధన

ఈ ప్రాత నిభందన మాట *బెరిత్, berith* (BDB 136, KB 157). "నిభందన" మాటను నిర్వచించటం అంత సులభం కాదు. హెబ్రీలో ఈ మాట సరిపోయే క్రియ లేదు. శబ్ధవ్యుత్పత్తి ఉత్పన్నం లేదా సంబంధిత నిర్వచనాన్ని పొందటానికి చేసిన ఏ ప్రయత్నాలు కచ్చితంగా లేవు. బహుశా ఉత్తమ అంచనా "కోయుట" (BDB 144), జంతుబలితో కూడిన నిభందనను సూచిస్తుంది (ఆది. 15:10,17). అయితే ఈ భావన యొక్క స్పష్టమైన కేంద్రీకరణ వలన పండితులు బలవంతం చేయబడి సరైన అర్ధాన్ని నిర్ణయించే ప్రయత్నంలో ఆ పదం యొక్క వాడకాన్ని పరిశీలించారు.

నిబంధన అనేది ఒక నిజమైన దేవుడు ([ప్రత్యేక అంశం: ఒక్కడే దేవుడు అనే సిద్ధాంతము, SPECIAL TOPIC: MONOTHEISM]ను చూడండి) మానవాళితో వ్యవహరించే మార్గం. బైబిల్ ప్రత్యక్షతను అర్ధం చేసుకొనుటలో నిభందన లేదా ఒప్పందం అనే అంశం చాలా ముఖ్యమైనది. దేవుని సార్వభౌమాధికారం మరియు మానవుని స్వేచ్చా సంకల్పం మధ్య సంఘర్షణను ఈ నిభందనలో చూస్తాము. అయితే కొన్ని నిభందనలు కేవలం దేవుని వ్యక్తిత్వం మరియు అయన కార్యాలను బట్టి ఉన్నాయి.

1. సృష్టి (ఆది. 1-2)
2. నోవాహుకు చేయబడిన వాగ్దానం మరియు సంరక్షణ (ఆది. 6:9)
3. అబ్రహాము పిలుపు (ఆది. 12)
4. అబ్రహాముతో నిబంధన (ఆది. 15)

అయితే నిభందన స్వాభావికంగా ప్రతిస్పందనను కోరుతుంది.

1. ఆదాము విశ్వాసముతో దేవునికి లోబడి ఏదేను తోటలో చెట్టుఫలము తినకూడదు.
2. నోవాహు విశ్వాసముతో నీటికి దూరంగా పెద్ద ఓడను కట్టి జంతువులను సమకూర్చాలి.
3. అబ్రహాము విశ్వాసముతో తనవారిని విడచి దేవుని వెంబడించి తన భవిష్య సంతానమును నమ్మాలి
4. మోషే విశ్వాసముతో ఇస్రయేలీయులను ఐగుప్తునుండి సినాయి పర్వతమునకు నడిపించి మరియు ఆశీర్వాదం మరియు శాపం వాగ్దానాలతో మత మరియు సామజిక జీవనానికి నిర్దిష్ట మార్గదర్శకాలను అందుకున్నారు. (లేవి. 26; ద్వితియో. 27, 28)

అదే దేవునితో మానవుని సంబంధ సంగర్షణ నూతన నిభందనలో ప్రస్తావించారు (యిర్మియా 31:31-34; హెబ్రీ7:22; 8:6,8:13; 9:15; 12:24). ఈ సంఘర్షణ యెహెజ్కేలు 18:31 మరియు యెహెజ్కేలు 36:27-38 (యెహోవా (YHWH) యొక్క క్రియ) మధ్య పోలికతో చూస్తాం. నిభందన దేవుని కృపతో కూడిన క్రియల మిద లేక తప్పనిసరియైన మనుష్యుని ప్రతిస్పందనపై ఆదారపడుందా? ఇది పాత నిభందన మరియు క్రొత్త నిభందన మధ్య ముఖ్యమైన సమస్య. రెండిటి లక్ష్యాలు ఒక్కటే:

1. ఆదికాండం 3 లో యెహోవా (YHWH) తో కోల్పోయిన సహవాసమును పునరావృతం చెయ్యటం
2. దేవుని స్వభావాన్ని ప్రతిబింబించే నీతిమంతులను స్థాపించటం

యిర్మీయా 31:31-34 లో ఉన్న క్రొత్త నిబంధన, అంగీకారం పొందటానికి మనుష్యుల పనితీరు అవసరము అనే ఉద్రిక్తతను తొలగించింది. దేవుని న్యాయవిధులు ఇక బాహ్య క్రియలుగా ఉండవు కాని అంతర్గత కోరిక అవుతాయి. దైవభక్తిగల, నీతిమంతుల లక్ష్యం అలాగే ఉంటుంది, కాని పద్ధతి మారుతుంది. పడిపోయిన మానవజాతి తమకు తాముగా దేవుని ప్రతిరూపాన్ని ప్రతిబింబించలేము అని నిరూపించింది. సమస్య మానవ పాపము మరియు బలహీనతయే కాని, దేవుని ఒడంబడిక కాదు (చూ. ఆదికాండము 3; రోమా 7; గలతీయులు 3).

నూ.నిలో, పా.ని లో ఉండే బేషరతు మరియు షరతులతో కూడిన నిబంధనల మధ్య ఉండే ఉద్రిక్తత అలానే ఉంది. రక్షణ క్రీస్తు పూర్తిచేసిన పని ద్వారా ఉచితం కాని పశ్చాతాపం మరియు విశ్వాసము యొక్క అవసరత ఉంది (ఇది మొదటిలో మరియు కొనసాగింపును సూచిస్తుంది. ప్రత్యేక అంశం: నూ.ని యందు విశ్వాసముంచుడి (SPECIAL TOPIC: BELIEVE IN THE NT)ను చూడండి. విశ్వాసులతో తన కొత్త సంబంధాన్ని యేసు "క్రొత్త నిబంధన" అని పిలుస్తున్నాడు (మత్తయి 26:28; మార్కు 14:24; లూకా 22:20; 1 కొరింథీ. 11:25). ఇది చట్టబద్ధమైన ప్రకటన (ఫోరెన్సిక్) మరియు క్రీస్తు స్వారుప్యానికి పిలుపు (చూ. మత్తయి 5:48; రోమా 8:29-30; 2 కొరింథీ. 3:18; 7:1; గలతి . 4:19; ఎఫెసీ. 1:4; 4:13; 1 థెస్స. 3:13; 4:3,7; 5:23; 1 పేతురు 1:15), అంగీకారం యొక్క సూచిక ప్రకటన (రోమా 4) మరియు పవిత్రతకు అత్యవసరమైన పిలుపు (మత్తయి 5:48)! విధేయత ద్వారానే కాని విశ్వాసులు వారి పనితీరును బట్టి రక్షించబడరు (చూ. ఎఫెసీ. 2:8-10; 2 కొరింథీ. 3:5-6). దైవిక జీవనం రక్షణకు సాక్ష్యంగా మారుతుంది కాని, రక్షణకి మార్గంగా కాదు (అనగా, యాకోబు మరియు 1 యోహాను). అయితే, నిత్యజీవంలో గమనించదగ్గ లక్షణాలు ఉన్నాయి! ఈ ఉద్రిక్తత నూ.నిలోని హెచ్చరికలలో స్పష్టంగా కనిపిస్తుంది (ప్రత్యేక అంశం: మత భ్రష్టుడు, SPECIAL TOPIC: APOSTASY ను చూడండి).

Copyright © 2014 Bible Lessons International

**2:2 "నావలన వినిన సంగతులను"** తిమోతి తన వ్యక్తిగత అభిప్రాయాలు లేదా సిద్ధాంతాలు కాక, పౌలు యొక్క అపోస్తలికత్వ బోధనలను అందించాలి (చూ. 2 తిమోతి. 1:13, 2 తిమోతి 1:14 వద్ద ప్రత్యేక అంశం చూడండి).

▣ **"అనేక సాక్షులయెదుట"** ఇది ఈ క్రింది అర్థాలను ఇవ్వవచ్చు

1. తిమోతి యొక్క సమన్వయ ఉపన్యాసం (చూ. 2 తిమోతి 1:6; 1 తిమోతి 4:14)
2. పౌలు దేనిని బోధించటం తిమోతి విన్నాడో దానినే ఇతర ప్రవక్తలు/భోధకులు భోధించటం విన్నాడు.
3. పౌలు అదే సత్యాన్ని చాలా సార్లు భోదించటం తిమోతి విన్నాడు.

▣ **"వీటిని అప్పగింపుము"** ఇది అనిశ్చిత మధ్య ఆదేశము. ఇదే వాక్యం . 2 తిమోతి 1:12,14 మరియు 1 తిమోతి 1:18 లో వాడబడింది. 2 తిమోతి. 1:12 మరియు 1 తిమోతి 1:18 వద్ద గమనిక చూడండి.

| | |
|---|---|
| **NASB, NKJV** | **"నమ్మకమైన వారికి"** |
| **NRSV** | **"నమ్మకమైన ప్రజలకు"** |

**TEV, NJB** **“నమ్మదగిన వారికి”**

ఇది ఆంగ్లంలోకి “విశ్వాసం,” “నమ్మకం” లేదా “దృఢ నమ్మకం” గా అనువదించబడిన గ్రీకు నామవాచకం పిస్టోస్ (*pistos*). ఇక్కడ ఈ పిస్టోస్ (*pistos*), విశేషణంగా వాడబడింది, పా.నిలో విశ్వసనీయమైన, నమ్మకమైన వివేచన గల సంఘ నాయకులు అని అర్థం. ఇది ప్రతినిధి బృందం మరియు గుణకారం యొక్క సూత్రం. యేసు కొద్దిమంది ఎంచుకుని తన సమయాన్ని వారితోనే గడిపాడు, తద్వారా వారి ద్వారా చాలా మందిని చేరవచ్చునని. ఈ భావనను అభివృద్ధి చేసే రెండు అద్భుతమైన పుస్తకాలు *ద మాస్టర్ ప్లాన్ ఆఫ్ ఇవాంజిలిజం* (*The Master Plan of Evangelism*) మరియు *ద మాస్టర్ ప్లాన్ ఆఫ్ డిసైపుల్షిప్* ( *The Maser Plan of Discipleship*), రెండునూ రాబర్ట్ ఇ. కోలెమాన్ చే వ్రాయబడినవి.

▣ **“సామర్ధ్యముగల”** క్రైస్తవ బోధకుల / ఉపాధ్యాయుల సామర్థ్యం / సమర్ధత ఎక్కడనుండి వస్తుందంటే

1. దేవుని నుండియే 2 కొరింథీ. 2:17; 3:5-6
2. అపోస్తలికత్వ సత్యాన్ని వారు అంగీకరించి/ నమ్మారు

తగినంత సామర్ధ్యత ఒకరి తెలివితేటలు లేదా విద్య లేదా వ్యక్తిత్వ రకం నుండి రావు. మనము దేవుని మాట / సత్యాన్ని నమ్మకముగా అందించే వారిగా ఉండాలి!

**2:3 “నాతోకూడ శ్రమను అనుభవించుము**“ ఇది అనిశ్చిత క్రియాశీల ఆదేశము. ఇది పునరావృతం అయ్యే అంశం (చూ. 2 తిమోతి 1:8,12; 2:3,9; 4:5). 2 తిమోతి 1:8 వద్ద పూర్తి గమనిక చూడండి. పరిచర్య తరచూ కోల్పోయిన పౌరుగువాడు, పౌర అధికారం లేదా సంస్కృతి నుండి ప్రతిచర్యను కలిగిస్తుంది.

▣ **“మంచి సైనికునివలె”** పౌలు తరచుగా క్రైస్తవ జీవితాన్ని సైనిక (చూ. 4 వచనం) లేదా అథ్లెటిక్ (చూ. 3వచనం) రూపకాలలో (చూ. రోమా 13:12; 2 కొరింథీ. 6:7; 9:7; 10:4; ఎఫెసీ. 6:11-17; ఫిలిప్పీ. 2:25; ఫిలేమోను 2; 1 తిమోతి 1:18; 6:12; 2 తిమోతి 4:7) వర్ణించాడు.

**2:4 “సైనికుడు లేడు…జెట్టియైనవాడు…వ్యవసాయకుడు”** పౌలు తిమోతికి తన ప్రోత్సాహాన్ని తెలియజేయడానికి ఈ మూడు వృత్తిపరమైన ఉదాహరణలను ఉపయోగించాడు.

▣ **“తనకు తానుగా యీ జీవన వ్యాపారములలో చిక్కుకొనడు”** ఇది వర్తమాన మధ్య అసమాపకము. ఇది విషయం యొక్క నిరంతర చర్యలను నొక్కి చెబుతుంది. లౌకిక విషయాలు చెడ్డవి కావు, కాని అవి ప్రాధాన్యతగా లేదా అంతిమంగా ఉండకూడదు (చూ. 2 పేతురు 2:20). నాయకులు పరిచర్యా దృష్టిని కొనసాగించాలి!

**2:5 “అయితే”** ఇది షరతులతో కూడిన మూడవ శ్రేణి భావనము. ఇది సంభావ్య చర్య గురించి మాట్లాడుతుంది.

▣ **“పోరాడునపుడు నియమ ప్రకారము పోరాడకుంటే”** వృత్తిగా భావించే లేదా పూర్తి సమయం అథ్లెట్లకు ఉపయోగించబడే మాట. ఒక పోటీదారు నిబంధనల నుండి ఏ మాత్రం తొలగినా, అతడు/ఆమె అనర్హులు (చూ. 1 కొరింథీ. 9:24-27).

**2:6 “పాటుపడిన వ్యవసయకుడు”** పౌలు మూడు కఠినమైన వృత్తిపరమైన ఉదాహరణలను ఉపయోగించాడు:

1. సైనికులు తమ కమాండర్ కోసం పోరాడుతారు
2. అథ్లెట్లు కిరీటం గెలవడానికి నిబంధనల ప్రకారం ప్రయత్నిస్తారు
3. రైతులు తమ పంటల ఫలాలలో పాలుపంచుకోవడానికి చాలా కష్టపడతారు

అన్ని నిబద్ధత, కృషి, సహనం మరియు శ్రమను కలిగి ఉంటాయి! అందరూ తమకు తగిన ప్రతిఫలాన్ని పొందుతారు (చూ. సామెతలు 27:18).

**2:7 “నేను చెప్పు మాటలు ఆలోచించుకొనుము”**, ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము, ఇది “దీని ద్వారా జాగ్రత్తగా ఆలోచించడం కొనసాగించండి” అని సూచిస్తుంది. మానవ బాధ్యత మరియు దేవుని దయగల నిబంధనల మధ్య కొనసాగుతున్న ఆటను గమనించండి.

▣ **“అన్ని విషయములయందు ప్రభువు నీకు వివేకమనుగ్రహించును”** ప్రభువు, పరిశుద్ధాత్మ ద్వారా తన ప్రజలకు అవగాహన కల్పిస్తాడు (చూ. యోహాను 14:16; 16:13). ఇది యిర్మీయా 31:31-34 (ముఖ్యముగా 2 తిమోతి 2:33-34) యొక్క క్రొత్త నిబంధనను ప్రతిబింబిస్తుంది.

ఇది ఖచ్చితంగా జీవితంలోని ప్రతి ప్రాంతంలో నిర్దిష్ట, సంపూర్ణమైన జ్ఞానాన్ని సూచించదు, కానీ సువార్త మరియు దాని చిక్కుల యొక్క పూర్తి మరియు సంపూర్ణ జ్ఞానాన్ని సూచిస్తుంది. ఆత్మ విశ్వాసులు దేవునికి ప్రీతికరమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన అంతటి జ్ఞానాన్ని ఆత్మ అందిస్తుంది.

### NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 2:8-13

**[8]నా సువార్త ప్రకారము దావీదు సంతానంలో పుట్టి మృతులలో నుండి లేచిన యేసుక్రీస్తును జ్ఞాపకము చేసికొనుము. [9]నేను నేరస్థుడనై యున్నట్లు ఆ సువార్త విషయమై సంకెళ్లతో బంధింపబడి శ్రమపడుచున్నాను, అయినను దేవుని వాక్యము బంధింపబడి యుండలేదు. [10]అందుచేత ఏర్పరచబడినవారు నిత్యమైన మహిమతో కూడా క్రీస్తుయేసు నందలి రక్షణ పొందవలెనని నేను వారి కొరకు సమస్తమును ఓర్చుకొనుచున్నాను. [11]ఈ మాట నమ్మదగినది, ఎదనగా- మనమాయనతోకూడ చనిపోయినవారమైతే అయనతోకూడ బ్రతుకుదుము. [12]సహించినవారమైతే ఆయనతోకూడ ఏలుదుము ఆయనను ఎరుగమంటే మనలను అయన యెరుగనననును. [13]మనము నమ్మదగని వారమైనను, ఆయన నమ్మదగినవాడుగా ఉండును. ఆయన తన స్వభావమునకు విరోధముగా ఏదియు చేయలేడు.**

**2:8 “జ్ఞాపకము చేసికొనుము”** ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము. పౌలు తిమోతితో జ్ఞాపకము చేసుకో అని చాలా సార్లు అన్నాడు (చూ. 2 తిమోతి 1:3,4,5,6; 2:8,14). ఈ ప్రత్యేక సంఘటన క్రీస్తుని అధ్యమునకు సంబంధించిన సిద్ధాంతాలను నొక్కి చెబుతుంది.

▣ **“మృతులలో నుండి లేచిన యేసుక్రీస్తు”** ఇది పరిపూర్ణ నిష్క్రియాత్మక అసమాపకము. యేసు తండ్రి ద్వారా లేపబడి మరియు పునరుత్థానుడిగా ఉన్నాడని సూచిస్తుంది. తండ్రి కుమారుడి భూసంబంధమైన పనిని, బోధలను మరియు పాప పరిహారాన్ని

తండ్రి పూర్తిగా అంగీకరించాడు అనుటకు సంకేతం యేసు పునరుత్థానం. యేసు పునరుత్థానం క్రైస్తవత్వం యొక్క ప్రధాన స్తంభాలలో ఒకటి (చూ. 1 కొరింథీ. 15).

పేతురు మరియు పౌలు అపొస్తలులకార్యములలో, ప్రారంభ బోధనలో యేసు పునరుత్థానం కూడా ఒక భాగం (*కరిగ్మా* (*kerygma*), 2 తిమోతి 3:15 వద్ద ప్రత్యేక అంశం చూడండి), ఇది ప్రారంభ సంఘములో సువార్తలో తరచుగా పునరావృతమయ్యే ప్రధాన సత్యాలను చూపిస్తుంది:

1. మెస్సయ్య శ్రమ పడాలి
2. పా.ని ప్రవచనాలను యేసు పూర్తి చేసాడు
3. ఆత్మ యొక్క క్రొత్త యుగం యేసులో వచ్చింది
4. యేసు పాపులకోరకు మరణించాడు, ఇది దేవుని విమోచనా ప్రణాళిక
5. యేసు మృతులలోనుండి లేపబడి, తండ్రి కుడిపార్శమందు కూర్చుండ పెట్టబడ్డాడు.
6. యేసు మరలా రానైయున్నాడు
7. పశ్చాత్తాపం మరియు విశ్వాసంతో ఆయనను విశ్వసించేవాడు రక్షింపబడతాడు

జెరూసలేం బైబిల్ (1966) లోని 365 వ పేజీలోని ఒక ఫుట్‌నోట్ (2,d) ఒక మంచి వ్యాఖ్య ఉంది, "గ్రీకు మనస్సు పునరుత్థానాన్ని అంగీకరించడం చాలా కష్టమనిపించింది, అపోస్తలుల కార్యములు 17:37; 1 కొరింథీ. 15:12."

**2:9 "నేను శ్రమపడుచున్నాను"** ఇది మొదటి శతాబ్దపు సువార్త బోధన యొక్క లక్షణం. పౌలు శ్రమలను ఎరిగి , తనతో చేరాలని తిమోతికి పిలుపునిచ్చాడు (చూ. 2 తిమోతి 1:8; 2:3; 4:5).

▣ **"నేను నేరస్థుడనై సంకెళ్లతో బంధింపబడి యున్నట్లు"** సువార్త ప్రకటించినందుకు పౌలు ఖైదు చేయబడ్డాడు మరియు త్వరలోనే శిరచ్ఛేదం చేయబడతాడని ఎరిగియున్నాడు (చూ. 2 తిమోతి 4:6). పడిపోయిన ప్రపంచంలో దేవునికి సేవ చేయటానికి వెల చెల్లించాల్సిందే (చూ. 2 కొరింథీ. 4:7-15; 6:1-10; 11:23-30)!

▣ **"అయినను దేవుని వాక్యము బంధింపబడి యుండలేదు"** ఈ వచనానికి "పౌలు బందింపబడ్డాడు కాని సువార్త బంధింపబడలేదు" అనే శీర్షిక ఇచ్చాను నేను. మన నిశ్శబ్దం మాత్రమే "దేవుని వాక్యాన్ని" బంధీగా చేస్తుంది!

▣ **"దావీదు సంతానం"** ఇది అతని నిజమైన మానవత్వం (చూ. మత్తయి 1:1; రోమా 1:3) మరియు ప్రవచనం నెరవేర్పును గురించి మాట్లాడుతుంది (చూ. 2 సమూ. 7:14ff).

▣ **"నా సువార్త ప్రకారము"** రోమా 2:16; 16:25లో పౌలు చెప్పిన మాటలు ఇవి. ఇది ఆయన సువార్త యొక్క అపోస్థలికత్వ బోధను సూచిస్తుంది.

**2:10 "నేను ఓర్చుకొనుచున్నాను"** దీని అర్థం "స్వచ్ఛంద, చురుకైన, స్థిరమైన ఓర్పు." పౌలు ఇతరుల కొరకు సువార్త పరిచర్యలో ఉండటానికి ఎంచుకున్నాడు.

◙ **"ఏర్పరచబడినవాని కొరకు**"దేవునికి తన సొంత వారు తెలుసు (చూ.  తీతుకు 1:1; ప్రకటన 13:8). సువార్తకు స్పందించినవారు మరియు ఇంకా స్పందించనివారిని ఇది స్పష్టంగా సూచిస్తుంది (చూ.  రోమా 11:25-26).

◙ **"వారు కూడా రక్షణ పొందవలెనని"** ఈ రక్షణ నిత్యజీవానికి క్రీస్తు ద్వారా మాత్రమే (చూ.  1 థెస్స. 5:9; 2 థెస్స. 2:13-14).

◙ **"నిత్యమైన మహిమతో కూడా"** నూ.ని రక్షణ అనేది ఒకరు విడిపింపబడినదానిని బట్టి మరియు ఒకరు పొడుకున్న దానిని బట్టి వర్గీకరించబడుతుంది.

A. ఈ క్రింది వాటి నుండి విడిపింపబడ్డాము
    1. పాపము
    2. సాతాను మరియు దయ్యపు శక్తులు
    3. తప్పులు
    4. స్వీయ మోసం
B. ఇవ్వబడినవి
    1. ఇప్పుడైతే దేవునితో సమాధానం
    2. ఇప్పుడైతే జీవితంలో ఒక ఉద్దేశం
    3. ఇప్పుడైతే పరిచర్య కొరకు వరాలు
    4. ఇప్పుడైతే ఆత్మచేత నింపబడి మరియు నడిపింపబడిన జీవితం
    5. భవిష్యత్ సంపూర్ణత
    6. భవిష్యత్తులో పరలోకములో ఒక ఇల్లు
    7. భవిష్యత్తులో క్రీస్తుతో కూడిన మహిమ
    8. భవిష్యత్తులో క్రీస్తుతో కూడా తిరిగిలేవటం.
    9. భవిష్యత్తులో క్రీస్తు వంటి శరీరము కలిగియుండటం

◙ **"మహిమ"** రోమా 8:28-30లో "మహిమపరచబడటం" అని పిలువబడే అంతిమ రక్షణను సూచిస్తుంది. 1 తిమోతి 1:17లో పూర్తి గమనికను చూడండి.

**2:11 "అయితే"** కాపరిత్వ లేఖలలోని ఐదు "నమ్మదగిన ప్రకటనలలో" ఇది చివరిది (చూ.  1 తిమోతి 1:15; 3:1; 4:9; తీతుకు 3:8). ఇది ఒక (2 తిమోతి 2:11-13) మతం లేదా శ్లోకం నుండి కోట్ గా కనిపిస్తుంది.

1. నాలుగు "అయితే" నిబంధనల శ్రేణి (మొదటి శ్రేణి షరతులతో కూడిన వాక్యం, చూ.  2 తిమోతి 2:11, 12, 13 రెండుసార్లు)
2. మొదటి రెండు సానుకూలంగా ఉంటాయి; చివరి రెండు ప్రతికూలంగా ఉన్నాయి.
3. మూడవ మరియు నాల్గవ నిబంధనలకు అదనపు మాటలు ఉంటాయి.

▣ **“మనమాయనతోకూడ చనిపోయినవారమైతే”** 2 తిమోతి లో అనేక సిన్ (*syn*) సమ్మేళనాలలో ఒకటి ఇది. ఇది ముంచటం ద్వారా బాప్తిస్మము యొక్క బైబిల్ రూపకం గురించి మాట్లాడుతుంది (చూ. రోమా 6:1-11; గలతి. 2:20). ఈ ఖచ్చితమైన రూపం మార్కు 14:31, మరియు 2 కొరింథీ. 7:3 కనపడుతుంది.

ప్రత్యేక అంశం: పట్టుదల (SPECIAL TOPIC: PERSEVERANCE)

## ప్రత్యేక అంశము : పట్టుదల

క్రైస్తవ జీవితానికి సంబంధించిన బైబిల్ సిద్ధాంతాలను వివరించడం కష్టం, ఎందుకంటే అవి సాధారణంగా తూర్పు, మాండలిక జంటలలో ప్రదర్శించబడ్డాయి (ప్రత్యేక అంశం: తూర్పు సాహిత్యం [బైబిల్ పారడాక్స్] చూడండి). ఈ జతలు విరుద్ధంగా కనిపిస్తాయి, అయినప్పటికీ ఈ రెండు బైబిలుకు సంబందించినవి. పాశ్చాత్య క్రైస్తవులు ఒక సత్యాన్ని ఎంచుకొని, వ్యతిరేక సత్యాన్ని విస్మరించడానికి లేదా తగ్గించడానికి మొగ్గు చూపారు. కొన్ని ఉదాహరణలు:

1. రక్షణ అనేది క్రీస్తును విశ్వసించే ప్రారంభ నిర్ణయమా లేదా జీవితకాల శిష్యత్వానికి నిబద్ధతా?
2. రక్షణ సార్వభౌముడైన దేవుడు తన కృపద్వారా ఎన్నిక చేయబడిందా లేక దైవిక ప్రతిపాదనకు మనుషులు విశ్వాసం మరియు పశ్చాతాపం ద్వారా ఇచ్చే ప్రతిస్పందనా?
3. ఒకసారి పొందిన రక్షణ మళ్ళీ పోగొట్టుకొనుట అసాధ్యమా లేక నిరంతర పట్టుదలతో కాపాడుకోవలెనా?

సంఘ చరిత్ర మొత్తంలో పట్టుదల తీవ్రతను కలిగియుంది. సమస్య క్రొత్త నిభందనలో విరుధమైన భాగాలతో మొదలవుతుంది.

1. హామీతో కూడిన వచనాలు.
   a. యోహాను సువార్తలో ఏసుక్రీస్తు మాటలు (యోహాను 6:37; 10:28,29)
   b. పౌలు వ్యాఖ్యానాలు (రోమా 8:35-39; ఎఫెసీ. 1:13;2:5,8-9; ఫిలిప్పీ. 1:6; 2:13, 2 థెస్స. 3:3; 2 తిమోతి 1:12; 4;18)
   c. పేతురు వ్యాఖ్యానం (1 పేతురు 1:4-5)
2. పట్టుదల యొక్క ఆవశ్యకతతో కూడిన వచనాలు
   a. సువార్తలలో యేసుక్రీస్తు వ్యాఖ్యలు (మత్తయి 10:22; 13:1-9, 24-30; 24:13; మార్కు 13:13).
   b. యోహాను సువార్తలో యేసుక్రీస్తు చెప్పిన మాటలు (యోహాను 8:31; 15:4-10)
   c. పౌలు వ్యాఖ్యలు (రోమా 11:22; 1 కొరింథి. 15:2; 2 కొరింథి. 13:5; గలతి. 1:6; 3:4; 5:4; 6:9; ఫిలిప్పీ. 2:12; 3:18-20; కొలస్సి. 1:23; 2 తిమోతి 3:2)
   d. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక రచయిత వ్యాఖ్యానాలు (2:1; 3:6,14; 4:14; 6:11)
   e. యోహాను యొక్క మాటలు (1 యోహాను 2:6 ; 2 యోహాను 9; ప్రకటన 2:7,17,26; 3:5,12,21; 21:7)

బైబిల్లో రక్షణ సార్వభౌముడైన త్రియేక దేవుని ప్రేమ, దయ మరియు కృపల ద్వారా అనుగ్రహించబడింది. ఆత్మ

ప్రేరేపణ లేనిదే ఏ మనుష్యుడు రక్షిమ్పబడడు( యోహాను 6:44,65) దైవం మొదటగా అంశాన్ని నిర్ణయిస్తుంది కానీ మనుష్యులు పశ్చాతాపం మరియు విశ్వాసంతో ప్రతిస్పందించాలి, ఇద్దరూ ప్రారంభం నుండి నిరంతరం. దేవుడు మనుష్యలతో నిబందనా సంబందంతో వ్యవహరిస్తాడు. ఈ సంబందంలో బాద్యతలు మరియు అనుకూలతలు ఉంటాయి.

రక్షణ మనుష్యలందరికి ఇవ్వబడింది. క్రీస్తు మరణం పడిపోయిన మనుష్యుల పాపం మరియు పాపం సమస్యలను వ్యవహరించాడు. దేవుడు మార్గం ఏర్పరచి తన స్వరూపంలో సృష్టించిన వారందరూ యేసుక్రిస్తులో తన ప్రేమకు సదుపాయానికి ప్రతిస్పందించాలని కోరుకుంటున్నాడు.

ఈ అంశంపై ఇంకా వివరణగ తెలుసుకోవాలనుకుంటే క్రిందివాటిని చదవండి.

1. Dale Moody, *ద వర్డ్ ఆఫ్ ట్రూత్* (*The Word of Truth*), Eerdmans, 1981 (పేజి 348-365)
2. Howard Marshall, *కెప్ట్ బై ద పవర్ ఆఫ్ గాడ్* (*Kept by the Power of God*), Bethany Fellowship, 1969
3. Robert Shank, *లైఫ్ ఇన్ ద సన్* (*Life in the Son*)*,* Westcott, 1961

ఈ అంశంలో బైబిలు రెండు సమస్యలను పేర్కొంటుంది: (1) స్వార్ధపూరితమైన, ఫలములేని జీవితాలను జీవించటానికి అవకాశాముగా తీసుకోవటం లేక (2) పరిచర్యతో మరియు వ్యక్తిగత పాపంతో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడం. సమస్య ఏంటంటే తప్పుడు గుంపులు తప్పుడు సందేశాలను తీసుకుంటూ పరిమిత బైబిల్ భాగాలపై వేదాంతాలను కేంద్రీకరిస్తారు. కొంతమంది క్రైస్తవులకు ధైర్యమును ఇచ్చే సందేశాలు చాలా అవసరం, మరికొందరికి పట్టుదల యొక్క కఠినమైన హెచ్చరికలు అవసరం! మీరు ఏ గుంపు వారు?

అగస్టిన్ వర్సెస్ పెలాజియస్ మరియు కాల్విన్ వర్సెస్ అర్మీనియస్ (సెమీ పెలాజియన్) లకు సంబంధించిన చారిత్రక వేదాంత వివాదం ఉంది. ఈ సమస్యలో రక్షణకు సంబంధించిన ప్రశ్న ఉంది: ఒకరు నిజంగా రక్షింపబడితే, అతను విశ్వాసంలో మరియు ఫలప్రదంలో పట్టుదలతో ఉండాలి?

కాల్వినిస్టులు దేవుని సార్వభౌమత్వాన్ని మరియు శక్తిని నొక్కి చెప్పే బైబిల్ గ్రంథాలను ఆధారముగా తీసుకుంటారు (యోహాను 10:27-30; రోమా 8:31-39; 1 యోహాను 5:13,18; 1 పేతురు 1:3-5) మరియు ఎఫెసీ. 2:5,8 యొక్క క్రియా కాలములు, పరిపూర్ణ కర్మణి అసమాపక క్రియలు వంటిది.

అర్మీనియన్లు విశ్వాసులను "పట్టుకోండి," "గట్టిగా పట్టుకోండి" లేదా "కొనసాగించండి" అని హెచ్చరించే బైబిల్ గ్రంథాలను కేంద్రీకరిస్తారు (మత్తయి 10:22; 24:9-13; మార్కు 13:13; యోహాను 15:4-6 ; 1 కొరింథీ. 15:2; గలతి. 6:9; ప్రకటన. 2:7,11,17,26; 3:5,12,21; 21:7). చాలా మంది అర్మీనియన్లు మతభ్రష్టులకు వ్యతిరేకంగా హెచ్చరికగా హెబ్రీయులు 6 మరియు 10ని ఉపయోగిస్తున్నారు, కాని అవి వర్తిస్తాయని నేను వ్యక్తిగతంగా నమ్మను. మత్తయి 13 మరియు మార్కు 4 లోని విత్తువాడు యొక్క ఉపమానము యోహాను 8:31-59 వలె స్పష్టమైన నమ్మకం యొక్క సమస్యను పరిష్కరిస్తుంది. కాల్వినిస్టులు రక్షణను వివరించడానికి పరిపూర్ణ కాల క్రియలను ఉపయోగించి కోట్ చేస్తున్నప్పుడు, అర్మీనియన్లు 1 కొరింథీ. 1:18; 15:2; 2 కొరింథీ. 2:15 లో వర్తమాన కాలం వంటి భాగాలను కోట్

చేస్తారు.

అన్వయింపు యొక్క ప్రూఫ్-టెక్స్టింగ్ పద్ధతిని వేదాంత వ్యవస్థలు ఎలా దుర్వినియోగం చేస్తాయనడానికి ఇది ఒక చక్కటి ఉదాహరణ. ఒక వేదాంత గ్రిడ్‌ను నిర్మించి దాని ఆధారముగా మిగతా అన్ని వక్యాలను చూసేందుకు, సాధారణంగా మార్గదర్శక సూత్రం లేదా ముఖ్య వచనం ఉపయోగించబడుతుంది. ఏ మూలం నుండియైన అల్లికల విషయంలో జాగ్రత్తగా ఉండండి. అవి పాశ్చాత్య తర్కం నుండి వచ్చినవే కాని ప్రత్యక్షత నుండి కాదు. బైబిల్ ఒక ప్రాచ్య పుస్తకం. ఇది ఉద్రిక్తతతో నిండిన, విరుద్ధమైన జతలలో సత్యాన్ని అందిస్తుంది. క్రైస్తవులు రెండింటినీ ధృవీకరిస్తూ, ఉద్రిక్తతలో జీవించాలి. నూ.ని విశ్వాసికి భద్రత మరియు విశ్వాసం మరియు దైవభక్తిని కొనసాగించాలనే అవసరతని రెండింటినీ అందిస్తుంది. క్రైస్తవత్వం అనేది పశ్చాత్తాపం మరియు విశ్వాసం యొక్క ప్రారంభ ప్రతిస్పందన, తరువాత పశ్చాత్తాపం మరియు విశ్వాసం యొక్క నిరంతర ప్రతిస్పందన. రక్షణ అనేది ఒక ఉత్పత్తి కాదు (స్వర్గానికి టికెట్ లేదా అగ్ని భీమా పాలసీ), కానీ రక్షణ ఒక  సంబంధం. ఇది ఒక నిర్ణయం మరియు శిష్యత్వం. ఇది నూ.ని లో అన్ని క్రియా కాలములలో వివరించబడింది:

- అనిశ్చితి తధర్మము (పూర్తయిన చర్య), అపోస్తలుల కార్యములు 15:11; రోమా 8:24; 2 తిమోతి. 1:9; తీతుకు 3:5)
- పరిపూర్ణ (నిరంతర ఫలితాలతో పూర్తి చేసిన చర్య), ఎఫెసీ. 2:5,8
- వర్తమాన (నిరంతర చర్య), 1 కొరింథీ. 1:18; 15:2; 2 కొరింథీ. 2:15
- భవిష్యత్ (భవిష్యత్ సంఘటనలు లేదా కొన్ని సంఘటనలు), రోమా 5:8,10; 10:9; 1 కొరింథీ. 3:15; ఫిలిప్పీ. 1:28; 1 థెస్స. 5:8-9; హెబ్రీ. 1:14; 9:28

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఆయనతోకూడ బ్రతుకుదుము"** ఇది మరొక అరుదైన సిన్ (*syn*) సమ్మేళనం (చూ.  రోమా 6:8; 2 కొరింథీ. 7:3). ఇది యేసుతో నిరంతర సహవాసం, విశ్వాసం ద్వారా ఇప్పుడు మాత్రమే కాదు, ఒక రోజు (మరియు ప్రతి రోజు) ముఖాముఖిగా కలిసే వరకూ విశ్వాసుల యొక్క విశ్వాసాన్ని సూచిస్తుంది.

మొదటి మూడు "అయితే" నిబంధనల భవిష్యత్ కాల క్రియలతో ముగుస్తాయి, ఇవి ఎస్కటోలాజికల్ (అనగా, అంత్యదినం) అమరికను ఊహిస్థాయి. నూ.ని మొత్తంలో అప్పుడేకానీ ఇంకా లేదు అనే టెన్షన్ ఉంది. దేవుని రాజ్యం యేసులో వచ్చింది (ప్రారంభమైంది) కానీ అది పూర్తి కాలేదు. విశ్వాసులు ఇప్పుడు రాజ్యం యొక్క అనేక అంశాలను అనుభవిస్తారు, కాని ఇతరులు రెండవ రాకడకు ప్రత్యేకించబడ్డారు.

▣ **"సహించినవారమైతే"** ఈ వ్యాకరణ నిర్మాణం (మొదటి శ్రేణి షరతులతో కూడిన వాక్యము) విశ్వాసులు పట్టుదలతో ఉంటారని ఊహిస్తుంది.

**2:12 "ఆయనతోకూడ ఏలుదుము"** ఇది 1 కొరింథీ. 4:8లో మరియు ఇక్కడ మరొక సిన్ (*syn*) సమ్మేళనం కనుగొనబడినది. పౌలు ఈ సమ్మేళనాలను చాలా ఇష్టపడతాడు. సమయం, స్థలం మరియు పాలుపొందువారు అనిశ్చితం.

**ప్రత్యేక అంశం: దేవుని రాజ్యములో ఏలుట (SPECIAL TOPIC: REIGNING IN THE KINGDOM OF GOD)**

## ప్రత్యేక అంశము : దేవుని రాజ్యములో ఏలుట

క్రీస్తుతో ఏలుట అనే అంశం "దేవుని రాజ్యము" అనబడే వేదాంత వర్గానికి చెందినది. ఇశ్రాయేలు యొక్క నిజమైన రాజు దేవుడే (చూ. 1 సమూయేలు 8:7) అనే పా.ని ఉద్దేశాన్ని కొనసాగిస్తుంది. యూదా గోత్రము ద్వారా (చూ. 2 సమూయేలు 7) మరియు యెష్షయి కుటుంబము ద్వారా (1 సమూయేలు 8:7; 10:17-19) ఆయన ప్రతీకగా (చూ. ఆది. 49:10) ఏలుతున్నాడు.

పా.ని ప్రవచనాలలో మెస్సయి గూర్చిన వాగ్ధాన నెరవేర్పు యేసు. బెత్లెహేములో ఆయన అవతరించటం ద్వారా దేవుని రాజ్యమును ప్రారంభించాడు. దేవుని రాజ్యము, యేసు బోధనలలో ప్రధాన అంశం. రాజ్యం పూర్తిగా ఆయనలో వచ్చింది (చూ. మత్తయి 10:7; 11:12; 12:28; మార్కు 1:15; లూకా 10:9,11; 11:20; 16:16; 17:20-21).

ఏదేమైనా, రాజ్యం కూడా భవిష్యత్తు (ఎస్కాటోలాజికల్). ఇది ఉనికిలో ఉంది కాని సంపూర్ణంగా లేదు (చూ. మత్తయి 6:10; 8:11; 16:28; 22:1-14; 26:29; లూకా 9:27; 11:2; 13:29; 14:10-. 24; 22:16,18). మొదటి సారి వచ్చినప్పుడు ఆయన శ్రమపడే సేవకుడిగా, (చూ. యెషయా 52:13-53:12); వినయపూర్వకంగా వచ్చాడు (చూ. జెకర్యా 9:9), కాని అతను రాజుల రాజుగా తిరిగి వస్తాడు (చూ. మత్తయి 2:2; 21:5; 27:11-14). "పాలన" అనే భావన ఖచ్చితంగా ఈ "రాజ్యం" వేదాంతశాస్త్రంలో ఒక భాగం. దేవుడు యేసు అనుచరులకు ఈ రాజ్యాన్ని ఇచ్చాడు (లూకా 12:32 చూడండి).

క్రీస్తుతో పరిపాలించాలనే భావనకు అనేక అంశాలు మరియు ప్రశ్నలు ఉన్నాయి.

1. దేవుడు విశ్వాసులకు క్రీస్తు ద్వారా ఇచ్చిన "రాజ్యం" "ఏలుట"ను సూచిస్తుందని ఈ లేఖన భాగాలు నొక్కిచెప్తున్నాయా (చూ. మత్తయి 5:3,10; లూకా 12:32)?
2. మొదటి శతాబ్దపు యూదుల సందర్భంలో అసలు శిష్యులకు యేసు చెప్పిన మాటలు విశ్వాసులందరినీ సూచిస్తాయా (చూ. మత్తయి 19:28; లూకా 22:28-30)?
3. ఈ జీవితంలో పరిపాలనపై పౌలు నొక్కిచెప్పడం ఇప్పుడు పై గ్రంథాలకు విరుద్ధంగా ఉందా లేదా సంపూర్ణంగా ఉందా (చూ. రోమా 5:17; 1 కొరింథీ. 4:8)?
4. శ్రమలు మరియు పాలన ఎలాంటి సంబంధం కలిగి ఉన్నాయి (చూ. రోమా 8:17; 2 తిమోతి 2:11-12; 1 పేతురు 4:13; ప్రకటన 1:9)?
5. ప్రత్యక్షత యొక్క యొక్క పునరావృత అంశము, మహిమాన్వితమైన క్రీస్తు పాలనను పంచుకోవడం, కానీ ఆ పాలన
    a. భూసంబంధమైనదా, ప్రకటన 5:10
    b. వెయ్యేళ్ళ పాలనా, ప్రకటన 20:4-6

c. నిత్యత్వమా, ప్రకటన 2:26; 3:21; 22:5 మరియు దానియేలు. 7:14,18,27

Copyright © 2014 Bible Lessons International

▣ **"మనలను ఆయన యెరుగననును"** ఇది ఒక గట్టి హెచ్చరిక (1 తిమోతి 4:10 వద్ద SPECIAL TOPIC: APOSTASY *(అఫిస్తేమి, APHISTĒMI)* ప్రత్యేక అంశం: అపోస్తలత్వం చూడండి) ఇది హింస, నరకం మరియు మరణం యొక్క యుగం అని గుర్తుంచుకోండి (చూ. మత్తయి 10:32-33; లూకా 9:26; 1 తిమోతి 5:8; తీతుకు 1:16; 2 పేతురు 2:1; యూదా 4).

**2:13 "మనము నమ్మదగని వారమైనను, ఆయన నమ్మదగినవాడుగా ఉండును"** ఈ పదబంధం చాలా ఆశ్చర్యకరమైనది. పరిస్థితి ఇప్పటికీ మొదటి తరగతి (నిజమని భావించబడుతుంది); ఎవరైనా మూడవ తరగతి (సంభావ్య చర్య)ను అంచనా వేస్తారు.

ఏ అర్థంలో విశ్వాసులు నమ్మదగనివారు? ఇది ఈ క్రింది అర్థాలను ఇవ్వవచ్చు

1. హింస లేదా విచారణలో తడబడుతోంది
2. అబద్ధ బోధకులను అనుసరించుట
3. భక్తిహీన జీవనశైలి

ఇశ్రాయేలు వారు అవిధేయులుగా ఉన్నప్పటికి దేవుడు తన విస్వాసనీయతను కనుపరిచే పా.ని నిబంధన అంశాన్ని ప్రతిబింబిస్తుంది (చూ. మలాకి 3:6). అంతిమంగా విశ్వాసులు మార్పులేని దేవుని స్వభావము మీద మరియు ఆయన వాగ్దానముల మీదే నిరీక్షణ పెట్టుకొనియున్నారు. యెహోవా యొక్క విశ్వసనీయత వివరణాత్మక శీర్షికలలోను (ద్వితీయో. 7:9; యెషయా 49:7; 1 కొరింథీ. 1:9; 10:13; 2 కొరింథీ. 1:18; 1 థెస్స. 5:24; 2 థెస్స. 3:3) మరియు ఒక స్వభావముగాను (కీర్తన 36:5; 40:10; 89:1,2,5,8; 92:2; 119:90; హెబ్రీ. 6:17-18; 1 పేతురు 4:19) క్రీస్తులో పూర్తిగా తెలియపరచబడింది (హెబ్రీ. 6:13-20). ఎందుకంటే కొందరు విశ్వాసాన్ని విడిచిపెట్టారంటే (1 తిమోతి 4:1 వద్ద ప్రత్యేక అంశం: మతభ్రష్టుడు, SPECIAL TOPIC: APOSTASY *(అఫిస్తేమి, APHISTĒMI)* ను చూడండి) దేవుడు వారిని విడిచిపెట్టాడని కాదు (2 తిమోతి 1:12 వద్ద ప్రత్యేక అంశం: హామీ, SPECIAL TOPIC: ASSURANCE ను చూడండి)! స్వేఛ్ఛ అన్ని స్థాయిలలో పనిచేస్తుంది. అబద్ధ బోధకులను బట్టి మరియు వారి అనుచరుల విశ్వాసము బట్టి దేవుని కృప మరియు విశ్వసనీయత ప్రమాదంలో లేవు.

▣ **"తన స్వభావమునకు విరోధముగా ఏదియు చేయలేడు"** దేవుని స్వభావము ఎలా మారదో (అనగా, కీర్తన 102:27; మలాకి 3:6), అలానే యేసు స్వభావము కూడా మారదని ఇది నొక్కిచెప్తుంది (చూ. హెబ్రీ. 13:8)! ఈ మార్పులేని కృపా, కనికర దేవుని స్వభావమే విస్వాసుల యొక్క బలమైన ధైర్యము, నిరీక్షణ మరియు విశ్వాసము.

## NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 2:14-19

**[14]వినువారిని చెరుపుటకే గాని మరి దేనికినీ పనికిరాని మాటలనుగూర్చి వాదన పెట్టుకొనవద్దని ప్రభువు ఎదుట వారికి**

సాక్ష్యమిచ్చుచు ఈ సంగతులను వారికి జ్ఞాపకము చేయుము. [15]దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము.
[16]అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవై యుండుము. అట్టిమాటలాడువారు మరి ఎక్కువగా భక్తిహీనులగుదురు.
[17]కొరుకుపుండు ప్రాకినట్టు వారిమాటలు ప్రాకును, వారిలో హుమెనైయును ఫిలేతును ఉన్నారు. [18]వారు పునరుత్థానము గతించెనని చెప్పుచు సత్యము విషయము తప్పిపోయి కొందరి విశ్వాసమును చెరుపుచున్నారు.
[19]అయినను దేవుని యొక్క స్థిరమైన పునాది నిలుకడగా ఉన్నది. ప్రభువు తన వారిని ఎరుగునుఅనునదియు ప్రభువు నామమును ఒప్పుకొను ప్రతివాడును దుర్నీతినుండి తొలగిపోవలెను అనునదియు దానికి ముద్రగా ఉన్నది.

**2:14 "వారికి జ్ఞాపకము చేయుము"** ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము. 2 తిమోతి 1:3 వద్ద "గుర్తుంచుకో" గమనిక చూడండి.

▣ **"ఈ సంగతులను"** ఇది 2 తిమోతి 2:11-13 లేదా 14-19ను సూచిస్తుంది. 1 తిమోతిలో 1:4,6; 6:4,20 ఉన్నట్టు, 2 తిమోతి 2:14, 16, మరియు 23లో కూడా అబద్ధ బోధకులు వర్గీకరించబడ్డారు.

| | |
|---|---|
| **NASB** | **"దేవుని సన్నిధిలో వారిపై గంభీరంగా ఆరోపణ చేయుము"** |
| **NKJV** | **"ప్రభువు ఎదుట వారిని గద్దింపుము చేయుము"** |
| **TEV** | **"దేవుని ముందు వారిని హెచ్చరించండి"** |
| **NJB** | **"దేవుని నామములో వారికి చెప్పుము"** |

"దేవుడు" (MSS א, C, F, G, I) మరియు "ప్రభువు" (MSS A, D) మధ్య గ్రీకు వ్రాతప్రతుల వ్యత్యాసం ఉంది. "దేవుడు" అని ఉపయోగించి ఇదే విధమైన పదబంధం 2 తిమోతి 4:1 మరియు 1 తిమోతి 5:4,21 (మెట్జెర్, పేజి 647 చూడండి) లో కనిపిస్తుంది, కాబట్టి, *థియోస్* (*theos*) బహుశా అసలుది. UBS[4] దీనికి "B" రేటింగ్ ఇచ్చింది (దాదాపు ఖచ్చితంగా). ఈ వైవిధ్యాలలో చాలా వాటి మాదిరిగా, ఇది గణనీయమైన వేదాంత వ్యత్యాసాన్ని ఇవ్వదు.

ఇది *డియా* (*dia*) + *మార్టురోమై* (*marturomai*) అనే సమ్మేళనం, దీనికి అర్థం "ఉత్సాహంగా మరియు గంభీరంగా ప్రకటించడం" (చూ. లూకా 16:28; అపోస్తలుల కార్యములు 2:40; 8:25; 10:42; 18:5; 20:21,24; 23:11; 28:23; 1 తిమోతి 5:21; 2 తిమోతి 2:14; 4:1).

తిమోతి వేదాంతపరమైన ఊహాగానాలతో కాకుండా (చూ. 2 తిమోతి 2:14-26), దైవికంగా అబద్ధ బోధకులను ఎదుర్కోవటానికి పౌలు యొక్క అపోస్థలికత్వ ప్రతినిధిగా మరియు దేవుని ప్రతినిధిగా తన అధికారాన్ని ఉపయోగించాలి.

▣ **"మాటలనుగూర్చి వాదన పెట్టుకొనవద్దు"** ఒక వాస్తవిక మూలకం ఉంది (చూ. 2 తిమోతి 2:16; 1 తిమోతి 1:3-4; 4:7; 6:4,5,20; తీతుకు 3:9).

అనేక కారణాల వల్ల ఈ అబద్ధ బోధకులతో వేదాంత సంభాషణలో పాల్గొనవద్దని తిమోతి హెచ్చరించబడ్డాడు.

1. వారి మనస్సులు, కళ్ళు గంతలు కట్టబడినవి కనుక ఇది ఉపయోగం లేదు (చూ. 2 తిమోతి 2:14; 1 తిమోతి 4:2; 6:5; తీతుకు 3:11)

2. ఇది సంభాషణను విన్న ఇతర విశ్వాసులను క్షీణింపజేస్తుంది (చూ. 2 తిమోతి 2:14,18; 1 తిమోతి 6:20-21)
3. ఇది మరింత భక్తిహీనతకు దారితీస్తుంది (చూ. 2 తిమోతి 2:16,19; 1 తిమోతి 6:3)
4. ఇది కొరుకుపుండులాగా వ్యాపిస్తుంది (చూ. 2 తిమోతి 2:17)

▣ **"వినువారిని చెరుపుటకే"** "చెరుపు" అనేది గ్రీకు పదం, దీని నుండి మనకు "విపత్తు" అనే ఆంగ్ల పదం లభిస్తుంది. ఇది అక్షరాలా "పడగొట్టడం" (చూ. 2 పేతురు 2:6) లేదా "తారుమారు చేయడం" అని అర్థం (చూ. మత్తయి 21:12).

**2:15 "నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము"** ఇది అనిశ్చిత క్రియాశీల ధాత్వర్థపదముతో అనిశ్చిత క్రియాశీల అజ్ఞార్థకము. ఇది సంకల్పం యొక్క నిర్ణయాత్మక చర్యకు పిలుపు (చూ. రోమా 6:13; ఎఫెస్సీ. 4:3).

▣ **"యోగ్యునిగాను"** ఇది ఒక లోహశోధనా పరమైన పదం. ఇది "ఆమోదం కొరకు చూసే ఒక పరీక్ష" కోసం వాడబడే పదబంధము అయింది. ఏదో నిజమైనదిగా నిర్ధారించడానికి ఇది ఒక రూపకం (చూ. 1 కొరింథీ. 11:19; 2 కొరింథీ. 10:18). 1 తిమోతి 6:9 వద్ద ప్రత్యేక అంశం: "పరీక్ష" కోసం గ్రీకు పదాలు మరియు అర్థాలు చూడండి.

▣ **"దేవుని యెదుట"** దేవుడే మన బోధనలను, ఉపదేశములను మరియు జీవనశైలిని ఆమోదము చెయ్యవలసినవాడు.

▣ **"సిగ్గుపడనక్కరలేని పనివానిగాను"** ఆత్మలేని బైబిలు బోధనలు మరియు క్రీస్తు స్వభావం లేని జీవనశైలి, ప్రభువు యెదుట వారు నిలబడినప్పుడు వారు సిగ్గుపడేటట్టు చేస్తాయి (చూ. 2 కొరింథీ. 5:10). పౌలు మనుషుల ముందు కాదు కాని, ప్రభువు ముందు సిగ్గుపడటం గురించి ఆందోళన చెందాడు (చూ. 2 తిమోతి 1:8,12,16).

▣ **"సరిగా ఉపదేశించువానిగాను"** ఇది ఒక వర్తమాన క్రియాశీల అసమాపకము. దీనికి అర్థం "సూటిగా కత్తిరించడం." ఇది ఇక్కడ నూ.నిలో మాత్రమే కనిపిస్తుంది. రహదారిని నిర్మించడం, మడతలను సరిచేయుట లేదా రాతి కట్టడం నిర్మాణాన్ని నిర్మించడానికి ఇది తరచుగా ఉపయోగించబడింది (చూ. సెప్తూగింట్లో సామెతలు 3:6; 11:5).

ఈ పదాన్ని సరళ రేఖను కత్తిరించడానికి రూపకంగా ఉపయోగిస్తారు. సత్యానికి సూటియైన (నీతివంతమైన) మార్గం దేవుని వాక్యం. "స్ట్రెయిట్" అనే పదం "రివర్ రీడ్" కొరకు వాడబడే పదం నుండి తీసుకోబడిన పా.ని నిర్మాణ పదం, ఇది గోడలు, వీధులు మొదలైన వాటి యొక్క క్షితిజ సమాంతరం నిటారుగా నిర్ధారించడానికి ఉపయోగించబడింది. యెహోవా తన స్వభావాన్ని వివరించడానికి ఈ పదాన్ని ఉపయోగించాడు. ఇది "న్యాయమైనది" లేదా "సరైనది" గా అనువదించబడింది (అన్ని సంబంధిత రూపాలు మరియు తీతుకు 2:12 వద్ద ప్రత్యేక అంశం చూడండి). దేవుడు పాలకుడు లేదా ప్రమాణం దీని ద్వారా మిగతావన్నీ మదింపు చేయబడతాయి. అపోస్తలిక సత్యం దేవుని స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది; అపోస్తలత్వ జీవనం దేవుని స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది. అబద్ధ బోధకులు రెండింటిలోనూ విఫలమవుతారు!

▣ **"సత్యవాక్యము"** ఎఫెసీ. 1:13; కొలస్సి. 1:5 మరియు యాకోబు 1:18 లో ఇది సువార్తను సూచిస్తుంది. ఇక్కడ ఇది, తిమోతి చేత ఆమోదించబడి పరిణతి చెందిన విశ్వాసులచే అంగీకరించబడి మరియు జీవించుచున్న పౌలు బోధించిన అపోస్తలత్వ సత్యాన్ని సూచిస్తుంది. క్రొత్త నిబంధనలోని అపోస్తలత్వ బోధ, ఉపదేశం మరియు అక్షరాల అభివృద్ధిపై మంచి పుస్తకం కోసం *బర్త్*

*ఆఫ్ ఎ న్యూ టెస్ట్మెంట్* (*Birth of a New Testament*) by William L. Bevins (Union Baptist University, Carson City, TN)ను చూడండి. 1 తిమోతి 2:4 వద్ద ప్రత్యేక అంశం: పౌలు రచనలలో సత్యం చూడండి.

**2:16 "అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవై యుండుము"** ఇది ఒక వర్తమాన మధ్య ఆదేశము. కాపరిత్వ లేఖలలో ఇది ఒక ప్రధాన ఇతివృత్తం (చూ. 1 తిమోతి 6:20; తీతుకు 3:9).

▣ **"అది దారి తీస్తుంది"** అబద్ద బోధకులు మరియు వారి అనుచరులు భక్తిహీనత మరియు ఆత్మ వంచనకు ఒక మార్గాన్ని తయారు చేస్తున్నారు (చూ. 2 తిమోతి 3:9, 15) కాని విశ్వాసులు నీతి మరియు సత్య సరళమైన మార్గం వైపు ఉండాలి (చూ. 2 తిమోతి 2:15).

**2:17**

| | |
|---|---|
| **NASB, NRSV** | **"వారి మాటలు కొరుపుండులా ప్రాకును"** |
| **NKJV** | **"వారి సందేశాలు కాన్సర్ లా ప్రాకుతాయి"** |
| **TEV** | **"అటువంటి బోధనలు మాంసాన్ని తినే పుండులా ఉంటాయి"** |
| **NJB** | **"ఈ రకమైన చర్చ కొరుకుడుపుండు వంటి అవినీతిని వ్యాపిస్తుంది"** |

తప్పుడు బోధన యొక్క ప్రభావాలను గూర్చిన స్పష్టమైన సామెతను చూడండి! తప్పుడు బోధ వేగంగా పెరుగుతున్న క్యాన్సర్ లాంటిది, విశ్వాసులలో కూడా వ్యాపిస్తుంది, మరియు పర్యవసానాలు రూపకం వలె భయంకరమైనవి (చూ. 1 తిమోతి 6:20-21).

▣ **"హుమెనైయును"** 1 తిమోతి 1:20 వద్ద గమనికను చూడండి.

▣ **"ఫిలేతును"** ఈ వ్యక్తి కోసం నూ.ని లో ఇక్కడ మాత్రమే ప్రస్తావించబడింది.

**2:18 "సత్యము విషయము తప్పిపోయి"**ఇది అక్షరాలా "గురిని కోల్పోవటం" అని అర్థం, ఇది విలువిద్య నుండి ఒక రూపకం (చూ. 1 తిమోతి 1:19; 4:1; 5:8; 6:10,21). పాపం (*హమర్తియా, hamartia*) కొరకు సాధారణముగా వాడబడిన పదానికి అర్థం గురిని చేరుకోవటానికి సత్తువ లేకపోవటం. ఇది సరళమైన మార్గాన్ని కత్తిరించడానికి ఈ అధ్యాయంలో ఉన్న ప్రాముఖ్యతకు సంబంధించినది (చూ. 2 తిమోతి 2:15-16). దేవుడు "నిటారుగా" ఉన్నాడు (అనగా, ఒక రీడ్ నదికొరకు ఉపయోగించి ఒక హీబ్రూ వాణిజ్య రూపకంకు సంబంధించినది, తీతుకు 2:12 వద్ద ప్రత్యేక అంశం చూడండి), ఇది "సరైనది" లేదా "న్యాయమైనది" వాటికి సమానం. అయన ప్రజలు అయన లక్షణాలను ప్రతిబింబించాలి, కాని ఈ అబద్ధ బోధకులు మరియు వారి అనుచరులు అపోస్తలత్వ సత్యం నుండి తోలటాన్ని బట్టి వారు తిన్ననైన మార్గాన్ని విడిచిపెట్టినట్లు స్పష్టంగా చూపించారు (అనగా, ప్రారంభ సంఘానికి శీర్షిక అయిన "మార్గము"). 1 తిమోతి 4:1 వద్ద ప్రత్యేక అంశం : మతభ్రష్టుడు, SPECIAL TOPIC: APOSTASY *(అఫిస్టేమి, APHISTĒMI)* ను చూడండి.

▣ **"పునరుత్థానము గతించెనని చెప్పుచు"** ఇది పరిపూర్ణ క్రియాశీల ధాత్వర్థపదము (చూ.  1 కొరింథీ. 15:12). సాధ్యమయ్యే వివరణలు ఏవనగా

1. గ్రీకు ద్వంద్వవాదం, ఇది శాశ్వతత్వానికి భౌతిక కోణాన్ని తిరస్కరించింది.
2. మరణం వద్ద దేవునితో ఒక దైవిక స్పార్క్ ఐక్యమౌతాదని  ప్రతి వ్యక్తిలో గ్రీకు తత్వశాస్త్రం నొక్కి చెప్తుంది.
3. సద్దూకీయుని - మరణానంతరం ఏదైనా భౌతిక జీవితం లాంటి దాన్ని తిరస్కరించటం.
4. పునరుత్థానం క్రీస్తు కోసం మాత్రమే
5. పునరుత్థానం ఇప్పటికే జరిగిపోయింది (చూ.  2 థెస్స. 2:1-2)
6. రక్షణలో విశ్వాసులు క్రొత్త జీవితానికి పునరుద్దరించటం జరుగుతుంది (చూ.  యోహాను 5:25; రోమా 6:1-11; కొలస్సీ. 2:12-13)

UBS[4] లో "the" అనేది బ్రాకెట్టులో ఉన్నది, దీనిని బట్టి ఒరిజినల్ భాగం అయ్యిఉండవచ్చు అని అనుకోవచ్చు, MSS א, F, G, మరియు గ్రెగోరియన్ భాషాంతరము (5వ శతాబ్దం) అదే విధంగా సిరిల్ ఆఫ్ అలెగ్జాండ్రియ (క్రీ.శ. 444) చే వాడబడిన గ్రీకు భాగంలో కూడా దీన్ని మినహాయించి ఉండవచ్చు.

ఇలాంటి వైవిధ్యాలు ఉన్నప్పటికీ, నిజమైన భాగం కోల్పోబడలేదు కాని మిగతావాటిలో ఒకటిగా ఉన్నాది. అపోస్తలుల ప్రేరేపిత భాగం ఆధునిక పాఠకులకు ఇప్పటికీ అందుబాటులో ఉంది. దాని సత్యం, అర్థం లేదా సిద్ధాంతం కోల్పోబడలేదు. జ్ఞానవాదం ఈ వేదాంత వాదనను స్పష్టం చేసింది. దీనిని క్రింద పేర్కొన్న వారు గుర్తించి తిరస్కరించారు

1. ఫిలిప్పీ 3:5లకు పాలికార్ప్ (క్రీ.శ. 69-155)
2. జస్టిన్ మార్టిర్ ( క్రీ.శ. 162-168 లో చంపబడ్డాడు) – *డైలోగ్ విత్ ట్రైఫో* (*Dialogue with Trypho*) 80
3. ఐరేనియాస్ (క్రీ.శ. 180లో *Adv. Haer* వ్రాశాడు) – *ఎగైనెస్ట్ హెరేసీస్* (*Against Heresies*) I.23.5; II.31.2
4. టెర్తుల్లియన్ (క్రీ.శ. 160-220)
    a. *తప్పుడు బోధలు* 33:7కి విరుద్ధంగా ఉత్తరువు -*ప్రేస్క్రిప్షన్స్ ఎగైనెస్ట్ హెరేటిక్స్* (*Prescriptions Against Heretics*) 33:7
    b. శరీరము యొక్క పునరుత్థానము19 - *ఆఫ్ ద రిసరక్షన్ ఆఫ్ ద ఫ్లేష్*  (*Of the Resurrection of the Flesh*) 19

| | |
|---|---|
| **NASB** | **"ఈ విధంగా కొంతమంది విశ్వాసాన్ని కలవరపెట్టబడింది"** |
| **NKJV** | **"వారు కొంతమంది విశ్వాసాన్ని పడగొట్టారు"** |
| **NRSV, TEV** | **"వారు కొంతమంది విశ్వాసాన్ని కలవరపెడుతున్నారు"** |
| **NJB** | **"వారు కొంతమంది ప్రజల విశ్వాసాన్ని కలవరపెడుతున్నారు"** |

ఇది "తారుమారు చేయటానికి" (చూ.  యోహాను 2:15) లేదా "పడగొట్టడానికి" నుండి వచ్చిన వర్తమాన క్రియాశీల నిశ్చితార్థము, ఇది "అణచివేయడానికి" లేదా "అవినీతికి" రూపకంగా ఉపయోగించబడుతుంది (చూ.  తీతుకు 1:11 మరియు 1

తిమోతి 1:19; 6:21 యొక్క ఫలితాలు). మతభ్రష్టత్వానికి సంబంధించి దీని అర్థం లేదా ఇది సూచించేది ఖచ్చితంగా (1 తిమోతి 4:1 లోని ప్రత్యేక అంశం చూడండి) అనిశ్చితం, కానీ ఇది ఖచ్చితంగా ఆధ్యాత్మిక విపత్తు! "వాటి ఫలాల ద్వారా మీరు వాటిని తెలుసుకుంటారు" (చూ. 2 తిమోతి 2:19), అని మత్తయి 7 లోని చెప్పబడిన మాటలు నిజం!

"విశ్వాసం" అనే పదాన్ని మూడు రకాలుగా అర్థం చేసుకోవచ్చు

1. ఆహ్వానించటానికి ఒక వ్యక్తి
2. నమ్మడానికి ఆ వ్యక్తి గురించిన నిజాలు
3. ఆ వ్యక్తిలా జీవించడానికి జీవితం

**2:19 "దేవుని యొక్క స్థిరమైన పునాది"** క్రీస్తు అను పునాదిపై దేవుని ప్రజలు భవనంగా నిర్మించబడటం అనేది పౌలుకు ఇష్టమైన రూపకాలలో ఒకటి (చూ. 1 కొరింథీ. 3:10ff; ఎఫెసీ. 2:20 ff; 1 తిమోతి 3:15). ఈ సందర్భంలో, ఇది అబద్ధ బోధకులకు విరుద్ధంగా ఖచ్చితంగా మరియు దృఢంగా నిలిచే దేవుని సత్యాన్ని సూచిస్తుంది. విశ్వాసులు దేవుని స్వభావముపై మరియు ఆయన వాగ్దానాలపట్ల ఆయన విశ్వసనీయతపై నిరీక్షణ ఉంచారు.

**ప్రత్యేక అంశం: ఇశ్రాయేలు దేవుని గుణగణాలు (SPECIAL TOPIC: CHARACTERISTICS OF ISRAEL'S GOD)**

## ప్రత్యేక అంశము : ఇశ్రాయేలు దేవుని యొక్క గుణగణాలు (పాత నిబంధన)

1. దయగలవాడు (BDB 933, KB 1216) – నిర్గమ. 34:6; ద్వితీయో. 4:31; 2 దిన. 30:9; కీర్తన 86:15; 103:8; 111:4; నెహెమ్యా 9:17,31; యోవేలు 2:13; యోనా 4:2
2. కృపగలవాడు (BDB 337, KB 333) – నిర్గమ. 34:6; 2 దిన. 30:9; కీర్తన 86:15; 103:8; 111:4; నెహెమ్యా 9:17,31; యోవేలు 2:13; యోనా 4:2
3. కోపబడుటకు ఆలస్యం చేయువాడు (BDB 74, BDB 60ని నిర్మించడం) – నిర్గమ. 34:6; కీర్తన 86:15; 103:8; నెహెమ్యా 9:17; యోవేలు 2:13; యోనా 4:2
4. కృప సత్యము గలవాడు (BDB 912 I CONSTRUCT BDB 338) – నిర్గమ. 34:6-7; కీర్తన 86:15; 103:8; నెహెమ్యా 9:17; యోవేలు 2:13; యోనా 4:2
5. విశ్వస్యత గలవాడు (లేదా "సత్యము" BDB 54, ప్రత్యేక అంశం: నమ్ము, నమ్మిక, విశ్వాసము మరియు పా.నిలో విశ్వాస్యత, SPECIAL TOPIC: Believe, Trust, Faith and Faithfulness in the OT ను చూడండి) – నిర్గమ. 34:6; ద్వితీయో. 7:9; కీర్తన 86:15; యెషయా 49:7; యిర్మియా 42:5
6. క్షమించుదేవుడు (BDB 699, KB 757) – నెహెమ్యా 9:17
7. ఎడబాయువాడు కాదు (BDB 736 I, KB 806) – నెహెమ్యా 9:17,31
8. కీడు చేయక పశ్చాత్తాప్త పడును (BDB 636, KB 688, *నిఫాల్* (*Niphal*) అసమాపక క్రియ + BDB 948) – యోవేలు 2:13; యోనా 4:2
9. గొప్ప దేవుడు (BDB 42, 152) – నెహెమ్యా 1:5; 9:32
10. గొప్పవాడు మరియు భయంకరుడు (BDB 152, 431) – నెహెమ్యా 1:5; 4:14; 9:32

11. నిబంధన నిలుపువాడు (BDB 1036, 136) – నెహెమ్యా 1:5; 9:32

12. అమితమైన ప్రేమ (BDB 338) – నెహెమ్యా 1:5; 9:32 (ప్రత్యేక అంశం: అనుగ్రహము (హెసేద్), SPECIAL TOPIC: Lovingkindness (*hesed*) ను చూడండి)

ఇవి అన్నియు కూడా తన ప్రజలైన, ఇశ్రాయేలీయుల ఎడల దేవుని మనోభావాలను తెలియజేస్తున్నాయి. ఆయన గుణగణాలు ఎన్నడు మారవు (చూ. మలాకీ 3:6), అందునుబట్టి, ఆయన యొక్క నమ్మకమైన విశ్వాసులకు ఇవి వర్తించబడును (అనగా, 2 కొరింథీ. 1:3).

Copyright © 2014 Bible Lessons International

▣ **"నిలుకడగా ఉన్నది"** ఇది పరిపూర్ణ క్రియాశీల నిశ్చితార్థము. ది యునైటెడ్ బైబిల్ సొసైటీస్ *ఎ హ్యాండ్ బుక్ ఆన్ పాల్స్ లెటర్స్ టు తిమోతి అండ్ టైటస్* (*A Handbook on Paul's Letters to Timothy and Titus*), పేజి 210, "పునాది" ని గుర్తించటానికి నాలుగు విధాలను మన ముందు ఉంచింది.

1. క్రీస్తే మూలరాయి (చూ. యెషయా 28:16; రోమా 9:33; 1 కొరింథీ. 3:10-12)
2. క్రీస్తును గూర్చిన వార్త (చూ. ఎఫెసీ. 2:20)
3. సంఘము, దేవుని శరీరము
4. సత్యము(మంచి బోధ)

**ప్రత్యేక అంశం: మూలరాయి (SPECIAL TOPIC: CORNERSTONE)**

## ప్రత్యేక అంశము : రాయి (BDB 6, KB 7) మరియు "మూలరాయి"( BDB 819, KB 944)

I. పా.ని వాడకం

A. మంచి పునాదిని తయారుచేయటానికి కఠినమైన మన్నికైన వస్తువు రాయి అనే భావన యెహోవా (YHWH) ను వివరించడానికి ఉపయోగించబడింది (చూ. యోబు 38:6; కీర్తన. 18:2 లో "రాక్/రాయి," కొరకు రెండు పదాలు ఉపయోగించబడ్డాయి BDB 700, 849).

B. ఇది తరువాత మెస్సియానిక్ బిరుదుగా అభివృద్ధి చెందింది (చూ. ఆది. 49:24; కీర్తన 118:22; యెషయా28:16).

C. "రాయి" లేదా "రాక్" అనే పదం మెస్సీయ ద్వారా యెహోవా (YHWH) ఇచ్చిన తీర్పును సూచిస్తుంది (చూ. యెషయా 8:16 [BDB 6, BDB 103ని కూర్చుతుంది]; దానియేలు. 2:34-35,44-45 [BDB 1078] ).

D. ఇది భవన రూపకంగా అభివృద్ధి చెందింది (ముఖ్యంగా యెషయా 28:16)

1. పునాది రాయిలో బధ్రముగా మరియు మొదట ఉంచబడేది మిగతా భవనానికి కోణాలను నిర్దేశిస్తుంది. దానిని "మూలరాయి" అని పిలుస్తారు.
2. ఇది గోడలను కలిపిఉంచే చివరి రాయిని కూడా సూచిస్తుంది (చూ. జెకర్యా. 4:7; ఎఫెసీ. 2:20, 21), ఇది హీబ్రూ *రోష్* (*rosh*) నుండి (అనగా, తల), "క్యాప్స్టోన్ (the capstone)" అని పిలుస్తారు.

3. “మూలరాయి (key stone),” తలుపుల వంపు మధ్యలో ఉండి, గోడల యొక్క మొత్తం బరువును కలిగి ఉంటుంది, దీనిని కూడా సూచించవచ్చు.

II. నూ.ని వాడకం

A. యేసు తనను తాను ప్రస్తావిస్తూ 118 వ కీర్తనను చాలా సార్లు కోట్ చేసాడు (మత్తయి 21:41-46; మార్కు 12:10-11; లూకా 20:17).

B. విశ్వాసం లేని, తిరుగుబాటు చేసిన ఇశ్రాయేలును యెహోవా తిరస్కరించిన సంబందించినదిగా పౌలు 118వ కీర్తనను వాడాడు (రోమా 9:33 చూడండి).

C. ఎఫెసీ. 2:20-22లో “మూలస్తంభం” అనే భావనను క్రీస్తును సూచిస్తూ ఉపయోగించాడు.

D. పేతురు యేసు అను ఈ భావనను 1 పేతురు 2:1-10లో ఉపయోగించెను. యేసు మూలరాయి మరియు విశ్వాసులు జీవముగల రాళ్ళు (అనగా, విశ్వాసులు దేవాలయములు, చూ. 1 కొరింథీ. 6:19), ఆయన మీద నిర్మించబడెను (అనగా, యేసు నూతన దేవాలయము, చూ. మార్కు 14:58; మత్తయి 12:6; యోహాను 2:19-20). యూదులు ఎప్పుడైతే యేసుని మెస్సయ్యగా తిరస్కరించారో అప్పుడే వారి నిరీక్షణకు మూలాన్ని తిరస్కరించారు.

III. వేదాంతపరమైన వాక్యములు

A. యెహోవా దావీదుని/సలోమోనుని దేవాలయము నిర్మించడానికి అనుమతించెను. వారు నిబంధనను పాటిస్తే ఆయన వారిని ఆశీర్వదించి మరియు వారితో ఉంటానని చెప్పెను (చూ. 2 సమూయేలు 7), కానీ వారు పాటించనిచో ఆ దేవాలయము శిధిలమగును (చూ. 1 రాజులు 9:1-9)!

B. రబ్బీనీయుల జుడాయిజమ్ రూపము మరియు ఆచారకాండ మరియు అలక్ష్యము చేయబడిన విశ్వాసం యొక్క వ్యక్తిగత అంశం మీద కేంద్రీకరించెను (చూ. యిర్మీయా 31:31-34; యెహెజ్కేలు 36:22-38). దేవుడు తన స్వరూపములో చేయబడిన వారిలో ఒక క్రమమైన, వ్యక్తిగత, దైవ సహవాసమును కోరుకొనును (ఆది. 1:26-27). మత్తయి 5:20, జుడాయిజాన్ని గురిపెట్టినట్టు లూకా 20:17-18 కూడా భయపెట్టే తీర్పు సంబంధ మాటలను కలిగి ఉంది.

C. యేసు తన భౌతిక శరీరమును సూచించడానికి దేవాలయము అనే భావనను వాడెను (చూ. 2 యోహాను 2:19-22). ఇది యేసయ్యే మెస్సయ్యా అనే వ్యక్తిగత విశ్వాస భావన యెహోవాతో సంబంధమునకు కీలకము అను దానిని కొనసాగిస్తూ మరియు విస్తరింపజేస్తుంది (అనగా, యోహాను 14:6; 1 యోహాను 5:10-12).

D. మానవులలో దెబ్బతిన్న భగవంతుని ప్రతిమను పునరుద్ధరించి (ఆది. 1:26-27 మరియు ఆదికాండము 3) తద్వారా దేవునితో సహవాసం సాధ్యపరచటమే రక్షణ యొక్క ఉద్దేశం. ఇప్పుడు క్రీస్తు యొక్క స్వారూప్యం కలిగియుండుటయే క్రైస్తవ్యం యొక్క లక్ష్యం. విశ్వాసులు సజీవ రాళ్ళు కావాలి (అనగా, క్రీస్తులా నిర్మించబడిన చిన్న దేవాలయాలు).

E. యేసు మన విశ్వాసానికి పునాది మరియు మన విశ్వాసం యొక్క మూలరాయి (అనగా ఆల్ఫా మరియు

ఒమేగా). అయినప్పటికీ, పొరపాట్ల రాయి మరియు నేరం యొక్క శిల కూడా (యెషయా 28:16). ఆయనను కోల్పోవడం అంటే ప్రతిదీ కోల్పోవడంతో సమానం. ఇక్కడ మధ్య నేల అంటూ ఏమీ ఉండదు!

Copyright © 2014 Bible Lessons International

▣ **"దానికి ముద్రగా ఉన్నది"** ఇది బహుశా ఒక సూచన

1. మూలస్తంభంలో భవనం యొక్క ఉద్దేశ్యాన్ని చెక్కే పురాతన ఆచారం.
2. యాజమాన్యం యొక్క అధికారిక మైనపు ముద్రకు సూచన (చూ. యోహాను 3:33; 6:27; రోమా 4:11; 15:28; 1 కొరింథీ. 9:2; 2 కొరింథీ. 1:22; ఎఫెసీ. 1:13 ; 4:30; ప్రకటన 7:3-8)

**ప్రత్యేక అంశం: ముద్ర (SPECIAL TOPIC: SEAL)**

## ప్రత్యేక అంశము : ముద్ర

ముద్ర అనేది వీటిని సూచించే ప్రాచిన విధానము

1. సత్యము (చూ. యోహాను 3:33)
2. యాజమాన్య హక్కు (చూ. యోహాను 6:27; 2 తిమోతి 2:19; ప్రకటన 7:2-3; 9:4)
3. రక్షణ లేదా కాపుదల (చూ. ఆది. 4:15; మత్తయి 27:66; రోమా 4:11; 15:28; 2 కొరింథీ. 1:22; ఎఫెసీ. 1:13; 4:30; ప్రకటన 20:3)
4. దేవుడు వాగ్దానము చేసిన బహుమానము యొక్క వాస్తవ చిహ్నమై యుండవచ్చు (చూ. రోమా 4:11 మరియు 1 కొరింథీ. 9:2)

ప్రకటన 7:2-4; 9:4లో ఈ ముద్ర యొక్క ఉద్దేశము దేవుని ఉగ్రత వారిని బాధించకుండునట్లు దేవుని ప్రజలకు ఇవ్వబడే గుర్తింపు. సాతాను ముద్ర, దేవుని ఉగ్రతకు లోనైయేవారిని గుర్తిస్తుంది. ప్రకటనలో "శ్రమలు" (అనగా, థ్లిప్సిస్ (*thlipsis*)) అవిశ్వాసులు విశ్వాసులను హింసించుటకు సూచనా, అయితే ఉగ్రత/కోపము (అనగా, *ఓర్గే* (*orgē*) లేక తుమోస్ (*thumos*)) అనేది అవిశ్వాసుల మారుమనస్సు పొంది మరియు క్రీస్తు వైపు విశ్వసుములోనికి నడిపించుటకు దేవుని తీర్పుగా ఉన్నది. తీర్పులోని ఈ సానుకూల అంశమును మనము లేవియకాండము 26; ద్వితియోపదేశకాండము 27-28;30, కీర్తన 1 యందు ఉన్న నిబంధనలోని శాపములు/ఆశీర్వాదముములు యందు చూడగలము

Copyright © 2014 Bible Lessons International

▣ **"ప్రభువు తన వారిని ఎరుగును"** సెప్తూజింట్ లో చారిత్రక వర్గాలు మరియు విభజనల యొక్క అమరికలకు సంఖ్యా. 16:5, అలాగే యోహాను 10:14,27 కూడా సూచన కావచ్చు.

▣ **"ప్రభువు నామమును ఒప్పుకోను ప్రతీవాడును దుర్నీతినుండి"** ఇది ఉద్దేశపూర్వక అస్పష్టత కావచ్చు. "ప్రభువు" అనే పదం యెహోవాను సూచిస్తుందా లేదా యేసును సూచిస్తుందా? పా.నిలో, యెహోవాపేరును పిలవడం ఆరాధన యొక్క రూపకం. నూ.ని రచయిత "పేరు" యొక్క ఈ ఉపయోగాన్ని ఒక మార్గంగా స్వీకరించాడు

1. యేసు దేవుడని నొక్కి చెప్పడం
2. ఆయనను దేవునిగాను మరియు ప్రభువుగాను గుర్తించటం
3. ఆయనను పిలవడం అంటే రోజువారీ జీవితంలో అతని చర్యలను మరియు స్వభావాన్ని అనుకరించడం (అలాగే ఆరాధన సంఘటనలు)

ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము, ఇది యేసుతో సంబంధాన్ని కొనసాగించేవారిని సూచిస్తుంది. హెబ్రూలో పేరు అనేది ఒక వ్యక్తి యొక్క స్వభావాన్ని చెప్పే మార్గం. విశ్వాసులు రక్షింపబడటానికి యేసు నామమును పిలిచినప్పుడు, అనుచరులుగా ఆయన పేరును ప్రతిబింభించి, వారు ఆయనను నమ్ముకొని జీవించాలి!

ప్రత్యేక అంశం: దేవుని నామము (SPECIAL TOPIC: THE NAME OF THE LORD)

## ప్రత్యేక అంశము : దేవుని నామము (నూతన నిబంధన)

సంఘములో త్రిత్వమైన దేవుని క్రియాశీలిక శక్తి మరియు అయన వ్యక్తిగత సన్నిధికి ఇది నూతన నిబంధనలో వాడబడిన ఒక సాధారణ వాక్యము. ఇది ఏదో మంత్రము కాదు గాని, యేసులో కనబడే దేవుని గుణమునకు విజ్ఞాపన.

తరచుగా ఈ వాక్యము యేసుని ప్రభువుగా వర్ణించును (చూ. ఫిలిప్పీ. 2:11)

1. యేసునందు ఒకని విశ్వాసమును ఒప్పుకొనుట (చూ. రోమా 10:9-13; అపోస్తలుల కార్యములు 2:21,38; 8:12,16; 10:48; 19:5; 22:16; 1 కొరింథీ. 1:13,15; యాకోబు 2:7)
2. ఒక దయ్యములను వెళ్ళగొట్టే సమయమందు (చూ. మత్తయి 7:22; మార్కు 9:38; లూకా 9:49; 10:17; అపోస్తలుల కార్యములు 19:13)
3. ఒక స్వస్థత యందు (చూ. అపోస్తలుల కార్యములు 3:6,16; 4:10; 9:34; యాకోబు 5:14)
4. ఒక పరిచర్య కార్యము యందు (చూ. మత్తయి 10:42; 18:5; లూకా 9:48)
5. ఒక సంఘ క్రమశిక్షణ యందు (చూ. మత్తయి 18:15-20)
6. అన్యులకు భోధించే సమయములో (చూ. లూకా 24:47; అపోస్తలుల కార్యములు 9:15; 15:17; Rom. 1:5)
7. ప్రార్ధనలో (చూ. యోహాను 14:13-14; 15:7,16; 16:23; 1 కొరింథీ. 1:2)
8. క్రైస్తవ్యమును సూచించే సమయములో (చూ. అపోస్తలుల కార్యములు 26:9; 1 కొరింథీ.1:10; 2 తిమోతి 2:19; యాకోబు 2:7; 1 పేతురు 4:14)

మనము ప్రకటించేవారిగా, పరిచర్య చేసేవారిగా, సహాయుకులుగా, దయ్యములను వెళ్ళగొట్టే వారిగా మొదలగు వాటిని మనము చేసేటప్పుడు మనము అన్నియు కూడా ఆయన గుణము, అయన శక్తి, అయన అనుగ్రహము – అయన నామములోనే చేయుదుము (అనగా, ఫిలిప్పీ. 2:9-10)!

Copyright © 2014 Bible Lessons International

▣ **"దుర్నీతినుండి తొలగిపోవలెను"** ఇది అనిశ్చిత క్రియాశీల ఆదేశము. ఇది సెప్టూగింట్లో సంఖ్యా. 16:26-27 కు సూచన కావచ్చు. సందర్భానుసారంగా ఇది భక్తిహీనులైన అబద్ధ బోధకులు మరియు వారి అనుచరులతో అనుబంధాలను సూచిస్తుంది (అనగా, "మట్టి పాత్రలు ... అవమానానికి," 2 తిమోతి 2:20; 3:5).

**NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 2:20-26**

**[20]గొప్పయింటిలో వెండి పాత్రలును బంగారు పాత్రలును మాత్రమే గాక కఱ్ఱవియు మంటివియు కూడా ఉండును. వాటిలో కొన్ని ఘనతకు కొన్ని ఘనహీనతకు వినియోగింపబడును. [21]ఎవడైనను వీటిలో చేరక తన్నుతాను పవిత్రపరచుకొనినయెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును. [22]నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము. [23]నేర్పులేని మూఢుల వితర్కములు జగడములను పుట్టించునని యెరిగి అట్టివాటిని విసర్జించుము. [24]సత్యవిషయమైన అనుభవజ్ఞానము వారికి కలుగుటకై, దేవుడు ఒకవేళ ఎదురాడు వారికి మారుమనస్సు దయచేయును. [25]అందువలన సాతాను తన యిష్టము చెప్పున చెరపట్టిన వీరు వాని యురిలోనుండి తప్పించుకొని మేలుకొనెదరేమో అని, [26]ప్రభువు యొక్క దాసుడు అట్టివారిని సాత్వీకముతో శిక్షించుచు, జగడమాడక అందరి యెడల సాదువుగాను బోధింప సమర్థుడుగాను, కీడును సహించువాడుగాను ఉండవలెను.**

**2:20 "గొప్పయింటిలో"** దీని తక్షణ సందర్భం ఇది సంఘానికి ఒక రూపకం అని గట్టిగా సూచిస్తుంది (చూ. యోహాను 14:2).

▣ **"కొన్ని ఘనతకు కొన్ని ఘనహీనతకు"** కొంతమంది దీనిని విశ్వాసుల యొక్క వివిధ రకాల నైపుణ్యాలు, వ్యక్తిత్వాలు మరియు బహుమతులను (చూ. రోమా 9:19-24; 1 కొరింథీ. 12:12-31) వివరిస్తున్నట్లు చూస్తారు, కాని మరికొందరు దీనిని 2 తిమోతి 2:22-23 యొక్క ఇబ్బంది పెట్టేవారికి సంబంధించినదిగా చూస్తారు.

**2:21"తన్నుతాను పవిత్రపరచుకోనిన యెడల"**ఇది మూడవ శ్రేణి షరతులతో కూడిన వాక్యము. ఇది సంభావ్య చర్యను సూచిస్తుంది, కానీ ఒక వ్యక్తి యొక్క స్వేచ్ఛానుసారమైన చర్యలకు సంబంధించి కొంతవరకు ఆకస్మికంగా ఉంటుంది.

"శుద్ధి చేయి" అనే పదం అనిశ్చితి క్రియాశీల సంశయార్ధకము, బహుశా మార్పిడికి సంబంధించినది లేదా అబద్ధ బోధకులను అనుసరించకుండా వెనుతిరగడాన్ని సూచిస్తుంది. *ఎక్* (*ek*) + *కథైరో* (*kathairō*) అనే సమ్మేళన పదం ఇక్కడ మరియు 1 కొరింథీ. 5:7లో మాత్రమే ఉపయోగించబడింది. దేవుని రాజ్యం యొక్క పనిలో పనివారుగా ఉండటానికి, పాల్గొనటానికి విశ్వాసుల ఇష్టానికే దేవుడు విడిచి పెట్టాడు.

▣ **"పరిశుద్ధపరచబడి"** ఇది సంపూర్ణ కర్మణి అసమాపక క్రియ, ఇది అనేక విషయాలను సూచిస్తుంది:

1. వారు గతంలో పవిత్రపరచబడ్డారు మరియు ఆ స్థితి లేదా పరిస్థితి కొనసాగుతాది (సంపూర్ణ కాలం)
2. వారు దేవునిచే పవిత్రపరచబడ్డారు (కర్మణ్యర్ధకం)

తనను తాను పవిత్రపరచుకోవటానికి ఎంచుకున్న పరిస్థితిని మరియు దేవుని చర్య యొక్క ప్రకటనను గమనించండి. పవిత్రీకరణ అనేది దైవిక చర్య మరియు మానవ చర్య. ఈ నమూనా మానవులతో దేవుని వ్యవహారాలన్నిటిలో ఉన్న నిబంధనా సంబంధాన్ని వర్ణిస్తుంది. దేవుడు ఎల్లప్పుడూ చొరవ తీసుకొని ఎజెండాను నిర్దేశిస్తాడు, కాని మానవజాతి తగిన విధంగా స్పందించి, ప్రతిస్పందించడం కొనసాగించాలి.

**ప్రత్యేక అంశం: క్రొత్త నిబంధన పరిశుద్ధత/ పవిత్రీకరణ (SPECIAL TOPIC: NEW TESTAMENT HOLINESS/SANCTIFICATION)**

## ప్రత్యేక అంశము: నూతన నిబంధన పరిశుద్ధత/పవిత్రపరచుట

పాపులు పశ్చాత్తాపముతో మరియు విశ్వాసముతో యేసు వైపు తిరిగిన యెడల (చూ. మార్కు 1:15; అపోస్తులుల కార్యములు 3:16,19; 20:21), వారు వెనువెంటనే పాపక్షమాపణ పొంది మరియు పవిత్రపరచబడుదురు అని నూతన నిబంధన ఉద్ఘాటించుచున్నది. క్రీస్తులో ఇది వారి నూతన స్థానము. అయన నీతి వారిలోనికి అనుగ్రహించబడింది (చూ. ఆది. 15:6; రోమా 4). వారు నీతిమంతులుగా మరియు పరిశుద్ధులుగా యెంచబడెదరు (దేవుని పరిశీలన కార్యము).

కానీ నూతన నిబంధన విశ్వాసులను పరిశుద్ధులుగా మరియూ నీతిమంతులుగా ఉండమని ప్రభోదించును. ఇది క్రీస్తుని ముగించబడిన పనిలోని వేదాంత స్థితి మరియు దినదిన జీవితము మరియు క్రియలలో క్రీస్తుపోలి యుండమని పిలుపు. రక్షణ ఏరీతిగా అయితే ఉచితమైన బహుమానమో మరియు జీవనశైలిని కోరుతూవుంటుందో, అలాగే పవిత్రత కూడా కోరును.

| ప్రాథమిక స్పందన | క్రీస్తుపోలికలోక క్రమముగా అభివృద్ధి |
|---|---|
| అపోస్తులుల కార్యములు 26:18 | రోమా 6:19 |
| రోమా 15:16 | 2 కొరింథీ. 7:1 |
| 1 కొరింథీ. 1:2-3; 6:11 | ఎఫెసీ. 1:4; 2:10 |
| 2 థెస్స. 2:13 | 1 థెస్స. 3:13;4:3-4,7;5:2 |
| హెబ్రీ. 2:11; 10:10,14;13:12 | 1 తిమోతి 2:15 |
| 2 పేతురు 1:2 | 1 తిమోతి 2:21 |
| | 1 పేతురు 1:15-16 |
| | హెబ్రీ. 12:14 |

Copyright © 2014 Bible Lessons International

▣ **"యజమానుడు వాడుకొనుటకు"** ఇది గ్రీకు పదం, "నిరంకుశుడు" అనే ఆంగ్ల పదం దీని నుండి మనకు లభిస్తుంది. ఇది బానిస యజమానిని సూచిస్తుంది (చూ. 24వచనం) మరొకరిపై పూర్తి అధికారం కలిగి ఉంది (చూ. 1 తిమోతి 6:1-2; తీతుకు 2:9; 1 పేతురు 2:18).

తమని తాము పవిత్రపరచుకొనే విశ్వాసులు దేవునికి ఉపయోగాపడతారు. అబద్ద బోధకులు ఉపయోగపడరు.

▣ **"ప్రతి సత్కార్యమునకు సిద్దపరచబడి"** ఇది మరొక సంపూర్ణ మధ్య లేక కర్మణి అసమాపక క్రియ. ఈ క్రియ ఇక్కడ మరియు 1 కొరింథీ. 2:9 (అనగా, యెషయా 64:4 మరియు 65:17)లో కనుగొనబడింది. మంచి పనులు మనల్ని ఆమోదయోగ్యంగా చేయవు లేదా మనల్ని దేవునికి చెరువుగా తీసుకురావు (అనగా, ఎఫెసీ. 2:8-9), కాని ఒకసారి మనం క్రీస్తులో ఆయనను కలిసినప్పుడు అవి ఆశించిన ఫలితంగా ఉంటాయి (చూ. ఎఫెసీ. 2:10; యాకోబు 2:14- 26)! ఆదికాండము 3 లో కోల్పోయిన దేవుని స్వరూపాన్ని పునరుద్ధరించబడి, క్రీస్తు స్వారూప్యం కొరకు సృష్టించబడిన ప్రజలము. విశ్వాసుల దైవిక జీవితాలు రక్షణను చూపించి ఇతరులను క్రీస్తువైపు ఆకర్షించాలి. నూ.ని లోని 1 తిమోతి 1:9 వద్ద ప్రత్యేక అంశం: దోషములు మరియు సద్గుణములు, SPECIAL TOPIC: VICES AND VIRTUES ను చూడండి.

**2:22**

| | |
|---|---|
| **NASB, NKJV** | **"పారిపోమ్ము...వెంటాడుము"** |
| **NRSV** | **"తప్పుకొని పో....వెంటాడుము"** |
| **TEV** | **"తప్పించుకో ...కోసము పోరాడు"** |
| **NJB** | **"దాని నుండి తొలగిపో...దృష్టి పెట్టు"** |

ఈ రెండూ వర్తమాన క్రియాశీల అజ్ఞార్ధకములు. విశ్వాసులు దేవుని స్వభావాన్ని ప్రదర్శించడం కొనసాగించాలి (చూ. 1 తిమోతి 6:11).

▣ **"యౌవనేచ్ఛలనుండి"** జీవితంలోని ప్రతి దశలో దాని ప్రత్యేకమైన శోధనలు ఉంటాయి (చూ. ప్రసంగి 3:1-8; 11:10; 12:1-8).

▣ **"విశ్వాసము, ప్రేమ మరియు సమాధానము"** ఇవన్నీ త్రియేక దేవుని లక్షణాలు (2 తిమోతి 2:19 లోని ప్రత్యేక అంశం చూడండి). "నీతి" కోసం ఇవి ఆయన ప్రజలలో అభివృద్ధిచెంది ప్రదర్శించబడవలసిన అవసరం ఉంది (చూ. 1 తిమోతి 1:5,14). తీతుకు 2:13 వద్ద ప్రత్యేక అంశం చూడండి.

▣ **"పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారు"** ఇది వర్తమాన క్రియాశీల అసమాపక క్రియ, ఇది నిరంతర చర్యను సూచిస్తుంది. యోవేలు 2:32, అపోస్తలుల కార్యములు 2:21 మరియు రోమా 10:9-13లలో ఈ పదబంధం ప్రారంభ ప్రతిస్పందనను సూచిస్తుంది, కానీ ఈ సందర్భంలో ఇది పరిపక్వ విశ్వాసులను సూచిస్తుంది. పరిణతి చెందిన విశ్వాసులతో మన ఉద్దేశపూర్వక మరియు నిరంతర అనుబంధం నమ్మకమైన, సంతోషకరమైన మరియు ప్రశాంతమైన క్రైస్తవ జీవితానికి ఒక రహస్యం. 1 తిమోతి 1:5 వద్ద ప్రత్యేక అంశం: హృదయం, SPECIAL TOPIC: THE HEART ను చూడండి.

**2:23 "విసర్జించుము"** అబద్ధ బోధకుల యొక్క వెర్రి వాదనలు మరియు ఊహాగానాలలో పాల్గొనవద్దని తిమోతి ఆజ్ఞాపించబడ్డాడు (వర్తమాన మధ్య [క్రియ] అజ్ఞార్ధకము).

▣ **"మూడులు"** ఈ పదం హిబ్రూ/అరామిక్ పదం అయిన "బుద్ధిహీన చెడ్డవాడి"ని  ప్రతిబింభిస్తుంది (అనగా, *రాకా* (*raca*) చూ. మత్తయి 5:22).

▣ **"నేర్పులేని"** ఆల్ఫా ప్రివేటివ్తో పిల్లలకు బోధించడానికి ఉపయోగించే పదం ఇది. పౌలు తరచూ కాపరిత్వ లేఖలలో ఈ పదాన్ని నిరాకరించకుండా దాని వివిధ రూపాల్లో ఉపయోగించాడు (చూ.  1 తిమోతి 1:20; 2 తిమోతి 2:25; 3:16; తీతుకు 2:12).ఈ అబద్ధ బోధకులు తెలివి లేకుండా మరియు శిక్షణ లేకుండా ఉన్నారు; ఇది ఉద్దేశపూర్వకంగా ఉంది! వారు చేయాలనుకుంటున్నది అనవసరమైన వాటి గురించి చర్చించడం మరియు ఊహాగానాలు చేయడం (చూ.  1 తిమోతి 1:4; 4:7; 6:4; 2 తిమోతి 2:14; 4:4; తీతుకు 1:14; 3:9. ). ఈ రకమైన అహంకార చర్చలు కాపరిత్వ లేఖలలో పదేపదే ఖండించబడ్డాయి.

**2:24-25** "మోహింపబడినవారు" ప్రభువు వద్దకు తిరిగి రావడానికి విశ్వాసులు చేయవలసిన పరంపర పనుల ఇక్కడ ఉన్నాయి:

1. జగడమాడ కూడదు (చూ.  1 తిమోతి  3:3; తీతుకు 3:9)
2. మనుష్యులందరి యెడల సాత్వీకము కనుపరచవలెను (చూ.  తీతుకు 3:2)
3. బోధించగలగాలి (చూ.  1 తిమోతి 3:2; తీతుకు 1:7)
4. తప్పు జరిగినప్పుడు సహనంతో ఉండండి (1 తిమోతి 3:3; 6:11; 2 తిమోతి 3:10; తీతుకు 2:2 లో వేరువేరు పదాలతో సమాంతరంగా ఉన్నాయి)
5. సాత్వీకముతో సరిచేయవలెను (చూ.  1 తిమోతి 3:3; తీతుకు 3:2)

ప్రతి విశ్వాసి యొక్క దైవిక లక్షణాలు (చూ.  తీతుకు 3:1-3)మరియు నాయకత్వానికి అవసరమైన లక్షణాలను స్పష్టంగా పౌలు ప్రతిబింభిస్తున్నాడు (చూ.  1 తిమోతి 3).

**2:25 "ఎదురాడు వారికి"** ఇది వర్తమాన మధ్య అసమాపకము (అనగా, అపోస్తలత్వ సత్యాన్ని మరియు నీతిని ఉద్దేశపూర్వకంగా వ్యతిరేకించటం కొనసాగించేవారు). వీరిని కూడా సంభావ్య విశ్వాసులుగా పరిగణించాలి అని గమనించండి. సువార్తను వ్యతిరేకించే వారితో మనం ఎలా వ్యవహరిస్తామో అది సువార్త గురించి మరియు మన గురించి ముఖ్యమైన విషయం చెబుతుంది!

▣ **"దేవుడు ఒకవేళ వారికి మారుమనస్సు దయచేయును"** "ఏమో" అనేది గ్రీకు వాక్య భాగములో లేదు కాని అనిశ్చిత క్రియాశీల సంశయార్ధకము, మూడవ శ్రేణి షరతులతో కూడిన వాక్యమును సూచిస్తుంది.

ఈ పదబంధానికి సంబంధించిన వేదాంత సమస్య మానవుల స్వేచ్ఛా సంకల్పం వర్సెస్ రక్షణకి సంబంధించిన దేవుని సార్వభౌమాధికారం. విశ్వాసం మరియు పశ్చాత్తాపం (చూ.  మార్కు 1:15; అపోస్తలుల కార్యములు 3:16,19; 20:21) మానవ ప్రతిస్పందనా లేదా దేవుని వరమా? అవి దేవుని వరం అని గట్టిగా చెప్పే లేఖనాలు ఉన్నాయి (చూ.  అపోస్తలుల కార్యములు 5:31; 11:18; రోమా 2:4). అన్ని లేఖనాలు ప్రేరేపించబడినవని నేను నమ్ముతున్నాను కాబట్టి (చూ.  2 తిమోతి 3:16) అప్పుడు ప్రూఫ్-టెక్స్ట పద్ధతికి లొంగకుండా వేదాంత సమస్యకు సంబంధించిన అన్ని లేఖనాలను పోల్చాలి. ఒక నిజమైన

దేవుడు అన్ని విషయాలను అదుపులో ఉంచుతున్నాడని స్పష్టంగా తెలుస్తుంది! కానీ అతను నిబంధన ద్వారా తన అత్యున్నత సృష్టితో సంబంధం కలిగి ఉండటానికి ఎంచుకున్నాడు. దేవుడు ఎల్లప్పుడూ చొరవ తీసుకొని ఎజెండాను నిర్దేశిస్తాడు, కాని మానవజాతి స్పందించి, ప్రతిస్పందించడం కొనసాగించాలి. ఇది ఎప్పుడూ  అయితే / లేదా ప్రశ్నో కాదు. ఇది ఎల్లప్పుడూ  ఆ రెండూ/ మరియు సంబంధం. 2 తిమోతి 2:1 వద్ద ప్రత్యేక అంశం: నిబంధన, SPECIAL TOPIC: COVENANT ను చూడండి.

**ప్రత్యేక అంశం : పాత నిబంధనలో పశ్చాత్తాపం (SPECIAL TOPIC: REPENTANCE IN THE OLD TESTAMENT)**

## ప్రత్యేక అంశము : పశ్చాత్తాపం (పా.ని)

ఈ అంశం చాలా కీలకమైనది కాని నిర్వచించడం కష్టం. మనలో చాలా మందికి ఒక నిర్వంచనం ఉంటుంది,అది మన డినోమినషన్ కి సంబంధించినది. ఏదేమైనా "a set" వేదాంత నిర్వచనం అనేక హీబ్రూ(గ్రీకు) పదాలకు అర్ధముగా చెప్పబడ్డాయి కాని ఆ పదాలకు "a set" మాత్రమే నిర్వచనం కాదు. NT రచయితలలో (లూకా తప్ప) మిగతా అందరూ కొయిన్ గ్రీకు (Koine Greek) పదాలను ఉపయోగిస్తున్న హీబ్రూ ఆలోచనాపరులు అని గుర్తుంచుకోవాలి, కాబట్టి మనం ప్రారంభించాల్సినది హీబ్రూ పదాలతో, హీబ్రు పదాలు ప్రధానంగా రెండు రకాలు

1. *నఖాం, nacham* ( BDB 636, KB 688)
2. *షబ్, shub* ( BDB 996, KB 1427)

మొదటిది *nacham* అంటే అర్ధము "దీర్ఘ ఊపిరి తీసుకొనుట", ఇది అనేక భావాలలో వాడబడింది.

a. "విశ్రాంతి" లేక "సదుపాదం" (ఉదా., ఆది. 5:29; 24:67; 27:42; 37:35; 38:12; 50:21; తరచుగా పేర్లలో వాడతారు, చూ.  2 రాజులు 15:14; 1 దిన. 4:19; నెహెమ్యా 1:1; 7:7; నహూము 1:1)
b. "దుఃఖపడ్డాడు" (ఉదా., ఆది. 6:6, 7)
c. "మనస్సు మార్పు" (ఉదా., నిర్గమ. 13:17; 32:12,14; సంఖ్యా. 23:19; యోబు 42:5-6)
d. "జాలి/దయ" (ఉదా., ద్వితియో. 32:36)

ఇక్కడ ఉన్నవాటన్నిటికి లోతైన భావోద్వేగాలు అవసరమని గమనించండి. దీనికి తాళం ఇక్కడ ఉంది: ఈ లోతైన భావాలు చర్యకు దారితీస్తాయి. ఈ చర్య యొక్క మార్పు తరచుగా ఇతర వ్యక్తులపైన, దేవుని వైపు కూడా ఉంటుంది. దేవుని పట్ల ఈ మార్పు యొక్క వైఖరి మరియు చర్య ఈ పదాన్ని అటువంటి వేదాంత ప్రాముఖ్యతతో ప్రేరేపిస్తుంది. కాని ఇక్కడ జాగ్రత్త వహించాలి. దేవుడు "పశ్చాత్తాప పడుతున్నాడు" (చూ.  ఆది. 6:6,7; నిర్గమ. 32:14; న్యాయాధిపతులు. 2:18; 1 సమూ. 15:11,35; కీర్తన 106:45), ఇది పాపమును బట్టియో లేక తప్పును బట్టియో కాదు కాని దేవుని కరుణ మరియు సంరక్షణను చూపించే విధానం (చూ.  సంఖ్యా. 23:19; 1 సమూ. 15:29; కీర్తన  110:4; యిర్మీయా 4:27-28; యెహెజ్కేలు 24:14). పాపి నిజంగా అతని / ఆమె / వారి పాపం నుండి తప్పుకుని దేవుని వైపు తిరిగితే పాపం మరియు తిరుగుబాటుకు తగిన శిక్ష క్షమించబడుతుంది. ఇది జీవితం యొక్క క్రొత్త ప్రారంభం.

రెండవ పదం *షబ్* (*shub*) అంటే "తిరగడం" (దాని నుండి తిరగండి, వెనక్కి తిరగండి, దాని వైపు తిరగండి).

*షబ్* (*shub*) క్రియా  (BDB 996, KB 1427), అంటే ప్రాథమికంగా "వెనక్కి తిరగడం" లేదా "తిరిగి రావడం" అని అర్థం. దీనిని ఈ క్రింది విధంగా ఉపయోగించవచ్చు

1. దేవుని నుండి తిరగడం, సంఖ్యా. 14:43; యెహోషువా 22:16,18,23,29; న్యాయాధి. 2:19; 8:33; 1 సమూయేలు. 15:11; 1 రాజులు. 9:6; యిర్మీయా. 3:19; 8:4
2. దేవుని వైపు తిరగడం, 1 రాజులు. 8:33,48; 2 దిన. 7:14; 15:4; 30:9; కీర్తన 51:13; 116:7; యెషయా 6:10; 10:21,22; 31:6; యిర్మీయా 3:7,12,14,22; 4:1; 5:3; హోషేయా 3:5; 5:4; 6:1; 7:10,16; 11:5; 14:1,2; ఆమోసు 4:6,8-11 (యిర్మీయా 7 మరియు ఆమోసు 4 ను ప్రత్యేకముగా గమనించండి).
3. యెహోవా (YHWH) మొదట యెషయాతో యూదా పశ్చాత్తాపం చెందలేడు / చెందడు అని చెప్పాడు (చూ.  యెషయా  6:10), కానీ పుస్తకంలో మొదటిసారి కాదు, తన వద్దకు తిరిగి రావాలని ఆయన వారిని చాలా సార్లు పిలిచాడు.

పశ్చాత్తాపం అనేది దేవుని పట్ల ఒక వైఖరియే కాని భావోద్వేగం కాదు. ఇది స్వయం నుండి దేవునివైపు జీవితాన్ని త్రిప్పటం. ఇది మారడానికి మరియు మార్చబడటానికి ఇష్టాన్ని సూచిస్తుంది. ఇది పాపం నుండి పూర్తిగా తొలగిపోయినట్టు కాదు, కానీ ప్రతీ రోజు పాపంతో తిరుగుబాటు చెయ్యడం! ఇది ఆదికాండము 3 లో పతనం యొక్క స్వీయ-కేంద్రీకృత ఫలితాల యొక్క తిరోగమనం. ఇది దేవుని స్వరూపం మరియు పోలిక (ఆది. 1:26-27), దెబ్బతిన్నప్పటికీ, పునరుద్ధరించబడిందని సూచిస్తుంది! దేవునితో పడిపోయిన మానవులకి సహవాసం మళ్ళీ సాధ్యమే.

పా.నిలో పశ్చాత్తాపం ప్రధానంగా "క్రియలలో మార్పు" అని అర్థం, అయితే నూ.నిలో "పశ్చాత్తాపం" అంటే ప్రధానంగా "మనస్సు మారడం" (ప్రత్యేక అంశం: పశ్చాత్తాపం [నూ.ని] చూడండి). నిజమైన బైబిల్ పశ్చాత్తాపం కోసం ఈ రెండూ అవసరం. పశ్చాత్తాపం అనేది ప్రారంభ చర్య మరియు కొనసాగుతున్న ప్రక్రియ అని గ్రహించడం కూడా అవసరం. ప్రారంభ చర్యను మార్కు 1:15 లో చూడవచ్చు; అపొస్తలుల కార్యములు 3:16 మరియు 19; 20:21, కొనసాగుతున్న ప్రక్రియను 1 యోహాను 1:9; ప్రకటన 2 మరియు 3. పశ్చాత్తాపం ఒక ఎంపిక కాదు (చూ. లూకా 13:3,5)!

నిబంధనకు "పశ్చాత్తాపం" మరియు "విశ్వాసం" అనునవి అవసరం అనేది నిజమైతే (ఉదా., మత్తయి 3:2; 4:17; మార్కు 1:4,15; 2:17; లూకా 3:3,8; 5:32; 13:3,5; 15:7; 17:3), అప్పుడు *నఖాం* (*nacham*) ఒకరు వారి పాపాన్ని గుర్తించి దాని నుండి తిరిగి నప్పుడు కలిగే తీవ్రమైన భావాలను సూచిస్తుంది, అయితే *షబ్* (*shub*) పాపం నుండి మరలి,  దేవుని వైపు తిరగడాన్నిసూచిస్తుంది (ఒక ఉదాహరణ ఈ రెండు ఆధ్యాత్మిక చర్యలలో అమోసు 4:6-11, "మీరు నా దగ్గరకు తిరిగి రాలేదు" [ఐదుసార్లు] మరియు ఆమోసు 5:4,6,14, "నన్నాశ్రయించుడి ... ప్రభువును వెతకండి. కీడు విడిచి మేలు వెదకుడి").

పశ్చాత్తాపం యొక్క శక్తికి మొదటి గొప్ప ఉదాహరణ బత్షెబాతో దావీదు చేసిన పాపం (చూ.  2 సమూయేలు

12; కీర్తన 32,51). దావీదు, అతని కుటుంబం మరియు ఇశ్రాయేలుకు నిరంతర పరిణామాలు ఉన్నాయి, కాని దేవునితో దావీదు సహవాసం పునరుద్ధరించబడింది! దుష్ట మనస్సే కూడా పశ్చాత్తాపపడి ఉంటె క్షమించబడేవాడు (చూ. 2 దిన. 33:12-13).

ఈ రెండు పదాలు కీర్తనలు 90:13 లో సమాంతరంగా ఉపయోగించబడతాయి. పాపాన్ని గుర్తించి దాని నుండి ఉద్దేశపూర్వకంగా, వ్యక్తిగతంగా మరలి, దేవుణ్ణి, ఆయన నీతిని వెతకాలని కోరికతో ఉండాలి (చూ. యెషయా 1:16-20). పశ్చాత్తాపం ఒక అభిజ్ఞాత్మక అంశం, వ్యక్తిగత అంశం మరియు నైతిక కోణాన్ని కలిగి ఉంది. దేవునితో క్రొత్త సంబంధాన్ని ప్రారంభించడానికి మరియు క్రొత్త సంబంధాన్ని కొనసాగించడానికి ఈ మూడింటి అవసరం ఉంది. పశ్చాత్తాపం యొక్క లోతైన భావోద్వేగం దేవుని పట్ల మరియు దేవుని కొరకు ఉన్న భక్తిగా మారుతుంది!

Copyright © 2014 Bible Lessons International

▣ **"సత్యవిషయమైన అనుభవజ్ఞానము"** సత్యము (*అలేతేయా, alētheia*) మరియు పూర్తి జ్ఞానము (*ఎపిగ్నో సిస్, epignōsis*) యొక్క మార్గము (1) యూదు వంశవృక్షాలలో లేదా (2) జ్ఞానపరమైన ఊహాగానాలలో కనుగొనబడలేదు కాని యేసుక్రీస్తు సువార్తలో కనుగొనబడింది (చూ. 2 తిమోతి 3:7; 1 తిమోతి 2:. 4; తీతుకు 1:1). 1 తిమోతి. 2:4వద్ద ప్రత్యేక అంశం: సత్యం చూడండి.

**2:26 "మేలుకొనెదరేమో"** ఇది అనిశ్చిత క్రియాశీల సంశయార్థకము, *నెఫాలియోస్-nēphalios* ("తెలివిగా ఉండండి") అనే పదం యొక్క సమ్మేళనం రూపం (*అనా, ana + నేఫో, nēphō*) ఇది "అప్రమత్తంగా ఉండండి" అని చెప్పటం (చూ. 1 తిమోతి 3:2,11; తీతుకు 2:2) కోసం రూపకంగా ఉపయోగించబడుతుంది.

▣ **"చెరపట్టిన వాని యురిలోనుండి"** ఇది జంతువులను వేటాడేందుకు ఉపయోగించే "పట్టుకొనుము" + "సజీవముగా" అనే పద సమ్మేళనం యొక్క క్రియాశీల కర్మణి అసమాపక క్రియ. ఇక్కడ ఇది యుద్ధ ఖైదీని బందీగా తీసుకోవడానికి ఉపయోగించబడింది. సువార్త మానవులను పట్టుకున్నట్టు, కర్మన్యర్థకం మరియు తక్షణ సందర్భం సాతానును ఏజెంట్గా మరియు అబద్ధ బోధకులను మరియు వారి అనుచరులను ఖైదీలుగా గుర్తిస్తుంది! (చూ. లూకా 5:10), అలాగే, కీడు కూడా (చూ. 1 తిమోతి 3:7).

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక <u>అధ్యాయన</u> వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్థం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. కాపరి యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం ఏమిటి ?
2. శ్రమలు క్రైస్తవత్వంలో భాగం ఎందుకు?
3. క్రైస్తవ విశ్వాసానికి పునరుత్థానం ఎందుకు అంత కేంద్రంగా ఉంది?
4. 12b వచనం దేనిని సూచిస్తుంది? దాని అర్థం ఏమిటి?
5. తిమోతి అబద్ధ బోధకులతో ఎలా వ్యవహరించాలి?
6. క్రైస్తవులందరికీ 15వ వచనం ఎందుకు అంత ముఖ్యమైనది?
7. దేవుడు మానవులకు పశ్చాత్తాపం అనుగ్రహిస్తాడా? అలా అయితే, కొందరికా లేదా అందరికీ?
8. అబద్ధ బోధకులను మరియు వారి అనుచరులను ఎవరు పట్టుకున్నారని చెప్పారు? వారు ఎలా తప్పించుకోగలరు?

# 2 తిమోతి 3

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఆఖరి దినములలో మానవుని స్వభావము | సంకటమైన సమయములు మరియు సంకటమైన మనుష్యులు | కాపరి మరియు మంద (2:14- 4:5) | ఆఖరి దినములు | అంత్య దినములలో అపాయములు |
| | | 2:20-3:9 | | |
| 3:1-9 | 3:1-9 | | 3:1-9 | 3:1-5 |
| | | | | 3:6-9 |
| తిమోతికి చివరి ఉత్తరువు (3:10-4:8) | దేవుని వాడు మరియు దేవుని వాక్యము | | చివరి ఉపదేశములు (3:10-4:8) | |
| 3:10-17 | 3:10-17 | 3:10-4:5 | 3:10-4:5 | 3:10-13 |
| | | | | 3:14-17 |

### మూడవ పఠణ చక్రం I ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)

*అసలు గ్రంథకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా పరిశుద్ధ గ్రంథమును అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంథమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

**NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 3:1 -9**

**[1]ఆఖరి దినములలో అపాయకరమైన సమయములు వచ్చునని తెలుసుకొనుము. [2]ఎలాగననగా మనుష్యులు స్వార్థ ప్రియులు ధనాపేక్షులు బింకములాడువారు అహంకారులు దూషకులు తల్లితండ్రులకు అవిధేయులు కృతజ్ఞత లేనివారు అపవిత్రులు [3]అనురాగారహితులు అతిద్వేషులు అపవాదులు అజితేంద్రియులు క్రూరులు సజ్జనద్వేషులు [4]ద్రోహులు మూర్ఖులు గర్వాందులు దేవునికంటే సుఖాను భావమును ఎక్కువగా ప్రేమించువారు, [5]పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించని వారునైయుందురు. ఇట్టివారికి విముఖుడవై యుండుము. [6]పాపభరితులై నానావిదములైన దురాశల వలన నడిపింపబడి, యెల్లప్పుడును నేర్చుకొనుచున్నను, [7]సత్యవిషయమైన అనుభవ జ్ఞానం ఎప్పుడును పొందలేని అవివేక స్త్రీల యొక్క యిండ్లలోచొచ్చి, వారిని చెరపట్టుకొని పోవువారు వీరిలో చేరినవారు. [8]యన్నే, యంబ్రే అనువారు మోషేను ఎదిరించినట్లు వీరును చెడిన మనస్సు కలిగి విశ్వాసవిసయములో భ్రష్టులై సత్యమును ఎదిరింతురు. [9]అయినను వారి అవివేకమేలాగు తేటపడేనో ఆలాగే వీరిది కూడ అందరికి తేటపడును గనుక వీరు ఇకముందుకు సాగరు.**

**3:1 "చివరి రోజులు"** ఈ కాలము వివిధ పేర్లతో కొనసాగతుంది

1. కడపటి దినములలో, సంఖ్యా. 24:14 ; ద్వితీయో. 8:16; దానియేలు 2:28 ;10:14.
2. అంత్యదినములలో, యిర్మియా 23:20; 30:24; 49-39; యెహేజ్కేలు 38:8,16; హోషేయా 3:5; యోవేలు 2:28 (అపోస్తలుల కార్యములు 2:17) ; యోహాను 6:39,40,44,54; 11:24; 12:48 , 2 తిమోతి 3:1; యాకోబు 5:3
3. కడవరి కాలమందు, 1 పేతురు 1:5
4. కడవరి కాలమందు, 1 పేతురు 1:20
5. అంత్య దినములలో, 2 పేతురు 3:3
6. కడవరి గడియ, 1 యోహాను 2:18

కడవరి దినములందు అనేది "ప్రభువు దినము" (అనగా, "సమాప్తి," మత్తయి 13:39,40; 24:3; 28:20; హెబ్రీ. 9:26)

యూదులు మధ్యస్త బైబిలు కాలమందు రెండు యుగములను చూచారు; అది ప్రస్తుతమున్న తిరుగుబాటు చేసే చెడ్డయుగం మరియు పాపం (ఆదికాండము 3 ప్రారంభంలో) మరియు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మెస్సయ్య రాకడతో ప్రారంభమయ్యే నీతయుగం కొత్తయుగాన్ని స్థాపించడానికి తీర్పులో మెస్సయ్య రాకడను మరియు శక్తిని పాతనిబంధన గ్రంథం నొక్కి వక్కానిస్తుంది. ఏదేమైనా అది యేసు మొదటి రాకడను స్పష్టంగా (1) "బాధననుభవించే సేవకునిగా," యెషయా 53; (2)

జెకర్యా 9:9లో గాడిద పిల్లను ఎక్కి వచ్చే సాత్వికమైన వానిగా మరియు (3) జెకర్యా 12:10లో పొడవాబడినవానిగా చూపటంలో విఫలమైయింది. మెస్సయ్య రెండు రాకడలను దేవుడు ప్రణాళిక చేసెనని, నూతన నిబంధన గ్రంధం యొక్క ప్రత్యక్షతల ద్వారా మనకు తెలుసు. మానవ అవతారము (మొదటి రాకడ) మరియు రెండవ రాకడ మధ్యనున్న కాలము యూదుల యొక్క రెండుయుగాలు ఒకదానికొకటి ఆనుకొని ఉండుటను గమనిస్తాం. ఇది క్రొత్త నిబంధనలో "అంత్యదినములు" అనే పదం ద్వారా సూచించబడింది. మనము ఈ కాలములో 2000 సంవత్సరములకు పైగావున్నాము. 1 తిమోతి 6:17వద్ద ప్రత్యేక అంశం: ఈ యుగం మరియు రాబోవుయుగము చూడండి. ఇవే చివరి దినములు ( చూ. 2:16-17; హెబ్రీ. 1:2; 1 పేతురు 1:20; 4:7; 1 యోహాను 2:18)

▣ **"అపాయకరమైన కాలములు వచ్చును"** ఇది క్రొత్త యుగములో "ప్రసవవేదన"ను సూచిస్తుంది (చూ. మత్తయి 24; మార్కు 8:13; లూకా 21; రోమా 8:22; 1 తిమోతి 4:1)

ప్రభువు వచ్చునప్పుడు మానవ సమాజము యొక్క స్థితిని గూర్చి వ్యాక్యతలు మరియు వేదవేత్తలు మధ్య చాల చర్చలు జరిగాయి. కొంతమదికైతే సువార్త యొక్క శక్తి మరియు ఆత్మ కార్యములు మానవ సమాజాన్ని మంచిగా మార్చగలవు (వెయ్యేండ్ల పరిపాలన తర్వాత) మిగిలినవారు మానవ చరిత్రకు విపత్తులు వలన కలిగే ముగింపు పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన (వెయ్యేండ్ల పరిపాలనకు ముందుగా మరియు వెయ్యేండ్ల పరిపాలనే లేదు) అంచనా వేస్తుంది అని అంటారు.

2 థెస్సలోనీకయులకు 2 లో "ధర్మవిరుద్ధమైన పురుషుని" గూర్చి పౌలు వాదన పెరుగుతున్న పాపం మరియు తిరుగుబాటును సూచిస్తుంది. 1 తిమోతి 4 మరియు 2 తిమోతి 3లో ఉన్న విధముగానే యేసు నీతిని మరియు క్రమమును పునరుద్ధరించుటకు వస్తాడు.

**3:2 "స్వార్ధప్రియులు"** తిరుగుబాటుపై ఇలాంటి జాబితానే రోమా 1:28-32లో చూడవచ్చు. ఈ ప్రత్యేక లక్షణము మానవ తిరుగుబాటుకి ఒక సారాంశం. ఇది పదముల కలయిక (నూ.నిలో ఇక్కడ మాత్రమే కనబడును) ప్రేమ (*ఫిలోస్, philos*) + స్వీయ (*ఆటో, auto*) (చూ. ఫిలిప్పీ. 2:21)

▣ **"దనాపేక్షులు"** 1 తిమోతి 3:3 మరియు 6:10 లో గమనికను చూడండి.

▣ **"బింకములడువారు"** ఇది మానవుని బింకములు లర్క ఒకరి ఆత్మ విశ్వాసము (చూ. రోమా1:30; యాకోబు 4:16; 1 యోహాను 2:16) వర్ణిస్తుంది.

▣ **"అహంకారులు"** ఎవరైనా అతడు/ఆమె మేమే ఉన్నతమైన వారమని అనుకుంటూ మరియు వానిని మాటలలో గాని క్రియలలో గాని వ్యక్తపరిచే వారిని గురించి వివరిస్తుంది (చూ. 1:51; రోమా 1:30; యాకోబు 4:6; 1 పేతురు 5:5) గ్రీకు పదం *హూఫరెఫనోస్* (*huperēphanos*). 1 తిమోతి 1:14 వద్ద పౌలు యొక్క హూపర్ సమ్మేళనములు వాడుట అను ప్రత్యేక అంశమును చూడండి.

**NASB** **"తిట్టేవారు"**

**NKJV** **"దూషకులు"**

**NRSV** **"నిందార్థకమైన"**

**TEV** **"వారు అవమానకరంగా ఉంటారు"**

**NJB** **"సభ్యతలేని"**

ఇది అక్షరాల **"దూషకులు"** వారు వ్యతిరేకముగా మాట్లాడుతున్నారా అనేది సందేహం.

1. దేవుడు/క్రీస్తు (చూ. 1 తిమోతి 1:13,20; 6:1; ప్రకటన 16:11,21)
2. దేవదూతలు ( చూ. 2 పేతురు 2:10-12)
3. ఇతర మానవులు (చూ. 1 తిమోతి 6:4; తీతుకు 3:2; 1 పేతురు 4:4)

▣ **"తల్లిదండ్రులకు అవిధేయులు"** ఇది పది ఆజ్ఞలకు సంబంధం కలిగి ఉండవచ్చు (చూ. నిర్గమ. 20:12). యూదులకు బలమైన కుటుంబాలు అంటే స్థిరమైన సమాజం అని ("భూమిపైన నీవు దీర్ఘకాలము ఉందువు"). సొంత నిర్ణయాలు ఇంట్లో, సంఘములో, పనిలో మొదలైన వ్యక్తులమధ్య పరస్పర సంబంధాలను భాదిస్తాయి.

▣ **"కృతజ్ఞత లేనివారు"** ఈ పదం "దయ"కు వ్యతిరేకము. ఈ జాబితాలో అనేక పదాలు ఆల్ఫా ప్రివేటివ్తో నిరాకరించబడిన పదాలు. అవి కృతజ్ఞత చూపని, స్వీయకేంద్రీకృత, మోసకరమైన ప్రజలు.

▣ **"అపవిత్రులు"** *హోసియోస్* (*hosios*) అనే పదం యొక్క తిరస్కరింపబడిన రూపం. ఇది ఎవరైనా దేవుని యొక్క అన్ని కట్టడాలను పాటించి మరియు తానూ పవిత్రుడు లేక భక్తుడు (చూ. తీతుకు1:8) మరియు పవిత్రమైన (చూ. 1 తిమోతి 2:28) అని అనుకునే వానిని సూచిస్తుంది. *హోసియోస్* (*Hosios*) అనే పదం యేసుని గుర్తించుటకు అపోస్తలుల కార్యములు 2:27;13:35లో వాడబడింది (కీర్తన 16 నుండి తీయబడింది). హెబ్రీ7:26 లో ఇది మన ప్రధాన యాజకుడైన యేసు లక్షణం. పౌలు థెస్సలోనికలో ఉన్న విశ్వాసులకు తన సొంత క్రియలను వర్ణించుటకు ఈ పదమును ఉపయోగించెను (చూ. 1 థెస్స. 2:10).

**3:3**

**NASB, NKJV** **"ప్రేమలేనివారు"**

**NRSV** **"అమానుషమైన"**

**TEV** **"వారు దయలేనివారుగా ఉంటారు"**

**NJB** **"కటినమైన"**

ఇది సహజమైన ఆప్యాయతను నిరాకరించే గ్రీకు పదం (చూ. రోమా 1:31). ఇది మానవ ప్రేమ లేక కుటుంబ ప్రేమ లేకపోవడాన్ని సూచిస్తుంది.

NASB "సమన్యాయం చేయడానికి సాధ్యంకాని"

NKJV "క్షమించే గుణంలేని"

NRSV "అదుపుచేయలేని"

TEV "కనికరంలేని"

NJB "తగ్గని"

ఇది గ్రీకు పదం ఒప్పందం లేక ఒడంబడిక చేసుకోవటాన్ని నిరాకరిస్తుంది (చూ. రోమా 1:31). ఇది సంబంధం ఏర్పరచుకోవవాడానికి లేక పునరుద్ధరించుకోవడానికి ఇష్టపడని ప్రజలను సూచిస్తుంది.

▣ **"హానికరమైన మాటలు"** ఇది "అపవాదులు" (*డయొబోలోయ్, diaboloi*) అనే గ్రీకు పదం, "సాతాను" (హెబ్రూ) లేదా దెయ్యం (గ్రీకు) కుడా ఒకే పదం. 1 తిమోతి 3:11వద్ద గమనికను చూడండి.

NASB, NKJV "తన్నుతాను నియంత్రించుకోవాలి"

NRSV, NJB "దుర్మార్గులైన

TEV "హింసాత్మక"

ఇది గ్రీకు పదం *క్రటోస్* (*kratos*) అంటే "బలము, శక్తి, శక్తివంతమైన"కు వ్యతిరేకం. ఇది నూ.నిలో ఇక్కడ మాత్రమే కనబడును ఈ ప్రజలు స్వయం నియంత్రణను కోల్పోతారు (చూ. మత్తయి 23:25; 1 కొరింథీ. 7:5).

▣ **"క్రూరమైన"** ఇది గ్రీకు పదం "లొంగదీయుట, సున్నితమైన లేక సాదువైన"కు వ్యతిరేకం. ఎన్జేబి లో "క్రూరులు"గా ఉంది. ఇది నూ.నిలో ఇక్కడ మాత్రమే కనబడును.

▣ **"మంచిని ద్వేశించువారు"** ఇది గ్రీకు సమ్మేళన *ఫిలోస్* (*philos*) + *అగతోస్* (*agathos*) (అనగా, మంచిని ప్రేమించువారు చూ. తీతుకు 1:8)కు వ్యతిరేకం. ఇది నూ.నిలో ఇక్కడ మాత్రమే కనబడును. ఈ ప్రజలు సమస్తమైన మంచికి మరియు న్యాయమునకు శత్రువులు .

**3:4 "ద్రోహులు"** ఇది గ్రీకు సమ్మేళన పదం "ఇచ్చుటకు", "ద్రోహి" అనే మాటకు పదబంధంగా వాడబడింది (చూ. లూకా 6:16; అపోస్తులుల కార్యములు 7:52)

▣ **"నిర్లక్ష్యంగా"** ఇది గ్రీకు సమ్మేళనం *ప్రోస్* (*pros*) + *పిప్టో* (*piptō*). ఆలోచించకుండా అకారణంగా ప్రవర్తించుటకు పదబంధంగా వాడబడింది (అపోస్తులుల కార్యములు 19:36)

NASB "అహంకరించినవాడు"

**NKJV** **"గర్వము గల"**

**NRSV** **"అహంకారంతో ఉబ్బిపోవుట"**

**TEV** **"గర్వంతో ఉబ్బిపోవుట"**

**NJB** **"అహంకారం ద్వారా క్షీణించుట"**

ఇది పరిపూర్ణ నిష్క్రియాత్మక అసంమపకము. ఇది బయట ఉన్న కర్త ద్వార వచ్చిన పరిస్థితిని తెలియజేస్తుంది, ఇక్కడ చెడ్డవాడు. మోసం ద్వార గ్రుడ్డి తనం కలుగుటకు సంబందించిన పదం ( 1తిమోతి 3:6; 6:4)

▣ **"దేవుని కన్నా సుఖానుభావమును ప్రేమించువారు"** పౌలు అనేక సమ్మేళనాలు *ఫిలోస్* (*philos*)లో వాడెను.

1. తమ్మును తాము ప్రేమించుకునేవారు (2 తిమోతి 3:2)
2. ధనమును ప్రేమించేవారు (2 తిమోతి 3:2)
3. దేవుణ్ణి ప్రేమించువారు కారు (2 తిమోతి 3:3)
4. సుఖానుభావమును ప్రేమించువారు (2 తిమోతి 3:4)
5. దేవుణ్ణి ప్రేమించేవారు (2 తిమోతి 3:4)

దేవునిపైన మరియు ఆయన చిత్తముపైన దృష్టిఉంచుటకు బదులు ఈ ప్రజలు వారిపైన మరియు వారి ఇష్టముపైన దృష్టి పెడుతున్నారు (చూ. ఫిలిప్పీ. 3:19)

**3:5 "పైకి భక్తిగలవారివలె ఉండియు దానిశక్తిని ఆశ్రయించనివారునై యుందురు"** ఇది పరిపూర్ణ మధ్య అసమాపకము (చూ. యెషయా 29:13; రోమా 2:20; తీతుకు 1:16). ఇది ఉద్దేశపూర్వకమైన సొంత వాదనకు స్థిరపడ్డ స్థితి. సంస్థాగతమైన మతం క్రూరమైన క్రియలు నిర్వహించుటకు కారణం కావొచ్చు! "దైవత్యం" కొరకు ప్రత్యేక అంశం 1 తిమోతి 4:7వద్ద చూడండి.

▣ **"ఇట్టి వారికి విముఖుడవై యుండుము"** ఇది వర్తమాన మధ్య ఆదేశము (చూ. 2 థెస్స. 3:6). తిమోతి మనస్పూర్తిగా మరియు నిరంతరం ఇలాంటి వారిని నివారించాలి. ఇది అబద్ధ బోధకులకు మరియు వారిని వెంబడించే వారికి స్పష్టమైన సూచన (చూ. 2 తిమోతి 2:19,20)

**3:6 "ఇండ్లల్లో జొచ్చువారికి"** అక్షరాల "పిరికితనం" (చూ. మత్తయి 7:15; యూదా 1:4). ఇది నూ.నిలో ఇక్కడ మాత్రమే కనబడును. ఈ అబద్ధ బోధకులు మెలుకువలేని మరియు జ్ఞానములేని గృహిణిలను ఆసరాగా తీసుకుంటున్నారు.

▣ **"చేరపట్టుకొని"** ఇది వర్తమాన అసమాపకము. ఇది అక్షరాల "చెరపట్టుకొనుట" (చూ. ఎఫెస్సీ. 4:8; ప్రకటన 13:10) అబద్ధ ప్రవక్తలు ఈ వ్యూహముతో కుటుంబములో పగటి వేళలో ఇంటఉండే భార్యలను ఆకర్షిస్తుంది

**NASB, TEV, NET** **"బలహీనమైన స్త్రీలు"**

**NKJV** **"మోసపోయిన స్త్రీలు"**

| | |
|---|---|
| **NRSV, NJB** | **"అవివేక స్త్రీలు"** |

ఇది *గునైకేరియా* (*gunaikaria*) అతిచిన్నదైన *గునే, gunē* (స్త్రీ) రూపము. ఖచ్చితంగా ఎలా అర్ధం చేసుకోవాలో అనేది ప్రశ్నార్ధకం కాని ప్రతికూల అర్ధం ఉన్నట్లుగా కనబడును (చూ. BAGB 168). మిగతా 2 తిమోతి 3:6 మరియు 2 తిమోతి 3:7 "చిన్న మహిళలకు" వివరణలు. ఇది నూ.నిలో ఇక్కడే కనబడును.

వీరు సంఘ స్త్రీలు లేక సమాజ స్త్రీలా అనేది అనిశ్చయం (తీతుకు 3:3 మరియు 1 తిమోతి 5:6 గమనించండి)

▣ **"పాపభరితులై"** ఇది పరిపూర్ణ నిష్క్రియాత్మక అసమాపకము. ఇది (చూ. 1 తిమోతి 5:6) లో యవ్వన విధవరాలు పాపమునకు ఆకర్షించబడే సమస్యతో సమానముగా కనబడును.

▣ **"నానా విడములైన దురాశలవలన నడిపింపబడి"** ఇది వర్తమాన నిష్క్రియాత్మక అసమాపకము. ఇది స్త్రీలు నిరంతరంగా చెడు ప్రేరపణల ద్వార నడిపింపబడతారని తెలియజేస్తుంది (చూ. తీతుకు 3:3).

**3:7** తక్షణ సందర్భం మరియు తటస్థ బహువచన శబ్ధ రూపములు 2 తిమోతి 3:6 లో రెండుసార్లు మరియు 2 తిమోతి 3:7లో రెండుసార్లు మునుపటి దానిని "బలహీన స్త్రీలు"గా నిర్ధారిస్తుంది (2 తిమోతి 3:6) ఎంత విశాదకరమైన పాపం యొక్క వివరణ!

సాదారణంగా చెప్పాలంటే ప్రతి యుగంలో అబద్ద బోధకులు లక్షణాలు

1. లైంగిక దోపిడి
2. ఆర్ధిక దోపిడి
3. బోధపరమైన దోపిడి (దేవుడు నాతోనే మాట్లడును!)

**3:8 "యన్నే మరియు యంబ్రే"** ఇవి ఫరో యొక్క గారడిచేయువారి సంప్రదాయ పేర్లు (నిర్గమ. 7:11,22; 8:7,18; 9:11). ఈ పేర్లు రబ్బీనీయుల యూదాత్వం నుండి వచ్చినవి ప్రత్యేకంగా ద టార్గుం ఆఫ్ జోనాతాన్, కాని అవి పా.నిలో ప్రస్తావించబడలేదు. పౌలు తరుచుగా రబ్బీనీయుల సాంప్రదాయాన్నే వాడును (చూ. 1కొరింథీ. 10:4)

▣ **"కాబట్టి ఈ మనుష్యుల్లు కూడా సత్యాన్ని వ్యతిరేకిస్తారు"** ఇది వర్తమాన మధ్య సంశయార్ధకము. ఈ అబద్ధ బోధకులకు అధికార సమస్య మరియు వీరు నిరంతరం అపోస్తులుల బోధను వ్యతిరేకించేవారు. 1 తిమోతి 2:4వద్ద ప్రత్యేక అంశం: సత్యమును చూడండి

| | |
|---|---|
| **NASB** | **"హీనమైన మనస్సు కలిగిన మనుష్యులు"** |
| **NKJV** | **"చెడిన మనస్సు కలిగిన మనష్యులు"** |
| **NRSV** | **"ఈ ప్రజలు అవినీతి మనస్కులు"** |
| **TEV** | **"బుద్ధిలేని మనష్యులు"** |
| **NJB** | **"వారి మనసులు చెడినవి"** |

ఇది పరిపూర్ణ నిష్క్రియాత్మక అసమాపకము, *కాలా* (*kala*) + *పాథెఇరో* (*patheirō*) అనే సమ్మేళనం దీని అర్థం. ఎవరైనా నిరంతరంగా బాహ్య వ్యక్తివలన మోసపోవుట లేక మోసగాడిగా మారుట (చూ. సాతాను లేక దెయ్యము) ప్రతిఫలంగా వారు హృదయపుర్వకముగా సత్యమును ఎదురించేదారు (చూ. 1 తిమోతి 6:5; తీతుకు 1:15)

| | |
|---|---|
| **NASB** | **"విశ్వాసానికి సంబంధించి తిరస్కరించబడింది"** |
| **NKJV** | **"విశ్వాసమును ఆమోదించలేదు"** |
| **NRSV** | **"నకిలీ విశ్వాసము"** |
| **TEV** | **"విశ్వాసములో విఫలమైనవారు"** |
| **NJB** | **"వారి విశ్వాసం నకిలీ"** |

ఈ *డోకిమాజో* (*dokimazō*) అనే పదం శబ్దార్ధం ఆమోదం అనే దృష్టితో పరిక్షించడంకు వ్యతిరేకం, విశ్వాస పరీక్షలో ఇవి ఓడిపోయెను (చూ. రోమా 1:28; 1 కొరింథీ. 9:27; 2 కొరింథీ. 3:5-7; తీతుకు 1:16; హెబ్రీ. 6:8) ఇది ధ్వంసమైన విశ్వాసమునకు ఒక భయంకరమైన వర్ణన! ప్రత్యేక అంశం: పరీక్షించుట మరియు వాటి శబ్దార్ధాలు గ్రీకు పదములు 1 తిమోతి 6:9 వద్ద చూడండి. అలాగే 1 తిమోతి 4:1వద్ద ప్రత్యేక అంశం: సిద్ధాంతమును త్యజించుట (అఫిస్తేమి), SPECIAL TOPIC: APOSTASY *(APHISTĒMI)* ను చూడండి.

**3:9 "వీరు ఇక ముందుకు సాగరు"** ఇది అబద్ధ బోధకులను గురించి సూచిస్తుంది మరియు వారి అనుచరులను కుడా ఎందుకంటె అదే క్రియ (VERB) 2 తిమోతి 2:16 మరియు 3:13 లో వారికొరకు వాడబడింది. దాని మూలార్ధం దేనిలోనైన ముందుకు సాగుట (అనగా, 2:16లో దైవత్వం మరియు 3:13లో మోసపరుచుట మరియు మోసపోవుట)

▣ **"వీరి అవివేకము అందరికి తేటపడును"** వారి ఫలమును బట్టి వారిని తెలుసుకొందురు (చూ. మత్తయి 7:20; 1 తిమోతి 5:24). అబద్ధ విశ్వాసమువలె నిత్యజీవమునకు పరిశీలించదగ్గ లక్షణములు ఉన్నవి.

## NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 3:10 – 17

**[10]అయితే నీవు నా బోధను నా ప్రవర్తనను నా ఉద్దేశమును నా విశ్వాసమును నా దీర్ఘశాంతమును నా ప్రేమను నా
ఓర్పును. [11]అంతియొకయ ఈకోనియ, లుస్త్ర అను పట్టణములలో నాకు కలిగినట్టి హింసలను ఉపద్రవములను, తెలిసికొ
నినవాడవై నన్ను వెంబడించితివి. అట్టి హింసలను సహించితిని గాని, వాటన్నిటిలో నుండి ప్రభువు నన్ను తప్పించెను.
[12]క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రతకనుద్దేశించువారందరూ హింసపొందుదురు. [13]అయితే దుర్జనులును వంచకులను
ఇతరులను మోసపరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు. [14]క్రీస్తు యేసునందుంచవలసిన
విశ్వాసము ద్వారా రక్షణార్ధమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీ
వెరుగుదువు గనుక, [15]నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని,
వాటియందు నిలకడగా ఉండుము. [16]దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు
దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకు, [17]ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు**

**శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది.**

**3:10 -11** 10వ వచనం అబద్ధ బోధకుల జీవితాలు మరియుప్రాధాన్యతలకు భిన్నం, పరిచర్యలో తిమోతి ఎంచుకున్న కొన్ని విషయాలను పౌలు వ్రాసాడు:

1. పౌలు యొక్క అపోస్తలుల బోధ (చూ. 1 తిమోతి 4:6)
2. పౌలు యొక్క జీవన విదానం
3. పౌలు యొక్క ఉద్దేశం
4. పౌలు యొక్క విశ్వాసం (చూ. 1తిమోతి 6:11)
5. పౌలు యొక్క సహనం
6. పౌలు యొక్క ప్రేమ (చూ. 1 తిమోతి 6:11)
7. పౌలు యొక్క పట్టుదల (చూ. 1 తిమోతి 6:11)
8. పౌలు యొక్క హింసలు
9. పౌలు యొక్క బాదలు (చూ. 1 కొరింథీ. 4:10-13; 2 కొరింథీ. 4:7-11; 6:3-10; 11:23-28)

2 తిమోతి 3:10-11 లో ఉన్న అన్ని క్రియలు కుడా సందిగ్ధములో ఉన్నవే. పౌలు తన మిషనరీ ప్రయాణాలను ప్రతిబింభిస్తున్నాడు మరియు ప్రభువు తన ప్రతి పరిస్థితులలో ఎలా తనను విడిపించాడో కుడా తెలియజేస్తున్నాడు, దీనిని జ్ఞాపకం చేస్తూ పౌలు తిమోతిని ప్రోత్సహిస్తున్నాడు.

**3:11 "అంతియొకయ, ఈకోనియ, లుస్త్ర"** అపోస్తలుల కార్యములు 13 మరియు 14 ద్వారా అది తిమోతి యొక్క నివాసము ఉండే ప్రాంతమని తెలుస్తుంది.

**3:12** ఈ వచనం ఆధునిక పాశ్చాత్య క్రైస్తవులకు ద్రిగ్భాంతిని కలిగించే వచనం. కానీ మన సంస్కృతీ క్రైస్తవ్యనికి సంబంధించిన అనేక హింసలను తప్పించి హింసలేకుండా ఉండుట, శక్తి మరియు దైవభక్తిలో కుడా లోపం వస్తుంది! యేసు తను పొందిన శ్రమలవలన పరిపూర్ణుడాయెను (చూ. హెబ్రీ. 5:8). దేవుడు తన బిడ్డలను ఏ విషయాలలో అబివృద్ధి చేసి క్రీస్తు వంటి వారిలాగా చేయాలని ఆశిస్తున్నాడు, ఆధునిక పాశ్చాత్యులు ఆ విషయాలలో దూరంగా పారిపోతున్నారు. ఆరోగ్యము, ఐశ్వర్యము మరియు అభివృద్ధిలో పురోగతి అనేవి మన చెడిపోయిన ఎదగని సంస్కృతికి సాదృశ్యం.

వాక్యము "అందరు" అని చెప్పడం గమనించండి! హింస అనేది ఈ పడిపోయిన ప్రపంచములో ఆయన కొరకు బ్రతకాలని అనుకునే దేవుని పిల్లలకు సాధారణమైనది; అవును, సాధారణమైనది (చూ. మత్తయి 5:10-12; యోహాను 15:18-21; 16:1-2; 17:14; అపోస్తలుల కార్యములు 14:22; రోమా 5:3-4; 8:17; 2 కొరింథీ. 4:16-18; ఫిలిప్పీ. 1:29; 2 తిమోతి 1:8; 2:3; 3:12; 1 థెస్స. 3:3; యాకోబు 1:2-4; 1 పేతురు 4:12-19)!

మనం హింసను కోరుకోనక్కరల్లేదు గాని మనము సిద్ధంగా ఉండాలి! మనము రోజు క్రీస్తు కొరకు చనిపోతే (చూ. 2 కొరింథీ. 5:14-15; గలతి. 2:20; 1 యోహాను 3:16) భౌతికమైన మరణము మనల్ని ఎన్నటికీ భయపెట్టదు.

**3:13 "దుర్జనులును వంచకులును"** ఈ అబద్ధ బోధకులు, అబద్ధ మాంత్రికులులాగా గారడీలు చేసేవంటివారు (చూ. 2 తిమోతి 3:8)

▣ **"అంతకంతకు"** ఈ పదం 2 తిమోతి 2:16లో ఉన్న క్రియ లాంటిదే!

▣ **"మోసపరచుచు"** ఇది వర్తమాన క్రియాశీల అసమాపకము, వారు ఎలాగైతే చెడు మార్గములో నడిచారో అలాగే ఇతరులను కుడా తప్పుదారి పట్టించిరి.

▣ **"మరియు మోసపోవుచు"** ఇది వర్తమాన నిష్క్రియాత్మక అసమాపకము, ఎవరైతే పాపముతోను, స్వయంగా మరియు సాతాను ద్వారా చిక్కుకున్నారో ఇతరులను కుడా ఉచ్చులో దించాలని కోరుకుంటారు!

**3:14 "మీరు నేర్చుకున్న విషయాలలో కొనసాగండి"** ఇది 2 తిమోతి 3:13కు భిన్నం మరియు 2 తిమోతి 3:10-12 నుండి ప్రోత్సాహమును కొనసాగిస్తుంది, ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము (చూ. 2 తిమోతి 2:13; తీతుకు 1:9).

**3:15 "బాల్యము నుండి"** ఇది తిమోతి యొక్క తన ఇంటివద్ద మతసంబంధమైన శిక్షను కనుపరుస్తుంది (చూ. 2 తిమోతి 1:5) అది క్రైస్తవ్యమా లేకా యూదా మతమా అనేది సందిగ్ధం.

▣ **"పరిశుద్ధ లేఖనములు"** ఇది కేవలం పాతనిబంధనకు మించి ఉంటుంది, కాని 16వ వచనం దీని అర్ధం పాతనిబంధనే అని చూపిస్తుంది.

▣ **"రక్షణార్ధమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల"** ఇది మానవాళి విముక్తి కొరకు ప్రాధమికంగా ప్రయోజనకరమైన లేఖనముగా కనబడుతుంది. ఇది దేవుని మెస్సీయాకు మానవ జాతి విశ్వాస ప్రతిస్పందన అయిన విముక్తి యొక్క యంత్రాంగాన్ని కూడా చూపిస్తుంది. ఇదే అపోస్తులుల బోధకు సారము (*కెరిగ్మా*, *kerygma*). అయితే 17వ వచనం లేఖనమునకు (ఈ లేఖనము పా.నిను సూచించాలి ఎందుకంటె నూ.ని అప్పటికీ ఇంక పూర్తికాలేదు లేక అందుబాటులో లేదు) మరొక తదుపరి ఉద్దేశం ఉన్నది అని చూపిస్తూ పరిశుద్ధులను క్రీస్తు వంటి జీవనశైలి కలిగి ఉండటానికి సన్నద్ధం చేస్తుంది, పౌలు తరచుగా పా.ని విశ్వాసులను దైవికమైన జీవితాలను కలిగి జీవించాలని ప్రోత్సహించడానికి వాడెను. పా.ని "సమర్ధన" (గలతీయులు 3)కోసం పనిచేయదు కానీ ఇది "పవిత్రీకరణ" కొరకు పనిచేస్తుంది. 1 తిమోతి 1:8వద్ద ప్రత్యేక అంశమును చూడండి.

**ప్రత్యేక అంశం: ఆది సంఘం యొక్క బోధన (SPECIAL TOPIC: THE *KERYGMA* OF THE EARLY CHURCH)**

## ప్రత్యేక అంశము : ఆది సంఘం యొక్క బోధన (*కెరిగ్మా*, *kerygma*)

క్రైస్తవ్యమును గూర్చి అనేక అబిప్రాయాములు ఉన్నాయి మన దినము మాతా బహులత్వ రోజు అచ్చం మొదటి శాతబ్దం లాగా వ్యక్తిగాతమగ నేను ఎవరైతే యేసుక్రిస్తును తెలుసుకోవాలని మరియు విశ్వముంచాలని కోరుకుంటారో వారిని సంపూర్ణముగా చేర్చుకుంటాను మరియు అన్ని వర్గాలను అంగీకరిస్తాను అయితే క్రైస్తవులు అని చెప్పుకునే కొన్ని గుంపులు ఉన్నాయి, అవి

చూడటానికి ఒకేలాగా ఉంటాయి. అయితే రెండు మార్గాలున్నాయి.

A. ఆధునిక సంస్కృతి కలిగి ఉన్న గుంపు దేనిని నమ్ముతుంది (వారి మాటల్లోనే) అని తెలియపరిచే ఒక పుస్తకం ద *కింగ్డమ్ ఆఫ్ కల్ట్స్* (*The Kingdom of Cults*) by Walter Martin.

B. ఆది సంఘములో ఉపదేశాలు, ప్రత్యేకంగా అపోస్తులుడు పేతురు మరియు పౌలు అపోస్తులుల కార్యములలో బోదించినవి,మనకు ఒక ప్రాదమికంగా ఆలోచనను కల్గిస్తాయి మొదటి శాతబ్ధం రచయితలను ఎలా పురిగోల్పి క్రైస్తవ్యాన్ని అనేక వర్గాలకు అందించిరో అనేది కూడా తెలుస్తుంది. ఈ ప్రకారం "ప్రకటన" లేక "బోధనలో" ఈ ( అపోస్తలుల కార్యములు ఒక సారంశం) గ్రీకు పదం (*కెరిగ్మా*, *kerygma*) తరువాతవి సువార్త యొక్క సత్యాలు అపోస్తలుల కార్యములలో ఉన్న యేసుని గూర్చినవి.

1. అనేకమైన పాత నిబంధన గ్రంధము ప్రవచనములను నేరవేర్చును- అపోస్తలుల కార్యములు 2:17-21;30-31,34; 3:18-19,24; 10:43; 13:17-23,27; 33:33-37,40-41; 26:6-7,22-23
2. యెహోవా ద్వారా వాగ్ధానంచేసి పంపబడినవాడు - అపోస్తలుల కార్యములు 2:23; 3:26
3. అనేక అద్భుతాలను కనుపరిచేసు మరియు దేవుని యొక్క కరుణను వేల్లదిపరిచేను- అపోస్తలుల కార్యములు 2:22; 3:16; 10:38
4. పంపబడెను, నిరాకరించబడెను- అపోస్తలుల కార్యములు 3:13-14; 4:11
5. శిలువ వేయబడెను- అపోస్తలుల కార్యములు 2:23; 3:14,15; 4:10; 10:39; 13:28; 26:23
6. తిరిగి లేపబడెను- అపోస్తలుల కార్యములు 2:24,31-32; 3:15,26; 4:10; 10:40; 13:30; 17:31; 26:23
7. దేవుని కుడిపార్శ్వమున హెచ్చింపబడి- అపోస్తలుల కార్యములు 2:33-36; 3:13,21
8. మరలా తిరిగి వచ్చును - అపోస్తలుల కార్యములు 3:20,21
9. నియమింపబడిన న్యాయధిపతి - అపోస్తలుల కార్యములు 10:42; 17:31
10. పరిశుద్ధాత్మను పంపెను- అపోస్తలుల కార్యములు 2:17-18;33,38-39; 10:44-47
11. నమ్మిన వారందరికీ రక్షకుడు -అపోస్తలుల కార్యములు 13:38-39
12. వేరొక రక్షకుడు లేడు - అపోస్తలుల కార్యములు 4:12; 10:34-36

అపోస్తలుల సత్యస్తంబలకు ప్రతిబింబించడానికి ఇక్కడ కొన్ని మార్గాలున్నాయి:

1. పశ్చాత్తాపం- అపోస్తలుల కార్యములు 2:28; 3:19; 17:30; 26:20
2. నమ్ము- అపోస్తలుల కార్యములు 2:21; 10:43; 13:38-39
3. బాప్తిస్మము పొందుడి- అపోస్తలుల కార్యములు 2:38; 10:47-48
4. ఆత్మను పొందుడి- అపోస్తలుల కార్యములు 2:38; 10:47
5. అందరికి చెందును- అపోస్తలుల కార్యములు 2:39; 3:25; 26:23

నూ.నిలో వేరువేరు రచయితలు కొంత బాగామును విదిచిపెట్టినపటికి లేదా వారి రచనలలో మిగిలిన విశ్వయలను నొక్కివాక్కనించినప్పటికి ఈ పై వివరణ ఆది సంఘములో సువార్త ప్రకటనలో ఉపయోగపడెను. మార్కు సువార్త అంత కుడా పేతురు బోధన (*కెరిగ్మా*, *kerygma*) విధానమును అనుసరిస్తుంది. మార్కు సంప్రదాయకంగా రోములో పేతురు ప్రకటించిన

ఉపదేశాలను వ్రాతపూర్వకమైన సువార్తలో నిర్మింపబడినట్లు చూడవచ్చు మత్తయి మరియు లూకా రెండు మార్కు యొక్క ప్రాథమిక నిర్మాణమునే అనుసరించాయి.

Copyright © 2014 Bible Lessons International

**3:16 "ప్రతి లేఖనమును"** ఇక్కడ ఉపపదములేదు. "ప్రతి లేఖనము" (NET బైబిల్) అని తర్జుమా చేయవచ్చు కాని ఇది కొంత మందికి వివక్త సత్యాలు అని సూచిస్తుంది (ప్రతిపాదనలో) ఆధునిక బైబిల్ అధ్యయనం యొక్క వ్యాప్తి తర్జుమా ప్రక్రియకు "రుజువు వచనలు" ఏదైనా సాహిత్య సందర్భం మరియు రచయితా ఉద్దేశాన్ని పాడుచేస్తుంది.

▣ **"దేవునిచే ప్రేరణ పొందినది"** ఇది అక్షరాలా "దేవుని ఉచ్ఛ్వాస్వము" ఎలా చెప్పబడలేదు కానీ ఎవరు మరియు ఎందుకు అనేవి నిర్దిష్టంగా చెప్పబడినవి. 2 పేతురు 1:21లో ఆత్మ ప్రేరణ యొక్క కేంద్రం కానీ ఇక్కడ అది తండ్రి. ఈ విషయములో ఇద్దరూ చురుకుగా ఉన్నారు.

ఇది ఎంత ముఖ్యమైన నిజమంటే నేను నా వ్యాఖ్యలను 2 పేతురు 1:20-21 నుండి జోడించాలని అనుకుంటున్నాను ( www.freebiblecommentary.org చూడండి).

**1:20 "లేఖనము"** పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన రచనలలో (అనగా, లేఖనము) దేవుని యొక్క స్వయం – ప్రత్యక్షత గూర్చి మాట్లాడే అనేక నూతన నిబంధన వచనాలలో నుండి ఇది ఒకటి.

1. మత్తయి 5:17-19
2. 1 కొరింథీయులు 2:9-13
3. 1 థెస్సలోనీకయులు 2:13
4. 2 తిమోతి 3:16
5. 1 పేతురు 1: 23-25
6. 2 పేతురు 1: 20-21
7. 2 పేతురు 3: 15-16

వీటన్నిటి యొక్క సారాంశము ఏమనగా లేఖనము దేవుని యొద్ద నుండి మరియు దేవునిది, కానీ మానవ మూలమైనది కాదు. దేవుడు రచయితలను (చూ. 2 పేతురు 1:20-21) మరియు వారి రచనలను ప్రేమించెను (చూ. 2 తిమోతి 3:16).

▣ **"ఒకరి సొంత వివరణయొక్క విషయము"** ఈ వాక్యం ఖచ్చితంగా సంఘాలలో అబద్ధ బోధకుల వలన కలిగే ఉద్రిక్తతను వివరిస్తుంది. వారు లేఖనములను చూపిస్తూ మరియు వాటిని వారి సొంత బాణిలోదానిని ఉంచడం అనేది సాధ్యమే (ఇది ఈరోజుల్లో కూడా సాధారణమే).

ఈసందర్భంలో ఈవాక్యం (1) పా.ని రచయితలను సూచిస్తుంది లేక (2) సమకాలిన అబద్ధబోధకులను సూచిస్తుందా అని తెలుసుకోవడం కష్టం. మొదటిది అయితే అది ప్రేరేపణ అను వేదాంత భావన (చూ. 2 తిమోతి 3:16). క్రింది వాక్యం ఈ వ్యాక్యనమును రూడి పరుస్తుంది రెండవది అయితే అది వేదాంత వెలుగును గూర్చిన సందర్భం గూర్చి మాట్లాడుతుంది (అనగా, ఆత్మ విశ్వసులను బైబిల్ వ్యాఖ్యానించుటలోనడిపిస్తుంది)

సువార్త యొక్క భావన "విశ్వాసి యొక్క యాజకత్వము" సాదారణంగా ఆత్మ అనుగ్రహించు సామర్ధ్యం వలన బైబిల్ వ్యాక్యానించుటలో అని అర్ధమవుతుంది. దీనిని తప్పకుండ సూచించాలి అయితే బైబిల్ పరంగా ఈ వాక్యం సంఘం ఒకప్రతినిధిగా గొప్ప అధికారవర్గమును స్థాపించడాన్నిసూచిస్తుంది, చూ. 1 పేతురు 2:5,9; ప్రకటన 1:6. పా.నిను గమనించండి (చూ. నిర్గమ. 19:6) మరియు నూ.ని వాక్యం "విశ్వాసులకు యాజకత్వం" బహువచనం (చూ. ఏకీకృతమైన) వ్యక్తిగతం కాదు అని గమనించండి

**1:21 "పరిశుద్ధాత్మ ద్వారా కదిలింపబడ్డ మనుషులు"** అక్ష్యరాల "తీసుకు వెళ్ళెను" అని అర్ధం వచ్చే వర్తమాన నిష్క్రియాత్మక అసమాపకము. ఇది ఒక సత్యాన్ని బలంగా జతపరుస్తుంది. అది ఏంటంటే బైబిల్ దేవుని యొక్క సందేశం కాదు! బైబిల్లో మానవుని మాటలు వున్నాయి అనేది సత్యం కానీ మనుషులు ఆత్మద్వారా ప్రత్యేకంగా నడిపింపబడ్డారు. బైబిల్ సంపూర్ణంగా వాస్తవికతను సంతరించుకోలేడు ఎందుకంటే ఏ మానవుడు వాస్తవికత యొక్క స్తాయిని సంపూర్ణంగా గ్రహించలేదు కాని అది దేవుని గూర్చి, పాపమును గూర్చి, రక్షణ గూర్చి, దైవికమైన జీవితం మరియు నిత్యత్వం గూర్చి తగిన నమ్మదగిన సత్యము.

ప్రేరేపణ యొక్క ఖచ్చితమైన పద్ధతి మారుతుంది

1. ప్రత్యక్షతలు
2. ఉరిం మరియు తుమ్మిన్/ చీట్లు
3. కళలు
4. దర్శనములు
5. పరవశములు
6. దేవదూతలు
7. సాదృశ్య చర్యలు
8. ప్రత్యేకమైన సంఘటనలు మరియు వివరణలు

ప్రశ్న ఏమనగా దేవుడు విషయమును తెలియజేస్తాడు మరియు మానవ రచయితకు రూపమును ఇస్తాడా ?(లేక) రెండింటిని దేవుడు ఇస్తాడా?

▣ **"ప్రయోజనకరమైయున్నది"** దేవుని యొక్క వాక్యము (లేఖనము) రెండు పదాలుగా వర్ణించబడింది.

1. దేవుడు - ఊదెను.
2. ప్రయోజనకరమైన
   a. (*pros*) బోధనకొరకు.
      (1) అనుకూలమైన, 2 పేతురు 3:10; 1 తిమోతి 5:17.
      (2) ప్రతికూలమైన, 2 పేతురు 4:3.

b. ఖండించుటకును (*pros*)

c. బుద్ధి చెప్పుటకు (*pros*)

d. నీతియందు శిక్ష చేయుటకును (*pros*) (పిల్లల క్రమశిక్షణ, చూ. హెబ్రీ. 12:5,7,8,11).

e. దైవజనుడు పూర్ణముగా సిద్ధపడి, 2 పేతురు 3:17.

f. ప్రతి సత్కార్యమునకు సన్నద్ధుడై (*pros*), 2 పేతురు 3:17.

"లేఖనము" అనుపదం ఎప్పుడు పా.నికు సూచన, పా.ని "పరిశుద్ధత" మీద పనిచేస్తుంది కానీ "పాపనివారణ" (చూ. గలతి. 3) పైన కాదు. రక్షణ (విమోచన) విశ్వాసం ద్వారా క్రీస్తులో ఉంది (చూ. 2 పేతురు 1:14).

ఈ రెండు వచనములు గొప్ప ఆజ్ఞకి జంట అంశాలు.

1. శిష్యులుగా చేయుడి (మత్తయి 28:19)
2. వారికి బోదించుట (మత్తయి 28:29)

వారు ఖచ్చితంగా కలిసి వెళ్ళాలి! పరిపక్వతే (క్రీస్తు పోలిక) లక్ష్యం!

▣ **"నీతియందు"** తీతుకు 2:12వద్ద ప్రత్యేక అంశమును చూడండి.

**3:17 "కాబట్టి"** ఇది ఉద్దేశపూరమైన క్రియా (అనగా, *హినా* (*hina*)) "అక్రమములో" అని తర్జుమా చేయబడాలి.

▣ **"తగిన"** ఇది నూ.నిలో ఇక్కడ మాత్రమే కనబడును. అంటే "పూర్తిగా", "సామర్థ్యము, నైపుణ్యత లేక పూర్తిగా సరిపోవుట."

▣ **"సన్నద్ధుడై"** "తగిన" (*ఆర్టియోస్*, *artios*) మరియు "సన్నదుడై" (*ఎక్షార్టిజో*, *exartizo*) ఇవి సహజత క్రియలు. ఏదైనా కేటాయించిన పని కొరకు సన్నద్ధం చేయుటకు ఉపయోగిస్తారు (చూ. ఎఫెసీ. 4:12). ఇది బహుమతిగల పనితీరు పరిపక్వత గూర్చి మాట్లాడుతుంది (అనగా, క్రీస్తువలె) ఇది ఆత్మ ద్వారా లేఖనము ద్వారా తీసుకురాబడుతుంది (2 తిమోతి 3:16). రక్షణ క్రీస్తు చేసినకా మరియు విశ్వాసము/నమ్మకము మానవుని యొక్క ప్రతిస్పందన ద్వారా వస్తుంది (చూ. 2 తిమోతి 3:15).

▣ **"ప్రతిసత్కార్యమునకు"** మనలను దేవుడు పిలిచిన దాని కొరకై (చూ. ఎఫెసీ. 2:10) మనలను సిద్ధపరచును (చూ. 2 తిమోతి 2:21)!

## చర్చించుటకు ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంథం, అనగా బైబిల్ని అర్థంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. "చివరి దినములు" అను వాక్యము దేనిని సూచిస్తుంది?

2. పౌలు ఏ రకమైన అబద్ధ బోధకులను గూర్చి వివరిస్తున్నాడు? వారు దేనిని నమ్ముదురో వివరించండి?
3. పౌలు10-11 వచనములు ద్వారా తిమోతిని అనుకరించామన్న 9 విషయములు జాబితాను తెలుపండి?
4. "ప్రేరపణ" గూర్చి 15-17 వచనములు యేమని చెప్తున్నాయి?
5. జీవించు వాక్యాన్ని వ్రాయబడ్డ వాక్యముగా బైబిలుగా యేసు ఎలా సంబంధాన్ని తెలియజేసేనో వివరించడి?

# 2 తిమోతి 4

## ఆధునిక భాషాంతరపు విభజన భాగములు

| UBS[4] | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| తిమోతికి చివరి ఉత్తరువు (3:10-4:8) | వాక్యమును ప్రకటించుము | కాపరి మరియు మంద (2:14-4:5) | చివరి సూచనలు (3:10-4:8) | ఒక గంభీరమైన ఉత్తరువు |
| | | 3:10-4:5 | 3:10-4:5 | |
| 4:1-5 | 4:1-5 | | | 4:1-5 |
| | పౌలు యొక్క వీడ్కోలు | కడపటి బోధనలు | | పౌలు తన జీవిత ముగింపు |
| 4:6-8 | 4:6-8 | 4:6-8 | 4:6-8 | 4:6-8 |
| వ్యక్తిగత సూచనలు | త్యజించబడ్డ అపోస్తలుడు | | వ్యక్తిగత మాటలు | చివరి సలహా |
| 4:9-15 | 4:9-16 | 4:9-15 | 4:9-13 | 4:9-15 |
| | | | 4:14-15 | |
| 4:16-18 | | 4:16-18 | 4:16-18 | 4:16-18 |
| | ప్రభువు నమ్మకమైన వాడు | | | |
| | 4:17-18 | | | |
| చివరి శుభములు | శీతాకాలమునకు ముందుగా రమ్ము | | చివరి శుభములు | వీడ్కోలు మరియు మంచి అభిలాషలు |
| 4:19-22 | 4:19-21 | 4:19-21 | 4:19-21a | 4:19-21a |
| | వీడ్కోలు | | 4:21b | 4:21b |
| | 4:22 | 4:22 | 4:22a | 4:22 |
| | | | 4:22b | |

**మూడవ పఠణ చక్రం I ("ఎ గైడ్ టు బైబిల్ రీడింగ్" నుండి)**

*అసలు గ్రంధకర్త యొక్క సమభాగముల అభిప్రాయములను అనుసరించవలెను*

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా పరిశుద్ధ గ్రంధమును అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రంధమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకోనుటులో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

అధ్యాయమును ఒక్కసారిగా చదవాలి. విషయములను గుర్తించాలి. నీ యొక్క విభజన విషయములను పైన పేర్కొన్న ఐదు బాషాంతరములతో సరిచూడాలి. వాక్య సముదాయముల భాగములుగా చేయుట దైవావేశమైనది కాదు కానీ ఇది అసలు గ్రంధకర్త యొక్క అభిప్రాయము ఏదైతే అర్ధమును తెలుసుకొనుటలో గుండెకాయ లాంటిదో దానిని అనుసరించుటలో ముఖ్యమైనది. ప్రతి వాక్యసముదాయము ఒకే ఒక విషయమును కల్గి ఉండును.

1. మొదటి వాక్యముల సముదాయము

2. రెండవ వాక్యముల సముదాయము

3. మూడవ వాక్యముల సముదాయము

4. మొదలైనవి

## పదము మరియు పదసముదాయముల అధ్యయనం

### NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 4:1-5

**[1]దేవునియెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తుయేసు ఎదుటను, ఆయన ప్రత్యేక్షతతోడు ఆయన రాజ్యముతోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా. [2]వాక్యము ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు, ఖండించుము, గద్దించుము, బుద్ధిచెప్పుము. [3]ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసుకొని, [4]సత్యమునకు చెవినియ్యక కల్పనా కథలవైపునకు తిరుగుకాలము వచ్చును. [5]అయితే నీవు అన్ని విషయమములలో మితముగా ఉండుము, శ్రమపడుము, సువార్తికుని పనిచేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము.**

**4:1 "ఆనబెట్టి చెప్పునదేమనగా"** పౌలు నిరంతరం తిమోతి యొక్క పనిని నిర్దేశిస్తున్నాడు మరియు క్రియలను చేసేవాడిగా ఉండాలని ఉపదేసిస్తున్నాడు (చూ. 1 తిమోతి 5:21; 6:13; 2 తిమోతి 2:14; 4:1). ఇది పౌలు హతసాక్షి కాకముందు రాసిన వ్రాసిన చివరి ఉత్తరం అని గుర్తించుకోండి ( క్రీ.శ. 67 చివర్లో లేక 68 మొదట్లో )!

▣ **"దేవునియెదుటను క్రీస్తుయేసుయెదుటను"** తండ్రి మరియు కుమారుడు వారి సమానత్వమును నొక్కి చెపుతూ వ్యాకరణ రూపములో లింక్ చేయబడింది (తీతుకు3:6 వద్ద **ప్రత్యేక అంశం:** త్రిత్వము, SPECIAL TOPIC: THE TRINITY ను చూడండి). సంఘ పెద్దలు దేవుని సన్నిదిలో మరియు క్రీస్తుఎదుట జీవించేదారు మరియు సేవించేవారు.

▣ **"తీర్పు తీర్చు"** ఇది పా.నిలో శీర్షిక మరియు యెహోవా ధర్మము ఇక్కడ యేసు నిమ్మిత్తము వాడబడెను, ఇది ఆయన సంపూర్ణ దైవత్వమును కనుపరుస్తుంది (చూ. మత్తయి 25:31; అపోస్తులుల కార్యములు 10:42; 17:31; రోమా 2:16; 1 పేతురు 4:5). క్రీస్తు సృష్టిని చేయునప్పుడు తండ్రి యొక్క ప్రతినిదిగా ఉండెను (చూ. యోహాను 1:3; 1 కొరింథీ. 8:6; కొలస్సీ.1:6; హెబ్రీ. 1:12). అలాగే ఆయన తీర్పు తీర్చేటప్పుడు కుడా తండ్రి యొక్క ప్రతినిదిగా ఉండెను.

▣ **"మృతులకును మరియు సజీవులకును"** ఇది జీవం గల సంస్థ సృష్టికి యేసయ్య తీర్పును సూచిస్తుంది (చూ. ఫిలిప్పీ. 2:10) ఇదే వాక్యము అపోస్తులుల కార్యములు 10:42 మరియు 1 పేతురు 4:5 లో కుడా ఉండెను, రెండోవ రాకడ సమయంలో కొందరు బ్రతికిఉందురు (చూ. 1 థెస్స. 4:13-18) కొందరు ప్రభువుతో ఉంటారు (చూ. 2 కొరింథీ. 5:8) మరియు కొందరు (చెడ్డ) పాతాళంలో ఉంటారు (చూ. ప్రకటన 20:13; మత్తయి 11:23; లూకా 16:23).

**ప్రత్యేక అంశము: మృతులు ఎక్కడ? (SPECIAL TOPIC: Where Are the Dead?)**

**ప్రత్యేక అంశము : మృతులు ఎక్కడ?** (*షియోల్(sheol )/ హేడ్స్ (hades) గెహేన్న (gehenna*), *టార్టరస్( tartarus*)

I. పాతనిబంధన గ్రంధము

A. ప్రతి మానవుడు *షియోల్* (*sheol*)కు వెళ్తాడు (సంబంధ మూలాలు మరియు శబ్ద ఉత్పత్తి కూడా అనిశ్చయం, BDB 982, KB1368) ఇది మృతులు జీవించే స్థలమును సూచించే విధానం, లేక సమాధి, జ్ఞాన సాహిత్యం మరియు యెషయా పా.నిలో అది జాడగా వుండే స్పృహ.కాని ఆనందం లేని ఉనికి (చూ. యోబు 10:21-22; 38:17).

B. *షియోల్* (*sheol*) వర్ణన

1. దేవుని యొక్క తీర్పులో అనుసంధానించబడింది (అగ్ని), ద్వితీయో. 32:22
2. ద్వారములు కలిగిన చెర, యోబు 38:17; కీర్తన 9:13;107:18.
3. తిరిగిరాని లోకం, యోబు 7:9 ( మరణమునకు అక్కాడియన్ టైటిల్ )
4. ఒక భువి/చీకటి రాజ్యం, యోబు 10:21-22; 17:13; 18:18.
5. నిశబ్దం కలిగిన ఒక స్థలం, కీర్తన 28:1;31:17; 94:17; 115:17; యెషయా 47:5
6. తీర్పు దినముకు ముందుగానే శిక్షతో కూడినది, కీర్తన 18:4-5.
7. *అబద్దాన్* (*abaddon*)తో సంబంధం కలిగినది (నాశనము; ప్రత్యేక అంశం : *అబద్దాన్, అపోల్యోన్* (SPECIAL TOPIC: *ABADDON, APOLLYON*) ను చూడండి ) దేవుడు కుడా ఉన్నాడు, యోబు 26:6; కీర్తన 139:8; ఆమోసు 9:2.
8. "గొయ్యి" (సమాది )కు సంబదించినది, కీర్తన 16:10;88:3-4; యెషయా 14:15; యెహెజ్కేలు 31:15-17.
9. దుర్మార్గులు సజీవంగానే *షియోల్* (*sheol*)లో దిగిపోవుదురు, సంఖ్యా. 16:30,33; యోబు

7:9; కీర్తన 55:15.

10. మనుష్యరూపము ధరించి పెద్ద నోరుగల జంతువు, సంఖ్యా. 16:30; సామెతలు 1:12; యెషయా 5:14; హబక్కూకు 2:5.
11. అక్కడ ప్రజలు *రఫాయిం* (*rapha'im*) అని పిలవబడుదురు (అనగా, "మృతుల ఆత్మలు"), యోబు 26:5; సామెతలు 2:18; 21:16; 26:14; యెషయా 14:9-11.
12. ఏదేమైనా యెహోవా ఇక్కడ కూడా ఉండును, యోబు 26:6; కీర్తన 139:8; సామెతలు 15:11

II. నూతన నిబంధన గ్రంథము

A. హెబ్రూ "షియోలు" (*sheol*) గ్రీకు "హేడేస్" (*hades*) (పాతాళము) నుండి తర్జుమా చేయబడింది (కనిపించని ప్రపంచం)

B. పాతాళము (*హేడ్స్*, *hades*) వర్ణన

1. మరణాన్ని సూచిస్తుంది, మత్తయి 16:18.
2. మరణంతో ముడిపడిఉంది, ప్రకటన 1:18; 6:8; 20:13-14.
3. తరచుగా శాశ్వతమైన శిక్షా స్థలముకు సాదృశ్యం (*గెహెన్న*, *gehenna*) మత్తయి 11:23 (OT) లూకా 10:15; 16:23-24.
4. తరచుగా సమాధికి సాదృశ్యాం, లూకా 16:23.

C. బహుశా విభజించబడినది (రబ్బిస్)

1. నీతిమంతుల భాగము పరదైసు, *Paradise* (నిజపరలోకానికి మరో పేరు, చూ. 2 కొరింథీ.12:4; ప్రకటన 2:7) లుకా 23:43.
2. దుర్మార్గుల భాగము *టార్తరస్* (*tartarus*) అని పిలుస్తారు, *hades* (పాతాళము) కంటే మరి లోతైన స్థలం, 2 పేతురు 2:4 అక్కడ ఇది చెడ్డ దూతలను ఉంచే స్థలము (చూ. ఆది. 6; 1 హనోకు) ఇది "అగాధం" కు సంబంధించినది, లూకా 8:31; రోమా 10:7; ప్రకటన 9:1-2,11; 11:7; 17:8; 20:1,3.

D. (*గెహెన్న*, *gehenna*) నరకము

1. పా.ని వాక్యమైన "హిన్నోము కుమారుల యొక్క లోయ" (ఎరూషలేమునకు దక్షిణం)ను ప్రతిబింబిస్తుంది. ఇది ఫినేషియన్ అగ్ని దేవుడు, *మోలేఖ్* (*Molech*) (BDB 574, KB 591) ఉండే స్థలము, పిల్లలను బలి అర్పించుట ద్వారా ఆరాధించబడినది (చూ. 2 రాజులు 16:3;21:6; 2 దిన. 28:3; 33:6), లేవి. 18:21; 20:2-5 లో నిషేదించబడింది.
2. యిర్మియా దానిని అన్యమత అరాదన స్థలం నుండి యెహోవా (YHWH) తీర్పు చోటుగా మార్చివేసాడు (చూ. యిర్మియా 7:32; 19:6-7). అది మండుచున్న స్థలముగా, శాశ్వతమైన తీర్పు స్థలముగా మరిపోయేను, (హనోకు 90: 27-27 మరియు SIB 1:103).
3. యేసు దినములలో యూదులు తమ పితురుల అన్యమత ఆరాధన చిన్నన పిల్లలును బలియిచుటను బట్టి ఎంత ఆందోళన చెందారంటే వారు ఆ స్థలమును యేరుశాలేములో

పెంటను పారవేసే స్థలముగా మరచిరి. యేసు రుఉపకలు చాల మట్టుకు బహిరంగ తీర్పుకు ఈ పల్లపు భుమినుండే వచేవారు(అగ్ని,పొగ,పురుగులు,దుర్గంధం c.f, మార్కు 9:44,46) నరకము (*గెహేన్న*, *gehennna*) అనేది కేవలం యేసు మాత్రమే ఉపయోగించెను (యాకోబు 3:6 లో తప్పించి).

4. యేసయ్య నరకమును (*గెహేన్న*, *gehenna*) ఉపయోగించుట
   a. అన్ని మత్తయి 5:22; 18:9; మార్కు 9:43
   b. శాస్వతమైన, మార్కు 9:48 ( మత్తయి 25:46)
   c. నాశన స్థలము ( ఆత్మ మరియు శరిరం కుడా ) మత్తయి 10:28
   d. షియోలుకు సమాతరం, మత్తయి 5:29-30; 18:9
   e. దుర్మార్గులను "నరకమునకు కుమారులుగా" వర్ణించెను మత్తయి 23:15
   f. న్యాయమైన వాక్యమునకు ప్రతిఫలం మత్తయి 23:33; లూకా 12:5
   g. *గెహేన్న*, *gehenna* (నరకము) అనే భావము రెండవ మరణంతో సమాంతరం (చూ. ప్రకటన 2:11; 20:6,14) లేక అగ్నిసరస్సు (చూ. మత్తయి 13:42,50; ప్రకటన 19:20;20-10;14-15; 21:8) అదే అగ్ని గుండము, మానవులు శాశ్వతముగా నివసించే స్థలముగా కుడా మారవచ్చు (*షియోల్*, *sheol* నుండి) మరియు చెడ్డదూతలు (*టార్తరస్*, *tartarus* నుండి 2 పేతురు 2:4; యూదా 1:6 లేక అగాధం, c.f, లూకా 8:31; ప్రకటన 9:1-11; 20:1,3).
   h. అది మానవుల కొరకు తయారుచేయబడలేదు,కాని సాతాను మరియు అతని దూతలు కొరకు మత్తయి 25:41.

E. *షియోలు* (*sheol*), పాతాళము (*హేడేస్*, *hades*) మరియు నరకము (*గెహేన్న*, *gehennna)* ఒకదానికొకటి సంబంధం కలిగిఉండటంవల్ల, ఇది సాధ్యపడవచ్చు.

1. మొదటి ప్రతి మానవులు *షియోలు/హేడేస్* కు వెళ్ళెను.
2. అక్కడ వారి అనుభావము తీర్పు దినం తరువాత మరింత ఉద్రుతంగా మారుతుంది (మంచి/చెడు) కాని దుర్మార్గుల స్థలం అలగే ఉంటుంది (ఇందువలనే KJV *హేడేస్, hades* (పాతాళము)ని *గెహేన్న*, *gehenna* (నరకము) గా తర్జుమా చేసింది.
3. తీర్పుకు ముందు హింసను గుర్చిన ఉపమానమును పేర్కొంది కేవలం నూ.ని వాక్యము లూకా 16:19-31. (ధనవంతుడు మరియు లాజరు) ఇప్పుడు *షియోలు* కుడా శిక్షా స్థలంగా వర్ణించబడింది (చూ. ద్వితియో. 32:22; కీర్తన 18:1-5), అయితే ఒక ఉపమానము మీద ఏ ఒక్కరు సిద్ధాంతమును స్తాపించలేరు.

III. మరణము మరియు పునరుత్థానము మధ్య స్థితి

A. NT "ఆత్మ యొక్క నిత్యత్వము; గూర్చి బోదించాదు; ఇది అనేక పూరాతన అబిప్రయాలలో ఒకటి

ఏంటంటే జీవితం తరువాత ఏంటి అని.

1. మానవుని ఆత్మలు వారి భౌతిక జివితమునకు ముందే ఉన్నవి.
2. భౌతిక మరణమునకు ముందు మరియు తరువాత మానవుని ఆత్మలు శాశ్వతమైనవి.
3. తరుచుగా భౌతిక శరీరం ఒక చెరసాల వంటిదిగా కనబడును మరియు మరణము ముందుగా ఉన్న స్థితికిని ఇచ్చుటకు విడుదలగా ఉండును.

B. నూ.ని మరణము మరియు పునరుద్ధానములను విచ్చిన్నమైన స్థితిగా సూచిస్తుంది.

1. యేసయ్య శరీరము మరియు ఆత్మ మధ్య విభజనను గూర్చి మాట్లాడేను, మత్తయి 10:28.
2. అబ్రహాము ఎప్పటికి శరీరం కలిగి ఉండవొచ్చు, మార్కు 12:26-27; లూకా 16:23.
3. మోషే మరియు ఎలియలకు బౌతిక దేహం రుఉపంతరం దగ్గర ఉన్నది, మత్తయి 17.
4. రెండవ రాకడ సమయమున విశ్వాసులు క్రీస్తుతో కూడా వారు క్రొత్త శరీరములను మొదట కలిగియుందురని పౌలు స్పష్టం చేస్తున్నారు, 1 థెస్స. 4:13-18.
5. విశ్వాసులు వారి ఆత్మీయ శరీరములను పున్నృత్థానదినం పొందుదురు అని పౌలు స్పష్టం చేస్తున్నాడు, 1 కొరింథీ. 15:23,52.
6. విశ్వాసులు పాతాళమునకు (హేడ్స్, *hades*) వెళ్ళారని పౌలు స్పష్టం చేస్తున్నాడు కాని మరణమందు యేసుతో ఉన్నారు 2 కొరింథీ. 5:6,8; ఫిలిప్పీ. 1:23, యేసు మరణమును జయించెను మరియు నీతిమంతులను తనతో పాటు పరలోకమునకు తీసుకొనిపోయెను, 1 పేతురు 3:18-22.

IV. పరలోకము

A. ఈ పదమును 3 బాగాలుగా బైబిల్లో వాడెను.

1. భూమిపైనా ఉన్న వాతావరణం, ఆది. 1:1,8; యెషయా 42:5;45:18
2. నక్షత్రమయమైన ఆకాశము , ఆది. 1:14; ద్వితియో. 10:14; కీర్తన 148:4; హెబ్రీ. 4:14;7:26
3. దేవుని యొక్క సింహాసనముండు స్థలం, ద్వితియో. 10:14; 1 రాజులు 8:27; కీర్తన 148:4; ఎఫెసీ. 4:10; హెబ్రీ. 9:24 (మూడవ ఆకాశము, 2 కొరింథీ. 12:2)

B. బైబిలు జీవితం తరువాతను గూర్చి ఎక్కువగా బహిర్గతం చేయలేదు ఎందుకంటె బహుశా పడిపోయిన మానవులకు అర్ధంచేసుకునే విధానం లేక సామర్ధ్యం గాని లేకపోవుటను బట్టియే (చూ. 1 కొరింథీ. 2:9).

C. పరలోకము అనేది ఒక స్థలం (చూ. యోహాను 14:2-3) మరియు ఒక వ్యక్తి (చూ. 2 కొరింథీ. 5:6,8). పరలోకము పునరుద్ధరించబడిన ఏదేను తోట (ఆది. 1:2; ప్రకటన 21:22). భూమి అంత తుడిచిపేయబడెను మరియు పున్నృద్ధరించబడెను (చూ. అపోస్తలుల కార్యములు 3:21; రోమా 8:21; 2 పేతురు 3:10). దేవుని యొక్క ప్రతి రూపము క్రిస్తులో పునరుద్దరించబడింది (చూ. ఆది. 1:26-

27). ఇప్పుడు ఏదేను తోట యొక్క సన్నిహితమైన సహవాసం మరల సాధ్యము.

అయితే ఇది రూపకముగా మాత్రమే మరియు అక్షరాలా కాదు (పరలోకము ఒక గొప్ప పట్టణముగా ప్రకటన 21:9-27) 1 కొరింథీ. 15, బౌతిక దేహం మరియు ఆత్మీయ దేహం మధ్య వ్యత్యాసాన్ని మరియు పరిపక్వమైన మొక్కకు ఒక విత్తనంగా వివరిస్తుంది. మరలా 1 కొరింథీ. 2:9 (యెషయా 64:4 మరియు 65:17 నుండి పేర్కొన్న) ఒక గొప్ప వాగ్దానం మరియు నిరీక్షణ! మనము ఎప్పుడైతే ఆయనను చూస్తామో ఆయనలాగా మారిపోతం అని తెలుసుకోండి (చూ. 1 యోహాను 3:2).

V. ఉపయోగకరమైన వనరులు

A. విలియం హేన్డ్రిక్సేన్, *ద బైబిల్ ఆన్ ద లైఫ్ హియర్ ఆఫ్టర్* (*The Bible on the Life Here After*)

B. మారిస్ రాలింగ్స్, *బియాండ్ డెత్ డోర్* (*Beyond Death Door*)

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఆయన ప్రత్యక్షత ద్వారా"** అక్షరాల ఇది ఆకస్మికత (*ఎపిఫనీ, epiphany*). అది "వెలుగు, ప్రకాశించే, శోభాయమైన లేక మహిమ"ను గూర్చిన ఆలోచనను తెలియజేస్తుంది. ఇది ఇశ్రాయేలు నిర్గమము తరువాత అరణ్యములో తిరిగిడిన కాలమందు *షెకీనా* (*Shekinah*) మేఘము యొక్క మహిమలో దేవుని యొక్క ప్రత్యేక్షతను తెలియజేసే పా.ని భావనను ప్రతిబింభిస్తుంది. ఇది క్రీస్తు రాకడను గూర్చి కాపరిత్వ లేఖలలో వాక్యముకు సాదృశ్యం ( చూ. 1 తిమోతి 6:14; 2 తిమోతి 1:10; 4:1,8; తీతుకు 2:11,12; 3:4; 2 థెస్స. 2:8). తీతుకు 2:13వద్ద ప్రత్యేక అంశమును చూడండి.

పౌలు తిమోతిని హెచ్చరిస్తూ తీర్పు దినము/పునరుత్థాన దినము యొక్క సత్యమనే వెలుగులో కొన్ని విషయాలను పాటించవలిసిందిగా చెపుతున్నాడు. ప్రతి యుగములో ఉన్న విశ్వాసులను ప్రోత్సహించుటకే రెండవ రాకడ. అది ఏదో ఒక తరమునకు వాస్తవికం అయినప్పటికీ అందరికి ప్రోత్సహకరమే. విశ్వాసులు ఇదే ఆఖరి దినము అయిఉండవచ్చు అని భావిస్తూ జీవించాలి.

▣ **"ఆయన రాజ్యము"** ఇది విశ్వాసుల హృదయంలో దేవుని పాలన ఇప్పుడు సృష్టంతటిపై సంపూర్ణముగా ఉంటుంది (చూ. మత్తయి 6:10). ఇక్కడ మరల దేవుని యొక్క రాజ్యము కుమారునికి కేటాయించబడింది, యేసుక్రీస్తు మూడు మరణాంతర జీవిత చరిత్ర విధులుగా వివరించబడ్డాడు: (1) న్యాయాధిపతి; (2) రానున్నవాడు మరియు (3) రాజు

**ప్రత్యేక అంశము: "దేవుని రాజ్యము" (SPECIALTOPIC: THE KINGDOMOF GOD)**

## ప్రత్యేక అంశము : "దేవుని రాజ్యము"

పాత నిబంధనలో యెహోవా (YHWH)ను ఇశ్రాయేలు రాజుగా బావించారు (చూ. 1 సమూయేలు 8:7; కీర్తన 10:16; 24:7-9; 29:10; 44:4; 89:18; 95:3; యెషయా 43:15; 44:6) మరియు యేసయ్య ఆదర్శవంతమైన రాజుగా సమర్పించ బడెను (చూ. కీర్తన 2:6; యెషయా 9:6-7; 11:1-5). బెత్లెహేములో యేసు పుట్టుకలో దేవుని రాజ్యము నూతనమైన శక్తి

మరియు విమోచనతో మానవ చరిత్రగా వివరించబడింది (నూతన నిబంధన, చూ. యిర్మీయా 31:31-34; యెహెజ్కేలు 36:27-36). బాప్తిస్మము ఇచ్చు యోహాను దేవుని రజ్యమున్ సమీపముగా ఉనడటం గురించి ప్రకటించెను (చూ. మత్తయి 3:2; మార్కు 1:15). దేవుని రాజ్యం తనలో మరియు తన బోధనలలో సమీపించి ఉన్నదని యేసయ్య చాలా స్పష్టంగా బోధించెను (చూ. మత్తయి 4:17,23; 10:7; 12:28; లూకా 10:9,11; 11:20; 17:21; 21:31-32). కానీ రాజ్యము భవిష్యత్తుకు సంబంధించినది (చూ. 16:28; 24:14; 26:29; 9:1; 21:31; 22:16, 18).

మార్కు మరియు లూకా సినోప్టిక్ పర్యాయాలలో "దేవుని రాజ్యము" అను వాక్యము కనుగొందుము, ఇది యేసు యొక్క బోధలలో సర్వసాధారణమైన అంశము. దీనిలో ప్రస్తుతం మానవుల యొక్క హృదయాలలో దేవుని పాలన ఇమిడి ఉండును, ఇది యేసు ప్రార్ధనలో ప్రతిబింభిస్తుంది (మత్తయి 6:10). మత్తయి, యూదులకు రాస్తూ దేవుని పేరుకు బదులుగా వేరొక దానిని ఉపయోగించాడు (అనగా, పరలోక రాజ్యం). మార్కు మరియు లూకా, దేవత పేరును ఉపయోగిస్తూ ఒకే హోదాను కల్పించిరి.

ఇది పర్యాయ సువార్తలలో కీలక పద బంధం, యేసయ్య యొక్క మొదటి మరియు ఆఖరి ఉపన్యాసాలు మరియు ఆయన ఉపమానాలు చాలా వరకు ఈ అంశముకు సంబందించినవే. ఇది మానవుల హృదయాలో దేవుని పాలనను సూచిస్తుంది! యోహాను ఈ వాక్యమును రెండు సార్లు మాత్రమే ఉపయోగించటం ఆశ్చర్యం (మరియు యేసయ్య ఉపమానలలో ఎప్పుడు లేదు). యోహాను సువార్తలో "శాశ్వత జీవం" ఒక కీలకమైన రూపక అలంకారం.

ఈ వాక్యములో ఉద్రిక్తత క్రీస్తు రెండు రాకడల వలన కలుగుతుంది. పా.ని కేవలం దేవుని యొక్క యేసయ్య రాకడపై– ఒక సైనిక తీర్పు తీర్చుట, మహిమాన్వితమైన రాకడ మాత్రమే ద్రుష్టి ఉంచింది కానీ నూ.ని అతడు ఒక భాదననుబవించే సేవకుడుగా మొదటి సారి వచ్చెను అని యెషయా 53 మరియు వినయపూర్వకమైన రాజుగా జెకర్యా 9:9 అని చూపించింది. ఈ రెండు యూదా యుగములు (ప్రత్యేక అంశం: దేవుని రాజ్యం (SPECIAL TOPIC: KINGDOM OF GOD) ను చూడండి), పాపపు యుగం మరియు నీతిమంతుల నూతన యుగం, ఒకదానికొకటి సంబంధించినవిగా ఉండును. యేసయ్య ప్రస్తుతం విశ్వాసుల యొక్క హృదయాలలో ఏలుచున్నాడు కాని ఒక రోజున సమస్త సృష్టిని ఏలును. ఆయన పా.ని అంచనావేసినట్లు వచ్చును (చూ. ప్రకటన 19) విశ్వాసులు "ఇప్పటికే" మరియు "ఇంకా కాదు" అని దేవుని రాజ్యము గురించి సందిగ్ధంలో జీవిస్తున్నారు (చూ. Gordon Fee మరియు Douglas Stuart, *హౌ టు రీడ్ బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* (*How to Read Bible For All Its Worth*), పేజి.131-134).

Copyright © 2014 Bible Lessons International

**4:2 "వాక్యమును ప్రకటించు"** తొమ్మిది అనిశ్చిత ఆదేశములలో ఇది మొదటి వరుసలో ఉండును, మన సందేశం (*లోగోస్, logos*) యేసు (చూ. కొలస్సి. 4:3). ఆయనే సువార్త! ఆయనే "వాక్యము" (యోహాను1:1).

▣ **"సమయమందును అసమయమందును ప్రయాసపడుము"** ఇది అనిశ్చిత క్రియాశీల ఆదేశము. అక్షరాల ఇది "సమయమందును" (*యుక్కైరోస్, eukairōs*) మరియు "అసమయమందును" (*అక్కైరోస్, akairōs*). ఇది క్రైస్తవ్యానికి గొప్ప అదికారాన్ని సూచిస్తుంది (చూ. మత్తయి 28:18-20;లూకా 24:46-47; అపోస్తలుల కార్యములు 1:8). సందేహమందును సువార్తను చాటండి! ఇది ఎల్లప్పుడు తగినది!

◙ **"ఖండించుము"** ఇది అక్షరాల నిరూపించుటకు "విచారణలో పెట్టుట" (చూ.  1 తిమోతి 5:20; తీతుకు 1:13; 2:15).

◙ **"గద్దించుము"** ఇది మరొక అనిశ్చిత క్రియాశీల ఆదేశము (చూ.  లూకా 17:3; 23:40).

◙ **"బుద్ధి చెప్పుము"** ఇది మరొక అనిశ్చిత క్రియాశీల ఆదేశము "ప్రోత్సహించు"నకు మూలం. ఖండించుట, గద్దించుట, ప్రోత్సాహం మరియు సహనం లేకుండా చేసేవాడు క్రైస్తవుడు కాదు (చూ.  2తిమోతి 3:10;1 తిమోతి 1:16).

◙ **"దీర్ఘశాంతముతో"** 1 తిమోతి 1:16వద్ద గమనికను చూడండి,

**4:3 "కాలము వచ్చును"** ఇది పౌలు యొక్క దినమును సూచిస్తుంది. మరొక బావము, ప్రతిరోజు అని మరియు ప్రత్యేకముగా చివరి దినములు (చూ.  2 తిమోతి 3:1; 1 తిమోతి 4:1-2).

◙ **"వారు హితబోధను సహింపక"**  "బోధకుల ఉత్తరాలలో" చాలా పదములు లూకా యొక్క రచనలలో కనబడును.  పౌలు లూకాను లేఖరిగా ఈ ఉత్తరాలను రాయుటకు ఉపయోగించుకొని ఉండవచ్చు.

"హిత" అంటే "ఆరోగ్యకరమైన" మరియు తరచుగా లూకా ద్వారా ఉపయోగించబడింది (చూ.  లూకా 5:31; 7:10; 15:27, మొదలైనవి). ఇది బోధకుల ఉత్తరాలలో సర్వసాధారణమైన సిద్ధాంతం యొక్క వివరణ మరియు విశ్వాసము (చూ.  1 తిమోతి 4:6; 6:3; 2 తిమోతి 1:13; 4:8; తీతుకు 1:9,13; 2:1, 2:8).

◙ **"కాని దురదచెవులు గలవారై"** ఈ వాక్యము అబద్ధబోధకులు మరియు వారి అనుచరులను సూచిస్తుంది. వారు వినాలనుకునే వాటినే వింటారు.

◙ **"అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసుకొని"** వారికీ కేవలం వినాలని మాత్రమే ఉంటుంది.

1. వాటిని ఎవరు అంగీకరిస్తారో (చూ.  యిర్మీయా 5:31)
2. ఎవరైతే క్రొత్తవి మరియు నిరాదారమైన విషయాలను బోధిస్తారో
3. "అనేక విబిన్నమైన బోధకులు" (ఎల్లప్పుడు హాజరు కావడానికి ఒక క్రొత్త సదస్సు)

**4:4 "తిరిగిపోవు...ప్రక్కకు తిరుగు"** మొదటి పదం వక్రబుద్ధికి వాడెను తీతుకు1:14 (చూ.  2 థేస్స. 2:11) లేక పారిపోవుట 2 తిమోతి 1:15.

రెండవ పదం తరుచుగా బోధకుల ఉత్తరాలలో వాడెను (చూ.  1 తిమోతి 1:6; 5:15; 6:20; 2 తిమోతి 4:4).
ఈ రెండు కూడా పా.నిలో ఒక పాలకుడి నీటికి అనే సందర్భంలో ముఖ్య పాత్రను పోషిస్తాయి (లేక తిన్నని అంచు) పాపమునకు అన్ని పదములు కూడా ప్రామాణిక నుండి తియబదినవి. ఈ అబద్ధ బోధకులు హిత బోధనుండి తిరిగిపోవుదురు మరియు పురాణాల వైపు తిరిగెదరు.

◙ **"సత్యమునుడి"** 1 తిమోతి 2:4వద్ద ప్రత్యేక అంశం: సత్యమును చూడండి.

▣ **"కల్పనా కథలు"** ఈ సందర్భం తరుచుగా బోధకుల ఉత్తరాలలో వాడబడెను (చూ. 1 తిమోతి 1:4; 4:7; తీతుకు 1:14; 3:9; 2 పేతురు 1:16) ఇది ఈ విదంగా సూచించబడవచ్చును.

1. గ్నోస్టిక్ *aeons* ( దేవదూతల స్థాయి – ఉన్నతమైన మంచి దేవుడు మరియు తక్కువ ఆత్మీయ మధ్య స్థితి)
2. యూదుల మెస్సయ్య వంశవృక్షలు
3. కొన్ని ప్రామాణికము కాని "సువార్తలు"

"పురాణాలు" మరియు వారి సందర్భానికి విభిన్న అర్థాలకు మంచి చర్చ కోసం G. B. Caird, *ద లాంగ్వేజ్ అండ్ ఇమాజెరి ఆఫ్ ద బైబిల్* (*The Language and Imagery of the Bible*), పేజి 219-242 చూడండి.

**4:5** ఇవి తిమోతి యొక్క క్రియలు మరియు అబద్ధ బోధకుల క్రియలు మధ్య మరొక విరుద్ధమైన వాక్యము.

**NASB** **"అన్ని విషయములలో మితముగా ఉండుము"**

**NKJV** **"అన్ని విషయములలో మెలుకువగా ఉండుము"**

**NRSV** **"ఎల్లప్పుడు మితముగా ఉండుము"**

**TEV** **"అన్ని పరిస్థితులలో నిన్ను నీవే నియంత్రించుకో"**

**NJB** **"అన్ని సమయములలో స్థిరంగా ఉండాలి"**

ఇది వర్తమాన క్రియాశీల ఆదేశము. ద్రాక్షరసము నుండి సమయమును సూచించదు కానీ స్వభావికంగా కలిగి ఉండటం. 1 తిమోతి 3:2 పూర్తి గమనికను చూడండి.

**NASB** **"కష్టాలను భరించుడు"**

**NKJV** **"శ్రమను భరించుడి"**

**NRSV, TEV** **"హింసను భరించుడి"**

ఈ వచన భాగంలో మూడు అనిశ్చితి క్రియాశీల ఆదేశముల క్రమము ఉన్నది, 2 తిమోతి (చూ. 2 తిమోతి 1:8; 2:3,9; 4:5)లో ఈ పదము మూడు సార్లు ఉపయోగించెను. ఇది సువార్త పరిచర్యలో భాగమై ఉండటం వలన కలిగిన హింసను మరియు లేమిని సూచిస్తుంది.

▣ **"సువార్తికుని పని చేయుట"** ఇది రెండవ అనిశ్చితి క్రియాశీల ఆదేశము. నూ.నిలో "సువార్తికుని" అనే నామవాచకము మూడు సార్లు మత్రమే ఉపయోగించబడెను.

1. ఫిలిప్పు యొక్క ఏడుగురు కుమర్తెలు (చూ. అపోస్తలుల కార్యములు 21:8)
2. బహుమతి పొందిన స్థానిక సంఘ నాయకులు (చూ. ఎఫెసీ. 4:11)

3. మరియు ఇక్కడ

"సువార్త" (*ఇవాన్గేలియోన్, euangelion*) అను పదం నాకు అక్షరాల "శుభ వార్త" అని అర్థం. ఒక సువార్తికుడు (*ఇవానలిస్టేస్, euanelistēs*) ఎవరంటే సువార్తను పంచేవారు.

సువార్తికుడు సంఘమునకు ఒక ఆత్మీయ బహుమానం (చూ. ఎఫెసీ. 4:11) మరియు సువార్తీకరణ అనేది ప్రతి విశ్వాసి బాధ్యత (చూ. 1 పేతురు 3:15; కొలస్సి. 4:6). విశ్వాసులు కేవలం యేసయ్య కట్టడాలను గూర్చి ఆజ్ఞాపించటమే కాదు గానీ వాటి ప్రకారము దినదినము బ్రతుకవలెను (చూ. మత్తయి 28:18-20; లూకా 24:47; అపోస్తలుల కార్యములు 1:8).

▣ **"మీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము"** ఇది మూడవ అనిశ్చితి క్రియాశీల ఆదేశము. సువార్త లేకుండా గాస్పెల్ పరిచర్య అనేది సంపూర్ణ పరిచర్య కాదు (కొలస్సీ. 4:17). సువార్త అనునది దేవుని హృదయము వంటిది, క్రీస్తు యొక్క త్యాగ ఉద్దేశము, ఆత్మ యొక్క ప్రారంభ పని.

**NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 4:6-8**

**6నేను ఇప్పుడే పానార్పణముగా పోయబడుచున్నాను, నేను వెడలిపోవు కాలము సమీపమై ఉన్నది. 7మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని; 8భవిష్యతులో నా కొరకు నీతి కిరీట ముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతి అయిన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును.**

**4:6 "పోయబడుట"** ఇది వర్తమాన నిష్క్రియాత్మక నిశ్చయార్థకము. ఈ పద సమూహము ఫిలిప్పీ. 2:17లో పా.ని యొక్క ద్రాక్షారసపు అర్పణ (చూ. నిర్గమ. 29:40; సంఖ్యా. 15:4-7, 9-10; 28:7, 10, 14, 15, 24) గా ఉపయోగించెను. పౌలు తన జీవితమును క్రీస్తుకొరకు అర్పణగా చూచుకున్నాడు.

▣ **"నేను వెడలిపోవు కాలము సమీపమై ఉన్నది"** ఈ పదము పరిపూర్ణ క్రియాశీల నిశ్చయార్థకము. ఈ పదము *అనాలుసిస్* (*analusis*) (ఇంగ్లీషులో "analysis") నూ.నిలో ఇక్కడ మాత్రమే కనబడును, కాని క్రియ రూపంలో దీనిని అనేక సార్లు ఓడను బంధం నుండి విడదీయుటకు ఉపయోగించెను (చూ. లూకా 12:36). ఫిలిప్పీ. 1:23లో మరణముకు రూపకమంగా కూడా ఉపయోగించెను. ఇది పౌలు శిరచ్ఛేధమునకు ముందు క్రీ.శ. 67 – 68 మధ్య కాలములో (నీరో తనకు తానుగా క్రీ.శ. 68లో చంపుకొనెను) వ్రాసిన చివరి ఉత్తరం.

**4:7 "మంచి పోరాటము పోరాడితిని"** ఇది మూడు పరిపూర్ణ మధ్య నిశ్చయార్థకములలో మొదటిది. పౌలు తన పరిచర్యను వివరించుటకు క్రీడా రూపకమును (1 కొరింథీ. 9:27; ఫిలిప్పీ. 3:13-14) మరియు సైనిక రూపకము (చూ. ఎఫెసీ. 6:10-18)ను ఉపయోగించెను. తిమోతిని ఏమి చేయమని ప్రోత్సహించెనో అది తను చేసి చూపించెను (చూ. 1 తిమోతి 1:18; 6:12).

▣ **"నా పరుగు కడముట్టించితిని"** ఇది రెండవ పరిపూర్ణ మధ్య నిశ్చయార్థకము. పౌలుకు తన మరణము ఆసన్నమైనదని తెలుసు తానూ అననియ యొక్క ప్రవచనము (అపోస్తలుల కార్యములు 9:15; 26:32)లను నెరవేర్చెను. తను సూచించబడ్డ అన్ని వర్గాలకు మరియు ఇక్కడ కైసరుకు బోధించెను.

▣ **"విశ్వాసమును కాపాడుకొంటిని"** ఇది మరొక పరిపూర్ణ మధ్య నిశ్చయార్ధకము. ఇది

1. సిద్ధాంతమును
2. విశ్వాసమును
3. నియమాలను పాటించుటలో క్రీడా రూపకమును (చూ. 1 కొరింధీ. 9:27) సూచిస్తుంది

**4:8 "నీతికిటము"** ఇది (1) మన సొంత నీతి కాదు గాని క్రీస్తు ఆపాదించిన నీతి మరియు లేక (2) విశ్వాసులు క్రీస్తువలె జీవించుట. ఈ పదము క్రీడా కారుని విజయము యొక్క పుష్పగుచ్ఛమును సూచిస్తుంది. ఈ గ్రీకు పదము నుండి మనకు ఇంగ్లీష్ నామము "Stephen" (స్తెఫను) వచ్చును. క్రొత్త నిబంధనలో విశ్వాసులకు అనేక కిరీటములు కేటాయించాబడెను.

1. అక్షయమగు కిరీటము (1 కొరింధీ. 9:25)
2. నీతి కిరీటము (2 తిమోతి 4:8)
3. జీవ కిరీటము (యాకోబు 1:12; ప్రకటన 2:10)
4. మహిమ కిరీటము (1 పేతురు 5:4)
5. సువర్ణ కిరీటము (ప్రకటన 4:4)

తీతుకు 2:12వద్ద ప్రత్యేక అంశము: నీతి, SPECIAL TOPIC: RIGHTEOUSNESS ను చూడండి.

▣ **"నీతి గల న్యాయదిపతిపైన ప్రభువు"** "ప్రభువు" అనే పదం యెహోవా (YHWH)కు సరిపోల్చవచ్చు ఎందుకంటె ఆయన న్యాయధిపతిగా పిలువబడెను (చూ. ఆది. 18:25; కీర్తన 5:6; 94:2; యోవేలు 3:12; హెబ్రీ. 12:23; యాకోబు 4:12) లేక యేసయ్యకు కుడా సరిపోతుంది ఎందుకంటె తీర్పు "ఆయన ప్రత్యక్షత"తో ముడిపడింది (చూ. 2 తిమోతి 1:10; 4:1, 8; 1 తిమోతి 6:14; తీతుకు 2:13). యెహోవా యేసును న్యాయధిపతిగా నియమించెను (చూ. మత్తయి 25:31-46; అపోస్తలుల కార్యములు 17:31; 2 కొరింధీ. 5:10; 2 తిమోతి 4:1 గమనికను చూడండి).

▣ **"ఆ దినమందు నాకు అనుగ్రహించెను"** దీనికి అంత్యసమయ దోరణిని కలిగి ఉన్నది (మరణానంతర జీవచరిత్ర) (చూ. 2 తిమోతి 1:18; 4:1). పౌలు స్పష్టంగా ఏమి నమ్ముతున్నాదంటే విశ్వాసులు మరణమందు ప్రభువుతో కుడా ఉందురు (చూ. 2 కొరింధీ. 5:8) కానీ బహుమానములు మరియు సంపూర్ణ సహవాసం పునరుత్థాన దినముకు దాచబడెను (చూ. 1 థెస్స. 4:13-18).

▣ **తన ప్రత్యక్షతను ఆపేక్షించు వారికందరికీ"** ఇది విశ్వాసులు ప్రభువు యొక్క రెండవ రాకడను గూర్చి ఆశక్తికరమైన నిరీక్షణను సూచిస్తుంది. అది ఎంత మాత్రము భయమును కలిగించేది కాదు. అది సంతోషకరమైనది! అది నిజ క్రైస్తవ్యానికి సూచన!

## NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 4:9-15

**[9]నా యొద్దకు త్వరగా వచ్చుటకు ప్రయత్నము చేయుము; [10]దేమా యిహలోకమును స్నేహించి నన్ను విడిచి థెస్స లోనికకు వెళ్లెను, క్రేస్కే గలతియకును తితు దల్మతియకును వెళ్లిరి; [11]లూకా మాత్రమే నా యొద్ద ఉన్నాడు. మార్కును**

**వెంటబెట్టుకొనిరమ్ము, అతడు పరిచారము నిమిత్తము నాకు ప్రయోజనకరమైనవాడు. తుకికును ఎఫెసుకును పంపితిని; [12]నీవు వచ్చునప్పుడు నేను త్రోయలో కర్పునొద్ద ఉంచి వచ్చిన అంగిని పుస్తకములను; [13]ముఖ్యముగా చర్మపు కాగితములను తీసుకొని రమ్ము; [14]అలెక్సంద్రు అను కంచరివాడు నాకు చాల కీడుచేసెను, అతని క్రియల చొప్పున ప్రభువతనికి ప్రతిఫల మిచ్చును; [15]అతని విషయమై నీవును జాగ్రత్తగా ఉండుము, అతడు మా మాటలను బహుగా ఎదిరించెను.**

**4:9 "నా యొద్దకు త్వరగా వచ్చుటకు ప్రయత్నము చేయుము"** పౌలు ఒంటరిగా ఉండెను (చూ. 2 తిమోతి 4:21; తీతుకు 3:12) మరియు బహుశా కంటి సమస్యలు కూడా ఉండెను (చూ. 2 కొరింథీ. 12:7). అది తను ఒంటరిగా ఉండుటకు కష్టంగా ఉండెను.

**4:10 "దేవా నన్ను విడిచిపోయెను"** పౌలు చెరసాలలో ఉన్న చరిత్ర సందర్భం, బహుశా శిరచ్ఛేధనంకు ముందుగా దేమా యొక్క క్రియలు వివరించబడెను. పౌలు దేమా తనని విడిచిపోయిన విధానం, క్రీస్తులో విశ్వాసానికి ఎలా సంబంధం కల్గెనో సందిగ్ధము.

**4:10 "స్నేహించెను"** ఇక్కడున్న క్రియ (అనిశ్చితి క్రియాశీల అసమాపకం) *అగాపవో* (*agapaō*). *అగాపవో* (*agapaō*) మరియు *ఫిలియో* (*phileō*) అనే క్రియలు నూ.నిలో పర్యాయములు (యోహాను 3:35; 5:20; 11:3,5 గమనించండి).

▣ **"యిహలోకమును"** ఇది అక్షరాల "ప్రస్తుత యుగం." 1 తిమోతి 6:17 వద్ద ప్రత్యేక అంశమును చూడండి. దేమా శాశ్వతమైన దానిని మించి తక్షనమైన దానిని ఎన్నుకున్నాడు. ఈలోక ఆకర్షణ చాలా బలమైనది కాని తాత్కాలికమైనది (చూ. 1యోహాను 2:15-17).

▣ **"థెస్సలోనికకు వెళ్ళెను"** ఫిలేమోను 24ను అపోస్తలుల కార్యములు 20:4తో పోల్చండి, అరిస్తర్కు మరియు దేమా బహుశా థెస్సలోనిక నుండి అయిఉండవచ్చు.

▣ **"క్రేస్కే గలతియకును వెళ్ళెను"** ఇవి గ్రీకు రాతప్రతి వైవిధ్యం క్రేస్కే యొక్క గమ్యమును తెలియజేస్తుంది.

1. ఆసియ మైనర్ (పశ్చిమ టర్కీ) గలతియ యొక్క రోమన్ రాష్ట్ర బాగము (చూ. MSS, A, D, F, G)
2. దక్షిణ ఫ్రాన్స్, తరువాత గాల్ గ పిలువబడెను ( గలాతియ, చూ. MSS ℵ, C)
3. పాలస్తీనాలో గలలియా (చూ. వల్గేట్, కోప్టిక్ మరియు అర్మేనియన్ వెర్షన్స్).

యునైటెడ్ బైబిల్ సొసైటీ యొక్క *ద గ్రీక్ న్యూ టెస్మెంట్* (*The Greek New Testament* ) యొక్క నాల్గవ ఎడిషన్ (UBS[4]) "గలతియ" అను అర్థం ఇస్తుంది. (#1) "B" రేటింగ్ అర్థము దరిదాపు సందేహము (#2) అది పౌలు తూర్పుమధ్యధరా ప్రాంతమును సందర్శించెననే వాస్తవానికి మద్దతిస్తుంది.

▣ **"తీతుకు దల్మతియాకును వెళ్ళెను"** ఇతడు పౌలు యొక్క విశ్వాసపాత్రులైన అపోస్తలుల ప్రతినిధులలో ఒకడు (చూ. 1 కొరింథీ. 3:2; 7:6; 12-12; 8:6,16,23; 12:18; గలతి. 2:1,3; తీతుకు 1:4). దల్మతియ రోమన్ రాష్ట్ర బాగము దక్షిణ

ప్రాంతమైన ఇల్లూరికు సంబంధించినది (చూ. రోమా 15:19, మునుపటి యుగోస్లేవియ). అపోస్తలుల కార్యములు 20:1 లో పౌలు అక్కడ బోధించెను. మాసిదోనియకు ఉత్తరమున ఉన్నది. తీతుకు గురించి ఈ అప్పగింత నూ.నిలో ఇదే ఆఖరిసారి.

**4:11 "లూకా"** ఇతడు ఒక సౌమ్యమైన వైద్యుడు (చూ. కొలస్సీ. 4:14; ఫిలేమోను 1:24 మరియు అపోస్తలుల కార్యముల భాగములలో "మనము"). వైద్యుడు అంటే మనకు సులువుగా అతడు "చదువుకున్నవాడు" అని అర్ధమౌతుంది. నూ.ని రచయితలలో అతడొక్కడే యూదేతరుడు (అనగా, లూకా సువార్త, అపోస్తలుల కార్యములు మరియు బహుశా కాపరిత్వ పత్రికలలో లేఖరి).

◘ **"మార్కు"** ఇతడు మార్కు అని మారుపేరు గల యోహాను, బహుశా ఇతని ఇంట్లోనే ప్రభువు రాత్రి భోజనమును ఆచరించెను (చూ. అపోస్తలుల కార్యములు 12:12). అతడు పౌలు మరియు బర్నబాల మొదటి మిషనరీ యాత్రలో వారితో కలిసికొనెను గాని కొన్ని కారణములచే వారిని విడిచిపోయెను (చూ. అపోస్తలుల కార్యములు 15:38). రెండవ మిషనరీ యాత్రలో పౌలు మరియు బర్నబాలకు మార్కు నిమిత్తము వివాదము కలిగెను (చూ. అపోస్తలుల కార్యములు 36:41). ఇది రెండు వేరువేరు మిషన్ బృందాలను స్తాపించింది. అటు తరువాత పౌలు మరియు మార్కు అనబడిన యోహాను సమాధానపడెను (చూ. కొలస్సీ. 4:10).

**4:12 "తుకికు"** ఎఫేసు సంఘము మరియు పట్టణము పౌలు ఎక్కువ సమయమును గడిపిన మరియు ప్రయత్నములు చేసిన ప్రదేశము. పౌలు 1 తిమోతి పత్రికను వ్రాసినప్పుడు తిమోతి ఎఫేసులో ఉండెను. తుకికు పౌలు యొక్క నమ్మకమైన దూత (చూ. అపోస్తలుల కార్యములు 20:4; కొలస్సి. 4:7; ఎఫెసీ. 6:21; తీతుకు 3:12). బహుశ ఇతడే 2 తిమోతిని, తిమోతికి చేరవేసెను మరియు తిమోతి యొక్క స్థానముకు భర్తీ చేసెను.

**4:13 "అంగి"** ఇది ఒక పెద్ద మరువైన వస్త్రము. ఇది ఒక కోటు లాగా వాడుకోవచ్చు మరియు చలికాలంలో నిద్రపోవటానికి ఒక పరుపు లాగా కుడా వాడుకోవచ్చు.

◘ **"త్రోయ"** ఇది ఒక రేవు పట్టణము, ఆధునిక పశ్చిమ టర్కీ తీర ప్రాంతములో ఉండెను. అపోస్తలుల కార్యములు 16:6-10 లో లిఖించబడిన పౌలు యొక్క "మాసిదోనియా ధర్మ" ప్రాంతము. పౌలు స్పష్టముగా అక్కడ ఒక చోట పనిని ప్రారంభించెను.

◘ **"మరియు పుస్తకములను ముఖ్యంగా చర్మపు కాగితములను"** అయినను పౌలు చదువటయందు మరియు ధ్యానించుటకు అవసరతను తలచెను. "చర్మపు కాగితములు" అంటే జంతువులు చర్మములు. ఇవి రాయుటకు ఉపయోగించిరి. వాటి పేరు పెర్గము ఎక్కడైతే కనిపెట్టారో, దాని నుండి తీయబడింది. ఈ విధముగా ఇది ఖరీదైనది గాని రాయుటకు మన్నికైన వస్తువు. ఇది పా.ని చుట్టలకు సూచనగా ఉన్నవి. "పుస్తకములు" అంటే ఉత్తరములు లేక చట్టపరమైన పత్రాలు. ఏదేమైనా, ఇవన్నీ ఊహా గానాలే.

**4:14 "అలెక్సంద్రు"** ఇది సాధారణమైన పేరు కాబట్టి ఇది ఖచ్చితం కాదు అతడు

1. అపోస్తలుల కార్యములు 19:33-34 లో ఉన్న అదే వ్యక్తి లేదా
2. 1 తిమోతి 1:20 లో హుమేనైయునుతో కలిసి ప్రస్తావించబడిన అబద్ధ బోధకుడు
3. మరొక తెలియని అలెక్సంద్రు

ఇతడు సువార్తను వ్యతిరేకించే వారికి మరొక ఉదాహరణ, సంఘములో లేక సంఘ వెలుపల కావచ్చు.

▣ **"అతని క్రియలు చొప్పున ప్రభువు అతనికి ప్రతిఫలమిచ్చును"** ఇది ఆధ్యాత్మికమైన సూత్రము. దేవుడు ఆయన చేసిన సృష్టి నైతికమైనది. మానవులు దేవుని యొక్క స్థితులను ఆటంక పరుస్తారు. మనము ఏమి విత్తుతామో అదే కోస్తాము. ఇది విశ్వాసులకు వాస్తవం (కాని రక్షణను మార్పు చేయదు) మరియు అవిశ్వాసులకు కూడా (చూ. యోబు 34:11; కీర్తన 28:4; 62:12; సామెతలు 24:12; ప్రసంగి 12:14; యిర్మీయా 17:10; 32:19; మత్తయి 16:27; 25:31-46; రోమా 2:6; 14:12; 1 కొరింథీ. 3:8; గలతి. 6:7-10; 2 తిమోతి 4:14; 1 పేతురు 1:17; ప్రకటన 2:23; 20:12; 22:12).

▣ **"అతని విషయమై నీవును జాగ్రతగా ఉండుము"** ఇది వర్తమాన మధ్య ఆదేశము. ఎల్లప్పుడు అప్రమత్తత కలిగి ఉండాలి. చెడు అనేది ఉన్నది మరియు దుర్మార్గమైనది. ఇది మనసు నుండి మరియు బయట నుండి రెండింటి వలన కలుగును.

## NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 4:16-18

**16నేను మొదట ప్రతివాదించినప్పుడు ఎవడును నా పక్షముగా నిలువలేదు, అందరు నన్ను విడిచిపోయిరి; ఇది వారికి నేరముగా ఎంచబడకుండును గాక. 17అయితే నా ద్వారా సువార్త పరిపూర్ణముగా ప్రకటింపబడు నిమిత్తమును, ప్రభువు నా ప్రక్క నిలిచి నన్ను బలపరచెను గనుక నేను సింహము నోటినుండి తప్పించబడితిని. 18 ప్రభువు ప్రతి దుష్కార్యమునుండి నన్ను తప్పించి తన పరలోక రాజ్యమునకు చేరునట్లు నన్ను రక్షించును. యుగయుగములు ఆయనకు మహిమ కలుగును గాక ఆమేన్.**

**4:16 "నా మొదటి ప్రతివాదన"** ఈ గ్రీకు పదము *అపోలోగియా* (*apologia*) నుండి మనకు ఇంగ్లీషు పదము "apology" వచ్చును. ఇది న్యాయబద్ధమైన రక్షణ అను బావములో వాడబడినది (చూ. అపోస్తలుల కార్యములు 19:33; 22:1; 26:1,2,24) అనేక చట్టపరమైన సర్దుబాటులో పాలస్తీనా మరియు రోమాలో రెండింటిలో, పౌలు సమర్ధించెను, విశదపరిచెను మరియు ప్రకటించెను (చూ. అపోస్తలుల కార్యములు 9:15).

▣ **"ఎవడును నా పక్షముగా నిలువలేదు అందరు నన్ను విడిచిపోయిరి"** ఇది 2 తిమోతి 4:10ని వివరిస్తుంది. యేసు యొక్క శిష్యులు హృదయమును భయముతో నిండుకొని పౌలును విడిచిపోయెను (అనగా, దేమా).

పౌలు యొక్క దినాలలో రోమా న్యాయస్థాన విధానములో పౌలు మీద మోపబడిన ఆరోపణల ప్రాథమిక దర్యాప్తు అధికారిక విచారణకు ముందు జరిగెను. ఈ చట్టపరమైన విధానంలో ఏఒక్కరు పౌలు పక్షమున సాక్ష్యము చెప్పలేదు.

ఈ క్రియ యొక్క కాలమునకు సంబంధించి గ్రీకు పాఠభేదం ఉంది.

1. అసమాపకము – MSS, A, C, $D^{2,3}$, F, G, L
2. అనిశ్చిత తధర్మము – MSS א, $D^{*}$ ($UBS^{4}$ భాగములో)

2 తిమోతి 4:10,13 మరియు 20 లో కుడా ఇదే సందిగ్ధం కలదు అని బ్రూస్ మెత్జర్స్ (Bruce Metzger) పాఠ్య వ్యాఖ్యానము (పేజి 649)లో పేర్కొనబడెను.

▣ **"ఇది వారికి నేరముగా ఎంచబడకుండును గాక"** పౌలు యేసయ్య శిలువపై మాట్లాడిన మాటలు (చూ. లుకా 23:24) మరియు అపోస్తలుల కార్యములు 7:60లోని స్తేఫను యొక్క మాటలను ప్రతిబింబిస్తున్నాడు గానీ 2 తిమోతి 4:14 లోని బాధ్యతాయుతమైన పదసమూహమును గమనిచండి.

**4:17 "ప్రభువు నా ప్రక్కనిలిచి"** మత్తయి28:20లో యేసయ్య మనతో ఉంటానని వాగ్దానం చేసాడు. ఇదే క్రియ పౌలు అపోస్తలుల కార్యములు 23:11 మరియు 27:23 (అపోస్తలుల కార్యములు 18:9 కుడా గమనిచండి)లో తను మానవతాతీతమైన సన్నిది ద్వారా ప్రోత్సహించబడినప్పుడు వాడెను.

▣ **"నన్ను బలపరిచెను"** పౌలు తరచుగా క్రీస్తు తనను బలపచుటను గూర్చి మాట్లాడును (చూ. ఎఫెసీ. 3:16; ఫిలిప్పీ. 4:13; కొలస్సి. 1:11; 1 తిమోతి 1:12; 2 తిమోతి 2:1)

▣ **"సువార్త పరిపూర్ణముగా ప్రకటింపబడు నిమిత్తము"** పౌలు అన్యజనులకు అపోస్తలునిగా పంపబడెను (చూ. అపోస్తలుల కార్యములు 9:15; 22:21; 23:11; 26:17; రోమా 1:15; 11:13; 15:16; గలతి. 1:16;2:7; ఎఫెసీ. 3:1-8; 1 తిమోతి 2:7).

▣ **"నేను సింహము నోటనుండి తప్పించబడితిని"** పౌలు రోమా పౌరుడు కావడంతో అతడు అడవి మృగములకు అప్పగింపబడలేదు ఇది క్రింది వాటికి పా.ని పదసంబంధం కావచ్చు (1) దేవుడు విశ్వాసులను వారి శత్రువులు నుండి విడిపించుట లేక (2) దేవుడు వారిని మరణము నుండి విడిపించుట (కీర్తన 7:2; 22:21 మరియు 35:17 చూడండి) బహుశా పౌలు యొక్క మొదటి విచారణ తీర్పు లేకుండా ముగించబడెను.

చాలా సార్లు నూ.నిలో ప్రజలను పశువులతో పోల్చారు

1. మత్తయి10:16
    a. విశ్వాసులు – గొర్రెలు, సర్పాలు మరియు పావురము
    b. అవిశ్వాసులు – తోడేళ్ళు.
2. లుకా 13:32 – హేరోదు నక్కగా
3. మత్తయి 15:26-27; ఫిలిప్పీ. 3:2; 2 పేతురు 22:15 – అన్యులు,అబద్ధ బోడకులను అవిశ్వాసులను – కుక్కలతో పోల్చెను.

**4:18 "ప్రభువు"** ఈ వచనములో ( మరియు 2 తిమోతి 4:14) ఈ మాట యెహోవా (YHWH)కు సంబంధముండవచ్చు కాని 17వ వచనములో (మరియు 2 తిమోతి 4:1) ఇది యేసును సూచించును. 4వ అద్యాయములో అన్ని ప్రస్తావనలలో "యేసు" ఉత్తమమైన ఎంపిక.

| | |
|---|---|
| **NASB** | **"ప్రతి చెడ్డ కార్యమునుండి నన్ను రక్షించును"** |
| **NKJV** | **"ప్రతి చెడ్డ పనినుండి నన్ను విడిపించును"** |

| | |
|---|---|
| **NRSV** | **"ప్రతి చెడ్డ దాడినుండి నన్ను రక్షించును"** |
| **TEV** | **"సమస్త చెడునుండి నన్ను రక్షించును"** |
| **NJB** | **"సమస్త చెడు ప్రయత్నం నుండి నన్ను కాపాడును"** |

పౌలుకు ప్రభువు తనతోను, తనకొరకు మరియు తనలోను ఉండెనని తెలుసు. మానవ వ్యతిరేకతను సాతాను లేక దయ్యము మూలమేనని తను గ్రహించెను (చూ. ఎఫెసీ. 6:10-19). సువార్త ప్రకటన అనేది ఎప్పుడు దురాత్ముని వ్యతిరేకతతో కలిసి ఉండును!

ఎప్పుడైతే ఇది పౌలు యొక్క శిక్ష అమలుకు దగ్గరగా ఉన్నదో అప్పుడు ఈ వాక్యము మరింత అద్భుతమైన మరియు విరుద్ధమైనదిగా ఉన్నది.

▣ **"తన పరలోకరాజ్యమునకు చేరునట్లు నన్ను రక్షించును"** 2 తిమోతి 3:1 వద్ద ప్రత్యేక అంశం: ఈ యుగము మరియు రాబోయే యుగము, SPECIAL TOPIC: THIS AGE AND THE AGE TO COME ను చూడండి.

▣ **"యుగయుగములు ఆయనకు మహిమ కలుగును"** పౌలు తరచుగా దేవునికి స్తుతియాగము చేసేవాడు (అనగా, 2మంచి ఉదాహరణలు రోమా11:36; ఎఫెసీ. 3:14-21)

▣ **"ఆమెన్"** తీతుకు 2:12వద్ద ప్రత్యేక అంశమును చూడండి.

## NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 4:19-21

**[19]ప్రిస్కకును, అకులకును మరియు ఒనేసిఫోరు ఇంటివారికి నా వందనములు. [20]ఎరస్తు కొరింధిలో నిలిచిపోయెను. త్రోఫిము రోగియినందున అతని మిలేతులో విడిచివచ్చితిని. [21]శీతాకాలము రాకమునుపు నీవువచ్చుటకు ప్రయత్నము చేయుము యుబూలు, పుదే, లిను మరియు క్లౌవోదియ సహోదరులందరూ నీకు వందనములు చెప్పుచున్నారు.**

**4:19 "ప్రిస్క మరియు అకుల"** ఈ స్త్రీ (ప్రిస్కిల్ల అని కుడా పిలువబడును) మొదటిగా అపోస్తలుల కార్యములు 18:18,26; రోమా 16:3 మరియు ఇక్కడ ప్రస్తావించబడింది. ఆమె భర్త మొదటిగా అపోస్తలుల కార్యములు18:2 మరియు 1 కొరింధీ. 16:19 లో ప్రస్తావించబడెను. బహుశా ఆమె మొదటిగా ప్రస్తావించబడెను. ఇది చాల అరుదు ఎందుకంటె ఆమె రోమా వంశజత్వమునకు చెందినది. దంపతులలో ఆమె బలమైన వ్యక్తిత్వం కలిగినదై ఉండవచ్చు. వారు డేరాలు కుట్టుకునేవారు (లేక తోలు పనివారు) పౌలు వలె మరియు పౌలుకు మంచి స్నేహితులు మరియు సువార్తలో జతపనివారు అయిఉండవచ్చు.

▣ **"ఒనేసిఫోరు"** 2 తిమోతి 1:16-18వద్ద గమనికను చూడండి.

**4:20 "ఎరస్తూ"** ఇదే పేరును అపోస్తలుల కార్యములు 19:22 మరియు రోమా 16:23 లో ప్రస్తావించబడింది గాని అది బహుశా ఒకే వ్యక్తి గురించి కాకపోవచ్చు.

▣ **"త్రోఫిము రోగియైనందున"** ఈ వ్యక్తి అపోస్తలుల కార్యములు 20:4; 21:20 మరియు 2 కొరింథీ. 18:19-22 లో ప్రస్తావించబడ్డాడు.

నూ.ని రచయితలను అనేక ప్రశ్నలు మనము అడగవచ్చు ఒక విషయం ప్రతి విశ్వాసి భౌతిక స్వస్థతను గూర్చి ఆలోచిస్తారు. అపోస్తలుల కార్యములలో (చూ. అపోస్తలుల కార్యములు 19:12; 28:7-9) పౌలు స్వస్థపరిచెను గాని, ఇక్కడ మరియు 2 కొరింథీ. 12:7-10 మరియు ఫిలిప్పీ. 2:25-30లలో ఆయన స్వస్థపరుచుకోలేకుండుట చూస్తాము. ఎందుకు కొందరు స్వస్థత పొందారు మరియు కొందరు పొందలేదు, మరియు స్వస్థతకుసంబంధించి ఏదైనా సమయ పరిమితి ఒక్కప్పుడు ఉండి ఇప్పుడు అది మూయ బడినదా?

నేనైతే ఖచ్చితంగా మానవతాతీతమైన దయగల తండ్రి భౌతికమైన మరియు ఆత్మీయ స్వస్థతను చేయగలడని నమ్ముతాను గాని ఎందుకు స్వస్థత అనేది అకారణంగా కనబడి మరియు గుర్తించేటప్పుడు లేకుండా పోయెను? నేనైతే మానవుని విశ్వాసంతో సంబంధం ఉంది అని అనుకోను ఎందుకంటె పౌలుకు ఖచ్చితంగా విశ్వాసం ఉన్నది (చూ. 2 కొరింథీ. 12). నేను స్వస్థత మరియు అద్భుతాలను నమ్ముట అనేవి సువార్త యొక్క సత్యమను మరియు చెల్లుబాటును ధ్రువీకరిస్తాయి అని అనుకుంటాను. ఏదైతే ప్రపంచములో కొన్ని చోట్ల మొదట ప్రకటించబడెను ఏదైనా సరే దేవుడు మనలను విశ్వాసంతో నడుచుకొనమని బోధించును అని నమ్ముతాను కాని చూచుటనుబట్టి కాదు అలాగే భౌతిక స్వస్థత తరచుగా విశ్వాసుల యొక్క జీవితంలో సహజం.

1. పాపమునకు అనిత్యమైన శిక్షా
2. పడిపోయిన లోకములో వచ్చే పర్యవసానాలు
3. విశ్వాసులు ఆత్మీయంగా పరిపక్వం చెందుటలో ఉపయోగపడేది.

నా సమస్య ఏంటంటే ఏది ఏమయ్యిందో అనేది నాకు ఎప్పటికి తెలియదు! ప్రతి ఒక్కరిలో దేవుని చిత్తము జరుగును అన్న నా ప్రార్ధన విశ్వాసం లేకపోవుటను బట్టి కాదు గాని ఒక నిజాయితితో కూడిన ప్రయత్నం, దయగల దేవుని పని ఆయన చిత్తము ప్రతి ఒక్కరులో జరగాలని చేసే ప్రయత్నం.

▣ **"మిలేతులో"** పడమటి ఆసియా ప్రాంతములో ఓడరేవు (పశ్చిమ టర్కీ), ఎఫేసునకు దక్షిణము.

**4:21 "శీతాకాలము రాకమునుపు నీవు వచ్చుటకు ప్రయత్నము చేయుము"** పౌలు ఒంటరితనం మరియు బహుశా కంటి సమస్యలు కలిగినందున శీతాకాలములో ఓడ ప్రయాణం నిలిపివేయబడెను అందువలన ఎవరును తన దగ్గరకు ఋతుపవనాలు మొదలైన తరువాతరారు (చూ. తీతుకు 3:21).

▣ మనకు మిగిలిన నూ.ని భాగములలో ఈ విశ్వాసులు మనకు తెలియదు! కానీ, దేవునికి తెలియును.

ఆది సంఘ సంప్రదాయము కలదు (అనగా, ఐరేనియస్ నుండి రోమా బిషప్ జాబిత) అది "లీను" అను పేరుగల ఒక మనుష్యుడు రోమాలో ఉన్న సంఘమునకు నాయకుడుగా క్రీ.శ. 60 చివర నుండి 70 వరకు ఉండెను.

**NASB (సవరింపబడిన) వాక్యము: 2 తిమోతి 4:22**

**[22]ప్రభువు నీ ఆత్మకు తోడైయుండును గాక. కృప మీకు తోడైయుండును గాక.**

**4:22** ఉత్తరము యొక్క నిజాయితీని చూపించుటకు ఇది పౌలు యొక్క స్వహస్తాలతో రచించబడినది (చూ. 2 థెస్స. 2:2; 3:17).

▣ "**ప్రభువు**" NKJV లో "ప్రభువైన యేసుక్రీస్తు" అని ఉంది మరియు అతిచిన్నవైన పదాలు మరియు వెర్షన్లు MSS א [2], C, D, K, L, P లలో ఈ విదంగా ఉండును. ఇదే పూర్తీ రూపము KJV 2 తిమోతి 4:1 లో కనబడును UBS[4] చిన్న పదం "B" అని రేటు చేసింది (ఇంచుమించు కొన్ని) MSS א*, F, G మరియు పాత లాటిన్ మరియు కాప్టిక్ భాషాంతరాలలో కనబడును.

టైటిల్లో లేఖకుల గందరగోళం స్పష్టంగా ఉంది. పాత లాటిన్ మరియు వల్గేట్ భాషాంతరాలలో మాదిరిగా MS A ప్రతులలో "ప్రభువైన యేసు" అని ఉంది. నిజానికి ఆఖరి వాక్యము గ్రీకు రాతపత్రులలో ఎనిమిది రకాలుగా ఉన్నాయి (మెట్జ్గర్స్ *టెక్స్చుల్ కామెంటరీ* (Metzger's *Textual Commentary*), పేజి. 651).

▣ **"నీ ఆత్మకు తోడైయుండును గాక"** ఈ సర్వనామము "నీ" అనేది ఏకవచనం తిమోతిని ఉద్దేశిస్తూ ఉంది (చూ. ఫిలేమోను 25). ఇక్కడ "ఆత్మ" అనేపదం చిన్న "s" అక్షరం తిమోతిని సూచిస్తుంది.

<u>ప్రత్యేక అంశం: నూతన నిబంధనలోని ఆత్మ (ప్న్యూమా, *Pneuma*) SPECIAL TOPIC: SPIRIT (*PNEUMA*) IN THE NT</u>

### ప్రత్యేక అంశము : నూతన నిబంధనలోని ఆత్మ (ప్న్యూమా, *Pneuma*)

ఆత్మకు గ్రీకు పదము అనేక విధములుగా నూతన నిబంధనలో వాడబడెను. వాటిని సూచించే కొన్ని ఉదాహరణలు మరియు విభాగములు ఇక్కడ ఇవ్వబడినవి.

A. త్రిత్వమై యున్న దేవుని (ప్రత్యేక అంశము: త్రిత్వము చూడుము)
   1. దేవుని యొక్క (చూ. యోహాను 4:24)
   2. కుమారుని యొక్క (చూ. రోమా 8:9-10; 2 కొరింథీ. 3:17; గలతి. 4:6; 1 పేతురు 1:11)
   3. పరిశుద్ధ ఆత్మ యొక్క (చూ. మార్కు 1:11; మత్తయి 3:16; 10:20; యోహాను 3:5,6,8; 7:39; 14:17; అపోస్తలుల కార్యములు 2:4; 5:9; 8:29,35; రోమా 1:4; 8:11,16; 1 కొరింథీ. 2:4,10,11,13,14; 12:7)

B. మనవ మనుగడ శక్తి
   1. యేసు యొక్క (చూ. మార్కు 8:12; యోహాను 11:33,38; 13:21)
   2. మానవాళి యొక్క (చూ. మత్తయి 22:43; అపోస్తలుల కార్యములు 7:59; 17:16; 20:22; రోమా 1:9; 8:16; 1 కొరింథీ. 2:11; 5:3-5; 7:34; 15:45; 16:18; 2 కొరింథీ. 2:13; 7:13; ఫిలిప్పీ. 4:23; కొలస్సీ. 2:5)
   3. మానవ ఆత్మలు ద్వారా మరియు వాటిలో ఆత్మ చేసే అనేక విషయములు
      a. దాస్యపు ఆత్మ కాదుగాని vs దత్తపుత్ర ఆత్మ - రోమా 8:15
      b. సాధువైన ఆత్మ – 1 కొరింథీ. 4:21
      c. విశ్వాసము గల ఆత్మ – 2 కొరింథీ. 4:13

d. అయన జ్ఞానము మరియు తెలివిని బయలుపరచు ఆత్మ – ఎఫెసీ. 1:17

e. పిరికితనముతో కూడిన ఆత్మ కాదు గాని vs శక్తి, ప్రేమ మరియు క్రమశిక్షణ – 2 తిమోతి 1:7

f. తప్పుచేసే ఆత్మ వర్సెస్ సత్యమైన ఆత్మ – 1 యోహాను 4:6

C. ఆత్మీయ ఏలుబడి

1. ఆత్మీయ జీవులు

a. మంచివి (అనగా, దేవదూతలు, చూ. అపోస్తలుల కార్యములు 23:8-9; హెబ్రీ. 1:14)

b. చెడ్డవి (అనగా, దురాత్మలు, చూ. మత్తయి 8:16; 10:1; 12:43,45; అపోస్తలుల కార్యములు 5:16; 8:7; 16:16; 19:12-21; ఎఫెసీ. 6:12)

c. దెయ్యములు (చూ. లూకా 24:37)

2. ఆత్మీయ వివేచన (చూ. మత్తయి 5:3; 26:41; యోహాను 3:6; 4:23; అపోస్తలుల కార్యములు 18:25; 19:21; రోమా 2:29; 7:6; 8:4,10; 12:11; 1 కొరింథీ. 14:37)

3. ఆత్మీయ కార్యములు (చూ. యోహాను 6:63; రోమా 2:29; 8:2,5,9,15; 15:27; 1 కొరింథీ. 9:11; 14:12)

4. ఆత్మీయ బహుమానములు (చూ. 1 కొరింథీ. 12:1; 14:1)

5. ఆత్మ ప్రేరేపణ (చూ. మత్తయి 22:43; లూకా 2:27; ఎఫెసీ. 1:17)

6. ఆత్మీయ శరీరం (చూ. 1 కొరింథీ. 15:44-45)

D. వీటిని నిర్ణయిస్తుంది

1. లోకము యొక్క స్వభావము (చూ. రోమా 8:15; 11:8; 1 కొరింథీ. 2:12)

2. మనుషుల ఆలోచన ధోరణి (చూ. అపోస్తలుల కార్యములు 6:10; రోమా 8:6; 1 కొరింథీ. 4:2)

E. భౌతిక స్థితి

1. గాలి (చూ. మత్తయి 7:25,27; యోహాను 3:8; అపోస్తలుల కార్యములు 2:2)

2. శ్వాస (చూ. అపోస్తలుల కార్యములు 17:25; 2 థెస్స. 2:8)

ఈ పదమును తప్పకుండ అక్కడ ఉన్న సందర్భముబట్టి అర్థము చేసుకోవాలి. ఇక్కడ పదము యొక్క అర్థమును ప్రభావింపజేసే కొన్ని కారణములు కలవు, అవి ఏమనగా (1) భౌతిక ప్రపంచము; (2) దృశ్యము కానీ ప్రపంచము; (3) ఈ ప్రపంచమునకు చెందిన మనుషులు లేదా ఆత్మీయ లోకమునకు చెందిన వారు.

పరిశుద్ధాత్మ ప్రస్తుత కాలచరిత్రలో ఎంతగానో క్రియాశీలకంగా ఉన్న త్రిత్వమైయున్న దేవుని భాగము. ఆత్మ యొక్క కాలము వచ్చియున్నది. సత్యమైనది, మంచిది, పరిశుద్ధమైనది మరియు యథార్థమైనది అన్నియు ఆయనకు చెందినది. అయన సన్నిధి, వరములు మరియు పరిచర్య అనేవి సువార్త యొక్క వ్యాప్తి మరియు దేవుని రాజ్యము యొక్క విజయములో ప్రాముఖ్యత కలిగినది (చూ. యోహాను 14 మరియు 16). అయన తనయొద్దకు దృష్టిని కోరారు గాని, యేసు యొద్దకు నడిపించును (చూ. యోహాను 16:13-14).. అయన ఒప్పింపజేయను, అంగీకరింపజేయును, ప్రేరేపించును మరియు

విస్వసులను పరిపక్వమునకు నడిపించును (చూ.  యోహాను 16:18-11).

Copyright © 2014 Bible Lessons International

▣ **"కృప నీకు తోడైయుండును గాక"** సర్వనామం "నీకు" అనేది బహువచనం. అన్ని కాపరిత్వ లేఖలు వ్యక్తులకు వ్రాసినప్పటికీ అవి గృహ సంఘాలలో బహిరంగంగా చదవడానికి  ఉద్దేశించినవి (చూ.  1 తిమోతి 6:21;  తీతుకు 3:15).

## చర్చించుటకు  ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయణ వ్యాఖ్యాయణ గ్రంధం, అనగా బైబిల్ని అర్ధంచేసుకొనుటలో ఎవరి బాధ్యత వారిదే. మనకు అనుగ్రహింపబడిన వెలుగులో ప్రతి ఒక్కరు నడవాలి. నీవును, పరిశుద్ధ గ్రందమును, మరియు పరిశుద్ధ ఆత్మయు అర్ధం చేసుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలు. ఇది వ్యాఖ్యాయణ కర్త బాధ్యతగా వదిలి పెట్టకూడదు.

చర్చా ప్రశ్నలు ఈ పుస్తకము యొక్క ప్రాధాన్యమైన విషయాల గురుంచి ఆలోచింపజేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి ఉద్దేశించబడినవి కానీ, నిర్వచనములు ఇవ్వడానికి కాదు.

1. సువార్తికుడు ఎటువంటివాడు?
2. ప్రతి క్రైస్తవుడు నోటిమాట ద్వారా సాక్షిగా ఉండవలెనా?
3. 5-8 వచనాలలో పౌలు చనిపోతాను అని భావిస్తున్నట్లు అర్ధమును ఇస్తాయా?
4. దేమాకూ ఏమి జరిగెను?
5. త్రోఫిమును పౌలు ఎందుకు స్వస్థపరచలేకపోయెను?
6. పుస్తకాలలో ఆఖరి వాక్యము ఎందుకు బహువచనం?

# గ్రీకు వ్యాకరణ పదాలకు సంక్షిప్త నిర్వచనాలు

తరుచుగా హెలినిస్టిక్ గ్రీకుగా పిలువబడే కొయినా గ్రీకు, మధ్యదర సముద్ర ప్రాంతములో మాట్లాడబడిన ఒక మామూలు భాష. ఇది అలెగ్జాండర్ ది గ్రేట్ (క్రీ.పూ. 336-323) గెలుపుతో ప్రారంభమై దాదాపు ఎనిమిది వందల సంవత్సరాలు (క్రీ.పూ. 300 – క్రీ.శ. 500) కొనసాగింది. ఇది కేవలము గ్రీకు భాష యొక్క సంగ్రహింపు, శ్రేష్టత మాత్రమే కాకుండా, అనేక విధాలుగా ఇది గ్రీకు క్రొత్త రూపకము. మధ్యదర, ప్రాచీన తీర్పు సమీప ప్రాంతాలలో ఇది రెండవ అధికారిక భాషగా ఉండినది.

దీనిని ఉపయోగించిన వారిని బట్టి క్రొత్తనిబంధనలో కొన్ని విధాలుగా గ్రీకు శ్రేష్టమైనది. లూకా, హెబ్రీయులకు వ్రాసిన గ్రంధకర్త మాత్రము గ్రీకును ఉపయోగించలేదు. బహుశా వారు వారి ప్రాధమిక భాష అయిన అరామికను ఉపయోగించారు. అందుచేతనే వారి రచనలు అరామిక జాతీయ పదాలతో, నిర్మాణాలతో ప్రభావితము చేయబడ్డాయి. దానితో పాటు కొయినే గ్రీకులో వ్రాయబడిన సెప్ట్యూయజింట్ (పా.ని. యొక్క గ్రీకు తర్జుమా) వారిచేత వ్రాయబడి ఉదహరించబడింది. అయితే సెప్ట్యూయజింట్ కూడా యూదా పండితుల ద్వారా వ్రాయబడింది, వీను మాతృభాష గ్రీకు కాదు.

ఇది క్రొత్తనింబంధను మనము వ్యాకరణ నిర్మాణాల ఒత్తిడిలోనికి నెట్ట కూడదని మనకు గుర్తుచేస్తున్నది. ఇది అసమానమైదే కాని వీటితో (1) సెప్ట్యూయజింట్; (2) జోసెపెస్ లాంటి యూదా గ్రంధాలు; (3) ఐగుప్తులో బయటపడ్డ పాపైరి లాంటి వాటితో సముదాయత లేదు. అలాంటప్పుడు ఎలా మనము క్రొత్తనిబంధన వ్యాకరణ పరిశీలతను చేయగలము?

కొయితే గ్రీకు, క్రొత్తనిబంధన గ్రీకుల వ్వాకణ లక్షణాలు ద్రవ్యము. అనేక విధాల ఇది వ్యాకరణను తేలికచేసే సమయము. సందర్భమే మనకున్న గొప్ప మార్గదర్శి. సందర్భాన్ని బట్టి మత్రమే పదాలకు ఎక్కువుగా అర్ధాలుంటాయి కాబట్టి వ్యాకరణాన్ని (1) ఒక గ్రంధకర్తకు ఉన్న ప్రత్యకమైన శైలి; (2) ఒక నిర్ధేశితమైన సమయముపు వెలుగుల్లో మాత్రమే మనము అర్ధముచేసికొన గలము. గ్రీకు పదాలకు, నిర్మాణాలకు ముగింపునిచ్చే వివరణలు లేవు.

ప్రాధమికంగా కొయినే గ్రీకు భాష సంభాషించుకొనే భాష. తరచూ ఏ రకముగా, ఏ విధముగా మట్లాడారు అన్నదే విశ్లేషణకు కీలకము. ప్రధాన ముఖ్య వాక్యాలలో ప్రధాన్యతను సంతరించుకొటూ క్రియ ముందు వస్తుంది. గ్రీకు క్రియను పరిశీలించుటకు మూడు విధాలన సమాచారాన్ని గమనించాలి: (1) ప్రాధమికంగా విశేషించి చెప్పిన కాలమానాలు, ప్రయోగాలు (వాయిస్), భావము (యాదృచ్ఛికము లేక పదరినిర్మాణము); (2) ఆ ప్రత్యేక క్రియ యొక్క ప్రాధమిక అర్థము (నిఘంటు చేయడము); (3) సందర్భాన్ని కొనసాగించన విధానము (శబ్ధ ప్రయోగాల లక్షణము).

I. కాలమానాలు (టెన్స్)

A. కాలమానాలు లేక ఆకారాలు పూర్తిఅయిన లేక పూర్తికాని క్రియల సంబంధాన్ని బట్టి ఉంటాయి. ఇది మమూలుగా "పెర్ఫెక్టివ్" మరియు "ఇంపెర్ఫెక్టివ్" లుగా పిలువబడుతాయి.

1. ఫెరఫెక్ట్ టెన్స్ లు క్రియ యొక్ ఖచ్చితత్వపై గురి ఉంచుతాయి. ఏది జరిగిందో దానిని తప్ప మరే సమాచారాన్ని ఇవ్వవు! దానిక ప్రారంభము, కానసాగింపు లేక పరిసమాప్తిని గురించి తెలుపదు.

2. ఇంపెర్ఫెక్ట్ టెన్స్ లు ఒక క్రియ యొక్క కొనసాగింపు పైన గురి ఉంచుతాయి. ఇది దీర్ఘకాలిక, ఆవధిక, ప్రగతిశీలక మొ|| విధాన క్రియలుగా వివరణలను ఇవ్వగలదు.

B. గ్రంధకర్త ఒక పని ఎలా కొనసాగుతుందని చూసే దాన్ని బట్టి కాలమానాలను తరగతులుగా విభజించగలము.

1. ఇది జరిగింది = యోరిస్ట్ (అనిశ్చిత కాలము)

2. ఇది జరిగింది కాని ఫలితాలు కట్టుబడి ఉన్నాయి = పెర్ఫెక్ట్ (పూర్ణము)
3. ఇది గతములో జరిగింది అయితే ఫలితాలు కట్టుబడి ఉన్నాయి, ఇప్పుడు కాదు = **ప్లూపెర్ఫెక్ట్**
4. ఇది జరుగుతూంది = ప్రెసెంట్ (వర్తమాన)
5. ఇది జరుగతూ ఉండినది = ఇంపెర్ఫెక్ట్
6. ఇది జరుగుతుంది = ఫ్యూచర్ (భౌష్యత్తు)

ఈ కాలమానాలు ఎలా వాఖ్యానించడానికి సహాయపడుతాయి అని చెప్పడానికి మంచి ఉదాహరణ "రక్షణ." ఇది అనేక విభిన్న కాలమానాలలో దీని కొనసాగింపు, ఉచ్చస్థానము తెలియజేయబడింది:

1.యారిస్ట్ – "రక్షింపబడెను" (చూ. రోమా 8:24)
2. పెర్ఫెక్ట్ – "రక్షంచబడెను కాని ఇంకా ఫలితాలు రావసి ఉంది" (చూ. ఎఫెసీ. 2:5,8)
3. ప్రెజెంట్ – "రక్షణ క్రింద ఉండటము" (చూ. 1 కొరింథీ. 1:18; 15:2)
4. ఫ్యూచర్ – "రక్షింపబడును" (చూ. రోమా 5:9, 10; 10:9)

C. క్రియ కాలమానాల పైన గురి ఉంచేటప్పుడు, అసలు గ్రంధకర్త ఎందుకు ఒక దానికి తెలియజేసేటప్పుడు అదే క్రియను ఎందుకు ఎన్నుకొన్నాడో కారణము కొరకు వెతకాలి. "మడతలు లేని" కాలమానమే స్థిరమైన ఆరిస్ట్. ఇది క్రమముగా ఉండి "చెప్పలేని", "గుర్తించలేని" లేక "చూపించని" క్రియారూపకము. ఇది అనేక విస్తృతమైన విధాలుగా ప్రయోగింపబడి, సందర్భము తెలియజేయబడుతుంది. ధీన వలన ఏదో జరిగిందని తెలుస్తుంది. గతకాల స్థితి మాత్రమే ఇండికేటివ్ మూడ్ లో ఉంటుంది. మరేదైనా వాడితే; ఇంకేదైనా మరింత ప్రత్యేకమైన దానికి విశేషించవలసి ఉంటుంది. అయితే దేనిని

1. పెర్ఫెక్ట్ టెన్స్. ఇది ఇంకా ఫలితాలని చూపని పూర్తయిన పనిని గురించి మాట్లాడుతుంది. చాలా విధాలుగా ఇది ఆరిస్ట్, ప్రెజెంట్ టెన్స్ కలబోత. మామూలుగా గురి ఇంకా ఇవ్వని ఫలితాల మీద లేక పూర్తి అయిన పని మీద (ఉదా: ఎఫెసీ. 2:5 & 8, "మీరు రక్షింపబడి ఉన్నారు, రక్షింపబడుతూ ఉన్నారు").
2. ప్లూపెర్ఫెక్ట్ టెన్స్. నిలకడైన ఫలితాలు విరమించ బడుట తప్ప ఇది పెర్ఫెక్ట్ లాంటిదే. ఉదా: యోహాను 18:16 "పేతురు తలుపుకు అవతల నిలబడి ఉండెను."
3. ప్రెజెంట్ టెన్స్. ఇది ఒక పూర్తికాని లేక సంపూర్ధము కాని పనిని గూర్చి మాట్లాడుతుంది. సహజముగా పని కొనసాగింపు పైననే గురి ఉంచుతుంది. ఉదా: 1 యోహాను 3:6 & 9, "ఆయనలో స్థిరమైన ప్రతి ఒక్కరు ఇక పాపాన్ని కొనసాగింప కూడదు" "దేవునిలో జన్మించిన ప్రతి ఒక్కరు పాపము చేస్తూ ఉండకుడి"
4. ఇంపెర్ఫెక్ట్ టెన్స్. ఈ టెన్స్ లో **ప్రెజెంట్ టస్స్** తో సంబంధము పెర్ఫెక్ట్ టెన్స్ మరియు ప్లూపెర్ఫెక్ట్ టెన్స్ మధ్య ఉన్న సంబంధముతో సమానమైనది. ఇంపెర్ఫెక్ట్ జరుగతూ ఉండిన పని యొక్క అసంపూర్తిని గురించి మాట్లాడుతుంది అయితే ఇప్పుడు అది విరమించబడింది లేక గతములో పని ప్రారంభించబడింది. ఉదా: మత్తయి 3:5, "తరువాత యెరూషలేము వారందరూ ఆయనతో పాటు వెళ్ళుచుండిరి" లేక "తరువాత యెరూషలేము వారందరూ ఆయనతో వెళ్ళుటకు ప్రారంబించిరి".
5. ఫ్యూచర్ టెన్స్. భౌష్యత్తులో జరగబోయే పనిమీద గురి ఉంచే క్రియను గురించి ఇది మాట్లాడు చున్నది. ఇది జరగబోయే అసలు పని కన్నా జరగబోయే పని యొక్క సమర్ధత మీద గురి ఉంచుతుంది. మామూలుగా ఇది పని యొక్క ఖచ్చితత్వాన్ని గురించి మాట్లాడుతుంది. ఉదా: మత్తయి 5:4-9, "ధన్యులు. . .వారు. . . "

## II. వాయిస్ (ప్రయోగాలు)

A. క్రియకు, **సబ్జక్టు** (కర్త) కు మధ్య ఉన్న సంబంధాన్ని వాయిస్ వివరిస్తుంది.

B. యాక్టివ్ వాయిస్ (కర్తరి ప్రయోగం) కర్త క్రియను కొనసాగించిన విధానము మమూలుగానా, అనుకొన్నట్లా అనే విషయాలను తెలుపుతుంది.

C. పాసివ్ వాయిస్ (కర్మణ్యర్థకం) అంటే కర్త బయట ఏజెంటు ఉత్పత్తిచేసిన క్రియ యొక్క పనిని పొందుచుండడము. బయటి ఏజెంటు చేస్తున్న పని గ్రీకు క్రొ.ని.లో ఈ క్రింది ప్రిపోజిషన్స్ వాడి సూచించబడింది:

1. అబ్లేటివ్ కేస్ తో *hupo* (హ్యూపో) ద్వారా ఒక వ్యక్తిగత ప్రత్యక్ష ఏజెంటు (చూ. మత్తయి 1:22; అ.కా. 22:30).
2. అబ్లేటివ్ కేస్ తో *dia డియా* ద్వారా ఒక వ్యక్తిగత మధ్యస్థ ఏజెంటు (చూ. మత్తయి 1:22)
3. ఇన్స్ట్రూమెంటల్ కేస్ తో సహజంగా *en ఎన్* ద్వారా ఒక వ్యక్తికాని ఏజెంటు
4. కొన్నిసార్లు వ్యక్తిగతంగా కాని లేక వ్యక్తిలేకుండా కాని ఇన్స్ట్రూమెంటల్ కేస్ ద్వారా మాత్రమే.

D. మిడిల్ వాయిస్ అనగా కర్త క్రియ యొక్క పనిని చేస్తాడు మరియు క్రియ పనిలో ప్రత్యక్షముగా పాల్గొంటాడు. దీనిని మామూలుగా వాయిస్ యొక్క అధికమైన వ్యక్తిగత శ్రద్ధ అంటారు. ఈ నిర్మాణము కర్త యొక్క వాక్యాన్ని ఏదో విధముగా విశ్లేషించుచున్నది. ఈ నిర్మాణము ఇంగ్లీషులో మనకు కనిపించదు. దీనికి విస్తృతమైన అర్థాలు, గ్రీకు తర్జుమాలు కలవు. ఈ రూపకానికి కొన్ని ఉదాహరణలు:

1. రెఫ్లెక్సివ్ (ప్రతిబింబించు) – కర్త తనకు తానే చేసికొన్న ప్రత్యక్ష పని (ఉదాహరణ: మత్తయి 27:5 "తనకు తాను ఉరివేసికొన్నాడు."
2. ఇంటెన్సివ్ (అవధారణార్థక) – కర్త తనకు తానే చేసికొనిన పని. ఉదాహరణ: 2 కొరింథీ. 11:14 "సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు".
3. రెసిప్రొకాల్ (పరస్పర) – ఇది రెండు కర్తల మధ్య వ్యవహరిస్తుంది. ఉదాహరణ: మత్తయి 26:4 "యేకమై ఆలోచన చేసిరి"

III. మూడ్ (లేక "మోడ్") (భావము)

A. కొయినే గ్రీకులో మూడు మూడ్ లు ఉన్నాయి. అవి క్రియను వాస్తవ సంబంధానికి సూచిస్తాయి, కనీసము గ్రంథకర్త ఆలోచనలోనైనా అవి వాస్తవాన్ని సూచిస్తాయి. మూడ్ లు మూడు తరగతులుగా విభజించబడ్డాయి: వాస్తవాన్ని సూచించేవి (ఇండికేటివ్) మరియు సామర్థ్యాన్ని సూచించేవి (సబ్జంక్టివ్, ఇంపరేటివ్ మరియు ఆప్టాటివ్).

B. ఇండికేటివ్ మూడ్ అనేది జరిగిపోయిన లేక జరుగుతున్న పనిని వ్యక్తపరచడానికి ఉన్న మామూలు మూడ్, కనీసము గ్రంథకర్త మనస్సులోనైనా. ఒక ఖచ్చితమైన కాలాన్ని వ్యక్తపరచడానికి ఇది <u>ఒక్కటే</u> గ్రీకు మూడ్ గా ఉండేది. కనీసము ఇక్కడ కూడా ఈ విషయము రెండవదిగా ఉంది.

C. సబ్జక్టివ్ మూడ్ అనేది భౌష్యత్తులో పని జరిగే అవకాశాన్ని వ్యక్తపరుస్తుంది. ఏదో ఇంకా జరిగి ఉండలేదు, అయితే జరిగే అవకాశాలున్నాయి. దీనికి ఫ్యూచర్ ఇండికేటివ్ తో పోలికలు ఉన్నాయి. తేడా ఏమిటంటే, సబ్జక్టివ్ కొంత సందేహాన్ని వ్యక్తపరుస్తుంది. ఇది ఇంగ్లీషులో మామూలుగా "కుడ్," (గలను అనే మాటకు భూతకాలము) "ఉడ్", "మే" లేక "మైట్" గా వ్యక్తపరచబడుతుంది.

D. ఆప్టేటివ్ మూడ్ అనేది సిద్ధాతపరంగా వీలైయ్యే ఆశను వ్యక్తము చేస్తుంది. సబ్జక్టివ్ నుండి వాస్తవము నుండి మరొక అడుగు ముందుకు వెళ్ళునట్లుగా ఇది పరిశీలిస్తుంది. క్రొన్ని పరిస్థితులలో ఉన్న అవకాశాలను అప్టేటివ్ తెలుపుతుంది. క్రొ.ని.లో ఈ అప్టేటివ్ అరుదుగా ఉంది. దీనికి పౌలు ఎక్కువగా వాడే ప్రముఖ్యమైన పదము "అట్లనరాదు" (KJV, "దేవుడు నిషిదించనది") పదిహేను సార్లు ఉపయోగించబడింది (చూ. రోమా 3:4,6,31; 6:2, 15; 7:7, 13; 9:14; 11:1, 11; 1 కొరింథీ. 6:15; గలతీ. 2:17; 3:21; 6:14). లూకాలో కూడా మరికొన్న ఉదాహరణలు ఉన్నాయి 1:38, 20:16; అ.కా. 8:20, 1 థెస్స. 3:11.

E. ఇంపరేటివ్ మూడ్ అనేది వీలుకాగల ఆజ్ఞను విశేసించింది, అయితే ఈ విశేషించడము వక్త యొక్క ఆలోచనను బట్టి ఉండినది. ఇది ఇచ్ఛ అవకాశము మీద మాత్రమే నొక్కిచెప్పింది. మరొకని ఎన్నికను బట్టి నియంత్రించబడుతుంది. ప్రార్థలలో, మూడవ వ్యక్తి అభ్యర్థనలలో ఇంపరేటివ్ ప్రత్యేకముగా ఉపయోగింపబడింది. క్రొ.ని.లో ఈ ఉత్తరువులు ప్రెజెంట్, యారిస్ట్ కాలమానాలలో మాత్రమే కనుగొనబడ్డాయి.

F. కొన్ని వ్యాకరణ తరగతులకు సంబంధించిన పార్టిసిపుల్స్ మరొక రకమైన మూడ్. గ్రీకు క్రొ.ని. లో అవి సహజముగా ఉంటాయి, అవి సాధారణముగా వెర్బల్ అడ్జెక్టివ్స్ గా నిర్వచింపబడ్డాయి. అవి వాటికి సంబంధించిన ప్రధాన క్రియతో కలియికగా తర్జుమా చేయబడ్డాయి. పార్టిసిఫుల్స్ ను తర్జుమా చేయడానికి విస్తృతమైన అవకాశాలున్నాయి. ఎక్కువ ఇంగ్లీషు తర్జుమాలను సంప్రదించడము చాలా మంచిది. బేకర్ చే ముద్రించబడిన *The Bible in Twenty Six Translations* (ది బైబిల్ ఇన్ ట్వెంటీ సిక్స్ ట్రాన్స్లేషన్స్) ఇక్కడ చాలా సహాయదాయకము.

G. యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్ అనేది ఒక సంఘటనను నమోదు చేయడానికి ఒక సామాన్య లేక "గుర్తించని" విధానము. అసలు గ్రంధకర్త చెప్పాలనుకొనే ఏదైనా ఇతర టెన్స్, వాయిస్ లేక మూడ్ లకు కొన్ని ప్రత్యేకమైన వ్యాఖ్యాన ప్రాముఖ్యతలు ఉండేవి.

IV. గ్రీకు భాష పట్ల అవగాహన లేని వ్యక్తికి క్రింద ఇవ్వబడిన అధ్యాయన పరికరాలు చాలినంత సమాచారాన్ని ఇవ్వగలవు:

A. Friberg, Barbara and Timothy. *Analytical Greek New Testament* (అనలిటికల్ గ్రీక్ న్యూ టెస్టమెంట్). Grand Rapids: Baker, 1988.

B. Marshall, Alfred. *Interlinear Greek-English New Testament* (ఇంటర్లైనర్ గ్రీక్-ఇంగ్లీష్ న్యూ టెస్టమెంట్). Grand Rapids: Zondervan, 1976.

C. Mounce, William D. *The Analytical Lexicon to the Greek New Testament* (ది అనాలిటకన్ లెగ్జికన్ టు ది గ్రీక్ న్యూ టెస్టమెంట్). Grand Rapids: Zondervan, 1993

D. Summers, Ray. *Essentials of New Testament Greek* (ఎసెంషియల్స్ ఆఫ్ న్యూ టెస్టమెంట్ గ్రీక్). Nashville: Broadman, 1950.

E. చికాగో Il. లోని Moody Bible Institute (మూడీ బైబిల్ ఇన్స్టిట్యూట్) వారి ద్వారా విద్యాపరమైన అధికారముగల కొయినే గ్రీకు కరెస్పాండెంటు కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

V. నామవాచకాలు

A. క్రమబద్ధముగా, నామవాచాకాలు వాటి కేస్ (సంగతి)ని బట్టి విభజింపబడ్డాయి. కేస్ అనేది ఒక నామవాచకము యొక్క విభక్తి రూపకముగా ఉండేది. ఇది క్రియ మరియు మిగిలిన వాక్యభాగాలతో తన సంబంధాన్ని చూపేది కొయినే గ్రీకులో చాలా కేస్ వ్యవహారాలు ప్రిపోజిషన్ల (విభక్త్యర్థకమైన అవ్యయము) ద్వారా సూచించేది. కేస్ రూపకాలు అనేక విభిన్న సంబంధాలను గుర్తించగలిగి ఉన్నందున, ప్రిపోజిషన్లు ఈ అవకాశ ధర్మాలకు స్పష్టమైన ఎడబాటును ఇవ్వడానికి అభివృద్ధి చెందాయి.

B. గ్రీకు కేస్ ఈ క్రింది విధముగా ఎనిమిది విధాలుగా వర్గీకరించబడ్డాయి.

1. నామినేటివ్ (ప్రధమా విభక్తి) కేస్ పేరు పెట్టుటకు, వాక్యము లేక ప్రకరణము యొక్క కర్తగా ఉండేది. ఇది ఇంకా కలిపే క్రియలు "టుబి" లేక "బికమ్"లతో నిర్దేశ నామవాచకాలు మరియు విశేషణముల కొరకు వాడబడేది.

2. జెనిటివ్ (షష్ఠీవిభక్తి) కేస్ అనేది దీనికి ఏదైతే సంబంధించిన పదము ఉందో దాని లక్షణాన్ని లేక నాణ్యతను వివరించడానికి ఉపయోగింపబడింది "ఎలాంటి రకము" అనే ప్రశ్నకు ఇది సమాధానమిచ్చింది. ఇంగ్లీషు ప్రిపోజిషన్ "ఆఫ్" అనే పదము ద్వారా ఇది తెలుపబడింది.
3. అబ్లేటివ్ కేస్ (పంచమీ విభక్తి) అనేది **షష్ఠీవిభక్తి** లాగే విభక్తి రూపకమును ఉపయోగించింది, అయితే ఇది తేడాను వివరించుటకు ఉపయోగించబడింది. ఇది సహజముగా ఒక సమయము, స్థలము, ఆధారము, ఆరంభము లేక స్థాయిల తేడాలను తెలియపరింది. ఇది తరచుగా ఇంగ్లీషు ప్రిపోజిషన్ "ఫ్రంమ్" (నుండి) ద్వారా వ్యక్తపరచబడింది.
4. డేటివ్ కేస్ (చతుర్థీ విభక్తి) అనేది వ్యక్తిగత ఆసక్తిని వివరించడానికి ప్రయోగించబడింది. ఇది అనుకూల లేక వ్యతిరేక అర్థాలను ఇవ్వచ్చు. తరచుగా ఇది అస్పష్టమైన ఆబ్జెక్ట్ గా ఉండేది. ఇది మామూలుగా ఇంగ్లీషు ప్రిపోజిషన్ "టు" (కు) ద్వారా తెలియపరచ బడింది.
5. లొకేటివ్ కేస్ (సప్తమీ విభక్తి) అనేది **చతుర్థీ విభక్తి** లాగానే విభక్తి రూపకము, అయితే ఇది స్థలము, కాలము లేక తర్క హద్దుల స్థితి లేక ప్రదేశమును వివరించింది. ఇది మమూలుగా ఇంగ్లీషు ప్రిపోజిసన్ "ఇన్, ఆన్, అట్, అమాంగ్, డూరింగ్, బై, అపాన్, బిసైడ్" ద్వారా తెలుపబడింది.
6. ఇన్స్ట్రుమెంటల్ కేస్ అనేది పంచమీ, సప్తమీ విభక్తులలాగే విభక్తి రూపకము. ఇది సాధకాన్ని లేక సహకారిని తెలియపరిచింది. తరచుగా ఇది ఇంగ్లీషు ప్రిపోజిషన్ "బై" లేక "విత్" ద్వారా తెలియపరచ బడింది.
7. అక్యుసేటివ్ కేస్ (ద్వితీయావిభక్తి) అనేది ఒక పని యొక్క ముగింపును వివరించాడినికి ప్రయోగింపబడింది. ఇది హద్దులను తెలియపరిచింది. దీని ముఖ్య వాడకము ప్రత్యక్ష ఆబ్జక్ట్. "ఎంత దూరము?" లేక "ఎంత వరకు" అనే ప్రశ్నలకు ఇది సమాధానము ఇచ్చింది.
8. వొకేటివ్ కేస్ (సంబోధన విభక్తి) అనేది ప్రత్యక్షముగా సంబోధించడానికి ప్రయోగింపబడింది.

VI. కంజెక్షన్స్ మరియు కనెక్టార్స్ (చేరికలు మరియు సంయోజకాలు)

A. గ్రీకు భాష చాలా సరియైనది ఎందుకంటే దీనికి ఎన్నో కనెక్టార్స్ ఉన్నాయి. అవి ఆలోచనలను కలుపుతాయి (ప్రకరణములు, వాక్యాలు, పేరాగ్రాఫ్లు). అవి చాలా తరుచుగా ఉంటాయి. అవి లేకపోతే స్పష్టత ప్రాముఖ్యతను కోల్పోతుంది. నిజానికి చెప్పాలంటే ఈ కంజెక్షన్స్, కనెక్టార్స్ గ్రంధకర్త యొక్క తలంపులకు దిశలను చూపుతాయి. తాను ఏమి చెప్పాలను ప్రయత్రింస్తున్నాడో నిర్ణయించుటకు ఇది కీలకపాత్రను వహిస్తాయి.

B. ఇక్కడ కొన్న కంజెక్షన్స్ మరియు కనెక్టార్స్, వాటి అర్థాలు జాబితా చేయబడ్డాయి (ఈ సమాచారము ముఖ్యముగా H. E. Dana and Julius K. Mantey's A Manual Grammar of the Greek New Testament .నుండి సేకరించబడింది).

1. కాల కనెక్టార్స్
   a. *epei, epeidē, hopote, hōs, hote, hota* (సబ్జె.) – "ఎప్పుడు"
   b. *heōs* – "నప్పుడు"
   c. *hotan, epan* (సబ్జ్.) – "ఎప్పుడైతే"
   d. *heōs, achri, mechri* (సబ్జ్) – "అప్పటివరకు"
   e. *priv* (ఇన్ఫినే.) – "ముందు"
   f. *hōs* – "గనుక", "ఎప్పుడైతే", "లాగా"
2. లాజికల్ (సత్కర) కనెక్టార్స్
   a. ఉద్దేశము

(1) *hina* (సబ్జ్), *hopōs* (సబ్జ్.), *hōs* – "ఇందువల్ల," "అది"

(2) *hōste* (ఆర్టిక్యులర్ అక్కుజేటివ్ ఇన్ఫినేటివ్) – "ఆ"

(3) *pros* (ఆర్టిక్యులర్ అక్కుజేటివ్ ఇన్ఫినేటివ్) లేక *ఈస్* (ఆర్టిక్యులర్ అక్కుజేటివ్ ఇన్ఫినేటివ్) – "అది"

b. ఫలితము (వ్యాకరణ ఉద్దేశము మరియు ఫలితాలకు మధ్య దగ్గర సంబంధముంది)

(1) *hōste* (ఇంన్ఫినేటివ్, ఇది ఎక్కువగా ఉంటుంది) – "ఇందును బట్టి", "ఇట్లా"

(2) *hiva* (సబ్జ్.) – "కాబట్టి"

(3) *ara* – "కావున"

c. హేతుకమైన లేక కారణమైన

(1) *gar* (కారణము/ఫలితము లేక కారణము/ముగింపు) – "కొరకు," "కారణము"

(2) dioti, hotiy – "కారణము"

(3) *epei, epeidē, hōs* – "కాబట్టి"

(4) *dia* (ద్వితీయావిభక్తి తో) మరియు (విశేషమైన ఇన్ఫి.) – "కారణము"

d. ఉహాత్మకమైనది

(1) *ara, poinun, hōste* – "అందును గురించి"

(2) *dio* (ఎక్కువ బలమైన ఊహ చేరిక (కంన్జెక్షన్) – "దేని విషయము," "ఎందువల్ల," "అందును గురించి"

(3) *oun* – "అందువలన," "కాబట్టి," "అంతట," "గనక"

(4) *toinoun* – "అదే విధంగా"

e. విరోధి లేక భేదము

(1) *alla* (బలమైన విరోధి) – "అయితే," "తప్ప"

(2) *de* – "అయితే," "అయినప్పటికిన్ని," "అయినా" "అదీగాక"

(3) *kai* – "అయితే"

(4) *mentoi, oun* –"అయినప్పటికిన్ని"

(5) *plēn* – "అయినప్పటికిని" (ఎక్కువగా లూకాలో)

(6) *oun* – "అయినప్పటికిని"

f. పోలిక

(1) *hōs, kathōs* (పోల్చే ప్రకరణల ప్రారంభము)

(2) *kata* (ద్వింద పదాలలో, *katho, kathoti, kathōsper, kathaper*)

(3) *hosos* (హీబ్రూ భాషలో)

(4) *ē* – "మరియు," "ఇప్పుడు"

g. కొనసాగుట లేక వరుస

(1) *de* – "మరియు," "ఇప్పుడు"

(2) *kai* – "మరియు"

(3) *tei* – “మరియు”

(4) *hina, oun* – “అది”

(5) *oun* – “మరి” (యోహానులో)

3. అవధారణార్థక (ఎంఫాటిక్) వాడకాలు

a. *alla* ‘ “ఖచ్చితము,” “ఔను,” “నిజానికి”

b. *ara* – “రూఢిగా,” “ఖచ్చితంగా,” “నిజంగా”

c. *gar* – “అయితే నిజంగా,” “ఖచ్చింతగా,” “రూఢిగా”

d. *de* – “రూఢిగా”

e. *ean* – “కూడా”

f. kai – *“కూడా,” “రూఢిగా,” “నిజంగా”*

g. mentoi – *“రూఢిగా”*

h. *oun* – *“నిజంగా,” “ఏలాగైనా”*

VII. ఒడంబడికగల (కండిషనల్) వాక్యాలు

A. ఒడంబడికగల వాక్యము ఒకటి లేక అంతకు మించి ఒడంబడిక ప్రకరణలు కలిగి ఉంటాయి. ఈ వ్యాకరణ నిర్మాణాలు వ్యాఖ్యానానికి దోహదపడుతాయి ఎందుకంటే ఇది కండిషన్స్, కారణములను లేక హేతువులను ఇస్తాయి, ఎందుకు ముఖ్య క్రియ చర్యను చేయలేదు లేక చేసింది తెలుపుతుంది. ఇక్కడ నాలుగు రకాల కండిషనల్ వాక్యాలు ఉన్నాయి. అవి గ్రంథకర్త దృష్టిలో లేక ఉద్దేశములో ఎందుకు నిజమని ఊహిస్తున్నడో దగ్గరనుండి కేవలము ఏదైతే ఒక ఆశగా ఉందో దాని వైపుకు నడిపిస్తుంది.

B. మొదటి తరగతి కండిషనల్ వాక్యము పనిని తెలుపుతుంది లేక గ్రంధకర్త దృష్టి లేక ఉద్దేశాలకు నిజమని ఊహించబడిన దానికి, అది *‘అయినట్లేతే’*అనే పదముతో వ్యక్తము చేసినప్పటికి తెలియపరుస్తుంది. చాలా సందర్భాలలో ఇది *“గనుక”*గా తర్జుమా చేయబడింది (చూ. మత్తయి 4:3*;* రోమా 8:31). అయినప్పటికన్ని*,* ఇది అన్ని మొదటి తరగతులు వాస్తవానికి సత్యాలని సూచించుటలేదు. సహజముగా అవి ఒక వివాదములో ఒక విషయాన్ని చెప్పడానికి లేక ఒక వంచనను ఎత్తి చూపడానికి వాడబడింది (చూ. మత్తయి 12:27).

C. రెండవ తరగతి కండిషనల్ వాక్యము సహజముగా *“సత్యానికి విరుద్ధము’*గా పిలువబడుతుంది. ఇది ఒక విసయాన్ని చెప్పడానికి వాస్తవానికి దూరమైన అబద్ధానిని ఇది చెప్పుతుంది. ఉదాహరణలు:

1. “ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టుకొనిన యీ స్త్రీ ఎవతెయో ఎటువంటిదో యెరిగి యుండును” (లూకా 7:39)

2. “అతడు నన్ను గూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్లయిన నన్నును నమ్ముదురు” (యోహాను 5:46)

3. “నేను మనుష్యులను సంతోషపెట్టగోరుచున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోషపెట్టువాడనైతే క్రీస్తుదాసుడను కాకయేపోవుదును” (గలతీ 1:10)

D. మూడవ తరగతి బౌష్యత్తులో జరగబోయే పని యొక్క అవకాశతను గురించి మాట్లాడుతుంది. ఆ పని యొక్క జాడలను ఇది ఊహిస్తుంది. సంభావ్యతను ఇది సహజముగా సూచింస్తుంది. ముఖ్య క్రియ యొక్క సంభావ్యత దాని “నట్లైతే” అనే ప్రకరణము పైన ఆధారపడి ఉంటుంది. 1 యోహాను నుండి ఉదాహరణలు: 1:6-10*;* 2:4,6,9,15,20,21,24,29*;* 3:21*;* 4:20*;* 5:14,16.

E. నాల్గవ తరగత వీలుకు చాలా దూరము తీసివేయబడింది. క్రొ.ని.లో ఇది చాలా అరుదు. నిజానికి చెప్పాలంటే,నిర్వచనానికి సరిపడే రెండు భాగాల పూర్తి నాల్గవ తరగత కండిషనల్ వాక్యము లేదు. ఒక పాక్షిక నాల్గవ తరగతి ప్రారంభ ప్రకరణకు ఉదాహరణ 1 పేతురు 3:14. ఒక పాక్షిక నాల్గవ తరగతి ముగింపు ప్రకరణకు ఉదాహరణ అ.కా. 8:31.

## VIII. నిషేదాలు

A. మి పార్టికల్ తో కలసి ప్రెజెంట్ ఇంపరేటివ్ తరచుగా (ప్రత్యేకంగా కాదు) ఒక ఇప్పటికే సాగుతున్న పనిని నిలిపే విశేషణాన్ని కలిగి ఉంటుంది. కొన్ని ఉదాహరణలు: *"భూమి మీద మీ సంపదను కూర్చుకొనవద్దు. . ."* (మత్తయి 6:19)*; "మీ జీవితాన్ని గురించి చింతపడ వద్దు . . ."* (మత్తయి 6:25)*; "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి". . .*(ఎఫెసీ. 4:30); "మద్యముతో మత్తులైయుండకుడి. . ." (5:18).

B. మీ పార్టికల్ తో కలసి యారిస్ట్ సబ్జంక్షన్ *"ఒక పనిని ఏమాత్రము ప్రారంభించకు లేక మొదలు పెట్టకు"* అనే విశేషించి చెప్పడాన్ని కలిగి ఉంటుంది. ఉదాహరణలు: దాని చేయడానికి ఏ మాత్రము మొదలు పెట్టకుడి. . .*"* మత్తియి 5:17*; "*చింతించుటకు ప్రారంభించకుడి . . .(మత్తయి 6:31)*; "మీరెప్పుడు సిగ్గు పడకుడి". . ."* (11 తిమోతి 1:8).

C. సబ్జంక్టివ్ మూడ్ తో కలిసి డబుల్ నెగటివ్ చాలా వ్యతిరేకంగా కదనడము. *"ఎప్పటికి, ఏనాటికి"* లేక *"ఏ పరిస్థితులలోను".* కొన్ని ఉదాహరణలు: *"*వాడెన్నడును మరణము పొందడని" (యోహాను 8:51); "నేనెన్నటికిని మాంసము తినను. . ." (1 కొరింథీ. 8:13).

## IX. ఉపపదములు (ది ఆర్టికల్)

A. కయినే గ్రీకు భాషలో డెఫినేట్ ఆర్టికల్ "ది" ఇంగ్లీషులోని సమాన ఉపయోగము ఉండినది. ధీని ముఖ్యమైన పని "చూపించడము". ఒక పదము, పేరు లేక పదబంధము వైపు ఆకర్షించుకోవడము. క్రొ.ని.లో దీని వాడకములో ఒక గ్రంధకర్తకు మరొక గ్రంధకర్తకు తేడా ఉంది. డెఫినేట్ ఆర్టికల్ ఇలా కూడా పనిచేస్తుంది:

1. ఒక ప్రత్యక్ష నిరూపణాత్మక సర్వనామము మాదిరిగా ఒక వ్యతాసము ఉపాయముగా
2. మునుపు పరిచయము చేసిన విషయము లేక వ్యక్తిని సూచించుటకు ఒక గుర్తుగా
3. క్రియను కలుపుతూ ఒక వాక్యములో కర్తను గుర్తించే ఒక మార్గముగా. ఉదాహరణలు: "దేవుడు ఆత్మయై ఉన్నాడు" (యోహాను 4:24); దేవుడు వెలుగై ఉన్నాడు" (1 యోహాను 1:5); "దేవుడు ప్రేమై ఉన్నాడు" (4:8,16).

B. కోయినే గ్రీకు భాషలో ఇంగ్లీషులో ఉన్నట్లు "A"లేక "యాన్" అనే ఇడెఫినేట్ ఆర్టికల్స్ లేవు. డెఫినేట్ ఆర్టికల్ లేక పోతే అర్ధమేమిటంటే

1. పాత్రలు లేక దేని నాణ్యత మీద గాని ఒక గురి ఉంచుట
2. ఏదేని వర్గము మీద దృష్టి ఉంచుట

C. క్రొ.ని. గ్రంధకర్తలు ఆర్టికల్ ను ప్రయోగించుటలో చాలా తేడాలు ఉన్నాయి.

## X. గ్రీకు క్రొత్త నిబంధనలో అవధారణను (ఎంఫసిస్) ప్రదర్శించే విధానాలు

A. క్రొ.ని.లో అవధారణలను ప్రదర్శించే సాంకేతికతలో గ్రంధకర్తకు గ్రంధకర్తకు మధ్య చాలా తేడాలున్నాయి. బాగా స్థిరముగా, సహజముగా వ్రాసిన గ్రంధకర్తలు లూకా, హెబ్రీయులకు వ్రాసిన పత్రిక గ్రంధకర్త.

B. ఇంతకు మునుపు మనము యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్ స్థిరమైనదని మరియు విశేషించుటకొరకు అప్రసిద్ధమైనదని, అయితే ఏ ఇతర కాలమానము, వాయిస్ లేక మూడ్ లు వ్యాఖ్యన ప్రాముఖ్యత ఉందని చెప్పుకొన్నాము. ఇది యారిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్ ప్రాముఖ్య వ్యాకరణ ధోరణిలో తరచుగా ఉపయోగింపబడలేదని సూచించుట లేదు. (ఉదాహరణ: రోమా 6:10 [రెండు సార్లు]).

C. కొయినే గ్రీకు భాషలోని పదముల క్రమము

1. కొయినే గ్రీకు స్వరస్థాయిని మార్చే భాష. ఇది ఇంగ్లీషు భాషలాగా పదక్రమాల మీద ఆధారపడి ఉండలేదు. కాబట్టి, గ్రంధకర్త మామూలు క్రమాన్నే ఈ క్రింద వాటిలాగా మార్చి చూపించాలి

   a. పాఠకునికి గ్రంధకర్త ఏమైతే విశేషించి చెప్పాలనుకొన్నడో

   b. పాఠకునికి గ్రంధకర్త ఏమైతే ఆశ్చర్యపరచాలను కొన్నాడో

   c. గ్రంధకర్త దేని గురించి లోతుగా అనుభూతి చెందాడో

2. గ్రీకులో మామూలు పద క్రమము ఇంకా స్థిరపడని అంశము. ఏదిఏమైనా, మమూలు పద క్రమము ఇలా ఉండాలని ఆలోచన:

   a. క్రియలను కలపడానికి

      (1) క్రియ

      (2) కర్త

      (3) కాంప్లిమెంట్ (కర్మ)

   b.సకర్మకక్రియలు (ట్రాన్సిటివ్ వెర్బ్)

      (1) క్రియ

      (2) కర్త

      (3) కర్మ

      (4) పరోక్ష కర్మ

      (5) విభక్త వచనాలు

   c.నామవాచక వచనాలు

      (1) నామవాచకము

      (2) విశేషకం (మోడిఫైయర్)

      (3) విభక్తుల వచనాలు

3. పద క్రమము చాలా ముఖ్య వివరమైన అంశము. ఉదాహరణలు:

   a. "తమతో పాలివారమగుటకు (సూచనగా ) నాకును బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి" "సహవాసమునకు కుడిచేచి" అనే వచనము విడిపోయి మరియు కలుపుట యొక్క ప్రముఖ్యతను చూపుతున్నది (గలతీ. 2:9).

   b. "క్రీస్తుతో" మొదట ఉంచబడినది. ఆయన మరణము క్రేద్రీయము (గలతీ 2:20).

   c. "ఇది కొంచెము కొంచెముగా నానా విధములుగా" (హీబ్రూ 1:1) మొదట ఉంచబడింది. ఈ విధముగా దేవుడు తన్ను తాను బయలుపరచుకొన్నాడు. ఇక్కడ వ్యత్యాసముగా అన్నది ముఖ్యము, బయలు పరచుకోవడము కాదు.

D. సహజముగా కొన్ని అవధారణ స్థాయిలు క్రింది వాటి ద్వారా చూపబడుతాయి

1. ఇప్పటికే క్రియ యొక్క స్వరస్థాయిలో ఉన్న పునరుక్తి అవుతున్న సర్వనామము ఇది. ఉదాహరణ: నేను, నేనే మీతో ఉంటాను. . ." మత్తయి 28:20)

2. అనుకొన్న సముచ్చయము (కంజెక్షన్) లేక పోవడము, లేక పదాలు, వచనాలు, ప్రకరణాలు లేక వాక్యాల మధ్య ఉన్న వేరొక చేర్చే చిహ్నము. దీనిని ఒక అసిన్డెటోన్ (కట్టబడని) అని పిలుస్తారు. ఈ చేర్చే ఒక పదము ఉండాలని ముండే అనుకొంటాము, కాబట్టి ఇది కనిపించకపోతే మనకు తెలుస్తుంది. ఉదాహరణలు:

    a. ధన్యులు, మత్తయి 5:3 సగము (జాబితా విశేషించి చెప్పబడింది)

    b. యోహాను 14:1 (క్రొత్త విసయము)

    c. రోమా 9:1 (క్రొత్త భాగము)

    d. 2 కొరింథీ. 12:20 (జాబితా విశేషణము)

3. పదాలు పునరుక్తి లేక ఇవ్వబడిన సందర్భములో ఉన్న వచనాలు. ఉదాహరణ: "తన కృపామహిమకు" (ఎఫెసీ. 1:6, 12 & 14). ఈ వచనాలు త్రిత్వములోని ఒక్కరి పనిని చూపించడానికి ప్రయోగింపబడింది.

4. మాటల మధ్యలో ఉండే ఒక జాతీయ పదము లేక పదము (శబ్దము)

    a. తేలికగా చెప్పేమాటలు – నిషేదించబడిన పదాలకు బదులు వాడేవి, మరణానికి బదులు "నిద్ర" లాంటివి (యోహాను 11:11-14) లేక పురుష జననాంగాలకు బదులు "కాళ్ళు" (రూతు 3:7-8; 1 సమూ. 24:3).

    b. వాగ్జాలము (డొంక తిరుగుడు మాట) – దేవుని పేరుకు బదులు వాడే పదము, "పరలోక రాజ్యము" (మత్తయి 3:21) లేక "ఆకాశమునుండి ఒక శబ్దము" (త్తయి 3:17).

    c. భాషా రూపకాలు

        (1) సాధ్యముకాని ఉన్నది ఎక్కువ చేసి చెప్పడము (మత్తయి 3:9; 5:29-30; 19:24)

        (2) వాఖ్యల పైన సాత్వికత (మత్తయి 3:5; అ.కా. 2:36)

        (3) మనుష్యావతారము(1 కొరింథీ. 15:55)

        (4) వక్రోత్తి లేక నిందాస్తుతి (గలతీ. 5:12)

        (5) పద్య భాగము (ఫిలిప్పీ. 2:6-11)

        (6) పదాల మధ్యన శబ్ద విన్యాసము

            a) "సంఘము"

                i. "సంఘము" (ఎఫెసీ. 3:21)

                ii. "పిలుచుట" (ఎఫెసీ. 4:1,4)

                iii. "పిలిచెను" (ఎఫెసీ. 4:1,4)

            b) "స్వాతంత్ర్యము"

                i. స్త్రీ స్వాతంత్ర్యము" (గలతీ. 4:31)

                ii. స్వాతంత్ర్యము (గలతీ. 5:1)

                iii. స్వేచ్ఛ (గలతీ. 5:1)

    d.జాతీయమైన భాష – సహజముగా సాంప్రదాయక మరియు విశేషమైన భాష అయిన భాష:

        (1) "ఆహారము" నకు ఉపమానము (యోహాను 4:31-34)

(2) "దేవాలయము"నకు ఉపమానము (యోహాను 2:19; మత్తయి 26:61)

(3) కనికరమునకు హీబ్రూ జాతీయము, "అసహ్యము" (ఆ.కా. 29:31; ద్వితీ. 21:15; లూకా 14:36; యోహాను 12:25; రోమా 9:13)

(4) "అందరు" వర్సస్ "చాలా మంది" యెషయా 53:6 ("అందరూ") తో 53:11 & 12 ("చాలా మంది")తో పోల్చుము. ఇవి రోమా 5:18 మరియు 19 కు సమాంతర పదాలు.

5. ఒక పదానికి బదుల పూర్తి భాషాయుక్తమైన ప్రకరణలను ప్రయోగించడము. ఉదాహరణలు: "ప్రభువైన యేసుక్రీస్తు."

6. *autos* (ఆటోస్) ప్రత్యేక ప్రయోగము

a. ఇది ఆర్టికల్ (ఆరోపణ స్థానములో ఉన్నప్పుడు) తో ఉన్నప్పుడు ఇది "ఒకటే" అని తర్జుమా చేయబడింది.

b. ఇది ఆర్టికల్ (రూఢిచేయు స్థానము) తో లేనప్పుడు ఇది ఒక ఇంటెన్సివ్ ఫ్లెకక్సివ్ సర్వనామముగా తర్జుమా చేయబడింది – "తనకు తానే," "అమెకు ఆమే," లేక "దానికి అదే."

E. గ్రీకు బైబిలు చదవని విద్యార్థి అవధారణలను (ఎంఫసిస్) అనేక విధాలుగా గుర్తించగలడు:

1. విభజించే పదకోశము మరియు వరుసుల మధ్యలో వ్రాసిన గ్రీకు/ఇంగ్లీషు పాఠ్యమును ఉపయోగించుట

2. ముఖ్యముగా విభిన్న తర్జుమాల సిద్ధాంతాల నుండి ఇంగ్లీషు తర్జుమాలను పోల్చిచూడడము. ఉదాహరణ:ఒక "డైనమిక్ ఈక్వలెంటు" (విలియమ్స్, NIV, NEB, REB, JB, NJB, TEV)తో "పదానికి పదము" (KJV, NKJV, ASV, NASB, RSV, NRSV) పోల్చిచూడడము. ఇక్కడ మనకు మంచి సహాయము చేసేది The Bible in Twenty-Six Translations published by Baker (బేకర్ చేత ముద్రింపబడిన ది బైబిల్ ఇన్ ట్వంటీ సిక్స్ ట్రాన్స్లేషన్స్.

3. Joseph Bryant Rotherham (జోసెఫ్ బ్రియాంట్ రోథర్ హామ్) (Kregel క్రెజెల్), 1994) యొక్క *The Emphasized Bible* (ది ఎంఫసైస్డ్ బైబిల్) వాడుట

4. మాటకు మాటగా చేయబడిన తర్జుమాలను వాడుట

a. *The American Standard Version of 1901* (ది అమెరికన్ స్టాండర్డ వెర్షన్ ఆఫ్ 1901).

b. *Young's Literal Translation of the Bible*, Robert Young (Guardian Press, 1976) (రాబర్ట్ యంగ్ ద్వారా వ్రాయబడిన యంగ్స్ లిటరల్ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది బైబిల్).

వ్యాకణ అధ్యయనము చాలా విసుకుతో కూడుకొన్నది అయినా సరియైన వ్యాఖ్యానానికి ఇది అవసరము. ఈ సంగ్రహ నిర్వచనాలు, వ్యాఖ్యలు, ఉదాహరణలు ఒక గ్రీకు రాని పాఠకులను ఈ పర్వాలలో ఇవ్వబడిన వ్యకణ నోట్స్ ను ఉపయోగించులకు ప్రోత్సాహకరంగా ఇవ్వబడ్డాయి. ఖచ్చితంగా ఈ ఉదాహరణలు చాలా కుదింపబడ్డాయి. పిడివాదాలుగా వీటిని వాడకూడదు, అయితే క్రొత్తనిబంధన వాక్యవిన్యాసాలను మరింత ఎక్కువగా అర్థముచేసికొనుటకు వీటిని మైలురాళ్ళుగా చేసికోవచ్చు. అలాగే ఈ నిర్వచనాలు క్రొత్తనిబంధన మీద వ్రాయబడిన ఇతర సహాయిక సాంకేతిక వ్యాఖ్యానాల అర్థము చేసికోడానికి ఉపయోగపడుతాయని ఆశిద్దాము.

మన వ్యాఖ్యానాలను బైబిలు పాఠ్యాంశాల సమాచారాలతో మనము పరిశీలించగలము. ఈ అంశాలకు వ్యాకరణము చాలా ప్రాముఖ్యము; ఇతర అంశాలు చారిత్రాత్మక నిర్మాణాలు, సాహిత్య సందర్భాలు, సమాంతర పదాల ప్రయోగము, సమాన పాఠ్యభాగాలు కలిగి ఉంటాయి.

Copyright © 2012 Bible Lessons International

# పాఠ్య విమర్శ

ఈ వాఖ్యనములో ఉన్న పాఠ్యభాగాల నోట్స్ వివరించడానికి వీలుగా ఈ అంశము వ్యవహరిస్తుంది. క్రింద ఇవ్వబడిన బైటిరేఖలు ఇలా ఉపయోగపడుతాయి

I. మన ఇంగ్లీషు బైబిలు యొక్క పాఠ్యాంశాల ఆధారాలు

A. పాత నిబంధన

B. క్రొత్త నిబంధన

II. "పాఠ్య విమర్శ" గా కూడా పిలువబడే "క్రింది విమర్శ" యొక్క సమస్యలు, సిద్ధాంతాల క్లుప్త వివరణ

III. మరికొంత ఎక్కువగా చదవడానికి సూచించిన ఆధారాలు

---

I. మన ఇంగ్లీషు బైబిలు యొక్క పాఠ్యాంశాల ఆధారాలు

A. పాతనిబంధన

1. మానోరెటిక్ పాఠ్యము (MT) – క్రీ. శ. 100 లో రబ్బీ అక్విబాతో నిర్మించబడిన హీబ్రూ అనుగుణ్య పాఠ్యము. హల్లులు విషయాలు, ఉచ్చారణలు, ప్రక్కన ఇవ్వబడిన నోట్స్, గురుతు క్రమాలు, ఉపకరణములు క్రీ.శ. ఆరవ శతాబ్ధములో ప్రారంభించబడి క్రీ.శ తొమ్మిదవ శతాబ్ధములో ముగించ బడినాయి. ఇది మానోరిటిస్ అనే యూదా కుటుంభ పండితుల ద్వారా జరిగింది. వారు ప్రయోగించిన పాఠ్య నిర్మాణాలు మిసనా, తల్ మడ్, తర్గమ్స్, పెషిట్ట, వల్గేట్ లాంటివే.

2. సెప్ప్యూయజింట్ (LXX) – సెప్ప్యూయజింటు 2వ. టోలెమి రాజు (క్రీ.పూ. 285-246) ఆద్వర్యములో అలెగ్జండ్రియా లైబ్రరీ కోసము 70 మంది యూదా పండితులు ద్వారా 70 దినముల కాలములో ఇది పొందుపరచ బడిందని వంశ పరంపరాలు (సాంప్రదాయాలు) తెలుపుతున్నాయి. అలెగ్జాండ్రియలో నివాసముండిన ఒక యూదా నాయకుడు తర్జుమా చేయమని అడిగట్లు ఊహాగానాలున్నాయి. ఈ సాంప్రదాయము "Letter of Aristeas." నుండి వచ్చింది. LXX తరచుగా రబ్బీ అక్విబా (MT) నోట్స్ నుండి వచ్చిన విభిన్న హీబ్రూ పాఠ్యాంశాల మీద క్రమంగా ఆధారపడి ఉండినది.

3. మృత సముద్ర వ్రాత చుట్టలు (డెడ్ సీ స్క్రోల్స్ – DSS) – ఇది క్రీ.పూ. ముందు రోమా పరిపాలనా కాలము (క్రీ.పూ. 200 నుండి క్రీ.పూ. 70) లో "ఎస్సెనెస్" అనే తిరుగుబాటు దారుల గుంపు ద్వారా వ్రాయబడింది. మృతసముద్ర ప్రాంతమేలో అనేక చోట్ల హీబ్రూ చేతివ్రాతల ద్వారా MT మరియు LXX రెండిటి వెనుక ఒక విభిన్న హీబ్రూ పాఠ్యాలు గల కుటుంబుము ఉందని చూపాయి.

4. ఎలా ఈ పాఠ్యాంశాల పోలికలు వ్యాఖ్యాతలకు పాత నిబంధనను అర్ధము చేసికొనేందుకు సహాయపడతాయో తెలియజేడానకి కొన్ని ప్రత్యేక ఉదాహరణలు

a. తర్జుమాదారులకు, పండితులకు MT ని అర్ధము చేసికొనడానికి LXX సహాయపడ్డాయి

(1) యెషయా 52:14 యొక్క LXX, "అతని పట్ల చాలమంది యేలాగు విస్మయమొందిరో"

(2) యెషయా 52:14 యొక్క MT "నీ మీద చాలా మంది విస్మయమొందినట్లు"

(3) యెషయా 52:15లో LXX సర్వనామము యొక్క తేడా దృవపరచబడింది

a) LXX, "కాబట్టి చాలా దేశాలు అతని పట్ల ఆశ్చర్యపడ్డాయి"

b) MT, "కబట్టి అతను చాలా దేశాలను చిలికిందాడు"

b. MT ని అర్ధము చేసికొనుటకు తర్జుమాదారులకు, పండితులకు DSS సహాయపడింది

(1) యెషయా 21:6 యొక్క DSS, "నేను నిలుచున్న కావలి బురుజు నుండి కావలికాయువాడు అరచెను. . ."

(2) యెషయా 21:8 యొక్క MT, "మరియు నేను ఒక సింహము అరచితిని! నా ప్రభువా, దినమంత నేను ఎప్పుడూ కావలి బురుజు మీద నిలుచుని. . ."

c. LXX & DSS రెండుకూడా యెషయా 53:11 ను స్పష్టపరుచుకొనేందుకు సహాయపడ్డాయి

(1) LXX & DSS, "అతడు తన మనస్సుకు కలిగిన వేదన తరువాత అతను వెలుగు చూచును, అతను తృప్తినొందును"

(2) MT, అతను చూచును. . .తన మనస్సు వేదన, అతను తృప్తినొందును"

B. క్రొత్త నిబంధన

1. గ్రీకు క్రొత్త నిబంధన యొక్క దాదాపు 5,300 వ్రాతలన్ని లేక భాగాలు ఇప్పుడు ఉన్నాయి. వాటిలో దాదాపు 85 పేపైరిలో, 268 అన్ని పెద్ద అక్షరాల (అన్షియల్స్)లో వ్రాయబడ్డాయి. తరువాత దాదాపు క్రీ.శ తొమ్మిదవ శతాబ్దములో, ఒక నిలపకుండా వ్రాసే పద్ధతి (సూక్ష్మవిధానము) అబివృద్ధి చెందింది. దాదాపు 2,700 గ్రీకు చేతి వ్రాతలు వ్రాత రూపములో ఉన్నాయి. ఇంకా మనకు దాదాపు 2,100 లేఖన పాఠ్యముల జాబితా కాపీలు ఉన్నాయి. వాటిని మనము పాఠాంతరములు అని పిలిచే అరాధనలలో ఉపయోగించేవారు.

2. పేపైరస్ ల మీద వ్రాసిన క్రొత్త నిబంధన భాగాల గ్రీకు చేతివ్రాతలు దాదాపు 85 మ్యూజియంలో బద్రపరచబడి ఉన్నాయి. వాటిలో కొన్ని క్రీ.శ. రెండవ శతాబ్దము లోనివి, అయితే వాటిలో చాలా క్రీ.శ. మూడవ మరియు నాల్గవ శతాబ్దముల నాటివి. ఈ MSS లో ఏది కాని క్రొత్తనిబంధన అంతా కలిగి లేదు. ఇవి క్రొత్త నిబంధన యొక్క చాలా పాత కాపీలు కాబట్టి వాటిలో కొన్ని తేడాలు మాత్రమే ఉంటాయి అని అనుకొనకూడదు. వాటిలో కొన్ని ప్రాంతీయ వినియోగము కొరకు త్వర త్వరగా ఎత్తి వ్రాసుకొన్నవి. వ్రాసుకొనేటప్పుడు అంత జాగ్రత్త తీసికొనలేదు. కాబట్టి చాలా తేడాలు ఉన్నాయి.

3. హీబ్రూ అక్షరము א(*aleph*,*ఎలెఫ్*) లేక (01), ఇది కోడెక్స్ సినాయిటికస్ అని పిలువబడుతుంది. ఇది టిచ్చెన్డోర్ఫ్ చేత సెంట్. సీనాయి పర్వతము పైన ఉన్న కాథారిన్ మోనెస్టరీ దగ్గర కనుగొనబడింది. ఇది క్రీ.శ. నాల్గవ శతాబ్దము లోనిది. ఇందులో పా.ని. LXX మరియు గ్రీకు క్రొ.ని. రెండూ ఉన్నాయి. ఇతి "అలెగ్జాండ్రియన్ పాఠ్యము" లాంటి రకము.

4. "A"లేక (02) అని పిలువబడే కోడెక్స్ అలెగ్జాండ్రినస్ ఐగుప్తు లోని అలెగ్జాండ్రియాలో కనుగొనబడింది. ఇది ఐదవ శతాబ్దపు గ్రీకు చేతివ్రాత.

5. "B" లేక (03)గా పిలువబడే కోడెక్స్ వాటికానస్ రోమాలోని వాటికన్స్ లైబ్రరీలో కనుగొనబడ్డాయి. ఇది క్రీ.శ. నాల్గవ శతాబ్దము నాటివి. ఇందులో పాతనిబంధన యొక్క LXX మరియు గ్రీకు క్రొత్త నిబంధన రెండు ఉన్నాయి. ఇది "the Alexandrian Text (అలెగ్జాండ్రియన్ పాఠ్యాంశము)" లాంటిది.

6. "C" లేక (04)గా పిలువబడే కోడెక్స్ ఎఫ్రాయిమి, కొంత పాడైఉన్న ఐదవ శతాబ్ద గ్రీకు చేతివ్రాతలు.

7. "D" లేక (05)గా పిలువబడే కోడెక్స్ బెజె, ఐదు లేక ఆరవ శతాబ్దపు గ్రీకు చేతివ్రాతలు. "ది వెస్ట్రన్ టిక్స్ట్" గా పిలువబడే దానికి ఇది ముఖ్య ప్రతినిధి. దీనికి చాలా చేర్పులు ఉన్నాయి. కింగ్ జేమ్స్ తర్జుమాకి ఇది ప్రధానమైన గ్రీకు సాక్ష్యము.

8. క్రొ.ని. MSS మూడు, లేక బహుశా నాలుగు కుటుంబాలుగా విభజింపబడి, కొన్ని కొన్ని పాత్రలను పంచుకొన్నారు.

a. ఐగుప్తు నుండి అలెగ్జాండ్రియన్ పాఠ్యము

(1) $p^{75}$, పి$^{66}$ (దాదాపు క్రీ.శ. 200), సువార్తలను నమోదు పరచాయి

(2) $p^{46}$ (దాదాపు క్రీ.శ. 225), పౌలు ఉత్తరాలను నమోదు పరచాయి

(3) $p^{72}$ (దాదాపు క్రీ.శ. 225-250) పేతురు, యూదాలను నమోదు పరిచాయి

(4) Vaticanus వాటికానస్ గా పిలువబడే కోడెక్స్ B (దాదాపు క్రీ.శ. 325) పా.ని. మరియు క్రొ.ని. మొత్తాన్ని నమోదు చేశాయి.

(5) టెక్ట్ టైపు నుండి ఒరిజన్ సూచించబడింది

(6) ఈ టెక్ట్ టైపును తెలియజేసే ఇతర MSS లు א, C, L, W, 33

b. ఉత్తర ఆఫ్రికా నుండి ప్రాశ్చాత్య పాఠ్యము

(1) ఉత్తర ఆఫ్రికా సంఘ తండ్రుల సూచనలు, Tertullian, Cyprian (టెట్యూలియన్, సిప్రియన్), పాత లాటిన్ తర్జుమా

(2) Irenaeus ఇరేనయిస్ నుండి సూచనలు

(3) Tatian and Old Syriac (టాటియన్, పాత సిరియక్) తర్జుమా నుండి సూచనలు

(4) కోడెక్స్ ఢి "Bezae" ఈ టెక్ట్ టైప్ ను అనుసరించింది

c. కానస్టంటినోపల్ నుండి తూర్పు బైజాన్టైన్ పాఠ్యము

(1) ఈ పాఠ్య రకము 5,300 MSS ను 80% పైగా ప్రతిబింబించింది.

(2) అంతియోక యొక్క సిరియ సంఘ తండ్రులు, కపదోకియా వాళ్ళు, క్రిసోస్తోమ్, థెరోడొరెట్ ల యొక్క సూచనలు

(3) సువార్తలలో మాత్రమే ఉన్న కోడెక్స్ A

(4) క్రొ.ని. అంతటి కొరకు కోడెక్స్ E (ఎనిమిదవ శతాబ్దము)

d. పాలస్తీనా నుండి "Caesareanససారియన్" నాల్గవది కాగలుగుటకు అవకాశమున్నది

(1) ఇది ప్రాధమికంగా మార్కులో మాత్రమే కనిపించింది

(2) దీనికి $P^{45}$ మరియు W కొన్ని సాక్ష్యాలు

II. "క్రింది విమర్శ" లేక "పాఠ్య విమర్శ" యొక్క సమస్యలకు సిద్ధాంతాలకు క్లుప్తమైన వివరణ

A. తేడాలు ఎలా ఏర్పడ్డాయి

1. అశ్రద్ధ లేక అనుకోకుండ (ఎక్కువ ఏర్పడ్డాయి)

a. ఎత్తి వ్రాసేటప్పుడు రెండు ఒకే పదాల వేర్వేరు ప్రదేశాలలో ఉన్నప్పుడు ఒక పదానికి బదులు మరొక పదాన్ని ఎన్నుకొని మధ్యలో ఉన్న వాటిని వదిలేయడము (హోమోయోటెల్యూటన్)

(1) రెండు అక్షరాలు ఉన్న పదము లేక వచనము కంటినుండి జారి పోవడము (హాప్లోగ్రాఫీ)

(2) గ్రీకు పాఠ్యములోని ఒక వరుసను లేక వచనాన్ని మళ్ళీ వ్రాయడానకి మరిచిపోవడము (డిట్టోగ్రాఫీ)

b. ఒకరు చెప్పేటప్పుడు సరిగా వినబడక ఒక దానికి బదులు మరొకటి వ్రాయడము (ఇటాసిజమ్). గ్రీకు ఒకే విధముగా పలికే పదాలకే ఇలా తరచుగా జరుగుతాయి.

c. సపూర్వ గ్రీకు పాఠ్యాలకు అధ్యాయాలు లేక వాక్య విభజనలు, కొద్దిగానో లేక అసలే లేని గుర్తులు, పదాల మధ్యన విభజనలు కాని ఉండేవి కావు. విభిన్న అక్షరాలను విభిన్న స్థలాలకె విభజించే అవకాశము ఉంది.

2. మనఃపూర్వకముగా (కావాలని చేసిన)

a. ఎత్తి వ్రాసిన పాఠ్యము వ్యాకరన పరంగా కొంత మెరుగ్గా ఉండాలని చేసిన మార్పులు

b. మరొక బైబిలు పరమైన పాఠ్యలతో ధృఢపర్చుకోడానికి పాఠ్యభాగములో చేసిన మార్పులు (సమాంతరాల యొక్క సఖ్యత)

c. రెండు లేక అంతకు మించిన విభిన్న పదాలను కలిపి ఒక పెద్ద పాఠ్యాంశము మార్చడానికి చేసిన మార్పులు (కాన్ఫ్లేషన్)

d. పాఠ్యభాగములో కనుగొనబడిన సమస్యలను సవరించడానికి చేసిన మార్పులు (చూ 1 కొరింథీ. 11:27 మరియు 1 యోహాను 5:7-8)

e. చారిత్రకు తగిన విధముగా కొంత జతచేసిన సమాచారము లేక ఒక విలేఖి పాఠ్యభాగానికి అంచులో వ్రాసిన వ్యాఖ్యానాన్ని మరొకరు విలేఖి పాఠ్యభాగములోనికి మార్చి వ్రాయట (చూ. యోహాను 5:4)

B. పాఠ్య విమర్శ యొక్క ప్రధాన విధి (తేడాలు వచ్చినప్పుడు అసలు పాఠకమును నిర్ణయించుకొనుటకు కొన్ని సతర్క (న్యాయ) మర్గదర్శకాలు)

1. చాలా ఘాటు లేక అసహజమైన పాఠ్యము ఉంటే అదే అసలు పాఠ్యము కావచ్చు
2. చాలా కురచగా ఉన్నది అసలు పాఠ్యము కావచ్చు
3. పాత పాఠ్యము ఎక్కువ భారము ఇవ్వగలదు ఎందుకంటే అసలు దానికి చారిత్రిక సామీప్యత, మిగిలిన అన్ని కూడా సరిసమానముగా ఉంటాయి గనుక
4. భూగోళికంగా వేరై ఉన్న MSS సహజముగా అసలు పాఠ్యభాగమై ఉంటుంది
5. మత సిద్ధాంత పరంగా బలహీన పాఠ్యాలు, ప్రాముఖ్యముగా 1 యోహాను 5:7-8 లోని త్రిత్వము లాంటి పెద్ద మత సిద్ధాంత తర్కణలకు సంబంధించినవి మార్పుచేయడానికి ఎంచుకోబడ్డాయి.
6. ఇతర తేడాల మూలాలను ఏ పాఠ్యమైతే బాగా వివరించగలిగిందో అది
7. ఈ ఇబ్బంది పెట్టే తేడాలను సరిచేయడానికి సహాయ పడిన రెండు ఉదాహరణలు

a. J. Harold Greenlee's book, *Introduction to New Testament Textual Criticism* (జె. హెరోల్డ్ గ్రీన్లీ యొక్క పుస్తకము, *ఇంట్రొడక్షన్ టు న్యూ టెస్టమెంట్ టెక్స్చ్యుల్ క్రిటిసిజమ్*). 68 పే:

"ఏ క్రైస్తవ మత సిద్ధాంతము సందేహాస్పదమైన పాఠ్యాన్ని పట్టుకొని ఉండదు; క్రొ.ని. విద్యార్థి తన పాఠ్యాము ఎక్కువ మూర్ఖముగా ఉండకుండా లేక దైవావేశముచే వ్రాయబడిన దానికంటే సిద్ధాంతపరంగా ఎక్కువ బలంగా ఉండకుండా జాగ్రత్త పడాలి."

b. Greg Garrison (గ్రెగ్ గారిసన్) యొక్క *The Birmingham News* వార్తలతో బైబిలు లోని ప్రతి పదము దైవావేశితము అంటే నమ్మను అని ఆయన (క్రిస్వెల్) అంటూ "కనీసము వేలకొలది తర్జుమాదారులచే ఆధునికి సమాజానికి ఇవ్వబడిన ప్రతి పదము అయినా" అని W. A. Criswell (క్రిస్వెల్) చెప్పాడు. ఆయన అన్నాడు:

"పాఠ్య విమర్శలను ఎంతగానో నమ్మేవాడిని నేను. కాబట్టి, మార్కు 16 వ. అధ్యాయము చివరి సగము మతభ్రష్టత: ఇది దైవావేశితము కాదు, ఇది కేవలము పక్వమై ఉంది. . .నీవు ఆనాటి చేతివ్రాత చుట్టలను పోల్చినట్లైతే, మార్కు గ్రంధములో ఇవ్వబడిన ఆలాంటి ముగింపులు లేవు, ఎవరో దీనిని కలిపారు. . ."

SBC యొక్క కాండాల నిర్ధోషితులు కూడా యోహాను 5లో ఉన్న యేసు బెతెస్థ కొలెను ఉన్న సంఘటన "క్రొత్తగా కల్పించి చేర్చినది" అని ఆరోపించారు. యూదా ఆత్మహత్య (చూ. మత్తయి 27 మరియు అ.కా. 1) లకు కూడా రెండు వైవిధ్యమైన తర్కణలను చేశాడు: "ఆత్మహత్యను చూసే విధానములో తేడా ఉందని, ఒకవేళ ఇది బైబిలులో ఉన్నట్లైతే దాని గురించి వివరణ ఉండేది. యూదా ఆత్మహత్యను గురించి రెండు సంఘటనలు ఉన్నాయి" అని క్రిస్వెల్ అంటూ " పాఠ్య విమర్శ తనకు తానే అద్భుతమైన శాస్త్రము. ఇది ఒకనాటితో తీరేది కాదు, ఇది అధిక ప్రసంగి. ఇది గతి శాస్త్రీయము, కేంద్రీయము. . ." అని జతచేశాడు.

III. చేతివ్రాత చుట్టల సమస్యలు (textual criticism) ఇంకా ఎక్కువగా చదువుకోవడానికి సూచించిన ఆధారాలు

A. *Biblical Criticism*: Historical, Literary and Textual, by R.H. Harrison (R.H. Harrison ద్వారా వ్రాయబడిన *(బిబ్లికల్ క్రిటిసిజమ్: హిస్టారికల్, లిటరరీ అండ్ టెక్స్చువల్).*

B. *The Text of the New Testament: Its Transmission, Corruption and Restoration* by Bruce M. Metzger (Bruce M. Metzger ద్వారా వ్రాయబడిన *ది టెక్స్ట్ ఆఫ్ ది న్యూ టెస్టమెంట్: ఇట్స్ ట్రాన్స్మిషన్, కరెప్షన్ అండ్ రెస్టోరేషన్)*

C. *Introduction to New Testament Textual Criticism*, by J. H Greenlee (J. H Greenlee చే వ్రాయబడిన *ఇంట్రొడక్షన్ టు న్యూ టెస్టమెంట్ టెక్స్చువల్ క్రిటిసిసమ్*).

Copyright © 2013 Bible Lessons International

# అపూర్వపదముల నిఘంటు

**Adoptionism (దత్తు స్వీకారము).** ప్రారంభ దినాలలో యేసుకు, దైవత్వానికి ఉన్న సంబంధాన్ని ఇలా చెప్పేవారు. ప్రాముఖ్యముగా యేసు అందరిలాగానే ఒక సామాన్యుడని, అయితే బాప్తిస్మము ద్వారా (చూ. మత్తయి 3:17; మార్కు 1:11) లేక తన పునరుత్థానములో (చూ. రోమా 1:4) దేవుడు ప్రత్యేకముగా తనను దత్తత తీపుకొన్నాడని నొక్కిచెప్పుతంది. యేసు జీవించిన అద్భుత జీవితాన్ని బట్టి ఒక సమయములో (బాప్తిస్మము, పునరుత్థానము) తండ్రి తన "కుమారుడు" గా దత్తత తీసికొన్నాడు (చూ. రోమా 1:4; ఫిలిప్పీ. 2:9). ఇది ప్రారంభ సంఘాల మరియు 8వ శతాబ్దము లోని కొందరి భావము. దేవుడు మానవడు అయ్యేదానికి (చూ. మనుష్యావతారము) బదులు ఇప్పుడు అది తల్లక్రిందులై మానవుడే దేవుడయ్యాడు!

యేసు, కుమారుడైన దేవుడు, సృష్టికన్నా ముందే ఉన్న దైవము, ఒక పొగడబడ్డ లేక శ్రేష్టమైన జీవితానికి ఎలా బహూకరించబడ్డాడో మాటల్లో చెప్పడము కష్టము. ఆయన దేవుడై ఉంటే ఆయన కేంటి ఉత్తమ జీవిత బహుమానము? నిత్యనివాసి మహిమ ఆయన పొంది ఉంటే దానికి మించిన ప్రశంసలు ఎలా ఇవ్వగలము? గ్రహించడానికి ఇది మనకు కష్టమైనా, తండ్రి చిత్తాన్ని పరిపూర్ణముగా నెరవేర్చడానికి ఆయన యేసును ప్రత్యేక విధానములో ఏదో విధంగా ప్రతిష్టించాడు.

**Alexandrian School (అలెగ్జాండ్రియస్ స్కూలు).** ఈ బైబిలు వ్యాఖ్యన విధానము క్రీ.శ. రెండవ శతాబ్దములో ఐగుప్తు లోని అలెగ్జాండ్రియాలో పెంపొందింది. ఇది వ్యాఖ్యానము చేయడానికి ప్రాముఖ్యముగా ప్లాటో అనుచరుడైన ఫిలో సూత్రాలను వాడుకొంది. దీనిని తరచుగా దృష్టాంత పద్ధతి అని పిలిచేవారు. సంఘాలలో ఇది సంస్కరణ జరిగే వరకు అధికారకంగా ఉండేది. ఓరిజన్ మరియు అగస్టిన్ దీని ప్రతిపాదకులుగా ఉండేవారు. Moises Silva, *Has The Church Misread The Bible*? (మోయిస్ సిల్వా యొక్క *హాజ్ ది చర్చ్ మిస్ రెడ్ ది బైబిల్?*) (అకాడమిక్, 1987) చూడుము.

**Alexandrinus (అలెగ్జాండ్రినస్).** ఐగుప్తులోని అలెగ్జాండ్రియా నుండి వచ్చిన ఐదవ శతాబ్దపు గ్రీకు చేతివ్రాత చుట్టలలో పాతనిబంధన, ఎపోక్రిఫా, క్రొత్తనిబంధనలోని చాలా భాగము ఇమిడి ఉంది. ఈ పూర్తి గ్రీకు క్రొత్తనిబంధన (మత్తయిలో కొన్ని భాగాలు, యోహాను, 2 కొరింథీయులకు వ్రాసిన పత్రిక తప్ప) మనకు ఉన్న వాటిలో ఒక పెద్ద సాక్ష్యము. "A"హోదా ఇవ్వబడిన ఈ చేతి వ్రాత మరియు "B" (Vaticanus వాటికనస్) హోదా ఇవ్వబడిన చేతివ్రాతతో ఏకీభవిస్తున్నది. చాలా మంది పండితులు అనేక విషయాలను బట్టి ఇది అసలు చేతివ్రాతేనని ఒప్పుకొంటున్నారు.

**Allegory (అల్లేగోరి).** ఇది ఒక రకమైన బైబిలు వ్యాఖ్యానము, ఇది ప్రధమంగా అలెగ్జాండ్రియా యూదాతత్వము నుండి అభివృద్ధి చెందింది. ఇది అలెగ్జాండ్రియాలోని ఫిలియో ద్వారా ప్రసిద్ధిచెందింది. దీని ప్రధాన ధ్యేయం ఏమిటంటే, బైబిలు యొక్క చారిత్రాత్మక/లేక సాహిత్య సందర్భాలను విడిచిపెట్టి, ఒకని ఆచారిక లేక మేధస్సు విధానములో లేఖనాలను సంబంధింపచేయాలనే ఆశ. ప్రతి లేఖన పాఠ్యభాగములో ఉన్న కనిపించని లేక ఆధ్యాత్మిక అర్థాలను వెతుకుతుంది. ఇది మత్తయి 13లో యేసు, గలతీ. 4లో పౌలు సత్యాన్ని చెప్పడానికి దృష్టాంతాలను ఉపయోగించారని ఒప్పుకొంటుంది. ఇది వర్గీకరణ విధానాన్నే తప్ప ఖచ్చితమైన దృష్టాంత విధానాలను ప్రయోగించలేదు.

**Analytical lexicon (అనాలిటికల్ లెక్సికాన్).** క్రొత్తనిబంధనలోని ప్రతి గ్రీకు పదాలను ఒకడు గుర్తించడానికి ఉపయోగపడే ఒక రకమైన పరికరము ఇది. గ్రీకు అక్షర క్రమములో ప్రాధమిక నిర్వచనాలు, పదాలు ఉన్న ఒక కుకావ్యము. లోపల ఇవ్వబడిన తర్జుమా

కలయికతో ఇది గ్రీకు రాని పాఠక విశ్వాసులకు క్రొత్తనిబంధనలోని గ్రీకు వ్యాకరణ, క్రమబద్ధ నిర్మాణాలను విశ్లేషించుకొనడానికి వీలు కలిగిస్తుంది.

**Analogy of Scripture (అనాలజీ ఆఫ్ స్క్రిప్చర్). (లేఖనాల సాదృశ్యము).** బైబిలు మొత్తము దైవావేశితముచే వ్రాయబడింది అని చెప్పడానికి ఉపయోగించే పదము ఇది కనుక ఇది ఒకదానితో మరొకటి విభేదించుకోదు, ఇది ప్రశంశనీయమైనది. ఈ పూర్వభావిత ఉద్ఘాటన బైబిలును వ్యాఖ్యానించడానికి సమాంతర వాక్యభాగాలను ఉపయోగించడానికి ఆధారమైంది.

**Ambiguity (ఆంబిగ్యుటి అస్పష్టత).** రచించినప్పుడు ఏవైనా రెండు, మూడు పదాలకు ఒకే అర్థము వచ్చి ఏది ఖచ్చితమైనదో తెలియనప్పుడు లేక ఒకే సందర్భములో ఒకటి, రెండు విషయాలు సూచింపడినప్పుడు ఈ పదాన్ని ఉపయోగిస్తారు. యోహాను ఉద్దేశ్యపూర్వకంగానే ఇలాంటి అస్పష్ట పదాలను వాడినట్లుంది (ద్వందార్థాలు).

**Anthropomorphic (ఆన్థ్రోపోమోర్ఫిక్ (మానవ పరిణామ శాస్త్రము).** "మానవులతో ముడిబడి ఉన్న లక్షణాలు" అని అర్థానిచ్చే ఈ పదము దేవుని గురించి మన మతపరమైన బాషను వివరించడానికి ఉపయోగపడుతుంది. మావవాళి కొరకు ఈ పదము గ్రీకు బాషనుండి వచ్చింది. అంటే దేవుడు మానవుడైనట్లు ఆయన గురించి మనకు మాట్లాడగలము. మానవులకు సంబంధించి ఉన్న భౌతిక, సాంఘిక, మానసిన పదజాలాలతో దేవుడు వివరించబడ్డాడు (చూ. ఆ.కా. 3:8; 1 రాజులు 22:19-23). ఇది కేవలము ఒక ఊహాభావము మాత్రమే. అయినా, మనము ఉపయోగించడానికి మానవ శ్రేణి లేక పదాలు తప్ప మనకు మరొకటి లేదు. కాబట్టి, దేవుని గురించిన మన జ్ఞానము సత్యమైనదైనా, అది పరిమితమే.

**Antiochian School (ఆంటియోకయస్ స్కూల్,** అంతియొకయ పాఠశాల). క్రీ.శ. మూడవ శతాబ్దములో ఈ బైబిలు వ్యాఖ్యాన పద్ధతి సిరియాలోని అంతియొకయలో అభివృద్ధి చెందింది. ఐగుప్తులోని అలెగ్జాండ్రియా వర్గీకరన పద్ధతికి ప్రతిచర్యగా ఇది వచ్చింది. బైబిలు యొక్క చారిత్రిక అర్థాల పైన గురి ఉండడమే దీని ప్రధాన ఆశయం. ఇది బైబిలును ఒక మామూలు, మానవ సాహిత్యములో వ్యాఖ్యానించింది. ఈ పాఠశాల క్రీస్తుకు రెండు స్వభావాలు (నెస్టోరియానిజమ్) ఉన్నాయా లేక ఒక స్వభావము (పూర్తి దేవుడు పూర్తి మానవుడు) కలిగి ఉండినాడా అన్న సంశయ అంశములో నిమగ్నమైపోయింది. ఆ తరువాత ఇది రోమన్ కాథలిక్ సంఘము ద్వారా మత విరోధిగా ముద్రవేయబడి, పర్షియాలో పునర్నిర్మాణము చేయబడింది కానీ ఇది గుర్తింపుకు రాలేదు. దీని ప్రధాన గూఢార్థ వ్యాఖ్యాన సిద్ధాంతాలు ఆ తరువాత సాంప్రదాయ ప్రొటెస్టంట్ సంస్కర్తల సిద్ధాంతాలుగా మారాయి (లూధర్ మరియు కాల్విన్).

**Antithetical (ఆంటిథెటికల్, విరుద్ధమైన).** హీబ్రూ పద్యబాగములోని వరుసల యొక్క సంబంధాలను గుర్తించడానికి ఉపయోగించే మూడు పదాలలో ఇది ఒకటి. వ్యతిరేకార్థాలు కలిగిన పద్య వరుసలకు ఇది సంబంధించినది (చూ. సామె. 10:1, 15:1).

**Apocalyptic literature (అపోకలిప్టిక్ లిటరేచర్,కాండ సంబంధిత సాహిత్యము).** ఇది ప్రధానముగా, ఇంకా ఏకైక యూదాతత్వ సాహిత్యము. పరదేశీయ శక్తులు యూదులపై దాడి చేసి, ఆక్రమించే సమయములో ఉపయోగించిన అర్థముకాని వ్రాత. ఒక వ్యక్తిగత, విమోచించే దేవుడు ప్రపంచ సంఘటనలను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడని, ఆయనకు ఇశ్రాయేలీయుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులు ఉన్నాయని ఇది భావిస్తున్నది. ఈ సాహిత్యము దేవుని ప్రత్యేకమైన కార్యాన్ని బట్టి ఎదులేని విజయము వాగ్దానము చేస్తున్నది.

ఇది ఎక్కువ సాంకేతిక మరియు చపలచిత్తమైన అనేక అర్థము కాని పదాలను కలిగి ఉంది. ఇది తరచూ సత్యాన్ని రంగులు, సంఖ్యలు, దర్శనాలు, కలలు, దేవదూతల మధ్యవర్తిత్వం, రహస్య సాంకేతిక పదాలు ద్వారా తెలియపరిచింది. తరచూ మంచి, చెడుల మధ్య ద్వందవాదమును తెలియజేసింది.

ఈ సాహిత్యానికి కొన్ని ఉదాహరణలు: (1) పా.ని.లో, యెహెజ్కేలు (36-48 అధ్యాయాలు), దానియేలు (7-12 అధ్యాయాలు), జకర్యా; (2) క్రొ.ని.లో, మత్తయి 24; మార్కు 13; 2 థెస్సలోనీకయులకు 2వ. అధ్యాయము, ప్రకటన గ్రంథము.

**Apologist (Apologetics) (అపోలిస్ట్ (అపోలొజెటిక్) (అపరాధాలకు క్షమాపణ చెప్పేవాడు).** ఇది గ్రీకు మూలము "న్యాయ ప్రతివాదము" నుండి వచ్చింది. మతసిద్ధాంతాలలో ఇది ఒక ప్రత్యేకమైన క్రమశిక్షణ. ఇది క్రైస్తవ విశ్వాసానికి ఋజువు, యుక్తిసిద్ధమైన వాదప్రతివాదాలను వెతుకుతుంది.

***A priori* (*ఎ ప్రియోరి.* (కారణమును బట్టి కార్యమును ఊహించడము).** ఇది ప్రధానముగా "ప్రిసపోజిషన్" (ముందుగానే ఊహించడము)నకు పర్యాయపదము. ఇది ముందుగానే సత్యమని ఊహించి అంగీకరించబడిన నిర్వచనాలు, సిద్ధాంతాలు లేక స్థాయిలకు కారణాలను కలుపుకొంటుంది. పరీక్షించకనే లేక పరిశీలించకనే అమోదింపబడుతుంది.

**Arianism (అరియానిజమ్, క్రైస్తవులలోని ఒక మతతత్వము).** అరియస్. మూడవ మరియు నాల్గవ శతాబ్ద ప్రారంభములో ఐగుప్తులోని అలెగ్జాండ్రియాలోని సంఘము యొక్క ప్రెస్బైటర్ (ఫాదర్). యేసు సృష్టికి ముందే ఉన్నాడు గాని దైవము కాదు (తండ్రిలాంటి తత్వము గల వాడు కాదు). అని చెప్పాడు. బహుశా అలా చెప్పడానికి సామెతలు 8:22-31 వచనాలను అనుసరించ ఉండే అవకాశము కలదు. ఆయన అలెగ్జాండ్రియా యొక్క బిషప్పు చేత సవాలు చేయబడ్డాడు. ఈ బిషప్పు ప్రారంభించిన (క్రీ.శ. 318)లో తర్కము చాలా సంత్సరాలు నిలిచిపోయింది. అరియనిజమ్ తూర్పు సంఘాలలో ఒక అధికారిక తెగగా మారిపోయింది. క్రీ.శ. 325లో నికియా కౌన్సిల్ అరియస్ ను ఖండించి కుమారునికి పూర్తి సమానత్వము, పూర్తి దైవత్వము అపాదించింది.

**Aristotle (అరిస్టాటిల్).** పురాతన గ్రీసులో ఉండిన తత్వవేత్తలలో ఈయన ఒకడు. ఆయన ప్లాటో యొక్క శిష్యుడు, అలెగ్జాండర్ చక్రవర్తి యొక్క గురువు. ఆయన ప్రభావము, ఈ రోజు కూడా అనేక ప్రాంతాల ఆధునిక అధ్యాయనములలోకి వ్యాపించింది. దీనికి కారణము ఆయన పరిశీలన, వర్గీకరణల ద్వారా జ్ఞానాన్ని అభ్యసించడమే. శాస్త్రీయ పద్ధతులలో ఇది ఒక సిద్ధాంతము.

**Autographs (ఆటోగ్రాఫ్స్ (స్వహస్తాక్షరము).** బైబిలు యొక్క అసలు ప్రతులకు ఈ పేరు ఇవ్వబడింది. ఈ అసలు, చేతివ్రాతలు అన్నీ పోయినాయి. కేవలము వాటి చూసివ్రాతలు, వాటి చూసివ్రాతలు మాత్రమే మిగిలాయి. అనేక హీబ్రూ మరియు గ్రీకు చేతివ్రాతల పాఠ్యాంశాలు మరియు పురాతన భాషాంతరాల తేడాలకు ఇదే అధారము.

**Bezae (బెజయే).** క్రీ.శ. ఆరవ శతాబ్దము యొక్క గ్రీకు మరియు లాటన్ చేతివ్రాత ఇది. దీనికి "డి" హోదా ఇవ్వబడింది. ఇందులో సువార్తలు, అపోస్తుల కార్యాలు, కొన్ని మామూలు పత్రికలు ఉన్నాయి. ఇది లేఖరుల పలురకాల కూర్పులు కలిగి ఉన్నట్లు చిత్రీకరించబడింది. ఇది కంగ్ జేమ్స్ వర్షన్ కు ముందు ఉండిన ప్రధాన గ్రీకు చేతివ్రాత పరంపరైన "టెక్టస్ రెసెప్టస్" నిర్మాణానికి ఆధారమైంది.

**Bias (బయాస్, పక్షపాతము).** ఒక అంశము లేక కోణము వైపుగా ఉన్న ఒక బలమైన నిర్ధారణ లేక ఇష్టమును వివరించడానికి ఉపయోగించే పదము ఇది. ఒక ప్రత్యేక అంశాన్ని లేక దృష్టికోణాన్ని గురించి ఉన్న మనస్తత్వాన్ని నిస్పక్షపాతముగా ఉండలేక పోవడము. ఇది ఒక దురభిమానము కలిగిన స్థితి.

**Biblical Authority (బిబ్లికల్ అథారిటీ, బైబిలుపరమైన అధికారము).** ఈ పదము ఎంతో ఒక ప్రత్యేక విధానములో వాడబడింది. అసలు గ్రంధకర్త తన కాలములో ఏమి చెప్పాలనుకొన్నాడు, ఆ సత్యాన్ని మన కాలములో ఎలా అన్వర్తించుకొంటున్నాము అనే విషయాన్ని అర్ధము చేసికొనేట్లు ఈ పదము నిర్వచింపబడింది. మనకున్న ఒకేఒక అధికారిక మార్గదర్శి బైబిలు ఒక్కటే అని చూడడముగా బైబ్లికల్ అథారిటీ నిర్వచించబడింది. అయినా ప్రస్తుత, అక్రమ వ్యాఖ్యాన పరిస్థితులలో ఈ అంశాన్ని చారిత్రక-వ్యాకరణ సిద్ధాంత పద్ధతిలో వ్యాఖ్యానించబడినట్లు దీనిని నేను బైబిలుకే పరిమితము చేస్తున్నాను.

**Canon (కెనోన్, సూత్రము).** వ్రాతలు ఏవైతే ప్రత్యేకించి దైవావేశితము అని విశ్వసిస్తామో దానిని వివరించడానికి ఈ పదము వాడబడింది. ఇది పాత మరియు క్రొత్తనిబంధన, రెండింటి లేఖనాలకు వాడబడింది.

**Christocentric (క్రైస్టోసెంట్రిక్).** యేసు కేంద్రీయతను వివరించడానికి ఈ పదము ఉపయోగపడింది. యేసు బైబిలంతటికి ప్రభువు అనే విధానములో నేను ఈ పదము వాడాను. పాతనిబంధన అతని వైపు చూపింది, ఆయనే దాన్ని గమ్యము యొక్క నెరవేర్పు (చూ. మత్తయి 5:17-48).

**Commentary (కామెంటరీ, వ్యాఖ్యానము).** ఇది ప్రత్యేకించబడ్డ ఒక రకమైన పరిశోధన పుస్తకము. ఇది ఒక బైబిలు పుస్తకము యొక్కసాధారణ సాహిత్య
నేపధ్యాన్ని ఇస్తుంది. ఆ తరువాత పుస్తకములోని ప్రతి భాగము యొక్క అర్ధాన్ని వివరించడానికి ప్రయత్నిస్తుంది. ఈ పుస్తకము సహాయపడుతుంది కానీ ఒకడు తన సొంత ప్రాధమిక అధ్యయనము చేసిన తరువాతే దీనిని వాడుకోవాలి. వ్యాఖ్యాతల వ్యాఖ్యానాలను విమర్శించకుండా ఎప్పటికి స్వీకరించకూడదు. వివిధ రకాల మత సిద్ధాంతాల దృష్టిల నుండి చాలా వ్యాఖ్యానాలను పోల్చిచూడడము మామూలుగా సహాయపడగలదు.

**Concordance (కాన్కర్డెన్స్, అక్షర క్రమంగా ఉండే సూచి).** బైబిలు అధ్యయనానికి ఇది ఒక రకమైన పరిశోధక పనిముట్టు. ఇది పాత మరియు క్రొత్తనిబంధనలో వచ్చిన ప్రతి పదాన్ని పట్టిక చేసింది. ఇది అనేక రకాలుగా ఉపయోగపడుతుంది: (1) ఏదైన ఒక ప్రత్యేక ఇంగ్లీషు పదము వెనుక ఉన్న హీబ్రూ లేక గ్రీకు పదాలను నిర్ణయించడానికి, (2) ఒకే రకమైన గ్రీకు లేక హీబ్రూ పదము ఉపయోగించినప్పుడు వాక్యభాగాన్ని పోల్చుకోవడానికి; (3) విభిన్న గ్రీకు లేక హీబ్రూ పదాలకు ఒకే ఇంగ్లీషు పదము వాడినట్లు చూపడానికి; (4) కొన్ని పుస్తకాలలో లేక గ్రంధకర్తలు విరివిగా వాడిన పదాలను చూపడానికి; (5) బైబిలులో ఒక వాక్యభాగాన్ని ఒకనికి సహాయపడడానికి (చూ. Walter Clark's How to Use New Testament Greek Study Aids (వాల్టర్ క్లార్క్ వ్రాసిన *హౌ టు యూజ్ న్యూ టెస్టమెంట్ గ్రీక్ స్టడీ ఎయిడ్స్*), 54-55 పేజీలు).

**Dead Sea Scrolls (డెడ్ సీ స్క్రోల్స్, మృతసముద్ర చుట్టలు)** 1947లో మృతసముద్ర సమీపములో కనుగొనబడిన హీబ్రూ మరియు అరామిక్ లో వ్రాయబడిన పురాతన పాఠ్యాంశాల వరుసశ్రేణిలను ఇది సూచిస్తున్నది. మొదటి శతాబ్ధపు యూదాతత్వ మతపరమైన లైబ్రరీకి సంబంధించినవి. 60వ. సంవత్స సమయాలలో రోమీయుల ఆక్రమణ, జెలెట్ యుద్దాల ఒత్తిడి ఉన్నపుడు ఈ చుట్టలను సీలు వేసిన మట్టి కుండలలో పెట్టి గహలలో లేక గుంతలలో పెట్టేటట్లు చేసింది. అవి పాలస్తీన మొదటి శతాబ్ధ చరిత్రలను మనము అర్ధము చేసికొనుటకు దోహదపడ్డాయి. అలాగే అవి క్రీ.పూ. యుగ పూర్వ మందుండిన మోషే పాఠ్యాంశాన్ని స్పష్టంగా నిర్ధారించుకొనుటకు సహాయపడ్డాయి. అవి “DSS” అని క్లుప్త హోదాను పొందాయి.

**Deductive (డిడక్టివ్).** ఇది తర్కము లేక యుక్తి పద్ధతి. దీని వలన సాధారణ సిద్ధాంతాల నుండి కారణముల ద్వారా ప్రత్యేక అన్వర్తింపులకు దాటవచ్చు. దీనికి వ్యతిరేకము అనుమేయ తర్కము. ఇది గుర్తించిన ప్రత్యేకతలను ఒక సాధారణ ముగింపు (సూత్రాలు) నకు తీసికొని వెళ్ళుతుంది. శాస్త్రీయ పద్ధతిని ఇది ప్రతిబింబిస్తున్నది.

**Dialectical (డయలెక్టికల్, భాషాసంబంధమైన).** ఇది ఒక తార్కిక పద్ధతి. ఇక్కడ రెండు వ్యతిరేక పదాలు వాడడము వలన ఉద్రిక్తత నెలకొంటుంది. అందువలన ఆలోచించి రెండింటికి మద్యస్త సమాధానాన్ని అలోచించవలసి వస్తుంది. చాలా బైబిలు సిద్ధాంతాలు ఇలాంటి వ్యతిరేక పదాలను కలిగి ఉన్నాయి, ఎన్నుకొనబడడము - సర్వ స్వతంత్ర్యము; భద్రత – నిలకడ; విశ్వాసము – కార్యము; నిర్ణయము – శిష్యరికము; క్రైస్తవ స్వేచ్ఛ – క్రైస్తవ బాధ్యత.

**Diaspora (డయాస్పోర, వలసపోయిన జాతిని గురించిన అధ్యయనము).** ఇది పాలస్తీన యూదులు వాడే సాంకేతిక పదము. ఇది వాగ్దాన భూమి నుండి దూరముగా, బయట నివసిస్తున్న ఇతర యూదులను గురించి చెప్పేటప్పుడు ఈ పదాన్ని వాడుతారు.

**Dynamic equivalent (డైనామిక్ ఈక్వలెంట్).** ఇది బైబిలు తర్జుమా యొక్క సూత్రము. బైబిలు తర్జుమా "పదముకు పదము" నుండి ఒక అవిభవిక్తత సమాచారముగా చూడాలి. ఇక్కడ ప్రతి హీబ్రూ లేక గ్రీకు పదానికి ఒక ఇంగ్లీషు పదము ఇవ్వబడింది. ఇలా "పదబంధము" చేసి అసలు పదాలకు లేక వాక్యాలకు ప్రాముఖ్యతనివ్వకుండా ఆలోచనను తర్జుమా చేయబడింది. ఈ రెండు సూత్రాల మద్యలో "ది డైనామిక్ ఈక్వలెంట్" తీసికొనబడింది. ఇక్కడ అసలు పాఠ్యభాగాన్ని ప్రాముఖ్యముగా తీసికొని, దానిని ఆధునిక వ్యాకరణ మరియు జాతీయ రూపాలలో తర్జుమా చేయబడుతుంది. ఈ విభిన్న తర్జుమాల సూత్రాలను గురించిన ఒక మంచి తర్కము Fee and Stuart's How to Read the Bible For All Its Worth ఫీ మరియు స్టువర్ట్ వ్రాసిన "*హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వొర్త్,* 35 పేజీలో కనుగొనగలము. అలాగే రాబర్టు బ్రచ్చర్స్ యొక్క TEV పరిచయ భాగములో కూడా ఇది ఉంది.

**Eclectic** (ఎక్లిక్టిక్, విమర్శచేసే). పాఠ్యాంశాల విమర్శకు సంబంధించి ఈ పదాన్ని వాడబడింది. అసలు వ్రాత ప్రతులను గ్రహించడానికి గ్రీకు చేతివ్రాతలలో చదవడానికి అంశాలను ఎన్నుకొనే ప్రక్రియను ఇది సూచిస్తున్నది. అసలు దానిని పొందడానికి ఒక తరగతికి సంబంధించిన గ్రీకు చేతివ్రాతల దృష్టిని ఇది నిరాకరిస్తుంది.

**Eisegesis (ఇసెజెసిస్).** ఇది వ్యాఖ్యానానికి వ్యతిరేక పదము. ఒకవేళ అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశ్యానికి వ్యాఖ్యానము "తప్పుదారి" అయితే ఈ పదము ఒక విభిన్న అలోచనను లేక అభిప్రాయాన్ని "లోనికి నడిపించడము" అని ఈ పదము సూచిస్తుంది.

**Etymology (ఇటిమోలజీ, శబ్దలక్షణము).** ఒక పదము యొక్క అసలు అర్థాన్ని గ్రహించుటకు పదాల అధ్యయాన్ని ఇది సూచిస్తుంది. పద మూలక అర్థము నుండి ప్రత్యేక ఉపయోగాలను సుళువుగా గుర్తించవచ్చు. వ్యాఖ్యానములో ఒక పదము యొక్క ప్రతిపదార్థాలు పైన తప్ప ఇటిమోలజీ ప్రధాన గురి కాదు,

**Exegesis (ఇక్సెజెసిస్, వ్యాఖ్యానము).** ఒక విశేషమైన వాక్యాన్ని వ్యాఖ్యానించే ప్రక్రియలో ఇది ఒక సాంకేతిక పదము. అసలు గ్రంధకర్త యొక్క ఉద్ధేశ్యాన్ని చారిత్రిక, సాహిత్య, ప్రతిపదార్థాల వెలుగులో అర్థముచేసికొనడానికి "నడిపించుట" (పాఠ్యభాగము) అనే అర్థాన్ని ఇది ఇస్తున్నది.

**Genre (జన్రే, సాహిత్య రకాలు).** ఇది విభిన్న రకాల సాహిత్యాలను తెలిపే ఒక ఫ్రెంచి పదము. ఈ పదము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఒకే లక్షణాలు ఉన్న సాహిత్య రూపకాల భాగాలను వర్గాకరించడము: చారిత్రిక వృత్తాంతము, పద్యాలు, సామెతలు, కాండ సంబంధితము మరియు ధర్మశాస్త్ర ఏర్పాటు.

**Gnosticism (నోస్టిజమ్, జ్ఞాన సంబంధమైన). మత భ్రష్టతకు సంబంధించిన మన జ్ఞానములోని ఎక్కువ భాగము** రెండవ శతాబ్దములోని ఈ Gnostic వ్రాతల ద్వారా వచ్చింది. అయినా, ఈ ఆలోచనలు మొదటి శతాబ్దములోనే ప్రారంభమైనాయి (అంతకంటే ముందే).

కొంతమంది చెప్పిన ప్రకారము రెండవ శతాబ్దములోని వాలంటియన్ మరియు సెరింథియన్ యోగవాద సిద్ధాంతాలు: (1) కాయము మరియు ఆత్మ పరస్పర-నిత్యాలు (ఒక తర్కభేద ద్వంద్వవాదము). కాయము చెడ్డది, ఆత్మ మంచిది. ఆత్మ అయిన దేవుడు చెడ్డదైన కాయమును ఒక తీరుకు ప్రత్యక్షముగా పాల్గొని తీసికొని రాలేడు; (2) దేవునికి, కాయానికి మధ్య ప్రసరణలు (*ఈయన్స్* లేక దైవదూత స్థాయిలు) ఉన్నాయి. పాతనిబంధన యొక్క యెహోవా కడవరి మరియు అన్నిటి తరువాత ఉన్న దేవుడు. ఈయనే విశ్వాన్ని (*kosmos కాస్మోస్*) నిర్మించాడు; (3) యెహోవా వలె యేసు కూడా ఒక ప్రసరణ, అయితే ప్రమాణ స్థాయిలో అధికుడు, సత్య దేవునికి సమీపస్తుడు. కొందరు ఆయనను అత్యంత హెచ్చు స్థాయిలో ఉంచారు గాని ఆయన దేవుని కంటే తక్కువ వాడు, ఖచ్చితంగా మానవ అవతారము కాదు (చూ. యోహాను 1:14). కాయము చెడ్డది కనుక, కాయాన్ని ధరించి యేసు దైవత్వంలో ఉండలేడు. మానవునిలాగా ఆయన కనిపించాడు అయితే నిజానికి ఆయన ఒక ఆత్మ (చూ. I యోహాను 1:1-3; 4:1-6); (4) యేసు నందు విశ్వాసము ఉంచడము ప్లస్ ప్రత్యేక జ్ఞానము ద్వారా రక్షణ పొందవచ్చు. ఈ జ్ఞానము ప్రత్యేకించ బడిన కొంత మందికి మాత్రమే తెలియబడింది. పరలోకపు మండలాల ద్వారా వెళ్ళడానికి ఈ జ్ఞానము (పాస్ వోర్డ్స్) అవసరము. దేవుని చేరుకోవడానికి యూదాతత్వశాస్త్రము కూడా అవసరము.

యోగవాద అబద్ధ బోధకులు రెండు వ్యతిరేక నైతిక పద్ధతు ఉన్నాయని వాదించారు: (1) కొంతమంది అభిప్రాయము ప్రకారము జీవన శైలికి, రక్షణకు సంబంధమే లేదు. రక్షణ మరియు ఆధ్యాత్మికత రెండు కూడా దేవదూతల గణము (*eons యాయన్స్*) మరియు రహస్య జ్ఞానము (పాస్ వోర్డ్స్)తో చుట్టబడి ఉంటాయని వారి ఉద్దేశ్యము; లేక (2) మరి కొంతమంది ఉద్దేశ్యములో రక్షణ పొందటానికి జీవన శైలి కీలకము. నిజమైన ఆత్మస్వరూపమునకు సన్యాసిక జీవన శైలే ఒక ఋజువు అని ఉద్ఘాటించారు.

**Hermeneutics (హెర్మేనెటిక్స్, అధికార పత్రార అర్థాన్ని వివరించే).** వ్యాఖ్యానము నడిపించే సూత్రాలకు ఇది ఒక సాంకేతిక పదము. ఇది ఉంచబడిని విశేషమైన మార్గదర్శకాలు మరియు ఒక కళ/తలాంతు రెండూ అయి ఉంది. బైబిలుపరంగా, లేక పరిశుద్ధత పరంగా, హెర్మేనెటిక్స్ సహజంగా రెండు వర్గాలుగా విభజింపబడింది: సాధారణ సిద్ధాంతాలు మరియు ప్రత్యేక సిద్ధాంతాలు. బైబిలులో ఉన్న విభిన్న రకాల సాహిత్యాలకు ఇది సంబంధించి ఉన్నాయి. ప్రతి విభిన్న రకము (సాహిత్యరకము)కు దాని సొంత మార్గదర్శకాలు కలిగి ఉంది అయితే వ్యాఖ్యానానికి కొన్ని సాధారణ ఊహలను, పద్ధతులను కూడా అందిస్తుంది.

**Higher Criticism (హైయర్ క్రిటిసిజమ్, ఉన్నత విమర్శ).** బైబిలు పరమైన వ్యాఖ్యానానికి ఇది ఒక పద్ధతి. ఇది ఒక ప్రత్యేకమైన బైబిలు పుస్తకము యొక్క చారిత్రిక వాతావరణము మరియు నిర్మాణము మీద గురి ఉంచుతుంది.

**Idiom (ఇడియమ్, జాతీయము).** ఈ పదము విభిన్న ఆచారాలలో ఉన్న వచనాలకు ఉపయోగించబడింది. వ్యక్తిగత పదాల సాధారణ అర్థాలతో సంబంధము లేకుడా ఇవి ఒక ప్రత్యేక అర్థానిస్తాయి. కొన్ని ఆధునిక ఉదాహరణలు: "అది భయంకరమైన మంచిది" లేక "నన్ను చంపేయి". బైబిలులో కూడా ఇలాంటి వచనాలు ఉన్నాయి.

**Illumination (ఇల్యూమినేషన్, వెలిగించుట).** దేవుడు మానవులతో మాట్లాడాడు అని చెప్పడానికి ఈ పేరు ఇవ్వబడింది. సహజముగా ఈ భావాన్ని మూడు పదాలలో తెలియపరచబడ్డాయి: (1) బయలుపాటు - దేవుడు మానవ చరిత్రలో పనిచేశాడు; (2) దైవావేశితము – మానవుల కొరకు నమోదు చేయడానికి ప్రత్యేకమైన కొంతమంది మనుష్యులను ఎన్నుకొని తన కార్యాలు మరియు వాటి అర్థాలకు సరియైన వ్యాఖానాలను అనుగ్రహించాడు; (3) వెలుగు – తన స్వ-రహస్య బయలుపాటును మనుష్యులు అర్థము చేసికొనుటకు సహాయముగా తన ఆత్మను అనుగ్రహించాడు.

**Inductive (ఇండక్టివ్, అనుమేయమైన).** ఇది ఒక తర్కము లేక ఆలోచన పద్ధతి. విభాగాలన్నిటి నుండి ఒక ముగింపు భావానికి రావడాన్ని ఇది సూచిస్తుంది. ఇది ఆధునిక శాస్త్రములో అశాస్త్రీయ విధానము. ప్రధానముగా ఇది అరిస్టాటిల్ ను అనుసరిస్తుంది.

**Interlinear (ఇంటర్ లైనర్).** ఇది ఒక రకమైన పరిశోధక ఉపకరణము. దీని ద్వారా బైబిలు పరమైన బాషను చదివి, అర్థము చేసికొనలేని వారు, వాటి అర్థాలను, నిర్మాణాలను ఆలోచింప గలరు. అసలు బైబిలు బాష క్రిందనే పదానికి పదము స్థాయిలో ఇంగ్రీషు తర్జుమా ఉంచుతుంది. ఈ ఉపకరణము, "విభజింపబడిని పదకోశము" కలిగి ఉంటుంది. ఇది హీబ్రూ, గ్రీకు బాషలకు నిర్మాణాలు మరియు ప్రధాన నిర్వచనాలను ఇస్తుంది.

**Inspiration (ఇన్స్పిరేషన్, దైవావేశితము).** దేవుడు తన ప్రకటనను ఖండతముగా, స్పష్టముగా మానవుల కొరకు బైబిలు గ్రంధకర్తలను నడిపించి నమోదు చేయడానికి ఆయన మాట్లాడిన విధానమిది. పూర్తి భావము మూడు పదాలలో తెలియపరచబడ్డాయి: (1) బయలుపాటు - దేవుడు మానవ చరిత్రలో పనిచేశాడు; (2) దైవావేశితము –మానవుల కొరకు నమోదు చేయడానికి ప్రత్యేకమైన కొంతమంది మనుష్యులను ఎన్నుకొని తన కార్యాలు మరియు వాటి అర్థాలకు సరియైన వ్యాఖానాలను అనుగ్రహించాడు; (3) వెలుగు – తన స్వ-రహస్య బయలుపాటును మనుష్యులు అర్థము చేసికొనుటకు సహాయముగా తన ఆత్మను అనుగ్రహించాడు.

**Language of description.** ఇది పాతనిబంధన వ్రాయబడినట్ల జాతీయపదాలతో సంబంధము కలిగి ఉంది. ఇది మన పంచేంద్రియాల వలె కనిపిస్తున్న మన ప్రపంచాన్ని విధానాన్ని తెలియజేస్తుంది. ఇది శాస్త్రీయ తర్కణ కాదు, ఆ ఉద్దేశ్యము కాదు.

**Legalism (లీగలిజమ్, శాస్త్రీయత).** నిబంధనలు లేక ఆచారాలను అధికంగా చిత్రీకరించి ఉద్ఘాటించే ప్రవర్తన ఇది. దేవుని చేత అంగీకారము పొందే ఉద్దేశ్యముతో మానవ నియమాల ప్రదర్శలపై ఆధారపడుటను ఇది సూచిస్తుంది. సంబంధాలను తగ్గించి, ప్రదర్శనలను పైకెత్తుతుంది. పరిశుద్ధ దేవునికి మరియు పాపులైన మానవులకు ఒడంబడిక సంబంధాలలో రెండూ విధానాలు ముఖ్యమే.

**Literal (లిటరల్, మాటకు మాటగా ఉండే).** పాఠ్యభాగాల-కేంద్రీయత మరియు అంతియోక నుండి వచ్చిన అదికారపత్రాల అర్థాన్ని వివరించి చెప్పే చారిత్రాత్మక పద్ధతికి ఇది మరొక పేరు. అంటే వ్యాఖ్యానము ఉపమానాల భాషతో ఉన్నప్పటికి, మానవ భాషలో సర్వసాధారణముగా, అందరికి తెలిసిన అర్థాలతో ఉండాలని దీని అర్థము.

**Literary genre (లిటరరీ జన్రే, సాహిత్య రకాలు).** పద్యకావ్యము లేక చారిత్రిక వృత్తాంతము లాంటి మానవ సంభాషణలో ఉన్న వివిధ రూపకాలను ఇది సూచిస్తున్నది. ప్రతి సాహిత్య రకానికి అధికార పత్రాలను వివరించుటలో వారి వారి సొంత పద్ధతులు ఉంటాయి. దానితో పాటు ప్రతి వ్రాయబడిన సాహిత్యానికి సాధారణ సూత్రాలు కూడా ఇవి కలిగి ఉంటాయి.

**Literary unit** (లిటరరీ యూనిట్, సాహిత్య భాగము). బైబిలు పుస్తకములో ప్రధాన ఆలోచన విభాగాలను ఇది సూచిస్తుంది. ఈ ఆలోచన భావాలను వాక్యాలుగా, పేరాగ్రాఫ్లగా లేక అధ్యాయాలుగా చేసికొనవచ్చు. ఇది ముఖ్య అంశముతో కలిసిన ఒక స్వయం-సమృద్ధి బాగము.

**Lower criticism (లోయర్ క్రిటిసిజమ్, దిగువ విమర్శ).** "పాఠ్యాంశ విమర్శ" చూడుము.

**Manuscript (మాన్యుస్క్రిప్ట్, చేతవాత).** ఈ పదము గ్రీకు క్రొత్తనిబంధన యొక్క విభిన్న కాపీలకు సంబంధించినది. సహజముగా అవి విభిన్న రకాలుగా ఈ క్రింది వాటిని బట్టి విభజింపబడ్డాయి (1) ఏ పదార్థము మీద అవి వ్రాయబడ్డాయి (పత్రాలు, చర్మము), లేక (2) వ్రాసిన నిర్మాణ పద్ధతి (అన్ని పెద్ద అక్షరాలు లేక కలిపివ్రాత). ఇది "MS" (ఏకవచనము) లేక MSS (బహువచనము) లతో పొట్టి (అబ్రివేషన్) చేయబడింది.

**Masoretic Text (మాసోరెటిక్ టెక్స్ట్).** ఇది తొమ్మిదవ శతాబ్దములోని పాతనిబంధన హీబ్రూ చేతివ్రాతలను సూచించుచున్నది. దీనిని యూదా పండితులు తరతరాలుగా వ్రాశారు. ఇందులో అచ్చుల పాయింట్లు, ఇతర పాఠ్య నోట్స్ ఉన్నాయి. మన ఇంగ్లీషు పాతనిబంధనకు ప్రధాన పాఠ్యాన్ని ఇది రూపొందించింది. హీబ్రూ MSS చేత దీని అంశము చారిత్రాత్మకంగా, ముఖ్యముగా మృతసముద్రము నుండి బయటపడిన యెషయా రూఢిచేయబడింది. ఇది "MT" ఎమ్ టి" గా అబ్రివేట్ (పొట్టి) చేయబడింది.

**Metonymy (మెటోనిమి, ఉత్ప్రేక్ష).** ఇది ఒక అలంకారము. ఒక దానిలో కలిసి ఉన్న పదార్థము లేక విషయమును బట్టి దానికి పేరు పెట్టడము. ఉదహరణగా "పాత్ర మరుగుతూ ఉన్నది" నిజానికి దీని అర్థము "పాత్రలోని నీరు మరుగతూ ఉన్నది" అని.

**Muratorian Fragments (మురటోరియస్ ఫ్రాగ్మెన్ట్స్).** ఇది క్రొత్తనిబంధన యొక్క నియమానుగుణ పుస్తకముల జాబితా. క్రీ.శ. 200 సంవత్సరాలకు ముందు ఇది రోములో వ్రాయబడింది. ప్రొటెస్టంట్ల క్రొ.ని.లో ఉన్నట్లే ఇది ఇరవై ఏడు పుస్తకాలను ఇచ్చింది. ఇది నాల్గవ శతాబ్దములోని ప్రధాన సంఘ కౌన్సిల్ కంటే ముందు రోమా సామ్రాజ్యములోని విభిన్న ప్రాంతాలలో ఉండిన విభిన్న సంఘాలు "క్రీయాశీకము"గా దీనిని సమకూర్చుకొని ఉండినట్లు స్పష్టముగా ఇది తెలియజేస్తున్నది.

**Natural revelation (నాచురల్ రెవెలేషన్, సహజ బయలుపాటు).** మానవుని దేవుని స్వయం-రహస్యబయలుపాటు వర్గాలలో ఇది ఒకటి. ఇందులో సహజ క్రమము (రోమా 1:19-20) మరియు నీతి మనస్సాక్షి (రోమా 2:14-15) కలిసి ఉంది. ఇది కీర్త. 19:1-6 మరియు రోమా 1-2 లను మాట్లాడింది. ఇది బైబిలులోని దేవుని ప్రత్యేక స్వయం-రహస్య ప్రకటన అయిన ప్రత్యేక బయలుపాటు మరియు నజరేయుడైన యేసులో ఉన్న ఉన్నత్తానికి విభిన్నమైనది.

ఈ మత సిద్ధాంత వర్గము క్రైస్తవ శాస్త్రవేతల "పాతభూమి" సత్యాగ్రహము చేత తిరిగి ఉద్ఘాటించబడింది (ఉ.దా., హ్యూగ్ రోస్ వ్రాతలు). వారు ఈ వర్గాన్ని సత్యమంతా దేవుని సత్యమే అని ఉద్ఘాటించడానికి ఉపయోగిస్తారు. దేవుని గురించి జ్ఞానానికి ప్రకృతి ఒక తెరిచిన తలుపు. ఇది ప్రత్యేక బయలుపాటుకు (బైబిలు) భిన్నమైనది. ప్రకృతి క్రమాన్ని ఆధునికి శాస్త్రము పరిశోధన చేయడానికి స్వేచ్ఛ కలిగించింది. నా అభిప్రాయములో ఆధునిక శాస్త్రీయ ప్రాశ్చాత్య ప్రపంచానికి సాక్ష్యమివ్వడానికి ఇది ఒక అద్భుత అవకాశము.

**Nestorianism (నెస్టోరియానిజమ్).** ఐదవ శతాబ్దములో నెస్టోరియస్ కాన్స్టంటినోపోల్ కు చక్రవర్తిగా ఉండేవాడు. ఆయన సిరియాలోని అంతికయొపయలో శిక్షణ పొంది, యేసుకు రెండు స్వభావములు ఉన్నాయని, ఒకటి పూర్తి మానవుడు మరొకటి పూర్తి దైవమని ఉద్ఘాటించాడు. ఈ దృక్పధము అలెగ్జాండ్రియ దృక్పధమైన సాంప్రదాయ స్వభావ కోణము నుండి వేరుచేసింది. నెస్టోరియస్ యొక్క

ముఖ్య పట్టింపు మరియకు ఇచ్చిన పేరు "దేవుని తల్లి" అన్న దాని గురించి. నెస్టోరియస్ అలెగ్జాండ్రియ వాడైన సిరిల్ చేత వ్యతిరేకించబడ్డాడు. అంతియొకయ చారిత్రిక-వ్యాకరణ-పాఠ్యాంశాల బైబిలు వ్యాఖ్యానముకు ముఖ్యపట్టణము కాగా, అలెగ్జాండ్రియ నాలుగింతల (రూపకముగా ఉండే) వ్యాఖ్యాన పాఠశాలకు ముఖ్య పట్టణము. నెటోరియస్ బేశుగా ఆఫీసు నుండి తొలగించబడి, బహిష్కరించబడ్డాడు.

**Original author (ఒరిజిన్ ఆథర్, అసలు గ్రంధకర్త).** ఇది లేఖనముల మొదటి గ్రంధకర్త/రచయితను సూచిస్తున్నది.

**Papyri (పెపైరి, పత్రము).** ఐగుప్తు నుండి తీసికొని రాబడిన వ్రాయడానిక ఒక రకమైన మూల వస్తువు. ఇది నది రెల్లుల నుండి తయారు చేయబడింది. మన గ్రీకు క్రొత్తనిబంధన పురాతన కాపీలు దీన మీదనే వ్రాయబడినది.

**Parallel passage (పారలల్ పాసేజస్, సమాంతర వ్యాక్యభాగాలు)** బైబిలు మొత్తము దేవుని చేత ఇవ్వబడిందని చెప్పడానకి అవి అంశము యొక్క భాగాలు, కాబట్టి బైబిలు తనకు తానే మంచి వ్యాఖ్యానకుడు, అందులోని సత్య విబేధాలను కూడా అదే సరిచేసికొంటుంది. ఒకడు అస్పష్టమైన లేక విశదముకాని వ్యాక్యభాగాలను వ్యాఖ్యానించడానికి ఇదే సహాయపడుతుంది. అదేవిధంగా అది ఇవ్వబడిన అంశానికి సంబంధించిన స్పష్టమైన వాక్యభాగాన్ని, అలాగే ఇవ్వబడిన అంశానికి లేఖనాల దృష్టిని కూడా ఇస్తుంది.

**Paraphrase (పేరాఫ్రేజ్, అభిప్రాయ వివరణము).** బైబిలు తర్జుమా యొక్క సిద్ధాంతానికి ఇవ్వబడిన పేరు ఇది. బైబిలు తర్జుమా "పదముకు పదము" నుండి ఒక అవిభవిక్తత సమాచారముగా చూడాలి. ఇక్కడ ప్రతి హీబ్రూ లేక గ్రీకు పదానికి ఒక ఇంగ్లీషు పదము ఇవ్వబడింది. ఇలా "అభిప్రాయ వివరణము" చేసి అసలు పదాలకు లేక వాక్యాలకు ప్రాముఖ్యతనివ్వకుండా ఆలోచనను తర్జుమా చేయబడింది. ఈ రెండు సూత్రాల మధ్యలో "ది డైనామిక్ ఈక్వలెంట్" తీసికొనబడింది. ఇక్కడ అసలు పాఠ్యభాగాన్ని ప్రాముఖ్యముగా తీసికొని, దానిని ఆధునిక వ్యాకరణ మరియు జాతీయ రూపాలలో తర్జుమా చేయబడుతుంది. ఈ విభిన్న తర్జుమాల సూత్రాలను గురించిన ఒక మంచి తర్కము Fee and Stuart's How to Read the Bible For All Its Worth (ఫీ మరియు స్టువర్ట్ వ్రాసిన "*హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్*), 35 పేజీలో కనుగొనగలము.

**Paragraph (పేరాగ్రాఫ్).** గద్యభాగములో ఇది ఒక ప్రధాన వ్యాఖ్యాన సాహిత్య భాగము. ఇది ఒక మధ్యస్థమైన ఆలోచన, దాని కొనసాగింపు ఉంటుంది. మనము ఈ ప్రధాన ఉద్ఘాటనలో నిలిచి ఉంటే, చిన్న వాటికి ప్రాముఖ్యతను ఇవ్వము లేక అసలు గ్రంధకర్త యొక్క ఉద్ధేశ్యాని పోగొట్టుకొనము.

**Parochialism (పారొచియాలిజమ్, సంకుచిత్వము).** ఇది ఒక ప్రాంతీయ మతసిద్ధాంత/ఆచార నిర్మాణానిక కట్టుబడిన పక్షపాత ధోరణికి సంబంధించినది. బైబిలుపరమైన సత్యాన్ని లేక దాని అన్వయింపునకు అవసరమైన సహజ ఆచారాలను ఇది గుర్తించలేదు.

**Paradox (పేరడాక్స్, అసంబంధితము).** చూడాడానికి సత్యాలు ఒకదానితో ఒకటి పరస్పరము విభేదించుకొంటున్నట్లు కనిపించినా, అవి ఒకదానితో ఒకటి ఒత్తిడిగా ఉన్నా, రెండూ కూడా సత్యాలే అయిఉన్నవాటిని ఇది సూచిస్తుంది. చాలా బైబిలు సత్యాలు వైరుధ్య జతులుగా (లేక తార్కికముగా) ప్రదర్శించబడ్డాయి. బైబిలు సత్యాలు వేరు వేరుగా ఉన్న నక్షత్రాలు కావు, ఒక్కటిగా సమకూడి రూపొందించబడి ఉన్న నక్షత్రమండలము.

**Plato (ప్లేటో).** ఆయన పురాతన గ్రీసు పండితులలో ఒకడు. ఆయన వేదాంతము, అలెగ్జాండ్రియ, ఐగుప్తు, ఆ తరువాత అగస్టిన్ ప్రాంతాల వేదాంత పండితుల ద్వారా ఆది సంఘాలు ఎక్కువగా ప్రభావితము కాబడ్డాయి. భూమి మీద ఉన్నదంగా భ్రాంతి మూలకమని, ఆత్మసంబంధ ఆదిమూలమని నిర్ణయించాడు. మత వేదాంతులు ఆ తరువాత ప్లేటో యొక్క "నిర్మాణాలు/భావాలు"ను ఆధ్యాత్మిక పరిధిలోకి సమపరిచారు.

**Presupposition (ప్రీసపోజిషన్, ముందుగా యెంచడము).** ఒక విషయముపై మనకున్న ముందు ఊహను ఇది సూచిస్తున్నది. తరచుగా మనము లేఖనాలు తెలియజేయక మునుపే మనము విషయాల పట్ల అభిప్రాయాలను లేక తీర్పులను రూపొందించుకొంటు ఉంటాము. ఈ ముందుగా యెంచడమనేది కూడా ఒక పక్షపాతధోరణి, ఒక కారణము *priori* బట్టి కార్యాన్ని ఊహించడము, ఒక ఊహ లేక ఒక పూర్వార్థము.

**Proof-texting. (ప్రూఫ్-టెక్స్టింగ్).** లేఖనాన్ని వాఖ్యానించడానికి దీని తరువాత ఉన్నసందర్భాన్ని సంబంధాన్ని లేక నిడివిగా ఉన్న సాహిత్య భాగము యొక్క సందర్భాన్ని పటించుకొనకుండా, ఒక వాక్యాన్ని సూచించే ప్రక్రియ ఇది. ఇలా చేయుటవలన అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశ్యాన్నిలోని వాక్యాలు తప్పిపోతాయి, బైబిలు అధికారాన్ని కాకుండా వ్యక్తిగత అభిప్రాయాలను ఋజువు చేసికొనే ప్రయత్నమే అవుతుంది.

**Rabbinical Judaism (రాబినికల్ జూడియానిజమ్, రబ్బీలయూదాతత్వము).** యూదా ప్రజలు ఈ స్థాయి జీవన శైలిని బబిలోను బహిష్కరణలో ప్రారంభించారు (క్రీ. పూ. 586-538). యాజకుల, దేవాలయ ప్రభావము తొలగించినప్పుడు, ప్రాంతీయ సమాజమందిరాలపై యూదుల జీవితాలు గురి పెట్టాయి. ఈ యూదా ఆచార, సహవాస, ఆరాధన, బైబిలు అధ్యయనాల ప్రాంతీయ కేంద్రాలు జాతీయ మత జీవితాలపై గురి ఉంచాయి. యేసు కాలములో ఈ "లేఖకుల మతము" ఆ యాజకులకు సమానముగా ఉండేది. క్రీ.శ. 70 సంవత్సరములో యెరూషలేము పడగొట్టబడినప్పుడు, లేఖకుల ఆకృతి పరిసయ్యులచే నియంత్రించబడింది, యూదుల మత జీవిత దశలు ఆధీనపరుచుకొన బడ్డాయి. వంశపారంపర (ఒరల్ ట్రెడిషన్) ఆచారాలు (తల్మాడ్) వివరించినట్లు తోరా యొక్క క్రియాత్మక, న్యాయసంబంధిత వ్యాఖ్యాలచే సూచించబడ్డాయి.

**Revelation (రెవలేషన్, ప్రకటన).** దేవుడు తన ప్రకటనను ఖండతముగా, స్పష్టముగా మానవుల కొరకు బైబిలు గ్రంధకర్తలను నడిపించి నమోదు చేయడానికి ఆయన మాట్లాడిన విధానమిది. పూర్తి భావము మూడు పదాలలో తెలియపరచబడ్డాయి: (1) బయలుపాటు - దేవుడు మానవ చరిత్రలో పనిచేశాడు; (2) దైవావేశితము –మానవుల కొరకు నమోదు చేయడానికి ప్రత్యేకమైన కొంతమంది మనుష్యులను ఎన్నుకొని తన కార్యాలు మరియు వాటి అర్థాలకు సరియైన వ్యాఖానాలను అనుగ్రహించాడు; (3) వెలుగు – తన స్వ-రహస్య బయలుపాటును మనుష్యులు అర్థము చేసికొనుటకు సహాయముగా తన ఆత్మను అనుగ్రహించాడు.

**Semantic field (సెమాంటిక్ ఫీల్డ్, అర్థసంబంధి).** ఒక పదానికి సంబంధించిన మొత్తము అర్థాలను ఇది సూచిస్తున్నది. ఇది ముఖ్యముగా విభిన్న సందర్భాలలో ఒక పదానికి ఉన్న విభిన్న సహజార్థాలు.

**Septuagint (సప్ట్యూయజింట్, బైబిలు యొక్క ప్రాచీన భాషాంతరము).** హీబ్రూ పాతనిబంధనకు చేసిన గ్రీకు తర్జుమాకు ఇవ్వబడిన పేరు ఇది. వంశపారంపర్యము ప్రకారము ఇది ఐగుప్తులో ఉన్న అలెగ్జాండ్రిక లైబ్రరీ కొరకు ఇది డెబ్బది రోజులలో డెబ్బది యూదా పండితులుచే వ్రాయబడింది. చెప్పబడిన కాలము దాదాపు క్రీ.పూ. 250. (నిజానికి ఇది వ్రాసి పూర్తి చేయడానికి ఒక వంద సంత్సరములు పడుతుంది). ఈ తర్జుమా ప్రాముఖ్యమైనది ఎందుకంటే (1) మాసోరెటిక్ హీబ్రూ పాఠ్యాని పోల్చుకొనుటకు ఇది

పురాతన పర్యాన్ని ఇచింది; (2) క్రీ.పూ. మూడు, రెండు శతాబ్దములోని యూదుల వ్యాఖ్యాన స్థితిని చూపుతుంది; (3) క్రీస్తును నిరాకరించడానికి ముందు ఉండిన యూదుల మెసియానిక్ అవగాహనను ఇస్తున్నది. దీని అబ్రియేషన్ (పొట్టి పదము) "LXX."

**Sinaiticus (సినాయిటికస్).** ఇది క్రీ.శ. నాల్గవ శతాబ్దములోని గ్రీకు చేతివ్రాత. ఇది జర్మనీ పరిశోధకుడు టిచెన్ డోర్ఫ్ చే కనుగొనబడింది. సీనాయి పర్వత సాంప్రదాయ స్థలములోని జబెల్ మూసా పైన ఉన్న కాథిరిన్ మోనస్టరీలో ఇది దొరికింది. హీబ్రూ భాష మొదటి అక్షరము అని పిలువబడే "*aleph*" (א) అనే హోదా దీనికి ఇవ్వబడింది. ఇందులో పాత మరియు క్రొత్తనిబంధల మొత్తము ఉంది. ఇది మనకున్న అతి ప్రాచీన MSS ప్రతి.

**Spiritualizing (స్పిరిట్యులైజింగ్).** ఇది ఒక వాక్యభాగ చారిత్రిక మరియు సాహిత్య సందర్భాలను తీసివేసే ఆలోచనతో ఉండే రూపకముతో ఉండే పర్యాయపదము ఇది. వేరొక ప్రాతిపదిక ఆధారముతో వ్యాఖ్యానిస్తుంది.

**Synonymous (సినోనిమస్, పర్యాయపదము).** ఖండితమైన లేక దాదాపు అలాంటి అర్థమే ఉన్న పదాలను ఇది సూచిస్తున్నది (ఏ రెండు పదాలకు వాస్తవానికి పూర్తి సమాంతర అర్థము ఉండక పోయినప్పటికి). అర్థము పోకుండా మరీ దగ్గర సంబంధము కలిగిన పదాలను ఒక వాక్యములో ఒకదాని స్థానములో మరొక వాడచ్చు. హీబ్రూ పద్య సమాంతరాలలో ఉన్న మూడింటిలో ఏదైనా వాడచ్చు. ఈ విధానములో ఇది పద్యాభాగములో ఒకే అర్థాన్నిచ్చే రెండు వరుసలను సూచిస్తున్నది (చూ. కీర్త. 103:3).

**Syntax (వాక్య పదక్రమము).** వాక్యము యొక్క నిర్మాణమును సూచించే గ్రీకు పదము ఇది. ఒక పూర్తి ఆలోచనను ఇవ్వడానికి పదములోని భాగాలను సమకూర్చే విధానానికి ఇది సంబంధించి ఉంది.

**Synthetical (సింథెటికల్, సంధిగా ఉంటున్న).** హీబ్రూ పద్యబాగములో ఉన్న రకాలకు సంబంధించిన మూడు పదాలలో ఇది ఒక పదము. ఈ పదము పద్యభాగ వరుసలలో పమీకరణ భావముతో ఒకదానిపై మరొకదానిని నిర్మించే దాన్ని గురించి ఈ పదము మాట్లాడుచున్నది. ఇది కొన్ని సార్లు "క్లైమేట్" అని పిలువబడుచున్నది (చూ. కీర్త. 19:7-9).

**Systematic theology (సిస్టమేటిక్ థియోలజీ).** ఇది వ్యాఖ్యానములో ఒక స్థాయి. బైబిలు సత్యాలను ఒక ఏకీకృత మరియు తర్కాను గుణములో సంబంధ పరచుటకు ఇది ప్రయత్నిస్తుంది. ఇది కేవలము చారిత్రకము కంటే ఎక్కువ తర్కముగా క్రైస్తవ మతసిద్ధాంతాలను వర్గీకరణ చేస్తుంది (దేవుడు, మానవుడు, పాపము, రక్షణ మొII).

**Talmud (తల్మాడ్).** యూదా పరంపర సాంప్రదాయాల సాంకేతికాలకు ఉన్న పేరు ఇది. దీనిని మోషేకు దేవుడు సీనాయి పర్వతము మీద నోటి మాటల ద్వారా ఇచ్చాడని యూదులు నమ్ముతారు. వాస్తవానికి ఇది సంత్సరాలుగా యూదా బోధకుల ద్వారా వచ్చిన సమూహ వివేకము అన్నట్లు కనిపిస్తున్నది. తల్మాడులో రెండు విభిన్న భాషాంతరాలు ఉన్నాయి: బబులోను వారిది మరియు పూర్తిగాని పాలస్తీనా వారిదైన. చిన్నది.

**Textual criticism (టెక్స్యువల్ క్రిటిసిజమ్, పాఠ్యాంశ విమర్శ).** బైబిలు యొక్క చేతివ్రాత ప్రతులను అధ్యయనము ఇది. పాఠ్యాంశ విమర్శ అవసరము ఎందుకంటే అపలు ప్రతులు లేవు, ఉన్న కాపీలు ఒకదానికొకటి భిన్నముగా ఉన్నాయి. దీని వలన తేడాలను వివరించి, పాత మరియు క్రొత్తనిబంధనల సొంత చేతివ్రాతల అసలు పదాల (ఎంత వీలైతే అంత దగ్గరకు)కు చేరుకొనే ప్రయత్నము చేయడము. దీనిని తరచూ "దిగువ విమర్శ" అంటారు.

**Textus Receptus (టెక్టస్ రెసెప్టస్).** క్రీ.శ. 1633లో గ్రీకు క్రొ.ని. ఎలిజెవిర్ యొక్క ముద్రణలో ఈ హోదా అబివృద్ధి చెందింది. ముఖ్యముగా ఇది ఒక గ్రీకు పా.ని. రూపకము. ఇధి గ్రీకు చేతివ్రాతలు మరియు Erasmus ఎరాస్మస్ యొక్క లాటిన్ భాషాంతరాల (1510-1535), Stephanus స్టీఫెనస్ (1546-1559), Elzevir ఎల్జివిర్ (1624-1678) నుండి అభివృద్ధి చెందింది. A. T. Robertson says (ఎ. టి. రాబర్టుసన్ An Introduction to the Textual Criticism of the New Testament *యాన్ ఇంట్రొడక్షన్ టు ది టెక్స్చుయల్ క్రిటిసిజమ్ ఆఫ్ ది న్యూ టెస్టమెంట్*, పే. 27, లో ఇలా అన్నాడు "బైజాన్టిన్ పాఠ్యము క్రియాశీలకముగా టెక్టస్ రెసెప్టస్". బైజాన్టిన్ పాఠ్యము ఆది గ్రీకు చేతివ్రాతల మూడు కటుంబాలలో తక్కువ విలువ కలిగింది (ప్రాశ్చాత్య, అలెగ్జాండ్రియన్, బైజాన్టిన్). ఇందులో శతాబ్దాలుగా ఎత్తి వ్రాసిన కాపీ పాఠ్యాల లెక్కకు మించిన తప్పులున్నాయి. అయినా, ఎ. టి. రాబర్ట్ సన్ కూడా "టెక్టస్ రెసప్టస్ మన కొరకు అవసరమైనంత ఖచ్చిత పాఠ్యాన్ని ఉంచింది" (21 పే) అన్నాడు. ఈ గ్రీకు చేతివ్రాత పరంపర (ప్రత్యేకించి 1522 ఎరాస్మస్ మూడవ ముద్రణ) క్రీ.శ. 1611 కింగ్ జేమ్స్ కి ఆధారము చేకూర్చింది.

**Torah (తోరా).** "బోధ" కు ఇది హీబ్రూ పదము. మోషే రచనలకు ఇది అధికారిక పేరుగా మారింది (ఆదికాండము నుండి ద్వితీయోపదేశ కాండము వరకు). యూదులకు ఇది హీబ్రూ సిద్ధాంత అత్యున్నత అధికారిక విభాగము.

**Typological (టిపోలాజికల్ జాతి శాస్త్రీయము).** ఇది ఒక ప్రత్యేక రకమైన వ్యాఖ్యానము. సహజముగా ఇది పాతనిబంధన వాక్యభాగాలలో క్రొత్తనిబంధన సత్యాన్ని తార్కిక గుర్తు ద్వారా కనుగొనుటలో చొరవ చేసికొంటుంది. ఈ అధికార పత్రాల అర్థము వివరించే వర్గము అలెగ్జాండ్రియా పద్ధతిలో అతి పెద్ద మూలకము. ఈ రకమైన వ్యాఖ్యానాకికున్న నిందను బట్టి, క్రొత్తనిబంధనలో నమోదు చేయబడిన కొన్ని ప్రత్యేకించబడిన ఉదాహరణలు వాడకాన్ని తగ్గించాలి.

**Vaticanus (వాటికానస్).** క్రీ.శ. నాల్గవ శతాబ్ద గ్రీకు చేతివ్రాత ఇది. ఇది వాటికన్ లైబ్రరీలో కనుగొనబడింది. మొదట ఇందులో పాతనిబంధన అంతా, అపోక్రిఫా (అప్రసిద్ధ కాండము పేరు), క్రొత్తనిబంధన ఉన్నాయి. అయినా కొన్ని భాగాలు కనిపించలేదు (ఆదికాండము, కీర్తనలు, హెబ్రీయులు, గురు సంబంధితము, ఫిలేమోను, ప్రకటన). అసలు పదాల స్వంత చేతివ్రాతలను నిర్ణయించడానికి ఇది ఎంతో సహాయపడే చేతివ్రాత. ఇది పెద్ద అక్షరము "B" హోదా ఇవ్వబడింది.

**Vulgate (వల్గేట్).** బైబిలు జెరోమ్ యొక్క లాటన్ తర్జుమాకు ఇది పేరు. రోమన్ కాథలిక్ సంఘానికి ఇది ప్రధాన లేక "సహజ" తర్జుమా. ఇది క్రీ.శ. 380లలో చేయబడింది.

**Wisdom literature (విజ్డమ్ లిటరేచర్, జ్ఞాన సాహిత్యము).** పురాతన తూర్పు ప్రాంతము (మరియు ఆధునిక ప్రపంచము)లో ఈ రకమైన సాహిత్యము సాధారణము. పద్యకావ్యము, సామెతలు లేక వ్యాసాల ద్వారా ఒక క్రొత్త తరానికి నడిపింపు మీద హెచ్చరించడము దీని ప్రాముఖ్యత. ఇది సామూహిక సమాజము కంటే ఎక్కువ ఒక వ్యక్తిగతముగా ఉపయోగపడుతుంది. చారిత్రిక సూచనలకు ఇది ఉపయోగించదు కాదు కాని, ఇది జీవిత అనుభవాలు, గమనించే విషయాలును ఉపయోగిస్తుంది. బైబిలులో యోబు నుండి పరమగీతాలు వరకు యెహోవా యొక్క ప్రత్యక్షత, ఆరాధన ఊహించబడింది, కానీ, ఈ మత ప్రాపంచక దృష్టి అన్ని వేళలా, అందరి మానవ అనుభవాలకు పరిష్కారము కాదు.

సాహిత్య రకముగా ఇది సాధారణ సత్యాలను ఇచ్చింది. అయినా ఈ సాహిత్యము ప్రతి విధమైన పరిస్థితులలో వాడలేము. ఇది సాధారణ వ్యాఖ్యలు, ప్రతి వ్యక్తిగత పరిస్థితులకు దీనిని ఎల్లప్పుడూ అన్వర్తించలేము. ఈ సాధువులు జీవితము యొక్క కఠినమైన

ప్రశ్నలు అడగ గలిగారు. తరచూ వారు సాంప్రదాయ మత కోణాలను సవాలు చేశారు (యోబు మరియు ప్రసంగి). జీవితము యొక్క శోకాల గురించి సులువైన సమాధానాలకు సమన్వయ మరియు ఉద్రిక్త అవి రూపొందించాయి.

**World picture and worldview (వోరల్డ్ పిక్చర్ అండ్ వోరల్డ్ దృష్టి, ప్రాపంచిక దృశ్యము మరియు ప్రాపంచిక దృష్టి).** ఇవి సహవాస పదాలు. ఈ రెండు సృష్టికి సంబంధించిన శాస్త్రీయ భావాలు. "ప్రాపంచిక దృశ్యము" అనే పదము "ఎలా" అనే దాన్ని సూచిస్తే, "ప్రాపంచిక దృష్టి" అనే పదము "ఎవరు" అనే దానికి సంబంధించింది. ఈ పదాలు ప్రాముఖ్యముగా సృష్టి యొక్క ఎవరు, ఎలా కాదు అనే అంశాలతో వ్యవహరించే ఆ.కా. 1-2వ వ్యాఖ్యానమునకు సరిపోతాయి.

**YHWH (యెహోవా).** పాతనిబంధనలో దేవునికి ఉన్న ఒడంబడిక నామము. ఇది నిర్గ. 3:14లో చెప్పబడింది. ఇది హీబ్రూ పదము "ఉన్నవాడు" అనేదానికి కారణార్ధక రూపము. ఒకవేళ ఈ పేరును వ్యర్ధముగా ఉపయోగిస్తారేమోనని, దీనిని చెప్పడానికి బయపడ్డారు; కాబట్టి దీనికి ప్రత్యామ్నాయముగా *Adonai అదోనై,* "ప్రభువు" అని పిలిచేవారు. ఇంగ్లీషు లోనికి ఈ ఒడంబడిక పేరు ఇలా తర్జుమా చేయబడింది.

Copyright © 2013 Bible Lessons International

# సిద్ధాంతపరమైన వాఙ్మలము

నేను విశ్వాసము లేక మతమునకు సంబంధించి చెప్పిన మాటలను గురించి ప్రత్యేకించి పట్టించుకోను. బైబిలునే దృఢపరచుకోవడానికి నేను ఇష్టపడుతాను. విశ్వాసము యొక్క వాఙ్మలము వలన, ఎవరైతే నన్ను ఎరుగరో వారు నా సిద్ధాంత దృష్టిని అంచనా వేయడానికి ఒక మార్గమవవుతుంది. ఎన్నో మతపరమైన తప్పులు, మోసాలు ఉన్న ఈ మన రోజులలో, క్రింద సంక్షిప్తమైన నా దైవిక జ్ఞాన శాస్త్రాన్ని ఇచ్చాను.

1. బైబిలు, పాత క్రొత్త నిబంధనలు రెండూ కూడా, దైవావేశితాలు, భ్రమ కాని, ప్రామాణికమైన దేవుని నిత్య వాక్యము. ఇది అమానుషమైన నాయకత్వము క్రింద మనుష్యుల ద్వారా నమోదు చేయబడిన దేవుని స్వ-బయలుపాటు చూడుము. (ప్రత్యేక అంశము: దైవప్రేరణ (SPEICAL TOPIC: INSPIRATION) చూడుము. దేవుని స్పష్టమైన సత్యాన్ని, ఆయన ఉద్దేశాలను గురించి మనకున్న ఒకే ఒక ఆధారము ఇది (ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్య విమోచన ప్రణాళిక (SPECIAL TOPIC: YHWH's Eternal Redemtive Plan) చూడుము. విశ్వాసానికి, తన సంఘ అనుభవాలకు కూడా ఆధారము ఇది ఒక్కటే.
2. (SPECIAL TOPIC: MONOTHEISM) చూడుము. ఆయనే దృశ్యమైన వాటికి కాని, అదృశ్యమైన వాటికి కాని సృష్టికర్త. ఆయన యదార్థవంతుడు, న్యాయవంతుడు అయినప్పటికి ఆయన తనను తాను ప్రేమ, శ్రద్ధలు కలిగిన వానికిగా బయలుపరచుకొన్నాడు. మూడు విభిన్న వ్యక్తులుగా తనను తాను బయలుపరచుకొన్నాడు: తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు: నిజానికి వీరు వ్వేర్వేరు అయినప్పటికి, భావము ఒక్కటే (ప్రత్యేక అంశము: త్రియేకత్వము (SPECIAL TOPIC: TRINITY) చూడుము.
3. దేవుడు తన ప్రపంచాన్ని క్రియాశీలంగా నిర్వహిస్తున్నాడు. ఆయన తన సృష్టి కొరకు మార్చబడని నిత్యత్వ మరియు మానవ స్వేచ్ఛ కేంద్రీయమైన వ్యక్తిగత ప్రణాళికలను కలిగి ఉన్నాడు. ఏదైనా దేవుని యొక్క తెలివి, అనుమతి లేకుండా జరగదు, అయినా ఆయన దైవదూతల, మానవుల వ్యక్తిగత ఎన్నికలను అంగీకరిస్తున్నాడు. యేసు తండ్రి యొక్క ఎన్నిక మనిషి, ఆయనలో అందరూ సంభావనీయముగా ఎన్నుకొబడుతారు. సంఘటనలను గురించిన దేవుని భవిష్యద్జానము మానవులను ముందే వ్రాసిన లేఖనములను బట్టి నిర్ణయింపబడరు. మనమందరమూ మన ఆలోచనలకు, కార్యాలకు బాధ్యత వహించాలి (ప్రత్యేక అంశము: ముందుగా ఎన్నుకొనుట (కాల్వినిజమ్) వర్సెస్ మానవ స్వేచ్ఛాప్రవృత్తి (SPECIAL TOPIC: Predestination (Calvisnism) Vs. Human Free Will (Arminianism) చూడుము.
4. మానవాళి దేవుని స్వరూపములో, పాపరహితముగా సృష్టింపబడినప్పటికి, దేవుని మీద తిరుగబడటానికి ఇష్టపడ్డారు. మానవాతీత ఏజెంటు ద్వారా శోధింపబడినప్పటికి (ప్రత్యేక అంశము: దుష్టుని స్వకీయము (SPECIAL TOPIC: PERSONAL EVIL) చూడుము, ఆదాము, హవ్వ వారి ఇచ్ఛపూర్వక స్వార్థపరత్వానికి బాధ్యత వహించవలసి వచ్చింది. వారు చేసిన తిరుగబాటు, మానవులకు, సృష్టికి ప్రభావితమైంది. ఆదాములో మన సహవాస పరిస్థితి, మన వ్యక్తిగత స్వసంకల్ప తిరుగుబాటు, రెంటిని బట్టి దేవుని యొక్క కనికరము, కృప మనకందరికి అవసరమై ఉంది.
5. పతనమైన మానవాళికి దేవుడు క్షమాపణ, పునరుద్ధరణ అనే విధానాలను అనుగ్రహించాడు. యేసు క్రీస్తు, దేవుని ఏకైక కుమారుడు, మానవుడైనాడు, పాపము లేని జీవితము జీవించాడు, ఆయన ప్రత్యమ్నాయ మరణము ద్వారా, మానవాళి పాపాలకు ప్రాయశ్చిత్తము చెల్లించాడు. పునరుద్ధరణకు, దేవునితో సహవాసానికి ఆయన ఒక్కడే మార్గము. ఆయన పూర్తిగావించిన పనిలో విశ్వాసము కలిగి ఉండటము తప్ప వేరొక రక్షణ విధానము లేదు.
6. మనలో ప్రతిఒక్కరు యేసులో దేవుడనుగ్రహించిన క్షమాఫణ, పునరుద్ధారణలను అందుకోవాలి. యేసు ద్వారా దేవుడిచ్చిన వాగ్దానాలను ఇచ్ఛపూర్వకంగా నమ్మడము, మనఃపూర్తిగా తెలిసిన పాపాలనుండి తిరగడము అనే విధానముల వలన వీటిని మనము పూర్తిగావించగలము (ప్రత్యేక అంశము: "అంగీకరించుట," విశ్వసించుట," ఒప్పుకొనుట/చెప్పుట," మరియు "పిలువబడుట" అనగా నేమి? (SPECIAL TOPIC: What Does It Mean to "Receive," Believe," "Confess/Profess," and "Call Upon"?) చూడుము.

7. క్రీస్తులో మనకున్న నమ్మకము, పాపము నుండి పశ్చాత్తాపముల (ప్రత్యేక అంశము: పశ్చాత్తాపము [క్రొ.ని.] (SPECIAL TOPIC: REPENTANCE **చూడుము**) ఆధారముగా మనమందరము పూర్తిగా క్షమించబడి, పునరుద్ధరించబడుతాము (ప్రత్యేక అంశము: క్రొ.ని. లోని "విశ్వాసము". (SPECIAL TOPIC: "Believe" in the NT) చూడుము. అయినా, మారుతున్న, మారిన జీవితాలలో ఈ క్రొత్త సంబంధ ఋజువులు కనిపిస్తాయి. మానవాళి పట్ల దేవునికి ఉన్న గురి ఒకనాటికి పరలోకము కాదు కాని ఇప్పటికి క్రీస్తు సారూప్యము. ఎవరైతే విమోచించబడ్డారో, అప్పుడప్పుడు పాపము చేసినప్పటికి, వారి జీవితమంతా విశ్వాసము, పశ్చాత్తాపములో కొనసాగాలి.
8. పరిశుద్ధాత్మ "మరొక యేసు." (ప్రత్యేక అంశము: యేసు మరియు ఆత్మ (SPECIAL TOPIC: Jesus and Sprit) చూడుము తప్పిపోయిన వారిని క్రీస్తులోనికి నడిపించుటకు, రక్షింపబడిన వారిని క్రీస్తు సారూప్యతలోనికి పెంపొందించడానికి ఆయన ప్రత్యక్ష్యమయ్యాడు. రక్షణలో ఆత్మ బహుమానాలు ఇవ్వబడుతాయి. వారు తన శరీరములో విభాగింపబడిన యేసు యొక్క జీవము మరియు పరిచర్య, సంఘము. బహుమానాలు ప్రాముఖ్యముగా యేసు యొక్క ప్రవర్తనలు, ప్రోత్సాహకాలు. ఇవి ఆత్మ యొక్క ఫలాల ద్వారా ప్రోత్సహింపబడవలసి ఉంది. బైబిలు కాలములో ఆయన పని చేసినట్లే, ఈ రోజుల్లో మన జీవితాలలో కూడా పరిశుద్ధాత్మ పనిచేస్తున్నాడు.
9. పునరుత్థానుడైన యేసు క్రీస్తును, తండ్రి అన్నిటి మీద న్యాయాధిపతిగా చేశాడు. మానవాళి కంతటికి తీర్పు తీర్చడానికి ఆయన తిరిగి భూమి మీదకి వస్తాడు. ఆయన తిరిగి వచ్చినప్పడు ఎవరైతే యేసును నమ్మి ఉంటారో, ఎవరిపేర్లైతే గొర్రెపిల్ల యొక్క గ్రంథములో వ్రాయబడి ఉంటాయో వారు నిత్య మహిమాన్విత శరీరాలను పొందుతారు. వారు ఆయనతో నిత్యము ఉంటారు. అయినా, ఎవరైతే దేవుని యొక్క సత్యానికి స్పంధించకుండా త్రోసిపుచ్చి ఉంటారో వారు త్రియేక దేవుని సహవాస సంతోషాల నుండి నిత్యము వేరుపరచబడుతారు. దెయ్యము, దాని దూతలతో పాటు వారును నాశనము చేయబడుతారు.

మొత్తము లేక పరిపూర్ణము ఇదే ఖచ్చితము అని కాదు కాని ఇది నా హృదయములోని మత సిద్ధాంత వాసనను మీకు ఇస్తుందని నా నిరీక్షణ. నాకు ఈ వాఙ్మూలము నచ్చింది:

"అవసరతలో – ఐక్యత, పరిచర్యలో – స్వాతంత్ర్యము, అన్నిటిలో – ప్రేమ"